ఇస్లామియా జుమా ప్రసంగాలు

ఇస్లామియా మూల సూత్రాలు, ఘనతలు,
ప్రత్యేకతలు మరియు వారించబడిన
విషయాల సంగ్రహము

రచయిత:

ఫజీలతుష్షేఖ్ మాజిద్ బిన్ సులైమాన్ ఆర్రస్సీ

అనువాదం:

షేఖ్ అబ్దుల్లాహ్ జామయీ/ షేఖ్ అబ్దుల్ మాబూద్ జామయీ

الغيث الهامع من الخطب الجوامع

مجموع خطب في أصول الدين

ومحاسنه وفضائله ومزاياه ونواقضه

(مترجم إلى اللغة التلغو)

تأليف:

فضيلة الشيخ ماجد بن سليمان الرسي

పుస్తకం : ఇస్లామియా జుమా ప్రసంగాలు

సంకలనం : ఫజీలతు షైఖ్ మాజిద్ బిన్ సులైమాన్ ఆర్రస్సీ

అనువాదం :షేఖ్ అబ్దుల్లాహ్ జామయీ

షేఖ్ అబ్దుల్ మాబూద్ జామయీ

ప్రచురణ : 2024/ హిజ్రి (1446)

మెయిల్ :abdshaik69@gmail.com

చానల్ :

జుమా ప్రసంగాలు :

(ఈ పుస్తక ప్రచురణ హక్కు ముస్లిములందరికి కలదు)

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

الحمد لله وحده، والصلاة والسلام على من لا نبي بعده، أما بعد:

ఈ సంపుటంలో ఇస్లాంకు సంబంధించిన మూల విశ్వాసాలు, ఆదేశాలు, బోధనల యొక్క ప్రత్యేకతలను, ఘనతలను పొందుపరిచారు అదే విధంగా ఇస్లాం ను భంగపరిచే విషయాలు మరియు సంవత్సరంలోని అనేక వేళలకు సంబంధించినటువంటి ప్రసంగాలను సైతం పొందుపరచడం జరిగింది...

ఈ ఉపన్యాసాలను సంకలనం చేయడంలో, నా దృష్టిలో ప్రవక్త యొక్క ప్రబోధాలను ప్రతిబింబించే మూడు ముఖ్యమైన విషయాలపై నేను ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాను. మొదటి విషయం ఏమిటంటే, విశ్వాసం యొక్క చర్చలపై ఎక్కువ శ్రద్ధ చూపబడింది, ఎందుకంటే ప్రవక్త యొక్క ఉపన్యాసాలు; అల్లాహ్ యొక్క అనుగ్రహాల గురించి, ఆయన ప్రశంస గురించి, మరియు ఆయన పరిపూర్ణ లక్షణాల ప్రస్తావన గురించి, ఉండేవి. అలాగే ఇస్లాం మూల సూత్రాల ప్రస్తావన, స్వర్గం మరియు నరకం మరియు పరలోకం యొక్క ప్రస్తావన, దైవభీతి, అల్లాహ్ యొక్క ఆగ్రహం, మరియు ఆయన ప్రసన్నతను ఎలా పొందాలి అనే అంశాలను కలిగి ఉండేవి. ఏ విధంగానైతే ఈ విషయమై (జాదుల్ మఆద్) అనే పుస్తకములో ఇబ్నే ఖయ్యిం (ర) గారు పేర్కొన్నారు.

రెండవ మరియు మూడవ విషయం ఏమిటంటే, నేను క్లుప్తతతో పాటు సమగ్రతను దృష్టిలో ఉంచుకున్నాను, ఎందుకంటే ప్రవక్త (సల్లల్లాహు

అలైహి వసల్లం) వారు ఉపన్యాసం చిన్నదిగా మరియు నమాజ్ సుదీర్ఘంగా చేసవారు.

శుక్రవారం జరిగే ఉపన్యాసాలు సమాజంపై విద్యాపరమైన ప్రభావాలను కలిగి ఉంటాయి, మరియు ఇటువంటి ప్రసంగాలు వక్తలను ధార్మికంగా తీర్చిదిద్దడానికి ఎంతో సహాయపడతాయి, కాబట్టి ఈ లక్ష్యాల దృష్ట్యా ఇస్లామియా జుమా ప్రసంగాలు అనే ఈ పుస్తకంలో 64 అంశాలపై ప్రసంగాలను పొందుపరచడం జరిగింది.

అల్లాహ్ తో దుఆ ఏమనగా ఈ పుస్తకాన్ని సంకలనం చేసిన వారికి, మరియు దీని గురించి కృషి చేసిన వారికి మరియు దీనిని ప్రచూరించిన వారికి ఇహపరాల సాఫల్యాన్ని ప్రసాదించుగాక!

సంకలనం : ఫజీలతు షైఖ్ మాజిద్ బిన్ సులైమాన్ ఆర్రస్సీ

Majed.alrassi@gmail.com

విషయ సూచిక

I. విశ్వాసానికి సంభందించిన 17 ప్రసంగాలు [9]

1) అల్లాహ్ ఉనికిపై విశ్వాసం
2) అల్లాహ్ యొక్క రబూబియత్ పై విశ్వాసం
3) ఆరాధనలకు అర్హుడు కేవలం అల్లాహ్'యే అని విశ్వసించడం తప్పనిసరి
4) అల్లాహ్ నామాలపై గుణగణాలపై విశ్వాసం
5) దైవ దూతలపై విశ్వాసం
6) దైవ గ్రంధాలపై విశ్వాసం-
7) దైవ ప్రవక్తలపై విశ్వాసం - 2 ప్రసంగాలు
8) అంతిమ దినంపై విశ్వాసం - 8 ప్రసంగాలు
9) విధి వ్రాతపై విశ్వాసం

II. ప్రవక్త ముహమ్మద్(ﷺ) పై విశ్వాసం యొక్క అవశ్యకతలకు సంభందించిన 12 ప్రసంగాలు [226]

1) ప్రవక్త ముహమ్మద్ (ﷺ)పై విశ్వాసం యొక్క షరతులు, నిబంధనలు
2) ప్రవక్త ముహమ్మద్ (ﷺ)పై విశ్వాసం యొక్క అవశ్యకతలు
3) ప్రవక్త ముహమ్మద్(ﷺ) యొక్క గొప్పతనానికి గల పది కారణాలు
4) ప్రవక్త ముహమ్మద్ (ﷺ)యొక్క హక్కు విధేయత
5) ప్రవక్త ముహమ్మద్(ﷺ) యొక్క హక్కు ఆయన్ను ప్రేమించడం
6) ప్రవక్త ముహమ్మద్(ﷺ)యొక్క హక్కు అవిధేయత పట్ల జాగ్రత్త వహించడం
7) ప్రవక్త ముహమ్మద(ﷺ)యొక్క హక్కు ఆయన సహాబాలను గౌరవించడం
8) ప్రవక్త ముహమ్మద్(ﷺ)యొక్క హక్కు ఆయన కుటుంబీకులను గౌరవించడం
9) ప్రవక్త ముహమ్మద్యొక్క హక్కు ఆయన సతీమనులను గౌరవించడం

10) ప్రవక్త ముహమ్మద్(ﷺ)యొక్క హక్కు ఆయనపై దరూద్ పంపడం

11) ప్రవక్త ముహమ్మద్(ﷺ)పై దరూద్ పంపడం వలన కలిగే లాభాలు

12) ప్రవక్త(ﷺ)హిజ్రత్ ద్వారా లభించే పదహారు పాఠాలు

III. ఇస్లాం నుండి బహిష్కరించే విషయాలకు సంభందించిన 10 ప్రసంగాలు [312]

1) మొదటి విషయం- షిర్క్

2) రెండవ విషయం- ముష్రిక్లను కాఫిర్ నమ్మక పోవడం

3) మూడవ విషయం- ఇతరుల పద్దతి ప్రవక్త పద్ధతి కన్నా ఉత్తమమైనదిగా భావించడం

4) నాల్గవ విషయం- ప్రవక్త తెచ్చిన షరియత్ (ధర్మం)లో ఏ ఒక్క భాగాన్ని ద్వేషించుట

5) ఐదవ విషయం- ధర్మంలోని ఏదైనా ఆజ్ఞ గురించి ఎగతాళి చేయుట

6) ఆరవ విషయం- జాదు (చేతబడి)

7) ఏడవ విషయం- జ్యోతిష్యం

8) ఎనిమిదవ విషయం- విశ్వాసులకు వ్యతిరేకంగా కాఫీర్లకు సహాయం చేయుట

9) తొమ్మిదవ విషయం- ఇస్లాం నుంచి తొలిగిపోవచ్చు అనే విశ్వాసం కలిగిఉండటం

10) పదవ విషయం- : ఇస్లాంకు విముఖత చూపుటం

IV. ఇస్లామియా షరీఅత్ యొక్క నలభై ప్రత్యేకతలకు సంభందించిన 8 ప్రసంగాలు [425]

V. నమాజ్ యొక్క ప్రాముఖ్యత మరియు ఘనతకు సంభందించిన 4 ప్రసంగాలు [480]

1) నమాజ్ ప్రాముఖ్యత

2) నమాజ్ కొరకు త్వరపడటం యొక్క ప్రాముఖ్యత

3) సామూహిక నమాజ్ విధి-వ్యాపారం మరియు ఇతర కార్య కలాపాల వలన నిర్లక్ష్యం వహించడం నిషేదం

4) జుమా నమాజు యొక్క పది ప్రత్యేకతలు

VI. సంవత్సరం లోని కొన్ని ముఖ్య మైన వేళలకు సంభందించిన 10 ప్రసంగాలు [510]

1) మొహర్రం నెల మరియు ఆషూరా ఉపవాసం గొప్పతనం

2) జుమా రోజు ప్రత్యేకతలు మరియు గొప్పతనం

3) రంజాన్ నెలకు గల ముఖ్య పది ఉద్దేశాలు

4) రంజాన్ నెలకు గల ముప్పై ప్రత్యేకతలు- మొదటి భాగం

5) రంజాన్ నెలకు గల ముప్పై ప్రత్యేకతలు- రెండవ భాగం

6) ప్రజలకు రమజాన్ మాసంలో ఖుర్ఆన్ పఠన గురించి ప్రోత్సహించడం

7) లైలతుల్ ఖద్ర్ యొక్క పది ప్రత్యేకతలు

8) రమజాన్ పండుగ గురించి పది ముఖ్యమైన విషయాలు

9) జిల్ హిజ్జా నెల పది రోజుల ప్రత్యేకతలు మరియు ఘనత

10) అరఫా దినం యొక్క ప్రత్యేకతలు

11) ఈదుల్ అద్హా(బక్రీద్)పండుగ –తెలుసుకోవలసిన విషయాలు

VII. బైతుల్ మఖ్దిస్, మస్జిదె అఖ్సా యొక్క పది ప్రత్యేకతలు [603]

VIII. భూమి పై అనైతికతను,అరాచకాన్ని నిర్మూలించడం. [616]

IX. వ్యాధి మరియు వైద్యము. [623]

అంశము: అల్లాహ్ ఉనికి పై విశ్వాసము

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

يَـٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ ٱتَّقُواْ ٱللَّهَ حَقَّ تُقَاتِهِۦ وَلَا تَمُوتُنَّ إِلَّا وَأَنتُم مُّسْلِمُونَ ﴿١٠٢﴾

يَـٰٓأَيُّهَا ٱلنَّاسُ ٱتَّقُواْ رَبَّكُمُ ٱلَّذِى خَلَقَكُم مِّن نَّفْسٍ وَٰحِدَةٍ وَخَلَقَ مِنْهَا زَوْجَهَا وَبَثَّ مِنْهُمَا رِجَالًا كَثِيرًا وَنِسَآءً ۚ وَٱتَّقُواْ ٱللَّهَ ٱلَّذِى تَسَآءَلُونَ بِهِۦ وَٱلْأَرْحَامَ ۚ إِنَّ ٱللَّهَ كَانَ عَلَيْكُمْ رَقِيبًا ﴿١﴾

يَـٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ ٱتَّقُواْ ٱللَّهَ وَقُولُواْ قَوْلًا سَدِيدًا ﴿٧٠﴾ يُصْلِحْ لَكُمْ أَعْمَـٰلَكُمْ وَيَغْفِرْ لَكُمْ ذُنُوبَكُمْ ۗ وَمَن يُطِعِ ٱللَّهَ وَرَسُولَهُۥ فَقَدْ فَازَ فَوْزًا عَظِيمًا ﴿٧١﴾

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత:-

అన్నిటి కంటే ఉత్తమమైన మాట అల్లాహ్ మాట, మరియు అందరి కంటే ఉత్తమమైన పద్ధతి ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి పద్ధతి. అన్నిటి కంటే నీచమైనది ఇస్లాంలో కొత్తగా సృష్టించబడినవి, మరియు ఇస్లాంలో కొత్తగా సృష్టించబడిన ప్రతీ కార్యము బిద్అత్ క్రిందకే వస్తుంది మరియు ప్రతీ బిద్అత్ మార్గభ్రష్టత్వము మరియు ప్రతీ మార్గభ్రష్టత్వము నరకము లోకి తీసుకువెళ్ళేదే.

ఓ విశ్వాసులారా!

అల్లాహ్ కు భయపడండి ఆయన ఎల్లప్పుడు మిమ్మల్ని చూస్తున్నాడనే భావన కలిగి ఉండండి, ఆయనను అనుసరించండి మరియు ఆయన అవిధేయత నుండి దూరంగా ఉండండి అల్లాహ్ పై విశ్వాసం కొరకు నాలుగు విషయాలపై విశ్వాసం తప్పనిసరి అని తెలుసుకోండి: 1. సర్వ లోపాలకు అతీతుడైన, అల్లాహ్ యొక్క ఉనికి

పై విశ్వాసం 2. ఆయనే పాలకుడు అనే విషయం పై విశ్వాసం. 3.ఆయన ఏకత్వము, దైవత్వము పై విశ్వాసం. 4. ఆయన శుభ నామములు, గుణాలపై విశ్వాసం.

ఈ ఖుత్బాలో మనము కేవలం ఆయన ఉనికి, అస్థిత్వము పై ఈమాన్ గురించి చర్చించుకుందాము.

సర్వ లోపాలకు అతీతుడైన, నర్వోన్నతుడైన అల్లాహ్ ఉనికి పై విశ్వాసం కొరకు: సహజ స్వభావబుద్ధి, షరీఅత్ మరియు ఇంద్రియజ్ఞాన పరంగా అన్ని రకాల ఆధారాలు ఉన్నాయి.

సహజ స్వభావము అల్లాహ్ ఉనికిని నిరూపిస్తుంది అనే విషయానికొస్తే ప్రతీ సృష్టి మునుపటి ఆలోచన, ఎవరూ నేర్పకుండానే సృష్టికర్త పై విశ్వాసముతో పుట్టింది అనే విషయం తెలుసుకోవాలి, దివ్య ఖర్ఆన్ లో ఈ వాక్యము దీనికి ఆధారము.

﴿ وَإِذْ أَخَذَ رَبُّكَ مِنۢ بَنِيٓ ءَادَمَ مِن ظُهُورِهِمْ ذُرِّيَّتَهُمْ وَأَشْهَدَهُمْ عَلَىٰٓ أَنفُسِهِمْ أَلَسْتُ بِرَبِّكُمْۖ قَالُواْ بَلَىٰ شَهِدْنَآۛ ﴾

(నీ ప్రభువు ఆదం సంతతి వీపుల నుండి వారి సంతానాన్ని తీసి స్వయంగా వారిని వారికే సాక్షులుగా పెట్టి " నేను మీ ప్రభువును -కానా" అని అడిగినప్పుడు "ఎందుకుకావు? (నువ్వే మా ప్రభువు) ఈ విషయానికి మేమంతా సాక్షులుగా ఉన్నాం.) (అల్ ఆరాఫ్:172)

మానవుడి సహజ స్వభావములో అల్లాహ్ అస్థిత్వము పై విశ్వాసము ఉందని చెప్పడానికి ఈ వాక్యము ఆధారము. ఇస్లాం నుండి తొలగిపోయేవారి భావన కలిగి ఉన్న వాడే ఈ సహజ స్వభావ ఆధారము నుండి వక్రతను, వ్యతిరేకతను చూపుతాడు. ఎందుకంటే మహాప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారు:- ప్రతీ పిల్లవాడి పుట్టుక- వాడి సహజ స్వభావము పైనే అవుతుంది కాని వాడి తల్లిదండ్రులు వాడిని యూదుడిగా, క్రైస్తవుడిగా, మజూసీగా మార్చి వేస్తారు'(దీనిని ఇమామ్ బుఖారీ వారు(1359) అబూ హురైరా వారి తో ఉల్లేఖించారు)

దీని వల్లే మానవుడికి ఏదైన నష్టం జరిగినప్పుడు తమ సహజ స్వభావ ప్రకారంగా (తమ భాషలో) "ఓ అల్లాహ్" అని అరుస్తాడు.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో అవిశ్వాసులు కూడా అల్లాహ్ ఉనికిని విశ్వసించేవారు, అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

﴿ وَلَئِن سَأَلْتَهُم مَّنْ خَلَقَهُمْ لَيَقُولُنَّ ٱللَّهُ ﴾

(మిమ్మల్ని పుట్టించినదెవరని నువ్వు గనక వారిని అడిగితే "అల్లాహ్ అని వారు తప్పకుండా అంటారు.) (లుఖ్మాన్:25)

మానవుడి బుద్ధి(తెలివి) అల్లాహ్ అస్థిత్వాన్ని నిరూపించే విషయానికొస్తే వాస్తవం ఏమిటంటే ముందు మరియు తరువాత వచ్చే జీవులన్నింటిని సృష్టించిన వాడు ఒకడు తప్పకుండా ఉన్నాడు ఆ సృష్టికర్తయే వీటన్నింటినీ సృష్టించాడు. ఎందుకంటే ఒక జీవి తానంతట తానే జీవాన్ని పోసుకోవటం అసాధ్యం. అస్థిత్వం లేనిది తనను తాను సృష్టించుకోలేదు'

అదే విధంగా సృష్టితాలు ఏ సృష్టికర్త లేకుండా అకస్మాత్తుగా ఉనికి లోకి రావటము రెండు కారణాల వలన అసాధ్యము.

మొదటి కారణము:- సంభవించే ప్రతీ వస్తువు కొరకు సంభవింపజేసేవాడు ఉండటం తప్పనిసరి, దీనిని బుద్ధి మరియు షరీఅత్ -రెండు నిరూపిస్తున్నాయి. అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

﴿ أَمْ خُلِقُوا۟ مِنْ غَيْرِ شَىْءٍ أَمْ هُمُ ٱلْخَٰلِقُونَ ﴾

(ఏమిటి వీరు సృష్టికర్త ఎవరూ లేకుండానే వారంతట వారే పుట్టుకు వచ్చారా? లేక వారే స్వయంగా సృష్టి కర్తలా?) (అల్ తూర్:35)

రెండవ కారణం:- ఈ సృష్టితాల అసమానమైన వ్యవస్థ, పరస్పర సామరస్యము మరియు వాటి కారణాల మధ్య ఉన్న సంబంధముతో ఉనికి లోకి రావటము మరియు విశ్వంలో అన్ని సృష్టితాలు పరస్పరంగా ఎటువంటి ఢీ మరియు ఘర్షణ లేకుండా కలిసిపోవడం, ఇవి జీవులన్నీ ఏ సృష్టికర్త లేకుండా అకస్మాత్తుగా ఉనికి లోకి వచ్చేసాయి అన్న మాటని పూర్తి గా తిరస్కరిస్తున్నాయి, ఎందుకుంటే అకస్మాత్తుగా ఉనికి లోకి వచ్చిన వస్తువు ఒక రీతిలో ఉండదు, అయితే మరి తన మనుగడ మరియు అభివృద్ధి లో ఈవిధమైన అద్భుత నిర్వాహణను కలిగి ఎలా ఉంటుంది? ఇప్పుడు శ్రద్ధగా అల్లాహ్ యొక్క మాటను వినండి.

﴿ لَا ٱلشَّمۡسُ يَنۢبَغِي لَهَآ أَن تُدۡرِكَ ٱلۡقَمَرَ وَلَا ٱلَّيۡلُ سَابِقُ ٱلنَّهَارِۚ وَكُلّٞ فِي فَلَكٖ يَسۡبَحُونَ ٤٠ ﴾

(చంద్రుణ్ణి పట్టుకోవటం సూర్యుని తరం కాదు.. పగటిని మించి పోవటం రాత్రి వల్ల కాదు. అవన్నీ (తమ తమ నిర్ధారిత) కక్ష్యల్లో తేలియాడుతున్నాయి.) (యాసీన్:40)

ఒక పల్లెవాసి తో నువ్వు నీ ప్రభువుని ఎలా గుర్తించావు అని అడగడితే అతను ఇలా సమాధానం ఇచ్చాడు:- పేడను బట్టి జంతువును గుర్తించ వచ్చు, అడుగు జాడలు ప్రయాణికుడు అని నిరూపిస్తాయి నక్షత్రాలతో అలంకరించబడిన ఆకాశము, అందమైన భూమి పై విశాలమైన మార్గాలు, తమ ఒడిలో అలలు ఆడించే సముద్రము " విని మరియు చూసే సృష్టికర్తను నిరూపించటం లేదా ? దోమ అల్లాహ్ యొక్క అద్భుతమైన జీవి, అల్లాహ్ తఆలా అందులో కూడా అనేక వివేకాలను సమకూర్చి ఉంచాడు, అల్లాహ్ దానిలో జ్ఞాపక శక్తి' గుర్తించే, గమనించే శక్తి తాకే, చూసే మరియు వాసన పీల్చే శక్తులను అమర్చాడు దాని లోని ఆహారం చేరే స్థలముంది, అందులో కడుపు, నరాలు, మెదడు మరియు ఎముకలను నియమించాడు ఆయన ఎవరైతే సరియైన అంచనా వేసి మార్గం చూపాడో మరియు ఏ వస్తువును అనవసరంగా సృష్టించలేదో ఆయన పరమ పవిత్రుడు, సర్వలోపాలకు అతీతుడు.

ఒక కవి అల్లాహ్ ను పొగుడుతూ ఇలా వ్రాసాడు

يا من يرى مدَّ البعوض جناحها في ظلمة الليل البهيم الأليل

ويرى مناط عروقها في نحرها والمخ من تلك العظام النحَّل

ويرى خرير الدم في أوداجها متنقلا من مفصل في مفصل

ويرى وصول غذى الجنين ببطنها في ظلمة الأحشا بغير تمَّل

ويرى مكان الوطء من أقدامها في سيرها وحثيثها المستعجل

ويرى ويسمع حِس ما هو دونها في قاع بحر مظلم متهوّل

امنن علي بتوبة تمحو بها ما كان مني في الزمان الأول

(కవి షిహాబుద్దీన్ అహ్మద్ అల్ అబ్ షైహి గారు తమ పుస్తకము అల్ ముస్తత్రఫ్ ఫీ కుల్లి ఫన్ని ముస్తజ్రఫ్ లో ఈ కవిత్వాన్ని పేర్కొన్నారు.)

ఓఅల్లాహ్ నీవు చిమ్మని చికిటి లో దోమ విప్పే రెక్కను కూడా చూస్తావు, ఓ (పోషకుడా) నీవు ఆ దోమ మెడ లో ఉన్న నరాల సంగమాన్ని చూస్తావు మరియు దాని సన్నని ఎముకలపై ఉన్న మాంసాన్ని నీవు చూస్తావు, దాని నరాలలో ఉన్న రక్తము శరీర ఒక భాగము నుండి మరో భాగానికి చేరే రక్త ప్రవాహాన్ని నీవు చూస్తావు, దోమ కడుపులో పోషించబడుతున్న పిండాన్ని ప్రేగుల చీకటి లోంచి ఎటువంటి శ్రమ లేకుండా చూస్తావు అది నడుస్తున్నప్పుడు, వేగంగా పరిగెట్టేటప్పుడు దాని అడుగు జాడలను ఆయన చూస్తాడు, చిమ్మని చీకటి మరియు భయంకరమైన సమద్రము లోతు లో ఉన్న అతి సూక్షమైన జీవులను అయన చూస్తాడు, ఓ (పాలకుడా) నా తౌబా స్వీకరించు మరియు నా మునపటి పాపాలన్నింటినీ క్షమించు

సారాంశం ఏమిటంటే ఈ సృష్టితాలు తమను తాము సృష్టించుకోలేనప్పుడు మరియు అవి స్వయంగా అకస్మాత్తుగా ఉనికి లోకి రాలేనప్పుడు దీనీ అర్థం వీటిని సృష్టించిన సృష్టికర్త ఒకడున్నాడు ఆయనే అల్లాహ్.

అల్లాహ్ తఆలా ఈ హేతుబద్ధమైన మరియు ఖచ్చితమైన ఆధారాన్ని సూరే తూర్ తో ప్రస్తావించాడు:

﴿ أَمۡ خُلِقُواْ مِنۡ غَيۡرِ شَيۡءٍ أَمۡ هُمُ ٱلۡخَٰلِقُونَ ﴾

(ఏమిటి వీరు సృష్టికర్త ఎవరూ లేకుండానే వారంతట వారే పుట్టుకు వచ్చారా? లేక వారే స్వయంగా సృష్టి కర్తలా?) (అల్ తూర్:35)

అందుకనే మహాప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సూరే తూర్ పఠిస్తుండగా జుబైర్ బిన్ ముత్ఇమ్ రజియల్లాహు అన్హు వింటున్నారు అప్పుడు మహాప్రవక్త ఈ వాక్యం వద్దకు చేరారు. ఆ సమయం జుబైర్ బిన్ ముత్ఇమ్ రజియల్లాహు అన్హు వారు అవిశ్వాసి ఆయన ఇలా అన్నారు:- నా గుండె ఆగిపోతుందేమొ అనిపించింది. అప్పుడే మొదటి సారిగా నా మనసులో ఇస్లాం చోటుచేసుకుంది.(బుఖారీ దీని భిన్నమైన భాగాలను భిన్నమైన స్థలాలలో ఉల్లేఖించారు.

అల్లాహ్ నాపై మరియు మీ పై ఖుర్ఆన్ శుభాలను అవతరింపజేయుగాకా "నాకు మరియు మీకు అందులో ఉన్న వివేకము, లాభము ద్వారా ప్రయోజనం చెందే సౌభాగ్యం ప్రసాదించుగాకా, నేను నా ఈ మాట ద్వారా నా కొరకు, మీ కొరకు క్షమాపణ కోరుతున్నాను మీరు కూడా కోరండి. నిస్సందేహంగా ఆయన అల్లాహ్ చాలా క్షమించేవాడు మరియు కరుణామయుడు.

రెండవ ఖుత్బా:

స్తోత్రం మరియు దరూద్ తర్వాత;

ఓ ముస్లిములారా! అల్లాహ్ ఉనికి పై షరీఅత్ పరమైన అధారాల విషయానికొస్తే ఆకాశ గ్రంధాలన్నియూ అల్లాహ్ ఉనికిని నిరూపిస్తాయి? ఎందుకంటే ఈ గ్రంధాలు జీవులకు ఇహ పరలోకాల ప్రయోజనాలు చేకూర్చే ఆదేశాలతో అవతరించాయి. కావున ఈ గ్రంధాలు వివేకవంతుడైన,జీవుల లాభ ప్రయోజనాల జ్ఞానమున్న ప్రభువు తరుపు నుండి అవతరించబడ్డాయి అని నిరూపిస్తున్నాయి. అందులో ఉన్న విశ్వ సమాచారాన్ని ప్రస్తుత పరిస్థితులు ధృవీకరిస్తున్నాయి, ఆయన ఇచ్చిన సమాచారము ప్రకారము అన్నీ వస్తువులను సృష్టించగల సమర్ధత ఉన్న ప్రభువు తురుపు నుండి అవతరించబడ్డాయని ఇవి (దైవ గ్రంధాలు) నిరూపిస్తున్నాయి.

ఇదే విధంగా ఖుర్ఆన్ యొక్క పరస్పర సామరస్యము' అందులో పరస్పర విభేధాలు లేకపోవటము,దాని కొంత భాగము మరో కొంత భాగాన్ని ధృవీకరించడము వివేకవంతుడు, జ్ఞానవంతుడైన అల్లాహ్ తరుపు
నుండి వచ్చిందని చెప్పటానికి ఇది ఖచ్చితమైన ఆధారము.. అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు.

﴿ أَفَلَا يَتَدَبَّرُونَ ٱلْقُرْءَانَ ۚ وَلَوْ كَانَ مِنْ عِندِ غَيْرِ ٱللَّهِ لَوَجَدُوا۟ فِيهِ ٱخْتِلَٰفًا كَثِيرًا ﴾

(ఏమిటి వారు ఖుర్ఆన్ గురించి యోచన చేయరా? ఒక వేళ ఇది గనక అల్లాహ్ తరుపు నుంచి కాక ఇంకొకరి తరపు నుంచి వచ్చి ఉంటే అందులో వారికీ ఎంతో వైరుధ్యం కనపడేది.) (అల్ నిసా:82)

ఇది ఏ ప్రభువైతే ఖుర్ఆన్ ద్వారా మాట్లాడాడో ఆ ప్రభువు యొక్క ఉనికిని నిరూపించే ఆధారము ఆయనే అల్లాహ్.

ఇక ఇంద్రియ జ్ఞానం అల్లాహ్ అస్థిత్వాన్ని నిరూపించే విషయానికొస్తే దానివి రెండు రకాలు ఒకటేమిటంటే:- అల్లాహ్ తఆలా పిలిచే వారి పిలుపును వినటము, కష్టాలలో ఉన్న వారికి సహాయము చేయటము మనము వింటూ, చూస్తూ ఉంటాము, ఇది అల్లాహ్ ఉనికిని నిరూపించే ధృఢమైన ఆధారము ఎందుకంటే దుఆ స్వీకరించబడటము ద్వారా ఆయనను పిలిచే పిలుపును వినే మరియు చేసే దుఆను స్వీకరించేవాడు ఒకడు ఉన్నాడని తెలుస్తుంది. అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

﴿ وَنُوحًا إِذْ نَادَىٰ مِن قَبْلُ فَٱسْتَجَبْنَا لَهُۥ فَنَجَّيْنَٰهُ وَأَهْلَهُۥ مِنَ ٱلْكَرْبِ ٱلْعَظِيمِ ﴿٧٦﴾ ﴾

(అంతకు ముందు నూహ్ మొర పెట్టుకున్నప్పటి సమయాన్ని కూడా గుర్తు చేసుకోండి. మేము అతని మొరను ఆలకించి ఆమోదిం చాము) (అల్ అంబియా:76)

ఇదే విధంగా అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

﴿ إِذْ تَسْتَغِيثُونَ رَبَّكُمْ فَٱسْتَجَابَ لَكُمْ أَنِّى مُمِدُّكُم بِأَلْفٍ مِّنَ ٱلْمَلَٰٓئِكَةِ مُرْدِفِينَ ﴾

(సహాయం కోసం మీరు మీ ప్రభువును మొరపెట్టుకున్న ఆ సందర్భాన్ని కూడా జ్ఞప్తికి తెచ్చుకోండి. మరియు అల్లాహ్ మీ మెరను ఆలకించాడు కూడా) (అల్ అన్ ఫాల్:9)

అనస్ బిన్ మాలిక్ రజియల్లాహు అన్హు వారు ఉల్లేఖిస్తున్నారు. . ఒక వ్యక్తి జుమా రోజు మింబర్ కి ఎదురుగా ఉన్న తలుపు నుండి మస్జిదే నబవీ లోకి వచ్చాడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం నిలబడి ఖత్బా ఇస్తున్నారు అతను కూడా నిలబడి ఉండగా ప్రవక్త తో ఇలా అన్నాడు: వర్షాలు కురవక జంతువులు చనిపోయాయి, మార్గాలు మూత పడిపోయాయి. కావున మీరు వర్షాల కొరకు అల్లాహ్ తో దుఆ చేయండి ఇది విన్న వెంటనే ప్రవక్త వారు చేతులు ఎత్తారు (దుఆ కొరకు) అని ఆయన (అనస్) తెలియజేసారు. మహా ప్రవక్త వారు ఇలా దుఆ చేశారు.

اللهم اسقنا اللهم اسقنا اللهم اسقنا

ఓ అల్లాహ్ మాకు నీరు (వర్షం) ప్రసాదించు ఓ అల్లాహ్ మాకు నీరు (వర్షం) ప్రసాదించు ఓ అల్లాహ్ మాకు నీరు (వర్షం) ప్రసాదించు.

అనస్ రజియల్లాహు అన్హు ఇలా అన్నారు: అల్లాహ్ సాక్షిగా చెబుతున్నాను ఆకాశములో దూరం దూరం వరకు మబ్బులుగానీ ఇతర ఏ వస్తువుగానీ (వర్షానికి చిహ్నంగా గాలి మొదలుగునవి) మరియు మా సలా కొండ మధ్య మబ్బు ఉన్నా

కనిపించకపోవటానికి ఏ ఇల్లు కూడా లేదు కొండ వెనుక నుండి ఢాలుకి సమానమైన మేఘాలు వస్తూ కనిపించాయి, ఆకాశానికి మధ్యలో చేరాయి, నలువైపులా క్రమ్ముకున్నాయి, వర్షం కురవటం మొదలైపోయింది.'అల్లాహ్ సాక్షిగా ఒక వారము వరకు మేము సూర్యుడ్ని చూడలేదు మరల ఒక వ్యక్తి అదే తలుపు నుండి మరో జుమా రోజు లోపలికి వచ్చాడు. మహాప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నిలబడి ఖుత్బా ఇస్తున్నారు. ఆ వ్యక్తి నిలబడి ఉండగానే మాట్లాడుతూ ఓ ప్రవక్త వర్షం ఎక్కువగా కురవడం వలన సంపద నాశనం అయిపోయింది. మరియు మార్గాలు మూతపడిపోయాయి, వర్షాలు ఆగిపోవాలని అల్లాహ్ తో దుఆ చేయండి. మరల మహాప్రవక్త చేతులెత్తి ఇలా దుఆ చేసారు.

﴿ اللَّهُمَّ حَوَالَيْنَا وَلاَ عَلَيْنَا، اللَّهُمَّ عَلَى الآكَامِ وَالظِّرَابِ وَبُطُونِ الأَوْدِيَةِ، وَمَنَابِتِ الشَّجَرِ ﴾

ఓ అల్లాహ్ ఇప్పుడు మా ఇరువైపులా వర్షం కురిపించి మా నుంచి ఆపివేయి దిబ్బల పై ,పర్వతాల పై ,కొండలలో నివసంచే వారి పై , లోయలలో మరియు తోటలలో వర్షం కురిపించు.

ఈ దుఆ తరువాత వర్షం ఆగిపోయింది మేము బయటకు వచ్చేసరికి ఎండ కూడా వచ్చేసింది. నిజ మనసు తో దుఆ స్వీకరించబడే కారణాలతో అల్లాహ్ ను ప్రేమిస్తూ దుఆ చేసినట్లైతే ఈ రోజు కూడా దుఆ స్వీకరించబడే సందర్భాలను,అద్భుతాలు చూడవచ్చు.

ఇంద్రియ జ్ఞానం అల్లాహ్ ఉనికిని నిరూపించే రెండో రకము: ప్రవక్తలకు అల్లాహ్ ఇచ్చిన అద్భుతాలు. వాటిని ప్రజలు చూస్తూ వింటూ ఉంటారు.ఇవి కూడా ప్రవక్తులను పంపిన అల్లాహ్ ఉనికిని నిరూపించే ఖచ్చిత ఆధారాలు, ఎందుకంటే ఇవి మానవుడితో సాధ్యమయ్యేవి కావు, అల్లాహ్ ప్రవక్తల మద్దతు పలుకుతూ వారికి (ఈ అద్భుతాలు) ప్రసాదిస్తాడు.

ఉదా:- మూసా అలైహిస్సలాం వారికి ప్రసాదించిన అద్భుతము: ఎప్పుడైతే అల్లాహ్ మూసా వారికి తన లాఠీను సముద్రము పై కొట్టమని ఆజ్ఞాపించాడో అప్పుడు ఆయన కొట్టారు, దాని వలన పన్నెండు పాడి మార్గాలు ఏర్పడి వారి ముందు నీరు కొండ మాదిరిగా నిలబడింది

ఓ విశ్వాసులారా!అల్లాహ్ ఉనికిని విశ్వసించాలని సహజస్వభావము మరియు ఇంద్రియ జ్ఞానం నిరూపిస్తున్నాయి కాబట్టి ప్రవక్తలు తమ జాతి వారితో ఇలా అన్నారు:

﴿ أَفِي اللَّهِ شَكٌّ فَاطِرِ السَّمَاوَاتِ وَالْأَرْضِ ۖ ﴾

(ఏమిటీ, భూమ్యాకాశాల నిర్మాత అయిన అల్లాహ్‌పైనే మీకు అనుమానం ఉందా?) (ఇబ్రాహీం:10)

సారాంశం ఏమిటంటే అల్లాహ్ ఉనికి పై విశ్వాసము మానవుడి సహజ స్వభావములో స్థిరపడి ఉంది బుద్ధి (తెలివి), ఇంద్రియ జ్ఞానము మరియు షరీఅత్ లో సాధారణమైన విషయము.

అల్లాహ్ మీపై కరుణించుగాకా, అల్లాహ్ మీకు ఒక పెద్ద ఆచరణకై ఆజ్ఞాపించి ఉన్నాడని మీరు గుర్తుపెట్టుకోండి అల్లాహ్ ఇలా అన్నాడు.

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

(నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.) (అల్ అహ్ జాబ్:56)

ఓ అల్లాహ్ నీ దాసుడు మరియు నీ ప్రవక్త అయిన ముహమ్మద్ సల్లల్లాహు అలైహివ సల్లం పై నీ కారుణ్యాన్ని అవతరింపజేయి ఆయన ఖలీఫాలు, తాబయీనులను పూర్తి చిత్తశుద్ధి తో అనుసరించే వారిని ఇష్టపడు, ప్రేమించు.

سبحان ربك رب العزة عما يصفون وسلام على المرسلين والحمد لله رب العالمين

అంశము: అల్లాహ్ యొక్క రబూబియత్ పై విశ్వాసం

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత:

అన్నిటి కంటే ఉత్తమమైన మాట అల్లాహ్ మాట, మరియు అందరి కంటే ఉత్తమమైన పద్ధతి ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి పద్ధతి. అన్నిటి కంటే నీచమైనది ఇస్లాంలో కొత్తగా సృష్టించబడిన బిద్అత్ కార్యాకలాపాలు మరియు ఇస్లాంలో కొత్తగా సృష్టించబడిన ప్రతీ కార్యము బిద్అత్ క్రిందకే వస్తుంది మరియు ప్రతీ బిద్అత్ మార్గభ్రష్టత్వము మరియు ప్రతీ మార్గభ్రష్టత్వము నరకము లోకి తీసుకువెళ్ళేదే.

ఓ విశ్వాసులారా!

అల్లాహ్ కు భయపడండి ఆయన ఎల్లప్పుడు మిమ్మల్ని చూస్తున్నాడనే భావన కలిగి ఉండండి, ఆయనను అనుసరించండి మరియు ఆయన అవిధేయత నుండి దూరంగా ఉండండి అల్లాహ్ పై విశ్వాసం కొరకు నాలుగు విషయాలపై విశ్వాసం తప్పనిసరి అని తెలుసుకోండి: 1. సర్వ లోపాలకు అతీతుడైన, అల్లాహ్ యొక్క ఉనికి పై విశ్వాసం 2. ఆయనే పాలకుడు అనే విషయం పై విశ్వాసం. 3.ఆయన ఏకత్వము, దైవత్వము పై విశ్వాసం.4.ఆయన శుభ నామములు, గుణాలపై విశ్వాసం.

ఈ అంశంలో మనము అల్లాహ్ యొక్క రుబూబియత్ (అల్లాహ్ ఏ పోషకుడు,పాలకుడు అనే విషయం) పై విశ్వాసం గురించి చర్చించుకుందాం.

అల్లాహ్ దాసుల్లారా! అల్లాహ్ యొక్క రుబూబియత్ పై విశ్వాసం అంటే అర్థం పాలించే, పోషించే వాడు ఒకే ఒక్క అల్లాహ్ అని ఆయనకు సహవర్ధులు గానీ సహాయకులు గానీ ఎవ్వరూ లేరని విశ్వసించటం. రబ్ అంటే, ఆయనకు సృష్టించే శక్తి ఉంటుంది, ఆయనప్రతీ వస్తువుకు యజమాని, ఆయన ఆజ్ఞ మాత్రమే చెల్లుతుంది అంటే ఆయన ఆజ్ఞతో విశ్వ పరిష్కారాలు నిర్వహించబడతాయి. ఆయన తప్ప

మరో సృష్టికర్త లేడు, ఆయన తప్ప మరో యజమాని లేడు, ఆయన తప్ప ఆజ్ఞాపించేవాడు మరొకడు లేడు. అల్లాహ్ తఆలా ఆయన ఒక్కడే సృష్టికర్త అని చెబుతూ ఇలా ప్రకటించాడు:

﴿ أَلَا لَهُ ٱلْخَلْقُ وَٱلْأَمْرُ ۗ ﴾

(వినండి! సృష్టి ప్రక్రియ ఆయన స్వంతం. ఆజ్ఞాపన ఆయన సొత్తు.) (అల్ ఆరాఫ్:54)

ఇంకా ఇలా అన్నాడు:

﴿ بَدِيعُ ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضِ ۖ ﴾

(భూమ్యాకాశాలను ప్రప్రథమంగా సృష్టించినవాడు ఆయనే.) (అల్ బఖర:117)

ఇంకాఇలాసెలవిచ్చాడు

﴿ ٱلْحَمْدُ لِلَّهِ فَاطِرِ ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضِ ﴾

(సర్వస్తోత్రాలు (శూన్యంలో నుంచి) ఆకాశాలను, భూమిని సృష్టించిన అల్లాహ్‌కే శోభస్తాయి.) (ఫాతిర్:1)

ఓ విశ్వాసులారా! అల్లాహ్ తఆలా సృష్టించిన పూర్తి సృష్టిలో ఈ పది అన్నిటి కంటే గొప్పవి, ఆకాశము, భూమి, సూర్యుడు చంద్రుడు, రాత్రింబవళ్ళు, మానవుడు, నాలుగుకాళ్ళ పై నడిచే జంతువులు మరియు వర్షము. అల్లాహ్ తఆలా దివ్య ఖుర్ఆన్ లో అనేక చోట్ల తమ సృష్టి గురించి ప్రస్తావిస్తూ తమను తాము పొగుడుకున్నాడు ప్రత్యేకంగా కొన్ని సూరాల ప్రారంభ వాఖ్యాలలో ఉదా: సూరతుల్ జాసియా లో ఇలా సెలవిచ్చాడు:

﴿ حمٓ ۝١ تَنزِيلُ ٱلْكِتَٰبِ مِنَ ٱللَّهِ ٱلْعَزِيزِ ٱلْحَكِيمِ ۝٢ إِنَّ فِى ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضِ لَءَايَٰتٍ لِّلْمُؤْمِنِينَ ۝٣ وَفِى خَلْقِكُمْ وَمَا يَبُثُّ مِن دَآبَّةٍ ءَايَٰتٌ لِّقَوْمٍ يُوقِنُونَ ۝٤ وَٱخْتِلَٰفِ ٱلَّيْلِ وَٱلنَّهَارِ وَمَآ أَنزَلَ ٱللَّهُ مِنَ ٱلسَّمَآءِ مِن رِّزْقٍ فَأَحْيَا بِهِ ٱلْأَرْضَ بَعْدَ مَوْتِهَا وَتَصْرِيفِ ٱلرِّيَٰحِ ءَايَٰتٌ لِّقَوْمٍ يَعْقِلُونَ ۝٥ ﴾

(హా మీమ్ ఈ గ్రంథావతరణ సర్వాధిక్యుడు, వివేచనా పరుడైన అల్లాహ్ తరపున జరిగింది. నిశ్చయంగా ఆకాశాలలో, భూమిలో విశ్వసించిన వారి కోసం ఎన్నో సూచనలున్నాయి. స్వయంగా మీ పుట్టుకలోనూ, ఆయన సర్వవ్యాప్తం చేసే జంతువుల పుట్టుకలోనూ నమ్మే జనుల కొరకు సూచనలున్నాయి. రేయింబవళ్ళ రాకపోకలలోనూ, అల్లాహ్ ఆకాశం నుంచి ఉపాధిని (వర్షం రూపంలో) కురిపించి, భూమిని చచ్చిన పిదప బ్రతికించటంలోనూ, వాయువుల మార్పులోనూ బుద్ధిజ్ఞానాలు గలవారికి పలు సూచనలున్నాయి.) (అల్ జాసియా:1-5)

యాజమాన్యంలో ఆ అల్లాహ్ ఏకైకుడని చెప్పడానికి గల ఆధారము : అల్లాహ్ తమ దివ్యఖుర్ఆన్ లో ఇలా సెలవిస్తున్నాడు:

﴿ وَقُلِ ٱلۡحَمۡدُ لِلَّهِ ٱلَّذِي لَمۡ يَتَّخِذۡ وَلَدٗا وَلَمۡ يَكُن لَّهُۥ شَرِيكٞ فِي ٱلۡمُلۡكِ وَلَمۡ يَكُن لَّهُۥ وَلِيّٞ مِّنَ ٱلذُّلِّۖ وَكَبِّرۡهُ تَكۡبِيرَۢا ١١١ ﴾

(ఇంకా ఇలా చెప్ప: "ప్రశంసలన్నీ అల్లాహ్‌కే శోభస్తాయి. ఆయన ఎవరినీ సంతానంగా చేసుకోలేదు. తన విశ్వ సామ్రాజ్యంలో ఆయనకు భాగస్వాములెవరూలేరు. ఒకరి సహాయ సహకారాలపై ఆధారపడటానికి ఆయన ఏ మాత్రం బలహీనుడు కాడు. కాబట్టి నువ్వు ఆయన గొప్పదనాన్ని ఘనంగా కీర్తిస్తూ ఉండు.") (అల్ ఇస్రా:111)

ఇంకా ఈ వాఖ్యము కూడా దీనికి ఆధారము:

﴿ ذَٰلِكُمُ ٱللَّهُ رَبُّكُمۡ لَهُ ٱلۡمُلۡكُۚ وَٱلَّذِينَ تَدۡعُونَ مِن دُونِهِۦ مَا يَمۡلِكُونَ مِن قِطۡمِيرٍ ١٣ ﴾

(ఈ అల్లాహ్‌యే మీ ప్రభువు. విశ్వసామ్రాజ్యాధికారం ఆయనదే. ఆయన్ని వదలి మీరు ఎవరెవరిని పిలుస్తున్నారో వారు ఖర్జూరపు టెంకపై ఉండే పొరకు కూడా యజమానులు కారు.) (ఫాతిర్:13)

ఆజ్ఞాపించటంలో మరియు (లోకాల పరిష్కారాల్లో) ఆ అల్లాహ్ ఒక్కడేనని చెప్పడానికి ఈ వాక్యము ఆధారము.

﴿ أَلَا لَهُ ٱلۡخَلۡقُ وَٱلۡأَمۡرُۗ ﴾

(వినండి! సృష్టి ప్రక్రియ ఆయన స్వంతం. ఆజ్ఞాపన ఆయన సొత్తు.) (అల్ ఆరాఫ్:54)

మరో ఆధారము:

﴿ إِنَّمَا قَوۡلُنَا لِشَيۡءٍ إِذَآ أَرَدۡنَٰهُ أَن نَّقُولَ لَهُۥ كُن فَيَكُونُ ٤٠ ﴾

(మేము దేన్నయినా చేయాలని సంకల్పించుకున్నప్పుడు 'అయిపో' అని అంటే చాలు, అది అయిపోతుంది.)(అల్ నహ్ల్:40)

మరో ఆధారము:

﴿ وَإِلَيۡهِ يُرۡجَعُ ٱلۡأَمۡرُ كُلُّهُۥ ﴾

(సమస్త వ్యవహారాలూ ఆయన వైపుకే మరలించబడతాయి.) (హూద్ :123)

ఓ ముస్లిములారా! ఆజ్ఞలు రెండు రకాలు: 1. షరీఅతు పరమైన ఆజ్ఞ 2. విశ్వ పరమైన ఆజ్ఞ. పరీఅతు, ధార్మికపరమైన ఆజ్ఞల సంబంధం షరీఅతుల, ప్రవక్తత్వాలతో ఉంటుంది. అయితే ఆ అల్లాహ్ ఒక్కడే తమ వివేకముతో అవసరాలనుసారం ధార్మిక నియమనిబంధనాలపై ఇవ్వాల్సిన ఆజ్ఞలు ఇస్తాడు, రద్దు చేయాల్సినవి రద్దు చేస్తాడు. ఆయనే మానవులకు పరిస్థితులను సరిదిద్దే విధంగా దానికి తగిన పరీఅతును నియమించాడు మరియు ఆయన వద్ద స్వీకరించబడే ఆరాధనలను, ఆచరణలను చట్టబద్ధమైనవిగా చేసి ఉంచాడు. ఎందుకంటే ఆయనకు మానవుల పరిస్థితులు

వారి వ్యవహారాల గురించి తెలుసు మరియు ఆయన వారి పై కరుణించే కరుణామయుడు కూడాను.

అల్లాహ్ ఇచ్చేటటువంటి ఆజ్ఞ యొక్క రెండవ రకం విశ్వానికి సంబంధించిన ఆజ్ఞ! దీని సంబంధము విశ్వపరమైన వ్యవ హారాలతో మరియు దాని పరిష్కారాలతో ఉంటుంది. అందుకనే మేఘాలను ఎగురమని, వర్షాన్ని కురవమని, జీవన్మరణాలు, ఉపాధి మరియు సృష్టి, ఆపదను తోలగించే, విశ్వాన్ని సమాప్తం చేసేటటువంటి అన్నీ వ్యవహారాల ఆజ్ఞలు ఇచ్చేవాడు ఆ అల్లాహ్ ఒక్కడే. అందుకనే ఈ వ్యవహారాలలో అల్లాహ్ ఏ ఆజ్ఞ ఇచ్చినా అది జరిగే తీరుతుంది. దాని పై ఎవరూ ఆధిపత్యం పొందలేరు దానిని ఎవరు తప్పించలేరు.అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

﴿ إِنَّمَا قَوۡلُنَا لِشَيۡءٍ إِذَآ أَرَدۡنَٰهُ أَن نَّقُولَ لَهُۥ كُن فَيَكُونُ ٤٠ ﴾

(మేము దేన్నయినా చేయాలని సంకల్పించుకున్నప్పుడు 'అయిపో' అని అంటే చాలు, అది అయిపోతుంది.) (అల్ నహ్ల్:40)

ఇంకో చోట ఇలా సెలవిస్తున్నాడు:

﴿ وَمَآ أَمۡرُنَآ إِلَّا وَٰحِدَةٞ كَلَمۡحِۭ بِٱلۡبَصَرِ ٥٠ ﴾

(మా ఆజ్ఞ ఒక్కటి చాలు, (అది అమల్లోకి రావటం అనేది) రెప్పపాటు కాలంలో జరిగిపోతుంది.) (అల్ ఖమర్:50)

అంటే ఏదైనా మేము జరపాలి అని అనుకుంటే కేవలం ఒకే ఒక్క మాట ఒకే సారి చెప్పటం ద్వారా అది రెప్పపాటు సమయంలో జరిగిపోతుంది. అది జరగడానికి ఒక్క క్షణం కూడా అలస్యం అవ్వదు. సారాంశం ఏమిటంటే ఆజ్ఞలు రెండురకాలు: 1. విశ్వపరమైన ఆజ్ఞలు 2. ధర్మ పరమైన ఆజ్ఞలు. దాని ప్రకారంగానే ప్రళయదినాన లెక్క తీసుకోవటం జరుగుతుంది.

అల్లాహ్ తఆలా నాకు మరియు మీకు ఖుర్ఆన్ యొక్క శుభాలను ప్రసాదించుగాకా, నాకు మరియు మీకు అందులో ఉన్న వివేక పూరితమైన భోధనల ద్వారా లాభాన్ని చేకూర్చుగాకా,నేను నా ఈ మాట ద్వారా నాకొరకు, మీకొరకు క్షమాపణను. వేడుకుంటున్నాను మీరు కూడా ఆయనతో క్షమాపణ వేడుకోండి. నిస్సందేహంగా ఆయన అమితంగా క్షమించే మహా కరుణామయుడు

రెండవ ఖుత్బా:-

స్తోత్రం మరియు దరూద్ తరువాత:

అల్లాహ్ దాసుల్లారా! అల్లాహ్ యొక్క భయభక్తులు కలిగి ఉండండి ఈ సృష్టిలో అల్లాహ్ యొక్క రుబూబియత్ను తిరస్కరించే వారు కూడా ఉన్నారా? అంటే లేదు హా కానీ గర్వం ఎవరి తలకెక్కిందో వారు తిరస్కరిస్తారు మరియు వారి దాన్ని తప్పగా కూడా భావిస్తారు. ఉదా:- ఫిరాఔన్ తమ జాతి వారితో ఇలా అన్నాడు :

﴿ فَقَالَ أَنَا۠ رَبُّكُمُ ٱلۡأَعۡلَىٰ ٢٤ ﴾

("నేనే మీ సర్వోన్నత ప్రభువును") (అల్ నాజియాత్:24)

ఇంకా ఇలా అన్నాడు :

﴿ يَٰٓأَيُّهَا ٱلۡمَلَأُ مَا عَلِمۡتُ لَكُم مِّنۡ إِلَٰهٍ غَيۡرِي ﴾

("ఓ ప్రముఖులారా! నేను తప్ప మీకు మరో దేవుడున్నాడన్న సంగతి నాకు తెలీదు.) (అల్ ఖసస్:38)

కానీ వాడు తన విశ్వాసం వలన ఇలా అనలేదు గర్వం, దౌర్జన్యం చేసే తత్వం వలన ఇలా అన్నాడు:

﴿ وَجَحَدُواْ بِهَا وَٱسۡتَيۡقَنَتۡهَآ أَنفُسُهُمۡ ظُلۡمٗا وَعُلُوّٗاۚ ﴾

(నిజానికి వారి మనసులు (సత్యాన్ని) నమ్మినప్పటికీ అన్యాయం, అహంకారంతో వారు దాన్ని త్రోసిపుచ్చారు.) (అల్ నమ్ల్:14)

అల్లాహ్ మీపై కరుణించుగాక! మహాప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) కాలంలో అవిశ్వాసులు అల్లాహ్ ఏ పాలకుడు, పోషకుడు అని విశ్వసించేవారని మీరు తెలుసుకోండి, అల్లాహ్ ఏ సృష్టికర్త, ఉపాధిని ప్రసాదించేవాడని మరియు ఈ విశ్వానికి యుక్తిగలవాడని విశ్వసించేవారు. అయినప్పటికి వారు తమ ఆరాధనలో విగ్రహాలను మరియు అబద్దపు దేవుళ్ళను చేర్చే వారు. వారి కోసము రకరకాల ఆరాధనలు చేసేవారు. ఉదా: దుఆ చేయడం, జంతుబలి చేయటం, మొక్కుబడులు చెల్లించటం మరియు సాష్టాంగం చేయటం మొదలుగునవి, అందుకనే వారు తిరస్కారులుగా నిలబడ్డారు, అల్లాహ్ యొక్క రుబూబియత్ను విశ్వసించినా వారికి ఎటువంటి లాభము చేకూరలేదు. ఎందుకంటే వారు తౌహీదే రుబూబియత్ యొక్క ఉపకారణాలను విశ్వసించలేదు. అందులోని తాహీదే ఉలూహియత్ ఒకటి , ఆరాధనకు ఒక్క అల్లాహ్ ఏ అర్హుడని విశ్వసించకుండా కేవలం రుబూబియత్ పై విశ్వాసం ఇస్లాంలో చేరడానికి తగదు. అల్లాహ్ తన దివ్యఖుర్ఆన్ లో అవిశ్వాసులు ఆ అల్లాహ్ ఏ సృష్టికర్త మరియు పోషకుడు. అని విశ్వసించేవారని క్లుప్తంగా వివరించాడు:

﴿ قُل لِّمَنِ ٱلۡأَرۡضُ وَمَن فِيهَآ إِن كُنتُمۡ تَعۡلَمُونَ ٨٤ سَيَقُولُونَ لِلَّهِۚ قُلۡ أَفَلَا تَذَكَّرُونَ ٨٥ قُلۡ مَن رَّبُّ ٱلسَّمَٰوَٰتِ ٱلسَّبۡعِ وَرَبُّ ٱلۡعَرۡشِ ٱلۡعَظِيمِ ٨٦ سَيَقُولُونَ لِلَّهِۚ قُلۡ أَفَلَا تَتَّقُونَ ٨٧ قُلۡ مَنۢ بِيَدِهِۦ مَلَكُوتُ كُلِّ شَيۡءٖ وَهُوَ يُجِيرُ وَلَا يُجَارُ عَلَيۡهِ إِن كُنتُمۡ تَعۡلَمُونَ ٨٨ سَيَقُولُونَ لِلَّهِۚ قُلۡ فَأَنَّىٰ تُسۡحَرُونَ ٨٩ ﴾

("భూమి మరియు అందులో ఉన్న సమస్త వస్తువులు ఎవరివో మీకే గనక తెలిసి ఉంటే చెప్పండి?" అని (ఓ ప్రవక్తా!) వారిని అడుగు. "అల్లాహ్వే" అని వారు వెంటనే సమాధానం ఇస్తారు. "మరయితే మీరు హితబోధను ఎందుకు గ్రహించటం లేదు?"

అని అడుగు. "సప్తాకాశాలకు, మహోన్నతమైన (అర్ష్) పీఠానికి అధిపతి ఎవరు?" అని వారిని ప్రశ్నించు. "అల్లాహ్‌యే" అని వారు జవాబిస్తారు. "మరలాంటప్పుడు మీరెందుకు భయపడరు?" అని వారిని (నిలదీసి) అడుగు. సమస్త విషయాల సార్వభౌమత్వం ఎవరి చేతుల్లో ఉందో, శరణు ఇచ్చేవాడెవడో, ఎవరికి వ్యతిరేకంగా ఏ శరణూ లభించదో - ఆయనెవరో మీకు తెలిసి ఉంటే చెప్పండి? అని (ఓ ప్రవక్తా!) వారిని అడుగు. "అల్లాహ్ మాత్రమే" అని వారు చెబుతారు. "మరైతే మీరు ఎలా మోసపోతున్నారు?" అని (ఓ ప్రవక్తా!) వారికి చెప్ప.) (అల్ మూమినూన్:84-89)

అల్లాహ్ మీపై కరుణించుగాకా, అల్లాహ్ మీకు ఒక పెద్ద ఆచరణకై ఆజ్ఞాపించి ఉన్నాడని మీరు గుర్తుపెట్టుకోండి అల్లాహ్ ఇలా అన్నాడు:

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

(నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.) (అల్ అహ్ జాబ్:56)

ఓ అల్లాహ్ నీ దాసుడు మరియు నీ ప్రవక్త అయిన ముహమ్మద్ సల్లల్లాహు అలైహివ సల్లం పై నీ కారుణ్యాన్ని అవతరింపజేయి ఆయన ఖలీఫాలు, తాబయీనులను పూర్తి చిత్తశుద్ధి తో అనుసరించే వారిని ఇష్టపడు, ప్రేమించు.

ఓ అల్లాహ్ ఇస్లాం, ముస్లిములకు గౌరవ మర్యాదలు ప్రసాదించు, షిర్క్, ముష్రికులను అవమానబరుచు. నీవు నీ దర్మమైన ఇస్లాంకు శత్రువులు ఎవరైతే ఉన్నారో వారిని సర్వ నాశనం చేయి మరియు ఏకేశ్వరోపాసకులకు నీ సహాయాన్ని అందించు, ఓ అల్లాహ్ మా దేశాలలో భద్రతను ప్రసాదించు,మా నేతల వ్యవహారాన్ని సరిదిద్దు, సన్మార్గం చూపే మరియు సన్మార్గము పై నడిచే వారిగా చేయి.

سُبۡحَٰنَ رَبِّكَ رَبِّ ٱلۡعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلۡمُرۡسَلِينَ وَٱلۡحَمۡدُ لِلَّهِ رَبِّ ٱلۡعَٰلَمِينَ

అంశము: ఆరాధనాలకు అర్హుడు కేవలం అల్లాహ్ యేనని విశ్వసించడం తప్పనిసరి

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

మొదటి ఖుత్బా:-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

అన్నిటికంటే ఉత్తమమైనమాట అల్లాహ్ మాట, మరియు అందరికంటే ఉత్తతమైనపద్దతి ముహమ్మద్ సల్లల్లాహు అలైహివ సల్లమ్ వారి పద్దతి. అన్నిటికంటే నీచమైనది ఇస్లాంలో క్రొత్తగా సృష్టించబడిన బిద్అత్ కార్యకలాపాలు మరియు ఇస్లాం లో క్రొత్తగా సృష్టించబడిన ప్రతి కార్యము బిద్అత్ క్రిందికే వస్తుంది మరియు ప్రతి బిద్అత్ మార్గభ్రష్టత్వము మరియు ప్రతి మార్గభ్రష్టత్వము నరకము లోకి తీసుకువెళ్ళేదే.

ఓ విశ్వాసుల్లారా! అల్లాహ్ కు భయపడండి ఆయనకే విధేయత చూపండి ఆవిధేయతకు పాల్పడకండి మరియు అల్లాహ్ యొక్క గొప్ప ఆజ్ఞ తౌహీద్ అని గుర్తుంచుకోండి.

తౌహీద్ అంటే ఆరాధనలకు అర్హుడు అల్లాహ్ ఒక్కడే అని నమ్మడం, ఆయన్నే ఆరాధించడం ఆయనకు ఎవరిని సాటికల్పించకుండా ఉండటం.

అల్లాహ్ ఈ తౌహీద్ కోసమే మానవులను జిన్నాతులను సృష్టించాడు:

﴿ وَمَا خَلَقْتُ ٱلْجِنَّ وَٱلْإِنسَ إِلَّا لِيَعْبُدُونِ ﴿٥٦﴾ ﴾

(నేను జిన్నాతులను, మానవులను సృష్టించినది వారు నన్ను ఆరాధించటానికి మాత్రమే) (అల్ జారియాత్:56)

ఆరాధన : అల్లాహ్ ఇష్ట పడేటు వంటి ప్రతి ఆచరణ ఆరాధనలొకే వస్తుంది అది నోటి ద్వారా చేసేదైన లేక మనిషి తన ఆవయవాలతో చేసేదైన ఇబ్నె తైమియా(ర) ఇలా తెలియచేసారు [నమాజ్, జకాత్, రోజా ,హజ్ ,తోపాటు సత్యంపలకడం ,అమానతును అప్పగించడం, తల్లిదండ్రులకు విధేయత చూపడం, బందుత్వాలను కలుపుకోవడం, ఒప్పందాలను నెరవేర్చడం,మంచిని బోధించడం చెడుని నిర్మూలించడం, కుఫ్ఫార్ మరియు మునాఫిఖ్ లతో పోరాడటం, మరియు ఇరుగు పొరుగు , అనాధాలు, అభాగ్యులు, బాటసారులు, బానిసలతో ఉత్తమంగా వ్యవహరించడం, పశుపక్షాదులతో మంచిగా ప్రవర్తించడం, దుఆ, జిక్ర్, ఖురాన్ పారాయణం మరియు ఇలాంటి ఆచరణలు అన్నీ ఆరాధనలే . ఆదేవిదంగా అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తను ప్రేమించడం, అల్లాహ్ యొక్క ధైవభీతి కలిగిఉండటం మరియు అల్లాహ్ కొరకు ధర్మాన్ని ప్రత్యేకించడం, ఆయన ఆజ్ఞలను సహనంతో శిరసావహించడం , ఆయన ప్రసాదించిన అనుగ్రహాలపై కృతజ్ఞత తెలపడం,ఆయననిర్ణయాలపై సంతృప్తిచెందడం,ఆయనపై భరోసాఉంచడం,ఆయనకారుణ్యంపై నమ్మకం ఉంచడం , ఆయన శిక్షలపై భయం కలిగిఉండటం ఇవన్నీ ఆరాధనలో భాగమే..]

ఓ అల్లాహ్ దాసులరా ! నిశ్చయంగా ప్రవక్తల సందేశం(తౌహీద్) ఏకదైవారాధన, తౌహీదె ఉలూహియత్ కూడా అందులోని భాగమే అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

﴿ وَمَآ أَرۡسَلۡنَا مِن قَبۡلِكَ مِن رَّسُولٍ إِلَّا نُوحِيٓ إِلَيۡهِ أَنَّهُۥ لَآ إِلَٰهَ إِلَّآ أَنَا۠ فَٱعۡبُدُونِ ٢٥ ﴾

(నీకు పూర్వం మేము ఏ ప్రవక్తను పంపినా, “నేను తప్ప మరో ఆరాధ్యుడు లేడు, కనుక మీరు నన్నే ఆరాధించండి “అనే సందేశాన్ని (వహీని) అతనికి పంపాము.) (అల్ అంబియా:25)

మరియు ప్రవక్తలందరూ తమ జాతివారి ముందు ఈవిషయాన్నే చాటి చెప్పారు:

﴿ ٱعۡبُدُواْ ٱللَّهَ مَا لَكُم مِّنۡ إِلَٰهٍ غَيۡرُهُۥٓ ﴾

("నా జాతి ప్రజలారా! మీరు అల్లాహ్‌ను ఆరాధించండి. ఆయన తప్ప మీకు మరో ఆరాధ్య దైవం లేదు) (అల్ ఆరాఫ్:59)

ఓ విశ్వాసులారా! అల్లాహ్ ను మాత్రమే ఆరాధించండి ఆయన తప్ప నిజ ఆరాధ్యుడు లేడు ఆరాధనకు అర్హుడు కేవలం అల్లాహ్ మాత్రమే దీనికి ఆధారం మనం నివసిస్తున్న ఈ భూమండలం దీనిని ఆయనే సృష్టించాడు ఈసృష్టి ప్రక్రియలో ఆయనకు భాగస్వామి ఎవరూ లేరు మరియు ఈ సృష్టి పరిపాలనలో, ఉపాది ప్రసాదించడంలో, అజ్ఞాపనలో ఆయనకు సాటి ఎవరు లేరు మరియు ఇవన్నీ ఆయన రూబూబియత్ లోని భాగమే.

ఈ సృష్టి ప్రక్రియలో ఆయనకు సాటి ఎవరులేరు దీనికి ఆధారం; అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

﴿ ٱللَّهُ خَٰلِقُ كُلِّ شَيۡءٖۖ وَهُوَ عَلَىٰ كُلِّ شَيۡءٖ وَكِيلٞ ٦٢ ﴾

(అన్ని వస్తువులనూ సృష్టించినవాడు అల్లాహ్‌యే. అన్ని వస్తువులకూ సంరక్షకుడు కూడా ఆయనే.) (అల్ జుమర్:62)

ఈ సృష్టి పరిపాలనలో ఆయనకు సాటి ఎవరు లేరు దీనికి ఆధారం అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

﴿ ذَٰلِكُمُ ٱللَّهُ رَبُّكُمۡ لَهُ ٱلۡمُلۡكُۚ وَٱلَّذِينَ تَدۡعُونَ مِن دُونِهِۦ مَا يَمۡلِكُونَ مِن قِطۡمِيرٍ ١٣ ﴾

(ఆయనే అల్లాహ్! మీ ప్రభువు.విశ్వసామ్రాజ్యాధికారం ఆయనదే! మరియు ఆయనను వదలి మీరు వేడుకునే వారు, ఖర్జూర బీజంపై నున్న పొరకు కూడా యజమానులు కారు.) (ఫాతిర్ :13)

ఆజ్ఞాపన లో కూడా ఆయనకు సాటి ఎవరు లేరు దీనికి ఆధారం అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

﴿ وَإِلَيۡهِ يُرۡجَعُ ٱلۡأَمۡرُ كُلُّهُۥ ﴾

(సమస్త వ్యవహారాలూ ఆయన వైపుకే మరలించబడతాయి.) (హూద్:123)

ఈ చావు బ్రతుకులు ,ఆరోగ్యంగా ఉండటం అనారోగ్యానికి లోనవ్వడం, వర్షాలు కురవడం, కరువు కటకాలు సంభవించడం, ధనరికం, పేదరికం, శాంతిభద్రతలు భయాందోలను ఇవే కాదు ఇలాంటి ఎన్నోవిషయాలు అల్లాహ్ యొక్క సృష్టి ప్రక్రియలోనివే ఇవన్నీ ఆయన ఆజ్ఞ ద్వారానే జరుగుతాయి.

ఉపాధి ప్రసాదించడంలో అల్లాహ్ కు ఎవరు సాటిలేరు దీనికి ఆధారం; అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

﴿ إِنَّ ٱللَّهَ هُوَ ٱلرَّزَّاقُ ذُو ٱلۡقُوَّةِ ٱلۡمَتِينُ ۝٥٨ ﴾

(అల్లాహ్ యే స్వయంగా అందరికీ ఉపాధిని సమకూర్చేవాడు. ఆయన మహాశక్తిశాలి, మహాబలుడు.) (అల్ జారియాత్:58)

ఓ ముస్లింలారా ! ఆరాధనలలో అల్లాహ్ కు సాటికల్పించడం తౌహీదె ఉలూహియత్ కు విరుద్ధం షిర్క్ అవుతుంది . షిర్క్ అనగా; ఏఆరాధన అయినా అల్లాహ్ కొరకు కాకుండా ఇతరుల కొరకు చేయడం. అల్లాహ్ ను ఆరాధించినట్లుగా ఇతరులను ఆరాధించడం, అల్లాహ్ కు భయపడినట్లుగా ఇతరులకు భయపడటం, ఏదైనా ఆరాధన ద్వారా అల్లాహ్ ప్రసన్నత పొందినట్లయి ఇతరుల ప్రసన్నత పొందడం

ఉదాహరణకి సమాధులపూజ చేసేవారు బలి సమర్పిస్తారు, మ్రొక్కుబడులు తీర్చుకుంటారు, ప్రదక్షణలు చేస్తారు, సాష్టాంగ పడతారు. మరియు ఆ సమాధిలో ఉన్నవారె ఉపాది ప్రసాదిస్తారు మరియు లాభనష్టాలు చేకూర్చుతారు అనినమ్ముతారు. మరియు ఇలాంటి ఎన్నో మూడనమ్మకాలు కలిగి దూరచరాలకు పాల్పడతారు .

ఓ అల్లాహ్ దాసులరా ! షిర్క్ అన్నిటికంటే గోరమైన పాపం అల్లాహ్ ప్రవక్తలను సైతం దీని నుండి హెచ్చరించాడు:

﴿ وَلَقَدۡ أُوحِيَ إِلَيۡكَ وَإِلَى ٱلَّذِينَ مِن قَبۡلِكَ لَئِنۡ أَشۡرَكۡتَ لَيَحۡبَطَنَّ عَمَلُكَ وَلَتَكُونَنَّ مِنَ ٱلۡخَٰسِرِينَ ٦٥ ﴾

(నిశ్చయంగా నీ వద్దకు, నీ పూర్వీకులైన ప్రవక్తల వద్దకు పంపబడిన సందేశం (వహీ) ఇది : "ఒకవేళ నువ్వు గనక బహుదైవారాధనకు పాల్పడితే నువ్వు చేసుకున్నదంతా వృధా అయిపోతుంది. మరి నిశ్చయంగా నువ్వు నష్టపోయినవారిలో చేర్తావు.") (అల్ జుమర్:65)

నిశ్చయంగా అల్లాహ్ తఆలా షిర్క్ చేసే వారి కొరకు కఠినమైన శిక్షను తయారు చేసి ఉంచాడు అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

﴿ إِنَّهُۥ مَن يُشۡرِكۡ بِٱللَّهِ فَقَدۡ حَرَّمَ ٱللَّهُ عَلَيۡهِ ٱلۡجَنَّةَ وَمَأۡوَىٰهُ ٱلنَّارُۖ وَمَا لِلظَّٰلِمِينَ مِنۡ أَنصَارٖ ٧٢ ﴾

(ఎవడు అల్లాహ్‌కు సహవర్తులుగా ఇతరులను కల్పించాడో అలాంటి వానికోసం అల్లాహ్ స్వర్గాన్ని నిషేధించాడని తెలుసుకోండి. అతని నివాసం నరకాగ్ని. దుర్మార్గులకు సహాయపడే వాడెవడూ ఉండడు.) (అల్ మాయిదా:72)

ఓ విశ్వాసులారా ! అల్లాహ్ తఆలా షరియత్ కు సంభందించిన మరియు మనిషి బుద్దికి సంభందించిన ఎన్నో ఆధారాల ద్వారా షిర్క్ ఎట్టి పరిస్థితులలోనూ చెల్లుబాటు కాదు అని తెలియ చేశాడు. షరియత్ ఆధారం ఇది:

﴿ إِنَّهُۥ مَن يُشۡرِكۡ بِٱللَّهِ فَقَدۡ حَرَّمَ ٱللَّهُ عَلَيۡهِ ٱلۡجَنَّةَ وَمَأۡوَىٰهُ ٱلنَّارُۖ وَمَا لِلظَّٰلِمِينَ مِنۡ أَنصَارٖ ٧٢ ﴾

అంతేకాదు మనిషి బుద్ది పెట్టి గనక ఆలోచిస్తే అనేక రకాల విషయాలు మన ముందుకువస్తాయి ముఖ్యంగా ఈ రెండు విషయాలు.

మొదటిది :ముష్రిక్ లు ఎవరినైతే బూటకాపు దేవుళ్లుగా చేసుకున్నారో వారిలో ఉలూహియత్ యొక్క ప్రత్యేకత ఏమీలేదు వారు ఏవస్తువునూ సృష్టించలేరు. పైగా వారు స్వయంగా సృష్టించబడినవారు మరియు వారు ఎటువంటి లాభనష్టాలు కూడా చేకూర్చలేరు , చావు బ్రతుకులు వారి చేతుల్లో లేవు ,భూమ్యాకాశాలలో ఉన్న ఏవస్తువు కూడా వారి ఆధీనంలో లేదు మరియు వారు అల్లాహ్ ను తమకు సమనంగా ఎలా పోల్చాగలరు. అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

﴿ وَٱتَّخَذُواْ مِن دُونِهِۦٓ ءَالِهَةٗ لَّا يَخۡلُقُونَ شَيۡـٔٗا وَهُمۡ يُخۡلَقُونَ وَلَا يَمۡلِكُونَ لِأَنفُسِهِمۡ ضَرّٗا وَلَا نَفۡعٗا وَلَا يَمۡلِكُونَ مَوۡتٗا وَلَا حَيَوٰةٗ وَلَا نُشُورٗا ٣ ﴾

(వారు అల్లాహ్‌ను వదలి (బూటకపు) దేవుళ్లను కల్పించుకున్నారు. వారు (అంటే ఆబూటకపు దేవుళ్లు) ఏ వస్తువునూ సృష్టించలేరు. పైగా వారు స్వయంగా సృష్టించబడినవారు. వారు తమ స్వయానికి సైతం లాభనష్టాలు చేకూర్చుకునే అధికారం కలిగిలేరు. జీవన్మరణాలు కూడా వారి అధీనంలో లేవు. (మరణానంతరం) తిరిగి లేచే శక్తి కూడా వారివద్ద లేదు.) (అల్ ఫుర్ఖాన్:3) మరో చోట ఇలా సెలవిస్తున్నాడు:

﴿ قُلِ ٱدۡعُواْ ٱلَّذِينَ زَعَمۡتُم مِّن دُونِ ٱللَّهِ لَا يَمۡلِكُونَ مِثۡقَالَ ذَرَّةٖ فِي ٱلسَّمَٰوَٰتِ وَلَا فِي ٱلۡأَرۡضِ وَمَا
وَلَا تَنفَعُ ٱلشَّفَٰعَةُ عِندَهُۥٓ إِلَّا لِمَنۡ أَذِنَ لَهُۥۚ حَتَّىٰٓ إِذَا لَهُمۡ فِيهِمَا مِن شِرۡكٖ وَمَا لَهُۥ مِنۡهُم مِّن ظَهِيرٖ ٢٢
فُزِّعَ عَن قُلُوبِهِمۡ قَالُواْ مَاذَا قَالَ رَبُّكُمۡۖ قَالُواْ ٱلۡحَقَّۖ وَهُوَ ٱلۡعَلِيُّ ٱلۡكَبِيرُ ٢٣ ﴾

(ఓ ప్రవక్తా!) వారికి చెప్ప : అల్లాహ్‌ను వదలి మీరు ఎవరెవరినయితే ఊహించుకుంటున్నారో వారందరినీ పిలిచి చూడండి. భూమ్యాకాశాలలో వారికి రవంత అధికారంగానీ, వాటిలో వారికి ఎలాంటి వాటాగానీ లేదు. వారిలో ఏ ఒక్కడూ అల్లాహ్‌కు సహాయకుడు కూడా కాడు. ఆయన వద్ద – ఆయన అనుమతించిన వారి కొరకు తప్ప- (ఒకరి) సిఫారసు (ఇంకొకరికి) ఏమాత్రం ఉపకరించదు. తుదకు వారి హృదయాలలోని ఆందోళన తొలగించబడిన తరువాత, "ఇంతకీ మీ ప్రభువు సెలవిచ్చినదేమిటి?" అని అడుగుతారు."సత్యమే పలికాడు. ఆయన మహోన్నతుడు, ఘనాఘనుడు" అని వారు చెబుతారు.) (సబా:22-23)

ఈ బూటకపు దేవుళ్ళ పరిస్థితి ఇలా ఉంటే అలాంటి వారిని ఆరాధించడం, పూజలు పురస్కారాలు చేయడం కంటే తెలివితక్కువ పని ఇంకేముంటుంది.

రెండవది: ఓ అల్లాహ్ దాసులరా ముష్రిక్ లు కూడా ఇలా అనేవారు మా ప్రభువు అల్లాహ్ నే. ఆయనే ఈ సృష్టినీ సృష్టించాడు, పాలకుడు, పోషకుడు కూడా ఆయనే, మోక్షం ప్రసాదించేది ఆయనే, మరియు ఆయన శిక్ష నుండి ఎవరూ రక్షించలేరు. ఈ విషయాల ద్వారా మనకు అర్థమయ్యేది ఏమిటంటే రుబూబియత్ లో అల్లాహ్ ను నమ్మినట్లుగా ఉలూహియత్ లో కూడా వారు అల్లాహ్ నేనమ్మేవారు. అల్లాహ్ ఇలా తెలియచేశాడు:

﴿ يَٰٓأَيُّهَا ٱلنَّاسُ ٱعۡبُدُواْ رَبَّكُمُ ٱلَّذِي خَلَقَكُمۡ وَٱلَّذِينَ مِن قَبۡلِكُمۡ لَعَلَّكُمۡ تَتَّقُونَ ٢١ ٱلَّذِي جَعَلَ لَكُمُ ٱلۡأَرۡضَ فِرَٰشٗا وَٱلسَّمَآءَ بِنَآءٗ وَأَنزَلَ مِنَ ٱلسَّمَآءِ مَآءٗ فَأَخۡرَجَ بِهِۦ مِنَ ٱلثَّمَرَٰتِ رِزۡقٗا لَّكُمۡۖ فَلَا تَجۡعَلُواْ لِلَّهِ أَندَادٗا وَأَنتُمۡ تَعۡلَمُونَ ٢٢ ﴾

(ప్రజలారా! మిమ్మల్నీ, మీకు పూర్వం వారినీ పుట్టించిన మీ ప్రభువునే ఆరాధించండి- తద్వారానే మీరు (పాపాల నుండి) సురక్షితంగా ఉంటారు. ఆయనే మీ కోసం భూమిని పాన్పుగానూ, ఆకాశాన్ని కప్పుగానూ చేశాడు, ఆకాశం నుంచి వర్షాన్ని కురిపించి, తద్వారా పండ్లు ఫలాలను పండించి మీకు ఉపాధినొసగాడు. ఇది తెలిసి కూడా మీరు ఇతరులను అల్లాహ్‌కు భాగస్వాములుగా నిలబెట్టకండి.) (అల్ బఖర:21-22)

ఈ ఆధారాల ద్వారా మనకు అర్థమయ్యే విషయం అల్లాహ్ యే సత్యం అల్లాహ్ ను వదిలి ఎవరినైతే ఆరాధిస్తారో వారు (బూటకం) అబద్దపు దేవుళ్ళు అని ప్రస్ఫుటమౌతుంది.మరో చోట అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

﴿ ذَٰلِكَ بِأَنَّ ٱللَّهَ هُوَ ٱلۡحَقُّ وَأَنَّ مَا يَدۡعُونَ مِن دُونِهِ ٱلۡبَٰطِلُ وَأَنَّ ٱللَّهَ هُوَ ٱلۡعَلِيُّ ٱلۡكَبِيرُ ٣٠ ﴾

(ఇంకా అల్లాహ్‌యే సత్యం అవటం మూలంగా, అల్లాహ్‌ను వదలి వారు మొర పెట్టుకునే వారంతా అసత్యం అవటం మూలంగా, ముమ్మాటికీ అల్లాహ్‌యే సర్వోన్నతుడు, గొప్పవాడు అవటం మూలంగా ఇలా జరుగుతోంది.) (లుఖ్మాన్:30)

అల్లాహ్ ఖురాన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్షింప చేయుగాక, ఆయన వివేకం తో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే భాగ్యం ప్రసాదించుగాక, అల్లాహ్ మనందరిని క్షమించుగాక, మీరు కూడా అల్లాహ్ ను క్షమాపణ వేడుకోండి నిశ్చయంగా ఆయన (తౌబా) పశ్చాత్తాపం చెందే వారిని తప్పక మన్నిస్తాడు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత

మీరు గుర్తుంచుకోండి అల్లాహ్ మిమ్మల్నికరుణించుగాక! ఆరాధనలలో అతి ఎక్కువగా ప్రజలు అల్లాహ్ తో పాటు ఇతరులను సమానులుగా చేసే ఆరాధన దుఆ. ఖురాన్ మరియు హదీస్ లలో దుఆని కేవలం అల్లాహ్ కొరకు మాత్రమే చేయమని చెప్పబడింది. ఇతరులతో దుఆ ప్రార్థన చేయడాన్ని కఠినంగా వారించడం జరిగింది.

అల్లాహ్ యొక్క ఆజ్ఞ ఇలా ఉంది:

﴿ ٱدۡعُواْ رَبَّكُمۡ تَضَرُّعٗا وَخُفۡيَةًۚ ﴾

(మీరు మీ ప్రభువును కడు దీనంగా వేడుకోండి. గోప్యంగా కూడా విన్నవించుకోండి.) (అల్ ఆరాఫ్:55)

అల్లాహ్ మరో చోట ఇలాసెలవిచ్చాడు:

﴿ أَمَّن يُجِيبُ ٱلۡمُضۡطَرَّ إِذَا دَعَاهُ وَيَكۡشِفُ ٱلسُّوٓءَ وَيَجۡعَلُكُمۡ خُلَفَآءَ ٱلۡأَرۡضِۗ ﴾

(కలత చెందినవాడు మొరపెట్టుకున్నప్పుడు, అతని మొరను ఆలకించి, అతని వ్యాకులతను దూరం చేసేవాడెవడు? మిమ్మల్ని భూమికి ప్రతినిధులుగా చేసేవాడెవడు?) (అల్ నమ్ల్:62)

అల్లాహ్ మరో చోట ఇలాసెలవిచ్చాడు:

﴿ وَإِذَا سَأَلَكَ عِبَادِي عَنِّي فَإِنِّي قَرِيبٌۖ أُجِيبُ دَعۡوَةَ ٱلدَّاعِ إِذَا دَعَانِۖ فَلۡيَسۡتَجِيبُواْ لِي وَلۡيُؤۡمِنُواْ بِي لَعَلَّهُمۡ يَرۡشُدُونَ ١٨٦ ﴾

(ఓ ప్రవక్తా!) నా దాసులు నా గురించి నిన్ను అడిగితే, నేను (వారికి) అత్యంత సమీపంలోనే ఉన్నాననీ, పిలిచేవాడు నన్ను ఎప్పుడు పిలిచినా నేను అతని పిలుపును ఆలకించి ఆమోదిస్తానని (నువ్వు వారికి చెప్పు) (అల్ బఖర:186)

మరో చోట ఇలాఉంది:

﴿ وَسۡـَٔلُواْ ٱللَّهَ مِن فَضۡلِهِۦٓ ﴾

(మీరు అల్లాహ్ నుండి ఆయన అనుగ్రహాన్ని అర్థిస్తూ ఉండండి.) (అల్ నిసా:32)

ఖురాన్ లో దాదాపు మూడువందల చోట్ల అల్లాహ్ దుఆ యొక్క ప్రస్తావన చేసి అందులో తన ఏకత్వాన్ని గురించి చాటి చెప్పాడు.

ఓ అల్లాహ్ దాసులరా ! దుఆలో చిత్తశుద్ధిని కలిగిఉండండి సాఫల్యం పొందుతారు. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివ సల్లమ్ ఇలా తెలియచేసారు : ఏవ్యక్తి అయితే ఇతరులను అల్లాహ్ కు సాటికల్పించే స్థితిలో మరనిస్తాడో అతడు నరకంలోకి వెళ్తాడు.(బుఖారి:4497)

మరో హదీస్ లో ఇలా ఉంది. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివ సల్లం గారినీ ఇలా ప్రశ్నించడం జరిగినది అల్లాహ్ దగ్గర అన్నిటి కంటే పెద్ద పాపం ఏది? ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం గారు ఇలాఅన్నారు: మిమ్మల్ని పుట్టించింది అల్లాహ్ యే అయినప్పటికీ మీరు ఆయనతో పాటు ఇతరులను సాటికల్పించడం.(బుఖారి:4761-ముస్లిం:86)

ఎవరైతే ఇతరులను ప్రార్థిస్తూ వారితో తమ మ్రొక్కుబడులు తీర్చుకుంటూ సహాయం కొరకు వారినే అర్థిస్తూ అల్లాహ్ కు సాటి కల్పిస్తారో అది ఎవరినైనా సరే ప్రవక్తనైనా వలీనైనా రాజునైనా చెట్టునైనా రాయినైనా సరే అది షిర్క్. అల్లాహ్ వీటన్నింటి నుండి పరమ పరిశుద్ధుడు.

దివ్యఖురాన్ లో ముఖ్యంగా అల్లాహ్ రెండుచోట్ల ఇతరులతో (దుఆ)ప్రార్థించడాన్ని తప్పుగా మరియు నిరాధారమైనదిగా పేర్కొన్నాడు. మొదటగా సూరె హజ్ లో :

﴿ ذَٰلِكَ بِأَنَّ ٱللَّهَ هُوَ ٱلۡحَقُّ وَأَنَّ مَا يَدۡعُونَ مِن دُونِهِۦ هُوَ ٱلۡبَٰطِلُ ﴾

(ఇంకా అల్లాహ్‌యే సత్యం అవటం మూలంగా, అల్లాహ్‌ను వదలి వారు మొర పెట్టుకునే వారంతా అసత్యం) (అల్ హజ్జ్:62)

రెండవ చోట సూరెలుఖ్మాన్ లో:

﴿ ذَٰلِكَ بِأَنَّ ٱللَّهَ هُوَ ٱلۡحَقُّ وَأَنَّ مَا يَدۡعُونَ مِن دُونِهِۦ هُوَ ٱلۡبَٰطِلُ ﴾

(ఇంకా అల్లాహ్‌యే సత్యం అవటం మూలంగా, అల్లాహ్‌ను వదలి వారు మొర పెట్టుకునే వారంతా అసత్యం) (లుఖ్మాన్:30)

ఓ ముస్లింలారా ! దుఆ ప్రార్థనలో షిర్క్ ఈ కాలం లోనే కాదు పూర్వకాలం లో కూడా ఉండేటువంటిది. ముష్రిక్ లు, నస్రానీలు వీరు ఈసా అలైహిస్సలాంను అల్లాహ్ కు సాటికల్పించారు. అదేవిధంగా ఆవుని ఆరాధించేవారు మరియు స్వయానా తమచేతులతో చేసుకున్న విగ్రహాలను పూజించేవారు, అనేక రకాల దురాచారాలకు పాల్పడే వారున్నారు. వీరందరూ ఆరాధనలో షిర్క్ కు పాల్పడుతున్నారు.

అదేవిధంగా కొన్ని (వర్గాల) జామాతుల వారు కూడా దుఆ ప్రార్థనలో షిర్క్ కు పాల్పడేవారున్నారు వీరు మాది ఇస్లాం ధర్మమే మేము ముస్లింలమే అని అంటారు ఉదాహరణకి సూఫీలు వీరు తమ పీర్లకు మ్రొక్కుతారు , రాఫిజీలు ఆలె బైత్ కు మ్రొక్కుతారు, సమాధులపూజ చేసే వారు, ఇలాంటి వారు ఎందరో ఇంత దుర్మార్గ మైన షిర్క్ కి పాల్పడుతూ కూడా మేము ముస్లింలమే అనే ఆలోచనలో ఉంటారు కానీ ఇస్లాం ఈ విషయాలన్నీటి నుండి పరిశుద్ధవంతమైనది.

మేము అల్లాహ్ తో ప్రారదీస్తున్నాము ఓ అల్లాహ్ ఈ అంధవిశ్వాసాల నుండి మా అందరినీ కాపాడు, తౌహీద్ మరియు సున్నత్ పై చివరిశ్వాస వరకు స్థిరంగాఉంచు.

سُبۡحَٰنَ رَبِّكَ رَبِّ ٱلۡعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلۡمُرۡسَلِينَ وَٱلۡحَمۡدُ لِلَّهِ رَبِّ ٱلۡعَٰلَمِينَ

అంశము: అల్లాహ్ నామాలపై గుణగణాలపై విశ్వాసం

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రం మరియు దరూద్ తరువాత:

అన్నిటికంటే ఉత్తమమైనమాట అల్లాహ్ మాట, మరియు అందరికంటే ఉత్తతమైనపద్దతి ముహమ్మద్ సల్లల్లాహు అలైహివ సల్లమ్ వారి పద్ధతి. అన్నిటికంటే నీచమైనది ఇస్లాంలో క్రొత్తగా సృష్టించబడివి. బిద్అత్ కార్యకలాపాలు మరియు ఇస్లాం లో క్రొత్తగా సృష్టించబడిన ప్రతి కార్యము బిద్అత్ క్రిందికే వస్తుంది మరియు ప్రతిబిద్అత్ మార్గభ్రష్టత్వము మరియు ప్రతి మార్గభ్రష్టత్వము నరకము లోకి తీసుకువెళ్ళేదే.

ఓ విశ్వాసులారా! అల్లాహ్ యొక్క దైవభీతి కలిగి ఉండండి అల్లాహ్ అవిధేయతకు దూరంగా ఉండండి. ఇస్లాంలో అఖీదా పరంగా అల్లాహ్ యొక్క పవిత్ర నామాలపై గుణగణాలపై విశ్వాసం తీసుకురావడం తప్పనిసరి. మరియు ఇస్లాంలో దీనికి ఎంతో ప్రాధాన్యత కూడా ఉంది.అల్లాహ్ తన మహోత్తరమైన దివ్య గ్రంథం ఖురాన్ లో తన గుణగణాలను ప్రస్తావిస్తూ ఇలా తెలియజేశాడు.

﴿ وَكَانَ ٱللَّهُ غَفُورًا رَّحِيمًا ﴿٩٦﴾ ﴾

(మరియు అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణా ప్రదాత.) (అల్ నిసా:96)

మరొకచోట ఇలా ప్రస్తావించబడింది.

﴿ إِنَّ ٱللَّهَ كَانَ سَمِيعًۢا بَصِيرًا ﴿٥٨﴾ ﴾

(నిశ్చయంగా అల్లాహ్ వినేవాడు మరియు చూసేవాడు) (అల్ నిసా:50)

ఇలాంటి వాక్యాలు దివ్య ఖురాన్ లో అనేక చోట్ల అనేకమార్లు ప్రస్తావించబడ్డాయి.

అదేవిధంగా దైవ ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు కూడా హదీసులలో అనేకసార్లు అల్లాహ్ యొక్క స్తోత్రం ఆయన గణాలను గురించి కొనియాడేవారు.

అల్లాహ్ యొక్క నామాలపై గుణగణాలపై విశ్వాసం ఉంచడం వలన దాసునిలో దైవభీతి మరియు భక్తితత్వం పెరుగుతుంది దాని ద్వారా అల్లాహ్ దాసుని పట్ల ఎంతో సంతోషిస్తాడు. (ఎందుకంటే వాస్తవికత కూడా ఇదే) దాసుడు అల్లాహ్ గురించి ఎంత తెలుసుకుంటాడో అల్లాహ్ తో అంతే భయపడతాడు ఉదాహరణకి అల్లాహ్ దివ్య ఖురాన్ లో ఇలా సెలవిస్తున్నాడు.

﴿ إِنَّمَا يَخْشَى اللَّهَ مِنْ عِبَادِهِ الْعُلَمَاءُ إِنَّ اللَّهَ عَزِيزٌ غَفُورٌ ﴿٢٨﴾﴾

(అల్లాహ్ దాసులలో జ్ఞానం గలవారు మాత్రమే ఆయనకు భయపడతారు.) (అల్ ఫాతిర్:28)

సర్వం అల్లాహ్ యొక్క పవిత్ర నామాలపై ఆయన గుణగనాలపై విశ్వాసం తేవడం యొక్క ప్రాధాన్యత ఎంతో మనకు వీటి ద్వారా తెలుస్తుంది. అందుకే దాసుని పై విధి ఏమిటంటే అతను అల్లాహ్ యొక్క పవిత్ర నామాల పై గుణగణాలపై అదే విధంగా విశ్వాసం తీసుకురావాలి ఏ విధంగా అయితే అల్లాహ్ యొక్క గ్రంథం ఖురాన్ లో మరియు ప్రవక్త హదీసులలో బోధించబడిందో.

ఓ విశ్వాసులారా! అల్లాహ్ యొక్క నామాలను ఆయన గుణగణాలను విశ్వసించడానికి రెండు అవస్యకతలు ఉన్నాయి.

మొదటిది: అవి వెల్లడి చేసిన విధానంలో వాటి స్పష్టమైన అర్థంలో ఎలాంటి (తహ్ రీఫ్' అంటే: ఏ ఆధారము లేకుండా నామగుణాల భావాన్ని మార్చుట. తారుమారు చేయుట. 'తతీల్' అంటే: అల్లాహ్ గుణనామాలన్నిటిని లేదా కొన్నిటిని తిరస్కరించుట. అల్లాహ్ ను నిరాకారునిగా నమ్ముట. 'తక్ యీఫ్' అంటే: అల్లాహ్ గుణాలను మాట, ఊహ ద్వారా ఏదైనా ఒక రూపం ఇచ్చే ప్రయత్నం చేయుట. అల్లాహ్ చేయి అలా ఉంటుంది, ఇలా ఉంటుంది అని అనుట. 'తమ్సీల్ అంటే: అల్లాహ్ గుణాలను సృష్టి గుణాలతో పోల్చుట. లేదా సృష్టి గుణాల మాదిరిగా ఉంటాయని విశ్వసించుట.) వీటిలో ఎలాంటి వక్రీకరణలు అనుసరణలు దిద్దుబాటులు లేకుండా అర్థం చేసుకోవడం. అల్లాహ్ ఇలా తెలియజేశాడు:

﴿وَلِلَّهِ ٱلْمَثَلُ ٱلْأَعْلَىٰ﴾

(మరియు అల్లాహ్ మాత్రమే సర్వోన్నతుడిగా పరిగణింపబడేవాడు.)మరొకచోట ఇలా తెలియజేయడం జరిగింది.

﴿ لَيۡسَ كَمِثۡلِهِۦ شَيۡءٞۖ وَهُوَ ٱلسَّمِيعُ ٱلۡبَصِيرُ ١١ ﴾

(ఆయనకు పోలింది ఏదీ లేదు. మరియు ఆయన సర్వం వినేవాడు, చూసేవాడు.) (అల్ షూరా:11)

రెండవ ఆవశ్యకత ఏమనగా : అల్లాహ్ యొక్క ఏ ఏ పేర్లు మరియు గుణగణాలు ఖురాన్ మరియు హదీసులలో తెలియచేయ బడ్డాయో కేవలం వాటిపై మాత్రమే సరిపెట్టుకొని వాటిపై మాత్రమే విశ్వాసము ఉంచడం. అందులో కొత్త పేర్లు చేర్చడం కానీ లేక మార్పు చేర్పులకు గురిచేయడం కానీ చేయరాదు. ఇమామ్ అహ్మద్ బిన్ హంబల్ రహీమహుల్లాహ్ ఇలా తెలియచేశారు అల్లాహ్ తల ఏవైతే తన ప్రియమైన పేర్లను ఉన్నతమైన స్వభావం కలిగిన గుణాలను గురించి తెలియజేశారో వాటికంటే గొప్పగా ఎవరూ కూడా తెలియజేయలేరు ఇది అల్లాహ్ యొక్క ఔన్నత్యం. (ఖాజీ అబూ యాలా "తిబఖాతుల్ హనాబిల లో ఈ విషయాన్ని తెలియచేసారు)

ఓ అల్లాహ్ దాసులారా! అల్లాహ్ యొక్క పేర్లకు గుణగణాలకు విరుద్ధం ఏమిటంటే వాటిలో నాస్తికత్వాన్ని చేర్చడము (ఇల్హాద్ కి పాల్పడటం) అనగా అల్లాహ్ యొక్క పవిత్ర నామాలను మరియు గుణగణాల అర్థాలను ఏవిధంగానైతే మన పూర్వీకులు సలఫ్ పండితులు అర్థం చేసుకున్నారో అలా అర్థం చేసుకోకపోవడం.

ఇల్హాద్ అనేక రకాలు అందులో ముఖ్యమైనది ఏమిటంటే అల్లాహ్ పేర్ల యొక్క అసలు అర్థాన్ని మార్చడం లేకపోతే అసలు అర్థమే లేకుండా చేయడం. ఈ రెండు విషయాలు విశ్వాసానికి విరుద్ధమైనవి మరియు అలాంటి మార్పుచేర్పులకు గురి అయిన పేర్లను అజ్ఞానంతో అల్లాహ్ వైపు ఆపాదించడం ఘోరమైన పాపం మరియు సలఫ్ పండితులు వారించినటువంటి బిద్అత్ లలో ఒకటి అవుతుంది. అల్లాహ్ అలాంటి వారిని శిక్ష గురించి హెచ్చరిస్తున్నాడు అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

﴿ وَلِلَّهِ ٱلۡأَسۡمَآءُ ٱلۡحُسۡنَىٰ فَٱدۡعُوهُ بِهَاۖ وَذَرُواْ ٱلَّذِينَ يُلۡحِدُونَ فِيٓ أَسۡمَٰٓئِهِۦۚ سَيُجۡزَوۡنَ مَا كَانُواْ يَعۡمَلُونَ ١٨٠ ﴾

(మరియు అల్లాహ్ పేర్లు! అన్నీ అత్యుత్తమమైనవే; కావున మీరు వాటితో ఆయనను ప్రార్థించండి. మరియు ఆయన పేర్ల విషయంలో సత్యం నుండి వైదొలగిన వారిని విసర్జించండి. వారు తమ కర్మలకు ప్రతిఫలం పొందగలరు.) (అల్ ఆరాఫ్:180)

మరో చోట ఇలా సెలవిచ్చాడు:

﴿ وَلَا تَقْفُ مَا لَيْسَ لَكَ بِهِۦ عِلْمٌۚ إِنَّ ٱلسَّمْعَ وَٱلْبَصَرَ وَٱلْفُؤَادَ كُلُّ أُوْلَٰٓئِكَ كَانَ عَنْهُ مَسْـُٔولًا﴾

(మరియు (ఓ మానవుడా!) నీకు తెలియని విషయం వెంటబడకు. నిశ్చయంగా చూపులూ, వినికిడీ మరియు హృదయం వీటన్నింటినీ గురించీ, (తీర్పు దినమున) ప్రశ్నించడం జరుగుతుంది.) (అల్ ఇస్రా:36)

ఓ విశ్వాసులారా! ఇల్హాద్ రకాలలో ముఖ్యమైనది ఏమిటంటే అల్లాహ్ సద్గుణ విశేషాలలో వక్రీకరణకు పాల్పడటం అనగా అసలు పేరు యొక్క అర్థాన్ని మార్చడం. వీటి గురించి సలఫ్ పండితులు అనగా మన పూర్వీకులు ఖురాన్ మరియు హదీస్ జ్ఞానం ఉన్నవారు మాత్రమే వీటి అసలు అర్థాలను గ్రహించగలరు. ఉదాహరణకు మన సహాబాలు జ్ఞానాన్ని ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి నుండి నేర్చుకున్నారు మరియు చిత్తశుద్ధితో ఆయనకు విధేయత చూపారు. ప్రవక్త మొహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు సైతం వారి గురించి ఇలా సాక్ష్యం ఇచ్చారు. అందరికంటే మంచివారు ఉత్తమమైన వారు నా కాలం నాటివారు ,ఆ తర్వాత వారి తర్వాత వచ్చిన వారు, ఆ తర్వాత వారి తర్వాత వచ్చినటువంటి వారు. (బుఖారి -2652 ముస్లిం -2533)

దీని ద్వారా మనకు తెలిసొచ్చే దేమిటంటే ఏ విషయమైతే సహాబాల ఆలోచనకు విరుద్ధంగా ఉంటుందో ఆ విషయానికి ధర్మానికి ఏ సంబంధం లేదు అది కేవలం ఒక కల్పితం మాత్రమే అవుతుంది. అల్లాహ్ యొక్క నామాలలో సద్గుణ విశేషాలలో వక్రీకరణకు పాల్పడటం యొక్క ఉదాహరణ: (అల్లాహ్ సింహాసనం పై ఆసీనుడై ఉన్నాడు) దీని భావం ఆయన అక్కడి నుండి తన ఆధిపత్యాన్ని చలాయిస్తున్నాడు. కానీ భావించే వాళ్ళు మాత్రం ఆయన అక్కడ సింహాసనంపై ఉన్నతంగా ఉన్నాడు అనే విషయాన్ని తిరస్కరిస్తారు.

మరొక రకం ఏమిటంటే అల్లాహ్ పేర్లలో ఏదైనా పేరు గురించి దాని స్వభావాన్ని గురించి అనేక రకాలుగా ఆలోచించడం. ఇది పూర్తిగా నిషేధించబడింది మరియు ఎవరు కూడా తమ జ్ఞానం తో అల్లాహ్ ను గ్రహించలేరు అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ وَلَا يُحِيطُونَ بِهِۦ عِلۡمَا ١١٠ ﴾

(కాని వారు తమ జ్ఞానంతో ఆయనను గ్రహించజాలరు.) (తాహా:110)

అనగా ఈ వాక్యంలో అల్లాహ్ గురించి ఆయన ఎలా ఉన్నాడు అన్నటువంటి విషయాల గురించి ఆలోచించడాన్ని అల్లాహ్ పూర్తిగా వారించాడు.

మన సలఫ్ పండితులు కూడా ఈ విషయాన్ని కఠినంగా తిరస్కరించారు. ఒక వ్యక్తి ఇమామ్ మాలిక్ బిన్ అనస్ (ర) గారి దగ్గరకు వచ్చి ఇలా అన్నాడు ఓ (అబూ అబ్దుల్లాహ్) అల్లాహ్ (రహ్మాన్) ఆర్ష్ పై ఎలా ఆసీనుడై ఉన్నాడు.? అని ప్రశ్నించాడు. దానికి ఇమామ్ గారు కొద్దిసేపు తలవంచుకున్నారు చమటలు కూడా పట్టసాగాయి కొద్దిసేపు తర్వాత ఇలా సమాధానమిచ్చారు అల్లాహ్ ఆసీనుడై ఉన్నాడు అనేటువంటిది అర్థమయ్యేటువంటి విషయమే కానీ ఎలా ఉన్నాడు ఏ విధంగా ఉన్నాడు అనే విషయం ఇది మనిషి ఊహకు అందనటువంటిది కనుక దీని పై విశ్వాసం తేవడం తప్పనిసరి, మరియు దాని గురించి అనవసరమైన ప్రశ్నలు వేయడం బిద్అత్ అవుతుంది నువ్వు నాకు బిద్అతి లాగే కనిపిస్తున్నావు వెంటనే ఆ వ్యక్తిని అక్కడి నుంచి వెళ్ళగొట్టడం జరిగింది. (బైహఖీ ఫీ అస్మా వ సిఫాత్)

ఇబ్నె ఉసైమీన్ (ర) గారు ఇమామ్ మాలిక్ గారి మాట గురించి వివరణ ఇస్తూ ఇలా తెలియజేశారు. ఇమామ్ మాలిక్ చెప్పినటువంటి మాట అన్నింటికీ కొలమానం అల్లాహ్ యొక్క పవిత్ర నామాలకు మరియు గుణగణాలకు సంబంధించిన అతి ఉన్నతమైన మాట అల్లాహ్ గుణగణాలు ఎలా కలిగి ఉన్నాడు అని ప్రశ్నించడం బిద్ అత్ అవుతుంది. ఎందుకంటే సహాబాలు మేలు కలిగేటువంటి ప్రతి విషయాన్ని గురించి మరియు అల్లాహ్ యొక్క సద్గుణ విశేషాలకు సంబంధించిన ప్రతి జ్ఞానం గురించి తెలుసుకోవడానికి మనకంటే చాలా ముందుండేవారు. అయినప్పటికీ

వారిలో ఎవరు కూడా అల్లాహ్ గురించి ఆయన సద్గుణ విశేషాల గురించి ఏవిధమైన అనవసర విషయాల జోలికి వెళ్లలేదు. (షరహ్ అఖీదతుల్ వాస్తీయా)

అల్లాహ్ యొక్క పవిత్ర నామాలలో ఇల్హాద్ కు పాల్పడటం యొక్క మరొక రకం ఏమిటంటే అల్లాహ్ ను ఇతరులతో పోల్చడం: ఉదాహరణ ఇతరుల చేతులను అల్లాహ్ చేతుల్లా ఉన్నాయి అని అనడం. అల్లాహ్ వీటి అన్నిటి నుండి పరమ పరిశుద్ధుడు.

నయీమ్ బిన్ హమ్మాద్ అల్ ఖాజాయీ (ర) బుఖారి (ర) గారి గురువు ఆయన ఇలా అన్నారు . ఎవరైతే అల్లాహ్ ను సృష్టి తో పోల్చారో వారు కాఫిర్ అవుతారు మరియు అవరైతే ఆయన గుణ గణాలను తిరస్కరిస్తారో వారు కూడా కాఫిర్ అవుతారు . అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త ఏ గుణగణాల గురించి అయితే తెలియచేశారో అందులో ఏ విధమైన పోలిక మనకు లభించదు. (అల్ ఉలూ 464)

ఓ విశ్వాసులారా అల్లాహ్ యొక్క పవిత్ర పేర్లు మరియు ఆయన గుణగణాలలో ఎటువంటి మార్పు చేర్పులు చేయకుండా అర్థం చేసుకోవడం అఖీదాలోని భాగం. నలుగురు ఇమాములు కూడా ఈ విషయాన్ని ఏకీభవించారు

ఇమామ్ మొహమ్మద్ బిన్ హసన్ అల్ షైబాని (వీరు ఇమామ్ అబూ హనీఫా గారి శిష్యులు) ఈ విధంగా తెలియజేశారు పశ్చిమ భూభాగం నుండి తూర్పు వరకు ఉన్నటువంటి జ్ఞానవంతులైన పండితులు ఇస్లాం ధర్మ శాస్త్రవేత్తలు అందరూ ఏకీభవించిన విషయం ఏమిటంటే మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి దగ్గర నుండి ఆయన అనుచరులు సత్యవంతులైన ఉల్లేకులు ఎవరి ద్వారా అయితే ఈ ఖురాన్ మరియు హదీస్ మనదాక చేరిందో అందులో అల్లాహ్ యొక్క ఉన్నత మైన గుణగనాలు ఏవైతే వెల్లడించ బడ్డాయో వాటిపై ఎటువంటి పోలిక మరియు ఇతర భావాలు తీయకుండా విశ్వాసం తీసుకురావడం తప్పనిసరి. మరియు ఎవరైతే ఆ పేర్లలో లేక గుణగణాలలో తమ ఇష్టానుసార భావాలను తీసి ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి విధానానికి విరుద్ధంగా వ్యవహరిస్తారో, వారు ఇస్లామియా పరిధి నుంచి తప్పుకుంటారు. కనుక ఖురాన్ మరియు హదీస్ లో తెలియ చేయబడిన వాటి పైనే విశ్వాసం తెచ్చి సరిపెట్టు కోవాలి. (షరహ్ ఉసూల్ ఎతెఖాద్ అహ్లు స్సున్నహ్)

ఇమామ్ షాఫయీ (ర) వారు ఇలా అన్నారు నేను అల్లాహ్ పై ఆయన కోరుకున్న విధంగా మరియు ప్రవక్త పై ఆయన కోరుకున్న విధంగా విశ్వాసం తీసుకువస్తాను. (జమ్ అత్తావీల్)

ఇబ్నె తైమీయా (ర) ఇలా తెలియజేశారు దివ్య ఖురాన్ లో అల్లాహ్ యొక్క గుణగణాలు పై ఎన్ని వాక్యాలు అయితే ఉన్నాయో వాటి అర్థాలలో కానీ లేక భావంలో కానీ సహాబాల మధ్య ఎటువంటి విభేదాలు లేవు నేను సహాబాల ద్వారా లిఖించబడిన ఎన్నోతఫ్సీర్ లను మరియు హదీసులను చదివాను వాటికి సంబంధించిన చిన్న,పెద్ద పైపెచ్చు గ్రంధాలను సైతం పరిశీలించాను, కానీ నేను ఇప్పటివరకు ఏ సహాబీని కూడా అల్లాహ్ యొక్క గుణాలు ఉన్న ఖురాన్ వాక్యాలలో లేక హదీసుల్లో కానీ విరుద్ధమైన లేక వ్యతిరేకమైన అర్థాలను వారు తెలియపరచి నట్లు చూడలేదు. అలా కాకుండావారు ఖురాన్ వాక్యాలలో మరియు హదీసులలో వచ్చినటువంటి అల్లాహ్ యొక్క గుణగణాలను వారు స్వీకరించారు మరియు ఎవరైతే దీనికి విరుద్ధంగా అనేక మార్పులకు ప్రయత్నించారో వారిని వ్యతిరేకించారు మరియు వారి మాటలను కొట్టివేశారు . (మజ్మూఅల్ ఫతావా)

ఇబ్నె కసిర్ (ర) అల్లాహ్ యొక్క వాక్యం ﴿ ثُمَّ ٱسۡتَوَىٰ عَلَى ٱلۡعَرۡشِۖ ﴾ యొక్క తాఫ్సీర్ లో ఇలా రాశారు.

అల్లాహ్ ఇలా అన్నాడు: ﴿ ثُمَّ ٱسۡتَوَىٰ عَلَى ٱلۡعَرۡشِۖ ﴾ మరియు ఆయన సింహాసనం పై ఆసీనుడై ఉన్నాడు అన్నటువంటి ఈ వాక్యం గురించి పండితుల యొక్క ఎన్నో అభిప్రాయాలు ఉన్నాయి, నేను వాటిని ఇక్కడ తెలియపరచలేను. ఎందుకంటే మన పూర్వీకుల విధానం పైనే నేను అమలు చేస్తున్నాను ఉదాహరణకి మాలిక్, ఔజయి, సౌరీ లైస్ బీన్ సాద్, షాఫయీ, అహ్మద్, ఇసాక్ బిన్ రాహ్వై ఇలాంటి ఎందరో పూర్వ, పండితులు మరియు ఇప్పుడు ఉన్నటువంటి ఇస్లాం ధర్మవేత్తల విధానం ఏమిటంటే అల్లాహ్ యొక్క పవిత్ర నామాలను మరియు గుణగనాలను అలానే నిరూపించాలి ఎలా అయితే అవి వెల్లడించబడ్డాయి అందులో ఎటువంటి వక్రీకరణ గాని లేక ఎవరితోనైనా పోల్చడం గాని ఎటువంటి మార్పు చేర్పులకు గాని గురి చేయరాదు. మరియు అల్లాహ్ పవిత్ర నామాలు, గుణగణాల యొక్క ఏదైతే అర్థం

మన యొక్క ఆలోచనలు వస్తుందో ఆ అర్థాన్ని అల్లాహ్ తిరస్కరించారు ఎందుకంటే ఏ సృష్టి కూడా అల్లాహ్ ను పోల్చలేదు.

﴿ لَيۡسَ كَمِثۡلِهِۦ شَيۡءٞۖ وَهُوَ ٱلسَّمِيعُ ٱلۡبَصِيرُ ١١ ﴾

(ఆయనకు పోలింది ఏదీ లేదు. మరియు ఆయన సర్వం వినేవాడు సర్వం చూసేవాడు) (అల్ షూరా:11)

వాస్తవికత కూడా ఇదే ధార్మిక పండితులు దీని గురించే వివరించారు అందులో నయీమ్ బిన్ హమ్మాద్ అల్ ఖాజాయీ రహిమాహుల్లాహ్ (బుఖారి రహి) గారి గురువు కూడా ఉన్నారు ఆయన ఇలా అన్నారు .(ఎవరైతే అల్లాహ్ ను సృష్టి తో పోల్చారో వారు కాఫిర్ అవుతారు మరియి అవరైతే ఆయన గుణ గణాలను తిరస్కరిస్తారో వారు కూడా కాఫిర్ అవుతారు . అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త ఏ గుణగణాల గురిచి అయితే తెలియచేశారో అందులో ఏ విధమైన పోలిక మనకు లభించదు) కనుక ఎవరైతే అల్లాహ్ పవిత్ర నామాలను ఖురాన్ మరియు హదీస్ లో ఉన్న విధంగా నీరూపిస్తారో అసలు వారే సరైన మార్గం పై ఉన్నవారు.

అబ్దుర్రహ్మాన్ బిన్ అల్ఖాసిం అల్ మక్కీ (ర) ఇలా తెలియజేశారు.

అల్లాహ్ ఖురాన్ లో తన ఏగుణగుణాల గురించి అయితే తెలియజేయలేదో అలాంటి వాటిని అల్లాహ్ వైపు ఆపాదించడం ఏ వ్యక్తికి కొరకు తగదు, మరియు ఆయన చేతులను కూడా మరొకరితో పోల్చడం తగదు, ఉదాహరణకి ఇలా అనవచ్చు ఆయనకు రెండు చేతులు ఉన్నాయి ఏ విధంగానైతే ఖురాన్ లో దీని గురించి ప్రస్తావించబడిందో అలానే ఉన్నాయి మరియు ఆయనకు ఒక ముఖం కూడా ఉంది ఖురాన్ లో అల్లాహ్ దాని గురించి కూడా తెలియజేశాడు. అయితె మనం వీటిని విశ్వసించాలి ,మరియు వాటితోనే సరిపెట్టుకోవాలి ఎందుకంటే అల్లాను పోలినటువంటి వస్తువు ఈ సృష్టిలో లేదు ఆయన తప్పనిజ ఆరాధ్య దైవం కూడా సృష్టిలో లేడు అల్లాహ్ తన ఒక గుణం గురించి ఇలా తెలియజేశాడు ఆయన రెండు చేతులు తెరవబడి ఉన్నాయి మరి ఆ చేతులు ఎలా ఉన్నాయి అనేటువంటి విషయం కూడా ఖురాన్ లో వెల్లడించ బడింది

﴿ قَدۡرِهِۦ وَٱلۡأَرۡضُ جَمِيعٗا قَبۡضَتُهُۥ يَوۡمَ ٱلۡقِيَٰمَةِ وَٱلسَّمَٰوَٰتُ مَطۡوِيَّٰتُۢ بِيَمِينِهِۦۚ ﴾

(పునరుత్థాన దినమున భూమి అంతా ఆయన పిడికిలిలో ఉంటుంది మరియు ఆకాశాలన్నీ చుట్టబడి ఆయన కుడిచేతిలో ఉంటాయి) (అల్ జుమర్:67)(ఉసూలు స్సున్నహ్)

అల్లాహ్ ఖురాన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్షింప చేయుగాక ఆయన వివేకం తో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే భాగ్యం ప్రసాదించుగాక అల్లాహ్ మానందరిని క్షమించుగాకమీరు కూడా అల్లాహ్ ను క్షమాపణ వేడుకోండి నిశ్చయంగా ఆయన (తౌబా) పాశ్చయాత్తాపం చెందే వారిని తప్పక మన్నిస్తాడు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత:

ఓ ముస్లింలారా! మనిషి యొక్క హృదయం, తెలివి మరియు శరీర వయవాలకు అల్లాహ్ యొక్క గుణగణాలు తెలుసుకోవడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇమామ్ ఇబ్నే ఖయ్యిం (ర) ఇలా ప్రస్తావించారు: అల్లాహ్ యొక్క అందమైన పేర్లు మరియు ఉన్నత మైన గుణగణాలు మనిషీ యొక్క దైవ దాస్యం మరియు జీవిత వ్యవహారాల పై అదేవిధంగా ప్రభావం చూపుతాయి ఏ విధంగా అయితే సృష్టి ప్రక్రియ పై ప్రభావం చూపే అవస్యకత ఉందో. అల్లాహ్ యొక్క ప్రతి గుణానికి ప్రత్యేక ఆరాధన ఉంది వాటి గురించి జ్ఞానం సముపార్జించడం యొక్క అవశ్యకత ఎంతైనా ఉంది. కనుక దాసుడు తప్పనిసరిగా లభ నష్టాలు, కలిమి లేమీలు ఇవ్వడం, తీసుకోవడం, సృష్టి, జీవనో పాది చావు బ్రతుకులు ప్రసదించడంలో అల్లాహ్ కు సాటి ఎవరు లేరని మనసా వాచా కర్మణా త్రికరణ శుద్ధితో విశ్వసించాలి. అలా విశ్వసించడం వలన కలిగే లాభం ఏమిటంటే మనిషిలో అంతర్గత హృదయంలో అల్లాహ్ పై నమ్మకం కలుగు తుంది మరియు అల్లాహ్ యొక్క శుభ ఫలాలు వారి జీవితంలో వర్షిస్తాయి.

అల్లాహ్ యొక్క వినికిడి ఆయన చూపు ఆయన కున్న మహోత్తర జ్ఞానం ఎంత ఉన్నత మైనది అంటే ఈ భూమాకశాలలో ఉన్న ఏ రవ్వంత వస్తువు కూడా దాగి

లేదు. అంతర్గత బహిర్గత విషయాలన్నీ ఎరిగినవాడు.. అల్లాహ్ కనుచూపు కోణలను సైతం ఎరిగిన వాడు . హృదయాల లో దాగి ఉన్న గుట్టు సైతం తెలిసినవాడు.

ఈ విషయాలు తెలుసు కోవడం వలన కలిగే లాభం ఏమిటంటే దాసుడు తన నాలుకను శరీర అవయవాలను మరియు తన అలోచనలను అల్లాహ్ కు అయిష్టమైన పనుల నుండి కాపాడుకుంటాడు మరియు ఏ పనులు అయితే ఇష్టమో వాటి పై ఆచరిస్తాడు

అదేవిధంగా దాసుడు అల్లాహ్ యొక్క గొప్పతనం ఆయన మహిమ, గౌరవం గురించి తెలుసుకోవడం వలన అతనిలో అవి వినయం, వినమ్రత, ప్రేమ పెంచుతాయి ఆరాధనలో మనసును లీనం చేయడానికి తోడ్పడతాయి దాని ద్వారా మనిషిలో దైవ దాస్యం పరరుగుతుంది. అదేవిధంగా ఆరాధనలు అన్నీ అల్లాహ్ యొక్క పవిత్ర నామాలు గుణగణాల వైపే మరులుతాయిదాని వలన అల్లాహ్ మరియు దాసుని మధ్య సంభందం బలపడుతుంది సర్వోన్నతుడైన అల్లాహ్ యొక్క సృష్టి పరంగా కానీ లేక , ఆయన అజ్ఞా పాలన పరంగా కానీ ఈ విశ్వం లో అల్లాహ్ పవిత్ర నామాల యొక్క ప్రభావం యొక్క ఆవశ్యకత ఎంతైనా ఉంది . (మిఫ్ తాహు దారు స్సఆదహ్)

ఈ విషయాన్ని కూడా తెలుసుకోండి అల్లాహ్ మీపై కారునించుగాక అల్లాహ్ మీకు ఒక పెద్ద ఆచరణ కై అజ్ఞాపించి ఉన్నాడాని మీరు గుర్తుపెట్టుకోండి అల్లాహ్ ఇలా అన్నాడు:

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

(నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.) (అల్ అహ్ జాబ్:56)

ఓ అల్లాహ్ నీ దాసుడు మరియు నీ ప్రవక్త అయిన ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివ సల్లం) పై నీ కారున్యాన్ని అవతరింప చేయి ఆయన ఖలీఫాలు,తాబయీనులను పూర్తి చిత్తశుద్ది తో అనుసరించే వారిని ఇష్టపడు ప్రేమించు.

ఓ అల్లాహ్ ఇస్లాం ముస్లిం లకు గౌరవ మర్యాదలు ప్రసాదించు షిర్క్, ముష్రిక్ లను అవమాన బరుచు నీవు నీ ధర్మం అయిన ఇస్లాం కు శత్రువులు ఎవరైతే ఉన్నారో వారిని సర్వ నాశనం చేయి మరియు ఏకేశ్వరోపశకులకు నీ సహాయాన్ని అందించు ఓ అల్లాహ్ మా దేశాలలో భద్రత ను ప్రసాదించు మా నేతల వ్యవహారాన్ని సరిదిద్దు ,సన్మార్గం చూపే మరియు సన్మార్గము పై నడిచే వారిగా చేయి . ఆమీన్

سُبْحَٰنَ رَبِّكَ رَبِّ ٱلْعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلْمُرْسَلِينَ وَٱلْحَمْدُ لِلَّهِ رَبِّ ٱلْعَٰلَمِينَ

అంశము: దైవదూతల పై విశ్వాసం

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

అన్నిటికంటే ఉత్తమమైనమాట అల్లాహ్ మాట, మరియు అందరికంటే ఉత్తతమైనపద్దతి ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిపద్దతి. అన్నిటికంటే నీచమైనది ఇస్లాంలో క్రొత్తగా సృష్టించబడివి. బిద్అత్ కార్యకలాపాలు మరియు ఇస్లాంలో క్రొత్తగా సృష్టించబడిన ప్రతి కార్యము బిద్అత్ క్రిందికే వస్తుంది మరియు ప్రతి బిద్అత్ మార్గభ్రష్టత్వము మరియు ప్రతి మార్గభ్రష్టత్వము నరకములోకి తీసుకువెళ్ళేదే.

ఓ ముస్లింలారా! నేను మీకు మరియు స్వయాన నాకు అల్లాహ్ యొక్క దైవ భీతి కలిగి ఉండాలని ఉపదేశిస్తున్నాను. అల్లాహ్ తఆలా మన ముందు తరాల వారి కొరకు మరియు మన తర్వాత తరాల వారి కొరకు కూడా ఇదే ఉపదేశం చేయడం జరిగింది అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

﴿ وَلَقَدْ وَصَّيْنَا ٱلَّذِينَ أُوتُواْ ٱلْكِتَٰبَ مِن قَبْلِكُمْ وَإِيَّاكُمْ أَنِ ٱتَّقُواْ ﴾

(వాస్తవానికి మేము అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండమని, పూర్వం గ్రంథం ఇచ్చిన వారికీ మరియు మీకూ ఆజ్ఞాపించాము.) (అల్ నిసా:131)

కనుక అల్లాతో భయపడండి ఆయనకు విధేయత చూపండి ఆవిధేయత నుండి దూరంగాఉండండి.

తెలుసుకోండి! ఇస్లాంలో దైవదూతలపై విశ్వాసానికి చాలా ప్రాముఖ్యత ఉంది. మరియు ఇది ఇస్లాం యొక్క విశ్వాస మూల స్తంభాలలో రెండవది, అల్లాహ్ కు మరియు ఆయన సృష్టికి ఆయన ప్రవక్తలకు మధ్య మధ్యవర్తులు వీరే మరియు ఈ దైవదూతలు అదృశ్య సృష్టి, ఎల్లప్పుడూ అల్లాహ్ యొక్క ఆరాధనలో ఉంటారు, మరియు వారు ఎటువంటి దైవత్వ లక్షణాలను కలిగిలేరు, అల్లాహ్ వారిని నూర్(కాంతి)తో సృష్టించాడు

మరియు వారు అల్లాహ్ యొక్క ఆజ్ఞలకు పూర్తిగా విధేయత చూపుతారు, ఆజ్ఞలను శిరసావహించే శక్తిని అల్లాహ్ వారికి ప్రసాదించాడు అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

﴿ لَّا يَعۡصُونَ ٱللَّهَ مَآ أَمَرَهُمۡ وَيَفۡعَلُونَ مَا يُؤۡمَرُونَ ٦ ﴾

(వారు అల్లాహ్ ఇచ్చిన ఆజ్ఞను ఉల్లంఘించరు మరియు వారికిచ్చిన ఆజ్ఞలనే నెరవేరుస్తూ ఉంటారు) (అల్ తహ్రీమ్:6)

మరొక చోట ఇలా సెలవిస్తున్నాడు:

﴿ وَمَنۡ عِندَهُۥ لَا يَسۡتَكۡبِرُونَ عَنۡ عِبَادَتِهِۦ وَلَا يَسۡتَحۡسِرُونَ ١٩ ﴾

(మరియు ఆయనకు దగ్గరగా ఉన్నవారు, ఆయనను ఆరాధిస్తూ ఉన్నామని గర్వించరు మరియు (ఆయన ఆరాధనలో) అలసట కూడా చూపరు.) (అల్ అంబియా:19-20)

అదేవిధంగా దైవ దూతలు పెద్ద సంఖ్యలో ఉన్నారు వారి సంఖ్య కేవలం అల్లాహ్ కు మాత్రమే తెలుసు. అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ وَمَا يَعۡلَمُ جُنُودَ رَبِّكَ إِلَّا هُوَۚ وَمَا هِيَ إِلَّا ذِكۡرَىٰ لِلۡبَشَرِ ٣١ ﴾

(మరియు నీ ప్రభువు సైన్యాలను ఆయన తప్ప మరెవ్వరూ ఎరుగరు. మరియు ఇదంతా మానవునికి ఒక జ్ఞాపిక మాత్రమే.) (అల్ ముద్దస్సిర్:31)

హజ్రత్ అనస్ (రజి) మేరాజ్ లో జరిగిన సంఘటన గురించి ఇల్ తెలియ చేస్తున్నారు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం వారిని బైతె మామూర్ వద్దకు తీసుకు వెళ్ళడం జరిగింది ప్రవక్త గారు దాని గురించి జిబ్రాయిల్ అలైహిస్సలాం వారిని ప్రశ్నించగా ఆయన ఇలా తెలియ చేశారు దీనిని బైతె మామూర్ అంటారు ఇందులో ప్రతిరోజూ డెబ్బై వేల మంది దైవ దూతలు నమాజ్ చదువుతారు ఒక సారి చదివిన వారికి మళ్ళీ అవకాశం లాభించదు అదే వారి చివరి ప్రవేశం అవుతుంది. (బుఖారి:3207-ముస్లిం:164)

ఓ విశ్వాసులరా దైవదూతలపై ఆరు విషయాలలో తప్పక విశ్వాసముంచాలి:

1. వారి ఉనికి పై విశ్వాసం

2. వారిని ప్రేమించాలి, వారిని ద్వేషించే వారు మరియు వారి తో శత్రుత్వం ఉంచేవారు ఆవిశ్వాసులు (కాఫిర్) అవుతారు. అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ مَن كَانَ عَدُوًّا لِّلَّهِ وَمَلَٰٓئِكَتِهِۦ وَرُسُلِهِۦ وَجِبْرِيلَ وَمِيكَىٰلَ فَإِنَّ ٱللَّهَ عَدُوٌّ لِّلْكَٰفِرِينَ ﴿٩٨﴾ ﴾

(అల్లాహ్ కు ఆయన దూతలకు, ఆయన ప్రవక్తలకు, జిబ్రీల్ కు మరియు మీకాయీల్ కు ఎవరు శత్రువులో, నిశ్చయంగా అలాంటి సత్యతిరస్కారులకు అల్లాహ్ శత్రువు.) (అల్ బఖర:98)

3. మనకు తెలిసిన దైవదూతలను విశ్వాసించడం ఉదా: జిబ్రాయిల్ అలైహిస్సలాం అదేవిధంగా మనకు తెలియని దైవదూతలను కూడా సంపూర్ణంగా విశ్వసించడం.

4. దైవదూతలు కలిగి ఉన్న సహజసిద్ధ లక్షణాలపై (వారు కలిగిఉన్న పోలికపై) విశ్వాసం తేవడం ఉదా :జిబ్రాయిల్ దైవదూత ఆయన సహజసిద్ధ లక్షణాలలో ఒకదాని గురించి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియచేశారు; నేను జిబ్రాయిల్ దూతను అతని అసలు రూపంలో చూశాను ఆయన ఆరు వందల రెక్కలు కలిగిఉన్నాడు. అవి ఆకాశ అంచులను సైతం కప్పి ఉన్నాయి .(బుఖారి: 3233,3232 - ముస్లిం: 174,177)

దైవదూతలు అల్లాహ్ ఆజ్ఞతో మానవ రూపంలోకి కూడా మారవచ్చు ఉదా: అల్లాహ్ తఆల జిబ్రాయిల్ అలైహిస్సలాం వారిని మర్యమ్ (అ) దగ్గరికి పంపి నప్పుడు ఆయన మానవరూపం లోనే వచ్చాడు అదేవిధంగా జిబ్రాయిల్ అలైహిస్సలాం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి వద్దకు వచ్చినప్పుడు ఆయన సహాబాల సమావేశం లో కూర్చొని ఇంతలో ఒక వ్యక్తి సమావేశంలో వచ్చాడు. అతని వస్త్రాలు తెల్లవిగాను, తలవెంట్రుకలు దట్టంగా ఉండి మిక్కిలి నల్లవిగాను ఉన్నాయి. అతనిపై ప్రయాణపు అలసట, ఆనవాళ్ళు కనబడట్లేదు. పైగా మాలో ఎవరు అతన్ని ఎరుగరూ కూడ. అతనికి తెలిసిన వారు లేరు కూడ. అతను నేరుగా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వద్దకు వచ్చి ఆయన మోకాళ్ళకు తన మోకాళ్ళు ఆనించి, చేతులు తొడలపై పెట్టుకుని సవినయంగా (మర్యాదస్థితిలో కూర్చున్నాడు. మరయు ఇస్లాం, ఇహ్సాన్, ఖియామత్ మరియు దాని సూచనల గురించి ప్రశ్నించాడు మరియు ప్రవక్త గారు వాటన్నిటికీ సమాధానం ఇచ్చారు ఆ తరువాత అతను వెళ్ళిపోయాడు ఆ వ్యక్తి గురించి సహాబాలు ప్రశ్నించగా అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం " ఆయన 'జిబ్రయీల్' (దైవదూత). ఆయన మీ వద్దకు ధార్మిక విద్యను నేర్పటానికి వచ్చారు అని వివరించారు. (ముస్లిం-9).

మరియు అదేవిధంగా ఇబ్రహీం మరియు లూత్ ప్రవక్తల వద్దకు వచ్చిన దైవదూతలు కూడా మానవ రూపం లోనే వచ్చారు. (షరహ్ సలాసతు ఉసూల్)

దైవదూతల నాయకుడు జిబ్రాయిల్ అలైహిస్సలాం దైవదూతల్లో కెల్లా గొప్పవాడు, అల్లాహ్ తఆల ఆయన గునాలను తెలియచేస్తూ ఇలా అంటున్నాడు:

﴿ ذِي قُوَّةٍ عِندَ ذِي ٱلۡعَرۡشِ مَكِينٖ ٢٠ ﴾

(నిశ్చయంగా, ఇది (ఈ ఖుర్ఆన్) గౌరవనీయుడైన సందేశహరుడు తెచ్చిన వాక్కు! అతను (జిబ్రీల్) మహా బలశాలి, సింహాసన (అర్ష్) అధిపతి సన్నిధిలో ఉన్నత స్థానం గలవాడు!) (అల్ తక్వీర్:20)

మరొక చోట అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ مُّطَاعٖ ثَمَّ أَمِينٖ ٢١ ﴾

(అతని ఆజ్ఞలు పాటింపబడతాయి మరియు (అతను) విశ్వసనీయుడు) (అల్ తక్వీర్:21)

మరోకచోట ప్రవక్త గారి ప్రస్తావనతో జీబ్రాయిల్ దూత ప్రస్థావనను చేస్తూ ఆయన ఎంత గొప్పవాడో తెలియ చేయడం జరిగినది:

﴿ عَلَّمَهُۥ شَدِيدُ ٱلۡقُوَىٰ ٥ ﴾

(అసాధారణ శక్తిగల దైవదూత (జిబ్రయిల్) అతనికి ఖుర్ఆన్ నేర్పాడు అతడు గొప్ప శక్తి సంపన్నుడు. మరి అతను తిన్నగా నిలబడ్డాడు) (అల్ నాజ్మ్:5)

అంటే ప్రవక్త వారికి వాహీ నేర్పించినది, జిబ్రయిల్ అలైహిస్సలాం వారు ఆయన అల్లాహ్ యొక్క ఆజ్ఞా పాలన చేస్తారు, ప్రవక్తలకు వహి అందచేస్తారు, మరియు ఆ వహీ గురించి షైతానులకు తెలియకుండా కాపాడుతాడు, ఇది అల్లాహ్ వైపునుంచే ఆ వహిని శక్తి సంపన్నుడు అయిన దూత ద్వారా పంపాడు.

అల్లాహ్ అంటున్నాడు ﴿ ذُو مِرَّةٍ ﴾ అంటే అంతర్గతంగా, బహిర్గతంగా ఏర్పడే ఆపద నుండి రక్షించే శక్తి ఆయనకు ప్రసాదించబడింది అనగా ఆయన అంత గొప్పగా సృష్టించబడ్డాడు.

5. దైవదూతల యొక్క ఏ సుగుణాల గురించి మనకు తెలుసో వాటి పై విశ్వాసముంచాలి. ఉదా: సిగ్గు , బిడియం దీనికి ఆధారంగా ప్రవక్త గారి హదీస్ ఉస్మాన్ రజి గారి గురించి అనడం జరిగినది " ఏమిటి నేను దైవ దూతలు సైతం సిగ్గు పడేటు వంటి వ్యక్తి తో నేను సిగ్గు పడకూడదా" (ముస్లిం 2401)

అల్లాహ్ వెటినైతే ద్వేషిస్తాడో దైవ దూతలు కూడా వాటిని ద్వేషిస్తారు అందకే వారు కుక్క మరియు చిత్ర పటాలు ఉన్న గృహం లోకి ప్రేవేసించరు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా తెలియ చేస్తున్నారు : దైవ దూతలు ఆ ఇంట్లోకి ప్రవేశించారు ఏ ఇంట్లోనైతే కుక్క ఉంటుందో మరియు అందులోకి ప్రవేశించారు ఎందులోనైతే ప్రాణ జీవుల పటాలు ఉంటాయో. (బుఖారి 3235- ముస్లిం 2106)

ఏ విషయాల నుండి అయితే మనిషికి ఇబ్బంది కలుగుతుంది ఆ విషయాల నుండి దైవదూతలకు కూడా ఇబ్బంది కలుగుతుంది. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఉల్లి మరియు వెల్లుల్లి లాంటి దుర్వాసన వచ్చే పదార్థాలు తిన్న వ్యక్తిని మస్జీద్ కి రావడం నుండి వారించారు, మరియు దుర్వాసన కలిగినటువంటి ప్రతి వస్తువు కూడా ఈ ఆజ్ఞ పరిధిలోకి వస్తుంది. ఉదా: సిగరెట్

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఈ విధంగా తెలియజేశారు ఎవరైతే ఉల్లి మరియు వెల్లుల్లి తిన్నారు వారు మా మసీద్ దగ్గరకు రావద్దు ఎందుకంటే దైవదూతలకు ఆ విషయాల నుండి ఇబ్బంది కలుగుతుంది ఏ విషయాల నుండి అయితే ఆదం సంతతికి ఇబ్బంది అవుతుందో.(ముస్లిం 564)

6. సర్వ శక్తిమంతుడైన అల్లాహ్ ఆజ్ఞకు అనుగుణంగా వారు ప్రతి సాధారణమైన పనిని మరియు ప్రత్యేకమైనపనిని చేస్తారు. సాధారణమైనపని అనగా ఉదాహరణకు: అల్లాహ్ యొక్క పరిశుద్ధతను కొనియాడటం మరియు ఎటువంటి అలసట లేకుండా ఉదయం సాయంత్రం ఆయనను ఆరాధించటం అల్లాహ్ ఈ విధంగా తెలియజేస్తున్నాడు:

﴿ فَٱلتَّٰلِيَٰتِ ذِكۡرًا ٣ ﴾

(మరి అల్లాహ్ ఉపదేశాన్ని పఠించే వారితోడు) (అల్ సాఫ్ఫాత్:3)

అందులో కొంతమంది దైవదూతలకు కొన్ని ప్రత్యేక పనులు అప్పగించబడ్డాయి. ఉదాహరణకు జిబ్రయీల్ దూత వహీని ప్రవక్తల వరకు చేరవేస్తారు, మరియు ఇతర దైవదూతలు కూడా ఈ వహీ అందజేసే పని చేసి ఉండవచ్చు అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ فَٱلۡمُلۡقِيَٰتِ ذِكۡرًا ٥ عُذۡرًا أَوۡ نُذۡرًا ٦ ﴾

(జ్ఞాపికను తీసుకువచ్చే దూతల సాక్షిగా ! సాకులు లేకుండా చేయడానికి హెచ్చరించడానికి) (అల్ ముర్సలాత్:5-6)

ఆ దైవదూతలు ప్రవక్తల పై అల్లాహ్ యొక్క వహీని తీసుకొస్తారు.

ఒక ఉదాహరణ: మీకాయిల్ అలైహిస్సలాం వారికి వర్షం కురిపించే బాధ్యత అప్పగించడం జరిగింది.

మరియు అదే విధంగా శంఖం పూరించే దైవ దూత కూడా నియమించబడి ఉన్నాడు ఆయన పేరు ఇస్రాఫీల్ శంఖం పూరించడం అనగా హదీసులో వస్తుంది,

"శంఖం ఎప్పుడైతే పూరించబడుతుందో" ఆరోజున ప్రళయం సంభవిస్తుంది, మరియు ప్రజలందరూ సమాధుల నుండి లేచి నిల్చుంటారు.

ఈ ముగ్గురు దైవదూతలు గొప్పవారు, మరియు వారికి ప్రసాదించబడిన కార్యాలు కూడా గొప్పవే' జీవితానికి సంబంధించినవి. జిబ్రాయిల్ దూతకు వహి అందజేసే బాధ్యత అది హృదయ జీవితానికి సంబంధించింది, మీకాయిల్ దూతకు వర్షం కురిపించే బాధ్యత అది భూ జీవితానికి సంబంధించినది, మరియు ఇస్రాఫీల్ దూతకు శంఖం పూరించే బాధ్యత అనగా అప్పుడు మృతదేహాలకు మళ్లీ తిరిగి జీవితం ప్రసాదించబడుతుంది.

మరొక దైవదూత పేరు "మలకుల్ మౌత్" ఆయనకు ప్రాణం తీసే బాధ్యత అప్పగించడం జరిగింది. అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ ۞ قُلۡ يَتَوَفَّىٰكُم مَّلَكُ ٱلۡمَوۡتِ ٱلَّذِي وُكِّلَ بِكُمۡ ثُمَّ إِلَىٰ رَبِّكُمۡ تُرۡجَعُونَ ١١ ﴾

(వారితో ఇలా అను: "మీపై నియమించబడిన మృత్యుదూత మీ ప్రాణం తీస్తాడు. ఆ తరువాత మీరు మీ ప్రభువు వద్దకు మరలింపబడతారు.") (అల్ సజ్దహ్:11)

ఈ "మలకుల్ మౌత్" దూతను ఇజ్రాయిల్ అని అందరూ పిలుస్తారు. కానీ ఖుర్ఆన్ మరియు హదీసుల ద్వారా మనకు ఆధారం లభించదు. కనుక మనం కేవలం ఖుర్ఆన్ లో ఉన్నట్లుగా మలకుల్ మౌత్ అని మాత్రమే పిలవాలి.

మరియు ఈ "మలకుల్ మౌత్" దూతకు సహాయపడే దైవదూతలు కూడా ఉన్నారు. అల్లాహ్ ఈ విధంగా సెలవిస్తున్నాడు:

﴿ وَهُوَ ٱلۡقَاهِرُ فَوۡقَ عِبَادِهِۦۚ وَيُرۡسِلُ عَلَيۡكُمۡ حَفَظَةً حَتَّىٰٓ إِذَا جَآءَ أَحَدَكُمُ ٱلۡمَوۡتُ تَوَفَّتۡهُ رُسُلُنَا وَهُمۡ لَا يُفَرِّطُونَ ٦١ ﴾

(ఆయన తన దాసులపై సంపూర్ణ అధికారం (ప్రాబల్యం) గలవాడు. మరియు ఆయన మీపై కనిపెట్టుకొని ఉండే వారిని పంపుతాడు. చివరకు మీలో ఒకరికి చావు సమయం వచ్చినపుడు, మేము పంపిన దూతలు అతనిని మరణింపజేస్తారు మరియు వారెప్పుడూ అశ్రద్ధ చూపరు) (అల్ అన్ ఆమ్:61)

ఈ వాక్యంలో ఉన్న (رُسُلُنَا) అనే పదానికి అర్థం దైవదూతలు అని' మరియు ఈ దైవదూతలే "మలకులు మౌత్" దూతకు సహాయపడతారు, మరియు అల్లాహ్ యొక్క ఆజ్ఞలో (لَا يُفَرِّطُونَ) ఈ పదం యొక్క అర్థం ఏమిటంటే; వారికి ప్రసాదించబడినటువంటి బాధ్యతలో వారు ఎలాంటి అశ్రద్ధ వహించరు.

అదేవిధంగా కొంతమంది దైవదూతలు ఈ భూమిపై సంచరిస్తూ ఉంటారు. వారు అల్లాహ్ స్మరణ చేసేటువంటి సభలను, మరియు జ్ఞానం నేర్చుకునేటువంటి సభలను, వెతుకుతూ ఉంటారు. వాటిలో నుండి ఏదైనా సభ వారికి కనపడితే' వారు ఒకరినొకరు పిలుచుకొని ఆ సభలలో కూర్చుని' ఆ సభను ఈ ప్రపంచ ఆకాశం వరకు తమ రెక్కలతో కప్పి ఉంచుతారు.

అదేవిధంగా దైవదూతలలో మరికొంతమంది మానవుల కర్మలను భద్రపరచడానికి, వాటిని లిఖించి ఉంచడానికి నియమించబడి ఉన్నారు. ప్రతి వ్యక్తితో పాటు ఇద్దరు దైవదూతలు ఉంటారు, ఒకరు అతని కుడివైపున, మరొకరు అతని ఎడమవైపున ఉంటారు. అల్లాహ్ ఈ విధంగా తెలియజేస్తున్నాడు:

﴿ إِذْ يَتَلَقَّى ٱلْمُتَلَقِّيَانِ عَنِ ٱلْيَمِينِ وَعَنِ ٱلشِّمَالِ قَعِيدٌ ۝١٧ مَّا يَلْفِظُ مِن قَوْلٍ إِلَّا لَدَيْهِ رَقِيبٌ عَتِيدٌ ۝١٨ ﴾

((జ్ఞాపకముంచుకోండి) అతని కుడి మరియు ఎడమ ప్రక్కలలో కూర్చుండి (ప్రతి విషయాన్ని వ్రాసే) ఇద్దరు పర్యవేక్షకులు (దేవదూతలు) అతనిని కలుసుకొన్న తరువాత నుంచి - అతనితో బాటు ఒక పర్యవేక్షకుడైనా సిద్ధంగా లేనిదే - అతడు ఏ మాటనూ పలకలేడు.) (ఖాఫ్:17-18)మరొకచోట ఇలా తెలియజేస్తున్నాడు.

﴿ وَإِنَّ عَلَيْكُمْ لَحَٰفِظِينَ ۝١٠ كِرَامًا كَٰتِبِينَ ۝١١ يَعْلَمُونَ مَا تَفْعَلُونَ ۝١٢ ﴾

(నిశ్చయంగా మీపై పర్యవేక్షకులు నియమితులై ఉన్నారు (వారు మీ ఖర్మలను నమోదు చేసే) గౌరవ నీయులైన లేఖకులు మీరు చేసేదంతా వారికి తెలుసు సుమా !) (అల్ ఇన్ ఫితార్:10-12)

అదేవిధంగా సమాధిలో మనిషిని ప్రశ్నించడానికి కొంతమంది దైవదూతలు నియమించబడి ఉన్నారు. ఎప్పుడైతే మనిషిని సమాధిలో పెట్టడం జరుగుతుందో అప్పుడు వారు వచ్చి మీ ప్రభువు ఎవరు మీ ప్రవక్త ఎవరు మీ ధర్మం ఏది అని ప్రశ్నిస్తారు. (బుఖారి 1374)

మరి కొంతమంది దైవదూతలు స్వర్గవాసుల సేవ కొరకు నియమించబడి ఉన్నారు. అల్లాహ్ స్వర్గవాసుల గురించి తెలియజేస్తూ ఈ విధంగా అన్నాడు:

﴿ وَٱلْمَلَٰٓئِكَةُ يَدْخُلُونَ عَلَيْهِم مِّن كُلِّ بَابٍ ۝٢٣ سَلَٰمٌ عَلَيْكُم بِمَا صَبَرْتُمْ ۚ فَنِعْمَ عُقْبَى ٱلدَّارِ ۝٢٤ ﴾

(మరియు ప్రతి ద్వారం నుండి దేవదూతలు వారి (స్వాగతం) కొరకు వస్తారు. (దేవదూతలు అంటారు): "మీ సహనానికి, ఫలితంగా ఇప్పుడు మీకు శాంతి కలుగు గాక(సలాం)! ఇక ఈ అంతిమ (పరలోక) గృహం ఎంతో సౌఖ్యదాయకమైనది!") (అల్ రఅద్:23-24)

మరికొందరు దైవదూతలు నరకం పై నియమించబడి ఉన్నారు. వారి నాయకుడి పేరు "మాలిక్" అతను నరక పాలకుడు అల్లాహ్ నరకవాసుల ప్రాధేయతను గురించి ప్రస్తావిస్తున్నాడు:

﴿ وَنَادَوْا۟ يَٰمَٰلِكُ لِيَقْضِ عَلَيْنَا رَبُّكَ ۖ قَالَ إِنَّكُم مَّٰكِثُونَ ۝٧٧ ﴾

(మరియు వారిలా మొరపెట్టుకుంటారు: "ఓ నరక పాలకుడా (మాలిక్)! నీ ప్రభువును మమ్మల్ని అంతం చేయమను." అతను అంటాడు: "నిశ్చయంగా మీరిక్కడే (ఇదే విధంగా) పడి ఉంటారు.") (అల్ జుఖ్ రుఫ్:77)

మరికొందరు దైవదూతలు పర్వతాలపై నియమితులై ఉన్నారు. తాయిఫ్ వారు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారిని బాధించినప్పుడు, వచ్చి ప్రవక్తతో ఇలా అన్నారు, ఒకవేళ' మీరే గనుక కోరుకుంటే మేము ఈ మక్కా నగరానికి ఇరువైపులా ఉన్న పర్వతాలను కలిపివేస్తాము, అప్పుడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఇలా అన్నారు; వద్దు నాకు నమ్మకం ఉంది. అల్లాహ్ వీరి సంతతి నుండి తప్పకుండా ఆయన్ని మాత్రమే ఆరాధించి ఆయనకు ఎవరిని సాటి కల్పించనటువంటి వారిని పుట్టిస్తాడు.(బుఖారి 3231 – ముస్లిం 1795)

మరి కొంతమంది దైవదూతలు మేఘాల కొరకు నియమితులే ఉన్నారు, వారు అల్లాహ్ యొక్క ఆజ్ఞ మేరకు మేఘాలను ఒక ప్రదేశం నుండి, మరో ప్రదేశానికి నడిపిస్తారు. అల్లాహ్ ఇలా తెలియజేస్తున్నాడు:

﴿ فَٱلزَّٰجِرَٰتِ زَجۡرٗا ۝٢ ﴾

(మేఘాలను నడిపించే వారి (దైవదూతల) సాక్షిగా!) (అల్ సాఫ్ఫాత్:2)

దైవదూతలు విశ్వాసులను ప్రేమిస్తారు, వారి కొరకు దుఆ చేస్తారు, మరియు ఇస్తగ్ ఫార్ చేస్తారు, అల్లాహ్ అర్ష్ వద్ద నియమితులైన దైవదూతల గురించి తెలియజేస్తూ ఇలా అంటున్నాడు:

﴿ ٱلَّذِينَ يَحۡمِلُونَ ٱلۡعَرۡشَ وَمَنۡ حَوۡلَهُۥ يُسَبِّحُونَ بِحَمۡدِ رَبِّهِمۡ وَيُؤۡمِنُونَ بِهِۦ وَيَسۡتَغۡفِرُونَ لِلَّذِينَ ءَامَنُواْۖ رَبَّنَا وَسِعۡتَ كُلَّ شَيۡءٖ رَّحۡمَةٗ وَعِلۡمٗا فَٱغۡفِرۡ لِلَّذِينَ تَابُواْ وَٱتَّبَعُواْ سَبِيلَكَ وَقِهِمۡ رَبَّنَا وَأَدۡخِلۡهُمۡ جَنَّٰتِ عَدۡنٍ ٱلَّتِي وَعَدتَّهُمۡ وَمَن صَلَحَ مِنۡ ءَابَآئِهِمۡ وَأَزۡوَٰجِهِمۡ وَذُرِّيَّٰتِهِمۡۚ إِنَّكَ أَنتَ ٱلۡعَزِيزُ ٱلۡحَكِيمُ ۝٧

وَقِهِمُ ٱلسَّيِّـَٔاتِۚ وَمَن تَقِ ٱلسَّيِّـَٔاتِ يَوۡمَئِذٖ فَقَدۡ رَحِمۡتَهُۥۚ وَذَٰلِكَ هُوَ ٱلۡفَوۡزُ ٱلۡعَظِيمُ ٩ ﴾

(సింహాసనాన్ని (అర్ష్ ను) మోసేవారు మరియు దాని చుట్టూ ఉండేవారు (దైవదూతలు), తమ ప్రభువు పవిత్రతను కొనియాడుతూ, ఆయనను స్తుతిస్తూ ఉంటారు. మరియు ఆయన మీద విశ్వాసం కలిగి ఉంటారు. మరియు విశ్వసించిన వారి కొరకు క్షమాభిక్ష కోరుతూ: "ఓ మా ప్రభూ! నీవు నీ కారుణ్యం మరియు నీ జ్ఞానంతో ప్రతి దానిని ఆవరించి ఉన్నావు. కావున పశ్చాత్తాపంతో నీ వైపునకు మరలి, నీ మార్గాన్ని అనుసరించే వారిని క్షమించు; మరియు వారిని భగభగమండే నరకాగ్ని శిక్ష నుండి కాపాడు!" ఓ మా ప్రభూ! ఇంకా వారిని, నీవు వాగ్దానం చేసిన, కలకాలముండే స్వర్గవనాలలో ప్రవేశింపజేయి మరియు వారి తండ్రులలో వారి సహవాసులలో (అజ్వాజ్ లలో) మరియు వారి సంతానంలో, సద్వర్తనులైన వారిని కూడా! నిశ్చయంగా నీవే సర్వశక్తిమంతుడవు, మహా వివేకవంతుడవు. మరియు వారిని దుష్కార్యాల నుండి కాపాడు. మరియు ఆ రోజు నీవు ఎవడినైతే దుష్కార్యాల నుండి కాపాడుతావో! వాస్తవంగా వాడిని నీవు కరుణించినట్లే! మరియు అదే ఆ గొప్ప సాఫల్యం (విజయం)(గాఫిర్:8-9)

మరియు దైవదూతలు ఆ వ్యక్తి పాప క్షమాపణ గురించి దుఆ చేస్తారు, ఏ వ్యక్తి అయితే మస్జిద్ లో ఒక నమాజ్ ముగించుకొని మరో నమాజ్ కొరకు వేచి చూస్తాడో. దైవ దూతలు ఇలా అంటారు; ఓ అల్లాహ్ అతనిని క్షమించు ఓ అల్లాహ్ అతనిని కరుణించు. (అబూ దావూద్ 469- తిర్మీజీ 330 – నసాయి 733)

మరియు దైవదూతలు ఆ వ్యక్తి గురించి కూడా క్షమాపణ మరియు కారుణ్యం గురించి దుఆ చేస్తారు, ఏ వ్యక్తి అయితే మస్జిద్ వెలుపల మొదటి సఫ్ లో నమాజ్ ఆచరిస్తాడో. (అబూ దావూద్ 674- నసాయి 646-ఇబ్నె మాజ 997)

మరియు దైవదూతలు ప్రజలకు మంచి గురించి ఆదేశించే' వారి గురించి కూడా దుఆ చేస్తారు.

అబూ ఉమామ(రజి) కథనం ప్రకారం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేశారు; అల్లాహ్ మరియు ఆయన దైవదూతలు, ఆకాశంలోని వారు, భూమిపై వారు, చివరికి పుట్టలలో ఉండే చీమలు సైతం, నీటిలో ఉండే చేపల సైతం, ఆవ్యక్తి శుభాల మేళ్ల గురించి దుఆ చేస్తారు ఏ వ్యక్తి అయితే మంచిని బోధిస్తాడో.(తిర్మీజీ 2685)

మరియు దైవదూతలు ఏ వ్యక్తి అయితే తన తోటి ముస్లిం సోదరులకు ఏదైనా ఇనుప వస్తువును లేక ఏదైనా పదునైన ఆయుధం చూపిస్తాడో' ఆ వ్యక్తిపై శాపాన్ని పంపుతారు.

అబూ హురైరా (రజి) కథనం ప్రకారం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా తెలియజేశారు; ఎవరైతే తనతోటి సోదరులకు ఆయుధం లేక ఏదైనా పదునైన వస్తువును సూచించి చూపిస్తాడో, అతను ఒకే తల్లి తండ్రి పుట్టిన సోదరుడైన సరే దైవదూతలు ఆ వస్తువుని విడిచి పెట్టే వరకు అతనిపై శాపాన్ని పంపుతారు. (ముస్లిం 2616)

దైవదూతలు ఫజ్ర్ నమాజులో విశ్వాసులతోపాటు హాజరవుతారు:

﴿ وَقُرْءَانَ ٱلْفَجْرِ ۖ إِنَّ قُرْءَانَ ٱلْفَجْرِ كَانَ مَشْهُودًا ﴿٧٨﴾ ﴾

(మరియు ప్రాతఃకాలంలో (నమాజ్ లో) ఖుర్ఆన్ పఠించు. నిశ్చయంగా ప్రాతఃకాల ఖుర్ఆన్ పఠనం (దేవదూతల ద్వారా) వీక్షింప బడుతుంది.) (అల్ ఇస్రా:78)

ఫజ్ర్ లో ఖురాన్ చదవడం అనగా; ఫజ్ర్ నమాజులో ఇతర నమాజుల కంటే ఎక్కువగా ఖురాన్ పారాయణం జరుగుతుంది, మరియు ఈ నమాజులో చేసేటువంటి ఖురాన్

పారాయణకు ప్రాధాన్యత కూడా ఉంది, ఎందుకంటే ఆ సమయంలో రాత్రి మరియు పగటికి సంబంధించిన దేవదూతలు హాజరవుతారు.(తఫ్సీర్ సాది)

వీటి ద్వారా అర్థమయ్యేటువంటి విషయం ఏమిటంటే' దైవ దూతలు అల్లాహ్ తఆల ఏ ఆదేశాలనైతే వారికి ఇచ్చాడో వారు ఆ ఆదేశాల ప్రకారం తప్పక వారి యొక్క బాధ్యతను నెరవేరుస్తుంటారు. అందుకే అల్లాహ్ దేవదూతలను సందేశం అందజేసే వారిగా పేర్కొన్నాడు. అల్లాహ్ తఆల సెలవిస్తున్నాడు:

﴿ ٱلۡحَمۡدُ لِلَّهِ فَاطِرِ ٱلسَّمَٰوَٰتِ وَٱلۡأَرۡضِ جَاعِلِ ٱلۡمَلَٰٓئِكَةِ رُسُلًا أُوْلِيٓ أَجۡنِحَةٖ ﴾

(సర్వ స్తోత్రాలకు అర్హుడు అల్లాహ్ మాత్రమే! ఆకాశాలు ,మరియు భూమి యొక్క సృష్టికి మూలాధారి ఆయనే దైవదూతలను సందేశాన్ని అందచేసే వారిగా నియమించాడు.) (ఫాతిర్:1)

అనగా దైవదూతలను వహీ కొరకు, మరియు ప్రాణం తీయడం కొరకు, మేఘాలను చేరవేయడం కొరకు, మరియు ఆదం సంతతి యొక్క కర్మలు లిఖించడం, కొరకు నియమించడం జరిగింది.

ఇబ్నె తైమియా(ర) ఈ విధంగా తెలియజేస్తున్నారు; దైవదూతల విషయం చాలాగొప్పది, వారు అల్లాహ్ యొక్క ఆదేశాలను, వ్యవహారాలను, నిర్వర్తించడానికి పంపబడ్డారు. అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ فَٱلۡمُدَبِّرَٰتِ أَمۡرٗا ﴾

(మరియు తన ప్రభువు అజ్ఞానుసారం వ్యవహారాలు నిర్వహించే దేవదూతల సాక్షిగా) (అల్ నాజియాత్:5)

మరోచోట ఇలా ఉంది :

﴿ فَٱلۡمُقَسِّمَٰتِ أَمۡرٗا ﴾

(మరియు అల్లాహ్ ఆజ్ఞ తో (అనుగ్రహాలను)పంచి పెట్టె దేవదూతల సాక్షిగా) (అల్ జారియాత్:4)

అల్లాహ్ తఆల తన గ్రంథాలలో దైవదూతల యొక్క ప్రస్తావన అనేకమార్లు చేశాడు, వారి గురించి అనేక విషయాలు తెలియజేశాడు, దీని ద్వారా వారి యొక్క గొప్పతనం మనకు అర్థమవుతుంది.

మరియు దైవదూతల యొక్క మరో గొప్పదనం ఏమిటంటే' అల్లాహ్ వారి సాక్ష్యం ఇస్తున్నాడు:

﴿ فَٱلۡمُدَبِّرَٰتِ أَمۡرٗا ﴾

(మరియు తన ప్రభువు అజ్ఞానుసారం వ్యవహారాలు నిర్వహించే దేవదూతల సాక్షిగా) (అల్ నాజియాత్:5)

దైవదూతలలో కొంతమంది ఎల్లప్పుడూ అల్లాహ్ యొక్క ఆరాధనలో నిమగ్నమై ఉంటారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు తెలియజేస్తున్నారు; నిశ్చయంగా ఆకాశం నిండిపోయి ఉంది, అందులో నాలుగు వేళ్ళు పట్టే స్థలం కూడా కాళీ లేదు, అయినప్పటికీ సాష్టాంగ పడే దైవదూతలు సాష్టాంగ పడుతూనే ఉన్నారు. ఆకాశం అంతా విశాలంగా ఉన్నప్పటికీ దైవదూతల ఆరాధన కొరకు ఇరుకైపోయింది. అల్లాహ్ పరిశుభ్రవంతుడు చాలా గొప్పవాడు. (తిర్మీజీ 2312 – అహ్మద్ 173/5 – ఇబ్నె మాజా 4190.)

దైవదూతలపై విశ్వాసం యొక్క ప్రాథమిక విషయాలను మీ ముందు ఉంచడం జరిగింది. అల్లాహ్ ఖురాన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్షింప చేయుగాక ,ఆయన వివేకంతో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే

భాగ్యం ప్రసాదించుగాక, అల్లాహ్ మనందరిని క్షమించుగాక, మీరు కూడా అల్లాహ్ ను క్షమాపణ వేడుకోండి నిశ్చయంగా ఆయన (తౌబా) పాశ్చాత్తాపం చెందే వారిని తప్పక మన్నిస్తాడు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత:

తెలుసుకోండి! అల్లాహ్ మీపై కరుణించు గాక' దైవదూతలపై విశ్వాసం ఉంచడం వలన గొప్ప లాభాలు ఉన్నాయి.

1. అల్లాహ్ యొక్క గొప్పదనం, మహిమ ఆయన యొక్క ఆధిపత్యం గురించి తెలుస్తుంది. మరియు ఆయన సృష్టించినటువంటి సృష్టి ఇంత గొప్పగా ఉంటే' మరి ఈ సృష్టిని సృష్టించినటువంటి ఆ సృష్టికర్త' ఎంత గొప్పవాడో అన్నది మనకు అర్థమవుతుంది.

2. ఆదాము సంతానము పట్ల చూపినటువంటి అనుగ్రహం, మరియు దయ మూలంగా ఆయనకు కృతజ్ఞతలు. ఎందుకంటే ఆయన దైవదూతలలో కొందరిని వారి రక్షణ కొరకు మరియు వారికర్మల లిఖించడానికి మరియు వారి ఇతర ప్రయోజనాలు కొరకు నియమించి ఉంచాడు.

3. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ కు వారు చేసినటువంటి ఆరాధన కొరకు వారిని ప్రేమించుట.

కనుక మీరు తెలుసుకోండి అల్లాహ్ మీపై కరుణించు గాక! పుణ్యాత్ములైనటువంటి ఆదాము సంతానము దైవదూతల కంటే గొప్పవారు. ఇది "అహ్ లుస్సున్నహ్ వల్ జమాఅహ్" వారి వాక్యం. ఎందుకంటే ఆదం సంతతిలో సహజ సిద్ధమైన కామ క్రోధములు పెట్టడం జరిగింది, అందువలన అతనిలో ప్రతిఘటించేటువంటి శక్తి

అణచివేసే శక్తి ఉంటుంది, అతని మనసు చెడు వైపునకు ప్రేరేపిస్తుంది, మరియు అతని రక్తంలో షైతాన్ ప్రవహిస్తుంటాడు, అయినప్పటికీ అతను నిగ్రహంగా ఉంటూ అల్లాహ్ ఆరాధన చేస్తాడు. దీనికి భిన్నంగా దైవదూతలకు ఇవేమీ ఉండవు' మరియు షైతాన్ వారిని తప్పదారి కూడా పట్టించలేడు. అందుకే ఆదం సంతానానికి దైవదూతలు కంటే ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది.

మరియు ఇది కూడా తెలుసుకోండి! షాబాన్ మాసంలో ఉపవాసాలు ఉండటం అభిలాషనియమైన ఆచరణ. ఆయిషా (రజి) తెలియచేస్తున్నారు; ప్రవక్త వారు షాబాన్ మాసంలో నఫీల్ ఉపవాసాలు ఎంత ఎక్కువగా పాటించేవారు అంటే ఇక ప్రవక్త ఉపవాసం వదిలిపెట్టరేమో అన్నంత భయం ఉండేది. మరియు నేను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారిని చూశాను రమజాన్ పూర్తి ఉపవాసాల తర్వాత షాబాన్ మాసం లో ఉపవాసాలు పాటించినంత మరే మాసంలో పాటించలేదు. (అహ్మద్ 201/5)

ఈ విషయాన్ని కూడా తెలుసుకోండి అల్లాహ్ మీపై కారునించుగాక అల్లాహ్ మీకు ఒక పెద్ద ఆచరణ కై అజ్ఞాపించి ఉన్నాడాని మీరు గుర్తుపెట్టుకోండి అల్లాహ్ ఇలా అన్నాడు.

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

(నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.) (అల్ అహ్ జాబ్:56)

ఓ అల్లాహ్ నీ దాసుడు మరియు నీప్రవక్త అయిన ముహమ్మద్ సల్లల్లాహు అలైహివ సల్లంపై నీ కారుణ్యాన్ని అవతరింప చేయి ఆయన ఖలీఫాలు,తాబయీనులను పూర్తి చిత్తశుద్ధితో అనుసరించే వారిని ఇష్టపడు ప్రేమించు.

ఓ అల్లాహ్ ఇస్లాం ముస్లిం లకు గౌరవ మర్యాదలు ప్రసాదించు, షిర్క్ ,ముష్రిక్ లను అవమాన బరుచు నీవు నీ ధర్మం అయిన ఇస్లాం కు శత్రువులు ఎవరైతే ఉన్నారో' వారిని సర్వ నాశనం చేయి, మరియు ఏకేశ్వరోపశకులకు నీ సహాయాన్ని అందించు. ఓ అల్లాహ్ మా దేశాలలో భద్రత ను ప్రసాదించు మా నేతల వ్యవహారాన్ని సరిదిద్దు ,సన్మార్గం చూపే మరియు సన్మార్గము పై నడిచే వారీగా చేయి. ఓ అల్లాహ్ మాకు ఈ ప్రపంచంలో పుణ్యాన్ని పరలోకం లో సాఫల్యాన్ని ప్రసాదించు, నరక శిక్షల నుండి మమ్ములను కాపాడు. ఆమీన్

سُبْحَٰنَ رَبِّكَ رَبِّ ٱلْعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلْمُرْسَلِينَ وَٱلْحَمْدُ لِلَّهِ رَبِّ ٱلْعَٰلَمِينَ

అంశము:- దైవ గ్రంథాల పై విశ్వాసం

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

అన్నిటికంటే ఉత్తమమైనమాట అల్లాహ్ మాట, మరియు అందరికంటే ఉత్తతమైనపద్దతి ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిపద్దతి. అన్నిటికంటే నీచమైనది ఇస్లాంలో క్రొత్తగా సృష్టించబడివి. బిద్అత్ కార్యకలాపాలు మరియు ఇస్లాం లో క్రొత్తగా సృష్టించబడిన ప్రతి కార్యము బిద్అత్ క్రిందికే వస్తుంది మరియు ప్రతి బిద్అత్ మార్గభ్రష్టత్వము మరియు ప్రతి మార్గభ్రష్టత్వము నరకములోకి తీసుకువెళ్ళేదే.

ఓ ముస్లింలారా! నేను మీకు మరియు స్వయాన నాకు అల్లాహ్ యొక్క దైవ భీతి కలిగి ఉండాలని ఉపదేశిస్తున్నాను. అల్లాహ్ తఆలా మన ముందు తరాల వారి కొరకు మరియు మన తర్వాత తరాల వారి కొరకు కూడా ఇదే ఉపదేశం చేయడం జరిగింది. అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

﴿ وَلَقَدۡ وَصَّيۡنَا ٱلَّذِينَ أُوتُواْ ٱلۡكِتَٰبَ مِن قَبۡلِكُمۡ وَإِيَّاكُمۡ أَنِ ٱتَّقُواْ ﴾

(వాస్తవానికి మేము అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండమని, పూర్వం గ్రంథం ఇచ్చిన వారికీ మరియు మీకూ ఆజ్ఞాపించాము.) (అల్ నిసా :131)

కనుకఅల్లాతో భయపడండి ఆయనకు విధేయత చూపండి ఆవిధేయత నుండి దూరంగాఉండండి మరియు తెలుసుకోండి ఇస్లాం ధర్మంలో దైవ గ్రంథాలపై విశ్వాసం యొక్క ప్రాధాన్యత చాలా ఉంది. మరియు ఇది విశ్వాస మూల స్థంభాలలో మూడవది, అల్లాహ్ తన దాసులపై కనికరిస్తూ వారి సన్మార్గమునకై ప్రవక్త ద్వారా ఒక గ్రంథాన్ని కూడా పంపించాడు, కారణం ఇహపరాల సాఫల్యం. అల్లాహ్ ఈ విధంగా సెలవిస్తున్నాడు:

﴿ لَقَدۡ أَرۡسَلۡنَا رُسُلَنَا بِٱلۡبَيِّنَٰتِ وَأَنزَلۡنَا مَعَهُمُ ٱلۡكِتَٰبَ وَٱلۡمِيزَانَ لِيَقُومَ ٱلنَّاسُ بِٱلۡقِسۡطِۖ ﴾

(నిశ్చయంగా మేము మా ప్రవక్తలకు స్పష్టమైన నిదర్శనాలను ఇచ్చి పంపాము. వారితో పాటు గ్రంథాన్ని, ధర్మకాటాను కూడా అవతరింపజేశాము) (అల్ హదీద్ :25)

నిశ్చయంగా అల్లాహ్ తఆల ఆయన అవతరింపజేసిన గ్రంథాలన్నిటిపై విశ్వాసం తేవడాన్ని విధిగా చేశాడు అల్లాహ్ ఈ విధంగా సెలవిస్తున్నాడు:

﴿ قُولُوٓاْ ءَامَنَّا بِٱللَّهِ وَمَآ أُنزِلَ إِلَيۡنَا وَمَآ أُنزِلَ إِلَىٰٓ إِبۡرَٰهِـۧمَ وَإِسۡمَٰعِيلَ وَإِسۡحَٰقَ وَيَعۡقُوبَ وَٱلۡأَسۡبَاطِ وَمَآ أُوتِيَ مُوسَىٰ وَعِيسَىٰ وَمَآ أُوتِيَ ٱلنَّبِيُّونَ مِن رَّبِّهِمۡ لَا نُفَرِّقُ بَيۡنَ أَحَدٖ مِّنۡهُمۡ وَنَحۡنُ لَهُۥ مُسۡلِمُونَ ١٣٦ ﴾

(ముస్లిములారా!) మీరు ఇలా ప్రకటించండి : "మేము అల్లాహ్‌ను విశ్వసించాము. మాపై అవతరింపజేయబడిన దానినీ, ఇబ్రాహీం, ఇస్మాయీల్, ఇస్‌హాఖ్, యాఖూబ్ మరియు వారి సంతతిపై అవతరింపజేయబడిన దానినీ, మూసా, ఈసా ప్రవక్తలకు వారి ప్రభువు తరపున ఒసగబడిన దానిని కూడా మేము విశ్వసించాము. మేము వారిలో ఎవరిమధ్య కూడా ఎలాంటి విచక్షణ (వివక్ష)ను పాటించము.మేము ఆయనకే విధేయులము.")(అల్ బఖర :136)

ఓ విశ్వాసులారా దైవగ్రంథాలపై ఏడు విషయాలలో తప్పక విశ్వాసం ఉంచాలి. (షరహ్ సలాసతు ఉసూల్)

ఒకటి: అల్లాహ్ అవతరింపజేసిన గ్రంథాలు నిజమైనవి అని విశ్వాసం ఉంచాలి ఉదాహరణ అల్లాహ్ ఇలా తెలియజేస్తున్నాడు:

﴿ ءَامَنَ ٱلرَّسُولُ بِمَآ أُنزِلَ إِلَيۡهِ مِن رَّبِّهِۦ وَٱلۡمُؤۡمِنُونَۚ كُلٌّ ءَامَنَ بِٱللَّهِ وَمَلَٰٓئِكَتِهِۦ وَكُتُبِهِۦ وَرُسُلِهِۦ﴾

(తన ప్రభువు తరపున అవతరింపజేయబడిన దానిని ప్రవక్త విశ్వసించాడు. దాన్ని విశ్వాసులు కూడా (సత్యమని నమ్మారు). వారంతా అల్లాహ్‌ను, ఆయన దూతలను, ఆయన గ్రంథాలను, ఆయన ప్రవక్తలనూ విశ్వసించారు) (అల్ బఖర: 285)

గ్రంథ అవతరణ వహీ ద్వారా జరిగింది و వాస్తవంగా అల్లాహ్ తఆల ఆకాశం నుండి భూమి పైకి వహి తీసుకురావడానికి దైవదూతలను నియమించాడు. ఆ దూత పేరు జిబ్రయీల్ అలైహిస్సలాం ఈయన ప్రవక్తకు తన ప్రత్యేక గ్రంథాన్ని వెల్లడించాడు.

రెండో విషయం: ఏ గ్రంథాల గురించే అయితే మనకు తెలుసో వాటిని విశ్వసించడం, మరియు అవి ఆరు ఉన్నాయి. ఇబ్రహీం మరియు మూస సహిఫాలు, తౌరాత్ మూసా అలైహి సలాం వారిపై అవతరింప చేయబడిన గ్రంథం, ఇంజీల్ ఈసా అలైహి స్సలాం వారిపై అవతరింప చేయబడిన గ్రంథం, జబూర్ దావూద్ అలైహిస్సలాం వారిపై అవతరింప చేయబడిన గ్రంథం, మరియు ఖుర్ఆన్ మహాప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిపై అవతరింప చేయడం జరిగింది. కొంతమంది పండితుల అభిప్రాయం ఏమిటంటే' మూసా సహిఫాలు మరియు తౌరాత్ ఒక్కటే అయితే ఈ విధంగా ఐదు పేర్లు అవుతాయి.

మరియు అదే విధంగా ఏ గ్రంథాల గురించైతే మనకు తెలియదో' వాటిపై కూడా మనం పరిపూర్ణంగా విశ్వాసం తీసుకురావాలి.

మూడో విషయం: దైవ ప్రవక్తలపై ఏ గ్రంథాలు అయితే అవతరించాయో వాటిపై మాత్రమే విశ్వాసముంచాలి. మరియు ఏ గ్రంధాలలోనైతే మార్పు చేర్పులు జరిగాయో వాటి పై విశ్వాసం ఉంచరాదు. ఉదాహరణకు మూసా ప్రవక్తపై అవతరింప చేయబడిన తౌరాత్ ను విశ్వసించాలి, మరియు ఈసా ప్రవక్త పై అవతరించబడిన ఇంజీల్ గ్రంథం పై విశ్వాసం ఉంచాలి, ఇవి అసలు గ్రంథాలు కానీ ఇప్పుడు ఏ గ్రంథాలైతే యూదులు చేతుల్లో మరియు క్రైస్తవుల చేతుల్లో ఉన్నాయో అవి మార్పులకు లోనయ్యాయి. గ్రంథాలకు అవే పేర్లు పెట్టినప్పటికీ' వారు తమ పూర్వీకులు చెప్పినటువంటి విషయాలను అందులో చేర్చారు, మరియు ఇవే అసలు గ్రంథాలని ప్రకటించారు. మరియు సంవత్సరాల తరబడి ప్రజలు ఆ కల్పిత కథనాలను పాటించుకుంటూ వారు మార్గభష్టత్వానికి లోనయ్యారు మరియు ప్రజలను కూడా మార్గభష్టత్వానికి లోను చేశారు కనుక గతించిన ప్రవక్తల పై అవతరింపజేసిన గ్రంథాలు మార్పు చేర్పులకు లోనవడం వలన అల్లాహ్ తఆల ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారిపై అవతరింప చేసినటువంటి దివ్య ఖుర్ఆన్ యొక్క రక్షణ బాధ్యతను స్వయంగా అల్లాహ్ నే తీసుకున్నాడు అల్లాహ్ ఈ విధంగా తెలియజేస్తున్నాడు:

﴿ إِنَّا نَحۡنُ نَزَّلۡنَا ٱلذِّكۡرَ وَإِنَّا لَهُۥ لَحَٰفِظُونَ ٩ ﴾

(మేమే ఈ ఖుర్ఆన్‌ను అవతరింపజేశాము. మరి మేమే దీనిని రక్షిస్తాము) (అల్ హిజ్ర్ :9)

ఈ వాక్యంలో జిక్ర్ అనగా ఖురాన్ అని భావం

నాల్గొవ విషయం: ఏ విషయాలైతే ఆ గ్రంథాల ద్వారా వెల్లడించబడ్డాయో వాటిని సత్యమని నమ్మడం. ఉదాహరణకు ఖుర్ఆన్ మరియు ఖుర్ఆన్ కంటే ముందు వచ్చినటువంటి గ్రంథాలు, మరియు వాటిలో మార్పు చేర్పులకు గురికాకుండా ఉన్నటువంటి సంఘటనలు. మరియు అదేవిధంగా ఖుర్ఆన్

తెలియచేయనటువంటి విషయాలను మేము ధ్రువీకరించము మరియు తిరస్కరించం ఎందుకంటే మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి హదీసులో వస్తుంది ఏదైతే గ్రంథ ప్రజలు మీకు తెలియ పరుస్తారో' దానిని మీరు సత్యం లేక అసత్యం అని అనకండి, ఈ విధంగా అనండి మేము అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త పై విశ్వాసం తెచ్చాము. ఎందుకంటే ఒకవేళ వారి మాట సత్యం అయితే ధ్రువీకరించినట్లు అవుతుంది మరియు అసత్యం అయితే దానిని తిరస్కరించినట్లు అవుతుంది (అబూ దావూద్-3644)

ఐదొవ విషయం: ఆ గ్రంథాలలో ఉన్నటువంటి ఆదేశాలు ఏవైతే రద్దు కాలేదో వాటిపై ఆచరించడం. ఉదాహరణకు అల్లాహ్ తఆల ఈ విధంగా తెలియజేస్తున్నాడు:

﴿ يُرِيدُ ٱللَّهُ لِيُبَيِّنَ لَكُمۡ وَيَهۡدِيَكُمۡ سُنَنَ ٱلَّذِينَ مِن قَبۡلِكُمۡ وَيَتُوبَ عَلَيۡكُمۡۗ ٢٦ ﴾

(అల్లాహ్ మీకు (ధర్మాధర్మాలను) విడమరచి చెప్పాలనీ, మీ పూర్వీకుల్లోని (సజ్జనుల) మార్గంపై మిమ్మల్ని నడిపించాలనీ, మీ పశ్చాత్తాపాన్ని ఆమోదించాలని అభిలషిస్తున్నాడు) (అల్ నిసా :26)

మరోచోట ఇలా తెలియజేస్తున్నాడు:

﴿ أُوْلَٰٓئِكَ ٱلَّذِينَ هَدَى ٱللَّهُۖ فَبِهُدَىٰهُمُ ٱقۡتَدِهۡۗ ﴾

(అల్లాహ్ సన్మార్గం చూపించినటువంటివారు వీరే. కనుక (ఓ ప్రవక్తా!) నువ్వు కూడా వారి మార్గాన్నే అనుసరించు) (అల్ అన్ ఆమ్ :90)

ఆ ఆదేశాలలో ఖిసాస్ కు సంబంధించినటువంటి ఆదేశాలు కూడా ఉన్నాయి. అల్లాహ్ తఆల తౌరాత్ గురించి ప్రస్తావిస్తూ ఇలా తెలియజేశాడు:

﴿ وَكَتَبۡنَا عَلَيۡهِمۡ فِيهَآ أَنَّ ٱلنَّفۡسَ بِٱلنَّفۡسِ وَٱلۡعَيۡنَ بِٱلۡعَيۡنِ وَٱلۡأَنفَ بِٱلۡأَنفِ وَٱلۡأُذُنَ بِٱلۡأُذُنِ وَٱلسِّنَّ بِٱلسِّنِّ وَٱلۡجُرُوحَ قِصَاصٞۚ فَمَن تَصَدَّقَ بِهِۦ ﴾

(మేము తౌరాతు గ్రంథంలో యూదుల కోసం ఒక శాసనాన్ని లిఖించాము: (దీని ప్రకారం) ప్రాణానికి బదులు ప్రాణం, కన్నుకు బదులు కన్ను, ముక్కుకు బదులు ముక్కు, చెవికి బదులు చెవి, పంటికి బదులు పన్ను. అలాగే కొన్ని ప్రత్యేక గాయాల కోసం కూడా (సరిసమానంగా) ప్రతీకారం ఉంది. కాని ఎవరయినా క్షమాభిక్ష పెడితే అది అతని పాలిట పరిహారం (కప్ఫారా) అవుతుంది. అల్లాహ్ అవతరింపజేసిన దానికనుగుణంగా తీర్పు ఇవ్వనివారే దుర్మార్గులు.) (అల్ మాయిదా : 45)

మరియు ఈ ఆజ్ఞ మన షరీఅత్ (చట్టం)లో కూడా భాగమై ఉంది, దీనిపై ఆచరించడం కూడా జరుగుతుందని విశ్వసించాలి. మన ధర్మం దీనికి విరుద్ధం కాదు మరియు ఈ ఆజ్ఞ రద్దు చేయబడలేదు.

ఆరవ విషయం: ఈ గ్రంథాలు మానవులందరినీ ఒకే ధర్మం వైపునకు ఆహ్వానిస్తాయి అని విశ్వసించడం. దినినే తౌహీద్ అంటారు. తౌహీద్ మూడు రకాలు ఒకటి తౌహీదె ఉలూహియత్, తౌహీదె రుబూబియత్, తౌహీదె అస్మా వసిఫాత్.

ఏడవ విషయం: ఖురాన్ గ్రంథం పూర్వ గ్రంథాలను ధ్రువీకరిస్తుంది, మరియు వాటిపై ఆధిపత్యం కలిగిఉంది, మరియు పూర్వ గ్రంథాల రక్షణ కూడా, మరియు పూర్వ గ్రంథాలన్నీ కూడా ఈ దివ్య ఖురాన్ ద్వారానే రద్దు చేయబడ్డాయి. అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ وَأَنزَلۡنَآ إِلَيۡكَ ٱلۡكِتَٰبَ بِٱلۡحَقِّ مُصَدِّقٗا لِّمَا بَيۡنَ يَدَيۡهِ مِنَ ٱلۡكِتَٰبِ وَمُهَيۡمِنًا عَلَيۡهِۖ ﴾

(ఇంకా (ఓ ప్రవక్తా!) మేము నీ వైపుకు ఈ గ్రంథాన్ని సత్య సమేతంగా అవతరింపజేశాము. అది తనకన్నా ముందు వచ్చిన గ్రంథాలను సత్యమని ధృవీకరిస్తుంది, వాటిని పరిరక్షిస్తుంది.) (అల్ మాయిదా :48)

ఇబ్న్ తైమియా (ర) ఇలా తెలియ చేస్తున్నారు : "ఖురాన్ లో ఇలానే ఉంది, అల్లాహ్ మరియు అంతిమ దినం గురించి పూర్వ గ్రంథాలలో వచ్చిన వార్తలు

ధృవీకరించబడ్డాయి. మరియు మరింత వివరంగా పేర్కొనబడ్డాయి, మరియు ఈ విషయాలపై స్పష్టమైన రుజువులు మరియు వాదనలు సమర్పించబడ్డాయి. అదేవిధంగా, ప్రవక్తలందరి ప్రవక్త పదవులు మరియు సందేశహరుల సందేశం అంగీకరించబడింది. మరియు అదేవిధంగా ప్రవక్తల ద్వారా పంపబడిన అన్ని చట్టాలను అంగీకరించడం జరిగింది. మరియు వివిధ ఆధారాల ద్వారా మరియు స్పష్టమైన రుజువుల ద్వారా ప్రవక్తలను మరియు గ్రంథాలను తిరస్కరించిన వారితో చర్చలు వాదన చేయటం, అదేవిధంగా అల్లాహ్ వారికి విధించిన శిక్షలను గురించి, మరియు గ్రంథాలను అనుసరించే వారికి అల్లాహ్ చేసే సహాయాన్ని గురించి, మరియు గ్రంథవహులు మునుపటి గ్రంథాలలో జరిపిన మార్పుల గురించి మరియు వక్రీకరణల గురించి, అల్లాహ్ ప్రస్తావించాడు. గ్రంథాలలో వారు చేసిన పనులను, అలాగే వారు దాచిన అల్లాహ్ ఆజ్ఞలను కూడా పేర్కొన్నాడు. మరియు ప్రతి ప్రవక్త తీసుకువచ్చిన షరీఅత్ చట్టం గురించి తెలియజేయడం జరిగింది, మరియు అలానే పవిత్ర ఖురాన్ గురించి తెలియపరచడం జరిగింది. అందువల్ల, పవిత్ర ఖురాన్ అనేక విధాలుగా మునుపటి గ్రంథాల కంటే ఆధిక్యతను, ప్రాధాన్యపొందింది. మరియు ఈ ఖుర్ఆన్ గ్రంథాల ప్రామాణికతకు సాక్షి. మరియు ఈ గ్రంథాలలోని అబద్దమైన వక్రీకరణకు సాక్షి. (మజ్ మూఅల్ ఫతావా17/44)

ఆయన ఇంకా ఇలా తెలియజేశారు "ఖుర్ఆన్ విషయానికొస్తే, ఇది స్వతంత్ర గ్రంథం, దీనిని విశ్వసించిన వారికి మరే ఇతర గ్రంథం అవసరం లేదు. ఈ ఖుర్ఆన్ మునుపటి అన్ని గ్రంథాల లక్షణాల కలయిక' మరియు ఇతర గ్రంథాలలో ఉన్న అనేక లక్షణాలను కలిగి ఉంది. "అందుకే ఈ గ్రంథం మునుపటి గ్రంథాలన్నింటిని ధృవీకరిస్తుంది, మరియు అన్నింటికంటే శ్రేష్ఠమైనది. ఇది మునుపటి పుస్తకాలలోని సత్యాన్ని రుజువు చేస్తుంది మరియు వాటిలోని తిరోగమనాలను తిరస్కరిస్తుంది. మరియు అల్లాహ్ ఏ ఆజ్ఞలను రద్దు చేశాడో, ఇది వాటిని రద్దు చేస్తుంది, కాబట్టి ఈ ధర్మం సత్యాన్ని రుజువు చేస్తుంది, ఇది మునుపటి గ్రంథాలలో బలమైన భాగం,

మరియు ఈ గ్రంథాలు మారిన మతాన్ని చెల్లుబాటు చేయవు, ఈ గ్రంథాలలో రద్దు చేయబడిన విషయాలు చాలా తక్కువగా ఉన్నాయి. (మజ్ మూఅల్ ఫతావా 19/184-185)

ఓ ముస్లింలారా దైవ గ్రంథాలు ఆరు విషయాలను ఏకీభవిస్తాయి:

దైవ గ్రంథాలు ఏకీభవించే విషయాలలో మొదటిది:-కేవలం అల్లాహ్ ని మాత్రమే ఆరాధించాలి, ఆయన ఆరాధనలో ఎవరిని సాటి కల్పించకూడదు, వారు ఎవరైనా సరే విగ్రహం అయినా మనుషులైనా ప్రవక్తలైన రాళ్ళు అయిన ఇక వేరే ఇతర ఏ వస్తువులైనా సరే సాటి కల్పించరాదు. దీన్నిబట్టి అర్థం అవుతున్నటువంటి విషయం దైవ ప్రవక్తలందరి ధర్మం ఒక్కటే వాళ్ళు కేవలం అల్లాహ్ ని మాత్రమే ఆరాధించేవారు.

దైవ గ్రంథాలు ఏకీభవించే విషయాలలో రెండవది:- విశ్వాస ప్రాథమిక విషయాలపై విశ్వాసం ఉంచడం అవేమిటంటే అల్లాహ్ పై, దైవదూతలపై, దైవ గ్రంథాలపై, దైవ ప్రవక్తలపై, ప్రళయ దినంపై, విధిరాత మంచి చెడు అవడంపై, విశ్వాసం ఉంచాలి.

దైవ గ్రంథాలు ఏకీభవించే విషయాలలో మూడవది:- ప్రత్యేక ఆరాధనలను కేవలం అల్లాహ్ కొరకు విధిగా చేయడం. ఉదాహరణకు నమాజ్, జకాత్, రోజా, మొదలైనవి కానీ ప్రవక్తల రాకడ ప్రకారంగా ఆరాధనలు నిర్వహించబడే విధానములు విభిన్నంగా ఉన్నాయి. ఉదాహరణకు తౌరాతు గ్రంథం కూడా నమాజ్ చదవమని ఆజ్ఞాపిస్తుంది, మరియు ఇంజీల్ గ్రంథం కూడా నమాజ్ చదవమని ఆజ్ఞాపిస్తుంది. అదే విధంగా ఖురాన్ గ్రంథం కూడా నమాజ్ గురించి ఆజ్ఞాపిస్తుంది. కానీ నమాజ్ విధానము, నమాజ్ ఆచరించే సమయము, ఈ మూడు మతాలలో వేరువేరుగా నిర్వహించడం జరుగుతుంది. అదేవిధంగా ఉపవాసం యొక్క ఆజ్ఞ కూడా అంతే

షరియత్ యొక్క వివరణాత్మక తీర్పులకు సంబంధించినంతవరకు, సాధారణ పరంగా అన్ని గ్రంథాలు ఈ విషయాన్ని అంగీకరిస్తాయి, అయితే కొన్నిసార్లు అవి

అల్లాహ్ యొక్క జ్ఞానం మరియు అతని ఆధిపత్యానికి అనుగుణంగా ఉంటాయి ఎందుకంటే అల్లాహ్ కు తన దాసులకు ఏది మేలో తెలుసు కాబట్టి ఆయన దానికి తగినటువంటి నిర్ణయాన్ని తీసుకుంటాడు. అల్లాహ్ ఇలా అంటున్నాడు :

(నీ ప్రభువు తాను కోరిన దాన్ని సృష్టిస్తాడు, తాను కోరిన వారిని ఎంపిక చేసుకుంటాడు.)(అల్ ఖసస్ :68)

మరోచోట ఇలా అంటున్నాడు:

﴿ لِكُلٍّ جَعَلْنَا مِنكُمْ شِرْعَةً وَمِنْهَاجًا ﴾

(మీలో ప్రతి ఒక్కరి కోసం మేము ఒక విధానాన్ని, మార్గాన్నీ నిర్ధారించాము.)(అల్ మాయిదా:48)

ఉదాహరణకు అల్లాహ్ తఆల వేటినైతే ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి ఉమ్మత్ కొరకు హలాల్ అనగా ధర్మ సమ్మతం చేశాడో' వాటిలో కొన్నింటిని తన జ్ఞానము మరియు వివేకంతో బనీ ఇస్రాయీలు సమాజంపై వాటిని నిషిద్ధం చేశారు, అవి వారి కంటే ముందు ధర్మసమ్మతం గావించబడినవి.

అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ فَبِظُلْمٍ مِّنَ ٱلَّذِينَ هَادُواْ حَرَّمْنَا عَلَيْهِمْ طَيِّبَٰتٍ أُحِلَّتْ لَهُمْ وَبِصَدِّهِمْ عَن سَبِيلِ ٱللَّهِ كَثِيرًا ﴿١٦٠﴾ ﴾

(యూదుల దుర్మార్గం వల్ల వారికి ధర్మసమ్మతంగా ఉన్న అనేక పరిశుద్ధ వస్తువులను మేము వారికోసం నిషేధించాము. వారు ఎంతో మందిని దైవమార్గం నుంచి అడ్డుకోవటం వల్లనూ,) (అల్ నిసా:160)

దైవ గ్రంథాలు ఏకీభవించే విషయాలలో నాల్గవది:- న్యాయం యొక్క ఆజ్ఞ అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ لَقَدۡ أَرۡسَلۡنَا رُسُلَنَا بِٱلۡبَيِّنَٰتِ وَأَنزَلۡنَا مَعَهُمُ ٱلۡكِتَٰبَ وَٱلۡمِيزَانَ لِيَقُومَ ٱلنَّاسُ بِٱلۡقِسۡطِۖ ﴾

(నిశ్చయంగా మేము మా ప్రవక్తలకు స్పష్టమైన నిదర్శనాలను ఇచ్చి పంపాము. వారితో పాటు గ్రంథాన్ని, ధర్మకాటాను కూడా అవతరింపజేశాము ప్రజలు న్యాయంపై నిలిచి ఉండటానికి!)(అల్ హదీద్ :25)

దైవ గ్రంథాలు ఏకీభవించే విషయాలలో ఐదొవది:- ఐదు విషయాలను తప్పక కాపాడుకోవాలని ఆజ్ఞాపించబడింది. అవి ఏమిటంటే ధర్మం, విశ్వాసం, ధనము, గౌరవము, మరియు ప్రాణం.

దైవ గ్రంథాలు ఏకీభవించే విషయాలలో ఆరవది:- మంచి నైతికత గురించి ఆజ్ఞాపించబడింది. మరియు చెడు నడవడిక నుండి వారించడం జరిగింది. ఉదాహరణకు: గ్రంథాలన్నీటిలో తల్లిదండ్రులకు విధేయత చూపాలని, మరియు బంధువులతో బాంధవ్యాలు కలుపుకోవాలని, అతిథులకు గౌరవ మర్యాదలు చేయాలని, నిరుపేదలను ఆదుకోవాలనేటువంటి ఆజ్ఞలను జారీ చేయడం జరిగింది. అదేవిధంగా చెడును వారించడం ఉదాహరణకు: దౌర్జన్యం, తిరుగుబాటు, తల్లిదండ్రుల అవిధేయత, ఒకరి గౌరవ మర్యాదలతో ఆడుకోవడం, అబద్ధం, దొంగతనం, చాడీలు చెప్పడం, గీబత్ మొదలైనవి.

దైవ గ్రంథాలపై విశ్వాసం గురించి కొన్ని లాభదాయకమైన విషయాలు మీ ముందు ఉంచడం జరిగింది. అల్లాహ్ ఖురాన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్షింప చేయుగాక ,ఆయన వివేకం తో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే భాగ్యం ప్రసాదించుగాక ,అల్లాహ్ మనందరిని క్షమించుగాక,మీరు కూడా అల్లాహ్ ను క్షమాపణ వేడుకోండి నిశ్చయంగా ఆయన (తౌబా) పాశ్చాత్తాపం చెందే వారిని తప్పక మన్నిస్తాడు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత:

తెలుసుకోండి! అల్లాహ్ మీపై కరుణించుగాక! అల్లాహ్ తఆల తన గ్రంధంలో తెలియచేశాడు. ఆకాశం నుంచి అవతరింప చేయబడిన గ్రంథాలలో గొప్ప గ్రంధాలు రెండు ఉన్నాయి. అవి తౌరాత్ మరియు ఖుర్ఆన్.

దివ్య ఖురాన్ లో అనేకచోట్ల ఈ రెండు గ్రంథాల ప్రస్తావన ఒకేసారి వచ్చింది ఎందుకంటే ఈ రెండు గ్రంథాలు ఉన్నతమైనవి మరియు ఈ రెండు గ్రంథాల లో ఉన్నటువంటి చట్టము పరిపూర్ణం గావించబడినది.

ఓ అల్లాహ్ దాసులారా! నిశ్చయంగా ఖురాన్ అన్ని గ్రంథాల కంటే ఎంతో ఉన్నతమైనది, అందుకే అల్లాహ్ ఈ ఖురాన్ కు పూర్వ గ్రంథాలన్నీటిపై ఆధిక్యతను ప్రసాదించాడు, మరియు ఈ గ్రంథంలో ఇతర గ్రంథాలలో లేని అద్భుతాలు, మరియు జ్ఞానానికి సంబంధించినటువంటి ఎన్నో మేలైన విషయాలు ఉన్నాయి.

ఖురాన్ అనగా ఇది అల్లాహ్ యొక్క వాక్యము దీని ద్వారా అల్లాహ్ మాట్లాడాడు, అల్లాహ్ మాట్లాడినటువంటి వాక్యాలను జిబ్రాయిల్ దూత ద్వారా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి వరకు చేరవేయబడ్డాయి. తర్వాత ప్రవక్త వారు ఆ వాక్యాలను తన అనుచరులు వరకు చేర్చారు, వారు ఖుర్ఆన్ ను తమ హృదయాలలో భద్రపరుచుకున్నారు. పాత వాటిని ఆకులపై లేక కాగితాలపై లిఖించి భద్రపరిచారు, ఆ తర్వాత మూడవ ఖలీఫా ఉస్మాన్ గారి పరిపాలనలో ఒక పుస్తక రూపంలో సంకలనం చేశారు, ఆ తర్వాత దాని నుంచి అనేక కాపీలను చేసి ప్రచురించడం జరిగింది. అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ إِنَّا نَحۡنُ نَزَّلۡنَا ٱلذِّكۡرَ وَإِنَّا لَهُۥ لَحَٰفِظُونَ ٩ ﴾

(మేమే ఈ ఖుర్ఆన్‌ను అవతరింపజేశాము. మరి మేమే దీనిని రక్షిస్తాము) (అల్ హిజ్ర్ :9)

ఓ ముస్లిం లారా! గ్రంథాలలో కెల్లా చిట్టచివరి గ్రంథము దివ్య ఖురాన్ అల్లాహ్ తఆల ఈ గ్రంథాన్ని తన జ్ఞానంతో మరియు వివేకంతో అవతరింపజేశాడు.

ఈ ఖుర్ఆన్ అవతరణ గల ఒక వివేకం ఏమిటంటే: ఖుర్ఆన్ యొక్క వాక్యాల పై యోచన చేసి బుద్ధిమంతులు ఉపదేశం పొందాలని మరియు వారిలో దైవభీతి జనించాలని. అల్లాహ్ ఇలా అంటున్నాడు :

﴿ كِتَٰبٌ أَنزَلۡنَٰهُ إِلَيۡكَ مُبَٰرَكٞ لِّيَدَّبَّرُوٓاْ ءَايَٰتِهِۦ وَلِيَتَذَكَّرَ أُوْلُواْ ٱلۡأَلۡبَٰبِ ٢٩ ﴾

(ఇదొక శుభప్రదమైన గ్రంథం. ప్రజలు దీని వాక్యాలపై చింతన చేసేటందుకు, బుద్ధిజీవులు దీని ద్వారా గుణపాఠం నేర్చుకునేందుకు మేము దీనిని నీ వైపుకు పంపాము.)(సాద్ : 29)

మరోకచోట ఇలా సెలవిస్తున్నాడు:

﴿ وَكَذَٰلِكَ أَنزَلۡنَٰهُ قُرۡءَانًا عَرَبِيّٗا وَصَرَّفۡنَا فِيهِ مِنَ ٱلۡوَعِيدِ لَعَلَّهُمۡ يَتَّقُونَ أَوۡ يُحۡدِثُ لَهُمۡ ذِكۡرٗا ١١٣ ﴾

(ఇదేవిధంగా (ఓ ప్రవక్తా!) మేము దీనిని నీపై అరబ్బీ ఖుర్ఆన్‌గా అవతరింపజేశాము. ప్రజలు భయభక్తులు కలిగి ఉండగలందులకు, లేదా వారిలో ధర్మచింతన రేకెత్తేందుకుపలు విధాలుగా ఇందులో భయబోధ చేశాము.) (తహా :113)

మరొక వివేకవంతమైన విషయం ఏమిటంటే: దైవభీతిపరులకు ప్రతిఫలం ప్రసాదించుటకు మరియు తిరస్కారుల కొరకు శిక్ష ఉందని హెచ్చరించుటకు ఈ విధంగా తెలియజేస్తున్నాడు:

﴿ فَإِنَّمَا يَسَّرۡنَٰهُ بِلِسَانِكَ لِتُبَشِّرَ بِهِ ٱلۡمُتَّقِينَ وَتُنذِرَ بِهِۦ قَوۡمٗا لُّدّٗا ٩٧ ﴾

(నువ్వు ఈ గ్రంథం ఆధారంగా భయభక్తులు గలవారికి శుభవార్తను వినిపించటానికీ, తగవులమారులను హెచ్చరించటానికీ దీనిని నీ భాషలో చాలా సులభతరం చేశాము.) (మర్యమ్ :97)

మరొక వివేకవంతమైన విషయం ఏమిటంటే: ధర్మ ఆదేశాలను ప్రజలకు తెలియజేయడానికి. అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ وَأَنزَلۡنَآ إِلَيۡكَ ٱلذِّكۡرَ لِتُبَيِّنَ لِلنَّاسِ مَا نُزِّلَ إِلَيۡهِمۡ وَلَعَلَّهُمۡ يَتَفَكَّرُونَ ٤٤ ﴾

(అలాగే) ప్రజల వద్దకు పంపబడిన దానిని నువ్వు వారికి స్పష్టంగా విడమరచి చెప్పేందుకు, తద్వారా వారు యోచన చేసేందుకుగాను మేము నీపై ఈ జ్ఞాపిక (గ్రంథము)ను అవతరింపజేశాము.)(అల్ నహ్ల్ :44)

మరొకచోట ఇలా అంటున్నాడు:

﴿ وَمَآ أَنزَلۡنَا عَلَيۡكَ ٱلۡكِتَٰبَ إِلَّا لِتُبَيِّنَ لَهُمُ ٱلَّذِي ٱخۡتَلَفُواْ فِيهِ ﴾

(వారు విభేదించుకునే ప్రతి విషయాన్నీ నువ్వు వారికి స్పష్టంగా విడమరచి చెప్పాలని మేము ఈ గ్రంథాన్ని నీపై అవతరింపజేశాము)(అల్ నహ్ల్ :64)

మరోక వివేకవంతమైన విషయమేమిటంటే: విశ్వాసులు తమ విశ్వాసంపై స్థిరంగా ఉండాలని , అల్లాహ్ ఈ విధంగా తెలియజేస్తున్నాడు:

﴿ قُلۡ نَزَّلَهُۥ رُوحُ ٱلۡقُدُسِ مِن رَّبِّكَ بِٱلۡحَقِّ لِيُثَبِّتَ ٱلَّذِينَ ءَامَنُواْ وَهُدٗى وَبُشۡرَىٰ لِلۡمُسۡلِمِينَ ١٠٢ ﴾

(ఓ ప్రవక్తా!) వారికి చెప్ప : "విశ్వసించిన వారికి నిలకడను పొసగటానికి, ముస్లింలకు సన్మార్గం చూపటానికీ, వారికి శుభవార్తను వినిపించటానికీ నీ ప్రభువు

వద్ద నుంచి పరిశుద్ధాత్మ (జిబ్రయీల్) దీన్ని సత్యసమేతంగా అవతరింపజేశాడు.")(అల్ నహ్ల్ :102)

మరొక వివేకవంతమైన విషయం ఏమిటంటే : ప్రజల మధ్య ఖురాన్ ద్వారా తీర్పు జరగాలని. అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

﴿ إِنَّآ أَنزَلۡنَآ إِلَيۡكَ ٱلۡكِتَٰبَ بِٱلۡحَقِّ لِتَحۡكُمَ بَيۡنَ ٱلنَّاسِ بِمَآ أَرَىٰكَ ٱللَّهُۚ ﴾

(ఓ ప్రవక్తా!) అల్లాహ్ నీకు చూపిన విధంగా నీవు ప్రజల మధ్య తీర్పు చెయ్యటానికిగాను మేము నీ వైపుకు ఈ గ్రంథాన్ని సత్యంతోపాటు పంపాము.) (అల్ నిసా : 105)

ఈ విషయాన్ని కూడా తెలుసుకోండి అల్లాహ్ మీపై కారునించుగాక అల్లాహ్ మీకు ఒక పెద్ద ఆచరణ కై అజ్ఞాపించి ఉన్నాడాని మీరు గుర్తుపెట్టుకోండి అల్లాహ్ ఇలా అన్నాడు.

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

(నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.) (అల్ అహ్ జాబ్:56)

ఓ అల్లాహ్ నీ దాసుడు మరియు నీప్రవక్త అయిన ముహమ్మద్ సల్లల్లాహు అలైహివ సల్లం పై నీ కారున్యాన్ని అవతరింప చేయి ఆయన ఖలీఫాలు, తాబయీనులను పూర్తి చిత్తశుద్ది తో అనుసరించే వారిని ఇష్టపడు ప్రేమించు.

سُبۡحَٰنَ رَبِّكَ رَبِّ ٱلۡعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلۡمُرۡسَلِينَ وَٱلۡحَمۡدُ لِلَّهِ رَبِّ ٱلۡعَٰلَمِينَ

అంశము: ప్రవక్తలపై విశ్వాసం యొక్క ఆవస్యకతలు 2 /1

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

అన్నిటికంటే ఉత్తమమైనమాట అల్లాహ్ మాట, మరియు అందరికంటే ఉత్తతమైనపద్దతి ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి పద్దతి. అన్నిటికంటే నీచమైనది ఇస్లాంలో క్రొత్తగా సృష్టించబడివి. బిద్అత్ కార్యకలాపాలు మరియు ఇస్లాంలో క్రొత్తగా సృష్టించబడిన ప్రతికార్యము బిద్అత్ క్రిందికే వస్తుంది మరియు ప్రతిబిద్అత్ మార్గభ్రష్టత్వము మరియు ప్రతి మార్గభ్రష్టత్వము నరకములోకి తీసుకువెళ్ళేదే.

1. ఓ ముస్లిం లారా అల్లాహ్ తో భయపడండి, ఆయన విధేయత చూపండి, అవిధేయత నుంచి దూరంగా ఉండండి, మరియు తెలుసుకోండి' దాసులపట్ల అల్లాహ్ యొక్క కారుణ్యం ఏమిటంటే వారి సన్మార్గం కొరకు, వారికి తెలియనటువంటి విషయాలు వారికి తెలియజేయడం కొరకు, నష్టమేమిటో లాభమేమిటో, వ్యాపార సాఫల్యం ఏమిటో తెలియపరుచుటకు, ఆయన ప్రవక్తలను పంపించాడు. ఎందుకంటే మానవుల దగ్గర ఎంత జ్ఞానం ఉన్నప్పటికీ, వారి తెలివితేటలు, వారి జ్ఞానము, ఆ యొక్క ఉన్నతత్వాన్ని పొందలేవు. అందుకే అల్లాహ్ మనిషి సన్మార్గం కొరకు ప్రవక్తలను ఆవిర్భవింపజేశాడు. అల్లాహ్ ఈ విధంగా సెలవిస్తున్నాడు:

﴿ أَلَا يَعۡلَمُ مَنۡ خَلَقَ وَهُوَ ٱللَّطِيفُ ٱلۡخَبِيرُ ١٤ ﴾

(ఏమిటి, పుట్టించిన ఆయనే ఎరుగకుండా ఉంటాడా? ఆయనైతే సూక్ష్మగ్రాహి, సర్వాన్నీ కనిపెట్టుకుని ఉన్నవాడు) (అల్ ముల్క్:14)

కనుక ప్రవక్తలు అల్లాహ్ మరియు దాసుల మధ్య ధర్మాన్ని చేర్చడం కొరకు వచ్చినటువంటి వారు అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ يَٰٓأَيُّهَا ٱلرَّسُولُ بَلِّغۡ مَآ أُنزِلَ إِلَيۡكَ مِن رَّبِّكَۖ ﴾

(ఓ ప్రవక్తా! నీ ప్రభువు తరపు నుంచి నీపై అవతరింపజేయబడిన దానిని (ప్రజలకు) అందజెయ్యి) (అల్ మాయిదా: 67)

ప్రవక్తల పై విశ్వాసం ఉంచడం విశ్వాస మూల సూత్రాలలో ఒకటి, ప్రవక్తలను విశ్వసించకుండా ఎవ్వరూ పరిపూర్ణ విశ్వాసులు కాలేరు. అల్లాహ్ తఆల ఈ విధంగా సెలవిస్తున్నాడు:

﴿ ءَامَنَ ٱلرَّسُولُ بِمَآ أُنزِلَ إِلَيۡهِ مِن رَّبِّهِۦ وَٱلۡمُؤۡمِنُونَۚ كُلٌّ ءَامَنَ بِٱللَّهِ وَمَلَٰٓئِكَتِهِۦ وَكُتُبِهِۦ وَرُسُلِهِۦ ﴾

(తన ప్రభువు తరపున అవతరింపజేయబడిన దానిని ప్రవక్త విశ్వసించాడు. దాన్ని విశ్వాసులు కూడా (సత్యమని నమ్మారు). వారంతా అల్లాహ్‌ను, ఆయన దూతలను, ఆయన గ్రంథాలను, ఆయన ప్రవక్తలనూ విశ్వసించారు) (అల్ బఖర: 285)

2. ప్రవక్తల పై విశ్వాసం యొక్క అవశ్యకత ఏమిటంటే; మొట్టమొదటిగా పంపించబడినటువంటి ప్రవక్త రసూల్ నూహ్ అలైహిస్సలాం గారని విశ్వసించడం అల్లాహ్ ఈ విధంగా తెలియచేస్తున్నాడు:

﴿ إِنَّآ أَوۡحَيۡنَآ إِلَيۡكَ كَمَآ أَوۡحَيۡنَآ إِلَىٰ نُوحٖ وَٱلنَّبِيِّـۧنَ مِنۢ بَعۡدِهِۦۚ ﴾

((ఓ ముహమ్మద్!) మేము నూహ్ వైపుకు, అతని తరువాత వచ్చిన ప్రవక్తల వైపుకు వహీ పంపినట్లే (వాణిని అవతరింపజేసినట్లే) నీ వైపుకూ వహీ పంపాము.) (అల్ నిసా:163)

అనస్ బిన్ మాలిక్ (రజి) కథనం ప్రకారం ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలియజేశారు తీర్పుదినాన అందరూ ఆదం అలైహిస్సలాం వారి వద్దకు సిఫారసు కోసం వస్తారు కానీ ఆయన దానికి నిరాకరిస్తాడు మరియు ఇలా అంటాడు మీరు ప్రవక్త నూహ్ దగ్గరికి వెళ్ళండి ఎందుకంటే ఆయన మొట్టమొదటిగా పంపబడినటువంటి ప్రవక్త మరియు రసూల్.(బుఖారి,ముస్లిం)

3. ప్రవక్తల పై విశ్వాసం యొక్క మరో అవశ్యకత ఏమిటంటే; చిట్టచివరి ప్రవక్త మొహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అని విశ్వసించడం అల్లాహ్ తఆల ఈ విధంగా అంటున్నాడు:

﴿ مَا كَانَ مُحَمَّدٌ أَبَآ أَحَدٍ مِّن رِّجَالِكُمْ وَلَٰكِن رَّسُولَ ٱللَّهِ وَخَاتَمَ ٱلنَّبِيِّـۧنَ ﴾

((ప్రజలారా!) ముహమ్మద్ (సఅసం) మీ మగవారిలో ఎవరికీ తండ్రికాడు. అయితే ఆయన అల్లాహ్ హ్ యొక్క సందేశహరుడు) (అల్ అహ్ జాబ్:40)

4. ప్రవక్తల పై విశ్వాసం యొక్క మరో అవశ్యకత ఏమిటంటే; అల్లాహ్ తఆల ప్రతి జాతి వారి వద్దకు షరియత్ ఇచ్చి ఒక రసూల్ ప్రవక్తను పంపించాడని, మరియు అదే షరీయత్ పై ఆచరించడానికి ప్రతి జాతిలో ఒక నబీని పంపించాడని, విశ్వసించడం. అల్లాహ్ ఈ విధంగా సెలవిస్తున్నాడు:

﴿ وَلَقَدْ بَعَثْنَا فِى كُلِّ أُمَّةٍ رَّسُولًا أَنِ ٱعْبُدُوا۟ ٱللَّهَ وَٱجْتَنِبُوا۟ ٱلطَّٰغُوتَ ﴾

(మేము ప్రతి సముదాయంలోనూ ప్రవక్తను ప్రభవింపజేశాము. అతని ద్వారా (ప్రజలారా!) "అల్లాహ్ ను మాత్రమే ఆరాధించండి) (అల్ నహ్ల్:36)

మరొక చోట ఇలా అంటున్నాడు:

﴿ وَإِن مِّنْ أُمَّةٍ إِلَّا خَلَا فِيهَا نَذِيرٌ ﴿٢٤﴾ ﴾

(హెచ్చరించేవాడు గడచి ఉండని సమాజం అంటూ ఏదీ లేదు.) (అల్ ఫాతిర:24)

5. ప్రవక్తలపై విశ్వాసం యొక్క అవశ్యకతలలో మరొకటి ఏమిటంటే; ఎంతమంది రసూల్ (ప్రవక్తలు) అయితే వచ్చారో వారందరి షరియత్ ఒకటి కాకపోవచ్చు కానీ వారందరూ అందించిన సందేశం ఒక్కటే అది తౌహీదె ఉలూహీయత్ అనగా సమస్త ఆరాధనలకు అర్హుడు అల్లాహ్ తప్ప మరెవ్వరూ కాదని విశ్వసించడం. అల్లాహ్ ఈ విధంగా సెలవిస్తున్నాడు:

﴿ وَمَآ أَرۡسَلۡنَا مِن قَبۡلِكَ مِن رَّسُولٍ إِلَّا نُوحِيٓ إِلَيۡهِ أَنَّهُۥ لَآ إِلَٰهَ إِلَّآ أَنَا۠ فَٱعۡبُدُونِ ﴿٢٥﴾ ﴾

(నీకు పూర్వం మేము ఏ ప్రవక్తను పంపినా, "నేను తప్ప మరో ఆరాధ్యుడు లేడు, కనుక మీరు నన్నే ఆరాధించండి" అనే సందేశాన్ని (వహీని) అతనికి పంపాము.) (అల్‌అంబియా:25)

మరొక చోట ఇలా అంటున్నాడు:

﴿ لِكُلّٖ جَعَلۡنَا مِنكُمۡ شِرۡعَةٗ وَمِنۡهَاجٗاۚ ﴾

(మీలో ప్రతి ఒక్కరి కోసం మేము ఒక విధానాన్ని, మార్గాన్నీ నిర్ధారించాము.) (అల్ మాయిదా:48)

6. ప్రవక్తల పై విశ్వాసం యొక్క మరో అవశ్యకత ఏమిటంటే; ఈ ప్రపంచంలోనికి పంపబడినటువంటి ప్రవక్తలు అందరూ కూడా మానవులే, మరియు అల్లాహ్ ఎంచుకున్న వారే, వారు అల్లాహ్ యొక్క ఆదేశాలను ప్రజలకు వినిపించడానికి వచ్చారు, మరియు వారు ఆ బాధ్యతను నెరవేర్చే క్రమంలో ఏర్పడేటువంటి ఇబ్బందులపై వారికి సహనం వహించే స్థైర్యాన్ని అల్లాహ్ ప్రసాదించాడు, ముఖ్యంగా ఉలుల్ అజ్మ్ ప్రవక్తలకు. అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ ٱللَّهُ يَصۡطَفِي مِنَ ٱلۡمَلَٰٓئِكَةِ رُسُلٗا وَمِنَ ٱلنَّاسِۚ ﴾

(అల్లాహ్ యే దైవదూతలలో నుంచి, మానవులలో నుంచి తన సందేశహరులను ఎంపిక చేసుకుంటాడు.) (అల్ హజ్:75)

7. ప్రవక్తల పై విశ్వాసం యొక్క మరో అవశ్యకత ఏమిటంటే; పంపించబడినటువంటి ప్రవక్తలు అందరూ కూడా అల్లాహ్ సృష్టించిన వారే' వారిలో ఎటువంటి శక్తి లేదు, మరియు వారు సృష్టికర్తకు ఉన్నటువంటి గుణాలు, పోలికలు, కలిగి లేరు. అల్లాహ్ తఆల తన చిట్టచివరి ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తలందరి సర్దార్, ఆయన గురించి ఇలా తెలియజేస్తున్నారు:

﴿ قُل لَّآ أَمۡلِكُ لِنَفۡسِي نَفۡعٗا وَلَا ضَرًّا إِلَّا مَا شَآءَ ٱللَّهُۚ وَلَوۡ كُنتُ أَعۡلَمُ ٱلۡغَيۡبَ لَٱسۡتَكۡثَرۡتُ مِنَ ٱلۡخَيۡرِ وَمَا مَسَّنِيَ ٱلسُّوٓءُۚ إِنۡ أَنَا۠ إِلَّا نَذِيرٞ وَبَشِيرٞ لِّقَوۡمٖ يُؤۡمِنُونَ ١٨٨ ﴾

((ఓ ప్రవక్తా! వారికి) చెప్పు: "అల్లాహ్ హ తలచినంత మాత్రమే తప్ప నేను సయితం నా కోసం లాభంగానీ, నష్టంగానీ చేకూర్చుకునే అధికారం నాకు లేదు. నాకే గనక అగోచర విషయాలు తెలిసివుంటే నేనెన్నో ప్రయోజనాలు పొంది ఉండేవాణ్ణి. ఏ నష్టమూ నాకు వాటిల్లేది కాదు. నిజానికి నేను విశ్వసించే వారికి హెచ్చరించేవాణ్ణి, శుభవార్తలు అందజేసేవాణ్ణి మాత్రమే.") (అల్ ఆరాఫ్:188)

8. ప్రవక్తల పై విశ్వాసం యొక్క మరో అవస్యకత ఏమిటంటే; మానవులకు అవసరాలు ఉన్నట్లు ప్రవక్తలందరికి కూడా అవసరాలు ఉంటాయి. ఉదాహరణకు: అనారోగ్యం, మరణం, తినడం, త్రాగడం వంటి అవసరాలు అల్లాహ్ తఆల ఇబ్రహీం అలైహిస్సలాం వారి గురించి తెలియజేస్తూ అన్నారు:

﴿وَٱلَّذِى هُوَ يُطۡعِمُنِى وَيَسۡقِينِ ۝٧٩ وَإِذَا مَرِضۡتُ فَهُوَ يَشۡفِينِ ۝٨٠ وَٱلَّذِى يُمِيتُنِى ثُمَّ يُحۡيِينِ﴾

("ఆయనే నన్ను తినిపిస్తున్నాడు, త్రాగిస్తున్నాడు. "నేను జబ్బు పడినప్పుడు, ఆయనే నన్ను నయం చేస్తున్నాడు."ఆయనే నన్ను చంపుతాడు, మళ్లీ తిరిగి బ్రతికిస్తాడు.) (అల్ షుఅరా:79-81)

9. ప్రవక్తల పై విశ్వాసం యొక్క మరో అవశ్యకత ఏమిటంటే; ప్రవక్తలందరు అల్లాహ్ దాసులు, మరియు అల్లాహ్ ఎన్నుకున్నటువంటి వారు అని విశ్వసించాలి. అల్లాహ్ వారి ఆరాధన యొక్క గొప్పతనాన్ని తెలియజేస్తూ నూహ్ అలైహిస్సలాం గురించి ఇలా అన్నాడు:

﴿إِنَّهُۥ كَانَ عَبۡدًا شَكُورًا﴾

(అతడు (నూహు) మాత్రం కృతజ్ఞతాపూర్వకంగా మెలగిన మా దాసుడు (అన్న సంగతిని తెలుసుకోండి) (అల్ ఇస్రా:3)

మరియు ఇబ్రాహీం ,ఇస్ హాఖ్ ,యాఖుబ్ ప్రవక్తల గురించి ఇలా అన్నాడు:

﴿وَٱذۡكُرۡ عِبَادَنَآ إِبۡرَٰهِيمَ وَإِسۡحَٰقَ وَيَعۡقُوبَ أُوْلِي الأَيۡدِي وَالأَبۡصَارِ﴾

(ఇంకా మా దాసులైన ఇబ్రాహీము, ఇస్‌హాఖు, యాఖూబు (అలైహిముస్సలాం) లను కూడా జ్ఞాపకం చేసుకో. వారు చేతులు గలవారు, కళ్లుగలవారు.) (సాద్:45)

ఈసా బిన్ మరియమ్ గురించి తెలియచేస్తూ ఇలా అన్నాడు:

﴿إِنْ هُوَ إِلاَّ عَبْدٌ أَنْعَمْنَا عَلَيْهِ وَجَعَلْنَاهُ مَثَلاً لِّبَنِي إِسْرَائِيلَ﴾

(అతను (మర్యమ్ కుమారుడైన ఈసా) కూడా ఒక దాసుడు మాత్రమే. మేమతన్ని అనుగ్రహించాము. ఇస్రాయీలు సంతతి వారికొరకు అతన్ని ఒక ఉదాహరణ (మా శక్తి నిదర్శనం)గా చేశాము.) (అల్ జుఖ్ రుఫ్:59)

మరియు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గురించి ఇలా తెలియచేశాడు:

﴿تَبَارَكَ الَّذِي نزلَ الْفُرْقَانَ عَلَى عَبْدِهِ لِيَكُونَ لِلْعَالَمِينَ نَذِيرا﴾

(సమస్త లోకవాసులను హెచ్చరించేవానిగా ఉండటానికిగాను తన దాసునిపై గీటురాయిని అవతరింపజేసిన అల్లాహ్ గొప్ప శుభకరుడు.) (అల్ ఫుర్ ఖాన్:1)

కనుక ఈ ఆధారాల ద్వారా మనకు తెలిసిన విషయం ఏమిటంటే' "వచ్చినటువంటి ప్రవక్తలందరూ కూడా అల్లాహ్ దాసులే" వారి కొరకు ఆరాధన చేయడం, వారి కొరకు మొక్కుబడులు మ్రొక్కడం, వారి పేరు మీద ఖుర్బానీ ఇవ్వడం, వారి కొరకు సాష్టాంగ పడటం, వారి కొరకు ఆరాధన చేయడం, ఇవన్నీ ధర్మంలో లేనటువంటి విషయాలు కేవలం ఆరాధనలన్నీ అల్లాహ్ కి మాత్రమే శోభిస్తాయి. అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ وَمَآ أَرۡسَلۡنَا مِن قَبۡلِكَ مِن رَّسُولٍ إِلَّا نُوحِيٓ إِلَيۡهِ أَنَّهُۥ لَآ إِلَٰهَ إِلَّآ أَنَا۠ فَٱعۡبُدُونِ ٢٥ ﴾

((నీకు పూర్వం మేము ఏ ప్రవక్తను పంపినా, "నేను తప్ప మరో ఆరాధ్యుడు లేడు, కనుక మీరు నన్నే ఆరాధించండి" అనే సందేశాన్ని (వహీని) అతనికి పంపాము.))

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత:

10. మీరు తెలుసుకోండి! అల్లాహ్ మీపై కరుణించు గాక! అల్లాహ్ తఆల కొంతమంది ప్రవక్తలకు, కొంతమంది ప్రవక్తల పై ప్రాధాన్యతను ప్రసాదించాడు. అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ وَلَقَدۡ فَضَّلۡنَا بَعۡضَ ٱلنَّبِيِّـۧنَ عَلَىٰ بَعۡضٖۖ ﴾

(మేము ప్రవక్తలలో కొందరికి మరి కొందరిపై శ్రేష్ఠతను ప్రసాదించాము.) (అల్ ఇస్రా:55)

ప్రవక్తల అందరిలో గొప్పవారు "ఉలుల్ ఆజ్మ్" ప్రవక్తలు వారు ఐదుగురు నూహ్, ఇబ్రహీం, మూస, ఈసా , ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం, అల్లాహ్ తఆల దివ్య ఖురాన్ లో రెండుచోట్ల వీరి యొక్క ప్రస్థావన చేశాడు. సూరె అహ్ జాబ్ మరియు సూరె షురాలో అల్లాహ్ హ్ ఈ విధంగా సెలవిస్తున్నాడు:

﴿ وَإِذۡ أَخَذۡنَا مِنَ ٱلنَّبِيِّـۧنَ مِيثَٰقَهُمۡ وَمِنكَ وَمِن نُّوحٖ وَإِبۡرَٰهِيمَ وَمُوسَىٰ وَعِيسَى ٱبۡنِ مَرۡيَمَۖ ﴾

((ఆ సందర్భాన్ని జ్ఞాపకం చేసుకో) మేము ప్రవక్తలందరి నుండి వాగ్దానం తీసుకున్నాము- (ముఖ్యంగా) నీ నుండి, నూహ్ నుండి, ఇబ్రాహీం నుండి, మూసా నుండి, మర్యమ్ కుమారుడైన ఈసా నుండి.) (అల్ అహ్ జాబ్:7)

మరొ చోట ఇలా తెలియచేస్తున్నాడు:

﴿ شَرَعَ لَكُم مِّنَ ٱلدِّينِ مَا وَصَّىٰ بِهِۦ نُوحٗا وَٱلَّذِيٓ أَوۡحَيۡنَآ إِلَيۡكَ وَمَا وَصَّيۡنَا بِهِۦٓ إِبۡرَٰهِيمَ وَمُوسَىٰ وَعِيسَىٰٓۖ ﴾

(ఏ ధర్మాన్ని స్థాపించమని అల్లాహ్ హ్ నూహ్‌కు ఆజ్ఞాపించాడో ఆ ధర్మాన్నే మీ కొరకూ నిర్ధారించాడు. దానినే (ఓ ముహమ్మద్- సలసం!) మేము నీ వైపుకు (వహీ ద్వారా) పంపాము. దాని గురించే ఇబ్రాహీముకు, మూసాకు, ఈసా

(అలైహిముస్సలాం)కు కూడా తాకీదు చేశాము. ఈ ధర్మాన్నే నెలకొల్పాలనీ, అందులో చీలిక తీసుకురావద్దనీ (వారికి) ఉపదేశించాము.) (అల్ షూరా:13)

ఓ విశ్వాసులారా ప్రవక్తల పై విశ్వాసం తీసుకురావడం గురించి పది విషయాలు మీకు తెలియజేయడం జరిగింది వీటిని తెలుసుకోవడం వీటిని విశ్వసించడం వీటి గురించి జ్ఞానం అభ్యసించడం ప్రతి ఒక్కరి పై విధి మిగతా పది విషయాలను మనం మరో ఖుత్బా లో తెలుసుకుందాం

ఈ విషయాన్ని కూడా తెలుసుకోండి అల్లాహ్ మీపై కారునించుగాక అల్లాహ్ మీకు ఒక పెద్ద ఆచరణ కై అజ్ఞాపించి ఉన్నాడాని మీరు గుర్తుపెట్టుకోండి అల్లాహ్ ఇలా అన్నాడు:

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

(నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.) (అల్ అహ్ జాబ్:56)

ఓ అల్లాహ్ దాసులారా! ఇవి ప్రవక్తల పై విశ్వాసం యొక్క పది ఆవస్యకతలు. వీటి గురించి తెలుసు కోవడం, మరియు విశ్వసించడం తప్పనిసరి. దీనికి సంభందించిన మరిన్ని విషయాలను తరువాత ప్రసంగంలో తెలుసుకుందాము.

سُبۡحَٰنَ رَبِّكَ رَبِّ ٱلۡعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلۡمُرۡسَلِينَ وَٱلۡحَمۡدُ لِلَّهِ رَبِّ ٱلۡعَٰلَمِينَ

అంశము: ప్రవక్తలపై విశ్వాసం యొక్క ఆవశ్యకతలు 2/2

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత

అన్నిటికంటే ఉత్తమమైనమాట అల్లాహ్ మాట, మరియు అందరికంటే ఉత్తతమైనపద్దతి ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం వారి పద్దతి. అన్నిటికంటే నీచమైనది ఇస్లాంలో క్రొత్తగా సృష్టించబడివి. బిద్అత్ కార్యకలాపాలు మరియు ఇస్లాంలో క్రొత్తగా సృష్టించబడిన ప్రతికార్యము బిద్అత్ క్రిందికే వస్తుంది మరియు ప్రతిబిద్అత్ మార్గభ్రష్టత్వము మరియు ప్రతి మార్గభ్రష్టత్వము నరకములోకి తీసుకువెళ్ళేదే.

ఓ ముస్లింలారా! అల్లాహ్‌కు భయపడండి, మరియు ఆయన భయాన్ని మీ మనస్సులో సజీవంగా ఉంచుకోండి, ఆయనకు విధేయత చూపండి, మరియు అవిధేయతకు దూరంగా ఉండండి. అల్లాహ్ తనదాసుల పట్ల కారుణ్యంతో తన ప్రవక్తలను ప్రజల వద్దకు పంపాడని తెలుసుకోండి, తద్వారా వారికి ప్రయోజనకరమైన విషయాల గురించి జ్ఞానాన్ని ఇవ్వడానికి. వారి ధార్మికపరమైన మరియు ప్రాపంచిక వ్యవహారాలలో, వారి ఇహలోక మరియు పరలోక ముక్తికి మార్గం చూపడానికి, ఎందుకంటే ప్రజలకు ఎంత తెలివి మరియు జ్ఞానం ఉన్నప్పటికీ, వారి తెలివితేటలు అంత ఏకీకృత స్థితికి చేరుకోలేవు. మనిషి మిడి మిడి జ్ఞానం కలవాడు కానీఅల్లాహ్ విషయానికొస్తే, ఆయన వివేకవంతుడు, సర్వజ్ఞుడు,

తన సృష్టి యొక్క ప్రయోజనాల గురించి అన్నీ తెలిసినవాడు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ أَلَا يَعۡلَمُ مَنۡ خَلَقَ وَهُوَ ٱللَّطِيفُ ٱلۡخَبِيرُ ١٤ ﴾

(ఏమిటి, పుట్టించిన ఆయనే ఎరుగకుండా ఉంటాడా? ఆయనైతే సూక్ష్మగ్రాహి, సర్వాన్నీ కనిపెట్టుకుని ఉన్నవాడు) (అల్ ముల్క్:14)

కాబట్టి ప్రవక్తలు అల్లాహ్ మరియు ఆయన సృష్టికి మధ్య షరీయత్ అనగా దైవ సందేశాన్ని చేర్చడానికి వచ్చినటువంటి మధ్యవర్తులు అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ يَٰٓأَيُّهَا ٱلرَّسُولُ بَلِّغۡ مَآ أُنزِلَ إِلَيۡكَ مِن رَّبِّكَۖ ﴾

(ఓ ప్రవక్తా! నీ ప్రభువు తరపు నుంచి నీపై అవతరింపజేయబడిన దానిని (ప్రజలకు) అందజెయ్యి) (అల్ మాయిదా: 67)

ప్రవక్తల యొక్క స్థానం చాలా ఉన్నతమైనటువంటిది. అందుకే వారిపై విశ్వాసం తీసుకురావడాన్ని ధర్మంలో తప్పనిసరిగా చేయడం జరిగింది, మరియు ఇది విశ్వాస మూల సూత్రాలలో ఒక భాగం, మరియు ఈ విశ్వాసం లేకుండా దాసుని విశ్వాసం పరిపూర్ణం కాజాలదు. అల్లాహ్ ఈ విధంగా సెలవిస్తున్నాడు:

﴿ ءَامَنَ ٱلرَّسُولُ بِمَآ أُنزِلَ إِلَيۡهِ مِن رَّبِّهِۦ وَٱلۡمُؤۡمِنُونَۚ كُلٌّ ءَامَنَ بِٱللَّهِ وَمَلَٰٓئِكَتِهِۦ وَكُتُبِهِۦ وَرُسُلِهِۦ ﴾

(తన ప్రభువు తరపున అవతరింపజేయబడిన దానిని ప్రవక్త విశ్వసించాడు. దాన్ని విశ్వాసులు కూడా (సత్యమని నమ్మారు). వారంతా అల్లాహ్‌ను, ఆయన దూతలను, ఆయన గ్రంథాలను, ఆయన ప్రవక్తలనూ విశ్వసించారు) (అల్ బఖర: 285)

1. ఓ విశ్వాసులారా! ప్రవక్తల పై విశ్వాసం యొక్క అవస్యకత ఏమిటంటే; వచ్చినటువంటి ప్రవక్తలలో గొప్ప ప్రవక్తలు ఇబ్రహీం అలైహిస్సలాం, మరియు మహా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అని విశ్వసించడం, ఎందుకంటే వీరిద్దరిని తప్ప అల్లాహ్ తఆల మరెవరిని తన స్నేహితుడిగా చేసుకోలేదు.

2. ప్రవక్తల పై విశ్వాసం యొక్క మరో అవశ్యకత ఏమిటంటే; ఆ ఇద్దరి గొప్ప ప్రవక్తలలో మన చిట్టచివరి ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఘనత ఎంతో ఉన్నతమైనది. ఎందుకంటే అల్లాహ్ తఆల సమస్త మానవులపై ఆయనకు ప్రాధాన్యతను ఇచ్చాడు, మరియు ప్రవక్తలు అందరికీ ఇమామత్ చేయించాడు, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు స్వయంగా ఇలా తెలియజేస్తున్నారు; నేను ప్రళయ దినం రోజున సమస్త ఆదం సంతతి యొక్క సర్దారునై ఉంటాను.(ముస్లిం)

అదేవిధంగా అల్లాహ్ తఆల మహా ప్రవక్త సల్లలాహు అలైహి వసల్లం వారికి ఇతర ప్రవక్తల కంటే ఎంతో గొప్ప అద్భుతాలను ప్రసాదించారు. మరియు వాటిపై ప్రజలు అతి ఎక్కువగా విశ్వాసం తీసుకొచ్చారు. అందులో అన్నిటికంటే మహా గొప్ప అద్భుతం "దివ్య ఖురాన్" ప్రవక్తల యొక్క అద్భుతాలు వారి మరణంతోనే అంతమయ్యాయి' కానీ ఈ దివ్య ఖుర్ ఆన్ ప్రళయం వరకు ఉండేటువంటి మహా అద్భుతం.

ప్రవక్తలందరిలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం వారు గొప్పవారు అనడానికి గల మరో ఆధారం ఏమిటంటే' అల్లాహ్ తఆల ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారికి ప్రవక్తలలో ఉన్నటువంటి గుణాలన్నింటినీ ప్రసాదించాడు. ఉదాహరణకు "ఖలీలియత్" (అల్లాహ్ స్నేహం, ప్రేమ లభించడం) "కలామ్" (అల్లాహ్ తో సంభాషించడం) "నబువ్వత్" మరియు "రిసాలత్".

"ఖలీలియత్" అనగా మీరు అల్లాహ్ యొక్క స్నేహితులు మరియు అల్లాహ్ మీ స్నేహితుడు అని అర్థం. ప్రవక్త గారు ఇబ్రహీం ప్రవక్తతో పాటు ఈయొక్క లక్షణాన్ని

కలిగి ఉన్నారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేశారు; మీ సన్నిహితుడు అయినటువంటి ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అల్లాహ్ తఆల తన ఖలీల్ గా చేసుకున్నాడు.

అదేవిధంగా "కలామ్" చేయడం అనగా అల్లాహ్ తఆల మేరాజ్ యాత్ర సందర్భంగా సప్తాకాశాలపై ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారితో మాట్లాడారు, మరియు ఐదు వేళల నమాజును ప్రసాదించారు, ప్రవక్త గారు ఈ లక్షణంలో మూసా అలైహిస్సలాంతో సమానులు. ఇక నబువ్వత్ మరియు రిసాలత్ విషయానికి వస్తే దీని ప్రస్తావన దివ్య ఖురాన్ లోని అనేక వాక్యాలలో తెలియజేయడం జరిగింది.

అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ يَٰٓأَيُّهَا ٱلرَّسُولُ بَلِّغۡ مَآ أُنزِلَ إِلَيۡكَ مِن رَّبِّكَۖ ﴾

(ఓ ప్రవక్తా! నీ ప్రభువు తరపు నుంచి నీపై అవతరింపజేయబడిన దానిని (ప్రజలకు) అందజెయ్యి) (అల్ మాయిదా: 67)

మరొకచోట ఇలా అంటున్నాడు:

﴿ وَأَرۡسَلۡنَٰكَ لِلنَّاسِ رَسُولٗاۚ ﴾

(ఓ ముహమ్మద్!) మేము నిన్ను సమస్త జనులకు సందేశం అందజేసేవానిగా చేసి పంపాము.) (అల్ నిసా:79)

ఈ నాలుగు లక్షణాలు ఏ ప్రవక్తలో కూడా లేవు, ఇవి కేవలం మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారికి మాత్రమే అల్లాహ్ తఆల ప్రసాదించడం జరిగింది. దీని ద్వారా తెలిసే విషయం ఏమిటంటే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ప్రవక్తల అందరిలో కెల్లా గొప్పవారు , అదేవిధంగా దైవ ప్రవక్తల యొక్క సంపుటంలో వారి యొక్క గొప్పదనం వారి ఘనత గురించి మనం ఆలోచిస్తే ఎవరి ప్రస్తావన అయితే

దివ్య ఖురాన్ లో వచ్చిందో వారు ప్రస్తావన లేనటువంటి ప్రవక్తల కంటే గొప్పవారు. దీనికి గల కారణం ఖురాన్ కు ఉన్నటువంటి ఘనత.

3. ప్రవక్తల పై విశ్వాసం యొక్క మరో అవశ్యకత ఏమిటంటే; ప్రవక్తలను విశ్వసించడంలో ఎటువంటి హెచ్చుతగ్గులు చేయరాదు, అందరూ సమానమేనని విశ్వసించాలి, మరియు కొందరిని విశ్వసించి మరికొందరిని తిరస్కరించడం, ఇది విశ్వాసంలోని భాగం కాదు. అల్లాహ్ తఆల సమస్త ప్రవక్తలపై విశ్వాసం తీసుకురావడం తప్పనిసరి అని తెలియజేస్తూ ఈ విధంగా అంటున్నాడు:

﴿ قُولُوٓاْ ءَامَنَّا بِٱللَّهِ وَمَآ أُنزِلَ إِلَيۡنَا وَمَآ أُنزِلَ إِلَىٰٓ إِبۡرَٰهِـۧمَ وَإِسۡمَٰعِيلَ وَإِسۡحَٰقَ وَيَعۡقُوبَ وَٱلۡأَسۡبَاطِ وَمَآ أُوتِيَ مُوسَىٰ وَعِيسَىٰ وَمَآ أُوتِيَ ٱلنَّبِيُّونَ مِن رَّبِّهِمۡ لَا نُفَرِّقُ بَيۡنَ أَحَدٖ مِّنۡهُمۡ وَنَحۡنُ لَهُۥ مُسۡلِمُونَ ١٣٦ ﴾

((ముస్లిములారా!) మీరు ఇలా ప్రకటించండి : "మేము అల్లాహ్‌ను విశ్వసించాము. మాపై అవతరింపజేయబడిన దానినీ, ఇబ్రాహీం, ఇస్మాయీల్, ఇస్‌హాఖ్, యాఖూబ్ మరియు వారి సంతతిపై అవతరింపజేయబడిన దానినీ, మూసా, ఈసా ప్రవక్తలకు వారి ప్రభువు తరపున ఒసగబడిన దానిని కూడా మేము విశ్వసించాము. మేము వారిలో ఎవరి మధ్య కూడా ఎలాంటి విచక్షణ (వివక్ష)ను పాటించము. మేము ఆయనకే విధేయులము.") (అల్ బఖర:136)

ఇబ్నే జరీర్ (ర) ﴿ لَا نُفَرِّقُ بَيۡنَ أَحَدٖ مِّنۡهُمۡ ﴾ వాక్యం యొక్క వివరణలో ఇలా తెలియజేశారు; మేము వారిలో ఎవరికీ మధ్య భేదం చూపము, అనగా కొంతమంది ప్రవక్తలను విశ్వసించి కొంతమంది ప్రవక్తలను తిరస్కరించము. అయితే యూదులు, నస్రానీలు ఇలానే చేశారు. యూదులు ఈసా ప్రవక్తను తిరస్కరించారు, మరియు నస్రానీలు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారిని తిరస్కరించారు.

కాబట్టి మేము సాక్ష్యమిస్తున్నాము' వచ్చిన ప్రవక్తలందరూ అల్లాహ్ పంపబడినటువంటి వారే' మేము వారందరినీ విశ్వసిస్తున్నాము.

4. ప్రవక్తల పై విశ్వాసం యొక్క మరో అవశ్యకత ఏమిటంటే దివ్య ఖురాన్ లో మరియు నిర్ధారితమైనటువంటి హదీసులలో వచ్చినటువంటి ప్రవక్తల అందరిపై విశ్వాస ఉంచడం ఖురాన్ లో దాదాపు 26 మంది ప్రవక్తల పేర్లు రావడం జరిగింది ఆదం, నూహ్, ఇబ్రహీం, ఇస్ హాఖ్, యాఖూబ్, ఇస్మాయిల్, దావూద్, సులేమాన్, అయ్యూబ్, ఇలియాస్, యూనుస్, యస్ఆ, లూత్, ఇద్రీస్, హూద్, షుఐబ్, సాలెహ్, జుల్ కిఫ్ల్, యూసుఫ్, మూసా, హారున్, ఖిజర్, జకరియ్య, యాహ్యా, ఈసా, మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం.

ఈ విధంగా హదీసులో కూడా ఒక ప్రవక్త పేరు రావడం జరిగింది, మరియు ఆయన ప్రస్తావన దివ్య ఖురాన్ లో లభించలేదు ఆయన పేరు యుషా బిన్ నూన్ బిన్ ఇఫ్రాహీమ్ బిన్ యూసుఫ్ బిన్ యాఖూబ్ బిన్ ఇస్ హాఖ్ బిన్ ఇబ్రాహీం అలైహిముస్సలాం. ఈయన బనీ ఇస్రాయిలులో వచ్చినటువంటి ప్రవక్తలలో ఒకరు మూసా ప్రవక్త గారి తర్వాత బనీ ఇస్రాయిల్ న్యాయకత్వం వహించిన ప్రవక్త ఈయనే.

దీన్ని బట్టి అర్థమయ్యే విషయం ఏమిటంటే ఖుర్ ఆన్ మరియు హదీసులలో వచ్చినటువంటి ప్రవక్తల సంఖ్య 27.

మరియు ఏ ప్రవక్తల గురించి అయితే మనకు తెలియదో ఎవరి పేర్లు అయితే మనకు తెలియవో మేము వారిపై కూడా పరిపూర్ణమైన విశ్వాసం తీసుకొస్తున్నాము ఖురాన్ లో అల్లాహ్ తఆల ఈ విధంగా సెలవిస్తున్నాడు.

﴿وَلَقَدْ أَرْسَلْنَا رُسُلاً من قَبْلِكَ مِنْهُم من قَصَصْنَا عَلَيْكَ وَمِنْهُم من لم نَقْصُصْ عَلَيْكَ﴾

(నిశ్చయంగా నీకు పూర్వం కూడా మేము ఎంతోమంది ప్రవక్తల్ని పంపి ఉన్నాము. వారిలో కొందరి సంగతులు మేము నీకు తెలియపర్చాము. మరికొందరి వృత్తాంతాలను అసలు నీకు తెలుపనే లేదు.) (గాఫిర్:78)

4. ప్రవక్తల పై విశ్వాసం యొక్క మరో అవశ్యకత ఏమిటంటే; అల్లాహ్ పంపించినటువంటి రసూల్లపై విశ్వాసం తీసుకురావడం. వారి సంఖ్య 315 వీరిలో కొందరి పేర్లు ఖురాన్ మరియు హదీసులలో వచ్చాయి, మరియు మిగతా ఎవరి పేర్లు అయితే ప్రస్తావించబడలేదో' దీని గురించి మనకు అబూ ఉమామ (రజి)గారి హదీసు ద్వారా తెలియజేయడం జరుగుతుంది. ఒక వ్యక్తి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి వద్దకు వచ్చి ఇలా అన్నాడు' ఓ మహాప్రవక్త మన తండ్రి అయినటువంటి ఆదం అలైహిస్సలాం (నబీనా) ప్రవక్తనా? ఆయన ఇలా అన్నారు: అవును అల్లాహ్ ఆయనకు జ్ఞానాన్ని ప్రసాదించాడు మరియు ఆయనతో సంభాషించాడు. మరల ఈ విధంగా ప్రశ్నించాడు ఆయనకు మరియు నూహ్ గారి మధ్య ఎంత కాలం గడిచింది'?ప్రవక్త ఇలా సమాధానం ఇచ్చారు 20 శతాబ్దాలు.

మరలా ఈ విధంగా ప్రశ్నించాడు నూహ్ ప్రవక్త మరియు ఇబ్రహీం ప్రవక్త మధ్య ఎంత కాలం గడిచింది? ప్రవక్త గారు ఇలా సమాధానం ఇచ్చారు 20 శతాబ్దాలు.

అప్పుడు సహబాలు ఈ విధంగా ప్రశ్నించారు ఓ మహాప్రవక్త అసలు రసూల్లు ఎంతమంది వచ్చారు వారి సంఖ్య ఎంత?

అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సమాధానం ఇస్తారు, 315 మంది ఒక గొప్ప సమూహమది.(ముస్తద్రక్ హాకిం)

6. ప్రవక్తలపై విశ్వాసం యొక్క మరో అవశ్యకత ఏమిటంటే; వారి గురించి తెలిసినటువంటి సత్యాలను విశ్వసించాలి, మరియు వారి జీవితంలో జరిగిన సంఘటనలను వారి ప్రత్యేకతలను, మరియు ఖురాన్ మరియు హదీసులలో వారి గురించి వచ్చినటువంటి విషయాలను, తప్పక విశ్వసించాలి. మరియు ఏ

విషయాలు అయితే గ్రంథవహుల యొక్క గ్రంథాలలో ప్రవక్తల గురించి ఉన్నాయో' మరియు మన ఇస్లామీయ గ్రంధాలలో నిర్ధారితంగా వాటి ప్రస్తావన లేదు, కాబట్టి వాటిని నమ్మడం నమ్మకపోవడం తప్పనిసరి కాదు. ఒకవేళ అవి నిర్ధారితమైనటువంటి హదీసుల ద్వారా తెలియచేయబడితే' అప్పుడు వాటిని విశ్వసించవచ్చు. దీని ఆధారం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి ఈ హదీసు ద్వారా మనకు తెలుస్తుంది.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఈ విధంగా అంటున్నారు; మీరు గ్రంధవహులను తిరస్కరించకండి మరియు ధ్రువీకరించకండి, ఈ విధంగా అనండి మేము మావద్దకు మరియు మీవద్దకు అవతరింపబడినటువంటి వాటిని విశ్వసిస్తున్నాము.(బుఖారి)

వారిపై అవతరింపజేయబడినటువంటి గ్రంథాలు తౌరాత్ మరియు ఇంజీల్ మూసా మరియు ఈసా ప్రవక్తలపై అవతరింప చేయబడ్డాయి. కానీ ఇప్పడు యూదులు మరియు నస్రానీల చేతులలో ఉన్న గ్రంధాల్లో ఎన్నో మార్పులు జరిగాయి.

7. ప్రవక్తలపై విశ్వాసం యొక్క మరో అవశ్యకత ఏమిటంటే వారు ఏ సందేశాన్ని తీసుకొని ఈ భూమండలంపైకి వచ్చారో అల్లాహ్ ఆజ్ఞ మేరకు సక్రమంగా ఆ సందేశాన్ని అందచేశారు మరియు ఎంతో స్పష్టంగా ఆ యొక్క సందేశాన్ని ప్రజల వరకు అందించారు అల్లాహ్ ఈ విధంగా తెలియజేస్తున్నాడు:

﴿ فَهَلۡ عَلَى ٱلرُّسُلِ إِلَّا ٱلۡبَلَٰغُ ٱلۡمُبِينُ ٣٥ ﴾

(కనుక ప్రవక్తల బాధ్యత సందేశాన్ని స్పష్టంగా అందజేయటం తప్ప మరొకటి కాదు.) (అల్ నహ్ల్:35)

మరియు ప్రజల వద్ద ఎటువంటి ఆధారం లేకుండా అల్లాహ్ సమస్తమానవాళికి సందేశం అందజేసే వారిగా ప్రవక్తలను పంపించాడు. ఇలా ఇలా అంటున్నాడు:

﴿ رُّسُلًا مُّبَشِّرِينَ وَمُنذِرِينَ لِئَلَّا يَكُونَ لِلنَّاسِ عَلَى ٱللَّهِ حُجَّةٌۢ بَعۡدَ ٱلرُّسُلِۚ وَكَانَ ٱللَّهُ عَزِيزًا حَكِيمًا ١٦٥ ﴾

(నీకు పూర్వం గతించిన ఎంతో మంది ప్రవక్తల వృత్తాంతాలను మేము నీకు తెలియజేశాము. మరెంతో మంది ప్రవక్తల గాథలను తెలుపలేదు. మూసా (అలైహిస్సలాం) తోనైతే అల్లాహ్ నేరుగా మాట్లాడాడు.) (అల్ నిసా:165)

8. ప్రవక్తల పై విశ్వాసం యొక్క మరో అవశ్యకత ఏమిటంటే; అల్లాహ్ తఆల ప్రవక్తల ద్వారా ఏ అద్భుతాలనైతే చూపించాడో, మరియు ఏ సూచనలు అయితే తెలియజేశాడో, వాటిపై విశ్వాసం ఉంచడం. ఆ అద్భుతాలను ఋజువులు మరియు ఆధారాలు అని కూడా అంటారు. దీనికి కారణం ప్రజలు ప్రవక్తలను నమ్మడానికి అల్లాహ్ అనేక రకాల అద్భుతాలను ప్రసాదించాడు. కనుక వీటిపై దృఢమైన విశ్వాసం కలిగి దానిపై స్థిరంగా ఉండాలి.

అల్లాహ్ ఖుర్ఆన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్షింప చేయుగాక ,ఆయన వివేకం తో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే భాగ్యం ప్రసాదించుగాక ,అల్లాహ్ మనందరిని క్షమించుగాక,మీరు కూడా అల్లాహ్ ను క్షమాపణ వేడుకోండి నిశ్చయంగా ఆయన (తౌబా) పాశ్చాత్తాపం చెందే వారిని తప్పక మన్నిస్తాడు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత

9. మరియు మీరు తెలుసుకోండి అల్లాహ్ మీపై కరుణించు గాక ప్రవక్తలపై విశ్వాసం యొక్క ఆవశ్యకతలలో మరొకటి ఏమిటంటే; వారికి విధేయత చూపడం. ఎందుకంటే అల్లాహ్ తఆల ప్రవక్తలకు ధర్మాన్ని ఇచ్చి పంపించాడు, ప్రతి రసూల్ తో పాటు ఒక ప్రత్యేక షరియత్ ను అవతరింప చేశాడు, కనుక ప్రజలందరూ ప్రవక్తలు తెచ్చినటువంటి షరియత్ ప్రకారం వారికి విధేయత చూపాలి, మరియు ప్రతి ప్రవక్తకు

ప్రసాదించినటువంటి షరియత్ లో అఖీదా, ఆరాధన, నైతికత, మరియు సంస్కరణకు సంభందించిన వాటిపైనే ఈ షరియత్ అనగా ధర్మం ఉండేటువంటిది. అల్లాహ్ తఆల చిట్టచివరి రసూల్ మహా ప్రవక్త మహమ్మద్ రసూల్ సల్లల్లాహు అలైహి వసల్లం గారికి ఇస్లాం ధర్మాన్ని ఇచ్చి పంపించారు, ఈ ధర్మం అన్ని ధర్మాల కంటే ఎంతో ఉన్నతమైనది, మరియు సంపూర్ణమైనది. మరియు అల్లాహ్ తఆల ప్రవక్తకు విధేయత చూపమని ప్రవక్త విధేయత లోనే అల్లాహ్ విధేయత ఉందని కూడా తెలియజేశాడు. అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ مَّن يُطِعِ ٱلرَّسُولَ فَقَدۡ أَطَاعَ ٱللَّهَۖ ﴾

(ఈ ప్రవక్త (సఅసం)కు విధేయత చూపినవాడు అల్లాహ్‌కు విధేయత చూపినట్లే.) (ఆల్ నిసా:80) మరొక చోట ఇలా అంటున్నాడు:

﴿ وَإِن تُطِيعُوهُ تَهۡتَدُواْۚ ﴾

(మీరు దైవప్రవక్త మాటను విన్నప్పుడే మీకు సన్మార్గం లభిస్తుంది) (అల్ నూర్:54)

10. ప్రవక్తల పై విశ్వాసం యొక్క మరో అవశ్యకత ఏమిటంటే; విజయం ఎల్లప్పుడూ ప్రవక్తలదే అని నమ్మడం. అల్లాహ్ తఆల ఈ విధంగా అంటున్నాడు:

﴿ كَتَبَ ٱللَّهُ لَأَغۡلِبَنَّ أَنَا۠ وَرُسُلِيٓۚ إِنَّ ٱللَّهَ قَوِيٌّ عَزِيزٞ ٢١ ﴾

("నేనూ, నా ప్రవక్తలు మాత్రమే ఆధిపత్యం వహిస్తాము అని అల్లాహ్ వ్రాసిపెట్టేశాడు. నిశ్చయంగా అల్లాహ్ మహాబలుడు, తిరుగులేనివాడు.) (అల్ ముజాదలహ్:21)

మారొకచోట ఇలా అంటున్నాడు:

﴿ إِنَّا لَنَنصُرُ رُسُلَنَا وَٱلَّذِينَ ءَامَنُواْ فِي ٱلۡحَيَوٰةِ ٱلدُّنۡيَا وَيَوۡمَ يَقُومُ ٱلۡأَشۡهَٰدُ ٥١ ﴾

(నిశ్చయంగా మేము మా ప్రవక్తలకు, విశ్వాసులకు ప్రాపంచిక జీవితంలోనూ సహాయపడతాము, సాక్ష్యాలిచ్చేవారు నిలబడే రోజున కూడా (సహాయం చేస్తాము). (గాఫిర్:51)

షన్ఖీతీ (ర) ఈ వాక్యం యొక్క వివరణలో ఇలా తెలియజేశారు; అల్లాహ్ యొక్క సందేహాలు ఎల్లప్పుడూ శత్రువులపై పై చేయి కలిగి ఉంటారు, అనేదానికి ఈ వాక్యం ఋజువు ప్రవక్తలు రెండు విధాలుగా పై చేయి కలిగి ఉంటారు, ఒకటి ఆధారాలపరంగా, రెండవది ఖడ్గంపరంగా, అల్లాహ్ ఈ ఆదిపత్యాన్ని ప్రవక్తలకు ప్రసాదించాడు. (అజ్వా ఉల్ బయాన్)

ఇబ్నె తైమియా (ర) ఈ విధంగా తెలియజేశారు; దైవ సందేహాలు అందరికీ జ్ఞానం మరియు ఆధారాల ద్వారా ఆధిపత్యం అయితే ఏర్పడింది, ఇది కూడా ఒక విధమైన ధర్మ పోరాటమే, మరియు ఖడ్గపరంగా ప్రవక్తలకు శత్రువులపై ఏ ఆధిపత్యం అయితే లభించిందో అది కూడా ధర్మ పోరాటమే.(అల్ నుబువ్వాత్) మరియు ఆయన ఈ విషయాన్ని కూడా తెలియజేశారు; ఏ ప్రవక్త కూడా యుద్ధంలో పోరాడుతూ మరణించలేదు.(అల్ ఫతావా)

ఓ విశ్వాసులారా! ప్రవక్తల పై విశ్వాసం యొక్క 20 అవశ్యకతలను తెలియజేయడం జరిగింది కనుక వీటిని విశ్వసించడం ప్రతి విశ్వాసిపై తప్పనిసరి మరియు ఈ అవశ్యకతలను తెలుసుకొని వాటిపై స్థిరంగా ఉండాలి. ఈ విషయాన్ని కూడా తెలుసుకోండి అల్లాహ్ హ్ మీపై కరునించుగాక అల్లాహ్ మీకు ఒక పెద్ద ఆచరణ కై అజ్ఞాపించి ఉన్నాడని మీరు గుర్తుపెట్టుకోండి అల్లాహ్ ఇలా అన్నాడు:

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

(నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.) (అల్ అహ్ జాబ్:56)

ఓ అల్లాహ్ నీ దాసుడు మరియు నీప్రవక్త అయిన ముహమ్మద్ సల్లల్లాహు అలైహివ సల్లమ్ పై నీ కారున్యాన్ని అవతరింప చేయి ఆయన ఖలీఫాలు, తాబయీనులను పూర్తి చిత్తశుద్ధితో అనుసరించే వారిని ఇష్టపడు ప్రేమించు.

ఓ అల్లాహ్ ఇస్లాం ముస్లింలకు గౌరవ మర్యాదలు ప్రసాదించు షిర్క్ ,ముష్రిక్ లను అవమాన బరుచు నీవు నీ ధర్మం అయిన ఇస్లాంకు శత్రువులు ఎవరైతే ఉన్నారో వారిని సర్వనాశనం చేయి, మరియు ఏకేశ్వరోపశకులకు నీ సహాయాన్ని అందించు.

سُبْحَٰنَ رَبِّكَ رَبِّ ٱلْعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلْمُرْسَلِينَ وَٱلْحَمْدُ لِلَّهِ رَبِّ ٱلْعَٰلَمِين

అంశము:-అంతిమ దినం పై విశ్వాసం యొక్క ఆవశ్యకతలు- 1

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

అన్నిటికంటే ఉత్తమమైనమాట అల్లాహ్ మాట, మరియు అందరికంటే ఉత్తతమైనపద్దతి ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం వారి పద్దతి. అన్నిటికంటే నీచమైనది ఇస్లాంలో క్రొత్తగా సృష్టించబడివి, మరియు ఇస్లాంలో క్రొత్తగా సృష్టించబడిన ప్రతికార్యము బిద్అత్ క్రిందికే వస్తుంది మరియు ప్రతి బిద్అత్ మార్గభ్రష్టత్వము మరియు ప్రతి మార్గభ్రష్టత్వము నరకములోకి తీసుకువెళ్ళేదే.

ఓ ముస్లింలారా! అల్లాహ్ తో భయపడండి ఎల్లవేళలా ఆయన దైవ భీతిని కలిగి ఉండండి మనసులో ఆయన భయాన్ని సజీవంగా ఉంచండి ఆయనకు విధేయత చూపండి మరియు అవిధేయత నుంచి దూరంగా ఉండండి మరియు తెలుసుకోండి, అల్లాహ్ తన ధర్మస్థాపనలో తను లిఖించినటువంటి విధిరాతలో, మరియు శిక్షించడంలో, ప్రతిఫలం ప్రసాదించడంలో ఆయన ఎంతో వివేకవంతుడు మరియు అల్లాహ్ తఆల యొక్క వివేకం ఏమిటంటే ఆయన తన సృష్టి కొరకు అంతిమ దినాన్ని నియమించాడు, ఆ రోజున ఆయన సమస్త సృష్టి రాశులకు తమ ఆచరణ యొక్క ప్రతిఫలాన్ని ప్రసాదిస్తాడు. ఈ విషయాన్ని ప్రవక్తల ద్వారా తన దాసులకు చేరవేశాడు అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ أَفَحَسِبْتُمْ أَنَّمَا خَلَقْنَاكُمْ عَبَثًا وَأَنَّكُمْ إِلَيْنَا لَا تُرْجَعُونَ ﴿١١٥﴾ ﴾

("మేము మిమ్మల్ని ఏదో ఆషామాషీగా (అర్థరహితంగా) పుట్టించామనీ, మీరు మా దగ్గరకు మరలిరావటం అనేది జరగని పని అని అనుకున్నారా? అల్లాహ్‌యే నిజమైన సార్వభౌముడు. ఆయన మహోన్నతుడు.) (అల్ మూమినూన్:115)

ఆ రోజుకు "అంతిమదినం" అని పేరు రావడానికిగల కారణం ఏమిటంటే; అదే చివరి రోజు ఆ తర్వాత మరో రోజు ఉండదు, ఆ రోజున స్వర్గవాసులు స్వర్గంలోకి, మరియు నరక వాసులు నరకంలోకి వెళ్తారు, ఆ రోజుని ప్రళయ దినం అని కూడా అంటారు. ఎందుకంటే ఆ రోజున సమస్త మానవాళి అల్లాహ్ ముందు హాజరవుతుంది:

﴿ يَوۡمَ يَقُومُ ٱلنَّاسُ لِرَبِّ ٱلۡعَٰلَمِينَ ٦ ﴾

(ఆ రోజు జనులంతా సర్వలోకాల ప్రభువు ముందు నిలబడతారు.) (అల్ ముతఫ్ఫిఫ్ఫీన్:6)

ఓ విశ్వాసులారా! అంతిమ దినాన్ని విశ్వసించడంలో ఆరు విషయాలు ఉన్నాయి. శంఖం పూరించడం, సృష్టి పునరుత్థాన, ప్రళయ దిన సూచనలు బహిర్గతమవడం, ప్రజలు హష్ర్ మైదానంలో సమావేశమవడం, లెక్కా పత్రం , శిక్షా ప్రతిఫలం, స్వర్గం నరకం.

1. ఓ అల్లాహ్ దాసులారా! శంఖం పూరించడం ప్రళయం యొక్క పెద్ద సూచనల్లో ఒక సూచన,మరియు మొదటి సూచన, దీని ద్వారానే ప్రళయం మొదలయ్యింది అన్నటువంటి సంగతి తెలుస్తుంది. శంఖం అనగా అది ఒక కొమ్ము లాంటిది ఇస్రాఫీల్ దూత అందులో రెండుసార్లు పూరిస్తాడు. మొదటిసారి పూరించినప్పుడు సమస్త జీవులన్నీ మూర్ఛిల్లిపోయి మృత్యువాత పడతాయి. ఆధారం అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ وَمَا يَنظُرُ هَٰٓؤُلَآءِ إِلَّا صَيۡحَةٗ وَٰحِدَةٗ مَّا لَهَا مِن فَوَاقٖ ١٥ ﴾

(వారు ఒకే ఒక్కకేక కోసం నిరీక్షిస్తున్నారు. అందులో ఎలాంటి తెరిపి కూడా ఉండదు.) (సాద్:15)

అనగా ఆతర్వాత వారికి సృహరాదు, మరియు వాళ్లు తిరిగే భూమండలం పైకి కూడా రాలేరు. రెండోసారి శంఖం పూరించడం జరుగుతుంది, దాని వలన చనిపోయినటువంటి వారు సమాధుల నుండి తిరిగిలేస్తారు. దీని ఆధారం అల్లాహ్ ఈ విధంగా సెలవిస్తున్నారు:

﴿ فَإِنَّمَا هِيَ زَجۡرَةٞ وَٰحِدَةٞ فَإِذَا هُمۡ يَنظُرُونَ ١٩ ﴾

(అదొక (భయంకరమైన) గద్దింపు (అని మరువకండి).) (అల్ సాఫ్ఫాత్:19)

ఖురాన్ లో శంఖం పూరించడాన్ని గురించి సూరె ముద్దస్సిర్ లో ఈ విధంగా తెలియజేయబడింది:

﴿ فَإِذَا نُقِرَ فِي ٱلنَّاقُورِ ٨ ﴾

(మరెప్పుడైతే శంఖం పూరించబడుతుందో...) (అల్ ముద్దస్సిర్:8)

2. ప్రళయ దినం యొక్క పెద్ద సూచనలపై విశ్వాసముంచడం. ఉదాహరణకు భూ ప్రకంపనలు అల్లాహ్ ఈ విధంగా తెలియజేస్తున్నాడు:

﴿ إِذَا زُلۡزِلَتِ ٱلۡأَرۡضُ زِلۡزَالَهَا ١ ﴾

(భూమి చాలా తీవ్రమైన తన ప్రకంపనలతో కంపింపజేయబడినప్పుడు,) (అల్ జిల్ జాల్:1)

మరోచోట ఇలా అంటున్నడు:

﴿ إِذَا رُجَّتِ ٱلۡأَرۡضُ رَجّٗا ٤ ﴾

(భూమి తీవ్రకంపనంతో కంపించి నప్పుడు;) (అల్ వాఖిఅహ్:4)

మరో సూచన ఏమిటంటే ఆకాశం బద్దలై పోతుంది. అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ فَإِذَا ٱنشَقَّتِ ٱلسَّمَآءُ فَكَانَتۡ وَرۡدَةٗ كَٱلدِّهَانِ ٣٧ ﴾

(మరెప్పుడైతే ఆకాశం చీలిపోయి, ఎర్రని చర్మంలా తయారవుతుందో (ఆ స్థితిని ఓ సారి నెమరు వేసుకోండి!)) (అల్ రహ్మాన్:38)

అనగా ఎర్రటి చర్మం మాదిరిగా అయిపోతుంది ఎందుకంటే. ఇందులో (وَرۡدَةٗ) అర్థం ఎరుపు రంగు అని (كَٱلدِّهَانِ) అంటె అర్థం తోలు అని.

మరో వాక్యంలో ఇలా తెలియచేయబడింది. ఆ రోజున ఆకాశం నల్లగా నూనె గసిలా మారిపోతుంది అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ يَوۡمَ تَكُونُ ٱلسَّمَآءُ كَٱلۡمُهۡلِ ٨ ﴾

(ఆ రోజు ఆకాశం నూనె గసిలా అయిపోతుంది.) (అల్ ముఆరిజ్:8)

ఆ రోజున పర్వతాలు ఏకిన దూదిపింజరాల్లా మారిపోతాయి, అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ وَتَكُونُ ٱلۡجِبَالُ كَٱلۡعِهۡنِ ٱلۡمَنفُوشِ ٥ ﴾

(పర్వతాలు ఏకిన రంగు రంగుల దూది పింజాల్లా (లేక ఉన్నిలా) అయిపోతాయి.) (అల్ ఖారిఅహ్:5)

మరియు ఆ రోజున పర్వతాలు దుమ్ముధూలిలా ఇసుక తిప్పల మాదిరిగా మారిపోతాయి, అల్లాహ్ఈ విధంగా అంటున్నాడు:

﴿ وَكَانَتِ ٱلۡجِبَالُ كَثِيبًا مَّهِيلًا ١٤ ﴾

(పర్వతాలు ఇసుక తిప్పలు మాదిరిగా అయిపోతాయో (ఆ రోజు ఈ శిక్ష పడుతుంది.)) (అల్ ముజ్జ మ్మిల్:14)

ఆ రోజున పర్వతాలను నడిపించడం జరుగుతుంది, అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ وَسُيِّرَتِ ٱلْجِبَالُ فَكَانَتْ سَرَابًا ۝٢٠ ﴾

(పర్వతాలు నడిపింపబడి, ఎండమావుల్లా మారిపోతాయి.) (అల్ నబా:20)

మరోచోట ఇలా తెలియజేయబడింది:

﴿ وَتَرَى ٱلْجِبَالَ تَحْسَبُهَا جَامِدَةً وَهِىَ تَمُرُّ مَرَّ ٱلسَّحَابِ ۚ صُنْعَ ٱللَّهِ ٱلَّذِىٓ أَتْقَنَ كُلَّ شَىْءٍ ۚ ﴾

(నీవు పర్వతాలను చూచి, అవి ఉన్న చోటే స్థిరంగా ఉంటాయని అనుకుంటున్నావు. కాని అవి కూడా మేఘ మాలికల్లా తేలిపోతుంటాయి.) (అల్ నమ్ల్:88)

ప్రళయ సూచనల్లో మరొకటి ఏమిటంటే సూర్యుడిని చుట్టి వేయడం జరుగుతుంది. అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ إِذَا ٱلشَّمْسُ كُوِّرَتْ ۝١ ﴾

(సూర్యుడు చుట్టివేయబడినప్పుడు,) (అల్ తక్వీర్ :1)

చుట్టి వేయడం అనగా సూర్యుడిని తల పాగాలా చుట్టి విసిరి వేయబడతాడు, మరియు సూర్యుడు కాంతి హీనుడు అయిపోతాడు.

మరో సూచన ఏమనగా నక్షత్రాలు కాంతిహీనమై రాలిపోతాయి, అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ وَإِذَا ٱلنُّجُومُ ٱنكَدَرَتْ ۝٢ ﴾

(నక్షత్రాలు కాంతిహీనం అయిపోయినప్పుడు,) (అల్ తక్వీర్ :2)

ప్రళయ సూచనలలో మరో సూచన ఏమిటంటే సముద్రంలో నుండి అగ్ని జ్వలించడం జరుగుతుంది అల్లాహ్ ఏ విధంగా అంటున్నాడు.

﴿ وَإِذَا ٱلۡبِحَارُ سُجِّرَتۡ ٦ ﴾

(సముద్రాలు రాజేయబడినప్పుడు,) (అల్ తక్వీర్ :6)

నిశ్చయంగా అల్లాహ్ ఎంతో పరిశుద్ధవంతుడు, శుభకరుడు ఆయన తన అయిపో అనేటువంటి ఆజ్ఞతో ఈ సమస్త సృష్టిని అతలాకుతలం చేయగలిగినటువంటి శక్తి కలిగినటువంటి మహా గొప్ప సృష్టికర్త; అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ إِنَّمَا قَوۡلُنَا لِشَيۡءٍ إِذَآ أَرَدۡنَٰهُ أَن نَّقُولَ لَهُۥ كُن فَيَكُونُ ٤٠ ﴾

(మేము దేన్నయినా చేయాలని సంకల్పించుకున్నప్పుడు 'అయిపో' అని అంటే చాలు, అది అయిపోతుంది.) (అల్ నహ్ల్:40)

4. సృష్టి పునరుత్థానపై విశ్వాసముంచడం అనగా రెండోసారి ఎప్పుడైతే శంఖం పూరించడం జరుగుతుందో' చనిపోయిన వారందరూ తిరిగి లేపబడతారు, ఇది సత్యం ఖురాన్ మరియు హదీసులలో దీని గురించి ఎన్నో ఆధారాలు ఉన్నాయి అల్లాహ్ తఆల ఈ విధంగా అంటున్నాడు:

﴿ثُمَّ إِنَّكُمْ بَعْدَ ذَلِكَ لَمَيِّتُون * ثُمَّ إِنَّكُمْ يَوْمَ الْقِيَامَةِ تُبْعَثُون﴾

(మరి ఆ తరువాత మీరంతా తప్పకుండా మరణిస్తారు. మరి ప్రళయ దినాన మీరంతా నిశ్చయంగా లేపబడతారు.) (అల్ మూమినూన్:15,16)

అప్పుడు ప్రజలందరూ అల్లాహ్ ముందు సమావేశం అవుతారు, వట్టికాళ్లతో నగ్న శరీరంతో ఉంటారు, వారికి సున్తీ కూడా అయి ఉండదు, వారందరూ ఆరోగ్యంగా

ఉంటారు, ప్రపంచంలో ఏ లోపాలు అయితే వారిలో ఉండేవో వాటి నుంచి కూడా వారు పరిశుభ్రంగా ఉంటారు ఉదాహరణకు ప్రపంచంలో కుంటివానిగా, గుడ్డివానిగా ఉన్నటువంటి వ్యక్తులందరూ కూడా ఆ తీర్పు దినం రోజున సక్రమంగా ఉంటారు అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿كَمَا بَدَأْنَا أَوَّلَ خَلْقٍ نُّعِيدُهُ وَعْدًا عَلَيْنَا إِنَّا كُنَّا فَاعِلِينَ﴾

(ఏ విధంగా మేము మొదటిసారి సృష్టించామో అదేవిధంగా మలిసారి కూడా చేస్తాము. ఈ వాగ్దానాన్ని నెరవేర్చే బాధ్యత మాపైన ఉంది. దాన్ని మేము తప్పకుండా నెరవేరుస్తాము.) (అల్ అంబియా:104)

అల్లాహ్ ఖురాన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్షింప చేయుగాక ,ఆయన వివేకం తో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే భాగ్యం ప్రసాదించుగాక ,అల్లాహ్ మనందరిని క్షమించుగాక, మీరు కూడా అల్లాహ్ ను క్షమాపణ వేడుకోండి నిశ్చయంగా ఆయన (తౌబా) పాశ్చాత్తాపం చెందే వారిని తప్పక మన్నిస్తాడు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత

5. మీరు తెలుసుకోండి! అల్లాహ్ మీపై కరుణించు గాక' అంతిమదినానికి సంబంధించినటువంటి విషయాలలో మరో విషయం ఏమిటంటే సమస్త మానవాళిని ఆ రోజున హష్ర్ మైదానంలో సమావేశపరచడం జరుగుతుందని విశ్వసించడం.

హష్ర్" అనగా మనుషులందరినీ సమాధుల నుంచి లేపి మైదానంలో సమావేశపరచడం దీని ఆధారం అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ قُلۡ هُوَ ٱلَّذِي ذَرَأَكُمۡ فِي ٱلۡأَرۡضِ وَإِلَيۡهِ تُحۡشَرُونَ ٢٤ ﴾

(వారికి చెప్ప : "మిమ్మల్ని నేలలో విస్తరింపజేసినవాడు ఆయనే. (కడకు) ఆయన వైపే మీరంతా సమీకరించబడతారు.") (అల్ ముల్క్:24)

ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం ప్రకారం ఆయన ఇలా తెలియజేశారు, మా మధ్య ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఖుత్బా సందర్భంలో నిల్చోని ఇలా తెలియజేశారు; మీరు అల్లాహ్ ని కలుసుకునేటువంటి ఆ రోజున ఓట్టి కాళ్లతో నగ్న శరీరంతో మరియు సున్తీకానటువంటి స్థితిలో ఉంటారు.(బుఖారి ముస్లిం)

తీర్పు రోజున, ప్రజలు తెల్లటి గోధుమ రంగు (చదునైన) భూమిపై సమీకరించబడతారు, దీనిలో ఏ మానవునికి మార్గం ఉండదు (1), ఒక పిలుపు యొక్క స్వరం అందరి చెవులకు చేరుకుంటుంది. (2) ఒక చూపు అన్నింటినీ చూడగలదు; అబూ హురైర కథనం ప్రకారం బుఖారిలో తెలియ చేయడం జరిగింది.

ఆ రోజు, మానవులు, జిన్నులు, దైవదూతలు మరియు పశువులు ఒకచోట చేరి ఉంటాయి, మానవులు మరియు జిన్నాతులను సేకరించడం అనే విషయం మునుపటి వాక్యల యొక్క సాధారణ సాక్షం, మరియు పశువుల సేకరణ యొక్క ఆధారం ఏమనగా! అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ وَمَا مِن دَآبَّةٖ فِي ٱلۡأَرۡضِ وَلَا طَٰٓئِرٖ يَطِيرُ بِجَنَاحَيۡهِ إِلَّآ أُمَمٌ أَمۡثَالُكُمۚ مَّا فَرَّطۡنَا فِي ٱلۡكِتَٰبِ مِن شَيۡءٖۚ ثُمَّ إِلَىٰ رَبِّهِمۡ يُحۡشَرُونَ ٣٨ ﴾

(భూమిలో సంచరించే ప్రాణులన్నింటికీ ఆహారాన్ని సమకూర్చే బాధ్యత అల్లాహ్‌దే. అవి ఆగి ఉండే, అప్పగించబడే స్థానాలు కూడా ఆయనకు తెలుసు. అవన్నీ స్పష్టమైన గ్రంథంలో నమోదై ఉన్నాయి.) (అల్ అన్‌ఆమ్:38)

మరోచోట ఇలా తెలియజేస్తున్నాడు:

﴿ وَإِذَا ٱلۡوُحُوشُ حُشِرَتۡ ۝٥ ﴾

(అడవి జంతువులన్నీ ఒకచోట సమీకరించబడినప్పుడు,) (అల్ తక్వీర్ :5)

దైవదూతల సమీకరణ యొక్క ఆధారం, అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ وَجَآءَ رَبُّكَ وَٱلۡمَلَكُ صَفّٗا صَفّٗا ۝٢٢ ﴾

(నీ ప్రభువు (స్వయంగా) వరుసలు తీరిన దైవదూతల సమేతంగా ఏతెంచినపుడు...) (అల్ ఫజ్ర్:22)

దైవదూతలు ఆ రోజున అల్లాహ్ ముందు బారులు తీరి నిల్చోని ఉంటారు. కానీ వారి లెక్క తీసుకోబడదు, ఎందుకంటే వారి సృష్టిలోనే అల్లాహ్ తఆలా ఆజ్ఞ పాలన చేసేటువంటి గుణాన్ని పెట్టాడు, వారు ఎప్పటికీ అల్లాహ్ కు అవిధేయత చూపరు అల్లాహ్ వారి గురించి ఇలా అంటున్నాడు:

﴿ لَّا يَعۡصُونَ ٱللَّهَ مَآ أَمَرَهُمۡ وَيَفۡعَلُونَ مَا يُؤۡمَرُونَ ۝٦ ﴾

(అల్లాహ్ ఆజ్ఞలను పాలించటంలో వారు ఏమాత్రం అలక్ష్యం చేయరు. పైగా వారికి జారీ చేయబడిన ఆజ్ఞలను వారు ఖచ్చితంగా పాలిస్తారు.) (అల్ తహ్రీమ్:6)

ఓ అల్లాహ్ దాసులారా అంతిమదినంపై విశ్వాసం ఉంచడంలో భాగంగా నాలుగు విషయాల గురించి మీ ముందు ఉంచడం జరిగింది. వీటిపై విశ్వాసం ఉంచడం తప్పనిసరి మిగతా 5, 6 విషయాల గురించి రాబోయే ప్రసంగం లో తెలుసుకుందాం.

మరియు తెలుసుకోండి! మరో ఉన్నతమైన ఆచారణకై మీకు తెలియచేస్తున్నాము జుమా రోజు అతి ఉన్నత మయిన ఆచరణ దరూద్ పఠించడం. ఓ అల్లాహ్ మా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిపై నీ శాంతి శుభాలు కురిపించు,

ఆయన ఖలీఫాలు, తాబయీనులను పూర్తి చిత్తశుద్ధితో అనుసరించే వారిని ఇష్టపడు ప్రేమించు.

ఓ అల్లాహ్ ఇస్లాం ముస్లింలకు గౌరవ మర్యాదలు ప్రసాదించు షిర్క్ ,ముష్రిక్ లను అవమాన బరుచు నీవు నీ ధర్మం అయిన ఇస్లాంకు శత్రువులు ఎవరైతే ఉన్నారో వారిని సర్వనాశనం చేయి, మరియు ఏకేశ్వరోపశకులకు నీ సహాయాన్ని అందించు.

ఓ అల్లాహ్ మా దేశాలలో భద్రతను ప్రసాదించు మా నేతల వ్యవహారాన్ని సరిదిద్దు ,సన్మార్గం చూపే మరియు సన్మార్గము పై నడిచే వారీగా చేయి

سُبْحَٰنَ رَبِّكَ رَبِّ ٱلْعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلْمُرْسَلِينَ وَٱلْحَمْدُ لِلَّهِ رَبِّ ٱلْعَٰلَمِين

అంశము: అంతిమ దినం పై విశ్వాసం యొక్క ఆవస్యకతలు- 2

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

అన్నిటికంటే ఉత్తమమైనమాట అల్లాహ్ మాట, మరియు అందరికంటే ఉత్తతమైనపద్దతి ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లమ్ వారి పద్దతి. అన్నిటికంటే నీచమైనది ఇస్లాంలో క్రొత్తగా సృష్టించబడివి. మరియు ఇస్లాంలో క్రొత్తగా సృష్టించబడిన ప్రతికార్యము బిద్అత్ క్రిందికే వస్తుంది మరియు ప్రతిబిద్అత్ మార్గభ్రష్టత్వము మరియు ప్రతి మార్గభ్రష్టత్వము నరకములోకి తీసుకువెళ్ళేదే.

ఓ ముస్లింలారా! అల్లాహ్ తో భయపడండి ఎల్లవేళలా ఆయన దైవ భీతిని కలిగి ఉండండి మనసులో ఆయన భయాన్ని సజీవంగా ఉంచండి ఆయనకు విధేయత చూపండి మరియు అవిధేయత నుంచి దూరంగా ఉండండి మరియు తెలుసుకోండి అల్లాహ్ తన ధర్మస్థాపనలో తన లిఖించినటువంటి విధిరాతలో మరియు శిక్షించడంలో ప్రతిఫలం ప్రసాదించడంలో ఆయన ఎంతో వివేకవంతుడు మరియు అల్లాహ్ తఆల యొక్క వివేకం ఏమిటంటే ఆయన తన సృష్టి కొరకు అంతిమ దినాన్ని నియమించాడు ఆ రోజున ఆయన సమస్త సృష్టి రాశులకు తమ ఆచరణ యొక్క ప్రతిఫలాన్ని ప్రసాదిస్తాడు ఈ విషయాన్ని ప్రవక్తల ద్వారా తన దాసులకు చేరవేశాడు అల్లాహ్ ఇలా అంటున్నాడు.

﴿ أَفَحَسِبْتُمْ أَنَّمَا خَلَقْنَاكُمْ عَبَثًا وَأَنَّكُمْ إِلَيْنَا لَا تُرْجَعُونَ ﴿١١٥﴾ ﴾

("మేము మిమ్మల్ని ఏదో ఆషామాషీగా (అర్థరహితంగా) పుట్టించామనీ, మీరు మా దగ్గరకు మరలిరావటం అనేది జరగని పని అని అనుకున్నారా? అల్లాహ్‌యే నిజమైన సార్వభౌముడు. ఆయన మహోన్నతుడు.) (అల్ మూమినూన్:115)

ఓ విశ్వాసులారా! గడిచిన ఖుత్బాలో మనం అంతిమ దినంపై విశ్వాసంలో భాగంగా శంఖం పూరించడం, ప్రళయ సూచనలు, సృష్టి పునరుత్థాన, ప్రజలు హష్ర్ మైదానంలో సమీకరించబడటం గురించి తెలుసుకున్నాము. ఈ రోజు మనం ఆ హష్ర్ మైదానంలో సమస్త మానవాళి సమావేశమైనప్పటి కొన్ని విషయాల గురించి తెలుసుకుందాము.

ఓ అల్లాహ్ దాసులారా! హష్ర్ మైదానంలో నాలుగు విషయాలు జరుగుతాయి.

1. జనులు భయకంపితులై ఉంటారు సూరె హజ్ లో అల్లాహ్ తఆల ఈ విధంగా తెలియజేస్తున్నాడు:

﴿ يَٰٓأَيُّهَا ٱلنَّاسُ ٱتَّقُواْ رَبَّكُمۡۚ إِنَّ زَلۡزَلَةَ ٱلسَّاعَةِ شَيۡءٌ عَظِيمٞ ۝١ يَوۡمَ تَرَوۡنَهَا تَذۡهَلُ كُلُّ مُرۡضِعَةٍ عَمَّآ أَرۡضَعَتۡ وَتَضَعُ كُلُّ ذَاتِ حَمۡلٍ حَمۡلَهَا وَتَرَى ٱلنَّاسَ سُكَٰرَىٰ وَمَا هُم بِسُكَٰرَىٰ وَلَٰكِنَّ عَذَابَ ٱللَّهِ شَدِيدٞ ۝٢ ﴾

(ఓ ప్రజలారా! మీ ప్రభువుకు భయపడండి. నిశ్చయంగా ప్రళయ సమయాన జరిగే ప్రకంపనం మహా (భీకర) విషయం. ఆనాడు మీరు దాన్ని చూస్తారు... పాలుపట్టే ప్రతి తల్లి పాలు త్రాగే తన పసికందును మరచిపోతుంది. గర్భవతుల గర్భాలూ పడిపోతాయి. ప్రజలు మైకంలో తూలుతున్నట్లు నీకు కనిపిస్తారు. వాస్తవానికి వారు మైకంలో ఉండరు. అయితే అల్లాహ్ (తరపున వచ్చిపడిన) విపత్తు అత్యంత తీవ్రంగా ఉంటుంది.) (అల్ హజ్జ్:1,2)

ఆ భయంకర పరిస్థితుల ప్రభావం వలన జనుల ఆలోచనలు గందరగోళం అయిపోతాయి, దాని వలన వారు భూమండలంపై ఎంత కాలం ఉన్నారో తెలుసుకోవడం కష్టం అవుతుంది కొందరు ఇలా అంటారు:

﴿ إِن لَّبِثْتُمْ إِلَّا عَشْرًا ﴿١٠٣﴾ ﴾

(మనం (ప్రపంచంలో) పది రోజులకన్నా ఎక్కువ ఉండి ఉండం"అని గుసగుసలాడుకుంటూ ఉంటారు.) (తాహా:103)

మరికొందరు అంటారు:

﴿ لَبِثْنَا يَوْمًا أَوْ بَعْضَ يَوْمٍ فَسْـَٔلِ ٱلْعَآدِّينَ ﴿١١٣﴾ ﴾

("ఒక రోజో లేక ఒక రోజుకన్నా తక్కువ సమయమో ఉండి ఉంటాము. కావాలంటే లెక్కించేవారిని అడగండి" అని వారంటారు.) (అల్ మూమినూన్:113)

మరొక చోట అల్లాహ్ వీరి గురించి ఇలా తెలియజేస్తున్నాడు:

﴿ وَيَوْمَ تَقُومُ ٱلسَّاعَةُ يُقْسِمُ ٱلْمُجْرِمُونَ مَا لَبِثُوا۟ غَيْرَ سَاعَةٍ ۚ ﴾

(ప్రళయ ఘడియ సంభవించిననాడు అపరాధులు, తాము (ప్రపంచంలో) ఒక్క గడియకాలం కన్నా ఎక్కువగా ఉండలేదని ప్రమాణాలు చేస్తారు) (అల్ రూమ్:55)

ఆరోజు యొక్క తీవ్రత ఎంత అధికంగా ఉంటుందంటే జనులు ఒకరినొకరు విస్మరిస్తారు. అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ يَوْمَ يَفِرُّ ٱلْمَرْءُ مِنْ أَخِيهِ ﴿٣٤﴾ وَأُمِّهِۦ وَأَبِيهِ ﴿٣٥﴾ وَصَٰحِبَتِهِۦ وَبَنِيهِ ﴿٣٦﴾ لِكُلِّ ٱمْرِئٍ مِّنْهُمْ يَوْمَئِذٍ شَأْنٌ يُغْنِيهِ ﴿٣٧﴾ ﴾

(ఆ రోజు మనిషి తన (స్వంత) సోదరుని నుండి పారిపోతాడు. తన తల్లి నుండి, తండ్రి నుండి, తన భార్య నుండి, తన పిల్లల నుండి (పారిపోతాడు). ఆ రోజు ప్రతి ఒక్కరికీ తన సంగతి చూసుకోవటంతోనే సరిపోతుంది.) (అబస్:34-37)

ఓ అల్లాహ్ దాసులారా! ప్రళయ దినం రోజున జనులలో అతి ఎక్కువగా భయపడేవారు పాపాత్ములు ఉదాహరణకు; కాఫీర్, బీదఅతి, అవిధేయుడైన విశ్వాసి, అల్లాహ్ వారినీ ఉద్దేశించి ఇలా అంటున్నాడు:

﴿ وَكَانَ يَوۡمًا عَلَى ٱلۡكَٰفِرِينَ عَسِيرًا ۝٢٦ ﴾

(ఆ రోజు అవిశ్వాసుల పాలిట గడ్డురోజై ఉంటుంది.) (అల్ ఫుర్ఖాన్:26)

కానీ విశ్వాసులు అందరూ ఆరోజున ఎటువంటి చింతన లేకుండా ఉంటారు, ఎందుకంటే వారు అల్లాహ్ కు విధేయత చూపుతూ, ఆయన నిషేధించినటువంటి వాటి నుంచి వారు దూరంగా ఉన్నారు కనుక. ఎవరైతే ఈ ప్రపంచంలో అల్లాహ్ కు భయపడతాడో ఆ అంతిమ దినం రోజున అల్లాహ్ అతన్ని భయం నుంచి కాపాడుతాడు, మరియు ఎవరైతే ఈ ప్రపంచంలో అల్లాహ్ భయం లేకుండా తన ఇష్టారాజ్యంగా జీవితాన్ని గడుపుతాడో' అల్లాహ్ అతన్ని ప్రళయ దినం రోజున భయకంపితుడిగా చేస్తాడు. ఇది సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వైపు నుంచి న్యాయం కనుక ఆయన తన దాసులలో ఎప్పటికీ రెండు క్షేమాలను రెండు భయాలను ఒకే సారి పెట్టడు. కనుక ఎవరైతే ఈ ప్రపంచంలో అల్లాహ్ యొక్క భయంతో జీవితాన్ని గడుపుతారో అల్లాహ్ వారిని ప్రళయ దినం రోజున భయం లేనటువంటి స్థితిలో ఉంచుతాడు. అల్లాహ్ విశ్వాసుల గురించి ఈ విధంగా అంటున్నాడు:

﴿ لَا يَحۡزُنُهُمُ ٱلۡفَزَعُ ٱلۡأَكۡبَرُ وَتَتَلَقَّىٰهُمُ ٱلۡمَلَٰٓئِكَةُ ﴾

(ఆ మహాకలవరం (కూడా) వారిని వ్యాకుల పరచదు. దైవదూతలు వారిని తీసుకోవటానికి వచ్చి,) (అల్ అంబియా:103)

మరొక చోట ఇలా అంటున్నాడు:

﴿ وَهُم مِّن فَزَعٍ يَوۡمَئِذٍ ءَامِنُونَ ٨٩ ﴾

(వారు ఆనాటి భయోత్పాతం నుండి సురక్షితంగా ఉంటారు.) (అల్ నమ్ల్:89)

మరో చోట ఇలా సెలవిచ్చాడు.

﴿ أَفَمَن يُلۡقَىٰ فِي ٱلنَّارِ خَيۡرٌ أَم مَّن يَأۡتِيٓ ءَامِنٗا يَوۡمَ ٱلۡقِيَٰمَةِۚ ﴾

((చెప్పండి!) అగ్నిలో పడవేయబడేవాడు మేలా? లేక ప్రళయ దినాన సురక్షితంగా (ప్రశాంత స్థితిలో) వచ్చేవాడు మేలా?) (ఫుస్సిలత్:40)

2. అంతిమ దినం రోజున హష్ర్ మైదానంలో జరిగేటువంటి విషయాలలో ఒకటి; సూర్యుడు అతి దగ్గరగా ఉంటాడు, ఒక మీలు దూరంలో ఉంటాడు, మీలు అనగా అర్థం మనం సుర్మా రాసుకునేటువంటి ఆ పరికరాన్ని కూడా మీలు అని అంటారు. రెండో విషయం ఏమిటంటే; ఒక మైలు దూరం అని. ఈ రెండిట్లో ఏదైనా సరే సూర్యుడు అంతిమ దినాన అతి దగ్గరగా ఉంటాడన్న విషయం రుజువు అవుతుంది.(ముస్లిం)

మరి సూర్యుడు అంత దగ్గరగా ఉన్నప్పుడు దాని నుంచి రక్షణ పొందే వారు, ఎవరైనా ఉన్నారా అన్న సందేహం కలుగవచ్చు. అవును అల్లాహ్ కొందరిని ఆ వేడి నుండి రక్షిస్తాడు. వారిలో నుండి ఏడు రకాల వ్యక్తులకు తన సింహాసనం నీడలో చోటు కల్పిస్తాడు. ఆ రోజున ఆ నీడ తప్ప మరో నీడ లభించదు, ఆ రోజున అల్లాహ్ ఆ నీడను కలుగజేస్తాడు, దాని ద్వారా చాలామంది ఆ సూర్య తాపం నుంచి రక్షించబడతారు. అల్లాహ్ తఆల మనందరినీ కూడా ఆ అదృష్టవంతులలో చేర్చుగాక! ఒకటి; న్యాయపాలకుడు, రెండు; తన యవ్వనాన్ని అల్లాహ్ ఆరాధనలో గడిపినవాడు,

మూడు; ఆ ఇద్దరు వ్యక్తులు ఎవరైతే అల్లాహ్ ప్రసన్నత కొరకు కలుసుకున్నారు, మరియు అల్లాహ్ ప్రసన్నత కొరకు విడిపోయారు. నాలుగు; తన మనసుని మస్జిద్ కు లగ్నం చేసిన వ్యక్తి, మస్జీద్ నుంచి బయటికి వచ్చి మళ్ళీ మస్జీద్ కు వెళ్లే వరకు అతని మనసు మస్జిద్ కు ముడిపడి ఉంటుంది. ఐదు; ఏకాంతంలో అల్లాహ్ ను గుర్తు చేసుకుని కన్నీరు కార్చిన వ్యక్తి. ఆరు: ఒక అందమైన స్త్రీ తనని పాపం వైపు ఆహ్వానించినప్పుడు నేను అల్లాహ్ తో భయపడుతున్నాను అని స్త్రీ నుంచి దూరమయ్యే వ్యక్తి. ఏడు; దైవ మార్గంలో రహస్యంగా ఖర్చు పెట్టే వ్యక్తి అనగా తను చేసేటువంటి దానం ఎడమ చేతికి కూడా తెలియకుండా రహస్య దానం చేస్తాడు.(బుఖారి ముస్లిం)

3. హష్ర్ మైదానంలో జరిగేటువంటి విషయాలలో మరొకటి; ప్రజలందరూ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి హౌస్ దగ్గరికి వస్తారు, ధర్మంపై స్థిరంగా ఉన్న విశ్వాసులందరూ దాని నుండి తమ దాహాన్ని తీర్చుకుంటారు. మరియు ఆ హౌస్ నుండి రెండు రకాల వ్యక్తులు తరిమికొట్టబడతారు; ఒకరు ఇస్లాం స్వీకరించిన తర్వాత ముర్తద్ అనగా మార్గభష్టత్వానికి గురైనటువంటివారు, మరియు రెండో రకం; వారు దురాచారాలకు, కొత్తపోకడలకు గురైనటువంటివారు. ఏ విధంగానైతే దారి తప్పిన ఒంటె తరిమి కొట్టబడుతుందో' ఆ విధంగా వీరిద్దరిని ఆ హౌస్ నుంచి తరిమి వేయడం జరుగుతుంది. (ముస్లిం)

ఆ హౌస్ లో స్వర్గ జలాశయమైనటువంటి "కౌసర్" యొక్క రెండు పాయలు పడుతూ ఉంటాయి, అందులో ఒకటి బంగారముది, రెండోది వెండిది. వాటి వెడల్పు పాడవు లాగే ఉంటుంది, సన్ఆ మరియు మదీనా యొక్క ప్రయాణ మధ్య దూరం అంత ఉంటుంది. (కౌసర్ యొక్క అర్థం మంచి మరియు శ్రేయస్సు) దాని పాడవు ఒక నెల ప్రయాణ దూరము ఉంటుంది, పాల కంటే తెల్లగా, సువాసన కస్తూరి కంటే ఉన్నతంగా, మరియు రుచి తేనె కంటే మధురంగా ఉంటుంది. ఎవరైతే ఒకసారి దాన్ని తాగుతారో' ఇక ఎన్నటికీ వారికి దప్పిక కలుగదు.(బుఖారి)

ఓ అల్లాహ్ దాసులారా! ప్రవక్త గారి ఆ హౌస్ ఇప్పటికీ ఉంది. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధంగా తెలియజేస్తున్నారు; అల్లాహ్ పై ప్రమాణం చేసి చెబుతున్నాను ఇప్పటికీ నేను నా హౌస్ ని చూస్తున్నాను. (బుఖారి ముస్లిం)

హౌస్ గురించి మరొక ఉల్లేఖనంలో ఈ విధంగా ఉంది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా తెలియజేస్తున్నారు; ప్రళయ దినం రోజున ప్రతి ప్రవక్త కొరకు ఒక హౌస్ ఇవ్వబడుతుంది, ఆ సందర్భంలో వారు ఒకరిపై ఒకరు గర్వపడతారు ఎందుకంటే వారి హౌస్ వద్ద దప్పిక తీర్చుకునే వాళ్ళు అధికంగా ఉంటారు, మరియు నాకు నమ్మకం ఉంది ఆ రోజున అల్లాహ్ దయతో అందరికంటే ఎక్కువగా జనులు నా హౌస్ దగ్గరే వుంటారు.(తిర్మీజీ)

ఇది అల్లాహ్ తన వివేకంతో తన కారుణ్యంతో తన దాసుల కొరకు ప్రసాదించినటువంటి వరము, ఎందుకంటే గతించినటువంటి జాతులలోని విశ్వాసులు ప్రవక్తలకు చూపినటువంటి విధేయత మేరకు వారి హౌస్ వద్ద దాహం తీర్చుకోనే ఏర్పాటు అల్లాహ్ చేశాడు. ఇది వారికి చేయబడినటువంటి వాగ్దాన ప్రతిఫలం వారికి పూర్తిగా ప్రసాదించడానికి గాను.

అల్లాహ్ ఖురాన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్షింప చేయుగాక ,ఆయన వివేకం తో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే భాగ్యం ప్రసాదించుగాక ,అల్లాహ్ మనందరిని క్షమించుగాక,మీరు కూడా అల్లాహ్ ను క్షమాపణ వేడుకోండి నిశ్చయంగా ఆయన (తౌబా) పాశ్చా త్తాపం చెందే వారిని తప్పక మన్నిస్తాడు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత:

4. మీరు తెలుసుకోండి! అల్లాహ్ మీపై కరుణించుగాక అంతిమ దినాన హష్ర్ మైదానంలో జరిగే విషయాలలో ఒకటి “సిఫారసు”. ప్రళయ దినం రోజున అందరూ

వారు విశ్వాసులైన లేక అవిశ్వాసులైన చాలా సమయం వరకు ఆ మైదానంలో నిల్చోని ఉంటారు, చివరికి వారు అలిసిపోయి ప్రవక్తల వద్దకు వస్తారు, మరియు తమ ప్రభువు దగ్గర వారి గురించి సిఫారసు చేయమని ప్రవక్తలతో కోరుతారు. కానీ' ఐదుగురు ప్రవక్తలు వారికి క్షమాపణ చెబుతారు, అందులో ఆదం, నూహు, ఇబ్రహీం, మూసా మరియు ఈసా ప్రవక్తలు ఉంటారు. చివరిగా ఈసా అలైహిస్సలాం ఇలా అంటారు; మీరందరూ కలిసి ముహమ్మద్ వద్దకు వెళ్ళండి వారందరూ కూడా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు రావడం వస్తారు. అప్పుడు ఆయన ఇలా అంటారు; నేను సిఫారసు కోసమే ఉన్నాను అప్పుడు ప్రవక్త (ఆర్ష్) సింహాసనం క్రింద సాష్టాంగ పడతారు అల్లాహ్ కోరుకునే వరకు ఆయన సజ్దాలోనే ఉంటారు, సజ్దాలో అల్లాహ్ యొక్క ఉన్నతమైన స్తోత్రాలు పొగడ్తలను కొనియాడుతూ ఉంటారు, అలాంటి స్తోత్రాలు గతించిన ఏ ప్రవక్తకు కూడా ఇవ్వబడలేదు, అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారితో అనడం జరుగుతుంది ఓ మహమ్మద్ నీతల పైకి లేపు ఏం కోరుకోవాలనుకుంటున్నావు కోరుకో నువ్వు అడిగింది నీకు ప్రసాదించడం జరుగుతుంది. నువ్వు చేసినటువంటి సిఫారసు స్వీకరించబడుతుంది అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆ మైదానంలో ఉన్నటువంటి సమస్త జనుల కర్మల లెక్క గురించి సిఫారసు చేస్తారు. అప్పుడు అల్లాహ్ తఆల సిఫారసు స్వీకరించి లెక్క తీసుకోవడం ప్రారంభిస్తారు. మరియు సమస్త మానవాళి ఆదం అలైహి స్సలాం వారి దగ్గర నుంచి, ప్రళయం వరకు వచ్చినటువంటి ప్రతి వ్యక్తి అతను విశ్వాసి అయినా లేక అవిశ్వాసి అయినా వారి లెక్క తీసుకోబడుతుంది.

అల్లాహ్ తఆల దీని యొక్క ప్రస్తావన గురించి దివ్య ఖురాన్ లో ముఖామే మహ్మూద్ పేరిట ఇలా తెలియజేశాడు:

﴿ عَسَىٰٓ أَن يَبۡعَثَكَ رَبُّكَ مَقَامٗا مَّحۡمُودٗا ٧٩ ﴾

(త్వరలోనే నీ ప్రభువు నిన్ను "మఖామె మహ్‌మూద్"కు (ప్రశంసాత్మకమైన స్థానానికి) చేరుస్తాడు.) (అల్ ఇస్రా:79)

ఆ ప్రదేశం ఎంత ఉన్నతమైనది అంటే' ప్రళయ దినం రోజున సమస్త జనుల ముందు గతించిన వారు, తర్వాత వచ్చిన వారందరూ కూడా ఆయనను ప్రశంసిస్తారు, ఎందుకంటే సమస్త మానవాళి లెక్క ప్రారంభించడానికి ప్రవక్త గారి సిఫారసే కారణం, ఇది ఆయన అతిపెద్ద ఉపకారం. ఈ సిఫారసు సమస్త మానవుల కొరకు మరియు జిన్నాతుల కొరకు.

ఓ అల్లాహ్ దాసులారా! ఇవి తీర్పుదినం రోజున జరిగే నాలుగు విషయాలు. కాబట్టి ఒక విశ్వాసిగా మనం వీటిని విశ్వాసించాలి, మరియు మరియు వీటిని గుర్తుంచుకొని తదనుగుణంగా జీవితాన్ని గడపాలి.

మరియు తెలుసుకోండి మరో ఉన్నతమైన ఆచారణకై మీకు తెలియచేస్తున్నాము జుమా రోజు అతి ఉన్నత మయిన ఆచరణ దరూద్ పఠించడం. ఓ అల్లాహ్ మా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిపై నీ శాంతి శుభాలు కురిపించు, ఆయన ఖలీఫాలు, తాబయీనులను పూర్తి చిత్తశుద్ధితో అనుసరించే వారిని ఇష్టపడు ప్రేమించు.

سُبْحَٰنَ رَبِّكَ رَبِّ ٱلْعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلْمُرْسَلِينَ وَٱلْحَمْدُ لِلَّهِ رَبِّ ٱلْعَٰلَمِين

అంశము: అంతిమ దినంపై విశ్వాసం యొక్క ఆవస్యకతలు- 3

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

అన్నిటికంటే ఉత్తమమైనమాట అల్లాహ్ మాట, మరియు అందరికంటే ఉత్తతమైనపద్దతి ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లమ్ వారి పద్దతి. అన్నిటికంటే నీచమైనది ఇస్లాంలో క్రొత్తగా సృష్టించబడివి. మరియు ఇస్లాంలో క్రొత్తగా సృష్టించబడిన ప్రతికార్యము బిద్అత్ క్రిందికే వస్తుంది మరియు ప్రతిబిద్అత్ మార్గభ్రష్టత్వము మరియు ప్రతి మార్గభ్రష్టత్వము నరకములోకి తీసుకువెళ్ళేదే.

ఓ ముస్లింలారా! అల్లాహ్ తో భయపడండి ఎల్లవేళలా ఆయన దైవ భీతిని కలిగి ఉండండి, మనసులో ఆయన భయాన్ని సజీవంగా ఉంచండి ఆయనకు విధేయత చూపండి, మరియు అవిధేయత నుంచి దూరంగా ఉండండి మరియు తెలుసుకోండి! అల్లాహ్ తన ధర్మస్థాపనలో తన లిఖించినటువంటి విధిరాతలో, మరియు శిక్షించడంలో, ప్రతిఫలం ప్రసాదించడంలో ఆయన ఎంతో వివేకవంతుడు. మరియు అల్లాహ్ తఆల యొక్క వివేకం ఏమిటంటే; ఆయన తన సృష్టి కొరకు అంతిమ దినాన్ని నియమించాడు, ఆ రోజున ఆయన సమస్త సృష్టి రాశులకు తమ ఆచరణ యొక్క ప్రతిఫలాన్ని ప్రసాదిస్తాడు, ఈ విషయాన్ని ప్రవక్తల ద్వారా తన దాసులకు చేరవేశాడు. అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ أَفَحَسِبْتُمْ أَنَّمَا خَلَقْنَاكُمْ عَبَثًا وَأَنَّكُمْ إِلَيْنَا لَا تُرْجَعُونَ ﴿١١٥﴾ ﴾

("మేము మిమ్మల్ని ఏదో ఆషామాషీగా (అర్థరహితంగా) పుట్టించామనీ, మీరు మా దగ్గరకు మరలిరావటం అనేది జరగని పని అని అనుకున్నారా? అల్లాహ్‌యే నిజమైన సార్వభౌముడు. ఆయన మహోన్నతుడు.) (అల్ మూమినూన్:115)

ఓ విశ్వాసులారా! గడిచిన ఖుత్బాలో మనం అంతిమ దినంపై విశ్వాసంలో భాగంగా శంఖం పూరించడం, ప్రళయ సూచనలు, సృష్టి పునరుత్థాన, ప్రజలు హష్ర్ మైదానంలో సమీకరించబడటం గురించి తెలుసుకున్నాము. ఈ రోజు మనం ఆ హష్ర్ మైదానంలో సమస్త మానవాళి సమావేశమైనప్పటి కొన్ని విషయాల గురించి తెలుసుకుందాము. ఈ రోజు మనం లెక్కల పత్రములు, శిక్షా లేక ప్రతిఫలమా అనే విషయములు గురించి తెలుసుకుందాం.

1. ఓ అల్లాహ్ దాసులారా! లెక్కల పత్రము, మరియు శిక్ష లేక ప్రతిఫలం అనేవి సత్యం ఖురాన్ మరియు హదీసు ద్వారా ఎన్నో ఆధారాలు మనకు లభిస్తాయి, మరియు సమస్త విశ్వాసులు ఈ విషయాన్ని ఏకీభవిస్తారు. దీని గురించి తెలియజేస్తూ, అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ إِنَّ إِلَيۡنَآ إِيَابَهُمۡ ٢٥ ثُمَّ إِنَّ عَلَيۡنَا حِسَابَهُم ٢٦ ﴾

(ఎట్టి పరిస్థితిలోనూ వారు మా వద్దకే తిరిగి రావలసి ఉన్నది. మరి వారి నుండి లెక్క తీసుకునే బాధ్యత మాపైనే ఉంది.) (అల్ గాషియహ్:25-26)

మరోచోట కూడా దీని గురించి ఇలా తెలియజేశాడు:

﴿ مَن جَآءَ بِٱلۡحَسَنَةِ فَلَهُۥ عَشۡرُ أَمۡثَالِهَاۖ وَمَن جَآءَ بِٱلسَّيِّئَةِ فَلَا يُجۡزَىٰٓ إِلَّا مِثۡلَهَا وَهُمۡ لَا يُظۡلَمُونَ ١٦٠ ﴾

(సత్కార్యం చేసినవాని సత్కార్యానికి పదిరెట్లు లభిస్తాయి. దుష్కార్యానికి ఒడిగట్టిన వాని దుష్కార్యానికి దానికి సరిపడా శిక్ష మాత్రమే విధించబడుతుంది. వారికి ఎలాంటి అన్యాయం జరగదు.) (అల్ అన్ఆమ్:160)

మరో వాక్యంలో ఈ విధంగా తెలియజేయబడుతుంది:

﴿ وَنَضَعُ ٱلۡمَوَٰزِينَ ٱلۡقِسۡطَ لِيَوۡمِ ٱلۡقِيَٰمَةِ فَلَا تُظۡلَمُ نَفۡسٞ شَيۡـٔٗاۖ وَإِن كَانَ مِثۡقَالَ حَبَّةٖ مِّنۡ خَرۡدَلٍ أَتَيۡنَا بِهَاۗ وَكَفَىٰ بِنَا حَٰسِبِينَ ٤٧ ﴾

(మేము ప్రళయదినాన న్యాయంగా తూచే త్రాసులను నెలకొల్పుతాము. మరి ఏ ప్రాణికీ రవంత అన్యాయం కూడా జరగదు. ఒకవేళ ఆవగింజంత ఆచరణ ఉన్నా మేము దానిని హాజరు పరుస్తాము. లెక్క తీసుకోవటానికి మేము చాలు.) (అల్ అంబియా:47)

2. లెక్కల పత్రము, శిక్ష మరియు ప్రతిఫలము ఇది అంతా అల్లాహ్ యొక్క వివేకం ఎందుకంటే' ఆయన గ్రంథాలను అవతరింప చేశాడు, దైవ సందేశహారులను పంపాడు, మరియు ఆ సందేశహారుల పై విశ్వాసం తీసుకురావడాన్ని, వారు చూపినటువంటి మార్గాన్ని అవలంబించడాన్ని తప్పనిసరి చేశాడు, మరియు ఎవరైతే ఆ మార్గాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నిస్తారో' వారితో పోరాడమని ఆదేశించాడు. వారిసంహారాన్ని వారి సంతానము మరియు భార్యల సంహారాన్ని వారి సంపదను ధర్మసమ్మతం చేశాడు. ఒకవేళ ఈ లెక్కల పత్రము శిక్ష మరియు ప్రతిఫలం గనక లేకపోయి ఉంటే అసలు ఈ సృష్టి నిర్మాణానికి ఈ ధర్మస్థాపనకు అర్థమే లేకుండా పోయేది. అందుకే సర్వ లోకాల సృష్టికర్త అయిన అల్లాహ్ తన వివేకంతో దీన్ని ఏర్పాటు చేశాడు.

3. ఓ అల్లాహ్ దాసులారా! కర్మల లెక్క రెండు విధాలుగా వుంటుంది. మొదట కర్మల ప్రదర్శన మాత్రమె జరుగుతుంది, రెండవది కర్మల విచారణ జరుగుతుంది మరియు

శిక్ష ఉంటుంది. దీని ఆధారం; ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం ఇలా తెలియజేశారు; ప్రళయ దినం రోజున ఎవరి లెక్క అయితే జాగ్రత్తగా తీసుకో బడుతుందో వారికి శిక్ష తప్పనిసరి.

అప్పుడు ఆయిషా (రజి)ఈ విధంగా అన్నారు; ఓ మహా ప్రవక్తా అల్లాహ్ తఆల సైతం ఈ విధంగా అన్నాడు కదా! ఎవరి కర్మల పత్రం అయితే కుడి చేతిలో ఇవ్వబడుతుందో వారి లెక్క సులభతరం చేయబడుతుంది అని. అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా అన్నారు; ఓ ఆయిషా దీని అర్థం కేవలం కర్మల ప్రదర్శన మాత్రమే కానీ ఎవరి లెక్క అయితే జాగ్రత్తగా తీసుకోబడుతుందో వారికి శిక్ష తప్పనిసరి. (బుఖారీ ముస్లిం)

ఈ రెండు విధాల కర్మల లెక్క గురించి ఇబ్నే ఉమర్ (రజి) వారి ఉల్లేఖనం ద్వారా కూడా మనకు తెలుస్తుంది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా తెలియజేశారు: ఆ రోజున అల్లాహ్ విశ్వాసిని తన దగ్గరకు పిలుస్తాడు, మరియు అతనిపై ఒక పరదా వేస్తాడు, అప్పుడు అతనితో ఇలా అంటాడు ఓ నాదాసుడా! నువ్వు చేసినటువంటి ఫలానా ఫలానా పాపం నీకు గుర్తుందా? అప్పుడు అతను అంటాడు ఓ నా ప్రభువా! అవును నాకు గుర్తు ఉంది. ఇక అతను తన పాపాలను ఒప్పుకుంటాడు, మరియు ఇక తన వినాశనం తప్పనిసరి అని భావిస్తాడు. అప్పుడు అల్లాహ్ ఇలా అంటాడు: నేను ప్రపంచంలో నీ దుష్కర్మలపై పరదా వేశాను, మరియు ఈరోజు కూడా నేను నీ పాపాలను మన్నిస్తున్నాను, అప్పుడు అతని సత్కర్మల పత్రం అతనికి ఇవ్వబడుతుంది.(బుఖారి ముస్లిం)

4. ఆ రోజున ప్రజల కర్మలను త్రాసులో తూకం వేయడం జరుగుతుంది. ఎందుకంటే' అల్లాహ్ తన దాసుల మధ్య చేసే న్యాయం ఎంత ఉన్నతమైనదో తెలియపరచడానికి. అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ وَنَضَعُ ٱلۡمَوَٰزِينَ ٱلۡقِسۡطَ لِيَوۡمِ ٱلۡقِيَٰمَةِ فَلَا تُظۡلَمُ نَفۡسٞ شَيۡـٔٗاۖ وَإِن كَانَ مِثۡقَالَ حَبَّةٖ مِّنۡ خَرۡدَلٍ أَتَيۡنَا بِهَاۗ وَكَفَىٰ بِنَا حَٰسِبِينَ ٤٧ ﴾

(మేము ప్రళయదినాన న్యాయంగా తూచే త్రాసులను నెలకొల్పుతాము. మరి ఏ ప్రాణికీ రవంత అన్యాయం కూడా జరగదు. ఒకవేళ ఆవగింజంత ఆచరణ ఉన్నా మేము దానిని హాజరు పరుస్తాము. లెక్క తీసుకోవటానికి మేము చాలు.) (అల్ అంబియా:47)

ఒకవేళ ఎవరికైనా ఈ విధమైన సందేహం కూడా రావచ్చు మంచి చెడు ఈ రెండు నైతిక విషయాలు కదా వీటిని తూకం ఎలా వేస్తారు?

దీని సమాధానం ఏమిటంటే; అల్లాహ్ తన శక్తితో కర్మలకు సాక్షాత్కార రూపాన్ని ప్రసాదిస్తాడు. అదేవిధంగా ఇతర విషయాలకు కూడా రూపాన్ని ప్రసాదిస్తాడు ఉదాహరణకు; ఆ రోజున మృత్యువుని తీసుకురావడం జరుగుతుంది (మృత్యువుకు రూపం లేదు) కానీ ఆ రోజున డానికి పాట్టేలు రూపాన్ని ఇవ్వడం జరుగుతుంది. మరియ స్వర్గనరకాల మధ్యలో దానిని హతమార్చడం జరుగుతుంది. ఆ తర్వాత ఇలా ప్రకటించబడుతుంది, ఓ స్వర్గవాసుల్లారా మీరు ఎల్లకాలం ఇందులోనే ఉంటారు' ఎప్పటికీ మీకు మరణం రాదు. మరియు ఓ నరకవాసులారా ఎల్లకాలం మీరు ఇందులోనే ఉంటారు' మీకు కూడా మరణం రాదు. .(బుఖారి ముస్లిం)

మరియు అదే విధంగా మరో సందేహం కూడా రావచ్చు. ఏమిటి ఆ రోజున విశ్వాసులు అవిశ్వాసులు ఇద్దరి కర్మల లెక్క గురించి ప్రశ్నించడం జరుగుతుందా! లేక కేవలం విశ్వాసుల లెక్క మాత్రమే తీసుకోబడుతుందా.?

దీని సమాధానం ఏమిటంటే; ఆ అంతిమదినం రోజున కేవలం విశ్వాసుల కర్మలు మాత్రమే తూకం వేయబడతాయి. ఒకవేళ విశ్వాసి యొక్క కర్మల పత్రంలో ఎటువంటి పాపం లేకుండా ఉంటే' అతనికి ముందే స్వర్గశుభవార్త తెలియ

చేయబడుతుంది, ఒకవేళ అతని కర్మల పత్రంలో పాపాలు కూడా ఉండి ఉంటే' ఆ పాపాలమేరకు శిక్షించడం జరుగుతుంది, ఆ తర్వాత అల్లాహ్ అతనికి స్వర్గ ప్రవేశం కలుగజేస్తాడు. లేకపోతే మొదటగానె అతడి పాపాలను క్షమించడం జరుగుతుంది. మరియు ఎటువంటి శిక్ష లేకుండా అతడికి స్వర్గం ప్రసాదించబడుతుంది. దీని గల కారణం సిఫారసు చేసేవారి సిఫారసు అయి ఉండవచ్చు లేక అల్లాహ్ యొక్క కారణ్యము, కృప అయి ఉండవచ్చు.

ఇక అవిశ్వాసి విషయానికి వస్తే' అతని కర్మల ప్రతిఫలం అతనికి ఈ ప్రపంచంలోనే ఆరోగ్యపరంగానూ, లేక ఉపాధి పరంగాను, లేక అతను కోరుకున్నది అతనికి ఇవ్వడం ద్వారానో' ప్రసాదించడం జరుగుతుంది. కానీ రేపు ప్రళయ దినం రోజున అతను ఈ ప్రపంచంలో ఎన్ని సత్కార్యాలు చేసినప్పటికీ అల్లాహ్ వద్ద అతనికి నరక శిక్ష తప్ప మరేమీ లభించదు. అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ أُوْلَٰٓئِكَ ٱلَّذِينَ لَيۡسَ لَهُمۡ فِي ٱلۡأٓخِرَةِ إِلَّا ٱلنَّارُۖ وَحَبِطَ مَا صَنَعُواْ فِيهَا وَبَٰطِلٞ مَّا كَانُواْ يَعۡمَلُونَ ١٦ ﴾

(అయితే అలాంటి వారికి పరలోకంలో అగ్ని తప్ప మరేమీ లభించదు. ప్రపంచంలో వారు చేసుకున్నదంతా వృథా అయిపోతుంది. వారు చేసే పనులన్నీ మిథ్యగా మారిపోతాయి.) (హూద్:16)

మరోచోట ఇలా అంటున్నాడు:

﴿ وَقَدِمۡنَآ إِلَىٰ مَا عَمِلُواْ مِنۡ عَمَلٖ فَجَعَلۡنَٰهُ هَبَآءٗ مَّنثُورًا ٢٣ ﴾

(వారు (ప్రాపంచిక జీవితంలో) చేసి వున్న కర్మల వైపుకు మేము వచ్చి వాటిని ఎగిరిన దుమ్ము ధూళివలే చేసేశాము.) (అల్ ఫుర్ఖాన్:23)

మరో వాక్యం లో ఎలా తెలియజేస్తున్నాడు:

﴿ مَّثَلُ ٱلَّذِينَ كَفَرُواْ بِرَبِّهِمۡۖ أَعۡمَٰلُهُمۡ كَرَمَادٍ ٱشۡتَدَّتۡ بِهِ ٱلرِّيحُ فِي يَوۡمٍ عَاصِفٖۖ لَّا يَقۡدِرُونَ مِمَّا كَسَبُواْ عَلَىٰ شَيۡءٖۚ ذَٰلِكَ هُوَ ٱلضَّلَٰلُ ٱلۡبَعِيدُ ١٨ ﴾

(తమ పరిపోషకుని పట్ల తిరస్కార వైఖరిని అవలంబించిన వారి ఉపమానం వారి కర్మలు తుఫాను రోజున వీచే పెనుగాలి వాతన పడిన బూడిద లాంటివి. తాము చేసుకున్న కర్మలలో దేనిపైనా వారికి అధికారం ఉండదు.) (ఇబ్రాహీం:18)

మరోచోట ఇలా తెలియజేయబడింది:

﴿ مَّثَلُ ٱلَّذِينَ كَفَرُواْ بِرَبِّهِمۡۖ أَعۡمَٰلُهُمۡ كَرَمَادٍ ٱشۡتَدَّتۡ بِهِ ٱلرِّيحُ فِي يَوۡمٍ عَاصِفٖۖ لَّا يَقۡدِرُونَ مِمَّا كَسَبُواْ عَلَىٰ شَيۡءٖۚ ﴾

(అవిశ్వాసుల కర్మల ఉపమానం చదునైన ఎడారి ప్రదేశంలో మెరిసే ఎండమావి లాంటిది. దప్పిక గొన్నవాడు దూరం నుంచి చూసి దాన్ని నీరని భ్రమ చెందుతాడు.) (అల్ నూర్:39)

దీని ద్వారా అర్థమయ్యే విషయం ఏమిటంటే' అవిశ్వాసుల మరియు కపట విశ్వాసుల పాప పుణ్యాల గురించి లెక్క జరగదు. కేవలం వారు చేసినటువంటి దుర్మార్గం గురించి అడగడం జరుగుతుంది, మరియు వారి కొరకు శిక్ష సిద్ధం చేయడం జరుగుతుంది.

ఇబ్నే ఉమర్ (రజి) గారి ఉల్లేఖనం ద్వారా మనకు హదీసులో ఈ విధంగా తెలియ జేయబడింది. అవిశ్వాసులను వారు చేసినటువంటి దుష్కర్మలను గురించి వారికి గుర్తు చేయడం జరుగుతుంది, ఒకవేళ వారు వాటిని తిరస్కరిస్తే' వారి శరీర అవయవాల ద్వారా సాక్ష్యం ఇప్పించడం జరుగుతుంది. అప్పుడు సమస్త మానవాళి ముందు కేక వేసి ఈ విధంగా చెప్పబడుతుంది:

﴿ هَٰٓؤُلَآءِ ٱلَّذِينَ كَذَبُواْ عَلَىٰ رَبِّهِمۡۚ أَلَا لَعۡنَةُ ٱللَّهِ عَلَى ٱلظَّٰلِمِينَ ١٨ ﴾

("తమ ప్రభువుపై అసత్యాలను కల్పించిన వారు వీళ్ళే" అని సాక్షులు సాక్ష్యమిస్తారు. వినండి! (అలాంటి) దుర్మార్గుల పై దేవుని శాపం పడుతుంది.) (హూద్:18)

ఆ తర్వాత వారిని నరకంలోకి విసిరి వేయడం జరుగుతుంది, అల్లాహ్ శరణు దీని ద్వారా అర్థమయ్యే విషయం ఏమిటంటే కరుణామయుడు అయినటువంటి సృష్టికర్త విశ్వాసుల యొక్క పాపాలపై పరదా వేసి అవిశ్వాసుల దుష్కర్మల ద్వారా వారిని అవమానపాలు చేస్తాడు.

5. విశ్వాసులారా లెక్కలపత్రం యొక్క సందర్భం ఎలాంటిది అంటే ఎప్పుడైతే వారి లెక్క తీసుకోవడానికి వారిని పిలవడం జరుగుతుందో ఆ సమయంలో వారు భయాందోళనతో దీనస్థితిలో మోకాళ్లపై పడిపోతారు, అల్లాహ్ ఇలా అంటున్నాడు.

﴿ وَتَرَىٰ كُلَّ أُمَّةٍ جَاثِيَةً ۚ كُلُّ أُمَّةٍ تُدْعَىٰ إِلَىٰ كِتَابِهَا ٱلْيَوْمَ تُجْزَوْنَ مَا كُنتُمْ تَعْمَلُونَ ﴿٢٨﴾ هَٰذَا كِتَٰبُنَا يَنطِقُ عَلَيْكُم بِٱلْحَقِّ ۚ إِنَّا كُنَّا نَسْتَنسِخُ مَا كُنتُمْ تَعْمَلُونَ ﴿٢٩﴾ ﴾

(ప్రతి మానవ సముదాయం మోకాళ్ళపై పడి ఉండటాన్ని, ప్రతి వర్గం తన కర్మల పత్రం వైపునకు పిలువబడటాన్ని నువ్వు చూస్తావు. "ఈ రోజు మీరు చేసుకున్న కర్మల ప్రతిఫలం మీకు లభిస్తుంది.) (అల్ జాసియా:28-29)

6. ఓ విశ్వాసులారా! అన్నిటికంటే ముందు నమాజ్ గురించి ప్రశ్నించడం జరుగుతుంది, అతను నమాజ్ విషయంలో సక్రమంగా ఉంటే అన్ని విషయాలలో సక్రమంగా ఉన్నట్లే' ఒకవేళ నమాజ్ విషయంలో సవ్యంగా లేకుంటే మిగతా విషయాలన్నీటిలో సవ్యంగా లేనట్లే పరిగణించబడుతుంది.(తీర్మిజి)

7. దాసుల హక్కులలో మొదటగా దాసుడిని రక్తం గురించి ప్రశ్నించడం జరుగుతుంది. దీని ఆధారం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా తెలియజేశారు; ప్రళయ దినం రోజున అన్నిటికంటే ముందు ప్రజలలో రక్తం గురించి తీర్పు చేయబడుతుంది.(బుఖారి ముస్లిం)

8. ఆ రోజున మనిషి తాను చేసినటువంటి చెడు పనులను తిరస్కరిస్తే' అతని శరీర అవయవాలు అతని వ్యతిరేకంగా సాక్ష్యం ఇస్తాయి, అతని చెవులు అతనికి కళ్ళు అతని చర్మం అతనికి వ్యతిరేకంగా సాక్ష్యం ఇస్తాయి అల్లాహ్ ఈ విధంగా తెలియజేస్తున్నాడు:

﴿ وَيَوْمَ يُحْشَرُ أَعْدَآءُ ٱللَّهِ إِلَى ٱلنَّارِ فَهُمْ يُوزَعُونَ ﴿١٩﴾ حَتَّىٰٓ إِذَا مَا جَآءُوهَا شَهِدَ عَلَيْهِمْ سَمْعُهُمْ وَأَبْصَٰرُهُمْ وَجُلُودُهُم بِمَا كَانُوا۟ يَعْمَلُونَ ﴿٢٠﴾ وَقَالُوا۟ لِجُلُودِهِمْ لِمَ شَهِدتُّمْ عَلَيْنَا ۖ قَالُوٓا۟ أَنطَقَنَا ٱللَّهُ ٱلَّذِىٓ أَنطَقَ كُلَّ شَىْءٍ وَهُوَ خَلَقَكُمْ أَوَّلَ مَرَّةٍ وَإِلَيْهِ تُرْجَعُونَ ﴿٢١﴾ ﴾

(ఏ రోజున అల్లాహ్ విరోధులు నరకాగ్ని వైపుకు సమీకరించబడతారో, అప్పుడు వారంతా (పలు సమూహాలుగా) విడగొట్టబడతారు. ఆ విధంగా వారు నరకాగ్నికి చాలా సమీపంలోకి రాగానే వారి చెవులు, వారి కళ్లు, వారి చర్మాలు సయితం వారు చేస్తూ ఉండిన పనుల గురించి సాక్ష్యమిస్తాయి.) (ఫుస్సిలత్:19-21)

హసన్ బస్రి (ర) వారు వాక్యం యొక్క వివరణలో ఈ విధంగా తెలియజేస్తున్నారు; ఓ ఆదం సంతానమా నీ సృష్టికర్త నీపట్ల న్యాయంగా వ్యవహరించాడు, అంటే నీకు నిన్నే సాక్షిగా చేశాడుఇబ్నే జరీర్ (ర) వారు ఇదే వాక్యం వివరణలో ఇలా తెలియజేస్తున్నారు; ఆ రోజున చదువు రానటువంటి వారు కూడా చదవగలుగుతారు.

9. ఓ ముస్లింలారా! ఆరోజున 70 వేలమంది పరిస్థితి మరోలా ఉంటుంది. వారి లెక్క తీసుకోబడదు, మరియు వారిని శిక్షించడం జరగదు. అల్లాహ్ మన అందరిని కూడా వారిలో చేర్చుగాక! వారు సంపూర్ణ విశ్వాసవంతులై ఉంటారు, మరియు వారు పరిపూర్ణంగా అల్లాహ్ కు విధేయత చూపి ఉంటారు, మరియు మంచి పనుల కొరకు ముస్కుందు ఉండేవారు అల్లాహ్ నిషేధితలకు దూరంగా ఉండేవారు.

అబూ ఉమామ (రజి) వారి ఉల్లేఖనం ప్రకారం హదీసులో ఇలా తెలియజేయడం జరిగింది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు; నా ప్రభువు ప్రతి వెయ్యి మంది ప్రజలతో 70 వేల మందిని అలాగే నా ప్రభువు పిడికిలితో మూడు పిడికిల్ల ప్రజలను ఎలాంటి విచారణకు మరియు శిక్షకు గురి చేయకుండా స్వర్గాన్ని ప్రసాదిస్తానని నాకు వాగ్దానం చేశాడు. (తిర్మిజి)

అల్లాహ్ ఖురాన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్షింప చేయుగాక ,ఆయన వివేకం తో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే భాగ్యం ప్రసాదించుగాక ,అల్లాహ్ మనందరిని క్షమించుగాక,మీరు కూడా అల్లాహ్ ను క్షమాపణ వేడుకోండి నిశ్చయంగా ఆయన (తౌబా) పాశ్చాత్తాపం చెందే వారిని తప్పక మన్నిస్తాడు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత:

10. అల్లాహ్ మీ పై కరుణించుగాక మీరు తెలుసుకోండి జిన్నాతులు మరియు మానవులు ఇద్దరి లెక్క ఆ రోజున తీసుకోవడం జరుగుతుంది. ఎందుకంటే ఈ ధర్మం జిన్నాతుల కొరకు కూడా చెందుతుంది. ఈ చట్టం వారికి కూడా వర్తిస్తుంది అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ قَالَ ٱدۡخُلُواْ فِيٓ أُمَمٖ قَدۡ خَلَتۡ مِن قَبۡلِكُم مِّنَ ٱلۡجِنِّ وَٱلۡإِنسِ فِي ٱلنَّارِۖ ﴾

(మీకు పూర్వం గతించిన జిన్నాతు, మానవ సమూహాలతో చేరి, (వారితో పాటు) మీరు కూడా నరకంలోకి ప్రవేశించండి" అని అల్లాహ్ వారితో అంటాడు) (అల్ ఆరాఫ్:38)

ఈ వాక్యం ద్వారా తెలిసే విషయం ఏమిటంటే జిన్నాతులు కూడా మానవుల లాగే స్వర్గంలోకి ప్రవేశిస్తారు. దీని కొరకు వారు తప్పక ధర్మాన్ని పాటించవలసి ఉంది.

ఓ అల్లాహ్ దాసులారా! అల్లాహ్ పశుపక్షాదుల మధ్య కూడా తీర్పు చేయనున్నాడు. అబూ హరైరా (రజి) కథనం ప్రకారం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేశారు; ప్రళయ దినం నాడు హక్కుదారుల హక్కును వారికి చెల్లించాలి చివరికి కొమ్ములు లేని మేక కొమ్ములు ఉన్న మేకనుండి పరిహారం తీసుకుంటుంది (ముస్లిం)

మరియు తెలుసుకోండి మరో ఉన్నతమైన ఆచారణకై మీకు తెలియచేస్తున్నాము జుమా రోజు అతి ఉన్నత మయిన ఆచరణ దరూద్ పఠించడం. ఓ అల్లాహ్ మా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిపై నీ శాంతి శుభాలు కురిపించు, ఆయన ఖలీఫాలు, తాబయీనులను పూర్తి చిత్తశుద్ధితో అనుసరించే వారిని ఇష్టపడు ప్రేమించు. ఓ అల్లాహ్ ఇస్లాం ముస్లింలకు గౌరవ మర్యాదలు ప్రసాదించు షిర్క్ ,ముష్రిక్ లను అవమాన బరుచు నీవు నీ ధర్మం అయిన ఇస్లాంకు శత్రువులు ఎవరైతే ఉన్నారో వారిని సర్వనాశనం చేయి, మరియు ఏకేశ్వరోపశకులకు నీ సహాయాన్ని అందించు.

سُبْحَٰنَ رَبِّكَ رَبِّ ٱلْعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلْمُرْسَلِينَ وَٱلْحَمْدُ لِلَّهِ رَبِّ ٱلْعَٰلَمِين

అంశము: అంతిమ దినం పై విశ్వాసం యొక్క ఆవస్యకతలు- 4

(స్వర్గ విశేషాలు)

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

అన్నిటికంటే ఉత్తమమైనమాట అల్లాహ్ మాట, మరియు అందరికంటే ఉత్తమైనపద్ధతి ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం వారి పద్ధతి. అన్నిటికంటే నీచమైనది ఇస్లాంలో క్రొత్తగా సృష్టించబడివి. మరియు ఇస్లాంలో క్రొత్తగా సృష్టించబడిన ప్రతికార్యము బిద్అత్ క్రిందికే వస్తుంది, మరియు ప్రతిబిద్అత్ మార్గభ్రష్టత్వము మరియు ప్రతి మార్గభ్రష్టత్వము నరకములోకి తీసుకువెళ్ళేదే.

ఓ ముస్లింలారా! అల్లాహ్ తో భయపడండి, ఎల్లవేళలా ఆయన దైవ భీతిని కలిగి ఉండండి, మనసులో ఆయన భయాన్ని సజీవంగా ఉంచండి, ఆయనకు విధేయత చూపండి మరియు అవిధేయత నుంచి దూరంగా ఉండండి. మరియు తెలుసుకోండి' అల్లాహ్ తన ధర్మస్థాపనలో తన లిఖించినటువంటి విధిరాతలో మరియు శిక్షించడంలో, ప్రతిఫలం ప్రసాదించడంలో ఆయన ఎంతో వివేకవంతుడు. మరియు అల్లాహ్ తఆల యొక్క వివేకం ఏమిటంటే ఆయన తన సృష్టి కొరకు అంతిమ దినాన్ని నియమించాడు, ఆ రోజున ఆయన సమస్త సృష్టి రాశులకు తమ ఆచరణ యొక్క ప్రతిఫలాన్ని ప్రసాదిస్తాడు, ఈ విషయాన్ని ప్రవక్తల ద్వారా తన దాసులకు చేరవేశాడు అల్లాహ్ ఇలా అంటున్నాడు.

﴿ أَفَحَسِبْتُمْ أَنَّمَا خَلَقْنَٰكُمْ عَبَثًا وَأَنَّكُمْ إِلَيْنَا لَا تُرْجَعُونَ ﴿١١٥﴾ ﴾

("మేము మిమ్మల్ని ఏదో ఆషామాషీగా (అర్థరహితంగా) పుట్టించామనీ, మీరు మా దగ్గరకు మరలిరావటం అనేది జరగని పని అని అనుకున్నారా? అల్లాహ్‌యే నిజమైన సార్వభౌముడు. ఆయన మహోన్నతుడు.) (అల్ మూమినూన్:115)

ఓ విశ్వాసులారా! గడిచిన ఖుత్బాలో మనం అంతిమ దినంపై విశ్వాసంలో భాగంగా శంఖం పూరించడం, ప్రళయ సూచనలు, సృష్టి పునరుత్థాన, ప్రజలు హష్ర్ మైదానంలో సమీకరించబడటం, లెక్కల పత్రము శిక్ష ప్రతిఫలం గురించి తెలుసుకున్నాం, ఈ రోజు మనం విశ్వాసుల కొరకు సృష్టించబడిన స్వర్గం గురించి తెలుసుకుందాం.

1. స్వర్గనరకాలను విశ్వసించడం అంతిమ దినాన్ని విశ్వసించడంలో భాగం మరియు ఇది మానవుల మరియు జిన్నాతుల శాశ్వత నివాసం. స్వర్గం అనేది అనుగ్రహాల నిలయం, ఇది విశ్వాసులకు మరియు పవిత్రమైన దాసుల కోసం తయారు చేయబడింది, దీని కొరకు అల్లాహ్ మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించడం, వారి ఆజ్ఞలను పాటించడం తప్పనిసరి, మరియు స్వర్గం లోపల ఏ కన్ను చూడని, ఏ చెవి వినని మరియు ఏ మనసు అలోచించ లేనటువంటి అనుగ్రహాలు ఉన్నాయి. అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ إِنَّ ٱلَّذِينَ ءَامَنُواْ وَعَمِلُواْ ٱلصَّٰلِحَٰتِ أُوْلَٰٓئِكَ هُمْ خَيْرُ ٱلْبَرِيَّةِ ﴿٧﴾ جَزَآؤُهُمْ عِندَ رَبِّهِمْ جَنَّٰتُ عَدْنٍ تَجْرِى مِن تَحْتِهَا ٱلْأَنْهَٰرُ خَٰلِدِينَ فِيهَآ أَبَدًا رَّضِىَ ٱللَّهُ عَنْهُمْ وَرَضُواْ عَنْهُ ذَٰلِكَ لِمَنْ خَشِىَ رَبَّهُۥ ﴿٨﴾ ﴾

(అయితే విశ్వసించి, సత్కార్యాలు చేసినవారు; నిశ్చయంగా సృష్టిలో వారే అందరికన్నా ఉత్తములు. వారికి ప్రతిఫలంగా వారి ప్రభువు దగ్గర శాశ్వతమైన స్వర్గ వనాలున్నాయి. వాటి క్రింద కాలువలు ప్రవహిస్తూ ఉంటాయి. వాటిలో వారు

కలకాలం ఉంటారు. అల్లాహ్ వారి పట్ల ప్రసన్నుడయ్యాడు. వారు అల్లాహ్ పట్ల సంతోషపడ్డారు.)(అల్ బయ్యిన:7-8)

మరో చోట అల్లాహ్ ఇలా అన్నాడు :

﴿ فَلَا تَعۡلَمُ نَفۡسٞ مَّآ أُخۡفِيَ لَهُم مِّن قُرَّةِ أَعۡيُنٖ جَزَآءَۢ بِمَا كَانُواْ يَعۡمَلُونَ ١٧ ﴾

(వారు చేసిన కర్మలకు ప్రతిఫలంగా, వారి కళ్లకు చలువనిచ్చే ఎలాంటి సామగ్రిని మేము దాచిపెట్టామో (దాని గురించి) ఏ ప్రాణికీ తెలియదు.) (అల్ సజ్దాహ్:17)

2. ఓ విశ్వాసులారా! స్వర్గానికి 100 స్థానాలు ఉన్నాయి. ఉబాదహ్ బిన్ సామిత్ (రజి) కథనం ప్రకారం ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం ఇలా తెలియజేశారు; స్వర్గానికి 100 స్థానాలు ఉన్నాయి మరియు ప్రతి రెండు స్థానాల మధ్య 100 సంవత్సరాల ప్రయాణమంత దూరం ఉంటుంది. మరియు అఫ్ఘాన్ అంటున్నారు అది ఆకాశం మరియు భూమికి మధ్య దూరం వంటిది, మరియు అందులో ఫిర్ దౌస్ అన్నింటికంటే ఉన్నతమైనది, దాని నుండి నాలుగు సెలయేర్లు ప్రవహిస్తాయి, మరియు అల్లాహ్ యొక్క సింహాసనం దాని పైనే ఉంటుంది, కనుక అల్లాహ్ ను ఎప్పుడు అడిగిన తప్పకుండా ఫిర్ దౌస్ ను ప్రసాదించమని అడగండి. (అహ్మద్)

3. ఓ ముస్లింలారా! స్వర్గం అంటే ఏదో ఒక ఉద్యానవనం పేరు కాదు వివిధ స్థాయిలలో అనేక రకాల తోటలు, ఉద్యానవనాలు, మరియు స్వర్గంలో అనుగ్రహాలు కూడా ఒకే విధంగా ఉండవు, మరియు స్వర్గవాసులు కూడా వారి వారి మంచి పనులను బట్టి వివిధ హోదాలలో ఉంటారు,

అదేవిధంగా అందులోని రెండు తోటలు మరియు అందులో ఉన్నటువంటి సామాను అంతా బంగారంతో చేసినవై ఉంటాయి, ఇంకో రెండు తోటలు అందులో

ఉన్నటువంటి సామాను అంతా కూడా వెండితో చేయబడి ఉంటుంది. వీటి గురించి దివ్య ఖురాన్ లో ఈ విధంగా తెలియచేయబడింది:

﴿ وَلِمَنْ خَافَ مَقَامَ رَبِّهِۦ جَنَّتَانِ ﴿٤٦﴾ ﴾

(తమ ప్రభువు ఎదుట నిలబడవలసి ఉందనే భయం కలిగి ఉండేవారికి రెండు తోటలుంటాయి.) (అల్ రహ్మాన్:46)

మరో రెండు తోటల గురించి కూడా ఇలా తెలియజేయబడింది.

﴿ وَمِن دُونِهِمَا جَنَّتَانِ ﴿٦٢﴾ ﴾

(ఈ రెండు తోటలే గాకుండా మరో రెండు తోటలు కూడా ఉన్నాయి.) (అల్ రహ్మాన్:62)

ఈ వాక్యాల యొక్క వివరణలో అల్లామా ఇబ్నే తబరీ (ర) గారు అబూ మూసా అష్అరీ గారితో ఉల్లేఖిస్తూ ఇలా తెలియజేశారు; సామీప్యంలో ఉన్న వారి కొరకు రెండు బంగారు తోటలు మరియు కుడివైపు ఉన్న వారి కొరకు రెండు వెండి తోటలు ఉన్నాయి.

హజ్రత్ అబ్దుల్లా బిన్ కైస్ గారు అబూ మూస అష్ అరీ గారితో ఉల్లేఖిస్తున్నారు. రెండు వెండి ఉద్యానవనాలు అందులోని పాత్రలు సామాన్లు అన్నీ వెండితో తయారైనవై ఉంటాయి, మరో రెండు బంగారు ఉద్యానవనాలు అందులో పాత్రలు సామాన్లు అన్నీ బంగారంతో తాయారైవుంటాయి. మరియు ఇవి శాశ్వతమైన ఉద్యానవనములు, స్వర్గవాసులు తమ ప్రభువుని చూసే సందర్భంలో వారికి అడ్డుతెర ఏమీ ఉండదు మరియు ఆ మహోన్నతుడైన సృష్టికర్త ముఖం పై ఉన్నతమైన గర్వం యొక్క దుప్పటి ఉంటుంది. (బుఖారి ముస్లిం)

ఓ అల్లాహ్ దాసులారా! దీన్ని బట్టి అర్థమయ్యే విషయం ఏమిటంటే సామిప్యం పొందిన స్వర్గవాసులు, మరియు కుడి వైపు ఉన్న స్వర్గవసుల మధ్య తేడా ఉంది, సామిప్యాన్ని పొందిన స్వర్గవాసులు ఫర్జ్ ఆరాధనలను మరియు నఫీల్ ఆరాధనలు పాటించే వారు, మరియు అవిధేయతకు చెడు పనులకు దూరంగా ఉండేవారు. ఇక కుడి వైపు వారు (వీరిని పుణ్యాత్ములు అని కూడా పేర్కొనడం జరిగింది) వీరు కూడా ఫర్జ్ ఆరాధనలు చేస్తారు కానీ నఫిల్ విషయంలో కట్టుబడి ఉండేవారు కాదు. మరియు వీరిరువురూ కూడా ఘోర పాపాల విషయంలో మరియు చిన్న పాపాల విషయంలో అవిధేయతకు పూర్తిగా దూరంగా ఉండేవారు, మరియు వీరు పశ్చాత్తాప విషయంలో త్వరపడేవారు, దీని ద్వారా వీరి పరిస్థితి మునుపటికంటే బాగుండేది. మొత్తానికి సామిప్యం పొందిన వారు కుడివైపు వారి కంటే ఎక్కువ దైవభీతి కలవారై ఉంటారు. అదేవిధంగా సామీప్యం పొందినవారు అవిధేయతకు దూరంగా ఉంటూ విధేయత చూపడంలో అతి ఎక్కువగా కృషి చేసేవారు, నమాజ్, రోజా, జకాత్ దానధర్మాల విషయంలో మున్ముందు ఉండేవారు, మరియు ధర్మ ప్రచారంలో మంచిని ఆజ్ఞాపించడంలో చెడు నుండి వారించడంలో ముందు ఉండేవారు, మరియు మస్జిద్ నిర్మాణంలోప్రతిమంచి పనిలో ముందుండేవారు. ఇక కుడివైపు వారు పుణ్యాత్ములు ఇంత కృషి చేసేవారు కాదు ఎందుకంటే వారు తమని తాము సంస్కరించు కోవడంలోనే సరిపోయేది. వీరి గురించి అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ يُحَلَّوْنَ فِيهَا مِنْ أَسَاوِرَ مِن ذَهَبٍ ﴾

(అక్కడ వారు స్వర్ణకంకణాలతో, ముత్యాలతో ముస్తాబు అవుతారు.) (అల్ కహఫ్:31)

మరోచోట ఇలా అంటున్నాడు:

﴿ وَحُلُّوٓاْ أَسَاوِرَ مِن فِضَّةٍ ﴾

(ఇంకా, వారికి వెండి కంకణాలు – ఆభరణంగా – తొడిగింపబడతాయి.) (అల్ ఇన్సాన్:21)

4. అల్లాహ్ దాసులారా! ఒకే లక్షణం గల స్వర్గ వాసులందరు వేరు వేరు తరగతులలో ఉంటారు. సామిప్యం పొందిన వారు తమ సదాచరణ మేరకు వేరు వేరు తరగతులలో మరియు కుడి వైపు వారు కూడాతమ సదాచరణ మేరకు వేరు వేరు తరగతులలో ఉంటారు.

హజ్రత్ అబూ సయీద్ అల్ ఖుద్రి (రజి) అల్లేఖనం ప్రకారం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియచేశారు ఆకాశానికి తూర్పు లేదా పడమర వైపున మెరుస్తున్న నక్షత్రాన్ని ప్రజలు ఎలా చూస్తారో స్వర్గంలోని ప్రజలు పై అంతస్తుల ప్రజలను అలా చూస్తారు. ఎందుకంటే వారి వారి అంతస్తుల్లో తప్పక తేడా ఉంటుంది, అప్పుడు సహచరులు ఇలా అన్నారు ఓ ప్రవక్త అది ప్రవక్తల స్థానం కదా మామూలు వ్యక్తి దానిని ఎలా పొందుతాడు! అప్పుడు ప్రవక్త ఇలా అన్నారు ఎవరి చేతిలోనైతే ప్రాణం ఉందో ఆయన సాక్షిగా చెబుతున్నాను ఎవరైతే అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తను విశ్వసిస్తారో వారు తప్పకుండా ఆ స్థానాలను పొందుతారు.(బుఖారి ముస్లిం)

5. ఓ అల్లాహ్ దాసులారా! స్వర్గవాసుల అనుగ్రహాలలో స్వర్గ స్త్రీలు కూడా ఉన్నారు. ఖుర్ఆన్ మరియు హదీసు ఆధారాల ద్వారా తెలిసే విషయం ఏమిటంటే ప్రతి విశ్వాస పురుషుడి భాగంలో ఇద్దరు దైవకన్యలు (హూర్లు) ప్రసాదించబడతారు వారితోపాటు ప్రపంచంలో భాగస్వామి అయినటువంటి భార్యలు కూడా ఉంటారు అదేవిధంగా అల్లాహ్ కూడా విశ్వాసి యొక్క సదాచరణను బట్టి అతనికి దైవకన్యలను ప్రసాదిస్తాడు ఈ దైవకన్యల గురించి ఖుర్ఆన్ మరియు హదీసులో అనేక చోట్ల ప్రస్తావించడం జరిగింది అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ وَحُورٌ عِينٌ ﴿٢٢﴾ كَأَمْثَالِ ٱللُّؤْلُوِ ٱلْمَكْنُونِ ﴿٢٣﴾ ﴾

(మరియు అందమైన కన్నులు గల సుందరాంగులు (హూరున్); దాచబడిన ముత్యాలవలే!) (అల్ వాఖిఅహ్:22-23)

ఈ వాక్యం యొక్క వివరణలో ఇమామ్ సాది గారు ఇలా తెలియజేశారు ఈ వాక్యంలో తెలియచేయబడినటువంటి స్త్రీలు సూర్మా పెట్టుకుని ఉంటారు మరియు ఎంతో అందంగా ఉంటారు (عِينٌ) అంటే అందమైన పెద్ద పెద్ద కనులు అని అర్థం వారు అందంగా ఉంటారు అని అనడానికి ఇది ఒక ఆధారం అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ كَأَمْثَالِ اللُّؤْلُؤِ الْمَكْنُونِ ﴾

(దాచబడిన ముత్యాలవలే!)

మరొకచోట వారి యొక్క గొప్ప లక్షణాలు తెలియజేస్తూ అల్లాహ్ ఇలా అన్నాడు:

﴿ كَأَنَّهُنَّ ٱلْيَاقُوتُ وَٱلْمَرْجَانُ ﴿٥٨﴾ ﴾

(ఆ స్వర్గకన్యలు (అందచందాల రీత్యా స్వచ్ఛమైన) కెంపులు, పగడాల మాదిరిగా ఉంటారు.) (అల్ రహ్మాన్:58)

అనగా వారు గొప్ప సుందరాంగులు చెదిరిన ముత్యాలవలే ఉంటారు వారిలో ఎటువంటి లోపము కనిపించదు. అదేవిధంగా సూరె వాఖియా లో దైవ కన్యల యొక్క గుణాలను ప్రస్తావిస్తూ అల్లాహ్ ఇలా అన్నాడు:

﴿ إِنَّآ أَنشَأْنَٰهُنَّ إِنشَآءً ﴿٣٥﴾ فَجَعَلْنَٰهُنَّ أَبْكَارًا ﴿٣٦﴾ عُرُبًا أَتْرَابًا ﴿٣٧﴾ ﴾

(నిశ్చయంగా, మేము వారిని ప్రత్యేక సృష్టిగా సృష్టించాము; మరియు వారిని (నిర్మలమైన) కన్యలుగా చేశాము; వారు ప్రేమించే వారుగానూ, సమ వయస్సుగల వారుగానూ (ఉంటారు);) (అల్ వాఖిఅహ్:35-37)

(عُرُبًا) అంటె వారు తమ భర్తలను అతి ఎక్కువుగా ప్రేమిస్తారు (أَتْرَابًا) అంటె అందరూ సమ వయస్సు గల వారై అనగా 33 సంవత్సరాలు గలవారై ఉంటారు. అదేవిధంగా వారి యొక్క సౌశీల్యతను పరిశుభ్రతను గురించి తెలియజేస్తూ ఇలా అన్నాడు:

﴿ وَلَهُمْ فِيهَآ أَزْوَٰجٌ مُّطَهَّرَةٌ ۖ وَهُمْ فِيهَا خَٰلِدُونَ ۝٥٧ ﴾

(వారి కొరకు పరిశుద్ధులైన భార్యలుంటారు. వారు ఈ స్వర్గవనాలలో కలకాలం ఉంటారు.) (అల్ బఖర:25)

ఇబ్నే ఖయ్యిం (రహి) తెలియజేస్తున్నారు "అంటే, ఆ స్త్రీలు ఋతుస్రావం నుండి వ్యర్థ మాటల నుండి మరియు ప్రపంచంలో వారికి బాధ కలిగించే ప్రతిదాని నుండి విముక్తి పొందుతారు,అదేవిధంగా, వారి హృదయాలు కూడా గౌరవంతో నిండి ఉంటాయి, వారి భర్తలను బాధపెట్టడం నుండి, వారిపై నిరాధారమైన ఆరోపణలు చేయడం నుండి పరిశుభ్రంగా ఉంటాయి మరియు వారు తమ భర్తలపై అమితమైన ప్రేమను కలిగి ఉంటారు.

అదేవిధంగా అల్లాహ్ తఆల వారి మరో గుణాన్ని కూడా తెలియజేశారు అదేమీటనగా వారు తమ భర్తను తప్ప పరాయి పురుషుడు వైపు కన్నెత్తి కూడా చూడరు అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ فِيهِنَّ قَٰصِرَٰتُ ٱلطَّرْفِ ﴾

(వాటి మధ్య (బిడియంతో) చూపులు క్రిందికి వాలి ఉండే స్వర్గ కన్యలుంటారు.) (అల్ రహ్మాన్:56)

మరొక చోట ఇలా అంటున్నాడు:

﴿ حُورٌ مَّقْصُورَٰتٌ فِى ٱلْخِيَامِ ۝٧٢ ﴾

(గుడారాలలో సురక్షితంగా ఉంచబడిన (ఎర్రని) సుందరాంగులు కూడా ఉన్నారు.) (అల్ రహ్మాన్:72)

ఇబ్నే ఖయ్యిం (రహి) తెలియజేస్తున్నారు "వారి లక్షణం వారు స్వర్గపు గుడారాలలో నివసిస్తారు అంటే వారు తమ భర్తల కొరకు తప్ప మరెవరి ముందు అలంకరించరు, వారు తమ భర్తల కొరకు మాత్రమే ప్రత్యేకంగా ఉంటారు, వారు బయటకు వెళ్ళరు. వారి ఇళ్లలో, వారు తమ భర్తలకే పరిమితం అవుతారు, వారిని తప్ప ఎవరినీ తమ దగ్గరకు రానివ్వరు, మరియు అల్లాహ్ వారిని గుడారాలలో నివసించే వారిగా వర్ణించాడు మరియు ఈ లక్షణం మునుపటి కంటే చాలా ఉత్తమమైనది మరియు పరిపూర్ణమైనది, కాబట్టి వారిలో ఒకరు తన భర్తను విపరీతంగా ప్రేమించాలని మరియు అతనితో తన సమ్మతిని తెలియజేసేందుకు తమ చూపులను క్రిందికి వల్చుతారు మరియు వారు తమ భర్తలను తప్ప ఏ పరాయి పురుషుడి వైపు కూడా చూడరు.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి ప్రవచనాలలో వారి అందం అభినయం గురించి ప్రస్తావించబడినటువంటి విషయాలు మనిషి ఆలోచనలను ఆశ్చర్యానికి లోను చేస్తాయి దీని యొక్క ఉదాహరణ ఏమనగా అబూ హురైరా (రజి) కథనం ప్రకారం ప్రవక్త గారు ఈ విధంగా తెలియజేశారు అందరికంటే ముందు స్వర్గంలో ప్రవేశించే సమూహం యొక్క ముఖాలు పున్నమినాటి చంద్రునిలా ప్రకాశవంతంగా మెరిసిపోతూ ఉంటాయి ఆ తరువాత ప్రవేశించేటువంటి మరో సమూహం యొక్క ముఖాలు ఆకాశంలో ఉన్న నక్షత్రాల వలె మెరుస్తూ ఉంటాయి. మరియు అందరి మనసులు ఒకే విధంగా ఉంటాయి వారిలో ఎటువంటి ఈర్ష ద్వేషాలు ఉండవు, ప్రతి స్వర్గవాసికి ఇద్దరు దైవకన్యలు ప్రసాదించడం జరుగుతుంది. వారు ఎంత అందంగా ఉంటారంటే వారి ఎముక భాగం యొక్క గుజ్జు సైతం చూడవచ్చు. (బుఖారి ముస్లిం)

ఇబ్నే హజర్ (రహి) ఇలా తెలియచేస్తున్నారు దైవకన్యలను చూసిన తర్వాత కళ్ళు మిరుమిట్లు గొలుపుతాయి వారి దుస్తులలో నుంచే వారి ఎముకలపై ఉన్న మాంసం

సైతం కనబడుతూ ఉంటుంది చూసేవారికి వారి కాలేయ పై భాగం పై ఉన్న పలుచని పొర కూడా కనిపిస్తుంది అనగా వారి యొక్క అద్భుతమైనటువంటి అందం కారణంగా వారి ముఖాలలో మన ముఖం అద్దంలా కనిపిస్తుంది.(ఫత్ హుల్ బారి)

హజ్రత్ ఆనస్ (రజి) కథనం ప్రకారం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు తెలియజేశారు స్వర్గ కన్యలనుండి ఎవరైనా ఒకరు ఈ భూమి పై తొంగిచూస్తే ఆకాశం నుండి భూమి వరకు ఆ ప్రదేశం అంతా సువాసనతో ప్రకాశవంతంగా మారిపోతుంది మరియు ఆ స్త్రీ యొక్క తలపై ఓని ఈ ప్రపంచం మరియు అందులో ఉన్నటువంటి అన్ని విషయాల కంటే ఉన్నతమైనది. (బుఖారి)

ఒక ప్రయోజన కరమైన ప్రశ్న ఏమనగా ఇబ్నే ఉథైమీన్ (రహి) వారిని ప్రశ్నించడం జరిగింది స్వర్గ కన్యలు కలిగి ఉన్నటువంటి గుణాలను ఈ లోకంలోని స్త్రీలు కూడా కలిగి ఉంటారా? అప్పుడు ఆయన ఇలా సమాధానం ఇచ్చారు నాకు తెలిసినంత వరకు ఈ లోకంలోని స్త్రీలు స్వర్గ కన్యల కంటే ఉన్నతంగా ఉంటారు.

6. ఓ ముస్లింలారా! పానీయాలు కూడా స్వర్గ అనుగ్రహాలలో ఒక భాగమే ఇవి నాలుగు రకాలు నీరు, పాలు, మద్యం, తేనె ఈ పానీయాలు అన్ని సెలయేరులులా పారుతూ ఉంటాయి. వీటి నుండి స్వర్గవాసులు తమ దప్పిక తీర్చుకుంటారు అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు.

﴿ مَّثَلُ ٱلْجَنَّةِ ٱلَّتِى وُعِدَ ٱلْمُتَّقُونَ ۖ فِيهَآ أَنْهَٰرٌ مِّن مَّآءٍ غَيْرِ ءَاسِنٍ وَأَنْهَٰرٌ مِّن لَّبَنٍ لَّمْ يَتَغَيَّرْ طَعْمُهُۥ وَأَنْهَٰرٌ مِّنْ خَمْرٍ لَّذَّةٍ لِّلشَّٰرِبِينَ وَأَنْهَٰرٌ مِّنْ عَسَلٍ مُّصَفًّى ﴾

(భయభక్తులు గలవారికి వాగ్దానం చేయబడిన స్వర్గ విశిష్టత ఇలా ఉంటుంది: దుర్వాసనకు (కాలుష్యానికి) తావులేని నీటి కాలువలు ఉన్నాయి. రుచిలో మార్పురాని పాల కాలువలు కూడా ఉన్నాయి. త్రాగే వారికి మృదు మధురంగా ఉండే మద్యం కాలువలు కూడా ఉన్నాయి.) (ముహమ్మద్:15)నీటి కాలువల గురించి ఈ

విధంగా తెలియజేయడం జరుగుతుంది. (غَيْرِ آسِنٍ) అనగా ఎక్కువ కాలం నీరు నిల్వోవడం వల్ల అందులో ఎటువంటి దుర్వాసన కానీ లేక ఎటువంటి మార్పు కానీ రాదు అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు: (من خمر لذة للشاربين) అనగా స్వర్గం లో ఉండటువంటి మద్యం ప్రపంచంలో ఉన్నట్లు చేదుగా ఉండదు ఎంతో మధురంగా ఉంటుంది. ﴿ وَلَا هُمْ عَنْهَا يُنزَفُونَ ﴿١٩﴾ ﴾ అనగా అది త్రాగడం మూలంగా కడుపులో ఎటువంటి ఇబ్బంది కూడా ఉండదు. (مِّنْ عَسَلٍ مُّصَفًّى) అనగా స్వర్గంలో తేనె ఈ ప్రపంచంలో లాగా కల్తీగా ఉండదు.

7. పండ్ల ఫలాలు మరియు ఆహార పదార్థాలు కూడా స్వర్గ అనుగ్రహాలలోని భాగమే హదీసుల ద్వారా ఈ విషయం నిర్ధారితమవుతుంది మొట్టమొదటిగా స్వర్గ వాసులకు ఇచ్చేటువంటి ఆతిథ్యం చేప గుండె ఎందుకంటే ఇది అత్యంత రుచికరమైనది. సౌభాన్ (రజి) కథనం ప్రకారం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దగ్గరకు ఒక యూద పండితుడు వచ్చాడు మరియు ప్రవక్తను పరీక్షించాలని అనేక ప్రశ్నలు అడిగాడు మరియు అందులో ఈ ప్రశ్న కూడా అడిగాడు స్వర్గవాసులు స్వర్గంలోకి ప్రవేశించగానే వారికి మొట్టమొదటిగా ఇచ్చేటువంటి కానుక ఏమిటి అనగా వారికి దేనితో ఆతిథ్యం ఇవ్వడం జరుగుతుంది? అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సమాధానం ఇచ్చారు చేప గుండె భాగం అప్పుడు అతను అన్నాడు ఆ తర్వాత? ప్రవక్త ఇలా అన్నారు వారి కొరకు స్వర్గంలో ఎద్దుని జుబహ్ చేయడం జరుగుతుంది ఆ తర్వాత మరల ఇలా ప్రశ్నించాడు వారికి త్రాగడానికి ఏమి ఇవ్వబడుతుంది. అప్పుడు ప్రవక్త ఇలా అన్నారు ఆ స్వర్గం లో ఉండేటువంటి ఒక సెలయేరు సల్ సబీల్ నుండి వారికి త్రాగడానికి ఇవ్వడం జరుగుతుంది. (ముస్లిం)

స్వర్గవాసుల పండ్ల ఫలాలు గురించి వారి ఆహార పదార్థాల గురించి ఎన్నో ఆధారాలు మనకు లభిస్తాయి కానీ ఇక్కడ తెలియపరచడం కుదరదు కనుక ఆ యొక్క అనుగ్రహాల గురించి అల్లాహ్ ఈ విధంగా తెలియజేస్తున్నారు:

﴿ وَأَمْدَدْنَٰهُم بِفَٰكِهَةٍ وَلَحْمٍ مِّمَّا يَشْتَهُونَ ﴿٢٢﴾ ﴾

(మేము వారి కోరిక మేరకు ఫలాలను, మాంసాహారాలను పుష్కలంగా సరఫరా చేస్తూ ఉంటాము.) (అల్ తూర్:22)

8. ఓ విశ్వాసులారా! అంతిమదినం రోజున స్వర్గవాసుల అతి ఉత్తమమైనటువంటి అనుగ్రహం ఏమిటంటే అల్లాను చూడటం అల్లాహ్ యొక్క దర్శన భాగ్యం లభించడం హజరత్ సుహేబ్ రూమి (రజి) కథనం ప్రకారం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేశారు స్వర్గవాసులు స్వర్గం లో ప్రవేశించిన తర్వాత అల్లాహ్ వారిని ఉద్దేశించి ఇలా ప్రశ్నిస్తాడు మీకు ఇంకా ఏమైనా కావాలా అడగండి నేను ప్రసాదిస్తాను! అప్పుడు వారు ఇలా సమాధానం ఇస్తారు 'ఓ మా ప్రభువా' నువ్వు మా యొక్క ముఖాలను ప్రకాశింపజేశావు, నువ్వు మమ్ములను స్వర్గంలోకి ప్రవేశింపజేశావు, ఆ నరకాగ్ని నుంచి రక్షించావు ఇక దీనికంటే గొప్ప సాఫల్యం ఇంకేం ఉంటుంది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు తెలియజేశారు ఆ తరువాత అల్లాహ్ తఆల తనపై ఉన్నటువంటి పరదా తొలగిస్తాడు ఆయనకు మరియు చూసేటువంటి స్వర్గవాసుల మధ్య ఎటువంటి అడ్డుతెర ఉండదు. అప్పుడు ఆ స్వర్గవాసులకు సర్వశక్తిమంతుడైనటువంటి అల్లాహ్ దర్శనం కంటే ప్రియమైనది ఏమీ ఉండదు.(ముస్లిం)

9. ఓ ముస్లింలారా! స్వర్గంలో స్వర్గ వాసుల ఆనందం పెరుగుతూ ఉంటుంది కానీ తగ్గదు. అనస్ (రజి) కథనం ప్రకారం ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం గారు ఇలా తెలియజేశారు స్వర్గంలో ఒక బజారు (మార్కెట్) ఉంటుంది స్వర్గవాసులు ప్రతి శుక్రవారం రోజున ఆ మార్కెట్ వద్దకు వస్తారు ఆ రోజున ఉత్తరం దిక్కు నుండి వీచే గాలి ద్వారా వారి ముఖాలు వారి దుస్తులు ప్రకాశింపచేయబడతాయి దాని ద్వారా వారి అందం ఇంకా పెరుగుతుంది వారు తిరిగి తమ కుటుంబం వద్దకు వచ్చినప్పుడు వారు కూడా ఎంతో అందం గా ఉంటారు. అప్పుడు వారంటారు అల్లాహ్ సాక్షిగా

మీరు మా వద్ద నుంచి వెళ్ళిన తర్వాత మీ అందం పెరిగిపోయింది అప్పుడు వారు కూడా అంటారు మీ అంద చందాలు కూడా పెరిగాయి.(ముస్లిం)

అల్లాహ్ ఖుర్ఆన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్షింప చేయుగాక ,ఆయన వివేకం తో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే భాగ్యం ప్రసాదించుగాక ,అల్లాహ్ మనందరిని క్షమించుగాక,మీరు కూడా అల్లాహ్ ను క్షమాపణ వేడుకోండి నిశ్చయంగా ఆయన (తౌబా) పాశ్చాత్తాపం చెందే వారిని తప్పక మన్నిస్తాడు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత:

ఓ అల్లాహ్ దాసులారా! తెలుసుకోండి అల్లాహ్ మీపై కరుణించు గాక ఎల్లవేళలా ఆయన దైవ భీతిని కలిగి ఉండండి హజ్రత్ ముగైరా బిన్ షూబా (రజి) కథనం ప్రకారం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేశారు. మూసా అలైహిస్సలాం వారు తన ప్రభువుతో ఈ విధంగా ప్రశ్నించారు ఓ అల్లాహ్ స్వర్గంలో చిట్టచివరిగా ప్రవేశించేటువంటి వ్యక్తి ఎవరు? అప్పుడు అల్లాహ్ ఇలా తెలియజేశాడు ఆ వ్యక్తి స్వర్గ వాసులందరూ స్వర్గంలోకి ప్రవేశించిన తర్వాత వస్తాడు అప్పుడు అతనితో అనబడుతుంది స్వర్గంలోకి ప్రవేశించు అప్పుడు అతనంటాడు ఓ నా ప్రభువా ఎలా? ప్రజలు తమ తమ స్థానాలలో ఉన్నారు అన్ని అంతస్తుల నిండిపోయి ఉన్నాయి వారికి ఏమేమి కావాలో అన్నీ వారు పొందారు. అప్పుడు అల్లాహ్ ఇలా అంటాడు ఏమిటి నువ్వు భూ ప్రపంచాన్ని పరిపాలించిన చక్రవర్తులలో ఒక చక్రవర్తి పరిపాలించినంత సామ్రాజ్యాన్ని లేక అంతటి భూభాగాన్ని నీకు ప్రసాదించడం ఇష్టపడతావా? అప్పుడు అతను అంటాడు 'ఓ నా ప్రభువా నేను ఇష్టపడతాను' అల్లాహ్ ఇలా అంటాడు ఇదిగో ఇదంతా నీదే' అంతే కాదు ఇంకా ఇది కూడా' మరియు ఇంకా ఇది కూడా ఇలా ఐదుసార్లు అనడం జరుగుతుంది అల్లాహ్ ఇస్తూ ఉంటాడు ఎప్పుడు ఆ వ్యక్తి అంటాడు ఓ అల్లాహ్ నేను సంతృప్తి

చెందాను అప్పుడు అల్లాహ్ అంటాడు ఇదంతా నీదే మరియు దీనికి పది రెట్లు నీకు ప్రసాదించడం జరుగుతుంది. మరియు నీ మనసు కోరుకున్నదంతా నీకు ఇవ్వబడుతుంది. అప్పుడు ఆ వ్యక్తి అంటాడు నా ప్రభువా నేను సంతృప్తి చెందాను. అప్పుడు మూసా తన ప్రభుతో ఇలా అంటారు ఓ అల్లాహ్ అలాంటప్పుడు అతను అందరికంటే ఉన్నత స్థానం కలిగిన స్వర్గవాసి అవుతాడు కదా! అప్పుడు అల్లాహ్ ఇలా అంటాడు "వీరే వారు" నా ఉద్దేశం వారి గౌరవాన్ని నేను ఉన్నతం చేశాను మరియు వారిపై నేను సీలు వేశాను వారి కొరకు దీన్ని రక్షించి ఉంచాను కనుక ఈ గౌరవప్రదమైనటువంటి ఈ స్థలం ఏ కన్ను చూడలేనిది ఏ చెవి విననటువంటిది మరియు ఏ మనిషి మనసు లో దీని గురించి ఆలోచించ లేనటువంటిది. (ముస్లిం)

10. ఓ అల్లాహ్ దాసులారా! స్వర్గ నరకాలు ఎల్లకాలం ఉండేటటువంటివి అవి ఎప్పటికీ అంతం కావు దీని ఆధారం ఖుర్ఆన్ మరియు హదీసులలో మనుకు లభిస్తుంది స్వర్గం విశ్వాసుల కొరకు మరియు నరకం అవిశ్వాసుల కొరకు ఎల్లకాలం ఉండేలా తయారు చేయబడ్డాయి వీటి ఆధారాలు దివ్య ఖురాన్ లో అనేక వాక్యాల ద్వారా మనకు తెలుస్తాయి మరియు ఎవరైతే ఇవి అంతమవుతాయి అనే విషయం గురించి అంటున్నారో వారి ఆధారాలన్నీ బలహీనమైనవి వారి మాటపై నమ్మకం ఉంచరాదు ఎందుకంటే అవి ధర్మానికి వ్యతిరేకంగా ఉన్నాయి మరియు అల్లాహ్ తఆల ప్రజలకు అర్థమయ్యేటటువంటి విధంగా ప్రతి విషయాన్ని తెలియజేశాడు కనుక ఏ విధంగానైతే ఖురాన్ మరియు హదీసుల ద్వారా మనకు ఆధారాలు లభించాయో వాటిపై ఎటువంటి అనుమానం లేకుండా వాటిని విశ్వసించడం తప్పనిసరి.

11. ఓ విశ్వాసులారా స్వర్గ నరకాల సృష్టి ఇప్పటికీ ఉనికిలో ఉంది దీని ఆధారం అల్లాహ్ అంటున్నాడు:

﴿ وَسَارِعُوٓاْ إِلَىٰ مَغۡفِرَةٖ مِّن رَّبِّكُمۡ وَجَنَّةٍ عَرۡضُهَا ٱلسَّمَٰوَٰتُ وَٱلۡأَرۡضُ أُعِدَّتۡ لِلۡمُتَّقِينَ ١٣٣ ﴾

(మీ ప్రభువు యొక్క క్షమాభిక్ష వైపునకు, స్వర్గం వైపునకు పరుగెత్తండి. ఆ స్వర్గం వెడల్పు భూమ్యాకాశాలంత ఉంటుంది. అది భయభక్తులు గలవారి కోసం తయారు చేయబడింది.) (ఆలె ఇమ్రాన్:133)

అదేవిధంగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు బిలాల్ (రజి) గారితో ఇలా అన్నారు ఓ బిలాల్ నువ్వు ఇస్లాం లోకి వచ్చిన తర్వాత చేసినటువంటి ఆచరణ గురించి నాకు తెలియజేయి ఎందుకంటే నేను స్వర్గంలో నీ యొక్క పాదాల చప్పుడు విన్నాను.(బుఖారి ముస్లిం)

అదేవిధంగా మరో ఆధారం ఏమిటంటే మహాప్రవక్త సల్లలాహు అలైహి వసల్లం గారు ఇలా అన్నారు; నన్ను స్వర్గంలోకి ప్రవేశింప చేయడం జరిగింది. నేను చూసాను అక్కడ ముత్యాలతో చేయబడిన గూడారాలు ఉన్నాయి మరియు అక్కడ మట్టిలో కస్తూరి సువాసన వెదజల్లుతుంది.(ముస్లిం)

ఓ అల్లాహ్ దాసులారా! ఇవి స్వర్గం గురించి తెలియజేయబడ్డ పది విషయాలు; కనుక ప్రతి విశ్వాసి కూడా వీటిని తెలుసుకోవడం, మరియు వీటిని విశ్వసించడం తప్పనిసరి. మరియు ప్రతి వ్యక్తి కూడా స్వర్గాన్ని పొందడానికి కృషి చేయాలి ఇందులో ఎటువంటి సోమరితనం చేయరాదు.

మా ప్రభూ, మాకు ఇహలోకంలో మంచిని మరియు పరలోకంలో మంచిని ప్రసాదించు మరియు అగ్ని యొక్క బాధ నుండి మమ్మల్ని రక్షించు. ఓ దేవా, మా ప్రవక్త ముహమ్మద్ సల్లలాహు అలైహి వసల్లం, అయన కుటుంబం మరియు అయన సహచరులకు శాంతిని ప్రసాదించు.

سُبْحَٰنَ رَبِّكَ رَبِّ ٱلْعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلْمُرْسَلِينَ وَٱلْحَمْدُ لِلَّهِ رَبِّ ٱلْعَٰلَمِين

అంశము :అంతిమ దినం పై విశ్వాసం యొక్క ఆవస్యకతలు-5

(నరక విశేషాలు)

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

ఓ ముస్లింలారా! అల్లాహ్ తో భయపడండి ఎల్లవేళలా ఆయన దైవ భీతిని కలిగి ఉండండి, మనసులో ఆయన భయాన్ని సజీవంగా ఉంచండి, ఆయనకు విధేయత చూపండి మరియు అవిధేయత నుంచి దూరంగా ఉండండి మరియు తెలుసుకోండి, అల్లాహ్ తన ధర్మస్థాపనలో తన లిఖించినటువంటి విధిరాతలో మరియు శిక్షించడంలో, ప్రతిఫలం ప్రసాదించడంలో' ఆయన ఎంతో వివేకవంతుడు. మరియు అల్లాహ్ తఆల యొక్క వివేకం ఏమిటంటే ఆయన తన సృష్టి కొరకు అంతిమ దినాన్ని నియమించాడు ఆ రోజున ఆయన సమస్త సృష్టి రాశులకు తమ ఆచరణ యొక్క ప్రతిఫలాన్ని ప్రసాదిస్తాడు ఈ విషయాన్ని ప్రవక్తల ద్వారా తన దాసులకు చేరవేశాడు అల్లాహ్ ఇలా అంటున్నాడు.

﴿ أَفَحَسِبْتُمْ أَنَّمَا خَلَقْنَاكُمْ عَبَثًا وَأَنَّكُمْ إِلَيْنَا لَا تُرْجَعُونَ ﴿١١٥﴾ ﴾

("మేము మిమ్మల్ని ఏదో ఆషామాషీగా (అర్థరహితంగా) పుట్టించామనీ, మీరు మా దగ్గరకు మరలిరావటం అనేది జరగని పని అని అనుకున్నారా?) (అల్ మూమినూన్:115)

ఓ విశ్వాసులారా! మునుపటి ఖుత్బాలో మనం అంతిమ దినంపై విశ్వాసంలో భాగంగా శంఖం పూరించడం, ప్రళయ సూచనలు, సృష్టి పునరుత్థాన, ప్రజలు హష్ర్ మైదానంలో సమీకరించబడటం, లెక్కల పత్రము శిక్ష ప్రతిఫలం గురించి స్వర్గం గురించి తెలుసుకున్నాం. ఈ రోజు మనం నరకం గురించి తెలుసుకుందాం.

1. ఓ అల్లాహ్ దాసులారా! అంతిమ దినం పై విశ్వాసంలో స్వర్గనరకాలను విశ్వసించడం కూడా ఉంది. ఈ రెండూ శాశ్వతమైన నివాసాలు, స్వర్గం ఆనందాల నిలయం, విశ్వాసులు మరియు పవిత్రమైన దాసుల కోసం అల్లాహ్ సిద్ధం చేశాడు. మరియు నరకం శిక్షా స్థలం ఇది రెండు రకాల వ్యక్తుల కోసం అల్లాహ్ సిద్ధం చేశాడు: అవిశ్వాసులు మరియు పెద్ద పాపాలకు పాల్పడ్డ విశ్వాసులు.

2. ఓ విశ్వాసులారా! నరకానికి వెళ్ళే విశ్వాసులను శిక్షించడంలో అల్లాహ్ జ్ఞానము వివేకం ఏమిటంటే, వారు పాపాల నుండి శుద్ధి చేయబడతారు. ఆ తర్వాత అల్లాహ్ వారిని స్వర్గంలోకి ప్రవేశపెడతాడు, ఎందుకంటే స్వర్గం స్వచ్ఛమైన ప్రదేశం, కాబట్టి స్వచ్ఛమైన ఆత్మలు మాత్రమే అక్కడ ఉంటాయి. మరియు పాపం అపరిశుభ్రత, అపవిత్రమైనది కాబట్టి మొదట ఈ పాపాల నుండి శుద్ధి చేసుకోవడం తప్పనిసరి. ఇది సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క వివేకం, అయితే అల్లాహ్ పెద్ద పాపాలు చేసిన ఏక దైవారాధకులకు ఎటువంటి శిక్ష లేకుండా కూడా క్షమించి' వారిని స్వర్గంలోకి ప్రవేశింప చేయగలడు. సర్వశక్తిమంతుడు అయిన అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ إِنَّ ٱللَّهَ لَا يَغۡفِرُ أَن يُشۡرَكَ بِهِۦ وَيَغۡفِرُ مَا دُونَ ذَٰلِكَ لِمَن يَشَآءُۚ ﴾

(తనకు భాగస్వామిగా మరొకరిని కల్పించటాన్ని (షిర్కును) అల్లాహ్ సుతరామూ క్షమించడు. ఇది తప్ప ఆయన తాను కోరిన వారి ఇతర పాపాలను క్షమిస్తాడు.) (అల్ నిసా:48)

కావున అల్లాహ్ ఎవరిని క్షమించినా అది ఆయన దయ,కరుణ మరియు అల్లాహ్ ఎవరిని శిక్షించినా అది అయన న్యాయం. అవిశ్వాసుల విషయానికొస్తే వారిని శిక్షించడంలో ఆయన వివేకం ఏమిటంటే; వారిని కించపరచడం అవమానపాలు చేయడం వారిని శుద్ధి చేయడం కాదు' ఎందుకంటే వారి యొక్క అవిశ్వాసం వారి హృదయాలలో నాటుకుపోయింది అది అగ్నితో కూడా శుద్ధి చేయబడదు అందుకే వారు శాశ్వతంగా ఆ నరకంలోనే ఉంటారు.

3. నరకంలో అనేక రకాల శిక్షలు ఉన్నాయి వాటిని మన ఆలోచనల ద్వారా కూడా ఊహించలేము. అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ إِنَّآ أَعۡتَدۡنَا لِلظَّٰلِمِينَ نَارًا أَحَاطَ بِهِمۡ سُرَادِقُهَاۚ وَإِن يَسۡتَغِيثُواْ يُغَاثُواْ بِمَآءٖ كَٱلۡمُهۡلِ يَشۡوِي ٱلۡوُجُوهَۚ بِئۡسَ ٱلشَّرَابُ وَسَآءَتۡ مُرۡتَفَقًا ﴾

((అయితే సత్యాన్ని నిరాకరించిన) దుర్మార్గుల కోసం మేము అగ్నిని సిద్ధం చేసి ఉంచాము. దాని కీలలు వారిని చుట్టుముడతాయి. ఒకవేళ వారు సహాయం (ఉపశమనం, నీళ్లు) అడిగితే, నూనె మడ్డిలాంటి నీటితో వారికి సహాయం అందజేయబడుతుంది. అది ముఖాలను మాడ్చివేస్తుంది. అత్యంత అసహ్యకరమైన నీరు అది! అత్యంత దుర్భరమైన నివాసం (నరకం) అది!!) (అల్ కహఫ్:29)

మరొకచోట అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ إِنَّ ٱللَّهَ لَعَنَ ٱلۡكَٰفِرِينَ وَأَعَدَّ لَهُمۡ سَعِيرًا ٦٤ خَٰلِدِينَ فِيهَآ أَبَدٗاۖ لَّا يَجِدُونَ وَلِيّٗا وَلَا نَصِيرٗا ٦٥ يَوۡمَ تُقَلَّبُ وُجُوهُهُمۡ فِي ٱلنَّارِ يَقُولُونَ يَٰلَيۡتَنَآ أَطَعۡنَا ٱللَّهَ وَأَطَعۡنَا ٱلرَّسُولَا ٦٦ ﴾

(అల్లాహ్ అవిశ్వాసులను శపించాడు. ఇంకా వారి కోసం మండే అగ్నిని సిద్ధం చేసి ఉంచాడు. అందులో వారు ఎల్లకాలం పడి ఉంటారు. వారు ఏ సంరక్షకుణ్ణీ, సహాయకుణ్ణీ పొందలేరు. ఆ రోజు వారి ముఖాలు అగ్నిలో అటూ ఇటూ

పొర్లింపబడతాయి. అప్పుడు వారు, "అయ్యో! మేము అల్లాహ్‌కు, ప్రవక్తకు విధేయత చూపి ఉంటే ఎంత బావుండేది?" అని అంటారు.) (అల్ అహ్ జాబ్:64-66)

4. అవిశ్వాసులు ఎల్లకాలం నరకంలోనే ఉంటారు అన్నటువంటి విషయం మనకు తెలుస్తుంది. అయితే పాపాత్ములైన విశ్వాసులు మాత్రం అల్లాహ్ వారిని క్షమించకపోతే వారు చేసిన పాపాలకారణంగా ఒక నిర్దిష్ట కాలము వరకు వారు శిక్ష అనుభవిస్తారు. ఉదాహరణకు; నాలుక ద్వారా జరిగినటువంటి పాపాలు, లేక మర్మాంగం ద్వారా జరిగిన పాపాలు, లేక బంధుత్వం సంబంధాలను తెంచుకోవడం, నిషేధితలకు బానిసవడం, హరామ్ మాట్లాడడం, హరామ్ చూడడం, హరామ్ తినడం, మొదలైనవి. అదేవిధంగా సజ్దా చేసే చోటును అగ్ని చేరుకోలేదు' ఇది నమాజ్ ఔన్నత్యం తెలియజేస్తుంది. అగ్ని వారిలో కొందరి మడమల దాకా చేరుకుంటుంది, మరికొందరి మోకాళ్ల వరకు చేరుకుంటుంది, కొందరి నడుముల వరకు చేరుకుంటుంది, మరికొందరికి పీకల వరకు చేరుకుంటుంది. (ముస్లిం)

దీని ద్వారా మనకు అర్థమయ్యేటువంటి విషయం నరకంలో వివిధ రకాలుగా శిక్షించడం జరుగుతుంది. నరకవాసులు తమ శిక్షను అనుభవిస్తారు, వారి శిక్ష పూర్తి అయినా తరువాత అప్పుడు వారు నరకం నుంచి బయటకు తీయబడతారు. వారు నల్లటి బొగ్గు స్థితిలో ఉంటారు అప్పుడు వారిని స్వర్గం యొక్క ఒడ్డు భాగాన ఉన్న ఒక సెలయేరులో వేయడం జరుగుతుంది దానిని "జీవజలం" అని కూడా అంటారు. అప్పుడు వారు ఏ విధంగా అయితే నీటి ప్రవాహం నుంచి విత్తనం జనిస్తుందో అలానే వారు దాని నుంచి లేస్తారు (బుఖారి ముస్లిం)

ఆ పాపులైన విశ్వాసులను శుద్ధి చేయబడిన తరువాత వారిని తిరిగి స్వర్గంలోకి ప్రవేశింప చేయడం జరుగుతుంది.

5. నరకం యొక్క నిర్మాణం చాలా పెద్దది, దాని దృశ్యం చాలా భయంకరమైనది, మరియు దాని దహనం చాలా తీవ్రమైనది, దీనికి రుజువు అబ్దుల్లా బిన్ మసూద్ (రజి) గారి ఈ హదీసు, అతను ఇలా తెలియజేశాడు: నరకానికి డెబ్బై వేల కళ్ళాలు ఉంటాయి ప్రతి కళ్ళానికి డెబ్బై వేలమంది దైవదూతలు పట్టుకుని లాగుతూ ఉన్న స్థితిలో ఆ రోజు నరకం తీసుకురాబడుతుంది.(ముస్లిం)

6. దాని దృశ్యం చాలా భయంకరంగా ఉంటుంది, ఇది మనకు అల్లాహ్ యొక్క వాక్యం ద్వారా తెలుస్తుంది:

﴿ إِنَّهَا تَرۡمِي بِشَرَرٖ كَٱلۡقَصۡرِ ٣٢ ﴾

(నిశ్చయంగా నరకం మేడలు, మిద్దెలంతటి నిప్ప రవ్వలను విసురుతుంది.) (అల్ మురసలాత్:32)

అనగా నరకం అగ్ని రవ్వలను విసురుతుంది అవి పెద్ద భవంతుల్లాగా ఉంటాయి. ఈ వాక్యంలో ఉన్న ఈ పదం అర్థం చెట్టు యొక్క మొదలు కనుక నరకంలో ఎగిసిపడేటువంటి ఆ యొక్క అగ్ని రవ్వలు చెట్టు యొక్క మొదలులా ఉంటాయి. మేము దాని నుంచి అల్లాహ్ శరణు కోరుతున్నాము. (తఫ్సీర్ ఇబ్నే జరీర్)

7. నరకం చాలా కఠినంగా దహిస్తుంది, హదీస్ లో ఈ విధంగా వస్తుంది. మానవుడు వెలిగించే ఈ భూలోక అగ్ని నరకాగ్నిలో 70వ వంతు" ప్రవక్త (స) అనుచరులుఇలా విన్నవించుకున్నారు.

"అల్లాహ్ సాక్షి ఓ ప్రవక్తా! మానవుల్ని దహించడానికి ఈ అగ్నే చాలు. ప్రవక్త (స)ఇలా అన్నారు: కాని అది భూలోక అగ్ని కన్నా 69 రెట్లు వేడిగా ఉంటుంది. దాని ప్రతిభాగం ఈ లోకపు అగ్నిలా వేడిగా ఉంటుంది.".(బుఖారి,ముస్లిం)

8. ఓ ముస్లింలారా! నరకానికి 7 ద్వారాలు ఉన్నాయి నరకవాసులందరూ తమ పాపాలకు అనుగుణంగా ప్రత్యేక ద్వారం నుంచి ప్రవేశిస్తారు అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ وَإِنَّ جَهَنَّمَ لَمَوْعِدُهُمْ أَجْمَعِينَ ﴿٤٣﴾ لَهَا سَبْعَةُ أَبْوَابٍ لِّكُلِّ بَابٍ مِّنْهُمْ جُزْءٌ مَّقْسُومٌ ﴿٤٤﴾ ﴾

((అలాంటి) వారందరి కోసం వాగ్దానం చేయబడిన చోటు నరకం. దానికి ఏడు ద్వారాలు ఉంటాయి. ఒక్కో ద్వారం వారిలోని ఒక్కో వర్గం కోసం కేటాయించబడింది.) (అల్ హిజ్ర్:43-44)

9. నరకంలో అనేక తరగతులు ఉన్నాయి ఎందుకంటే నరకవాసుల శిక్ష వారి పాపాలకు అనుగుణంగా ఇవ్వడం జరుగుతుంది కొంతమంది నరక వాసుల కొరకు తినడానికి చీముని ఇవ్వడం జరుగుతుంది. అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ وَلَا طَعَامٌ إِلَّا مِنْ غِسْلِينٍ ﴿٣٦﴾ ﴾

(గాయాల కడుగు నీరు తప్ప మరొకటేదీ వీడికి ఆహారంగా లభించదు.) (అల్ హాఖ్ఖా:36)

నరకవాసులలో కొందరికి తినడానికి ముండ్ల చెట్టుని ఇవ్వడం జరుగుతుంది అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ لَّيْسَ لَهُمْ طَعَامٌ إِلَّا مِن ضَرِيعٍ ﴿٦﴾ ﴾

(వారికి తినడానికి ముండ్ల చెట్టు తప్ప వేరొకటి ఆహారంగా దొరకదు.) (అల్ గాషియహ్:6)

నరకవాసులలో మరికొందరికి తినడానికి గాను రాకాసి జముడుని ఇవ్వడం జరుగుతుంది అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿إِنَّ شَجَرَتَ ٱلزَّقُّومِ ﴿٤٣﴾ طَعَامُ ٱلْأَثِيمِ ﴿٤٤﴾ كَٱلْمُهْلِ يَغْلِى فِى ٱلْبُطُونِ ﴿٤٥﴾ كَغَلْىِ ٱلْحَمِيمِ ﴿٤٦﴾﴾

(నిశ్చయంగా జెముడు వృక్షం (జఖ్ఖూమ్ చెట్టు). పాపాత్ముల ఆహారంగా ఉంటుంది. అది నూనె గసి లాగా ఉంటుంది. కడుపులోకి పోయి ఉడుకుతూ ఉంటుంది.) (అల్ దుఖ్ఖాన్:43-46)

"రాకాసి జముడు" చెట్టు, ఇది నరక అడుగుభాగంలో ఉంటుంది, దీనిని చూడడానికి తినడానికి అసహ్యకరంగా ఉంటుంది. అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿أَذَٰلِكَ خَيْرٌ نُّزُلًا أَمْ شَجَرَةُ ٱلزَّقُّومِ ﴿٦٢﴾ إِنَّا جَعَلْنَٰهَا فِتْنَةً لِّلظَّٰلِمِينَ ﴿٦٣﴾ إِنَّهَا شَجَرَةٌ تَخْرُجُ فِىٓ أَصْلِ ٱلْجَحِيمِ ﴿٦٤﴾ طَلْعُهَا كَأَنَّهُۥ رُءُوسُ ٱلشَّيَٰطِينِ ﴿٦٥﴾ فَإِنَّهُمْ لَءَاكِلُونَ مِنْهَا فَمَالِـُٔونَ مِنْهَا ٱلْبُطُونَ ﴿٦٦﴾﴾

(ఈ ఆతిథ్యం మంచిదా? లేక జఖ్ఖూమ్ (నరకంలోని జెముడు) వృక్షం (మంచిదా?) దానిని మేము దుర్మార్గుల కోసం పరీక్షగా చేసి ఉంచాము. నిశ్చయంగా ఆ వృక్షం వేరు నరకం వేరు (అట్టడుగు భాగం) నుంచి మొలకెత్తుతుంది. దాని పండ్ల గుత్తులు షైతానుల తలల మాదిరిగా ఉంటాయి. మరి (నరకవాసులు) దాన్నుంచే తింటారు. దాంతోనే తమ పొట్టలు నింపుకుంటారు.) (అల్ సాఫ్ఫాత్:62-66)

10. నరకంలో త్రాగడానికి సలసల కాగే నీరుని ఇవ్వబడుతుంది. వాటిని వారి తలల మీద పోయగా దాని ద్వారా శరీర బయట భాగము మరియు వెలుపల భాగము కాలి వారి శరీరంపై ఉన్న తోలు లేచిపోతుంది అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿فَٱلَّذِينَ كَفَرُوا۟ قُطِّعَتْ لَهُمْ ثِيَابٌ مِّن نَّارٍ يُصَبُّ مِن فَوْقِ رُءُوسِهِمُ ٱلْحَمِيمُ ﴿١٩﴾ يُصْهَرُ بِهِۦ مَا فِى بُطُونِهِمْ وَٱلْجُلُودُ ﴿٢٠﴾﴾

(అయితే అవిశ్వాసుల కోసం అగ్ని వస్త్రాలు కత్తిరించబడతాయి. సలసల కాగే నీరు వారి తలలపై నుంచి కుమ్మరించబడుతుంది. దాని మూలంగా వారి చర్మాలే కాకుండా వారి కడుపుల్లో ఉన్నవి కూడా కరిగిపోతాయి.) (అల్ హజ్జ్:19-20)

మరోచోట అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿وَسُقُوا۟ مَآءً حَمِيمًا فَقَطَّعَ أَمْعَآءَهُمْ ﴿١٥﴾﴾

(పేగులను సయితం ముక్కలు ముక్కలుగా చేసి వేసేటటువంటి సలసలా కాగే నీరు ఇవ్వబడే వారి మాదిరిగా కాగలడా?) (ముహమ్మద్:15)

నరకవాసులు త్రాగడానికి ఇంకా ఎన్నో పానీయాలు ఉన్నాయి అల్లాహ్ తఆల వాటి గురించి ఇలా తెలియజేస్తున్నాడు:

﴿ هَٰذَا فَلْيَذُوقُوهُ حَمِيمٌ وَغَسَّاقٌ ﴿٥٧﴾ وَءَاخَرُ مِن شَكْلِهِۦٓ أَزْوَٰجٌ ﴿٥٨﴾﴾

(ఇదీ (వారి గతి)! దాన్ని వారు రుచి చూడాలి. మరిగే నీళ్లు, చీము నెత్తురు, అదిగాకుండా, అలాంటివే రకరకాల శిక్షలు ఉంటాయి.)(సాద్:57-58)

"గస్సాఖ్" అంటే (నల్లని విషపూరితమైన మలిన ద్రవపదార్థం) మరియు నరక వాసుల శరీరాల నుంచి వచ్చే చీము.

11. ప్రళయ దినం రోజున మూడు రకాల వారు కఠినంగా శిక్షించబడతారు. వారిలో మొదటి వారు ఫిరోన్ మరియు అతని అనుచరులు, బనీ ఇస్రాయిల్ లోని అవిశ్వాసులు, మునాఫిక్ అనగా కపట విశ్వాసులు దీని ఆధారం అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ وَيَوْمَ تَقُومُ ٱلسَّاعَةُ أَدْخِلُوٓا۟ ءَالَ فِرْعَوْنَ أَشَدَّ ٱلْعَذَابِ ﴿٤٦﴾﴾

(మరి ప్రళయం సంభవించిననాడు, "ఫిరౌను జనులను దుర్భరమైన శిక్షలో పడవేయండి" (అని సెలవీయబడుతుంది).) (గాఫిర్:46)

మరియు అల్లాహ్ తఆల బనీ ఇస్రాయిల్ గురించి ఇలా తెలియజేశాడు:

﴿فَمَن يَكۡفُرۡ بَعۡدُ مِنكُمۡ فَإِنِّيٓ أُعَذِّبُهُۥ عَذَابٗا لَّآ أُعَذِّبُهُۥٓ أَحَدٗا مِّنَ ٱلۡعَٰلَمِينَ ١١٥﴾

(మరి ఆ తరువాత కూడా మీలో ఎవరయినా అవిశ్వాసానికి పాల్పడితే లోకంలో ఎవరికీ విధించనటువంటి శిక్షను వారికి విధిస్తాను.") (అల్ మాయిదా:115)

మరియు మునాఫిక్ ల గురించి తెలియజేస్తూ ఇలా అన్నాడు:

﴿ إِنَّ ٱلۡمُنَٰفِقِينَ فِي ٱلدَّرۡكِ ٱلۡأَسۡفَلِ مِنَ ٱلنَّارِ ﴾

(కపటులు నిశ్చయంగా నరకంలోని అధమాతి అధమ శ్రేణిలోకిపోతారు. వారికి సహాయపడే వారిని నీవు ఎన్నటికీ చూడలేవు.) (అల్ నిసా:145)

12. ప్రళయ దినం రోజున అతి స్వల్ప శిక్ష ఏమిటంటే' వారికి అగ్ని చెప్పులు ధరిస్తారు దాని వల్ల వారి మెదడు ఉడుకుతుంది (ముస్లిం)

13. ప్రతి ఒక్కరూ కూడా నరకంపై నుంచి ప్రయాణించవలసి ఉంటుంది. వారు విశ్వాసి అయినా లేక అవిశ్వాసి అయినా అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ وَإِن مِّنكُمۡ إِلَّا وَارِدُهَاۚ كَانَ عَلَىٰ رَبِّكَ حَتۡمٗا مَّقۡضِيّٗا ٧١﴾

(మీలోని ప్రతి ఒక్కరూ అక్కడికి రావలసిందే. ఇది నీ ప్రభువు చేసిన తిరుగులేని నిర్ణయం. దాన్ని నిర్వర్తించే బాధ్యత ఆయనపై ఉంది.) (మర్యం:71)

అయితే అల్లాహ్ రక్షించాలని కోరుకునే విశ్వాసులను అగ్ని తాకలేదు, మరియు వారు దానిని (వంతెనను) దాటి వెళతారు మరలా అగ్ని వారిని తాకదు, కానీ అల్లాహ్ ఎవరిని శిక్షించాలనుకుంటాడో, పాపాత్ముడైన విశ్వాసి లేదా అవిశ్వాసి,

వంతెనకు ఉన్న ముళ్ళ కొల్లాలు అతనిని కొరికి నరకంలో పడవేస్తాయి, కానీ విశ్వాసులు వారి పాపాల మేరకు మాత్రమే నరకంలో శిక్షించబడతారు, ఆ తర్వాత వారు అక్కడ నుండి బయటకు తీయబడతారు, తర్వాత స్వర్గంలోకి ప్రవేశిస్తారు, కానీ అవిశ్వాసులు ఎప్పుడూ శాశ్వతంగా నరకంలోనే ఉంటారు. ఈ వాక్యం చివరిలో ఆ విషయం గురించే తెలియజేయబడింది:

﴿ ثُمَّ نُنَجِّي ٱلَّذِينَ ٱتَّقَواْ وَّنَذَرُ ٱلظَّٰلِمِينَ فِيهَا جِثِيًّا ٧٢ ﴾

(తర్వాత మేము భయభక్తులు కలిగివున్న వారిని రక్షిస్తాము. దుర్మార్గులను అందులో మోకాళ్లపైపడి ఉన్న స్థితిలోనే వదిలేస్తాము.) (మర్యం:72)

ఈ వాక్యం లో (جِثِيا) అంటే (మోకాళ్లపై పడడం), ఇది కూర్చోవడంలో అత్యంత హీనమైన స్థితి, ఎందుకంటే ఒక వ్యక్తి తనకు ఏదైనా కష్టం వచ్చినప్పుడు మాత్రమే మోకాళ్లపై కూర్చుంటాడు.(తఫ్సీర్ ఇబ్నె జరీర్)

14. నరకవాసులను తీవ్ర దాహమయ్యేటువంటి స్థితిలో నరకం వద్దకు లాక్కొని రావడం జరుగుతుంది:

﴿ وَنَسُوقُ ٱلۡمُجۡرِمِينَ إِلَىٰ جَهَنَّمَ وِرۡدًا ٨٦ ﴾

(అపరాధులను తీవ్రంగా దప్పికగొన్న స్థితిలో నరకం వైపుకు తోలుకుపోతాము.) (మర్యమ్:86)

ఈ వాక్యంలో (وِردا)ఈ పదం యొక్క అర్థం; దాహం తీర్చుకొనుటకై నీటి వద్దకు రావడం అందుకే ఇక్కడ ఈ పదాన్ని వినియోగించడం జరిగింది.

15. ఆరోజున నరకవాసులను దైవదూతలు కొన్ని సంకేతాల ద్వారా గుర్తుపడతారు, వారిని గుర్తించినప్పుడు వారు వారి నుదుటి జుట్టు మరియు పాదాలతో పాటు పట్టుకుని, తమ శక్తితో నరకంలో పడవేస్తారు. అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ يُعْرَفُ ٱلْمُجْرِمُونَ بِسِيمَٰهُمْ فَيُؤْخَذُ بِٱلنَّوَٰصِى وَٱلْأَقْدَامِ ﴿٤١﴾ ﴾

(అపరాధులు తమ వాలకాన్ని (నలుపు ఆవరించిన తమ ముఖాలను) బట్టే పసిగట్టబడతారు. మరి వారు తమ నుదుటి జుట్టు ద్వారా, పాదాల ద్వారా పట్టుకోబడతారు.) (అల్ రహ్మాన్:41)

మరో చోట ఇలా అంటున్నాడు:

﴿ يَوْمَ يُدَعُّونَ إِلَىٰ نَارِ جَهَنَّمَ دَعًّا ﴿١٣﴾ ﴾

(ఆ రోజు వారు త్రోయబడుతూ, నెట్టబడుతూ నరకాగ్ని వైపు తీసుకురాబడతారు.) (అల్ తూర్:13)

16. నరకవాసుల మరో శిక్ష ఏమిటంటే వారిని బోర్లా పడవేసి ఈడ్చుకుంటూ తీసుకెళ్లడం జరుగుతుంది. అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ يَوْمَ يُسْحَبُونَ فِى ٱلنَّارِ عَلَىٰ وُجُوهِهِمْ ذُوقُوا۟ مَسَّ سَقَرَ ﴿٤٨﴾ ﴾

(ఏ రోజున వారు తమ ముఖముల ఆధారంగా అగ్నిలోకి ఈడ్చబడతారో (ఆ రోజు) "నరకాగ్ని తాకిడి రుచిచూడండి" (అని వారితో అనబడుతుంది).) (అల్ ఖమర్:48)

నరక వాసుల మరో శిక్ష ఏమిటంటే వారికి అగ్ని దుస్తులు ధరింప చేయడం జరుగుతుంది:

﴿ فَٱلَّذِينَ كَفَرُوا۟ قُطِّعَتْ لَهُمْ ثِيَابٌ مِّن نَّارٍ ﴾

(అయితే అవిశ్వాసుల కోసం అగ్ని వస్త్రాలు కత్తిరించబడతాయి.) (అల్ హజ్జ్ :19)

మరియు నరకవాసుల కొరకు అగ్నితో కాల్చబడిన ఇత్తడి దుస్తులను ధరింప చేస్తారు. అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ سَرَابِيلُهُم مِّن قَطِرَانٍ ﴾

(వారి దుస్తులు గంధకంతో చేయబడిన దుస్తులై ఉంటాయి.) (ఇబ్రాహీం:50)

మరో శిక్ష ఏమిటి అంటే వారికి అగ్ని సంకెళ్లు తొడిగించడం జరుగుతుంది.

﴿ وَلَهُم مَّقَٰمِعُ مِنْ حَدِيدٍ ﴿٢١﴾ ﴾

(ఇంకా, వారి కొరకు (వారిని చితక బాదటానికి) ఇనుప సుత్తులు కూడా ఉన్నాయి.) (అల్ హజ్జ్ :21)

ఈ వాక్యంలో దీని భావం ఏమిటంటే దైవదూతల దగ్గర పెద్ద పెద్ద ఇనుప సుత్తులు ఉంటాయి దాని ద్వారా నరక పాలకుడు నరకవాసులను దానితో కొడతాడు.

17. నరకాగ్ని అల్లాహ్ దాని నుంచి మనల్ని రక్షించుగాక! అది గర్జిస్తుంది మరియు భయంకరంగా అరుస్తుంది. దీని ఆధారం అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ إِذَا رَأَتْهُم مِّن مَّكَانٍۭ بَعِيدٍ سَمِعُوا۟ لَهَا تَغَيُّظًا وَزَفِيرًا ﴿١٢﴾ ﴾

(దూరం నుంచే అది వారిని చూసినప్పుడు, ఆగ్రహంతో అది ఉడికిపోతూ, గర్జిస్తూ ఉండటాన్ని వారు వింటారు.) (అల్ ఫుర్ఖాన్:12)

నరకం హష్ర్ మైదానంలో అవిశ్వాసులను చూసినప్పుడు అది వారిని చూసి గర్జిస్తుంది. వారు ఆ గర్జన వింటారు మరియు వారు దాని తెరుచుకునే శబ్దాన్ని వింటారు, ఇవి రెండు ప్రసిద్ధ శబ్దాలు, కానీ ఇవి ఎలా ఉంటాయో అల్లాహ్ కు మాత్రమే తెలుసు. అల్లాహ్ ఈ విధంగా తెలియజేస్తున్నాడు:

﴿ إِذَآ أُلۡقُواْ فِيهَا سَمِعُواْ لَهَا شَهِيقٗا وَهِيَ تَفُورُ ۝٧ تَكَادُ تَمَيَّزُ مِنَ ٱلۡغَيۡظِۖ ﴾

(వారు అందులో పడవేయబడినప్పుడు దాని వికృత గర్జనను వారు వింటారు. అది ఉద్రేకంతో ఉడికి పోతూ ఉంటుంది.) (అల్ ముల్క్ :7-8)

18. నరకాగ్ని మండుతూ ఉంటుంది, మరియు చల్లారుతూ ఉంటుంది అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ كُلَّمَا خَبَتۡ زِدۡنَٰهُمۡ سَعِيرٗا ۝٩٧ ﴾

(అది మందగించినప్పడల్లా వారి కోసం దాన్ని రాజేస్తూ ఉంటాం.) (అల్ ఇస్రా:97)

19. నరకాన్ని భర్తీ చేస్తాను అని అల్లాహ్ తఆల వాగ్దానం చేసి ఉన్నాడు, అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ وَلَٰكِنۡ حَقَّ ٱلۡقَوۡلُ مِنِّي لَأَمۡلَأَنَّ جَهَنَّمَ مِنَ ٱلۡجِنَّةِ وَٱلنَّاسِ أَجۡمَعِينَ ۝١٣ ﴾

(అయితే, "నేను నరకాన్ని జిన్నులతోనూ, మనుషులతోనూ తప్పకుండా నింపుతాను" అన్న నా మాట నిజమయింది.) (అల్ సజ్దహ్:13)

అల్లాహ్ ఖురాన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్షింప చేయుగాక ,ఆయన వివేకం తో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే భాగ్యం ప్రసాదించుగాక, అల్లాహ్ మనందరిని క్షమించుగాక, మీరు కూడా అల్లాహ్ ను క్షమాపణ వేడుకోండి నిశ్చయంగా ఆయన (తౌబా) పాశ్చాత్తాపం చెందే వారిని తప్పక మన్నిస్తాడు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత:

20. ఓ అల్లాహ్ దాసులారా! అల్లాహ్ తో భయపడండి మరియు నరకం కూడా ఒక సృష్టి అది ఇప్పటికీ ఉంది దీని ఆధారం అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ وَٱتَّقُواْ ٱلنَّارَ ٱلَّتِيٓ أُعِدَّتۡ لِلۡكَٰفِرِينَ ١٣١ ﴾

(అవిశ్వాసుల కొరకు సిద్ధం చేయబడిన నరకాగ్నికి భయపడండి.) (ఆలె ఇమ్రాన్:131)

హదీసు ద్వారా దీని ఆధారం ఏమిటంటే; మహాప్రవక్త సల్లలాహు అలైహి వసల్లం వారు ప్రవచించారు; నేను "అమ్ర్ బిన్ లుహై" ని నరకంలో ప్రేగులను ఈడ్చుకుంటూ పోవటాన్ని చూశాను, ఎందుకంటే మొదటగా ఇబ్రాహీం ధర్మం లో మార్పు చేర్పులు చేసింది ఇతనే మరియు విగ్రహారాధన ప్రారంభించింది కూడా ఇతనే. (బుఖారి ముస్లిం)

అదేవిధంగా ప్రవక్త వారు ఒక స్త్రీ పిల్లిని చంపడం వల్ల నరక శిక్ష అనుభవిస్తూ చూశారు ఆమె ఒక పిల్లిని కట్టివేసింది దానికి తినడానికి త్రాగడానికి ఏమి పెట్టలేదు కనీసం దాన్ని వదిలిపెట్టను లేదు. .(బుఖారి ముస్లిం)

ఓ అల్లా దాసులారా 20 విషయాలు మీముందు తెలియజేయడం జరిగింది నరకం గురించి నరక వాసుల గురించి విశ్వాసం తీసుకురావడం తప్పనిసరి. మరియు ప్రతి ఒక్కరు దీనిని గుర్తు చేసుకుంటూ ఉండాలి మరియు దీని నుంచి రక్షణ కొరకు పాపాల నుండి దూరంగా ఉండాలి, ఇందులో ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదు.

سُبۡحَٰنَ رَبِّكَ رَبِّ ٱلۡعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلۡمُرۡسَلِينَ وَٱلۡحَمۡدُ لِلَّهِ رَبِّ ٱلۡعَٰلَمِين

అంశము :అంతిమ దినం పై విశ్వాసం యొక్క ఆవస్యకతలు- 6

(ప్రళయ దిన సన్నివేశాలు)

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

అన్నిటికంటే ఉత్తమమైనమాట అల్లాహ్ మాట, మరియు అందరికంటే ఉత్తతమైనపద్దతి ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లమ్ వారి పద్దతి. అన్నిటికంటే నీచమైనది ఇస్లాంలో క్రొత్తగా సృష్టించబడివి. బిద్అత్ కార్యకలాపాలు మరియు ఇస్లాంలో క్రొత్తగా సృష్టించబడిన ప్రతికార్యము బిద్అత్ క్రిందికే వస్తుంది మరియు ప్రతిబిద్అత్ మార్గభ్రష్టత్వము మరియు ప్రతి మార్గభ్రష్టత్వము నరకములోకి తీసుకువెళ్ళేదే.

ఓ ముస్లింలారా! అల్లాహ్ తో భయపడండి ఎల్లవేళలా ఆయన దైవ భీతిని కలిగి ఉండండి మనసులో ఆయన భయాన్ని సజీవంగా ఉంచండి ఆయనకు విధేయత చూపండి మరియు అవిధేయత నుంచి దూరంగా ఉండండి మరియు తెలుసుకోండి అల్లాహ్ తన ధర్మస్థాపనలో తన లిఖించినటువంటి విధిరాతలో మరియు శిక్షించడంలో ప్రతిఫలం ప్రసాదించడంలో ఆయన ఎంతో వివేకవంతుడు మరియు అల్లాహ్ తఆల యొక్క వివేకం ఏమిటంటే ఆయన తన సృష్టి కొరకు అంతిమ దినాన్ని నియమించాడు ఆ రోజున ఆయన సమస్త సృష్టి రాశులకు తమ ఆచరణ యొక్క ప్రతిఫలాన్ని ప్రసాదిస్తాడు ఈ విషయాన్ని ప్రవక్తల ద్వారా తన దాసులకు చేరవేశాడు అల్లాహ్ ఇలా అంటున్నాడు.

﴿ أَفَحَسِبْتُمْ أَنَّمَا خَلَقْنَٰكُمْ عَبَثًا وَأَنَّكُمْ إِلَيْنَا لَا تُرْجَعُونَ ﴿١١٥﴾ ﴾

("మేము మిమ్మల్ని ఏదో ఆషామాషీగా (అర్థరహితంగా) పుట్టించామనీ, మీరు మా దగ్గరకు మరలిరావటం అనేది జరగని పని అని అనుకున్నారా?) (అల్ మూమినూన్:115)

ఓ విశ్వాసులారా! గడిచిన ఖుత్బాలో మనం అంతిమ దినంపై విశ్వాసంలో భాగంగా శంఖం పూరించడం, ప్రళయ సూచనలు, సృష్టి పునరుత్థాన, ప్రజలు హష్ర్ మైదానంలో సమీకరించబడటం, లెక్కల పత్రము శిక్ష ప్రతిఫలం గురించి స్వర్గం గురించి మరియు నరకం గురించి తెలుసుకున్నాం ఈ రోజు మనం ప్రళయ దినాన జరిగే కొన్ని సన్నివేశాల గురించి తెలుసుకుందాం.

1. అంతిమ దినాన్ని విశ్వసించడంలో ప్రళయ దినాన జరిగే సన్నివేశాలను విశ్వసించడం కూడా ఉంది. ఈ సన్నివేశాలలో ఒకటి మనిషి కర్మలు గాలిలో ఎగురుతాయి ప్రజలు వాటిని తమ చేతులతో పొందుతారు కొంతమంది కుడి చేతితో కర్మలను తీసుకుంటారు, వీరు సరియైన మార్గానికి కట్టుబడి ఉన్నవారు. కొంతమంది ఎడమ చేతితో తీసుకుంటారు వీరు అవిశ్వాసులు. మరియు విశ్వాసులు ఆనందంగా తమ కర్మల పత్రాన్ని పొందుతారు. ఈ విషయాన్ని అల్లాహ్ ఇలా తెలియజేస్తున్నాడు:

﴿ فَأَمَّا مَنْ أُوتِىَ كِتَٰبَهُۥ بِيَمِينِهِۦ فَيَقُولُ هَآؤُمُ ٱقْرَءُوا۟ كِتَٰبِيَهْ ﴿١٩﴾ إِنِّى ظَنَنتُ أَنِّى مُلَٰقٍ حِسَابِيَهْ ﴿٢٠﴾ فَهُوَ فِى عِيشَةٍ رَّاضِيَةٍ ﴿٢١﴾ فِى جَنَّةٍ عَالِيَةٍ ﴿٢٢﴾ قُطُوفُهَا دَانِيَةٌ ﴿٢٣﴾ كُلُوا۟ وَٱشْرَبُوا۟ هَنِيٓـًٔۢا بِمَآ أَسْلَفْتُمْ فِى ٱلْأَيَّامِ ٱلْخَالِيَةِ ﴿٢٤﴾ ﴾

(మరి ఎవరి కర్మల పత్రం అతని కుడి చేతికి ఇవ్వబడుతుందో అతనంటాడు : "ఇదిగో, నా కర్మల పత్రాన్ని చదవండి."నాకు నా లెక్క లభించనున్నదన్న గట్టి నమ్మకం నాకుండేది."మరి అతను మనసు మెచ్చిన భోగ జీవితం గడుపుతూ

ఉంటాడు. ఉన్నతమైన స్వర్గ వనంలో! దాని పండ్లు అతి సమీపంలో వ్రేలాడుతూ ఉంటాయి. "గత కాలంలో మీరు చేసుకున్న కర్మలకు ప్రతిఫలంగా హాయిగా తినండి,త్రాగండి (అని వారితో అనబడుతుంది).) (అల్ హాఖ్ఖా:19-24)

కానీ అవిశ్వాసి మాత్రం తన ఎడమ చేతితో' వెనుక నుండి తన కార్మల పుస్తకాన్ని అందుకుంటాడు. "అతను ఏ విధంగానైతే దైవ గ్రంథాన్ని వెనుక వదిలేశాడో" అతని వెనుక నుండి అతని కర్మలు కూడా అలా ఇవ్వబడతాయి, తద్వారా అతనికి పూర్తి ప్రతిఫలం లభిస్తుంది. అందువల్ల అతను దుఖం, విచారం భాదతో కర్మల పుస్తకాన్ని పట్టుకుంటాడు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఇలా చెప్పాడు:

﴿ وَأَمَّا مَنْ أُوتِيَ كِتَٰبَهُۥ بِشِمَالِهِۦ فَيَقُولُ يَٰلَيْتَنِي لَمْ أُوتَ كِتَٰبِيَهْ ﴿٢٥﴾ وَلَمْ أَدْرِ مَا حِسَابِيَهْ ﴿٢٦﴾ يَٰلَيْتَهَا كَانَتِ ٱلْقَاضِيَةَ ﴿٢٧﴾ مَآ أَغْنَىٰ عَنِّي مَالِيَهْ ﴿٢٨﴾ هَلَكَ عَنِّي سُلْطَٰنِيَهْ ﴿٢٩﴾ ﴾

(ఇక ఎవరి కర్మల చిట్టా అతని ఎడమ చేతికి ఇవ్వబడుతుందో అతను ఇలా అంటాడు: "అయ్యో! నా కర్మల పత్రం నాకివ్వబడకుండా ఉంటే...."నా లెక్కేమిటో నాకసలు తెలియకుండా ఉంటే ఎంత బావుండేది! " అయ్యో! ఆ చావే (నా వ్యవహారాన్ని) తేల్చేసి ఉంటే బాగుండేదే! నా ధనం నాకేమాత్రం అక్కరకు రాలేదు. "నా అధికారం కూడా నా నుండి చేజారిపోయిందే!" (అని బాధపడతాడు).) (అల్ హాఖ్ఖా:25-29)

మరోచోట ఇలా తెలియజేశాడు:

﴿ وَأَمَّا مَنْ أُوتِيَ كِتَٰبَهُۥ وَرَآءَ ظَهْرِهِۦ ﴿١٠﴾ فَسَوْفَ يَدْعُواْ ثُبُورًا ﴿١١﴾ وَيَصْلَىٰ سَعِيرًا ﴿١٢﴾ إِنَّهُۥ كَانَ فِيٓ أَهْلِهِۦ مَسْرُورًا ﴿١٣﴾ إِنَّهُۥ ظَنَّ أَن لَّن يَحُورَ ﴿١٤﴾ بَلَىٰٓ إِنَّ رَبَّهُۥ كَانَ بِهِۦ بَصِيرًا ﴿١٥﴾ ﴾

(మరెవరి కర్మల పత్రం అతని వీపు వెనుక నుండి ఇవ్వబడుతుందో అతను చావు కోసం కేకలు వేస్తాడు. మరి (అతను) మండే నరకాగ్నిలోకి ప్రవేశిస్తాడు. ఈ వ్యక్తి

(ఇహలోకంలో) తన వారి మధ్య తెగ సంబరపడేవాడు. తానెన్నటికీ (అల్లాహ్ వద్దకు) తిరిగి పోనని తలపోసేవాడు. ఎందుకు పోడు?! నిజానికి అతని ప్రభువు అతన్ని బాగా గమనిస్తూనే ఉండేవాడు.) (అల్ ఇన్ షిఖాఖ్:10-15)

2. ఓ విశ్వాసులారా! ప్రళయ దినాన జరిగే మరో సన్నివేశం ఏమిటంటే; నరకం వెన్ను భాగంలో వంతెన ఏర్పాటు చేయబడుతుంది, ప్రజలు దాని మీదుగా వెళతారు, అందరికంటే ముందు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి ఉమ్మత్ దాని మీదుగా వెళతారు, అది జారుడు ప్రదేశం; అంటే దాని మీద పాదాలు జారిపోతాయి స్థిరంగా ఉండవు, దానికి పెద్ద పెద్ద గట్టి ముళ్ళు ఉంటాయి, వాటిలో వంకరగా ఉండే ఒక ముల్లు ఉంటుంది, "నజ్ద్‌లో పెరిగే సదన్ చెట్టు" ముల్లుగా దానిని పేర్కొనడం జరుగుతుంది.

ఆరోజు ఆ వంతెన పై మూడు రకాల వ్యక్తులు ప్రయాణిస్తారు క్షేమంగా దాటేవారు, గాయాలపాలై దాటేవారు, మరియు నరకానికి ఆహుతి అయ్యేవారు,

మొదటి వర్గం వారు; దాని ముళ్ళు మరియు కొంకెల నుండి రక్షింపబడతారు, వారికి గాయాలు తగలవు మరియు వారు ఆ ముళ్ళలో చిక్కుకోరు' వారు అల్లాహ్ కు విధేయత చూపే వారై ఉంటారు, అవిధేత నుండి దూరంగా ఉండి, పరిపూర్ణమైన విశ్వాసం కలిగిన వ్యక్తులు' వీరే క్షేమంగా ఉండవారు.

రెండో వర్గం వారు; ఆ వంతెన పై ఉన్నటువంటి ఆ ముళ్ళ ద్వారా కొంకెల ద్వారా గాయాల పాలవుతారు కానీ అందులో పడలేరు, వారు ఆ వంతెనను దాటటంలో నెగ్గుతారు అంతేకాదు" ఆ విధంగా గాయాల పాలు అవడమే వారి యొక్క పరలోకశిక్ష ఆ తర్వాత వారికి మోక్షం లభిస్తుంది.

మూడో వర్గం వారు; వారిని ఆ వంతెన పై ఉన్నటువంటి ముళ్ళు ఆ యొక్క కొంకెలు వారిని పట్టుకుని బలంగా నరకంలోకి విసురుతాయి, వారు ఎలాంటి విశ్వాసులు

అంటే తమ జీవితంలో ఘోరమైన పాపాలకు పాల్పడిన వారు, దాని కారణంగా నరక శిక్షకు అర్హులయ్యారు. మరియు మునాఫిక్ యొక్క పరిస్థితి కూడా ఇలానే ఉంటుంది, వారిని కూడా ఆ యొక్క కొంకెలు పట్టుకొని నరకంలోకి విసిరిస్తాయి అల్లాహ్ యొక్క శరణు.

కానీ విశ్వాసులకు వారు చేసినటువంటి పాపాల మేర వారిను శిక్షించి ఆ తర్వాత వారిని నరకం నుంచి తీయడం జరుగుతుంది, కానీ మునాఫిక్ ఎల్లకాలం ఆ నరకాగ్నిలో అట్టడుగు ప్రదేశంలోనే ఉంటాడు. ఇక అవిశ్వాసులు యొక్క పరిస్థితి ఏమిటంటే వారు పుల్ సిరాత్ వంతెన ఏర్పాటుకు ముందే వారిని నరకం వైపుకు తోలుకొని వెళ్లడం జరుగుతుంది అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ وَسِيقَ ٱلَّذِينَ كَفَرُوٓاْ إِلَىٰ جَهَنَّمَ زُمَرًا ﴾

(అవిశ్వాసులు గుంపులు గుంపులుగా నరకం వైపు తోలబడతారు.) (జుమర్:71)

మరోచోట అల్లాహ్ ఫిరోన్ గురించి ఇలా తెలియజేశారు:

﴿ يَقۡدُمُ قَوۡمَهُۥ يَوۡمَ ٱلۡقِيَٰمَةِ فَأَوۡرَدَهُمُ ٱلنَّارَۖ وَبِئۡسَ ٱلۡوِرۡدُ ٱلۡمَوۡرُودُ ٩٨ ﴾

(వాడు ప్రళయదినాన తన జాతికి సారథ్యం వహిస్తూ వస్తాడు. వారందరినీ నరకంలోకి తీసుకుపోయి నిలబెడతాడు. వారు నిలబెట్టబడే ఆ చోటు అత్యంతచెడ్డది.) (హూద్:98)

కాబట్టి వారిలో ప్రతి సమూహం నరకంలోకి ప్రవేశిస్తుంది, విగ్రహాలు, సూర్యుడు మరియు చంద్రులు వంటి దేవుళ్ళను అనుసరిస్తున్న ప్రతి సమూహం వారి దేవుడితో నరకంలోకి ప్రవేశిస్తుంది, మెరుస్తున్న ఇసుకలా వారి ముందు నరకం కనిపిస్తుంది, దాని భాగాలు ఒకదానితో ఒకటి కలిసిపోతాయి. కాబట్టి వారు ఒకదాని తర్వాత ఒకరు దానిలో పడతారు. అల్లాహ్ దాని నుండి మనలను రక్షించుగాక!

ఓ అల్లాహ్ దాసులారా! పుల్ సిరాత్ వంతెనపై ఉన్న వ్యక్తుల వేగం వారిపై ఆధారపడి ఉండదు, వారి శారీరక బలంతో సంబంధం లేదు. వారి కర్మలను బట్టి వారి ప్రయాణ వేగం ఉంటుంది, హదీసులో ఈ విధంగా తెలియ చేయబడింది' వారి కర్మలు వారిని తీసుకొని పరిగెడతాయి(ముస్లిం)

కనుక ఎవరైతే శ్రేష్టమైన మరియు ఉత్తమమైన ఆచరణ చేశారో' వారు వేగంగా దానిని దాటుతారు, కొందరు కనురెప్ప పాటి సమయంలో దాటగలుగుతారు, మరికొందరు మెరుపు వేగంగా దాటుతారు, మరికొందరు గాలిలా వేగంగా దాటుతారు, మరికొందరు పక్షుల్లా, మరికొందరు రౌతుల, మరికొందరు పరిగెత్తే మనిషిలా, చివరికి ఒకొక మనిషి దానిమీద ఈడ్చుకుంటూ ఈడ్చుకుంటూ నెమ్మదిగా దాటుతాడు, మరియు ఎవరి ఆచరణలైతే చెడ్డవై ఉంటాయో వారు బహు నెమ్మదిగా దాటే ప్రయత్నం చేస్తారు. ఒకవేళ వారు నరక వాసి అయితే దాని మీద ఉన్న కుక్కేములు పట్టుకొని వారిని నరకంలో పడవేస్తాయి.(బుఖారి ముస్లిం)

3. ఓ విశ్వాసులారా! ప్రళయ దిన దృశ్యాలలో మరొకటి ఏమిటంటే' కొంతమంది విశ్వాసులను స్వర్గం మరియు నరకం మధ్య ఉన్న ఒక వంతెన పై నిలిపివేస్తారు. ఆరోజున కొంతమంది విశ్వాసులను నరక శిక్ష అనుభవించిన తర్వాత వారిని తీసి ఆ స్వర్గనరకాల మధ్య ఉన్న వంతెనపై ఉంచుతారు దీనికి కారణం వారి హృదయాలలో ఉన్నటువంటి కుళ్ళు, కుతంత్రాలు అసూయ, ఈర్ష ద్వేషాలు, నుండి శుభ్రపరచబడటానికి ఆ విధంగా హృదయాలు శుద్ధి చేయబడిన తర్వాత వారిని స్వర్గంలోకి ప్రవేశింపచేస్తారు. ఇమామ్ బుఖారి (రహి) గారు అల్లాహ్ యొక్క ఈ వాక్యం ﴿ وَنَزَعۡنَا مَا فِي صُدُورِهِم مِّنۡ غِلٍّ ﴾ యొక్క వివరణలో అబూ సయీద్ ఖుద్రి (రజి) కథనాన్ని ఉల్లేఖించారు. విశ్వాసులు నరకం నుండి విముక్తి పొందిన తర్వాత వారు స్వర్గం మరియు నరకం మధ్య ఒక వంతెన వద్ద ఆపివేయబడతారు, అప్పుడు ఎవరైతే ఈ ప్రపంచంలో వారు ఒకరిపై ఒకరు అన్యాయం చేసుకొని ఉన్నారో, ఆ

అన్యాయానికి వారు ప్రతీకారం తీర్చుకుంటారు, ఆ తరువాత వారు శుద్ధి చేయబడినప్పుడు స్వర్గానికి వెళ్ళడానికి అనుమతించ బడతారు. (ముహమ్మద్ ప్రాణం ఎవరి చేతిలో ఉందో ఆయన సాక్షిగా చెప్తున్నాను)! "స్వర్గవాసులలోని ప్రతి ఒక్కరు ఈ ప్రపంచంలోని అతని ఇంటితో పోలిస్తే స్వర్గంలోని అతని స్థానం గురించి ఎక్కువగా తెలిసినవాడై ఉంటాడు". (బుఖారి)

ఇబ్నే తైమియా (ర) తెలియజేస్తున్నారు; "చెడు మరియు అపరిశుద్ధ ఆత్మలకు పరిశుభ్రమైనటువంటి స్వర్గంలో ప్రవేశించడం ఎంత మాత్రము తగదు' ఎందుకంటే అక్కడ ఎటువంటి చెడు మరియు అపరిశుభ్రత ఉండదు".(ఫతావా)

అల్లాహ్ ఖుర్ఆన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్షింప చేయుగాక ,ఆయన వివేకం తో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే భాగ్యం ప్రసాదించుగాక ,అల్లాహ్ మనందరిని క్షమించుగాక, మీరు కూడా అల్లాహ్ ను క్షమాపణ వేడుకోండి' నిశ్చయంగా ఆయన (తౌబా) పాశ్చాత్తాపం చెందే వారిని తప్పక మన్నిస్తాడు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత:

4. అల్లాహ్ మీపై కరుణించు గాక మీరు తెలుసుకోండి ప్రళయ దినం రోజున జరిగే దృశ్యాలను మరొకటి ఏమిటంటే; ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం (పెద్ద సిఫారసు గురించి) ముందు మనం తెలుసుకుని ఉన్నాం! అది కాకుండా మరో నాలుగు విధాల సిఫారసులు కూడా ఉంటాయి.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి మొదటి సిఫారసు విశ్వాసులకు స్వర్గ ప్రవేశం కల్పించుటకు ఉంటుంది. స్వర్గవాసులు స్వర్గ ప్రవేశానికి ద్వారం దగ్గరకు వెళ్లినప్పుడు' ద్వారాలు మూయబడి ఉంటాయి అప్పుడు నేను స్వర్గం తలుపు దగ్గరకు

వస్తాను. తలుపు తెరవమంటాను. నీవు ఎవరివీ? అని అక్కడ ఉండే నిర్వాహకుడు నన్ను ప్రశ్నిస్తాడు. నేను ముహమ్మద్ నీ అని అంటాను. తరువాత అతను: "నీకంటే ముందు (స్వర్గం తలుపును) ఎవరికీ తెరవకూడదనీ నాకు ఆజ్ఞాపించబడింది" అని అంటాడు (ముస్లిం)

అనస్ బిన్ మాలిక్ కథనం ప్రకారం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఇలా తెలియజేశారు; ప్రళయ దినం రోజున అందరికంటే ముందు సిఫారసు చేసే వాడిని నేనే అయ్యుంటాను, మరియు అందరి ప్రవక్తల కంటే ఎక్కువ అనుచర సమాజం నాదే అయి ఉంటుంది.(ముస్లిం)

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి రెండవ సిఫారసు; ఎవరి లెక్క అయితే తీసుకోబడదో వారి కొరకు అయి ఉంటుంది. దీని ఆధారం: అబూ హురైరా (రజి) కథనం ప్రకారం సిఫారసు యొక్క హదీసులో తెలియచేయబడింది "ఓ మహమ్మద్ నీవు నీ ఉమ్మత్ లోని లెక్క తీసుకోబడనటువంటి వారిని స్వర్గం యొక్క కుడివైపు ఉన్న ద్వారం నుంచి స్వర్గంలోకి ప్రవేశింప చేయండి".(బుఖారి)

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సిఫారసు పాపాత్ములైన విశ్వాసులను నరకం నుంచి వారిని కాపాడుటకై ఉంటుంది. దీని ఆధారం ప్రవక్త సల్లల్లాహు వారి దేశ ఇలా తెలియజేశారు; ప్రతి ప్రవక్త కొరకు అల్లాహ్ ఒక దుఆను ప్రత్యేకించాడు, కానీవారు ఈ ప్రపంచంలోనే వినియోగించుకున్నారు, కానీ నేను నా దుఆను నా ప్రజల కొరకు ప్రళయ దినాన అల్లాహ్ వద్ద సిఫారసు కోరుకునేందుకు భద్రపరుచుకున్నాను.(బుఖారి ముస్లిం)

అదేవిధంగా మరో హదీసులో కూడా ప్రవక్త గారు తెలియజేశారు; "నా ఉమ్మత్ లో నా సిఫారసు పెద్ద పాపాలకు గురికాబడిన వారి కొరకు ఉంటుంది".(తిర్మిజి)

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి సిఫారసు బాబాయ్ అయిన అబూ తాలిబ్ యొక్క శిక్ష తగ్గించుట కొరకై ఉంటుంది, ఎందుకంటే ఆయన ప్రవక్తను నమ్మేవాడు

మరియు ఆయన రక్షణకై ఉండేవాడు. అబ్బాస్ బిన్ అబ్దుల్ ముత్తలిబ్ (రజి) గారు ప్రవక్త సల్లలాహు అలైహి వ సల్లం వారిని తమ బాబాయి గురించి అడిగారు. ఆయన మిమ్మల్ని సమర్థించాడు కదా! మరియు అవిశ్వాసుల వేధింపుల నుండి రక్షించాడు కదా! మీకు మద్దతుని ఇచ్చాడు కదా! దీని ద్వారా ఆయనకు ఏమన్నా లాభం అవుతుందా, అప్పుడు ప్రవక్త ఇలా తెలియజేశారు; "ఆయన తన చీలమండల వరకు తేలికపాటి అగ్నిలో ఉన్నాడు. నేను లేకుంటే ఆయన అగ్ని దిగువన ఉండేవాడు".(బుఖారి ముస్లిం)

ఓ అల్లాహ్ దాసులారా! ప్రళయ దినం రోజున జరిగే నాలుగు సన్నివేశాలు ఇవి మనిషి కర్మలు గాలిలో ఎగురుతాయి, నరకం యొక్క వెన్ను పై (పుల్ సిరాత్) నిర్మించడం జరుగుతుంది, మరియు స్వర్గ నరకాల మధ్య వంతెన పై కొంతమంది విశ్వాసులను ఉంచడం జరుగుతుంది, మరియు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు చేసే ప్రళయ దినాన జరిగే ఐదు సిఫారసులు.

ఓ అల్లాహ్ మాకు మా ప్రవక్త యొక్క సిఫారసు పొందే భాగ్యాన్ని ప్రసాదించు.

سُبْحَٰنَ رَبِّكَ رَبِّ ٱلْعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلْمُرْسَلِينَ وَٱلْحَمْدُ لِلَّهِ رَبِّ ٱلْعَٰلَمِين

అంశము: అంతిమ దినం పై విశ్వాసం యొక్క ఆవస్యకతలు- 7

(ప్రళయ దినాన జరిగే సిఫారసులు)

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

అన్నిటికంటే ఉత్తమమైనమాట అల్లాహ్ మాట, మరియు అందరికంటే ఉత్తతమైనపద్దతి ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లమ్ వారి పద్దతి. అన్నిటికంటే నీచమైనది ఇస్లాంలో క్రొత్తగా సృష్టించబడివి. మరియు ఇస్లాంలో క్రొత్తగా సృష్టించబడిన ప్రతికార్యము బిద్అత్ క్రిందికే వస్తుంది మరియు ప్రతి బిద్అత్ మార్గభ్రష్టత్వము మరియు ప్రతి మార్గభ్రష్టత్వము నరకములోకి తీసుకువెళ్ళేదే.

ఓ ముస్లింలారా! అల్లాహ్ తో భయపడండి ఎల్లవేళలా ఆయన దైవ భీతిని కలిగి ఉండండి మనసులో ఆయన భయాన్ని సజీవంగా ఉంచండి ఆయనకు విధేయత చూపండి మరియు అవిధేయత నుంచి దూరంగా ఉండండి మరియు తెలుసుకోండి అల్లాహ్ తన ధర్మస్థాపనలో తన లిఖించినటువంటి విధిరాతలో మరియు శిక్షించడంలో ప్రతిఫలం ప్రసాదించడంలో ఆయన ఎంతో వివేకవంతుడు మరియు అల్లాహ్ తఆల యొక్క వివేకం ఏమిటంటే ఆయన తన సృష్టి కొరకు అంతిమ దినాన్ని నియమించాడు ఆ రోజున ఆయన సమస్త సృష్టి రాశులకు తమ ఆచరణ యొక్క ప్రతిఫలాన్ని ప్రసాదిస్తాడు ఈ విషయాన్ని ప్రవక్తల ద్వారా తన దాసులకు చేరవేశాడు అల్లాహ్ ఇలా అంటున్నాడు.

﴿ أَفَحَسِبْتُمْ أَنَّمَا خَلَقْنَٰكُمْ عَبَثًا وَأَنَّكُمْ إِلَيْنَا لَا تُرْجَعُونَ ﴿١١٥﴾ ﴾

("మేము మిమ్మల్ని ఏదో ఆషామాషీగా (అర్థరహితంగా) పుట్టించామనీ, మీరు మా దగ్గరకు మరలిరావటం అనేది జరగని పని అని అనుకున్నారా?) (అల్ మూమినూన్:115)

ఓ విశ్వాసులారా! గడిచిన ఖుత్బాలో మనం అంతిమ దినంపై విశ్వాసంలో భాగంగా శంఖం పూరించడం, ప్రళయ సూచనలు, సృష్టి పునరుత్థాన, ప్రజలు హష్ర్ మైదానంలో సమీకరించబడటం, లెక్కల పత్రము, శిక్ష ప్రతిఫలం గురించి స్వర్గం గురించి మరియు నరకం గురించి ప్రళయ దినాన జరిగే కొన్ని సన్నివేశాల గురించి తెలుసుకున్నాం. ఈ రోజు మనం ప్రళయ దినం రోజున జరిగే విభిన్న సిఫారసుల గురించి తెలుసుకుందాం.

ఓ అల్లాహ్ దాసులారా! ప్రళయ దినాన జరిగే సన్నివేశాలలో ఒకటి సిఫారసు చేసేవారు అర్హుల కొరకు తప్పకుండా సిఫారసు చేస్తారు. సిఫారసు చేసేవారు ఆరు రకాలు: ప్రవక్తలు, విశ్వాసులు, వీరమరణం పొందిన వారు, యుక్త వయస్సు చేరుకొని పిల్లలు, దైవదూతలు, ఖుర్ఆన్.

1. ప్రవక్తల సిఫారసు విశ్వాసుల కొరకు; తమను విశ్వసించిన విశ్వాసులను నరకం నుంచి రక్షించుటకై దైవ ప్రవక్తలు సిఫారసు చేస్తారు. దీని ఆధారం జాబిర్ (రజి) కథనం ప్రకారం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేశారు; "స్వర్గవాసులు స్వర్గంలో నరకవాసులు నరకంలో ప్రవేశించిన తర్వాత అప్పుడు ప్రవక్త వారు సిఫారసు కొరకు నిలబడతారు, అప్పుడు అల్లాహ్' ఇలా అంటాడు ఓ ప్రవక్తా! "వెళ్ళు నువ్వు ఎవరిని గుర్తుపడతావో వారిని నరకం నుంచి బయటకు తీయు" అప్పుడు ప్రవక్త వారిని నరకం నుంచి బయటకు తీస్తారు, ఆ సందర్భంలో వారు నల్లని బూడిదలాగా ఉన్నటువంటి స్థితిలో బయటకు వస్తారు. ఆ తర్వాత

వారిని ఒక సెలయేరులో వేయబడతారు, దానిని "జీవజలము" అంటారు వారు ఆ జలములో నుండి విత్తనము నుండి మొక్క మొలిచే విధంగా వారు లేస్తారు. ఆ తర్వాత ప్రవక్త వారు మరోమారు సిఫారసు చేస్తారు, అప్పుడు అల్లాహ్ అంటాడు ఓ ప్రవక్తా ఎవరి హృదయంలో నైతే గోధుమ గింజంత విశ్వాసం ఉందో వారిని నరకం నుంచి బయటకు తీయండి, ఆ తర్వాత కొంతమంది ఆ నరకం నుంచి బయటపడతారు మరల ప్రవక్త వారు సిఫారసు చేస్తారు అప్పుడు అల్లాహ్ ఇలా అంటాడు వెళ్ళండి ఎవరి హృదయంలో నైతే ఆవగింజంత విశ్వాసం ఉందో వారిని కూడా నరకం నుంచి తీయండి.(బుఖారి)

ఇతర ప్రవక్తలు కూడా విశ్వాసుల కొరకు వారిని నరకం నుంచి కాపాడుటకై సిఫారసు చేస్తారు దీని ఆధారం హుజైఫా (రజి) కథనం ప్రకారం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేశారు "ఇబ్రహీం ప్రవక్త ప్రళయ దినం రోజున ఇలా అంటాడు ఓ నా ప్రభువా! అల్లాహ్ ఇలా అంటాడు ఓ ఇబ్రహీం చెప్ప ఏం కావాలి? ఇబ్రహీం ప్రవక్త ఇలా అంటారు ఓ అల్లాహ్ నువ్వు నా సంతానాన్ని నరకంలో వేశావు, అప్పుడు అల్లాహ్ ఇలా అంటాడు ఎవరి హృదయంలో నైతే ఆవగింజంత విశ్వాసం ఉందో వారిని ఆ నరకం నుంచి తీయండి. (ఇబ్నే హిబ్బాన్)

2. ఓ అల్లాహ్ దాసులారా! ప్రళయ దినం రోజున జరిగేటువంటి సిఫారసులలో రెండవ రకం ఏమిటంటే: "స్వర్గంలో ఉన్న విశ్వాసులు తమ నరకంలో ఉన్నసోదరుల విముక్తి కొరకు సిఫారసు చేస్తారు" దీని ఆధారం అబూ సయీద్ అల్ ఖుద్రీ (రజి) కథనం ప్రకారం ప్రవక్త గారు ఇలా తెలియజేశారు....." విశ్వాసులు మోక్షం పొందిన తర్వాత (నా ప్రాణం ఎవరి చేతిలో ఉందో ఆయన సాక్షిగా చెబుతున్నాను!) విశ్వాసులు ప్రళయ దినం రోజున తమ సోదరుల నరక విముక్తి కొరకు ప్రాధేయపడినంతగా వారు అల్లాహ్ ముందు తమ హక్కులను పొందటానికి కూడా అంత ప్రాధేయపడరు". విశ్వాసులు ఇలా అంటారు ఓ మా ప్రభువా ఈ మా

సోదరులు కూడా మాతో పాటు నమాజ్ చదివిన వారే, ఉపవాసాలు ఉన్నవారే, మాతో పాటు పుణ్యకార్యాలలో పాలుపంచుకున్న వారే, కనుక వారికి కూడా నరకం నుంచి విముక్తి ప్రసాదించు. అప్పుడు అల్లాహ్ ఇలా అంటాడు వెళ్ళండి మీరు ఎవరినైతే గుర్తుపడతారో వారిని నరకం నుంచి బయటకు తీయండి అప్పుడు అల్లాహ్ వారి ముఖాలను నరకం పై నిషేధిస్తాడు. అయితే వారు చాలా మందిని నరకం నుంచి బయటకు తీస్తారు అందులో చీలమండలం మరియు మోకాళ్ల వరకు అగ్ని చేరుకున్నవారు ఎక్కువగా ఉంటారు, అప్పుడు వారు అంటారు ఓ మా ప్రభువా! నువ్వు చెప్పిన వారిలో మేము ఒక్కరిని కూడా అందులో మిగల్చలేదు అప్పుడు అల్లాహ్ మరలా ఇలా అంటాడు' వెళ్ళండి ఎవరి హృదయంలో నైతే ఒక దినార్ అంత విశ్వాసం ఉందో వారిని కూడా బయటకు తీయండి. అప్పుడు వారు మరలా వచ్చి ఇలా అంటారు ఓ మా ప్రభువా! నువ్వు చెప్పిన వారిలో మేము ఒక్కరిని కూడా ఆ నరకంలో మిగల్చలేదు అల్లాహ్ తఆల మళ్లీ ఇలా అంటాడు వెళ్ళండి ఎవరి హృదయంలో నైతే సగం దీనార్ అంత విశ్వాసం ఉంటుందో వారిని కూడా నరకం నుండి బయటకు తీయండి వారు మరల అదే విధంగా చేస్తారు, అలాంటి వారందరినీ నరకం నుంచి బయటికి తీస్తారు మరియు ఇలా అంటారు ఓ మా ప్రభువా! నువ్వు చెప్పిన వారిలో మేము ఒక్కరిని కూడా అందులో మిగల్చలేదు. అప్పుడు అల్లాహ్ తఆల మళ్లీ ఇలా అంటాడు, ఎవరి హృదయం లోనైతే ఆవగింజంత విశ్వాసం ఉందో వారిని కూడా నరకం నుంచి బయటకు తీయండి' అప్పుడు వారు చాలామంది ని నరకం నుంచి బయటకు తీస్తారు అప్పుడు వారు ఇలా అంటారు ఓ మా ప్రభువా! మేము ఏ ఒక్క మంచి వాడిని కూడా అందులో వదిలిపెట్టలేదు. ఈ హదీసు తెలియపరిచిన తర్వాత ఉల్లేకుడు అయినా అబూ సయీద్ ఇలా అన్నారు ఒకవేళ ఈ విషయంలో మీరు నన్ను నమ్మకపోతే అల్లాహ్ యొక్క ఈ వాక్యాన్ని పఠించండి.

﴿ إِنَّ ٱللَّهَ لَا يَظۡلِمُ مِثۡقَالَ ذَرَّةٖۖ وَإِن تَكُ حَسَنَةٗ يُضَٰعِفۡهَا وَيُؤۡتِ مِن لَّدُنۡهُ أَجۡرًا عَظِيمٗا ٤٠ ﴾

(అల్లాహ్ ఎవరికీ రవ్వంత అన్యాయం చేయడనేది నిశ్చయం. సత్కార్యం ఉంటే ఆయన దాన్ని రెట్టింపు చేస్తాడు. అంతేకాదు, తన వద్దనున్న దానిలో నుంచి గొప్ప ప్రతిఫలాన్ని ఒసగుతాడు.) (అల్ నిసా:40) (బుఖారి ముస్లిం)

3. ఓ అల్లాహ్ దాసులారా! ప్రళయ దినం రోజున జరిగేటువంటి సిఫారసులలో మూడో రకం సిఫారసు ఏమిటంటే: దైవదూతలు పాపాత్ములైన విశ్వాసుల గురించి నరకం నుంచి విముక్తి కొరకు సిఫారసు చేస్తారు. అప్పుడు అల్లాహ్ ఎటువంటి సిఫారసు లేకుండా తన దయ మరియు కారుణ్యంతో ఎన్నో వర్గాలను నరకం నుంచి కాపాడుతాడు, అన్ని సిఫారసులు అయిపోయిన తర్వాత అల్లాహ్ ఇలా అంటాడు; "దైవదూతల సిఫారసు చేశారు, ప్రవక్తలు సిఫారసు చేశారు, విశ్వాసులు కూడా సిఫారసు చేశారు ఇప్పుడు కేవలం కరుణామయుడు అయినటువంటి సృష్టికర్త ఒక్కడే మిగిలాడు" ఇప్పుడు నా సిఫారసు మిగిలి ఉంది. అప్పుడు' ఆయన నరకంలో నుండి ఒక పిడికిలి మందిని అసలు తమ జీవితాల్లో మంచి చేయనీ వ్యక్తులను తీస్తాడు వారు కాలిపోయిన నల్లటి బొగ్గు మాదిరిగా ఉంటారు, వారిని స్వర్గం ఒడ్డున ఉన్న సెలయేరు జీవజలములో వేయడం జరుగుతుంది అప్పుడు వారు దాని నుంచి ఏ విధంగానైతే విత్తనం నుంచి మొక్క బయటకి వస్తుందో ఆ విధంగా వారు బయటకు వస్తారు. (బుఖారి ముస్లిం)

జాబిర్ (రజి) గారి కథనం ప్రకారం మరో హదీసులో వస్తుంది అల్లాహ్ ఈ విధంగా అంటాడు; "ఇప్పుడు నేను నా జ్ఞానము మరియు నా కారుణ్యంతో నరకం నుంచి కొందరిని తీస్తాను' అయితే ఎంతమందినైతే విశ్వాసులు నరకాగ్ని నుంచి బయటకు తీశారో వారి కంటే ఎన్నో రెట్లు అల్లాహ్ తఆల జనులను నరకం నుంచి బయటకు తీస్తాడు "మరియు వారి మెడ పైన లిఖింపజేస్తాడు" (వీరు అల్లాహ్ విడిపించినటువంటి వారు అని) ఆ తర్వాత వారిని స్వర్గంలోకి ప్రవేశింప చేయడం జరుగుతుంది. (అహ్మద్)

4. ఓ అల్లాహ్ దాసులారా! ప్రళయ దినం రోజున జరిగేటువంటి సిఫారసులలో నాలుగో రకం సిఫారసు ఏమిటంటే షహీదులు తమ విశ్వాస సోదరుల కొరకు సిఫారసు చేస్తారు. దీని ఆధారం మిఖ్ దామ్ బిన్ మాదికర్బ్ (రజి) గారి హదీసు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా తెలియజేశారు; అల్లాహ్ వద్ద షహీదుల కొరకు 7 బహుమానాలు ఉన్నాయి 1. వారి రక్తపు బొట్టు పడక మునుపే వారి పాప క్షమాపణ జరుగుతుంది 2. స్వర్గంలో వారు తమ స్థానాలను చూసుకుంటారు 3.సమాధి శిక్షల నుంచి క్షేమంగా ఉంటారు 4. భయాందోళనలకు గురి అయ్యేటువంటి ఆరోజున వారు సురక్షితంగా ఉంటారు 5. వారి తలలపై గౌరవ కిరీటం ధరింప చేస్తారు దానికి ఉన్న ఒక ముత్యం ఈ భూ ప్రపంచంలో ఉన్న అన్ని వస్తువుల కంటే ఉత్తమమైనది 6. 72 మంది స్వర్గ కన్యలను ఇచ్చి వివాహం చేయడం జరుగుతుంది మరియు అతని 70 మంది బంధువుల హక్కులో. అతని సిఫారసు స్వీకరించబడుతుంది.(తిర్మజీ, ఇబ్నే మాజా)

5. అల్లాహ్ దాసులారా! ప్రళయ దినం రోజున జరిగేటువంటి సిఫారసులలో ఐదోవ రకం సిఫారసు ఏమిటంటే; యుక్త వయస్సు రాకమునుపే మరణించిన పిల్లలు తల్లదండ్రుల కొరకు సిఫారసు చేస్తారు, దీని గురించి హదీసులో (ఫరత) అనే పదం వచ్చింది. దీని అర్థం “యుక్త వయసు రాక మునుపే మరణించిన పిల్లలు” దీని ఆధారం అబూ హురైరా (రజి) కథనం ప్రకారం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేశారు; ముస్లిం తల్లిదండ్రుల పిల్లలలో నుండి ముగ్గురు యుక్త వయసుకి చేరుకోక ముందే మరణిస్తే అల్లాహ్ తఆల వారిని తన కారుణ్యంతో క్షమిస్తాడు ప్రవక్త గారు ఇలా తెలియజేశారు ఆ పిల్లలతో మీరు స్వర్గంలోకి ప్రవేశించండి అన్నప్పుడు వారంటారు ఎప్పటి వరకు అయితే నా కన్న తల్లిదండ్రులు స్వర్గంలోకి ప్రవేశించరో అప్పటి వరకు మేము స్వర్గంలోకి ప్రవేశించము, అప్పుడు వారితో అనడం జరుగుతుంది. మీరు మీ తల్లిదండ్రులతో పాటు స్వర్గంలో ప్రవేశించండి.(నసాయి)

6. ఓ అల్లాహ్ దాసులారా! ప్రళయ దినం రోజున జరిగేటువంటి సిఫారసులలో ఆరవ సిఫారసు ఏమిటంటే; ఖుర్ఆన్ విశ్వాసుల హక్కులో సిఫారసు చేస్తుంది. దీని ఆధారం అబూ ఉమామ బాహిలి (రజి) కథనం ప్రకారం ప్రవక్త సల్లలాహు అలైహి వసల్లం తెలియజేశారు; ఖుర్ఆన్ పటించండి ఎందుకంటే అది ప్రళయ దినం రోజున ఖుర్ఆన్ పఠించే వారి గురించి సిఫారసు చేస్తుంది, ప్రకాశవంతంగా ప్రకాశించే రెండు సూరాలు అల్-బఖరా మరియు ఆలి-ఇమ్రాన్‌లను పఠించండి ఎందుకంటే అవి పునరుత్థానం రోజున రెండు మేఘాలు రూపం లో వస్తాయి, అవి రెండు ఆకాశంలో ఒకే రేఖ పై ఎగురుతున్న రెండు పక్షుల వలే ఉంటాయి అవి తమ సన్నిహిత్యంలో ఉండేవారు అనగా వాటిని పఠించి వాటిపై అమలు చేసే వారికి మద్దతుగా ఉంటాయి.(ముస్లిం)

ఓ అల్లాహ్ దాసులారా! ఇవి ప్రళయ దినం రోజు జరిగేటువంటి ఆరు సిఫారసులు వీటి ద్వారానే నరకంలో వెళ్ళే విశ్వాసులకు లాభం చేకూరుతుంది, మరియు ఈ సిఫారసు ద్వారా స్వర్గ వాసులకు స్వర్గ ప్రవేశం లభిస్తుంది.

అల్లాహ్ ఖుర్ఆన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్షింప చేయుగాక ,ఆయన వివేకం తో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే భాగ్యం ప్రసాదించుగాక ,అల్లాహ్ మనందరిని క్షమించుగాక,మీరు కూడా అల్లాహ్ ను క్షమాపణ వేడుకోండి నిశ్చయంగా ఆయన (తౌబా) పాశ్చాత్తాపం చెందే వారిని తప్పక మన్నిస్తాడు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత:

ఓ అల్లాహ్ దాసులారా! అల్లాహ్ దైవ భీతి కలిగి ఉండండి. మరియు తెలుసుకోండి తెలియచేయబడినటువంటి సిఫారసులు ప్రతి ఒక్కరికి లభించవు, ఎవరైతే సిఫారసుకు కావలసినటువంటి షరతులను పాటిస్తారో వారి కొరకు మాత్రమే అల్లాహ్ తఆల సిఫారసు స్వీకరిస్తాడు. ఒకవేళ ఆ షరతులు లేకపోతే సిఫారసు రద్దు చేయబడుతుంది దీనిని (అష్ షఫా అల్ ముస్ బితహ్) అంటారు అంటే తప్పక నిరూపించబడేటువంటి సిఫారసు అని అర్థం. సిఫారసు కొరకు రెండు షరతులు ఉన్నాయి.

మొదటిది షరతు సిఫారసు చేసే వ్యక్తికి అల్లాహ్ తఆల సిఫారసు చేయటం కొరకు అనుమతించాలి. దీని ఆధారం అల్లాహ్ ఈ విధంగా తెలియజేస్తున్నాడు:

﴿ مَن ذَا ٱلَّذِى يَشۡفَعُ عِندَهُۥٓ إِلَّا بِإِذۡنِهِۦۚ ﴾

(ఆయన అనుమతి లేకుండా ఆయన సమక్షంలో సిఫారసు చేయగలవాడెవడు?) (అల్ బఖర:255)

మరోచోట ఇలా అంటున్నాడు:

﴿ وَلَا تَنفَعُ ٱلشَّفَٰعَةُ عِندَهُۥٓ إِلَّا لِمَنۡ أَذِنَ لَهُۥۚ ﴾

(ఆయన వద్ద – ఆయన అనుమతించిన వారి కొరకు తప్ప- (ఒకరి) సిఫారసు (ఇంకొకరికి) ఏమాత్రం ఉపకరించదు.) (సబా:23)

రెండవ షరతు ఎవరి కొరకు అయితే సిఫారసు చేయబడుతుందా అల్లా వ్యక్తి పట్ల సంతృప్తి చెందాలి. దీని ఆధారం అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ وَلَا يَشۡفَعُونَ إِلَّا لِمَنِ ٱرۡتَضَىٰ ﴾

(సిఫారసు వినటానికి అల్లాహ్ ఇష్టపడిన వారి విషయంలో తప్ప వారు ఎవరి గురించి కూడా సిఫారసు చేయజాలరు.) (అల్ అంబియా:28)

మరోచోట ఇలా అంటున్నాడు:

﴿ يَوۡمَئِذٖ لَّا تَنفَعُ ٱلشَّفَٰعَةُ إِلَّا مَنۡ أَذِنَ لَهُ ٱلرَّحۡمَٰنُ وَرَضِيَ لَهُۥ قَوۡلٗا ١٠٩ ﴾

(ఆ రోజు కరుణామయుడు ఎవరికయినా అనుమతించి, అతని మాటను (వినడానికి) ఇష్టపడితే తప్ప – ఎవరి సిఫారసూ చెల్లనేరదు.) (తాహా:109)

మరియు ఈ రెండు షరతులను గురించి ఒకే వాక్యంలో తెలియపరుస్తూ ఇలా అంటున్నాడు:

﴿ وَكَم مِّن مَّلَكٖ فِي ٱلسَّمَٰوَٰتِ لَا تُغۡنِي شَفَٰعَتُهُمۡ شَيۡـٔٗا إِلَّا مِنۢ بَعۡدِ أَن يَأۡذَنَ ٱللَّهُ لِمَن يَشَآءُ وَيَرۡضَىٰٓ ﴾

(ఆకాశాలలో ఎంతో మంది దైవదూతలు ఉన్నారు. కాని వాళ్ళ సిఫారసు ఏ మాత్రం పనికిరాదు. కాకపోతే అల్లాహ్ తన ఇష్టంతో, తాను కోరిన వారి విషయంలో (సిఫారసు వినడానికి) సమ్మతిస్తే అది వేరే విషయం.) (అల్ నాజ్మ్:26)

కనుక సిఫారసు కేవలం అల్లాహ్ ఎవరి పట్ల అయితే సంతృప్తి పడ్డాడో' వారి కొరకు మాత్రమే స్వీకరించబడుతుంది. దీని ఆధారం ఇబ్రహీం అలైహిస్సలాం తన తండ్రి గారి గురించి సిఫారసు చేస్తారు, కానీ అల్లాహ్ ఆ సిఫారసును స్వీకరించడు ఎందుకంటే ఆయన తండ్రి ఒక ముష్రిక్.

ఓ విశ్వాసులారా! అల్లాహ్ దాసుని పట్ల సంతృప్తి చెందాలి అంటే' అతను మొదటగా తౌహీద్ పై స్థిరంగా ఉండాలి అంటే ఆరాధనలన్నిటినీ అల్లాహ్ కొరకు మాత్రమే ప్రత్యేకించుకోవాలి. అది నమాజ్ అయిన దువా అయిన ఖుర్బానీ అయినా ఇతర ఏ మ్రొక్కుబడులైనా సరే, ఉదాహరణకు అబూ హురైరా (రజి) కథనం ప్రకారం ప్రవక్త

సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేశారు; నేను నా దుఆను ప్రళయ దినం రోజున నా ఉమ్మత్ సిఫారసు కొరకు ఆపిఉంచాను కనుక ఈ దుఆ ఈ సిఫారసు నా ఉమ్మత్ లోని ఆ ప్రతి వ్యక్తి కొరకు చేయబడుతుంది ఎవరైతే అల్లాహ్ తో పాటు ఇతరులను సాటి కల్పించనటువంటి స్థితిలో మరణిస్తాడో.(తిర్మీజీ)

మరియు ఇలాంటి ఎన్నో హదీసుల ద్వారా మనకు తెలిసే విషయం ఏమిటంటే' ప్రళయ దినాన సిఫారసు పొందాలనుకున్న వ్యక్తి తన ఆరాధనలన్నింటినీ కూడా అల్లాహ్ కొరకు మాత్రమే ప్రత్యేకించాలి, కానీ అతను అల్లాహ్ కు సాటి కల్పిస్తే అనగా ఇతరులతో దువా చేయడం, లేక వారి పేరు మీద బలి సమర్పించడం, లేక మ్రొక్కుబడులు తీర్చుకోవడం, లాంటివి ఇలాంటి వ్యక్తి కొరకు సిఫారసు చేసినప్పటికీ అది స్వీకరించబడదు మరియు సిఫారసు చేసే వ్యక్తి ప్రవక్త అయినప్పటికీ కూడా అది స్వీకరించబడదు.

ఓ అల్లాహ్! మాకు రేపు అంతిమ దినాన సిఫారసు చేసేవారి సిఫారసు పొందే భాగ్యాన్ని ప్రసాదించు.

ఓ అల్లాహ్! మేము మా స్వయానికి ఎంతో అన్యాయం చేసుకున్నాము. ఇప్పుడు నీవు గనక మాకు క్షమాభిక్ష పెట్టి, మాపై దయదలచకపోతే నిశ్చయంగా మేము నష్టపోతాము

ఓ అల్లాహ్! మాకు ఈ ప్రపంచంలో పుణ్యాన్ని పరలోకంలో సాఫల్యాన్ని ప్రసాదించు , నరక శిక్షల నుండి మమ్ములను కాపాడు . ఆమీన్

سُبْحَٰنَ رَبِّكَ رَبِّ ٱلْعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلْمُرْسَلِينَ وَٱلْحَمْدُ لِلَّهِ رَبِّ ٱلْعَٰلَمِين

అంశము: అంతిమ దినం పై విశ్వాసం యొక్క ఆవస్యకతలు- 8

(సమాధి ఉపద్రవాలు,శిక్ష మరియు అనుగ్రహాలు)

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

అన్నిటికంటే ఉత్తమమైనమాట అల్లాహ్ మాట, మరియు అందరికంటే ఉత్తతమైనపద్దతి ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లమ్ వారి పద్దతి. అన్నిటికంటే నీచమైనది ఇస్లాంలో క్రొత్తగా సృష్టించబడివి. మరియు ఇస్లాంలో క్రొత్తగా సృష్టించబడిన ప్రతికార్యము బిద్అత్ క్రిందికే వస్తుంది మరియు ప్రతిబిద్అత్ మార్గభ్రష్టత్వము మరియు ప్రతి మార్గభ్రష్టత్వము నరకములోకి తీసుకువెళ్ళేదే.

ఓ ముస్లింలారా! అల్లాహ్ తో భయపడండి ఎల్లవేళలా ఆయన దైవ భీతిని కలిగి ఉండండి, మనసులో ఆయన భయాన్ని సజీవంగా ఉంచండి, ఆయనకు విధేయత చూపండి మరియు అవిధేయత నుంచి దూరంగా ఉండండి మరియు తెలుసుకోండి, అల్లాహ్ తన ధర్మస్థాపనలో తన లిఖించినటువంటి విధిరాతలో మరియు శిక్షించడంలో, ప్రతిఫలం ప్రసాదించడంలో' ఆయన ఎంతో వివేకవంతుడు. మరియు అల్లాహ్ తఆల యొక్క వివేకం ఏమిటంటే ఆయన తన సృష్టి కొరకు అంతిమ దినాన్ని నియమించాడు ఆ రోజున ఆయన సమస్త సృష్టి రాశులకు తమ ఆచరణ యొక్క ప్రతిఫలాన్ని ప్రసాదిస్తాడు ఈ విషయాన్ని ప్రవక్తల ద్వారా తన దాసులకు చేరవేశాడు అల్లాహ్ ఇలా అంటున్నాడు.

﴿ أَفَحَسِبْتُمْ أَنَّمَا خَلَقْنَاكُمْ عَبَثًا وَأَنَّكُمْ إِلَيْنَا لَا تُرْجَعُونَ ﴿١١٥﴾ ﴾

("మేము మిమ్మల్ని ఏదో ఆషామాషీగా (అర్థరహితంగా) పుట్టించామనీ, మీరు మా దగ్గరకు మరలిరావటం అనేది జరగని పని అని అనుకున్నారా?) (అల్ మూమినూన్:115)

ఓ విశ్వాసులారా! మునుపటి ఖుత్బాలో మనం అంతిమ దినంపై విశ్వాసంలో భాగంగా శంఖం పూరించడం, ప్రళయ సూచనలు, సృష్టి పునరుత్థాన, ప్రజలు హష్ర్ మైదానంలో సమీకరించబడటం, లెక్కల పత్రము శిక్ష ప్రతిఫలం గురించి స్వర్గం గురించి తెలుసుకున్నాం. ఈ రోజు మనం నరకం గురించి ప్రళయ దినాన జరిగే కొన్ని సన్నివేశాల గురించి, ప్రళయ దినం రోజున జరిగే విభిన్న సిఫారసుల గురించి తెలుసుకున్నాం! ఈ రోజు మనం అంతిమ దినం పై విశ్వాసం లో భాగమైన సమాధి ఉపద్రవం గురించి అందులో ఉండే శిక్షా మరియు అనుగ్రహాల గురించి తెలుసుకుందాం.

అల్లాహ్ దాసులారా! ఫిత్నా అంటే ప్రశ్న లేక పరీక్ష అని అర్థం ఇక్కడ సమాధి ఫిత్నా అంటే సమాధిలో అడగబడేటువంటి మూడు ప్రశ్నలు, మీ ప్రభువు ఎవరు?, మీ ధర్మం ఏది?, మీ ప్రవక్త ఎవరు? ఒకవేళ సమాధిలోని వ్యక్తి పుణ్యాత్ముడు అయితే అల్లాహ్ ఆ సమయంలో అతనికి స్థిరత్వాన్ని ప్రసాదిస్తాడు, అనగా సమాధానం చెప్పే భాగ్యం ప్రసాదిస్తాడు. ఒకవేళ అతను దుర్మార్గుడు అయితే అతనికి జవాబు చెప్పే భాగ్యం లభించదు అతడిని అందులో శిక్షించడం జరుగుతుంది. అల్లాహ్ శరణు.

మరణించిన వారిని సమాధిలో ప్రశ్నించడం గురించి మూడు హదీసులలో ఆధారం లభిస్తుంది.

మొదటి ఆధారం:- బుఖారి గారు ఖాతాదహ్ గారి నుండి మరియు ఖాతాదహ్ గారు అనస్ బిన్ మాలిక్ (రజి) గారితో ఉల్లేఖించారు, హజ్రత్ అనస్ (రజి) కథనం

ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: దాసుడు సమాధిలో ఖననం చేయబడిన తర్వాత అతని బంధుమిత్రులు ఇండ్లకు తిరిగి వెళుతున్నప్పుడు అతను వారి చెప్పుల శబ్దం వింటాడు. ఆ చెప్పుల శబ్దం వినుచుండగానే అతని దగ్గరికి ఇద్దరు దూతలు వచ్చి అతన్ని కూర్చోబెట్టి "నువ్వు ఆయన (అంటే ముహమ్మద్ (సల్లం) గురించి ఏమనేవాడివి?" అని అడుగుతారు. దానికి దాసుడు 'ఆయన దేవుని దాసుడు మరియు దైవ ప్రవక్త అని నేను సాక్ష్యం చెబుతున్నాను" అని అంటాడు. తర్వాత అతనితో "చూడు, నరకంలో ఈ స్థలం నీది. కాని అల్లాహ్ నీకు దీనికి బదులు స్వర్గంలో స్థానం ప్రసాదించాడు" అని చెప్పబడుతుంది. ఆ విధంగా అతను తన రెండు స్థానాలూ చూసుకుంటాడు.

అదే అవిశ్వాసో లేక కపటో అయినట్లయితే (ముంకిర్ నకీర్ ప్రశ్నలకు సమాధానంగా) అతను "(ముహమ్మద్ (సల్లం)) ఎవరో నాకు తెలీదు. జనం ఏది చెబుతుండేవారో నేనూ అదే చెబుతుండేవాణ్ణి" అని అంటాడు. అప్పుడు అతన్ని "నువ్వు బుద్ధితో ఆలోచించలేదు. (ఖుర్ఆనూ) చదవలేదు" అని మందలించి అతని రెండు చెవుల మధ్య ఇనుప సుత్తెలతో కొట్టటం జరుగుతుంది. దాంతో అతను చాలా భయంకరంగా అరుస్తాడు. అతని శబ్దం జిన్నాతులు, మానవులు తప్ప చుట్టుప్రక్కల ఉండే సృష్టిరాశులన్నీ వింటాయి.(బుఖారీ)

రెండవ ఆధారం:-హజ్రత్ బరా బిన్ ఆజిబ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: విశ్వాసి అయిన దానుని సమాధిలోకి ఇద్దరు దూతలు వస్తారు. వారు అతన్ని లేపి కూర్చోబెట్టి "నీ ప్రభువు ఎవరు?" అని అడుగుతారు. నా ప్రభువు అల్లాహ్"అని సమాధానమిస్తాడు విశ్వాసి. దూతలు "నీ ధర్మం ఏది?" అని అడుగుతారు. దానికి అతను "నా ధర్మం ఇస్లాం" అని చెబుతాడు. తర్వాత దూతలు "మీ దగ్గరికి పంపబడిన వ్యక్తి ఎవరు?" అని అడుగుతారు. దానికి విశ్వాసి "ఆయన దైవప్రవక్త" అని బదులు చెబుతాడు. దైవదూతలు మళ్లీ "నీకు ఈ విషయాలన్నీ ఎలా తెలిశాయి?" అని అడుగుతారు. దానికి విశ్వాసి "నేను దైవగ్రంథం చదివాను. దాన్ని

విశ్వసించాను, అది నిజమని ధృవీకరించాను" అని చెబుతాడు. అప్పుడు ఆకాశం నుండి ఒక శబ్దం వస్తుంది,' "నా దాసుడు నిజం చెప్పాడు. అతని కోసం స్వర్గం నుంచి పడక తీసుకురండి, స్వర్గం నుంచి వస్త్రాలు తీసుకురండి. స్వర్గం వైపున ఉన్న ఒక ద్వారం తెరవండి" అటునుంచి ఇతనికి స్వర్గ పరిమళాలు అందుతూ ఉంటాయి. అతని సమాధి కనుచూపు మేరకు విశాలమవుతుంది".

దైవప్రవక్త ఇంకా ఇలా చెప్పారు: ఆ తర్వాత అతని దగ్గరికి ఓ అందమైన వ్యక్తి అందమైన వస్త్రాలు ధరించి మంచి సువాసనలు పూసుకొని వస్తాడు. వచ్చి "నీకు ప్రశాంతత, సుఖాల శుభవార్త! నీకు వాగ్దానం చేయబడిన రోజు ఇదే" అని అంటాడు. విశ్వాసి అతన్ని చూసి "నీ ముఖం ఎంత అందంగా ఉంది! నువ్వు శుభశ్రేయాలు తీసుకొని వచ్చావు. అసలు ఎవరు నువ్వు?" అని అడుగుతాడు. దానికతను "నేను నీ ఆచరణను" అని అంటాడు. అప్పుడు విశ్వాసి అల్లాహ్ ను ఇలా ప్రార్థిస్తాడు: "ప్రభూ! ప్రళయాన్ని నెలకొల్పు. నా ప్రభూ! ప్రళయాన్ని త్వరగా నెలకొల్పు. నేను నా ఇంటి వారిని కలవాలి.

ఇక అవిశ్వాసి పరిస్థితి తెలియజేస్తూ మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు; అవిశ్వాసి దగ్గరికి ఇద్దరు దూతలు వచ్చి అతన్ని లేపి కూర్చోబెడతారు. తర్వాత "నీ ప్రభువు ఎవరు?" అని అడుగుతారు అందుకు అవిశ్వాసి "అయ్యో! నాకు తెలీదే" అంటాడు. దూతలు అతన్ని "నీ ధర్మం ఏది?" అని అడుగుతారు" అందుకు అవిశ్వాసి "అయ్యో! నాకు తెలీదే" అంటాడు. తర్వాత దూతలు "మీ దగ్గరికి పంపబడిన వ్యక్తి ఎవరు" అని అడుగుతారు. దానికి కూడా అతను "అయ్యో నాకు తెలిదే" అని అంటాడు. అప్పుడు ఆకాశం నుంచి 'అతను చెప్పేది అబద్ధం, అతని కోసం అగ్ని పడక వేయండి. అతనికి అగ్ని వస్త్రాలు తొడిగించండి. తర్వాత అతని కోసం నరకం వైపు ఒక ద్వారం తెరువండి' అని ఎవరో ఆదేశించినట్లు శబ్దం వస్తుంది. అటు నుంచి అతనికి నరకపు వేడి విషపూరిత గాలి వస్తూ ఉంటుంది. అతని సమాధి అతనికి ఇరుకుగా మారుతుంది. దాంతో అతని శరీరంలోని ఒకవైపు

ఎముకలు మరోవైపు ఎముకల్లోకి చొచ్చుకుపోతాయి. ఆ తర్వాత అతని దగ్గరికి ఒక కురూపి అపరిశుభ్ర బట్టల్తో వస్తాడు. అతని దగ్గరి నుంచి దుర్వాసన వస్తూ ఉంటుంది. అతనొచ్చి "నీకు అవమానకరమైన, శాశ్వతమైన శిక్ష పడుతుందనే దుర్వార్త విను" అని అంటాడు. దానికి అవిశ్వాసి నీ "పాడుగాను అసలు ఎవరు నువ్వు?" అని అడుగుతాడు. దానికతను "నేను నీ దురాచరణను. అతను అంటాడు ఓ అల్లాహ్ ప్రళయాన్ని నెలకొల్పకు. (అహ్మద్)

మూడవ ఆధారం:- బుఖారి యొక్క హదీసు ఆయిషా (రజి) కథనం ప్రకారం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేశారు; "మీరు సమాధుల్లో పరీక్షించబడతారు అన్న విషయం నాకు వహీ ద్వారా తెలియజేయబడింది, అది దజ్జాల్ లాంటి ఉపద్రవం లేక దానికి దగ్గరగా ఉంటుంది మరియు మీలో ప్రతి ఒక్కరి వద్దకు అల్లాహ్ యొక్క దైవదూతలు పంపబడతారు అప్పుడు ఈ విధంగా ప్రశ్నించబడతారు, మీ దగ్గరకు వచ్చినటువంటి వ్యక్తి (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) ఎవరు? అప్పుడు విశ్వాసి అయితే ఇలా అంటాడు; "ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆయన అల్లాహ్ యొక్క ప్రవక్త ఆయన మా వద్దకు నిదర్శనాలను తీసుకుని వచ్చాడు" మరియు మేము వాటిని ద్రువీకరించాము, విధేయత చూపాము అప్పుడు అతనితో అనడం జరుగుతుంది నువ్వు విశ్రాంతి తీసుకో మరియు నువ్వు పుణ్యాత్ముడైన విశ్వాసి అన్న సంగతి మాకు తెలుసు.

ఒకవేళ అతను కపటి విశ్వాసి అయితే "అస్సా అన్న విషయం నాకు గుర్తులేదు" అతనితో ప్రశ్నించబడినప్పుడు అతను నాకు తెలియదు అని సమాధానం ఇస్తాడు ప్రజలు చెప్పేదే నేను చెప్పేవాడిని అని అంటాడు. (బుఖారి)

ఈ మూడు ఆధారాల ద్వారా మనకు తెలిసే విషయం ఏమిటంటే సమాధిలో చనిపోయిన వారు ప్రశ్నించబడతారు కానీ విశ్వాసికి ఆ ప్రశ్న సమయంలో అల్లాహ్ స్థిరత్వాన్ని ప్రసాదిస్తాడు, మరియు అతనికి సరియైన సమాధానం చెప్పే భాగ్యాన్ని

కలుగ చేస్తాడు అతను పాపాత్ముడు అయినప్పటికీ గాను. అల్లాహ్ ఈ విధంగా తెలియజేస్తున్నాడు.

﴿ يُثَبِّتُ ٱللَّهُ ٱلَّذِينَ ءَامَنُواْ بِٱلۡقَوۡلِ ٱلثَّابِتِ فِي ٱلۡحَيَوٰةِ ٱلدُّنۡيَا وَفِي ٱلۡأٓخِرَةِۖ ﴾

(విశ్వసించిన వారికి అల్లాహ్ స్థిరమైన మాటపై ప్రాపంచిక జీవితంలోనూ, పరలోకంలోనూ నిలకడను ప్రసాదిస్తాడు.) (ఇబ్రాహీం:27)

అవిశ్వాసి మరియు కపట విశ్వాసి ఆ ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వలేరు కనుక అల్లాహ్ వారితో తగిన విధంగా వ్యవహరిస్తాడు.

ఓ విశ్వాసులారా! అంతిమదినంపై విశ్వాసానికి సంబంధించిన రెండవ విషయం ఏమిటంటే' సమాధి శిక్ష మరియు దాని అనుగ్రహాలు. దీని ఆధారం జైద్ బిన్ సాబిత్ (రజి) ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేశారు; "మీరు శవాలను పూడ్చి పెట్టడం మానేస్తారు అన్న భయం నాకు కలిగి ఉండకపోతే సమాధి శిక్షకు సంబంధించిన శబ్దాలను మీకు వినిపించమని అల్లాహ్ తో ప్రార్థించే వాడిని". ఆ తర్వాత ప్రవక్త గారు మా వైపు తిరిగి ఇలా తెలియజేశారు, అగ్ని శిక్ష నుంచి అల్లాహ్ యొక్క శరణు వేడుకోండి' అందరూ ఇలా అన్నారు మేము ఆ అగ్ని శిక్ష నుంచి అల్లాహ్ యొక్క శరణు వేడుకోండి' అందరూ ఇలా అన్నారు మేము అగ్ని శిక్ష నుండి అల్లాహ్ శరణు వేడుతున్నాము, మరియు ప్రవక్త మరల ఇలా అన్నారు సమాధి శిక్ష నుంచి అల్లాహ్ శరణు వేడుకోండి' అందరూ ఇలా అన్నారు. మేము సమాధి శిక్షల నుంచి అల్లాహ్ యొక్క శరణు వెడుకున్నాము. మరల ప్రవక్త గారు ఇలా అన్నారు ఉపద్రవాల నుండి బహిర్గతమైనవి లేక దాగి ఉన్నవి వాటన్నిటి నుంచి అల్లాహ్ శరణు వేడుకోండి' మేమందరం కూడా అన్ని ఉపద్రవాల నుండి అల్లాహ్ శరణు వేడుకున్నాము. మరలా ప్రవక్త గారు ఇలా అన్నారు దజ్జాల్ యొక్క ఉపద్రవం నుండి శరణు వేడుకోండి. (ముస్లిం)

అబూ హురైరా కథనం (రజి) ప్రకారం ప్రవక్త గారు ఇలా తెలియజేశారు; మీరు నమాజ్ చదివేటప్పుడు తషహ్హుద్ లో ఈ నాలుగు విషయాల నుండి అల్లాహ్ శరణు వేడుకోండి; "ఓ అల్లాహ్ నేను సమాధి శిక్ష నుండి, నరక శిక్షల నుండి, జీవన్మరణాల పరీక్షల నుండి, దజ్జాల్ ఉపద్రవం నుండి నీ శరణు వేడుతున్నాము". (బుఖారి ముస్లిం)

అల్లాహ్ దాసులారా! ఇద్దరు వ్యక్తులు సమాధిలో శిక్ష అనుభవిస్తారు; ఒకరు పాపాత్ముడైన విశ్వాసి మరియు అవిశ్వాసి. పాపాత్ముడైన విశ్వాసి సమాధిలో శిక్ష అనుభవిస్తాడు: ఆధారం అబ్బాస్ (రజి) కథనం ప్రకారం ఒకరోజు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం రెండు సమాధుల వద్ద నుండి బయలుదేరారు అప్పుడు ఇలా తెలిపారు, "వీరిద్దరూ సమాధులలో శిక్షలు అనుభవిస్తున్నారు వారు అనుభవించే శిక్షలు ఎంతో పెద్ద తప్పు చేయడం వల్ల కాదు వారిలో ఒకటేమో మూత్రం తుంపర్లు ఒంటిపై పడకుండా జాగ్రత్త వహించేవాడు కాదు. మరొకడెమో చాడీలు చెప్పకుంటూ తిరిగేవాడు". (బుఖారి ముస్లిం)

చాడీలు చెప్పడం పెద్ద పాపాలలో ఒకటి, అదేవిధంగా మూత్ర తుంపర్ల నుండి జాగ్రత్త వహించకపోవడం ఇది పెద్ద పాపాలలోనిదే మరియు ఈ రెండు పాపాలు చేసిన వాడు దానికి సమానంగా సమాధిలో శిక్షకు అర్హుడు. దేనికంటే ఆ శిక్ష ద్వారా వారిని శుద్ధి చేయడం జరుగుతుంది. అదేవిధంగా ఎన్నో పాపాల పరిహారంగా కూడా సమాధిలో శిక్ష జరుగుతుంది ఎందుకంటే సమాధి (శిక్ష మరియు ప్రతిఫలం) లభించే చోటు.

అవిశ్వాసులు సమాధిలో శిక్ష అనుభవిస్తారు; దీని ఆధారం అల్లాహ్ ఈ విధంగా తెలియజేస్తున్నాడు:

﴿ وَلَوۡ تَرَىٰٓ إِذِ ٱلظَّٰلِمُونَ فِي غَمَرَٰتِ ٱلۡمَوۡتِ وَٱلۡمَلَٰٓئِكَةُ بَاسِطُوٓاْ أَيۡدِيهِمۡ أَخۡرِجُوٓاْ أَنفُسَكُمُۖ ٱلۡيَوۡمَ تُجۡزَوۡنَ عَذَابَ ٱلۡهُونِ بِمَا كُنتُمۡ تَقُولُونَ عَلَى ٱللَّهِ غَيۡرَ ٱلۡحَقِّ وَكُنتُمۡ عَنۡ ءَايَٰتِهِۦ تَسۡتَكۡبِرُونَ ٩٣ ﴾

(ఈ దుర్మార్గులు మరణ యాతనలో ఉన్నప్పుడు, దైవదూతలు తమ చేతులు చాచి, "సరే! ఇక మీ ప్రాణాలు (బయటికి) తీయండి. మీరు అల్లాహ్‌కు అబద్ధాలను ఆపాదించినందుకూ, అల్లాహ్ ఆయతుల పట్ల గర్వాతిశయంతో విర్రవీగినందుకుగాను ఈ రోజు మీకు పరాభవంతో కూడిన శిక్ష విధించబడుతుంది" అని చెబుతుండగా (ఆ దృశ్యాన్ని) నీవు చూడగలిగితే ఎంత బావుండు!) (అల్ అన్‌ఆమ్:93)

కనుక అల్లాహ్ యొక్క ఈ ఆజ్ఞ ﴿ ٱلۡيَوۡمَ تُجۡزَوۡنَ ﴾ ద్వారా తెలిసే విషయం మరణం వెంటనే శిక్ష ప్రారంభం అవుతుంది.

మరియు ఫిరోన్ కుటుంబీకుల గురించి ఇలా తెలియజేస్తున్నాడు:

﴿ ٱلنَّارُ يُعۡرَضُونَ عَلَيۡهَا غُدُوّٗا وَعَشِيّٗاۚ وَيَوۡمَ تَقُومُ ٱلسَّاعَةُ أَدۡخِلُوٓاْ ءَالَ فِرۡعَوۡنَ أَشَدَّ ٱلۡعَذَابِ ٤٦ ﴾

(ఇదిగో) అగ్ని – దాని ఎదుట వారు ప్రతి ఉదయం, సాయంత్రం రప్పించబడుతుంటారు. మరి ప్రళయం సంభవించిననాడు, "ఫిరౌను జనులను దుర్భరమైన శిక్షలో పడవేయండి" (అని సెలవీయబడుతుంది).) (గాఫిర్:46)

ఎక్కడ అల్లాహ్ ఆజ్ఞలో ﴿غُدُوّٗا وَعَشِيّٗا ﴾ అంటె ప్రళయం సంభవించక మునుపే మరియు ఆతరువాత

﴿ وَيَوۡمَ تَقُومُ ٱلسَّاعَةُ أَدۡخِلُوٓاْ ءَالَ فِرۡعَوۡنَ أَشَدَّ ٱلۡعَذَابِ ﴾

ప్రళయం కంటే ముందులభించే శిక్ష గురించి తెలియ చేయడం జరిగింది.

మరో విషయం ఏమిటంటే సమాధిలో స్వచ్ఛమైన విశ్వాసుల కొరకు సమాధిలో అనుగ్రహాలు ఉన్నాయి అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ إِنَّ ٱلَّذِينَ قَالُواْ رَبُّنَا ٱللَّهُ ثُمَّ ٱسۡتَقَٰمُواْ تَتَنَزَّلُ عَلَيۡهِمُ ٱلۡمَلَٰٓئِكَةُ أَلَّا تَخَافُواْ وَلَا تَحۡزَنُواْ وَأَبۡشِرُواْ بِٱلۡجَنَّةِ ٱلَّتِي كُنتُمۡ تُوعَدُونَ ٣٠ ﴾

(మా ప్రభువు అల్లాహ్ మాత్రమే " అని పలికి, దానిపై స్థిరంగా ఉన్న వారి వద్దకు దైవదూతలు దిగివచ్చి, (ఇలా అంటూ ఉంటారు): "మీరు భయపడకండి. దుఃఖించకండి. మీకు వాగ్దానం చేయబడిన స్వర్గలోకపు శుభవార్తను అందుకోండి.) (ఫుస్సిలత్:30)

ఈ వాక్యం ద్వారా తెలిసే విషయం అల్లాహ్ అతనికి స్వర్గం యొక్క శుభవార్తను తెలియజేస్తున్నాడు . మరణ సమయంలో స్వర్గ శుభవార్త లభించడం ఇది ఎంతో గొప్ప అనుగ్రహం.

సమాధిలో లభించే అనుగ్రహాలకు ఖుర్ఆన్ ఆధారం:

﴿ فَلَوۡلَآ إِذَا بَلَغَتِ ٱلۡحُلۡقُومَ ٨٣ وَأَنتُمۡ حِينَئِذٖ تَنظُرُونَ ٨٤ وَنَحۡنُ أَقۡرَبُ إِلَيۡهِ مِنكُمۡ وَلَٰكِن لَّا تُبۡصِرُونَ ٨٥ فَلَوۡلَآ إِن كُنتُمۡ غَيۡرَ مَدِينِينَ ٨٦ تَرۡجِعُونَهَآ إِن كُنتُمۡ صَٰدِقِينَ ٨٧ فَأَمَّآ إِن كَانَ مِنَ ٱلۡمُقَرَّبِينَ ٨٨ فَرَوۡحٞ وَرَيۡحَانٞ وَجَنَّتُ نَعِيمٖ ٨٩ ﴾

(అయితే (చనిపోయేవాడి) ప్రాణం గొంతులోనికి వచ్చినపుడు, మీరెందుకు (ఆపలేరు)? మరియు అప్పుడు మీరు (ఏమీ చేయలేక) చూస్తూ ఉండిపోతారు. మరియు అప్పుడు, మేము అతనికి మీకంటే చాలా దగ్గరలో ఉంటాము, కాని మీరు చూడలేక పోతారు. ఒకవేళ మీరు ఎవరి అదుపాజ్ఞలో (అధీనంలో) లేరనుకుంటే, మీరు సత్యవంతులే అయితే దానిని (ఆ ప్రాణాన్ని) ఎందుకు తిరిగి రప్పించుకోలేరు? కాని అతడు (మరణించే వాడు), (అల్లాహ్) సాన్నిధ్యాన్ని పొందినవాడైతే! అతని కొరకు సుఖసంతోషాలు మరియు తృప్తి మరియు పరమానంద కరమైన స్వర్గవనం ఉంటాయి.) (అల్ వాఖిఅహ్:83-89)

ప్రాణం తీయక మునుపే విశ్వాసికి అతనికి లభించే బహుమానం యొక్క శుభవార్త తెలియజేయబడుతుంది అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ كَذَٰلِكَ يَجۡزِي ٱللَّهُ ٱلۡمُتَّقِينَ ٣١ ٱلَّذِينَ تَتَوَفَّىٰهُمُ ٱلۡمَلَٰٓئِكَةُ طَيِّبِينَ يَقُولُونَ سَلَٰمٌ عَلَيۡكُمُ ٱدۡخُلُواْ ٱلۡجَنَّةَ بِمَا كُنتُمۡ تَعۡمَلُونَ ٣٢ ﴾

(భయభక్తులు కలవారికి అల్లాహ్ ఇలాంటి ప్రతిఫలాన్నే ప్రసాదిస్తాడు మరి. వారు పవిత్రులుగా ఉన్న స్థితిలో దైవదూతలు వారి ప్రాణాలు స్వాధీనం చేసుకుంటూ, "మీకు శాంతి కల్గుగాక! మీరు చేసుకున్న సత్కర్మల ఫలితంగా స్వర్గంలో ప్రవేశించండి" అని అంటారు.) (అల్ నహ్ల్:31-32)

మరొక చోట ఇలా తెలియ చేయబడింది:

﴿ يَٰٓأَيَّتُهَا ٱلنَّفۡسُ ٱلۡمُطۡمَئِنَّةُ ٢٧ ٱرۡجِعِيٓ إِلَىٰ رَبِّكِ رَاضِيَةً مَّرۡضِيَّةً ٢٨ فَٱدۡخُلِي فِي عِبَٰدِي وَٱدۡخُلِي جَنَّتِي ٣٠ ﴾

(ఓ ప్రశాంత మనసా!" నీ ప్రభువు వైపు పద! నువ్వు ఆయన పట్ల సంతోషించావు. ఆయన నీ పట్ల సంతోషించాడు. "కాబట్టి (సత్కరించబడిన)నా దాసులలో చేరిపో. నా స్వర్గంలో చేరిపో"(అని విధేయులతో అనబడుతుంది).) (అల్ ఫజ్ర్:27-30)

హదీసు ద్వారా దీని ఆధారం; బరా బిన్ ఆజిబ్ (రజి) గారి కథనం సమాధిలో ఉన్న వ్యక్తి దైవదూతలు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చిన తర్వాత' ఆ ఇద్దరు దైవదూతలు విశ్వాసితో అంటారు "ఓ తృప్తి పొందిన ఆత్మ నీ ప్రభువు యొక్క సన్నిధికి మరలి రా సంతోషిస్తూ నీ ప్రభువుకు ప్రియమైన దాని వైపో".

అప్పుడు ఆకాశం నుండి ఒక శబ్దం వస్తుంది,' "నా దాసుడు నిజం చెప్పాడు. అతని కోసం స్వర్గం నుంచి పడక తీసుకురండి, స్వర్గం నుంచి వస్త్రాలు తీసుకురండి. స్వర్గం

వైపున ఉన్న ఒక ద్వారం తెరవండి" అటునుంచి ఇతనికి స్వర్గ పరిమళాలు అందుతూ ఉంటాయి. అతని సమాధి కనుచూపు మేరకు విశాలమవుతుంది".

దైవప్రవక్త ఇంకా ఇలా చెప్పారు: ఆ తర్వాత అతని దగ్గరికి ఓ అందమైన వ్యక్తి అందమైన వస్త్రాలు ధరించి మంచి సువాసనలు పూసుకొని వస్తాడు. వచ్చి "నీకు ప్రశాంతత, సుఖాల శుభవార్త! నీకు వాగ్దానం చేయబడిన రోజు ఇదే" అని అంటాడు. విశ్వాసి అతన్ని చూసి "నీ ముఖం ఎంత అందంగా ఉంది! నువ్వు శుభశ్రేయాలు తీసుకొని వచ్చావు. అసలు ఎవరు నువ్వు?" అని అడుగుతాడు. దానికతను "నేను నీ ఆచరణను" అని అంటాడు. అప్పుడు విశ్వాసి అల్లాహ్ ను ఇలా ప్రార్థిస్తాడు: "ప్రభూ! ప్రళయాన్ని నెలకొల్పు. నా ప్రభూ! ప్రళయాన్ని త్వరగా నెలకొల్పు. నేను నా ఇంటి వారిని కలవాలి. (అహ్మద్)

అల్లాహ్ దాసులారా! సమాధి ఉపద్రవం మరియు అందులో ఉండే శిక్షలు, లభించే అనుగ్రహాల గురించి ఖురాన్ మరియు హదీసు ద్వారా కొన్ని ఆధారాలతో మీ ముందు ఉంచడం జరిగింది. అయితే మార్గభష్టుడు మాత్రమే దీనిని వ్యతిరేకిస్తాడు.

అల్లాహ్ ఖుర్ఆన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్షింప చేయుగాక ,ఆయన వివేకం తో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే భాగ్యం ప్రసాదించుగాక ,అల్లాహ్ మనందరిని క్షమించుగాక,మీరు కూడా అల్లాహ్ ను క్షమాపణ వేడుకోండి నిశ్చయంగా ఆయన (తౌబా) పాశ్చాత్తాపం చెందే వారిని తప్పక మన్నిస్తాడు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత

అల్లాహ్ దాసులారా! అల్లాహ్ యొక్క దైవ భీతి కలిగి ఉండండి మరియు తెలుసుకోండి అంతిమదినంపై విశ్వాసం వలన ఎన్నో ప్రయోజనాలు లాభాలు ఉన్నాయి అందులో కొన్ని ముఖ్యమైనవి తెలపడం జరిగింది

1. ఆ రోజున లభించే టువంటి ప్రతిఫలం కొరకు విధేయత చూపే ఆసక్తి పెరుగుతుంది.

2. ఆ రోజు శిక్షకు భయపడి పాపాలకు దూరంగా ఉంటారు.

3. విశ్వాసి పరలోకంలో లభించే ప్రతిఫలం కొరకు ఈ ప్రపంచంలో ఆనందాల నుండి ద్వారా ఓదార్పును పొందుతాడు.

4. అల్లాహ్ ఎంత గొప్ప న్యాయ పాలకుడో అర్థం అవుతుంది ఆచరణ బాగుంటే ప్రతిఫలం కూడా బాగుంటుంది ఆచరణ చెడుగా ఉంటే చెడ్డ ప్రతి ఫలమే లభిస్తుంది.

5. అల్లాహ్ యొక్క వివేకము ఆయన తన దాసులను ఊరికే పుట్టించ లేదు తన ఆరాధన కొరకు పుట్టించాడు మరియు దీని గురించి అంతిమ దినాన లెక్క తెసుకుంటాడు.

ఓ అల్లాహ్! సమాధి శిక్ష నుండి నరక శిక్ష నుండి చావు బ్రతుకుల ఉపద్రవం నుండి మరియు దజ్జాల్ ఉపద్రవం నుండి నీ శరణు వేడుకుంటున్నాము.

ఓ అల్లాహ్! మేము నిన్ను స్వర్గం గరించి అందులో ప్రవేశించడానికి గల సదాచరణ గురించి ప్రశ్నిస్తున్నాము మరియు మేము నరకం నుండి మరియు దానికి దగ్గర చేసే ప్రతి ఆచరణ నుండి నీ శరణు కోరుతున్నాము.

ఓ అల్లాహ్! మా యొక్క చిన్నా పెద్ద , తెలిసి తెలియక చేసిన పాపాలను క్షమించు మరియు మా ముందు వెనుకటి తప్పలను కూడామన్నించు.

ఓ అల్లాహ్! మాకు ఈ ప్రపంచంలో పుణ్యాన్ని పరలోకంలో సాఫల్యాన్ని ప్రసాదించు, నరక శిక్షల నుండి మమ్ములను కాపాడు. ఆమీన్

سُبْحَٰنَ رَبِّكَ رَبِّ ٱلْعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلْمُرْسَلِينَ وَٱلْحَمْدُ لِلَّهِ رَبِّ ٱلْعَٰلَمِينَ

అంశము :విధివ్రాత పై విశ్వాసం

الحمد لله العلي الأعلى، الذي خلق فسوى، والذي قدّر فهدى، وَأَشْهَدُ أَنْ لَا إِلٰه إِلَّا اللهُ وحده لا شريك له، له الحمد في الآخرة والأولى، وأشهد أن محمدًا عبدُ الله ورسوله، بلّغ الرسالة، وأدى الأمانة، ونصح الأمة، وكشف الغمة، صلى الله عليه وعلى آله وأصحابه ومن سار على نهجهم واقتفى، وسلَّم تسليمًا كثيرًا.

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

అన్నిటికంటే ఉత్తమమైనమాట అల్లాహ్ మాట, మరియు అందరికంటే ఉత్తతమైనపద్దతి ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లమ్ వారి పద్దతి. అన్నిటికంటే నీచమైనది ఇస్లాంలో క్రొత్తగా సృష్టించబడివి. మరియు ఇస్లాంలో క్రొత్తగా సృష్టించబడిన ప్రతికార్యము బిద్అత్ క్రిందికే వస్తుంది మరియు ప్రతిబిద్అత్ మార్గభ్రష్టత్వము మరియు ప్రతి మార్గభ్రష్టత్వము నరకములోకి తీసుకువెళ్ళేదే.

ఓ ముస్లింలారా! అల్లాహ్ తో భయపడుతూ ఉండండి ఆయనకు విధేయత చూపండి ఆయన అవిధేయత నుంచి దూరంగా ఉండండి, విధేయతతో కూడినటువంటి సదాచరణ చేయండి మరియు అవిధేయతతో కూడిన దురాచారాల నుంచి దూరంగా ఉండండి, మరియు తెలుసుకోండి' "విధిరాతపై విశ్వాసం తీసుకురావడం విశ్వాస మూల స్తంభాలలో ఒకటి" విశ్వాసం పరిపూర్ణమవ్వాలంటే విధివిరాతపై విశ్వాసము ఉంచడం తప్పనిసరి. విధిరాత అనగా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తన జ్ఞానంతో మరియు వివేకంతో ఆయన కోరుకున్న విధంగా జీవుల యొక్క విధి వ్రాతను లిఖించి ఉంచాడు.

1. ఓ అల్లాహ్ దాసులారా! విధివ్రాత పై విశ్వాసంలో నాలుగు అంశాలు ఉన్నాయి జ్ఞానము, వ్రాత, అభి ఇష్టం, సృష్టి పై విశ్వాసం తేవడం.

జ్ఞానముపై విశ్వాసం అనగా; అల్లాహ్'కు సృష్టి మొదలు నుండి సృష్టి అంతం వరకు ప్రతీదీ తెలుసని విశ్వసించడం. అది దేనికి సంభందించిన దైనను, జీవనోపాది, మరణం, వర్షం, లేదా తన దాసుల చర్యలు లేక మాటలు లేక వారి కర్మలు గురించి సర్వశక్తిమంతుడైన అల్లాహ్ కు బాగాతెలుసు. అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ وَكَانَ ٱللَّهُ بِكُلِّ شَيۡءٍ عَلِيمًا ٤٠ ﴾

(వాస్తవంగా అల్లాహ్ యే ప్రతి విషయపు జ్ఞానం కలవాడు) (అల్ అహ్ జాబ్:40)

మరొక చోట ఇలా అంటున్నాడు:

﴿ وَعِندَهُۥ مَفَاتِحُ ٱلۡغَيۡبِ لَا يَعۡلَمُهَآ إِلَّا هُوَۚ وَيَعۡلَمُ مَا فِي ٱلۡبَرِّ وَٱلۡبَحۡرِۚ وَمَا تَسۡقُطُ مِن وَرَقَةٍ إِلَّا يَعۡلَمُهَا وَلَا حَبَّةٖ فِي ظُلُمَٰتِ ٱلۡأَرۡضِ وَلَا رَطۡبٖ وَلَا يَابِسٍ إِلَّا فِي كِتَٰبٖ مُّبِينٖ ٥٩ ﴾

(మరియు అగోచర విషయాల తాళపు చెవులు ఆయన (అల్లాహ్) వద్దనే ఉన్నాయి. వాటిని, ఆయన తప్ప మరెవ్వరూ ఎరుగరు. మరియు భూమిలోనూ, సముద్రంలోనూ ఉన్నదంతా ఆయనకు తెలుసు. మరియు ఆయనకు తెలియకుండా ఏ చెట్టు ఆకు కూడా రాలదు. మరియు భూమిలోని చీకటి పొరలలో ఉన్న ప్రతి గింజ, అది పచ్చిది కానీ ఎండినది కానీ అంతా స్పష్టంగా ఒక గ్రంథంలో (వ్రాయబడి) ఉంది) (అల్ అన్'ఆమ్:59)

2. విధివ్రాత పై విశ్వాసంలో రెండవ అంశము వ్రాతపై విశ్వాసం; అనగా "ప్రళయం వరకు జరగబోయేటువంటి ప్రతి విషయానికి సంబంధించినటువంటి జ్ఞానం అల్లాహ్ వద్ద ఉందని ఆయన దానిని ముందుగానే లిఖితపూర్వకమైన గ్రంథంలో వ్రాసి ఉంచాడని విశ్వాసం ఉంచడం" మరియు ఈ విషయాన్ని ఆయన భూమాకాశాల సృష్టికి 50 వేల సంవత్సరాల మునుపే లిఖించి ఉంచాడు. దీని ఆధారం అల్లాహ్ ఈ విధంగా తెలియజేస్తున్నాడు:

﴿ قُل لَّن يُصِيبَنَآ إِلَّا مَا كَتَبَ ٱللَّهُ لَنَا ﴾

(వారితో ఇలా అను: "అల్లాహ్ మా కొరకు వ్రాసింది తప్ప మరేమీ మాకు సంభవించదు.) (అల్ తౌబా:51)

ఒకచోట ఈ విధంగా తెలియజేస్తున్నాడు:

﴿ مَآ أَصَابَ مِن مُّصِيبَةٍ فِي ٱلۡأَرۡضِ وَلَا فِيٓ أَنفُسِكُمۡ إِلَّا فِي كِتَٰبٖ مِّن قَبۡلِ أَن نَّبۡرَأَهَآۚ ﴾

(భూమి మీద గానీ లేదా స్వయంగా మీ మీద గానీ విరుచుకు పడే ఏ ఆపద అయినా సరే! మేము దానిని సంభవింప జేయక ముందే గ్రంథంలో వ్రాయబడకుండా లేదు) (అల్ హదీద్:22)

అబ్దుల్లా బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) కథనం ప్రకారం ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేశారు; భూమాకాశాల సృష్టికి 50 వేల సంవత్సరాల మునుపే సృష్టి రాశుల యొక్క విధి వ్రాతను లిఖించి ఉంచాడు. (ముస్లిం-2653)

మరియు అదేవిధంగా ఉబాదా బిన్ సామిత్ (రజి) కథనం ప్రకారం ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం ఇలా తెలియజేశారు; అన్నిటికంటే ముందు అల్లాహ్ కలమును సృష్టించాడు మరియు దానికి వ్రాయమని ఆజ్ఞాపించాడు, అది ఇలా అన్నది, ఓ నా ప్రభువా! ఏమి వ్రాయను? అప్పుడు అల్లాహ్ ఈ విధంగా అన్నాడు "ప్రళయం సంభవించేంతవరకు జరిగేటువంటి ప్రతి దాని గురించి (విధివ్రాత) వ్రాయి" ఆ తర్వాత ఉబాదా (రజి) తన కుమారుడితో ఇలా అన్నాడు, ఓ నా కుమారుడా నిశ్చయంగా నేను ప్రవక్త గారి నోటి ద్వారా విన్నాను ఏ వ్యక్తి అయితే ఈ నమ్మకంతో కాకుండా మరో నమ్మకం పై మరణిస్తే వారు వాడు నాలోని వాడు కాదు. (అబూ దావూద్ 4700, తిర్మీజీ 3319)

3. విధి వ్రాతపై విశ్వాసంలో మూడో అంశము అభిఇష్టం పై విశ్వాసం ఉంచడం: అనగా ఈ విశ్వములో ఏదైతే జరుగుతుందో అంత అల్లాహ్ ఇష్ట ప్రకారమే జరుగుతుందని నమ్మడం. అది కర్మలకు సంబంధించినదైనా లేక చావు బ్రతుకులకు సంబంధించింది అయినా లేక సృష్టి ప్రక్రియకు సంబంధించిన లేక సృష్టి రాశుల ఆచరణకు సంబంధించింది అయినా, ఉదాహరణకు రావడం పోవడం, ఏదైనా పని చేయడం, విధేయత అవిధేయత ఇవే కాదు ఇంకా దాసులకు సంబంధించినటువంటి ఎన్నో విషయాలు వాటిని లెక్కించడం అసంభవం అవన్నీ కూడా విధి వ్రాతకు సంబంధించినవే అల్లాహ్ ఈ విధంగా తెలియజేస్తున్నాడు:

﴿ وَرَبُّكَ يَخۡلُقُ مَا يَشَآءُ وَيَخۡتَارُۗ ﴾

(మరియు నీ ప్రభువు తాను కోరిన దానిని సృష్టిస్తాడు మరియు ఎన్నుకుంటాడు.) (అల్ ఖసస్:68)

మరొకచోట ఇలా అంటున్నాడు:

﴿ وَيَفۡعَلُ ٱللَّهُ مَا يَشَآءُ ٢٧ ﴾

(మరియు అల్లాహ్ తాను కోరినది చేస్తాడు.) (ఇబ్రాహీం:27)

మరియు అల్లాహ్ జీవరాసులు పనుల గురించి ఈ విధంగా తెలియజేస్తున్నాడు:

﴿ وَلَوۡ شَآءَ ٱللَّهُ لَسَلَّطَهُمۡ عَلَيۡكُمۡ فَلَقَٰتَلُوكُمۡۚ ﴾

(మరియు ఒకవేళ అల్లాహ్ కోరితే వారికి మీపై ఆధిక్యత ఇచ్చి ఉండేవాడు మరియు వారు మీతో యుద్ధం చేసి ఉండేవారు.) (అల్ నిసా:90)

మరోకచోట ఇలా అంటున్నాడు:

﴿ وَلَوۡ شَآءَ رَبُّكَ مَا فَعَلُوهُۖ فَذَرۡهُمۡ وَمَا يَفۡتَرُونَ ١١٢ ﴾

(మరియు నీ ప్రభువు తలచుకుంటే వారిలా చేసేవారు కాదు. కావును వారిని వారి కల్పనలలో వదిలి పెట్టు) (అల్ అన్ఆమ్:112)

మరొక చోట అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ وَلَوۡ شَآءَ ٱللَّهُ مَآ أَشۡرَكُواْۚ ﴾

(మరియు అల్లాహ్ సంకల్పించి ఉంటే! వారు అల్లాహ్ కు సాటి కల్పించి ఉండేవారు కాదు.) (అల్ అన్ఆమ్:107)

దీని ద్వారా తెలిసిన విషయం ఏమిటంటే ఈ సృష్టిలో అల్లాహ్ యొక్క ఇష్టం లేకుండా ఏ పని జరగదు, అది ఏదైనా సరే దేనికి సంబంధించింది అయినా సరే, అల్లాహ్ కార్యాలకు సంబంధించిందైనా లేక జనులకు సంబంధించింది అయినా, ఎందుకంటే ఈ సృష్టి యొక్క సర్వ అధికారము ఆయన చేతుల్లోనే ఉంది కనుక ఆయన తలిచిందే అవుతుంది.

4. విధి వ్రాతపై విశ్వాసం యొక్క నాల్గోవ అంశము సృష్టి పై విశ్వాసం ఉంచడం; అనగా సమస్త జీవులన్నిటిని వాటి గుణాలతో వాటి లక్షణాలతో అల్లాహ్ ఏ సృష్టించాడని విశ్వసించడం అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ ٱللَّهُ خَٰلِقُ كُلِّ شَيۡءٖ ﴾

(అల్లాహ్ యే ప్రతి దాని సృష్టికర్త) (రఅద్:16)

మరొక చోట అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ ٱلَّذِي لَهُۥ مُلۡكُ ٱلسَّمَٰوَٰتِ وَٱلۡأَرۡضِ وَلَمۡ يَتَّخِذۡ وَلَدٗا وَلَمۡ يَكُن لَّهُۥ شَرِيكٞ فِي ٱلۡمُلۡكِ وَخَلَقَ كُلَّ شَيۡءٖ فَقَدَّرَهُۥ تَقۡدِيرٗا ٢ ﴾

(మరియు ఆయన ప్రతి దానిని సృష్టించి, దానికొక విధిని నిర్ణయించాడు.) (అల్ ఫుర్ఖాన్:2)

ఓ అల్లాహ్ దాసులారా! విధి వ్రాత కు సంభందించిన నాలుగు అంశాలు తెలియచేయడం జరిగింది. ఎవరైతే వీటిని అర్థం చేసుకొని ఆచరిస్తారో వారే విధివ్రాత పై విశ్వాసం తెచ్చిన వారవుతారు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత;

ఓ అల్లాహ్ దాసులారా! అల్లాహ్ పట్ల దైవ భీతి కలిగి ఉండండి, మరియు తెలుసుకోండి విధి వ్రాత మూడు రకాలు;

మొదటిది: అల్లాహ్ ఈ భూమాకాశాల సృష్టికి 50 సంవత్సరాల ముందే జరగబోయేటువంటి ప్రతి విషయాన్ని లిఖించి ఉంచాడు, అల్లాహ్ మొట్టమొదటిగా కలమును సృష్టించాడు, మరియు దానితో ప్రళయం వరకు సంభవించే ప్రతి విషయం గురించి వ్రాయమని ఆజ్ఞాపించాడు.

రెండవది: జీవిత కాలనికి సంబంధించిన విధివ్రాత ఎప్పుడైతే తల్లి గర్భాశయములో అండము ఏర్పడుతోందో అప్పటినుంచి దానికి సంబంధించి విధివ్రాతను వ్రాయడం జరుగుతుంది. అనగా పుట్టేది అబ్బాయి లేక అమ్మాయి వారి జీవిత కాలం ఎంత, వారి ఆచరణ, వారి ఉపాది, గురించి ఈ విధంగా ప్రతి దాని గురించి వ్రాయబడుతుంది, మరియు అదే విధంగా వారికి ఈ ప్రపంచిక జీవితంలో ఎదురయ్యేటువంటి ప్రతి విషయం గురించి లిఖించబడుతుంది.

అబ్దుల్లాహ్ బిన్ మసూద్ (రజి) ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం వారు ఇలా తెలియజేశారు; మీలో ప్రతి ఒక్కరి పుట్టుక మీతల్లి గర్భాశయము ద్వారా పూర్తి అవుతుంది. అయితే' నలబై రోజుల వరకు అది ఇంద్రియ బిందువు గా ఉంటుంది ఆతరువాత అది అంతె సమయం వరకు రక్తపు ముద్దగా మారుతుంది , ఆ తర్వాత అది అదే సమయంలో మాంసపు ముద్దగా మారుతుంది, ఆ తరువాత

అల్లాహ్ ఒక దైవదూతను పంపుతాడు మరియు నాలుగు విషయాల గురించి ఆదేశిస్తాడు. ఇలా అంటాడు అతని ఆచరణ , ఉపాది , జీవితకాలం గురించి వ్రాయి మరియు అతను సద్వర్తునుడా లేక దూర్వర్తునుడా అనేది కూడా వ్రాయి, ఆ తారువాత అందులో ఆత్మను ప్రవేశ పెట్టడం జరుగుతుంది. (బుఖారి 3208,ముస్లిం 2643)

మూడవది: ప్రతి సంవత్సరం యొక్క విధివ్రాత: ప్రతి సంవత్సరం రంజాన్ యొక్క చివరి దశలో లైలతుల్ ఖద్ర్ రాత్రిలో లిఖించబడుతుంది, ఆ రాత్రిలో సంవత్సరానికి సంభందించిన విధి నిర్ణయించబడుతుంది. దీని ఆధారం అల్లాహ్ ఈ విధంగా సెలవిస్తున్నాడు:

﴿ إِنَّآ أَنزَلۡنَٰهُ فِي لَيۡلَةٖ مُّبَٰرَكَةٍۚ إِنَّا كُنَّا مُنذِرِينَ ۝٣ فِيهَا يُفۡرَقُ كُلُّ أَمۡرٍ حَكِيمٍ ۝٤ أَمۡرٗا مِّنۡ عِندِنَآۚ إِنَّا كُنَّا مُرۡسِلِينَ ۝٥ ﴾

(నిశ్చయంగా, మేము దీనిని (ఈ ఖుర్ఆన్ ను) శుభప్రదమైన రాత్రిలో అవతరింపజేశాము. నిశ్చయంగా, మేము (ప్రజలను) ఎల్లప్పుడూ హెచ్చరిస్తూ వచ్చాము. దానిలో (ఆ రాత్రిలో), ప్రతి విషయం వివేకంతో విశదీకరించ బడుతుంది; మా ఆజ్ఞానుసారంగా, నిశ్చయంగా మేము (సందేశహారులను) పంపుతూవచ్చాము.) (అల్ దుఖ్ఖాన్:3-5)

షేక్ అబ్దులర్రహ్మాన్ బిన్ నాసిర్ సాది (ర) గారు ఈ వాక్యం యొక్క వివరణలో ఈ విధంగా తెలియజేశారు; విధికి సంబంధించినటువంటి ప్రతి ఆజ్ఞ చట్టబద్ధంగా ఆ రోజున అల్లాహ్ తరపున నిర్ణయించడం జరుగుతుంది, మరియు ఈ విధి వ్రాసి ఉంచబడుతుంది, కనుక ఇది కూడా మనం ముందు చెప్పుకున్నటువంటి విషయం లాంటిదే' ఈ రాత్రిలో కూడా అల్లాహ్ తఆల సమస్త సృష్టి జీవుల యొక్క విధిని వారి యొక్క జీవితాల గురించి, వారి ఉపాధి గురించి, వారి ఆచరణ గురించి, ఇలా ప్రతి విషయం గురించి లిఖించి ఉంచుతాడు.

ఓ అల్లాహ్ దాసులారా! మీరు తెలుసుకోండి అల్లాహ్ మీపై కరుణించుగాక! విధివ్రాతపై విశ్వాసం తీసుకురావడం అంటే' మనిషి అతని యొక్క చర్యలలో (అతను చేసే మంచి పనులలో లేక చెడు పనులలో) అతనిని బలవంతానికి గురిచేయడం కాదు, అల్లాహ్ మనిషికి ఆలోచించే మేధస్సును ఇచ్చాడు అతని చిత్తానికి అతన్ని వదిలిపెట్టాడు, మరియు మంచి చెడు తెలుసుకునే జ్ఞానాన్ని ప్రసాదించాడు, అనగా వీటి ద్వారా మానవుడు సన్మార్గం ఏదో అప మార్గం ఏదో తెలుసుకొని నడుచుకోవాలి. మరియు అల్లాహ్ మనిషికి మంచిని చేయమని, బంధుత్వాలను కలుపుకోమని, మంచి నడవడిక అలవర్చుకోమని ఆజ్ఞాపించాడు, మరియు అశ్లీల కార్యాల నుంచి దూరంగా ఉండమని, చెడు పనులకు దూరంగా ఉండమని, దౌర్జన్యం చేయకూడదని ఆజ్ఞాపించాడు, ఈ విధంగా అల్లాహ్ ప్రతి విషయాన్ని కూడా దాసుని చిత్తానికి వదిలేసాడు. అతను కోరుకుంటే కృతజ్ఞతా భావంతో మసులుకొని విధేయత చూపుతూ దైవ ధర్మంపై స్థిరంగా ఉంటాడు, లేక తన ఇష్ట ప్రకారం అప మార్గాన్ని ఎంచుకొని అవిధేయతతో కూడినటువంటి జీవితాన్ని గడుపుతాడు. ఆతర్వాత అల్లాహ్ ప్రళయ దినం రోజున అతని జీవితానికి సంబంధించినటువంటి లెక్కను తీసుకుంటాడు, అతని యొక్క ఆచరణ బాగుంటే అతని ప్రతిఫలం బాగుంటుంది, ఒకవేళ అతని ఆచరణ చెడుగా ఉంటే అతనికి దుష్ఫలితమే లభిస్తుంది. అల్లాహ్ తఆల దాసుల యొక్క ఇష్టాన్ని గురించి తెలియజేస్తూ ఇలా అంటున్నాడు:

﴿ فَمَن شَآءَ ٱتَّخَذَ إِلَىٰ رَبِّهِۦ مَـَٔابًا ﴿٣٩﴾ ﴾

(కావున ఇష్టమున్నవాడు, తన ప్రభువు వైపునకు చేరే మార్గాన్ని అవలంబించాలి!) (అల్ నబా:39)

ఒకచోట ఇలా అంటున్నాడు:

﴿ فَمَن شَآءَ فَلْيُؤْمِن وَمَن شَآءَ فَلْيَكْفُرْ ﴾

(కావున ఇష్టపడిన వారు దీనిని విశ్వసించ వచ్చు మరియు ఇష్టపడని వారు దీనిని తిరస్కరించవచ్చు!") (అల్ కహఫ్:29)

మరియు ఇలా తెలియజేస్తున్నాడు:

﴿ فَأْتُواْ حَرْثَكُمْ أَنَّىٰ شِئْتُمْ ﴾

(కావున మీ పొలాలకు మీరు కోరిన విధంగా పోవచ్చు.) (అల్ బఖర:223)

ఈ విషయాన్ని కూడా తెలుసుకోండి అల్లాహ్ మీపై అల్లాహ్ కరుణించుగాక! మీకు ఒక పెద్ద ఆచరణ కై అజ్ఞాపించి ఉన్నాడాని మీరు గుర్తుపెట్టుకోండి అల్లాహ్ ఇలా అన్నాడు:

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيْهِ وَسَلِّمُواْ تَسْلِيمًا ﴿٥٦﴾ ﴾

(నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.) (అల్ అహ్ జాబ్:56)

ఓ అల్లాహ్! నీ దాసుడు మరియు నీప్రవక్త అయిన ముహమ్మద్ సల్లల్లాహు అలైహివ సల్లమ్ పై నీ కారున్యాన్ని అవతరింప చేయి ఆయన ఖలీఫాలు,తాబయీనులను పూర్తి చిత్తశుద్ది తో అనుసరించే వారిని ఇష్టపడు ప్రేమించు.

ఓ అల్లాహ్! ఇస్లాం ముస్లిం లకు గౌరవ మర్యాదలు ప్రసాదించు షిర్క్ ,ముష్రిక్ లను అవమాన బరుచు నీవు నీ ధర్మం అయిన ఇస్లాం కు శత్రువులు ఎవరైతే ఉన్నారో వారిని సర్వ నాశనం చేయి మరియు ఏకేశ్వరోపశకులకు నీ సహాయాన్ని అందించు.

ఓ అల్లాహ్! మా దేశాలలో భద్రత ను ప్రసాదించు మా నేతల వ్యవహారాన్ని సరిదిద్దు ,సన్మార్గం చూపే మరియు సన్మార్గము పై నడిచే వారీగా చేయి

ఓ అల్లాహ్! మా పాపాలను మరియు మా ఆచరణలో ఏర్పడిన కొరతను క్షమించు, ఓ అల్లాహ్ మమ్ములను ఆ నరకాగ్ని నుంచి రక్షించు,మాకు మోక్షాన్ని ప్రసాదించు.

ఓ అల్లాహ్! మాకు ఈ ప్రపంచంలో పుణ్యాన్ని పరలోకం లో సాఫల్యాన్ని ప్రసాదించు , నరక శిక్షల నుండి మమ్ములను కాపాడు .

ఓ అల్లాహ్! మేము నీతో స్వర్గం గురించి ప్రాధేయపడుతున్నాము, మరియు ఆ స్వర్గం లోకి ప్రవేశించేటువంటి ఆచరణని మాకు ప్రసాదించమని వేడుకుంటున్నాము, మరియు ఆ నరకం నుండి నీ శరణు వేడుకుంటున్నాము మరియు నరకానికి దగ్గర చేసేటువంటి ప్రతి పని నుండి నీ శరణు కోరుకుంటున్నాము.

ఓ అల్లాహ్! నేను నీ శరణులోకి వస్తున్నాను, ఏ అనుగ్రహాలు నాపై ఉన్నాయో నీ ఆ అనుగ్రహాలు నా నుండి దూరం కాకుండా ఉండటానికి, నీవు నన్ను ఏ సుఖంలో సౌఖ్యంలో ఉంచావో అది కూడా మారిపోకూడదు అని, నీ వైపు నుండి నేను ఏ అకస్మాత్తు ప్రమాదంలో పడకుండా ఉండటానికి, మరియు నీ అన్ని రకాల కోపానికి, ఆగ్రహానికి గురికాకుండా ఉండటానికి .

ఓ అల్లాహ్! మమ్ములను క్షమించు, మరియు మా కంటే ముందు గతించిన మా విశ్వాస సోదరుల పాపాలను కూడా క్షమించు, మరియు విశ్వాసుల గురించి మా హృదయాలలో కుళ్లు, కుతంత్రాలు మరియు ద్వేషాన్ని నింపకు, నిశ్చయంగా నీవు కారుణించే వాడవు మరియు క్షమించే వాడవు.

سُبْحَٰنَ رَبِّكَ رَبِّ ٱلْعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلْمُرْسَلِينَ وَٱلْحَمْدُ لِلَّهِ رَبِّ ٱلْعَٰلَمِينَ

అంశము: ప్రవక్త ముహమ్మద్(ﷺ)పై విశ్వాసం యొక్క షరతులు మరియు భంగపరిచే విషయాలు

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

అన్నిటికంటే ఉత్తమమైనమాట అల్లాహ్ మాట, మరియు అందరికంటే ఉత్తతమైనపద్ధతి ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి పద్ధతి. అన్నిటికంటే నీచమైనది ఇస్లాంలో క్రొత్తగా సృష్టించబడివి. మరియు ఇస్లాంలో క్రొత్తగా సృష్టించబడిన ప్రతికార్యము బిద్అత్ క్రిందికే వస్తుంది మరియు ప్రతిబిద్అత్ మార్గభ్రష్టత్వము మరియు ప్రతి మార్గభ్రష్టత్వము నరకములోకి తీసుకువెళ్ళేదే.

ఓ ముస్లిం లారా! అల్లాహ్ యొక్క భయాన్ని ఆయన దైవభీతిని కలిగి ఉండండి ఆయనకు విధేయత చూపండి అవిధేయత నుంచి దూరంగా ఉండండి మరియు తెలుసుకోండి, ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి ప్రవక్తత్వం గురించి సాక్ష్యమిచ్చే వారి సాక్ష్యంలో ఎనిమిది షరతులు ఉన్నప్పుడే అది వారి కొరకు ఉపయోగపడుతుంది.

1. దీని అర్థాన్ని తెలుసుకొని అర్థం చేసుకోవాలి, అనగా ఆయన అల్లాహ్ వైపు నుంచి పంపబడినటువంటి నిజ ప్రవక్త అని విశ్వసించాలి.

2. మనసుతో (హృదయపూర్వకంగా) స్వీకరించాలి, ఇందులో ఎటువంటి అనుమానానికి తావు ఉండరాదు, దీనికి ఆధారం అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ إِنَّمَا ٱلْمُؤْمِنُونَ ٱلَّذِينَ ءَامَنُوا۟ بِٱللَّهِ وَرَسُولِهِۦ ثُمَّ لَمْ يَرْتَابُوا۟ ﴾

(అల్లాహ్ ను, ఆయన ప్రవక్తను (దృఢంగా)విశ్వసించి, తరువాత ఎలాంటి సందేహానికి తావీయకుండా ఉంటారో) (అల్ హుజూరాత్:15)

3. అంతర్గతంగా మరియు బహిర్గతంగా అన్ని వేళలా ప్రవక్తకు విధేయత చూపాలి. దీనికి ఆధారం అల్లాహ్ ఇలా తెలియజేస్తున్నాడు:

﴿ وَمَن يُسْلِمْ وَجْهَهُۥٓ إِلَى ٱللَّهِ وَهُوَ مُحْسِنٌ فَقَدِ ٱسْتَمْسَكَ بِٱلْعُرْوَةِ ٱلْوُثْقَىٰ ﴾

(ఎవరయితే సద్వర్తనుడయి ఉండి-తన్ను తాను అల్లాహ్‌కు సమర్పించుకున్నాడో, అతను నిశ్చయంగా గట్టి కడియాన్ని పట్టుకున్నాడు.) (లుఖ్మాన్:22)

4. ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారిని ప్రవక్త అని విశ్వసించి వాటి ఆవశ్యకతలను స్వీకరించాలి, అందులో నుండి దేనిని తిరస్కరించినా, వారు దైవదౌత్యాన్ని తిరస్కరించిన వారవుతారు.

5. ఏకాగ్రచిత్తంతో విశ్వసించాలి, ఇందులో కేవలం అల్లాహ్ యొక్క ప్రసన్నత మాత్రమే ఉండాలి, షిర్క్ ఉండరాదు, మరియు ప్రాపంచిక ప్రయోజనాల లబ్ధి కూడా ఉండరాదు' ఉదాహరణకు: కపట విశ్వాసుల మాదిరిగా ఉండరాదు.

6. సత్యంతో పాటు దీనిపై స్థిరంగా ఉండాలి, దీనికి ఆధారం అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ وَلَقَدْ فَتَنَّا ٱلَّذِينَ مِن قَبْلِهِمْ ۖ فَلَيَعْلَمَنَّ ٱللَّهُ ٱلَّذِينَ صَدَقُوا۟ وَلَيَعْلَمَنَّ ٱلْكَٰذِبِينَ ﴿٣﴾ ﴾

(వారి పూర్వీకులను కూడా మేము బాగా పరీక్షించాము. వీరిలో సత్యవంతులెవరో, అసత్యవాదులెవరో నిశ్చయంగా అల్లాహ్ తెలుసుకుంటాడు.) (అల్ అన్కబూత్:3)

మహా ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా తెలియజేశారు: ఏ వ్యక్తి అయితే స్వచ్ఛమైన మనసుతో అల్లాహ్ తప్ప మరో ఆరాధ్య దైవం మరెవరూ లేరని, మరియు మహా ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) అల్లాహ్ యొక్క రసూల్ అని విశ్వసిస్తారో వారిపై నరకాగ్నిని నిషేధించ బడుతుంది.(బుఖారి)

7. ప్రవక్తను మరియు ప్రవక్తను విశ్వసించే వారిని ప్రేమించాలి, మరియు ప్రవక్తను ద్వేషించే వారిని ద్వేషించాలి.

8. ప్రవక్తపై విశ్వాసానికి విరుద్ధమైనటువంటి వాటిని తిరస్కరించాలి, ప్రవక్తపై విశ్వాసానికి విరుద్ధమైనటువంటి విషయాలు ఎన్నో ఉన్నాయి. అందులో పెద్దది ఏమిటంటే అల్లాహ్ ను వదిలి ఇతరులను ఆరాధించుట దీన్ని తిరస్కరించడం తప్పనిసరి, మరియు ఆరాధనలన్నీటిని అల్లాహ్ కు సమర్పించుకోవడం కూడా తప్పనిసరియే. అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ فَمَن يَكۡفُرۡ بِٱلطَّٰغُوتِ وَيُؤۡمِنۢ بِٱللَّهِ فَقَدِ ٱسۡتَمۡسَكَ بِٱلۡعُرۡوَةِ ٱلۡوُثۡقَىٰ لَا ٱنفِصَامَ لَهَاۗ ﴾

(కనుక ఎవరయితే అల్లాహ్ తప్ప వేరితర ఆరాధ్యులను (తాగూత్‌ను) తిరస్కరించి అల్లాహ్‌ను మాత్రమే విశ్వసిస్తారో వారు దృఢమైన కడియాన్ని పట్టుకున్నారు.)(అల్ బఖర:256)

ఓ విశ్వాసులారా ప్రవక్త పై విశ్వాసాన్ని భంగపరిచే విషయాలు ఐదు ఉన్నాయి:

మొదటి విషయం: పైన తెలియజేయబడినటువంటి ఎనిమిది షరతులలో నుండి ఒకటి లేదా దాని కంటే ఎక్కువ వాటిని తిరస్కరించడం.

రెండో విషయం: ధర్మంలో ఉన్నటువంటి ఏదైనా పెద్ద ప్రత్యేకత కలిగిన విషయాన్ని తిరస్కరించడం, ఉదాహరణకు: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి దైవదౌత్యాన్ని లేక ఆయన మనలాంటి మనిషి అనే విషయాన్ని తిరస్కరించడం, ఉమ్మత్ పై ఆయనకు ఉన్నటువంటి హక్కులను తిరస్కరించడం, ఆయన చిట్టచివరి

ప్రవక్త అన్న విషయాన్ని తిరస్కరించడం, లేక ప్రవక్త వారు ధర్మాన్ని ప్రజల వరకు చేర్చారు అన్న విషయాన్ని తిరస్కరించడం, లేక మానవుల కొరకు మరియు జిన్నాతుల కొరకు అందరికీ ఆయనే ప్రవక్తే అన్న విషయాన్ని తిరస్కరించడం, అలాగే ఇస్లాం మూల స్తంభాలను లేదా ఇస్లాంలో నిషేధించబడినటువంటి మద్యం, దొంగతనం, వ్యభిచారం వంటివి ఘోరమైన పాపాలు అనే విషయాన్ని తిరస్కరించడం.

మూడో విషయం: ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి వ్యక్తిగత జీవితాన్ని అవమానించడం, ఇది ప్రవక్త జీవితంలోనైనా లేక ఆయన మరణం తర్వాత అయినా సరే ఉదాహరణకు; ప్రవక్త గారి గౌరవ మర్యాదలకు ఆయన నిజాయితీకి ఆయన పవిత్రతకు భంగం కలిగించడం, వీటన్నిటి వలన ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి దైవదౌత్యాన్ని తిరస్కరించినట్లు అవుతుంది. ఎందుకంటే ఇది విశ్వాసానికి విరుద్ధమైనది. దీని ఆధారం ఖుర్ఆన్ లో తెలియజేయబడింది. అల్లాహ్ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారిని ప్రవక్తగా ఎన్నుకున్నాడు కాబట్టి ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారిని బాధించే వారు అవిశ్వాసులు అవుతారు. దీని ఆధారం అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ إِنَّ ٱلَّذِينَ يُؤْذُونَ ٱللَّهَ وَرَسُولَهُۥ لَعَنَهُمُ ٱللَّهُ فِى ٱلدُّنْيَا وَٱلْءَاخِرَةِ وَأَعَدَّ لَهُمْ عَذَابًا مُّهِينًا ﴿٥٧﴾ ﴾

(అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తను బాధించేవారిపై ప్రపంచంలోనూ, పరలోకంలోనూ అల్లాహ్ శాపం పడుతుంది. ఇంకా వారి కోసం అత్యంత అవమానకరమైన శిక్ష సిద్ధంగా ఉంది.) (అల్ అహ్ జాబ్:57)

తఅన్ (అపహస్యం) అనగా కారుణ్యం నుంచి దూరమవడం, కాబట్టి అల్లాహ్ తన కారుణ్యం నుంచి దూరం చేయబడే వారు అవిశ్వాసులే.

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారిని బాధించేటువంటి మరో విషయం ఏమిటంటే; హాస్యస్పందంగా అయిన లేక మామూలు స్థితిలో అయినా ఆయన్ను ఎగతాళి చేయడం.

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారిని ఎగతాళి చేసేవారు కాఫిర్ అనేటువంటి విషయాన్ని అల్లాహ్ సూరె తౌబాలో ఇలా తెలియపరిచాడు:

﴿ وَلَئِن سَأَلْتَهُمْ لَيَقُولُنَّ إِنَّمَا كُنَّا نَخُوضُ وَنَلْعَبُ ۚ قُلْ أَبِاللَّهِ وَءَايَٰتِهِۦ وَرَسُولِهِۦ كُنتُمْ تَسْتَهْزِءُونَ ﴿٦٥﴾ ﴾

((మీరు చెప్పకుంటూ ఉన్న విషయం ఏమిటి? అని) నువ్వు వారిని అడిగితే, "అబ్బే ఏమీలేదు. ఏదో సరదాగా, నవ్వులాటకు ఇలా చెప్పకుంటున్నాము" అని వారంటారు. ఏమిటీ, మీరు అల్లాహ్‌తో, ఆయన ఆయతులతో, ఆయన ప్రవక్తలతో పరిహాస మాడుతున్నారా? అని అడుగు. మీరింక సాకులు చెప్పకండి. మీరు విశ్వసించిన తరువాత అవిశ్వాసానికి ఒడిగట్టారు.) (అల్ తౌబా:65)

షేఖ్ అబ్దుర్రెహమాన్ బిన్ సాది (ర) వారు ఈ వాక్యం యొక్క వివరణలో ఇలా అంటున్నారు; అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తను ఎగతాళి చేయడం ఎంత పెద్ద అవిశ్వాసం అంటే దీని కారణంగా మనిషి ఇస్లాం పరిధి నుంచి వెళ్ళిపోతాడు, ఎందుకంటే ధర్మస్థాపన అనేది అల్లాహ్ మరియు ఆయన ధర్మం, ఆయన ప్రవక్తల గౌరవ మర్యాదలపై నిర్మించబడింది. కాబట్టి ఇందులో ఎగతాళి చేస్తే వాటికి విరుద్ధంగా చేసినట్లు అవుతుంది.

నాలుగో విషయం: ఇస్లాంను భంగపరిచే విషయాలలో ఏదైనా ఒక దానిలో పాలుపంచుకోవడం. ఉదాహరణకు; అల్లాహ్ ఆరాధనలో షిర్క్ చేయడం లేదా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) మార్గం కంటే మరొక మార్గం చాలా పరిపూర్ణమైనదని భావించడం, లేదా ప్రవక్త నిర్ణయం కంటే మరొకరి నిర్ణయమే

గొప్పదని విశ్వసించడం, లేదా వారిలాగా ఎవరైతే ప్రవక్త నిర్ణయం కంటే తాగూత్ (మిథ్యా)నిర్ణయానికే ప్రాధాన్యత ఇస్తారో లేదా వారిలాగా ఎవరైతే కమ్యూనిజానికి ఇస్లాం ధర్మం పై ప్రాధాన్యతను కనబరుస్తారో అలాంటి వారు కూడా కాఫిర్ అవుతారు. లేదా మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు తీసుకువచ్చినటువంటి బోధనలను ద్వేషించడం, మరియు అల్లాహ్ యొక్క ధర్మం అందులో ఉన్నటువంటి ప్రతిఫలం మరియు శిక్షను గురించి ఎగతాళి చేయడం, ఇవన్నీ కూడా కుఫ్ర్ లోకి వస్తాయి, లేదా జాదు అనగా చేతబడి లాంటి విషయాల్లో పాల్గొనడం, లేక అల్లాహ్ యొక్క ధర్మం నుంచి ముఖం తిప్పుకోవడం, అనగా ధర్మాన్ని నేర్చుకోకుండా దానిపై ఆచరించకుండా ఉండటం.

ఐదవ విషయం: ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి గొప్పదనంలో అతిశయిల్ల రాదు అనగా ఆయనను గౌరవించడంలో, కీర్తించడంలో హద్దును అధిగమించరాదు. ప్రవక్త వారు ఆయన జీవితంలో మరియు చివరి జీవిత కాలంలో తన గురించి ప్రజలు అతి చేయడం నుండి వారించారు, ప్రజలు దీని నుంచి దూరంగా ఉండాలని హెచ్చరించారు.

అతిశయిల్లడం నుండి వారిస్తూ పదుల సంఖ్యలో ప్రవక్త వారు హదీసుల ద్వారా తెలియపరిచారు. ఒక హదీస్ లో ఇలా ఉంది ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) కథనం ప్రకారం ఆయన ఇలా అన్నారు; నేను ప్రవక్త వారు తెలియజేస్తుండగా విన్నాను.

"క్రైస్తవులు మరియం కుమారుడైన ఈసా ఏసుక్రీస్తును పొగడటంలో మితిమీరినట్లుగా మీరు నా ప్రశంసలో మితిమీర కండి, నేనొక దాసుడిని మాత్రమే కనుక నన్ను దైవదాసుడు అని మరియు ఆయన ప్రవక్త అని అనండి".(బుఖారి)

"ఇత్రా" అంటే ప్రశంసించడంలో మితిమీరడం.

అల్లాహ్ ఖుర్ఆన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్షింప చేయుగాక ,ఆయన వివేకం తో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే భాగ్యం ప్రసాదించుగాక

,అల్లాహ్ మనందరిని క్షమించుగాక, మీరు కూడా అల్లాహ్ ను క్షమాపణ వేడుకోండి నిశ్చయంగా ఆయన (తౌబా) పశ్చాత్తాపం చెందే వారిని తప్పక మన్నిస్తాడు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత

మీరు తెలుసుకోండి! అల్లాహ్ మీపై కరుణించు గాక మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి ప్రశంసలో అతిశయిల్లడం రెండు విధాలు. ఒకటి; దీనివలన ఇస్లాం పరిధి నుంచి వెళ్ళిపోతారు, రెండు; ఇది మొదటి దాని కంటే తక్కువ స్థాయి కలది.

ఇస్లాం ధర్మ పరిధి నుండి వెళ్లిపోవడం అనే దానికి ఉదాహరణ: ప్రవక్త గారి కొరకు ఏదేని ఆరాధన చేయడం, ఉదాహరణకు ప్రవక్తను వేడుకోవడం లేక సృష్టికర్త లక్షణాలలో నుండి ఏదైనా లక్షణాన్ని ప్రవక్త వారి వైపు ఆపాదించడం. ఉదాహరణకు; వర్షం కురిపించడం లేక ఉపాధి కల్పించడం లేదా అగోచర జ్ఞానాన్ని కలిగి ఉన్నారని చెప్పడం, ఇవన్నీ కూడా అవిశ్వాసానికి సంబంధించినటువంటి విషయాలు ప్రవక్త గారి ప్రశంసలో మితిమీరడం అవుతుంది అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ قُل لَّآ أَمۡلِكُ لِنَفۡسِي نَفۡعٗا وَلَا ضَرًّا إِلَّا مَا شَآءَ ٱللَّهُۚ وَلَوۡ كُنتُ أَعۡلَمُ ٱلۡغَيۡبَ لَٱسۡتَكۡثَرۡتُ مِنَ ٱلۡخَيۡرِ وَمَا مَسَّنِيَ ٱلسُّوٓءُۚ ﴾

((ఓ ప్రవక్తా! వారికి) చెప్ప: "అల్లాహ్ తలచినంత మాత్రమే తప్ప నేను సయితం నా కోసం లాభంగానీ, నష్టంగానీ చేకూర్చుకునే అధికారం నాకు లేదు. నాకే గనక అగోచర విషయాలు తెలిసివుంటే నేనెన్నో ప్రయోజనాలు పొంది ఉండేవాణ్ణి. ఏ నష్టమూ నాకు వాటిల్లేది కాదు.) (అల్ ఆరాఫ్:188)

అతిశయిల్లడంలో రెండవ రకం: ఇది కూడా మొదటి దాని వైపే తీసుకు వెళుతుంది, మరియు ఇది దైవ దూషణ లేని ఆవిష్కరణగా పరిగణించబడుతుంది, ఉదాహరణకు; ప్రవక్త పుట్టుకపై ప్రమాణం చేయడం లేదా ప్రవక్త జన్మదినాన్ని జరుపుకోవడం, లేదా ప్రవక్తను అల్లాహ్ కాంతితో పుట్టించాడు అని నమ్మడం, లేదా అల్లాహ్ ఈ సృష్టిని కేవలం ప్రవక్త కోసమే ఉనికిలోకి తీసుకు వచ్చాడని నమ్మడం, లేదా ప్రత్యేకంగా ప్రవక్త వారి సమాధి సందర్శనకు ప్రయాణం ప్రారంభించడం, ఈ ఆచరణలో చాలామంది పాల్గొంటున్నారు, మరియు సత్కార్యంగా భావించి చేస్తున్నారు, వాస్తవానికి ఇది ఒక "కొత్త పాకడ" ఎందుకంటే వారు దీని ద్వారా సామీప్యం పొందాలని చేస్తున్నారు, కానీ ధర్మం దీనికి ఏ విధంగానూ అనుమతించలేదు. మరియు ఈ విధంగా చేయడం నుండి వారించడం జరిగింది, ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు ఇలా తెలియజేశారు: మూడు మస్జిదులు మస్జిదే హరామ్, మరియు నా మస్జిద్ అనగా మస్జిదే నబవి మరియు మస్జిదే అఖ్సా ఈ మూడు మస్జిదులు తప్ప మరే మస్జిద్ వైపు పుణ్య సంకల్పంతో ప్రయాణం చేయరాదు.(బుఖారి, ముస్లిం)

ఈ హదీస్ లో ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు తెలియజేసిన విషయం ఏమిటంటే మనిషి యొక్క సంకల్పం మస్జిదే నభవి సందర్శనకై ఉండాలి ప్రవక్త వారి సమాధి సందర్శనకు కాకూడదు! మరియు ఎవరైతే ఈ విధంగా సంకల్పించుకున్నారో వారు సమీప్యం పొందడం కొరకు ధర్మానికి విరుద్ధంగా చేశారు కాబట్టి ఈ ఆచరణను వారి వైపు ఆపాదించడం జరుగుతుంది. ఇది స్వీకరించబడదు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా తెలియచేశారు: ఎవరైనా మేము ఆజ్ఞాపించని దానిని ఆచరిస్తే, అది రద్దు చేయబడుతుంది.

మరోచోట ఇలా తెలియజేశారు: ఆచరణలు అన్ని సంకల్పాలపై ఆధారపడి ఉన్నాయి. అనగా ఆచరణలు స్వీకరించాలంటే సంకల్పాలు సవ్యంగా ఉండాలి, ఒక విశ్వాసి మస్జీద్ ఎ నబవీ లోనికి ప్రవేశించి రెండు రకాతుల నమాజ్ చదివితే అతని

యొక్క ఉద్దేశం నెరవేరుతుంది. ఆ తరువాత అతను ప్రవక్త గారి సమాధిని కూడా సందర్శించవచ్చు మరియు ఆయన అనుచరులు (అబూబక్ర్ మరియు ఉమర్) లపై సలాం పంపవచ్చు, మరియు అక్కడి నుంచి మస్జీద్ ఎ ఖుబా వెళ్లి అక్కడ కూడా రెండు రకాతులు నమాజ్ చదవవచ్చు, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఇలా చేసేవారు. మరియు అతనికి బఖీ స్మశాన వాటిక సందర్శించే అనుమతి కూడా ఉంది. అక్కడ సమాధి అయినటువంటి వారిపై సలాం పంపవచ్చు, అదేవిధంగా వేరే ఇతర స్మశాన సందర్శనం చేసి వాటి నుంచి హితోపదేశాన్ని పొంది చనిపోయిన వారిపై సలాం పంపవచ్చు.

ఓ ముస్లిం లారా! మహా ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారిని గౌరవించే విషయంలో వ్యక్తులు మూడు రకాలు.

మొదటి రకం వారు: వీరు మహాప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి మాటలను త్రోసిపుచ్చుతారు, ఆయనకు విధేయత గానీ ఆయన గౌరవ మర్యాదలను లెక్కచేయరు, ఏదైతే విధి చేయబడిందో వాటిపై ఆచరించరు, వీరు కూడా రెండు రకాలు.

ఒకటి; వారు పాపాలకు పాల్పడి ఏమరుపాటుకు లోనైనటువంటివారు ప్రవక్త గారి విధేయత నుంచి విముఖత చూపుతారు.

రెండు; వీరు బిద్అతీలు అయి ఉంటారు, ప్రవక్త గారి విధానంగా భావించి తప్పడు మార్గాలలో నడుస్తారు, మరియు ప్రవక్త కంటే కూడా తమ ఇమాములు కి ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తారు, ఉదాహరణకి రవా ఫిజ్ మరియు సూఫీలు.

రెండవ రకం వారు: "ఘులూ" అతియశిల్లె వారు, వీరు ప్రవక్త వారి గొప్పతనంలో మితిమీరి ప్రవర్తిస్తారు, ప్రవక్త కొరకు కొన్ని ప్రత్యేక కార్యాలను నిర్వహిస్తారు, ఉదాహరణకు; దుఆ చేయడం లేదా బలిదానం చేయడం లేదా అల్లాహ్ కలిగినటువంటి గుణగణాలను ప్రవక్త వైపు ఆపాదించడం, లేక ఆయన అగోచర

జ్ఞానాన్ని కలిగి ఉన్నాడని చెప్పడం ఈ విధమైనటువంటి మితిమీరితనాన్ని వాళ్లు ప్రదర్శిస్తారు, ఇది సమాధి పూజ చేసేటువంటి వారిలో ఎక్కువగా ఉంటుంది.

మూడవ రకం వారు; మధ్యస్థ వైఖరి అవలంబించేవారు వీరు ప్రవక్త పట్ల ఉన్నతమైనటువంటి ప్రేమానుబంధాన్ని కలిగిఉంటారు మరియు ప్రవక్త యొక్క చట్టపరమైన హక్కులను నెరవేరుస్తారు మరియు ప్రవక్త గొప్పతనంలో మితిమీరి ప్రవర్తించరు. అల్లాహ్ మనందరిని ఈ వర్గం వారిలో చేర్చుగాక మరియు దీనిపై స్థిరంగా ఉంచుగాక!

ఈ విషయాన్ని కూడా తెలుసుకోండి అల్లాహ్ మీపై కరునించుగాక! అల్లాహ్ మీకు ఒక పెద్ద ఆచరణ కై అజ్ఞాపించి ఉన్నాడాని మీరు గుర్తుపెట్టుకోండి అల్లాహ్ ఇలా అన్నాడు.

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

(నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.) (అల్ అహ్ జాబ్:56)

ఓ అల్లాహ్ నీవు నీ దాసుడు మరియు ప్రవక్త అయిన ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పై శాంతి మరియు శుభాలను పంపు ఆయన ఖలీఫాలు, తాబయీన్లు మరియు ప్రళయం వరకు ఎవరైతే చిత్తశుద్ధితో అనుసరిస్తారో వారిని ఇష్టపడు ప్రేమించు.

سُبۡحَٰنَ رَبِّكَ رَبِّ ٱلۡعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلۡمُرۡسَلِينَ وَٱلۡحَمۡدُ لِلَّهِ رَبِّ ٱلۡعَٰلَمِين

అంశము: ప్రవక్త ముహమ్మద్ (ﷺ) పై విశ్వాసం యొక్క అవశ్యకతలు

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

అన్నిటికంటే ఉత్తమమైనమాట అల్లాహ్ మాట, మరియు అందరికంటే ఉత్తతమైనపద్దతి ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి పద్దతి. అన్నిటికంటే నీచమైనది ఇస్లాంలో క్రొత్తగా సృష్టించబడివి. మరియు ఇస్లాంలో క్రొత్తగా సృష్టించబడిన ప్రతికార్యము బిద్అత్ క్రిందికే వస్తుంది మరియు ప్రతిబిద్అత్ మార్గభ్రష్టత్వము మరియు ప్రతి మార్గభ్రష్టత్వము నరకములోకి తీసుకువెళ్ళేదే.

ఓ ముస్లింలారా! సర్వశక్తిమంతుడైన అల్లాహ్ కు భయపడండి, ఆయనకు విధేయత చూపండి మరియు ఆయన అవిధేయత పట్ల జాగ్రత్త వహించండి. మరియు అల్లాహ్ తన దాసుల పట్ల ఎంతటి కరుణామయుడు అంటే ఆయన వారిలో నుంచి ఒక ప్రవక్తను వారి మధ్యకు పంపి, వారికి తన వాక్యాలను చదివి, వారిని శుద్ధి చేసి, వారికి గ్రంథ జ్ఞానాన్ని వివేకాన్ని బోధించాడని తెలుసుకోండి. వారు ఇంతకు ముందు స్పష్టమైన మార్గ భ్రష్టత్వానికి లోనై ఉన్నారు.

ప్రవక్త పై విశ్వాసం తీసుకురావడానికి గల పదిహేను అవశ్యకతలు

1. ఆయన పేరు మరియు వంశవాళి యొక్క జ్ఞానాన్ని కలిగి ఉండాలి.

ముహమ్మద్ బిన్ అబ్దుల్లా బిన్ అబ్దుల్ ముత్తలిబ్ బిన్ హాషిమ్ బిన్ అబ్దె మనాఫ్ బిన్ ఖుసై బిన్ కిలాబ్ బిన్ ముర్రా బిన్ కబ్ బిన్ లువీ బిన్ గాలిబ్ బిన్ ఫహర్ బిన్ మాలిక్ ఇబ్నె అల్-నజ్ర్ ఇబ్నె కినానా ఇబ్న్ ఖుజైమా బిన్ ముద్రికహ్ బిన్ ఇలియాస్ ఇబ్నె ముజ్ర్ ఇబ్నె నజార్ ఇబ్నె మఅద్ ఇబ్నె అద్నాన్. అద్నాన్ ఇస్మాయీలు వంశస్థుడు, మరియు ఇస్మాయీలు ఇబ్రహీం వంశస్థుడు.

ఆయన పేరు ముహమ్మద్ బిన్ అబ్దుల్లాహ్ మరియు ఆయన ఖురైష్ తెగకు చెందినవాడని తెలుసునా సరిపోతుంది.

2. ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)పై విశ్వాసం యొక్క అవశ్యకతలలో ఒకటి, ఆయన దైవదౌత్యానికి సంబంధించి ఏ రుజువుల ద్వారా ఆయన పంపబడ్డారో' వాటన్నింటినీ విశ్వసించడం, అవి చాలా ఉన్నాయి, వాటిలో గొప్పవి ఖుర్ఆన్ అవతరణ, చంద్ర ఖండన, చెట్లు సజ్దాహ్ చేయడం, మరియు ఆయన చేతి వేళ్ల మధ్య నీటి ఊట ఉబికి రావడం, మరియు తినే ఆహారంలో సమృద్ధి (బర్కత్) లభించడం, మరియు భవిష్యత్తులో జరగబోయే విషయాల గురించి సమాచారం ఇవ్వడం.

3. ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)పై విశ్వాసం యొక్క అవశ్యకతలలో మరొకటి: ఆయన దైవదౌత్యం పై మరియు సందేశంపై విశ్వాసం తీసుకురావాలి, మరియు ఆయన అల్లాహ్ వైపు నుండి పంపించబడినటువంటి నిజమైన ప్రవక్త మరియు దైవ సందేహారుడు అని నమ్మాలి.

4. ప్రవక్త ((సల్లల్లాహు అలైహి వసల్లం))పై విశ్వాసం యొక్క అవశ్యకతలలో మరొకటి: అయన ప్రవక్తలలో ఆఖరి ప్రవక్త అని మరియు అయన తెచ్చిన సందేశం చివరి సందేశం అని నమ్మాలి. అల్లాహ్ ఈవిధంగా సెలవిస్తున్నాడు:

﴿ مَا كَانَ مُحَمَّدٌ أَبَآ أَحَدٍ مِّن رِّجَالِكُمْ وَلَٰكِن رَّسُولَ ٱللَّهِ وَخَاتَمَ ٱلنَّبِيِّـۧنَ ﴾

("ప్రజలారా! ముహమ్మద్((సల్లల్లాహు అలైహి వసల్లం)) మీ మగవారిలో ఎవరికి తండ్రి కాడు. అయితే ఆయన అల్లాహ్ యొక్క సందేశహరుడు. ప్రవక్తల పరంపరను పరి సమాప్తం చేసే చివరివాడును.) (అల్ అహ్ జాబ్:40)

సౌబాన్ (రజి) ఇలా తెలియజేస్తున్నారు: దైవ ప్రవక్త ((సల్లల్లాహు అలైహి వసల్లం)) ఇలా బోధించారు : "అతి త్వరలో నాఅనుచర సమాజంలో ముప్పై మంది అబద్దపు వ్యక్తులు వస్తారు, వారిలో ప్రతి ఒక్కరూ నేను ప్రవక్త అని వాదిస్తారు, కానీ నేనే చివరి ప్రవక్తను నా తరువాత ప్రవక్తల పరంపర సమాప్తం అవుతుంది, నా తర్వాత మరో ప్రవక్త రాడు".(అబూ దావూద్)

జాబిర్ (ర) ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా అన్నారు: "నాకు మరియు నా ముందున్న ప్రవక్తలందరి ఉదాహరణ ఎలాంటిదంటే ఒక వ్యక్తి ఒక ఇల్లు నిర్మించాడు మరియు అందులో అన్ని రకాల అలంకరణ చేశాడు, కానీ ఒక మూలలో ఒక ఇటుకను అమర్చలేదు ఇప్పుడు ప్రజలందరూ వచ్చి ఇంటి చుట్టూ నలువైపులా చూస్తున్నారు మరియు ఆశ్చర్యానికి లోనవుతూ ఇలా అంటారు ఇక్కడ ఒక ఇటుక ఎందుకు అమర్చలేదు అయితే ఆ ఇటుకను నేనే మరియు నేనే చిట్టచివరి ప్రవక్తను".(బుఖారి,ముస్లిం)

5. ప్రవక్త ((సల్లల్లాహు అలైహి వసల్లం))పై విశ్వాసం యొక్క అవశ్యకతలలో మరొకటి: ఆయన తీసుకువచ్చిన (షరీయత్) చట్టం దాని పూర్వం గతించిన (షరీయత్) చట్టాలన్నింటిని రద్దు చేస్తుందని విశ్వాసించాలి. ఉదాహరణకు ఈసా అలైహిస్సలాం మరియు మూసా అలైహిస్సలాం గారి చట్టాలు, అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

﴿ وَأَنزَلۡنَآ إِلَيۡكَ ٱلۡكِتَٰبَ بِٱلۡحَقِّ مُصَدِّقٗا لِّمَا بَيۡنَ يَدَيۡهِ مِنَ ٱلۡكِتَٰبِ وَمُهَيۡمِنًا عَلَيۡهِۖ ﴾

(ఓ ప్రవక్త) మేము నీ వైపుకు ఈ గ్రంథాన్ని సత్య సమేతంగా అవతరింపజేశాము. అది తన కన్నా ముందు వచ్చిన గ్రంథాలను సత్యమని ధ్రువీకరిస్తుంది ,వాటిని పరిరక్షిస్తుంది.) (అల్ మాయిదా:48)

6. అల్లాహ్ దాసులారా! ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)పై విశ్వాసం యొక్క ఆవశ్యకతలలో మరొకటి: ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు ప్రవక్తగా పంపబడిన తర్వాత అల్లాహ్ వద్ద ఇస్లాం ధర్మం తప్ప మరే ధర్మము ఆమోదయోగ్యం పొందదని విశ్వసించాలి. దీని గురించి అల్లాహ్ ఈ విధంగా సెలవిస్తున్నారు:

﴿ وَمَن يَبۡتَغِ غَيۡرَ ٱلۡإِسۡلَٰمِ دِينٗا فَلَن يُقۡبَلَ مِنۡهُ وَهُوَ فِي ٱلۡأٓخِرَةِ مِنَ ٱلۡخَٰسِرِينَ ٨٥ ﴾

(ఎవరైనా ఇస్లాంను కాకుండా మరో ధర్మాన్ని అన్వేషిస్తే అతని ధర్మం స్వీకరించబడదు. అలాంటి వ్యక్తి పరలోకంలో నష్టపోయిన వారిలో చేరిపోతాడు.) (ఆలె ఇమ్రాన్:85)

మరియు దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు ఇలా తెలియజేశారు: నా ప్రాణం ఎవరి ఆధీనంలో ఉందో ఆయన (అల్లాహ్)సాక్షిగా చెప్తున్నాను, నేటి కాలంలో (అనగా నా కాలంలో మరియు నా తర్వాత ప్రళయం వరకు) ఏ వ్యక్తి అయినా యూదుడైన లేక క్రైస్తవుడైన లేక మరే మతస్థుడైనా గురించి తెలుసుకున్న తర్వాత, నేను తెచ్చిన ధర్మంపై విశ్వాసం తీసుకురాకపోతే అతను నరకంలోకి వెళ్తాడు.(ముస్లిం)

7. దైవప్రవక్త (సల్లల్లాహు అలైహివ సల్లం) పట్ల విశ్వాసం యొక్క ఆవశ్యకతలలో ఒకటి: అయన (అల్లాహ్ యొక్క సందేశాన్ని) ప్రపంచ వాసులకు అందించాడని మరియు ఇస్లాం ధర్మాన్ని పూర్తి చేసి, తన సహచర సమాజాన్ని పూర్తి ఇస్లాం ధర్మ స్థితిలో వదిలి వెళ్ళాడని విశ్వసించడం. దీని గురించి అల్లాహ్ ఈ విధంగా సెలవిస్తున్నారు:

﴿ ٱلۡيَوۡمَ أَكۡمَلۡتُ لَكُمۡ دِينَكُمۡ وَأَتۡمَمۡتُ عَلَيۡكُمۡ نِعۡمَتِي وَرَضِيتُ لَكُمُ ٱلۡإِسۡلَٰمَ دِينٗاۚ ﴾

(ఈరోజు మీ కొరకు మీ ధర్మాన్ని పరిపూర్ణం గావించాను. మీపై నా అనుగ్రహాన్ని పూర్తి చేశాను .ఇంకా, ఇస్లాంను మీ ధర్మంగా సమ్మతించి ఆమోదించాను.) (అల్ మాయిదా:3)

మరియు దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి హదీసులో ఇలా తెలియ చేయబడింది, ఇమామ్ బుఖారి మరియు ఇమామ్ ముస్లిం గారు మస్రూఖ్ తరపు నుండి వచ్చినటువంటి హదీసులో ఈ విధంగా సెలవిచ్చారు: నేను ఆయిషా (రజి) గారి వద్ద కూర్చుని ఉన్నప్పుడు వారు ఈ విధంగా తెలియజేశారు: ఓ అబూ ఆయిషా! మూడు విషయాలు ఉన్నాయి, వాటిలో దేనినైనా ఎవరైనా చేస్తే, ఆ వ్యక్తి అల్లాహ్ పై అపనింద మోపినట్లు అవుతుంది. ఆమె నాకు చెప్పిన వాటిలో ఒకటి : ముహమ్మద్ ((సల్లల్లాహు అలైహి వసల్లం)) గారి పై అవతరించి వాటిలో కొన్ని విషయాలను ముహమ్మద్((సల్లల్లాహు అలైహి వసల్లం)) దాచిపెట్టారని భావించడం.(బుఖారి,ముస్లిం)

దీని గురించి అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

﴿ يَٰٓأَيُّهَا ٱلرَّسُولُ بَلِّغۡ مَآ أُنزِلَ إِلَيۡكَ مِن رَّبِّكَۖ ﴾

(ఓ ప్రవక్తా! నీ ప్రభువు తరపు నుండి నీపై అవతరింప జేయబడిన దానిని (ప్రజలకు) అందజెయ్యి .ఒకవేళ నువ్వు గనక ఈ పని చెయ్యకపోతే ,దైవ ప్రవక్తగా నీవు నీ ధర్మాన్ని నిర్వర్తించని వాడవవుతావు.) (అల్ మాయిదా:67)

అబూజర్ (రజి) వారు ఈ విధంగా తెలియ చేశారు: ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు గాలిలో ఎగిరే పక్షి గురించి సైతం మాకు తెలిసిన స్థితిలో మమ్మల్ని విడిచి వెళ్ళారు.

దైవ ప్రవక్త గారి సహబాలు చివరి హజ్ యాత్రలో దైవ ప్రవక్త గారి గురించి ఈ విధంగా సాక్ష్యం ఇచ్చారు. "దైవ ప్రవక్త గారు పూర్తి ధర్మాన్ని అందించారు."సాక్ష్యం ఇచ్చే సమయంలో 40,000 మంది సహాబాలు ఉన్నారు. మరియు దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) సహబాలతో ఇలా తెలియజేశారు: నేను మీ మధ్య ఒక వస్తువు వదిలి వెళుతున్నాను మీరు దానిని అనుసరించినంత కాలం మార్గ భ్రష్టులు కాలేరు. అదే "ఖుర్ఆన్ గ్రంథం". మరియు ఇంకా, నా గురించి మిమ్మల్ని ప్రశ్నించడం జరుగుతుంది. అప్పుడు మీరు ఏమంటారు? దానికి సహాబా (రజియల్లాహు అన్హుమ్),"మీరు ధర్మాన్ని మాకు అందించారు, సందేశ ప్రచారం చేశారు. ఎంత మేలు చేయాలో అంత మేలు చేసి దాని హక్కును నిర్వర్తించారు" అన్నారు. ఇది విన్న మహాప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం), తన చూపుడు వ్రేలిని ఆకాశం వైపునకు ఎత్తి దాన్ని ప్రజల వైపునకు వంచుతూ 'ఓ అల్లాహ్ దీనికి నీవే సాక్షివి' అని మూడు మార్లు పలికారు.(ముస్లిం)

8. మహాప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారిపై విశ్వాసం తీసుకురావడం యొక్క మరో ఒక అవశ్యకత ఏమిటంటే: ఆయన జిన్నులు మరియు మనుషులు కొరకు పంపబడినటువంటి దైవ సందేశహారులు అని విశ్వసించాలి. అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ قُلْ يَٰٓأَيُّهَا ٱلنَّاسُ إِنِّى رَسُولُ ٱللَّهِ إِلَيْكُمْ جَمِيعًا ﴾

((ఓ ముహమ్మద్ !)వారికి చెప్ప: ఓ ప్రజలారా !నేను భూమ్యాకాశాల సామ్రాజ్యానికి అధిపతి అయిన అల్లాహ్ తరపున మీరు అందరి వద్దకు పంపబడిన ప్రవక్తను.) (అల్ ఆరాఫ్:158)

అల్లాహ్ మరో చోట ఈ విధంగా సెలవిచ్చాడు:

﴿ وَمَآ أَرْسَلْنَٰكَ إِلَّا رَحْمَةً لِّلْعَٰلَمِينَ ﴿١٠٧﴾ ﴾

((ఓ ముహమ్మద్) మేము నిన్ను సమస్త లోకవాసుల కోసం కారుణ్యంగా చేసి పంపాము.) (అల్ అంబియా:107)

దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి ఇస్లాం ఆహ్వానము గురించి సూరతుల్ జిన్ లో ప్రస్తావించబడింది, మరియు కొన్ని జిన్నులు దైవ ప్రవక్త వద్ద ఇస్లాం స్వీకరించాయి. ఈ విషయం గురించి అల్లాహ్ సూరతుల్ అహ్ ఖాఫ్ లో ఈ విధంగా తెలియజేశాడు:

﴿ وَإِذْ صَرَفْنَآ إِلَيْكَ نَفَرًا مِّنَ ٱلْجِنِّ يَسْتَمِعُونَ ٱلْقُرْءَانَ فَلَمَّا حَضَرُوهُ قَالُوٓاْ أَنصِتُواْۖ فَلَمَّا قُضِىَ وَلَّوْاْ إِلَىٰ قَوْمِهِم مُّنذِرِينَ ﴿٢٩﴾ قَالُواْ يَٰقَوْمَنَآ إِنَّا سَمِعْنَا كِتَٰبًا أُنزِلَ مِنۢ بَعْدِ مُوسَىٰ مُصَدِّقًا لِّمَا بَيْنَ يَدَيْهِ يَهْدِىٓ إِلَى ٱلْحَقِّ وَإِلَىٰ طَرِيقٍ مُّسْتَقِيمٍ ﴿٣٠﴾ يَٰقَوْمَنَآ أَجِيبُواْ دَاعِىَ ٱللَّهِ وَءَامِنُواْ بِهِۦ يَغْفِرْ لَكُم مِّن ذُنُوبِكُمْ وَيُجِرْكُم مِّنْ عَذَابٍ أَلِيمٍ ﴿٣١﴾ ﴾

(ఓ ప్రవక్త!) జిన్నుల సమూహం ఒకదానిని మేము ఖుర్ఆన్ వినేందుకు మీ వైపునకు పంపిన సంగతిని కాస్త మననం చేసుకో. వారు ప్రవక్త దగ్గరకు చేరుకున్నప్పుడు, "నిశ్శబ్దంగా" వినండి అని (పరస్పరం) చెప్పుకున్నారు. మరి ఆ పారాయణం ముగియగానే ,తమ వర్గం వారిని హెచ్చరించడానికి వాళ్ల వద్దకు తిరిగివచ్చారు. వారిలా అన్నారు: ఓ మా జాతి వారలారా! మూసా తరువాత అవతరింప జేయబడిన గ్రంధాన్ని మేము విన్నాము. అది తనకు పూర్వం ఉన్న దైవ గ్రంథాలన్నింటినీ ధ్రువీకరిస్తుంది. ఇంకా అది సత్య ధర్మం వైపునకు, తిన్నని దారివైపునకు దర్శకత్వం వహిస్తుంది. ఓ నా జాతి వారలారా! అల్లాహ్ వైపునకు పిలిచే వాని మాట వినండి. అతన్ని విశ్వసించండి. అల్లాహ్ మీ పాపాలను మన్నిస్తాడు. బాధాకరమైన శిక్ష నుండి మిమ్మల్ని రక్షిస్తాడు.) (అల్ అహ్ ఖాఫ్:29-31)

దైవ ప్రవక్త సల్లలాహు అలైహి వసల్లం గారు అల్లాహ్ ఆజ్ఞ ప్రకారం మొదట ప్రజలందరినీ ఇస్లాం వైపునకు ఆహ్వానించారు, తర్వాత తమ తెగవారిని, దగ్గరి

బంధువులను, మరియు అరబ్బులను ఆహ్వానించారు. తర్వాత పర్షియన్, రోమన్ మరియు హబ్ష దేశపు రాజులను ఇస్లాం ధర్మం వైపునకు ఆహ్వానించారు. మరియు దైవ ప్రవక్త గారు ఇస్లాం ధర్మ మార్గాన్ని సులువు చేశారు. అల్లాహ్ ఆజ్ఞ ప్రకారం ధర్మ అవిశ్వాసులతో యుద్ధం చేశారు, దైవ ప్రవక్త గారు ఖుర్ఆన్ మరియు హదీసులను జాగ్రత్తపరిచారు. సిరియా మరియు ఈజిప్ట్ దేశాలపై యుద్ధాన్ని గెలిచారు, విగ్రహాలను ధ్వంసం చేశారు ప్రతిచోట తౌహీదును వ్యాపింప చేశారు. ఈ విధంగా దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు ఇస్లాం ధర్మం కోసం చాలా కష్టాలు సహించారు. ఈ విషయాల గురించి చరిత్రలో మరియు హదీస్ గ్రంధాలలో లిఖించబడింది. దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) పై మరియు ఆయన అనుచర సమాజంపై అల్లాహ్ కారుణ్యం కురియుగాక,వారికి ఇహ పరలోకాలలో సాఫల్యం కలుగుగాక. ఆమీన్

9. ప్రవక్తపై విశ్వాసం యొక్క ఆవశ్యకతలలో ఒకటి అయన మార్గదర్శకత్వం అత్యంత సంపూర్ణమైన మార్గనిర్దేశం, అని విశ్వసించటం. అదేవిధంగా హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లా (రజి)గారి ఉల్లేఖనం ప్రకారం దైవ ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు తన ఖుత్బాహ్ లో ఈ విధంగా సెలవిచ్చారు: అన్నిటికంటే ఉత్తమమైన మాట అల్లాహ్ మాట. మరియు అందరికంటే ఉత్త మైన పద్ధతి ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి పద్ధతి .అన్నిటికంటే నీచమైనది ఇస్లాంలో కొత్తగా సృష్టించబడినవి. మరియు ఇస్లాంలో కొత్తగా సృష్టించబడిన ప్రతీది మార్గ భ్రష్టత్వము.

10. ప్రవక్తపై విశ్వాసం యొక్క ఆవశ్యకతలలో ముఖ్యమైనది ఆయన హక్కులను నెరవేర్చడం, ఆయన్ని విశ్వసించడం మరియు అయన తెచ్చిన చట్టానికి (షరియత్) కు విధేయత చూపడం, అయన ఆజ్ఞాపించిన వాటిని చేయడం, మరియు నిషేధించిన వాటిని నివారించడం, అలాగే ఆయనను ప్రేమించడం. ఇవి ప్రవక్త యొక్క హక్కుల లోనివి.

11. దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) పై విశ్వాసం యొక్క అవశ్యకతలలో ఇంకొకటి: దైవ ప్రవక్త గారు మనలాంటి మనిషి మాత్రమే మరియు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు అల్లాహ్ దాసుడు మరియు ప్రవక్త మాత్రమే. ఆయన ఆరాధనకు అర్హుడు కాడు, అని విశ్వసించాలి. ఇదే విషయం గురించి అల్లాహ్ తన దివ్య ఖుర్ఆన్ గ్రంథంలో చాలాచోట్ల తెలియజేశారు.ఉదాహరణకు (సూరె అల్ ఇస్రా) ప్రారంభంలో అల్లాహ్ ఇలా తెలియజేస్తున్నాడు:

﴿ سُبۡحَٰنَ ٱلَّذِيٓ أَسۡرَىٰ بِعَبۡدِهِۦ لَيۡلٗا مِّنَ ٱلۡمَسۡجِدِ ٱلۡحَرَامِ إِلَى ٱلۡمَسۡجِدِ ٱلۡأَقۡصَا ﴾

("తన దాసుడ్ని రాత్రికి రాత్రే మస్జిదె హరామ్ నుండి మస్జిదె అక్సా వరకు తీసుకుపోయిన అల్లాహ్ పరిశుద్ధుడు.) (అల్ ఇస్రా:1)

ఉమర్ (రజి) గారు ఇలా ఉల్లేఖించారు: నేను దైవ ప్రవక్త గారు ఇలా అంటుండగా విన్నాను. ఓ నా సహచరులారా క్రైస్తవులు ఈసా ను పొగడటంలో మితిమీరి నట్లుగా నా ప్రశంసలో మీరు మితిమీరకండి, ఎందుకంటే నేను కేవలం ఒక దాసుడుని మరియు అల్లాహ్ యొక్క ప్రవక్తను మాత్రమే. (బుఖారి)

అల్లాహ్ ఇలా తెలియజేస్తున్నాడు:

﴿ قُلۡ إِنَّمَآ أَنَا۠ بَشَرٞ مِّثۡلُكُمۡ يُوحَىٰٓ إِلَيَّ أَنَّمَآ إِلَٰهُكُمۡ إِلَٰهٞ وَٰحِدٞۖ ﴾

(ఓ ప్రవక్త) వారికి ఇలా చెప్ప: నేనూ మీలాంటి మానవ మాతృణ్ణే. (కాకపోతే) మీ అందరి ఆరాధ్య దైవం ఒకే ఆరాధ్య దైవం అన్న సందేశం (వహి) నా వద్దకు పంపబడుతుంది.) (అల్ కహఫ్:110)

ఆయన మానవ మాత్రుడే అనే విషయం పై విశ్వాసం ఉండాలి, దీని ద్వార ఆయన మరియు సమస్త ప్రవక్తలు ఎటువంటి రుబూబియత్ మరియు ఉలూహియత్ లక్షణాలను కలిగి ఉండరు అనే విషయం వెలువడుతుంది.

అల్లాహ్ తన ప్రవక్తకు ఆజ్ఞాపిస్తూ తన దాసులతో ఈ విధంగా చెప్పమని అంటున్నారు:

(ఓ ప్రవక్త వారికి) చెప్ప : అల్లాహ్ తలచినంత మాత్రమే తప్ప నేను సైతం నాకోసం లాభంగానీ. నష్టం గానీ చేకూర్చుకునే అధికారం నాకు లేదు .నాకే గనక అగోచర విషయాలు తెలిసివుంటే నేనెన్నో ప్రయోజనాలు పొంది ఉండేవాణ్ణి. ఏ నష్టమూ నాకు వాటిల్లేది కాదు .నిజానికి నేను విశ్వసించే వారికి హెచ్చరించే వాణ్ణి. శుభవార్తలు అందజేసేవాణ్ణి మాత్రమే.) (అల్ ఆరాఫ్:188)

ఈ ఆయత్ మరియు ఇటువంటి చాలా ఆయతులు దైవ ప్రవక్త గారు దైవదాసులు అనే అంశంపై సాక్ష్యాలుగా ఉన్నాయి. దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారిలో ఎటువంటి రుబూబియత్ మరియు ఉలుహియత్ సంబంధించిన గుణాలు లేవు. ఆయన దగ్గర అగోచర జ్ఞానం కూడా లేదు, ఆయనకు సృష్టిలో మార్పులు చేసే అర్హత లేదు, అదేవిధంగా ఆయన ప్రార్థనను వినలేరు. ఎందుకంటే ఆయన కూడా మన అందరిలాగే కేవలం అల్లాహ్ దాసుడు మాత్రమే. ఇంకా ఆయన కేవలం ప్రవక్త మాత్రమే ఇదే విధంగా ప్రవక్తలందరూ కూడాను కేవలం అల్లాహ్ దాసులు మాత్రమే.

12. ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)పై విశ్వాసం యొక్క ఆవశ్యకతలలో ఒకటి: ఆయన ఆదర్శ జీవితం, మంచి నైతికత మరియు గుణాలు, అల్లాహ్ మార్గంలో పోరాడటం మరియు సత్యాన్ని వ్యాప్తి చేయడంలో ఆయన సహనాన్ని సూచించే ఈ ప్రామాణికమైన సంకేతాలను విశ్వసించాలి.

13. దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)పై విశ్వాసం యొక్క ఆవశ్యకతలలో ఒకటి: ఆయన నైతికత మరియు గుణగణాలపై విశ్వాసం, అంటే ఆయన ఎత్తు, రూపం , నడక నాణ్యత, గౌరవప్రదమైన ముఖ లక్షణాలు, అందం, మరియు ఆయన పుట్టుక, అదేవిధంగా అల్లాహ్ ఆయనకి ప్రసాదించిన గొప్ప నైతికత, నిజాయితీ, విశ్వసనీయత, దయ, బంధుత్వ బంధాలను నిలబెట్టడం, క్షమాపణ మొదలైనవి.

ఇలాంటి గుణగణాలు మరెవరిలోనూ లేవు. అనేకమంది జ్ఞానవంతులు ప్రవక్త గారి నైతికత, మరియు గుణగణాలపై అనేక పుస్తకాలు, రచనలు రాయడం జరిగింది.

14. దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) పట్ల విశ్వాసం యొక్క అవశ్యకతలలో మరొకటి; ఆయన గురించి ప్రస్తావించబడిన వ్యక్తిగత మరియు షరియత్ పరమైన ప్రత్యేకతలపై విశ్వాసం.

వ్యక్తిగత ప్రత్యేకతలలో; ప్రవక్త యొక్క ముద్ర ఉంది, ఇది ఆయన ఎడమ భుజం వద్ద పావురం గుడ్డు పరిమాణంలో జుట్టుతో పాడుచుకు వచ్చిన మాంసపు ముక్క, ఆయన వ్యక్తిగత ప్రత్యేకత లలో మరొకటి: ఆయన కళ్ళు నిద్రపోతాయి, కానీ ఆయన హృదయం నిద్రపోదు. ఇంకా వాటిలో ఆయన శరీరం నుండి వెలువడే చెమట మరియు లాలాజలాన్ని అల్లాహ్ శుభంగా చేశాడు.

దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి (షరియత్) ధర్మపరమైన ప్రత్యేకతలలో ఒకటి; ఆయనకు వారసత్వం లేదు, ఆయనపై మరియు వారి వంశంపై దానధర్మాల సొమ్ము నిషిద్ధం చేయబడింది, సొమె విశాల్ (సహరీ మరియు ఇఫ్తార్ లేకుండా రోజ ఉండటం) దైవ ప్రవక్త గారి కొరకు ప్రత్యేకించబడినది, ప్రవక్త గారి కొరకు నలుగురు కంటే ఎక్కువ మందితో వివాహం సమ్మతించబడింది, మరియు ఆయనకు తన కోరిన వారితో వివాహం చేసుకోమని అనుమతి, (అనగా తనను తాను త్యగించుకున్న స్త్రీ) మరియు దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి మరణం ఎక్కడ సంభవిస్తుందో అక్కడే ఆయన ఖననం. ఈ విధమైన ప్రత్యేకతలు ఆయనలో అనేకంగా ఉన్నాయి.

ఓ అల్లాహ్ దాసులారా! ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి పై విశ్వాస అవసరాలలో చివరిది ఆయన పాప రహితులు అని విశ్వసించడం. ప్రవక్త గారు ఈ ఐదు విషయాలలో నిర్దోషి:

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు ధర్మ ప్రచారంలో ఎప్పుడు తప్పగాని, విషయాన్ని దాచడం గాని లేక మరిచిపోవడం గాని చేయలేదు. అల్లాహ్ ఈ విధంగా సెలవిస్తున్నాడు:

﴿ وَمَا يَنطِقُ عَنِ ٱلۡهَوَىٰٓ ۝٣ إِنۡ هُوَ إِلَّا وَحۡيٞ يُوحَىٰ ۝٤ ﴾

(అతను తన మనోవాంఛల ప్రకారం మాట్లాడడం లేదు. అది (అతను మాట్లాడేదంతా) అతని వద్దకు పంపబడే దైవ వాణి (వహీ) తప్ప మరేమీ కాదు.) (అల్ నజ్మ్:3-4)

ఇంకొక చోట అల్లాహ్ ఈ విధంగా సెలవిస్తున్నారు:

﴿ يَٰٓأَيُّهَا ٱلرَّسُولُ بَلِّغۡ مَآ أُنزِلَ إِلَيۡكَ مِن رَّبِّكَۖ وَإِن لَّمۡ تَفۡعَلۡ فَمَا بَلَّغۡتَ رِسَالَتَهُۥۚ وَٱللَّهُ يَعۡصِمُكَ مِنَ ٱلنَّاسِۗ ﴾

(ఓ ప్రవక్తా !నీ ప్రభువు తరపు నుండి నీపై అవతరింప జేయబడిన దానిని (ప్రజలకు)అందజెయ్యి. ఒకవేళ నువ్వు గనక ఈ పని చెయ్యకపోతే ,దైవ ప్రవక్తగా నీవు నీ ధర్మాన్ని నిర్వర్తించని వాడవవుతావు .అల్లాహ్ నిన్ను ప్రజల (కీడు)నుంచి కాపాడుతాడు.) (అల్ మాయిదా:67)

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు పాప రహితులు: ఆయన ప్రవక్త కాక ముందు నుండి కూడా ఎప్పుడూ బహు దైవారాధనకు పాల్పడలేదు, ఆయన చరిత్ర ద్వారా వెలువడేటువంటి విషయం ఆయన ఎప్పుడూ ఏ విగ్రహానికి సాష్టాంగ పడలేదు, వారి తెగ వారు చేసే ఏ బహుదైవారాధనలలో కూడా ఆయన పాల్గొనలేదు, మరియు ఆయన ఎన్నో సంవత్సరాలు హీరా గుహలో అల్లాహ్ ఆరాధన చేస్తూ ఉన్నారు. ఆయన ఆ గుహలో ఒక్కరే ఉండేవారు, ఆయన ఏక దైవారాధన పై స్థిరంగా ఉండటంలో ఎంత మాత్రమూ ఆశ్చర్యానికి లోనవలసిన అవసరం లేదు. ఎందుకంటే ఆయన హృదయం నుండి షైతాన్ బాగాన్ని రెండుసార్లు

శుభ్రం చేశారు. ఒకసారి ఆయన చిన్నతనంలో, మరోసారి ఆయన గారి యవ్వనంలో ఈ విషయం ఆయన హృదయాన్ని చీల్చే సంఘటనలో తెలుపజేయడం జరిగింది. (అల్లాహ్ ఆయనపై శాంతి కురిపించుగాక) ఆమీన్.

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు పాప రహితులు అనే మరో అంశంలో కొన్ని విషయాలు ఈ విధంగా ఉన్నాయి: ఆయన ఎన్నడూ ఘోరమైన పాపాలకు పాల్పడలేదు, దీనికి ఆయన జీవిత చరిత్ర ఒక సాక్ష్యం. ఆయన ప్రవక్త కాక మునుపు గాని తర్వాత కానీ ఎన్నడూ మద్యం సేవించలేదు, ఆయన చేయి ఎన్నడూ పరాయి స్త్రీని తాకలేదు, ఆయన ఎప్పుడూ అసత్యం పలకలేదు, ప్రవక్త గారు తన సహచరులతో ఇలా అన్నారు: "మీ అందరిలో కల్లా నేనే ఎక్కువగా అల్లాహ్ కు భయపడే వాడిని మరియు మీలో అత్యంత పవిత్రుడిని".

ఇంకా ఇమామ్ ఖుర్ తుబి (ర) గారు ఇలా అన్నారు: ప్రవక్తలు ఎన్నడూ ఎటువంటి చిన్న పెద్ద తప్పులు చేయడం గానీ మరియు చెడు వ్యసనాలకు బానిసవ్వటం గాని జరగదు.

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి పాప రహిత అంశాలలో ఇంకొకటి: అల్లాహ్ ఆయన గారి వంశాన్ని వ్యభిచారం నుండి శుద్ధపరిచాడు. వారి తల్లితండ్రుల తరపు వాళ్లను కూడా అల్లాహ్ వ్యభిచారం నుండి రక్షించారు. మరియు ప్రవక్త గారు దైవ సమ్మతమైన వివాహ సంబంధం ద్వారా జన్మించారు. ఇదే అంశాన్ని అబ్దుల్లా బిన్ అబ్బాస్ గారి హదీసులో ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు ఈ విధంగా తెలిపారు: "నా తల్లిదండ్రుల మధ్య ఎటువంటి అక్రమ సంభంధం లేదు అల్లాహ్ నన్ను మంచి మూలాల నుండి స్వచ్ఛమైన శుద్ధి చేసిన మంచి గర్భంలో తరలించాడు. నేను ఆ రెండు కుటుంబ శాఖలు ఏకమైన తర్వాత వాటిలో నేను ఉత్తముడిని".

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి పాప రహిత అంశాలలో ఇంకొకటి: ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు చెడు నైతికత విషయంలో పరమ పవిత్రులు,

మరియు ఆయన నైతికత ప్రస్థావన చాలా పెద్దది. ప్రవక్త గారి గుణగణాల గురించి ఒక్క మాటలో చెప్పాలంటే ఆయన గురించి ఖుర్ఆన్ లో అల్లాహ్ ఇచ్చిన సాక్ష్యం చాలు:

﴿ وَإِنَّكَ لَعَلَىٰ خُلُقٍ عَظِيمٍ ۝٤ ﴾

(ఇంకా, నీవు నైతికంగా అత్యున్నత స్థానంలో ఉన్నావు.) (అల్ ఖలమ్:4)

ప్రవక్త ((సల్లల్లాహు అలైహి వసల్లం)) వారిపై విశ్వాసం ఉంచడానికి గల పదిహేను ఆవశ్యకతలు వీటిని అనుసరిచడంలో అల్లాహ్ మనందరికీ సహాయాన్ని చేకూర్చుగాక ఆయన్ను విశ్వసించే వారిలో మరియు ఆయన్ను అనుసరించే వారిలో చేర్చుగాక. వీరే అసలైన సాఫల్యం పొందేవారు.

అల్లాహ్ ఖుర్ఆన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్షింప చేయుగాక ,ఆయన వివేకం తో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే భాగ్యం ప్రసాదించుగాక ,అల్లాహ్ మనందరిని క్షమించుగాక, మీరు కూడా అల్లాహ్ ను క్షమాపణ వేడుకోండి నిశ్చయంగా ఆయన (తౌబా) పశ్చాత్తాపం చెందే వారిని తప్పక మన్నిస్తాడు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత

ఈ విషయాన్ని కూడా తెలుసుకోండి అల్లాహ్ మీపై కరునించుగాక అల్లాహ్ మీకు ఒక పెద్ద ఆచరణ కై అజ్ఞాపించి ఉన్నాడాని మీరు గుర్తుపెట్టుకోండి అల్లాహ్ ఇలా అన్నాడు:

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ۝٥٦ ﴾

(నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.) (అల్ అహ్ జాబ్:56)

ఓ అల్లాహ్! నీ దాసుడు మరియు నీప్రవక్త అయిన ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) పై నీకారున్యాన్ని అవతరింపచేయి ఆయన ఖలీఫాలు,తాబయీనులను పూర్తి చిత్తశుద్ది తో అనుసరించే వారిని ఇష్టపడు ప్రేమించు.

ఓ అల్లాహ్! ఇస్లాం ముస్లింలకు గౌరవ మర్యాదలు ప్రసాదించు షిర్క్ ,ముష్రిక్ లను అవమాన బరుచు నీవు నీ ధర్మం అయిన ఇస్లాం కు శత్రువులు ఎవరైతే ఉన్నారో వారిని సర్వ నాశనం చేయి మరియు ఏకేశ్వరోపశకులకు నీ సహాయాన్ని అందించు.

سُبْحَٰنَ رَبِّكَ رَبِّ ٱلْعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلْمُرْسَلِينَ وَٱلْحَمْدُ لِلَّهِ رَبِّ ٱلْعَٰلَمِين

అంశము:ప్రవక్త ముహమ్మద్ (ﷺ) గారి గొప్పతనానికి గల పది కారణాలు

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

ఓ ముస్లింలారా! సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌కు భయపడండి మరియు తెలుసుకోండి ఈ ఉమ్మత్ కు అల్లాహ్ తఆలా గొప్ప ప్రాధాన్యతను ప్రసాదించాడు. మరియు తన సృష్టిలో ఉత్తమ వ్యక్తిని ప్రవక్తగా మరియు దైవసందేశ హరునిగా ఎన్నుకున్నాడు, ఆయనే మహా ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఆయన వాస్తవంగా సమస్త మానవులలో నైతికతపరంగా, జ్ఞానపరంగా, ఆచరణ పరంగా, ఉత్తములు దీని కారణంగానే ఈనాడు పూర్తి ప్రపంచంపై ఆయన యొక్క ప్రభావం మనకు కనిపిస్తుంది.

మానవులైన లేక జిన్నులైన లేక వేరే ఇతర జీవరాసులైన ప్రవక్త యొక్క ప్రభావం వారిపై ఉంటుంది కాబట్టి ప్రవక్త వారు వాస్తవంగా ఒక గొప్ప వ్యక్తిత్వం కలిగినటువంటి వ్యక్తి, ఆయన లాంటి వ్యక్తి ఈ భూప్రపంచంపై పుట్టలేదు మరియు పుట్టడు కూడా, మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి గొప్పదనం కేవలం కొన్ని కోణాలకే పరిమితం కాదు ప్రతి అంశంలోనూ ప్రతి కోణాన్ని కలిగి ఉంటుంది, మరియు ప్రవక్త గారి గొప్పదనం గురించి ఎన్నో ఆధారాలు దాదాపు వంద కంటే పైపెచ్చు మనకు లభిస్తాయి, ప్రతి ఆధారం మరో ఆధారానికి భిన్నంగా ఉంటుంది అందులో ఇవి కొన్ని:

1. అల్లాహ్ తఆలా ప్రవక్త వారిని దైవ సందేశహారునిగా బాధ్యతలు నెరవేర్చడానికి సమస్త మానవులలో నుండి ఎన్నుకున్నాడు. అల్లాహ్ తన ప్రవక్తతో ఇలా అన్నాడు:

﴿ وَأَرۡسَلۡنَٰكَ لِلنَّاسِ رَسُولٗاۚ ﴾

(ఓ ముహమ్మద్!) మేము నిన్ను సమస్త జనులకు సందేశం అందజేసేవానిగా చేసి పంపాము.) (అల్ నిసా:72)

2. మహా ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి మరొక గొప్పదనం ఏమిటంటే; అల్లాహ్ తఆలా ఆయనను (నబి) ప్రవక్తగా మరియు (రసూల్) దైవ సందేశహారునిగా ఎన్నుకున్నాడు.

3. మహా ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి గొప్పతనంలో భాగంగా మరొక ఆధారం ఏమిటంటే; ఆయన "ఊలుల్ అజ్మ్" ప్రవక్తలలోని వారు. "ఊలుల్ అజ్మ్" ప్రవక్తలు ఐదుగురు నూహ్, ఇబ్రహీం, మూసా, ఈసా, మరియు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారు.

4. మహాప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)గారి మరొక గొప్పదనం ఏమిటంటే; అల్లాహ్ తఆలా ఆయన ప్రవక్తత్వాన్ని సూచించే ఎన్నో సంకేతాలను ఉన్నతీకరించాడు. ఇబ్నే ఖయ్యిమ్(ర) తన గ్రంథమైనటువంటి "ఇగాసతు అల్ లహ్ఫాన్" యొక్క చివరి భాగంలో వెయ్యి కంటే ఎక్కువ సూచనలను తెలియజేశారు. ఇది దాసులపై అల్లాహ్ యొక్క కారుణ్యం ఎందుకంటే ప్రవక్తపై ప్రజలు విశ్వాసం తీసుకురావడంలో ఈ సూచనలు ఎంతో తోడ్పడతాయి, మరియు శత్రువుల యొక్క వాదనలను తిప్పికొడతాయి.

5. మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి మరో గొప్పదనం ఏమిటంటే; అల్లాహ్ తఆలా ప్రవక్త వారికి ప్రసాదించిన అద్భుతాలలో ప్రళయం వరకు ఉండేటువంటి ఒక మహా గొప్ప అద్భుతం "దివ్య ఖుర్ఆన్".

ఎందుకంటే ప్రవక్తలు చేసినటువంటి అద్భుతాలు వారి మరణంతోనే ముగిసిపోయాయి, కానీ ఖుర్ఆన్ ఎంతటి మహా అద్భుతం అంటే ఈ భూమాకాశాలు అంతమయ్యేంతవరకు ఉంటుంది. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు తెలియజేశారు: దైవ ప్రవక్తలలో అద్భుతాలు ప్రసాదించబడని ప్రవక్త అంటూ లేరు, మరియు ప్రజలు వీటి ప్రకారమే వారిని విశ్వసించారు మరియు నాకు ప్రసాదించబడినటువంటి అతిపెద్ద అద్భుతం "ఖుర్ఆన్ " అల్లాహ్ దీనిని నాపై అవతరింపజేశాడు మరియు నాకు నమ్మకముంది రేపు ప్రళయ దినం రోజున ప్రవక్తల అందరిలో కెల్లా నాఅనుచర సమాజమే ఎక్కువగా ఉంటుంది.(బుఖారి, ముస్లిం)

6. మహా ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) యొక్క గొప్పదనానికి గల మరొక రుజువు ఏమిటంటే; అల్లాహ్ అయనపై అత్యుత్తమ (షరియత్‌ను) ధర్మాన్ని అవతరింపజేసాడు, మరియు అన్ని ఆకాశ గ్రంథాలలో ఉన్న అన్ని ప్రధాన ఆజ్ఞలను మరియు బోధనలను అందులో ఉండేలా చేసాడు, మరియు వాటికి మరిన్ని ఆజ్ఞలను కూడా జోడించాడు.

7. మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి గొప్పదనం యొక్క మరొక రుజువు ఏమిటంటే అల్లాహ్ ఆయనపై వహీ ద్వారా షరీయత్ యొక్క వివరణ తెలియజేసే హదీసులను కూడా అవతరింపజేశాడు.

8. మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి గొప్పదనం యొక్క మరొక రుజువు ఏమిటంటే అల్లాహ్ ప్రవక్త వారిని సమస్త మానవులు మరియు జిన్నాతుల కొరకు దైవ సందేశారునిగా చేసి పంపించాడు కానీ ఇతర ప్రవక్తలను మాత్రం ఒక ప్రత్యేక జాతి కొరకు పంపించాడు. అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

﴿ وَمَآ أَرۡسَلۡنَٰكَ إِلَّا كَآفَّةٗ لِّلنَّاسِ بَشِيرٗا وَنَذِيرٗا ﴾

((ఓ ముహమ్మద్!) మేము నిన్ను సమస్త జనులకు శుభవార్తను అందజేసేవానిగా, హెచ్చరించేవానిగా చేసి పంపాము.) (అల్ సబా:28)

అల్లాహ్ తఆలా మరో చోట ఇలా తెలియ చేస్తున్నాడు:

﴿ وَمَآ أَرۡسَلۡنَٰكَ إِلَّا رَحۡمَةٗ لِّلۡعَٰلَمِينَ ١٠٧ ﴾

((ఓ ముహమ్మద్!) మేము నిన్ను సమస్త లోకవాసుల కోసం కారుణ్యంగా చేసి పంపాము.) (అల్ అంబియా:107)

మరియు అల్లాహ్ ఈ విషయాన్ని కూడా తెలియజేశాడు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి సందేశాన్ని జిన్నులు కూడా స్వీకరించాయి.

﴿ وَإِذۡ صَرَفۡنَآ إِلَيۡكَ نَفَرٗا مِّنَ ٱلۡجِنِّ يَسۡتَمِعُونَ ٱلۡقُرۡءَانَ فَلَمَّا حَضَرُوهُ قَالُوٓاْ أَنصِتُواْۖ فَلَمَّا قُضِيَ وَلَّوۡاْ إِلَىٰ قَوۡمِهِم مُّنذِرِينَ ٢٩ ﴾

((ఓ ప్రవక్తా!) జిన్నుల సమూహం ఒకదానిని మేము ఖుర్ఆన్ వినేందుకు నీ వైపునకు పంపిన సంగతిని కాస్త మననం చేసుకో. వారు ప్రవక్త దగ్గరకు చేరుకున్నప్పుడు, "నిశ్శబ్దంగా వినండి" అని (పరస్పరం) చెప్పుకున్నారు. మరి ఆ పారాయణం ముగియ గానే, తమ వర్గం వారిని హెచ్చరించటానికి వాళ్ల వద్దకు తిరిగి వచ్చారు.) (అల్ అహ్ ఖాఫ్:29)

మరో చోట ఇలా సెలవిచ్చాడు:

﴿ يَٰقَوۡمَنَآ أَجِيبُواْ دَاعِيَ ٱللَّهِ وَءَامِنُواْ بِهِۦ يَغۡفِرۡ لَكُم مِّن ذُنُوبِكُمۡ وَيُجِرۡكُم مِّنۡ عَذَابٍ أَلِيمٖ ٣١ ﴾

(ఓ మా జాతివారలారా! అల్లాహ్ వైపునకు పిలిచేవాని మాట వినండి. అతన్ని విశ్వసించండి. అల్లాహ్ మీ పాపాలను మన్నిస్తాడు. బాధాకరమైన శిక్ష నుండి మిమ్మల్ని రక్షిస్తాడు.) (అల్ అహ్ ఖాఫ్:31)

ఈ వాక్యంలో అల్లాహ్ వైపు పిలిచే "దాయి" అనగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు అని అర్థం. ఆయన ద్వారానే జిన్నాతులు ఖుర్ఆన్ పారాయణాన్ని విన్నాయి.

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా అన్నారు: "ప్రతి ప్రవక్త తన ప్రజల కోసం ప్రత్యేకంగా పంపబడ్డాడు. మరియు నేను ఎరుపు మరియు నలుపు అందరి కొరకు పంపబడ్డాను".(ముస్లిం) ఈ హదీస్ లో ఎరుపు మరియు నలుపు అనగా పూర్తి ప్రపంచం అని అర్థం.

9. మహా ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి గొప్పదనం గురించి మరొక రుజువు ఏమిటంటే; అల్లాహ్ తఆలా ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి ద్వారా ప్రవక్తల యొక్క పరంపరను ముగించాడు, మరియు ఆయనను చిట్ట చివరి ప్రవక్తగా చేసి పంపాడు. అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ مَّا كَانَ مُحَمَّدٌ أَبَآ أَحَدٍ مِّن رِّجَالِكُمْ وَلَٰكِن رَّسُولَ ٱللَّهِ وَخَاتَمَ ٱلنَّبِيِّـۧنَ ۗ وَكَانَ ٱللَّهُ بِكُلِّ شَىْءٍ عَلِيمًا ﴿٤٠﴾ ﴾

((ప్రజలారా!) ముహమ్మద్ (సఅసం) మీ మగవారిలో ఎవరికీ తండ్రికాడు. అయితే ఆయన అల్లాహ్ యొక్క సందేశహరుడు. ప్రవక్తల పరంపరను పరిసమాప్తం చేసే (చివరి) వాడు. అల్లాహ్ ప్రతిదీ తెలిసినవాడు.) (అల్ అహ్ జాబ్:40)

అబూ హురైరా (రజి) కథనం ప్రకారం ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా అన్నారు: "నాకు మరియు నా ముందున్న ప్రవక్తలందరి ఉదాహరణ ఎలాంటిదంటే ఒక వ్యక్తి ఒక ఇల్లు నిర్మించాడు మరియు అందులో అన్ని రకాల అలంకరణ చేశాడు, కానీ ఒక మూలలో ఒక ఇటుకను అమర్చలేదు, ఇప్పుడు ప్రజలందరూ వచ్చి ఇంటి చుట్టూ నలువైపులా చూస్తున్నారు మరియు ఆశ్చర్యానికి లోనవుతారు మరియు ఇలా

అంటారు ఇక్కడ ఒక ఇటుక ఎందుకు అమర్చలేదు! అయితే ఆ ఇటుకను నేనే మరియు నేనే చిట్టచివరి ప్రవక్తను.(బుఖారి, ముస్లిం)

10. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క గొప్పతనంలో భాగంగా మరొక రుజువు ఏమిటంటే; అల్లాహ్ తఆలా ఆయన ఘనతను ఉన్నతం చేశాడు అల్లాహ్ ఈ విధంగా సెలవిచ్చాడు:

﴿ وَرَفَعۡنَا لَكَ ذِكۡرَكَ ۝٤ ﴾

(ఇంకా – మేము నీ కీర్తిని ఉన్నతం చేశాము.) (అల్ షరహ్)

అల్లాహ్ తఆలా తన ప్రవక్త పేరును తౌహీద్ యొక్క సాక్ష్యంలో ఒక విడదీయరాని భాగంగా చేసాడు: "అల్లాహ్ తప్ప మరే ఆరాధనకు అర్హుడు లేడని నేను సాక్ష్యమిస్తున్నాను మరియు ముహమ్మద్ అల్లాహ్ యొక్క ప్రవక్త మరియు దాసుడు అని నేను సాక్ష్యమిస్తున్నాను", ఎన్నో ఆరాధనాలలో అల్లాహ్ పేరుతో ప్రవక్త పేరు కూడా ప్రస్తావించ బడుతుంది. అజాన్, అఖామత్, ఖుత్బా, నమాజ్, అత్తహియ్యాత్, మరియు ఎన్నో దుఆలలో. ఈ విధంగా ప్రవక్త గారి పేరు ప్రపంచ నలుమూలల మారుమ్రోగుతూ ఉంటుంది, మరియు ఈ విధంగా మరే వ్యక్తి గురించి లేదు. హస్సాన్ బిన్ సాబిత్ (రజి) గారు ఇలా అన్నారు:

ألم تر أن الله أخلد ذِكره إذا قال في الخمس المؤذن أشهد

وَضَمَّ الإلهُ اسمَ النبيِّ إلى اسمه إذا قال في الخمسِ المؤذنُ أشهدُ

وشقَّ له من اسمه لِيُجِلَّه فذو العرش محمودٌ وهذا محمدُ

అల్లాహ్, దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) పేరును తన పేరుతో జత చేసేశాడు. ఇక, ముఅజ్జిన్ (అజాన్ పలికే వ్యక్తి) (ప్రతిరోజూ) ఐదు సార్లు అజాన్ పలుకుతూ "అష్ హదు" అని అంటాడు మరియు అల్లాహ్ తన పేరుతోపాటు ఆయన పేరును

కలిపాడు, తద్వారా ఆయన్ను గౌరవించాలని. అందుకే అర్ష్ వాసుడు (అల్లాహ్) 'మహ్ మూద్' అయితే, ఈయన 'ముహమ్మద్' (సల్లల్లాహు అలైహి వ సల్లం).

ఓ ముస్లిం లారా! ఇవి మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి గొప్పదనానికి సంబంధించిన పది ఆధారాలు ఇలాంటి ఆధారాలు వంద కంటే ఎక్కువే ఉన్నాయి, దీని గురించి మీకు ముందు తెలియజేయడం జరిగింది.

అల్లాహ్ ఖుర్ఆన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్ణింప చేయుగాక ,ఆయన వివేకం తో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే భాగ్యం ప్రసాదించుగాక, అల్లాహ్ మనందరిని క్షమించుగాక, మీరు కూడా అల్లాహ్ ను క్షమాపణ వేడుకోండి నిశ్చయంగా ఆయన (తౌబా) పశ్చాత్తాపం చెందే వారిని తప్పక మన్నిస్తాడు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత

నిశ్చయంగా అత్యంత అసభ్యకరమైనటువంటి విషయం ఏమిటంటే ముస్తఫా (సల్లల్లాహు అలైహి వసల్లం) వారిని అవమానించడం, మరియు ఆయనను దూషించడం, కించపరచడం ఇలాంటి వారు ఇస్లాం మరియు ముస్లింల పట్ల విద్వేషాన్ని కలిగి ఉంటారు, వీరిని ఉద్దేశించి అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ إِنَّ شَانِئَكَ هُوَ ٱلْأَبْتَرُ ۝٣ ﴾

(ముమ్మాటికీ నీ శత్రువే నామరూపాల్లేకుండా పోయేవాడు.) (అల్ కౌసర్:3)

అనగా నిన్ను మరియు నీకు ప్రసాదించబడినటువంటి ధర్మాన్ని మరియు సన్మార్గాన్ని ద్వేషించేవారు నామరూపాలు లేకుండా పోతారు, వారి ప్రస్థావన చేసే వారెవరు ఉండరు, మరియు వారు అన్ని రకాల మెళ్ళ నుండి దూరమైపోతారు.

ఎవరైతే ఇస్లాంకు వ్యతిరేకంగా కుట్ర పన్నుతారో, వారికి వ్యతిరేకంగా అల్లాహ్ ఎలాంటి కుట్ర పన్నుతాడు అంటే, వారు ఇస్లాంపై దాడి చేసినప్పడల్లా వారి దేశాల దృష్టి ఇస్లాం వైపు పెరుగుతుంది, దాని ద్వారా వారు ఇస్లాం యొక్క బోధనలను మరియు ఇస్లాం యొక్క వాస్తవికతను తెలుసుకుంటారు. అంతేకాకుండా ఇస్లాం యొక్క ప్రచారాన్ని వ్యాపింప చేయడానికి ముస్లింలు తమ దేశాలలో దావా కార్యక్రమాలను వేగవంతం చేస్తారు అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ وَمَكَرُواْ مَكۡرٗا وَمَكَرۡنَا مَكۡرٗا وَهُمۡ لَا يَشۡعُرُونَ ٥٠ ﴾

(ఈ విధంగా వారు (రహస్యంగా) కుట్ర పన్నారు. మరి మేము కూడా మా వ్యూహాన్ని రచించాము. కాని దాని గురించి వారికి తెలీదు.) (అల్ నమ్ల్:50)

అదే సమయంలో, అవిశ్వాసులు ముస్లింలను రెచ్చగొట్టాలని కోరుకుంటారు, తద్వారా వారు హింస, కోపం, అజ్ఞానం, మూర్ఖత్వంతో విధ్వంసాలను సృష్టించాలని చూస్తారు, అలా జరిగినప్పడు వారు తమ జాతి వారితో ఇలా అంటారు ఇస్లాం మరియు ముస్లింలు ఏం చేస్తున్నారో చూశారా!. ఈ విధంగా ఇస్లాంపై బురదచల్లుతారు ఈ దృశ్యాలను ప్రసారం చేస్తారు.

కాబట్టి ఇలాంటి ఉపద్రవాల నుంచి అప్రమత్తంగా ఉండాలి. మరియు ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో సహనాన్ని ఆయుధంగా చేసుకోవాలి, మరియు ఆసందర్భంలో జ్ఞానవంతులు, పండితులు చూపిన మార్గదర్శకత్వాలను పాటించాలి, మరియు ఇలాంటి సంఘటనలను ఇస్లాం ప్రచారం కొరకు మరియు ఇస్లాం పై లేవనెత్తుతున్న సందేహాలను దూరం చేయడం కొరకు వినియోగించుకోవాలి, తద్వారా శత్రువుల మోసానికి లోను కాకుండా ఉంటాము, మరియు ఆ సందర్భంలో అల్లాహ్ యొక్క పరీక్ష మనపై అనుగ్రహంగా మారవచ్చు. అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ وَلَا يَسۡتَخِفَّنَّكَ ٱلَّذِينَ لَا يُوقِنُونَ ٦٠ ﴾

(నిశ్చయంగా అల్లాహ్ వాగ్దానం సత్యమైంది. నమ్మకం లేనివారు నిన్ను తడబాటుకు లోనుచేసే స్థితి రాకూడదు సుమా!) (అల్ రూమ్:60)

ఈ విషయాన్ని కూడా తెలుసుకోండి అల్లాహ్ మీపై కరునించుగాక! అల్లాహ్ మీకు ఒక పెద్ద ఆచరణ కై అజ్ఞాపించి ఉన్నాడాని మీరు గుర్తుపెట్టుకోండి అల్లాహ్ ఇలా అన్నాడు.

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

(నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.) (అల్ అహ్ జాబ్:56)

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జుమా రోజు వారిపై ఎక్కువగా దరూద్ మరియు సలాం పంపమని చెబుతూ ఇలా సెలవిచ్చారు: ఉత్తమమైన రోజుల్లో జుమా రోజు ఆ రోజునే ఆదమ్ అలైహిస్సలాం పుట్టించబడ్డారు, మరియు ఆయన అదే రోజున మరణించారు, మరియు అదే రోజున శంఖం పూరించబడుతుంది, అదే రోజు గావు "కేక" కూడా వినబడుతుంది. కాబట్టి ఆరోజు నాపై అతి ఎక్కువగా దరూద్ మరియు సలాం పంపండి అవి నా ముందు ప్రదర్శించబడతాయి.

سُبۡحَٰنَ رَبِّكَ رَبِّ ٱلۡعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلۡمُرۡسَلِينَ وَٱلۡحَمۡدُ لِلَّهِ رَبِّ ٱلۡعَٰلَمِينَ

అంశము: ప్రవక్త ముహమ్మద్(ﷺ)యొక్క హక్కు విధేయత

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

ఓ ముస్లింలారా! సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌కు భయపడండి మరియు తెలుసుకోండి ఈ ఉమ్మత్ కు అల్లాహ్ తఆలా గొప్ప ప్రాధాన్యతను ప్రసాదించాడు, మరియు తన సృష్టిలో ఉత్తమ వ్యక్తిని ప్రవక్తగా మరియు దైవ సందేశ హరునిగా ఎన్నుకున్నాడు, ఆయనే మహా ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు వాస్తవంగా సమస్త మానవులలో నైతికతపరంగా, జ్ఞానపరంగా, ఆచరణ పరంగా ఉత్తములు అల్లాహ్ తఆలా ప్రవక్తతో ఉత్తమంగా వ్యవహరించమని శ్రేయోభిలాషనియంగా ఉండమని అజ్ఞాపించాడు. తమీమ్ ధార్మి(రజి) కథనం ప్రకారం ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు ఇలా తెలియజేశారు: శ్రేయోభిలాషకు మరోపేరే ఇస్లాం దైవ ప్రవక్త ఇది ఎవరికోసం? అని సహాబాలు ప్రశ్నించగా! అల్లాహ్ కోసం ఆయన గ్రంథం కోసం ఆయన సందేశారుని కోసం ముస్లిం నాయకుల కోసం వారి జన సామాన్యం కోసం అని ఆయన విడమర్చి చెప్పారు. (ముస్లిం)

ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి యొక్క శ్రేయోభిలాష అనగా ఏమిటి? దీని గురించి ఒక పండితుడి వాక్యాన్ని వివరిస్తూ ఇమామ్ నవవి గారు తెలియజేశారు

మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి కొరకు శ్రేయోభిలాష అనగా; ఆయన దైవదౌత్యాన్ని నమ్మడం, ఆయన తెలియపరిచిన బోధనలను విశ్వసించడం, ఆయన ఆజ్ఞలను పాటించి, ఆయన వారించిన వాటికి దూరంగా ఉండటం, ఆయన జీవితంలో మరియు ఆయన మరణాంతరం ఆయనకు సహాయం చేయడం, ఆయనను ప్రేమించే వారిని ప్రేమించడం మరియు ఆయనను ద్వేషించే వారిని ద్వేషించడం, ఆయన హక్కులను గౌరవించడం ఆయన విధివిధానాలను బ్రతికించడం, ఆయన ధర్మాన్ని వ్యాపింప చేయడం, ఆయన తీసుకొచ్చినటువంటి చట్టాన్ని అమలు చేయడం, మరియు ధార్మిక చట్టం (షరీయత్) జ్ఞానాన్ని నేర్చుకోవడం, వాటి యొక్క అర్థాలను భావాలను తెలుసుకోవడం, మరియు అదే ధర్మం వైపు ప్రజలను ఆహ్వానించడం, మరియు ధర్మం విషయంలో ఆచితూచి అడుగులు వేయడం, ధర్మాన్ని ఉన్నతం చేయడం, దీని జ్ఞానాన్ని నేర్చుకునేటప్పుడు అనిగిమనిగి ఉండటం, మరియు తెలియని విషయాన్ని గురించి ధర్మం వైపు ఆపాదించకుండా ఉండటం, ధర్మ పండితులను గౌరవించడం, మరియు మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి నైతికతను గురించి ఆయన ఉత్తమ గుణగణాలను గురించి తెలుసుకోవడం, ఆయన కుటుంబ సభ్యులు మరియు ఆయన సహచరులను ప్రేమించడం, మరియు సున్నతులో బిద్అత్ సృష్టించే వారు మరియు సహాబాలపై దూషణ చేసే వారి నుండి దూరంగా ఉండటం.

ఓ ముస్లింలారా! మహా (ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం) వారి కొరకు శ్రేయోభిలాష యొక్క అతి ఉత్తమ పద్ధతి ఏమిటంటే ఆయనకు విధేయత చూపడం. ఎందుకంటే అల్లాహ్ సైతం తన విధేయతతో పాటు ప్రవక్త విధేయతను గురించి తెలియజేశాడు, మరియు తన దాసులకు కూడా దీని గురించి ఆజ్ఞాపించాడు అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ مَّن يُطِعِ ٱلرَّسُولَ فَقَدۡ أَطَاعَ ٱللَّهَۖ وَمَن تَوَلَّىٰ فَمَآ أَرۡسَلۡنَٰكَ عَلَيۡهِمۡ حَفِيظٗا ٨٠ ﴾

(ఈ ప్రవక్త (సఅసం)కు విధేయత చూపినవాడు అల్లాహ్‌కు విధేయత చూపినట్లే. మరెవరైతే విముఖత చూపుతారో వారిపై మేము నిన్ను కావలివానిగా చేసి పంపలేదు.) (అల్ నిసా:80)

దీనికి గల కారణం ఏమిటంటే, మహా ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు ఈ ధర్మాన్ని అల్లాహ్ వద్ద నుంచి తీసుకువచ్చారు, "ఆయన తన తరపు నుంచి ఏం చెప్పేవారు కాదు" ఆయన కేవలం అల్లాహ్ యొక్క సందేశహరుడు మాత్రమే అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ قُلۡ إِنَّمَآ أَنَا۠ بَشَرٞ مِّثۡلُكُمۡ يُوحَىٰٓ إِلَيَّ ﴾

((ఓ ప్రవక్తా!) వారికి ఇలా చెప్ప: "నేనూ మీలాంటి మానవ మాత్రుణ్ణే.(కాకపోతే) 'మీ అందరి ఆరాధ్యదైవం ఒకే ఆరాధ్య దైవం' అన్న సందేశం (వహీ) నా వద్దకు పంపబడుతుంది.) (అల్ కహఫ్:110)

అల్లాహ్ తఆలా దైవ గ్రంథమైనటువంటి దివ్య ఖుర్ఆన్ లో దాదాపు 33 చోట్ల మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి విధేయత గురించి ఆజ్ఞాపించాడు ఉదాహరణకు అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ وَمَآ ءَاتَىٰكُمُ ٱلرَّسُولُ فَخُذُوهُ وَمَا نَهَىٰكُمۡ عَنۡهُ فَٱنتَهُواْ ﴾

(దైవప్రవక్త మీకు ఇచ్చిన దానిని (సంతోషంగా) పుచ్చుకోండి. ఆయన ఏ విషయం నుండైన మిమ్మల్ని వారిస్తే, దాన్ని వదిలిపెట్టండి.) (అల్ హష్ర్:7)

మరోచోట ఇలా అంటున్నాడు:

﴿ فَإِن تَوَلَّوۡاْ فَإِنَّ ٱللَّهَ لَا يُحِبُّ ٱلۡكَٰفِرِينَ ٣٢ ﴾

(ఇంకా వారికి చెప్ప : "మీరు అల్లాహ్‌కూ, ప్రవక్తకూ విధేయులై ఉండండి." ఒకవేళ వారు విముఖత చూపితే అల్లాహ్ తిరస్కారులను ఏ మాత్రం ఇష్టపడడు.) (ఆలె ఇమ్రాన్:32)

మరోచోట ఇలా సెలవిస్తున్నాడు:

﴿ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓاْ أَطِيعُواْ ٱللَّهَ وَرَسُولَهُۥ وَلَا تَوَلَّوۡاْ عَنۡهُ وَأَنتُمۡ تَسۡمَعُونَ ٢٠ ﴾

(ఓ విశ్వాసులారా! అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకు విధేయులై ఉండండి. అంతా వింటూనే అతని (విధేయత) పట్ల విముఖులు కాకండి.) (అల్ అన్ ఫాల్:20)

మహోన్నతుడైన అల్లాహ్ ఇలా జ్ఞాపించాడు:

﴿ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓاْ أَطِيعُواْ ٱللَّهَ وَأَطِيعُواْ ٱلرَّسُولَ وَأُوْلِي ٱلۡأَمۡرِ مِنكُمۡ ﴾

(ఓ విశ్వాసులారా! అల్లాహ్‌కు విధేయత చూపండి. ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం)కు విధేయత చూపండి. మరియు మీలోని అధికారులకు కూడా.) (అల్ నిసా :59)

అదేవిధంగా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి ప్రామాణిక మైన హదీసులలో కూడా ఆయన విధేయత గురించి గట్టిగా తాఖీదు చేయడబడింది. ఆయన విధానాన్ని అవలంబించడం గురించి, ఆయన ఆజ్ఞలను పాటించడం గురించి, ఆయన వాక్కులను గౌరవించడం గురించి, తెలియజేయబడింది దీని గురించి అబూ హురైరా (రజి) కథనం ప్రకారం మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు ఇలా తెలియజేశారు: "నా అనుచర సమాజం అంతా స్వర్గంలోకి ప్రవేశిస్తారు, కానీ తిరస్కరించిన వారు తప్ప! సహాబాలు స్పందిస్తూ ఓ ప్రవక్త తిరస్కరించే వారెవరు? అప్పుడు ప్రవక్త వారు సమాధానం ఇస్తూ నాకు విధేయత చూపిన వారు స్వర్గంలోకి ప్రవేశిస్తారు మరియు నాకు అవిధేయత చూపిన వారు తిరస్కరించిన వారు అని అన్నారు".(బుఖారి)

అబూ హురైరా (రజి) కథనం ప్రకారం ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు ఇలా తెలియజేశారు: "నాకు విధేయత చూపిన వారు అల్లాహ్ కు విధేయత చూపినట్లు మరియు నాకు అవిధేయత చూపిన వారు అల్లాహ్ కు అవిధేయత చూపినట్లు". (బుఖారి, ముస్లిం)

అబూ హురైరా (రజి) కథనం ప్రకారం ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు ఇలా తెలియజేశారు: "నేను వారించినటువంటి విషయాలకు మీరు దూరంగా ఉండండి మరియు నేను ఆజ్ఞాపించినటువంటి విషయాలను తప్పక (మీ శక్తి మేరకు)పాటించండి". (బుఖారి, ముస్లిం)

హజ్రత్ అబూ సయీద్ (రజి) కథనం ప్రకారం ప్రవక్త (సల్లలాహు అలైహి వసల్లం) వారు ఇలా ప్రవచించారు: "నా ప్రాణం ఎవరి చేతిలో ఉందో ఆయన సాక్షిగా చెప్తున్నాను! మీరందరూ స్వర్గంలోకి ప్రవేశిస్తారు కానీ తిరస్కరించిన వారు తప్ప మరియు ఒంటె బెదిరినట్టు అల్లాహ్ మరియు ప్రవక్త నుండి తిరుగుబాటు చేస్తారు, అప్పుడు సహాబాలు ఇలా అడిగారు ప్రవక్త స్వర్గాన్ని ఎవరు తిరస్కరిస్తారు, అప్పుడు ప్రవక్త వారు ఇలా అన్నారు ఎవరైతే నాకు విధేయత చూపుతారో వారు స్వర్గంలోకి ప్రవేశిస్తారు మరియు ఎవరైతే నాకు అవిధేయత చూపారో వారు స్వర్గాన్ని తిరస్కరించారు. (ఇబ్నె హిబ్బాన్)

అల్లాహ్ ఖుర్ఆన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్షింప చేయుగాక ,ఆయన వివేకం తో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే భాగ్యం ప్రసాదించుగాక ,అల్లాహ్ మనందరిని క్షమించుగాక, మీరు కూడా అల్లాహ్ ను క్షమాపణ వేడుకోండి నిశ్చయంగా ఆయన (తౌబా) పశ్చాత్తాపం చెందే వారిని తప్పక మన్నిస్తాడు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత

ముస్లిం లారా! ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి విధేయతలో భాగం ఏమిటంటే బేధాభిప్రాయాలకు లోనైన ప్రతి సందర్భంలో వారి వైపు మరలడం, అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓاْ أَطِيعُواْ ٱللَّهَ وَأَطِيعُواْ ٱلرَّسُولَ وَأُوْلِي ٱلۡأَمۡرِ مِنكُمۡۖ فَإِن تَنَٰزَعۡتُمۡ فِي شَيۡءٖ فَرُدُّوهُ إِلَى ٱللَّهِ وَٱلرَّسُولِ إِن كُنتُمۡ تُؤۡمِنُونَ بِٱللَّهِ وَٱلۡيَوۡمِ ٱلۡأٓخِرِۚ ذَٰلِكَ خَيۡرٞ وَأَحۡسَنُ تَأۡوِيلًا ٥٩ ﴾

(ఓ విశ్వాసులారా! అల్లాహ్‌కు విధేయత చూపండి. ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం)కు విధేయత చూపండి. మరియు మీలోని అధికారులకు కూడా. ఆపైన ఏ విషయంలోనైనా మీ మధ్య వివాదం తలెత్తితే దాన్ని అల్లాహ్ మరియు ప్రవక్త వైపుకు మరల్చండి – మీకు నిజంగా అల్లాహ్‌పై, అంతిమ దినంపై నమ్మకం ఉన్నట్లయితే (మీరిలా చేయటం అవశ్యం)! ఇదే మేలైన పద్ధతి. పరిణామం రీత్యా కూడా ఇదే అన్నింటికంటే ఉత్తమమైనది.)(అల్ నిసా :59)

ఈ వాక్యం యొక్క వివరణలో ఇబ్నే ఖయ్యిం (రహి) గారు ఈ విధంగా తెలియజేశారు: జనులందరూ ఏకీభవించిన విషయం ఏమిటంటే అల్లాహ్ వైపు మరలడం అనగా ఆయన గ్రంథం వైపు మరలడం, మరియు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి వైపు మరలడం, (ఆయన జీవితంలో) ఆయన వైపు మరలడం, మరియు ఆయన మరణించిన తర్వాత ఆయన ప్రవచనాల వైపు మరలడం.

మరియు ఇది కూడా తెలుసుకోండి అల్లాహ్ ఆయనపై తన కారుణ్యాన్ని కురిపించు గాక అల్లాహ్ మీకు ఒక గొప్ప విషయం గురించి తెలియచేశాడు అల్లాహ్ ఈ విధంగా ఆజ్ఞాపించాడు:

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

(నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.) (అల్ అహ్ జాబ్:56)

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జుమా రోజు వారిపై ఎక్కువగా దరూద్ మరియు సలాం పంపమని చెబుతూ ఇలా సెలవిచ్చారు: ఉత్తమమైన రోజుల్లో జుమా రోజు ఆ రోజునే ఆదమ్ అలైహిస్సలాం పుట్టించబడ్డారు మరియు ఆయన అదే రోజున మరణించారు, మరియు అదే రోజున శంఖం పూరించబడుతుంది, అదే రోజు గావు "కేక" కూడా వినబడుతుంది. కాబట్టి ఆరోజు నాపై అతి ఎక్కువగా దరూద్ మరియు సలాం పంపండి, అవి నా ముందు ప్రదర్శించబడతాయి.

ఓ అల్లాహ్! నీ దాసుడు మరియు నీప్రవక్త అయిన ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) పై నీకారున్యాన్ని అవతరింపచేయి ఆయన ఖలీఫాలు,తాబయీనులను పూర్తి చిత్తశుద్ధి తో అనుసరించే వారిని ఇష్టపడు ప్రేమించు.

سُبْحَانَ رَبِّكَ رَبِّ ٱلْعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلْمُرْسَلِينَ وَٱلْحَمْدُ لِلَّهِ رَبِّ ٱلْعَٰلَمِينَ

అంశము: ప్రవక్త ముహమ్మద్(ﷺ)యొక్క హక్కు అయన్ను ప్రేమించడం

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

ఓ ముస్లిములరా! అల్లాహ్ కు భయపడండి, అల్లాహ్ యొక్క భయం మీ మనసులలో ప్రతి సమయంలో జనింప చేయండి, అల్లాహ్ కు విధేయత చూపండి, అల్లాహ్ అవిధేయత నుండి దూరంగా ఉండండి, గుర్తుంచుకోండి ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)గారి పట్ల ప్రేమ వారిని గౌరవించడం మనిషి విశ్వాసానికి నిబంధన మరియు ధర్మం యొక్క ముఖ్యమైన పునాది.

ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)వారి పట్ల ప్రేమ తప్పనిసరి. దీనికి గల ఆధారాలు అనేకం ఉన్నాయి. అల్లాహ్ ఈ విధంగా సెలవిస్తున్నాడు:

﴿ قُلْ إِن كَانَ ءَابَآؤُكُمْ وَأَبْنَآؤُكُمْ وَإِخْوَٰنُكُمْ وَأَزْوَٰجُكُمْ وَعَشِيرَتُكُمْ وَأَمْوَالٌ ٱقْتَرَفْتُمُوهَا وَتِجَٰرَةٌ تَخْشَوْنَ كَسَادَهَا وَمَسَٰكِنُ تَرْضَوْنَهَآ أَحَبَّ إِلَيْكُم مِّنَ ٱللَّهِ وَرَسُولِهِۦ وَجِهَادٍ فِى سَبِيلِهِۦ فَتَرَبَّصُوا۟ حَتَّىٰ يَأْتِىَ ٱللَّهُ بِأَمْرِهِۦ ۗ وَٱللَّهُ لَا يَهْدِى ٱلْقَوْمَ ٱلْفَٰسِقِينَ ﴿٢٤﴾ ﴾

(ఓ ప్రవక్తా!) వారికి చెప్పు: "ఒకవేళ మీ తండ్రులు, మీ కుమారులు, మీ సోదరులు, మీ భార్యలు, మీ సమీప బంధువులు, మీరు సంపాదించిన సిరిసంపదలు,

కుంటుపడుతుందేమోనని మీరు భయపడే మీ వర్తకం, మీకెంతో ప్రియమైన మీ గృహాలు మీకు అల్లాహ్ కన్నా, ఆయన ప్రవక్త కన్నా, ఆయన మార్గంలో సలిపే పోరాటం కన్నా ఎక్కువ ప్రియమైనవైతే అల్లాహ్ తీసుకువచ్చే తీర్పు (శిక్ష) కొరకు ఎదురుచూడండి. అల్లాహ్ అవిధేయులకు సన్మార్గం చూపడు.)(అల్ తౌబా:24)

ఈ వాక్యం ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)వారి పట్ల ప్రేమ తప్పనిసరి అని తెలియపరిచే ఒక స్పష్టమైన రుజువు. మరియు ఆయన అర్ఫ్లులుకూడా, ఈ ఆయత్ అల్లాహ్ దాసులకు దైవ ప్రవక్త మహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)పై ప్రేమను కలిగించేందుకు చాలు.

ఎందుకంటే ఏ వ్యక్తి అయితే అల్లాహ్ మరియు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి కంటే తన సంపద, తన ఇంటిపై ఎక్కువగా ప్రేమ కలిగి ఉంటాడో అతన్ని హెచ్చరించడం జరిగినది.

అంతేకాదు ఈ వాక్యం చివరన తెలియజేయబడినది ఏమనగా! అటువంటి వ్యక్తిని "ఫాసిక్" అనగా అపరాదుడు. మరియు అతను సన్మార్గం నుండి దారితప్పిన వాడు, మరియు సన్మార్గం పొందలేని అభాగ్యుడు.

ఓ విశ్వాసులారా దైవ ప్రవక్త (సల్లలాహు అలైహి వసల్లం) పట్ల ప్రేమ ఎప్పుడు సంపూర్ణమవుతుందో తెలుసా? మనం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను మన కంటే మన సంపద కంటే మన ఇంటివారి కంటే ఎక్కువగా ఆయనకు ప్రాధాన్యత ఇచ్చినప్పుడు.

ఈ ఉత్తమ వ్యవహారం లేనప్పుడు మన ప్రేమ మరియు మన విశ్వాసం రెండు అసంపూర్ణంగా భావించబడతాయి. దీనికి సంభందించిన ఆధారాలు ఖుర్ఆన్ మరియు హదీసులలో ఉన్నాయి.

అల్లాహ్ ఈ విధంగా తెలియజేస్తున్నాడు :

﴿ ٱلنَّبِيُّ أَوۡلَىٰ بِٱلۡمُؤۡمِنِينَ مِنۡ أَنفُسِهِمۡۖ ﴾

(ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)విశ్వాసులపై వారి ప్రాణాల కంటే ఎక్కువ హక్కు ఉన్నవారు.) (అల్ అహ్ జాబ్:6)

హదీసులోఈ విధంగా తెలియజేయబడి:

మన ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)తెలియపరిచారు: ఈ ప్రపంచంలో ప్రతి విశ్వాసి కూడా ఇహ పర లోకాలలో అందరికంటే ఎక్కువ నాతో దగ్గరి బంధం కలవారే మీకు తెలియాలంటే ఈ ఆయతు చదవండి.

﴿ ٱلنَّبِيُّ أَوۡلَىٰ بِٱلۡمُؤۡمِنِينَ مِنۡ أَنفُسِهِمۡۖ ﴾

(" ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)విశ్వాసులపై వారి ప్రాణాల కంటే ఎక్కువ అధికారం కలవారు")మరియు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)వారు తెలియపరిచారు:"నేను ప్రతి విశ్వాసితో తనకంటే ఎక్కువగా ప్రేమ ఆప్యాయత గలవాడను"

దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)ఈ విధంగా ప్రవచించారు:- "ఎప్పటి వరకైతే నేను మీ పిల్లలు, మీ తల్లిదండ్రులు, మరియు సమస్త మానవాళి కంటే మీ వద్ద ఎక్కువ ప్రియమైన వానిగా అవ్వనంతవరకు మీలో ఎవరు నిజమైన విశ్వాసి అవ్వలేరు".(బుఖారి ముస్లిం)

అబ్దుల్లా బిన్ హిషామ్ (రజి) కథనం: మేమొక సారి దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) వెంట ఉన్నాం. ఆయన (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఉమర్ (రజి) చేతులు పట్టుకొని ఉన్నారు. ఇంతలో, ఉమర్ (రజి) ఓ దైవ ప్రవక్తా! మీరు నాకు నా ప్రాణం తప్ప ఇతర (ప్రాపంచిక) వస్తువులన్నింటి కన్నా ప్రియమైన వారు అని పలికారు.

దీనిపై దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) స్పందిస్తూ - కాదు! నా ప్రాణం ఎవరి చేతుల్లో వుందో ఆ శక్తిమంతుని సాక్షి! మీ ప్రాణం కన్నా ఎక్కువగా నేను మీకు ప్రియం కావాలి అని అన్నారు.

ఉమర్ (రజి) మాట్లాడుతూ అల్లాహ్ సాక్షి! మీరిప్పుడు నాకు నా ప్రాణం కన్నా ప్రియులు అని పలికారు.

దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) జవాబిస్తూ- ఇప్పుడు మాట కుదిరింది అని అన్నారు. (బుఖారి)

హాజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)ఈ విధంగా తెలియజేశారు: "ఏ వ్యక్తిలోనయినా ఈ మూడు గుణాలు వుంటే అతను వాటి ద్వారా విశ్వాస మాధుర్యాన్నీ, తియ్యదనాన్ని ఆస్వాదించ గలుగుతాడు. వాటిలో మొదటిది అల్లాహ్ నూ ఆయన ప్రవక్తనూ అందరికన్నా ఎక్కువగా ప్రేమించడం, రెండవది కేవలం అల్లాహ్ను సంతృప్తి పరచడానికే ఇతరులను ప్రేమించడం, ఇక మూడవది - నరకాగ్నిలోకి ప్రవేశించడానికి ఎంతగా అయిష్టపడతాడో, (విశ్వసించిన తర్వాత) తిరస్కారం (కుఫ్ర్) వైపునకు మరలడానిక్కూడా అంతే అయిష్ట పడడం"(బుఖారి ముస్లిం)

ఓ విశ్వాసులారా! అల్లాహ్ పట్ల ప్రేమతో పాటు ఆయన ప్రవక్త పట్ల ప్రేమను కూడా కలిగి ఉండాలి అని పవిత్ర ఖుర్ఆన్ మరియు ప్రామాణిక మైన హదీసులలో తెలుపబడింది.

అల్లాహ్ ఈ విధంగా తెలియచేస్తున్నాడు:

﴿ أَحَبَّ إِلَيۡكُم مِّنَ ٱللَّهِ وَرَسُولِهِۦ ﴾

(ఒకవేళ ఇవి మీకు అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త సల్లలాహు అలైహి వసల్లం కంటే ప్రియమైనవైతే) ఈ నిబంధన మనకు తెలియజేస్తుంది! అల్లాహ్ మరియు ఆయన

ప్రవక్త పట్ల ప్రేమ మధ్య పటిష్టమైన నిబంధన ఉంది అని చెప్పడానికి ఇది ఒక దృష్టాంతం.

ప్రాథమికంగా అల్లాహ్ పట్ల ప్రేమను కలిగి ఉండడం, ఆయన ప్రవక్త పట్ల ప్రేమను కలిగి ఉండడమే కానీ ఇక్కడ దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)పట్ల ప్రేమ కలిగి ఉండడాన్ని వివిక్తంగా తెలియజేసి మనకు దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గొప్పదనం, హోదా చాలా పెద్దవనే సంకేతం ఇవ్వబడింది. కాబట్టి మీరు అల్లాహ్ మరియు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)వారి ప్రేమను తప్పకుండా అర్థం చేసుకోండి.

ఓ ముస్లిం లారా! ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)పట్ల ప్రేమలో చాలా ప్రత్యేకతలు ఉన్నాయి. దానిలో నుంచి ఒక ప్రత్యేకత ఏమిటంటే ఏ వ్యక్తి అయితే ప్రవక్త గారిని ప్రేమిస్తాడో ఆ వ్యక్తి ప్రళయదినాన ప్రవక్త గారితో ఉంటాడు.

అనస్ (రజి) ఉల్లేఖిస్తున్నారు: ఒక వ్యక్తి ప్రవక్త గారిని ప్రళయదినం గురించి ఈ విధంగా అడుగుతాడు, ఓ ప్రవక్తా! ప్రళయం ఎప్పుడు సంభవిస్తుంది? దానికి ప్రవక్త గారు నీవు దానికోసం ఏమి సిద్ధం చేశావు అని అన్నారు? ఆ వ్యక్తి! ఏమి సిద్ధం చేయలేదు కానీ నేను అల్లాహ్ ను మరియు ప్రవక్తను ప్రేమిస్తున్నాను అని అన్నాడు. దానికి ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు ఇలా అన్నారు "ప్రళయ దినాన మీరు ఎవరిని ప్రేమిస్తారో వారితోనే ఉంటారు".

అనస్ (రజి) ఈ విధంగా అంటున్నారు "మేము ఈ మాటతో సంతోషించినంతగా ఎప్పుడు ఏ విషయంలోనూ ఇంత సంతోషించలేదు" మీరు ఎవరిని ప్రేమిస్తారో ప్రయాదినాన వారితోనే ఉంటారు.

అనస్ (రజి) ఇలా అన్నారు; నేను ప్రవక్త గారిని, అబూబకర్, ఉమర్ గారని ప్రేమిస్తున్నాను ఈ ప్రేమ వలన నేను వారిలా అమలు చేయనప్పటికీ వారితో ఉంటానని నమ్ముతున్నాను.

అల్లాహ్ ఖుర్ఆన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్షింప చేయుగాక ,ఆయన వివేకం తో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే భాగ్యం ప్రసాదించుగాక ,అల్లాహ్ మనందరిని క్షమించుగాక, మీరు కూడా అల్లాహ్ ను క్షమాపణ వేడుకోండి నిశ్చయంగా ఆయన (తౌబా) పశ్చాత్తాపం చెందే వారిని తప్పక మన్నిస్తాడు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత

ఓ విశ్వాసులారా:- ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)పట్ల ప్రేమకు తోడ్పాటునిచ్చే మార్గాలు అవి చాలా ఉన్నాయి వాటిలో ముఖ్యమైనవి నాలుగు:-

మొదటిది; ఉమ్మత్ పట్ల ప్రవక్త యొక్క త్యాగాలను, దయ మరియు సౌమ్యతను గుర్తు చేసుకోవడం. ఎందుకంటే ఆయన ఇస్లాం వ్యాప్తి చెందడం కొరకు ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నారు.

ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)పట్ల ప్రేమ బలపరచడానికి కారణాలలో ఒక కారణం ఇది కూడా ఉంది; అనుచర సమాజం యొక్క పరలోకపు శిక్ష గురించి ఆయన ఎంతగానో చింతించే వారు! అల్లాహ్ ఇలా తెలియపరుస్తున్నాడు:

﴿ لَقَدْ جَآءَكُمْ رَسُولٌ مِّنْ أَنفُسِكُمْ عَزِيزٌ عَلَيْهِ مَا عَنِتُّمْ حَرِيصٌ عَلَيْكُم بِٱلْمُؤْمِنِينَ رَءُوفٌ رَّحِيمٌ ﴿١٢٨﴾ ﴾

("మీ దగ్గరకు స్వయంగా మీలో నించే ఒక ప్రవక్త వచ్చాడు. మీకు కష్టం కలిగించే ప్రతిదీ అతనికి బాధ కలిగిస్తుంది. అతను మీ మేలును ఎంతగానో కోరుకుంటున్నాడు. విశ్వాసులు ఎడల అతను వాత్సల్యం కలవాడు, దయామయుడు.") (అల్ తౌబా:128)

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)ఈ విధంగా చెబుతుండగా విన్నారు: నిశ్చయంగా, ప్రజలు మరియు నన్ను గురించిన ఉదాహరణ ఎలాంటి వ్యక్తి లాంటిదంటే ఆ వ్యక్తి అగ్ని రాజేసాడు. అది తన పరిసరాలన్నింటినీ ప్రకాశవంతం చేయగా- ఆ అగ్నిలో దీపం పురుగులు, ఇతర కీటకాలు దూకుతుంటాయి. అగ్నిరాజేసిన వ్యక్తి మటుకు, వాటిని మంటల్లో పడకుండా దూరంగా తరుముతూ వుంటాడు. కానీ, అవి మాత్రం అతనిపై ప్రాబల్యం పొంది అగ్నిలోకి దూకుతాయి. ఇలా, నేను కూడా మీ నడుం పట్టి మిమ్మల్ని నరకాగ్ని నుండి దూరంగా లాగుతాను. కానీ, (మీరుమాత్రం నన్ను వదిలించుకొని) బలవంతంగా పోయి నరకాగ్నిలోకి ప్రవేశిస్తారు. (బుఖారి, ముస్లిం)

ప్రవక్త యొక్క ప్రేమను బలపరచడానికి గల మూడవ కారణం; ప్రవక్త యొక్క నైతికతలను మరియు గుణగణాలు గురించి తెలుసుకోవడం, ఈ లక్షణాల ఒకటి ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)ఎంతో దయ, క్షమాగుణం కలిగిన వారు మక్కావాసులు ప్రవక్త వారిని మాంత్రికుడని, కవి అని, పిచ్చివాడని, దారి తప్పిన వ్యక్తి అని అన్నారు. ప్రవక్త గారి మోకాళ్ళపై కొట్టారు, ఒంటె పేగులను పైన వేశారు మరియు ప్రవక్త వారి దంతాలు షహీద్ చేయబడ్డాయి, మరియు ప్రవక్త వారి నుదుటి నుండి రక్తం కారింది. కానీ అల్లాహ్ మక్కా ప్రజలపై ప్రవక్త వారికి ఆధిపత్యం ఇచ్చినప్పుడు, మక్కావాసులు ఎంత హింసించినప్పటికి ప్రవక్త వారితో ఇలా అన్నారు ఓ మక్కా ప్రజలారా! నేను ఏమి చేస్తానని మీరు అనుకుంటున్నారు? దీనిపై వారు మాట్లాడుతూ, మేము నీ నుండి మంచిని ఆశిస్తున్నాము. ఎందుకంటే మీరు మంచి సోదరుడు మరియు మంచి సోదరుని కుమారుడు దీనిపై ప్రవక్త వారు అన్నారు వెళ్ళండి మీరంతా స్వేచ్ఛగా ఉన్నారు. అల్లాహ్ ప్రవక్తకు వారిపై ఆధిపత్యం ఇచ్చినప్పటికీ ప్రవక్త వారందరిని విడిచి పెట్టేశారు .

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)యొక్క ప్రేమను బలోపేతం చేయడానికి చివరి కారణం; ప్రవక్త యొక్క జీవిత చరిత్రకు సంభందించిన పుస్తకాలను చదవాలి,

మరియు అధ్యాయనం చేయాలి మరియు రోజువారి పనులను దినచర్యలను గుర్తుంచు కోవాలి, ఇస్లాం ధర్మాన్ని పూర్తి చేయడంలో ప్రవక్త చేసిన కృషిని గుర్తు చేసుకుంటూ ఉండాలి.

ఓ ముస్లిం లారా! ప్రవక్తను ప్రేమించడంలో జీవితంపై, ఆస్తిపై మరియు కుటుంబం పై ప్రవక్త వారికి మొదటి స్థానం ఇవ్వడంలో పూర్వికులు అద్భుతమైన ఉదాహరణలు చూపారు అబూ సుఫియాన్ బిన్ హర్బ్ ఆ సమయంలో అతను బహుదైవారాధకుడు జైద్ (రజి) నీ ప్రశ్నించగా మక్కా ప్రజలు అతన్ని చంపడానికి హరమ్ నుండి బహిష్కరించినప్పడు ఓ జైద్! నేను నిన్ను అల్లాహ్ కొరకు అడుగుతున్నాను ఇప్పడు మహమ్మద్ నీ స్థానంలో ఉండి, మేము అతన్ని చంపినప్పడు నువ్వు నీ కుటుంబం తో సురక్షితంగా ఉండటం నువ్వు ఇష్టపడతావా!

అతను సమాధానంగా ఇలా అన్నారు: అల్లాహ్ సాక్షిగా! ముహమ్మద్ నా స్థానంలో ఉండి మరియు ఆయనకు ముళ్ళు గుచ్చుకున్నా (ఏదైతే ఆయనకు బాధను కలిగిస్తుందో) మరియు నేను కుటుంబ సభ్యుల మధ్య కూర్చోవటాన్ని సహించలేను, నేను ఈ మాట కూడా ఇష్టపడను.

అబూ సుఫియాన్ ఇలా అన్నాడు ఒక వ్యక్తిని ఇంతగా ప్రేమించడమా! నేను ప్రజలలో ఇలాంటి వ్యక్తిని చూడలేదు. ఎలా అయితే మొహమ్మద్ ని మహమ్మద్ యొక్క అనుచరులు ప్రేమిస్తున్నారో.

ఓ విశ్వాసులారా! షైతాన్ కొందరిని మోసంలో పడవేయడానికి పాయయత్నించే ఒక రకం: ప్రవక్త వారు చేయమని ఎన్నడూ చెప్పలేని, ధర్మంలో భాగం కాని చెడుకర్మలను అలంకరించి చూపిస్తాడు, మరియు సహాబాలు మూడు శతాబ్దాల వ్యక్తులు వీటిపై అమలు చెయ్యలేదు (అదే సమయంలో) వాళ్ళ ఈ తప్పడు దావా వారిని రసూల్ (సల్లల్లాహు అలైహి వసల్లం) పై పరిపూర్ణ స్థాయి ప్రేమ అని అపోహాలకు గురిచేస్తుంది. దీని ఉదాహరణ ఒక ఆచరణ కూడా ఉంది దానినే "ఈద్

మిలాదున్నబీ" అని పిలుస్తారు. అయితే ఇది సరికాదు కాబట్టి ప్రేమ అనేది ఒక వ్యక్తి తాను ప్రేమించే వ్యక్తికి లొంగిపోవాలి మరియు అతని ఆజ్ఞలు మరియు నిషేధాలను పాటించాలి, మరియు ఆయన ధర్మంలో హెచ్చు తగ్గులు చేయ రాదు ,అయితే ఈద్ మీలాదున్నబీ ప్రేమలో భాగం కాదు కొత్తగా కనిపెట్టిన ఆరాధనలో ఒకటి ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)ఈ విధంగా సెలవిచ్చారు ఏ వ్యక్తి అయినా మన ఈ ధర్మంలో భాగం కానీ కొత్త దానిని కనిపెట్టిన అది తిరస్కరించబడుతుంది.

అంటే ఈ ఆచరణ అమలు చేసే వారికి తిరిగి ఇవ్వబడుతుంది, మరియు ఆమోదించబడదు.

మరియు ఇది కూడా తెలుసుకోండి అల్లాహ్ ఆయనపై తన కారుణ్యాన్ని కురిపించు గాక అల్లాహ్ మీకు ఒక గొప్ప విషయం గురించి తెలియచేశాడు అల్లాహ్ ఈ విధంగా ఆజ్ఞాపించాడు.

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

(నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.) (అల్ అహ్ జాబ్:56)

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)జుమా రోజు వారిపై ఎక్కువగా దరూద్ మరియు సలాం పంపమని చెబుతూ ఇలా సెలవిచ్చారు: ఉత్తమమైన రోజుల్లో జుమా రోజు ఆ రోజునే ఆదమ్ అలైహిస్సలాం పుట్టించబడ్డారు మరియు ఆయన అదే రోజున మరణించారు, మరియు అదే రోజున శంఖం పూరించబడుతుంది, అదే రోజు గావు "కేక" కూడా వినబడుతుంది. కాబట్టి ఆరోజు నాపై అతి ఎక్కువగా దరూద్ మరియు సలాం పంపండి అవి నా ముందు ప్రదర్శించబడతాయి.

سُبۡحَٰنَ رَبِّكَ رَبِّ ٱلۡعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلۡمُرۡسَلِينَ وَٱلۡحَمۡدُ لِلَّهِ رَبِّ ٱلۡعَٰلَمِينَ

అంశము: ప్రవక్త ముహమ్మద్(ﷺ)యొక్క హక్కు అవిధేయత పట్ల జాగ్రత్త వహించడం

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

ఓ ముస్లింలారా! అల్లాహ్ తో భయపడండి ఆయనకు విధేయత చూపండి, అవిధేయత నుంచి జాగ్రత్త వహించండి మరియు తెలుసుకోండి మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి హక్కులలో ఒకటేమిటంటే ఆయన అవిధేయత పట్ల జాగ్రత్త వహించాలి, అల్లాహ్ తఆలా మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి అవిధేయత నుండి జాగ్రత్త వహించడం గురించి ఇలా తెలియజేశారు:

﴿ وَمَن يَعۡصِ ٱللَّهَ وَرَسُولَهُۥ وَيَتَعَدَّ حُدُودَهُۥ يُدۡخِلۡهُ نَارًا خَٰلِدٗا فِيهَا وَلَهُۥ عَذَابٞ مُّهِينٞ ١٤ ﴾

(ఎవడు అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త (సఅసం) యెడల అవిధేయుడై, ఆయన నిర్ధారించిన హద్దులను మీరిపోతాడో వాడ్ని ఆయన నరకాగ్నిలో పడవేస్తాడు. వాడందులో ఎల్లకాలం పడి ఉంటాడు. అవమానకరమైన శిక్ష అలాంటి వారికోసమే ఉంది.) (అల్ నిసా:14)

మరొకచోట కూడా ఈ విధంగా తెలియజేశారు:

﴿ وَمَن يَعۡصِ ٱللَّهَ وَرَسُولَهُۥ فَقَدۡ ضَلَّ ضَلَٰلٗا مُّبِينًا ٣٦ ﴾

(ఒకవేళ ఎవరైనా అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకు అవిధేయత చూపితే అతను స్పష్టమైన అపమార్గానికి లోనైనట్లే (జాగ్రత్త!).) (అల్ అహ్ జాబ్:36)

మరోచోట ఇలా తెలియజేశారు:

﴿ وَيَوْمَ يَعَضُّ ٱلظَّالِمُ عَلَىٰ يَدَيْهِ يَقُولُ يَٰلَيْتَنِى ٱتَّخَذْتُ مَعَ ٱلرَّسُولِ سَبِيلًا ﴿٢٧﴾ يَٰوَيْلَتَىٰ لَيْتَنِى لَمْ أَتَّخِذْ فُلَانًا خَلِيلًا ﴿٢٨﴾ لَّقَدْ أَضَلَّنِى عَنِ ٱلذِّكْرِ بَعْدَ إِذْ جَآءَنِى ۗ وَكَانَ ٱلشَّيْطَٰنُ لِلْإِنسَٰنِ خَذُولًا ﴿٢٩﴾ ﴾

(ఆ రోజు దుర్మార్గుడైన వ్యక్తి తన చేతులను కొరుక్కుంటూ ఇలా అంటాడు: "అయ్యో! నేను దైవప్రవక్త (సఅసం) మార్గాన్ని అనుసరించి ఉంటే ఎంత బావుండేది!" "అయ్యో! నా పాడుగాను. నేను ఫలానా వ్యక్తిని స్నేహితునిగా చేసుకోకుండా ఉంటే ఎంత బావుండేది! నా వద్దకు ఉపదేశం వచ్చిన తరువాత కూడా వాడు నన్ను అపమార్గం పట్టించాడే! ఎంతయినా షైతాను మనిషికి (అదను చూసి) ద్రోహం చేసేవాడే!") (అల్ ఫుర్ఖాన్:27-29)

అల్లాహ్ యొక్క ఈ వాక్యం పై కూడా పరిశీలన చేయండి:

﴿ وَمَن يُشَاقِقِ ٱلرَّسُولَ مِنۢ بَعْدِ مَا تَبَيَّنَ لَهُ ٱلْهُدَىٰ وَيَتَّبِعْ غَيْرَ سَبِيلِ ٱلْمُؤْمِنِينَ نُوَلِّهِۦ مَا تَوَلَّىٰ وَنُصْلِهِۦ جَهَنَّمَ ۖ وَسَآءَتْ مَصِيرًا ﴿١١٥﴾ ﴾

(కాని ఎవరయినా సన్మార్గం ప్రస్ఫుటమైన మీదట కూడా ప్రవక్త (సఅసం)కు వ్యతిరేకంగా పోతే, విశ్వాసులందరి మార్గాన్ని వీడి, ఇతర మార్గాన్ని అనుసరిస్తే, మేమతన్ని అతను మరలదలచుకున్న వైపుకే మరల్చుతాము. కడకు అతన్ని నరకంలో పడవేస్తాము. అది అత్యంత చెడ్డ గమ్యస్థానం.) (అల్ నిసా:115)

మరో వాక్యంలో ఇలా తెలియజేశారు:

﴿ فَلۡيَحۡذَرِ ٱلَّذِينَ يُخَالِفُونَ عَنۡ أَمۡرِهِۦٓ أَن تُصِيبَهُمۡ فِتۡنَةٌ أَوۡ يُصِيبَهُمۡ عَذَابٌ أَلِيمٌ ٦٣ ﴾

(ఎవరు ప్రవక్త ఆజ్ఞను ఎదిరిస్తున్నారో వారు, తమపై ఏదయినా ఘోర విపత్తు వచ్చిపడుతుందేమోనని లేదా తమను ఏదయినా బాధాకరమైన శిక్ష చుట్టు ముడుతుందేమోనని భయపడాలి.) (అల్ నూర్:63)

ఈ వాక్యం యొక్క వివరణలో ఇబ్నె కసీర్ (ర) ఈ విధంగా తెలియజేశారు; "ఏ వ్యక్తి అయితే మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి ఆజ్ఞను వ్యతిరేకిస్తాడో' ఆయన ఆజ్ఞ అనగా ఆయన మార్గాన్ని, ఆయన విధానాన్ని, ఆయన సున్నతుని, ఆయన తీసుకు వచ్చినటువంటి షరియత్ చట్టము.

అన్ని విధాల ఆచరణలన్నింటినీ ప్రవక్త గారి విధానం పై తూకం వేయడం జరుగుతుంది. ప్రవక్త గారి విధానం ప్రకారము ఉంటేనే అది స్వీకరించబడతాయి, ఒకవేళ వాటికి వ్యతిరేకంగా ఉంటే అవి రద్దు చేయబడతాయి. దీని గురించి బుఖారి మరియు ముస్లిం హదీసులలో ఈ విధంగా తెలియజేయడం జరిగింది. మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు ఇలా ప్రవచించారు:

ఏ వ్యక్తి అయినా మా ఈ ధర్మంలోకి ఏదైనా కొత్త విషయాన్ని తీసుకువస్తే ఒకవేళ "అది మా విధానం ప్రకారం లేకుంటే" అది రద్దు చేయబడుతుంది.

అనగా ప్రజలలో ఎవరైనా బహిర్గతంగా కానీ, లేక అంతర్గతంగా కానీ ప్రవక్త తీసుకువచ్చినటువంటి షరీయత్ కి వ్యతిరేకంగా చేస్తే వారు అతిపెద్ద కల్లోలానికి గురవుతారని భయపడాలి.

అనగా వారి హృదయాలలో అవిశ్వాసము, లేదా కపట విశ్వాసము లేదా కొత్త పోకడలు జనించవచ్చు, లేదా వారు ఏదైనా ఘోరమైనటువంటి శిక్షలో పడవచ్చు.

అదేవిధంగా హదీసులలో కూడా మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి అవిధేత నుండి వారించ బడింది. ఒక హదీసులో ప్రవక్త వారు ఇలా తెలియజేశారు:

నేను ఏదైనా విషయాన్ని వారిస్తే మీరు దానికి దూరంగా ఉండండి మరియు నేను మీకు ఏదైనా ఆజ్ఞాపిస్తే దానిని (మీ సామర్థ్యం మెరకు) పాటించండి.(బుఖారి ముస్లిం)

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి అవిధేయత మూలంగా ఇహపరాలలో శిక్ష చవిచూడవలసి వస్తుంది. సల్మా బిన్ అల్ ఉకూ (రజి) గారి ఉల్లేఖనంలో ఈ విధంగా ఉంది. ఒక వ్యక్తి ప్రవక్త వారి వద్ద ఎడమ చేతితో భోజనం చేస్తున్నాడు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు ఇలా అన్నారు "కుడిచేత్తో తిను" అప్పుడు ఆ వ్యక్తి ఇలా అన్నాడు "నేను తినలేను" అప్పుడు మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు ఇలా అన్నారు "అల్లాహ్ నీకు అలానే చేయుగాక"! అయితే ఆ వ్యక్తి గర్వంతో అలా చేశాడు' ఇక ఎప్పటికీ తన చేతిని నోటి వరకు తీసుకెళ్లలేకపోయాడు. (బుఖారి ముస్లిం)

సయీద్ బిన్ ముసయ్యిబ్ బిన్ హుస్సేన్ తన తండ్రి గారి ద్వారా ఉల్లేఖిస్తున్నారు: ఆయన తాతగారు హుజ్న్ మహాప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి సమక్షంలో ఒకసారి హాజరవుతారు' అప్పుడు ప్రవక్త గారు మీ పేరు ఏమిటి? అని ప్రశ్నిస్తారు. ఆయన నా పేరు హుజ్న్ అని సమాధానం ఇస్తారు' అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం గారు అంటారు "ఇకనుంచి నువ్వు సహల్ అంటారు" అప్పుడు అతను ఇలా అంటాడు నేను నా తండ్రి గారు పెట్టిన పేరుని మార్చుకోలేను. (ముస్లిం)

సయీద్ తెలియజేశారు; ఆ తరువాత మా కుటుంబంలో ఇప్పటివరకు అన్ని ఆపదలు మరియు ఇబ్బందులే.

అబూ హుమైద్ అస్సాయిదీ(రజి) గారు ఉల్లేఖించారు: మేము ప్రవక్త గారితో యుద్ధంలో పాల్గొన్నాము మేము తబూక్ ప్రదేశానికి చేరుకోగానే ప్రవక్త గారు ఇలా అన్నారు; ఈరోజు సాయంత్రం అనగా రాత్రి ఈదురుగాలులు వీస్తాయి' కనుక ఎవరు నిలబడి ఉండరాదు, మరియు ఎవరి వద్దనైనా ఒంటె ఉంటే దానిని కట్టి వేయండి"

అది వినగానే మేమందరము మా ఒంటెలను కట్టివేశాము మరియు ఆ రోజు చాలా దృఢమైన ఈదురు గాలులు వీచాయి కానీ ఒక వ్యక్తి నిలుచున్నాడు, గాలి అతన్ని పర్వతంపై తీసుకువెళ్లి పడేసింది. (బుఖారి, ముస్లిం)

అబ్దుల్లా బిన్ అబ్బాస్ (రజి) ఉల్లేఖనం ప్రకారం' ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు ఒకసారి ఒక వ్యక్తిని పరామర్శించడానికి వెళ్లారు ప్రవక్త వారు రోగి వద్దకు ఎప్పుడు వెళ్ళినా ఇలా అనేవారు "ఏం పర్వాలేదు ఇన్షా అల్లాహ్ ఈ జ్వరం పాపములను కడిగి వేస్తుంది" అయితే ఆ వ్యక్తితో కూడా ప్రవక్త గారు అలానె అన్నారు. "ఏం పర్వాలేదు అల్లాహ్ తలుచుకుంటే ఈ జ్వరం పాపాలను తుడిచి వేస్తుంది". ఈ మాట వినగానే అతను ఇలా అన్నాడు, మీరు ఇది పాపాలను కడిగి వేస్తుంది అంటున్నారు ఎంత మాత్రం కాదు ఇది ఎంతో కఠినమైనటువంటి జ్వరము, ఇది ఒక ముసలి వానిపై తన ప్రతాపాన్ని చూపిస్తుంది. ఇది నన్ను సమాధి వరకు చేరవేస్తుంది. ఈ మాటను విని ప్రవక్త గారు ఇలా అన్నారు' సరే అయితే అలానే అవుతుంది.

ఓ ముస్లింలారా! అవిధేయతకు సంభందించిన విషయాలు నాలుగు రకాలు సఘీర (చిన్నది), కబీర (ఘోరమైనది), బిద్అత్ (కొత్త పోకడ), కుఫ్ర్ (అవిశ్వాసం)

కబీర (ఘోరమైనది) అనగా: దీనికి పాల్పడడం ద్వారా శాపము, అల్లాహ్ యొక్క ఆగ్రహము, లేదా నరక శిక్ష ప్రాప్తిస్తుంది. ఈ ఘోరమైన పాపానికి పాల్పడిన వ్యక్తి అంతిమ దినం రోజున అల్లాహ్ యొక్క అభీష్టం కింద ఉంటాడు. ఒకవేళ అల్లాహ్ తలుచుకుంటే అతన్ని శిక్షిస్తాడు, లేక ఆయన కోరితే అతనిని క్షమిస్తాడు. కాబట్టి ఘోరమైన పాపాల నుండి జాగ్రత్త వహించాలి. అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ إِن تَجْتَنِبُواْ كَبَآئِرَ مَا تُنْهَوْنَ عَنْهُ نُكَفِّرْ عَنكُمْ سَيِّـَٔاتِكُمْ وَنُدْخِلْكُم مُّدْخَلًا كَرِيمًا ﴿٣١﴾ ﴾

(మీకు వారించబడే మహాపరాధాలకు గనక మీరు దూరంగా ఉన్నట్లయితే, మీ చిన్న చిన్న పాపాలను మేము మీ (లెక్క) నుండి తీసేస్తాము. ఇంకా మిమ్మల్ని గౌరవప్రద స్థానాల్లో ప్రవేశింపజేస్తాము.) (అల్ నిసా:31)

దొంగతనాలు, మద్యపానం, వడ్డీ, వ్యభిచారం, బంధుత్వాలు తెంచుకోవడం, స్త్రీలు పరదా ధరించకపోవడం, ఇలాంటివి అన్నీ కూడా "ఘోరమైన పాపాలు" వీటి ద్వారా ఈ ప్రపంచంలో లేక పరలోకంలోనైనా లేక ఇహపర లోకాలలోనైనా శిక్ష ప్రాప్తిస్తుంది.

సఘీర (చిన్నది): ఈ పాపం ద్వారా ఇహ లోకంలో గానీ పరలోకంలో గాని శిక్షకు సంబంధించినటువంటి వాగ్దానాలు అయితే లేవు, కానీ ఇక్కడ అర్థం చేసుకోవాల్సిన విషయం ఏమిటంటే! మనిషి ద్వారా చిన్న తప్పులు జరిగిపోయిన తర్వాత వాటిని ఒప్పుకొని పశ్చాత్తాపం చెందకపోవడం ఇది “కబీర” ఘోరమైన పాపం కింద వస్తుంది.

ఇబ్నె మస్ఊద్ (రజి) కథనం ప్రకారం ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా తెలియపరిచారు: చిన్న చిన్న పాపాల నుండి మీరు జాగ్రత్తగా ఉండండి! ఎందుకంటే ఎప్పుడైతే అవి మనిషిలో పోగు చేయబడతాయో అతన్ని వినాశనానికి గురిచేస్తాయి, దీని ఉపమానాన్ని తెలియజేస్తూ ప్రవక్త (సల్లలాహు అలైహి వసల్లం) వారు ఒక జాతి ఉపమానం తెలియజేశారు: ఆ జాతి వారు ఒక ఎడారి ప్రాంతంలో విడిది చేశారు' వంట చేసే సమయం ఆసన్నమైనప్పుడు వారు కట్టెల కోసం వెతక సాగారు' ఈ విధంగా వారు వెతుకుతూ వెతుకుతూ చాలా కట్టెలను పోగు చేశారు, ఆ తరువాత వాటిని మండించి దానిపై భోజనం తయారు చేశారు. ముగింపు (అహ్మద్)

ఇబ్నే అబ్బాస్ (రజి) ఇలా అన్నారు: కావాలని (పట్టుబడి) చేసేటువంటి ఏ పాపం కూడా చిన్న పాపాలలోకి పరిగణించబడదు మరియు క్షమాపణ తో చెసే ఏ పని కబీర పాపంలో ఉండదు. ఇబ్నె జరీర్ దీనిని ఉల్లేఖించారు.

ఇక కుఫ్ర్ విషయానికి వస్తే దీని ద్వారా మనిషి ఇస్లామీయ పరిధి నుంచి తప్పుకుంటాడు. ఉదాహరణకి అల్లాహ్ ని వదిలి ఇతరులని ఆరాధించడం, సమాధి పూజ చేయడం, అల్లాహ్ మరియు ప్రవక్త లేక ఇస్లాం ధర్మాన్ని దూషణ చేయడం, లేక (షరీయత్) చట్టం యొక్క ఏదేని భాగాన్ని ఎగతాళి చేయడం, లేదా ధర్మంలో ఉన్నటువంటి గొప్ప ఆరాధనను తిరస్కరించడం, ఉదాహరణకు అల్లాహ్ పై విశ్వాసాన్ని తిరస్కరించడం, లేక మద్యపాన నిషేధాన్ని తిరస్కరించడం, లేక ప్రవక్త గారి విధానం కాకుండా మరొకరి విధానం మేలు అయినది అని చెప్పడం, లేదా చేతబడి చేయడం, లేదా అవిశ్వాసుల ధార్మిక విషయాలలో ముస్లింలకు వ్యతిరేకంగా పోటీ పడటం, ఇలాంటి విషయాలు దీని క్రిందికి వస్తాయి.

ఈ విధంగా కుఫ్ర్ కి సంబంధించినటువంటి ఎన్నో కారణాలు ఉన్నాయి వీటి గురించి ధర్మ పండితులు ధార్మిక గ్రంథాలలో లిఖించారు, అందులో నుండి కొన్నింటిని మాత్రమే మీ ముందు తెలియపరిచాము.

ఇక బిద్అత్ విషయానికి వస్తే ఇది "ఇబ్ తెదా" అనే పదం నుండి తీసుకోబడింది. అనగా "క్రొత్తగా సృష్టించడం" షరియత్ ప్రకారంగా దీని అర్థాన్ని మనం చూసినట్లయితే ఈ విధంగా ఉంది; "ధర్మంలో లేనటువంటి ఏదైనా క్రొత్త ఆరాధనను లేక మూఢనమ్మకాన్ని సృష్టించడం". ఇది ఆరాధనకు మరియు ఆచరణకు రెండింటికి సంబంధం కలిగి ఉంది.

ఆరాధనలలో బిద్అత్ ఆవిష్కరణ యొక్క ఉదాహరణ; నమాజుల తర్వాత సామూహికంగా తస్బీహ్ పటించడం లేదా జుమా నమాజు తర్వాత జోహర్ నమాజ్ చదవడం లేదా ప్రవక్త వారి జన్మదిన వేడుకలు జరుపుకోవాలని లేదా మేరాజ్

దినాన్ని జరుపుకోవడం, లేదా అల్లాహ్ యొక్క సామీప్యం పొందుట కొరకు మరొకరి తప్పడు మార్గాలను ఎంచుకోవడం, కానీ ఈ కార్యాలన్నీ అల్లాహ్ యొక్క సామిప్యం నుండి వారిని దూరం చేస్తాయి, ఎందుకంటే అవి ధర్మంలో లేనటువంటి విషయాలు హదీసులో ఇలా ఉంది; "ప్రతి కొత్త పోకడ మార్గభ్రష్టత్వమే"

కాబట్టి మనం తప్పనిసరిగా ఖుర్ఆన్ మరియు హదీస్ ను దృఢంగా పట్టుకోవాలి షరియత్ చెప్పిన విధంగా అల్లాహ్ ఆరాధన చేయాలి మరియు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి అవిధేయత నుండి జాగ్రత్త వహించాలి. అది ఏ విధంగానైనా సరే కనుక ఎవరైతే అల్లాహ్ మరియు ప్రవక్త మార్గాన్ని దృఢంగా పట్టుకున్నారో వారి కొరకు సాఫల్యం ఉంది మరియు ఎవరైతే ముఖం తిప్పకున్నారో, వారి కొరకు వినాశనం ఉంది. మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు ఇలా తెలిపారు: "నేను మీ మధ్య రెండు వస్తువులను వదిలి వెళ్తున్నాను మీరు వాటిని దృఢంగా పట్టుకున్నంత వరకు మార్గభ్రష్టులు కాలేరు అది అల్లాహ్ యొక్క గ్రంథం మరియు నా యొక్క సున్నత్".(సహీహుల్ జామె)

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత

ఓ అల్లాహ్ దాసులారా! అల్లాహ్ దైవభీతిని కలిగి ఉండండి మరియు తెలుసుకోండి! అల్లాహ్ మీకు ఒక గొప్ప విషయం గురించి తెలియచేశాడు అల్లాహ్ ఈ విధంగా ఆజ్ఞాపించాడు:

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

(నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.) (అల్ అహ్ జాబ్:56)

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) జుమా రోజు వారిపై ఎక్కువగా దరూద్ మరియు సలాం పంపమని చెబుతూ ఇలా సెలవిచ్చారు: ఉత్తమమైన రోజుల్లో జుమా రోజు ఆ రోజునే ఆదమ్ అలైహిస్సలాం పుట్టించబడ్డారు మరియు ఆయన అదే రోజున మరణించారు, మరియు అదే రోజున శంఖం పూరించబడుతుంది, అదే రోజు గావు "కేక" కూడా వినబడుతుంది. కాబట్టి ఆరోజు నాపై అతి ఎక్కువగా దరూద్ మరియు సలాం పంపండి అవి నా ముందు ప్రదర్శించబడతాయి.

ఓ అల్లాహ్! నీ దాసుడు మరియు నీప్రవక్త అయిన ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) పై నీకారున్యాన్ని అవతరింపచేయి ఆయన ఖలీఫాలు,తాబయీనులను పూర్తి చిత్తశుద్ధి తో అనుసరించే వారిని ఇష్టపడు ప్రేమించు.

سُبْحَٰنَ رَبِّكَ رَبِّ ٱلْعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلْمُرْسَلِينَ وَٱلْحَمْدُ لِلَّهِ رَبِّ ٱلْعَٰلَمِينَ

అంశము: ప్రవక్త ముహమ్మద్(ﷺ)యొక్క హక్కు ఆయన సహాబాలను గౌరవించడం

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

అన్నిటికంటే ఉత్తమమైనమాట అల్లాహ్ మాట, మరియు అందరికంటే ఉత్తమమైన పద్ధతి ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వసల్లం) వారి పద్ధతి. అన్నిటికంటే నీచమైనది ఇస్లాంలో క్రొత్తగా సృష్టించబడివి. బిద్అత్ కార్యకలాపాలు మరియు ఇస్లాంలో క్రొత్తగా సృష్టించబడిన ప్రతికార్యము బిద్అత్ క్రిందికే వస్తుంది మరియు ప్రతిబిద్అత్ మార్గభ్రష్టత్వము మరియు ప్రతి మార్గభ్రష్టత్వము నరకములోకి తీసుకువెళ్ళేదే.

ఓ ముస్లింలారా! అల్లాహ్ కు భయపడండి. మరియు ప్రతిక్షణం అల్లాహ్ యొక్క దైవభీతి మనసులో ఉంచండి. ఆయనకు విధేయత చూపండి. మరియు అవిధేయత నుండి జాగ్రత్త వహించండి. మరియు మీరు ఈ విషయాన్ని గ్రహించండి. అహ్లే సున్నత్ వల్ జమాఅత్ యొక్క ప్రాథమిక హక్కులలో ఒకటి దైవ ప్రవక్త(స) గారి సహచరులను గౌరవించడం. మరియు వారిని అనుసరించటం, వారికి విధేయత చూపటం, వారి హక్కులను తెలుసుకొని వాటిపై అమలు చేయడం, వారిని విశ్వసించడం, వారి కొరకు అల్లాహ్ ను క్షమాభిక్ష కోరడం ,వారి యొక్క అంతర్గత విభేదాల గురించి మౌనం వహించటం, వారి శత్రువులతో శత్రుత్వం వహించటం, మరియు సహబాలలో ఎవరి గురించి అయినా తప్పటి ఆరోపణలు చరిత్రలో లిఖించబడినా, లేదా ఎవరైనా తప్పడు రాతలు రాసినా, లేదా కవులు వారి గురించి

తప్పగా కవిత్వాలలో రాసిన వాటిపై అఇష్టత చూపాలి. ఎందుకంటే వారి స్థానాన్ని బట్టి వారిని గౌరవించాలి. వారి గురించి చెడు ప్రస్తావన చేయరాదు, వారి ఏ పనిలో తప్పులు వెతకరాదు, వారి గురించి మంచి ప్రస్తావన చేయాలి. వారి పుణ్య కార్యాల గురించి ప్రస్తావించాలి తప్ప వారి తప్ప ఒప్పల విషయం గురించి మౌనం వహించాలి.

ఇస్లాం ధర్మ అత్యుత్తమ పండితులు ఇమామ్ ఇబ్నె తైమియా (ర) గారు ఇలా తెలియజేస్తున్నారు: అహ్లే సున్నత్ వల్ జమాఅత్ యొక్క ప్రాథమిక సూత్రాలలో ఇది కూడా ఉంది. అది ఏమిటంటే వారి హృదయం మరియు నాలుక సహబాల పట్ల ఎంతో ఉత్తమంగా, పరిశుభ్రంగా ఉంటాయి, ఈ విషయం గురించి అల్లాహ్ ఇలా తెలియజేస్తున్నాడు:

﴿ وَٱلَّذِينَ جَآءُو مِنۢ بَعۡدِهِمۡ يَقُولُونَ رَبَّنَا ٱغۡفِرۡ لَنَا وَلِإِخۡوَٰنِنَا ٱلَّذِينَ سَبَقُونَا بِٱلۡإِيمَٰنِ وَلَا تَجۡعَلۡ فِي قُلُوبِنَا غِلّٗا لِّلَّذِينَ ءَامَنُواْ رَبَّنَآ إِنَّكَ رَءُوفٞ رَّحِيمٌ ١٠ ﴾

(వారి తరువాత వచ్చిన వారు (వారికీ ఈ సొమ్ము వర్తిస్తుంది)వారిలా వేడుకుంటారు: "మా ప్రభూ! మమ్మల్ని క్షమించు. మాకన్నా ముందు విశ్వసించిన మా సోదరులను కూడా క్షమించు. విశ్వాసుల యెడల మా హృదయాలలో ఎలాంటి ద్వేష భావాన్నీ కలిగించకు. మా ప్రభూ! నిశ్చయంగా నీవు మృదు స్వభావం కలిగిన వాడవు,కనికరించే వాడవు.") (అల్ హష్ర్:10)

1. ఓ విశ్వాసులారా! దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి అనుచరుల గొప్పతనం ఏమిటంటే! అల్లాహ్ ప్రపంచ మానవులందరిలో కెల్లా వారిని దైవ ప్రవక్త గారి సహచరులుగా ఎంచుకున్నాడు. ఈ ప్రాపంచిక జీవితంలో దైవ ప్రవక్తను చూసే సౌభాగ్యం, ఆయన నోటితో స్వయంగా హదీస్ వాక్యాలను వినే అవకాశం , ఆయన ద్వారా ధర్మ ఆదేశాలను నేర్చుకునే అవకాశం, ఆయన వద్ద శిక్షణ నేర్చుకునే సౌభాగ్యం మరియు అల్లాహ్ దైవ ప్రవక్త గారిచే పంపిన సన్మార్గ ధర్మాన్ని ప్రజలకు పూర్తిగా చేర్చే

అవకాశం ఇవన్ని అల్లాహ్ వారికి ప్రసాదించాడు. అంతేకాదు దైవ ప్రవక్తతో పాటు ధర్మ యుద్ధాలలో తోడుగా ఉండి, మరియు ఇస్లాం ధర్మ ప్రచారంలో పాల్గొన్నారు. దీని వలన వారికి అల్లాహ్ వద్ద గొప్ప స్థానం లభించింది. ఈ భూమి మీద ఎప్పటి వరకైతే ధర్మ ప్రచారం జరుగుతూ ఉంటుందో అప్పటివరకు సహబాలకు కూడా ధర్మ ప్రచారం చేసే వారితోపాటు సమాన పుణ్యం లభిస్తుంటుంది. ఎందుకంటే ఇస్లాం ధర్మ విషయంలో ఏ వ్యక్తి అయినా ధర్మ ప్రచారం చేసినప్పుడు అతనికి ఆచరణ చేసే వ్యక్తితో పాటు సమాన పుణ్యం లభిస్తుంది. కానీ ఆచరణ చేసే వారి పుణ్యం లో ఏ మాత్రం పుణ్యం తగ్గించబడదు.

2. ఓ ముస్లింలారా! అల్లాహ్ దైవ ప్రవక్త గారి అనుచరులను చాలా ఉన్నతంగా ప్రశంసించాడు. మరియు తౌరాత్, ఇంజీల్ మరియు ఖురాన్ గ్రంధాలలో వారి గురించి గొప్పగా ప్రస్తావించాడు, వారి క్షమాపణ ఇంకా వారి కొరకు గొప్ప ప్రతిఫలం గురించి వాగ్దానం ఇచ్చాడు. అల్లాహ్ ఇలా తెలియజేస్తున్నాడు:

﴿مُّحَمَّدٞ رَّسُولُ ٱللَّهِۚ وَٱلَّذِينَ مَعَهُۥٓ أَشِدَّآءُ عَلَى ٱلۡكُفَّارِ رُحَمَآءُ بَيۡنَهُمۡۖ تَرَىٰهُمۡ رُكَّعٗا سُجَّدٗا يَبۡتَغُونَ فَضۡلٗا مِّنَ ٱللَّهِ وَرِضۡوَٰنٗاۖ سِيمَاهُمۡ فِي وُجُوهِهِم مِّنۡ أَثَرِ ٱلسُّجُودِۚ ذَٰلِكَ مَثَلُهُمۡ فِي ٱلتَّوۡرَىٰةِۚ وَمَثَلُهُمۡ فِي ٱلۡإِنجِيلِ كَزَرۡعٍ أَخۡرَجَ شَطۡـَٔهُۥ فَـَٔازَرَهُۥ فَٱسۡتَغۡلَظَ فَٱسۡتَوَىٰ عَلَىٰ سُوقِهِۦ يُعۡجِبُ ٱلزُّرَّاعَ لِيَغِيظَ بِهِمُ ٱلۡكُفَّارَۗ وَعَدَ ٱللَّهُ ٱلَّذِينَ ءَامَنُواْ وَعَمِلُواْ ٱلصَّٰلِحَٰتِ مِنۡهُم مَّغۡفِرَةٗ وَأَجۡرًا عَظِيمَۢا﴾

(ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వసల్లం) అల్లాహ్ ప్రవక్త .ఆయన వెంట ఉన్నవారు అవిశ్వాసులకు కొరుకుడు పడనివారు. ఒండొకరి పట్ల మాత్రం దయా హృదయులు. దైవకృపను దైవ ప్రసన్నతను చూరగొనే ప్రయత్నంలో వారు (దైవ సన్నిధిలో) వినమ్రులై వంగటాన్ని, సాష్టాంగపడటాన్ని నీవు చూస్తావు. వారి సాష్టాంగప్రణామాల ప్రత్యేక ప్రభావం వారి ముఖారవిందాలపై తొణకిస లాడుతూ ఉంటుంది. వీరికి సంబంధించిన ఈ ఉపమానమే తౌరాతులో ఉంది. ఇన్ జీలులో(కూడా) వారి ఉపమానం ఉంది .అది ఒక పంటపొలం వంటిది.అది తన మొలకను

మొలకెత్తించింది. తరువాత దానిని బలపరిచింది. ఆ తర్వాత అది లావు అయింది. ఆపైన అది తన కాండంపై నిటారుగా నిలబడింది. రైతులను అలరించసాగింది.వారి ద్వారా అవిశ్వాసులను మరింత ఉడికించాలని !వారిలో విశ్వసించి,సత్కార్యాలు చేసిన వారికి మన్నింపును, గొప్ప ప్రతిఫలాన్ని ప్రసాదిస్తానని అల్లాహ్ వాగ్దానం చేసి ఉన్నాడు.) (అల్ ఫత్హ్:29)

ఖుర్తుబి (ర) ఈ ఆయత్ యొక్క వివరణలో ఈ విధంగా రాశారు; అల్లాహ్ ఈ ఆయతును సహబాల గురించి ఒక ఉదాహరణగా తెలియజేశాడు, దీని అర్థం ముందు వారి సంఖ్య చాలా తక్కువగా ఉంటుంది. తర్వాత వారి సంఖ్య చాలా పెరుగుతుంది, దైవ ప్రవక్త దీనమైన పరిస్థితులలో ఇస్లాం ధర్మ ప్రచారం ప్రారంభించారు. అయినప్పటికీ ఒకరి తర్వాత ఒకరు క్రమంగా ఇస్లాం ధర్మాన్ని స్వీకరించడం ప్రారంభించారు. చివరికి ఆయన గారి ధర్మ ప్రచారం బలపడింది. ఎలాగైతే విత్తనం నాటినప్పుడు చెట్టు చిన్నదిగా బలహీనంగా ఉంటుంది, కానీ క్రమంగా చెట్టు పెరిగే కొద్దీ దాని బెరడు మరియు కొమ్మలు తయారవుతాయో అదే విధంగా దైవ ప్రవక్తగారి ధర్మ ప్రచారం కూడా బాగా బలపడింది. ఈ ఉదాహరణ చాలా సరైనది. (ఖుర్ తుబి గారి మాట ఇంతటితో ముగుస్తుంది.)

3. ఓ అల్లాహ్ దాసులారా! దైవ ప్రవక్త గారి అనుచరుల గొప్పతనం మరియు ఉన్నత స్థానాలకు ఇది కూడా ఒక సాక్ష్యం .“అల్లాహ్ వారిని ఆయన దైవభీతి పై స్థిరంగా ఉంచాడు”. దీని గురించి అల్లాహ్ ఇలా తెలియ చేస్తున్నాడు:

﴿ وَأَلۡزَمَهُمۡ كَلِمَةَ ٱلتَّقۡوَىٰ وَكَانُوٓاْ أَحَقَّ بِهَا وَأَهۡلَهَاۚ وَكَانَ ٱللَّهُ بِكُلِّ شَيۡءٍ عَلِيمٗا﴾

(ఇంకా, అల్లాహ్ ముస్లింలను భక్తి (తఖ్ వా)వాక్కుకు కట్టుబడి ఉండేలా చేశాడు. వారు దానికి తగినవారు,హక్కుదారులు కూడా. అల్లాహ్ ప్రతిదీ బాగా తెలిసినవాడు.) (అల్ ఫత్హ్:26)

ఈ వాక్యంలో తఖ్వా మాట(దైవభీతి) పై స్థిరంగా ఉండేవారిగా చేశాడు. తఖ్వా అనగా “లా ఇలాహ ఇల్లల్లాహ్” వాక్యం, మరియు సహబాలను తౌహీద్ వాక్యం

యొక్క హక్కులను పూర్తిచేసే వారిగా చేశాడు. సహబాలు కూడా తౌహీద్ వాక్యం యొక్క హక్కులను పూర్తి చేశారు. మరియు అల్లాహ్ ఇలా కూడా తెలియజేశాడు, సహాబాలు తఖ్వా(దైవభీతి) విషయంలో ఇతరుల కంటే ఎక్కువ అర్హత కలవారు. అంటే దీని అర్థం: వారు అల్లాహ్ యొక్క భయభీతికి అర్హులు. ఎందుకంటే వారి మనసులు మంచితో నిండినవి కాబట్టి.

4. సహబాల గొప్పతనానికి ఇది కూడా ఒక రుజువు. అది ఏమిటంటే అల్లాహ్ వారి గురించి ఇలా తెలియజేశాడు: ఒకవేళ ప్రజలు సహబాల వంటి విశ్వాసం కలిగి ఉంటే వారు కూడా సన్మార్గం మీద ఉంటారు. ఈ విషయం గురించి పవిత్ర ఖురాన్ గ్రంథంలో అల్లాహ్ ఇలా సెలవిస్తున్నారు:

﴿ فَإِنۡ ءَامَنُواْ بِمِثۡلِ مَآ ءَامَنتُم بِهِۦ فَقَدِ ٱهۡتَدَواْۖ ﴾

(ఒకవేళ వారు మీరు విశ్వసించినట్లే విశ్వసిస్తే, సన్మార్గం పొందగలరు.) (అల్ బఖర:137)

5. సహబాల గొప్పతనానికి ఇది కూడా ఒక రుజువుగా చెప్పవచ్చు. అది ఏమిటంటే అల్లాహ్ వారి గురించి ఈ విధంగా సాక్ష్యం ఇస్తున్నాడు: వారే నిజమైన విశ్వాసులు, వారి గురించి అల్లాహ్ సాక్ష్యం చాలు! ఇదే విషయాన్ని దివ్య గ్రంథంలో అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

﴿ وَٱلَّذِينَ ءَامَنُواْ وَهَاجَرُواْ وَجَٰهَدُواْ فِي سَبِيلِ ٱللَّهِ وَٱلَّذِينَ ءَاوَواْ وَّنَصَرُوٓاْ أُوْلَٰٓئِكَ هُمُ ٱلۡمُؤۡمِنُونَ حَقّٗاۚ لَّهُم مَّغۡفِرَةٞ وَرِزۡقٞ كَرِيمٞ ٧٤ ﴾

(ఎవరు విశ్వసించి, స్వస్థలాన్ని విడిచి వలస పోయారో, అల్లాహ్ మార్గంలో పోరాటం సలిపారో, మరెవరు (వారికి) ఆశ్రయమిచ్చి ఆదుకున్నారో, వారే నిజమైన విశ్వాసులు. వారి కొరకు మన్నింపూ ఉంది, గౌరవప్రదమైన ఉపాధి కూడా ఉంది.) (అల్ అన్ ఫాల్:74)

6. సహబాల గొప్పతనం యొక్క ఆదారాలలో మరొకటి: అల్లాహ్ దివ్య గ్రంథంలో రెండు చోట్ల వారి పట్ల ప్రసన్నతుడైనాడు అని తెలియచేశాడు. ఆ రెండు వాక్యాలు ఇవి, అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ لَّقَدْ رَضِيَ ٱللَّهُ عَنِ ٱلْمُؤْمِنِينَ إِذْ يُبَايِعُونَكَ تَحْتَ ٱلشَّجَرَةِ فَعَلِمَ مَا فِي قُلُوبِهِمْ فَأَنزَلَ ٱلسَّكِينَةَ عَلَيْهِمْ وَأَثَٰبَهُمْ فَتْحًا قَرِيبًا ﴿١٨﴾ ﴾

(ఓ ప్రవక్తా!) విశ్వాసులు చెట్టు క్రింద నీతో (విధేయతా) ప్రమాణం చేస్తూ ఉన్నప్పుడు అల్లాహ్ వారి పట్ల ప్రసన్నుడయ్యాడు. వారి హృదయాలలో ఉన్న దాన్ని ఆయన తెలుసుకున్నాడు. అందువల్ల వారిపై ప్రశాంతస్థితిని (స్థిమితాన్ని)అవతరింపజేశాడు. ఇంకా సమీపంలోనే లభించే విజయాన్ని కూడా అనుగ్రహించాడు.) (అల్ ఫత్హ్:18)

రెండవ వాక్యం, అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ وَٱلسَّٰبِقُونَ ٱلْأَوَّلُونَ مِنَ ٱلْمُهَٰجِرِينَ وَٱلْأَنصَارِ وَٱلَّذِينَ ٱتَّبَعُوهُم بِإِحْسَٰنٍ رَّضِيَ ٱللَّهُ عَنْهُمْ وَرَضُوا۟ عَنْهُ وَأَعَدَّ لَهُمْ جَنَّٰتٍ تَجْرِي تَحْتَهَا ٱلْأَنْهَٰرُ خَٰلِدِينَ فِيهَآ أَبَدًا ذَٰلِكَ ٱلْفَوْزُ ٱلْعَظِيمُ ﴿١٠٠﴾ ﴾

(ముహాజిర్లలో, అన్సార్లలో ప్రప్రథమంగా ముందంజ వేసిన వారితోనూ, తరువాత చిత్తశుద్ధితో వారిని అనుసరించిన వారితోనూ, అల్లాహ్ ప్రసన్నుడయ్యాడు. వారు అల్లాహ్ పట్ల ప్రసన్నులయ్యారు. క్రింద కాలువలు ప్రవహించే స్వర్గవనాలను అల్లాహ్ వారి కోసం సిద్ధం చేసి ఉంచాడు. వాటిలో వారు కలకాలం ఉంటారు. గొప్ప సాఫల్యం అంటే ఇదే.) (అల్ తౌబా:100)

7. సహబాల గొప్పతనాలలో మరొకటిది: వారు ఇస్లాం ధర్మం యొక్క గొప్ప పండితులు. ఎందుకంటే వారు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి వద్ద శిక్షణ పొందిన వారు మరియు ఖురాన్ అవతరణ సమయంలో ప్రవక్త గారితో ఉన్నారు. దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు ఇలా తెలియజేశారు; సహబాలలో కెల్లా అత్యంత ప్రధానమైన సహాబాలు నలుగురు ఉన్నారు. వారిని

"ఖులఫాయెరాషిదీన్" అంటారు. వారి మార్గం సన్మార్గం. వారి తర్వాత వారు కూడా వారి మార్గాన్ని అనుసరించాలి. మరియు దైవ ప్రవక్త(సల్లల్లాహు అలైహి వసల్లం) గారు ఇలా తెలియజేశారు. నేను మిమ్మల్ని ఈ విధంగా ఆజ్ఞాపిస్తున్నాను. మీరు ఎల్లప్పుడూ అల్లాహ్ కు భయపడండి. మరియు మీ ధర్మ నాయకుల(అమీర్) ఆజ్ఞను మీరకండి .ఒకవేళ మీ నాయకుడు వికలాంగుడైన హబ్షి సేవకుడైన సరే, మీరు అతని ఆజ్ఞకు కట్టుబడి ఉండాలి. ఈ విషయంలో ఎటువంటి అనుమానం లేదు. నా తరువాత బ్రతికి ఉన్నవాడు చాలా కల్లోలాన్ని చూస్తాడు. అటువంటప్పుడు నా మార్గం మరియు నా తర్వాత "ఖులఫాయెరాషిదీన్" మార్గాన్ని అనుసరించండి. ఎలాగంటే వారి మార్గాన్ని దవడల మధ్య గట్టిగా పట్టుకోండి.(అనగా వారి మార్గాన్ని తప్పక అనుసరించండి అని అర్థం). కొత్త పోకడల నుండి మిమ్మల్ని మీరు కాపాడుకోండి. ఎందుకంటే ప్రతి కొత్త విషయం ఒక బిద్అత్ వుతుంది మరియు ప్రతి బిద్అత్ మార్గభ్రష్టత్వానికి లోనూచేస్తుంది.

8. సహబాల గొప్పతనాలలో మరొకటి; అల్లాహ్ దైవ ప్రవక్త(సల్లల్లాహు అలైహి వసల్లం) గారిని వారి సహబాలతో సలహాలు, సూచనలు తీసుకోమని తెలియజేస్తూ, దివ్య ఖురాన్ లో ఈ విధంగా సెలవిచ్చాడు:

﴿ وَشَاوِرْهُمْ فِي ٱلْأَمْرِ ۖ فَإِذَا عَزَمْتَ فَتَوَكَّلْ عَلَى ٱللَّهِ ۚ ﴾

(కార్యనిర్వాహణలో వారిని సంప్రదిస్తూ ఉండు. ఏదైనా పని గురించి తుది నిర్ణయానికి వచ్చినప్పుడు, అల్లాహ్ పై భారం మోపు.)(ఆలె ఇమ్రాన్:159)

9. సహబాల గొప్పతనాలలో మరొకటి; అది ఏమిటంటే వారి తరువాత వచ్చే విశ్వాసులకు అల్లాహ్ ఇలా తెలియజేశాడు మీరు సహబాల కొరకు క్షమాపణ వేడుకోండి, మరియు వారి పట్ల తమ మనసులలో ఎటువంటి కుళ్లు కుతంత్రాలను ఉంచకండి. అల్లాహ్ దైవ గ్రంథంలో ఇలా తెలియజేస్తున్నాడు:

﴿ وَٱلَّذِينَ جَآءُو مِنۢ بَعْدِهِمْ يَقُولُونَ رَبَّنَا ٱغْفِرْ لَنَا وَلِإِخْوَٰنِنَا ٱلَّذِينَ سَبَقُونَا بِٱلْإِيمَٰنِ وَلَا تَجْعَلْ فِي قُلُوبِنَا غِلًّا لِّلَّذِينَ ءَامَنُوا۟ رَبَّنَآ إِنَّكَ رَءُوفٌ رَّحِيمٌ ﴿١٠﴾ ﴾

(వారి తరువాత వచ్చిన వారు (వారికీ ఈ సొమ్ము వర్తిస్తుంది)వారిలా వేడుకుంటారు: "మా ప్రభూ! మమ్మల్ని క్షమించు. మాకన్నా ముందు విశ్వసించిన మా సోదరులను కూడా క్షమించు. విశ్వాసుల యెడల మా హృదయాలలో ఎలాంటి ద్వేష భావాన్నీ కలిగించకు. మా ప్రభూ! నిశ్చయంగా నీవు మృదు స్వభావం కలిగిన వాడవు,కనికరించేవాడవు.") (అల్ హష్ర్:10)

10. సహబాల గొప్పతనాలలో ఇది కూడా ఉంది. దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు సహబాల గురించి ఈ విధంగా తెలియజేశారు: సహబాల కాలం అందరికంటే ఉత్తమమైన కాలం. మరియు ప్రవక్త గారు ఇలా కూడా అన్నారు: అందరిలో కెల్లా మంచి వారు నా కాలంలో ఉన్నారు, ఆ తరువాత వారికి దగ్గరగా ఉన్నవారు ,ఆ తర్వాత వారికి దగ్గరగా ఉన్నవారు. ఇంకా(సహి ముస్లిం) గ్రంథంలో ఇలా ఉంది: దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు ఇలా తెలియజేశారు: నా అనుచర సమాజంలో అందరికంటే ఉత్తమమైన వారు ఎవరంటే ఎవరి మధ్యనైతే నేను పంపబడ్డానో వారే.(బుఖారి ముస్లిం)

11. సహబాల గొప్పతనాలలో ఇంకొకటి: దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు ఇలా తెలియజేశారు: సహబాలకు లభించే పుణ్యం వారి తరువాత వారి కంటే ఎన్నో రెట్లు ఎక్కువైంది. ఈ విషయాన్నే దైవ ప్రవక్త గారు హదీసులో ఈ విధంగా తెలియజేశారు: నా సహబాలను తప్ప పట్టకండి,ఎందుకంటే మీలో ఎవరైనా ఉహద్ కొండకు సమానమైనంత బంగారాన్ని అల్లాహ్ మార్గంలో ఖర్చుపెట్టిన సరే, నా సహబాల పుణ్యంలో ముద్ (నాల్గవ వంతు) కాదు కదా సగం ముద్ కూడా కాలేదు. ఈ హదీసులో "నిస్ఫ్"అనే పదం ఉంది. దాని అర్థం సగభాగం మరియు “ముద్" అంటే నాలుగవ వంతు అని అర్థం. ఇంకా ఈ హదీసు అర్థం: సహబాల సదఖా ఒక ముద్ అయినప్పటికీ తర్వాత యుగం వారి సదఖా కంటే ఎంతో గొప్పది. తర్వాత యుగం వారు కొండంత ఖర్చుపెట్టిన సహబాలకు సరి సమానం కాలేరు అని అర్థం.

ఓ విశ్వాసులారా! సహబాల సదఖాలకు మరియు మన సదఖాలకు మధ్య ఈ విధమైన తేడా ఎందుకంటే సహబాల సదఖాలు కేవలం అల్లాహ్ కొరకై ఉంటాయి. మరియు మనసులో నిజాయితీ ఉంటుంది.

ఈ ఖుత్బా యొక్క సారాంశం ఏమిటంటే: ఈ పది విషయాల కారణంగా ప్రవక్త గారి సహబాలకు ఇతరుల పై ప్రాధాన్యత లభిస్తుంది.అవి

1. అల్లాహ్ సహబాలను దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి సాంగత్యం కొరకు ఎంచుకున్నాడు.

2. సహబాలు దైవ ప్రవక్త గారిని కనులారా చూసే మరియు ఆయనతో ఉండే అవకాశాన్ని పొందారు.

3. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు సహబాల పట్ల ప్రేమానురాగాలతో ఉండేవారు.

4. ప్రవక్త గారి సహబాలు మానవులందరిలోకెల్లా మంచివారు మరియు గొప్పవారు.

5. వారి గొప్పతనం గురించి తౌరాత్,ఇంజీల్ మరియు ఖురాన్ గ్రంధాలలో తెలుపబడింది. మరియు ఆ గ్రంథాలలో వారిని పొగడటం జరిగింది.

6. సహాబాలు ఇస్లాం ధర్మాన్ని స్వీకరించడంలో ముందడుగు వేశారు.

7. సహబాలు అల్లాహ్ ,ఇస్లాంధర్మం ,మరియు దైవ ప్రవక్త గారి కొరకు ధన,ప్రాణ మరియు ఆలు బిడ్డల త్యాగానిచ్చారు. దైవ ప్రవక్త గారికి ధైర్యాన్ని మరియు వారికి రవ్వంత కష్టాన్ని కూడా రానివ్వలేదు. ఇస్లాం ధర్మ స్థాపనలో ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని వాటిని కేవలం అల్లాహ్ కొరకే భరించారు.

8. సహబాలలో ప్రశంస నియమైన గొప్పతనాలు అన్నీ ఇమిడి ఉన్నాయి. ఈ గొప్పతనాలన్నీ వారికి దైవ ప్రవక్త గారి శిక్షణకు ప్రతిఫలంగా లభించాయి.

9. వారు ఖురాన్ మరియు హదీసులను తమ హృదయాలలో భద్రపరిచి ప్రపంచ మానవులందరికీ చేరవేశారు. మరియు దీనివలన ప్రళయం వరకు ఇస్లాం ధర్మం వ్యాపిస్తూ ఉంటుంది.

10. దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి తర్వాత ఎక్కువ ధర్మ జ్ఞానం వారి సహచరులకే ఉంది. వారంతా కలిసి ఒక నిర్ణయం తీసుకుంటే దానిని వ్యతిరేకించే వారే ఉండరు. ఈ గొప్పతనాల వలన సహబాలకు వారి ముందు వారి కంటే మరియు వారి తరువాత వారి కంటే అత్యున్నత స్థానం లభించింది. ఈ గొప్పతనాల గురించి తెలుసుకున్న వ్యక్తి ఇస్లాం ధర్మంలో సహబాల గొప్పతనాన్ని కూడా తెలుసుకుంటాడు. మరియు తన మనసులో సహబాలపట్ల ప్రేమానురాగాల కొరకు ద్వారాలు తెరుస్తాడు

అల్లాహ్ ఖుర్ఆన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్షింప చేయుగాక ,ఆయన వివేకం తో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే భాగ్యం ప్రసాదించుగాక ,అల్లాహ్ మనందరిని క్షమించుగాక, మీరు కూడా అల్లాహ్ ను క్షమాపణ వేడుకోండి నిశ్చయంగా ఆయన (తౌబా) పశ్చాత్తాపం చెందే వారిని తప్పక మన్నిస్తాడు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత

స్థానాలు మరియు ఔన్నత్యం పరంగా సహబాల మధ్య వ్యత్యాసం (తేడాలు)

ఓ ముస్లింలారా! అల్లాహ్ కు భయపడండి, మరియు మీ మనసులలో అల్లాహ్ భయాన్ని ఎల్లప్పుడూ స్థిరంగా ఉంచండి, సహబాలు ఔన్నత్యంలో ఒకరి పై ఒకరు భిన్నంగా ఉన్నారు.

అహ్లేసున్నత్ వల్ జమాఅత్ వారి విశ్వాసం ఏమిటంటే దైవ ప్రవక్త గారి తర్వాత ఆయన అనుచర సమాజంలో అందరి కంటే గొప్పవారు హజ్రత్ అబూబకర్ సిద్దీక్(రజి) గారు.ఆయన తరువాత ఉమర్ ఆయన తర్వాత ఉస్మాన్ ఆయన తర్వాత అలీ గారు (రజియల్లా హు అన్ హుమ్) వారి తర్వాత ముహాజీర్లు.(ఎందుకంటే ముహాజిర్లు అన్సార్ల కంటే ఇస్లాం స్వీకరణలో ముందున్నారు.) వారి తర్వాత

అన్సార్లు. (వీరు ఇస్లాం స్వీకరించి, దైవ ప్రవక్త గారికి సహకారం అందించారు,మరియు ఆయనకు అన్ని విధాల తోడ్పాటునిచ్చారు.)

మక్కా విజయానికి ముందు దైవ మార్గంలో ఖర్చు చేసి యుద్ధం చేసేవారికి మక్కా విజయం తరువాత ఖర్చు చేసి యుద్ధం చేసే వారిపై ఆధిక్యతను ఇచ్చారు.

బదర్ యుద్ధం లో సుమారు 313 సహబాలు పాల్గొన్నారు. వారి గురించి అల్లాహ్ ఇలా అన్నాడు ఇక మీరు ఏమి చేయాలనుకుంటే అది చేయండి. నేను మిమ్మల్ని క్షమించాను. (బుఖారి ముస్లిం)

అదేవిధంగా హుదేబియా సమయంలో బైతె రిజ్వాన్ అనే చెట్టు కింద ప్రమాణం చేసిన వారిలో ఎవరూ నరకంలో ప్రవేశించరు. మరియు వారి సంఖ్య 1400 కంటే ఎక్కువగా ఉంది. మరియు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఎవరి గురించి అయితే స్వర్గం యొక్క సాక్ష్యం ఇచ్చారో వారందరి గురించి సాక్ష్యం ఇవ్వడం. ఉదాహరణకు: ఏ విధంగానైతే అష్ రయే ముబష్షిర మరియు ఇతర సహాబాలు.

సమాజంపై సహబాల హక్కుల యొక్క సారాంశం:

ఓ విశ్వాసులారా! సారాంశం ఏమిటంటే మనపై సహబాల నాలుగు హక్కులున్నాయి అవి:

మొదటి హక్కు ; వారిని ప్రేమించాలి, వారి పట్ల ఇష్టలవ్వాలి.

రెండవ హక్కు ; వారిపై విశ్వాసం కలిగి ఉండాలి. వారు దైవ ప్రవక్త గారి తరువాత ఉన్నతమైన వారు అని విశ్వసించాలి.

మూడవ హక్కు ; వారి మధ్య ఉన్న బేధాబిప్రాయాల గురించి మౌనం వహించాలి.

నాల్గవ హక్కు ; సహబాల గురించి మార్గ బ్రష్టులు తప్పగా మాట్లాడినప్పుడు వారికి ధీటుగా సమాధానం ఇవ్వాలి. మరియు ఇతర వర్గాల వారి నుండి వచ్చేటటువంటి తప్పుడు అభిప్రాయాలకు కూడా సమాధానం ఇవ్వాలి. ఉదాహరణకు రాఫిజీలు

మరియు ఇది కూడా తెలుసుకోండి! అల్లాహ్ ఆయనపై తన కారుణ్యాన్ని కురిపించు గాక అల్లాహ్ మీకు ఒక గొప్ప విషయం గురించి తెలియచేశాడు అల్లాహ్ ఈ విధంగా ఆజ్ఞాపించాడు.

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

(నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.) (అల్ అహ్ జాబ్:56)

ఓ అల్లాహ్ దాసులారా! అల్లాహ్ న్యాయం గురించి, బందువుల హక్కులు నెరవేర్చడం గురించి అజ్ఞాపిస్తున్నాడు మరియు అశ్లీలం దౌర్జన్యం నుండి ఆపుతున్నాడు ఆయన మనకు హితోపదేసిస్తున్నాడు కనుక మనం ఎల్ల వేళల ఆయనను స్మరిస్తూ ఉండాలి ఆయన పరదించిన అనుగ్రహాల పట్ల కృతజ్ఞత చూపాలి అల్లాహ్ స్మరణ అన్నిటి కంటే గొప్పది అల్లాహ్ మనం చేసే ప్రతి పనిని గమనిస్తున్నాడు.

سُبۡحَٰنَ رَبِّكَ رَبِّ ٱلۡعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلۡمُرۡسَلِينَ وَٱلۡحَمۡدُ لِلَّهِ رَبِّ ٱلۡعَٰلَمِينَ

అంశము: ప్రవక్త ముహమ్మద్(ﷺ)యొక్క హక్కు ఆయన కుటుంబీకులను గౌరవించడం

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

ఓ ముస్లిం లారా! అల్లాహ్ యొక్క దైవభీతిని కలిగి ఉండండి, ఆయనకు విధేయత చూపండి, ఆయన అవిధేత నుండి జాగ్రత్త వహించండి. మరియు తెలుసుకోండి! మహా ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి హక్కులలో ఒక హక్కు మరియు అహ్లె సున్నత్ వల్ జమాఅత్ యొక్క అఖీదా ఏమిటంటే ఆయన కుటుంబ సభ్యులను (ఇంటి వారిని) గౌరవించాలి, ప్రేమించాలి మరియు వారి గురించి ప్రవక్త గారు చేసిన హితోపదేశానికి కట్టుబడి ఉండాలి.

ఈ ప్రాథమిక (అఖీదా)కి సంబంధించి అనేక ఆధారాలు ఉన్నాయి జైద్ బిన్ అర్ఖమ్ (రజి) గారు తెలియపరిచారు, ఒకసారి మహా ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు మక్కా మరియు మదీనా మధ్యలో ఉన్నటువంటి "ఖమ్" అనే నీటి ప్రదేశం వద్ద నిలబడి ప్రసంగించసాగారు; మొదటగా ఆయన అల్లాహ్ కు పొగడ్తలు తెలిపారు ఆయనను ప్రశంసించారు, ఆతర్వాత ఉపదేశిస్తూ ఈ విధంగా అన్నారు ఓ ప్రజలారా! నేను కూడా మీలాంటి మనిషినే అతి త్వరలోనే అల్లాహ్ యొక్క మరణ దూత నా వద్దకు కూడా రావచ్చు మరియు నేను దానిని స్వీకరించవచ్చు, కాబట్టి నేను మీ మధ్యన రెండు గొప్ప విషయాలను వదిలి వెళుతున్నాను, మొదటిది: అల్లాహ్ యొక్క గ్రంథము ఖురాన్ ఇందులో సన్మార్గం మరియు నూర్ ఉంది, కాబట్టి మీరు

అల్లాహ్ గ్రంధాన్ని దృఢంగా పట్టుకోండి మరియు రెండవ విషయం నా కుటుంబీకులు వీరి విషయంలో నేను మీకు అల్లాహ్ ను గుర్తు చేస్తున్నాను, ఈ విధంగా మూడు సార్లు అన్నారు.

హుస్సేన్ అన్నాడు, ఓ జైద్! మీలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి (అహ్లె-బైత్) కుటుంబీకులు ఎవరు? ఇందులో ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి సతీమణులు లేరా? జైద్ అన్నారు ప్రవక్త గారి సతీమణులు కూడా ఉన్నారు, మరియు ఆయన కుటుంబీకులు ఎవరంటే జకాత్ నిషేధించబడిన వారు. (ముస్లిం)

అబూబకర్ సిద్దిక్ (రజి) ఇలా అన్నారు: ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి కుటుంబీకులను రక్షించండి. (బుఖారి)

ప్రవక్త కుటుంబం యొక్క సద్గుణాలకు సంబంధించిన అనేక హదీసులు ఉన్నాయి, అవి సహీహ్, సునన్, మసానిద్ హదీసు గ్రంథాలలో వివరంగా పేర్కొనబడ్డాయి.

ఇబ్న్ తైమియా (ర) ఈ విధంగా తెలియపరిచారు: ఈ విషయంలో ఎటువంటి సందేహానికి తావు లేదు, అదేమిటంటే; ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) యొక్క అహ్లె బైత్‌కు ఉమ్మత్ పై హక్కు ఏమిటంటే అందులో వారికి భాగస్వాములు ఎవరూ లేరు వీరిపై ఉన్న ప్రేమకు, మరియు సంరక్షణకు మరెవరు అర్హులు కాలేరు అని నమ్మడం, ప్రేమ మరియు సంరక్షతత్వానికి వీరు అర్హులైనట్లుగా మరే తెగవారు అర్హులు కాజాలరు. అదేవిధంగా ప్రేమ మరియు సంరక్షణకు అరబ్బులు అర్హులైనట్లుగా మరే ఇతర ఆదం సంతతి అర్హులు కాజాలరు, మరియు పండితుల యొక్క ఏకాభిప్రాయం ఏమిటంటే ఇతర దేశాలపై అరబ్బులకు, ఇతర అరబ్ తెగల కంటే ఖురేష్‌లకు మరియు మొత్తం ఖురైష్‌లపై బనూ హాషిమ్‌కు గొప్ప ఆధిక్యత సంతరించి ఉంది. (మిన్ హాజు స్సున్నహ్)

ఆ తర్వాత ఆయన వాసిలా బిన్ సఖా గారి హదీసుని తెలియజేశారు ఇది పైన పేర్కొన్న ఘనతను సూచిస్తుంది, హదీసులో ఈ విధంగా ఉంది. నేను ప్రవక్త

(సల్లల్లాహు అలైహి వసల్లం) వారు తెలియజేస్తుండగా విన్నాను; "నిశ్చయంగా అల్లాహ్ తఆలా ఇస్మాయిల్ యొక్క సంతతిలో "కినానా" నీ ఎంపిక చేశాడు, "కినానా" ఖురేష్ ని ఎన్నుకున్నాడు, మరియు ఖురైష్ నుండి బనూ హాషిమ్ ను ఎంపిక చేసి, బనూహాషిమ్ నుండి నేను ఎన్నుకోబడ్డాను. (ముస్లిం)

ఓ విశ్వాసులారా! ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి సతీమణులు ఆయన కుటుంబీకుల లోని వారే అల్లాహ్ దివ్య ఖురాన్ లో ఇలా సెలవిచ్చాడు:

﴿ إِنَّمَا يُرِيدُ ٱللَّهُ لِيُذۡهِبَ عَنكُمُ ٱلرِّجۡسَ أَهۡلَ ٱلۡبَيۡتِ وَيُطَهِّرَكُمۡ تَطۡهِيرًا ٣٣ ﴾

(ఓ ప్రవక్త ఇంటివారలారా! మీ నుండి (అన్ని రకాల) మాలిన్యాన్ని దూరం చేయాలన్నది, మిమ్మల్ని పూర్తిగా పరిశుద్ధపరచాలన్నది అల్లాహ్ అభిలాష) (అల్ అహ్ జాబ్:33)

ఇబ్నే కసీర్ (రహి) వారు ఇలా వ్రాసారు: ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి సతీమణులు ఆయన కుటుంబీకులలోని వారే దీనికి ఆధారం ఈ వాక్యం ఇది ఆయన భార్యల గురించి వెల్లడి చేయబడింది.

ఓ ముస్లింలారా! ప్రవక్త (సల్లల్లాహు అలైహివ సల్లం) యొక్క కుటుంబంపై సదఖా మరియు జకాత్ నిషిద్ధం, అల్లాహ్ వారి స్థానం మరియు ఔన్నత్యాన్ని పరిగణనలోకి తీసుకుని వారిపై నిషేధించాడు.

ఎందుకంటే సదఖా మరియు జకాత్ అనేది ఒక మలినం ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు ఇలా తెలియజేశారు: "ముహమ్మద్ కుటుంబీకుల కొరకు సదఖా అనుమతి లేదు ఎందుకంటే ఇది ప్రజల సొమ్ము యొక్క మలినం".

సదఖా మరియు జకాత్ నిషేధించబడిన ప్రవక్త (సల్లల్లాహు అలైహివ సల్లం) కుటుంబీకుల యొక్క రెండు తెగలు: బను హాషిమ్ బిన్ అబ్దే మునాఫ్ మరియు బనూ ముత్తలిబ్ బిన్ అబ్దే మునాఫ్.

ఓ విశ్వాసులారా ప్రవక్త గారి కుటుంబీకుల ఘనతలో భాగంగా వారి గురించి ఉమ్మత్ కు ఆజ్ఞాపించబడినటువంటి విషయం ఏమిటంటే వారు తషహ్హుద్ లో ఈ దుఆ పటించాలి:

اللهم صل على مُحَمَّد وعلى آل مُحَمَّد كما صليت على إبراهيم وعلى آل إبراهيم إنك حميد مجيد. اللهم بارك على مُحَمَّد وعلى آل مُحَمَّد كما باركت على إبراهيم وعلى آل إبراهيم إنك حميد مجيد.

(ఓ అల్లాహ్ నీవు ఎలాగైతే ప్రవక్త ఇబ్రాహీం, వారి సంతానాన్ని కనికరించావో అలాగే ప్రవక్త ముహమ్మద్, వారి సంతానాన్ని కనికరించు, నిశ్చయముగా నీవే పొగడ్తలకు అర్హుడవు, గొప్ప ఘనతలు కలవాడవు. ఓ అల్లాహ్ ఎలాగైతే నీవు ప్రవక్త ఇబ్రాహీం, వారి సంతానానికి శుభాన్ని ప్రసాదించావో అలాగే ప్రవక్త ముహమ్మద్, వారి సంతానంపై శుభాన్ని ప్రసాదించు, నిశ్చయముగా నీవే పొగడ్తలకు అర్హుడవు, గొప్ప ఘనతలు కలవాడవు.)

అల్లాహ్ ఖుర్ఆన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్షింప చేయుగాక ,ఆయన వివేకం తో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే భాగ్యం ప్రసాదించుగాక, అల్లాహ్ మనందరిని క్షమించుగాక, మీరు కూడా అల్లాహ్ ను క్షమాపణ వేడుకోండి నిశ్చయంగా ఆయన (తౌబా) పశ్చాత్తాపం చెందే వారిని తప్పక మన్నిస్తాడు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత

మీరు తెలుసుకోండి అల్లాహ్ మీపై కరుణించు గాక! సలఫే సాలిహీన్ వారు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి కుటుంబీకుల యొక్క ఘనతలో గొప్ప

ఉదాహరణలు తెలియపరిచారు. అబూబకర్ సిద్దీఖ్ (రజి) గారు ఈ విధంగా తెలియజేశారు: ఎవరి చేతిలో నా ప్రాణం ఉందో ఆయన సాక్షి! నిశ్చయంగా నా బంధువుల పట్ల దయ చూపడం కంటే, ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారి బంధువుల పట్ల దయ చూపటం నా వద్ద ఎంతో ప్రియమైనది.(బుఖారి ముస్లిం)'

ఓ ముస్లింలారా! విశ్వాసులు అహ్లెబైత్ ను తప్పక ప్రేమిస్తారు! అయితే రాఫిజీలు మరియు (షియావర్గీయులు) మాత్రమే వారిని ప్రేమిస్తారు మిగతా వారందరూ వారిని ద్వేషిస్తారు అనే వాదన సరి అయినది కాదు.

వాస్తవానికి రవాఫిజ్ మరియు షియా వర్గీయులు అహ్లె బైత్ పై ఘోరమైన దౌర్జన్యానికి పాల్పడ్డారు మరియు వారిని అవమానపరిచి వారిని మోసం చేశారు మరియు అహ్లె బైత్ కి సంబంధించినటువంటి అనేక హదీసులు తిరస్కరణకు దారి తీసాయి దీనికి గల కారణం ఏమిటంటే వీరు అహ్లె బైత్ పై అబద్దాలను మోపారు.

మరియు రవాఫిజ్ అహ్లె బైత్ లో అందరినీ కాకుండా కొందరిని మాత్రమే ప్రేమిస్తారు కానీ సున్నతుని ప్రేమించేవారు దానిపై స్థిరంగా ఉండేవారు (అహ్లె సున్నత్ వల్ జమాఅత్) అహ్లె బైత్ వారందరి ని ప్రేమిస్తారు.

మరియు ఇది కూడా తెలుసుకోండి అల్లాహ్ ఆయనపై తన కారుణ్యాన్ని కురిపించు గాక అల్లాహ్ మీకు ఒక గొప్ప విషయం గురించి తెలియచేశాడు అల్లాహ్ ఈ విధంగా ఆజ్ఞాపించాడు:

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

(నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.) (అల్ అహ్ జాబ్:56)

سُبۡحَٰنَ رَبِّكَ رَبِّ ٱلۡعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلۡمُرۡسَلِينَ وَٱلۡحَمۡدُ لِلَّهِ رَبِّ ٱلۡعَٰلَمِينَ

అంశము:ప్రవక్త ముహమ్మద్(ﷺ)యొక్క హక్కు ఆయన సతీమనులను గౌరవించడం

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

ఓ ముస్లింలారా! అల్లాహ్ యొక్క దైవ భీతిని కలిగి ఉండండి ఆయనకు విధేయత చూపండి ఆ విధేయత నుండి జాగ్రత్త వహించండి మరియు తెలుసుకోండి! (అహ్లె సున్నత్ వల్ జమాఅత్) యొక్క అభీదా ఏమిటంటే వారు ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం వారి భార్యలను తప్పక గౌరవిస్తారు.

అల్లాహ్ తఆలా వారికి ఉన్నతమైనటువంటి స్థానాలను ప్రసాదించాడు, అంతేకాదు మరియు వారందరినీ విశ్వాసుల మాతృ మూర్తులుగా తీర్చిదిద్దాడు అల్లాహ్ ఈ విధంగా సెలవిచ్చాడు:

﴿ ٱلنَّبِيُّ أَوۡلَىٰ بِٱلۡمُؤۡمِنِينَ مِنۡ أَنفُسِهِمۡۖ ﴾

(దైవ ప్రవక్తకు విశ్వాసులపై స్వయంగా వారి ఆత్మల కన్నా ఎక్కువ హక్కు ఉంది. అతని భార్యలు విశ్వాసుల కొరకు తల్లులు.) (అల్ అహ్ జాబ్:6)

ఇందులో పవిత్రత, గౌరవం, మర్యాద గురించి బోధించడం జరిగింది. దీని కారణంగానే ప్రతి ముస్లిం కూడా వారి ఈ హక్కును షరీఅత్ రక్షించిన విధంగా రక్షించడం తప్పనిసరి.

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి సతీమణులను గౌరవించడం తప్పనిసరి చేసే విషయాలలో మొదటి విషయం; వారు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఇంటి లోపల విధానాన్ని గుర్తుంచుకొని బాధ్యతగా ఉమ్మత్ కు తెలియజేశారు. ఇందులో ముఖ్యంగా హజ్రత్ ఆయిషా గారు ఎందుకంటే ఈమే ప్రవక్త గారి హదీసులను ఉల్లేఖించిన వారిలో అగ్రగామిగా ఉన్నారు.

ఖదీజా (రజి) గారి విషయానికి వస్తే ఈమె మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి మొదటి భార్య' ప్రవక్త గారికి మీరు సరియైన మార్గానే ఉన్నారని అల్లాహ్ మిమ్మల్ని ఎప్పటికీ అగౌరవపరచడని ధైర్యాన్నిచ్చేవారు. జిబ్రాయిల్ గారు మొదటిసారి "వహీ" తీసుకొని హిరా గృహ వద్దకు వచ్చిన ఆ సంఘటన జరిగినప్పుడు ప్రవక్త గారు వణుకుతూ వణుకుతూ ఖదీజా (రజి) దగ్గరకు వస్తారు, అప్పుడు ఆమె గారు ప్రవక్త గారికి భరోసా ఇస్తారు, ఆ తరువాత ఆమె బంధువు అయినటువంటి వరఖా బిన్ నౌఫిల్ వద్దకు తీసుకువెళ్తారు (అతను అజ్ఞాన కాలంలో క్రైస్తవ పండితుడుగా ఉండేవాడు) అతను ప్రవక్త వారికి మరికొంత భరోసాని ఇస్తూ ఇలా తఅన్నాడు ; మీపై అవతరించే "వహీ" అల్లాహ్ తరపు నుండి వస్తుంది. (బుఖారి,ముస్లిం)

షేఖుల్ ఇస్లాం ఇమామ్ ఇబ్నే తైమియా (ర) తెలియచేశారు: (అహ్లె సున్నత్ వల్ జమాఅత్) యొక్క అఖీదా ఏమిటంటే వారు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి సతీమణులను విశ్వాసుల మాతృమూర్తులుగా స్వీకరిస్తారు, మరియు పరలోకంలో కూడా వారు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారితోనే ఉంటారని విశ్వసిస్తారు. ముఖ్యంగా హజ్రత్ ఖదీజ (రజి) గారు ఈమె ద్వారానే ప్రవక్త గారు అధిక సంతానం పొందారు, మరియు మొట్టమొదటిగా ప్రవక్తను విశ్వసించింది మరియు అన్ని సందర్భాలలో ప్రవక్త గారికి తోడ్పాటును ఇచ్చింది ఆయనతో ధైర్యంగా నిలబడింది కూడా ఈ ఖదీజ (రజి) గారు కాబట్టి ఈమె ప్రవక్త గారి దృష్టిలో ఉన్నత స్థానంలో ఉన్నారు.

సిద్దీఖహ్ బిన్తే సిద్దీఖ్ (రజి) గురించి ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు ఇలా అన్నారు: స్త్రీలపై ఆయిషా (రజి) గారి ఘనత ఎటువంటిది అంటే ఏ విధంగా అయితే "తరీద్" భోజనానికి మిగతా ఆహార పదార్థాలపై ఘనత ఉందో". ముగింపు (బుఖారి,ముస్లిం)

విశ్వాస మాతృమూర్తుల గొప్పదనం యొక్క మరొక ఆధారం ఏమిటంటే వారిపై ప్రత్యేకంగా దరూద్ పంపుతూ ఉండాలి. అనగా వారి కొరకు ఈ విధంగా దుఆ చేస్తూ ఉండాలి (అల్లాహ్ దైవదూతల సమావేశంలో వారి కీర్తిని పెంపొందించు గాక)

హజ్రత్ అబూ హుమైద్ అస్సాయిదీ (రజి) కథనం ప్రకారం తామొకసారి (దైవప్రవక్త సన్నిధికి వెళ్ళి), "మీ పై దరూద్ పంపమని మమ్మల్ని ఆదేశించబడింది. మరి మీపై ఏమని దరూద్ పంపాలి?" అని అడిగాం. అందుకాయన ఈ విధంగా పలికిస్తూ ఉండమని చెప్పారు:

అల్లాహ్! నీవు ఇబ్రాహీమ్ ని కరుణించినట్లుగానే ముహమ్మద్ ను, ఆయన సతీమణులను, ఆయన సంతానాన్ని కూడా కరుణించు. నీవు సర్వలోకాలలో ఇబ్రాహీమ్ సంతానంపై శుభాల్ని కురిపించినట్లుగానే ముహమ్మద్ పై, ఆయన సతీమణులపై, ఆయన సంతానం పై కూడా శుభాల్ని కురిపించు. నిస్సందేహంగా నీవు స్తుతిపాత్రుడవు. ఘనత కలవాడవు. (బుఖారి,ముస్లిం)

విశ్వాసుల మాతృమూర్తుల యొక్క హక్కు ఏమిటంటే వారి (మగ్ ఫిరత్) క్షమాపణ కొరకు దుఆ చేస్తూ ఉండాలి, మరియు వారి ప్రత్యేకతలను వారి కీర్తిని తెలియపరుస్తూ ఉండాలి, మరియు వారిని ప్రశంసిస్తూ ఉండాలి ఎందుకంటే ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి దృష్టిలో వారికి ఉన్నత స్థానాలు ఉన్నాయి మరియు ఈ ఉమ్మత్ లో ఉన్న స్త్రీలందరిపై వారికి ఆధిక్యత ప్రసాదించబడింది

ఓ విశ్వాసులారా! దైవ గ్రంథమైనటువంటి దివ్య ఖురాన్ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి సతీమణులు అన్ని రకాల చెడు, అశ్లీలత నుండి క్షేమంగా ఉన్నారని తెలియజేసింది. అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ إِنَّمَا يُرِيدُ ٱللَّهُ لِيُذۡهِبَ عَنكُمُ ٱلرِّجۡسَ أَهۡلَ ٱلۡبَيۡتِ وَيُطَهِّرَكُمۡ تَطۡهِيرًا ٣٣ ﴾

(ఓ ప్రవక్త ఇంటివారలారా! మీ నుండి (అన్ని రకాల) మాలిన్యాన్ని దూరం చేయాలన్నది, మిమ్మల్ని పూర్తిగా పరిశుద్ధపరచాలన్నది అల్లాహ్ అభిలాష) (అల్ అహ్ జాబ్:33)

ఇబ్నే జరీర్ (ర) ఇలా ఆన్నారు : ఓ ముహమ్మద్ కుటుంబీకులారా! అల్లాహ్ తఆలా మీ నుండి చెడు మరియు అశ్లీలతను తొలగించాలని మరియు అశ్లీలత నుండి మిమ్మల్ని పూర్తిగా శుద్ధి చేయాలని కోరుకుంటున్నాడు. మరియు అల్లాహ్‌కు అవిధేయత చూపేవారు మాత్రమే ఇందులో ఉంటారు. ముగింపు

కాబట్టి ఈ ప్రాతిపదికన, దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) యొక్క భార్యల గౌరవాన్ని అవమానించడం, మరియు వారిపై నిరాధారమైన ఆరోపణలు చేయడం, ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)ను బాధించేటు వంటి ఒక రూపం.

ఈ విధంగా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారిని బాధించడాన్ని అల్లాహ్ నిషేధించాడు అల్లాహ్ ఈ విధంగా సెలవిస్తున్నాడు:

﴿ إِنَّ ٱلَّذِينَ يُؤۡذُونَ ٱللَّهَ وَرَسُولَهُۥ لَعَنَهُمُ ٱللَّهُ فِي ٱلدُّنۡيَا وَٱلۡأٓخِرَةِ وَأَعَدَّ لَهُمۡ عَذَابٗا مُّهِينٗا ٥٧ ﴾

(అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తను బాధించేవారిపై ప్రపంచంలోనూ, పరలోకంలోనూ అల్లాహ్ శాపం పడుతుంది. ఇంకా వారి కోసం అత్యంత అవమానకరమైన శిక్ష సిద్ధంగా ఉంది.) (అల్ అహ్ జాబ్:57)

ఓ ముస్లింలారా! రవాఫిజ్ అల్లాహ్ వీరిని నాశనం చేయుగాక! ఎందుకంటే వీరు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి సతీమణులను అగౌరపరిచేటువంటి విశ్వాసాన్ని కలిగి ఉన్నారు. మరియు వీరు కపట విశ్వాసుల అడుగుజాడల్లో మడుగులెత్తుతున్నారు. ఈ దుర్మార్గులు పవిత్ర వంతురాలైనటువంటి హజ్రత్ ఆయిషా (రజి) గారి మీద వ్యభిచారం యొక్క అబాండాన్ని మోపుతారు, అప మార్గాన్ని, చెడు విశ్వాసాన్ని ధర్మములో భాగంగా భావిస్తారు, ఇది వారిని కుఫ్ర్ వరకు చేరుస్తుంది. ఎందుకంటే ఆయిషా (రజి) గారిపై ఉన్న వ్యభిచారం యొక్క అపనింద నుండి ఆమెను నిర్దోషిగా రుజువు చేస్తూ అల్లాహ్ తఆలా ఖుర్ఆన్ లో అవతరించిన వాక్యాన్ని వారు విశ్వసించడం లేదు అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ إِنَّ ٱلَّذِينَ جَآءُو بِٱلْإِفْكِ عُصْبَةٌ مِّنكُمْ ۚ لَا تَحْسَبُوهُ شَرًّا لَّكُم ۖ بَلْ هُوَ خَيْرٌ لَّكُمْ ۚ لِكُلِّ ٱمْرِئٍ مِّنْهُم مَّا ٱكْتَسَبَ مِنَ ٱلْإِثْمِ ۚ وَٱلَّذِى تَوَلَّىٰ كِبْرَهُۥ مِنْهُمْ لَهُۥ عَذَابٌ عَظِيمٌ ﴿١١﴾ لَّوْلَآ إِذْ سَمِعْتُمُوهُ ظَنَّ ٱلْمُؤْمِنُونَ وَٱلْمُؤْمِنَٰتُ بِأَنفُسِهِمْ خَيْرًا وَقَالُوا۟ هَٰذَآ إِفْكٌ مُّبِينٌ ﴿١٢﴾ ﴾

(ఈ పెద్ద అపనిందను కల్పించి తెచ్చినది కూడా మీలోని ఒక వర్గమే. మీరు దీనిని మీ పాలిట కీడుగా భావించకండి. పైగా ఇది మీ కొరకు మేలైనదే. కాకపోతే (ఈ వ్యవహారంలో), వారిలో ప్రతి ఒక్కరికీ వారు సంపాదించిన దాన్నిబట్టి పాపం లభిస్తుంది. మరి వారిలో చాలా పెద్ద పాత్రను పోషించిన వాడికి మాత్రం మహా శిక్ష పడుతుంది.) (అల్ నూర్:11-12)

మరోచోట అల్లాహ్ ఇక్కడ వరకు తెలియజేశాడు:

﴿ وَلَوْلَآ إِذْ سَمِعْتُمُوهُ قُلْتُم مَّا يَكُونُ لَنَآ أَن نَّتَكَلَّمَ بِهَٰذَا سُبْحَٰنَكَ هَٰذَا بُهْتَٰنٌ عَظِيمٌ ﴿١٦﴾ ﴾

(అసలు మీరు ఆ మాట వినగానే, "ఇలాంటి మాట చెప్పటం మనకు ఎంత మాత్రం తగదు. ఓ అల్లాహ్! నీవు పరమ పవిత్రుడవు. ఇది మాత్రం పెద్ద అభాండమే" అని ఎందుకు అనలేదు?) (అల్ నూర్:16)

ఇబ్నే కసీర్ (ర) వారు తెలియజేశారు ధార్మిక పండితులందరూ ఏకీభవించినటువంటి విషయం ఏమిటంటే ఈ వాక్యంలో తెలియజేసిన హెచ్చరిక తర్వాత కూడా ఏ వ్యక్తి అయినా సరే దీనికి వ్యతిరేకంగా నిందలు వేస్తే అతను (కాఫిర్) ఆవిశ్వాసి అవుతాడు, ఎందుకంటే అతను ఖుర్ఆన్ ను తిరస్కరించాడు.

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి సతీమనుల గౌరవ మర్యాదలకు సంభందించిన ఇవి కొన్ని విషయాలు. అల్లాహ్ వారి పట్ల ప్రసన్నుడవు గాక!

అల్లాహ్ ఖుర్ఆన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్షింప చేయుగాక ,ఆయన వివేకం తో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే భాగ్యం ప్రసాదించుగాక ,అల్లాహ్ మనందరిని క్షమించుగాక, మీరు కూడా అల్లాహ్ ను క్షమాపణ వేడుకోండి నిశ్చయంగా ఆయన (తౌబా) పశ్చాత్తాపం చెందే వారిని తప్పక మన్నిస్తాడు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత

ఓ ముస్లిం లారా! ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి భార్యలు అనగా ఆయన సంభోగం చేసిన స్త్రీలు వీరు పదకొండు మంది.

1. హజ్రత్ ఖదీజా (రదియల్లాహు అన్హా)

2. హజ్రత్ సౌదా బిన్తె జమ్ఆ (రజియల్లాహు అన్హా)

3. హజ్రత్ ఆయిషా సిద్దీకా బిన్తె అబూ బక్ర్ (రజియల్లాహు అన్హా)

4. హజ్రత్ హఫ్సా బిన్తె ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజియల్లాహు అన్హా)

5. హజ్రత్ జైనబ్ బిన్తె కజీమా (రదియల్లాహు అన్హా)

6. హజ్రత్ ఉమ్మె సల్మా బిన్తె అబీ ఉమయ్యా (రజియల్లాహు అన్హా)

7. జైనబ్ బిన్తె జహష్ బిన్ రియాబ్ (రజియల్లాహు అన్హా)

8. జువైరియా బిన్తె హారిస్ (రజియల్లాహు అన్హా)

9. ఉమ్మె హబీబా రమలా బిన్తె అబీ సుఫ్యాన్ (రజియల్లాహు అన్హా)

10. హజ్రత్ సఫియ్యా (రజియల్లాహు అన్హా) బిన్తె హుయ్ బిన్ అక్తబ్

11. హజ్రత్ మైమూనా బిన్తె హారిస్ (రజియల్లాహు అన్హా)

మరియు ఇది కూడా తెలుసుకోండి అల్లాహ్ ఆయనపై తన కారుణ్యాన్ని కురిపించు గాక అల్లాహ్ మీకు ఒక గొప్ప విషయం గురించి తెలియచేశాడు అల్లాహ్ ఈ విధంగా ఆజ్ఞాపించాడు:

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

(నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.) (అల్ అహ్ జాబ్:56)

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జుమా రోజు వారిపై ఎక్కువగా దరూద్ మరియు సలాం పంపమని చెబుతూ ఇలా సెలవిచ్చారు: ఉత్తమమైన రోజుల్లో జుమా రోజు కాబట్టి ఆరోజు నాపై అతి ఎక్కువగా దరూద్ మరియు సలాం పంపండి అవి నా ముందు ప్రదర్శించబడతాయి. ఓ అల్లాహ్! నీ దాసుడు మరియు నీప్రవక్త అయిన ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) పై నీకారున్యాన్ని అవతరింపచేయి ఆయన

ఖలీఫాలు,తాబయీనులను పూర్తి చిత్తశుద్ది తో అనుసరించే వారిని ఇష్టపడు ప్రేమించు.

ఓ అల్లాహ్! ఇస్లాం ముస్లింలకు గౌరవ మర్యాదలు ప్రసాదించు షిర్క్ ,ముష్రిక్ లను అవమాన బరుచు నీవు నీ ధర్మం అయిన ఇస్లాం కు శత్రువులు ఎవరైతే ఉన్నారో వారిని సర్వ నాశనం చేయి మరియు ఏకేశ్వరోపశకులకు నీ సహాయాన్ని అందించు.

ఓ అల్లాహ్! మేము మా పైనే దౌర్జన్యం చేసుకున్నాము నువ్వు మమ్ములను క్షమించక పోతే, కరుణించక పోతే వాస్తవంగా మేము నష్ట పోయే వారిలో చెరతాము

ఓ అల్లాహ్! మాకు ఈ ప్రపంచంలో పుణ్యాన్ని పరలోకం లో సాఫల్యాన్ని ప్రసాదించు, నరక శిక్షల నుండి మమ్ములను కాపాడు.

سُبْحَٰنَ رَبِّكَ رَبِّ ٱلْعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلْمُرْسَلِينَ وَٱلْحَمْدُ لِلَّهِ رَبِّ ٱلْعَٰلَمِين

అంశము: ప్రవక్త ముహమ్మద్(ﷺ)యొక్క హక్కు ఆయనపై దరూద్ పంపడం

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

ఓ ముస్లింలారా! అల్లాహ్ దైవ భీతిని కలిగి ఉండండి, ఆయనకు విధేయత చూపండి అవిధేయత పట్ల జాగ్రత్త వహించండి. మరియు తెలుసుకోండి! మహా ప్రవక్త ముహమ్మద్ రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి యొక్క హక్కులలో ఒక హక్కు ఏమిటంటే ఆయనపై దరూద్ మరియు సలాం పంపాలి. ఆయన కోసం (వసీలా) స్వర్గంలో ఉన్నటువంటి (ప్రత్యేక స్థానం) గురించి ప్రార్థించాలి. మరియు ఈ విధంగా దుఆ చేయాలి ఓ అల్లాహ్ వాగ్దానం చేయబడినటువంటి ఆ (మఖామే మహ్మూద్) వరకు ఆయన్ను చేర్చు!

ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారిపై దరూద్ పటించడం అనగా ఆయన కొరకు కారుణ్యం మరియు ఉన్నత స్థానాల గురించి ప్రార్థించాలి. సలాత్ అనే పదానికి అర్థం దుఆ చేయడం, ప్రార్థించడం అల్లాహ్ ఈ విధంగా సెలవిచ్చాడు:

﴿ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

(ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు'పంపుతూ ఉండండి) (అల్ అహ్ జాబ్:56)

అనగా, మీరు ఆయన కోసం ప్రార్థించండి, ఖచ్చితంగా మీ ప్రార్థన వారికి శాంతిని ఇస్తుంది, అనగా అది కారుణ్యం మరియు సంతృప్తికి మూలం అవుతుంది.

దైవదూతలు ఆయన పై దరూద్ పంపడం అంటే: దేవదూతలు ఆయన పై కారుణ్యం కోసం ప్రార్థిస్తారు మరియు ఆయన్ను ప్రశంసిస్తారు.

అల్లాహ్ ఆయన పై దరూద్ పంపే విషయానికొస్తే, దీని అర్థం: ఆయన్ను కరుణించడం మరియు దైవదూతల సమక్షంలో ఉన్నతంగా ప్రశంసించడం.

దీని సారాంశం ఏమిటంటే అల్లాహ్ దురూద్ పంపడం అంటే అర్థం. "ఆయన తన దూతల ముందు తన ప్రవక్తను మెచ్చుకుంటాడు. దైవదూతలు దురూద్ పంపటమంటే భావం వారు 'దుఆ' చేస్తారు. మనుషులు ఆయనకు దురూద్ పంపటమంటే ఆయన మన్నింపు కొరకు, కారుణ్యం కొరకు అల్లాహ్ ను అర్థించటం అన్నమాట."

ఓ విశ్వాసులారా! ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారిపై సలాం పంపడం అనగా ఆయన కొరకు శాంతి భద్రతలను, క్షేమాన్ని కోరాలి, మరియు ఆయన గౌరవమర్యాదను, ప్రతిష్టను పేరు ప్రఖ్యాతలను, కాపాడాలి మరియు ఎవరు ఆయన వైపు వేలెత్తి అవమానించకుండా చూసుకోవాలి.

మహాప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) వారిపై దరూద్ పంపడం ద్వారా అనేక మేళ్ళు, లాభాలు ఉన్నాయి.

ఇబ్నే కసీర్ (రహి) వారు ఈ వాక్యం

﴿ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

(ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు'పంపుతూ ఉండండి) (అల్ అహ్ జాబ్:56)

వివరణలో ఈ విధంగా వ్రాశారు: కారుణ్య ప్రభువు తన దూతల సమక్షంలో ఆయన (సల్లల్లాహు అలైహి వసల్లం) పై ప్రశంసల జల్లు కురిపిస్తున్నాడు, దైవదూతలు కూడా ఆయన ఉన్నత సోపానాల కోసం ప్రార్థిస్తున్నారు, కాబట్టి భూవాసులు కూడా ఆయన కోసం ప్రార్థిస్తూ ఉండాలని ఆయనకు "సలాం" సమర్పణ చేస్తూ ఉండాలని అల్లాహ్ ఆదేశిస్తున్నాడు. ఈ విధంగా ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) కొనియాడటంలో గగనవాసులతోపాటు భూలోకవాసులు కూడా ఏకం కావాలన్నది దైవాభిమతం.

ఓ అల్లాహ్ దాసులారా! కాబట్టి ఎవరయినా ప్రవక్తకు దురూద్ పంపదలచినప్పుడు దురూద్ తో పాటు సలామ్ ని కూడా పంపాలి. కేవలం ఒక్క దానితో సరిపెట్టుకోకూడదు. కేవలం 'సల్లల్లాహు అలైహి' అని అనరాదు మరియు కేవలం 'అలైహిస్సలాం' అని కూడా అనరాదు. ఎందుకంటే రెండింటినీ ఒకేసారి పలకాలన్నది దైవాజ్ఞ. ఈ వాక్యం ఈ క్రింది వాక్యం యొక్క వివరణ నుండి తీసుకోబడింది.

అల్లాహ్ ఈ విధంగా సెలవిస్తున్నాడు:

﴿ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

(ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి ‘సలాములు’పంపుతూ ఉండండి)వ్ (అల్ అహ్ జాబ్:56)

మొదటి హదీస్: ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు ఈ విధంగా తెలియజేశారు: తన ముందు నా ప్రస్తావన వచ్చినప్పటికీ నాపై దరూద్ పటించనివాడు పిసినిగొట్టు.(ఇబ్నె హిబ్బాన్)

రెండవ హదీస్: ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు ఇలా తెలియజేశారు: తన ముందు నా ప్రస్తావన వచ్చినప్పటికీ నాపై దరూద్ పటించనివాడు నాశనమైపోవుగాక!(తిర్మీజీ)

ఓ అల్లాహ్ దాసులారా! ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారిపై సాధారణ పరిస్థితుల్లో దరూద్ పంపడం అభిలషణీయం (ముస్తహబ్).

కానీ పది చోట్ల ప్రత్యేకంగా ఆయనపై దరూద్ మరియు సలాం పంపమని ఆజ్ఞాపించబడింది.

మొదటి చోట: నమాజ్ యొక్క చివరి తషహ్హుద్ లో

రెండవ చోట: జనాజా నమాజ్ యొక్క రెండవ తక్బీర్ తర్వాత

మూడో చోట: ప్రసంగాలలో, ఉదాహరణకు జుమా ప్రసంగాలు పండుగ ప్రసంగాలు వర్షానికి సంబంధించిన ప్రసంగాలు. ఇబ్నే ఖయ్యిం (రహి) తెలియజేశారు; ప్రవక్త గారిపై ప్రసంగాలలో దరూద్ మరియు సలాం పంపడం సహాబాల వద్ద ఎంతో ప్రత్యేకం మరియు ప్రఖ్యాతిగాంచినది.

నాల్గవచోట: జుమా రోజున హజ్రత్ ఔన్ బిన్ ఔస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఈ విధంగా ప్రవచించారు: మీ రోజుల్లో జుమా రోజు ఎంతో ఘనమైనది. ఆ రోజునే ఆదం. పుట్టించబడ్డారు. ఆ రోజునే మరణించారు. ఆ రోజునే శంఖం పూరించబడుతుంది. ఆ రోజునే మృతుల్ని తిరిగి లేపే ఆజ్ఞ అవుతుంది. కనుక ఆ రోజు మీరు నాపై అత్యధికంగా దరూద్ పంపండి. మీ దరూద్ నాకు చేరవేయబడుతుంది.(నసాయి,అబూ దావూద్, ఇబ్నె మాజా)

ఐదవ చోట: అజాన్ విన్న తరవాత,దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఈ విధంగా ప్రబోధిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) తెలియజేశారు: ముఅజ్జిన్ (అజాన్ ఇచ్చేవాని) ప్రకటన విన్నప్పుడు, అతను అనే

పలుకులే మీరూ పలకండి. ఆ తర్వాత నాపై దరూద్ పఠించండి. నాపై ఒకసారి దరూద్ పఠించేవారిని దేవుడు పదిసార్లు కరుణిస్తాడు.(ముస్లిం)

అరవచోట: దుఆ సందర్భంలో, హజ్రత్ ఫజాలా బిన్ ఉబైద్ (రజి) కథనం: ఒకరోజు దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) (మస్జిదులో) కూర్చొని ఉండగా ఒక వ్యక్తి లోనికి ప్రవేశించాడు.. నమాజ్ చేసిన తర్వాత అతను "ఓ దేవా! నన్ను క్షమించు. నా మీద దయజూపు" అని ప్రార్థించటం మొదలు పెట్టాడు. అది చూసి దైవప్రవక్త (సల్లం) అతన్ని ఉద్దేశ్యించి, "ఓయీ నమాజ్ చేసిన వ్యక్తీ! నువ్వు ప్రార్థించటంలో తొందరపడ్డావు. నమాజ్ చేసుకున్న తర్వాత దుఆ కోసం కూర్చున్నప్పుడు ముందుగా తగిన విధంగా దైవాన్ని స్తుతించు. తర్వాత నాపై దరూద్ పఠించు. ఆ తర్వాత నీ కోసం దుఆ చేసుకో" అని ఉపదేశించారు.."

ఆ తరువాత మరో వ్యక్తి సమాజ్ చేసుకున్న తర్వాత "ముందుగా దైవాన్ని స్తుతించాడు. దైవప్రవక్త (సల్లం) పై దరూద్ పఠించాడు. అది చూసి దైవప్రవక్త గారు "ఓయీ సమాజ్ చేసిన వ్యక్తీ! ప్రార్థించు, నీ ప్రార్థన తప్పకుండా స్వీకరించబడుతుంది" అని అన్నారు. (అబూ దావూద్, తిర్మీజీ)

ఏడు మరియు ఎనిమిదో చోట: మస్జిద్ లోకి ప్రవేశించేటప్పుడు మరియు మస్జిద్ నుండి బయటకు వచ్చేటప్పుడు, మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు ఈ విధంగా పటించేవారు. దైవ ప్రవక్తపై శాంతి కురియుగాక ఓ అల్లాహ్ నువ్వు నా కొరకు నీ కారుణ్య ద్వారాలను తెరిచి ఉంచు. మరియు మస్జిద్ నుంచి బయటకు వచ్చేటప్పుడు ఇలా అనేవారు దైవ ప్రవక్తకు శాంతి కలుగుగాక ఓ అల్లాహ్ నాకోసం నీ కటాక్ష ద్వారాలను తెరిచి ఉంచు. (తిర్మీజీ, ఇబ్నె మాజా)

తొమ్మిదవచోట: సఫా మరియు మర్వాల మధ్య సయీ చేసే టప్పుడు వహబ్ బిన్ ఆజ్దా ఉల్లేఖనం ప్రకారం ఆయన ఇలా తెలియజేశారు: మక్కా లోపల ఉమర్ బిన్

ఖత్తాబ్ ప్రజల ముందు ప్రసంగిస్తుండగా నేను విన్నాను ఆయన ఇలా తెలియజేశారు: మీలో ఎవరైతే హజ్ యొక్క సంకల్పంతో వచ్చారో వారు ఏడు సార్లు అల్లాహ్ గృహం యొక్క ప్రదక్షణ చేయాలి, మరియు మఖామే ఇబ్రహీం వద్ద రెండు రకాతుల నమాజ్ చదవాలి, ఆ తరువాత సఫా నుండి సయీ ప్రారంభించాలి, ఆ తరువాత అల్లాహ్ గృహం వైపు మొఖం త్రిప్పి ఏడుసార్లు తక్బీర్ పటించాలి, మరియు ప్రతి రెండు తక్బీర్ల మధ్యలో అల్లాహ్ ను కీర్తించాలి, మరియు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారిపై దరూద్ మరియు సలాం పంపాలి ఆ తరువాత మన కొరకు దుఆ చేసుకోవాలి, మరియు మర్వా పై కూడా ఈ విధంగానే చేయాలి. (బైహఖీ)

పదోవచోట: ప్రజల సమావేశం ముగిసిన తరువాత

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఈ విధంగా ప్రవచించారు: కొంతమంది ఏదయినా ఒక చోట సమావేశమై ఆ సమావేశంలో దేవుణ్ణి జ్ఞాపకం చేసుకోకపోతే, తమ ప్రవక్తపై దరూద్ పంపకపోతే, ఆ సమావేశం వారిపాలిట తలవంపుగా పరిణమిస్తుంది. దేవుడు వారిని శిక్షించనూవచ్చు లేదా మన్నించనూ వచ్చు. (అహ్మద్,తిర్మీజీ)

కనుక ఈ ప్రత్యేక ప్రదేశాలతో పాటు సాధారణ సందర్భాలలో కూడా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారిపై దరూద్ మరియు సలాం పంపడం అభిలాషనియం.

అల్లాహ్ ఖుర్ఆన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్షింప చేయుగాక ,ఆయన వివేకం తో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే భాగ్యం ప్రసాదించుగాక, అల్లాహ్ మనందరిని క్షమించుగాక, మీరు కూడా అల్లాహ్ ను క్షమాపణ వేడుకోండి నిశ్చయంగా ఆయన (తౌబా) పశ్చాత్తాపం చెందే వారిని తప్పక మన్నిస్తాడు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత

మరియు ఇది కూడా తెలుసుకోండి! అల్లాహ్ ఆయనపై తన కారుణ్యాన్ని కురిపించుగాక అల్లాహ్ మీకు ఒక గొప్ప విషయం గురించి తెలియచేశాడు అల్లాహ్ ఈ విధంగా ఆజ్ఞాపించాడు.

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

(నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.) (అల్ అహ్ జాబ్:56)

ఓ అల్లాహ్! నీ దాసుడు మరియు నీప్రవక్త అయిన ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) పై నీకారున్యాన్ని అవతరింపచేయి ఆయన ఖలీఫాలు,తాబయీనులను పూర్తి చిత్తశుద్ది తో అనుసరించే వారిని ఇష్టపడు ప్రేమించు.

سُبۡحَٰنَ رَبِّكَ رَبِّ ٱلۡعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلۡمُرۡسَلِينَ وَٱلۡحَمۡدُ لِلَّهِ رَبِّ ٱلۡعَٰلَمِينَ

అంశము: ప్రవక్త ముహమ్మద్(ﷺ)పై దరూద్ పంపడం వలన కలిగే లాభాలు

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

ఓ ముస్లిం లారా! అల్లాహ్ యొక్క దైవభీతిని కలిగి ఉండండి, ఆయనకు విధేయత చూపండి అవిధేత నుండి జాగ్రత్త వహించండి మరియు తెలుసుకోండి ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారిపై దరూద్ పంపడం ద్వారా పది ప్రయోజనాలు ఉన్నాయి.

1. ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారిపై దరూద్ పంపమన్న అల్లాహ్ యొక్క ఆజ్ఞ నెరవేరుతూ ఉంటుంది. అల్లాహ్ ఈ విధంగా సెలవిస్తున్నాడు:

﴿ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

(ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు పంపుతూ ఉండండి) (అల్ అహ్ జాబ్:56)

2. మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారిపై దరూద్ పంపడం ఒక దుఆ లాంటిది, ఇది ఆరాధనలో భాగమే ఎందుకంటే ఇది అల్లాహ్ యొక్క ఆజ్ఞ కాబట్టి దీని కొరకు పుణ్యఫలం కూడా ఉంది.

3. మహాప్రవక్త మహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారిపై ఒకసారి దరూద్ పంపడం వలన అల్లాహ్ తఆలా యొక్క పది కారుణ్యాలు లభిస్తాయిం, ప్రవక్త వారు ఇలా తెలియజేశారు: "ఎవరైతే నాపై ఒకసారి దరూద్ పట్టిస్తారో' అల్లాహ్ వారి పై పదిసార్లు కరుణిస్తాడు". (ముస్లిం)

ప్రతిఫలం అనేది చర్య యొక్క స్వభావం ద్వారా లభిస్తుంది, కనుక ఎవరైతే ప్రవక్త వారిని ప్రశంసిస్తారో అల్లాహ్ దానికి బదులుగా అతడిని ప్రశంసిస్తాడు, మరియు అతని స్థానాలను ఉన్నతం చేస్తాడు.

4. దరూద్ పటించే వ్యక్తి యొక్క పది అంతస్తులు పెరుగుతాయి, మరియు అతనికి పది పుణ్యాలు లభిస్తాయి పది పాపాలు క్షమించబడతాయి.

అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఈ విధంగా ప్రవచించారు: "ఎవరయినా నాపై ఒకసారి దరూద్ పఠిస్తే అల్లాహ్ అతనిపై పదిసార్లు కారుణ్యం కురిపిస్తాడు, అతని పది పాపాలను మన్నిస్తాడు, ఇంకా అతని పది అంతస్తులను పెంచుతాడు". (నసాయి)

5. దరూద్ పాపాల మన్నింపుకు, దుఃఖవిచారాలను దూరం చేసుకోవటానికి, కష్టాలు కడగండ్ల నుండి గట్టెక్కటానికి దోహదపడుతుంది.

హజ్రత్ ఉబై బిన్ కాబ్ (రజి) కథనం నేనొకసారి దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) తో మాట్లాడుతూ "దైవప్రవక్తా నేను మీపై అత్యధికంగా దరూద్ పంపుతూ ఉంటాను, వాస్తవానికి నేను నా ప్రార్థనలో ఎంత సేపు మీపై దరూద్ పఠించాలి." అని అడిగాను. అందుకాయన "నికిష్టమయినంత సేపు" అని అన్నారు. "నా ప్రార్థనలో నాల్గో వంతు మీ దరూద్ కోసం కేటాయిస్తే సరిపోతుందా?" అని అడిగాను. "సరిపోతుంది. కాని అంతకన్నా ఎక్కువ సేపు దరూద్ పఠిస్తే అది నీకే మంచింది" అని అన్నారాయన. నేను "సగం ప్రార్థన దరూద్ కోసం కేటాయిస్తాను" అన్నాను.

దానికాయన "సరే, నీ యిష్టం. కానీ అంతకన్నా ఎక్కువ సేవు దరూద్ పఠిస్తే అది నీకే మంచిది" అని అన్నారు.

నేను మళ్లీ "అయితే మూడింట రెండు వంతుల ప్రార్థన దాని కోసమే కేటాయించమంటారా?" అని అడిగాను ఆయన(స) "నీ యిష్టం. ఇంకా ఎక్కువ సమయం దరూద్ పఠిస్తే అది నీకే మంచిది" అని అన్నాడు. చివరికి నేను "మరయితే నా ప్రార్థన అంతా దరూద్ కోసమే ప్రత్యేకించుకుంటాను" అని అన్నాను. అప్పతాయన "ఈ పద్ధతి నీ దుఃఖ విచారాలన్నిటినీ దూరం చేస్తుంది. నీ పాపాల మన్నింపుకు దోహదపడుతుంది" అని చెప్పారు. (తిర్మీజీ)

ఇబ్నే తైమియా (ర) తెలియచేసారు: ఈ వ్యక్తి హజ్రత్ ఉబై బిన్ కాబ్ (రజి) ఈయన అల్లాహ్ తో ఒక ప్రత్యేక దుఆ వేడుకునేవారు. కానీ ఎప్పుడైతే ఆయన తన ప్రత్యేక దుఆను వదిలి దరూద్ పటించడం ప్రారంభించగా' అతని ఇహపరాల ఇబ్బందుల కొరకు అల్లాహ్ సరిపోయాడు. ఆయన దరూద్ పంపినప్పుడల్లా అల్లాహ్ అతనిపై పది కారుణ్యాలను కురిపించాడు మరియు ఒకవేళ అతను తన సోదరుని కోసం దుఆ చేస్తే దైవదూతలు ఆమీన్ చెప్పడంతో పాటు నీకు కూడా అది లభించుగాక అనేవారు, కాబట్టి మహా ప్రవక్త మహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి కొరకు దుఆ చేయడం ఎంతో ఉత్తమమైనది.

6. మహా ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారిపై దరూద్ పంపడం వలన కలిగేటువంటి మరో ప్రయోజనం ఏమిటంటే; ఎవరయినా దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) పై దరూద్ పఠిస్తే, స్వర్గంలో ఆయనకు'ఉన్నత స్థానం' లభించాలని కోరుకుంటే ప్రళయ దినాన వారికి దైవ ప్రవక్త (సల్లం) సిఫారసు లభిస్తుంది.

హజ్రత్ అబ్దుల్లా బిన్ అమ్ర్ బిన్ అస్ (రజి) కథనం నేను ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) చెప్తుండగా విన్నాను ఆయన ఈ విధంగా తెలియ చేసారు: మీరు

ఆజాన్ పిలుపు వినగానే దానికి తిరిగి అదేవిధంగా సమాధానం చెప్పండి, ఆ తరువాత నాపై దరూద్ పటించండి, ఎవరైతే నాపై ఒకసారి దరూద్ పంపుతారో అల్లాహ్ అతన్ని పది సార్లు కరుణిస్తాడు మరియు నా కొరకు వసీలా' (స్వర్గంలో ఒక ఉన్నత స్థానం) లభించాలని దైవాన్ని కోరుకుంటే, ప్రళయ దినాన నేను వారి గురించి తప్పకుండా సిఫారసు చేస్తాను. (ముస్లిం)

7. దుఆ చేసే వ్యక్తి తన దుఆకి ముందు దరూద్ పఠించినప్పుడు అతనిలో దుఆ స్వీకరించబడుతుంది అనే ఆశ ఉంటుంది, ఎందుకంటే దరూద్ అతని దుఆని అల్లాహ్ అంగీకరించేందుకు తోడ్పడుతుంది.

ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) ఈ విధంగా తెలియజేశారు: ఆకాశం మరియు భూమి మధ్య దుఆ నిలిపివేయబడుతుంది మరియు మీరు దానిపై ప్రార్థించే వరకు అనగా ప్రవక్త(సల్లల్లాహు అలైహి వసల్లం) వారిపై దరూద్ పంపనంతవరకు దానిలో ఏదీ పైకి చేరదు. (తిర్మీజీ)

8. మనం పఠించేటువంటి దరూద్ ప్రవక్త మహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారికి చేరవేయబడుతుంది, ప్రవక్త గారు ఇలా తెలియజేశారు: మీ దరూద్ నాకు అందించబడుతుంది. (అహ్మద్)

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)పై తన 'దరూద్' పంపడం కంటే ఒక వ్యక్తికి గొప్ప గౌరవం ఏముంటుంది?

9. ఏదేని సభలో దరూద్ పటించడం ఆ సభ యొక్క స్వచ్ఛతకు కారణం, దీనికి వ్యతిరేకంగా ఎవరైతే దూరూద్ పఠించరో అది వారి కొరకు ప్రళయ దినాన దుఃఖా దాయకంగా పరిణమిస్తుంది.

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: కొంతమంది ఒకచోట సమావేశమై ఆ సమావేశంలో దేవుణ్ణి జ్ఞాపకం

చేసుకోకపోతే, దైవప్రవక్త (సల్లం)పై దరూద్ పంపకపోతే ప్రళయదినాన ఆ సమావేశం వారి పాలిట దుఃఖదాయకంగా (తలవంపుగా) పరిణమిస్తుంది. వారు సత్కార్యాల ఆధారంగా స్వర్గంలో ప్రవేశించేవారయినా సరే; (అహ్మద్)

10. ప్రవక్తపై ప్రేమ పెరుగుదలకు దరూద్ కారణం. మరియు ఇది విశ్వాసం యొక్క ఒడంబడికలలో ఒకటి, ఇది ఒక్క ప్రేమ ద్వారా మాత్రమే నెరవేరుతుంది. ఒక వ్యక్తి తన ప్రియమైన వ్యక్తిని ఎంత ఎక్కువగా గుర్తుంచుకుంటాడో, అతని సద్గుణాలు మరియు అతని ప్రేమకు దారితీసే లక్షణాలను పునరుద్ధరించుకుంటాడు, దీనివలన అతని ప్రేమ మరింత పెరుగుతుంది, మరియు అతను ప్రేమించే ప్రియమైన వ్యక్తిని కలవాలనే కోరిక పూర్తిగా పెరుగుతుంది.

కానీ ఒక వ్యక్తి తాను ప్రేమించే వ్యక్తిని మర్చిపోయినప్పుడు అతని హృదయంలో నుండి అతని సద్గుణాలన్నీ తొలగిపోతాయి, మరియు అతనిపై ఉన్న ప్రేమ కూడా తగ్గిపోతుంది.

ఒక ప్రేమికుడికి తాను ప్రేమించే తన స్నేహితుడిని చూడడం కంటే తన కళ్ళను మరి ఏమి చల్లార్చలేదు.

ప్రవక్త మహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారిపై దరూద్ పంపడం వలన కలిగేటువంటి పది ప్రయోజనాలు వీటిని ఇమామ్ ఇబ్నే ఖయ్యిం (రహి) వారు (జలా అల్ ఆఫ్ హామ్) అనే పుస్తకంలో పొందుపరిచారు.

అల్లాహ్ ఖుర్ఆన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్ణింప చేయుగాక, ఆయన వివేకం తో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే భాగ్యం ప్రసాదించుగాక, అల్లాహ్ మనందరిని క్షమించుగాక, మీరు కూడా అల్లాహ్ ను క్షమాపణ వేడుకోండి నిశ్చయంగా ఆయన (తౌబా) పశ్చాత్తాపం చెందే వారిని తప్పక మన్నిస్తాడు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువా

ఓ ముస్లిం లారా! మహా ప్రవక్త మహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి కొరకు దరూద్ పంపడంతోపాటు "వసీల" మరియు ఔన్నత్యం కొరకు దుఆ కూడా చేయాలి, అనగా ఓ అల్లా మహా ప్రవక్త మహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారిని నువ్వు వాగ్దానం చేసినటువంటి ఆ "ముఖామే మహమూద్" వరకు చేర్చు దీని ఆధారం జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ (రజి) కథనం ప్రకారం మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు ఇలా తెలియజేశారు: ఎవరైతే అజాన్ పిలుపు విన్నారు వారు ఈ దుఆ చదవాలి:

(ఈ సంపూర్ణ పిలుపు కు స్థిరముగా స్థాపించబడు నమాజుకు ప్రభువైన అల్లా హజ్రత్ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) గారికి వసీల అనే ఆశ్రయం ప్రసాదించు మహిమ కలిగిన ఔన్నత్యమును ప్రసాదించు మరియు నీవు వారికి ఇచ్చిన వాగ్దానమును నెరవేర్చు.) (బుఖారి)

దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రబోధిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) తెలియజేశారు: ముఅజ్జన్ (అజాన్ ఇచ్చేవాని) ప్రకటన విన్నప్పుడు, అతను అనే పలుకులే మీరూ పలకండి. ఆ తర్వాత నాపై దరూద్ పఠించండి. నాపై ఒకసారి దరూద్ పఠించేవారిని దేవుడు పదిసార్లు కరుణిస్తాడు. ఆ తర్వాత నాకు 'వసీలా' లభించాలని దేవుణ్ణి ప్రార్థించండి. వసీలా అనేది స్వర్గంలో ఒక (ఉన్నత స్థానం). స్వర్గవాసులందరిలో అది కేవలం ఒకే ఒక్కరికి లభిస్తుంది. ఆ ఒక్కణ్ణి నేనేనని నా అభిప్రాయం. కనుక నాకు వసీలా లభించాలని ప్రార్థించే వ్యక్తికి నా సిఫారసు తప్పకుండా లభిస్తుంది.(ముస్లిం)

"వసీల" అనగా స్వర్గంలో ఉన్నటువంటి ఒక ఉన్నత స్థానము మరియు "ఫజీల" అనగా మహిమ కలిగినటువంటి ఔన్నత్యము మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు తెలియచేసినటువంటి దాంట్లో ముఖామే మహమూద్ లో "మహ్'మూద్" అనగా ఒక ప్రదేశము అక్కడ నిల్చున్న వ్యక్తి ప్రశంసించబడతాడు మరియు "అల్ మఖాం" అనగా లెక్క తీసుకునేటువంటి సందర్భంలో సిఫారసు కొరకు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం గారు నిల్చోనేటువంటి ప్రదేశము. దీని ఆధారం అబూరైన కథనం ప్రకారం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా తెలియజేశారు ముఖామె మహ్ మూద్ అనగా సిఫారసు)

మరియు హదీస్ యొక్క చివరిలో ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) అని అన్నారు అనగా ఆచరణ ద్వారానే ప్రతిఫలం లభిస్తుంది కనుక ఏ వ్యక్తి అయితే మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం గారి కొరకు ముఖామే మహ్ మూద్ గురించి అల్లాహ్ ను ప్రశ్నిస్తాడో ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం గారి సిఫారసు కు అతను అర్హుడు అవుతాడు మరియు ఆ వ్యక్తి పాపాలు క్షమించబడి, స్థానాలు ఉన్నతం చేయబడే వారిలో చేర్చబడతాడు.)

అల్లాహ్ మనందరికీ మహా ప్రవక్త మహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి సిఫారసు పొందే భాగ్యాన్ని ప్రసాదించుగాక! (ఆమీన్)

మరియు ఇది కూడా తెలుసుకోండి అల్లాహ్ ఆయనపై తన కారుణ్యాన్ని కురిపించు గాక అల్లాహ్ మీకు ఒక గొప్ప విషయం గురించి తెలియచేశాడు అల్లాహ్ ఈ విధంగా ఆజ్ఞాపించాడు:

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

(నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.) (అల్ అహ్ జాబ్:56)

ఓ అల్లాహ్! నీ దాసుడు మరియు నీప్రవక్త అయిన ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) పై నీకారున్యాన్ని అవతరింపచేయి ఆయన ఖలీఫాలు, తాబయీనులను పూర్తి చిత్తశుద్ది తో అనుసరించే వారిని ఇష్టపడు ప్రేమించు.

ఓ అల్లాహ్! మేము మా పైనే దౌర్జన్యం చేసుకున్నాము నువ్వు మమ్ములను క్షమించక పోతే, కరుణించక పోతే వాస్తవంగా మేము నష్ట పోయే వారిలో చెరతాము

ఓ అల్లాహ్! మాకు ఈ ప్రపంచంలో పుణ్యాన్ని పరలోకం లో సాఫల్యాన్ని ప్రసాదించు, నరక శిక్షల నుండి మమ్ములను కాపాడు.

سُبْحَٰنَ رَبِّكَ رَبِّ ٱلْعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلْمُرْسَلِينَ وَٱلْحَمْدُ لِلَّهِ رَبِّ ٱلْعَٰلَمِينَ

అంశము: ప్రవక్త(ﷺ)హిజ్రత్ ద్వారా లభించే పదహారు పాఠాలు

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

ఓ ముస్లింలారా! అల్లాహ్ యొక్క దైవభీతిని కలిగి ఉండండి మరియు ఆయన భయాన్ని మీ హృదయాలలో సజీవంగా ఉంచుకోండి, ఆయనకు విధేయత చూపండి, అవిధేత నుండి జాగ్రత్త వహించండి మరియు తెలుసుకోండి! అల్లాహ్ ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారిని ప్రవక్తలందరు గతించిన ఒక కాలం తర్వాత ఆవిర్భవింప చేశాడు. అప్పటికే భూమిపై ఉన్న అత్యుత్తమ ప్రదేశమైన మక్కాతో సహా భూమిపై విగ్రహారాధన ఆచారంగా మారింది, కాబట్టి ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) తన సన్నిహితులను ఇస్లాం వైపు ఆహ్వానించారు, వారిలో చాలా కొద్ది మంది మాత్రమే ఆయన ఆహ్వానాన్ని అంగీకరించారు, చాలా మంది తిరస్కరించారు, ఈ ఆహ్వానం చాలా రహస్యంగా కొనసాగింది, ఖురైష్ యొక్క అవిశ్వాసులు దాని పట్ల ఉదాసీనంగా ఉన్నారు, కానీ అల్లాహ్ యొక్క ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇస్లాం పిలుపును ప్రకటించినప్పుడు, వారి దేవీ దేవతలను ఖండించినప్పుడు వారి హృదయాలలో దేవీ దేవతల రక్షణ గురించి భయం మొదలైంది, మరియు ఆ బహు దైవారాదుకుల ప్రవర్తన పూర్తిగా మారిపోయింది. కాబట్టి ఇక చేసేదేమీ లేక వారు ఇస్లాంని అడ్డుకోడానికి ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారికి మీరు అత్యంత ధనవంతులు అవుతారని డబ్బు

ఆశ చూపించారు, ఖురైష్ లలో ఉన్నటువంటి అందమైన స్త్రీతో వివాహం జరుపుతామని ప్రలోభపెట్టారు, నిన్ను రాజుని చేస్తామన్నారు, మరియు అవసరమైతే ఒక సంవత్సరం మా దేవుళ్ళని మరియు మరో సంవత్సరం మీ దేవుళ్ళని ఆరాధించమని చెప్పారు, కానీ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు వీటన్నింటినీ తిరస్కరించారు. కాబట్టి వారు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు అనుచరులను ఎటువంటి సహాయం, కుటుంబం యొక్క మద్దతు లేనటువంటి వారిని చిత్రహింసలకు గురి చేసేవారు, మరియు వారు బహు దైవారాధన వైపు మరలాలని, మరియు ఇస్లాంపై ప్రేమ ఉన్నవారు ఇస్లాం స్వీకరించాలని ఆశపడిన వారు భయపడాలని వారిని చాలా కఠినంగా శిక్షించేటువంటి వారు.

అల్లాహ్ యొక్క ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం), ఆయన సహచరులు తీవ్రమైన పరీక్షలతో బాధపడుతున్నారని, ఆయన వారికి మద్దతు, సహాయం అందించలేనటువంటి స్థితిలో ఉన్నందున ఆయన వారిని అబిసీనియాకు వలస వెళ్ళడానికి అనుమతించాడు. ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ప్రవక్త పదవి లభించిన ఐదవ ఏట మొదటిసారి, మరియు ప్రవక్త పదవి లభించిన పదవ ఏట రెండవ సారి, ఆ తరువాత ప్రవక్త అనుచరులందరూ కూడా మదీనా వైపు హిజ్రత్ అనగా వలస వెళ్లారు. ఆ తరువాత ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు కూడా ఇస్లాంని నలుమూలల వ్యాపింపజేయుట కొరకు ప్రశాంతంగా అల్లాహ్'ని ఆరాధించుట కొరకు హిజ్రత్ చేసి తన అనుచరుల వద్దకు చేరుకున్నారు.

ఓ ముస్లిం లారా! ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి హిజ్రత్ పై పరిశీలన చేస్తే దాని నుండి ఎంతో జ్ఞానం మరియు ఎన్నో గుణపాఠాలు మనకు లభిస్తాయి, అందులో కొన్నింటిని మీ ముందు తెలియపరచడం జరుగుతుంది.

1. అల్లాహ్ మార్గంలో సంపద, దేశం మరియు బంధువులను త్యాగం చేయడం: ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) మక్కా నుండి బయలుదేరడం ప్రారంభించినప్పుడు, ఆయన మక్కా వైపు తిరిగి ఇలా అన్నారు: అల్లాహ్ సాక్షిగా!

నిస్సందేహంగా, అల్లాహ్ యొక్క భూమిపై నీవు శ్రేష్ఠమైన దానివి మరియు అల్లాహ్ భూ భాగాల్లో అల్లాహ్‌కు అత్యంత ప్రియమైన దానివి, నన్ను ఇక్కడ నుండి వెళ్లగొట్టకలపోతే నేను నిన్ను వదిలి వెళ్ళే వాడిని కాదు. (తిర్మీజీ)

2. హిజ్రత్ సంఘటన ద్వారా మనం నేర్చుకునే ఒక పాఠం: ఒక ప్రదేశంలో దావా కార్యక్రమాలు చేసే మార్గం మూసుకుపోయినప్పుడు, ఆదావా కార్యక్రమాలు నిర్వహించడం కొరకు మరో ప్రదేశానికి (హిజ్రత్) వలస వెళ్ళవచ్చు. ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు కూడా ఖురైషులు ఇబ్బంది కలిగించి నప్పుడు తన దావా కార్యక్రమాలు నిర్వహించడం కొరకు మదీన నగరం వలస వెళ్ళారు.

3. హిజ్రత్ సంఘటన ద్వారా మనం నేర్చుకునే మరో పాఠం: పరీక్షలు మరియు ప్రలోభాల సందర్భంలో దైవిక సంప్రదాయం ఇక్కడ ప్రముఖమైనది, ఎందుకంటే స్వర్గం చాలా విలువైనది, దీనిని శారీరక సౌలభ్యం ద్వారా పొందలేము, కానీ దైవిక సాంప్రదాయం ప్రకారం కృషిచేసి ఆ మార్గంలో వచ్చేటువంటి కష్టాలను కడగండ్లను ఓర్చుకుని దీనిని పొందవచ్చు.

﴿ أَمۡ حَسِبۡتُمۡ أَن تَدۡخُلُواْ ٱلۡجَنَّةَ وَلَمَّا يَعۡلَمِ ٱللَّهُ ٱلَّذِينَ جَٰهَدُواْ مِنكُمۡ وَيَعۡلَمَ ٱلصَّٰبِرِينَ ١٤٢ ﴾

(ఏమిటీ, మీరు స్వర్గంలో (ఇట్టే) ప్రవేశించగలమని అనుకుంటున్నారా? వాస్తవానికి మీలో (తన మార్గంలో)పోరాడేవారెవరో, ఓర్పు వహించేవారెవరో ఇప్పటివరకూ అల్లాహ్ పరీక్షించనే లేదు.) (ఆలె ఇమ్రాన్:142)

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) నుండి అన్ని రకాల బాధలను మరియు ఇబ్బందులను తొలగించడం, మరియు అల్లాహ్ ఆయన్ను కొన్ని క్షణాల్లో మక్కా నుండి మదీనాకు తరలించడం సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌కు చాలా సులభం. (ఏ విధంగానైతే మేరాజ్ సమయంలో అల్లాహ్ బురాఖ్ ద్వారా మక్కా నుండి బైతుల్ మఖ్ దిస్ కు తరలించారో కానీ! ఇక్కడ తర్వాత తరాల వారి కొరకు ఇది ఒక

ఉదాహరణగా ఉండటం కొరకు అల్లాహ్ ఆయన్ను పరీక్షించదలచాడు. సత్యాన్ని గుర్తించడానికి, ధర్మాన్ని పాటించడానికి, అల్లాహ్ వద్ద దీని ప్రతిఫలం రెండింతలవ్వడం కొరకు మరియు ధర్మాన్ని వ్యాపింపచేయడం కొరకు, దావా కార్యక్రమాలను నిర్వర్తించడంలో వచ్చేటువంటి ఇబ్బందులను ఎలా ఎదుర్కోవాలి వాటిపై సహనం ఎలా పాటించాలి అనే విషయాలను నేర్చుకోవాలి అన్నది దైవ నిర్ణయం.

4. హిజ్రత్ సంఘటన నుండి మనం నేర్చుకునేటువంటి మరొక పాఠం: ఇంద్రియ మరియు బాహ్య మార్గాలను కూడా అవలంబించాలి, మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు అన్ని విధాలుగా తయారై ఉన్నారు, కానీ ముఖ్యమైనటువంటి విషయం ఏమిటంటే అల్లాహ్ యొక్క అనుమతి లభించనంతవరకు ప్రవక్త వారు కదలలేదు, ఇది మనకు స్పష్టమవుతుంది. ఆ తరువాత ప్రవక్త గారు నమ్మదగిన సహచరుడు అబూ బకర్ (రజి)ని ఎన్నుకున్నారు. మరియు ఖురైష్ వార్తలను తెలియజేయడానికి, అబ్దుల్లా బిన్ అబీ బకర్ యొక్క మద్దతు తీసుకున్నారు, మరియు పాలు అందించడానికి అబూ బకర్ (ర.అ) బానిస అమీర్ బిన్ ఫహీరా సహాయం కూడా కోరారు, మరియు అదే విధంగా మార్గనిర్దేశం చేయడానికి అబ్దుల్లా బిన్ అరీఖా అల్ లైసీ యొక్క సహాయాన్ని కూడా పొందారు, అప్పటికి ఆయన అవిశ్వాసిగానే ఉన్నారు కానీ నమ్మదగిన వాడు మార్గాల గురించి తెలిసినవాడు.

సాధనాల ఎంపిక యొక్క ఉదాహరణ: బహుదైవారాధకుల కళ్లలో దుమ్ము వేయడానికి వారు తెలియని మార్గాన్ని ఎంచుకున్నారు.

సాధనాల ఎంపిక యొక్క ఉదాహరణ: మక్కా నగరానికి దక్షిణంలో ఉన్న సౌర్ గృహలో మూడు రోజులు దాక్కున్నారు, మరియు బహుదేవారాధకులు వెతకడం మానేసేంతవరకు వారు అందులోనే ఉన్నారు.

సాధనాల ఎంపిక యొక్క మరో ఉదాహరణ: ప్రవక్త వారు వలస విషయాన్ని గోప్యంగా ఉంచారు మరియు వారి ద్వారా సహాయాన్ని పొందడం కొరకు దాని గురించి తెలిసిన వారికి మాత్రమే చెప్పారు.

ఇక్కడ ప్రణాళిక యొక్క ప్రాముఖ్యత మరియు సాధనాల వినియోగం గురించి ప్రవక్త గారి జీవితం నుండి ఆదర్శంగా తీసుకోవలసిన కొన్ని విషయాలు వెలువడ్డాయి.

5. హిజ్రత్ సంఘటన నుండి మనం నేర్చుకునేటువంటి మరొక గుణపాఠం: ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు కేవలం ఇంద్రియ మరియు బాహ్య మార్గాలను మాత్రమే అవలంబించలేదు వాటితో పాటు అల్లాహ్ పై పూర్తి నమ్మకాన్ని కలిగి ఉన్నారు. దీని ఆధారం ఏమిటంటే; అవిశ్వాసులు గుహ వద్దకు చేరుకున్నప్పుడు అబూ బకర్ ఇలా అన్నారు ఓ ప్రవక్త ఒకవేళ వీరిలో నుండి ఎవరైనా తమ కాళ్ళ వైపు దృష్టి సారిస్తే వారికి మనం తప్పక కనబడతాము, అప్పుడు ప్రవక్త వారు ఇలా అన్నారు: "ఓ అబుబకర్ మూడోవాడిగా అల్లాహ్ ఉన్న మా ఇద్దరి గురించి నీ అభిప్రాయం ఏమిటి"? (బుఖారి ముస్లిం)

అల్లాహ్ ఈ విధంగా తెలియజేశాడు:

﴿ إِلَّا تَنصُرُوهُ فَقَدْ نَصَرَهُ ٱللَّهُ إِذْ أَخْرَجَهُ ٱلَّذِينَ كَفَرُوا۟ ثَانِىَ ٱثْنَيْنِ إِذْ هُمَا فِى ٱلْغَارِ إِذْ يَقُولُ لِصَٰحِبِهِۦ لَا تَحْزَنْ إِنَّ ٱللَّهَ مَعَنَا ۖ فَأَنزَلَ ٱللَّهُ سَكِينَتَهُۥ عَلَيْهِ وَأَيَّدَهُۥ بِجُنُودٍ لَّمْ تَرَوْهَا وَجَعَلَ كَلِمَةَ ٱلَّذِينَ كَفَرُوا۟ ٱلسُّفْلَىٰ ۗ وَكَلِمَةُ ٱللَّهِ هِىَ ٱلْعُلْيَا ۗ وَٱللَّهُ عَزِيزٌ حَكِيمٌ ﴿٤٠﴾ ﴾

(మీరు గనక అతనికి (ప్రవక్తకు) తోడ్పడకపోతే (పోనివ్వండి), అవిశ్వాసులు దేశం నుంచి అతనిని వెళ్ళగొట్టినప్పుడు- అతను ఇద్దరిలో రెండవవాడు. వారిద్దరూ గుహలో ఉన్నప్పుడు, అతను తన సహచరునితో, "బాధపడకు. నిశ్చయంగా అల్లాహ్ మనకు తోడుగా ఉన్నాడు" అని ఓదార్చినప్పుడు అల్లాహ్‌యే వారికి తోడ్పడ్డాడు. (ఆ

ఘడియలో) అల్లాహ్ తన తరపునుంచి అతనిపై ప్రశాంతతను అవతరింపజేశాడు. మీకు కానరాని సైన్యాలతో అతన్ని ఆదుకున్నాడు. ఆయన అవిశ్వాసుల మాటను అట్టడుగు స్థితికి దిగజార్చాడు. అల్లాహ్ వాక్కు మాత్రమే సర్వోన్నతమైనది, సదా పైన ఉండేది. అల్లాహ్ సర్వాధిక్యుడు, వివేకవంతుడు.) (అల్ తౌబా:40)

హిజ్రత్ యొక్క మార్గం మధ్యలో సురాఖా బిన్ మాలిక్ గుర్రపు స్వారీతో ప్రవక్త గారిని వెతుకుతూ చివరికి దగ్గరికి వచ్చేసాడు' అబూబకర్ ఇలా అన్నారు, ఓ మహా ప్రవక్త చివరికి ఇతను మనల్ని వెతుక్కుంటూ వచ్చేసాడు అప్పుడు మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు ఇలా అన్నారు బాధపడకు మనతోపాటు అల్లాహ్ ఉన్నాడు.(బుఖారి)

6. హిజ్రత్ సంఘటన నుండి మనం నేర్చుకునేటువంటి మరొక గుణపాఠం: అల్లాహ్ మార్గంలో ధర్మ బోధన చేసేటప్పుడు సహనంతో, ధైర్యంతో ఉండటం తప్పనిసరి. మహాప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు కూడా ఈ హిజ్రత్ ద్వారా తన సమాజానికి తెలియచేసినటువంటి విషయం ఏమిటంటే' అవిశ్వాసులు ఎంత కఠినంగా ఉన్నప్పటికీ వారి ముందు స్థిరంగా ఉండాలి, కొన్ని సందర్భాలలో విశ్వాసులను అవిశ్వాసులను ప్రలోభ పెట్టేందుకు అనేక భౌతిక శక్తులు ఏకమవుతాయి, ఆ సందర్భంలో వాళ్లు ఆధిపత్యాన్ని పొందవచ్చు కానీ చివరికి విశ్వాసం మరియు సహనంతో ఉండే ఉత్తమ వారిదే ముగింపు అవుతుంది.

﴿ وَكَانَ حَقًّا عَلَيْنَا نَصْرُ ٱلْمُؤْمِنِينَ ﴿٤٧﴾ ﴾

((ఎందుకంటే) విశ్వాసులకు సహాయపడటం మా బాధ్యత.) (అల్ రూమ్:47)

7. హిజ్రత్ సంఘటన నుండి మనం నేర్చుకునేటువంటి మరొక గుణపాఠం: ఉత్తమ ముగింపు దైవభీతి పరులకు మాత్రమే లభిస్తుంది అని నమ్మకం ఉంచాలి.

ఎవరైతే హిజ్రత్ సంఘటనపై పరిశీలన చేస్తారో వారికి బాహ్యపరంగా ధర్మ ప్రచారం వలన నష్టం జరుగుతుంది అనే ఆలోచన కలగవచ్చు, ఎందుకంటే ఆ సందర్భంలో అసత్య శక్తులు యొక్క ఆదిక్యత మనకు కనబడుతుంది. కానీ వాస్తవం ఏమిటంటే అల్లాహ్ ఎవరి వైపు అయితే ఉంటాడో వారే స్థిరంగా ఉంటారు. హిజ్రత్ జరిగిన ఎనిమిది సంవత్సరాల తర్వాత మక్కాను జయించిన తర్వాత మక్కా వాసులందరూ ఇస్లాం స్వీకరించారు ఆ సందర్భంలో ప్రపంచ నలువైపులా ఇస్లాం వేగంగా వ్యాపించింది దీని ద్వారా హిజ్రత్ పై పరిశీలన చేసిన వారికి అసలైనటువంటి ఉత్తమ ముగింపు ఎవరికి లభించింది అనే విషయం అర్థం అవుతుంది,

చివరికి ధర్మానికే ఆధిక్యత లభిస్తుంది. ఎందుకంటే ధర్మం యొక్క శక్తి అల్లాహ్ యొక్క శక్తి అల్లాహ్ ను మించిన శక్తి లేదు, అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ إِن يَنصُرۡكُمُ ٱللَّهُ فَلَا غَالِبَ لَكُمۡۖ وَإِن يَخۡذُلۡكُمۡ فَمَن ذَا ٱلَّذِي يَنصُرُكُم مِّنۢ بَعۡدِهِۦۗ وَعَلَى ٱللَّهِ فَلۡيَتَوَكَّلِ ٱلۡمُؤۡمِنُونَ ١٦٠ ﴾

(అల్లాహ్‌యే గనక మీకు తోడ్పాటునందిస్తే ఇక మిమ్మల్ని ఎవరూ జయించలేరు. ఒకవేళ ఆయనే గనక మిమ్మల్ని విడిచి పెట్టేస్తే, తరువాత మీకు సహాయపడ గలవాడెవడు?) (ఆలె ఇమ్రాన్:160)

8. హిజ్రత్ సంఘటన నుండి మనం నేర్చుకునేటువంటి మరొక గుణపాఠం: ఎవరైనా అల్లాహ్ కొరకు ఏదైనా వస్తువుని త్యాగం చేస్తే అల్లాహ్ వారికి దానికంటే మేలైన బహుమానాన్ని ప్రసాదిస్తాడు. మనం ఇక్కడ గ్రహించినట్లయితే హిజ్రత్ చేసి వలస వెళ్లినటువంటి వారందరూ కూడా తమ ఇంటిని కుటుంబాన్ని తమ సిరిసంపదలను వదులుకొని వెళ్లిపోయారు, కానీ అల్లాహ్ వారికి ఈ త్యాగానికి బదులుగా వీటి కంటే గొప్ప బహుమానాలను ప్రసాదించాడు. వాస్తవానికి వారికి ప్రపంచంపై విజయాన్ని ప్రసాదించాడు, తూర్పు నుండి పడమర వరకు సిరియా నుండి పర్షియా

వరకు అన్ని ముస్లింల ఆధీనంలోకి వచ్చేసాయి చివరికి సహాబాల కాలంలో వారు ఉత్తర ఆఫ్రికా వరకు చేరుకున్నారు.

9. హిజ్రత్ సంఘటన నుండి మనం నేర్చుకునేటువంటి మరొక పాఠం: అల్లాహ్ యొక్క హద్దులను ఎవరైతే రక్షిస్తారో అల్లాహ్ వారిని రక్షిస్తాడు, మరియు ఎవరైతే అల్లాహ్ దైవభీతిని కలిగి ఉంటారో అల్లాహ్ వారిని ప్రతి ఆపద నుంచి ఇబ్బంది నుంచి కాపాడుతాడు, మరియు ప్రతి సమస్య నుండి తేరుకునే మార్గం చూపిస్తాడు. కాబట్టి ఖురేషులు ప్రవక్త గారిని హతమార్చాలని ఎప్పుడైతే పన్నాగం పన్నారో లేక ప్రవక్త గారిని మక్కా నగరం నుంచి వెలివేయాలని ప్రతిజ్ఞ చేశారో' అల్లాహ్ వారిని రక్షించాడు, వారి పన్నాగాలన్నింటినీ త్రిప్పి కొట్టాడు ఎటువంటి ఇబ్బంది లేకుండా మక్కా నుండి మదీనా వరకు చేరవేశాడు.

10. ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వలస సమయంలో అబూ బకర్ (రజి) గారి గొప్పతనం కూడా తెలుస్తుంది ప్రవక్త గారు అబూ బకర్ ను తన సాంగత్యం కోసం ఎన్నుకున్నారు, మరియు అలా చేయడానికి ఆయనకు హక్కు ఉంది. ఎందుకంటే ఆయనే ప్రవక్త సహవాసాన్ని కోరారు, మరియు సహవాసం పట్ల చాలా సంతోషం వ్యక్తపరిచారు, అయితే ఇక వలస ప్రయాణం ప్రారంభించడానికి సవారీనీ ఏర్పాటు చేసారు, మార్గంలో శత్రువు మెరుపుదాడిలో ఉన్నారని అనిపించినప్పుడు, ప్రవక్త గారి (రక్షించడానికి) ముందు ఉండేవారు. మరియు శత్రువు వెంబడిస్తున్నాడని తెలిసినప్పుడు, ఆయన ప్రవక్త గారిని (రక్షించడం కోసం) వెనుక ఉండే వారు. తన కుమారుడు అబ్దుల్లాహ్‌కు వార్తలను తెలియజేసే బాధ్యతను ఇచ్చాడు, బానిస అమీర్ బిన్ ఫహీరా అబూ బకర్ యొక్క మేకలను తీసుకొని ఉదయం బయటకు వెళ్లి రోజంతా వాటిని మేపేవారు సాయంత్రం మేకలతో వారి వద్దకు వెళ్లి ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) మరియు అబూబకర్ కు పాలు త్రాగించేవారు. అబ్దుల్లా బిన్ అబీ బకర్ బయటకు వెళ్ళినప్పుడు, అమీర్ బిన్ ఫాహిరా అడుగుజాడలను అనుసరించి బయటకు వెళ్ళేవారు. కారణం వారి అడుగులను చెరిపివేయాలని

ఎందుకంటే శత్రువులకు ఎటువంటి అనుమానం రాకుండా ఉండేందుకుగాను ఇలా చేశారు. దీని ద్వారా మనం గ్రహించేటువంటి విషయం ఏమిటంటే అబూ బకర్ (రజి) గారు దైవ మార్గంలో తన ఇంటి వారిని తన సంపదను పణంగా పెట్టారు.

11. హిజ్రత్ సందర్భంలో జరిగినటువంటి సంఘటనలలో ఒక స్త్రీ ఆమె "అస్మా బిన్తె అబూ బకర్" (రజి) చేసినటువంటి గొప్ప పని గురించి కూడా మనం తెలుసుకోవాలి. అస్మా బిన్తె అబూ బకర్, తన (నడుముకు కట్టుకున్న) వస్త్రంలోని కొంత భాగాన్ని చింపి, వారు ప్రయాణించేటువంటి ఒంటెకు కట్టింది మరొక భాగం ద్వారా సంచి మూతిని మూసేసింది. అందుకే ఆమెను 'జాతుల్ నతాఖైన్' అని అనసాగారు. (బుఖారి)

ఆమె సంఘటనలలో ఒకటి ఏమిటంటే, తండ్రి అబూ బకర్ (ర) ప్రవక్త (స)తో కలిసి మదీనాకు బయలుదేరినప్పుడు, తన ఆస్తి అంతటిని తనతో తీసుకెళ్లాడు, ఆ సమయంలో ఆయన తండ్రి అనగా మా తాత అబూ ఖుహాఫా మా వద్దకు వచ్చాడు, మరియు ఇలా అన్నాడు: అల్లాహ్ సాక్షి! అతను ఒంటరిగానే వెళ్ళాడని నేను అనుకోవడం లేదు అతని ఆస్తి మొత్తాన్ని మీనుండి తీసుకుని వెళ్లిపోయాడు. అప్పుడు, ఆమె ఇలా అంది: పర్లేదు, తాత! మా తండ్రిగారు మా కొరకు చాలా మేలు మరియు శుభాలను వదిలి వెళ్ళాడు, మరియు ఆమె ఇలా చెప్పింది: నేను కొన్ని రాతి ముక్కలను తీసుకొని, నా తండ్రి తన ఆస్తులను ఉంచే ఇంటి గూడులో వాటిని ఉంచాను మరియు గూడుపై గుడ్డను ఉంచాను, అప్పుడు దాదా జాన్ అతని చేయి పట్టుకుని ఇలా అన్నాను: దాదా! ఈ సంపదపై మీ చేయి వేయండి, అప్పుడు ఆయన ఆ స్థలంపై చేయి వేసి ఇలా అన్నాడు: పర్వాలేదు, వారు మీ కోసం చాలా సంపదను వదిలివెళ్తే, మీ జీవిత అవసరాలకు ఇది సరిపోతుంది: ఆ తర్వాత ఆమె ఇలా అంది అల్లాహ్ సాక్షి ! వారు మా కోసం ఏమీ వదిలిపెట్టలేదు, కానీ నేను నా వృద్ధ తాతను ఓదార్చాలను కొని ఇలా చెప్పాను. (అహ్మద్)

12. ఈ హిజ్రత్ ద్వారా మదీనా నగరంలో ఉన్నటువంటి ఔస్ మరియు ఖజ్రజ్ తెగల యొక్క గొప్పదనం కూడా బహిర్గతం అవుతుంది, ఎందుకంటే ఇస్లాం కంటే ముందు మదీనా నగరానికి అంత ప్రాధాన్యత ఉండేటువంటిది కాదు కానీ మహా ప్రవక్త గారు మదీనా వైపు వలస వెళ్లిన తర్వాత మదీనా వారు తమకు తగినంత సహాయాన్ని అందించారు, దీని ద్వారా ఆ నగరానికి మరియు ఆ నగర వాసుల ప్రాధాన్యత పెరిగింది.

13. ఈ హిజ్రత్ ద్వారా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు కామాన్ని, సంపదను, అధికారాన్ని, పదవులను, కోరుకునే వ్యక్తి అని నాస్తికులు మోపెటువంటి అపవాదాలను ఖండించవచ్చు. ఎందుకంటే ప్రవక్త గారి ఎదుట మక్కా నాయకులు కోరుకున్న స్త్రీని, సిరిసంపదలను, అధికార పదవిని ఇస్తామని చెప్పారు. ప్రవక్త వారు ఈ ప్రతిపాదనను అంగీకరించి ఉంటే అక్కడ రాజుగా ఉండేటువంటి వారు, కానీ ఆయన ఇవేమీ కోరుకోలేదు. మక్కా నుండి మదిన వలస వెళ్లేటప్పుడు ఎన్నో ఆటంకాలను ఎదుర్కొనే వారు కాదు, మరియు ప్రాణాన్ని పణంగా పెట్టి తన కుటుంబాన్ని తన ఊరుని వదిలి వెళ్లేవారు కాదు, కానీ వాస్తవం ఏమిటంటే ప్రవక్త గారు కేవలం అల్లాహ్ యొక్క తౌహీద్ మరియు ప్రజలను అవిశ్వాస చీకట్ల నుంచి రక్షించి ఇస్లాం కాంతి వైపు ఎలా తీసుకురావాలి అని ఆందోళన చెందేవారు.

14. హిజ్రత్ ద్వారా పొందే మరొక గుణపాఠం ఏమిటంటే: అవిశ్వాస దేశం నుంచి ఇస్లాం దేశం వైపు వలస వెళ్లడానికి ఇస్లాం ధర్మం అనుమతించింది. ముస్లింలు తమ ధర్మస్థాపనకు తమ ఆచరణలను ప్రదర్శించడానికి అనుమతించనటువంటి ప్రదేశాన్ని వీడి తమకు అనుకూలంగా ఆరాధనలు చేసుకోవడానికి ధర్మాన్ని స్థాపించడానికి వీలైనటువంటి దేశం వైపు హిజ్రత్ చేయాలి, ఒకవేళ అతను హిజ్రత్ చేయకపోతే పాపాత్ముడు అవుతాడు.

15. హిజ్రత్ ద్వారా లభించే మరొక గుణపాఠం ఏమిటంటే: ఇందులో ప్రవక్తత్వాన్ని సూచించే ఎన్నో సూచనలు వెలువడ్డాయి. ఉదాహరణకు సురాఖా బిన్ మాలిక్

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారిని పట్టుకోవాలనుకున్నప్పుడు అతని గుర్రం యొక్క కాళ్లు నేలలోకి కృంగిపోయాయి, అప్పుడు ప్రవక్త వారు అతనికి వార్తను తెలియజేశారు "నువ్వు కిస్రా యొక్క కంకణాలను ధరిస్తావు వాస్తవంగా ఈ మాట హజరత్ ఉమర్ గారి పరిపాలనలో నెరవేరింది. (దలాఇలు అల్ నబువ్వహ్)

16. హిజ్రత్ ద్వారా లభించే మరొక గుణపాఠం ఏమిటంటే: ప్రజలను అల్లాహ్ వైపు పిలవడం కొరకు మనకు లభించే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. హిజ్రత్ సందర్భంగా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారికి మార్గం మధ్యలో ఒక లోయ వద్ద బురైదా బిన్ హసీబ్ అస్లమీని కలుస్తారు ఆయన తన కుటుంబానికి చెందిన 80 మందితో కలిసి ఉంటారు. ప్రవక్త వారు వారికి అల్లాహ్ యొక్క ధర్మం గురించి బోధిస్తారు మరియు వారందరూ ఇస్లాం స్వీకరిస్తారు, వారితోపాటు ప్రవక్త వారు ఇషా నమాజ్ చదువుతారు, మరియు అదే రోజు రాత్రి ప్రవక్త గారు వారికి సూరే మరియమ్ యొక్క మొదటి వాక్యాల హితబోధ చేస్తారు. (అల్ బిదాయ వన్నిహాయా)

నా సోదరులారా! ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు అలాంటి భయాందోళన పరిస్థితుల్లో అవిశ్వాసుల నుండి ప్రాణాలను కాపాడుకుంటూ తన ప్రయాణాన్ని కొనసాగించారు. దీని ద్వారా మనకు ప్రవక్త గారిలో ధర్మం గురించి ఉన్న పట్టుదల అర్థమవుతుంది, ఆయన ఇస్లాం ధర్మ ప్రచారాన్ని తన ప్రాణం కంటే ఎక్కువగా భావించేవారు.

ఇవి ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి హిజ్రత్ ద్వారా లభించినటువంటి కొన్ని గుణపాఠాలు మరియు లాభాలు. అల్లాహ్ మనందరికీ వాటి ద్వారా లబ్ధి పొందే భాగ్యాన్ని ప్రసాదించుగాక.

అల్లాహ్ ఖుర్ఆన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్షింపచేయుగాక, ఆయన వివేకంతో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే భాగ్యం ప్రసాదించుగా,

అల్లాహ్ మనందరిని క్షమించుగాక, మీరు కూడా అల్లాహ్ ను క్షమాపణ వేడుకోండి నిశ్చయంగా ఆయన (తౌబా) పశ్చాత్తాపం చెందే వారిని తప్పక మన్నిస్తాడు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత:

ఓ ముస్లింలారా! మరియు ఇది కూడా తెలుసుకోండి అల్లాహ్ ఆయనపై తన కారుణ్యాన్ని కురిపించు గాక అల్లాహ్ మీకు ఒక గొప్ప విషయం గురించి తెలియచేశాడు అల్లాహ్ ఈ విధంగా ఆజ్ఞాపించాడు:

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

(నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.) (అల్ అహ్ జాబ్:56)

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)జుమా రోజు వారిపై ఎక్కువగా దరూద్ మరియు సలాం పంపమని చెబుతూ ఇలా సెలవిచ్చారు: ఉత్తమమైన రోజుల్లో జుమా రోజు ఆ రోజునే ఆదమ్ అలైహిస్సలాం పుట్టించబడ్డారు మరియు ఆయన అదే రోజున మరణించారు, మరియు అదే రోజున శంఖం పూరించబడుతుంది, అదే రోజు గావు "కేక" కూడా వినబడుతుంది. కాబట్టి ఆరోజు నాపై అతి ఎక్కువగా దరూద్ మరియు సలాం పంపండి అవి నా ముందు ప్రదర్శించబడతాయి.

ఓ అల్లాహ్! నీ దాసుడు మరియు నీప్రవక్త అయిన ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) పై నీకారున్యాన్ని అవతరింపచేయి ఆయన ఖలీఫాలు,తాబయీనులను పూర్తి చిత్తశుద్ధి తో అనుసరించే వారిని ఇష్టపడు ప్రేమించు.

سُبۡحَٰنَ رَبِّكَ رَبِّ ٱلۡعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلۡمُرۡسَلِينَ وَٱلۡحَمۡدُ لِلَّهِ رَبِّ ٱلۡعَٰلَمِينَ

అంశము : ఇస్లాం నుంచి బహిష్కరించే మొదటి విషయము: షిర్క్ (బాహుదైవారాధన)

إِنَّ الْحَمْدَ لِلَّهِ، نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللَّهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وسَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللَّهُ فَلَا مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلَا هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لَا إله إِلَّا اللَّهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ.

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

సర్వ ఆరాధనలు అల్లాహ్ కి మాత్రమె అంకితం చేయుటము పై ధర్మాలన్నీ ఏకమైవున్నాయి.

﴿ وَمَآ أَرۡسَلۡنَا مِن قَبۡلِكَ مِن رَّسُولٍ إِلَّا نُوحِيٓ إِلَيۡهِ أَنَّهُۥ لَآ إِلَٰهَ إِلَّآ أَنَا۠ فَٱعۡبُدُونِ ٢٥ ﴾

(నీకు పూర్వం మేము ఏ ప్రవ్యక్తను పంపినా, "నేను తప్ప మరో ఆరాధ్యుడు లేడు, కనుక మీరు నన్నే ఆరాధించండి " అనే సందేశాన్ని(వహిని) అతనికి పంపాము) (అల్ అంబియా:25)

మరో చోట ఇలా సెలవిచ్చారు:

﴿ فَٱعۡبُدِ ٱللَّهَ مُخۡلِصٗا لَّهُ ٱلدِّينَ ٢ ﴾

(అల్లాహ్ ను మాత్రమే ఆరాధించు, ధర్మాన్ని ఆయనకు మాత్రమే ప్రత్యేకిస్తు!) (అల్ జుమర్:2)

షేక్ అబ్దుల్ రహమాన్ సాది (ర) ఈ వాక్యం వివరణలో ఈ విధంగా తెలిపారు: తమ ధర్మాన్ని పూర్తిగా అల్లాహ్ కొరకు అంకితం చేయాలి అవి బహిర్గతమైన నియమాలు కావచ్చు, గోప్యమైన నియమాలైనా కావచ్చు, ఇస్లాం, విశ్వాసం, మరియు ఉపకారం, అలాగే అల్లాహ్ కోసం అన్నిఆరాధనలను ప్రత్యేకించడం ,

మరియు వాటి ద్వారా అల్లాహ్ ప్రసన్నతను పొందండి, ఇది తప్ప మరో ఉద్దేశం ఉండకూడదు.

1. అల్లాహ్ ఆజ్ఞ: (మీరు అల్లాహ్ ను మాత్రమే ఆరాధించండి ఆరాధనలన్నీ ఆయనకు మాత్రమే అంకితంచేయండి) ఇందులో ఏకాగ్రత చిత్తశుద్ధిను బోధించడం జరిగినది. మరియు అల్లాహ్ ఏ విధంగానైతే సంపూర్ణుడ‘దాసుల పట్ల అన్ని విధానాలుగా దయామయుడు, మరియు అనుగ్రహ ప్రదాయిని అయి ఉన్నాడో అదేవిధంగా ఎటువంటి సందేహానికిగానీ, కలుషితకు తావులేకుండా వున్న స్వచ్ఛమైన పరిశుభ్రమైన ధర్మము కూడా ఆయన కొరకే అంకితము. ఈ ధర్మాన్ని ఆయన తమ కొరకు ఇష్టపడ్డాడు మరియు దాసుల కొరకు నియామకం చేశాడు, మరియు ఈ ధర్మ ఆజ్ఞ పాలన చేయమని ఆదేశించాడు. ఎందుకంటే ఈ ధర్మము ప్రేమ, భయము ,భక్తి, నమ్మకము , అణుకువ , పశ్చాతాపం లాంటి ఆరాధనలపై ఆధారపడి ఉన్నది. దాసులు తమ లక్ష్యాన్ని సాధించడానికి ఆయన వైపే మరలాలి, ఈ ఆరాధనలతోనే హృదయాలు పరిశుభ్రతను పొందుతాయి, మరియు ఈ ధర్మం ఏ ఆరాధనలో కూడా రవ్వంత బహు దైవత్వాని చేకూర్చనివ్వదు, ఎందుకంటే అల్లాహ్ కు బహు దైవారాధనకు ఎటువంటి సంబంధం లేదు, అల్లాహ్ బహుదైవత్వం కన్నా వాళ్ళ బహు దైవారాధన నుంచి నిరపేక్ష పరుడై ఉన్నాడు, బహు దైవారాధన మానవుడి మనసు మరియు ఆత్మలో వక్రీకరణను సృష్టిస్తుంది, దానివల్ల ఇహ పరలోకాలు నాశనమవుతాయి మరియు దుఃఖానికి , దురదృష్టానికి పాలవుతాడు.

ధర్మాలన్నీ (షరియత్లు) అంగీకరించే నియమాలలో

బాహుదైవారాధన నిషిద్ధం ఒకటి!

అల్లాహ్ దాసులరా! షరియాలు(ధర్మాలు) అంగీకరించే విషయాలలో అల్లాహ్ తో పాటు ఇతరులను ఆయన ఆరాధనలలో భాగ్యస్వామ్యం చేయడం పై నిషిద్ధం కూడా వుందీ. అల్లాహ్ ఆదేశం ఇలా వింది:

﴿ وَلَقَدۡ أُوحِيَ إِلَيۡكَ وَإِلَى ٱلَّذِينَ مِن قَبۡلِكَ لَئِنۡ أَشۡرَكۡتَ لَيَحۡبَطَنَّ عَمَلُكَ وَلَتَكُونَنَّ مِنَ ٱلۡخَٰسِرِينَ ٦٥ بَلِ ٱللَّهَ فَٱعۡبُدۡ وَكُن مِّنَ ٱلشَّٰكِرِينَ ٦٦ ﴾

(నిశ్చయంగా నీ వద్దకు, నీ పూర్వీకులైన ప్రవక్తల వద్దకు పంప బడిన సందేశం (వహీ) ఇది : "ఒకవేళనువ్వు గనక బహు దైవా రాధనకు పాల్పడితే నువ్వు చేసుకున్నదంతా వృధా అయిపోతుంది. మరి నిశ్చయంగా నువ్వు నష్టపోయినవారిలో చేర్తావు. కాదు, నువ్వు మాత్రం (ఒక్కడైన) అల్లాహ్‌నే ఆరాధించు. కృతజ్ఞతలు తెలుపుకునే వారిలో చేరిపో.) (అల్ జుమర్:65-66)

నిఘంటువు ప్రకారం షిర్క్ అనగా "ఒక వస్తువుని మరో వస్తువుతో జత కలపటం" ఇది ఎప్పుడు అంటారంటే: ఒక వస్తువుని ఇద్దరులో లేదా అధిక సంఖ్యలో పంచినప్పుడు, అప్పుడు ఇలా అంటారు(ఖద్ ఇష్తరక రజులాన్ వ తషారుకన్) "ఇద్దరు పరస్పరం ఒక్కడై ఉన్నారు". ఇలాంటి అప్పుడు "ఫులానున్ అష్రక బిల్లాహ్"(అతను అల్లాహ్ తో పాటు ఇతరులను భాగ్యస్వామ్యంగా చేశాడు) అంటే అర్థం: అతను అల్లాహ్ యొక్క గుణగణాలలో ఇతలను భాగస్వామ్యంగా చేశాడు, వాస్తవానికి ఇలా చేయటము సమంజసమైనది కాదు, ఆ గుణగణాలు స్వయంగా అల్లాహ్ కు సంబంధించినవి కావచ్చు నామాలకు సంబంధించినవి కావచ్చు లేదా కార్యాలకు సంబంధించిన కావచ్చు ఎ విధమైన సరే అది షిర్క్ (బహుదైవారాధన)అవుతుంది. అల్లాహ్ సర్వ ఆరాధనలకు అర్హుడు ఆయనతోపాటు మానవులైన జిన్నాతులైన పక్షులైన జంతువులైన సమాధులైన మరో వస్తువైనా సరే ఎవరిని కూడా భాగ్యస్వామ్యంగా నిలబెట్టరాదు.

మానవులందరూ ఓకే దైవాన్నీ ఆరాధించేవాళ్లు, తరువాత నూహ్ అలైహిస్సలాం వారి జాతిలో పుణ్యాత్ములను అతిగా గౌరవించడం వలన

బహు దైవారాధన మొదలైంది కనుక అల్లాహ్ నూహ్ వారిని ప్రవక్తగా ఉద్భవింపజేశారు.

అల్లాహ్ దాసులారా! ఆదం అలైహిస్ సలాం కాలం నుంచి పది తరాల వరకు మానవులందరూ ఒకే దైవాన్ని ఆరాధించేవాళ్లు తరువాత బహు దైవారాధన మొదలైంది, కనుక ప్రజలను ఏక దైవారాధన వైపునకు ఆహ్వానించడానికి నూహ్ వారిని ప్రవక్తగా చేసి పంపారు, అల్లాహ్ ఇలా అన్నారు..

﴿ كَانَ ٱلنَّاسُ أُمَّةً وَٰحِدَةً فَبَعَثَ ٱللَّهُ ٱلنَّبِيِّـۧنَ مُبَشِّرِينَ وَمُنذِرِينَ ﴾

(మానవులంతా ఒకే సమాజంగా ఉండేవారు. అల్లాహ్ ప్రవక్తలను శుభవార్తనిచ్చే వారుగా, భయపెట్టే వారుగా చేసి పంపాడు.) (అల్ బఖర:213)

ఇబ్న్ అబ్బాస్ రజియల్లాహు వారి కథనం ప్రకారం నూహ్ మరియు ఆదం అలైహిస్ సలాం వారి మధ్య కాలము పది దశాబ్దాలు ఈ కాలంలో ప్రజలందరూ సత్యమైన ధర్మం, ఏక దైవారాధన పైనే ఉన్నారు, తరువాత వాళ్లు విభేదానికి గురయ్యారు, అయితే అల్లాహ్ ప్రవక్తలను శుభవార్త వినిపించే వానిగా మరియు భయపెట్టే వానిగా చేసి పంపారు. అల్లాహ్ సెలవిచ్చారు :

﴿ وَمَا كَانَ ٱلنَّاسُ إِلَّآ أُمَّةً وَٰحِدَةً فَٱخْتَلَفُوا۟ ﴾

(మొదట్లో జనులంతా ఒకే సంఘంగా ఉండేవారు. తరువాత వారు విభేదహించుకున్నారు.) (యూనుస్:19)

అంటే సత్యధర్మంపై ఉన్నవారు విముఖత చూపి షిర్క్ కు (బహు దైవారాధనకు) పాల్పడ్డారు.

విశ్వాసులారా! షిర్క్ ఉనికి కిలోకి వచ్చిన తర్వాత ఏక దైవారాధన వైపుకు ఆహ్వానించడానికి అల్లాహ్ మొట్టమొదటి ప్రవక్త నూహ్ వారిని పంపారు, అల్లాహ్ ఇలా అంటున్నారు:

﴿ إِنَّآ أَوۡحَيۡنَآ إِلَيۡكَ كَمَآ أَوۡحَيۡنَآ إِلَىٰ نُوحٖ وَٱلنَّبِيِّـۧنَ مِنۢ بَعۡدِهِۦۚ ﴾

((ఓ ముహమ్మద్!) మేము నూహ్ వైపుకు, అతని తరువాత వచ్చిన ప్రవక్తల వైపుకు వహీ పంపినట్లే (వాణిని అవతరింప జేసినట్లే) నీ వైపుకూ వహీ పంపాము..) (అల్ నిసా:163)

ఇబ్నే అబ్బాస్ (రజి) వారు అంటున్నారు: మానవులందరూ ఆదం ధర్మంపైనే ఉండేవారు చివరికి బహు విగ్రహారాధన మొదలెట్టారు, దాని తర్వాత అల్లాహ్ నూహ్ వారిని ప్రవక్తగా పంపారు ఆయన మొట్టమొదటి ప్రవక్త, ఆయనకు ఈ భూమండలంపై నివసిస్తున్న వాళ్ళ వైపుకు ఉద్భవింపజేశారు, పంపారు.1 నూహ్ అలైహిస్ సలాం వారి కాలంలో బహు దైవారాధనకు కారణము పుణ్యాత్ములను అతిగా గౌరవించడం.

ఈ వాక్యం వివరణలో సహి బుఖారి గ్రంథంలో ఇబ్నె అబ్బాస్ వారి ఉల్లేఖనం ఇలా వున్నది:

﴿ وَقَالُواْ لَا تَذَرُنَّ ءَالِهَتَكُمۡ وَلَا تَذَرُنَّ وَدّٗا وَلَا سُوَاعٗا وَلَا يَغُوثَ وَيَعُوقَ وَنَسۡرٗا ٢٣ ﴾

(“ఇంకా వారిలా అన్నారు – ఎట్టి పరిస్థితిలోనూ మీ పూజ్య దైవాలను వదలకండి. వద్ద్ ను గానీ, సువాను గానీ, యగూస్, యవూఖ్, నస్ర్ లను గానీ వదలి పెట్టకండి.”) (అల్ నూహ్:23)

ఇందులో ప్రస్తావించబడ్డ ఐదు పేర్లు ప్రవక్త నూహ్ వారి జాతిలో పుణ్యాత్ములవి, వీళ్ళు మరణించిన తర్వాత సైతాన్ వీళ్ళ హృదయాలలో "వీళ్ళు ఎక్కడైతే సభల్లో

కూర్చునేవారు అక్కడ వీళ్ళ ప్రతిష్టలను ,విగ్రహాలను స్థాపించి ఆ విగ్రహాలకు తమ పుణ్యాత్ముల పేర్లు పెట్టమని మనసులో మాట వేశాడు. కనుకా వాళ్ళు అలాగే చేశారు, అప్పుడు ఆ విగ్రహాలను పూజించేవారు కాదు, కానీ ఈ విగ్రహాలను స్థాపించిన వాళ్లు కూడా మరణించిన తర్వాత సరైన జ్ఞానం లేనందువలన ఈ విగ్రహాలను ఆరాధించడం మొదలుపెట్టారు.(సహీహ్ బుఖారి)

షిర్క్ (బహు దైవారాధన) తౌహీద్ (ఏక దైవారాధన) లోని మూడు భాగాలలో కూడా సంభవిస్తుంది.

అల్లాహ్ దాసులారా! ఇస్లాం ధర్మంలో షిర్క్ నిషిద్ధం చాల స్పష్టమైనది. ఇది ఇస్లాంను వైరుధ్యాన్ని కల్పిస్తుంది, భంగ పరుస్తుంది. షిర్క్ కి పాల్పడిన వ్యక్తి ఇస్లాం నుంచి బహిష్కరించ బడినట్టే, షర్క్ చేసే వ్యక్తి నమాజులు స్థాపించేవాడైన, ఉపవాసాలు పాటించేవాడైనా తమకు తాము ముస్లింగా భావించేవాడైన కావచ్చు, ఇది ఇస్లాంను భంగపరిచే విషయాల్లో అత్యధికంగా సంభవిస్తుంది, ఖురాన్ గ్రంథంలో షిర్క్ ను ఖండించి ముష్రిక్లను (బహు దైవారాధకులును) విధించే శిక్షల గురించి అనేక వాక్యాలు ప్రస్తావించబడ్డాయి, అల్లాహ్ మనందరినీ దీని నుంచి కాపాడుగాక.

ఓ విశ్వాసులారా! తౌహీదే రుబూబియత్, తౌహీద్ ఉలూహియత్, తౌహీద్ అస్మావ సిఫాత్ మూడిటిలోను షిరిక్ సంభవిస్తుంది.

తౌహీద్ ఏ రుబూబియత్ లో షిర్క్ ఒక ఉదాహరణ: ఎవరైతే అల్లాహ్ తో పాటు వేరెవరో కూడా సృష్టించేవాడు, పోషించేవాడు,ఆహారాన్ని ప్రసాదించేవాడు ,జీవ మరణాలకు కారకుడై ఉన్నాడు అని విశ్వాసం కలిగి ఉంటే అతను షీర్క్ చేసినట్టు, ముష్రిక్ (బహుదైవారాధకుడు) అవుతాడు. ప్రస్తావించబడ్డ అన్ని గుణగణాల్లో అల్లాహ్ ఒక్కడైవున్నాడు అని దృఢంగా నమ్మటం మరియు వీటిలో ఏ ఒక్కటినీ కూడా వేరే వాళ్లకు ఆపాదించడం సమంజసము కాదు.

తౌహీద్ ఎ అస్మా అల్లాహ్ యొక్క నామాలలో షీర్క్ చేయటం ఉదాహరణ: ముసేలమా కజ్జాబ్ తనను తాను రహమానుల్ యమామఃి1 అనే పేరు పెట్టుకోవడం . ఇతను ప్రవక్త గారి కాలంలో తెరమీదకు వచ్చాడు మరియు దౌత్య ప్రకటన చేశాడు తనకుతాను రహమాన్(కరుణామయుడు) అనే పేరు పెట్టుకున్నాడు, ఈ పేరు అల్లాహ్ యొక్క ప్రత్యేక నామాలలో నుంచి ఒకటి, మరియు కేవలం అల్లాహ్ కు మాత్రమే అంకితమైనది.

తౌహీద్ ఎ సిఫాత్ అల్లాహ్ యొక్క గుణగణాలలో షీర్క్ చేయుటం యుక్క ఉదాహరణ : అల్లాహ్ కాకుండా ఇతరులు కూడా అగోచర జ్ఞానం కలిగి ఉన్నారు అని విశ్వసించటం కూడా షీర్క్ క్రిందే పరిగణించడం జరుగుతుంది. ఏ వ్యక్తి అయితే మాంత్రికుడునో, చేతబడి చేసేవాడినో,లేదా ఇతరులకు అగోచర జ్ఞానం ఉంది అని నమ్మటము చివరికి ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం గారికి కూడా అగోచర జ్ఞానం ఆపాదించి అగోచర జ్ఞాని అని నమ్మితే ఆ వ్యక్తి ముష్రిక్ అవుతాడు , ఎందుకంటే అగోచర జ్ఞానం కేవలం అల్లాహ్ కు మాత్రమే అంకితము, అల్లాహ్ ఖుర్:ఆన్ గ్రంథంలో స్వతహాగా ఈ జ్ఞానం కేవలం ఆయనకు మాత్రమే అంకితం అని ప్రకటించారు..

﴿ قُل لَّا يَعۡلَمُ مَن فِي ٱلسَّمَٰوَٰتِ وَٱلۡأَرۡضِ ٱلۡغَيۡبَ إِلَّا ٱللَّهُۚ ﴾

(అల్లాహ్‌కు తప్ప ఆకాశాలలోనూ, భూమిలోనూ ఉన్న వారెవరికీ అగోచర జ్ఞానం లేదు.) (అల్ నమ్ల్:65)

తౌహీద్ ఎ ఉలూహీయత్ లో షిర్క్ (ఆరాధనలో షీర్క్) ఇది దాసులకు సంబంధించిన ప్రక్రియ. ఇందులో షిర్క్ యొక్క అర్థం ఏమిటంటే: ఎటువంటి ఆరాధనలో నైనా ఇతరులను భాగ్యస్వామ్యం కల్పించడం, ఆ ఆరాధన ఎలాంటిదైనా కావచ్చు, ప్రార్థనలు, సాష్టాంగాలు, జూబాహ్ చేయటం, మొక్కుబడులు, నమ్మకము, భయము, ప్రేమ , మొదలైనవి - ఇందులో నుంచి ఏ ఒక్క భాగమైన అల్లాహ్ కు

కాకుండా ఇతరులకు కేటాయిస్తాడో అతను మహోన్నతుడైన అల్లాహ్ పట్ల షీర్క్ చేసినట్టు అవుతుంది. అల్లాహ్ తన చిట్ట చివరి ప్రవక్త మొహమ్మద్ వారిని ఈ విధంగా సెలవిచ్చారు..

﴿ وَلَقَدۡ أُوحِيَ إِلَيۡكَ وَإِلَى ٱلَّذِينَ مِن قَبۡلِكَ لَئِنۡ أَشۡرَكۡتَ لَيَحۡبَطَنَّ عَمَلُكَ وَلَتَكُونَنَّ مِنَ ٱلۡخَٰسِرِينَ ٦٥ بَلِ ٱللَّهَ فَٱعۡبُدۡ وَكُن مِّنَ ٱلشَّٰكِرِينَ ٦٦ ﴾

(నిశ్చయంగా నీ వద్దకు, నీ పూర్వీకులైన ప్రవక్తల వద్దకు పంప బడిన సందేశం (వహీ) ఇది : "ఒకవేళనువ్వు గనక బహు దైవా రాధనకు పాల్పడితే నువ్వు చేసుకున్నదంతా వృధా అయిపోతుంది. మరి నిశ్చయంగా నువ్వు నష్టపోయినవారిలో చేర్తావు * కాదు, నువ్వు మాత్రం (ఒక్కడైన) అల్లాహ్‌నే ఆరాధించు. కృతజ్ఞతలు తెలుపుకునే వారిలో చేరిపో.

అల్లాహ్ ఏకాగ్రతతో ఆయనను ప్రార్థించమని ఆజ్ఞాపించారు.) (అల్ జుమర్: 65-66)

అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు.

﴿ فَٱدۡعُواْ ٱللَّهَ مُخۡلِصِينَ لَهُ ٱلدِّينَ ﴾

(కాబట్టి మీరు మీ ధర్మాన్ని అల్లాహ్ కే ప్రత్యేకం చేసుకొని ఆయన్నే వేడుకుంటూ ఉండు.) (అల్ గాఫిర్:14)

మరియు దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు అన్నారు: ప్రార్థనే ఆరాధన.1 పూర్తి ఖుర్:ఆన్ గ్రంథంలో అల్లాహ్ మూడువందల చోట్ల ఏకాగ్రతతో ప్రార్థన చేయమని ఆజ్ఞాపించారు, జుబహ్ విషయంలో అన్నారు దాసుడు అల్లాహ్ సామీప్యం, ఆయన ప్రసన్నత పొందటానికి ఏకాగ్రతతో జంతువును ఆయన కొరకే జుబహ్ చేయాలి. మరియు అల్లాహ్ తమ ప్రవక్తకు ఇలా అన్నారు :

﴿ فَصَلِّ لِرَبِّكَ وَٱنۡحَرۡ ۝٢ ﴾

(నువ్వు నీ ప్రభువు కోసమే నమాజు చెయ్యి , మరియు ఖుర్బానీ ఇవ్వు.) (అల్ కౌసర్:2)

మరియు ప్రవక్త వారికి అల్లాహ్ అన్నారు :

﴿ قُلۡ إِنَّ صَلَاتِي وَنُسُكِي وَمَحۡيَايَ وَمَمَاتِي لِلَّهِ رَبِّ ٱلۡعَٰلَمِينَ ۝١٦٢ لَا شَرِيكَ لَهُۥۖ وَبِذَٰلِكَ أُمِرۡتُ وَأَنَا۠ أَوَّلُ ٱلۡمُسۡلِمِينَ ۝١٦٣ ﴾

(ఇంకా ఈ విధంగా ప్రకటించు: "నిస్సందేహంగా నా నమాజు, నా సకల ఆరాధనలు, నా జీవనం, నా మరణం - ఇవన్నీ సర్వలోకాల ప్రభువైన అల్లాహ్ కొరకే* ఆయనకు భాగస్వాములెవరూ లేరు. దీని గురించే నాకు ఆజ్ఞాపించబడింది. ఆజ్ఞాపాలన చేసే వారిలో నేను మొదటి వాణ్ణి.) (అల్ అన్ఆమ్:162-163)

ఈ వాఖ్యము లో "నుసుక్" అనే పదానికి అర్థం జుబహా

సారాంశము ఏమనగా: **ఏ వ్యక్తి అయితే అల్లాహ్ను కాకుండా ఇతరుల కొరకు ఏ రకమైనటువంటి ఆరాధన చేసిన అతను షిర్క్ కి పాల్పడినట్టే ఆ ఆరాధింపబడిన వాళ్లలో సమాధులైనా, ప్రవక్తలైనా, మాంత్రికులైన, జిన్నాతులైన మరో ఎవరైనా కావచ్చు , మరియు ఈ ఆరాధన అల్లాహ్ సామీప్యం పొందడానికైనా కావచ్చు , లేదా వారిని సిఫారసుదారులని భావించినైనా కావచ్చు ,లేదా సాన్నిధ్యానికి కావచ్చు లేదా ఇంకేమైనా కావచ్చు ఇవన్నీ షీర్కే, బహుదైవారాధనే, ఇవన్నీ ముష్రికుల ఆధారాలు లేని మాటలే అల్లాహ్ ఈ ముష్రిక్లు గురించి ఖురాన్ లో ఈ విధంగా అన్నారు.**

﴿ أَلَا لِلَّهِ ٱلدِّينُ ٱلۡخَالِصُۚ وَٱلَّذِينَ ٱتَّخَذُواْ مِن دُونِهِۦٓ أَوۡلِيَآءَ مَا نَعۡبُدُهُمۡ إِلَّا لِيُقَرِّبُونَآ إِلَى ٱللَّهِ زُلۡفَىٰٓ ﴾

(ఎవరయితే అల్లాహ్‌ను గాకుండా ఇతరులను సంరక్షకు లుగా ఆశ్రయించారో వారు, "ఈ పెద్దలు మమ్మల్ని అల్లాహ్ సాన్నిధ్యానికి చేర్చటంలో తోడ్పడతారని భావించి మాత్రమే మేము వీళ్లను ఆరాధిస్తున్నామ"ని అంటారు.) (అల్ జుమర్:3)

మరో చోట అన్నారు:

﴿ أَمِ ٱتَّخَذُواْ مِن دُونِ ٱللَّهِ شُفَعَآءَۚ قُلۡ أَوَلَوۡ كَانُواْ لَا يَمۡلِكُونَ شَيۡـٔٗا وَلَا يَعۡقِلُونَ ٤٣ ﴾

(ఏమిటి, వారు అల్లాహ్‌ను వదలి (వేరితరులను) సిఫార్సు చేసేవారుగా చేసుకుంటున్నారా? "వారికి ఏ అధికారం లేకున్నా, తెలివి లేకపోయినా (మీరు వారిని సిఫార్సు కోసం నిలబెడ తారా?)?" అని (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు.) (అల్ జుమర్:43)

తెలిసిన విషయం ఏమిటంటే సాధనాలు, సామీప్యము ,సిఫారసు వీటిని ఆధారంగా చేసుకుని

అల్లాహ్ ను కాకుండా ఇతరులను ఆరాధించటము ఖుర్:ఆన్ వాక్యాల ప్రకారం కూడా అసత్యము, మరియు అధర్మమే. మరియు ఇలా చేసేవాళ్ళు తమ పని యొక్క పేర్లు మార్చుకున్నారు, సృష్టికర్తను సృష్టి రాశుల పై అంచనా వేసారు, వాళ్లు ప్రాపంచిక చక్రవర్తులు, నాయకుల వద్ద చేరడానికి సాధనాలు , సామీప్యము, సిఫారసు అవసరమని చూసీ అదేవిధంగా దేవుని వద్ద చేరటానికి కూడా ఇవన్నీ సాధనాలు సామీప్యము సిఫారసులు అనగా ప్రవక్తలు ,పుణ్యాత్ముల సమాధులు, దైవదూతలు, మొదలైనవి అవసరము అన్నారు, ఇది అల్లాహ్ పట్ల స్పష్టమైన షిర్క్.

అర్థమైన విషయం ఏమిటంటే షిర్క్ తౌహీద్ లోని మూడు రకాల్లో అనగా: తౌహీద్ ఏ రుబుబియత్, తౌహీద్ ఏ ఉలూహిత్ తౌహీదే అస్మా వసిఫాత్ లో సంభవిస్తుంది, కానీ అత్యధికంగా తౌహీద్ ఏ ఉలోహియత్ లో (ఆరాధనలో) సంభవిస్తుంది.

అల్లాహ్ దాసులారా! చిత్తశుద్ధి, ఏకాగ్రత మరియు షిర్క్ యొక్క అర్థము వివరణ తెలుసుకోవడానికి ఇది చాల లాభాధికరమైన విచారణ, ఎవరైతే దీనిని అర్థం చేసుకుంటాడో అతని పుట్టుక పరమార్థాన్ని అర్థం చేసుకోవడానికి సులభతరం అవుతుంది.

అల్లాహ్ నాకు మరియు మీపై ఖుర్:ఆన్ యొక్క శుభాలను అనుగ్రహించు గాక , నాకు మరియు మీకి వివేకంతో , హితోపదేశంతో కూడిన ఖురాన్ వాక్యాలు నుంచి లాభం చేకూర్చు గాక, నేను ఇంతటితో నా మాటను ముగిస్తూ అల్లాహ్ తో నాకు మరియు మనందరి క్షమాపణ కొరకు ప్రార్థిస్తున్నాను, మరియు మీరు కూడా అల్లాహ్ తో క్షమాపణ కోరండి, నిస్సందేహంగా ఆయన క్షమించేవాడు మరియు అమిత దయామయుడు.

రెండవ ఖుత్బా :

స్తోత్రం మరయు దరూద్ తరువాత

అల్లాహ్ దాసులారా! అల్లాహ్ తో భయపడండి మరియు తెలుసుకోండి షిర్క్ యుక్క చెడు ఆరు విధానాలుగా స్పస్టం యొక్క చెడు ఆరు విధానాలుగా స్పష్టమవుతుంద :

మొదటి విధానము: (షిర్క్) అల్లాహ్ అవిధేయతకు పాల్పడే అతి పెద్ద పాపం ఇది, దీని ద్వారా అల్లాహ్ హక్కులను ఉల్లంఘించడం జరుగుతుంది, ఉదాహరణకు ఆరాధనలు, అణుకువ, వినయము, అల్లాహ్ పట్ల గౌరవం తగ్గటము , మరియు ఆయన పట్ల అనుమానం కలగడం ఇవన్నీ బహు దైవారాధన సూచనలు మరియు ఇవన్నీ మహాపాపం, షీర్క్ , దీనికి సంబంధించి అల్లాహ్ ఆజ్ఞ ఇలా ఉన్నది.

﴿ وَمَن يُشۡرِكۡ بِٱللَّهِ فَقَدِ ٱفۡتَرَىٰٓ إِثۡمًا عَظِيمًا ﴿٤٨﴾ ﴾

(అల్లాహ్కు భాగస్వామ్యం కల్పించిన వాడు ఘోర పాపంతో కూడిన కల్పన చేశాడు.) (అల్ నిసా :48)

మరోచోట ఈ విధంగా సెలవిచ్చారు:

﴿ إِنَّ ٱلشِّرۡكَ لَظُلۡمٌ عَظِيمٞ ١٣ ﴾

(నిస్సందేహంగా షిర్క్ ఘోరాతి ఘోరమైన పాపము.) (లుఖ్మాన్ :13)

అబ్దుల్లా బి మసూద్ వారి ఉల్లేఖనం: నేను దైవప్రవక్త వారికి పాపాలలో అతి పెద్ద పాపం గురించి ప్రశ్నించగా దానికి వారు సమాధానం ఇచ్చారు" అల్లాహ్ తోపాటు ఎవరిని సాటి కల్పించకు, ఎందుకంటే ఆయన నిన్ను సృష్టించాడు కాబట్టి"(సహీహ్ బుఖారి).

రెండవ విధానము: షిర్క్ కర్మలన్నిటిని వృధా చేస్తుం, అల్లాహ్ ఇలా సెలవిచ్చారు:

﴿ وَلَوۡ أَشۡرَكُواْ لَحَبِطَ عَنۡهُم مَّا كَانُواْ يَعۡمَلُونَ ٨٨ ﴾

ఒకవేళ వీరు సైతం, దైవత్వంలో భాగస్వామ్యానికి (షిర్కుకు) ఒడిగట్టి ఉంటే, వారు చేసుకున్న కర్మలన్నీ కూడా వృధా అయిపోయేవి.(అల్ అన్ఆమ్: 88)

మరియు అల్లాహ్ స్వయంగా మా ప్రవక్తకు ఇలా తెలియజేశారు:

﴿ وَلَقَدۡ أُوحِيَ إِلَيۡكَ وَإِلَى ٱلَّذِينَ مِن قَبۡلِكَ لَئِنۡ أَشۡرَكۡتَ لَيَحۡبَطَنَّ عَمَلُكَ وَلَتَكُونَنَّ مِنَ ٱلۡخَٰسِرِينَ ٦٥ بَلِ ٱللَّهَ فَٱعۡبُدۡ وَكُن مِّنَ ٱلشَّٰكِرِينَ ٦٦ ﴾

(నిశ్చయంగా నీ వద్దకు, నీ పూర్వీకులైన ప్రవక్తల వద్దకు పంప బడిన సందేశం (వహీ) ఇది : "ఒకవేళ నువ్వు గనక బహు దైవా రాధనకు పాల్పడితే నువ్వు చేసుకున్నదంతా వృధా అయిపోతుంది. మరి నిశ్చయంగా నువ్వు నష్టపోయినవారిలో చేర్తావు అయిపోతుంద కాదు నువ్వు మాత్రం కాదు

నువ్వు మాత్రం ఒక్కడైనా అల్లాహ్ నే ఆరాధించు. కృతజ్ఞతలు తెలుపుకునే వారిలో చేరిపో.)(అల్ జుమర్:65-66)

మూడవ విధానం : షిర్క్ పై మరణించే వ్యక్తికి క్షమాపణ ఉండదు. అల్లాహ్ అతనిని ఎన్నటికీ క్షమించడు, ఈ విధంగ సెలవిచ్చారు:

﴿ إِنَّ ٱللَّهَ لَا يَغۡفِرُ أَن يُشۡرَكَ بِهِۦ وَيَغۡفِرُ مَا دُونَ ذَٰلِكَ لِمَن يَشَآءُۚ وَمَن يُشۡرِكۡ بِٱللَّهِ فَقَدۡ ضَلَّ ضَلَٰلَۢا بَعِيدًا ١١٦ ﴾

(తనకు భాగస్వామ్యం (షిర్క్) కల్పించటాన్ని అల్లాహ్ ఎట్టి పరిస్థితిలోనూ క్షమించడు. షిర్క్ మినహా తాను కోరిన వారి ఇతర పాపాలను క్షమిస్తాడు. అల్లాహ్కు సహవర్తులుగా ఇతరు లను నిలబెట్టినవాడు మార్గభ్రష్టతలో చాలా దూరం వెళ్ళి పోయాడు.) (అల్ నిసా:116).

మరో చోట ఈ విధంగ సెలవిచ్చారు:

﴿ إِنَّهُۥ مَن يُشۡرِكۡ بِٱللَّهِ فَقَدۡ حَرَّمَ ٱللَّهُ عَلَيۡهِ ٱلۡجَنَّةَ وَمَأۡوَىٰهُ ٱلنَّارُۖ وَمَا لِلظَّٰلِمِينَ مِنۡ أَنصَارٖ ٧٢ ﴾

(ఎవడైతే అల్లాహ్కు సహవర్తులుగా ఇతరులను కల్పించాడో అలాంటి వానికోసం అల్లాహ్ స్వర్గాన్ని నిషేధించాడని తెలుసుకోండి. అతని నివాసం నరకాగ్ని. దుర్మార్గు లకు సహాయపడే వాడెవడూ ఉండడు.) (అల్ మాయిదా:72)

నాలుగో విధానం : అల్లాహ్ బహుదైవారాధనను ఖండించి దానిని నిషేధించాడు, మరియు బహుదైవారాధకుల దురాగతాన్ని తెలియజేస్తు ప్రలోకం లో వాళ్ళ చెడ్డ నివాసాన్ని వివరించారు, ఖుర్:ఆన్ లో షీర్క్ మరియు దానికి సంబంధించిన పదాల

ప్రస్తావన వందకు పైగా ఉంది. అనేక హదీసులలో కూడా ప్రవక్త వారు షిర్క్ ను నుంచి జాగ్రత్త ఉండాలని బోధించార.(1)

ఐదవ విధంగా ప్రవక్తలు, వాళ్ళ అనుయాయులు, షిర్క్ నుంచి భయపడేవాళ్లు, షిర్క్ లో పడతారేమో అన్న భయం వాళ్లకు వెంటాడుతూ ఉండేది, దీనికి ఉదాహరణ ప్రవక్త ఇబ్రహీం వారి దుఆ:

﴿ وَٱجۡنُبۡنِي وَبَنِيَّ أَن نَّعۡبُدَ ٱلۡأَصۡنَامَ ٣٥ ﴾

("నన్నూ, నా సంతానాన్నీ విగ్రహ పూజ నుంచి కాపాడు".) (ఇబ్రాహీం:35)

ఆరొవిధనంగా: ఇస్లామియా థార్మిక పండితులందరూ కూడా షిర్క్ చేసే వ్యక్తి ఇస్లాం నుంచి బహిష్కరించబడినట్టే అన్నమాట పై ఏకీభవించివున్నారు , ఇబ్నె తైమియహ్ రహిమహుల్లాహ్ అంటున్నారు: ఎ వెక్తి అయితే ప్రవక్తలను , దైవదూతలను లాభనష్టాల విషయం లో వాళ్ళను విశ్వాసించి, వాళ్ళ ద్వారా(వశీల చేసి) అల్లాహ్ ను మొరపెట్టకున్న, వాళ్ళపట్లా నమ్మకం, హానికరమైన విషయాల ను దూరం చేయటానికి ప్రార్థన చేయడం ఉదాహరణకు: పాపపు క్షమాపణ కొరకు, హృదయాల సంస్కరణ కొరకు, కష్టాల నుంచి విముక్తి ,అవసరాల నుంచి ఉపశమనం పొందటానికి మొరపెట్టుకుంటే అతను అవిశ్వాసీ(కాఫిర్) అయినట్టే. (మజ్మోఫతావ లి ఇబను తైమియహ్)

అల్లాహ్ దాసులారా! తాహీద్ మరియు దాని విత్రేకము షిర్క్ ని అర్థం చేసుకోవడానికి , దాని నుండి జాగ్రత్త పడడానికి చాల లాభకరమైన విచారణ (వ్యాసనం) ఇది. అల్లాహ్ పూర్తి ముస్లింలను జీవితాంతం తహీద్ పై నిలకడగా ఉండే భాగ్యాన్ని ప్రసాదించు ఎందుకంటె ఏ వెక్తి జీవితం అయితే టొహీద్ పై స్థిరంగా ఉంటుందో మరియు టొహీద్ పై నే మరణిస్తే అతను ఏటువంటి లెక్కపత్రము లేకుండా స్వర్గంలో ప్రవేశిస్తాడు.

మీరు తెలుసుకోవాల్సిన విషయం ఏమిటంటే అల్లాహ్ మిమల్ని పెద్ద పని గురించి ఆదేశించాడు. అల్లాహ్ ఆదేశం:

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.)(అల్ అహ్ జాబ్: 56)

ఓ అల్లాహ్ మాకు ప్రపంచంలో మేలును ,పుణ్యాన్ని పరలోకంలో సాఫల్యాన్ని ప్రసాదించు, మరియు నరక శిక్షల నుండి మమ్ములను కాపాడు.

سُبۡحَٰنَ رَبِّكَ رَبِّ ٱلۡعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلۡمُرۡسَلِينَ وَٱلۡحَمۡدُ لِلَّهِ رَبِّ ٱلۡعَٰلَمِين

అంశము: ఇస్లాం నుంచి బహిష్కరించే విషయాలలో రెండవ విషయం :ఎవరైతే ముష్రిక్లను కాఫిర్ నమ్మడో లేదా వాళ్ళ కుఫ్ర్ లో సందేహపడిన లేదా వాళ్ళ ధర్మాన్ని సరైనదిగా ప్రకటించిన.

إِنَّ الْحَمْدَ لِلَّهِ، نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللَّهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وسَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللَّهُ فَلَا مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلَا هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لَا إله إِلَّا اللَّهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ.

ప్రధమ ఖుత్బా:

అల్లాహ్ ను విశ్వసించడము మరియు మిధ్య దైవాలను తిరస్కరించడం తప్పనిసరి.

ఓ అల్లాహ్ దాసులారా! అల్లాహ్ తో భయపడుతూ ఉండండి, అయినను గౌరవించండి, ఆయన మాటను అనుసరించండి మరియు అవిధేయతకు పాల్పడమాకండి. గుర్తుంచుకోండి ధర్మాలన్నీ ఎ ఎ విషయాలపై ఏకమై ఉన్నాయో అందులో తౌహీద్ రెండు మూల స్తంభాలపై ఆధారపడి ఉండటము కూడా ఒకటి. **మొదటిది**: అల్లాహ్ యేతరుల ఆరాధ నుంచి సంబంధం లేకపోవడం. అల్లాహ్ కాకుండా ఇతరులను ఆరాధీచడాన్ని అల్లాహ్ " తాగూత్ " అని పేరు పెట్టారు.

రెండవ మూలము: కేవలం అల్లాహ్ యే నిజ ఆరాధ్యుడు అని సాక్ష్యం పలకటం, మరియు ఇదే తౌహీద్ , కనుక ఏ వ్యక్తి అయితే తౌహీద్ తో పాటు బహుదైవారాధకుల ధర్మం నుంచి సంబంధం లేదు అన్నట్టు స్పష్టంగా సాక్ష్యం ఇవ్వడో, నిరాకరించడొ అతను తాగుత్ (మిధ్య దైవారాధన) ను తిరస్కరించలేదు అన్నట్టే . అలాంటి వ్యక్తి గురించి అల్లాహ్ ఈ విధంగా సెలవిచ్చారు:

﴿ فَمَن يَكۡفُرۡ بِٱلطَّٰغُوتِ وَيُؤۡمِنۢ بِٱللَّهِ فَقَدِ ٱسۡتَمۡسَكَ بِٱلۡعُرۡوَةِ ٱلۡوُثۡقَىٰ لَا ٱنفِصَامَ لَهَاۗ ﴾

(ఎవరయితే అల్లాహ్ తప్ప వేరితర ఆరాధ్యులను (తాగూత్ను) తిరస్కరించి అల్లాహ్ను మాత్రమే విశ్వసిస్తారో వారు దృఢమైన కడియాన్ని పట్టుకున్నారు.) (అల్ బఖర:256)

ఈ వాక్యం యొక్క అర్థం ఏమిటంటే ఏ వ్యక్తి అయితే అల్లాహ్ యేతర ఆరాధ్యులను(తాగూత్ను) తిరస్కరించడో అతను బలమైన కడియాన్ని పట్టుకోలేదు ఆ బలమైన కడియం దీని ఇస్లాం .

ప్రవక్త ఇబ్రహీం అలైహి సలాం వారు తమ జాతి యొక్క ధర్మం నుంచి నాకు ఎటువంటి సంబంధం లేదు అని స్పష్టం చేస్తూ ఈ విధంగా అన్నారు:

﴿ إِنَّنِي بَرَآءٌ مِّمَّا تَعۡبُدُونَ ٢٦ إِلَّا ٱلَّذِي فَطَرَنِي فَإِنَّهُۥ سَيَهۡدِينِ ٢٧ وَجَعَلَهَا كَلِمَةَۢ بَاقِيَةَۢ فِي عَقِبِهِۦ لَعَلَّهُمۡ يَرۡجِعُونَ ٢٨ ﴾

నన్ను పుట్టించిన వానిని"మీరు పూజించే వాటి నుంచి నేను వేరైపోయాను మాత్రమే (నేను ఆరాధిస్తాను) . ఆయనే నా

సన్మార్గం చూపుతాడు . మరి ఇబ్రాహీము ఈ మాటే- తన తదనంతరం తన సంతానంలో మిగిలి ఉండేట్లుగా చేసి వెళ్ళాడు - ప్రజలు (షిర్క్ నుంచి) మరలిరావటానికి

తారీక్ బిన్ అషీమ్ అల్ అస్జయీ ఉల్లేఖనం, దైవ ప్రవక్త సల్లేలాహు అలైహివసల్లం ఇలా అన్నారు ఏ వ్యక్తి అయితే "లా ఇలాహ ఇల్లలాహ్" పలికి అల్లాహ్ కాకుండా ఇతర ఆరాధ్యులను తిరస్కరించాడో అతని ప్రాణాలు మరియు ధనము క్షేమంగా ఉన్నట్టే మరియు అల్లాహ్యే అతని లెక్క చూసుకుంటాడు. (సహీహ్ ముస్లిం)

ఈ హదీస్ యొక్క అర్థం ఏమిటంటే ఏ వ్యక్తి అయితే అల్లాహ్ కాకుండా ఇతర ఆరాధ్యులను తిరస్కరించడో, అతని ప్రాణాలు మరియు ధనము క్షేమంగా లేనట్టే మరియు ఇది కేవలం కాఫీర్ (అవిశ్వాసి) హక్కులోనే ఇలా జరుగుతుంది.

కాఫిర్ని(అవిశ్వాసిని)కాఫిర్ప్రకటించక పోవడం కూడాఇస్లామీయ బహిష్కరణలలో నుంచి ఒకటి .

అల్లాహ్ దాసులారా: వివరించబడిన ఖురాన్ మరియు హదీస్ వెలుగులో అర్థమైన విషయం ఏమిటంటే ఎవరైతే ముష్రికులను కాఫిర్ ప్రకటించడొ లేదా అతని కుఫర్ లో (అవిశ్వాసంలో) సందేహం పడినా లేదా అతని ధర్మాన్ని సరైనదిగా భావించినా అతను అవిశ్వాసానికి పాల్పడినట్టే. అతను ఇస్లామీయ బహిష్కరణలో నుంచి ఒక బహిష్కరణకు పాల్పడినట్టే.

అల్లాహ్ దాసులారా: ఏ వ్యక్తి అయితే తప్పుడు మతాలను అవలంబిస్తున్నాడో అతనిని కాఫిర్ ప్రకటించకపోవడం కూడా కుఫ్రె' అతను ముస్లిం కాలేడు, ఎందుకంటే ఏ వ్యక్తికైతే అల్లాహ్ మరియు ప్రవక్త కాఫీర్ అని ప్రకటిస్తున్నారో అతనికి ఈయన కాఫీరని భావించడంలేదు, అతని కుఫ్ర్ లో సందేహంపడి అల్లాహ్ మరియు ప్రవక్తను వ్యతిరేకిస్తున్నాడు . మరియు అతను ఖుర్:ఆన్ యొక్క సందేశాన్ని స్వీకరించలేదు ఖురాన్ యొక్క సత్యతను స్వీకరించలేదు మరియు ప్రవక్త గారి ఆజ్ఞ పాలన కూడా చేయలేదు, మరీ ఎవరైతే అల్లాహ్ మరియు ప్రవక్త సందేశాన్ని స్వీకరించలేదో అతను కాఫీరే. అల్లాహ్ మనందరిని రక్షించుగాక.

ఇంకా ఏ వ్యక్తి అయితే ముష్రిక్కులకు కాఫీరని భావించడో, ప్రకటించడో, అతని వద్ద విశ్వాసం మరియు అవిశ్వాసం రెండు సమానమే వీటి మధ్య ఎటువంటి భేదం, తేడా లేనట్టే ఇందువల్లే అతను కాఫీర్ (అవిశ్వాసి) అవుతున్నాడు. (ఇది సాలెహ్ అల్ ఫౌజాన్ గారి మాట, షర్హు నవాకిజుల్ ఇస్లాం అనే పుస్తకంలో 79వ పేజీలో వివరించారు)

అల్లాహ్ దాసులారా ఒక కాఫీర్ కి కాఫిర్ అని భావించని వ్యక్తి వాస్తవానికి అతను ఇస్లాం మరియు కుఫ్ర్ మధ్య ఉన్న వ్యత్యాసాన్ని గ్రహించలేదు అతనికి తెలియదు ఎందుకంటే ఇది ప్రతి ఒక్కరికి తెలిసిన స్పష్టమైన ఆజ్ఞ, ఖుర్:ఆన్ లో అనేక చోట్ల అవిశ్వాసాన్ని తిరస్కరించడం జరిగింది మరియు ఇహ పరలోకాలలో అవిశ్వాసులకు పడే శిక్షలు గురించి ప్రస్తావన కూడా చేయడం జరిగినది. ఏ వ్యక్తి అయితే ఒక కాఫీర్ ని కాఫీరని నమ్మడో అతను ముస్లిం అని అనిపించుకునే అర్హత అతనికి లేదు , ఎంతవరకు అంటే అతను ఇస్లాం మరియు అవిశ్వాసం మధ్య ఉన్న

వ్యత్యాసాన్ని గ్రహించి హృదయపూర్వకంగా నోటి ద్వారా పూర్తిగా అవిశ్వాసానికి నాకు సంబంధం లేదు అని ప్రకటించనంతవరకు .

ఇంకా ఏ వ్యక్తి అయితే అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త ఎవరికైతే కాఫీర్ అని స్పష్టం చేశారో అతనికి కాఫిర్ అని భావించడో అతను అల్లాహ్ నిషేధించిన షిర్క్ ను హలాల్ ప్రకటించినట్టే, ఎందుకంటే అల్లాహ్ మరియు ప్రవక్త ఒక స్పష్టమైన ముష్రిక్ నీ అవిశ్వసిగా ఖరరుచేస్తే ఇతను అతనిని కాఫీరని నమ్మలేదు కాబట్టి . ఇలా చెయడం అల్లాహ్ ఆజ్ఞకు వ్యతిరేకము పైగా అల్లాహ్ తో పోరాడినట్టే అల్లాహ్ ఆజ్ఞ ఇలా ఉన్నది:

﴿ قُلْ تَعَالَوْا۟ أَتْلُ مَا حَرَّمَ رَبُّكُمْ عَلَيْكُمْ ۖ أَلَّا تُشْرِكُوا۟ بِهِۦ شَيْـًٔا ﴾

(ఓ ప్రవక్తా!) వారికి చెప్ప : "రండి, మీ ప్రభువు మీపై నిషేధించిన వస్తువులు ఏవో మీకు చదివి వినిపిస్తాను. అవేమంటే; అల్లాహ్‌కు సహవర్తులుగా ఎవరినీ కల్పించకండి.(అల్ అన్ ఆమ్:151)

ఇబ్నే సాది రహమహుల్లా వారు ఈ విధంగా రాస్తున్నారు: ఏ వ్యక్తులను అయితే షరియత్ ధర్మం ఇస్లాం కాఫిర్ అని ప్రకటించిందో అతనిని కాఫిర్ అనటం తప్పనిసరి. మరి ఎవరైతే స్పష్టమైన ఆధారాల ద్వారా ఒక వ్యక్తి కాఫీరని రుజువైన తర్వాత కూడా అతనిని కాఫీరని భావించడో అతను అల్లాహ్ మరియు ప్రవక్తను తిరస్కరించినట్టే . (ఫతావా అల్ సాదియా 98)

షేక్ అబ్దుల్ అజీజ్ బిన్ బాజ్ రహిమ హుల్లా వారు అంటున్నారు : ఎవరైతే ఒక వ్యక్తి సంబంధించి అతని కుఫ్ర్ విషయంలో స్పష్టమైన ఆధారాలు రుజువు అయిన తర్వాత కూడా అతను కాఫీర్ అని నమ్మడో ప్రకటించడో అతను కూడా ఆ వ్యక్తి (కాఫిర్) మాదిరిగానే, ఉదాహరణకు: ఒక వ్యక్తి ఒక యూదుడ్ని ఒక నసరాని ను (క్రైస్తవుడ్ని) లేదా కమ్యూనిస్టునీ లేదా ఇలాంటి వాళ్లను కాఫీరని భావించడం లేదు. (వీళ్ళు కాఫీలు అని బహుకొద్దీ ధర్మ జ్ఞానం కలిగిన వాళ్ళకు కూడా సందేహం లేదు). (మజ్మో ఫతావా వ మఖాలాత్ ముతనవ్విఅహ్ (7/418) దారుల్ ఖాసిం, రియాజ్)

షేక్ సాలెహ్ అల్ ఫాజన్ హఫిజహుల్లాహ్ వారు అంటున్నారు : ఎవరైతే ముష్రిక్లను కాఫీరని నమ్మడో వాడుకూడా కాఫీర్ మరియు మురద్దే (ఇస్లాం నుంచి బహిష్కరించబడినట్టే)ఎందుకంటే అతని వద్ద ఇస్లాం మరియు కుఫ్ర్ రెండు సమానమే, అతను వీటి మధ్య వ్యత్యాసం చేయట్లేదు అందువలన అతను కాఫీర్.(షర్హు నవాకిజుల్ ఇస్లాం పేజ్ 79)

తాగుతూను (అబద్ధపు దైవాలను) నిరాకరించె ప్రయోజనం.

అల్లాహ్ దాసులారా: తాగూతును (అల్లాను కాకుండా ఇతరులను ఆరాధ్యుడుగా చేసుకోవటం) తిరస్కరించటం చాలా విలువైనది , ప్రయోజకరమైనది. అల్లాహ్ ను విశ్వసించడం వలన తాగూత్ నిరాకరణ సంభవిస్తుంది దానివల్లే దాసుడు పటిష్టమైన కడియాన్ని పట్టుకోవటం అనే ఈ ప్రక్రియ సంపూర్ణమవుతుంది ఇది అల్లాహ్ ఆజ్ఞలో ఈ విధంగా ఉన్నది:

﴿ فَمَن يَكۡفُرۡ بِٱلطَّٰغُوتِ وَيُؤۡمِنۢ بِٱللَّهِ فَقَدِ ٱسۡتَمۡسَكَ بِٱلۡعُرۡوَةِ ٱلۡوُثۡقَىٰ لَا ٱنفِصَامَ لَهَاۗ ﴾

ఎవరయితే అల్లాహ్ తప్ప వేరితర ఆరాధ్యులను (తాగూత్ను) **తిరస్కరించి** అల్లాహ్ను మాత్రమే విశ్వసిస్తారో వారు దృఢమైన కడియాన్ని పట్టుకున్నారు. (అల్ బఖర:256)

ఇది తఖ్లియ కన్న తహ్లియ ను ప్రాధాన్యత ఇవ్వటం అవుతుంది అంటే చెడును శుభ్రపరచి మంచిని అలంకరించటం .

తాగూత్ తిరస్కరణ ఐదు విషయాలను అవలంబించడం వలన జరుగుతుంది.

అల్లాహదాసులారా: అబద్ధపు ధర్మాలు,మతాలను నిరాకరించటం ఐదు విషయాలను అవలంబించడం వల్ల జరుగుతుంది సాధ్యమవుతుంది. ఆ ధర్మాలు అసత్యము, అబద్ధమని విశ్వసించటము . వాళ్ళను ఆరాధించకుండా ఉండట , వాటి పట్ల ద్వేషం కలిగి ఉండటం , వాళ్ళను నమ్మి ఆరాధించే వాళ్ళను కాఫిర్ గా

భావించడం, , వాటి పట్ల శత్రుత్వం కలిగి ఉండటం. ఇవన్నీ షరతులు అల్లాహ్ ఆజ్ఞా ప్రకారం రుజువు అవుతునాయి , అల్లాహ్ ఆదేశం:

﴿ قَدْ كَانَتْ لَكُمْ أُسْوَةٌ حَسَنَةٌ فِيٓ إِبْرَٰهِيمَ وَٱلَّذِينَ مَعَهُۥٓ إِذْ قَالُوا۟ لِقَوْمِهِمْ إِنَّا بُرَءَٰٓؤُا۟ مِنكُمْ وَمِمَّا تَعْبُدُونَ مِن دُونِ ٱللَّهِ كَفَرْنَا بِكُمْ وَبَدَا بَيْنَنَا وَبَيْنَكُمُ ٱلْعَدَٰوَةُ وَٱلْبَغْضَآءُ أَبَدًا حَتَّىٰ تُؤْمِنُوا۟ بِٱللَّهِ وَحْدَهُۥٓ ﴾

ఓ ముస్లిములారా!) మీకు ఇబ్రాహీములోనూ, అతని వెంట నున్న వారిలోనూ అత్యుత్తమమైన ఆదర్శం ఉంది. వారంతా తమ జాతి వారితో స్పష్టంగా ఇలా చెప్పేశారు: "మీతోనూ, అల్లాహ్‌ను వదలి మీరు పూజించే వారందరితోనూ మాకెలాంటి సంబంధం లేదు. మేము మిమ్మల్ని (మీ మిథ్యా విశ్వాసాలను) తిరస్కరిస్తు న్నాము. ఒకే ఒక్కడైన అల్లాహ్‌ను మీరు విశ్వసించనంతవరకూ మాకూ - మీకూ మధ్య శాశ్వతంగ విరోధం, వైషమ్యం ఏర్పడి నట్లే.(అల్ ముమ్ తహిన:4)

ఈ వాక్యం ద్వారా మూడు విషయాలు స్పష్టమవుతున్నాయి: అవిశ్వాసులతో సంబంధం లేకపోవడం వ్యక్తం చేయడం, వాళ్ల ఆచరణ, షిర్క్ కి పాల్పడటం నుంచి సంబంధం లేదు అని వ్యక్తం చేయటము మరియు వాళ్ళ పట్ల కోపము ద్వేషము స్పష్టం చేయటము.

ఇక మిగిలిన మాట వాళ్ళ (అసత్య ధర్మాల దేవుళ్ళ)ఆరాధన అసత్యం అనే విషయం కలిగి ఉండటం అంటే ఇది ఈ వాక్యం ద్వారా స్పష్టం అవుతుంది ఎందుకంటే అవి అసత్య ధర్మము అని మనం విశ్వసించనంతవరకు పైగా పేరుకుబడిన మూడు విషయాలు ఉనికిలోకి రావు.

ఇక అబద్ధపు ఆరాధ్యుల ఆరాధనను తిరస్కరించటము ఇంకా వాళ్లకు సంబంధం తెంచుకోవడానికి ఈ వాక్యం మనకు ఆధారము, ఇందులో ప్రవక్త ఇబ్రహీం తమ జాతి వారిని ఉద్దేశించి అంటున్నారు:

﴿ وَأَعْتَزِلُكُمْ وَمَا تَدْعُونَ مِن دُونِ ٱللَّهِ وَأَدْعُوا۟ رَبِّى عَسَىٰٓ أَلَّآ أَكُونَ بِدُعَآءِ رَبِّى شَقِيًّا ﴿٤٨﴾ ﴾

నేను మిమ్మల్నీ, అల్లాహ్‌ను విడిచి మీరు మొరపెట్టుకునే వారందరినీ వదలి పోతున్నాను. కేవలం నా ప్రభువును మాత్రమే వేడుకుంటాను. నా ప్రభువుని వేడుకుని విఫలుణ్ణి కానన్న నమ్మకం నాకుంది" అని (ఇబ్రాహీం) చెప్పాడు. (మర్యమ్:48)

అవిశ్వాసం నుండి సంబంధం తెంచుకోవడం అన్ని శరీర అవయవాల ద్వారా వ్యక్తీకరించబడుతుంది .

పై వాక్యంలో ఒక సూక్ష్మమైన విషయం దాగి ఉంది, అదేమిటంటే కుఫ్ర్ తో సంబంధం తెంచడం హృదయము, నాలుక, మరియు శరీర అవయవాల ద్వారా స్పష్టమవుతుంది, హృదయం నుంచి సంబంధం తెంచటం అంటే వాళ్లతో ద్వేషము మరియు వాళ్ళు అవిశ్వాసులు అన్న నమ్మకం కలిగి ఉండటం తోనే స్పష్టమవుతుంది , ఎలాగైతే ఖుర్ఆన్ వాక్యంలో బోధించబడింది: ﴿كفرنا بكم﴾ .నోటి నుంచి సంబంధం తెంచడం అనేది ప్రవక్త ఇబ్రాహీం వారి మాట ద్వారా స్పష్టమవుతుందిఆయన తమ జాతి వారు ముందు ఈ విధంగా ప్రకటించారు “ كفرنا بكم” మరియు శరీర అవయవాల నుంచి సంబంధం తెంచటం ఈ వాక్యం ద్వారా మనకు స్పష్టమవుతుంది:

﴿ وَأَعۡتَزِلُكُمۡ وَمَا تَدۡعُونَ مِن دُونِ ٱللَّهِ ﴾

నేను మిమ్మల్నీ, అల్లాహ్‌ను విడిచి మీరు మొరపెట్టుకునే వారందరినీ వదలి పోతున్నాను. (మర్యమ్:48)

ప్రతి రకమైన కుఫ్ర్ నుంచి సంబంధం తెంచడమనేది జరుగుతుంది , కేవలము ఆరాధన విషయం షీర్క్ నుంచి సంబంధం తెంచుకోవడం మాత్రమే కదా.

అల్లాహ్ దాసులారా: తాగూత్ నుంచి సంబంధం తెంచడం అనేది కేవలం ఆరాధన విషయంలో మాత్రం అంకితం కాదు, షీర్క్ మరియు కుఫ్ర్ లోని అన్ని రకాలలో ఇది వర్తిస్తుంది. ఉదాహరణకు : అల్లాహ్ ను లోపాలు ఆపాదించుటము లేదా ధర్మాన్ని

ఎగతాలి చేయటము లేదా సహబాలను తిట్టటం లేదా మాతృమూర్తిలపై నింద మోపటము లేదా జిబ్రయిల్ వారు దౌత్య విషయంలో దగా, మోసం చేశాడని అనుమానించటము, లేదా యూద మతం క్రైస్తవ మతం బౌద్ధమతం ఇవన్నీ సత్యమే అని భావించడం, లేదా ఇలాంటి అవిశ్వాస చర్యలకు పాల్పడితే ఆ వ్యక్తి కాఫిర్ అవ్వటంలో ఎటువంటి సందేహం లేదు.

అల్లాహ్ దాసులారా : ఇప్పుడు దాక వివరించిన విషయాల ప్రకారం తౌహీద్ మరియు దాని వ్యతిరేకము అయిన షీర్క్ వివరణ స్పష్టం అయింది, తౌహీద్ విషయంలో పరస్పర ప్రేమ మరియు సంబంధాలు దాని యొక్క అర్థము స్పష్టమైనది , తౌహీద్ కి వ్యతిరేకమైన షిర్క్ నుంచి సంబంధం తెంచుకోవడం అనే విషయము అర్థం అయింది , దానిని తెలుసుకోవడం వల్ల హృదయము రుజు మార్గంపై నిలకడగా, స్థిరంగా ఉంటుంది, ఎందుకంటే ప్రతి వస్తువు యొక్క విలువ దాని వ్యతిరేకం ద్వారానే తెలుస్తోంది. కవి అంటున్నాడు :

وبضِدها تتبين الأشياء فالضِّد يظهر حسنه الضد

వ్యతిరేకం అనే పదానికి అందము దాని వ్యతిరేకంతోనే స్పష్టమవుతుంది, మరియు వస్తువులు తమ వ్యతిరేకతతోనే అర్థమవుతాయి.

కనుక ఏ వ్యక్తి అయితే షిర్క్ తెలియదో అతనికి తౌహీద్ కూడా తెలియదు , మరియు ఎవరైతే షిర్క్ నుంచి సంబంధం తెంచుకోడో అతను తౌహీద్ ని ఆచరణలోకి తీసుకురాలేదు.

అల్లాహ్ నాపై మరియు మీపై ఖుర్ఆన్ యొక్క శుభాలను అనుగ్రహించు గాక ,మనందరికీ వివేకంతో, హితోపదేశంతో కూడిన ఖురాన్ వాక్యాలు నుంచి లాభం చేకూర్చు గాక, నేను ఇంతటితో నా మాటను ముగిస్తూ అల్లాహ్ తో మనందరి క్షమాపణ కొరకు ప్రార్థిస్తున్నాను, మరియు మీరు కూడా అల్లాహ్ తో క్షమాపణ కోరండి, నిస్సందేహంగా ఆయన క్షమించేవాడు మరియు అమిత దయామయుడు.

రెండవ ఖుత్బా

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

అల్లాహ్ దాసులారా: అల్లాహ్ భీతి కలిగి ఉండండి మరియు గుర్తుంచుకోండి ఏ వ్యక్తి అయితే ఒక ముష్రీకును కాఫిర్ భావించడంలో సందేహ పడతాడో అతను కూడా ఆ ముష్రిక్ మాదిరిగానే అవుతాడు . ఉదాహరణకు : ఒక వ్యక్తి ఇలా అంటే: నాకు తెలీదు యూదుడు కాఫీరో కాదో) లేక ఇలా అన్న (నాకు తెలీదు క్రైస్తవులు కాపీర్లు లేక కాదో,) లేదా ఇలా అన్న (నాకు తెలీదు అల్లాహ్ను కాకుండా ఇతరులను మొరపెట్టుకునేవారు ముస్లిమా కాదో) లేదా ఇలా చెప్పినా (నాకు తెలీదు ఫిరోన్ కాఫీరా కాదా అనేది) ఇలా చెప్పిన వ్యక్తి కూడా కాఫీరే ఇలా చెప్పటానికి కారణం ఏమిటంటే ఆ వ్యక్తి కుఫ్ర్ అనేది స్వతహాగా సత్యమా, అసత్యమా?అనే విషయంలో సందేహ పడి ఉన్నాడు, కనుక అతను ఖచ్చితంగా ప్రకటించట్లేదు మరియు తాగూత్ ను (మిద్య దైవారాధనను) కూడా తిరస్కరించట్లేదు. ఇక చూడబోతే అల్లాహ్ ఈ విషయాన్ని ఖురాన్లో స్పష్టంగా వివరించేశారు , అదేమిటంటే అవిశ్వాసం అసత్యమని, అబద్ధమని. ఇది ఇలా స్పష్టమైనప్పటికీ కూడా దీంట్లో సందేహం కలిగి ఉంటే అతను ఖుర్ఆన్ లో వివరించబడిన ఆజ్ఞలను విశ్వసించట్లేదు.

ఇంకో విషయం ఏమనగా ఇలా సందేహపడేవాడికీ ఇస్లాంకి సంబంధించి ఏ అవగాహన లేదు, ఒకవేళ ఇస్లాం ధర్మం పట్ల అవగాహన ఉంటే అతని ముందు కుఫ్ర్ (ఇస్లాంకి వ్యతిరేకమైనది) స్పష్టమయ్యేది, మరి ఎవరికైతే ఇస్లాం పట్ల అవగాహన లేదో అతను ముస్లిం అని ఎలా అనబడతాడడు!

షేక్ సులేమాన్(1) బిన్ అబ్దుల్లా బిన్ ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహ్హాబ్ రహీమహుల్లాహ్ తమ పుస్తకం " ఔసఖు ఉరల్ ఇమాన్ " లో అంటున్నారు: ఒకవేళ అతను వాళ్ళ కుఫ్ర్ విషయంలో సందేహపడిన లేదా వాళ్ళ కుఫ్ర్ కు సంబంధించి అవగాహన లేకపోయినా అలాంటి సమయంలో ఆ వ్యక్తి ముందు ఖుర్ఆన్ మరియు హదీస్ ఆధారాలు వివరించాలి , దానివల్ల వాళ్ళ కుఫర్ (అవిశ్వాసం) స్పష్టమవుతుంది , దీని తర్వాత కూడా ఒకవేళ అతను వాళ్ళ కుఫ్ర్ విషయంలో సందేహంపడిన లేదా సంకోచంలో ఉన్నా ఆ వ్యక్తి కాఫీరే , ఎందుకంటే ఏ వ్యక్తి అయితే ఒక కాఫీర్ యొక్క

కుఫ్ర్ విషయంలో సందేహం పడితే అతను కూడా కాఫిరే, ఈ విషయంలో ఉలమాలందరు ఏకీభవించి ఉన్నారు .

ఎవరైతే అవిశ్వాసుల ధర్మాన్ని మతాన్ని సరైనదిగా భావిస్తాడో ప్రకటిస్తాడో అలాంటి వ్యక్తి గురించి షరియత్ ఏం ప్రకటిస్తుంది?.

అల్లాహ్ దాసులారా: ఎవరైతే అవిశ్వాసుల మతం సరైనదిగా ప్రకటించాడో అతను వాళ్ళ కన్నా ఎక్కువగా మార్గభ్రష్టత్వానికి లోనై ఉన్నాడు. ఎందుకంటే వాళ్ళ మతం అసత్యం అన్న విషయంలో సందేహానికి లోనై ఉన్నాడు, అతని కుఫ్ర్ (అవిశ్వాసం) అవిశ్వాసికన్నా ఎక్కువే, దీని వాస్తవం ఏమిటంటే ఎవరైతే కఫ్ర్ నీ సత్యంగా ప్రకటిస్తున్నాడో , అతడు ఇస్లాం ధర్మాన్ని అసత్యమని ప్రకటించినట్టే, అతను అసత్య ధర్మం కొరకు పోరాడినట్టే, దాని ప్రచారం చేస్తూ, దానిని సహకరించినట్టే, అవిశ్వాస ధర్మాన్ని ప్రచారం చేయటానికి విశాలమైన మైదానంలో సిద్ధమైనట్టే. (అల్లాహ్ మనందర్నీ కాపాడు గాక) ఉదాహరణకు: ఒక వ్యక్తి ఇస్లాం కి వ్యతిరేకంగా విశ్వాసాన్ని(నమ్మకాన్ని) కలిగి ఉండి, దానిని సరైనదిగా భావిస్తున్నాడో ఎలాగైతే యూద మతం క్రైస్తవ మతం, సోషలిజం, సెక్యూలిరిజం లాంటివి, వీళ్ళందర్నీ సత్యమని భావించి లేదా ఈ ధర్మాలన్నీ ఒకటే అన్నా భ్రమలో దాని వైపుకు ఆహ్వానించిన ,ప్రచారం చేసిన ,దావత్ ఇచ్చిన, ఉదాహరణకు : యూద మతం క్రైస్తవ మతం మరియు ఇస్లాం ధర్మం ఇవన్నీ ఇబ్రహీం అలై హిస్ సలాం వారి ధర్మమే అని ప్రచారం చేయడం, మరియు అధర్మ వాక్యాల ద్వారా ప్రజలను సందేహంలో, సంకోచంలో పడి వేయటము ఇంకా యూదులు, క్రైస్తవులు మోసా మరియు ఈసా ప్రవక్త వారి యొక్క అనుయాయులే అని ప్రచారం చేయటం, ఇవన్నీ సత్యసత్యాలను తాలు మేలు చేయడమే. ఎందుకంటే అల్లాహ్ ఇస్లాం ద్వారా మిగతా ధర్మాలన్నిటిని రద్దు చేశారు, ఒకవేళ మూసా మరియు ఈసా ప్రవక్తలు బ్రతికి ఉన్నా , వాళ్లు సత్య ధర్మంపై స్థిరంగా ఉన్నప్పటికీ వాళ్లు కూడా ఇస్లాం ధర్మాన్నే అవలంబిస్తారు. కానీ ఇప్పుడున్న పరిస్థితి ఏమిటంటే వాళ్ళు తెచ్చిన ధర్మాన్ని తాలు మేలు చేశారు మార్పిడి

చేశారు, అవి తమ అసలైన రూపంలో లేవు, కనుక తౌరాత్ను కోల్పోయిన తర్వాత మూస వారి ధర్మంలో వక్రీకరణ జరిగింది, మరియు యూదులు ఉజైర్ ప్రవక్తను ఆరాధించడం మొదలుపెట్టారు, ఇంకా ఆయన అల్లాహ్ కుమారుడని చెప్పటం మొదలుపెట్టారు. ప్రవక్త ఈసా వారిని అల్లాహ్ ఆకాశం వైపుకు ఆరోహణ చేసుకున్న తర్వాత ఆయన తీసుకొచ్చిన ధర్మంలో కూడా వక్రీకరణ మొదలై ఆయన అనుయాయులు సిలువను ఆరాధించడం మొదలుపెట్టారు, ఇక ఆయన అల్లాహ్ కుమారుడని , అల్లాహ్ ముగ్గురు దేవుళ్లలో ఒక్కడు అని చెప్పటం మొదలెట్టారు. ఇవన్నీ తెలిసినప్పటికీ కూడా యూద మతం క్రైస్తవ మతం ఇస్లాం ధర్మం మూడు ఒకటే అని చెప్పటం సమంజసమేనా? ఆ ధర్మాల ద్వారా అల్లాహ్ ను ఆరాధించడం అనేది సమంజసమేనా? కాదు ! ఎన్నటికీ సరైనది కాదు అల్లాహ్ ఈ విధంగా సెలవిస్తున్నారు:

﴿ يَٰٓأَهۡلَ ٱلۡكِتَٰبِ قَدۡ جَآءَكُمۡ رَسُولُنَا يُبَيِّنُ لَكُمۡ كَثِيرٗا مِّمَّا كُنتُمۡ تُخۡفُونَ مِنَ ٱلۡكِتَٰبِ وَيَعۡفُواْ عَن كَثِيرٖۚ قَدۡ جَآءَكُم مِّنَ ٱللَّهِ نُورٞ وَكِتَٰبٞ مُّبِينٞ ١٥ ﴾

ఓ గ్రంథవహులారా! మీ వద్దకు మా ప్రవక్త (సఅసం) వచ్చేశాడు. మీరు కప్పిపుచ్చుతూ ఉండిన గ్రంథంలోని ఎన్నో విషయాలను అతను మీ ముందు విపులీకరిస్తున్నాడు. మరెన్నో విషయాలను ఉపేక్షిస్తున్నాడు. అల్లాహ్ తరపు నుంచి మీ వద్దకు జ్యోతి వచ్చేసింది. అంటే, స్పష్టమైన గ్రంథం వచ్చేసింది.(అల్ మాయిదా:15) మరో చోట ఇలా సెలెవిచ్చారు :

﴿ يَٰٓأَهۡلَ ٱلۡكِتَٰبِ قَدۡ جَآءَكُمۡ رَسُولُنَا يُبَيِّنُ لَكُمۡ عَلَىٰ فَتۡرَةٖ مِّنَ ٱلرُّسُلِ أَن تَقُولُواْ مَا جَآءَنَا مِنۢ بَشِيرٖ وَلَا نَذِيرٖۖ فَقَدۡ جَآءَكُم بَشِيرٞ وَنَذِيرٞۗ وَٱللَّهُ عَلَىٰ كُلِّ شَيۡءٖ قَدِيرٞ ١٩ ﴾

గ్రంథవహులారా! ప్రవక్తల ఆగమన క్రమంలో విరామం తర్వాత మా ప్రవక్త మీ వద్దకు వచ్చేశాడు. అతను మీకు స్పష్టంగా విడమరచి చెబుతున్నాడు. మా వద్దకు శుభవార్త అందించేవాడు, భయపెట్టేవాడు ఎవరూ రాలేదన్న మాట మీరు అనకుండా ఉండేందుకుగాను (ఈ ఏర్పాటు జరిగింది).

అందుకే ఇప్పుడు నిజంగా శుభవార్త వినిపించేవాడు, భయపెట్టేవాడు మీ వద్దకు వచ్చేశాడు. అల్లాహ్ అన్నింటిపై అధికారం కలవాడు . (అల్ మాయిదా: 19) ఇంకో చోట ఇలా ఆజ్ఞాపించారు :

﴿ وَمَن يَبْتَغِ غَيْرَ ٱلْإِسْلَٰمِ دِينًا فَلَن يُقْبَلَ مِنْهُ وَهُوَ فِى ٱلْءَاخِرَةِ مِنَ ٱلْخَٰسِرِينَ ﴿٨٥﴾ ﴾

ఎవరయినా ఇస్లాంను కాకుండా మరో ధర్మాన్ని అన్వేషిస్తే అతని ధర్మం స్వీకరించబడదు. అలాంటి వ్యక్తి పరలోకంలో నష్టపోయినవారిలో చేరిపోతాడు . (ఆలే ఇమ్రాన్: 85)

చివరి సారాంశం ఏమిటంటే ఏ వ్యక్తి అయితే అవిశ్వాసుల ధర్మాన్ని(యూధ మతం క్రైస్తవ మతం) సత్యమని ప్రకటించడో అతను కూడా కాఫిరే. అల్లాహ్ శరణం

రవాఫిజ్ (మార్గభ్రష్ట లైన వర్గం) వైపుకు ఆహ్వానము, ముష్రికుల ధర్మాన్ని ఉత్తమమైనదిగా ఖరారు చేయడంలోనే భాగం .

ఇదేవిధంగా రవాఫీజ్ల విశ్వాసుల వైపుకు ఆహ్వానించడం కూడా వాళ్ల మాదిరిగా అయినట్టే, వాళ్లలో చేరిపోయినట్టే. రవాఫీజ్ల మతం : సమాధుల ఆరాధన, ఆలె బైత్ (ప్రవక్త గారి ఇంటి వాళ్ళను ఆరాధించే వాళ్ళు) ప్రవక్త గారి సున్నత్ తిరస్కారులు, సహాబాలను కాఫిర్లు చెప్పేవాళ్లు , దైవదూతల నాయకుడైన జిబ్రయిల్ అమీన్ ను మరియు ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని అవమానించినవారు, ఖుర్ ఆన్ మరియు ప్రవక్త గారి దౌత్యాన్ని అవమానించేవారు. ఇలాంటి విశ్వాసాలు కలిగి ఉన్న రవాఫీదుల వైపుకు దావత్ ఇవ్వటము వాళ్ళ విశ్వాసాలను అందంగా అలంకరించి ప్రకటించేవాళ్లు వీళ్ళలోనే తప్ప మరెవరో కాదు, అందుకే అతను స్వీకరించలేదు అయినప్పటికీ కూడా వాళ్ళలాగా అవిశ్వాసియే , ఎందుకంటే అతను కుఫ్ర్ మరియు కపటాన్ని సత్యమే అని , సరైనదే అని భావించాడు కాబట్టి. అల్లాహ్ మనందరినీ దాన్నుంచి కాపాడుగాక

ప్రసంగం ముగింపు

అల్లాహ్ దాసులారా! తౌహీద్ మరియు దాని వ్యతిరేకాన్ని (షిర్క్) అర్థం చేసుకోవడానికి, దానికి పాల్పడకుండా జాగ్రత్త పడడానికి ఇది చాలా ఉత్తమమైన సందర్భం. ముస్లింలు ముష్రిక్లను అవిశ్వాసులనీ (కాఫిర్) భావించీ, వాళ్ళ కుఫర్లో సందేహం పడకుండా వాళ్ల మతాన్ని సరైనదిగా భావించకుండా జాగ్రత్త పడటం తప్పనిసరి, ఈ మూడు విషయాలు ఇస్లాం నుంచి బహిష్కరించేవి, ప్రతి ముస్లిం పై తప్పనిసరి ఏమిటంటే ఏ వ్యక్తి అయితే అల్లాహ్ మరియు ప్రవక్త కాఫీరని నిర్ధారించారో అతని కుఫ్ర్ లో నమ్మకం కలిగి, హృదయంలో ఎటువంటి సంకోచము సందేహం లేకుండా నమ్మాలి. (ఇది ప్రతి ముస్లిం పై తప్పనిసరి)

అల్లాహ్ ప్రజలందరికీ తౌహీద్ పై జీవితాంతం స్థిరంగా ఉండే భాగ్యాన్ని ప్రసాదించుగాక , ఎందుకంటే ఏ వ్యక్తి అయితే షరియత్ ప్రకారం జీవితాన్ని గడుపుతాడో, స్థిరంగా ఉంటాడో అతనికి తౌహీద్ పైనే మరణం లభిస్తుంది. అలాంటి వ్యక్తి ఎటువంటి ప్రశ్నోత్తరాలు లెక్క లేకుండా స్వర్గంలో ప్రవేశిస్తాడు .

మీరు తెలుసుకోవాల్సిన విషయం ఏమిటంటే అల్లాహ్ మిమల్ని పెద్ద పనినీ ఆదేశించాడు . అల్లాహ్ ఆదేశం:

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి. (అల్ అహ్ జాబ్:56)

ఓ అల్లాహ్ మాకు ప్రపంచంలో మేలును ,పుణ్యాన్ని పరలోకంలో సాఫల్యాన్ని ప్రసాదించు, మరియు నరక శిక్షల నుండి మమ్ములను కాపాడు.

سُبۡحَٰنَ رَبِّكَ رَبِّ ٱلۡعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلۡمُرۡسَلِينَ وَٱلۡحَمۡدُ لِلَّهِ رَبِّ ٱلۡعَٰلَمِين

అంశము : మూడవ బహిష్కరణ

ఎవరైతే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి పద్ధతి కాకుండా వేరే వాళ్ళ పద్ధతి ప్రవక్త పద్ధతి కన్నా ఉత్తమమైనదిగా భావిస్తే అతను కుఫ్ర్ కి పాల్పడినట్టే, ఇదేవిధంగా ఏ వ్యక్తి అయితే అల్లాహ్ ఆజ్ఞా ,తీర్పు కాకుండా వేరే వాళ్ళ ఆజ్ఞ, తీర్పు ఉత్తమమైనది అని భావిస్తే అతను కూడా అవిశ్వాసి అయినట్టే (ఎలాగంటే కొందరు మిధ్య దైవాల నిర్ణయాలను మరియు సొంత సృష్టించుకున్న చట్టాలను అల్లాహ్ తీర్మానం, ఆజ్ఞకన్నా ఉత్తమంగా భావిస్తున్నారు)

ప్రధమ ఖుత్బా:

إِنَّ الْحَمْدَ لِلَّهِ، نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللَّهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وسَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللَّهُ فَلَا مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلَا هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لَا إله إِلَّا اللَّهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ.

స్తోత్రాలు,మరియు దరూద్ తరువాత :

ప్రవక్త గారి పద్ధతి అందరికన్నా గొప్పది మరియు సంపూర్ణమైన పద్ధతి.

అల్లాహ్ దాసులారా! అల్లాహ్ భీతి కలిగి ఉండండి , ఆయనను గౌరవించండి, ఆయన ఆజ్ఞ పాలన చేయండి, ఆయన ఆజ్ఞను తిరస్కరించకండి, ఇంకా గుర్తుంచుకోండి మొహమ్మద్ రసూల్(ముహమ్మద్ వారిని ప్రవక్త గా స్వీకరిస్తున్నాను) అనే ఈ ప్రవచనానికి సాక్ష్యం ఇవ్వటం అంటే ప్రవక్త వారి పద్ధతి అన్ని పద్ధతిలో కల్లా ఉత్తమైనది , అన్నిటికల్లా సంపూర్ణమైనది అని ప్రకటించడం. ఏ పద్ధతినైతే ప్రవక్త వారు అఖీదాలో (విశ్వశాల్లో) ఆరాధనలో , వ్యవహారాలలో, నైతికతల్లో ,

నిర్ణయాల్లో ,రాజకీయాల్లో ప్రతి దాంట్లో ప్రవక్త వారు ఆచరించి చూపించారు దీని ప్రస్తావన ఖురాన్ మరియు ప్రామాణికమైన హదీసుల ద్వారా వివరించబడినదో.

అల్లాహ్ దాసులారా! ప్రవక్త గారి పద్ధతి అన్నిట్లో కల్లా ఉత్తమమైనది, ఎందుకంటే ప్రవక్త వారు కూడా అల్లాహ్ తరపు నుంచి పొందిన పద్ధతి ఇది , మరియు ప్రవక్త గారి ఈ పద్ధతి జీవితం యొక్క ప్రతి రంగంలో ఆవరించి ఉన్నది, ఆరాధనలో, నైతికల్లో, రాజకీయంగా ,నిర్ణయాలు తీసుకునే విషయంలో, సామాజికంగా , విద్యాపరంగా, మొదలైనవి ప్రతిరంగము ఇందులో భాగమే, ప్రవక్త గారి పద్ధతే ఉత్తమైనది అనడానికి అల్లాహ్ చెప్పిన ఈ మాట ఆధారము:

﴿ لَّقَدۡ كَانَ لَكُمۡ فِي رَسُولِ ٱللَّهِ أُسۡوَةٌ حَسَنَةٌ ﴾

నిశ్చయంగా దైవప్రవక్తలో మీ కొరకు **అత్యుత్తమ ఆదర్శం** ఉంది. (అల్ అహ్ జాబ్: 21)

ప్రవక్త వారు తమ ప్రసంగంలో ఇలా ప్రవచించేవార అన్నిటి కన్నా ఉత్తమమైన మాట అల్లాహ్ గ్రంధం మరియు ఉత్తమైన పద్ధతి మొహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిది.

అఖీదా విషయంలో అన్నిటికన్నా ఉత్తమమైన విధానం ప్రవక్త వారిది.

అల్లాహ్ దాసులారా! మహా ప్రవక్త వారి జీవిత చరిత్రను పరిశీలించిన తర్వాత అర్థమవుతున్న విషయం ఏమిటంటే: ప్రవక్త గారి విధానమే అన్నిటికన్నా ఉత్తమైనది, ఎందుకంటే అఖీదా (విశ్వాస) రంగంలో ప్రవక్త గారు బోధించిన అధ్యాయాలు మరియు సమస్యలు ఉన్నాయో , అవి అల్లాహ్ పట్ల విశ్వాసము, దైవదూత పట్ల, గ్రంథాల పట్ల, ప్రవక్తల పట్ల, మరణాంతర జీవితం మరియు తలరాత విషయంలో మానవ జీవితానికి అవసరం ఉన్న అన్ని విషయాలు బోధించబడ్డాయి . ఈ

విశ్వాసము గతించిన ప్రవక్తల విశ్వాసాన్ని సమర్థిస్తుంది మరియు అందులో మార్పులు చేర్పులు చేయకుండా నివారిస్తుంది.

ఆరాధన విషయంలో ప్రవక్త గారి పద్ధతే అత్యుత్తమైనది.

ఆరాధన విషయంలో ప్రవక్త వారి పద్ధతి అతి ఉత్తమమైనది ఇందులో ఎటువంటి హెచ్చు తేగ్గులు లేవు ఇందులో సన్యాసత్వం లేదు ఇందులొ సోమరితనం లేదు దైవప్రవక్త సల్లలాహు అలైహి వ సల్లం వారు ఇలా అన్నారు : నిస్సందేహంగా ఇస్లాం ధర్మం చాలా సులువైనది మరి ఎవరైతే ఈ ధర్మంలో కాఠిన్యతను ప్రదర్శిస్తాడో ధర్మం అతనిపై ఆవరిస్తుంది, అందువలనే మధ్యమార్గాన్ని అవలంబించాలి మరియు అందులోనే సంతోషంగా ఉండండి. (సహీహ్ బుఖారి / అబూహురేరహ్ వారి ఉల్లేఖనం)

దైవ ప్రవక్త వారు ఆరాధనలో అలసిపోయిన తమ యొక్క సహచరున్ని ఇలా అన్నారు: నీ శరీరం పై కూడా నీ హక్కు ఉన్నది, మరొక సహచరుడు నేను మాంసం తినను అని , మరొకరు నేను స్త్రీల నుంచి దూరంగా ఉంటానని ఇక పెళ్లి చేసుకోను అన్నప్పుడు, మూడో వ్యక్తి నేను ఎల్లప్పుడు ఉపవాసాలు పాటిస్తూనే ఉంటాను, మరొకరు నేను రాత్రంతా నమాజులు చదువుతూనే ఉంటాను, నిద్రపోను అని చెప్తే వాళ్ళని ఉద్దేశించి దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు "నేను ఉపవాసం పాటిస్తాను మరి మానేస్తాను కూడా, నేను రాత్రిపూట నమాజ్ కూడా చదువుతాను మరియు నిద్రపోతాను, నేను వివాహం కూడా చేసుకుంటాను, మరియు ఏ వ్యక్తి అయితే నా సున్నత్ కి , పద్ధతి , (సాంప్రదాయానికి) విముఖుత చూపుతాడో అతను మాలో నుంచి కాడు అన్నారు. (ఈ హదీసును ఇమామ్ బుఖారి మరియు ముస్లిం వారు ఇదే పదాలతో అనస్ బిన్ మాలిక్ నుంచి ఉల్లెఖించారు)

నైతికత అధ్యాయంలో ప్రవక్త వారి పద్ధతి అతి ఉత్తమమైనది

నైతికత అధ్యాయంలో మనం చూస్తే దైవ ప్రవక్త వారు నైతికతలో సంపూర్ణమైన వారు, ఇందులో ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదు ఎందుకంటే అల్లాహ్ మీ

క్రమశిక్షణ మీ విద్య బోధన , బాధ్యతను తీసుకున్నాడు కాబట్టి, కనుక అల్లాహ్ స్వయంగా మీ అత్యున్నతమైన నైతికతల గురించి వివరించారు , అల్లాహ్ ఇలా అన్నారు:

﴿ وَإِنَّكَ لَعَلَىٰ خُلُقٍ عَظِيمٍ ۝٤ ﴾

ఇంకా, నీవు నైతికంగా అత్యున్నత స్థానంలో ఉన్నావు.(అల్ ఖలమ్;4)

ఇంటి వాళ్ళు పట్ల మీ అనుయాయుల పట్ల , ఇరుగుపొరుగు వాళ్ళ పట్ల ప్రవక్త గారి వ్యవహారం ఎలా ఉండేదో దానిని గమనిస్తే ప్రవక్త గారి నైతికత మనకు అర్థమవుతుంది, మీరు ఎల్లప్పుడూ చిరునవ్వుతో కలిసేవారు , క్షమాపణ మరియు దయతో మెలిగేవారు, చివరికి మిమ్మల్ని మాంసంలో విషం కలిపి ఇచ్చిన యూద స్త్రీని కూడా క్షమించేశారు, ఆ విషం ప్రభావము భరించారు, ప్రజల పట్ల దయతో మెలిగారు, చివరికి యుద్ధ సందర్భంలో కూడా శత్రువుల పట్ల దయ చూపారు, ఎవరైతే యుద్ధంలో పాల్గొనలేదో అతనిని చంపమాకండి అని ఆదేశించేవారు, వృద్ధులు ‘స్త్రీలు, పిల్లలు, మరియు ధన దోపిడి నుంచి ‘నమ్మక ద్రోహాన్ని నిషేధించేవారు (యుద్ధ ధనం పంచక ముందు చెప్పకుండా తీసుకోవడాన్ని నిషేధించేవారు, అల్లాహ్ ఆజ్ఞతో మీరే పంచేవారు) మరియు శవాల ముసల (కాళ్లు' చేతులు , చెవి కోసి ప్రతి కారం తీసుకోవడాన్ని) చేయటాన్ని నిషేధించేవారు, వాగ్దాన భంగం చేయటాన్ని మోసం చేయటాన్ని నిషేధించేవారు, ఖైదీలను ఎటువంటి పరిహారం లేకుండా విడుదల చేసేవారు, ఆ ఖైదీలలో కొందరిని ప్రతి కారం రీత్యా కొందరిని చంపేస్తే మరికొందరిని పరిహారం లేకుండా విడుదల చేసేవారు, మరికొందరిని విశ్వాసులను పరిహారం లేకుండా విడుదల చేసినందుకు విడుదల చేసేవారు, ఇదంతా మీరు కొన్ని కారణాలు సందర్భాలు వల్ల చేసేవారు.

అల్లాహ్ దాసులారా! మహా ప్రవక్త వారి ఉత్తమమైన నైతికతల గురించి తౌరాత్ మరియు ఇంజిల్ గ్రంథాలలో కూడా ప్రస్తావన ఉన్నది .

అతా బిన్ యసార్ ఉల్లేఖనం నేను అబ్దుల్లాహ్ బీన్ అమర్ ను కలిసి ఇలా అడిగాను: దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గురించి తౌరాత్లో ఏమి వివరించబడిందో నాకు చెప్పండి అని పరసించగా, దానికి ఆయన ఇలా జవాబు ఇచ్చారు" ఆయన గురించి ఖురాన్ లో ప్రస్తావించబడిన కొన్ని గుణగణాల వివరణ తవురాల్లో కూడా ఉన్నాయి, " నిశ్చయంగా మేము నిన్ను మానవజాతి పై సాక్షిగా పంపాము మరియు శుభవార్తలు ఇచ్చే వానిగా ఇతరులను హెచ్చరించే వానిగా , సామాన్యుల సంరక్షకునిగా చేసి పంపాను మరియు. నీవు నా దాసుడివి మరియు సందేశహరుడువి; నేను నిన్ను మూతవక్కిల్ (నమ్మదగినవాడు) అని పిలుస్తాను, నీవు దుష్ట స్వభావం కలిగిన వాడివి కాదు, చెడ్డవాడివి కాదు, నీవు రాతి మనసు కలిగిన వాడివి కూడా కావు, మరియు బజారులో కాలక్షేపం చేసే వాడివి కూడా కావు, నీవు అపకారానికి బదులు అపకారం చేయవు, కానీ క్షమిస్తావు మరియు మన్నిస్తావు. అల్లాహ్ నీ ద్వారా తలబిరుసుతనం వహించే ఓ జాతికి సన్మార్గం చూపిస్తాడు, చివరికి వాళ్ళు "లా ఇలాహ ఇల్లల్లాహ్" పలికే వరకు మరియు వారు సత్యాన్ని స్పష్టంగా చూడనంతవరకు, వినే వరకు, వాళ్ల హృదయాలు గమనించినంతవరకు నేను అతనికి మరణాన్ని ప్రసాదించను.(సహీహ్ బుఖారి)

వ్యవహారాల అధ్యాయంలో కూడా ప్రవక్త గారి పద్ధతి ఉత్తమమైనది

వ్యాపార వ్యవహారాల విషయంలో కూడా ప్రవక్త గారి పద్ధతి ప్రతి రంగంలోను ఆవరించి ఉన్నది, ఉదాహరణకు వ్యాపార లావాదేవీల విషయము ,వేతన విషయము, న్యాయవాదన విషయము, అప్పు తీసుకోవడం, ఇవ్వటం మొదలైనవి. అదేవిధంగా మీ జీవితము వ్యాపార రంగంలో ఉన్న అన్ని కోణాలను వివరిస్తుంది ‘ మరియు ఆర్థికంగా నష్టాలను వాటిల్లే విషయాలను కూడా వివరిస్తుంది, ఉదాహరణకు వడ్డీ ,మోసము ,లంచము మొదలైనవి. ఇబ్నుల్ ఖైయ్యిం రహిమహుహ్ వారు తమ పుస్తకము జాదుల్ మఆద్ లో దాదాపు 80 పేజీలలో ప్రవక్త గారి వ్యాపార నియమ నిబంధనలను పూర్తిగా వివరించారు.

రాజకీయ అధ్యాయంలో కూడా ప్రవక్త గారి పద్ధతి అతిఉత్తమమైనది.

రాజకీయపరంగా కూడా ప్రవక్త గారి పద్ధతి అతి ఉత్తమమైనది, సంపూర్ణమైనది. ధార్మిక విషయాలలో నిజాయితీగల వ్యక్తులతో మషూర చేసేవారు, మరి కొన్ని సందర్భాల్లో తమ భార్యలతో కూడా మష్వరా చేసేవారు , ఎలాగైతే బ్రదర్, ఖందఖ్, హుదేబియహ్ సందర్భాలలో చేశారు, ఈ మషోరలు మీకు సరైన నిర్ణయం తీసుకునే దానికి తోడ్పడేవి, మరియు విజయం ప్రాప్తమయ్యేది, అవిశ్వాసులతో శాంతి ఒప్పందం చేసుకునేవారు, వాళ్ళ రాయబారుల పట్ల దయతో, ఉత్తమ రీతిలో మెలిగేవారు, మీ వద్దకు వచ్చే అవిశ్వాసులకు పూర్తిగా శాంతిని కల్పించేవారు, తీరా వాళ్ళు తమ గమ్యానికి, నివాసానికి చేరేవారు, వాళ్లతో చేసిన వాగ్దానాలు , హామీలను నెరవేర్చేవారు, మీరు వాగ్దాన భంగం చేయరు, మోసం చేయరు అన్న విషయంలో ప్రఖ్యాతి పొంది ఉన్నారు, అవిశ్వాసులు మీ పట్ల ద్రోహం చేసినప్పటికీ మీరు అలా చేసేవారు కారు, యుద్ధ రంగంలో దౌర్జన్యానికి పాల్పడే వాళ్ళని కూడా క్షమించి వదిలేవారు, మక్కా విజయం సందర్భంలో మీరు మక్కా వాసులపై అధికారం పొందారు, ఎవరైతే మీతో యుద్ధాలు చేశారో , మిమ్మల్ని మీ సహాబాలను చిత్రహింసలు పెట్టారో , మక్కా నుంచి మిమ్మల్ని వెళ్లగొట్టారో అలాంటి వాళ్ళందరినీ ఆరోజు మీరు క్షమించి వదిలేసారు, తలచుకుంటే మీరు పూర్తి ప్రతీకారం తీర్చుకునే అధికారం మీకు ఉన్నది ‘మిమ్మల్ని నిందించే, ప్రశ్నించే వాడు కూడా లేడు.

తీర్పు ఇవ్వటము, నిర్ణయం తీసుకునే అధ్యాయంలో కూడా ప్రవక్త గారి పద్ధతి ఉత్తమమైనది.

తీర్పు ఇవ్వటము నిర్ణయం తీసుకునే విషయంలో ప్రవక్త గారి పద్ధతి అతి ఉత్తమమైనది , న్యాయపూరితమైనది, సంపూర్ణమైనది, ఇబ్నుల్ ఖైయిమ్ రహిమ హుల్లాహ్ వారు తమ పుస్తకము "జాదుల్ మఆద్ " లో దాదాపు ఐదు వందల(500) పేజీలలో అనేక అధ్యాయాలు నిర్మించి ప్రవక్త గారి తీర్మాణ , నిర్ణయాల పద్ధతులను వివరించారు.

వైద్య (చికిత్స) అధ్యాయములో కూడా ప్రవక్త గారి పద్ధతి అతి ఉత్తమమైనది.

వైద్య అధ్యాయంలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి పద్ధతి అతి ఉత్తమమైనది, సంపూర్ణమైనది కూడా, ఇబ్నుల్ ఖైయిం రహిమ హుల్లాహ్ వారు తమ పుస్తకం " జాదుల్ మఆద్" లో దాదాపు నాలుగు వందల (400) పేజీలలో ప్రవక్త వారు బోధించిన శరీర, గుండె వ్యాధులకు సంబంధించి చికిత్స మరియు దాని విధానాన్ని వివరించారు.

అల్లాహ్ దాసులారా! జ్ఞానం కలిగిన అనేక అవిశ్వాసులు ప్రవక్త గారి ఈ పద్ధతి గురించి సాక్ష్యం ఇచ్చారు, ఇది అతి ఉత్తమమైన పద్ధతి అని మరియు అనేకులు ఇస్లాం స్వీకరించారు ఎందుకంటే వాళ్లు సత్యాన్ని గ్రహించారు ఇలాంటి క్లుప్తమైన ఉత్తమమైన పద్ధతి ఒక మానవుడు తమ తరపునుంచి బోధించలేడు కానీ ప్రవక్త తప్ప, ఆయనకి అల్లాహ్ తరపునుంచి సహాయం అందుతుంది.

అల్లాహ్ దాసులారా! ప్రవక్త గారి పద్ధతి అతి ఉత్తమమైన పద్ధతి, ఉత్తమమైన ఆదర్శము ,సంపూర్ణమైన విధానము తెలుసుకోవడానికి ఇది లాభకరమైన సందర్భం. ఎవరైతే దీనిని అర్థం చేసుకుంటాడో అతని ముందు ప్రవక్త గారి పై ప్రేమ, ప్రవక్త గారి విధానాన్ని అనుసరించే , కాపాడే ద్వారాలు, మార్గాలు, తెరుచుకుంటాయి.

అల్లాహ్ నాపై మరియు మీపై ఖుర్:ఆన్ యొక్క శుభాలను అనుగ్రహించు గాక ,మనందరికీ వివేకంతో , హితోపదేశంతో కూడిన ఖురాన్ వాక్యాలు నుంచి లాభం చేకూర్చు గాక, నేను ఇంతటితో నా మాటను ముగిస్తూ అల్లాహ్ తో మనందరి క్షమాపణ కొరకు ప్రార్థిస్తున్నాను, మరియు మీరు కూడా అల్లాహ్ తో క్షమాపణ కోరండి, నిస్సందేహంగా ఆయన క్షమించేవాడు మరియు అమిత దయామయుడు.

రెండవ ఖుత్బా :

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

ప్రవక్త గారి పద్ధతి ప్రతి కాలము , ప్రతి చోట అనుకూలమైనది, తగినది

అల్లాహ్ దాసులారా! అల్లాహ్ భీతి కలిగి ఉండండి మరి గుర్తుంచుకోండి: ప్రవక్త గారి పద్ధతి ప్రతి కాలము, ప్రతి చోట అనుకూలమైనది తగినది, అది ఒక దృఢమైన వ్యవస్థ, అందులో ఎటువంటి మార్పు రాదు, ఎందుకంటే అది అల్లాహ్ తరపున అవతరింపబడే దైవవాని పై ఆధారపడి ఉన్నది, ఆ అల్లాహ్ కూడా తమ జ్ఞానములో, వివేకములో, కారుణ్యంలో సంపూర్ణమైన వాడు. ప్రజల కొరకు మేలు ప్రసాదించే విషయంలో సంపూర్ణమైన వాడు. ఆ పద్ధతినే ప్రవక్త దైవవాని ద్వారా ప్రజలకు చేరవేశారు, ఇదే అల్లాహ్ సవ్యమైన మార్గము మరియు మితవాద మతం(మధ్యగల) ధర్మము, ఈ ధర్మాన్నె అల్లాహ్ ప్రజల కొరకు ఇష్టపడ్డాడు, ఎన్నుకున్నాడు, ఇది తప్ప మరో ధర్మాన్ని ఇష్టపడలేదు, స్వీకరించడు.

ఎవరైతే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి పద్ధతి కాకుండా వేరే వాళ్ళ పద్ధతి ప్రవక్త పద్ధతి కన్నా ఉత్తమమైనదిగా భావిస్తే అతను కుఫ్రికి పాల్పడినట్టే, ఇదేవిధంగా ఏ వ్యక్తి అయితే అల్లాహ్ ఆజ్ఞా ,తీర్పు కాకుండా వేరే వాళ్ళ ఆజ్ఞ, తీర్పు ఉత్తమమైనది అని భావిస్తే అతను కూడా అవిశ్వాసి అయినట్టే(ఎలాగంటే కొందరు మిధ్య దైవాల నిర్ణయాలను మరియు సొంత సృష్టించుకున్న చట్టాలను అల్లాహ్ తీర్మానం, ఆజ్ఞకన్నా ఉత్తమంగా భావిస్తున్నారు)

ఇప్పుడు దాకా వివరించబడిన వివరణ ప్రకారం ఏ వ్యక్తి అయితే ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి పద్ధతి కాకుండా వేరే వాళ్ళ పద్ధతి ఉత్తమమైనది అని భావిస్తే, ప్రకటిస్తే అతను (కుఫ్ర్ కి పాల్పడినట్టే) అవిశ్వాసానికి పాల్పడినట్టే, ఎందుకంటే ఇలాంటి వ్యక్తి అల్లాహ్ ధర్మాన్ని, షరియత్ని అవమానించినట్టే, ఉదాహరణకు ఒక వ్యక్తి సెక్యులరిజం , లేబరిజం, ప్రజాస్వామ్యం లాంటి సృష్టించిన నియమాలను జీవిత విధానం కొరకు ఇస్లాం ధర్మం కన్నా ఉత్తమైనదిగా అని ప్రాధాన్యత ఇస్తే , లేదా మానవుడు సృష్టించిన నియమాలు షరియత్ కన్నా ఉత్తమైనది అని భావించిన ,విశ్వసించిన, లేదా 20 శతాబ్దంలో ఇస్లామీయ నియమాలు , వ్యవస్థ అనవసరము, తగినది కాదు అని నమ్మిన, లేదా ఇస్లామీయ వ్యవస్థ వెనకబడడానికి కారణమని భావిస్తున్న, లేదా ఇస్లామీయ వ్యవస్థను దాసుడు మరియు దైవానికి సంబంధించిన వ్యవస్థ అని జీవిత యొక్క అనేక కోణాల నుంచి

ఇస్లామియా షరియత్ ను తొలగించిన, లేదా దొంగ చేసిన వ్యక్తి ఒక చేతులు నరకటం, పెళ్లయిన వివాహితుడు వ్యభిచారినీ సంగ్సార్(రాళ్లతో కొట్టి చంపటం) ఇవన్నీ ప్రస్తుత కాలానికి సరైనది కాదు అని భావించటం, లేదా వ్యవహారాలలో మరియు శిక్షలు విధించే విషయంలో ఇస్లామియా ధర్మ ప్రకారం కాకుండా వేరే చట్ట ప్రకారం నిర్ణయాలు తీసుకోవచ్చు అని నమ్మకం కలిగి ఉన్న ఇలాంటి వ్యక్తి కుఫ్ర్ కి పాల్పడినట్టే (అవిశ్వాసి అయినట్టే) . ఎందుకంటే ఈ ఉద్దేశం వలన అతను దైవ నిర్ణయాలు కన్నా దాసుల నిర్ణయాలు మిన్న అని ప్రాధాన్య ఇచ్చాడు మరియు అజ్ఞానమైన నిర్ణయాలను అంగీకరించారు, ఇంకా అతను దైవేతరలను , వాళ్ల నిర్ణయాలను అల్లాహ్ మరియు ప్రవక్త నిర్ణయాల కన్నా ఉత్తమైనదిగా అంగీకరించాడు. ఇంకా ఏ విధంగా అయితే అల్లాహ్ తాగూత్ ని నిరాకరించి దానినీ కుఫ్ర్ (అవిశ్వాసం) అని ఆదేశించాడో అతను ప్రకారంగా ఆచరణ చేయట్లేదు:

﴿ فَمَن يَكۡفُرۡ بِٱلطَّٰغُوتِ وَيُؤۡمِنۢ بِٱللَّهِ فَقَدِ ٱسۡتَمۡسَكَ بِٱلۡعُرۡوَةِ ٱلۡوُثۡقَىٰ لَا ٱنفِصَامَ لَهَاۗ ﴾

కనుక ఎవరయితే అల్లాహ్ తప్ప వేరితర ఆరాధ్యులను (తాగూత్ను) తిరస్కరించి అల్లాహ్ను మాత్రమే విశ్వసిస్తారో వారు దృఢమైన కడియాన్ని పట్టుకున్నారు. అది ఎన్నటికీ తెగదు. (అల్ బఖర:256)

ఇంకా ఎవరైతే అల్లాహ్ హరాం గా చేసిన (నిషేధించిన)వాటిని హలాల్ చేసుకుంటాడో అతను అల్లాహ్ తో శత్రుత్వం పెట్టుకున్నటే, మరి అతను కాఫీర్ అయినట్టే(మజ్మో ఫతావ/ ఇబ్నే బాజ్)

అల్లాహ్ దాసులారా ! ఎవరైతే ప్రవక్తకు విధేయత చూపడో మరియు మీ నిర్ణయాల నుంచి విముఖత పాల్పడుతాడో అతను కపటుడు, విశ్వాసి కాదు, అల్లాహ్ ఆజ్ఞ ఎలా ఉన్నది:

﴿ وَإِذَا قِيلَ لَهُمْ تَعَالَوْا إِلَىٰ مَا أَنزَلَ ٱللَّهُ وَإِلَى ٱلرَّسُولِ رَأَيْتَ ٱلْمُنَٰفِقِينَ يَصُدُّونَ عَنكَ صُدُودًا ﴿٦١﴾ ﴾

"అల్లాహ్ అవతరింపజేసిన దాని వైపుకు, ప్రవక్త (సఅసం) వైపుకు రండి" అని వారితో అన్నప్పడల్లా, ఈ కపటులు నీ నుండి అయిష్టంగా ముఖం త్రిప్పుకుని పోవటాన్ని నీవు గమనిస్తావు.(అల్ నిసా: 61)

ఇబ్నే తైమియహ్ రహీమహుల్లా వారు అంటున్నారు:. ఏ వ్యక్తి అయితే ప్రవక్త విధేయత నుంచి విముఖత చూపుతాడో, మీ నిర్ణయాన్ని స్వీకరించడో అతను కపటుడు, విశ్వాసి కాలేడు అని అల్లాహ్ స్పష్టం చేసేసారు, విశ్వాసులంటేనే మేము విన్నాము ఆచరించాము అనే స్వభావం కలిగి ఉంటారు. ప్రవక్త వారి నిర్ణయాన్ని నిరాకరించి వేరే వాళ్ళ నిర్ణయాలను , పద్ధతిని స్వీకరించడం వలన కోరడం వలన విశ్వాసం వృధా అయిపోయింది మరియు కపటం స్పష్టమవుతుంది (అస్ సారిముల్ మస్లూల్/పేజీ38).

ప్రసంగం ముగింపు

అల్లాహ్ ప్రజలందరికీ తౌహీద్ పై జీవితాంతం స్థిరంగా ఉండే భాగ్యాన్ని ప్రసాదించుగాక , ఎందుకంటే ఏ వ్యక్తి అయితే షరియత్ ప్రకారం జీవితాన్ని గడుపుతాడో, స్థిరంగా ఉంటాడో అతనికి తౌహీద్ పైనే మరణం లభిస్తుంది. అలాంటి వ్యక్తి ఎటువంటి ప్రశ్నోత్తరాలు లెక్క లేకుండా స్వర్గంలో ప్రవేశిస్తాడు .

మీరు తెలుసుకోవాల్సిన విషయం ఏమిటంటే అల్లాహ్ మిమల్ని పెద్ద పనినీ ఆదేశించాడు . అల్లాహ్ ఆదేశం:

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيْهِ وَسَلِّمُواْ تَسْلِيمًا ﴿٥٦﴾ ﴾

నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి .(అల్ అహ్ జాబ్: 56)

ఓ అల్లాహ్ నీ దాసుడు మరియు నీ ప్రవక్త అయిన ముహమ్మద్ సల్లల్లాహు అలైహివ సల్లం పై నీ కారుణ్యాన్ని అవతరింపజేయి ఆయన ఖలీఫాలు, తాబయీనులను పూర్తి చిత్తశుద్ధి తో అనుసరించే వారిని ఇష్టపడు, ప్రేమించు.

ఓ అల్లాహ్ ఇస్లాం, ముస్లిములకు గౌరవ మర్యాదలు ప్రసాదించు, షిర్క్, ముష్రికులను అవమానబరుచు. నీవు నీ ధర్మమైన ఇస్లాంకు శత్రువులు ఎవరైతే ఉన్నారో వారిని సర్వ నాశనం చేయి మరియు ఏకేశ్వరోపాసకులకు నీ సహాయాన్ని అందించు, ఓ అల్లాహ్ మా దేశాలలో భద్రతను ప్రసాదించు,మా నేతల వ్యవహారాన్ని సరిదిద్దు, సన్మార్గం చూపే మరియు సన్మార్గము పై నడిచే వారిగా చేయి.

اللهم صل وسلم على عبدك ورسولك مُحَمَّد، وارض عن أصحابه الخلفاء، الأئمة الحنفاء، وارض عن التابعين ومن تبعهم بإحسان إلى يوم الدين

అంశము : ఇస్లాం నుంచి బహిష్కరించే నాల్గవ విషయము " ప్రవక్త గారు తెచ్చిన షరియత్ (ధర్మం)లో ఏ ఒక్క భాగాన్ని ద్వేషించట.

إِنَّ الْحَمْدَ لِلَّهِ، نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللَّهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وسَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللَّهُ فَلَا مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلَا هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لَا إله إِلَّا اللَّهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ.

ప్రధమ ఖుత్బా:

స్తోత్రాలు,మరియు దరూద్ తరువాత

ప్రవక్త గారి పద్ధతి అందరికన్నా గొప్పది మరియు సంపూర్ణమైన పద్ధతి.

అల్లాహ్ దాసులారా! అల్లాహ్ భీతి కలిగి ఉండి, ఆయనను గౌరవించండి, ఆయన మాటకు విధేయత చూపండి అవిధేయతకు పాల్పడమాకండి, గుర్తుంచుకోండి "లా ఇలాహ్ ఇల్లల్లాహ్ ముహమ్మదూర్ రసూ లుల్లాహ్ " (అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యుడు లేడు మరియు మొహమ్మద్ అల్లాహ్ ప్రవక్త' ఆయన దాసుడు) ప్రవచనము పట్టించిన తర్వాత(సాక్ష్యం ఇచ్చిన తర్వాత)ప్రవక్తను ప్రేమించుటము ఖచ్చితమవుతుంది, ఈ కలిమా పట్టించిన తర్వాత హృదయపూర్వకంగా ఆచరించడం అంటే ఇది ఒక సూచన, అల్లాహ్ ఈ విధంగా ఆదేశిస్తున్నారు:

﴿ قُلْ إِن كُنتُمْ تُحِبُّونَ ٱللَّهَ فَٱتَّبِعُونِى يُحْبِبْكُمُ ٱللَّهُ ﴾

ఓ ప్రవక్తా!) వారికి చెప్ప : మీకు నిజంగానే అల్లాహ్ పట్ల ప్రేమ ఉంటే మీరు నన్ను అనుసరించండి. (తత్ఫలితంగా) అల్లాహ్ మిమ్మల్ని ప్రేమిస్తాడు.(ఆలీ ఇమ్రాన్: 31)

అల్లాహ్ దాసులారా ఇస్లాం ధర్మం పట్ల సత్యమైన ప్రేమను కలిగి ఉన్న విశ్వాసులు ఎన్నటికీ ఇస్లామియా ఆదేశాలను ఆచరించే విషయంలో వెనకాడరు అల్లాహ్ మరియు ప్రవక్త గారి ప్రతి ఆజ్ఞను అనుసరిస్తూ ఉంటారుఅల్లాహ్ ఇలా సెలవిచ్చారు:

﴿ إِنَّمَا كَانَ قَوۡلَ ٱلۡمُؤۡمِنِينَ إِذَا دُعُوٓاْ إِلَى ٱللَّهِ وَرَسُولِهِۦ لِيَحۡكُمَ بَيۡنَهُمۡ أَن يَقُولُواْ سَمِعۡنَا وَأَطَعۡنَاۚ وَأُوْلَٰٓئِكَ هُمُ ٱلۡمُفۡلِحُونَ ٥١ وَمَن يُطِعِ ٱللَّهَ وَرَسُولَهُۥ وَيَخۡشَ ٱللَّهَ وَيَتَّقۡهِ فَأُوْلَٰٓئِكَ هُمُ ٱلۡفَآئِزُونَ ٥٢ ﴾

“అదే విశ్వసించినవారిని తమ మధ్యగల వివాదాలను పరిష్క రించటానికి అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త వద్దకు పిలిచి నప్పుడు, "మేము విన్నాము, శిరసావహించాము" అని వారు అంటారు. సాఫల్యం పొందేవారు వారే. ఎవరు అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకు విధేయత చూపుతారో, అల్లాహ్‌కు భయపడుతూ, ఆయన (శిక్షల) నుండి తమను కాపాడు కుంటారో వారే విజయం సాధించేవారు.(అల్ నూర్:51-52)

అల్లాహ్ తమ గ్రంథంలో తీసుకున్న నిర్ణయము, ఇచ్చిన ఆజ్ఞ పట్ల, విశ్వాసుల హృదయలలో ఎటువంటి సంకోచము ఉండదు , అసంతృప్తికి ఆస్కారమే కలగదు, దీనికి సంబంధించి అల్లాహ్ ఆజ్ఞ ఇలా ఉంది:

﴿ فَلَا وَرَبِّكَ لَا يُؤۡمِنُونَ حَتَّىٰ يُحَكِّمُوكَ فِيمَا شَجَرَ بَيۡنَهُمۡ ثُمَّ لَا يَجِدُواْ فِيٓ أَنفُسِهِمۡ حَرَجٗا مِّمَّا قَضَيۡتَ وَيُسَلِّمُواْ تَسۡلِيمٗا ٦٥ ﴾

కనుక (ఓ ప్రవక్తా!) నీ ప్రభువు తోడు! వారు తమ పరస్పర వివాదాలన్నింటిలో నిన్ను తీర్పరిగా చేసుకోనంతవరకూ తర్వాత నీవు వారి మధ్య చెప్పిన తీర్పుపట్ల వారు తమ మనసులలో ఎలాంటి సంకోచానికి అసంతృప్తికి ఆస్కారం ఇవ్వ కుండా మనస్ఫూర్తిగా శిరసావహించనంతవరకూ - వారు విశ్వాసులు కాజాలరు.(అల్ నిసా: 65)

విశ్వాసులు ఎవరంటే : బాహ్యంగా ఉన్న ధార్మిక విషయాలను తమ అవయవాలతో మరియు అంతర్గతంగా ఉన్న ఆదేశాలను తమ హృదయాలతో పాటించేవారు. ఈ విధంగా వాళ్ళు అల్లాహ్ మరియు ప్రవక్త ప్రేమను ،సమ్మతిని చూపుతూ ఉంటారు

అబ్బాస్ బిన్ అబ్దుల్ ముత్తలిబ్ పోలేఖనం నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్తుండగా విన్నాను: " ఏ వ్యక్తి అయితే అల్లాహ్ ను దైవంగా ఇస్లాంను ధర్మంగా మరియు మొహమ్మద్ వారిని ప్రవక్తగా స్వీకరించాడో అతను విశ్వాస మాధుర్యాన్ని ఆస్వాదించాడు.(సహీహ్ ముస్లిమ్)

మానవుడి పై విధి ఏమిటంటే పవిత్రమైన ధర్మాన్ని విశాలమైన హృదయంతో ప్రేమించాలి అంగీకరించాలి ఎందుకంటే ఈ ధర్మము సర్వలోకాల పాలకుడు తరపునుంచి ఆయన ధర్మ విషయంలో వివేక సంపన్నుడుతమ సృష్టి లాభం గురించి తెలిసినవాడు ప్రజల పట్ల జాలి దయ కలిగిన వాడు కరుణించేవాడు అల్లాహ్ ఈ విధంగా తెలియజేస్తున్నారు:

﴿ أَلَا يَعۡلَمُ مَنۡ خَلَقَ وَهُوَ ٱللَّطِيفُ ٱلۡخَبِيرُ ١٤ ﴾

ఏమిటి, పుట్టించిన ఆయనే ఎరుగకుండా ఉంటాడా? ఆయనైతే సూక్ష్మగ్రాహి, సర్వాన్నీ కనిపెట్టుకుని ఉన్నవాడు.(అల్ ముల్క్:14)

ధార్మిక ప్రేమ పొందటానికి కారణాలు, మార్గాలు

అల్లాహ్ దాసులారా : ఏ అంశాల ద్వార హృదయంలో ధార్మిక ప్రేమ జనిస్తుందో అందులో: "ఇస్లాం చట్టబద్ధమైనది" అనేది తెలుసుకోవటం ఒకటి, ఎందుకంటే అల్లాహ్ తమ దాసుల మేలుని తెలిసినవాడు, ఏ ఆజ్ఞలు అయితే ఇస్తున్నాడో అవి వివేకంతో, దయతో కూడినవి. ధార్మిం పట్ల ప్రేమను పొందటానికి కారణాలలో ఇంకొకటి : ఈ ధర్మంలో ఉన్న ప్రత్యేకతలను తెలుసుకోవటం, దీనివల్ల గతించిన ధర్మాల కన్నా ఈ ధర్మానికి ఉన్న ప్రాధాన్యత, ప్రత్యేకత తెలుస్తుంది. ఆ ప్రత్యేకతలు

నలభై(40) కన్నా ఎక్కువగా ఉన్నాయి.(అల్లాహ్ కృపతో సీరియల్ గా "ఇస్లాం ధర్మం యొక్క ప్రత్యేకతలు ప్రాధాన్యతలు" అనే అంశంపై ఖుత్బా ఇచ్చే అవకాశం లభించింది మరియు ఇంటర్నెట్ పై ఇదే అంశంతో ప్రచారం చేయబడ్డాయి)

ధర్మం పట్ల ప్రేమ పొందటానికి తెలుసుకోవాల్సిన ఇంకో విషయం ఏమిటంటే : ఏ వ్యక్తి అయితే ధర్మం పట్ల ప్రేమ కలిగి ఉంటాడో దాని ప్రకారం ఆచరిస్తాడో ఆ వ్యక్తి సాఫల్యం పొందుతాడు, మరి ఎవరైతే విముఖత చూపుతాడో అతను నాశనం అవుతాడు.

ధర్మం పట్ల ప్రేమ పొందటానికి కారణమయ్యే ఇంకో విషయం ఏమిటంటే : ఈ ధర్మాన్ని స్వీకరించిన ముస్లిమేతరుల పరిస్థితులను గమనించాలి, విద్య పరంగా, రంగు, జాతి, దేశము , ధర్మము వీటన్నిటిలో ఒకరికొకరు భిన్నంగా ఉన్నారు, చివరికి నేటి సోషల్ మీడియా కాలంలో అత్యధికంగా విస్తరిస్తున్న, ప్రజలు స్వీకరిస్తున్న ధర్మం ఏదైనా ఉంది అంటే అది ఇస్లాం ధర్మం మాత్రమే.

అల్లాహ్ దాసులారా! ధర్మం పట్ల ప్రేమ పొందడానికి కారణమయ్యే ఇంకో విషయం ఏమిటంటే : ఈ ధర్మంలో ఉన్న ప్రతీ ఉత్తమమైన బోధనలను తెలుసుకోవడం, ఏదైతే మానవుడికి మేలు వైపుకు ఆహ్వానిస్తున్నాయి. ఈ ధర్మము ఆహ్వానించే ప్రతి విషయాన్ని బుద్ధి , మరియు నైజం స్వీకరిస్తున్నాయి, మరియు ఏ విషయం యొక్క తీవ్రత బుద్ధి , నైజము స్వీకరిస్తున్నాయో దానిని నిరాకరిస్తుంది. అల్లాహ్ ఆదేశం ఈ విధంగా ఉంది:

﴿ وَمَنْ أَحْسَنُ مِنَ ٱللَّهِ حُكْمًا لِّقَوْمٍ يُوقِنُونَ ۝٥٠ ﴾

నమ్మకం గల వారి కోసం అల్లాహ్ కన్నా ఉత్తమ తీర్పు ఇవ్వగల వాడెవడుంటాడు?(అల్ మాయిదా: 50)

ఇంకా ఇలా ఆదేశించాడు:

﴿ إِنَّ ٱللَّهَ يَأۡمُرُ بِٱلۡعَدۡلِ وَٱلۡإِحۡسَٰنِ وَإِيتَآيِٕ ذِي ٱلۡقُرۡبَىٰ وَيَنۡهَىٰ عَنِ ٱلۡفَحۡشَآءِ وَٱلۡمُنكَرِ وَٱلۡبَغۡيِۚ يَعِظُكُمۡ لَعَلَّكُمۡ تَذَكَّرُونَ ٩٠ ﴾

అల్లాహ్ న్యాయం చేయమనీ, ఉపకారం (ఇహ్సాన్) చేయమనీ, బంధువుల హక్కులను నెరవేర్చమనీ ఆజ్ఞాపిస్తున్నాడు. ఇంకా - నీతిబాహ్యమైన పనుల నుండీ, చెడుల నుండీ, దౌర్జన్యం నుండీ ఆయన ఆపుతున్నాడు. మీరు గుణపాఠం గ్రహించ టానికి ఆయన స్వయంగా మీకు ఉపదేశిస్తున్నాడు. (అల్ నహ్ల్:90)

షేక్ అబ్దుర్ రహమాన్ సాది (ర) వారు ఇలా అన్నారు: ఇస్లామియా బోధనలన్నీ కూడా మంచి ఆచరణ, ఉత్తమమైన నైతికతలు మరియు దాసుల విషయంలో మేలుకోరే నియమాలను బోధిస్తున్నాయి, న్యాయము , ధర్మము, కృప, దయ కారుణ్యము మరియు మేలు వైపుకు ఆహ్వానిస్తున్నాయి- మరియు దౌర్జనము, అశ్లీలత ‘అనైతికత ను నివారిస్తుంది, కీర్తి మరియు గొప్పతనానికి సంబంధించిన ప్రతి గుణం దేనినైతే ప్రవక్తలు బోధించారో దానిని ఇస్లాం బోధిస్తుంది- మతపరమైన, ప్రాపంచిక ప్రయోజనాల పై ఆధారపడిన నియమాలను గత ధర్మాలు బోధించినాయో, ఇస్లాం దాని వైపు కూడా ఆహ్వానిస్తుంది, అల్లర్లకు సంబంధించిన ప్రతి ఆచరణను నివారించింది, దాని నుంచి దూరంగా ఉండమని ఆజ్ఞాపించింది. (అద్ దుర్రతుల్ ముఖ్ తసిరహ్ ఫి మహసిని దీనిల్ ఇస్లామీ)

ధర్మం పట్ల ద్వేషం కలగటం ఇస్లాం నుంచి బహిష్కరించే విషయాలలో ఒకటి

అల్లాహ్ దాసులారా! విశ్వాసానికి వ్యతిరేకమైన విషయాలలో ఒకటేమిటంటే : ధర్మము మరియు దానికి సంబంధించిన ఏ ఒక్క విషయం పట్ల ద్వేషం కలగటము. ఆ ద్వేషము అఖీదహ్ కి (విశ్వాసానికి)సంబంధించిన ఆరాధనలకు సంబంధించిన ,

వ్యవహారాలకు సంబంధించిన , నైతికతలకు సంబంధించినైనా కావచ్చు, వీటి పట్ల ద్వేషం కలగటము దీనిని అవతరింపజేసినవాడి (అల్లాహ్) తో లేదా బోధించిన వారితో (ప్రవక్త మొహమ్మద్) ద్వేషం కలగటం రుజువు అవుతుంది, లేదా ఈ బోధనలు సత్యం పై ఆధారపడలేదు అని నమ్మిన , భావించిన లేదా ఈ ధర్మంలో శ్రేయస్సు మరియు సాఫల్యం లేదు అని భావించిన, ఇవన్నీ అల్లాహ్ బోధనలను, ప్రక్రియను, వ్యవస్థను అవమానించే సూచనలు మరియు ధర్మం పట్ల ద్వేషము ఇస్లాం మరియు విశ్వాసం యుక్క వాస్తవానికి వ్యతిరేకము (అంటే తౌహీద్ ద్వారా అల్లాహ్ కు లొంగిపోవడం ఆయన ఆజ్ఞ పాలన చేయటము , ఆయన బోధించిన నియమాలను హృదయపూర్వకంగా స్వీకరించ డానికి మరియు అంగీకరించడానికి వ్యతిరేకము)

ధర్మం పట్ల ద్వేషము కలగడం అవిశ్వాసుల, కపటుల గుణము

అల్లాహ్ దాసులారా ! హక్ (వాస్తవం) పట్ల ద్వేషం కలగటము ఇది అవిశ్వాసుల మరియు కపటుల గుణం అల్లాహ్ ఇలా అంటున్నారు:

﴿ وَٱلَّذِينَ كَفَرُواْ فَتَعۡسٗا لَّهُمۡ وَأَضَلَّ أَعۡمَٰلَهُمۡ ٨ ذَٰلِكَ بِأَنَّهُمۡ كَرِهُواْ مَآ أَنزَلَ ٱللَّهُ فَأَحۡبَطَ أَعۡمَٰلَهُمۡ ٩ ﴾

మరెవరయితే తిరస్కార వైఖరిని అవలంబించారో వారికి వినాశం తప్పదు. అల్లాహ్ వారి కర్మలను వృధా చేసేస్తాడు.(ముహమ్మద్:8-9)

ఇంకా అల్లాహ్ నరకవాసులకు సంబంధించి ఇలా తెలియజేశారు:

﴿ وَنَادَوۡاْ يَٰمَٰلِكُ لِيَقۡضِ عَلَيۡنَا رَبُّكَۖ قَالَ إِنَّكُم مَّٰكِثُونَ ٧٧ لَقَدۡ جِئۡنَٰكُم بِٱلۡحَقِّ وَلَٰكِنَّ أَكۡثَرَكُمۡ لِلۡحَقِّ كَٰرِهُونَ ٧٨ ﴾

"ఓ మాలిక్! నీ ప్రభువు మమ్మల్ని అంతం చేసేస్తే (అంటే పూర్తిగా ఒకేసారి చంపేస్తే) పోతుంది కదయ్యా" అని వారు అరుస్తారు. దానికతను "మీరు

(నిత్యం) ఇలా ఉండాల్సిందే" అంటాడు. "మేము మీ దగ్గరకు సత్యాన్ని తీసుకువచ్చాము. కాని మీలో చాలా మంది సత్యాన్ని ఏవగించుకున్నారు కదా!" (అల్ జుఖురుఫ్:77-78)

అల్లాహ్ దాసులారా! షరియత్ (ధర్మపట్ల) ద్వేషము ఎప్పుడు అవుతుంది అంటే : ఎప్పుడైతే ఒక వ్యక్తి పూర్తి షరియత్ ను లేదా దాని అధిక భాగము లేదా ఏ ఒక్క చిన్న భాగాన్ని ద్వేషించిన అది పూర్తి ధర్మాన్నే ద్వేషించినట్టు అవుతుంది. మరి ఇదంతా కపటము అవిశ్వాసము, ఎందుకంటే?: షరియత్ పట్ల ద్వేషము(ధర్మం పట్ల ద్వేషము)అది అధిక భాగాన్ని కలిగియున్న లేదా కొద్ది భాగాన్ని కలిగి ఉన్న, అదంతా అల్లాహ్ తరపునుంచి అవతరించబడినది ధర్మం పట్లే ద్వేషము అవుతుంది కాబట్టి.

అల్లాహ్ దాసులారా ! ధర్మం పట్ల ప్రేమ కలిగి ఉండటం తప్పనిసరి అని తెలుసుకోవడానికి ఇది ఉత్తమమైన సందర్భం, ధర్మం పట్ల ప్రేమ దాన్ని అవతరించిన వాణి ప్రేమించినట్లే అవుతుంది (ఆ అల్లాహ్నే ప్రేమించినట్లు అవుతుంది). ఎవరైతే వివరించబడిన విషయాలను అర్థం చేసుకుంటాడో అతనికి ఆచరణ మరియు ప్రవక్త గారి సాంప్రదాయాన్ని కాపాడే ద్వారాలు తెరుచుకోబడతాయి.

అల్లాహ్ మనందరికీ ఖురాన్ యొక్క శుభాలతో, ఆశీర్వాదాలతో దీవించును గాక , అల్లాహ్ మనందరినీ వివేకంతో, హితోపదేశం కూడిన వాక్యాల ప్రకారం ఆచరించే భాగ్యాన్ని ప్రసాదించు గాక, నేను నా కొరకు మీ కొరకు అల్లాహ్ నుంచి క్షమాపణ వేడుకుంటున్నాను, మరియు మీరు కూడా ఆయన నుంచి క్షమాపణ కోరండి, సందేహంగా ఆయన క్షమించేవాడు దయగలవాడు. ఇంతటితో నా ప్రసంగాన్ని ముగిస్తున్నాను.

రెండవ ఖుత్బా :

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత ...

అల్లాహ్ దాసులారా ! నేటి కాలంలో ఎవరైతే ధర్మం పట్ల ద్వేషం కలిగి ఉన్నారో అందులో సెక్యులరిజం, లేబరలిజం మరియు ఇలాంటి వ్యవస్థలను, చట్టాలను అనుసరించే వాళ్ళు ఉన్నారు. వీళ్లు ధర్మాన్ని జీవితం యొక్క అన్ని కోణాల నుంచి వేరు చేసి కేవలం నమాజ్ రోజా (ఉపవాసం) హజ్ లాంటి ఆరాధనల వరకు పరిమితం చేశారు, వ్యవహారాలకు, రాజకీయాలకు ధర్మం సంబంధం లేదని ప్రచారం చేస్తున్నారు. కచ్చితంగా వీళ్ళ ఈ ప్రచారము ధర్మ పట్ల ద్వేషము మరియు అసంతృప్తి కి చిహ్నము. ఎందుకంటే ఒకవేళ వాళ్ళు ధర్మం పట్ల ప్రేమ కలిగి ఉంటే ఈ విధంగా వ్యత్యాసం చేసేవాళ్లు కాదు. అందులో కొంతమంది బహిరంగంగా దాని ప్రచారం చేస్తున్నారు మరికొందరు తన ద్వేషాన్ని , అసంతృప్తిని దాచిపెడుతున్నారు. వాళ్లు తమ ఈ వ్యవహారం వల్ల కపటులవుతున్నారు, విశ్వాసం అయితే చూపిస్తున్నారు, కానీ అంతర్గతంగా అల్లాహ్ షరియత్ (ధర్మం) పట్ల ద్వేషాన్ని దాచుతున్నారు. అల్లాహ్ మనందరికీ దీని నుంచి కాపాడుగాక.

వాళ్ల విముఖత, మార్గభ్రష్టత్వానికి ప్రదర్శన ఏమిటంటే: వాళ్లు హిజాబ్(పరద) విషయంలో తమ ద్వేషాన్ని ప్రదర్శిస్తున్నారు. ఎవరైతే పదవి అధికారం బాధ్యతలు స్త్రీకి సమంజసమైనవి కాదు అని ప్రకటిస్తారో వాళ్లతో వీళ్ళు ద్వేషాన్ని కనబరుస్తున్నారు, తమ దేశంలో ఒకటి కన్న ఎక్కువ పెళ్లిలను నిషేధించే చట్టాలను తయారు చేస్తున్నారు, ఈ విషయంలో స్త్రీ మరియు పురుషులు సమానమే అని నినాదాలు తీస్తున్నారు, చూడబోతే ఈ విషయంలో (పెళ్లి విషయాల్లో) అల్లాహ్ తమ గ్రంథంలో ఇద్దరి హక్కులను వేరే అని ప్రకటించారు, ఉదాహరణకు ఆస్తి పంపకాలు. వీళ్ళు మంచిని బోధించే చెడును నివారించే వాళ్ళతో దేశాన్ని ప్రదర్శిస్తున్నారు, ఎందుకంటే వాళ్ళు అశ్లీలతను నీతి బాహ్యమైన విషయాలను ప్రేమిస్తున్నావు మరియు మంచి పద్ధతులను , నైతికత విషయాలను ద్వేషం కలిగి ఉన్నారు కాబట్టి.

ధర్మం పట్ల ద్వేషం అనేది మనసు అంతర్యంలో దాగి ఉండే విషయము

అల్లాహ్ దాసులారా ! ఇస్లాం నుంచి బహిష్కరించే ఈ విషయము మనిషి హృదయంలో దాగి ఉంటుంది , నా హృదయం బ్రతికే ఉంది అన్న ప్రతి మనిషి తమ హృదయ పరిశీలన చేసుకోవాలి, ఎందుకంటే ధర్మం పట్ల మన హృదయంలో దేశం గాని అసంతృప్తి గాని ఉండకూడదు, ఆరోజు రాకముందు ఏ రోజు అయితే సమాధుల నుంచి మానవులు తిరిగి లేపబడతారు , మరియు హృదయాల్లో ఉన్న మర్మాలను సైతం తెలియజేయడం జరుగుతుంది . ఆరోజు అల్లాహ్ ఎవరికైతే కాపాడుకుంటారో అలాంటి వాళ్లే రక్షింపబడతారు.

ముగింపు ప్రసంగం :

మీరు తెలుసుకోవాల్సిన విషయం ఏమిటంటే అల్లాహ్ మిమల్ని గొప్ప పనినీ ఆదేశించాడు . అల్లాహ్ ఆదేశం:

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి. (అల్ అహ్ జాబ్:56)

اللهم صل وسلم على عبدك ورسولك مُحَمَّد، وارض عن أصحابه الخلفاء، الأئمة الحنفاء، وارض عن التابعين ومن تبعهم بإحسان إلى يوم الدين.

అంశము: ఇస్లాం నుంచి బహిష్కరించే ఐదవ విషయము " ధర్మంలోని ఏదైనా ఆజ్ఞా గురించి ఎగతాళి చేయుట.

إِنَّ الْحَمْدَ لِلَّهِ، نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللَّهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وسَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللَّهُ فَلَا مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلَا هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لَا إله إِلَّا اللَّهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ.

ప్రధమ ఖుత్బా:

స్తోత్రాలు,మరియు దరూద్ తరువాత

ప్రవక్త గారి పద్ధతి అందరికన్నా గొప్పది మరియు సంపూర్ణమైన పద్ధతి.

అల్లాహ్ దాసులారా! అల్లాహ్ భీతి కలిగి ఉండి, ఆయనను గౌరవించండి, ఆయన మాటకు విధేయత చూపండి, అవిధేయతకు పాల్పడమాకండి, గుర్తుంచుకోండి "లా ఇలాహ్ ఇల్లల్లాహ్ ముహమ్మదూర్ రసూ లుల్లాహ్ " (అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యుడు లేడు మరియు మొహమ్మద్ అల్లాహ్ ప్రవక్త' ఆయన దాసుడు) ప్రవచనము పట్టించిన తర్వాత (సాక్ష్యం ఇచ్చిన తర్వాత)అల్లాహ్ ను , ప్రవక్తను మరియు ఇస్లాం ధర్మాన్ని ప్రేమించుటము, గౌరవించటడం ఖచ్చితమవుతుంది. ఈ గౌరవం అనేది (అఖీదా) విశ్వాసాలకు, ఆరాధనకు ఇతర వ్యవహారాలకు సంబంధించినవైనా సరే. ఈ కలిమ ఎ షహదత్ ను పటించడం, గౌరవించటడం అంటే అల్లాహ్ ను ప్రవక్తను మరియు ఇస్లాం ధర్మాన్ని గౌరవించి దానిని ఆచరించటం మరియు సత్యంగా భావించటం తోనే రుజువు అవుతుంది, అల్లాహ్ ఆయనను ప్రవక్తను విశ్వసించడం లోనే ఆయన గౌరవం అనీ ప్రవక్త మరియు ఇస్లాంధమర్మంతో తోడుగా ఈ ప్రస్తావన చెసారు, అల్లాహ్ ఈ విధంగా ఆదేశిస్తున్నారు:

﴿ إِنَّآ أَرۡسَلۡنَٰكَ شَٰهِدٗا وَمُبَشِّرٗا وَنَذِيرٗا ٨ لِّتُؤۡمِنُواْ بِٱللَّهِ وَرَسُولِهِۦ وَتُعَزِّرُوهُ وَتُوَقِّرُوهُ وَتُسَبِّحُوهُ بُكۡرَةٗ وَأَصِيلًا ٩ ﴾

నిశ్చయంగా మేమే నిన్ను (ప్రవక్తగా ఎన్నుకుని) సాక్ష్యమిచ్చేవానిగా, శుభవార్తలు వినిపించేవానిగా, హెచ్చరించే వానిగా చేసి పంపాము. (ఓ ముస్లిములారా!) మీరు అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తను విశ్వసించటానికి, అతనికి తోడ్పడటానికి, అతన్ని గౌరవించ టానికి, ఉదయం సాయంత్రం అల్లాహ్ పవిత్రతను కొనియా డుతూ ఉండటానికి గాను (మేము ఈ ఏర్పాటు చేశాము).(అల్ ఫతహ్:8-9)

అంటే : మీరు ఇస్లాం ధర్మాన్ని సహాయం చేయడం ద్వారానే అల్లాహ్ ను సహాయం చేయడం అవుతుంది, ఆయనను గౌరవించండి మరియు ఉదయం, సాయంత్రం ఆయన పవిత్రతను కొనియాడుతూ ఉండండి.

అల్లాహ్ దాసులారా! ధర్మాన్ని గౌరవించడానికి వ్యతిరేకమైన విషయం ఏమిటంటే : అల్లాహ్ మరియు ప్రవక్తను , ధార్మిక నియమాలను, ధార్మిక చేహ్నాలను లేదా పుణ్యాల, శిక్షల పట్ల ఎగతాళి (హేళన) చేయడం. ఎవరైతే ఇలా చేస్తాడో అతను కుఫ్ర్ (అవిశ్వాసానికి) పాల్పడినట్టే. ఇది కుఫ్ర్ ఎందుకు అవుతుందంటే దీనితో ధర్మాన్ని వ్యవస్థ (చట్టం) చేసిన వాడిని(అల్లాహ్ ను) ఎగతాళి చేయడం అవుతుంది కాబట్టి . ఇది స్పష్ట మైన కుఫ్ర్ (అవిశ్వాసం) . ఎందుకంటె మనం అల్లాహ్ ను గౌరవించాలి తప్ప ఆయనకు లోపాన్ని అంటగట్ట రాదు. అల్లాహ్ గౌరవానికి పూర్తీ హక్కు చెల్లించే వాడితో ఇటువంటి అవమానం జరగదు. ఆయన అల్లాహ్, ధర్మం, మరియు ప్రవక్త పట్ల మర్యాదపూర్వకంగా మసులుకుంటాడు, మనసులో కపటం ఉన్నవాడు మాత్రమే హేళన , ఎగతాళి చేస్తాడు. (అల్లాహ్ మనల్ని రక్షించుగాక) ఇది మనకు తెలిసిన విషయమే కపట విశ్వాసి ధర్మాం పట్ల హేళన చేస్తూ ఉంటాడు. ఇబ్నె సాదీ రహీమహుల్లాహ్ అంటున్నారు: అల్లాహ్ మరియు ప్రవక్త పట్ల హేళన

చేయటము ఎగతాళి చేయటం అవిశ్వాసము అది ఇస్లాం నుంచి బహిష్కరిస్తుంది, ఎందుకంటే ధర్మం ఆధారపడిందే అల్లాహ్ ఆయన ప్రవక్త మరియు ధర్మాన్ని గౌరవించడం పైనే, మరియు అలాంటి విషయం పట్ల హేళన, ఎగతాళి, చేయటం ఎంత తీవ్రమైనదీ ?,ఎంత విరుద్ధమో అర్థమవుతుంది(తైసీరుల్ కరీమిర్ రెహ్మాన్, ఫీ టఫ్సీరి కలమిల్ మన్నాన్)

ధర్మం పట్ల ఎగతాళి, హేళన చేసేవాడు కాఫిర్ (అవిశ్వాసీ) దాని ఆధారాలు

అల్లాహ్ దాసులారా ! ధార్మిక ఏ ఒక్క నియమాన్ని ఆజ్ఞను హేళన చేసిన వాడు కాఫీర్ అని, అల్లాహ్ ఖుర్ఆన్ లో స్పష్టం చేశారు:

﴿ وَلَئِن سَأَلْتَهُمْ لَيَقُولُنَّ إِنَّمَا كُنَّا نَخُوضُ وَنَلْعَبُ ۚ قُلْ أَبِاللَّهِ وَءَايَٰتِهِۦ وَرَسُولِهِۦ كُنتُمْ تَسْتَهْزِءُونَ ﴿٦٥﴾ لَا تَعْتَذِرُوا۟ قَدْ كَفَرْتُم بَعْدَ إِيمَٰنِكُمْ ۚ إِن نَّعْفُ عَن طَآئِفَةٍ مِّنكُمْ نُعَذِّبْ طَآئِفَةً بِأَنَّهُمْ كَانُوا۟ مُجْرِمِينَ ﴿٦٦﴾ ﴾

(మీరు చెప్పకుంటూ ఉన్న విషయం ఏమిటి? అని) నువ్వు వారిని అడిగితే, "అబ్బే ఏమీలేదు. ఏదో సరదాగా, నవ్వులాటకు ఇలా చెప్పకుంటున్నాము" అని వారంటారు. "ఏమిటీ, మీరు అల్లాహ్‌తో, ఆయన ఆయతులతో, ఆయన ప్రవక్తలతో పరిహాస మాడుతున్నారా? అని అడుగు. 'మీరింక సాకులు చెప్పకండి. మీరు విశ్వసించిన తరువాతఅవిశ్వాసానికి ఒడిగట్టారు. (తౌబా: 65-66)

అంటే అర్థం అవుతున్న విషయం : ధర్మం యొక్క ఏ ఒక్క ఆజ్ఞని హేళన చేసిన అతను కాఫీర్, ఆ హేళన అల్లాహ్కు సంబంధించిన, ఆయన వాక్యాలకు సంబంధించిన లేకా ఖుర్ఆన్ కి సంబంధించిన లేదా ప్రవక్తకి సంబంధించినైనా కావచ్చు, అతను కాఫిర్ అయినట్టే , తీరా అతను ఎంత గొప్పవాడైనా, కాకపోయినా.

ఇబ్నే అబీ హతిం, అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ తో ఉల్లేఖిస్తున్నారు: గజ్వే తబుక్ సందర్భంగా ఒక వ్యక్తి ఒక సభలో సహబాలను ఉద్దేశించి అన్నాడు "నేను ఇలాంటి ఖారీల (ఖుర్ఆన్ పట్టించే వాళ్లు) మాదిరిగా కడుపులు నింపుకునే వాళ్ళు, అబద్ధికులు , శత్రువుతో పోరాడే సమయంలో పిరికితనాన్ని చూపించే వాళ్ళ మాదిరిగా కాదూ, ఇది విన్న ఓ సహాబి అన్నారు" నువ్వు అబద్దం చెప్తున్నావ్, నువ్వు కపట విశ్వాసివీ , నేను ఈ మాట ప్రవక్త గారికి కచ్చితంగా తెలియజేస్తాను" అన్నారు. చివరికి ఈ విషయం ప్రవక్త వద్దకు చేరింది దానిపై ఖురాన్ వాక్యం అవతరించబడింది, అబ్దుల్లా బిన్ ఉమర్ అంటున్నారు " నేను అతనిని ప్రవక్త గారి ఒంటె తాడుతో కట్టి వేయబడీ, రాళ్లతో దెబ్బలు తింటూ, నిరంతరం ఇలా చెప్పు పోతుండగా చూశాను **"మనలో మనం నవ్వుకుంటూ చెప్పుకున్నాము"** దానికి ప్రవక్త వారు ఇలా సమాధానం ఇస్తూ పోతున్నారు" హేళన చేయడానికి అల్లాహ్, ఆయన వాక్యాలు మరియు ఆయన ప్రవక్తతే దొరికారా?". (షేక్ ముఖ్ బిల్ బిన్ హాది రహిమ హుల్లాహ్ వారు "అస్ సహీహ్ అల్ ముస్నద్ మిన్ అస్బాబిన్ నూజూల్" అనే గ్రంథం లో హాసన్ (ప్రామాణికంగా) ఖరారు చేశారు)

“ధర్మంపట్ల హేళచేసినవాడు కాఫిర్" విధ్వాన్సులందరూ ఏకీభవించిన విషయం ఇది.

ఓ విశ్వాసులారా ! ధర్మం పట్ల హేళన చేసేవాడు కాఫీర్, ఈ విషయంపై విద్వాన్సులందరూ ఏకీభవించి ఉన్నారు. ఏ వ్యక్తి అయితే అల్లాహ్ లేదా ఖుర్ఆన్ లేదా ప్రవక్త గారి ప్రస్తావన కలిగి ఉన్న విషయాన్ని హేళన చేస్తే అలాంటి వ్యక్తి గురించి షేక్ సులేమాన్ బిల్ అబ్దుల్లా బిన్ మహమ్మద్ బిన్ అబ్దుల్ వహాబ్ అంటున్నారు: అతను ఈ పని వల్ల అవిశ్వాసైనట్టే , కాఫీర్ అయినట్టే , ఎందుకంటే అతను తౌహీద్ ఏ రుబూబియత్ మరియు రిసాలత్(దౌత్య) ను అవమానపరిచాడు, ఇది తౌహీద్ కి విరుద్ధం, అందువలన విధ్వాన్సులందరూ ఇలాంటి ఆచరణ అవిశ్వాసంతొ కూడినది , ఇలా చేసేవాడు కాఫిర్ అని ఏకీభవించి ఉన్నారు.

కనుక ఏ వ్యక్తి అయితే అల్లాహ్ ను ఆయన గ్రంథాన్ని మరియు ఆయన ప్రవక్తను ఆయన ధర్మం పట్ల హేళన చేస్తే అతను కాఫీరే(అతను ఆ పని ఉద్దేశపూర్వకంగా చేసిన , ఆషామాషీగా చెప్పిన సరే)((తైసీరుల్ అజీజిల్ హమీద్ ఫీ షర్హ్ హి కితాబిత్ తౌహీద్)

ధర్మాన్ని ఎగతాళి చేయడం నిషిద్ధం

ఓ విశ్వాసులారా మనం నాలుకతో చేసే పొరపాట్లతో ఖచ్చితంగా జాగ్రత వహించాలి, ఎందుకంటే ప్రజలను నరకంలో అత్యధికంగా ప్రవేశింపజేసే కారణము నాలుకే, ఎలాగైతే ముఆజ్ రజియల్లాహ్ వారి ఉల్లేఖనం లో ఉంది, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారితో ఇలా ప్రశ్నించడం జరిగినది: ఏమిటి మనం నోటి ద్వారా చెప్పే ప్రతి మాటకు బదులు నిలదీయబడతామా? దానికి ప్రవక్త వారు ఓ ముఆజ్ నీ తల్లి నిన్ను పోగొట్టుకో గాక (అరబ్బులు ఓ రకమైన తిట్టే మాట) చెప్పి అన్నారు: ప్రజలను అత్యధికంగా నాలుక వల్లనే నరకంలో పడివేయటము జరుగుతుంది. (లేదా ముఖాలపై పడి వేయడం జరుగుతుంది) ఉల్లేఖానం "అహ్మద్" మరియు "అల్ ముస్నద్" పరిశోధకులు ఇతర ఆధారాల వల్ల ప్రామాణికంగా ఖరారు చేశారు) .

ఇంకో హదీస్ లో ఈ విధంగా ఉంది: దాసుడు నోటి ద్వారా, నాలుకతో ఒక మాట చెప్తాడు, దాని కారణంగా అతను అల్లాహ్ ఆగ్రహానికి గురవుతాడు, కానీ అతని వద్ద ఆ మాటకు ఎటువంటి ప్రాధాన్యత ఉండదు , కానీ ఆ మాట ద్వారానే ఆ వ్యక్తి నరకానికి ఆహుతి అవుతాడు.(ఉల్లేఖనం అబూ హురేరహ్ / బుఖారి)

ఖుర్ఆన్ లో ఈ విధంగా చెప్పడం జరిగినది:

﴿ وَيۡلٞ لِّكُلِّ هُمَزَةٖ لُّمَزَةٍ ١ ﴾

(ఇతరుల) తప్పులెన్నుతూ, పరోక్ష నిందకు పాల్పడే ప్రతి ఒక్కడికీ మూడుతుంది.

(హుమజహ్: 1)

ఇంకా ఇలా కూడా చెప్పెడం జరిగింది :

﴿ مَا يَلْفِظُ مِن قَوْلٍ إِلَّا لَدَيْهِ رَقِيبٌ عَتِيدٌ ﴿١٨﴾ ﴾

మనిషి) నోట ఒక మాట వెలువడటమే ఆలస్యం, అతని దగ్గర ఒక పర్యవేక్షకుడు (దాన్ని నమోదు చేయడానికి) సిద్ధంగా ఉంటాడు. (ఖాఫ్ : 18)

"ధర్మం పట్ల హేళన చేయడం" ఈ విషయంలో ఆచరణలో ఉన్న కొన్ని ఉదాహరణలు.

అల్లాహ్ దాసులారా! ధార్మిక పండితుల పట్ల , సమాజ సంస్కరణ చేసే దాయిలపట్ల హేళనా చేయటం కూడా ఒకరకంగా ధర్మం పట్ల చేసినట్టే, ఎందుకంటే ధార్మిక పండితులు ప్రవక్తల వారసులు, వాళ్ళు ధర్మస్థాపకులు , కనుక ఎవరైతే ధార్మిక పండితులను కేవలం అతను పండితుడని ఆయనను హేళనా చేస్తాడు అతను కుఫ్ర్ కి పాల్పడినట్టే. లేదా ఎవరైనా ఒక దాయిను కేవలం అతను మంచిని బోధిస్తు చెడునీ నివారిస్తున్నాడు అన్న కారణంగా హేళన చేస్తే అతను కూడా కుఫ్ర్ అవిశ్వాసి అయినట్టే. ధార్మిక పండితులు దాయులను గౌరవించడం తప్పనిసరి. ఎందుకంటే అల్లాహ్ ఖుర్ఆన్ గ్రంథంలో వాళ్ళ గొప్పతనాన్ని వివరించారు, అందువలన ఒక విశ్వాసిపై తప్పనిసరి ఏమిటంటే అల్లాహ్ మరియు ప్రవక్త ఎవరినైతే గౌరవప్రదంగా భావించారో, ఖరారు చేశారు అతనినీ గౌరవించటం తప్పనిసరి, అల్లాహ్ ఆజ్ఞ ఈ విధంగా ఉన్నది:

﴿ يَرْفَعِ ٱللَّهُ ٱلَّذِينَ ءَامَنُواْ مِنكُمْ وَٱلَّذِينَ أُوتُواْ ٱلْعِلْمَ دَرَجَٰتٍ ﴾

మీలో విశ్వసించినవారి, **జ్ఞానం ప్రసాదించబడినవారి అంతస్థులను అల్లాహ్ పెంచు తాడు.** (అల్ ముజాదలహ్: 11)

ఇంకా హదీసుల్లో ఈ విధంగా వుంది, (దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధిస్తుండగా తాను విన్నానని - హజ్రత్ అబూ దర్దా (రజి) తెలియజేశారు: (ధర్మ) జ్ఞానాన్ని

వెతుక్కుంటూ బయలుదేరే వారి కోసం దేవుడు వారు నడిచే మార్గం గుండా స్వర్గమార్గాన్ని సుగమం చేస్తాడు. విద్యార్థి చేసే పనుల పట్ల ప్రసన్నులై దైవదూతలు అతని గౌరవార్థం తమ రెక్కలు ముడుచుకుంటారు. భూమ్యాకాశాలలో ఉన్న వారు, ఆఖరికి నీళ్ళలో ఉండే చేపలు కూడా జ్ఞానుల మన్నింపు కోసం ప్రార్థిస్తూ ఉంటాయి. చంద్రునికి ఇతర నక్షత్రాల మీద ఎంత విశిష్ఠత ఉందో జ్ఞానులకు ఆరాధకుల మీద అంత విశిష్ఠత ఉంది. జ్ఞానులు దైవప్రవక్తల వారసులు. దైవప్రవక్తలు తమ వారసుల కోసం దిర్హాంలు, దీనార్లు (మొదలగు ధనసంపదలు) వదలి వెళ్ళరు. వారు కేవలం జ్ఞానం మాత్రమే వదలి వెళ్తారు. కనుక ఎవరయితే ఆ జ్ఞానాన్ని నేర్చుకుంటారో వారు ఓ గొప్ప భాగ్యాన్ని పొందినట్లే- (దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధిస్తుండగా తాను విన్నానని - హజ్రత్ అబూ దర్దా (రజి) తెలియజేశారు: (ధర్మ) జ్ఞానాన్ని వెతుక్కుంటూ కుడు| బయలుదేరే వారి కోసం దేవుడు వారు నడిచే మార్గం గుండా స్వర్గమార్గాన్ని సుగమం చేస్తాడు. విద్యార్థి చేసే పనుల పట్ల ప్రసన్నులై దైవదూతలు అతని గౌరవార్థం తమ రెక్కలు ముడుచుకుంటారు. భూమ్యాకాశాలలో ఉన్న వారు, ఆఖరికి నీళ్ళలో ఉండే చేపలు కూడా జ్ఞానుల మన్నింపు కోసం ప్రార్థిస్తూ ఉంటాయి. చంద్రునికి ఇతర నక్షత్రాల మీద ఎంత విశిష్ఠత ఉందో జ్ఞానులకు ఆరాధకుల మీద అంత విశిష్ఠత ఉంది. జ్ఞానులు దైవప్రవక్తల వారసులు. దైవప్రవక్తలు తమ వారసుల కోసం దిర్హాంలు, దీనార్లు (మొదలగు ధనసంపదలు) వదలి వెళ్ళరు. వారు కేవలం జ్ఞానం మాత్రమే వదలి వెళ్తారు. కనుక ఎవరయితే ఆ జ్ఞానాన్ని నేర్చుకుంటారో వారు ఓ గొప్ప భాగ్యాన్ని పొందినట్లే- (అబూ దావోద్, తీర్మీజీ)

అవిశ్వాసులారా ! ప్రవక్త గారి సాంప్రదాయం (సున్నత్) ను హేళన చేయడం కూడా ధర్మాన్ని హేళన చేయటంలోనే భాగము. గడ్డం పెంచడం వలన , గిలకపైన వస్త్రాలు ధరించడం లేదా మిస్వాక్ చేయటం లేదా హీజాబ్, బుర్కా ధరించటం వలన హేళన చేయటం , మొదలైనవి .

ఇంకా ధర్మంలో ఉన్న అగోచర విషయాలను కించపరచడం కూడా హేళనలో భాగమే. ఉదాహరణకు స్వర్గ నరకాల పట్ల హేళన " స్వర్గ నరకాలు ఎక్కడున్నాయి ఎవరు చూశారు" అని ప్రశ్నించడం.

మరియు అఖిదా కి (విశ్వాసానికి) సంబంధించి ఏ విషయాన్నైనా ఎగతాళి చేసినా అది హేళన చేసినట్టే , సహబాల న్యాయము,ధర్మము, సత్యతపై ప్రశ్నించడం, ఆయేషా రజియల్లహ్ వారి పవిత్రతపై వేలు చూపించడం. దీనివల్ల ఖురాన్ యొక్క సత్యతను తిరస్కరించటం జరుగుతుంది. ఎందుకంటే అల్లా సహబాల గురించి వాళ్ళ సత్యతను పొగుడుతూ తన ప్రసన్నతను వ్యక్తం చేశారు , సురేహ్ తౌబా వాఖ్యం 100 లో , సురేహ్ ఫతాహ్ వాఖ్యం29 లో , సురేహ్ హాష్ర్ వాఖ్యం 8,9 లో ప్రస్తావించడం జరిగినది. ఇదేవిధంగా ఆయేషా రజియల్లహ్ వారి పై కపటులు చేసిన నిందను వ్యతిరేకిస్తూ, వారి పవిత్రతను వివరించారు. దీని తర్వాత కూడా ఎవరైనా సహబాల సత్యత గురించి ప్రవక్త గారి గౌరవం పై వేలు చూపించడం అనేది ఎంతవరకు సమంజసం?. ఒకవేళ ఎవరైనా ప్రశ్నిస్తే అతను ఇలా చెప్పినట్టే: అల్లాహ్ ప్రవక్త కి ఇలాంటి సహాబాలు , భార్యను నియమించారు ఎవరిలో నైతే మంచి గుణం లేదో. (కచ్చితంగా ఇలా కానే కాదు)

ప్రజలారా హేళనలో స్పష్టంగా ఒక విషయాన్ని చెప్పటం, చేయటము లేదా ఏదైనా పత్రికల్లో ప్రచురించటం కూడా భాగమే. ఇదేవిధంగా కంటితో చేతులతో సేగ చేయటం మరియు నాలుక ను కదిలించి హేళన చేయటము కూడా భాగమే, (షేక్ హంద్ బిన్ అతీక్ (ర) వారు తమ పుస్తకం " సబీ లూన్ నజాతి వల్ పీకాక్" లో వివరించారు).

తెలిసిన విషయం ఏమిటంటే: హేళన అది ఎంత చిన్న భాగం అయినా కూడా సరే క్షమించరానిది, దాని చిన్న భాగము కూడా పెద్ద తో సమానం, ఏ రకమైన హేళన అయినా సరే అన్ని సమానమే. (అల్లాహ్ మనందరిని రక్షించుగాక).

ధర్మం పట్ల హేళన చేసేవాళ్ల విషయం లో ముస్లింల నాయకులు పై మరియు ముస్లింల పై ఉన్న బాధ్యతలు.

ఓ ప్రజలారా ! ఎవరైతే అల్లాహ్ మరియు ప్రవక్త పట్ల హేళన చేస్తాడో , ఇలా చేసిన వాడికి హతమార్చడం ముస్లింల నాయకుడిపై తప్పనిసరి, ఖచ్చితమైనది.

అల్లాహ్ దాసులరా! వరైతే అల్లాహ్ ను లేదా ప్రవక్తను కించపరుస్తాడో ,హేళన చేస్తాడో అలాంటి వ్యక్తిని చూస్తే ఖచ్చితంగా అతనిని ఆపాలి లేదా నిరాకరించాలి, లేదా చివరికి ఆ సమావేశం నుంచి బయలుదేరి పోవాలి , ఎందుకంటే ఇలాంటి వ్యక్తుల సమావేశంలో కూర్చోవడం కూడా వాళ్ళ మాటలను సమర్థించినట్టు అవుతుంది, మరియు ఈ విధంగా సమర్థించటం కుఫ్ర్, మరియు ఇస్లాం నుంచి బహిష్కరించడం జరుగుతుంది. అల్లాహ్ తెలియజేస్తున్నారు:

﴿ وَقَدۡ نَزَّلَ عَلَيۡكُمۡ فِي ٱلۡكِتَٰبِ أَنۡ إِذَا سَمِعۡتُمۡ ءَايَٰتِ ٱللَّهِ يُكۡفَرُ بِهَا وَيُسۡتَهۡزَأُ بِهَا فَلَا تَقۡعُدُواْ مَعَهُمۡ حَتَّىٰ يَخُوضُواْ فِي حَدِيثٍ غَيۡرِهِۦٓ إِنَّكُمۡ إِذٗا مِّثۡلُهُمۡۗ إِنَّ ٱللَّهَ جَامِعُ ٱلۡمُنَٰفِقِينَ وَٱلۡكَٰفِرِينَ فِي جَهَنَّمَ جَمِيعًا ١٤٠ ﴾

అల్లాహ్ తన గ్రంథంలో ఇదివరకే మీ వద్దకు ఈ ఆజ్ఞను అవతరింపజేశాడు: ఎవరైనా అల్లాహ్ వాక్యాలను తిరస్కరిస్తూ, పరిహాసమాడుతున్నట్లు మీరు విన్నట్లయితే, - వారు ఆ మాటలు విడిచి పెట్టి వేరే మాటలు మాట్లాడటం మొదలు పెట్టనంత వరకూ - ఆ సమూహంలో వారితో కలసి కూర్చోకండి. (అన్యథా) మీరు కూడా ఆ సమయంలో వరిలాంటి వారుగానే పరిగణించబడతారు. అల్లాహ్ నిశ్చయంగా కపటులను, అవిశ్వాసులందరినీ నరకంలో పోగుచేయనున్నాడు.(అల్ నిసా :140)

ప్రజలారా ! గ్రహించండి, ఈ వాక్యాన్ని గమనించండి, ఎవరైతే హేళన చేసే వాళ్ళతో ప్రపంచంలో వాళ్ల సమావేశాలలో కూర్చొని హేళన చేస్తూ ఉంటారో,

వాళ్ళు మరణాంతరం నరకంలో కూడా వాళ్లతో పాటు శిక్షను అనుభవిస్తూ ఉంటారు. అల్లాహ్ మనల్ని రక్షించుగాక.

అల్లాహుదాసులారా! ధర్మాన్ని గౌరవించడం ధర్మాన్ని అవతరించినవాడిని అల్లాహ్ ని గౌరవించడం దీనిని అందించేవారు ప్రవక్తలను గౌరవించడం మరియు దీనిని ప్రచారం చేసేవారు ధార్మిక పండితులను , సంస్కరించే వాళ్లను గౌరవించడం తప్పనిసరి అని వివరించే ఈ సందర్భంగా చాలా విలువైనది, ఎవరైతే దీనికి వ్యతిరేకిస్తాడో అతను పెద్ద ఆపదను ఎదుర్కొంటాడు.

అల్లాహ్ మనందరికీ ఖురాన్ యొక్క శుభాలతో, ఆశీర్వాదాలతో దీవించును గాక , అల్లాహ్ మనందరినీ వివేకంతో, హితోపదేశం కూడిన వాక్యాల ప్రకారం ఆచరించే భాగ్యాన్ని ప్రసాదించు గాక, నేను నా కొరకు మీ కొరకు అల్లాహ్ నుంచి క్షమాపణ వేడుకుంటున్నాను, మరియు మీరు కూడా ఆయన నుంచి క్షమాపణ కోరండి, సందేహంగా ఆయన క్షమించేవాడు దయగలవాడు. ఇంతటితో నా ప్రసంగాన్ని ముగిస్తున్నాను.

రెండవ ఖుత్బా :

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత ...

అల్లాహ్ దాసులారా! అల్లాహ్ భీతి కలిగి ఉండండి , గుర్తుంచుకోండి ధర్మాన్ని హేళన చేయటము యూదుల గుణము, వాళ్లు అల్లాహ్ విషయంలో ఇలా అన్నారు:

﴿ يَدُ ٱللَّهِ مَغۡلُولَةٌۚ ﴾

అల్లాహ్ చేతులు కట్టివేబడి ఉన్నాయి. (అల్ మాయిదా:64)

మరో చోట ఇలా అన్నారు:

﴿ إِنَّ ٱللَّهَ فَقِيرٌ وَنَحۡنُ أَغۡنِيَآءُ ﴾

‘అల్లాహ్ పేదవాడు, మేము ధనికులం’’ (ఆలె ఇమ్రాన్:181)

ఇదే విధంగా విశ్వాసులను హేళన చేయటము అవిశ్వాసుల (కాఫిర్) ల గుణము అంటూ వాళ్లను ఖరారు చేశారు. అల్లాహ్ ఈ విధంగా తెలియజేశారు:

﴿ إِنَّ ٱلَّذِينَ أَجۡرَمُواْ كَانُواْ مِنَ ٱلَّذِينَ ءَامَنُواْ يَضۡحَكُونَ ٢٩ وَإِذَا مَرُّواْ بِهِمۡ يَتَغَامَزُونَ ٣٠ وَإِذَا ٱنقَلَبُوٓاْ إِلَىٰٓ أَهۡلِهِمُ ٱنقَلَبُواْ فَكِهِينَ ٣١ وَإِذَا رَأَوۡهُمۡ قَالُوٓاْ إِنَّ هَٰٓؤُلَآءِ لَضَآلُّونَ ٣٢ ﴾

అపరాధులు విశ్వాసుల స్థితిపై (చులకనగా) నవ్వెవరు, వారి దగ్గరనుండీ వెలళ్లుతున్నపుడు, పరస్పరం కన్నుగీటి మరీ సైగలు చేసేవారు, తమ వారి వద్దకు తిరిగి వెళ్ళినప్పడి కూడా (విశ్వాసులను గురించి) వేళాకోళం చేస్తుననే వెళ్ళేవారు , వారిని (విశ్వాసులు) చూసినప్పడల్లా “ నిశ్చయంగా వీళ్ళు పెడదారి పట్టారని ‘ అనేవారు. (అల్ ముతఫ్ఫిఫ్ఫీన్: 29-32)

ఇదేవిధంగా విశ్వాసులను హేళన చేయటము కపటల గుణము వాళ్ళ గుర్తు, విశ్వాసులు అని ప్రకటించుకుంటారు కానీ అంతర్గతంగా అల్లాహ్ షరియత్ (ధర్మం) పట్ల ద్వేషము దాగి ఉంటుంది , వీళ్ళలో సెక్యులరిజం , లేబరిజం ప్రచారకులు మరియు ఇలాంటి విశ్వాసాలు కలిగిన వాళ్లు అనేకులు కలిసి ఉన్నారు. వాళ్లు మంచిని బోధించి, చెడును నివారించే వాళ్లను హేళన చేస్తూ ఉంటారు, ప్రత్యేకంగా హిజాబ్ (బుర్ ఖా)ను కించపరుస్తూ ఉంటారు మరియు ప్రవక్త గారు బోధనలో వివరించబడ్డ వైద్య విధానాన్ని హేళన చేస్తూ ఉంటారు. ఉదాహరణకు : ఒంటె మూత్రం ద్వారా వైద్యము, అల్హందులిల్లాహ్ అల్లాహ్ దయతో వాళ్ళు చేసిన పన్నాగలు వృధా అయ్యాయి , వాళ్ళు పన్నాగలు ఏ విషయంలో కూడా ఫలించలేదు కనుక యూరప్ దేశాలలో అనేక ముస్లిమేతరులు వైద్య రంగాల్లో ఒంటే మూత్రం పై

పరిశోధనలు చేసి , దాని ద్వారా వ్యాధులను నియంత్రించడం సాధ్యమే అని సాక్ష్యం ఇస్తున్నారు , ఎలాగైతే ప్రవక్త గారి బోధనలో వివరించబడిందో.

ముగింపు ప్రసంగం :

మీరు తెలుసుకోవాల్సిన విషయం ఏమిటంటే అల్లాహ్ మిమల్ని గొప్ప పనినీ ఆదేశించాడు . అల్లాహ్ ఆదేశం:

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి. (అల్ అహ్ జాబ్: 56)

اللهم صل وسلم على عبدك ورسولك مُحَمَّد، وارض عن أصحابه الخلفاء، الأئمة الحنفاء، وارض عن التابعين ومن تبعهم بإحسان إلى يوم الدين.

అంశము:ఇస్లాం నుంచి బహిష్కరించే ఆరవ విషయము చేతబడి చేయడం

إِنَّ الْحَمْدَ لِلَّهِ، نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللَّهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وسَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللَّهُ فَلَا مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلَا هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لَا إِلٰه إِلَّا اللَّهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ.

ప్రధమ ఖుత్బా:

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత

"చేతబడి" దాని అర్థము రకాలు ఉదాహరణలు

అల్లాహ్ దాసులారా! చేతబడి అంటే తాయత్తులపై ముడులపై మందులపై మంత్రాలు చదివి ఊదటం దానిద్వారా శరీరాలు హృదయాలు ప్రభావితమవుతాయి దానివల్ల వ్యక్తి వ్యాధి బారున పడతాడు లేదా మరణిస్తాడు, లేదా మనిషి ఆలోచనలను, ఊహలను ప్రభావితం చేస్తుంది, లేదా భార్య భర్తలను వేరు చేయటము లేదా కలిసి వ్యాపారం చేస్తున్న ఇద్దరు స్నేహితులను వేరు చేయటము(అల్ ముగ్నె కితాబుల్, ముర్తద్)

అల్లాహ దాసులారా ! చేతబడిలో రెండు రకాలు ఉన్నాయి, ఒకటి హకీకి (వాస్తవమైనది) రెండవది తఖైయ్యులాతి (ఊహలు మరియు అంచనాలు). హకీకి లోని మూడు రకాలు ఉన్నాయి , మొదటిది శరీరం పై ప్రభావితం అవుతుంది, దానివల్ల వ్యక్తి వ్యాధి బారున పడతాడు లేదా మరణిస్తాడు, రెండవ రకము లో మానవ హృదయం పై ప్రేమ లేదా ద్వేషము ద్వారా ప్రభావం చూపిస్తుంది, ఉదాహరణకు: భార్యను ద్వేషిస్తున్న భర్త మనసులో భార్య ప్రేమను సృష్టించడం , లేదా దానికి విరుద్ధము, దీనివల్లనే భర్త భార్యకు లేదా భార్య భర్తకు అందంగా

కనిపించడం జరుగుతుంది (దీనినీ అరబిలో "అత్ఫ్" అనే పేరుతో గుర్తిస్తారు) . లేదా ప్రేమిస్తున్న భార్యకు భర్త దృష్టిలో శత్రువు లాగా చూపిస్తారు, దీని వల్ల భార్య భర్తకు, భర్త భార్యకు శత్రువు లాగా కనిపిస్తూ ఉంటారు (దీనినీ అరబీలో సర్ఫ్ అంటారు). ఈ హకీకీ చేతబడి యొక్క మూడో రకం ద్వారా మనిషి భ్రమ పడుతూ ఉంటాడు: నేను ఆ పని చేశాను, వాస్తవానికి ఆ పని అతను చేసి ఉండడు, ఈ చేతబడి యొక్క ఉదాహరణ: లబీద్ బిన్ ఆసిం అనే యూదుడు దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం వారికి చేతబడి చేసాడు, దానివల్ల ఆ ప్రవక్త వారు ఏదైనా పని చేశారని అనుకునేవారు కానీ వాస్తవానికి ఆ పని చేసి ఉండరు, ఈ విధంగా ఎన్నో నెలల వరకు ప్రవక్త వారిపై ఆ చేతబడి ప్రభావం ఉండేది (ఈ సంఘటన బుఖారి, ముస్లిమ్లలో వివరించబడినది)

అల్లాహ్ దాసులారా! చేతబడి చేసేవాడు మంత్రాల ద్వారా షైతాన్ నుండి సహాయం తీసుకుంటాడు, అది ఎలా అంటే: మాంత్రికుడు అతి చెడ్డ మైన మురికి పరిస్థితిలో చేరి ఎదుటి వేక్తి ను ప్రభావితం చేస్తాడు, దీని కోసం అతను చెడ్డమైన జిన్నాతులను ఆశ్రయిస్తాడు, మరి

కొన్ని మూడులను మంత్రించి దానిపై ఊదుతాడు,(దీనిని అరబీ భాషలో నఫస్ అంటారు) దీని గురించి అల్లాహ్ ఖురాన్ లో ఇలా తెలియజేశారు:

﴿ وَمِن شَرِّ ٱلنَّفَّٰثَٰتِ فِي ٱلۡعُقَدِ ۝٤ ﴾

(మంత్రించి) ముడులలో ఊదే వారి కీడు నిండి(అల్ ఫలాఖ్:4)

ఊదేవాళ్లు అంటే : చెడు జున్నాత్తులు వారు ముడులపై ఊదుతారు ఎందుకంటే చేతబడి యొక్క ప్రభావము జిన్నాతులు ఊడటం ద్వారానే అవుతుంది , కనుక వాళ్ళ శరీరాల నుంచి ఒక రకమైన ఊపిరి విడుదలవుతుంది , అందులో వాళ్ల ఉమ్ము కలిసి ఉంటుంది దానివల్ల ఏదుటున్న వ్యక్తి కి కీడు, హని జరుగుతూ ఉంటుంది, ఈ

జిన్నతుల , సైతాన్ల ద్వారా ఎదుటి వ్యక్తి చేతబడి కి గురవుతాడు, తక్డిర్(తలరాత) లోని ఒక రకమైన తలరాత "కౌని"(జరగడం) మరియు "ఇజ్న్" (ఆజ్ఞా) ద్వారానే చేతబడి సంభవిస్తుంది, ఈ విధంగా తెలియజేశారు:

﴿ وَمَا هُم بِضَآرِّينَ بِهِۦ مِنْ أَحَدٍ إِلَّا بِإِذْنِ ٱللَّهِ ﴾

ఎంత చేసినా వారు అల్లాహ్ అనుమతి లేకుండా ఆ చేతబడి ద్వారా ఎవరికీ ఎలాంటి కీడు కలిగించలేరు సుమా!(అల్ బఖర : 102)

అల్లాహ్ దాసులారా! కొంతమంది మాంత్రికుల వద్దకు వెళ్లి తనను కొంత కాలం వరకూ తన భార్య పిల్లలనుంచి వేరు చేయాలనుకొని చేతబడి జరిపిస్తారు , దాని ద్వారా వారు కొంత కాలం వరకు భార్య పిల్లలు నుంచి నిశ్చింతమై ఉంటారు, ఈ విధంగా వాళ్ళు ప్రయాణాలను , పనులన్నీ ముగించుకొని తిరిగి వచ్చేటప్పుడు ఆ చేతబడిని భంగం చేస్తారు.

అల్లాహ్ దాసులారా!. మాంత్రికులు, చేతబడి చేసే వాళ్ళు మనుషులను మోసం చేస్తూ ఉంటారు , కనుక ఎవరైనా వాళ్ల వద్దకు వెళ్తే , వాళ్ళు ముందు ఖురాన్ పారాయణం చేస్తారు, దాని ద్వారా వచ్చిన వ్యక్తి ఇతను అల్లాహ్ వలి అని మంచి ఉద్దేశం కలిగి ఉంటాటారు , ఈ విధంగా మనుషులను మోసం చేస్తూ ఉంటారు, ఇలాంటి మాంత్రికులు తమ చేతబడిని కరామత్ (అల్లాహ్ తరపునుంచిమహిమ) అని ప్రదర్శిస్తూ ఉంటారు, వాస్తవానికి అది మంత్ర తంత్రాలు చేతబడి, దానిని నేర్చుకోవటము మరియు అలాంటి వ్యక్తి దగ్గరికి వెళ్లడం కూడా నిషిద్ధము దాని నుండి దూరం ఉండటం మరియు దాని నివారించడము ఖచ్చితమైనది.(వాజిబ్)

అల్లాహ్ దాసులారా! తఖైయ్యలాతి చేతబడి ప్రభావం అవ్వడానికి ఒకే మార్గం ఉన్నది, కంటి చూపులను ప్రభావితం చేయటము, శరీరము హృదయము ఆలోచనపై కాదు, కనుక ఎవరిపై అయితే చేతబడి చేస్తారో ఆ వ్యక్తి ప్రతి వస్తువు రూపాన్ని దానిని అవాస్తమైన(వేరే రూపం) రూపంలో చూస్తాడు. వాస్తవంగా ఆ

వస్తువు ఉండదు. ఈ చేతబడి మూసా ప్రవక్త వారి దర్బారులో ఉన్న మాంత్రికులు మూసా ప్రవక్త వారిపై ప్రయోగం చేశారు, ఇదొక రకమైన సైతాన్ పని.

ప్రజలారా! ఈ రకమైన చేతబడి" "తఖైయ్యులాతి" వాస్తవానికి ప్రభావితం అవుతుంది, కనుక చూసేవాడి వ్యక్తి కంట్లో దాని వాస్తవ ప్రభావం జరుగుతుంది, కానీ చూస్తున్న వస్తువుపై దీని ప్రభావం ఉండదు, చూస్తున్న వస్తువు ఎక్కడ ఉన్నది అక్కడే వాస్తవంగా అలాగే ఉంటుంది, కానీ చూసే వ్యక్తి కంట్లో మాత్రం చేతబడి ప్రభావం జరుగుతూ ఉంటుంది, ఎందుకంటే ఏ వస్తువు యొక్క రూపాన్ని మార్చటము తీర్చిదిద్దటము ఇది అల్లాకు మాత్రమే సాధ్యము, ఆయనకు ఎవరూ సాటి లేరు.

నేటి కాలంలో సర్కస్ పేరుమీద లేదా రెజ్లింగ్ గేమ్ అని చెప్పే ఆటలు కూడా తఖైయ్యులాతి చేతబడిలోనే భాగము, దాని ద్వారా మాంత్రికులు ప్రజల ఊహలను ప్రభావితం చేస్తూ ఉంటారు, కనుక వస్తువుల తమ అసలైన రూపానికి విరుద్ధంగా కనిపిస్తూ ఉంటాయి. వాళ్లు తమ చేసే ఈ పనిని చేతబడి అని చెప్పరు, ఎందుకంటే ప్రజలు భయాందోళనకి గురికాకూడదని, దానిని రెజ్లింగ్ ఆటలు అని పేరు ఇస్తూ ఉంటారు. కానీ పేర్లు మారటం వలన దీనివల్ల ఆజ్ఞ మారదు, ఎందుకంటే వాస్తవాలను బట్టి నిర్ణయాలు ఉంటాయి, ఆ చేతబడి ఉదాహరణ ఏమిటంటే: ఒక వ్యక్తి తన తల వెంట్రుకల నుంచి కారు తీయడం ఇంకో వ్యక్తి నిప్పలు తినటము, ఒక వ్యక్తి ఇనుపు తో తనకు తాను దాడి చేసుకోవడం లేదా నాలుకను కోసుకోవడం లేదా ఒక జంతువు నోటిలో ప్రవేశించి మల మార్గం ద్వార బయటకు రావడం, ఇంకా తమ వస్త్రాల నుంచి పావురాన్ని వెలికి తీయటము లేదా ప్రజల ముందు ఒక వ్యక్తి ఛాతీపై కారు నడిపించుట ఇలాంటి మొదలైనవి ఎన్నో మానవుడి అధికారంలో లేనివి అన్ని సైతాన్ సహాయంతో జరుగుతూ ఉంటుంది. సైతాన్ దాని తీవ్రతను భరిస్తూ ఉంటాడు, లేదా ప్రజల కంటిపై చేతబడి ప్రభావం.

చేతబడి చేయటము , చేతబడి చేయించడం కూడా నిషిద్ధము,వాటి ఆధారాలు.

అల్లాహ్ దాసులారా! చేతబడి చేసే మాంత్రికులు గురించి ఖురాన్ లో కూడా ఖండించడం జరిగినది అల్లా ఆజ్ఞ:

﴿ وَلَا يُفۡلِحُ ٱلسَّاحِرُ حَيۡثُ أَتَىٰ ٦٩ ﴾

మాంత్రికుడు ఏ విధంగా (ఎంత అట్టహాసంగా) వచ్చినా సఫలీకృతుడు కాలేడు."(తాహా : 69) ఇంకా ఇలా అన్నారు :

﴿ وَلَا يُفۡلِحُ ٱلسَّٰحِرُونَ ٧٧ ﴾

మంత్రికులు సఫలీకృతుడు కాలేడు. (యూనుస్:77)

ఈ రెండు వాక్యాల ద్వారా మాంత్రికుడు ఏ విధంగానైనా సఫలికృతుడు కాలేడు విజయం సాధించలేడని నిరూపించడం జరుగుతుంది (ఇది చేతబడి నేర్చుకొని అవిశ్వాసానికి పాల్పడిన వ్యక్తి హక్కులు)(అల్లమా షింఖీతి రహిమహుల్లాహ్ వారు ఖుర్ఆన్ వాక్యం వివరణలో మాంత్రికుడు కాఫీర్ (అవిశ్వాసి) అని నిరూపించారు)

ప్రవక్త మోసా అలైహిస్ సలాం వారి నోటి ద్వారా కూడా అల్లా మాంత్రికులను ఖండించారు, ఖురాన్ వాక్యం ఈ విధంగా ఉన్నది:

﴿ مَا جِئۡتُم بِهِ ٱلسِّحۡرُۖ إِنَّ ٱللَّهَ سَيُبۡطِلُهُۥٓۖ إِنَّ ٱللَّهَ لَا يُصۡلِحُ عَمَلَ ٱلۡمُفۡسِدِينَ ٨١ ﴾

'మీరు తెచ్చినది మంత్రజాలం. అల్లాహ్ ఇప్పుడే దానిని మిథ్యగా చేసి చూపిస్తాడు. అల్లాహ్ ఇలాంటి కల్లోల జనకుల పనిని చక్కబడనివ్వడు

ఈ వాక్యం ద్వారా అర్థం అవుతుందా స్పష్టమవుతున్న విషయం ఏంటంటే ఈ భూమండలంపై మాంత్రికులు చేతబడి చేసేవాళ్లే కల్లోల్లాన్ని , ఉపద్రవాలను, సృష్టించేవాళ్ళు.

పై వివరించబడిన వాక్యాల ద్వారా స్పష్టమవుతున్నది ఏమిటంటే : మాంత్రికుడు , చేతబడి చేసేవాడు కాఫీర్ (అవిశ్వాసి) మరియు చేతబడి చేపించడం నిషిద్ధం మరియు ఈ భూమండ వాసులపై దాని చెడు ప్రభావం, హాని కలుగుతుందని, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఈ పనిని మరణాంతరం మానవుడికి సర్వనాశనం చేసే పనులలో లెక్కించారు. హజ్రత్ అబూ హురేరహ్ రజియల్లహ్ వారి ఉల్లేఖనం ప్రకారం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం" ప్రాణాంతకరమైన ఏడు విషయాలకు దూరంగా ఉండండి" అని బోధించారు. దానికి సహచరులు "దైవ ప్రవక్త ఏమిటవి అని అడిగారు" అందుకు ఆయన ఇలా వివరించారు "దైవత్వంలో అల్లాహ్ ను ఇతరుల భాగస్వామ్యం అంటగట్టడము చేతబడి చేయటం"... (బుఖారి 2766/ ముస్లిం 89)

హజరత్ ఇమ్రాన్ బిన్ హుసైన్ (రజి అల్లాహు అన్హు) ఈ విధముగా ఉల్లేఖించెను: ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఈ విధముగా ప్రబోధించెను. “శకునము తీయువాడు, తీయించువాడు, గుప్తవిద్య చేయువాడు, చేయించువాడు, జాదు చేయువాడు, చేయించువాడు మనలోలేరు (అంటే ఇస్లాంలో లేరు). ఏ వ్యక్తి అయినా గుప్త విద్య చేయువాని వద్దకు వెళ్ళి అతడు చేప్పిన మాటలను ధృవీకరించిన ఎడల అతడు మతమును నిరాకరించిన వాడవుతాడు" (దీనిని ఉత్తమ సనద్ తో బజ్జార్ ఉల్లేఖించెను)

ఇమామ్ బై హకీఖి వారు హజ్రత్ ఖతాదాద రజియల్లాహ్ వారితో ఉల్లేఖించారు, కాఅబ్ వారు అన్నారు " అల్లాహ్ ఇలా సెలవిచ్చారు" జాదు చేయువాడు, చేయించువాడు, గుప్త విద్య చేయువాడు, చేయించువాడు ,శకునము చేయువాడు,

చేయించువాడు, నా నిజదాసులు కారు, నా దాసులు ఎవరంటే " ఎవరైతే నన్ను విశ్వసించి నాపై పూర్తి నమ్మకం కలిగి ఉంటారో వాళ్లె . (ష'అ' బుల్ ఇమాన్)

అల్లాహు దాసులారా! జాదు చేయించడం కొరకు మాంత్రికుడు (జాదూగర్)వద్దకు వెళ్లడం అవిశ్వాసం, అతను కాఫిర్ అయినట్టే (అవిశ్వసి) . కాఫిర్ అవ్వడానికి కారణం ఏమిటంటే : అతను ఆ చేతబడి జాదు ను ఇష్టపడి ఉన్నాడు, తమపై లేదా ప్రజలపై చేయించడాన్ని సమ్మతిస్తున్నాడు కాబట్టి జాదు (చేతబడి) ను ఇష్టపడటం కూడా అవిశ్వాసమే (కుఫ్ర్) ఒకవేళ అతను దాన్ని సాధించకపోయినా కావచ్చు. కుఫ్రును ఇష్టపడటం కూడా కుఫ్రే (అవిశ్వసమే). ఇది ఎలాంటిదంటే : ఒక వ్యక్తి విగ్రహారాధనను లేదా సిలువను సాష్టాంగం చేయడానికి ఇష్టపడుతున్నాడు (నిరాకరించడం లేదు) , ఇలాంటి వ్యక్తి ఒకవేళ అతను సాష్టాంగం చేయకపోయినప్పటికీ, విగ్రహారాధన చేయకపోయినా అతను కాఫిరే. ఉదాహరణకు: ఒక వ్యక్తి ఇలా అంటున్నాడు" నేను చేతబడి చెయ్యను , చేయమని ఆజ్ఞాపించను, జాదు నేర్చుకోను, నేర్చుకోమని ఆజ్ఞాపించను, కానీ నా ఇంట్లో , సమాజంలో చేతబడి ప్రక్రియ చూడటం నాకు ఇష్టము , దానిని నిరాకరించను. ఇలాంటి వ్యక్తి కాఫీరే, ఎందుకంటే అవిశ్వాసాన్ని సమర్థిస్తున్నాడు, ఇష్టపడుతున్నాడు కాబట్టి , ఎవరైతే కనీసం హృదయపూర్వకంగా కుఫ్ర్ ని (అవిశ్వాసాన్ని) తిరస్కరించకపోతే అతని హృదయంలో విశ్వాసం లాంటి ఏ విషయము ఉండదు. (అల్లాహ్ మనల్ని రక్షించుగాక)

చేతబడి చేసేవాడు తౌహీద్ ఎ రుబూబియత్ మరియు తౌహీద్ ఉలూహీయత్ రెండిటి లోనూ షర్క్ చేస్తున్నాడు.

అల్లాహ్ దాసులారా ! ఈ తఖాయ్యులాతీ చేతబడి చేసేవాడు , వాస్తవాలను మార్చే శక్తి ఉందని సాక్ష్యం ఇస్తారు , మరి ఇలాంటి వాళ్ళు తమ ప్రక్రియ వల్ల ఈ విశ్వంలో నియంత్రణ అధికారం కలిగి ఉన్నారని, మరియు అల్లాహ్ ను కాకుండా వేరే

వాళ్ళతో సహాయం ఆర్థిస్తారు, ఈ రెండిటికి పాల్పడతారు, మొదటిది తౌహీదే రుబూ బియత్ లో షీర్క్, రెండోది తౌహీదే ఉలూహియత్ లో షిర్క్ అవుతుంది . ఒక వ్యక్తి ముష్రిక్ మరియు మార్గ భ్రష్టుడు అవ్వడానికి ఈ రెండు ఆచరణలు సరిపోతాయి . తౌహీదే రుబూ బియత్ " లో షిర్క్ అవ్వటానికి కారణం ఏమిటంటే అతను వాస్తవాలను మార్చే శక్తి కలిగి ఉన్నాడని వ్యక్తం చేయటం , కానీ ఈ విశ్వంలో వాస్తలను మార్చే శక్తి అల్లాహ్కు తప్ప మరెవరికీ లేదు, ఆయనే విశ్వాన్ని నడిపిస్తున్నాడు, ఆయనే సృష్టికర్త ఆయనే ఒక వస్తువుని మరో వస్తువులో(రూపములో) మార్చే అధికారం కలిగి ఉన్నవాడు, కానీ ఇలాంటి అధికారము ఒక చేతబడి చేసేవాడు నేను కలిగి ఉన్నానని వ్యక్తం చేయటము, ఈ విషయంలో అతను షిర్క్ కి పాల్పడుతున్నాడు, ఈ విషయంలో అతను అబద్ధం చెప్తున్నాడు, ఎందుకంటే అతను చేసే జాదు చేతబడిని బట్టి అతను నేను అధికారం కలిగి ఉన్నాను అని వ్యక్తం చేస్తున్నాడు, కానీ కళ్ళ పై ఆ చేతబడి ప్రభావం ఉన్నంతవరకు ఎదుటి వ్యక్తి బ్రమలో పడి ఉంటాడు, ఎప్పుడైతే దాని ప్రభావం తగ్గుతుందో వాస్తవం ప్రజల ముందు స్పష్టమవుతుంది మరియు వస్తువులు తమ అసలైన రూపంలోకి కనిపిస్తాయి.

తౌహీదే ఉలూహియత్ లో షిర్క్ అవ్వడానికి కారణం ఏమిటంటే అతను షైతాన్ నుంచి సహాయం తీసుకుంటాడు మరియు సైతాన్ కి సాష్టాంగం చేసి , సైతాన్ని ఆరాధిస్తూ ఉంటాడు, సైతాన్ పేరు మీద జంతువులను జుబాహ్ చేస్తాడు , మరి కొన్ని సందర్భాల్లో సైతాన్ ఆజ్ఞతో ప్రసన్నత పొందటానికి ఖుర్ఆన్ని అవమానిస్తూ ఉంటాడు, ఎందుకంటే సైతాన్ అతడి నుంచి ఎటువంటి ప్రతీకారము కోరడు, కేవలం అతను కుఫ్ర్ కి పాల్పడి ఈ భూమండలంపై కల్లోల్లాని వ్యాపిస్తే చాలు , కనుక మాంత్రికుడు (చేతబడి చేసేవాడు) ఆ షైతాన్ ను ఆరాధించడం మొదలుపెడతాడు మరియు అతని సేవ చేస్తాడు , ఇదంతా ఎందుకు జరుగుతుందంటే అతను అవిశ్వాసి (కాఫిర్) అయిపోతాడు కాబట్టి మరియు ఇందులో సైతాన్ కి కలిగే లాభమేమిటంటే

: ఆ మాంత్రికుడు అతన్ని ఆరాధిస్తూ ఉంటాడు, ఆదం సంతతి నుంచి సైతాన్ కోరేది అదే , ఎలాగైతే అల్లా ఈ విధంగా తెలియజేస్తున్నారు:

﴿ أَلَمۡ أَعۡهَدۡ إِلَيۡكُمۡ يَٰبَنِيٓ ءَادَمَ أَن لَّا تَعۡبُدُواْ ٱلشَّيۡطَٰنَۖ إِنَّهُۥ لَكُمۡ عَدُوّٞ مُّبِينٞ ٦٠ وَأَنِ ٱعۡبُدُونِيۚ هَٰذَا صِرَٰطٞ مُّسۡتَقِيمٞ ٦١ ﴾

"ఓ ఆదం సంతతివారలారా! మీరు షైతాన్‌ను పూజించ కండి, వాడు మీ బహిరంగ శత్రువు" అని నేను మీ నుండి వాగ్దానం తీసుకోలేదా?"మీరు నన్నే ఆరాధించండి. ఇదే రుజుమార్గం" అని కూడా.(యాసీన్:60-61)

ఇప్పుడు దాకా వివరించిన బడిన విషయాల యొక్క సారాంశం ఏమిటంటే ఖురాన్ మరియు హదీసుల ప్రకారంగా ఉలమాలందరూ ఏకీభవించిన విషయం ఏమిటంటే "చేతబడి నిషిద్ధము".

(మజ్మో ఫతావా లి ఇబ్న్ తైమీయహ్)

షైతాన్ నుంచి సహాయం పొందటం వలన మాంత్రికుడికి ఏం లాభం? మరియు ఆ మాంత్రికుడికి ప్రజల నుంచి ఏమి లాభం?

అల్లాహ్ దాసులారా! చేతబడి చేసేవాడు (మాంత్రికుడు) షైతాన్ నుంచి అనేక లాభాలు పొందుతాడు. ఉదాహరణకు : షైతాన్ అతనికి దూర ప్రదేశాల ప్రయాణం అతి వేగంగా చేపిస్తాడు, ఇలాంటివి మొదలైనవి.

మాంత్రికుడు ప్రజల బలహీనతల నుంచి లబ్ధి పొందుతాడు , దాని ద్వారా ఆర్థికంగా లాభం పొందుతూ ఉంటాడు. ఈ ముగ్గురు సైతాన్ ,చేతబడి చేసేవాడు, చేయించేవాడు, తమ ప్రపంచాన్ని, పరలోకాన్ని నాశనం చేసుకుంటారు.

చేతబడి చేసేవాళ్లు మాంత్రికుల విషయంలో ముస్లింల పై, ముస్లిం నాయకుల ఉన్న బాధ్యతలు.

అల్లాహ్ దాసులారా! చేతబడి చేయటము మరియు వాళ్ళ వద్దకు వెళ్లడం, దిన్నుంచి దూరంగా ఉండటము తప్పనిసరి మరియు ధర్మ ప్రచారకులకు , వాళ్లకు సంబంధించిన సంస్థలకు వాళ్లకు సంబంధించి(ఆ మంత్రికుల) సమాచారం అందించాలి, కానీ షరతు ఏమిటంటే అది ఇస్లామియా షరియత్ ను పాటించే దేశం అయి ఉండాలి. ముస్లింలు మాంత్రికుల వద్దకు పోకుండా ఉండటమే సరిపోదు దీనితోపాటు వాళ్ళ సభలకు వెళ్లి , వాళ్ళ సంఖ్యను పెంచి , వాళ్లకు సహాయం చేయకుండా ఉండటము తప్పనిసరి, అది టెలివిజన్ ద్వారా నైనా , అనేక ఛానల్స్ మరియు అప్లికేషన్ ద్వారా అయినా కాకపోవచ్చు , అది కాలక్షేపం కొరకైనా, దాని అవగాహన కొరకైన ,లేదా దాన్ని తెలుసుకునే ప్రయత్నానికైనా సరే, ఏ ఉద్దేశంతో నైనా సరే వాళ్ళ వైపుకు వెళ్లకుండా ఆగి ఉండాలి.

అల్లాహ్ దాసులారా! మాంత్రికులు చేతబడి చేసేవాళ్లు మరియు ఇలాంటి అనేక ప్రక్రియలు అవిశ్వాస పూరితమైనవి, ఈ పనులు చేసే వాళ్ళపై అల్లాహ్ విధించిన శిక్షలను అమలు చేయడం ఉత్తమమైన ఆరాధన మరి అల్లాహ్ సామిప్యాన్ని పొందే ఉత్తమైన ఆరాధనలలో ఒకటి, ఎందుకంటే వీళ్లు భూమండలంపై కల్లోల్లాని , ఉపద్రవాలను వ్యాపింప చేస్తారు , కనుక అబూ హురైరహ్ రజియల్లాహ్ వారి ఉల్లేఖనం, దైవప్రవక్త సల్లెల్లాహు అలైహి వ సల్లం వారు ఇలా తెలియజేశారు: భూమిపై ఒక్క అపరాధికి అల్లాహ్ నియమించిన శిక్షను విధించడం వలన భూవాసులపై 40 రోజులు వర్షం కురవటం కన్నా ఉత్తమైనది.(ఇబ్ను మాజహ్, అల్లామా ఆల్బాని వారు ప్రామాణికంగా ఖరారు చేశారు)

ఇబ్ను తైమియహ్ రహిమహుల్ల వారు ఇలా అంటున్నారు: (మాంత్రికులను హతమార్చడం) దీనితోపాటు వాళ్ళ ఆచరణ , చేతబడి కి సహాయపడే ప్రతి దానిని నాశనం చేయాలి , వృధా చేయాలి , అంతం చేయాలి, వీళ్లకు సామాన్య రహదారులపై కూర్చోవడానికి నివారించాలి, మరియు ఇంటివాళ్లకు ఇల్లు అద్దెకి

ఇవ్వరాదు , ఇవన్నీ అల్లాహ్ మార్గంలో జిహాద్ యొక్క ఉత్తమమైన రూపము, మార్గము.(మజ్మొ ఫతావా లి ఇబ్న్ తైమీయహ్)

చేతబడి ప్రక్రియలో పడకుండా జాగ్రత్త పడడానికి తెలుసుకోవలసిన ఖచ్చితమైన విషయాలు మరియు చేతబడి చేసేవాడు మరియు అతని వద్ద పోయే వాళ్ల కుఫ్ర్ ను అవిశ్వాసులు అని స్పష్టం చేసే ఈ విషయ సూచికన తెలుసుకోవటం చాలా ముఖ్యమైనది.

అల్లాహ్ మనందరికీ ఖురాన్ యొక్క శుభాలతో, ఆశీర్వాదాలతో దీవించును గాక, అల్లాహ్ మనందరినీ వివేకంతో, హితోపదేశంతో కూడిన వాక్యాల ప్రకారం ఆచరించే భాగ్యాన్ని ప్రసాదించు గాక, నేను నా కొరకు మీ కొరకు అల్లాహ్ నుంచి క్షమాపణ వేడుకుంటున్నాను, మరియు మీరు కూడా ఆయన నుంచి క్షమాపణ కోరండి, సందేహంగా ఆయన క్షమించేవాడు దయగలవాడు. ఇంతటితో నా ప్రసంగాన్ని ముగిస్తున్నాను.

రెండవ ఖుత్బా :

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత ...

అల్లాహ్ దాసులారా! అల్లాహ్ భీతి కలిగి ఉండండి మరి గుర్తుంచుకోండి చేతబడి ప్రభావం నుంచి రక్షించబడడానికి ఒక మార్గము: ఉదయం , సాయంత్రం పూట షరియత్లో వివరించబడిన ప్రార్ధనలను (దుఆలను) పాటించాలి. ఒకవేళ చేతబడి సంభవించింది అంటే దానినుండి స్వస్థత పొందటానికి మూడు మార్గాలు ఉన్నాయి. మొదటి పద్ధతి చాలా ముఖ్యమైనది అదేమిటంటే : ఉదయం , సాయంత్రం పూట షరియత్లో వివరించబడిన ప్రార్ధనలను (దుఆలను) పాటించాలి. రెండవది చాలా లాభకరమైన విషయము , అదేమిటంటే: చేతబడి చేసిన ఆ వస్తువునీ దాచిన ప్రదేశాన్ని తెలుసుకోవడమే, అది నేల లోపల ఉన్న , లేదా కొండపై ఉన్న, లేదా వేరే

ఎక్కడున్నా సరే చేతబడి చేసి దాచిన వస్తువును తెలుసుకుంటే , దాన్ని అక్కడ నుంచి వెలికి తీసి నాశనం చేయటము , తొలగించుటము , దానివల్ల చేతబడి ప్రభావం దూరం అవుతుంది. మూడవ మార్గము, ఇది ఏ వ్యక్తికి అయితే తన భార్యతో సంభోగ విషయంలో ఇబ్బందిగా ఉందో, అలాంటి వ్యక్తికి చేయబడ్డ చేతబడి కి చాలా లాభకరమైనది, : ఏడు (7) పచ్చటి రేగి ఆకులను తీసుకోవాలి, దానిని రాయితో దంచి, రుబ్బి , సన్నగా పేస్ట్ చేసి దానిని ఒక గిన్నెలో వేసి దానిపై స్నానం చేసి అంత నీటిని వేసి దానిపై ఆయతుల్ కురిసి మరియు ఖుల్ యొక్క నాలుగు సూరాలు చదివి మరియు సూరతుల్ ఆరాఫ్ , సూరతుల్ యునుస్ మరియు సూరతుత్ తాహా లో జాదుకి సంబంధించి వివరించబడ్డ వాక్యాలు పటించాలి, దాని తర్వాత ఆ నీటిలోని కొద్ది భాగాన్ని మూడు సార్లు చేసి త్రాగాలి , మిగిలిన నీళ్లతో స్నానం చేయాలి ఈ విధంగా చేతబడి యొక్క ప్రభావము ఇన్షాఅల్లాహ్ తొలగిపోతుంది. ఈ విధంగా రెండు మూడు సార్లు వ్యాధి నయం అయ్యే వరకు చేసిన పర్వాలేదు.

ముగింపు ప్రసంగం :

మీరు తెలుసుకోవాల్సిన విషయం ఏమిటంటే అల్లాహ్ మిమల్ని గొప్ప పనినీ ఆదేశించాడు . అల్లాహ్ ఆదేశం:

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.) (అల్ అహ్ జాబ్:56)

اللهم صل وسلم على عبدك ورسولك مُحَمَّد، وارض عن أصحابه الخلفاء، الأئمة الحنفاء، وارض عن التابعين ومن تبعهم بإحسان إلى يوم الدين.

అంశము :ఇస్లాం నుంచి బహిష్కరించే ఏడవ విషయము:కహనహ్ (జ్యోతిష్యం)

إِنَّ الْحَمْدَ لِلَّهِ، نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللَّهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وسَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللَّهُ فَلَا مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلَا هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لَا إله إِلَّا اللَّهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ.

ప్రధమ ఖుత్బా:

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత

అల్లాహ్ దాసులారా! ఆయనకు భయపడుతూ ఉండండి, ఆయన భీతి కలిగి ఉండండి, ఆయనకు విధేయత చూపండి, అవిధేయతకు పాల్పడకండి, గుర్తుంచుకోండి! తౌహీద్లో భాగమైన ఓ విషయం ఏమిటంటే : నామాలలో గుణగణాలలో అల్లాహ్ ను ఏకంగా భావించటం , అందులో అగోచరజ్ఞానం అనేది అల్లాహ్ యొక్క ప్రత్యేకమైన గుణం, అది అల్లాహ్ కు అంకితం అని ఖురాన్ మరియు హదీస్ ద్వారా మరియు ఈ ఉమ్మత్ యొక్క ఉలమాల అందరూ ఏకీభవించి ఉన్న, స్పష్టమైన విషయం , అల్లాహ్ ఈ విధంగా తెలియజేశారు:

﴿ قُل لَّا يَعۡلَمُ مَن فِي ٱلسَّمَٰوَٰتِ وَٱلۡأَرۡضِ ٱلۡغَيۡبَ إِلَّا ٱللَّهُۚ ﴾

"అల్లాహ్కు తప్ప ఆకాశాలలోనూ, భూమిలోనూ ఉన్న వారెవరికీ అగోచర జ్ఞానం లేదు. తాము ఎప్పుడు తిరిగి లేపబడతామో కూడా వారికి తెలియదు" అని ఓ ప్రవక్తా (స) వారికి చెప్ప.(అల్ నమ్ల్: 65)

ఓ హదీస్ లో ఖాలిద్ బిన్ జక్వాన్ వారు రబీ బింతే ముఅవ్వీజ్ తో ఉల్లేఖిస్తున్నారు, దైవ ప్రవక్త వారు ఒక బాలికను ఈ విధంగా గీతం పాడుతుండగా విన్నారు "మా ప్రవక్తకు రేపు జరిగే విషయాలు కూడా తెలుసు" దానికి ప్రవక్త వారు " ఆ విషయాన్ని

విడిచి మిగతాది పాడండి అని వారించారు", మరియు రేపు ఏం జరగనున్నది అనేది అల్లాహ్ కు తప్ప మరెవరికి తెలియదు అని బోధించారు. (ఇబ్ను మాజహ్, అల్లామా ఆల్బాని రహిమహుల్లా వారు దీనిని ప్రామాణికంగా ఖరారు చేశారు).

ఇబ్నె ఉమర్ వారి ఉల్లేఖనము దయ ప్రవక్త వారు ఇలా అన్నారు: అగోచరజ్ఞానం ఖజానా కు ఐదు తాళం చెవులు ఉన్నాయి , దాని జ్ఞానం అల్లాహ్ కు తప్ప మరి ఎవరికి లేదు, అందులో : రేపు ఏం జరగనున్నదో అల్లాహ్ కు తప్ప మరి ఎవరికి తెలియదు. మాతృ గర్భాలలో ఏముందో అల్లాకు తప్ప మరి ఎవరికి తెలియదు,(1) వర్షం ఎప్పుడు కురుస్తుందో ఆయనకు తప్ప మరెవరికి తెలియదు, ఎవరు ఏ గడ్డపై మరణిస్తారో అల్లాహ్ కు తప్ప మరి ఎవరికి తెలియదు మరియు ప్రళయం ఎప్పుడు సంభవిస్తుందో అల్లాహ్ కు తప్ప మరి ఎవరికి తెలియదు. (సహీ బుఖారి).

తెలిసిన విషయమేమిటంటే అగోచర జ్ఞానం కేవలం అల్లాకు మాత్రమే అంకితము ఇది అల్లాహ్ యొక్క గుణము. ఇందులో ఎవరు కూడా ఆయనకి సాటి లేదు , వాళ్ళు అల్లాహ్ సమీపంలో ఉన్న దైవదూతులైన కావచ్చు, పంపించబడ్డ ప్రవక్తలైనా కావచ్చు. కనుక ఎవరైతే తనకు అగోచర జ్ఞానం ఉందని ప్రకటిస్తాడో అతను అల్లాహ్ కి ప్రత్యేకమైన గుణం లో అల్లాహ్ దాసులను భాగ్యస్వామ్యం చేసినట్టు, దాసుడుని దేవునికి సమానము చేశాడు, మరియు ఘోరాదిమైన పాపానికి "షిర్క్ ఎ అక్బర్ " కి పాల్పడ్డాడు, తమ కాలానికి ఇమామ్ అయిన " ఇమామ్ అహ్లుస్ సున్నహ్: నుఐమ్ బిన్ హమ్మాద్ అల్ ఖుజాయీ వారు అన్నారు: ఎవరైతే సృష్టికర్తను సృష్టి రాశులతో సమానం చేశాడో అతను అవిశ్వాసానికి (కుఫ్ర్ చేసినట్టు)పాల్పడినట్టు.

కాహీన్ మరియు అర్రాఫ్ పరిచయం.

అల్లాహ్ దాసులారా ! ప్రజలలో కొందరు అగోచాక జ్ఞాన విషయంలో అల్లాహ్ కు సాటిగా సమానులని ప్రకటిస్తున్నారు, అల్లాహ్ కు ఈ నినాదానికి ఎటువంటి సంబంధం లేదు. వీళ్లు "కాహీన్" మరియు "అర్రాఫ్ ". కాహిన్ అంటే : భవిష్య

జ్ఞానం కలిగి ఉన్నాడని ప్రచారం చేసుకునేవాడు, జ్యోతిష్యుడు. అర్రాఫ్ (షోబదబాజ్) అంటే ఇందులో జ్యోతిష్యుడు, గుప్త విద్య కలిగిన వాడు, చేతబడి చేసేవాడు, అన్ని అర్థాలు వస్తాయి, అరబీ భాషలో ఇతనికి "అర్రాఫ్" అంటారు, - షేక్ సాలేహ్ అల్ఉసైమీన్ వారు అంటున్నారు: కాహీన్ అనే పదానికి అర్థం "అంచనా" ఆధారం లేని విషయాల ద్వారా వాస్తవాలు సేకరించడం. ఆజ్ఞాన కాలం లో ఎవరి వద్దకు అయితే షైతానులు వచ్చేవో వాళ్ళు ఇదే పని చెసేవారు, షైతానులు ఆకాశం నుంచి సమాచారాలను అందించే వారు ఈ జ్యోతిష్యులు షైతానులు నుంచి అందిన సమాచారం ను స్వంత మాటలు కలిపి ప్రజలకు చెప్పేవారు , ఒకవేళ వీళ్ళు చెప్పిన మాటలు నిజమైతే ప్రజలు వీళ్ళకు దగ్గరై ప్రతీ సమస్యకు పరిష్కారం కొరకు వీళ్ళని ఆశ్రాయించే వారు, మరి భవిష్యవాణులు తెలుసుకునే వారు, అందుకే మనం (సాలేహ్ అల్ఉసైమీన్ వారు) అంటున్నాం, కాహిన్ అంటే : భావిష్యలో జరిగే అగోచార విషయాల్ని తెలియజేసేవాడు .(ఇలా ప్రజల్లో ప్రచారం వుంది)

ఓ విశ్వసులారా ! జ్యోతిష్యుడు అగోచర జ్ఞానం నిరూపించడానికి రెండింటిలో ఒక మార్గాన్ని ఎన్నుకుంటాడు, **మొదటిది**: దైవ దూతల నుంచి సమాచారాన్ని దొంగలిచే షైతాన్ మాటలు వినటం. దీని ఆధారం సహీ బుఖారిలో ఆయేషా రజియల్లాహ్ వారి ఉల్లేఖనం : దైవ దూతలు ఆకాశం మబ్బుల్లో వస్తారు మరియు అల్లాహ్ తీసుకున్న నిర్ణయాలను తెలియజేస్తారు , అక్కడున్న సైతాన్లు రహస్యంగా ఆ మాటలను దైవదూతల నుంచి విని, ఈ చేతబడి చేసే వాళ్ళు, జ్యోతిష్యాలు చెప్పే వాళ్లకు తెలియజేస్తారు , వాళ్ళు ఆ విన్న మాటల్లో తమ తరపునుంచి అబద్ధాలు కలిపి, తమ వద్దకు వచ్చే ప్రజలకు చెప్తారు. (బుఖారి)

అల్లాహ్ దాసులారా! తెలిసిన విషయం ఏంటంటే: జ్యోతిష్యులు ప్రజలకు అబద్ధమైన విషయాలను చెప్తారు, ఒకవేళ వాళ్ళు చెప్పిన విషయంలో ఏదైనా సత్యం ఉంటే , అది సైతాన్ దొంగిలించిన మాటల్లో నుంచి ఉంటుంది, అంతే తప్ప వాళ్ళు చెప్పే అగోచర జ్ఞానానికి దానికి సంబంధం ఉండదు, ఈ విధంగా ప్రజలు వాళ్ళ

చెప్పే విషయాల్లో ఆ ఒక్క సత్యమైన మాట వల్ల వాళ్ళ వలలో చిక్కుకుంటారు , మరియు అందులో కలిసి ఉన్న అబద్ధమైన విషయాలను పట్టించుకోరు, మరికొన్ని సందర్భాల్లో వాళ్ళు చెప్పే పూర్తి విషయాలు అబద్ధం అయినప్పటికీ దాన్ని సత్యమే అని భావిస్తారు. (ఇది మొదటి మార్గం)

రెండవ మార్గం: జిన్నులను ఆశ్రయించటం. ఆ జిన్ ప్రతి మానవుడుతో పాటే ఉండేవాడైనా కావచ్చు లేదా వేరే వాడైనా. ఇది ఎలా అంటే ప్రతి మానవుడు తో పాటు ఒక జిన్ నిమిత్తమై ఉంటాడు , అతను ఆ మానవుడికి చెడు వైపు ఆహ్వానిస్తూ ఉంటాడు, కనుక ఆయేషా రజియల్లాహు వారి ఉల్లేఖనం లో ఈ విధంగా ఉంది: కొంతమంది ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారితో కాహిన్ మరియు జ్యోతిష్యులు గురించి ప్రశ్నించారు , దానికి సమాధానం గా ప్రవక్త వారు అన్నారు "అది పెద్ద విషయం కాదు" దానికి వారు ఇలా అడిగారు " ప్రవక్త కొన్ని సందర్భాల్లో వాళ్ళు చెప్పే మాటలు నిజమవుతాయి కదా" అంటే దానికి జవాబుగా ప్రవక్త వారు ఇలా అన్నారు " వాళ్లు చెప్పే మాటల్లో ఏదైతే నిజం అవుతాయో అవి దైవదూతల నుంచి దొంగలిస్తారు , దానిని ఈ జ్యోతిష్యులు, కాహిన్ లకు చెవిలో కోడికూత మాదిరిగా చెప్తారు, తర్వాత వాళ్ళు ఆ ఒక్క మాటలో వంద అబద్ధాలు కలిపి చెప్తారు. (బుఖారి, ముస్లిం)

కాహిన్ లకు మానవులతో పాటు ఉండే జిన్నాతులకు సంబంధం ఉంది అని చెప్పటానికి ఇది ఒక ఆధారం, ఎందుకంటే ప్రతి మానవుడుతో పాటు ఒక జిన్ నియమిత ఉంటాడు, అతను మానవుడికి చెడు వైపుకు ఆహ్వానిస్తూ ఉంటాడు, ఈ జిన్ ఆ వ్యక్తి యొక్క ప్రతి రహస్యాన్ని ఎరిగి ఉంటాడు, ఏదైతే ఇతర ప్రజలకు తెలియవు. ఉదాహరణకు : ఒక వ్యక్తి యొక్క ఏదో ఒక వస్తువు తప్పిపోతే ఆ వ్యక్తితో పాటు ఉండే జిన్ కి ఆ ప్రదేశము తెలిసి ఉంటుంది, ఎందుకంటే ఎల్లప్పుడూ ఆ వ్యక్తితోనే ఉంటాడు కాబట్టి, ఒకవేళ ఈ వ్యక్తి కాహిన్ కి సంప్రదిస్తే ఆ తప్పిపోయిన వస్తువు గురించి ప్రశ్నిస్తే ఆ జిన్ ఆ కాహిన్ కి ఆ వస్తువు ఒక ప్రదేశం గురించి

తెలియజేస్తాడు, తర్వాత కాహిన్ ఆ ఒక్క మాటతో 100 అబద్ధాలు కలిపి ఆ వ్యక్తికి ఆ ప్రదేశము తెలియజేస్తాడు, చివరికి ఆ వ్యక్తి పోగొట్టుకున్న వస్తువుని పొందిన తర్వాత ఆ కాహిన్ చెప్పిన ప్రతి మాట నిజమే అని భావిస్తాడు, మరియు అతను అగోచర జ్ఞానం కలిగి ఉన్నాడని నమ్ముతాడు, వాస్తవానికి ఆ కాహిన్ ఆ జిన్ను నుంచి విన్న విషయాన్ని అతనికి చెప్పి ఉంటాడు, ఉదాహరణకు: ఒక వ్యక్తి తన భార్యతో చెప్పుకున్న విషయాలు, వాళ్ల తల్లి పేరు ,ఊరు పేరు, ఇంటి అడ్రస్సు, వాళ్ళు చేసే పని, ఇంకా ఆ జిన్ కి, ఆ వ్యక్తికి సంబంధించి తెలిసిన విషయాలన్నీ కూడా, మొదలైనవి.

అల్లాహ్ దాసులారా : కాహిన్ ఏ షైతాన్ని అయితే సంప్రదిస్తాడో అతను షైతాన్ నుంచి సేవలు తీసుకుంటాడు, దానికి బదులు ఆ కాహిన్ అతన్ని ఆరాధిస్తాడు మరియు సైతాన్ లక్ష్యం కూడా ఇదే, అతను పూర్తి ఆదం సంతతిని మార్గ భ్రష్టత్వానికి గురి చేయడానికి లక్ష్యం చేసుకున్నాడు, ఇంకా ఇదే అతని పని మరియు ఇదే అతని సందేశము. అతని వలలో జ్యోతిష్యులు, చేతబడి చేసే వాళ్ళు కాహిన్ అందరూ చిక్కుకుంటారు, వీళ్ళు మానవుల్లో ఉన్న షైతానులు అయితే అతను జిన్నాతుల నుంచి సైతాన్. ఈ షైతాన్లు అందరు కలిసి మానవాళికి అపమార్గం పట్టిస్తారు. (అల్లాహ్ మనందరినీ ఈ షైతాన్లు నుంచి కాపాడుగాక)

అల్లాహ్ దాసులారా ! ఇక్కడ ముఖ్యమైన విషయం ఏమిటంటే ఎవరైతే రుఖైయ్యతుష్ షరియహ్ ద్వారా వ్యాధులను నిర్మూలిస్తారో వీళ్ళు ఆ కాహిన్ చేసే నాటకాలు తెలిసి ఉంటారు , వాళ్ళల్లో ఒక్కరు చెప్పిన విషయం ఏమిటంటే: మీరు కాహిన్ రహస్యాన్ని ఛేదించడం అనుకుంటున్నారు అయితే: " మీకు కూడా తెలియని ఒక విషయము ఆ కాహిన్ ని అడగండి, ఎందుకంటే మీకు తెలియని విషయం కూడా మీతో పాటు ఉన్న జిన్ కి తెలియదు, కనుక ఆ కాహిన్ కి కూడా తెలియకుండా పోతుంది. ఉదాహరణకు నేలపై నుంచి కొన్ని కంకర రాళ్లు తీసుకోండి ,మీ పిడికిలను మూసేసి, తర్వాత కాహిన్ను ప్రశ్నించండి, నా చేతిలో

ఎన్ని రాళ్లు ఉన్నాయని, అతను దానికి సమాధానం ఇవ్వలేడు, మీ నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నిస్తాడు, ఎందుకంటే ఈ విషయము, ఈ సమాధానము మీతో పాటు ఉన్న జిన్నికి కూడా తెలియదు, అలాంటప్పుడు ఆ కాహిన్ ఏం సమాధానం ఇస్తాడు?

సారాంశం ఏమిటంటే: కాహిన్ తమ అన్ని వ్యవహారాలలో జిన్నాతులను ఆశ్రయిస్తాడు , సహాయం తీసుకుంటారు. అన్ని సంఘటనలు , సమాచారాన్ని తెలుసుకోవడానికి షైతాన్ ను ఆశ్రయిస్తాడు . సైతాన్ ఆ కాహిన్ చెవిలో కొన్ని విషయాలు ఊదుతాడు, దానినీ ఆధారంగా చేసుకొని అనేక విషయాలు కలిపి ప్రజలకు తెలియజేస్తారు, ఒకవేళ చెప్పిన మాట నిజమైతే ప్రజలు ఆ కాహిన్ ని అగోచర జ్ఞాని అనుకుంటారు, ఇలా అతని వలలో చిక్కుకుంటారు, ప్రజలు అజ్ఞానంలో దాన్ని మహిమలు కరామాత్ అనుకొని వీళ్ళు అవులియా అల్లాహ్ అనుకుంటున్నారు. వాస్తవానికి వాళ్ళు అవులియాఉష్ షైతాన్ (షైతాన్ స్నేహితులు) ఎలాగైతే అల్లాహ్ ఖుర్ఆన్ లో సూరతుష్ షుఅరా లో ఇలా తెలియజేశారు:

﴿ هَلۡ أُنَبِّئُكُمۡ عَلَىٰ مَن تَنَزَّلُ ٱلشَّيَٰطِينُ ٢٢١ تَنَزَّلُ عَلَىٰ كُلِّ أَفَّاكٍ أَثِيمٖ ٢٢٢ يُلۡقُونَ ٱلسَّمۡعَ وَأَكۡثَرُهُمۡ كَٰذِبُونَ ٢٢٣ ﴾

(ప్రజలారా!) షైతానూలు ఎవడిపైన దిగుతారో నేను మీకు తెలుపనా? అబద్దాలకోరు పాపాత్ములైన ప్రతి ఒక్కరిపై వారు దిగుతారు విని వినని కొన్ని మాటలు చెవుల్లో వేస్తారు వారిలో అనేకులు అబద్ధాలు చెప్పేవారే(షుఅరా: 221-226)

తౌహీద్ ప్రజలారా : నుజూమి కూడా అగోచర జ్ఞానం కలిగి ఉన్నాడని ప్రకటిస్తాడు. నుజూమి అంటే: నక్షత్రాలను చూసి భవిష్యతులొ సంభవించే సంఘటనాల జ్ఞానాన్ని సేకరించేవాడు , ఉదాహరణకు : గాలి వీచే సమయము , వర్షం కురిసే సమయం, చలికాలం ,వేసవి కాలము మరియు ధరలు మారే జ్ఞానము , వాళ్ళు చెప్పే విషయం ఏమిటంటే : ఆకాశంలో నక్షత్రాలు తిరిగే, కలిసే సమయాల్లో దానిని చూసి వీళ్ళు ఈ

విషయాలు తెలియజేస్తారు , మరియు నక్షత్రాలు భూమండలంపై ప్రభావితమై ఉంటాయి అంటారు, దీనిని "ఇల్మె తాసీర్" అంటారు ,మరియు దీని గురించి ప్రచారం చేసుకునే వాడ్ని 'జ్యోతిషి " అని అంటారు , వాళ్లు నక్షత్రాలను చూసి, వాళ్లతో మాట్లాడేటప్పుడు సైతాన్ వాళ్లకు చెప్పాలనుకున్న విషయాన్ని చిత్ర రూపంలో చూపిస్తాడు , దాని ద్వారా వాళ్ళు ప్రజలకు ఈ విషయాలన్నీ చెప్తూ ఉంటారు. (ఇవన్నీ వ్యర్థమైన విషయాలు)

అల్లాహ్ దాసులారా! ఇల్మే నుజూమ్ లో ఓ భాగం: ఆకాశంలో తిరిగే నక్షత్రాలు మరియు అబ్జద్ అక్షరాల (అరబీ ఆల్ఫాబెట్స్) ద్వారా భవిష్యలో జరగబోయే సంఘటనలను తెలియజేయడం కూడా ఉంది, ఇబ్నే అబ్బాస్ వారి చెప్పిన మాటకు ఇదే అర్థము: ఒక జాతి వారు అబూజాద్ (అరబీ ఆల్ఫాబెట్స్) లను ఉపయోగించి , నక్షత్రాలను చూసి ఇలా భవిష్యవాణిలను చెప్పేవాళ్లు నా ఉద్దేశ ప్రకారం వాళ్లు పరలోకంలో ఏం భాగాన్ని పొందలేరు(ఎ ప్రతిఫలం దక్కడు) .

(దీనినీ అబ్దూర్ రాజ్జాక్ వారు ముసన్నఫ్ అనే గ్రంథంలో పేర్కొన్నారు, ఇమామ్ బైహకిఖీ వారు కూడా పేర్కొన్నారు)

ఇల్మే నుజూమ్ లోని ప్రదర్శనలో ఇంకో భాగం ఖగోళ శాస్త్రవేత్తలు(Astronomers), వీళ్ళు మానవ భవిష్యత్తులో సంభవించే విషయాలను తెలుసుకున్నారని మరియు దానిని వార్తల్లో, మాక్సిన్లో ప్రచారం చేస్తూ ఉంటారు, వాళ్ళు చేసే వాదన ఏమిటంటే: ఎవరైతే బిర్జ అక్రబ్ నక్షత్రము మెరిసే సమయంలో పుడతాడో , జన్మించాడో, అతని తలరాత మంచిది కాదని మరి ఎవరైతే "బిర్జ్ మిజాన్" నక్షత్రము మెరిసే సమయంలో జన్మిస్తాడో వాడు మంచి అదృష్టం గలవాడు అని భావించడం, మొదలైనవి

అల్లాహ్ దాసులారా! ఇల్మేనుజూమ్ కూడా చేతబడి కిందే పరిగణించడం జరుగుతుంది. ఈ రెండిటి మధ్య సమానమైన విషయం ఏమిటంటే : షైతాన్ నుండి

సంప్రదింపులు, సంబంధాలు, దాని ఆధారము ఇబ్నె అబ్బాస్ వారి ఉల్లేఖనము, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: ఎవరైతే ఇల్మే నుజూమ్ నేర్చుకున్నాడో అతను చేతబడిలో ఒక భాగాన్ని నేర్చుకున్నట్టే, కనుక ఆ భాగాన్ని పెంచుకునే వాళ్ళు పెంచుకోండి.(సహి ముస్లిం)

ఇల్మే నుజూమ్ ను ఇల్మే తాసీర్ అంటారు. అంటే: నక్షత్రాల ప్రసరణ వలన (నక్షత్రాలు తిరగటం వలన) దాని ప్రభావం భూమండలంపై పడుతుంది. అంటే ప్రవక్త గారి మాట (" అతను జాదులో (చేతబడిలో) ఒక భాగాన్ని నేర్చుకున్నాడు") కు అతను చేతబడిలోని ఒక రకానికి గురయ్యాడు అని అర్థం, మరియు ప్రవక్త గారి మాట" అందులో ఎవరైతే తమ భాగాన్ని పెంచుకోవాలనుకుంటున్నారో పెంచుకోండి" అంటే అర్థము ఎవరైతే ఖగోళ శాస్త్ర జ్ఞానాన్ని నేర్చుకుంటాడో అతను అదే విధంగా చేతబడి విద్యను నేర్చుకున్నాడు , దాన్ని ఇంకా పెంచుకుంటున్నాడు.

అల్లాహ్ దాసులారా! ఇస్లాం ధర్మం యొక్క ప్రత్యేకత ఏమిటంటే మంచి శకునము తీసుకునే ఆజ్ఞ ఇస్తుంది , మరియు మానవుడికి చేసే మార్గదర్శకాలు ఎలా ఉంటాయి అంటే: అందులో ఇహ పరలోకాలా సాఫల్య రహస్యం దాగి ఉంటుంది, షిర్క్, బహు దైవారాధన , పాపాలు, మోసాలు, అబద్ధాల ను నివారిస్తుంది . అందుకే ఇస్లాం సైతాన్ చేష్టలను , మార్గాలను ముందు నుంచే ఆరికట్టింది. కనుక కాహిన్ల వద్దకు వెళ్లటాన్ని నిషేధం చేసింది, మరియు జ్యోతిష్కులు చెప్పే వాళ్ళ వద్దకు వెళ్లే వాళ్ళ విషయంలో కఠినంగా చర్యలు తీసుకోవడం జరిగినది, ఆ కాహిన్ల వద్దకు ప్రశ్నించడానికి వెళ్లినా సరే. ఇమామ్ ముస్లిం వారు ప్రవక్త గారి సతీమణి సఫీయాహ్ రజియల్లాహ్ వారితో ఉల్లేఖించారు, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం వారు అన్నారు: ఏ వ్యక్తి అయితే అగోచారవిషయాలను చెప్పేవాడి (జ్యోతిష్కుడు)వద్దకు వెళ్లి అతన్ని ఏ విషయంలోనైనా ప్రశ్నించినా, లేదా అతను చెప్పిన మాటను నమ్మినా నలభై (40) రోజుల వరకు అతను చేసిన నమాజులు స్వీకరించబడవు(ఆమోదకరమైనవి కావు). (సహి ముస్లిం)

ఏ వ్యక్తి అయితే జ్యోతిష్యుల వద్ద కాహిన్ వద్ద వెళ్లి అతన్ని ఏదైనా విషయంలో ప్రశ్నించాడు, కానీ దానికి ఇవ్వబడిన సమాధానాన్ని నమ్మలేదు, అలాంటి వ్యక్తి యొక్క 40 రోజులు నమాజు స్వీకరించబడవు అని ఖండించే విషయం ఈ హదీస్ ద్వారా స్పష్టమవుతుంది , ఆ వ్యక్తి కాఫిర్ అవ్వడు , (ఎందుకంటే ఇవ్వబడిన సమాధాన్ని స్వీకరించలేదు 'నమ్మలేదు కాబట్టి) అందువల్ల అతను ఇస్లాం నుంచి బహిష్కరించబడడు.

కానీ! ఏ వ్యక్తి అయితే ఆ కాహిన్ వద్దకు వెళ్లి ఏ విషయంలోనైనా అతన్నీ ప్రశ్నిస్తే మరియు అతను ఇచ్చిన సమాధాన్ని సత్యమని నమ్మితే అలాంటి వ్యక్తి ఇస్లాం పరిధిలో నుంచి బహిష్కరించబడినట్టే. ఎందుకంటే అతను ఏదో ఒక విషయాన్ని నమ్మిన తర్వాతే కాహిన్ అగోచర జ్ఞాని అని విశ్వసించినట్టవుతుంది, మరియు అల్లాహ్ కు అంకితమైన ఈ అగోచర జ్ఞానం విషయంలో ఆ కాహిన్ ను సాటి నిలబెట్టినట్టే అవుతుంది , మరి ఇలాంటి వ్యక్తి ఖుర్ఆన్ లో ఇవ్వబడ్డ విషయాలను తిరస్కరించినట్టు , మరియు కుఫ్ర్ కి పాల్పడినట్లు అవుతుంది. హజ్రత్ అబూ హోరేరా వారి ఉల్లేఖనం ప్రకారం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా అన్నారు : ఏ వ్యక్తి అయితే కాహిన్ వద్దకు వెళ్లి , అతను చెప్పిన సమాచారాన్ని సత్యమని విశ్వసిస్తే అతను ప్రవక్త పై అవతరించబడ్డ ధర్మాన్ని(షరియత్) ను తిరస్కరించినట్టే. (మస్నద్ అహ్మద్)

ఇమ్రాన్ బిన్ హుసైన్ (రజి) ఈ విధముగా ఉల్లేఖించెను: ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఈ విధముగా ప్రబోధించెను. “శకునము తీయువాడు, తీయించువాడు, గుప్తవిద్య చేయువాడు, చేయించువాడు, జాదు చేయువాడు, చేయించువాడు మనలోలేరు (అంటే ఇస్లాంలో లేరు). ఏ వ్యక్తి అయినా గుప్త విద్య చేయువాని వద్దకు వెళ్ళి అతడు చేప్పిన మాటలను ధృవీకరించిన ఎడల అతడు మతమును నిరాకరించిన వాడవుతాడు" (దీనిని ఉత్తమ సనద్ బజ్జార్ ఉల్లేఖించెను)

అల్లాహ్ దాసులారా ! ఈ కాహిన్, జ్యోతిష్యుల, కార్యకలాపాలు సూఫీల వద్దనే ఎక్కువగా జరుగుతా ఉంటాయి. ఎందుకంటే వాళ్ళ గురువులు కాహిన్లు లేదా అర్రాఫ్ (జ్యోతిష్యులు) అయి ఉన్నారు, వాళ్ళ గురువులు, విలాయత్ పొంది ఉన్నారు(వలి అని) కరమాత్ (మహిమలు)తెలుసు అని ప్రకటిస్తూ ఉంటారు, మరియు అగోచర జ్ఞానం కలిగి ఉన్న వ్యక్తులు మత్రమే విలాయాత్ మరియు కరామాత్ చేస్తారు అనీ వాళ్ళ నమ్మకం, దాన్ని వాళ్ళు కష్ఫ్ (నేరుగా అల్లాహ్ తో మాట్లాడటం) అనే పేరు పెట్టారు, (ఒకవేళ వాళ్ళు దీనికి అగోచర జ్ఞానం అని పేరు పెడితే ప్రజల ముందు అవమాన పాలవుతారని ఈ విధంగా పేర్లు మార్చారు)

అల్లాహ్ దాసులారా! కహానత్ దాని నిషేధము మరియు కాయిన్ల వద్దకు వెళ్ళటము అవిశ్వాసము అని స్పష్టం చేయడానికి ఇది చాలా లాభకరమైన విషయ సూచిక, కాహిన్, జ్యోతిష్యము చేసినా, చేయించినా, ఈ విద్యను నేర్చుకున్న లేదా మనసులో దానికి సంబంధించి ఇష్టం కలిగి ఉన్న సరే ఇవన్నీ అవిశ్వాస పూరితమైన ఆచరణ.

అల్లాహ్ మనందరికీ ఖురాన్ యొక్క శుభాలతో, ఆశీర్వాదాలతో దీవించును గాక , అల్లాహ్ మనందరినీ వివేకంతో, హితోపదేశంతో కూడిన వాక్యాల ప్రకారం ఆచరించే భాగ్యాన్ని ప్రసాదించు గాక, నేను నా కొరకు మీ కొరకు అల్లాహ్ నుంచి క్షమాపణ వేడుకుంటున్నాను, మరియు మీరు కూడా ఆయన నుంచి క్షమాపణ కోరండి, సందేహంగా ఆయన క్షమించేవాడు దయగలవాడు. ఇంతటితో నా ప్రసంగాన్ని ముగిస్తున్నాను.

రెండవ ఖుత్బా :

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత ...

అల్లాహ్ దాసులారా! ఆయన భీతి కలిగి ఉండండి, కాహీన్ల చేష్టలో " తరక్" అనేది కూడా ఒక భాగమే, ఇది కూడా కాహీన్ల చేష్టలలో ఒక రకమే, దాని ద్వారా అరబ్

వాళ్లు అగోచర జ్ఞానాన్ని ఆర్థిస్తారన్న సంతోషంలో, భ్రమలో ఉండేవారు. తరక్ అంటే " నడవటం" వాళ్లు నేలపై కొన్ని గీతలు గీస్తారు, ఆ గీత ద్వారా వాళ్ళు నడిచినట్టు భావించి , ఆ గీత ద్వారా అగోచర జ్ఞానం తెలిసింది అని వ్యక్తం చేస్తారు.

రమాల్ అనేది కూడా జ్యోతిష్యంలో పరిగణించడం జరుగుతుంది. ఈ పద్ధతి ఎలా అంటే: ఓ వ్యక్తి తమ చేతులారా ఇసుకపై కొన్ని గీతలు గీసి, దాని ద్వారా ఆ గోచర జ్ఞానం ప్రకటిస్తాడు.

కహానత్లో (జ్యోతిష్యంలో) రాళ్లతో కొట్టడం కూడా ఒక భాగమే, ఇది ఎలా అంటే ఎవరైనా వ్యక్తి వచ్చి ఏదో ఒక సంఘటన గురించి ప్రశ్నిస్తే ఈ జ్యోతిష్యుడు తమ వద్ద ఉన్న ఆ చిన్న చిన్న కంకర రాళ్ళను తీసి ఆ రాళ్ల పై కోట్టి దాని ద్వారా ఆ వ్యక్తి అడిగిన సమస్యకు పరిష్కారం సమాధానం తెలుసుకుంటాడు.

కహానత్లో ఫింజాన్ (కప్ప, Cup) చదవటము కూడా భాగమే, ఇది ఎలా అంటే: వ్యక్తి కప్పలో కాఫీ తాగిన తర్వాత మిగిలిన దానిపై ఆ మాంత్రికుడు తమ దృష్టిని కేంద్రీకరిస్తాడు , దాని చుట్టుపక్కల కొన్ని గీతలు గీసి, దాని ద్వారా అగోచర జ్ఞానం కలిగిందని, వచ్చిన వాళ్లకు సమస్యలకు పరిష్కారం చెప్పటము ఇలా చేస్తా ఉంటారు,

ఈ కహానత్లో చేతి రేఖలను చదివి చెప్పటం కూడా భాగ్యమే , అది ఎలా అంటే : జ్యోతిష్యుడు కాహిన్లు చేతి రేఖలను: అడ్డంగా నిలువుగా కలిసి ఉన్న రేఖలను చూసి ప్రజలకు ఇలా ఇలా జరగనున్నది అని చెప్తారు.

ఇక కహానత్లో "అయాఫా" (పక్షుల ద్వారా సకునం తీయడం) కూడా భాగమే దాని పద్ధతి ఏమిటంటే : పక్షులను గాలిలో వదిలి అవి ఒకవేళ కుడివైపు ఎగరతే మంచి సక్కునము లేదా ఎడమవైపు ఎగిరితే చెడు జరుగుతుంది అని సకునాలను తీస్తారు. ఖచ్చితంగా అయ్యప్ప కూడా అధర్మమైన పద్ధతే ఎందుకంటే పక్షులు అల్లాహ్ యొక్క

సృష్టి తాలు వాటిలో మేలు గాని చెడు గాని చేసే శక్తి ఉండదు, అల్లాహ్ వాళ్ల పోషకుడు, పాలకుడు. అల్లాహ్ ఈ విధంగా తెలియజేశారు:

﴿ أَلَمۡ يَرَوۡاْ إِلَى ٱلطَّيۡرِ مُسَخَّرَٰتٖ فِي جَوِّ ٱلسَّمَآءِ مَا يُمۡسِكُهُنَّ إِلَّا ٱللَّهُۚ ﴾

శూన్యాకాశంలో ఆజ్ఞాబద్ధులై ఉన్న పక్షులను వారు చూడ లేదా? అల్లాహ్ తప్ప వాటిని ఆ స్థితిలో నిలిపి ఉంచేవారెవరూ లేరు. నిశ్చయంగా విశ్వసించేవారి కోసం ఇందులో గొప్ప సూచనలున్నాయి.(అల్ నహ్ల్: 79)

ఇంకా ఈ విధంగా అన్నారు:

﴿ أَوَلَمۡ يَرَوۡاْ إِلَى ٱلطَّيۡرِ فَوۡقَهُمۡ صَٰٓفَّٰتٖ وَيَقۡبِضۡنَۚ مَا يُمۡسِكُهُنَّ إِلَّا ٱلرَّحۡمَٰنُۚ إِنَّهُۥ بِكُلِّ شَيۡءم بَصِيرٌ ١٩ ﴾

ఏమిటీ, వీరు తమపై రెక్కల్నిచాచుతూ,(ఒక్కోసారి) ముడుచు కుంటూ ఎగిరే పక్షుల్ని చూడటం లేదా? కరుణామయుడు (అయిన అల్లాహ్) తప్ప వాటిని ఆ స్థితిలో ఎవరూ నిలిపిఉంచటం లేదు. నిశ్చయంగా ప్రతి వస్తువూ ఆయన దృష్టిలో ఉంది.(అల్ ముల్క్: 19)

ఈ కహానత్లో జ్యోతిష్యంలో శకునం కూడా భాగమే అవి కంటికి కనిపించేవే అయినా సరే ,లేదా వినేటటువంటి నుంచి అయినా సరే ,అంటే పావురాలను ఎగిరిపించి సక్కునాలు తీయటము లేదా ఇంటిపై కూర్చున్న గుడ్లగూబను చూసి శకునము తీయటము, లేదా పదిమూడవ (13వ) అంకె నుంచి, మెల్లకన్ను ,కాళ్లు ,లేనివాడు నుంచి శకునము తీయటము, ఉదాహరణకు:" మెల్లకన్ను కలిగి ఉన్న వ్యక్తిని చూసి ఇలా అనటం ఈరోజు మొత్తం దరిద్రంగా ఉంటుంది, మంచి జరగదు" కనుక అతను వ్యాపారం మూసేసి, ఆరోజు మొత్తం కొనటము అమ్మటముగాని చేయకుండా ఉండటము, బహుశా అతనికి ఆరోజు చెడు, కీడు జరుగుతుంది అని , ఆపద విరుచుకు పడుతుందని, తెలిసిపోయినట్టు. ఇంకా ఒక వ్యక్తి కుడి చేయి అరచేతిలో దురద పుట్టితే అలా జరుగుతుందని లేదా ఎడమ చేయి అరిచేతిలో దురద పుడితే

ఇలా జరుగుతుందని భావించటం ఇంకా మొదలైనవి , వీటన్నిటిలో ఏ ఒక్కటి లో కూడా అల్లా చెడును హానిని పెట్టలేదు కానీ ప్రజలు వాటి నుంచి సకునాలను తీస్తున్నారు , చెడు జరుగుతుందని భావిస్తున్నారు, ఆ రోజులను కీడులా భావించుకుంటున్నారు , దీనికి అర్థం ఏమిటంటే: ఆ రోజు ఏం జరుతుందో దాన్ని తెలుసుకొని దేవునికి తెలిసిన అగోచర విషయం లో అల్లాహ్ కు సాటిగా నిలిచాడు, దీని కొరకు వాళ్ళు అసమర్థమైన విషయాలను కారణాలుగా చేస్తున్నారు.

సకుణము తీయడం అనేది హారాం, ఇంకా షిర్క్ కూడా, దీనికి ఆధారం అబ్దుల్లా బిన్ ఉమర్ వారి ఉల్లేఖనం, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం వారు ఇలా వివరించారు: ఎవరి సకునము అతనికి తమ అవసరాలను తీర్చకుండా ఆపేసిందో అతను షిర్క్ చేసినట్టు, దానికి సహాబాలు అడిగారు" దానికి పరిహారం ఏమిటి "? దానికి ప్రవక్త వారు ఇలా అన్నారు:

(اللهم لا خير إلا خيرك، ولا **طير إلا طيرك**، ولا إله غيرك)

ఓ అల్లాహ్ నువ్వు ప్రసాదించిన మేలు కన్నా మరో మేలు ఏదీ లేదు, నువ్వు నియమించిన సకునము కన్నా మరో శకునము లేదు, మరియు నీవు తప్ప మరో ఆరాధ్యుడు లేడు (అహ్మద్)

శకునం" హరాం అనడానికి ప్రవక్త గారి ఈ హదీస్ కూడా మనకు ఆధారం : వ్యాధి తనంతట తానే వ్యాపించడం, శకునం తీయటము, మరియు గుడ్లగూబ వల్ల కీడు, సఫర్ మాసం వల్ల శకునం ఇలాంటివి ఏమీ లేవు(అన్ని వ్యర్థ మాటలే) (బుఖారి)

ప్రవక్త గారి మాట" శకునం లేదు" దీనివల్ల శకునాలు ఏమీ లేవు అన్న మాట పూర్తిగా స్పష్టమవుతుంది.

సారాంశము ఏమిటంటే : కహానత్ " "జ్యోతిష్యం " లో చాలా రకాలు ఉన్నాయి, కానీ అన్ని రకాల లో సమాంరతమైన విషయము ఏమిటంటే అది "అగోచర జ్ఞానం

ప్రకటన", పద్ధతులు వేరేగా ఉంటాయి, అందులో కొన్ని షైతానులతో సంబంధం ఉంటుంది, మరికొందరు కేవలం ఉట్టిగా ప్రకటనలు చేస్తారు, దాని ద్వారా ప్రజలను మోసం చేస్తారు, తమ వలలో పడేసుకుంటారు . అల్లాహ్ మనందరినీ వీళ్ళ నుంచి కాపాడుగాక.

ముగింపు ప్రసంగం :

మీరు తెలుసుకోవాల్సిన విషయం ఏమిటంటే అల్లాహ్ మిమల్ని గొప్ప పనినీ ఆదేశించాడు . అల్లాహ్ ఆదేశం:

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి. (అల్ అహ్ జాబ్:56)

اللهم صل وسلم على عبدك ورسولك مُحَمَّد، وارض عن أصحابه الخلفاء، الأئمة الحنفاء، وارض عن التابعين ومن تبعهم بإحسان إلى يوم الدين.

అంశము : ఇస్లాం నుంచి బహిష్కరించే ఎనిమిదవ విషయము: విశ్వాసులకు వ్యతిరేకంగా కాఫీర్లకు సహాయం చేయటము

إِنَّ الْحَمْدَ لِلَّهِ، نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللَّهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وسَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللَّهُ فَلَا مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلَا هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لَا إله إِلَّا اللَّهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ.

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

అల్లాను విశ్వసించడంతో విశ్వాసులను స్నేహితులుగా చేసుకోవటము కూడా లాజిం (ఖచ్చితమవుతుంది).

అల్లాహ్ దాసులారా! అల్లాహ్ భీతి కలిగి ఉండండి, ఎల్లప్పుడూ ఆయనకు భయపడుతూ ఉండండి, ఆయనకు విధేయత చూపండి, అవిధేయతకు పాల్పడమాకండి, ఇంకా గుర్తుంచుకోండి అల్లాహ్ ను విశ్వసించడం లో "విశ్వాసులను స్నేహితులుగా చేసుకోవడం" ఓ ఖచ్చితమైన భాగం, అంటే వాళ్ళను ప్రేమించడం , వాళ్ళను సహకరించడం, అల్లాహ్ ఈ విధంగా ఆజ్ఞాపించాడు:

﴿ وَٱلْمُؤْمِنُونَ وَٱلْمُؤْمِنَٰتُ بَعْضُهُمْ أَوْلِيَآءُ بَعْضٍ ۚ يَأْمُرُونَ بِٱلْمَعْرُوفِ وَيَنْهَوْنَ عَنِ ٱلْمُنكَرِ وَيُقِيمُونَ ٱلصَّلَوٰةَ وَيُؤْتُونَ ٱلزَّكَوٰةَ وَيُطِيعُونَ ٱللَّهَ وَرَسُولَهُۥٓ ۚ أُو۟لَٰٓئِكَ سَيَرْحَمُهُمُ ٱللَّهُ ۗ إِنَّ ٱللَّهَ عَزِيزٌ حَكِيمٌ ﴿٧١﴾ ﴾

విశ్వాసులైన పురుషులూ, విశ్వాసులైన స్త్రీలూ - వారంతా ఒండొకరికి మిత్రులుగా (సహాయకులుగా, చేదోడువాదోడుగా) ఉంటారు. వారు మంచిని గురించి ఆజ్ఞాపిస్తారు. చెడుల నుంచి వారిస్తారు. నమాజులను నెలకొల్పుతారు,

జకాత్‌నుచెల్లిస్తారు. అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకు విధేయులై ఉంటారు. అల్లాహ్ అతి త్వరలో తన కారుణ్యాన్ని కురిపించేది వీరి పైనే. నిస్సందేహంగా అల్లాహ్ సర్వాధిక్యుడు, వివేచనాశీలి. **(అల్ తౌబా: 71)**

అల్లాహ్ ను విశ్వసించడంతో కుఫ్ర్ మరియు కాఫీరులను ద్వేషించడం (లాజిమవుతుంది) కచ్చితంగా అవుతుంది. మరియు కాఫిర్లతో సంబంధాలు, మరియు స్నేహం యొక్క అర్థము, వివరణ.

విశ్వాసులారా! అల్లాహ్ ను విశ్వసించడంతో కుఫ్ర్ మరియు కాఫిర్లతో ద్వేషము, శత్రుత్వము ఖచ్చితమవుతుంది , వాళ్లతో సంబంధం తెంచటాన్ని వ్యక్తం చేయటము, కచ్చితం అవుతుంది. ఎందుకంటే అసలైన విశ్వాసి అంటేనే: అల్లాహ్ ఆయన ప్రవక్త ప్రియులను ప్రేమిస్తాడు మరియు అల్లాహ్ మరియు ప్రవక్త శత్రువుల పట్ల ద్వేషము , శత్రుత్వము కలిగి ఉంటాడు, మరియు అవిశ్వాసులతో ప్రాపంచిక ప్రయోజనం కొరకు స్నేహం చేసుకోవడంతో అది ఫిస్క్ (పాపం) మరియు అల్లాహ్ మాటను తిరస్కరించినట్టే , ఇంకా అతను కబీరహ్ గునాహ్ కి పాల్పడినట్టే (మహా పాపానికి పాల్పడినట్టే). కానీ ఇలాంటి కుఫ్ర్ తో ఇస్లామీయ పరిధిలో నుంచి బహిష్కరించడం అనేది జరగదు, అల్లా స్వతహాగా కాఫిర్లతో స్నేహం చేయకండి అని ఖురాన్ లోని అనేక వాక్యాల్లో తెలియజేశారు, ఉదాహరణకు ఈ వాక్యము:

﴿ لَّا يَتَّخِذِ ٱلۡمُؤۡمِنُونَ ٱلۡكَٰفِرِينَ أَوۡلِيَآءَ مِن دُونِ ٱلۡمُؤۡمِنِينَۖ وَمَن يَفۡعَلۡ ذَٰلِكَ فَلَيۡسَ مِنَ ٱللَّهِ فِي شَيۡءٍ ﴾

విశ్వాసులు తమ తోటి విశ్వాసులను వదలి అవిశ్వాసులను స్నేహితులుగా చేసుకోరాదు. అలా చేసేవాడు ఏ విషయం లోనూ అల్లాహ్‌తో సంబంధం లేనివాడు.(ఆలె ఇమ్రాన్: 28)

ఇంకోచోట ఈ విధంగా అన్నారు:

﴿ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ لَا تَتَّخِذُواْ عَدُوِّي وَعَدُوَّكُمۡ أَوۡلِيَآءَ تُلۡقُونَ إِلَيۡهِم بِٱلۡمَوَدَّةِ وَقَدۡ كَفَرُواْ بِمَا جَآءَكُم مِّنَ ٱلۡحَقِّ ﴾

విశ్వసించిన ఓ ప్రజలారా! నా శత్రువుల్ని, మీ శత్రువుల్ని మీ స్నేహితులుగా చేసుకోకండి. మీరేమో స్నేహపూర్వకంగా వారివైపు సందేశం పంపుతున్నారు. వారేమో మీ వద్దకు వచ్చిన సత్యాన్ని త్రోసిపుచ్చారు.(అల్ ముమ్ తహిన : 1)

"కాఫిర్లతో స్నేహం చేయడం" అర్థము మరియు దాని ఆజ్ఞ

అల్లాహదాసులారా! కాఫిర్లతో స్నేహం చేయటము సంబంధం కొనసాగించడం కన్నా పెద్ద పాపము, ఇక్కడ కాఫీర్లకు స్నేహం అంటే అర్థము : విశ్వాసులకు వ్యతిరేకంగా వాళ్ళు సహాయం చేయటము, విశ్వాసులకు, అవిశ్వాసుల మధ్య యుద్ధం జరిగితే అవిశ్వాసులతోపాటు నిలబడటం, వాళ్లకు ఆయుధము ,ధనము మశోరాల ద్వారా సహాయం చేయటము, దాని వెనకాల ఉద్దేశము అవిశ్వాసుల ధర్మం ఇస్లాంపై మించిపోవాలని , అధికమవాలన్న ఆలోచన ఉంటే ఇలా చేయటము వలన ఇస్లామియా బహిష్కరణలో ఒకదానికి పాల్పడినట్టే, (అల్లాహ్ శరణ) దీనికి అల్లాహ్ చెప్పిన ఈ వాక్యము ఆధారము:

﴿ وَمَن يَتَوَلَّهُم مِّنكُمۡ فَإِنَّهُۥ مِنۡهُمۡۗ إِنَّ ٱللَّهَ لَا يَهۡدِي ٱلۡقَوۡمَ ٱلظَّٰلِمِينَ ٥١ ﴾

మీలో ఎవరయినాసరే వారితో చెలిమిచేస్తే అతడు కూడా వారిలో ఒకడుగానే భావించబడతాడు. నిశ్చయంగా దుర్మార్గులకు అల్లాహ్ సన్మార్గం చూపడు.(అల్ మాయిదా: 51)

కాఫీర్లతో స్నేహం చేయటము కుర్ఫ్ కావడానికి కారణం ఏంటంటే: దీనితో ఇస్లాం మరియు ముస్లింలతో ద్వేషము, శత్రుత్వం స్పష్టమవుతుంది , ఇది కుఫ్రు.

ఎందుకంటే అల్లాహ్ తనను, తమ ప్రవక్తను, తమ ధర్మాన్ని మరియు పూర్తి ముస్లింలను ప్రేమించాలన్న ఆదేశం ఇచ్చారు, ఇక ప్రేమించిన వాళ్లకు వ్యతిరేకంగా

అవిశ్వాసులకు సహాయం చేయడం అంటే అది విశ్వాసుల ప్రేమకు విరుద్ధము . (మనం విశ్వాసలను ప్రేమించట్లేదు అని అర్థము , అల్లాహ్ మనందరినీ దీన్నుంచి రక్షించుగాక)

అల్లామా షిన్ఖీతి రహీమహుల్లహ్ వారు, అల్లాహ్ మాట(పై వివరించ బడ్డ వాక్యము)కు వివరణ రాస్తూ అన్నారు: ఏ వ్యక్తి అయితే యూదులను, నసారాను (క్రైస్తవులను) స్నేహితులుగా చేసుకుంటాడో, అతను వాళ్లతో స్నేహం చేయడం వలనే వాళ్లలోనే అయిపోతాడు, ఇంకోచోట అన్నారు వాళ్లతో స్నేహం చేయడం వలన అల్లాహ్ ఆగ్రహానికి, కోపానికి గురవుతాడు, అతనిపై శాశ్వతమైన శిక్ష నియమితం చేయడం జరుగుతుంది, ఒకవేళ విశ్వాసి అయితే వాళ్లతో స్నేహమే చెయ్యడు.

ఓ విశ్వాసులారా! ఇది ఆశ్చర్యకరమైన విషయం, ఒక విశ్వాసి ఇంకో విశ్వాసికి వ్యతిరేకంగా అవిశ్వాసులకు సహాయం చేయడము, ఇది కేవలం కపటము లేదా కపట గుణం కలిగి ఉన్న వాళ్ళు మాత్రమే చేస్తారు, ఉదాహరణకు: రవాఫిజ్(ఇస్లాం నుంచి బహిష్కరించబడ్డ ఒక తెగ) మరియు అవిశ్వాసుల దేశాల్లో వెళ్లి స్థిరపడిన వాళ్లు మాత్రమే ఇలా చేస్తారు , వాళ్ళ సైన్యంలో చేరిపోయి వాళ్ళతో కలిసి పనిచేసే వాళ్ళు, ఇలాంటి వాళ్లే ముస్లింలకు వ్యతిరేకంగా అవిశ్వాసులకు సహాయం చేస్తారు, ఎందుకంటే ఇది వాళ్ల ఉద్యోగంలో ఒక భాగం అని భావిస్తారు. (అల్లాహ్ మనల్ని రక్షించుగాక) (అల్ ఫతావా/ ఇబ్ను తైమియహ్)

అల్లాహ్ మనందరికీ ఖురాన్ యొక్క శుభాలతో, ఆశీర్వాదాలతో దీవించును గాక , అల్లాహ్ మనందరినీ వివేకంతో, హితోపదేశంతో కూడిన వాక్యాల ప్రకారం ఆచరించే భాగ్యాన్ని ప్రసాదించు గాక, నేను నా కొరకు మీ కొరకు అల్లాహ్ నుంచి క్షమాపణ వేడుకుంటున్నాను, మరియు మీరు కూడా ఆయన నుంచి క్షమాపణ కోరండి, సందేహంగా ఆయన క్షమించేవాడు దయగలవాడు. ఇంతటితో నా ప్రసంగాన్ని ముగిస్తున్నాను.

రెండవ ఖుత్బా :

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత ...

అల్లాహ్ దాసులారా ఆయన భీతి కలిగి ఉండండి ఇంకా గుర్తుంచుకోండి కాఫిర్లతో ద్వేషము అంటే వాళ్లపై దౌర్జన్యం చేయటం గాని వాళ్లతో వ్యాపారం చేయకుండ ఉండటం గాని వేతనాలు చెల్లించకుండ ఉండటం గాని వాగ్దానాలు భంగం చేయటం అనేది ఎంతమాత్రం కాదు , అఖీదా విషయంలో ఇదొక చాప్టర్ మరియు వ్యవహారాలు ఇవన్నీ మరో విషయం, వ్యవహారాలలో న్యాయము, ధర్మము చేయటము మరియు నైతికతల విషయంలో ఉత్తమ రీతిలో వాళ్లతో మెలగటము ఇది తప్పనిసరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు కాఫిర్లతో వ్యవహారాలు జరిపేవారు అయినప్పటికీ ప్రవక్త వారు ధార్మిక విషయంలో వాళ్ళ ధర్మం పట్ల ద్వేషము కలిగి ఉండేవారు, కానీ ప్రవక్త వారు ఎల్లప్పుడూ వాళ్ళతో మంచితనంగానే వ్యవహరించేవారు, ఉత్తమ రీతిలో మెలిగేవాళ్లు , యుద్ధంలో ఖైదీల మాదిరిగా వచ్చిన ఆవిశ్వాసుల సరే, ప్రవక్త వారు ఖైదీల విషయంలో ఈ విధంగా వ్యవహరించారు:

﴿ وَيُطۡعِمُونَ ٱلطَّعَامَ عَلَىٰ حُبِّهِۦ مِسۡكِينٗا وَيَتِيمٗا وَأَسِيرًا ٨ ﴾

అల్లాహ్ ప్రీతికోసం నిరుపేదలకు, అనాధులకు, ఖైదీలకు అన్నం పెడుతుంటారు. (76: 8)

ముగింపు ప్రసంగం :

మీరు తెలుసుకోవాల్సిన విషయం ఏమిటంటే అల్లాహ్ మిమల్ని గొప్ప పనినీ ఆదేశించాడు . అల్లాహ్ ఆదేశం:

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.)

اللهم صل وسلم على عبدك ورسولك مُحَمَّد، وارض عن أصحابه الخلفاء، الأئمة الحنفاء، وارض عن التابعين ومن تبعهم بإحسان إلى يوم الدين.

ఓ అల్లాహ్ మాకు ప్రపంచంలో మేలును ,పుణ్యాన్ని పరలోకంలో సాఫల్యాన్ని ప్రసాదించు, మరియు నరక శిక్షల నుండి మమ్ములను కాపాడు.

అల్లాహ్ మన హృదయాలను కపటం నుంచి మన ఆచరణను ప్రదర్శన బుద్ధి నుంచి మరియు మా చూపులను ద్రోహం నుంచి కాపాడుగాక .

ఓ అల్లాహ్ మేము నీతో స్వర్గం గురించి ప్రాధేయపడుతున్నాము, మరియు ఆ స్వర్గం లోకి ప్రవేశించేటువంటి ఆచరణని మాకు ప్రసాదించమని వేడుకుంటున్నాము మరియు ఆ నరకం నుండి నీ శరణు వేడుకుంటున్నాము మరియు నరకానికి దగ్గర చేసేటువంటి ప్రతి పని నుండి నీ శరణు కోరుకుంటున్నాము.

اللهم صل على نبينا مُحَمَّد وآله وصحبه وسلِّم تسليما كثيرا.

అంశము : ఇస్లాం నుంచి బహిష్కరించే తొమిదవ విషయము:ఇస్లాం నుంచి తొలిగిపోవచ్చు అనే విశ్వాసం కలిగిఉండటం .

إِنَّ الْحَمْدَ لِلَّهِ، نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللَّهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وسَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللَّهُ فَلَا مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلَا هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لَا إله إِلَّا اللَّهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ.

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

షరియత్ పూర్తి మానవాళికి , జిన్నాతులకి సాధారణంగా వర్తిస్తుంది.

అల్లాహ్ దాసులారా! ఆయన భీతి కలిగి ఆయనకు భయపడుతూ ఉండండి , ఆయనకు విధేయత చూపండి, అవిధేయతకు పాల్పడమాకండి, ఇంకా గుర్తుంచుకోండి ఇస్లామీయ షరియత్ ప్రళయం సంభవించే వరకు పూర్తి మానవాళితో పాటు జిన్నాతులకు కూడా వర్తిస్తుంది, అల్లాహ్ తమ ప్రవక్తతో ఈ విధంగా తెలియజేశారు:

﴿ قُلۡ يَٰٓأَيُّهَا ٱلنَّاسُ إِنِّي رَسُولُ ٱللَّهِ إِلَيۡكُمۡ جَمِيعًا ﴾

(ఓ ముహమ్మద్!) వారికి చెప్ప : "ఓ ప్రజలారా! నేను భూమ్యాకాశాల సామ్రాజ్యానికి అధిపతి అయిన అల్లాహ్ తరపున మీ అందరి వద్దకు పంపబడిన ప్రవక్తను.(అల్ ఆరాఫ్ : 158)

ఇక్కడా ప్రజల్లో మానవులతో పాటు జిన్నాతులు కూడా భాగమై ఉన్నారు.

ఇంకా హదీస్ లో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: నాకు ఐదు విషయాలు ప్రసాదించబడ్డాయి అవి మునుపటి ఏ ప్రవక్తకి కూడా ఇవ్వబడలేదు, అందులో మీరు "మునుపటి ప్రవక్తలు తమ జాతి కొరకు మాత్రమే పంపించబడ్డారు కానీ నేను పూర్తి మానవాళి కొరకు ప్రవక్తగా పంపించబడ్డాను" దీని ప్రస్తావన చేశారు (బుఖారి, ముస్లిం)

అల్లాహ్ ప్రవక్తల అందరితో ఈ వాగ్దానం తీసుకున్నాడు: మీరు చిట్టచివరి ప్రవక్త మొహమ్మద్ వారి కాలాన్ని పొందితే ఖచ్చితంగా ఆయననూ అనుసరించాలని మరియు ఆయన షరియత్ ప్రకారంగా ఆచరించాలని.

ఓ విశ్వాసులారా! అల్లాహ్ తమ ప్రవక్తల అందరితో ఈ వాగ్దానం తీసుకున్నాడు: ఒకవేళ వారందరూ కూడా చిట్టచివరి ప్రవక్త వారి కాలాన్ని పొందుతే ఆయన షరియత్ ను అనుసరించాలి మరియు ఆయనకు సహకరించాలి. అల్లాహ్ ఆజ్ఞ ఈ విధంగా ఉంది:

﴿ وَإِذۡ أَخَذَ ٱللَّهُ مِيثَٰقَ ٱلنَّبِيِّـۧنَ لَمَآ ءَاتَيۡتُكُم مِّن كِتَٰبٖ وَحِكۡمَةٖ ثُمَّ جَآءَكُمۡ رَسُولٞ مُّصَدِّقٞ لِّمَا مَعَكُمۡ لَتُؤۡمِنُنَّ بِهِۦ وَلَتَنصُرُنَّهُۥۚ قَالَ ءَأَقۡرَرۡتُمۡ وَأَخَذۡتُمۡ عَلَىٰ ذَٰلِكُمۡ إِصۡرِيۖ قَالُوٓاْ أَقۡرَرۡنَاۚ قَالَ فَٱشۡهَدُواْ وَأَنَا۠ مَعَكُم مِّنَ ٱلشَّٰهِدِينَ ٨١ فَمَن تَوَلَّىٰ بَعۡدَ ذَٰلِكَ فَأُوْلَٰٓئِكَ هُمُ ٱلۡفَٰسِقُونَ ٨٢ أَفَغَيۡرَ دِينِ ٱللَّهِ يَبۡغُونَ وَلَهُۥٓ أَسۡلَمَ مَن فِي ٱلسَّمَٰوَٰتِ وَٱلۡأَرۡضِ طَوۡعٗا وَكَرۡهٗا وَإِلَيۡهِ يُرۡجَعُونَ ٨٣ ﴾

అల్లాహ్ (తన) ప్రవక్తల నుండి వాగ్దానం తీసుకున్నప్పుడు, "నేను మీకు గ్రంథాన్ని, వివేకాన్ని ఒసగిన తరువాత, మీ వద్ద ఉన్న దాన్ని సత్యమని ధృవీకరించే ప్రవక్త మీ వద్దకు వస్తే మీరు తప్పకుండా అతన్ని విశ్వసించాలి, అతనికి సహాయపడాలి" అని చెప్పాడు. తరువాత ఆయన, "ఈ విషయాన్ని మీరు ఒప్పు కుంటున్నారా? నేను మీపై మోపిన బాధ్యతను స్వీకరిస్తు

న్నారా?" అని ప్రశ్నించగా, "మేము ఒప్పుకుంటున్నాము" అని అందరూ అన్నారు. "మరయితే దీనికి మీరు సాక్షులుగా ఉండండి. మీతోపాటు నేనూ సాక్షిగా ఉంటాను" అని అల్లాహ్ అన్నాడు. దీని తరువాత కూడా ఎవరు వెనుతిరిగిపోతారో వారే పరమ అవిధేయులు. ఆకాశాలలోనూ, భూమిలోనూ ఉన్న వారంతా - తమకు ఇష్టమున్నా లేకపోయినా అల్లాహ్ విధేయతకు కట్టుబడి ఉండగా, వీరు అల్లాహ్ ధర్మాన్ని కాకుండా మరో ధర్మాన్ని అన్వేషిస్తున్నారా? ఎట్టకేలకు వారంతా ఆయన వైపునకే మరలించబడతారు.(ఆలె ఇమ్రాన్: 81-83)

దైవ ప్రవక్త వారు ఉమర్ బిన్ ఖాత్తాబ్ చేతిలో ఆహ్లెకితాబ్ (యూదులు, క్రైస్తవులు) వాళ్ల గ్రంథాల నుంచి కొన్ని కాగితాలు చూసి ఆగ్రహానికి గురయ్యారు మరియు అన్నారు" అల్లాహ్ సాక్షిగా ఒకవేళ మూసా ప్రవక్త బ్రతికీవున్న నన్ను అనుసరించాల్సిందే నాకు విధేయత చూపించాల్సిందే"(ఇమామ్ అహ్మద్ వారు జాబిర్ రజియల్లాహ్ వారితో ఉల్లేకించారు, ఇర్వా ఉల్ గలీల్ లో అల్లామా ఆల్బాని రహిమహుల్లాహ్ వారు ప్రామాణికంగా ఖరారు చేశారు)

ప్రామాణికమైన హదీస్ లో ఈసా బిన్ మర్యం వారు చివరి కాలంలో ఆకాశం నుంచి దిగిన తర్వాత కూడా చిట్టచివరి ప్రవక్త మొహమ్మద్ వారి షరియత్ ప్రకారమే ఆచరిస్తారు మరియు షరియత్ ప్రకారమే ధర్మాన్ని బోధిస్తారు, నిర్ణయాలు ఇస్తారు.(ప్రవక్త ఈసా మసీహ్ వారి అవతరణ మరియు దర్జాల్ ని హతమార్చడం అనే ఈ పూర్తి సంఘటన సహీ ముస్లిం గ్రంథంలో ఉన్నది మరియు జాబిర్ బిన్ అబ్దుల్లా వారితో కూడా ఉల్లేఖనం ఉంది)

ఇస్లామియా షరియత్ మునుపటి ధర్మా చట్టాలన్నిటిని రద్దు చేస్తుంది.

అల్లాహ్ దాసులారా! ఇస్లామియా షరియత్ మునుపటి షరియతులను రద్దు చేస్తుంది, అంటే: మునుపటి ధర్మాలలో ఏదైతే నియమ నిబంధనలు వాటన్నిటిని

రద్దు చేస్తుంది కానీ ఖురాన్ ధ్రువీకరించిన, సమర్థించిన ,నియమాలను తప్పా . అల్లాహ్ ఈ విధంగా ఆదేశం ఇచ్చారు:

﴿ وَأَنزَلۡنَآ إِلَيۡكَ ٱلۡكِتَٰبَ بِٱلۡحَقِّ مُصَدِّقٗا لِّمَا بَيۡنَ يَدَيۡهِ مِنَ ٱلۡكِتَٰبِ وَمُهَيۡمِنًا عَلَيۡهِۖ ﴾

ఇంకా (ఓ ప్రవక్తా!) మేము నీ వైపుకు ఈ గ్రంథాన్ని సత్య సమేతంగా అవతరింపజేశాము. అది తనకన్నా ముందు వచ్చిన గ్రంథాలను సత్యమని ధృవీకరిస్తుంది, వాటిని పరిరక్షిస్తుంది.(అల్ మాయిదా: 48)

అంటే ప్రవక్త మేము మీ వైపుకు అవతరించబడిన ఖుర్ఆన్ లో వివరించబడ్డ విషయాలన్నీ సత్యం పై ఆధారపడి ఉన్నాయి, మరియు మునుపటి గ్రంథాలను ధ్రువీకరిస్తు అవన్నీ అల్లాహ్ తరపు నుంచి అవతరించబడ్డాయని సాక్ష్యం ఇస్తుంది . అందులో బోధించబడిన నియమాలను ధ్రువీకరిస్తుంది, అందులో తాలు మేలు, వక్రీకరించబడ్డ విషయాలను స్పష్టం చేస్తుంది మరియు దానిలోని కొన్ని నియమాలను రద్దు చేస్తుంది.

ఇస్లామియా షరియత్ ప్రళయ దినం వరకు స్థాపించబడుతూనే ఉంటుంది.

అల్లాహ్ దాసులారా! ఇస్లామియా షరియత్ ప్రవక్త గారి దౌత్యం నుంచి మొదలైంది,మరయు ప్రళయ దినం వరకు ఉంటుంది, మునుపటి ధర్మాలు తాత్కాలికంగా, నియమిత గడువు వరకు ఉండేవీ, దాని తర్వాత ఇంకో ధర్మము షరియత్ అవతరించబడితే అది రద్దు చేయబడేవి ఈ ప్రక్రియ ఇదే విధంగా కొనసాగుతూ వచ్చింది.

ఇస్లామియా షరియత్ ద్వారా మునుపటి షరియతులను మరియు ప్రవక్త గారి నబువత్ (దౌత్యం) నుంచి మునుపటి ప్రవక్తల దౌత్యాన్ని

మరియు చిట్టచివరి ఖురాన్ గ్రంథం నుంచి గ్రంథాల పరంపరను సమాప్తి చేయడం జరిగినది.

ఇస్లామియా షరియత్ ద్వారా మునుపటి షరియతులను మరియు ప్రవక్త గారి నబువత్ (దౌత్యం) నుంచి మునుపటి ప్రవక్తల దౌత్యాన్ని మరియు చిట్టచివరి ఖురాన్ గ్రంథం నుంచి గ్రంథాల పరంపరను మరియు ప్రవక్త గారి జాతి నుండీ ప్రతీ ఉమ్మతే ఇజాబత్ (ప్రశ్నించ బడే జాతులు) ల సమాప్తి చేయడం జరిగినది.

ఇస్లామియా షరియత్ పరిధినీ తొలగించుకోవచ్చు (హద్దులను దాటవచ్చు) అన్న విశ్వాసం కలిగి ఉండటం కూడా ఇస్లామియా షరియత్ నుంచి బహిష్కరించబడటం లో భాగమే.

అల్లాహ్ దాసులారా! పై వివరించబడ్డ ఆధారాల ద్వారా స్పష్టమవుతున్న విషయం ఏమిటంటే ఇస్లాంలో ప్రవేశించటం మరియు దాన్ని అవలంబించడం నియమాలలో ముఖ్యమైన నియమము మరియు ఏ వ్యక్తికి కూడా ఇస్లాం ధర్మ అవగాహన లేకుండా అజ్ఞానంలో ఉండటం అనేది సమంజసం కాదు కనుక ఏ వ్యక్తి అయితే ఇస్లామీయ పరిధిలో నుంచి తొలగింపబడవచ్చు (హద్దులను దాట వచ్చు) అన్న విశ్వాసం కలిగి ఉంటే ఆ వ్యక్తి (కుఫ్ర్ కి) అవిశ్వాసానికి కుపాల్పడినట్టే, ఇలాంటి వ్యక్తి నమాజు , రోజాలను పాటించిన, నేను విశ్వాసి అని ప్రకటించినప్పటికీ కూడా అతను అవిశ్వాసియే. కనుక ఏ వ్యక్తి అయితే ఇలా అంటాడో : "మానవుడు యూద మతం, క్రైస్తవ మతం, ఇతర ఏ మతాలలో ఉండి దాని ద్వారా అల్లాహ్ ను ఆరాధించవచ్చు, " అంటాడో అతను కుఫ్ర్ కి పాల్పడినట్టే. (అల్లాహ్ శరణ) ఇలా ఎందుకంటే తను అల్లా ఆజ్ఞను తిరస్కరించాడు మరియు ఖురాన్ సందేశాన్ని విస్మరించాడు, అతను కుఫ్ర్ కి పాల్పడ్డాడు అని చెప్పటానికి ఈ వాక్యము ఆధారము:

﴿ وَمَن يَبۡتَغِ غَيۡرَ ٱلۡإِسۡلَٰمِ دِينٗا فَلَن يُقۡبَلَ مِنۡهُ وَهُوَ فِي ٱلۡأٓخِرَةِ مِنَ ٱلۡخَٰسِرِينَ ٨٥ ﴾

ఎవరయినా ఇస్లాంను కాకుండా మరో ధర్మాన్ని అన్వేషిస్తే అతని ధర్మం స్వీకరించబడదు. అలాంటి వ్యక్తి పరలోకంలో నష్టపోయినవారిలో చేరిపోతాడు.(ఆలె ఇమ్రాన్: 85)

షేఖుల్ ఇస్లాం ఇబ్నె తఇమియహ ఇలా అన్నారు : మొహమ్మద్ బిన్ అబ్దుల్లా బన్ అబ్దుల్ముత్తలిబ్ వారు మానవులు ,జిన్నాతులు,అరబులకు, అరబేతరులకు దగ్గరున్నవారికి దూరం ఉన్న వారికి, ధనవంతుడికి, పేదోడికి, దైవం పట్ల భీతి కలవాడు, భీతి లేనివాడు ప్రతి ఒక్కరు వైపు అల్లాహ్ తరపునుంచి పంపించబడ్డ ప్రవక్త మరియు ప్రవక్తలలో చిట్టచివరి ప్రవక్త , మీపై అవతరించబడ్డ గ్రంథము కూడా మునుపటి గ్రంథాలను ధృవపరుస్తుంది మరియు దానిని రక్షిస్తుంది

కనుక మానవులు మరియు జిన్నాతులు నుంచి ఎవరైతే ప్రవక్త వారి విధేయత మీ అనుసరణ మరియు మీతో పాటు పంపించబడ్డ గ్రంథము , దానిని అనుసరించిన, అనుసరించక పోయినా ఏదైనా మనకు స్వేచ్ఛ ఉంది అని భావిస్తే అతను కుఫ్ర్ కి పాల్పడినట్టే (మజ్మూ ఫతావ) ఇంకా క్లుప్తంగా ఈ విధంగా అన్నారు:

ఒకవేళ ఎవరైనా ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం వారి పద్ధతి కాకుండా వేరే వాళ్ళ పద్ధతి సంపూర్ణమైనది మరియు వేరే వలి యొక్క కొరకు ప్రవక్త గారి అనుసరణ నుంచి బయటకు రావతానికి అవకాశముంది అని భావిస్తే అతను కూడా కాఫిరే, తాను తౌబా చేసిన తర్వాత కూడా తన మాటపై స్థిరపడి ఉంటే అతనికి హతమార్చడం , చంపటం వాజిబ్ , తప్పనిసరి.

మార్గభ్రష్టత్వానికి లోనయి ఇస్లాం నుంచి బహిష్కరించబడ్డ కొన్నిరకాల ఫిర్ఖాలు, తెగలు, మరియు వాళ్ల ప్రస్తావన.

అల్లాహ్ దాసులారా ! ఈ కుఫ్ర్ కి సూఫీ తెగకు చెందిన వాళ్ళు లోనయ్యారు, వీళ్లకు షైతాన్ అపమార్గాన్ని పట్టించాడు , వాళ్లు తమ గురువుల పట్ల కలిగి ఉన్న విశ్వాసం ఏమిటి అంటే : వాళ్ల గురువులు అల్లాహ్ మారిఫత్ (అల్లాహ్ను గుర్తించడం లో) విషయంలో అతి ఉన్నత స్థాయిలో చేరిఉన్నారు , దాని తర్వాత ప్రవక్త గారి అనుసరణ అవసరము లేదు, ఖచ్చితంగా ఇది అవాస్తవమే, ఆధారం లేని మాటలే , ఎందుకంటే సృష్టితాల్లో అందరికన్నా అల్లాహ్ను గుర్తించిన వాళ్ళు ప్రవక్తలే , తర్వాత ప్రవక్త వారి అనుయాయులు , సహాబాలు వాళ్ళు జీవితాంతం అల్లాహ్ ను ఆరాధించారు, ఏ ఒక్క ఫరజ్ (విధిని)ను వదలలేదు, ఏ ఒక్క నిషిద్ధాన్ని కూడా హలాల్ చేసుకోలేదు, పైగా వాళ్ళు రుకుచేస్తు , సజ్దహ్ చేస్తూ , నమాజ్ చేస్తూ , ఉపవాసం లో , జిక్ర్ లో , ఖుర్ఆన్ పారాయణం చేస్తూ మర్ణించారు , ఇలాంటి మరణమే కోరేవాళ్ళు , దీనినీ ప్రకారమే మనం కూడా ఇలాంటి మరణమే కోరుతున్నాం. సూఫీలు కలిగి ఉన్న విశ్వాసాన్ని రద్దు చేయుటకు అల్లాహ్ ఈ వాక్యం చాలు:

﴿ وَٱعۡبُدۡ رَبَّكَ حَتَّىٰ يَأۡتِيَكَ ٱلۡيَقِينُ ٩٩ ﴾

నిశ్చయమైనది (అనగా మరణం) వచ్చేవరకూ నీ ప్రభువును ఆరాధిస్తూ ఉండు.(అల్ హిజ్ర్ : 99)

ఈ వాక్యంలో అరబీ పదం "యఖీన్" అనే పదానికి అర్థము పండితులు **మరణంతోనే** చేశారు

ప్రవక్త వారి ముందు మరియు తర్వాత ప్రతి ఒక్క పాపపాటును క్షమించడం జరిగినది అయినప్పటికీ ప్రవక్త వారు అల్లాహ్ ఆజ్ఞను పాటించటము వదలలేదు, అత్యధికంగా ఆరాధనలో నిమగ్నమై ఉండేవారు, ప్రజలలో అందరికన్నా అల్లాహ్ భీతి కలిగి ఉన్నవారు అందరికన్నా అల్లాహ్ ను ఆరాధించేవారు మీరే, మీరు నమాజ్

పాటించేవారు ఎంతసేపు అంటే మీ కాళ్లు వాసిపోయేవి, మిమ్మల్ని ప్రశ్నిస్తే మీరు ఇలా జవాబు ఇచ్చేవారు" నేను అల్లాహ్ కృతజ్ఞత చెల్లించకూడదా? సహీహ్ బుఖారి / ముగేరహ్ బిన్ షోబా).

అల్లాహ్ దాసులారా! ఇలాంటి విశ్వాసంలో " షరియత్ పాతకాలానికే సరైనది నేటి ఆధునిక యుగానికి సమంజసము కాదు ఎందుకంటే రోజురోజుకు కొత్త కొత్త సమస్యలు వస్తున్నాయి దాని గురించి షరియత్ ఏమి మాట్లాడటం లేదు , షరియత్ లో దాని పరిష్కారము లేదు" అని చెప్పేవాళ్ళు కూడా భాగమే . అంటే వాళ్ల ఉద్దేశంలో షరియత్ లో లోపం ఉంది, ఇది కూడా ఆధారం లేని మాటే, ఎందుకంటే ఇస్లామీయ ధర్మం ప్రతి కాలానికి ప్రతి యుగానికి ప్రతీ ప్రదేశానికి అనుకూలంగా ఉందీ, మరియు ప్రళయం వరకు ఉంటుంది ఉంది, ఇందులో ఎటువంటి తప్పు గాని పొరపాటు గాని లోపం గాని లేదు ఇది వివేకంతో సంపూర్ణంగా కూడి ఉన్న గ్రంథము, సృష్టికర్త తరపు నుంచి వివేక సంపన్నుడైన అల్లాహ్ తరపునుంచి అవతరించబడినది, దాసుల ప్రయోజనాన్ని, మంచిని తెలిసినవాడు, దాసుల పట్ల దయగలవాడు, అల్లాహ్ ఇస్లాం ధర్మాన్ని అత్యుతమైన గుణాన్ని కలిపించారు , ఖుర్ఆన్ లో ఈ విధంగా సెలవిచ్చారు:

﴿ ٱلۡيَوۡمَ أَكۡمَلۡتُ لَكُمۡ دِينَكُمۡ وَأَتۡمَمۡتُ عَلَيۡكُمۡ نِعۡمَتِي وَرَضِيتُ لَكُمُ ٱلۡإِسۡلَٰمَ دِينٗاۚ ﴾

ఈ రోజు మీ కొరకు మీ ధర్మాన్ని **పరిపూర్ణం గావించాను.** మీపై నా అనుగ్రహాన్ని పూర్తిచేశాను. ఇంకా, **ఇస్లాంను మీ ధర్మంగా సమ్మతించి** ఆమోదించాను.(అల్ మాయిదా :3)

ఇస్లాంకి ఉన్న ఒక ప్రత్యేకత ఏమిటంటే: అది ప్రతి యుగానికి ప్రతి ప్రదేశానికి అనుకూలమైనది, మరి ఎవరైతే ఇస్లాంలో లోపం ఉందని నింద మోపుతాడో, అతను వాస్తవానికి ఇస్లాంను ధర్మాం చేసి అవతరించిన అల్లాహ్ పై నింద మోపి

లోపం తీసినట్టు , మరియు ఇలాంటి వ్యక్తికి అల్లాహ్ కి ఎటువంటి సంబంధం లేదు, మరియు ఇదే విధంగా ఎవరైతే షరియత్ లో లోపం ఉందని ప్రకటిస్తాడో అతను ఈ వాక్యాన్ని అర్థం చేసుకోలేదు, విశ్వసించట్లేదు, నమ్మటం లేదు, ఖుర్ఆన్ వాక్యము ఇస్లాంలో ఎటువంటి లోపం లేదు అని ప్రకటిస్తుంటే ఇతను లోపం ఉందని ప్రకటిస్తున్నాడు, ఇందువలనే అతను కాఫిర్ (అవిశ్వాసాసి) అవుతున్నాడు. అల్లాహ్ శరణ)(షేక్ సాలెహ్ అల్ ఫూజాన్ వారు **షర్హ్ నవా ఖిజుల్ ఇస్లాం** లో వివరించారు)

అల్లాహ్ దాసులారా! ఇస్లామియా షరియత్ ను అనుసరించటం ప్రతి ఒక్కరికి తప్పనిసరి వాజిబ్ మరియు దాన్నుంచి తొలగిపోవటము , బహిష్కరించి పోవటం అనేది అధర్మము కుఫ్ర్ అనీ తెలుసుకోవడానికి ఇది ఉత్తమమైన సందర్భం .

అల్లాహ్ మనందరికీ ఖురాన్ యొక్క శుభాలతో, ఆశీర్వాదాలతో దీవించును గాక , అల్లాహ్ మనందరినీ వివేకంతో, హితోపదేశంతో కూడిన వాక్యాల ప్రకారం ఆచరించే భాగ్యాన్ని ప్రసాదించు గాక, నేను నా కొరకు మీ కొరకు అల్లాహ్ నుంచి క్షమాపణ వేడుకుంటున్నాను, మరియు మీరు కూడా ఆయన నుంచి క్షమాపణ కోరండి, సందేహంగా ఆయన క్షమించేవాడు దయగలవాడు. ఇంతటితో నా ప్రసంగాన్ని ముగిస్తున్నాను.

రెండవ ఖుత్బా :

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత ...

షరియత్ లోని కొన్ని నియమాలను ఆచరించడం మరికొన్ని వాటిని తిరస్కరించడం కూడా ఇస్లాం నుంచి బహిష్కరించడం లోనే పరిగణించటం జరుగుతుంది.

అల్లాహ్ దాసులారా! దైవ భీతి కలిగి ఉండండి ఇంకా గుర్తుంచుకోండి ఖురాన్లో బోధించబడ్డ నియమాలను కొన్ని వాటిని ఆచరించటం మరికొన్నిటిని తిరస్కరించటము, లేదా కొన్ని ప్రవక్తలను విశ్వసించి మరి కొంతమందిని తిరస్కరించటము కూడా ఇస్లాం నుంచి బహిష్కరించబడిన లాగే, మరి ఇలా చేసేవాడు నేను ఇస్లామీయ షరియత్ నుంచి పూర్తిగా బహిష్కరించబడలేదు అని భావించినప్పటికీ కూడా తొలగిపోయినట్టే, ఎందుకంటే : అల్లాహ్ గ్రంథాలను అవతరింపజేసిందీ, ప్రవర్తనను పంపించింది కూడా ప్రజలు హృదయపూర్వకంగా విశ్వసించాలని, అలాంటప్పుడు ఎవరైనా ప్రవక్తలను, గ్రంథాలను తిరస్కరిస్తే అతను కుఫ్ర్ కి పాల్పడినట్టే. అల్లాహ్ ఇలా ఆదేశిస్తున్నారు:

﴿ إِنَّ ٱلَّذِينَ يَكۡفُرُونَ بِٱللَّهِ وَرُسُلِهِۦ وَيُرِيدُونَ أَن يُفَرِّقُواْ بَيۡنَ ٱللَّهِ وَرُسُلِهِۦ وَيَقُولُونَ نُؤۡمِنُ بِبَعۡضٖ وَنَكۡفُرُ بِبَعۡضٖ وَيُرِيدُونَ أَن يَتَّخِذُواْ بَيۡنَ ذَٰلِكَ سَبِيلًا ١٥٠ أُوْلَٰٓئِكَ هُمُ ٱلۡكَٰفِرُونَ حَقّٗاۚ وَأَعۡتَدۡنَا لِلۡكَٰفِرِينَ عَذَابٗا مُّهِينٗا ١٥١ ﴾

ఎవరయితే అల్లాహ్ను, ఆయన ప్రవక్తలను తిరస్కరిస్తారో, అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తల మధ్య భేదభావం పాటించ దలుస్తున్నారో, ఇంకా "మేము కొంతమంది ప్రవక్తలను విశ్వ సిస్తాం, మరి కొంతమందిని విశ్వసించం" అని చెబుతూ, రెంటికీ మధ్య ఓ (సరికొత్త) మార్గాన్ని తీయదలుస్తున్నారో-వీళ్ళే అసలైన అవిశ్వాసులు. ఇలాంటి అవిశ్వాసుల కొరకు మేము అవమానకరమైన శిక్షను సిద్ధం చేసి ఉంచాము. (అల్ నిసా:150-151)

అల్లాహ్ దాసులారా : ఇంకా ఎవరైతే నేను కేవలం ఖురాన్ ని విశ్వసిస్తాను, హదీస్ అవసరం లేదు , నమ్మను అంటే అతను కూడా ఇందులోనే భాగము (ఇస్లాం నుంచి బహిష్కరించబడినట్టే), ఎందుకంటే దైవవానిలో (ఖుర్ఆన్ మరియు హదీస్) రెండిటిలో నుంచి ఒకటిని తిరస్కరించినా లేదా రెండిటినీ తిరస్కరించిన, ఏదైనా

అతను కుఫ్ర్ కి పాల్పడినట్టే , లేదా అతను ఖుర్ఆన్ లో ప్రస్తావించబడ్డ సహాబాల సత్యత గురించి, ప్రవక్త వారి సతీమణుల పవిత్రత గురించి వివరించబడ్డ వాక్యాలలో దేనినైనా తిరస్కరిస్తే, లేదా సెక్యులరిజం విశ్వాసాలు కలిగి ఉన్న వాళ్ళలాగా " షరియత్ జీవితం యొక్క అన్ని రంగాలలో నుంచి వేరు అని నమ్మటం , "సియాసత్ వేరు ధర్మం వేరు " ఈ విషయంలో ధర్మాన్ని తొలగించిన పరవాలేదు , అని నినాదం తీయటము , కేవలం ఐదు పూట్ల నమాజులు చాలు, ఇవన్నీ కూడా ఖుర్ఆన్ లోని నియమాలను కొన్ని వాటిని స్వీకరించడం మరికొన్ని వాటిని తిరస్కరించడంలో భాగమే. ఎవరైతే ఏ ఒక్క దానికైనా పాల్పడితే అతని విశ్వాసం అంతమైనట్టే, అతను ఇస్లాం నుంచి బహిష్కరించబడినట్టే. (అల్లాహ్ శరణు) ఇలాంటి వ్యక్తి ఎన్ని నమాజులు చదివినా , ఉపవాసాలు పాటించినా , నేను ముస్లింని అనీ ప్రకటించుకున్నా కూడా సరే, ఎందుకంటే అతని విశ్వాసం ఇస్లాం కి విరుద్ధంగా ఉంది, అల్లాహ్ కు వ్యతిరేకంగా శత్రుత్వం పై ఆధారపడి ఉంది, అతను తన నోటి ద్వారా దాన్ని స్పష్టం చేయకపోయినా అతని హృదయంలో ఉన్న విశ్వాసం మాత్రం స్పష్టమవుతుంది.

అజ్ఞానము, అహంకారము ఈ రెండు రోగాలే ఈ రెండు ఫిర్ఖాలకు ఇలాంటి(ఇస్లాం నుంచి తొలగిపోవచ్చు అన్న విశ్వాసం) విశ్వాసానికి గురిచేశాయి, తద్వారా ఇస్లాం నుంచి బహిష్కరించబడ్డారు.అల్లాహ్ దాసులారా: ఈ సూఫీలను సెక్యులరిజం నినాదాలు తీసే వాళ్లకు, అజ్ఞానము మరియు వాళ్ళ అమాయకత్వం లేదా అహంకారము, ఈ విషయాలే మార్గభ్రష్టత్వానికి గురిచేశాయి, (ఇస్లాం నుంచి తొలగిపోవచ్చు అన్న విశ్వాసం). అజ్ఞానానికి పరిష్కారము జ్ఞానము మరియు అహంకారానికి పరిష్కారము అల్లాహ్ గొప్పతనము గ్రహించటము, మరియు మనిషి ఎట్టి పరిస్థితుల్లోనూ అల్లాహ్ వద్ద తిరిగి వెళ్లాల్సిందే అన్న నమ్మకం కలిగి ఉండటం, మరియు ఇస్లాం నుంచి విముఖత చూపితే అల్లాహ్ ప్రశ్నిస్తాడు అన్న నమ్మకం కలిగి ఉండటం.

ముగింపు ప్రసంగం :

మీరు తెలుసుకోవాల్సిన విషయం ఏమిటంటే అల్లాహ్ మిమల్ని గొప్ప పనినీ ఆదేశించాడు . అల్లాహ్ ఆదేశం:

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి. (అల్ అహ్ జాబ్:56)

اللهم صل وسلم على عبدك ورسولك مُحَمَّد، وارض عن أصحابه الخلفاء، الأئمة الحنفاء، وارض عن التابعين ومن تبعهم بإحسان إلى يوم الدين.

అంశము: ఇస్లాం నుంచి బహిష్కరించే పదవ విషయము: ఇస్లాంకు విముఖుత చూపుటం, దాని విధ్య నేర్చుకోక పోవటం, దాని ప్రకారం ఆచరించక పోవటం .

إِنَّ الْحَمْدَ لِلَّهِ، نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللَّهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وسَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللَّهُ فَلَا مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلَا هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لَا إله إِلَّا اللَّهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ.

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

అల్లాహ్ దాసులారా ! ఆయన భీతి కలిగి ఉండండి, ఎల్లప్పుడూ మనసులో ఆయన భయం కలిగి ఉండండి ఆయన మాటకు విధేయత చూపండి అవిధేయతకు పాల్పడ మాకండి. ఇక గుర్తుంచుకోండి! అల్లాహ్ తమ ప్రవక్తకు విధేయత చూపమని ఖురానులో 33 చోట్ల ఆజ్ఞాపించాడు. ఉదాహరణకు:

﴿ وَمَآ ءَاتَىٰكُمُ ٱلرَّسُولُ فَخُذُوهُ وَمَا نَهَىٰكُمْ عَنْهُ فَٱنتَهُوا۟ ﴾

దైవ ప్రవక్త మీకు ఇచ్చిన దానిని (సంతోషంగా) పుచ్చుకోండి. ఆయన ఏ విషయం నుండైనా మిమ్మల్ని వారిస్తే, దాన్ని వదిలి పెట్టండి. అల్లాహ్‌కు భయపడుతూ ఉండండి. నిశ్చయంగా అల్లాహ్ కఠినంగా శిక్షించగలవాడు.(అల్ హష్ర్:7)

ఇంకా ఈ విధంగా అన్నారు :

﴿ قُلْ أَطِيعُوا۟ ٱللَّهَ وَٱلرَّسُولَ ۖ فَإِن تَوَلَّوْا۟ فَإِنَّ ٱللَّهَ لَا يُحِبُّ ٱلْكَٰفِرِينَ ﴿٣٢﴾ ﴾

ఇంకా వారికి చెప్ప : "మీరు అల్లాహ్‌కూ, ప్రవక్తకూ విధేయులై ఉండండి." ఒకవేళ వారు విముఖత చూపితే అల్లాహ్ తిరస్కారులను ఏ మాత్రం ఇష్టపడడు. (ఆలె ఇమ్రాన్:32)

ఇంకా ఈ వాఖ్యము :

﴿ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓاْ أَطِيعُواْ ٱللَّهَ وَرَسُولَهُۥ وَلَا تَوَلَّوۡاْ عَنۡهُ وَأَنتُمۡ تَسۡمَعُونَ ٢٠ ﴾

ఓ విశ్వాసులారా! అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకు విధేయులై ఉండండి. అంతా వింటూనే అతని (విధేయత) పట్ల విము ఖులు కాకండి.(అల్ అన్ ఫాల్:20)

ఇంకా ఈ వాఖ్యము :

﴿ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓاْ أَطِيعُواْ ٱللَّهَ وَأَطِيعُواْ ٱلرَّسُولَ وَأُوْلِي ٱلۡأَمۡرِ مِنكُمۡۖ ﴾

ఓ విశ్వాసులారా! అల్లాహ్కు విధేయత చూపండి. ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)కు విధేయత చూపండి. మరియు మీలోని అధికారులకు కూడా.(అల్ నిసా: 59)

ఇదే విధంగా హదీసులలో కూడా దీని ప్రస్తావన అధికంగా వచ్చింది, అవి కూడా ప్రవక్త గారి అనుసరణ, విధేయత , ఆయన అడుగుజాడల్లో నడవడం , మీ పద్ధతిని అవలంబించడం, మీ ఆజ్ఞలను పాలన చేయటము ను ప్రోత్సాహిస్తున్నాయి. ఉదాహరణకు అబూ హోరేరా వారి ఉల్లేఖనము, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నావు: నా జాతిలో ప్రతి ఒక్కరూ స్వర్గంలో ప్రవేశిస్తారు కానీ నన్ను తిరస్కరించిన వాడు తప్ప, దానికి ప్రవక్త వారు అన్యాయాలు ఇలా అడిగారు "తిరస్కరించిన వారు ఎవరు ?" దానికి " ఎవరైతే నన్ను అనుసరిస్తాడో అతను స్వర్గవాసి మరి ఎవరైతే నాకు అవిధేయత చూపుతాడో అతను ఖచ్చితంగా నన్ను తిరస్కరించినట్టే " అన్నారు .(సహీహ్ బుఖారి 7280)

ఇంకో హదీస్ లో ప్రవక్త వారు ఇలా అన్నారు ఎవరైతే నా ఆజ్ఞ పాలన చేస్తాడో ఆయన అల్లాహ్ అనుసరించినట్టు మరి ఎవరైతే ఆజ్ఞను తిరస్కరిస్తాడో ఆయన అల్లాహ్ ను తిరస్కరించినట్లు.(సహీహ్ బుఖారి)

మరో హదీస్ లో ఈ విధంగా అన్నారు: నేను ఏదైనా విషయాన్ని నిషేధిస్తే దాని నుండి దూరంగా ఉండండి, మరియు దేన్నయితే ఆజ్ఞాపించానో దానికి మీ శక్తిని ప్రకారంగ ఆచరించండి. (సహీహ్ బుఖారి)

అబూ సయీద్ అల్ ఖుద్రి (రజి) వారి ఉల్లేఖనము దయ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ప్రవచించారు: అల్లా సాక్షిగా మీలో ప్రతి ఒక్కరు స్వర్గంలో ప్రవేశిస్తాడు కానీ ఎవరైతే తిరస్కరించాడో మరియు అల్లాహ్ మాటను విముఖత చూపాడో , ఎలాగైతే ఒంటె తన యజమాని మాటను నిరాకరిస్తుందో, దానికి సహాబాలు (అన్యాయులు) స్వర్గ ప్రవేశన ను తిరస్కరించింది ఎవరు అని ప్రశ్నించారు ? దానికి ప్రవక్త వారు " ఎవరైతే నా ఆజ్ఞ పాలన చేశాడో అతను స్వర్గంలో ప్రవేశించాడు, మరి ఎవరైతే నా మాటను అవిధేయత చూపాడు అతను స్వర్గాన్ని తిరస్కరించారు.

(ఇబ్నె హిబ్బాయన్ వారు ఉల్లేఖించరు, ఈ హదీస్ ఉల్లేఖనాలు అన్నీ ముస్లిం గ్రంధానికి చెందినయె)

ధర్మం నుంచి విముఖత చూపటం దీని పరిచయము మరియు ఈ విశ్వాసం కూడా “ఇస్లామియా బహిష్కరణ లో ఒక భాగము” అన్న వివరణ

అల్లాహ్ దాసులారా ! అల్లాహ్ మరియు ప్రవక్త వారికి అనుసరణకు విరుద్ధము” ధర్మం నుంచి విముఖత చూపుటము, ధర్మం నేర్చుకోకుండా ఉండటము, దాని ప్రకారం ఆచరించకుండా ఉండటము. ధర్మం యొక్క ప్రాథమికమైన, అత్యవసరమైన నియమాలను (దాన్ని నేర్చుకోవకుండా ఎ వెక్తి కూడా సంపూర్ణ

ముస్లిం కాలేదో) నేర్చుకోకుండా ఇతరులను ఆపటం, తమ హృదయము చెవుల ద్వారా ఇస్లాంను నిరాకరించటము, తిరస్కరించటం, ఇస్లాం పట్ల ద్వేషము మరియు శత్రుత్వ భావన కలిగి ఉండటం మరియు ఇస్లాం యొక్క బోధనల పట్ల అశ్రద్ధ చూపటము ఉదాహరణకు : అర్ కానే ఇమాన్ మరియు వాటికి సంబంధించిన విషయాల పట్ల అశ్రద్ధత , అల్లాహ్ ను విశ్వసించిన తర్వాత విధి అయ్యే ఆరాధన, పద్ధతులను నేర్చుకోకుండా ఉండటం, అల్లాహ్ మరియు ప్రవక్త వారి ప్రేమ ను తిరస్కరించడం , ఇలాంటి మొదలైనవి, అన్ని కూడా విధేయతకు విరుద్ధమే, వీటిలో ఏ ఒక్కటి కైనా పాల్పడితే అతను ఇస్లాం నుంచి బహిష్కరించబడినట్టే . (అల్లాహ్ మన అందరిని రక్షించుగాక) దీనికి ఆధారం అల్లాహ్ యొక్క వాక్యము:

﴿ وَمَنْ أَظْلَمُ مِمَّن ذُكِّرَ بِـَٔايَٰتِ رَبِّهِۦ ثُمَّ أَعْرَضَ عَنْهَآ ۚ إِنَّا مِنَ ٱلْمُجْرِمِينَ مُنتَقِمُونَ ﴿٢٢﴾ ﴾

తనప్రభువుఆయతుల ఆధారంగా బోధపరచినప్పటికీ వాటి నుండిముఖం త్రిప్పుకుపోయిన వానికంటేదుర్మార్గుడె వడుంటాడు?మేము కూడా (అలాంటి) పాపాత్ములకుతప్ప కుండా ప్రతీకారం చేస్తాము.(అల్ సజ్దహ్: 22)

అంటే : అల్లాహ్ వాఖ్యాలను విముఖత చూపిన వ్యక్తి పెద్ద దుర్మార్గుడు , అల్లాహ్ అతనికి నేరస్తుడు అన్నారు, కనుక ఏ వ్యక్తి అయితే కేవలం నోటి ద్వారా కలిమా పలించి, కేవలం దానితోనే సరి చేసుకొని , దానిని ఆచరణతో పూర్తి చేయడో అతను కూడా కాఫిరే , దీనికి విద్వాంసులు "జిన్సే తరకే అమల్"(కేవలం నోటితో పలికి ఆచరణను వదలటం) తో పోల్చారు, మరికొందరు ధర్మం పట్ల విసిగి చెందిన వ్యక్తి అన్నట్టు చెప్పారు. వాస్తవం కూడా ఇదే: ఏ వ్యక్తి అయితే ధర్మాన్ని విముఖుత చూపుతాడో అలాంటి వ్యక్తి హృదయము వ్యర్థమైపోతుంది, అతని హృదయంలో విశ్వాస శక్తి ఉంటే ఆచరణలో వచ్చేవాడు, ఎందుకంటే శరీరంలో హృదయము రాజు లాంటిది మరియు ఇతర అవయాలు సైనికులు లాంటివీ, మరియు సైనికులు

ఎన్నటికీ రాజు మాటను తిరస్కరించరు, కానీ రాజు లాంటి హృదయమే వేదం అయిపోతే ఇతర అవయవాలు కూడా పనిచేయకుండా ఉండిపోతాయి- అల్లాహ్ మనందరినీ కాపాడుగాక. (మజ్మో ఫతావ)

ధర్మం పట్ల విముఖత చూపటాన్ని తీవ్రంగా ఖండించడం జరిగినది.

అల్లాహ్ దాసులారా! ఖుర్ఆన్ లో అనేక వాఖ్యాల్లో అల్లాహ్ ధర్మం పట్ల విముఖత చూపుటను తీవ్రంగా ఖండించారు, అల్లాహ్ ఈ విధంగా సెలవిచ్చారు:

﴿ وَمَنْ أَعْرَضَ عَن ذِكْرِي فَإِنَّ لَهُۥ مَعِيشَةً ضَنكًا وَنَحْشُرُهُۥ يَوْمَ ٱلْقِيَٰمَةِ أَعْمَىٰ ﴿١٢٤﴾ ﴾

అయితే నా ధ్యానం పట్ల విముఖత చూపినవాడి బ్రతుకు దుర్భరమైపోతుంది. ప్రళయదినాన మేమతన్ని గుడ్డివానిగా చేసి లేపుతాము."(తాహా : 124)

మరో చోట ఈ విధంగా అన్నారు :

﴿ وَمَنْ أَظْلَمُ مِمَّن ذُكِّرَ بِـَٔايَٰتِ رَبِّهِۦ ثُمَّ أَعْرَضَ عَنْهَآ ۚ إِنَّا مِنَ ٱلْمُجْرِمِينَ مُنتَقِمُونَ ﴿٢٢﴾ ﴾

తనప్రభువుఆయతుల ఆధారంగా బోధపరచినప్పటికీ వాటి నుండిముఖం త్రిప్పకుపోయిన వానికంటేదుర్మార్గుడె వడుంటాడు?మేము కూడా (అలాంటి) పాపాత్ములకుతప్ప కుండా ప్రతీకారం చేస్తాము. .(అల్ సజ్దహ్: 22)

మరో చోట ఈ విధంగా ప్రకటించారు :

﴿ وَمَنْ أَظْلَمُ مِمَّن ذُكِّرَ بِـَٔايَٰتِ رَبِّهِۦ فَأَعْرَضَ عَنْهَا وَنَسِىَ مَا قَدَّمَتْ يَدَاهُ ۚ ﴾

తన ప్రభువు వచనాల ద్వారా హితబోధ చేసినప్పటికీ, విముఖత చూపి, తన చేతులతో ముందుగా చేసి పంపుకున్న దానినే మరచిపోయిన వానికన్నా ఎక్కువ దుర్మార్గుడెవడుంటాడు? (అల్ కహఫ్:57)

మరో చోట అన్నారు :

﴿ فَإِنۡ أَعۡرَضُواْ فَقُلۡ أَنذَرۡتُكُمۡ صَٰعِقَةٗ مِّثۡلَ صَٰعِقَةِ عَادٖ وَثَمُودَ ١٣ ﴾

అప్పటికీ వాళ్ళు గనక వైముఖ్యాన్ని ప్రదర్శిస్తే వారికీవిధంగా చెప్పేయ్ : "ఆద్ సమూద్ జాతులపై అకస్మాత్తుగా విరుచుకుపడి నటువంటి విపత్తు గురించి నేను మిమ్మల్ని హెచ్చరిస్తున్నాను."(ఫుస్సిలత్ : 13)

మరో చోట ఈ విధంగా ప్రకటించారు :

﴿ وَمَن يُعۡرِضۡ عَن ذِكۡرِ رَبِّهِۦ يَسۡلُكۡهُ عَذَابٗا صَعَدٗا ١٧ ﴾

మరెవడు తన ప్రభువు ధ్యానం నుండి ముఖం త్రిప్పకుంటాడో అతన్ని అల్లాహ్ కఠినమైన శిక్షకు లోను చేస్తాడు.(అల్ జిన్న్ : 17)

మరో చోట ఈ విధంగా ప్రకటించారు :

﴿ قُلۡ أَطِيعُواْ ٱللَّهَ وَٱلرَّسُولَۖ فَإِن تَوَلَّوۡاْ فَإِنَّ ٱللَّهَ لَا يُحِبُّ ٱلۡكَٰفِرِينَ ٣٢ ﴾

ఇంకా వారికి చెప్ప : "మీరు అల్లాహ్‌కూ, ప్రవక్తకూ విధేయులై ఉండండి." ఒకవేళ వారు విముఖత చూపితే అల్లాహ్ తిరస్కారులను ఏ మాత్రం ఇష్టపడడు. (ఆలె ఇమ్రాన్:32)

ధర్మం నుండి విముఖతచూపిన వ్యక్తి యొక్క మనస్సు మరియు ఆలోచనలపై షైతాన్ ఆధిపత్యం చలాయిస్తాడు

అల్లాహ్ దాసులారా! ధర్మం నుంచి విముఖత చూపటం వలన మానవుడిపై అతని హృదయం పై ఆలోచనలపై సైతాన్ ఆవరిస్తాడు , ఆధిపత్యం చెలాయిస్తాడు , అల్లాహ్ ఈ విధంగా తెలియజేశారు:

﴿ وَمَن يَعۡشُ عَن ذِكۡرِ ٱلرَّحۡمَٰنِ نُقَيِّضۡ لَهُۥ شَيۡطَٰنٗا فَهُوَ لَهُۥ قَرِينٞ ٣٦ وَإِنَّهُمۡ لَيَصُدُّونَهُمۡ عَنِ ٱلسَّبِيلِ وَيَحۡسَبُونَ أَنَّهُم مُّهۡتَدُونَ ٣٧ ﴾

కరుణామయుని స్మరణ పట్ల గుడ్డిగా వ్యవహరించే వ్యక్తిపై మేము షైతానును నియమిస్తాము. ఇక వాడే అతనికి సహవాసిగా ఉంటాడు. వారు (ఆ షైతానులు) వారిని సన్మార్గాన పోకుండా అడ్డు కుంటారు. మరి వారేమో తాము సన్మార్గంపైనే ఉన్నామని భ్రమ పడుతూ ఉంటారు. (జుఖురుఫ్ :36- 37)

అల్లాహ్ ధర్మం పట్ల విముఖత చూపటం కాఫీర్లు మరియు కపటుల గుణం

అల్లాహ్ దాసులారా! ప్రవక్త గారు తెచ్చిన షరియత్ పట్ల విముఖత చూపటం కాఫీర్లు మరియు కపటుల గుణం అల్లాహ్ ఈ విధంగా తెలియజేశారు:

﴿ وَٱلَّذِينَ كَفَرُواْ عَمَّآ أُنذِرُواْ مُعۡرِضُونَ ٣ ﴾

అవిశ్వాసులు తాము హెచ్చరించబడే విషయం నుండి ముఖం తిప్పుకుంటున్నారు.(అల్ అహ్ ఖాఫ్:3)

అల్లాహ్ దాసులారా : ఇస్లామియ షరియత్ ను అనుసరించడం వాజీ (తప్పనిసరి) మరియు దాని నుండి విముఖత చూపటం ఎంత తీవ్రమైనదో , తెలుసుకోవడానికి ఇది ఉత్తమమైన సందర్భం.

అల్లాహ్ మనందరికీ ఖురాన్ యొక్క శుభాలతో, ఆశీర్వాదాలతో దీవించును గాక , అల్లాహ్ మనందరినీ వివేకంతో, హితోపదేశంతో కూడిన వాక్యాల ప్రకారం ఆచరించే భాగ్యాన్ని ప్రసాదించు గాక, నేను నా కొరకు మీ కొరకు అల్లాహ్ నుంచి క్షమాపణ వేడుకుంటున్నాను, మరియు మీరు కూడా ఆయన నుంచి క్షమాపణ కోరండి, సందేహంగా ఆయన క్షమించేవాడు దయగలవాడు. ఇంతటితో నా ప్రసంగాన్ని ముగిస్తున్నాను.

రెండవ ఖుత్బా :

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత ...

అల్లాహ్ దాసులారా! అల్లాహ్ భీతి కలిగి ఉండండి , ధర్మ అనుసరణ మరియు విధేయత తప్పనిసరి, వాజీబ్ , దీని పద్ధతి ఏమిటంటే: దాని విద్య నేర్చుకోవటం , దాని ప్రకారం ఆచరించటం, ప్రతి ముస్లిం ఇస్లామియా ప్రాథమికమైన విశ్వాసాలను నేర్చుకోవడం మరియు దాని ప్రకారంగా ఆచరించడం తప్పనిసరి, అందులో ఇస్లామియ ఐదు మూల స్తంభాలు, అర్కానే ఈమాన్ యొక్క ఆరు మూల స్తంభాలు ముఖ్యమైనవి, మరియు ధర్మానికి విరుద్ధమైన విషయాలను పాల్పడకుండా జాగ్రత్త వహించాలి, అందులో ఇస్లామీయ బహిష్కరణలు పది విషయాలు ఉన్నాయి, దాని తర్వాత పెద్ద పాపాలు మరియు చిన్న పాపాలు వస్తాయి, దాని ద్వారా విశ్వాసంలో లోపం కనబడుతుంది , దాని నుండి కూడా మనం జాగ్రత్త వహించాలి, ఈ చిన్న పాపాల ద్వారా వ్యక్తి ఇస్లాం నుంచి బహిష్కరించబడడు కానీ ఉత్తమమైన ఇస్లాం కి విశ్వాసానికి విరుద్ధం, ఇవన్నీ మనిషికి తీర్పుదినాన శిక్షార్హులు చేస్తాయి.

ఆచరణ మరియు దాని ప్రతిఫలం

ఏ వ్యక్తి అయితే షరియత్ పట్ల శ్రద్ధ చూపుతాడో, ధర్మాన్ని వేర్చుకుంటాడో , మరియు దాని ప్రకారం ఆచరిస్తాడో అతనికి అల్లాహ్ ఉత్తమమైన ప్రతిఫల వాగ్దానం చేసి ఉన్నాడు, దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు విద్యను ఆర్థించే వ్యక్తి ప్రాముఖ్యతను ఇలా తెలియజేశారు:

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: (ధర్మ) జ్ఞానాన్ని - ఆర్జించటం కోసం ఎవరయినా ఒక దారిన పడితే దేవుడు ఆ దారి గుండా అతని కోసం స్వర్గమార్గాన్ని సుగమం చేస్తాడు. అల్లాహ్ గృహంలో ఏ ఒక్క గృహంలోనైనా ప్రజలు జమా అయ్యి ఖుర్ఆన్ చదువుతారో దాని పాఠాన్ని పరస్పరం బోధించుకుంటారో, అలాంటి వ్యక్తులపై అల్లాహ్ తరపునుంచి శాంతి కారుణ్యము కురుస్తూ ఉంటుంది, మహిమదూతలు వాళ్ళని కట్టుకుంటారు, మరియు అల్లాహ్ తమ వద్ద ఉన్న దైవదూతల ముందు వీళ్ళ ప్రస్తావన చేస్తారు.(సహీహ్ ముస్లిం)

మరయు విధ్యా ప్రకారం ఆచరణ ప్రముఖ్యాత ఈ హదీస్ లో వివరించ బడినది, అబూ హురైరా ఉల్లేఖించారు : "మహా ప్రవక్త (సఅసం) ఒకసారి అల్లాహ్ ఇలా అన్నాడని తెలి పారు : "నా దానుడు నా సాన్నిధ్యం కోరి చేసేచర్యల్లో కెల్ల, నేను అతనిపై విధిగా(ఫరజ్) నిర్ణయించినవి నాకు ప్రియతమ మయినవి, నా దాసుడు అదనపు ప్రార్థనల ద్వారా నాకు ఇంకా చేరువ అవుతాడు, కడకు అతడు నా ప్రేమకు పాత్రుడవుతాడు. అతడు నాకు ప్రీతిపాత్రుడయినప్పుడు నేను, అతడు వినే చెవి నవుతాను; అతడు చూచే కన్ను నవుతాను ; అతడు పట్టుకునే చెయ్యినవుతాను, అతడు నడిచే కాలునవుతాను.ఒకవేళ ఏమైనా అడిగితే నేను ప్రసాదిస్తాను, నేను ఏ విషయంలో కూడా చేయటానికి నిర్ణయం తీసుకుంటే అందులో సంకోచానికి లోనవ్వను , కానీ విశ్వాసి ప్రాణాలు తీసేటప్పుడు తప్ప , దాని ద్వారా విశ్వాసి బాధపడతాడు మరియు విశ్వాసిని బాధ కలిగించడం నాకు ఇష్టం లేదు(సహీహ్ బుఖారి)

ముగింపు ప్రసంగం :

మీరు తెలుసుకోవాల్సిన విషయం ఏమిటంటే అల్లాహ్ మిమల్ని గొప్ప పనినీ ఆదేశించాడు . అల్లాహ్ ఆదేశం:

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి. (అల్ అహ్ జాబ్:56)

اللهم صل وسلم على عبدك ورسولك مُحَمَّد، وارض عن أصحابه الخلفاء، الأئمة الحنفاء، وارض عن التابعين ومن تبعهم بإحسان إلى يوم الدين.

అంశము: ఇస్లామీయ షరీఅత్ యొక్క ప్రత్యేకతలు-

మొదటి భాగం

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

ఓ అల్లాహ్ దాసులారా! అల్లాహ్ దైవభీతిని కలిగి ఉండండి, ఆయన పట్ల గౌరవ,మర్యాదలు కలిగి ఉండండి, ఆయనకు విధేయత చూపండి, అవిధేయత నుండి జాగ్రత్త వహించండి, మంచి పనులు చేయడంలో ఓపికగా ఉండండి, మరియు చెడు పనుల నుండి దూరంగా ఉండండి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఒక గొప్ప లక్ష్యం (ఇహపరాల సాఫల్యం)కొరకు (షరీఅత్) ధర్మ చట్టాలను నియమించాడు. ఎందుకంటే మానవ మేధస్సు ప్రజలను సరళమైన మార్గంలో నడిపించగల చట్టాలు మరియు శాసనాలను రూపొందించ లేదు, కానీ సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తన లక్షణాలలో పరిపూర్ణుడు, కార్యసాధనలో మహా జ్ఞాని కానీ మనిషి జ్ఞానం బహు తక్కువ.

ధర్మపరంగా చూసినట్లయితే ఆకాశం నుండి వచ్చినటువంటి షరీఅత్ చట్టాలన్నీ అల్లాహ్ తరపున అవతరింప చేయబడినవే, ధర్మాన్ని ప్రజలందరికి చేరవేయడం కోసం అల్లాహ్ తఆలా ప్రతిజాతి వారి వద్దకు వారి భాషలో మాట్లాడేటువంటి ప్రవక్తను ఆవిర్భవింపజేశాడు, అల్లాహ్ వారిని ఏ షరీఅత్ లేకుండా ఖాళీగా ఉంచలేదు, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ وَلِكُلِّ قَوۡمٍ هَادٍ ۝٧ ﴾

ప్రతి జాతికీ మార్గదర్శకుడంటూ ఒకడున్నాడు.) (అల్ రఅద్:6)

మరో చోట ఇలా సెలవిచ్చాడు:

﴿ لِكُلّٖ جَعَلۡنَا مِنكُمۡ شِرۡعَةٗ وَمِنۡهَاجٗاۚ ﴾

(మీలో ప్రతి ఒక్కరి కోసం మేము ఒక విధానాన్ని, మార్గాన్నీ నిర్ధారించాము.) (అల్ మాయిదా:48)

మానవాళికి తెలియపరిచిన విషయం ఏమిటంటే అల్లాహ్ తరపున వారి వద్దకు వచ్చినటువంటి ప్రవక్తలకు వారు విధేయత కనబరచాలి, అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

﴿ وَمَآ أَرۡسَلۡنَا مِن رَّسُولٍ إِلَّا لِيُطَاعَ بِإِذۡنِ ٱللَّهِۚ ﴾

(మేము ఏ ప్రవక్తను పంపినా దైవాజ్ఞతో (ప్రజలు) అతనిని అనుసరించాలనే పంపాము.) (అల్ నిసా:64)

అల్లాహ్ అవతరింప చేయబడిన చట్టాలు మరియు ఆజ్ఞలలో గొప్పవి తౌరాత్, ఇంజీల్, ఖురాన్. అల్లాహ్ బనీ ఇస్రాయీల్ నుండి వారి చట్టాలను కాపాడటానికి ప్రతిజ్ఞ తీసుకున్నాడు, కానీ వారు అలా చేయలేకపోయారు, బదులుగా వారు వాటిని వక్రీకరించారు, అందులో మార్పు చేర్పులు చేశారు, కానీ ఖురాన్ యొక్క రక్షణ బాధ్యత అల్లాహ్ తఆలానే స్వయంగా తీసుకున్నాడు. అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ إِنَّا نَحۡنُ نَزَّلۡنَا ٱلذِّكۡرَ وَإِنَّا لَهُۥ لَحَٰفِظُونَ ۝٩ ﴾

(మేమే ఈ ఖుర్ఆన్‌ను అవతరింపజేశాము. మరి మేమే దీనిని రక్షిస్తాము.) (అల్ హిజ్ర్:9)

అల్లాహ్ తన దాసుల పట్ల ఎంతటి దయామయుడు అంటే ఆయన వారి కొరకు చట్టాన్ని రక్షించే బాధ్యతను తీసుకున్నాడు, ప్రజలు దానిని అనుసరించి ప్రళయం వరకు కూడా ఆయన్ను మాత్రమే ఆరాధించాలని.

షరీఅతులు అన్నీ కూడా కేవలం అల్లాహ్ ని మాత్రమే ఆరాధించాలని షిర్క్ నుంచి దూరంగా ఉండాలని బోధిస్తున్నాయి. అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ وَمَآ أَرۡسَلۡنَا مِن قَبۡلِكَ مِن رَّسُولٍ إِلَّا نُوحِيٓ إِلَيۡهِ أَنَّهُۥ لَآ إِلَٰهَ إِلَّآ أَنَا۠ فَٱعۡبُدُونِ ٢٥ ﴾

(నీకు పూర్వం మేము ఏ ప్రవక్తను పంపినా, "నేను తప్ప మరో ఆరాధ్యుడు లేడు, కనుక మీరు నన్నే ఆరాధించండి" అనే సందేశాన్ని (వహీని) అతనికి పంపాము.) (అల్ అంబియా:25)

మరోచోట ఇలా తెలియజేస్తున్నాడు:

﴿ وَلَقَدۡ بَعَثۡنَا فِي كُلِّ أُمَّةٖ رَّسُولًا أَنِ ٱعۡبُدُواْ ٱللَّهَ وَٱجۡتَنِبُواْ ٱلطَّٰغُوتَۖ ﴾

(మేము ప్రతి సముదాయంలోనూ ప్రవక్తను ప్రభవింపజేశాము. అతని ద్వారా (ప్రజలారా!) "అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించండి. ఆయన తప్ప ఇతరత్రా మిథ్యా దైవాలకు దూరంగా ఉండండి"అని బోధపరచాము.) (అల్ నహ్ల్:36)

షరీయతులు సమస్యల విషయంలో భిన్నంగా ఉన్నప్పటికీ మూల సూత్రాల విషయాలలో ఏకీభావం కలిగి ఉన్నాయి. ఆ మూల సూత్రాలు అల్లాహ్ ను, దైవ దూతలను, దైవ గ్రంథాలను, దైవ ప్రవక్తలను, అంతిమ దినమును, విధి వ్రాత యొక్క మంచి చెడుపై విశ్వాసం తీసుకురావాలి. అల్లాహ్ యొక్క చట్టాలు పరస్పరం ఏకీభవించిన విషయాలలో : మతం, గౌరవం, జీవితం మరియు సంపద మరియు తెలివి, భద్రతలు ఉన్నాయి.

పైన పేర్కొన్న విషయాలు అన్నీ షరియత్ లక్ష్యాలు అర్థం చేసుకోవడానికి మనకు ఎంతో ఉపయోగపడతాయి, మరియు దీని ద్వారా అల్లాహ్ తఆలా ఈ షరీఅత్ అవతరింప చేయడానికి గల కారణం ఏమిటి అనే విషయం కూడా మనకు బోధపడుతుంది.

***

ఇస్లామీయ షరీఅత్ యొక్క ప్రత్యేకతలు

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తన ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ద్వారా ప్రవక్తల పరంపరను, పవిత్ర ఖురాన్ ద్వారా గ్రంథాల పరంపరను, మరియు ఇస్లాం చట్టం ద్వారా ఇతర చట్టాలను ముగించాడు. అల్లాహ్ తఆలా ఇస్లాం ధర్మ చట్టానికి ఎన్నో విశిష్ట ప్రత్యేకతలను ప్రసాదించాడు. అల్లాహ్ సౌభాగ్యంతో ఈ క్రింద వాటిని పేర్కొనడం జరుగుతుంది.

1. మొదటి ప్రత్యేకత: ఇస్లాం సర్వలోకాలకు సృష్టికర్త అయినటువంటి అల్లాహ్ తరుపున అవతరించిన షరీఅత్ ఇది కాకుండా ఈనాడు సమాజంలో ఆచరించబడుతున్న వేరే ఇతర షరీఅతులు అన్నీ ఏకేశ్వరోపాసన కోసం పిలుపునిచ్చే వక్రీకరించబడిన చట్టాలు.

క్రైస్తవులు వారి ధర్మంలో మార్పుచేర్పులు చేశారు, దాని కారణంగా క్రీస్తుని తమ దేవుడిగా భావించి, సిలువను ఆరాధించడం ప్రారంభించారు. యూదులు ప్రవక్తలను తిరస్కరించారు, మరియు ఉజైరును ఆరాధించడం ప్రారంభించారు, ఈ చట్టాలన్నీ మానవులచే విగ్రహారాధన కనుగొనబడే వాటి ద్వారా రూపొందించబడ్డాయి.

ఇక హైందవ మతం మరియు బౌద్ధ మతం విషయానికి వస్తే వారు రాళ్లను ఆరాధ్య దైవాలుగా చేసుకున్నారు, రాఫిజీలు సమాధి పూజ ప్రారంభించారు, వారు ముస్లిం అని ప్రకటించుకున్నప్పటికీ వారికి ఇస్లాంతో ఎటువంటి సంబంధం లేదు.

2. రెండవ ప్రత్యేకత: అన్ని రకాల చెడు (అసత్యం) నుండి స్వచ్ఛంగా ఉంది. అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ لَّا يَأۡتِيهِ ٱلۡبَٰطِلُ مِنۢ بَيۡنِ يَدَيۡهِ وَلَا مِنۡ خَلۡفِهِۦۖ تَنزِيلٞ مِّنۡ حَكِيمٍ حَمِيدٖ ٤٢ ﴾

(అసత్యం దాని దరిదాపుల్లోకి కూడా – దాని ముందునుండిగానీ, దాని వెనుక నుండిగానీ – రాజాలదు. (ఎందుకంటే) అది మహా వివేకవంతుడు, ప్రశంసనీయుడైన అల్లాహ్ తరపున అవతరింపజేయబడినది.) (ఫుస్సిలత్:42)

మరోచోట ఇలా తెలియజేస్తున్నాడు:

﴿ وَتَمَّتۡ كَلِمَتُ رَبِّكَ صِدۡقٗا وَعَدۡلٗاۚ ﴾

(సత్యం రీత్యా, న్యాయం రీత్యా నీ ప్రభువు వాక్కు సంపూర్ణమైనది.) (అల్ అన్ఆమ్:115)

అందువల్ల, ఖురాన్ అందులో ఉన్న విషయాలు సత్యమైనవి మరియు అందులోని ఆదేశాలు న్యాయమైనదవి, ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) యొక్క హదీసు: ... అత్యుత్తమమైనది అల్లాహ్ యొక్క గ్రంథం మరియు ఉత్తమ మార్గం ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) మార్గం. (ముస్లిం)

3. మూడవ ప్రత్యేకత: ఇస్లాం షరీఅత్ అన్ని రకాల వక్రీకరణల నుండి, ప్రక్షిప్తాల భారీ నుండి, సురక్షితంగా ఉంది. ప్రవక్త మహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు కొత్త పోకడలను సృష్టించడం నుండి వారించారు మరియు ఇలా అన్నారు: (ధర్మములో ప్రతి కొత్త విషయం బిద్అత్ అవుతుంది మరియు ప్రతి బిద్అత్ మార్గభ్రష్టత్వానికి లోను చేస్తుంది) (ముస్లిం)

అయితే ఇస్లాం పండితులు అన్ని కాలాల్లోనూ ఖురాన్ మరియు హదీస్ వక్రీకరించే స్వార్థపరుల ఆటలు కట్టించేందుకు ఎంతో కృషి చేశారు.

4. నాల్గోవ ప్రత్యేకత: ఇస్లాం ధర్మం వ్యర్థం కాలేదు ఇది సురక్షితంగా ఉంది అల్లాహ్ తఆలా ఖురాన్ యొక్క రక్షణ గురించి తెలియజేస్తూ ఇలా అంటున్నాడు:

﴿ إِنَّا نَحۡنُ نَزَّلۡنَا ٱلذِّكۡرَ وَإِنَّا لَهُۥ لَحَٰفِظُونَ ٩ ﴾

(మేమే ఈ ఖుర్ఆన్‌ను అవతరింపజేశాము. మరి మేమే దీనిని రక్షిస్తాము.) (అల్ హిజ్ర్:9)

అదే విధంగా అవిశ్వాసుల కుట్రలు, లెక్కలేనన్ని యుద్ధాలు జరిగినప్పటికీ, ప్రవక్త యొక్క హదీసుల సేకరణలు తరాలు మారిన శతాబ్దాలు మారిన ఇప్పటి వరకు భద్రంగానే ఉన్నాయి.

షరీఅత్ వ్యర్థం కాకుండా సురక్షితంగా ఉంది అనే విషయానికి భావం ఏమిటంటే; అల్లాహ్ ఈ మిషన్ ని చేరవెయ్యడానికి తన దాసులలో నుండి కొందరినీ ఎన్నుకున్నాడు, వారే ధర్మ పండితులు ప్రవక్తల యొక్క వారసులు, అదే విధంగా మంచి నీతిమంతులైన పాలకులు, రాజులు మరియు అధికారం మరియు సంపద ఉన్నవారు, ఇస్లాం ధర్మస్థాపన తోడ్పాటుకు నిలబడ్డారు, మరియు ధర్మాన్ని వ్యాపింప చేయడానికి ధర్మం మార్గంలో ఎంతో ఖర్చు పెట్టారు.

ముఆవియా (రజి) కథనం ప్రకారం ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు ఇలా తెలియజేశారు: "నా ఉమ్మత్ లో ఒక వర్గం ఎల్లప్పుడూ అల్లాహ్ యొక్క ఆజ్ఞకు కట్టుబడి ఉంటుంది, ఎవరు వారి మద్దతు నుండి ఉపసంహరించుకున్నా లేదా వారిని వ్యతిరేకించినా అల్లాహ్ యొక్క ఆదేశం వచ్చే వరకు వారికి హాని చేయలేరు, మరియు వారు ఎల్లప్పుడూ ప్రజలపై విజయం సాధిస్తారు". (బుఖారీ,ముస్లిం)

అల్లాహ్ ఖుర్ఆన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్షింప చేయుగాక ,ఆయన వివేకం తో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే భాగ్యం ప్రసాదించుగాక ,అల్లాహ్ మనందరిని క్షమించుగాక, మీరు కూడా అల్లాహ్ ను క్షమాపణ వేడుకోండి నిశ్చయంగా ఆయన (తౌబా) పశ్చాత్తాపం చెందే వారిని తప్పక మన్నిస్తాడు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత;

5. అల్లాహ్ దాసులారా! అల్లాహ్ దైవభీతిని కలిగి ఉండండి, మరియు తెలుసుకోండి! షరీఅతే ఇస్లామియా యొక్క మరో ప్రత్యేకత ఏమిటంటే; ఇందులో ఉన్నటువంటి బోధనలు స్పష్టమైనవి, ఇస్లాం ధర్మం అస్పష్టతకు, రహస్యాలకు, లోపాలకు ఇది అతీతమైనది, అందుకే ఇస్లాం బోధనలను చిన్న పెద్ద ప్రతి విద్యార్థి చివరికి పల్లెటూరి వ్యక్తి కూడా అర్థం చేసుకోగలుగుతారు, కానీ మనిషి బోధించే విషయాలలో ఈ లోపాలు తప్పకుండా కనబడతాయి.

ఇవి ఇస్లాం ధర్మానికి సంబంధించినటువంటి ఐదు ప్రత్యేకతలు! ఎవరైతే వీటిని తెలుసుకుని అర్థం చేసుకుంటారో, ఇస్లాంలో ఉన్నటువంటి అల్లాహ్ వివేకాన్ని వాళ్లు గ్రహించగలుగుతారు, మరియు మన కాలంలో ఉన్నటువంటి కపట విశ్వాసులు మరియు లౌకికవాదులు యొక్క మార్గభ్రష్టత కూడా స్పష్టమవుతుంది, ఇస్లాం మరియు దాని నియమాలను విమర్శించే వారి తప్ప దోవ కూడా బహిర్గతమవుతుంది.

మరియు ఇది కూడా తెలుసుకోండి! అల్లాహ్ ఆయనపై తన కారుణ్యాన్ని కురిపించుగాక అల్లాహ్ మీకు ఒక గొప్ప విషయం గురించి తెలియచేశాడు అల్లాహ్ ఈ విధంగా ఆజ్ఞాపించాడు:

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

(నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.) (అల్ అహ్ జాబ్:56)

ఓ అల్లాహ్! మేము నీతో స్వర్గం గురించి ప్రాధేయపడుతున్నాము మరియు ఆ స్వర్గం లోకి ప్రవేశించేటువంటి ఆచరణని మాకు ప్రసాదించమని వేడుకుంటున్నాము, మరియు ఆ నరకం నుండి నీ శరణు వేడుకుంటున్నాము మరియు నరకానికి దగ్గర చేసేటువంటి ప్రతి పని నుండి నీ శరణు కోరుకుంటున్నాము.

سُبۡحَٰنَ رَبِّكَ رَبِّ ٱلۡعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلۡمُرۡسَلِينَ وَٱلۡحَمۡدُ لِلَّهِ رَبِّ ٱلۡعَٰلَمِين

అంశము: ఇస్లామీయ షరీఅత్ యొక్క ప్రత్యేకతలు-

రెండవ భాగం

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

ఓ అల్లాహ్ దాసులారా! అల్లాహ్ దైవభీతిని కలిగి ఉండండి, ఆయన పట్ల గౌరవ మర్యాదలు కలిగి ఉండండి, ఆయనకు విధేయత చూపండి, అవిధేయత నుండి జాగ్రత్త వహించండి, మంచి పనులు చేయడంలో ఓపికగా ఉండండి మరియు చెడు పనుల నుండి దూరంగా ఉండండి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఒక గొప్ప లక్ష్యం (ఇహపరాల సాఫల్యం)కొరకు (షరీఅత్) ధర్మ చట్టాలను నియమించాడు, ఎందుకంటే మానవ మేధస్సు ప్రజలను సరళమైన మార్గంలో నడిపించగల చట్టాలు మరియు శాసనాలను రూపొందించ లేదు, కానీ సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తన గుణగణాలలో, లక్షణాలలో పరిపూర్ణుడు, కార్యసాధకుడు మరియు ఆయన మహా జ్ఞాని, కానీ మనిషి జ్ఞానం బహు తక్కువ.

ఓ విశ్వాసులారా! మునుపటి ఉపన్యాసంలో ఇస్లామియా (షరీఅత్) ధర్మ శాస్త్రానికి సంబంధించిన ఐదు ప్రత్యేకతలు గురించి మనం విన్నాము, ఇప్పుడు ఇదే అంశాన్ని ముందుకు కొనసాగిద్దాం!.

6. ఇస్లామియ షరీఅత్ యొక్క మరొక ప్రత్యేకత; ఇస్లాం అధర్మ విషయాలను మరియు నిరాధారమైన విషయాలను తిరస్కరిస్తుంది, మరియు అందులో

ఉన్నటువంటి అసత్యాన్ని బహిర్గతం చేస్తుంది. ఉదాహరణకు; అధర్మ విషయాలలో చేతబడి కూడా ఉంది. చేతబడి ఓ షైతానీ ప్రక్రియ, బహుదైవోపాసనా పనులకు ఒడిగట్టేవారికి, భూత ప్రేతాత్మలకు ఇష్టమయిన చేష్టల ద్వారా వాటి సామీప్యం పొందగలిగిన వారికి మాత్రమే ఈ విద్య అబ్బుతుంది, ఇస్లాం ధర్మం దీనిని నిషేదించింది.

ఇస్లాం నిషేధించిన అధర్మ కార్యాలలో మరొకటి సోదె మరియు జ్యోతిష్యం చెప్పడం, అనగా అగోచర జ్ఞానం ఉందని దావా చేయడం, మనసులో మాట చెప్పడం, ఈ రెండింటిని ఇస్లాం కఠినంగా నిషేధించింది. మరియు వీటికి పాల్పడే వారు ఇస్లాం పరిధి నుంచి బయటకు వెళ్ళిపోతారు, ఎందుకంటే అగోచర జ్ఞానం కేవలం అల్లాహ్ కు మాత్రమే ఉంది, మరియు ఇది అల్లాహ్ యొక్క ప్రత్యేకత కూడా అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ قُل لَّا يَعۡلَمُ مَن فِي ٱلسَّمَٰوَٰتِ وَٱلۡأَرۡضِ ٱلۡغَيۡبَ إِلَّا ٱللَّهُۚ ﴾

("అల్లాహ్‌కు తప్ప ఆకాశాలలోనూ, భూమిలోనూ ఉన్న వారెవరికీ అగోచర జ్ఞానం లేదు.) (అల్ నమ్ల్:65)

కాబట్టి ఎవరయితే జ్యోతిష్యం లేదా సోదె ఆధారంగా అగోచర విషయాలలో అల్లాహ్ కు తాను సహవర్తుణి అని దావా చేస్తాడో, అలాంటి వారంతా అల్లాహ్ కు స్వంతమైన విషయంలో సాటి కల్పించినట్లే (షిర్క్ కు పాల్పడినట్లే), మరియు వారు ఖురాన్ ని తిరస్కరించిన వారవుతారు.

7. ఇస్లామియా షరీఅత్ యొక్క మరొక ప్రత్యేకత: ఇది పరిపూర్ణమైన ధర్మం ఇది జీవితానికి సంబంధించిన ప్రతి అంశానికి మార్గదర్శకం. అది విశ్వాసానికి

సంబంధించినదైన లేదా ఆరాధన, వ్యవహారాలు లేదా రాజకీయాలు, న్యాయం మరియు తీర్పు లేదా నీతి మరియు ప్రవర్తన (అన్నింటిని కలిగి ఉంటుంది).

కాబట్టి విశ్వాస పరంగా దీనిని అధ్యయనం చేస్తే విశ్వాస మూల సూత్రాల గురించి బోధిస్తుంది. అవేమిటంటే అల్లాహ్ ను, దైవదూతలను, దైవ గ్రంథాలను, దైవ ప్రవక్తలను, అంతిమ దినాన్ని, మరియు విధివ్రాత యొక్క మంచి, చెడులపై విశ్వాసం తీసుకురావడం.

అంతేకాదు మహా ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారిపై విశ్వాసం తీసుకురావడం యొక్క ఆవశ్యకతలను కూడా బోధిస్తుంది, అందులో ముఖ్యమైనటువంటి అవశ్యకత ఏమిటంటే! ఆయన్ను విశ్వసించడం, మరియు ఆయనకు విధేయత చూపడం.

ఆరాధన విషయాలపై అధ్యయనం చేస్తే ఇస్లాం బోధనలు, మనసుకు సంభందించిన మరియు శరీర అవయవాలకు సంభందించిన ఆరాధనలు. మరియు వీటికి సంబంధించిన సూక్ష్మమైన విషయాలను సైతం బోధిస్తుంది, మనసుకు సంబంధించిన ఆరాధన అనగా; సహనం, ఓర్పు, భయం, ఆశ, నమ్మకం, భరోసా, పశ్చాత్తాపం, ప్రేమ మొదలైనవి, మరియు శరీర అవయవాల ద్వారా చేసే ఆరాధన తహారత్ (పరిశుభ్రతను పొందడం) నమాజ్, జకాత్, రోజా, హజ్, జిక్ర్, దావత్, మొదలైనవి.

వ్యవహారాల విషయంలో అధ్యాయనం చేస్తే ఇందులో ఇస్లాం అత్యంత ఖచ్చితమైన రీతిలో సూక్ష్మమైన విషయాలను సైతం మనకు బోధిస్తుంది. ఉదాహరణకు నీకాహ్, తలాఖ్, రుణం, వ్యవసాయం, ఇచ్చిపుచ్చుకోవడాలు, లావాదేవీలు, మొదలైనవి.

రాజకీయ విషయంలో ఇస్లాం బోధనలు ఏమిటంటే; ఇందులో రాజు, పేద అనే భేదం లేకుండా ప్రతి ఒక్కరి హక్కులను విడమర్చి చెప్పడం జరిగింది, ఉదాహరణకు విధేయత, ప్రబోధం, ప్రార్థన, ఐక్యత మరియు పరస్పర సోదరా భావం, మరియు

కరుణ, అలాగే ముస్లిమేతరులతో శాంతియుత సంబంధాలు వంటి విషయాలను ఇస్లాం బోధిస్తుంది. మరియు ఇస్లాం ధర్మం పాలకుడికి న్యాయాన్ని నిలబెట్టాలని, దైవిక వాక్యం (కలిమా) యొక్క ఉద్ధరణ కోసం, ఇస్లామియా దేశాలను రక్షించడానికి మరియు వారి నుండి ఐదు ప్రాథమిక అవసరాలను కాపాడటానికి అల్లాహ్ మార్గంలో పోరాడాలని ఆదేశించింది. అవి : ధర్మం, తెలివి, జీవితం మరియు సంపద మరియు గౌరవం.

న్యాయం మరియు తీర్పు విషయంలో, ఇస్లాం బోధనలు ఏమిటంటే శిక్షకు సంబంధించిన నియమాలు, పరిమితులు మరియు ప్రతీకారానికి సంబంధించిన శిక్షలు ఉన్నాయి, తద్వారా హక్కులను పరిరక్షించవచ్చు, శాంతిభద్రతలు పునరుద్ధరించబడతాయి మరియు అల్లర్లకు కారణమయ్యే విషయాలను నిరోధించవచ్చు.

నైతికత, కుటుంబం, వైవాహిక, సామాజిక మరియు విద్యా సంబంధాల గురించి ఇస్లామియా బోధనలు; వీటికి సంబంధించి కూడా ఇస్లాం సూక్ష్మ విషయాలను తెలియజేసింది. తల్లిదండ్రులకు విధేయత, బంధుత్వ సంబంధాలు కలుపుకోవడం, నాలుక రక్షణ, కంటి రక్షణ, మర్మాంగం యొక్క రక్షణ, పరదా పాటించడం, మరియు వినయం, నిబద్ధత వంటి మంచి నైతికతలతో అలంకరించబడాలని ఇస్లాం ప్రోత్సహిస్తుంది, ఇస్లామియా చట్టం నిస్సారమైన నైతికత మరియు అనైతికతను నిషేధిస్తుంది, సోదరభావం మరియు ఐక్యతను ప్రోత్సహిస్తుంది వర్గ విభేదాల నుండి వారిస్తుంది, మరియు ప్రజలను ఒకే ఉమ్మత్‌గా జీవించమని బోధిస్తుంది.

ఈ విధమైనటువంటి చేరిక ద్వారా ఇస్లాం ధర్మం పరిపూర్ణంగావించబడింది. అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ ٱلْيَوْمَ أَكْمَلْتُ لَكُمْ دِينَكُمْ وَأَتْمَمْتُ عَلَيْكُمْ نِعْمَتِي وَرَضِيتُ لَكُمُ ٱلْإِسْلَٰمَ دِينًا ﴾

(ఈ రోజు మీ కొరకు మీ ధర్మాన్ని పరిపూర్ణం గావించాను. మీపై నా అనుగ్రహాన్ని పూర్తిచేశాను. ఇంకా, ఇస్లాంను మీ ధర్మంగా సమ్మతించి ఆమోదించాను.) (అల్ మాయిదా:3)

మరియు మహా ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు కూడా ఈ విధంగా తెలియజేశారు: "మిమ్మల్ని స్వర్గానికి దగ్గరగా మరియు నరకం నుండి మరింత దూరం చేసే ప్రతిదీ మీకు స్పష్టం చేయబడింది".(తబ్రానీ)

అబూజర్ (ర) కథనం ప్రకారం ఆయన ఇలా అన్నారు మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు మమ్మల్ని పక్షి తన రెక్కలు ఆడించిన దాని గురించి తెలిసేటువంటి స్థితిలో వదిలి వెళ్లారు.(ఇబ్నే హిబ్బాన్)

8. ఇస్లామియా షరీఅత్ యొక్క మరొక ప్రత్యేకత ఏమిటంటే; ఇది మానవ స్వభావానికి అనుగుణంగా ఉంటుంది, ఇందులో ఎటువంటి మార్పు ఉండదు, మరియు ఇది ఆత్మ మరియు శరీర అవసరాలను తీరుస్తుంది అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ فَأَقِمْ وَجْهَكَ لِلدِّينِ حَنِيفًا ۚ فِطْرَتَ ٱللَّهِ ٱلَّتِى فَطَرَ ٱلنَّاسَ عَلَيْهَا ۚ لَا تَبْدِيلَ لِخَلْقِ ٱللَّهِ ۚ ذَٰلِكَ ٱلدِّينُ ٱلْقَيِّمُ وَلَٰكِنَّ أَكْثَرَ ٱلنَّاسِ لَا يَعْلَمُونَ ﴿٣٠﴾ ﴾

(కనుక నీవు ఏకాగ్రతతో నీ ముఖాన్ని (అల్లాహ్) ధర్మంపై నిలుపు. అల్లాహ్ మానవులను ఏ స్వభావంపై పుట్టించాడో ఆ స్వభావంపైన్నే (ఉండండి). అల్లాహ్ సృష్టిని మార్చకూడదు సుమా! ఇదే సరైన ధర్మం. కాని చాలామంది తెలుసుకోరు.) (అల్ రూమ్:30)

9. ఇస్లామియా షరీఅత్ యొక్క మరొక ప్రత్యేకత ఏమిటంటే; ఇది జ్ఞానానికి తెలివికి అనుకూలంగా ఉంటుంది, ఇందులో ఆశ్చర్యానికి లోనవ్వాల్సినటువంటి విషయం ఉండదు, ఎందుకంటే ఇస్లాం (షరీఅత్) ఆధారాలు సరైనటువంటి లాభదాయకమైన

విశ్వాసాలు, ఆత్మను మరియు తెలివిని కదిలించేటువంటి ఉత్తమ నైతికత, పరిస్థితులను మెరుగుపరిచే ఆచరణలు. అదే విధంగా నియమ నిబంధనలకు కట్టుబడి ఉండటం, విగ్రహారాధనకు దూరంగా ఉండటం, ధర్మాన్ని సృష్టికర్త అల్లాహ్ కొరకు ప్రత్యేకించడం, అపోహలను నిరాధారమైన విషయాలను వారించడం, ఇది తెలివికి విరుద్ధంగా మనిషి యొక్క ఆలోచనలను కదిలిస్తుంది.

అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త యొక్క ఆదేశాలలో జ్ఞానానికి, వాస్తవికతకు విరుద్ధంగా ఏమీ లేదు, అలాగే అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త యొక్క ఆదేశాలు మరియు శాసనాలలో మానవ ప్రయోజనానికి విరుద్ధమైన విషయాలు లేవు. దీనికి విరుద్ధంగా, ఈ ఆజ్ఞలు మరియు ఆదేశాల వారి అనుచరులను అత్యున్నత పరిపూర్ణత స్థాయికి తీసుకువస్తాయి, మరియు వాటిని నెరవేర్చకపోవడం లేదా వాటిలో కొన్ని ఆలస్యం అయిన సందర్భంలో నష్టాలను ఎదుర్కోవలసి ఉంటుంది). కాబట్టి ఈ విషయాలను ఎవరైతే అర్థం చేసుకుంటారు వారికి అల్లాహ్ యొక్క ధర్మాన్ని అర్థం చేసుకోవడం సులభతరమవుతుంది.

అల్లాహ్ ఖుర్ఆన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్షింప చేయుగాక ఆయన వివేకం తో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే భాగ్యం ప్రసాదించుగాక, అల్లాహ్ మనందరిని క్షమించుగాక, మీరు కూడా అల్లాహ్ ను క్షమాపణ వేడుకోండి నిశ్చయంగా ఆయన (తౌబా) పశ్చాత్తాపం చెందే వారిని తప్పక మన్నిస్తాడు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత;

10. ఓ అల్లాహ్ దాసులారా! అల్లాహ్ దైవభీతిని కలిగి ఉండండి మరియు తెలుసుకోండి! ఇస్లామీయ షరీఅత్ యొక్క మరో ప్రత్యేకత ఏమిటంటే; అది సృష్టిపై యోచన చేయవలసిందిగా ప్రేరేపిస్తుంది మరియు ఈ ప్రపంచంలో ఉన్నటువంటి

ఎన్నో సూచనలు మరియు సంకేతాలను పరిశీలించమని కోరుతుంది. అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ سَنُرِيهِمۡ ءَايَٰتِنَا فِي ٱلۡأٓفَاقِ وَفِيٓ أَنفُسِهِمۡ حَتَّىٰ يَتَبَيَّنَ لَهُمۡ أَنَّهُ ٱلۡحَقُّۗ ﴾

(త్వరలోనే మేము వారికి మా సూచనలను జగతిలోనూ చూపిస్తాము, స్వయంగా వారి(ఉనికి)లోనూ చూపిస్తాము. తుదకు సత్యమిదే అనే విషయం వారికి తేటతెల్లమవుతుంది.) (ఫుస్సిలత్:53)

మరోచోట ఇలా సెలవిస్తున్నాడు:

﴿ وَفِيٓ أَنفُسِكُمۡۚ أَفَلَا تُبۡصِرُونَ ٢١ ﴾

(స్వయంగా మీ ఆత్మల్లో (అస్తిత్వంలో) కూడా ఉన్నాయి. మరి మీరు పరిశీలనగా చూడటం లేదా) (అల్ జారియాత్:21)

కాబట్టి వీటి ద్వారా ఇస్లాం ధర్మం మనిషి జ్ఞానానికి అనుకూలంగా ఉందన్న విషయం మనకు అర్థమవుతుంది, మరియు ఇది తెలివిని ఆశ్చర్యానికి లోను చేసే వాస్తవాలను తెలియజేస్తుంది. (ఇస్లామిక్ లీగ్ కింద పనిచేసే ఇరాదా హయత్-ఉల్-ఏజాజ్ లిల్ ఇల్మి) ఖురాన్ మరియు సున్నత్ నుండీ పిండ శాస్త్రం, ఖగోళ శాస్త్రం, వైద్యశాస్త్రం, లేదా సముద్ర శాస్త్రం మొదలైన వాటికి సంబంధించిన అద్భుతాల గురించి ఆధారాలు సేకరించారు. ఈ అద్భుతాల ఆధారాల ముందు, ముస్లిమేతర నిపుణులు ఆశ్చర్యపోయారు, ఎందుకంటే పద్నాలుగు వందల సంవత్సరాల క్రితం ఖురాన్ మరియు సున్నత్‌లలో ఈ ఆవిష్కరణలను ప్రస్తావించడం అసాధ్యం, కానీ ఇది సర్వలోకాల సృష్టికర్త అయినటువంటి అల్లాహ్ తరపు నుండి అవతరింప చేయబడినటువంటిది, ఈ విషయాలపై ఆశ్చర్యానికి లోనైన ఎంతోమంది ముస్లిం మేతర శాస్త్ర నిపుణులు ఇస్లాం స్వీకరించారు.

ఇవి ఇస్లామియా షరీఅత్ యొక్క కొన్ని విశిష్ట ప్రత్యేకతలు, వీటిని తెలుసుకొని అర్థం చేసుకున్న వారికి ఇందులో దాగివున్న అల్లాహ్ గొప్పతనం అర్థమవుతుంది. మరియు మన కాలపు ఇస్లాం మరియు దాని నియమాలను దూషించే కపటవాదుల, అంటే లౌకికవాద నాయకుల మార్గభ్రష్టత్వం కూడా బహిర్గతమవుతుంది.

మరియు ఇది కూడా తెలుసుకోండి అల్లాహ్ ఆయనపై తన కారుణ్యాన్ని కురిపించు గాక అల్లాహ్ మీకు ఒక గొప్ప విషయం గురించి తెలియచేశాడు అల్లాహ్ ఈ విధంగా ఆజ్ఞాపించాడు:

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

(నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.) (అల్ అహ్ జాబ్:56)

ఓ అల్లాహ్! మేము నీతో స్వర్గం గురించి ప్రాధేయపడుతున్నాము మరియు ఆ స్వర్గం లోకి ప్రవేశించేటువంటి ఆచరణని మాకు ప్రసాదించమని వేడుకుంటున్నాము మరియు ఆ నరకం నుండి నీ శరణు వేడుకుంటున్నాము మరియు నరకానికి దగ్గర చేసేటువంటి ప్రతి పని నుండి నీ శరణు కోరుకుంటున్నాము.

ఓ అల్లాహ్! మేము మా పైనే దౌర్జన్యం చేసుకున్నాము నువ్వు మమ్ములను క్షమించక పోతే, కరుణించక పోతే వాస్తవంగా మేము నష్ట పోయే వారిలో చెరతాము

ఓ అల్లాహ్! మాకు ఈ ప్రపంచంలో పుణ్యాన్ని పరలోకం లో సాఫల్యాన్ని ప్రసాదించు, నరక శిక్షల నుండి మమ్ములను కాపాడు.

سُبۡحَٰنَ رَبِّكَ رَبِّ ٱلۡعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلۡمُرۡسَلِينَ وَٱلۡحَمۡدُ لِلَّهِ رَبِّ ٱلۡعَٰلَمِين

అంశము: ఇస్లామీయ షరీఅత్ యొక్క ప్రత్యేకతలు-

మూడవ భాగం

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

ఓ అల్లాహ్ దాసులారా! అల్లాహ్ దైవభీతిని కలిగి ఉండండి, ఆయన పట్ల గౌరవ మర్యాదలు కలిగి ఉండండి, ఆయనకు విధేయత చూపండి, అవిధేయత నుండి జాగ్రత్త వహించండి, మంచి పనులు చేయడంలో ఓపికగా ఉండండి మరియు చెడు పనుల నుండి దూరంగా ఉండండి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఒక గొప్ప లక్ష్యం (ఇహపరాల సాఫల్యం)కొరకు (షరీఅత్) ధర్మ చట్టాలను నియమించాడు, ఎందుకంటే మానవ మేధస్సు ప్రజలను సరళమైన మార్గంలో నడిపించగల చట్టాలు మరియు శాసనాలను రూపొందించ లేదు, కానీ సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తన గుణగణాలలో, లక్షణాలలో పరిపూర్ణుడు, కార్యసాధకుడు మరియు ఆయన మహా జ్ఞాని, కానీ మనిషి జ్ఞానం బహు తక్కువ.

ఓ విశ్వాసులారా! మనం మునుపటి ఉపన్యాసంలో ఇస్లామియా షరీఅత్ యొక్క కొన్ని ప్రత్యేకతలను గురించి తెలుసుకున్నాం! మరియు ఇప్పుడు ఈ అంశాన్ని ముందుకు కొనసాగిద్దాం.

11. ఇస్లామియ షరీఅత్ యొక్క మరొక ప్రత్యేకత ఏమిటంటే; నీతిమంతుడు, నిజాయితీపరుడైన, ముస్లిమేతరుడు దీనిగురించి తెలుసుకున్నప్పుడు

ఆశ్చర్యపోతాడు, మరియు ఇది అల్లాహ్ ద్వారా వెల్లడి చేయబడిందని, మానవులందరూ కలిసినా ఇంత అద్భుతమైన చట్టాన్ని రూపొందించలేరని అతను నమ్ముతాడు, ఇది ఒక ముస్లిమేతరుని సాక్ష్యం అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ وَلَوۡ كَانَ مِنۡ عِندِ غَيۡرِ ٱللَّهِ لَوَجَدُواْ فِيهِ ٱخۡتِلَٰفٗا كَثِيرٗا ٨٢ ﴾

(ఒకవేళ ఇది గనక అల్లాహ్ తరపు నుంచి గాక ఇంకొకరి తరపు నుంచి వచ్చి ఉంటే అందులో వారికి ఎంతో వైరుధ్యం కనపడేది.) (అల్ నిసా:82)

12. ఇస్లామియా షరీఅత్ యొక్క మరొక ప్రత్యేకత; దీని గురించి ఎవరైతే తెలుసుకుంటారో వారు తప్పక గ్రహించే విషయం ఏమిటంటే ఇది ఏ మానవుడు రూపొందించలేడని, ఇది కేవలం అల్లాహ్ తరపున వచ్చినటువంటిది అని నమ్ముతారు, మరియు ఇస్లాం స్వీకరిస్తారు ఇలాంటి వారి సంఖ్య చాలా ఉంది. వారు అవిశ్వాస దేశాలకు చెందిన వారైనా లేక ముస్లిం దేశాలలో ఉన్న ముస్లిమేతరులు అయినా వారు ఇస్లాం వైపు మరలుతారు.

13. ఇస్లామియా షరీఅత్ యొక్క మరొక ప్రత్యేకత ఏమిటంటే; ఇది రెండు అతివాదాలకు అతీతమైనది మరియు మధ్యే మార్గంతో కూడుకున్నది. అల్లాహ్ ఈ విధంగా సెలవిస్తున్నాడు:

﴿ وَكَذَٰلِكَ جَعَلۡنَٰكُمۡ أُمَّةٗ وَسَطٗا لِّتَكُونُواْ شُهَدَآءَ عَلَى ٱلنَّاسِ وَيَكُونَ ٱلرَّسُولُ عَلَيۡكُمۡ شَهِيدٗاۗ ﴾

(అదే విధంగా మేము మిమ్మల్ని ఒక “న్యాయశీల సమాజం” (ఉమ్మతె వసత్)గా చేశాము – మీరు ప్రజలపై సాక్షులుగా, ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) మీపై సాక్షిగా ఉండటం కోసం (మేమిలా చేశాము.)) (అల్ బఖర:143)

అందువల్లనే ఇస్లాం బోధనలు విశ్వాసాలు, ఆరాధనలు, వ్యవహారాలు మరియు నైతికత పరంగా, మధ్యస్థంగా ఉంటాయి.

14. ఇస్లామియా షరీఅత్ యొక్క మరొక ప్రత్యేకత ఏమిటంటే; ఇది ఆత్మ (మనసు) మరియు శరీరం యొక్క అవసరాల మధ్య సమతుల్యతను కాపాడుకోవాలని బోధిస్తుంది, కాబట్టి ఆధ్యాత్మిక, ప్రాపంచిక జీవితాల మధ్య ఎటువంటి వైరుధ్యం మనకు కనిపించదు, ఎందుకంటే ఇస్లాం ఆత్మీయపరమైన, భౌతికపరమైన, ఆరాధనల ద్వారా ఆత్మను శుద్ధి చేసుకోవాలని బోధిస్తుంది, ఉదాహరణకు; భరోసా, దైవభీతి, నమ్మకం, ఆశ, నమాజ్, ఉపవాసం, అల్లాహ్ నామస్మరణ, దానధర్మాలు, ఈ విధంగా ఇస్లాంలో ఇలా ఆత్మకు మరియు శరీరానికి సంబంధించిన ఎన్నో మేలైన ఆరాధనల ద్వారా ఆత్మ శుద్ధికై పిలుపునిస్తుంది. మరియు ఈ ఆరాధనలన్నీ విశ్వాస శాఖలలో చేర్చబడ్డాయి వీటి సంఖ్య డెబ్భై.

దీనికి విరుద్ధంగా మనిషిని ఆధ్యాత్మిక అవసరాన్ని పూర్తిగా మరచిపోయి, కేవలం భౌతిక జీవిగా మిగిలిపోయేలా చేస్తుంది, వీరు కేవలం భౌతిక అవసరాల గురించి మాత్రమే ఆలోచిస్తారు దీని కొరకు వారు తన తల్లిదండ్రులను కుటుంబాన్ని సైతం వదిలేస్తారు, అందుకే లౌకిక వాదుల యొక్క కుటుంబ వ్యవస్థ చెదిరిపోతుంది. అదే విధంగా లౌకిక వాదానికి వ్యతిరేకంగా సన్యాసత్వము ఉంది, వీరిని చూసినట్లయితే వీరు భౌతిక అవసరాలను సైతం తిరస్కరిస్తారు, వీరు తమ సహచరులకు వివాహం నుండి దూరంగా ఉండమని, మరియు అల్లాహ్ ధర్మ సమ్మతం చేసిన వాటిని నిషేధించుకోమని చెప్తారు, ఈ విధమైనటువంటి సన్యాసత్వం పొందిన వారిని ఈనాడు కూడా సమాజంలో మనం చూస్తున్నాము.

ఇస్లాం మతానికి సంబంధించినంతవరకు, ఇది మనిషి యొక్క ఆధ్యాత్మిక మరియు భౌతిక అవసరాలను గుర్తించి, వాటి మధ్య సమతుల్యత కోసం పిలుపునిస్తుంది, కాబట్టి ఇది భౌతికవాదం, సన్యాసం మరియు హింస విధానాన్ని నిషేధిస్తుంది, మరియు ఇలాంటి విషయాలను పరిష్కరించడానికి కృషి చేయాలని ఆదేశిస్తుంది, అదేవిధంగా దాసునికి మరియు దైవానికి మధ్య ఉన్న సంబంధాన్ని మెరుగు పరచమని ఆజ్ఞాపిస్తుంది, మహా ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి

అనుచరులలో కొందరు తమను ఆరాధనకు అంకితం చేసుకోవాలని భావించారు ఈ విషయం తెలిసినటువంటి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు వారిని ఉద్దేశించి ఇలా అన్నారు: "(మీ ఆత్మ(మనసు)కు కూడా మీపై హక్కు ఉంది) (అహ్మద్)"

కొందరు సహాబాలు ఇలా అన్నారు; నేను మాంసము తినను, మరొకరు ఇలా అన్నారు; నేను వివాహం చేసుకోను, మరొకరు ఇలా అన్నారు; నేను నిరంతరం ఉపవాసం పాటిస్తాను, మరొకరు ఇలా అన్నారు నేను రాత్రులు నిద్రించకుండా ఆరాధనలో గడుపుతాను.

అప్పుడు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు ఈ విధంగా అన్నారు: నేను మాంసం కూడా తింటాను, వివాహం కూడా చేసుకుంటాను, ఉపవాసాలు కూడా ఉంటాను మరియు ఇఫ్తార్ కూడా చేస్తాను, నమాజ్ చదువుతాను విశ్రాంతి కూడా తీసుకుంటాను, కనుక నా విధానం నుండి ముఖం తిప్పుకున్నవాడు నా వాడు కాదు. (బుఖారి)

పైన పేర్కొన్న విషయాలు అన్నీ షరియత్ లక్ష్యాలు అర్థం చేసుకోవడానికి మనకు ఎంతో ఉపయోగపడతాయి, మరియు దీని ద్వారా అల్లాహ్ తఆలా ఈ షరీఅత్ అవతరింప చేయడానికి గల కారణం ఏమిటి అనే విషయం కూడా మనకు బోధపడుతుంది.

అల్లాహ్ ఖుర్ఆన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్ణింప చేయుగాక, ఆయన వివేకం తో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే భాగ్యం ప్రసాదించుగాక, అల్లాహ్ మనందరిని క్షమించుగాక, మీరు కూడా అల్లాహ్ ను క్షమాపణ వేడుకోండి నిశ్చయంగా ఆయన (తౌబా) పశ్చాత్తాపం చెందే వారిని తప్పక మన్నిస్తాడు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత;

15. అల్లాహ్ దాసులారా! అల్లాహ్ దైవభీతిని కలిగి ఉండండి మరియు తెలుసుకోండి! ఇస్లామియ షరీఅత్ యొక్క మరొక ప్రత్యేకత ఏమిటంటే; ఇస్లాం ధర్మం మంచి మరియు ఉత్తమ విషయాల గురించి బోధిస్తుంది, మరియు వాటిపై ఆచరించమని ప్రోత్సహిస్తుంది, మరియు ఈ ఉత్తమ విషయాలను మనిషి బుద్ధి కూడా అంగీకరిస్తుంది మరియు చెడు విషయాల నుండి చెడు బుద్ధి నుండి ఇస్లాం వారిస్తుంది, అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ وَمَنۡ أَحۡسَنُ مِنَ ٱللَّهِ حُكۡمٗا لِّقَوۡمٖ يُوقِنُونَ ٥٠ ﴾

(నమ్మకం గల వారి కోసం అల్లాహ్ కన్నా ఉత్తమ తీర్పు ఇవ్వగల వాడెవడుంటాడు?) (అల్ మాయిదా:50)

మరోచోట ఇలా అంటున్నాడు:

﴿ إِنَّ ٱللَّهَ يَأۡمُرُ بِٱلۡعَدۡلِ وَٱلۡإِحۡسَٰنِ وَإِيتَآيِٕ ذِي ٱلۡقُرۡبَىٰ وَيَنۡهَىٰ عَنِ ٱلۡفَحۡشَآءِ وَٱلۡمُنكَرِ وَٱلۡبَغۡيِۚ يَعِظُكُمۡ لَعَلَّكُمۡ تَذَكَّرُونَ ٩٠ ﴾

(అల్లాహ్ న్యాయం చేయమనీ, ఉపకారం (ఇహ్సాన్) చేయమనీ, బంధువుల హక్కులను నెరవేర్చమనీ ఆజ్ఞాపిస్తున్నాడు. ఇంకా – నీతిబాహ్యమైన పనుల నుండీ, చెడుల నుండీ, దౌర్జన్యం నుండీ ఆయన ఆపుతున్నాడు. మీరు గుణపాఠం గ్రహించటానికి ఆయన స్వయంగా మీకు ఉపదేశిస్తున్నాడు.) (అల్ నహ్ల్:90)

షేఖ్ అబ్దుర్రహమాన్ సాది (రహి) ఇలా అంటున్నారు; షరీఅత్ మంచి పనులు, మంచి ప్రవర్తన మరియు దైవదాసులకు ప్రయోజనం చేకూర్చే విషయాలలో జాగ్రత్త వహించాలని మరియు న్యాయం, దయ, మంచితనం, గురించి బోధిస్తుంది,

అణచివేత, దౌర్జన్యం మరియు ప్రతీకారం మరియు అనైతికతను నిషేధిస్తుంది, కాబట్టి ప్రవక్తలు ఏ విషయాల గురించి అయితే బోధించారో, ఇస్లాం ధర్మం కూడా అవే విషయాలను బోధిస్తుంది మరియు వేటి నుండి అయితే ప్రవక్తలు హెచ్చరించారో, వాటి నుండి ఇస్లాం కూడా హెచ్చరిస్తుంది.

ఇవి ఇస్లాం ధర్మం యొక్క కొన్ని ప్రత్యేకతలు. ఎవరైతే వీటిని తెలుసుకుని అర్థం చేసుకుంటారో వారు అల్లాహ్ ధర్మం యొక్క గొప్పదనాన్ని అందులో దాగి ఉన్నటువంటి వివేకాన్ని తెలుసుకోగలుగుతారు.

మరియు ఇది కూడా తెలుసుకోండి అల్లాహ్ ఆయనపై తన కారుణ్యాన్ని కురిపించు గాక అల్లాహ్ మీకు ఒక గొప్ప విషయం గురించి తెలియచేశాడు అల్లాహ్ ఈ విధంగా ఆజ్ఞాపించాడు.

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

(నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.) (అల్ అహ్ జాబ్:56)

ఓ అల్లాహ్! మేము నీతో స్వర్గం గురించి ప్రాధేయపడుతున్నాము మరియు ఆ స్వర్గం లోకి ప్రవేశించేటువంటి ఆచరణని మాకు ప్రసాదించమని వేడుకుంటున్నాము మరియు ఆ నరకం నుండి నీ శరణు వేడుకుంటున్నాము మరియు నరకానికి దగ్గర చేసేటువంటి ప్రతి పని నుండి నీ శరణు కోరుకుంటున్నాము.

ఓ అల్లాహ్! మాకు ఈ ప్రపంచంలో పుణ్యాన్ని పరలోకం లో సాఫల్యాన్ని ప్రసాదించు, నరక శిక్షల నుండి మమ్ములను కాపాడు.

سُبۡحَٰنَ رَبِّكَ رَبِّ ٱلۡعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلۡمُرۡسَلِينَ وَٱلۡحَمۡدُ لِلَّهِ رَبِّ ٱلۡعَٰلَمِين

అంశము:ఇస్లామీయ షరీయత్ యొక్క ప్రత్యేకతలు-నాల్గొవ భాగం

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

ఓ విశ్వాసులారా! మునుపటి ఉపన్యాసంలో ఇస్లామియా షరీయత్ యొక్క 15 ప్రత్యేకతల గురించి మనం తెలుసుకున్నాము, ఇప్పుడు ఇదే అంశాన్ని ముందుకు కొనసాగిద్దాం!.

16. ఇస్లామియా షరీయత్ యొక్క ప్రత్యేకతలలో మరొకటి: ఇది ప్రతి స్వచ్ఛమైన దానిని (హలాల్) ధర్మ సమ్మతంగా మరియు ప్రతి చెడ్డ దానిని (హరాం) నిషేధించింది. అల్లాహ్ తఆలా ఈ విధంగా తెలియజేస్తున్నాడు:

﴿ وَيُحِلُّ لَهُمُ ٱلطَّيِّبَٰتِ وَيُحَرِّمُ عَلَيۡهِمُ ٱلۡخَبَٰٓئِثَ ﴾

(పరిశుద్ధమైన వస్తువులను ధర్మ సమ్మతంగా ప్రకటిస్తాడు. అశుద్ధమైన వాటిని నిషిద్ధంగా ఖరారు చేస్తాడు.) (అల్ ఆరాఫ్:157)

17. ఇస్లామియా షరీయత్ యొక్క మరొక ప్రత్యేకత ఏమిటంటే ఇది ఆధ్యాత్మికంగా మనిషిని శుద్ధి పరుస్తుంది అనగా ఇస్లాం బోధనల ద్వారా మనిషి మనసు శుద్ధి చేయబడుతుంది అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ هُوَ ٱلَّذِى بَعَثَ فِى ٱلۡأُمِّيِّـۧنَ رَسُولًا مِّنۡهُمۡ يَتۡلُواْ عَلَيۡهِمۡ ءَايَـٰتِهِۦ وَيُزَكِّيهِمۡ وَيُعَلِّمُهُمُ ٱلۡكِتَـٰبَ وَٱلۡحِكۡمَةَ ﴾

(ఆయనే నిరక్షరాస్యులైన జనులలో – స్వయంగా వారిలోనుంచే ఒక ప్రవక్తను ప్రభవింపజేశాడు. అతడు వారికి దేవుని వాక్యాలను చదివి వినిపిస్తున్నాడు. వారిని పరిశుద్ధపరుస్తున్నాడు, వారికి గ్రంథాన్నీ, వివేకాన్ని బోధిస్తున్నాడు.) (అల్ జుముఅహ్:2)

ఉదాహరణకు; మనం నమాజ్ ను తీసుకుంటే ఇది మనిషి యొక్క హృదయానికి ప్రశాంతత, ఉపశమనం చేకూరుస్తుంది, మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు ఇలా అన్నారు "ఓ బిలాల్! నమాజ్ కొరకు ఇఖామత్ చెప్ప దీని ద్వారా మాకు ఉపశమనాన్ని కలిగించు".(అబూ దావూద్) అనగా నమాజ్ ద్వారా మనిషికి ప్రశాంతత చేకూరుతుంది.

అదేవిధంగా జకాత్ ద్వారా (సంపద) శుద్ధి చేయబడుతుంది, మనసుకు పట్టిన పిసినారితనం అనే రోగం నుండి శుద్ధి లభిస్తుంది, మరియు దీని ద్వారా అల్లాహ్ యొక్క అనుగ్రహాలపై దాసుడు కృతజ్ఞతా భావాన్ని చూపుతాడు, మరియు ఈ జకాత్ ద్వారా నిరుపేదల అవసరాలు తీరుతాయి, ధనవంతులు మరియు పేదవారి మధ్య అసూయ అంతమైపోతుంది, ఈ విధంగా సమాజం మొత్తం స్వచ్ఛంగా మారుతుంది.

అదేవిధంగా ఉపవాసం ద్వారా మనిషిలో ఆచరణలన్నింటిని కేవలం అల్లాహ్ కొరకు మాత్రమే చేయాలనే సబ్బుద్ధి పెరుగుతుంది, మనసు ప్రదర్శన బుద్ధి నుండి శుద్ధి చేయబడుతుంది, అతిగా తినడం, త్రాగడం వలన మనసులో ఏర్పడేటువంటి గర్వం అహంకారాలు ఈ ఉపవాసం ద్వారా శుద్ధి చేయబడతాయి.

అదేవిధంగా మనం హజ్ ను పరిశీలించినట్లయితే అందులో హాజీలు అందరూ (ఇహ్రామ్) తెల్లని ధరిస్తారు, దీని ద్వారా వారి మనసులు విలాస భావాన్ని పొందుతాయి, ఆ పవిత్రమైనటువంటి సమావేశంలో వారందరూ కలిసి నిలబడతారు, దీని ద్వారా వారి మధ్య పరస్పర సోదరా భావం పెరుగుతుంది, వారందరూ కలిసి ఒకే విధానం ప్రకారం అల్లాహ్ యొక్క ఆరాధన చేస్తారు, దీని ద్వారా వారి హృదయాలు శుద్ధి చేయబడతాయి.

అల్లాహ్ స్మరణ అనేది ఆత్మశుద్ధి కొరకు గొప్ప సాధన, కాబట్టి ఖురాన్ పఠనం, ఉదయం మరియు సాయంత్రం ప్రార్థనలు మరియు నమాజ్ తర్వాత జిక్ర్ ఇవన్నీ ఆత్మ యొక్క శుద్ధీకరణకు గొప్ప సాధనాలు.

అదే విధంగా ఇస్లాం యొక్క నైతిక వ్యవస్థ ఆత్మశుద్ధి కొరకు గొప్ప సాధనం, తల్లిదండ్రులకు విధేయత, బంధుత్వ సంబంధాలు మరియు పొరుగువారి తో ఉన్నతంగా వ్యవహరించడం మరియు పేదలకు సహాయం చేయడం, మొదలైనవి

ఇవి ఇస్లాం యొక్క బోధనలలో కనిపించే ఆత్మశుద్ధికి సంబంధించిన ఉదాహరణలు కొన్ని తెలుపబడ్డాయి.

18. ఇస్లామియా షరీయత్ యొక్క మరొక ప్రత్యేకత ఏమిటంటే; ఇది బాహ్యాపరమైన శరీర సూచి శుభ్రతల గురించి కూడా బోధిస్తుంది.

కాబట్టి జుమా రోజున, మరియు (జనాబత్) అనగా భార్యాభర్తల సంభోగం, తరువాత (గుసుల్) స్నానం చేయాలి, మరియు వుజూ చేయాలి, మలమూత్ర విసర్జన తర్వాత నీరు లేక రాయి ద్వారా శుద్ధిని పొందాలి మరియు సహజమైన సున్నతులు పాటించాలి, అనగా మీసాలు కత్తిరించడం, గడ్డం వదిలిపెట్టడం, గోర్లు కత్తిరించడం, నాభి కింద వెంట్రుకలను శుభ్రపరచడం. (బుఖారి)

19. ఇస్లామియా షరీయత్ యొక్క మరొక ప్రత్యేకత ఏమిటంటే; ఇది సౌలభ్యాన్ని కలుగజేస్తుంది కష్టాలను తొలగిస్తుంది అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ يُرِيدُ ٱللَّهُ بِكُمُ ٱلۡيُسۡرَ وَلَا يُرِيدُ بِكُمُ ٱلۡعُسۡرَ ﴾

(అల్లాహ్ మీకు సౌలభ్యాన్ని సమకూర్చదలుస్తున్నాడేగాని మిమ్మల్ని కష్టపెట్టదలచటం లేదు.) (అల్ బఖర:185)

మరోచోట ఇలా తెలియజేశాడు:

﴿ فَٱتَّقُواْ ٱللَّهَ مَا ٱسۡتَطَعۡتُمۡ ﴾

(కాబట్టి శాయశక్తులా మీరు అల్లాహ్ కు భయపడుతూ ఉండండి.) (అల్ తగాబున్:16)

మరోచోట ఇలా సెలవిచ్చాడు:

﴿ لَا يُكَلِّفُ ٱللَّهُ نَفۡسًا إِلَّا وُسۡعَهَاۚ ﴾

(అల్లాహ్ ఏ ప్రాణిపైనా దాని శక్తికి మించిన భారం వేయడు.) (అల్ బఖర:286)

మహా ప్రవక్త మహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు ఇలా తెలియజేశారు; "నేను మీకు ఏదైనా విషయం గురించి ఆజ్ఞాపిస్తే మీరు మీ శక్తిని బట్టి దానిని పాటించండి".(బుఖారి ముస్లిం)

20. ఇస్లామియా షరీయత్ యొక్క మరొక ప్రత్యేకత ఏమిటంటే; ఇది సత్యమైన మరియు సరళ మైన ధర్మం మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు తెలియజేశారు; "అల్లాహ్ నేరుగా ఉండే సత్యమైన ధర్మాన్ని అతి ఎక్కువ ఇష్టపడతాడు". (బుఖారి)

లావాదేవీల విషయంలో ఇస్లాం నేరుగా వ్యవహరించమని అజ్ఞాపించింది ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు హదీస్ లో ఇలా తెలియజేశారు; "లావాదేవీల సందర్భంలో లేదా ఇచ్చి పుచ్చుకునే టప్పుడు మృదువుగా వ్యవహరించే వ్యక్తి ని అల్లాహ్ కరుణించు గాక (బుఖారి)

అనగా ఆ వ్యక్తి అప్ప విషయం లో ప్రజల పట్ల మృదువుగా వ్యవహరిస్తాడు మరియు పేదల పట్ల కఠినంగా వ్యవహరించకుండా సౌమ్యంగా ఉంటాడు. అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు :

﴿ وَإِن كَانَ ذُو عُسْرَةٍ فَنَظِرَةٌ إِلَىٰ مَيْسَرَةٍ ۚ وَأَن تَصَدَّقُوا۟ خَيْرٌ لَّكُمْ إِن كُنتُمْ تَعْلَمُونَ ﴿٢٨٠﴾ ﴾

(ఒకవేళ రుణగ్రస్తుడు యిబ్బందుల్లో ఉంటే అతని పరిస్థితి మెరుగుపడేవరకూ అతనికి గడువు ఇవ్వాలి. లేదా మన్నించి దానంగా వదలి పెట్టండి. మీరే గనక తెలుసుకోగలిగితే ఇది మీ కొరకు శ్రేయోదాయకం.) (అల్ బఖర:280)

ఇది ఇస్లాం యొక్క సౌమ్యత, చెడుకు బదులుగా మంచి ప్రతిఫలం ఇవ్వాలని ప్రోత్సహిస్తుంది. అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ ٱدْفَعْ بِٱلَّتِى هِىَ أَحْسَنُ ٱلسَّيِّئَةَ ﴾

((ఓ ప్రవక్తా!) చెడును మంచి ద్వారా తొలగించు.) (అల్ మూమినూన్:96)

అదేవిధంగా ఇస్లాం కోపాన్ని దిగమింగి క్షమా గుణాన్ని కలిగి ఉండమని ఆదేశిస్తుంది. అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ وَٱلْكَٰظِمِينَ ٱلْغَيْظَ وَٱلْعَافِينَ عَنِ ٱلنَّاسِ ۗ ﴾

(కోపాన్ని దిగమ్రింగుతారు, ప్రజల పట్ల మన్నింపుల వైఖరిని అవలంబిస్తారు.) (ఆలె ఇమ్రాన్:134)

ఇస్లాం యొక్క సౌమ్యతలో భాగంగా మరో విషయం ఏమిటంటే ఇది విశ్వాసులను వినయ వినమ్రతలతో మసలుకోవాలని బోధిస్తుంది. అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ وَٱخۡفِضۡ جَنَاحَكَ لِمَنِ ٱتَّبَعَكَ مِنَ ٱلۡمُؤۡمِنِينَ ﴿٢١٥﴾ ﴾

(విశ్వసించి, నిన్ను అనుసరించేవారి పట్ల మృదువుగా మసలుకో.) (అల్ షుఅరా:215)

అదే విధంగా అల్లాహ్ విశ్వాసుల యొక్క గుణాన్ని తెలియజేస్తూ ఇలా అంటున్నాడు:

﴿ أَذِلَّةٍ عَلَى ٱلۡمُؤۡمِنِينَ ﴾

(వారు విశ్వాసుల పట్ల మృదు స్వభావులుగానూ,) (అల్ మయిదా:54)

పైన పేర్కొన్న విషయాలు అన్నీ షరీఅత్ లక్ష్యాలు అర్థం చేసుకోవడానికి మనకు ఎంతో ఉపయోగపడతాయి, మరియు దీని ద్వారా అల్లాహ్ తఆలా ఈ షరీఅత్ అవతరింప చేయడానికి గల కారణం ఏమిటి అనే విషయం కూడా మనకు బోధపడుతుంది.

అల్లాహ్ ఖుర్ఆన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్షింప చేయుగాక, ఆయన వివేకం తో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే భాగ్యం ప్రసాదించుగాక, అల్లాహ్ మనందరిని క్షమించుగాక, మీరు కూడా అల్లాహ్ ను క్షమాపణ వేడుకోండి నిశ్చయంగా ఆయన (తౌబా) పశ్చాత్తాపం చెందే వారిని తప్పక మన్నిస్తాడు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత

అల్లాహ్ దాసులారా! అల్లాహ్ దైవభీతిని కలిగి ఉండండి మరియు తెలుసుకోండి ఇస్లామియా షరీఅత్ యొక్క మరో ప్రత్యేకత: ఇస్లాం (ఇహ్సాన్) ఉపకారం గురించి ప్రోత్సహిస్తుంది. అల్లాహ్ తఆలా ఇస్లాం యొక్క ప్రతి ఆదేశంలో (ఇహ్సాన్) ఉపకారం తప్పనిసరి చేశాడు, మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు అల్లాహ్ మార్గంలో బలి ఇచ్చే జంతువు పట్ల కూడా (ఇహ్సాన్) ఉపకారం కలిగి ఉండాలని ఆదేశించారు;

నిశ్చయంగా అల్లాహ్ ప్రతి దానిపై ఉపకారాన్ని (ఇహ్సాన్) విధిగా చేశాడు. అందుకే మీరు (ఖిసాసులో) ఒకవేళ ప్రతీకారం తీసుకోవాలనుకున్నప్పుడు ఉన్నతంగా తీసుకోండి. పశు వును జిబహ్ చేసేటప్పుడు సరిగా జిబహ్ చెయ్యండి. మీలో ప్రతి వ్యక్తి తన కత్తిని పదును చేసుకోవాలి మరియు జిబహ్ చెయ్యబడే పశువుకు ప్రశాంతతను అందించాలి.(ముస్లిం)

షైఖుల్ ఇస్లాం ఇబ్నే తైమియా (ర) ఇలా అన్నారు: ప్రతి సందర్భంలోనూ ఉపకారం (ఇహ్సాన్) తప్పనిసరి అనే విషయానికి ఇది రుజువు, రక్తం చిందిస్తున్నప్పుడు జంతువులైన, మనుషులైనా వారిపట్ల ఉత్తమంగా వ్యవహరించాలి, అనగా (ఖిసాస్) కి బదులుగా దండన విషయంలో మంచిగా చేయాలి, మరియు జుబహ్ చేసేటప్పుడు మంచిగా జుబహ్ చేయాలి. (ఫతావా)

అల్లాహ్ యొక్క ఈ సృష్టిలో అత్యున్నత స్థాయి కలిగిన (ఇహ్సాన్) తల్లిదండ్రులతో ఉత్తమంగా వ్యవహరించడం, దీని గురించి ఖురాన్ లో ఆరు చోట్ల ఆదేశించబడింది, మరియు తల్లిదండ్రుల అవిధేయత గురించి వారించడం జరిగింది.

అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ ۞ وَقَضَىٰ رَبُّكَ أَلَّا تَعۡبُدُوٓاْ إِلَّآ إِيَّاهُ وَبِٱلۡوَٰلِدَيۡنِ إِحۡسَٰنًا ﴾

(నీ ప్రభువు స్పష్టంగా ఆజ్ఞాపించాడు: మీరు ఆయనను తప్ప మరొకరెవరినీ ఆరాధించకూడదు. తల్లిదండ్రుల యెడల ఉత్తమంగా వ్యవహరించాలి.) (అల్ ఇస్రా:23)

మరియు అదే విధంగా అల్లాహ్ సామాన్య ప్రజలతో కూడా మృదువుగా మసులుకోమని ఆజ్ఞాపిస్తున్నాడు:

﴿ وَقُولُواْ لِلنَّاسِ حُسۡنٗا وَأَقِيمُواْ ٱلصَّلَوٰةَ ﴾

(ప్రజలతో మర్యాదగా మాట్లాడాలి. నమాజును నెలకొల్పుతూ ఉండాలి,) (అల్ బఖర:83)

చివరికి ఖైదీలతో కూడా ఉత్తమంగా వ్యవహరించమని ఇస్లాం ఆదేశిస్తుంది, అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ وَيُطۡعِمُونَ ٱلطَّعَامَ عَلَىٰ حُبِّهِۦ مِسۡكِينٗا وَيَتِيمٗا وَأَسِيرًا ٨ ﴾

(అల్లాహ్ ప్రీతికోసం నిరుపేదలకు, అనాథులకు, ఖైదీలకు అన్నం పెడుతుంటారు.) (అల్ ఇన్సాన్:8)

మరియు ఇది కూడా తెలుసుకోండి అల్లాహ్ ఆయనపై తన కారుణ్యాన్ని కురిపించు గాక అల్లాహ్ మీకు ఒక గొప్ప విషయం గురించి తెలియచేశాడు అల్లాహ్ ఈ విధంగా ఆజ్ఞాపించాడు.

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

(నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.) (అల్ అహ్ జాబ్:56)

ఓ అల్లాహ్! మేము నీతో స్వర్గం గురించి ప్రాధేయపడుతున్నాము మరియు ఆ స్వర్గం లోకి ప్రవేశించేటువంటి ఆచరణని మాకు ప్రసాదించమని వేడుకుంటున్నాము మరియు ఆ నరకం నుండి నీ శరణు వేడుకుంటున్నాము మరియు నరకానికి దగ్గర చేసేటువంటి ప్రతి పని నుండి నీ శరణు కోరుకుంటున్నాము.

سُبْحَٰنَ رَبِّكَ رَبِّ ٱلْعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلْمُرْسَلِينَ وَٱلْحَمْدُ لِلَّهِ رَبِّ ٱلْعَٰلَمِين

అంశము:ఇస్లామీయ షరీఅత్ యొక్క ప్రత్యేకతలు-ఐదవ భాగం

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

అన్నిటికంటే ఉత్తమమైనమాట అల్లాహ్ మాట, మరియు అందరికంటే ఉత్తమమైన పద్ధతి ముహమ్మద్ ((సల్లల్లాహు అలైహి వసల్లం)) వారి పద్ధతి. అన్నిటికంటే నీచమైనది ఇస్లాంలో క్రొత్తగా సృష్టించబడివి. బిద్అత్ కార్యకలాపాలు మరియు ఇస్లాంలో క్రొత్తగా సృష్టించబడిన ప్రతికార్యము బిద్అత్ క్రిందికే వస్తుంది మరియు ప్రతిబిద్అత్ మార్గభ్రష్టత్వము మరియు ప్రతి మార్గభ్రష్టత్వము నరకములోకి తీసుకువెళ్ళేదే.

ఓ అల్లాహ్ దాసులారా! అల్లాహ్ దైవభీతిని కలిగి ఉండండి ఆయన పట్ల గౌరవ మర్యాదలు కలిగి ఉండండి, ఆయనకు విధేయత చూపండి, అవిధేయత నుండి జాగ్రత్త వహించండి, మంచి పనులు చేయడంలో ఓపికగా ఉండండి, మరియు చెడు పనుల నుండి దూరంగా ఉండండి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఒక గొప్ప లక్ష్యం (ఇహపరాల సాఫల్యం)కొరకు (షరీఅత్) ధర్మ చట్టాలను నియమించాడు, ఎందుకంటే మానవ మేధస్సు ప్రజలను సరళమైన మార్గంలో నడిపించగల చట్టాలు మరియు శాసనాలను రూపొందించ లేదు, కానీ సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తన లక్షణాలలో పరిపూర్ణుడు, కార్యసాధకుడు, మరియు మహా జ్ఞాని కానీ మనిషి జ్ఞానం బహు తక్కువ.

ఓ విశ్వాసులారా! మునుపటి ఖుత్బాలలో మనం ఇస్లామీయ షరీఅత్ యొక్క ప్రత్యేకతలలో 21 ప్రత్యేకతలను గురించి చర్చించుకున్నాం. ఈరోజు అదే అంశాన్ని ముందుకు కొనసాగిద్దాం.

22. ఇస్లామీయ షరీఅత్ యొక్క ప్రత్యేకతలలో ఒకటి: ఇది ఎన్నో రకాల మర్యాదలను, నైతికతలను మరియు ఘనతలు గురించి బోధిస్తుంది. కాబట్టి ఇస్లామీయ షరీఅత్; ఆహారం, పానీయాలు, వస్త్రాధారణ, వివాహం, ప్రయాణం, సజ్జనులు, దుర్జనులు, బంధువులు, అపరిచితులు, ఇరుగుపొరుగు, దూరపు పరిచయస్తులు, పాలకులు, పరిపాలన, వారసులు, శ్రామికులు, భార్య, పిల్లలు, జీవించి ఉన్నవారు, చనిపోయిన వారు, ప్రతి ఒక్కరితో వ్యవహరించే మర్యాదలను బోధిస్తుంది. (చనిపోయిన వారి మర్యాదలు)అనగా; గుసుల్ స్నానం చేయించడం, ఇతర్ పూయడం, కఫన్ తొడిగించడం, సమాధి చేయడం మరియు వారి గురించి దువా చేయడం వంటివి. అలాగే శత్రువు మరియు మిత్రువుల యుద్ధం మరియు ఒప్పందాల పరిస్థితుల్లో శత్రుత్వం గల వారితో వ్యవహరించే మర్యాదలను తెలియజేసింది. సారాంశం ఏమిటంటే: ప్రవర్తన శైలి గురించి ఏవైతేమర్యాదలు ఉన్నాయో ఇస్లాం వాటిని అమలు చేయమని తెలియజేసింది, మరియు వాటి యొక్క పుణ్యప్రతిఫలం గురించి తెలియజేసింది , మరియు అన్ని రకాల చెడు నైతికతలను నివారించింది.

23: ఇస్లామియా షరీఅత్ యొక్క ప్రత్యేకతలలో ఒకటి: ఇది సార్వత్రిక మతం, ప్రజలందరికీ అనుకూలమైనది మరియు అన్ని రకాల మానవుల కొరకు తగినది. అల్లాహ్ తఆలా తన ప్రవక్తతో ఇలా తెలియజేశారు:

﴿ قُلۡ يَٰٓأَيُّهَا ٱلنَّاسُ إِنِّي رَسُولُ ٱللَّهِ إِلَيۡكُمۡ جَمِيعًا ﴾

((ఓ ముహమ్మద్!) వారికి చెప్ప : "ఓ ప్రజలారా! నేను భూమ్యాకాశాల సామ్రాజ్యానికి అధిపతి అయిన అల్లాహ్ తరఫున మీ అందరి వద్దకు పంపబడిన ప్రవక్తను.) (అల్ ఆరాఫ్:158)

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) తెలియజేశారు: ప్రవక్త (నబీ) ని కేవలం తమ జాతి వారి వద్దకు మాత్రమే పంపించేవారు మరియు నన్ను సమస్త లోకవాసుల కొరకు పంపించడం జరిగింది. (బుఖారి,ముస్లిం)

24: ఇస్లామియా షరీఅత్ యొక్క ప్రత్యేకతలలో ఒకటి: ఇది ప్రతి కాలానికి, ప్రదేశానికి అనుకూలంగా ఉంటుంది, దీని విద్యా బోధన సామాజిక అభివృద్ధికి ఎంతో ఉపయోగకరమైనది. ఎనిమిది శతాబ్దాలు ఇస్లామీయ నాగరికత మొత్తం ప్రపంచంపై ఆధిపత్యం చేసింది అప్పటికి ఇంకా ఎన్నో నాగరికతలు స్థాపించబడలేదు, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఇలా తెలియజేశాడు:

﴿ أَلَا يَعۡلَمُ مَنۡ خَلَقَ وَهُوَ ٱللَّطِيفُ ٱلۡخَبِيرُ ١٤ ﴾

(ఏమిటి, పుట్టించిన ఆయనే ఎరుగకుండా ఉంటాడా? ఆయనైతే సూక్ష్మగ్రాహి, సర్వాన్నీ కనిపెట్టుకుని ఉన్నవాడు.) (అల్ ముల్క్:14)

పైన పేర్కొన్న ఆయత్ తరువాత, షరియత్ లక్ష్యాలను అర్థం చేసుకోవడానికి ఇది ఒక ఉపయోగకరమైన సందర్భం అని మీరు తెలుసుకోవాలి, ఎవరైతే దీన్ని అర్థం చేసుకుంటారో, అతనికి అల్లాహ్ యొక్క జ్ఞానాన్ని అర్థం చేసుకోవడం సులభం అవుతుంది.

అల్లాహ్ ఖుర్ఆన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్ణింప చేయుగాక, ఆయన వివేకం తో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే భాగ్యం ప్రసాదించుగాక, అల్లాహ్ మనందరిని క్షమించుగాక, మీరు కూడా అల్లాహ్ ను

క్షమాపణ వేడుకోండి నిశ్చయంగా ఆయన (తౌబా) పశ్చాత్తాపం చెందే వారిని తప్పక మన్నిస్తాడు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత;

25. అల్లాహ్ దాసులారా! అల్లాహ్ యొక్క ధైవభీతిని కలిగి ఉండండి మరియు తెలుసుకోండి! ఇస్లామీయ షరీఅత్ యొక్క ప్రత్యేకత ఏమిటంటే: ఇది పురాతన ధర్మ శాస్త్రాలన్నింటినీ కలిగి ఉంది, మరియు ఇందులో బరువులు, సంకెళ్లు దించబడతాయి. అల్లాహ్ పురాతన ధర్మశాస్త్రాలలో అవిధేయత చూపేటువంటి వారికి శిక్ష రూపంలో వీటిని విధించేవాడు. అల్లాహ్ తఆలా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి ఒక గుణాన్ని తెలియజేస్తూ ఇలా అంటున్నాడు:

﴿ وَيَضَعُ عَنْهُمْ إِصْرَهُمْ وَٱلْأَغْلَٰلَ ٱلَّتِى كَانَتْ عَلَيْهِمْ ۚ ﴾

(వారిపై ఉన్న బరువులను దించుతాడు. వారికి వేయబడి వున్న సంకెళ్లను (విప్పుతాడు).) (అల్ ఆరాఫ్:157)

మరియు ఇది కూడా తెలుసుకోండి! అల్లాహ్ ఆయనపై తన కారుణ్యాన్ని కురిపించు గాక అల్లాహ్ మీకు ఒక గొప్ప విషయం గురించి తెలియచేశాడు అల్లాహ్ ఈ విధంగా ఆజ్ఞాపించాడు.

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِىِّ ۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ صَلُّوا۟ عَلَيْهِ وَسَلِّمُوا۟ تَسْلِيمًا ﴿٥٦﴾ ﴾

(నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా ధైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.) (అల్ అహ్ జాబ్:56)

ఓ అల్లాహ్! మేము నీతో స్వర్గం గురించి ప్రాధేయపడుతున్నాము మరియు ఆ స్వర్గం లోకి ప్రవేశించేటువంటి ఆచరణని మాకు ప్రసాదించమని వేడుకుంటున్నాము మరియు ఆ నరకం నుండి నీ శరణు వేడుకుంటున్నాము మరియు నరకానికి దగ్గర చేసేటువంటి ప్రతి పని నుండి నీ శరణు కోరుకుంటున్నాము.

ఓ అల్లాహ్! మేము మా పైనే దౌర్జన్యం చేసుకున్నాము నువ్వు మమ్ములను క్షమించక పోతే, కరుణించక పోతే వాస్తవంగా మేము నష్ట పోయే వారిలో చెరతాము.

ఓ అల్లాహ్! మాకు ఈ ప్రపంచంలో పుణ్యాన్ని పరలోకం లో సాఫల్యాన్ని ప్రసాదించు, నరక శిక్షల నుండి మమ్ములను కాపాడు.

سُبْحَٰنَ رَبِّكَ رَبِّ ٱلْعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلْمُرْسَلِينَ وَٱلْحَمْدُ لِلَّهِ رَبِّ ٱلْعَٰلَمِين

అంశము:ఇస్లామీయ షరీఅత్ యొక్క ప్రత్యేకతలు-ఆరవ భాగం

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

ఓ అల్లాహ్ దాసులారా! అల్లాహ్ దైవభీతిని కలిగి ఉండండి ఆయన పట్ల గౌరవ మర్యాదలు కలిగి ఉండండి, ఆయనకు విధేయత చూపండి, అవిధేయత నుండి జాగ్రత్త వహించండి, మంచి పనులు చేయడంలో ఓపికగా ఉండండి, మరియు చెడు పనుల నుండి దూరంగా ఉండండి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఒక గొప్ప లక్ష్యం (ఇహపరాల సాఫల్యం)కొరకు (షరీఅత్) ధర్మ చట్టాలను నియమించాడు, ఎందుకంటే మానవ మేధస్సు ప్రజలను సరళమైన మార్గంలో నడిపించగల చట్టాలు మరియు శాసనాలను రూపొందించ లేదు, కానీ సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తన లక్షణాలలో పరిపూర్ణుడు, కార్యసాధకుడు, మరియు మహా జ్ఞాని కానీ మనిషి జ్ఞానం బహు తక్కువ.

ఓ విశ్వాసులారా! మునుపటి ఉపన్యాసంలో ఇస్లామియా షరీఅత్ యొక్క 25 ప్రత్యేకతల గురించి మనం తెలుసుకున్నాము ఇప్పుడు ఇదే అంశాన్ని ముందుకు కొనసాగిద్దాం.

26. ఇస్లామియా షరీఅత్ యొక్క ప్రత్యేకతలలో ఒకటేమిటంటే; ఇస్లాం మంచి మరియు సంస్కరణ గురించి ఆదేశిస్తుంది చెడు నుండి అల్లర్ల నుండి వారిస్తుంది అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ وَتَعَاوَنُواْ عَلَى ٱلۡبِرِّ وَٱلتَّقۡوَىٰۖ وَلَا تَعَاوَنُواْ عَلَى ٱلۡإِثۡمِ وَٱلۡعُدۡوَٰنِۚ ﴾

(అల్లాహ్ భీతితో కూడిన విషయాలలో ఒండొకరికి తోడ్పడుతూ ఉండండి. పాపకార్యాలలో, దౌర్జన్యపు పనుల్లో ఎవరితోనూ సహకరించకండి.) (అల్ మాయిదా:2)

మహా ప్రవక్త సల్లలాహు అలైహి వ సల్లం వారు ఇలా సెలవిచ్చారు; (హాని చేకూర్చకండి మరియు బాధపడకండి). (అహ్మద్)

మరో చోట ఇలా సెలవిచ్చారు:"మీలో ఎవరైనా చెడు జరుగుతుండగా చూస్తే (ముందు) దాన్ని చేత్తో ఆపటానికి ప్రయత్నించాలి. అంతశక్తి లేకపోతే నోటితోనైనా దాన్ని వారించాలి. అదీ చేయలేకపోతే (కనీసం) మనసులోనైనా దానిని చెడుగా భావించాలి ఇది విశ్వాసపు అతి బలహీన స్థాయి". (ముస్లిం)

27. ఇస్లామియా షరీఅత్ యొక్క ప్రత్యేకతలలో మరొకటి; ఇది తన అనుయాయులకు ధార్మిక జ్ఞానాన్ని అభ్యసించమని ఆదేశిస్తుంది. ఈ ధార్మిక జ్ఞానం ద్వారా ఆత్మశుద్ధి జరుగుతుంది, హృదయాలు మెరుగుపడతాయి, మరియు ఇహపరాలలో సాఫల్యం లభిస్తుంది. అదేవిధంగా సమాజాన్ని విచ్ఛిన్నం చేసే చెడు విషయాల నుండి రక్షణ కలుగుతుంది. అందుకే అల్లాహ్ తన ప్రవక్త అయిన ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారికి ఇలా ఆదేశించాడు:

﴿ وَقُل رَّبِّ زِدۡنِي عِلۡمٗا ١١٤ ﴾

(అయితే "ప్రభూ! నా జ్ఞానాన్ని పెంచు" అని మాత్రం వేడుకో.) (తాహా:114)

మరియు మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు ఇలా తెలియజేశారు "ఎవరికైతే అల్లాహ్ మేలు చేయాలనుకుంటాడో వారికి ధార్మిక జ్ఞాన అవగాహనను ప్రసాదిస్తాడు". (బుఖారి ముస్లిం)

28. ఇస్లామియా షరీఅత్ యొక్క ప్రత్యేకతలలో మరొకటి ఏమిటంటే; ఇది భూమిని స్థిరపరచమని ఆజ్ఞాపిస్తుంది అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ هُوَ ٱلَّذِى جَعَلَ لَكُمُ ٱلۡأَرۡضَ ذَلُولٗا فَٱمۡشُواْ فِى مَنَاكِبِهَا وَكُلُواْ مِن رِّزۡقِهِۦۖ وَإِلَيۡهِ ٱلنُّشُورُ ١٥ ﴾

(ధరిత్రిని మీకు లోబడి ఉండేలా చేసినవాడు ఆయనే. కాబట్టి మీరు దాని మార్గాలపై నడవండి. ఆయన సమకూర్చిన ఆహారాన్ని భుజించండి. కడకు మీరు సజీవులై నిలబడవలసింది ఆయన సన్నిధిలోనే.) (అల్ ముల్క్:15)

మరొకచోట ఇలా తెలియజేస్తున్నాడు:

﴿ هُوَ أَنشَأَكُم مِّنَ ٱلۡأَرۡضِ وَٱسۡتَعۡمَرَكُمۡ فِيهَا ﴾

(ఆయనే మిమ్మల్ని భూమి నుండి పుట్టించి, అందులో మిమ్మల్ని వసింపజేశాడు.) (హూద్:61)

అనగా ఆయన మనల్ని భూమి నుండి పుట్టించాడు మరియు దాన్ని మన కొరకు వశింపజేశాడు ఎన్నో అనుగ్రహాలను ప్రసాదించాడు మరియు వివిధ ప్రదేశాలలో జనవాసాలను స్థిరపరిచే తెలివితేటలను ప్రసాదించాడు, దీని ద్వారా అందమైన ఇల్లు వ్యవసాయ పొలాలు, పారిశ్రామిక వాడలు, ఇలా ఎన్నో విషయాల ద్వారా మానవులు లబ్ధి పొందుతున్నారు.

29. ఇస్లామియా షరీఅత్ యొక్క ప్రత్యేకతలలో మరొకటి ఏమిటంటే; ఇది ఇస్లాం కంటే ముందు వచ్చినటువంటి షరీఅత్ చట్టాలన్నింటిని రద్దు చేస్తుంది. అల్లాహ్ ఈ విధంగా తెలియజేస్తున్నాడు:

﴿ وَأَنزَلۡنَآ إِلَيۡكَ ٱلۡكِتَٰبَ بِٱلۡحَقِّ مُصَدِّقٗا لِّمَا بَيۡنَ يَدَيۡهِ مِنَ ٱلۡكِتَٰبِ وَمُهَيۡمِنًا عَلَيۡهِۖ ﴾

(ఇంకా (ఓ ప్రవక్తా!) మేము నీ వైపుకు ఈ గ్రంథాన్ని సత్య సమేతంగా అవతరింపజేశాము. అది తనకన్నా ముందు వచ్చిన గ్రంథాలను సత్యమని ధృవీకరిస్తుంది, వాటిని పరిరక్షిస్తుంది.) (అల్ మయిదా:48)

30. ఇస్లామియా షరీఅత్ యొక్క ప్రత్యేకతలలో మరొకటి ఏమిటంటే; ఇది మహిళల యొక్క హక్కులను, అవసరాలను, వారి గౌరవ భావాలను పరిరక్షిస్తుంది. కాబట్టి ఇస్లాం ధర్మం మహిళలకు హామీ ఇచ్చిన హక్కుల సంఖ్య 80 కంటే ఎక్కువే ఎందుకంటే ఒక విశ్వాస స్త్రీ ఉనికి గౌరవప్రదమైనది, తన భర్త కొరకు, సంతానం కొరకు మరియు కుటుంబం కొరకు ఆమె ఒక అనుగ్రహం, కానీ పాశ్చాత్య దేశాలలో స్త్రీలను చూసినట్లయితే వారు అపవిత్రతకు మరియు అవమానానికి గురి అవుతున్నారు. స్త్రీ ఒక కన్య అయితే ఆమెను ఒక ఆట బొమ్మగా చూస్తున్నారు, అదే వృద్ధురాలు అయితే ఆమెను ఓల్డ్ ఏజ్ హోముకి పరిమితం చేస్తున్నారు, ఈ విధంగా స్త్రీలను మత్తు పదార్థాలకు బానిసలుగా చేసి అవసరాలకు వాడుకొని అబార్షన్లు చేయించి వదిలేస్తున్నారు, దీని వలన ఎన్నో ఆత్మహత్యలు ఇక వీటి గురించి వివరించలేము.

31. ఇస్లామియా షరీఅత్ యొక్క ప్రత్యేకతలలో మరొకటి ఏమిటంటే దీని ఆదేశాలు అన్నీ అల్లాహ్ యొక్క జ్ఞానము ఆయన వివేకం పై ఆధారపడి ఉన్నాయి. అవి ఆరాధనకు సంబంధించినవి లేదా ఇతర వ్యవహారాలకు సంబంధించినవి అయినా లేదా పరిమితులు ప్రతీకారాలకు సంబంధించినవి అయినా మరియు ఈ జ్ఞానం మనకు తెలిసినా తెలియకపోయినా ఆయన తన కార్యాచరణలో ఆజ్ఞాపాలనలో వివేకవంతుడు మరియు ప్రతిదీ తెలిసిన వాడు మహా జ్ఞాని.

పైన పేర్కొన్న విషయాలు అన్నీ షరీఅత్ లక్ష్యాలు, మరియు ఈ లక్ష్యాలను అర్థం చేసుకోవడానికి ఇది ఒక ఉపయోగకరమైన సందర్భం అని మీరు తెలుసుకోవాలి,

ఎవరైతే దీన్ని అర్థం చేసుకుంటారో, అతనికి అల్లాహ్ యొక్క జ్ఞానాన్ని అర్థం చేసుకోవడం సులభం అవుతుంది.

అల్లాహ్ ఖుర్ఆన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్షింప చేయుగాక, ఆయన వివేకం తో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే భాగ్యం ప్రసాదించుగాక, అల్లాహ్ మనందరిని క్షమించుగాక, మీరు కూడా అల్లాహ్ ను క్షమాపణ వేడుకోండి నిశ్చయంగా ఆయన (తౌబా) పశ్చాత్తాపం చెందే వారిని తప్పక మన్నిస్తాడు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత;

32. అల్లాహ్ దాసులారా! అల్లాహ్ దైవ భీతిని కలిగి ఉండండి మరియు తెలుసుకోండి ఇస్లామియా షరీఅత్ యొక్క ప్రత్యేకతలలో మరొకటి ఏమిటంటే ఇస్లాం తెలియజేసిన భవిష్య వాణిలు అన్నీ కూడా నిజమవుతాయి. షరీఅత్ భవిష్యత్తు గురించి తెలియజేసిన ప్రతిదీ జరిగింది లేదా తప్పక జరుగుతుంది. దీనికి మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు నజ్జాషీ రాజు మరణం గురించి చెప్పిన సమాచారమే ఉదాహరణ, ఆ సందర్భంలో నజ్జాషి హబ్షాలో మరియు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు మదీనాలో ఉన్నారు ఆ తర్వాత ప్రవక్త వారు ఆయన (గాయెబాన) జనాజ నమాజ్ చదివించారు.(బుఖారి, ముస్లిం)

అనస్ (రజి) కథనం ప్రకారం మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు మౌతహ్ యుద్ధ సంగ్రామం కొరకు ఒక సైన్యాన్ని పంపించారు. దాని కమాండర్ గా "జైద్ బిన్ హరిసా" ను నియమించారు, మరియు ఈ విధంగా ఉపదేశించారు "ఒకవేళ జైద్ వీరమరణం పొందితే జాఫర్ వారి అమీరుగా ఉండాలి" ఒకవేళ "జాఫర్ కూడా వీర మరణం పొందితే అబ్దుల్లా బిన్ రవాహ దానికి అమీరుగా ఉండాలి". అయితే ఆ సందర్భంలో మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు

తమ సహచరులతో మదీనాలో ఉండి జైద్ మరణ వార్తను, ఆ తర్వాత జాఫర్ మరణ వార్తను, ఆ తర్వాత అబ్దుల్లా బిన్ రవాహా మరణ వార్తను మాకు తెలియపరిచారు ఆ సందర్భంలో ప్రవక్త వారు మదీనాలోనే ఉన్నారు. (బుఖారి)

అదేవిధంగా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) బద్ర్ యుద్ధానికి ముందు బద్ర్ ప్రదేశానికి వచ్చినప్పుడు, కొంతమంది బహుదైవారాధకుల నాయకులు చంపబడిన ప్రదేశాన్ని నిర్ణయించి చూపించారు,

అనస్ బిన్ మాలిక్ (రజి) వారు ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) వారి ద్వారా ఉల్లేఖిస్తున్నారు; మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు ఒక రోజు ముందే బద్ర్ మైదానంలో (హతమార్చబడే) వారి స్థలాలను ఖరారు చేసి చూపించారు, ఇంకా ఇలా చెప్పారు ఇన్ షా అల్లాహ్! ఫలానా వ్యక్తి ఇక్కడ హతమార్చబడతాడు అప్పుడు హజరత్ ఉమర్ వారు ఇలా అన్నారు; "ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారిని సత్య సందేశహారునిగా చేసి పంపిన ఆయన సాక్షిగా! చెబుతున్నాను" వారు ఆ స్థలాల నుండి కొంచెం అటు ఇటు కూడా జరగలేదు కచ్చితంగా ప్రవక్త గారు చూపించిన స్థలంలోనే ప్రాణాలు వీడారు.(ముస్లిం)

ఇవి ఇస్లాం ధర్మం యొక్క కొన్ని ప్రత్యేకతలు ఎవరైతే వీటిని తెలుసుకుని అర్థం చేసుకుంటారో వారు అల్లాహ్ ధర్మం యొక్క గొప్పదనాన్ని అందులో దాగి ఉన్నటువంటి వివేకాన్ని తెలుసుకోగలుగుతారు.

మరియు ఇది కూడా తెలుసుకోండి అల్లాహ్ ఆయనపై తన కారుణ్యాన్ని కురిపించు గాక అల్లాహ్ మీకు ఒక గొప్ప విషయం గురించి తెలియచేశాడు అల్లాహ్ ఈ విధంగా ఆజ్ఞాపించాడు.

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

(నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.) (అల్ అహ్ జాబ్:56)

ఓ అల్లాహ్! మేము నీతో స్వర్గం గురించి ప్రాధేయపడుతున్నాము మరియు ఆ స్వర్గం లోకి ప్రవేశించేటువంటి ఆచరణని మాకు ప్రసాదించమని వేడుకుంటున్నాము మరియు ఆ నరకం నుండి నీ శరణు వేడుకుంటున్నాము మరియు నరకానికి దగ్గర చేసేటువంటి ప్రతి పని నుండి నీ శరణు కోరుకుంటున్నాము.

سُبْحَٰنَ رَبِّكَ رَبِّ ٱلْعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلْمُرْسَلِينَ وَٱلْحَمْدُ لِلَّهِ رَبِّ ٱلْعَٰلَمِين

అంశము:ఇస్లామీయ షరీఅత్ యొక్క ప్రత్యేకతలు-ఏడవ భాగం

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

ఓ అల్లాహ్ దాసులారా! అల్లాహ్ దైవభీతిని కలిగి ఉండండి ఆయన పట్ల గౌరవ మర్యాదలు కలిగి ఉండండి, ఆయనకు విధేయత చూపండి, అవిధేయత నుండి జాగ్రత్త వహించండి, మంచి పనులు చేయడంలో ఓపికగా ఉండండి, మరియు చెడు పనుల నుండి దూరంగా ఉండండి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఒక గొప్ప లక్ష్యం (ఇహపరాల సాఫల్యం)కొరకు (షరీఅత్) ధర్మ చట్టాలను నియమించాడు, ఎందుకంటే మానవ మేధస్సు ప్రజలను సరళమైన మార్గంలో నడిపించగల చట్టాలు మరియు శాసనాలను రూపొందించ లేదు, కానీ సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తన లక్షణాలలో పరిపూర్ణుడు, కార్యసాధకుడు, మరియు మహా జ్ఞాని కానీ మనిషి జ్ఞానం బహు తక్కువ.

33. ఇస్లామీయ షరీఅత్ యొక్క ప్రత్యేకతలలో ఒకటి: ఇస్లాం స్వీకరించిన వ్యక్తి, బుద్ధి జ్ఞానం కలిగిన వాడైతే ధర్మం పట్ల ఎప్పటికీ విసుగు చెందడు, ఇస్లామియా చరిత్రలో ఇలా ఎప్పుడూ జరగలేదు, ఎందుకంటే దీని గురించి మనం ఇంతకుముందు చర్చించుకున్నాం, అదేమనగా; ఇస్లామీయ బోధనలు తెలివికి

మరియు ప్రకృతికి సానుకూలంగా ఉంటాయి, అవి అంతరాత్మ యొక్క మరియు శరీరపు అన్ని అవసరాలను పూర్తి చేస్తాయి.

34. ఇస్లామీయ షరీఅత్ యొక్క ప్రత్యేకతలలో ఒకటి: ఎవరైతే ఖురాన్ పై సవాలు చేస్తారో అది వారిపై ఆధిపత్యం పొందుతుంది, ఎవరైతే ఖురాన్ తో పోటీకి వస్తారో అది వారిని అనగతొక్కుతుంది, కారణం ఎవ్వరూ ఖురాన్ యొక్క ఏ ఒక్క ఆయతను గాని మరియు నబి (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి ఏ ఒక్క హదీసును తప్పగా ఖరారు చేయలేరు, ఎవరూ కూడా ఖురాన్ యొక్క ఆయతులాంటి ఆయతను తీసుకురాలేరు, ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) తెలియజేసినటువంటి బోధనలను ఏ వ్యక్తి కూడా తెలియజేయలేడు, అలాంటి బోధనల దరిదాపులకు కూడా పోలేడు, మరియు అటువంటి బోధనలను పోలి ఉండడం కాని పని. అల్లాహ్ తఆలా

దివ్య ఖురాన్ లో దీని గురించి నిజం తెలియజేశాడు :

﴿ وَلَوۡ كَانَ مِنۡ عِندِ غَيۡرِ ٱللَّهِ لَوَجَدُواْ فِيهِ ٱخۡتِلَٰفٗا كَثِيرٗا ٨٢ ﴾

(ఒకవేళ ఇది గనక అల్లాహ్ తరపు నుంచి గాక ఇంకొకరి తరపు నుంచి వచ్చి ఉంటే అందులో వారికి ఎంతో వైరుధ్యం కనపడేది) (అల్ నిసా:82)

35. ఇస్లామియా షరీఅత్ యొక్క ప్రత్యేకతలలో ఒకటి: తనను పాటించే వారి మధ్య సమన్యాయం చేస్తుంది. ఎందుకంటే ఇస్లామియ బోధనలు ఈ విషయమై నొక్కి వక్కాణించి చెబుతున్నాయి, మనుషులందరూ ఒకే స్త్రీ పురుషుల(ఆదం హవ్వాల)ద్వారా పుట్టించబడ్డారు, అందుచేత ప్రతీ మనిషి యొక్క ఆకార నిర్మాణం ఒకేలా ఉంటుంది, మరియు కేవలం ఒక దైవభీతి విషయంలో తప్పితే ఇక ఏ విషయంలోనూ ఎవరిపై ఎవరికీ ఆధిక్యత లేదు అల్లాహ్ ఈ విధంగా తెలియజేస్తున్నాడు:

﴿ يَٰٓأَيُّهَا ٱلنَّاسُ إِنَّا خَلَقۡنَٰكُم مِّن ذَكَرٖ وَأُنثَىٰ وَجَعَلۡنَٰكُمۡ شُعُوبٗا وَقَبَآئِلَ لِتَعَارَفُوٓاْۚ إِنَّ أَكۡرَمَكُمۡ عِندَ ٱللَّهِ أَتۡقَىٰكُمۡۚ إِنَّ ٱللَّهَ عَلِيمٌ خَبِيرٞ ١٣ ﴾

(ఓ మానవులారా! మేము మిమ్మల్ని ఒకే పురుషుడు, ఒకే స్త్రీ ద్వారా సృష్టించాము. మరి మీ (పరస్పర) పరిచయం కోసం మిమ్మల్ని వివిధ వర్గాలుగా, తెగలుగా చేశాము. యదార్థానికి మీలో అందరికన్నా ఎక్కువగా భయభక్తులు గలవాడే అల్లాహ్ సమక్షంలో ఎక్కువగా ఆదరణీయుడు. నిశ్చయంగా అల్లాహ్ అన్నీ తెలిసినవాడు, అప్రమత్తుడు.) (అల్ హుజురాత్:13)

36. ఇస్లామియా షరీఅత్ యొక్క ప్రత్యేకతలలో ఒకటి: అల్లాహ్ ను నమ్ముకున్న వాళ్ళకు మాత్రమే అల్లాహ్ యొక్క సహాయం లభిస్తుంది. అల్లాహ్ ఇలా తెలియజేస్తున్నాడు:

﴿ إِنَّا لَنَنصُرُ رُسُلَنَا وَٱلَّذِينَ ءَامَنُواْ فِي ٱلۡحَيَوٰةِ ٱلدُّنۡيَا وَيَوۡمَ يَقُومُ ٱلۡأَشۡهَٰدُ ٥١ ﴾

(నిశ్చయంగా మేము మా ప్రవక్తలకు, విశ్వాసులకు ప్రాపంచిక జీవితంలోనూ సహాయపడతాము, సాక్ష్యాలిచ్చేవారు నిలబడే రోజున కూడా (సహాయం చేస్తాము).) (గాఫిర్:51)

37. ఇస్లామీయ షరియత్ యొక్క ప్రత్యేకతలలో ఒకటి: ఇస్లాం ధర్మం ప్రళయం వరకు మిగిలి ఉంటుంది కనుక ముఆవియ (రజి) కథనం ప్రకారం ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) తెలియజేస్తున్నారు: (నా సమాజంలో ఒక వర్గం ఎల్లప్పుడూ ఎలా ఉంటుందంటే వారు అల్లాహ్ షరీఅతును స్థాపిస్తూ ఉంటారు, వారిని అవమానించేవారు లేదా వ్యతిరేకించేవారు ఎవరూ ఉండరు, అల్లాహ్ ఆజ్ఞ రానంతవరకు వారికి ఎవరు హాని కలిగించలేరు, మరియు వారు ఎల్లప్పుడూ ప్రజలపై ఆధిక్యతను కలిగి ఉంటారు.)

పైన పేర్కొన్న విషయాలు అన్నీ షరీఅత్ లక్ష్యాలు, మరియు ఈ లక్ష్యాలను అర్థం చేసుకోవడానికి ఇది ఒక ఉపయోగకరమైన సందర్భం అని మీరు తెలుసుకోవాలి, ఎవరైతే దీన్ని అర్థం చేసుకుంటారో, అతనికి అల్లాహ్ యొక్క జ్ఞానాన్ని అర్థం చేసుకోవడం సులభం అవుతుంది.

అల్లాహ్ ఖుర్ఆన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్షింప చేయుగాక, ఆయన వివేకంతో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే భాగ్యం ప్రసాదించుగాక, అల్లాహ్ మనందరిని క్షమించుగాక, మీరు కూడా అల్లాహ్ ను క్షమాపణ వేడుకోండి నిశ్చయంగా ఆయన (తౌబా) పశ్చాత్తాపం చెందే వారిని తప్పక మన్నిస్తాడు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత;

38: అల్లాహ్ దాసులారా! అల్లాహ్ యొక్క దైవ భీతిని కలిగి ఉండండి మరియు తెలుసుకోండి ఇస్లామీయ షరీఅత్ యొక్క ప్రత్యేకతలలో ఒకటి ఏమిటంటే దీనిని అనుసరించేవారు అన్ని జాతులలో కెల్లా ఉత్తములు అల్లాహ్ ఈ విధంగా తెలియజేస్తున్నాడు:

﴿ كُنتُمۡ خَيۡرَ أُمَّةٍ أُخۡرِجَتۡ لِلنَّاسِ تَأۡمُرُونَ بِٱلۡمَعۡرُوفِ وَتَنۡهَوۡنَ عَنِ ٱلۡمُنكَرِ وَتُؤۡمِنُونَ بِٱللَّهِۗ ﴾

(మానవుల కోసం ఉనికిలోనికి తీసుకురాబడిన శ్రేష్ఠ సమాజం మీరు. మీరు మంచి విషయాలకై ఆజ్ఞాపిస్తారు, చెడు నుంచి ఆపుతారు, ఇంకా మీరు అల్లాహ్‌ను విశ్వసిస్తారు.) (ఆలె ఇమ్రాన్:110)

ఇబ్నె హకీమ్ తన తండ్రితో ఉల్లేఖిస్తున్నారు' మహాప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం గారు అల్లాహ్ యొక్క ఈ వాక్యం వివరణలో తెలియజేస్తూ ఇలా అన్నారు: "మీరు

70 ఉమ్మతుల యొక్క సారాంశము మీరు అల్లా వద్ద వారందరి కంటే ఉత్తములు మరియు గౌరవనీయులు". (తిర్మీజీ)

ఇస్లామీయ షరీఅత్ యొక్క కొన్ని ముఖ్యమైన ప్రత్యేకతలు ఉన్నాయి, ఎవరైతే వాటిని తెలుసుకుంటారో మరియు అర్థం చేసుకుంటారో వారు అల్లాహ్ ధర్మం యొక్క గొప్పదనాన్ని అందులో దాగి ఉన్నటువంటి వివేకాన్ని తెలుసుకోగలుగుతారు.

మరియు ఇది కూడా తెలుసుకోండి అల్లాహ్ ఆయనపై తన కారుణ్యాన్ని కురిపించు గాక అల్లాహ్ మీకు ఒక గొప్ప విషయం గురించి తెలియచేశాడు అల్లాహ్ ఈ విధంగా ఆజ్ఞాపించాడు.

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

(నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.) (అల్ అహ్ జాబ్:56)

ఓ అల్లాహ్! మేము నీతో స్వర్గం గురించి ప్రార్థేయపడుతున్నాము మరియు ఆ స్వర్గం లోకి ప్రవేశించేటువంటి ఆచరణని మాకు ప్రసాదించమని వేడుకుంటున్నాము మరియు ఆ నరకం నుండి నీ శరణు వేడుకుంటున్నాము మరియు నరకానికి దగ్గర చేసేటువంటి ప్రతి పని నుండి నీ శరణు కోరుకుంటున్నాము.

ఓ అల్లాహ్! మేము మా పైనే దౌర్జన్యం చేసుకున్నాము నువ్వు మమ్ములను క్షమించక పోతే, కరుణించక పోతే వాస్తవంగా మేము నష్ట పోయే వారిలో చెరతాము.

سُبۡحَٰنَ رَبِّكَ رَبِّ ٱلۡعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلۡمُرۡسَلِينَ وَٱلۡحَمۡدُ لِلَّهِ رَبِّ ٱلۡعَٰلَمِينَ

అంశము:ఇస్లామీయ షరీఅత్ యొక్క ప్రత్యేకతలు-ఎనిమిదవ భాగం

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

ఓ అల్లాహ్ దాసులారా! అల్లాహ్ దైవభీతిని కలిగి ఉండండి ఆయన పట్ల గౌరవ మర్యాదలు కలిగి ఉండండి, ఆయనకు విధేయత చూపండి, అవిధేయత నుండి జాగ్రత్త వహించండి, మంచి పనులు చేయడంలో ఓపికగా ఉండండి, మరియు చెడు పనుల నుండి దూరంగా ఉండండి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఒక గొప్ప లక్ష్యం (ఇహపరాల సాఫల్యం)కొరకు (షరీఅత్) ధర్మ చట్టాలను నియమించాడు, ఎందుకంటే మానవ మేధస్సు ప్రజలను సరళమైన మార్గంలో నడిపించగల చట్టాలు మరియు శాసనాలను రూపొందించ లేదు, కానీ సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తన లక్షణాలలో పరిపూర్ణుడు, కార్యసాధకుడు, మరియు మహా జ్ఞాని కానీ మనిషి జ్ఞానం బహు తక్కువ.

ఓ విశ్వాసులారా ఇప్పటివరకు మనం ఇస్లామియా షరీఅత్ యొక్క దాదాపు 40 ప్రత్యేకతల గురించి తెలుసుకున్నాం ఇప్పుడు ఇదే అంశాన్ని కొనసాగిద్దాం!

39. ఇస్లామియా షరీఅత్ యొక్క మరొక ప్రత్యేకత ఏమిటంటే; దీనిని తిరస్కరించే ప్రతి విషయం అసత్యమైనది, ఎందుకంటే సత్యం ముందు అసత్యం ఎప్పటికీ నిలబడలేదు. అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ وَقُلْ جَآءَ ٱلْحَقُّ وَزَهَقَ ٱلْبَٰطِلُ ۚ إِنَّ ٱلْبَٰطِلَ كَانَ زَهُوقًا ﴿٨١﴾ ﴾

(ఇంకా ఈ విధంగా ప్రకటించు: "సత్యం వచ్చేసింది. అసత్యం సమసిపోయింది. నిశ్చయంగా, అసత్యం సమసి పోవలసినదే.) (అల్ ఇస్రా:81)

మరొకచోట ఇలా అంటున్నాడు:

﴿ قُلْ جَآءَ ٱلْحَقُّ وَمَا يُبْدِئُ ٱلْبَٰطِلُ وَمَا يُعِيدُ ﴿٤٩﴾ ﴾

((ఇంకా ఇలా) చెప్ప : "సత్యం వచ్చేసింది. అసత్యం ఇంతకు ముందు కూడా ఏమీ చెయ్యలేకపోయింది. ఇక మీదట కూడా ఏమీ చెయ్యజాలదు.") (సబా:49)

అనగా ఇక అసత్యం నిర్వీర్యం అయిపోయింది మరియు తిరుగుబాటు శక్తిని కోల్పోయింది కాబట్టి అది ఇంతకుముందు ఏమీ చేయలేకపోయింది ఇక మీదట కూడా ఏమీ చేయలేదు.

40. ఇస్లామియా షరీఅత్ యొక్క మరొక ప్రత్యేకత ఏమిటంటే; ఎన్నో యుగాలుగా శత్రువులు దాడి చేసినప్పటికీ, ఆ సవాల్లన్నింటిని ఎదుర్కొని స్థిరంగా ఉంటుంది, ఇందులో లోపంగాని లేక ఎటువంటి మార్పులు గాని జరగలేదు. దీనికి వ్యతిరేకంగా మానవుల స్వీయ నిర్మిత చట్టాలు, అవి తాత్కాలికమైనవి, నిరంతరం మారుతూ ఉంటాయి, మరియు అవి శాశ్వతమైన వినాశనానికి దారితీస్తాయి.

చారిత్రాత్మకంగా మనం ఇస్లామీయ షరీఅత్ చూస్తే అది మానవ మేధోపరమైన వ్యక్తికరణ నేపథ్యంలో స్థిరంగా ఉంది. ఉదాహరణకు మనం చూసినట్లయితే క్రైస్తవ మత లక్ష్యం ఏమిటంటే ఇది ప్రపంచం మొత్తాన్ని క్రైస్తవ మతంలోకి మార్చాలనీ ప్రజలందరూ సిలువని పూజించాలని కోరుకుంటుంది. అంతేకాదు క్రైస్తవ మతాన్ని ప్రోత్సహించే దేశాలు అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉన్నప్పటికీ, ఇస్లాంలోకి ప్రవేశించే వారి సంఖ్య ఎంతో ఎక్కువ కేవలం క్రైస్తవ మతమే కాదు నేడు

ప్రపంచంలో ఉన్నటువంటి మతాలన్నింటిలో మానవులు అత్యధికంగా ఇస్లాం మతాన్ని స్వీకరిస్తున్నారు.

చరిత్రలో ఇస్లాం చేసి చూపించినటువంటి మరో విషయం ఏమిటంటే, అసలు ఎటువంటి లక్ష్యం లేకుండా ధర్మాన్ని విడిచిపెట్టినటువంటి లౌకికవాదుల ముందు స్థిరంగా నిలబడింది. అంతేకాదు జాతీయ వాదం అనే పెనుగాలులను ఎదుర్కొంటూ మొండిగా ఉండిపోయింది.

చరిత్రలో ఇస్లాం చేసి చూపించినటువంటి మరో విషయం ఏమిటంటే; ఇది హింస మరియు దౌర్జన్యం మరియు రుగ్మతలు వంటి తరంగాల ముందు పర్వతంలా స్థిరపడిపోయింది. వీరి ఉద్దేశం ఏమిటంటే ఇస్లామియా పాలకులను కూలగొట్టి ఆ దేశాలను వశం చేసుకోవాలి, మరియు దేశాలను సంపన్న దేశాలుగా తీర్చిదిద్దాలి. కానీ ప్రపంచం చూసినటువంటి విషయం ఏమిటంటే ఏ దేశాలలోనైతే వారు తమ తమ ప్రణాళికలను అమలు చేశారో అక్కడి పరిస్థితి దారుణంగా తయారయింది, వారు నిషేధితలను ధర్మసమ్మతం చేసుకున్నారు, హత్యాకాండ పెరిగిపోయింది, అసలు మనిషికి విలువ లేకుండా పోయింది.

41. ఇస్లామియా షరీఅత్ యొక్క మరొక ప్రత్యేకత ఏమిటంటే; ఎవరైతే ఇస్లాంతో శత్రుత్వాన్ని కొనితెచ్చుకుంటారు చివరికి వారు ఓటమికి, అవమానానికి గురి అవుతారు. వారు ఎవరైనా సరే అధికారులైన, మేధావులైన, మహానుభావులైన ఎవరు ఏమీ చేయలేకపోయారు. జాతీయవాదం, లౌకికవాదం ఏమయ్యాయి?

1400 సంవత్సరాల నుండి ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నటువంటి ఇస్లాం ఏమైనా కనుమరుగైపోయిందా? ఎన్నో యుద్ధాలు జరిగాయి, యుద్ధాల ప్రభావం ఏమైనా

కనిపించిందా? యూరప్ దేశాల సామ్రాజ్యవాద ప్రభావంతో ఇస్లాం అదృశ్యమైందా? తాతారీలు తమ దాడుల ద్వారా ఇస్లాంలో ఏదైనా చేయగలిగారా? రాఫీజీల దాడుల మూలంగా ఇస్లాంకు ఏమైనా జరిగిందా? సెక్యులరిజం యొక్క ప్రభావంతో ఇస్లాం ఉనికి అంతమైందా? లేదు అల్లాహ్ సాక్షిగా! ఇది మరింత స్థిరంగా ఏర్పడింది . అల్లాహ్ నిజం చెప్పాడు:

﴿ وَقُلۡ جَآءَ ٱلۡحَقُّ وَزَهَقَ ٱلۡبَٰطِلُۚ إِنَّ ٱلۡبَٰطِلَ كَانَ زَهُوقٗا ٨١ ﴾

(ఇంకా ఈ విధంగా ప్రకటించు: "సత్యం వచ్చేసింది. అసత్యం సమసిపోయింది. నిశ్చయంగా, అసత్యం సమసి పోవలసినదే.) (అల్ ఇస్రా:81)

పైన పేర్కొన్న విషయాలు అన్నీ షరీఅత్ లక్ష్యాలు, మరియు ఈ లక్ష్యాలను అర్థం చేసుకోవడానికి ఇది ఒక ఉపయోగకరమైన సందర్భం అని మీరు తెలుసుకోవాలి, ఎవరైతే దీన్ని అర్థం చేసుకుంటారో, అతనికి అల్లాహ్ యొక్క జ్ఞానాన్ని అర్థం చేసుకోవడం సులభం అవుతుంది.

అల్లాహ్ ఖుర్ఆన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్షింప చేయుగాక, ఆయన వివేకం తో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే భాగ్యం ప్రసాదించుగాక, అల్లాహ్ మనందరిని క్షమించుగాక, మీరు కూడా అల్లాహ్ ను క్షమాపణ వేడుకోండి నిశ్చయంగా ఆయన (తౌబా) పశ్చాత్తాపం చెందే వారిని తప్పక మన్నిస్తాడు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత

42. అల్లాహ్ దాసులారా! అల్లాహ్ తో భయపడండి మరియు తెలుసుకోండి ఇస్లామీయ షరీఅత్ యొక్క మరొక ప్రత్యేకత ఏమిటంటే; ఏ దేశమైనా లేక ఏ జాతి

అయిన దీనిని స్థాపిస్తే అల్లాహ్ వారికి ఇహపరాల సాఫల్యం గురించి వాగ్దానం చేస్తున్నాడు.

వారికి ఈ ప్రపంచంలో శాంతి గౌరవం ప్రతిష్ట సంతోషభరితమైన జీవితం లభిస్తుంది మరియు పరలోకంలో వారి కొరకు అత్యున్నత పుణ్యఫలం ఉంది. కాబట్టి ఏది ఏమైనప్పటికీ ఏ దేశాలు మరియు జాతి వారు ఇస్లాంని తిరస్కరిస్తున్నారో వారు ఎంతటి శక్తి సంపన్నులు అయినప్పటికీ తప్పకుండా విపత్తులను, వినాశనాన్ని ఎదుర్కొంటారు.

వాస్తవికత కూడా దీనికి సాక్ష్యంగా ఉంది ఈ భూమిపై ఎనిమిది శతాబ్దాలు గా ఇస్లామీయ నాగరికత అమలులో ఉన్నప్పుడు ప్రజలు అల్లాహ్ యొక్క ఎన్నో శుభాలను పొందారు అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ وَعَدَ ٱللَّهُ ٱلَّذِينَ ءَامَنُواْ مِنكُمۡ وَعَمِلُواْ ٱلصَّٰلِحَٰتِ لَيَسۡتَخۡلِفَنَّهُمۡ فِي ٱلۡأَرۡضِ كَمَا ٱسۡتَخۡلَفَ ٱلَّذِينَ مِن قَبۡلِهِمۡ وَلَيُمَكِّنَنَّ لَهُمۡ دِينَهُمُ ٱلَّذِي ٱرۡتَضَىٰ لَهُمۡ وَلَيُبَدِّلَنَّهُم مِّنۢ بَعۡدِ خَوۡفِهِمۡ أَمۡنٗاۚ يَعۡبُدُونَنِي لَا يُشۡرِكُونَ بِي شَيۡـٔٗاۚ ﴾

(మీలో ఎవరు విశ్వసించి, మంచి పనులు చేశారో వారికి అల్లాహ్, వారి పూర్వీకులను భూమికి ప్రతినిధులుగా చేసినట్లుగానే వారికి కూడా తప్పకుండా ప్రాతినిధ్యం వొసగుతానని, తాను వారి కోసం సమ్మతించి ఆమోదించిన ధర్మాన్ని వారి కొరకు పటిష్టం చేసి, దానికి స్థిరత్వాన్ని కల్పిస్తానని, వారికున్న భయాందోళనల స్థానే శాంతిభద్రతల స్థితిని కల్పిస్తానని వాగ్దానం చేసి ఉన్నాడు. వారు నన్నే ఆరాధిస్తారు. నాకు సహవర్తులుగా ఎవరినీ కల్పించరు. ఇంత జరిగిన తరువాత కూడా ఎవరైనా విశ్వాస ఘాతుకానికి పాల్పడితే ముమ్మాటికీ వారు అవిధేయు లవుతారు.) (అల్ నూర్:55)

కానీ ఎప్పుడైతే వారు ముఖం తిప్పుకున్నారో అల్లాహ్ ఆధిపత్యాన్ని నాయకత్వాన్ని వారి నుంచి లాక్కున్నాడు మరియు వారిపై శత్రువులను విధించాడు మనం ఈ విషయాలను చేస్తూనే ఉన్నాం.

ఇవి ఇస్లామియా షరీఅత్ కి సంబంధించిన 40 విశిష్ట ప్రత్యేకతలు ఎవరైతే వీటిని గురించి తెలుసుకుంటారు మరియు అర్థం చేసుకుంటారో, వారు ఇందులో ఉన్నటువంటి అల్లాహ్ వివేకాన్ని గుర్తిస్తారు నేటి సమాజంలో ఉన్నటువంటి అసత్యం వారికి తేటతెల్లం మవుతుంది.

ప్రియా పాఠకులారా, ఎవరైతే ఈ ప్రత్యేకతలను అర్థం చేసుకుంటారు వారికి ప్రజలు ఇస్లాం వైపు అతి ఎక్కువగా ముగ్గు చూపడానికి గల కారణాలు అర్థమవుతాయి అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ سَنُرِيهِمْ ءَايَٰتِنَا فِي ٱلْءَافَاقِ وَفِيٓ أَنفُسِهِمْ حَتَّىٰ يَتَبَيَّنَ لَهُمْ أَنَّهُ ٱلْحَقُّ ۗ أَوَلَمْ يَكْفِ بِرَبِّكَ أَنَّهُۥ عَلَىٰ كُلِّ شَيْءٍ شَهِيدٌ ﴿٥٣﴾ ﴾

(త్వరలోనే మేము వారికి మా సూచనలను జగతిలోనూ చూపిస్తాము, స్వయంగా వారి(ఉనికి)లోనూ చూపిస్తాము. తుదకు సత్యమిదే అనే విషయం వారికి తేటతెల్లమవుతుంది. ఏమిటి, నీ ప్రభువు ప్రతిదానికీ సాక్షిగా ఉన్నాడనే విషయం చాలదా?) (ఫుస్సిలత్:53)

మరియు ఇది కూడా తెలుసుకోండి అల్లాహ్ ఆయనపై తన కారుణ్యాన్ని కురిపించు గాక అల్లాహ్ మీకు ఒక గొప్ప విషయం గురించి తెలియచేశాడు అల్లాహ్ ఈ విధంగా ఆజ్ఞాపించాడు.

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّ ۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ صَلُّوا۟ عَلَيْهِ وَسَلِّمُوا۟ تَسْلِيمًا ﴿٥٦﴾ ﴾

(నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.) (అల్ అహ్ జాబ్:56)

ఓ అల్లాహ్! మేము నీతో స్వర్గం గురించి ప్రాధేయపడుతున్నాము మరియు ఆ స్వర్గం లోకి ప్రవేశించేటువంటి ఆచరణని మాకు ప్రసాదించమని వేడుకుంటున్నాము మరియు ఆ నరకం నుండి నీ శరణు వేడుకుంటున్నాము మరియు నరకానికి దగ్గర చేసేటువంటి ప్రతి పని నుండి నీ శరణు కోరుకుంటున్నాము.

ఓ అల్లాహ్! మాకు ఈ ప్రపంచంలో పుణ్యాన్ని పరలోకం లో సాఫల్యాన్ని ప్రసాదించు, నరక శిక్షల నుండి మమ్ములను కాపాడు.

سُبْحَٰنَ رَبِّكَ رَبِّ ٱلْعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلْمُرْسَلِينَ وَٱلْحَمْدُ لِلَّهِ رَبِّ ٱلْعَٰلَمِين

అంశము: నమాజ్ ప్రాముఖ్యత

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

ఓ ముస్లిం లారా! అల్లాహ్ దైవభీతి కలిగి ఉండండి ఎల్లవేళలా ఆయనతో భయపడండి, ఆయనకు విధేయత చూపం,డి అవిధేత నుండి దూరంగా ఉండండి, మరియు తెలుసుకోండి నమాజ్ ఒక అతి ఉన్నతమైన ఆచరణ. దైవ ధర్మంలో 10 విధాలుగా దీని ప్రాధాన్యతను తెలియజేయడం జరిగింది.

1. నమాజ్ ఎంత గొప్ప ఆరాధన అంటే ఇస్లాంలో అల్లాహ్ మరియు ప్రవక్తను విశ్వసించిన తర్వాత మొట్టమొదటిగా విధిగావించబడే ఆచరణ నమాజ్. మరియు ఇది ఇస్లాం యొక్క రెండవ మూల స్తంభం, అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) ఇలా తెలియజేశారు నేను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెలియజేస్తుండగా విన్నాను; ఇస్లాం ఐదు మూల స్తంభాలపై ఆధారపడి ఉంది. అల్లాహ్ తప్ప ఆరాధనకి అర్హులు ఎవ్వరు లేరు మరియు దైవప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం అల్లాహ్ ప్రవక్త అని మనస్ఫూర్తిగా విశ్వసించడం, రోజు ఐదు పూటల నమాజు పాటించడం, జకాత్ (విధి దానం) చెల్లించడం, హజ్ చేయడం మరియు రమజాన్ ఉపవాసాలు పాటించడం." (బుఖారి ముస్లిం)

2. నమాజ్ ప్రాధాన్యత యొక్క మరో ఆధారం ఏమిటంటే; మహాప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు మదీనా వలస వెళ్లక మునుపు మక్కా జీవితంలో ప్రవక్త పదవి

లభించిన మూడవ ఏట మెరాజ్ (గగణయాత్ర) సందర్భంలో అల్లాహ్ తఆల ఏడు ఆకాశాల మీద ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారిపై ఏ దైవదూత సహాయం లేకుండా ప్రత్యక్ష ప్రసంగం ద్వారా ఈ ఐదు పూటల నమాజును విధి చేశాడు.

3. నమాజ్ ప్రాధాన్యత యొక్క మరో ఆధారం; ధర్మంలో దీనికి ఉన్న ప్రాముఖ్యత ఎంత గొప్పది అంటే' మరే ఇతర ఆరాధన నమాజుతో పోటీ పడలేదు ముఆజ్ బిన్ జబల్ (రజి) కథనం ప్రకారం ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా తెలియజేశారు; ఏమిటి నేను మీకు ధర్మం యొక్క అసలు మరియు దాని మూల స్తంభం మరియు దాని యొక్క శిఖరం గురించి తెలియజేయనా.? "అప్పుడు నేను ఇలా అన్నాను" ఎందుకు కాదు! మహా ప్రవక్త తెలియజేయండి, ప్రవక్త వారు ఇలా అన్నారు: ధర్మం యొక్క అసలు: ఇస్లాం దాని మూల స్తంభం నమాజ్ మరియు దాని శిఖరం: అల్లాహ్ మార్గంలో పోరాడటం. (తిర్మిజి)

4. నమాజ్ ప్రాధాన్యత యొక్క మరో ఆధారం; ఈ నమాజ్ దాసునికి మరియు దైవానికి మధ్య సంభాషణకు సాధన. ఈ నమాజ్ ఆరాధన హృదయం, నాలుక మరియు శరీర అవయవాలపై ఆధారపడిఉంది ఉదాహరణకు అల్లాహ్ యొక్క పొగడ్త, దువా చేయడం, ఖురాన్ పఠించడం, అల్లాహ్ ను స్తుతించడం, తక్బీర్ చెప్పడం, మరియు శరీర అవయవాలతో ఏకాగ్రచిత్తంతో ఆచరించడం మరియు రుకూ, సజ్దా చేయడం మరియు అందులో వినయ వినమ్రతలు కనబరుస్తూ తమ చూపుని కిందికి వాల్చుకొని అల్లాహ్ ముందు తలవంచి నిల్చోవడం. నమాజులో తప్ప మరే ఇతర ఆరాధనలో శరీర అవయవాలతో కూడుకున్న ఇంతటి గొప్ప ఆరాధన జరగదు.

5. నమాజ్ ప్రాధాన్యతలో భాగంగా మరొక ఆధారం ఏమిటంటే' వేరే ఆరాధనలలో లేనటువంటి ఎన్నో విషయాలు ఈ నమాజ్ కొరకు ప్రత్యేకించబడ్డాయి అందులో కొన్ని ముఖ్యమైనవి:

నమాజ్ కొరకు పిలవడం అనగా అజాన్ పలకడం.

దీని కొరకు (తహారత్) పరిశుభ్రతను పొందడం తప్పనిసరి.

దీని కొరకు ప్రశాంతంగా మరియు గౌరవంతో వెళ్లడం.

ఇందులో మరే ఆరాధనలో ఉండనటువంటి శరీర అవయవాల ఆరాధన ఉంటుంది.

6. నమాజ్ ప్రాధాన్యత యొక్క మరొక ఆధారం ఏమిటంటే ఇంట్లో ఉన్నా, ప్రయాణంలో ఉన్నా, భయభ్రాంతులకులోనై ఉన్నా, లేక శాంతిభద్రతలతో ఉన్నా, ఆరోగ్యంగా ఉన్నా, లేక అనారోగ్యంగా ఉన్నా, ప్రతి సందర్భంలో నమాజ్ చదవడం తప్పనిసరి. కానీ మతిస్థిమితం కోల్పోతే తప్ప.

7. నమాజ్ ప్రాధాన్యత యొక్క మరో ఆధారం ఏమిటంటే; మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు తన మరణ సమయంలో కూడా దీని గురించే హితబోధ చేశారు. ఉమ్మె సల్మా (రజి) కథనం ప్రకారం ఆమె ఇలా తెలియ చేశారు: ప్రవక్త వారు అనారోగ్యంతో బాధపడుతున్నటువంటి ఆసందర్భంలో ఆచివరి క్షణాలలో ఇలా అనేవారు "నమాజుని కాపాడుకోండి, మరియు మీ ఆధీనంలో ఉన్న బానిసల పట్ల జాగ్రత్త వహించండి" ఈ విధంగా ప్రవక్త వారు మాటిమాటికి అనేవారు చివరికి ఆయన పవిత్ర నాలుక పలకడం ఆగిపోయింది.

8. నమాజ్ ప్రాధాన్యత యొక్క మరో ఆధారం ఏమిటంటే; ప్రళయ దినం రోజున మనిషిని మొట్టమొదటగా ప్రశ్నించబడేటువంటి అంశం ఏదైనా ఉందంటే అది నమాజ్.

అబూ హురైరా (రజి) కథనం ప్రకారం ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు ఇలా తెలియచేశారు: "ప్రళయ దినం రోజున దాసుని ఆచరణలలో ప్రశ్నించబడేటువంటి మొట్టమొదటి అంశం నమాజ్" అల్లాహ్ తన దైవదూతలతో ఇలా అంటాడు నా దాసుని యొక్క నమాజుని చూడండి, అతను దానిని పరిపూర్ణం చేశాడా లేక ఏదైనా

కొరత ఉంచాడా ఒకవేళ అది పరిపూర్ణమైతే పూర్తి ప్రతిఫలాన్ని వ్రాయండి, లేక కొరత ఏర్పడితే అతని అచరణలలో ఉన్న నఫిల్ నమాజ్ ల ద్వారా వాటిని పూర్తి చేయండి, మరియు ఇదే విధానములు ఇతర ఆచరణలను చూడడం జరుగుతుంది.

9. నమాజ్ ప్రాధాన్యతలలో మరొకటి ఏమిటంటే; చివరికాలంలో చిట్టచివరిగా అంతరించిపోయే ఆరాధన ఈనమాజ్. ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం ఇలా తెలియజేశారు: "ఒక్కొక్కటిగా ఇస్లాంతో బంధం తెగుతుంటుంది, ఒకటి తెగగానే ప్రజలు మరొకదానితో అనుసంధానం అవుతారు, అన్నిటికంటే ముందు తెగేటువంటిది పరిపాలన బంధం, మరియు చివరిగా తెగేటువంటిది నమాజ్ బంధం.(అహ్మద్)

10. నమాజ్ యొక్క ప్రాధాన్యతలలో మరొక ఆధారం ఏమిటంటే; ఇస్లాం మరియు అవిశ్వాసం మధ్య తేడా చూపేది నమాజ్.

బురైదహ్ బిన్ అల్ హుసైబ్ (రజి) తెలియచేసారు మాకు మరియు అవిశ్వాసులకు మధ్య తేడా నమాజ్. కాబట్టి ఎవరైతే నమాజును వదిలిపెట్టారో వారు అవిశ్వాసానికి పాల్పడ్డారు.(తిర్మీజి)

జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ (రజి) గారి కథనం ప్రవక్త వారు ఇలా తెలియజేశారు; "నిశ్చయంగా మనిషికి షిర్క్ మరియు కుఫ్ర్ కి మధ్య వ్యత్యాసం నమాజ్ వదిలిపెట్టడం".(బుఖారి)

అనస్ బిన్ మాలిక్ (రజి) కథనం ప్రకారం ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా తెలియజేశారు; ఏ వ్యక్తి అయితే మా విధానం ప్రకారం నమాజ్ చదువుతాడో, మరియు మా ఖిబ్లా వైపు మొహం తిప్పుతాడో, మరియు మేము అల్లాహ్ మార్గంలో జుబహ్ చేసినటువంటి దాన్ని తింటాడో, అతను ముస్లిం ఇది అల్లాహ్ మరియు ప్రవక్త యొక్క హక్కు కావున మీరు ఇందులో మోసానికి పాల్పడకండి.(అహ్మద్)

ఓ ముస్లింలారా! ఇవి పది ఆధారాలు నమాజ్ ప్రాధాన్యతపై తెలియజేయబడ్డాయి, అల్లాహ్ మనందరికీ ఆయన ఆజ్ఞల ప్రకారం జీవితాన్ని గడిపే నమాజ్ స్థాపించే భాగ్యాన్ని ప్రసాదించుగాక.

అల్లాహ్ ఖురాన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్షింప చేయుగాక, ఆయన వివేకంతో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే భాగ్యం ప్రసాదించుగాక, అల్లాహ్ మానందరిని క్షమించుగాక, మీరు కూడా అల్లాహ్ ను క్షమాపణ వేడుకోండి నిశ్చయంగా ఆయన (తౌబా) పశ్చాత్తాపం చెందే వారిని తప్పక మన్నిస్తాడు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత

మీరు తెలుసుకోండి! అల్లాహ్ మీపై కరుణించుగాక నమాజ్ అల్లాహ్ మరియు దాసుని మధ్య సంభాషణ కొరకు ఒక సాధన. ఎందుకంటే నమాజ్ ఆరాధన హృదయం,నాలుక మరియు శరీర అవయవాల పై ఆధారపడి ఉంది ఉదాహరణకు అల్లాహ్ యొక్క పొగడ్త, దువా చేయడం, ఖుర్ఆన్ పారాయణం, అల్లాహ్ ను స్తుతించడం, తక్బీర్ చెప్పడం, మరియు శరీర అవయవాలతో ఏకాగ్రచిత్తంతో ఆచరించడం మరియు రుకూ, సజ్దా చేయడం మరియు అందులో వినయ వినమ్రతలు కనబరుస్తూ తమ చూపుని కిందికి వాల్చుకొని అల్లాహ్ ముందు తలవంచి నిల్చోవడం.

షేఖ్ అబ్దుహ్మోన్ బిన్ సాది (ర) (అల్ అన్కబూత్:45)వ వాక్యం

﴿ إِنَّ ٱلصَّلَوٰةَ تَنۡهَىٰ عَنِ ٱلۡفَحۡشَآءِ وَٱلۡمُنكَرِۗ وَلَذِكۡرُ ٱللَّهِ أَكۡبَرُۗ ﴾

యొక్క వివరణలో ఇలా తెలియజేశారు నమాజ్ లోపల దీనికంటే ఎంతో గొప్ప లక్ష్యం దాగున్నది అదేమిటంటే; నమాజ్ నాలుక, హృదయం మరియు అన్నీ శరీర

అవయవాలతో చేయబడేటువంటి ఒకగొప్ప ఆరాధన. అల్లాహ్ తన దాసులను తన ఆరాధన కొరకు పుట్టించాడు మరియు దాసులు చేసేటువంటి ఆరాధనలలో అన్నిటికంటే గొప్ప ఆరాధన నమాజ్ ఇందులో శరీర అవయవాలు అన్ని ఆరాధనలో పాల్గొంటాయి.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు కూడా తన ఉమ్మత్ కు జుమా రోజున అతి ఎక్కువగా దరూద్ పటించమని అజ్ఞాపించారు రోజులలో అతి ఉత్తమమైనటువంటి రోజు జుమా రోజు కనుక ఆ రోజున నాపై దరూద్ పంపండి ఎందుకంటే మీ దరూద్ నా వద్దకు చేర్చబడుతుంది.

ఈ విషయాన్ని కూడా తెలుసుకోండి అల్లాహ్ మీపై కారునించుగాక అల్లాహ్ మీకు ఒక పెద్ద ఆచరణ కై అజ్ఞాపించి ఉన్నాడాని మీరు గుర్తుపెట్టుకోండి అల్లాహ్ ఇలా అన్నాడు.

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

(నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.) (అల్ అహ్ జాబ్:56)

ఓ అల్లాహ్! నీ దాసుడు మరియు నీప్రవక్త అయిన ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ పై నీకారున్యాన్ని అవతరింపచేయి ఆయన ఖలీఫాలు,తాబయీనులను పూర్తి చిత్తశుద్ధి తో అనుసరించే వారిని ఇష్టపడు ప్రేమించు.ఓ అల్లాహ్ ఇస్లాం ముస్లింలకు గౌరవ మర్యాదలు ప్రసాదించు షిర్క్ ,ముష్రిక్ లను అవమాన బరుచు నీవు నీ ధర్మం అయిన ఇస్లాం కు శత్రువులు ఎవరైతే ఉన్నారో వారిని సర్వ నాశనం చేయి మరియు ఏకేశ్వరోపశకులకు నీ సహాయాన్ని అందించు.

ఓ అల్లాహ్! మా దేశాలలో భద్రత ను ప్రసాదించు మా నేతల వ్యవహారాన్ని సరిదిద్దు ,సన్మార్గం చూపే మరియు సన్మార్గము పై నడిచే వారీగా చేయి.

ఓ అల్లాహ్! మా పరిపాలకులకు నీ గ్రంధానికి కట్టుబడి ఆజ్ఞాపాలన చేసే భాగ్యాన్ని ప్రసాదించు.

ఓ అల్లాహ్! మా పాపాలను మరియు మా ఆచరణలో ఏర్పడిన కొరతను క్షమించు,

ఓ అల్లాహ్! మమ్ములను ఆ నరకాగ్ని నుంచి రక్షించు,మాకు మోక్షాన్ని ప్రసాదించు

ఓ అల్లాహ్! మాకు ఈ ప్రపంచంలో పుణ్యాన్ని పరలోకం లో సాఫల్యాన్ని ప్రసాదించు , నరక శిక్షల నుండి మమ్ములను కాపాడు.

ఓ అల్లాహ్! దాసులారా అల్లాహ్ న్యాయం గురించి, బందువుల హక్కులు నెరవేర్చడం గురించి అజ్ఞాపిస్తున్నాడు మరియు అశ్లీలం దౌర్జన్యం నుండి ఆపుతున్నాడు ఆయన మనకు హితోపదేసిస్తున్నాడు కనుక మనం ఎల్ల వేళల ఆయనను స్మరిస్తూ ఉండాలి ఆయన ప్రసాదించిన అనుగ్రహాల పట్ల కృతజ్ఞత చూపాలి, అల్లాహ్ స్మరణ అన్నిటి కంటే గొప్పది అల్లాహ్ మనం చేసే పతి పనిని గమణిస్తున్నాడు.

سُبْحَٰنَ رَبِّكَ رَبِّ ٱلْعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلْمُرْسَلِينَ وَٱلْحَمْدُ لِلَّهِ رَبِّ ٱلْعَٰلَمِين

అంశము:నమాజ్ కొరకు త్వరపడటం యొక్క ప్రాముఖ్యత

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

ఓ ముస్లిం లారా! అల్లాహ్ యొక్క భయాన్ని ఆయన దైవభీతిని కలిగి ఉండండి, ఆయనకు విధేయత చూపండి, ఆ విధేయత నుంచి దూరంగా ఉండండి మరియు తెలుసుకోండి నమాజ్ అతి ఉన్నతమైన ఆచరణలలో ఒకటి. అల్లాహ్ ఇతర ఆరాధనల కంటే ఎక్కువగా దీనికి ఎంతో ప్రాముఖ్యతను ప్రసాదించాడు. నమాజ్ యొక్క ప్రత్యేకతలలో ఒక ప్రత్యేకత ఏమిటంటే; అల్లాహ్ దీనిని ఆకాశాలలో విధిగావించాడు ఇది చూడడానికి 5 నమాజులే కానీ పుణ్యఫలం పరంగా 50 నమాజుల పుణ్యఫలం లభిస్తుంది. నమాజ్ ద్వారా పాప ప్రక్షాళన జరుగుతుంది, నమాజ్ కొరకు మస్జిద్ వైపు వెళ్లడం మరియు తిరిగి రావడం కూడా ఆరాధనలోని భాగమే, అదే విధంగా దీని ప్రత్యేకతలలో ఒక ప్రత్యేకత ఏమిటంటే; ఈ నమాజు కొరకు పరిశుభ్రత పాందడం తప్పనిసరి.

ఓ విశ్వాసులారా నమాజ్ యొక్క ఈ ప్రాధాన్యత దృష్ట్యా అల్లాహ్ దీని కొరకు త్వరపడమని ఆదేశిస్తున్నాడు, మరియు దీనికి సంబంధించి గొప్ప ప్రతిఫలాన్ని పెట్టాడు. అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త(సల్లం) ఈ విధంగా ప్రవచించారు: పురుషుల పంక్తుల్లో అత్యంత శ్రేష్ఠమైనది మొదటి పంక్తి. అత్యంత

హీనమైనది చివరి పంక్తి. స్త్రీల పంక్తుల్లో అత్యంత శ్రేష్ఠ మైనది చివరి పంక్తి. అత్యంత హీన మైనది మొదటి పంక్తి. (ముస్లిం)

అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: "తొలి పంక్తిలో చేరటానికి ఎంతటి ఘనత ఉందో ప్రజలకు తెలిస్తే, దానిని పొందటానికి వారు తప్పకుండా లాటరీ వేసుకుంటారు". (ముస్లిం)

అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: అజాన్ చెప్పటానికి, తొలి పంక్తిలో చేరటానికి ఎంతటి ఘనత ఉందో ప్రజలకు తెలిస్తే, దానిని పొందటానికి పరస్పరం లాటరీ వేసుకోవటం తప్ప గత్యంతరం లేదని భావిస్తే, వారు తప్పకుండా లాటరీ వేసుకుంటారు. మరియు నమాజ్ కొరకు త్వరపడడం వల్ల లభించే పుణ్యఫలం ఎంతో తెలిస్తే వారు ఒకరిని మించి ఒకరు పోటీపడతారు అదేవిధంగా ఇషా మరియు ఫజ్ర్ నమాజులని సామూహికంగా చేయడంలో ఎంత పుణ్యముందో ప్రజలకు తెలిస్తే వాటి కోసం మోకాళ్ళు ఈడ్చుకుంటూ నడవవలసి వచ్చిన సరే వారు తప్పకుండా వస్తారు.(బుఖారీ-ముస్లిం)

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి ఈ హదీసులో(ما في النداء) దీని అర్థం అజాన్ ఇచ్చే వారికి లభించే అటువంటి పుణ్యఫలం మరియు "يستهموا " దీని అర్థం లాటరీ వేయడం మరియు" تهجير " దీని అర్థం త్వరపడటం మరియు" عتمة" దీని అర్థం ఇషా నమాజ్.

బరా బిన్ ఆజిబ్ (రజి) కథనం: దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అనేవారు: 'నిస్సందేహంగా అల్లాహ్ తొలి పంక్తుల్లో ఉండేవారిపై కారుణ్యాన్ని కురిపిస్తారు." మరియు దైవదూతలు వారి పాప క్షమాపణ కొరకు దువా చేస్తారు. (అబూ దావుద్)

ప్రవక్త వారి ఈ ఆదేశంలో దైవదూతలు వారి కొరకు దువాలు చేస్తారు దీని యొక్క అర్థం ఏమిటంటే దైవదూతలు మొదటి పంక్తిలో ఉండే వారి కొరకు పుణ్యం మరియు క్షమాపణ యొక్క దువా చేస్తారు ఎందుకంటే అరబ్బీలో సలాహ్ అంటే దుఆ అని అర్థం కూడా వస్తుంది.

ఇర్బాజ్ బిన్ సారియ (రజి) ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు మొదటి పంక్తి వారి కొరకు మూడుసార్లు మరియు రెండవ పంక్తి వారి కొరకు ఒకసారి మగ్ ఫిరత్ దుఆ చేసేవారు.(నసాయి)

అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం: తన సహచరులు వెనుక (పంక్తుల్లో) ఉండిపోవటం చూసి దైవప్రవక్త (సల్లం) వారిని మందలిస్తూ, "ముందుకు రండి, మీరు నన్ను అనుసరించండి. మీ తర్వాత వచ్చిన వారు మిమ్మల్ని అనుసరిస్తారు. (జాగ్రత్త!) ప్రజలు గనక ఎప్పుడూ వెనకే ఉంటే అల్లాహ్ కూడా వారిని వెనక బాటు తనానికి గురిచేస్తాడు" అని అన్నారు. (ముస్లిం)

ఆయిషా (రజి) కథనం ప్రకారం మహా ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు తెలియజేశారు; “ఎవరైతే మొదటి పంక్తులకు దూరంగా ఉంటారో అల్లాహ్ తఆల వారిని తన కారుణ్యానికి కూడా దూరంగా ఉంచుతాడు”.(అబూ దావుద్)

అల్లాహ్ ఖురాన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్షింప చేయుగాక, ఆయన వివేకం తో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే భాగ్యం ప్రసాదించుగాక, అల్లాహ్ మానందరిని క్షమించుగాక, మీరు కూడా అల్లాహ్ ను క్షమాపణ వేడుకోండి నిశ్చయంగా ఆయన (తౌబా) పశ్చాత్తాపం చెందే వారిని తప్పక మన్నిస్తాడు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత

మీరు తెలుసుకోండి! అల్లాహ్ మీపై కనుకరించు గాక ఇస్లాంలో నమాజుకు చాలా పెద్ద ప్రాధాన్యత ఉంది, ఇంత గొప్ప ప్రాధాన్యత మరి ఇతర ఆరాధనకు లేదు, ఇస్లాం యొక్క ముఖ్య మూల స్తంభాలలో ఒకటి. ఇది లేకుండా ధర్మం స్థిరంగా ఉండలేదు

ముఆజ్ బిన్ జబల్ (రజి) కథనం ప్రకారం ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా తెలియజేశారు; ఏమిటి నేను మీకు ధర్మం యొక్క అసలు మరియు దాని మూల స్తంభం మరియు దాని యొక్క శిఖరం గురించి తెలియజేయనా? అప్పుడు నేను ఇలా అన్నాను, ఎందుకు కాదు మహా ప్రవక్త తెలియజేయండి ప్రవక్త వారు ఇలా అన్నారు, ధర్మం యొక్క అసలు ఇస్లాం, దాని మూల స్తంభం నమాజ్, మరియు దాని శిఖరం అల్లాహ్ మార్గంలో పోరాడటం. (తిర్మిజి)

దాసుడు మరియు దైవం మధ్య ఇది సంభాషణకు ఒక సాధన, ఎందుకంటే నమాజులో అల్లాహ్ యొక్క పొగడ్త, ఆయన యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పడం జరుగుతుంది. నమాజ్ ఆరాధన హృదయం,నాలుక మరియు శరీర అవయవాల పై ఆధారపడి ఉంది ఉదాహరణకు అల్లాహ్ యొక్క పొగడ్త, దువా చేయడం, ఖురాన్ పఠించడం, అల్లాహ్ ను స్తుతించడం, తక్బీర్ చెప్పడం, మరియు శరీర అవయవాలతో ఏకాగ్రచిత్తంతో ఆచరించడం మరియు రుకూ, సజ్దా చేయడం మరియు అందులో వినయ వినమ్రతలు కనబరుస్తూ తమ చూపుని కిందికి వాల్చుకొని అల్లాహ్ ముందు తలవంచి నిల్చోవడం.

షేఖ్ సాది (ర) ఈ వాక్యం :

﴿ إِنَّ ٱلصَّلَوٰةَ تَنۡهَىٰ عَنِ ٱلۡفَحۡشَآءِ وَٱلۡمُنكَرِۗ وَلَذِكۡرُ ٱللَّهِ أَكۡبَرُۗ ﴾

యొక్క వివరణలో ఇలా తెలియజేస్తున్నారు. నమాజ్ యొక్క ఒక లక్ష్యం దానికంటే గొప్పది అనగా హృదయం మరియు నాలుక మరియు శరీరంతో అల్లాహ్ యొక్క స్మరణ చేయడం. ఎందుకంటే అల్లాహ్ తన దాసులను దాని కొరకే పుట్టించాడు,

దాసులవైపు నుంచి చేసేటువంటి ఆరాధనలలో అతి గొప్ప ఆరాధన నమాజ్ నమాజులో తప్ప' మనిషి యొక్క శరీరాఅవయవాల ద్వారా ఇలాంటి ఆరాధన జరగదు అందుకే అల్లాహ్ అంటున్నాడు (وَلَذِكْرُ ٱللَّهِ أَكْبَرُ) అల్లాహ్ స్మరణ అన్నింటి కంటే గొప్పది.

ఈ విషయాన్ని కూడా తెలుసుకోండి అల్లాహ్ మీపై కారునించుగాక అల్లాహ్ మీకు ఒక పెద్ద ఆచరణ కై అజ్ఞాపించి ఉన్నాడాని మీరు గుర్తుపెట్టుకోండి అల్లాహ్ ఇలా అన్నాడు.

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

(నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.) (అల్ అహ్ జాబ్:56)

ఓ అల్లాహ్ నీ దాసుడు మరియు నీప్రవక్త అయిన ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ పై నీకారున్యాన్ని అవతరింపచేయి ఆయన ఖలీఫాలు,తాబయీనులను పూర్తి చిత్తశుద్ధితో అనుసరించే వారిని ఇష్టపడు ప్రేమించు. ఓ అల్లాహ్ ఇస్లాం ముస్లింలకు గౌరవ మర్యాదలు ప్రసాదించు షిర్క్ ,ముష్రిక్ లను అవమాన బరుచు నీవు నీ ధర్మం అయిన ఇస్లాం కు శత్రువులు ఎవరైతే ఉన్నారో వారిని సర్వ నాశనం చేయి మరియు ఏకేశ్వరోపశకులకు నీ సహాయాన్ని అందించు.

سُبۡحَٰنَ رَبِّكَ رَبِّ ٱلۡعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلۡمُرۡسَلِينَ وَٱلۡحَمۡدُ لِلَّهِ رَبِّ ٱلۡعَٰلَمِين

అంశము: సామూహిక నమాజ్ విధి-వ్యాపారం మరియు ఇతర కార్య కలాపాల వలన నిర్లక్ష్యం వహించడం నిషేదం.

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

అన్నిటికంటే ఉత్తమమైనమాట అల్లాహ్ మాట, మరియు అందరికంటే ఉత్తతమైనపద్దతి ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లమ్ వారి పద్దతి. అన్నిటికంటే నీచమైనది ఇస్లాంలో క్రొత్తగా సృష్టించబడివి. బిద్అత్ కార్యకలాపాలు మరియు ఇస్లాంలో క్రొత్తగా సృష్టించబడిన ప్రతికార్యము బిద్అత్ క్రిందికే వస్తుంది మరియు ప్రతిబిద్అత్ మార్గభ్రష్టత్వము మరియు ప్రతి మార్గభ్రష్టత్వము నరకములోకి తీసుకువెళ్ళేదే.

ఓ ముస్లిం లారా! అల్లాహ్ యొక్క భయాన్ని ఆయన దైవభీతిని కలిగి ఉండండి ఆయనకు విధేయత చూపండి ఆ విధేయత నుంచి దూరంగా ఉండండి మరియు తెలుసుకోండి! నమాజ్ అతి ఉన్నతమైన ఆచరణలలో ఒకటి అల్లాహ్ తఆల ముస్లింలకు జమాత్ తో అనగా (సామూహికంగా) మస్జిద్లో నమాజ్ ఆచరించమని ఆజ్ఞాపించాడు మరియు అకారణంగా నమాజ్ నుండి దూరంగా ఉండడాన్ని వారించాడు. మరియు మస్జిదులో జమాతుతో నమాజ్ చదవడం గురించి అనేక హదీసులలో ఆజ్ఞాపించబడింది.

1. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మనిషి తన ఇంట్లో లేక వీధిలో చేసే నమాజ్ కన్నా సామూహికంగా చేసే నమాజుకు పాతిక రెట్లు ఎక్కువ పుణ్యం లభిస్తుంది. ఈ విధంగా ఎక్కువ రెట్లు పుణ్యం లభించటానికి కారణమేమిటంటే, మనిషి చక్కగా వుజూ చేసుకొని కేవలం నమాజు చేసే ఉద్దేశ్యంతో వెళ్తుంటే, ఆ సమయంలో అతను వేసే ప్రతి అడుగుకు అల్లాహ్ ఒక్కొక్కటి చొప్పున అతని అంతస్తులను పెంచుతాడు. అంతేకాదు, అతని వల్ల జరిగిన పాపాలను కూడా ఒక్కొక్కటిగా తుడిచిపెట్టేస్తాడు. అతను నమాజ్ చేస్తూ వుజూతో ఉన్నంతవరకూ దైవదూతలు అతని మీద శాంతి కురవాలని ప్రార్థిస్తూ, "అల్లాహ్! ఇతనిపై శాంతి కురిపించు. అల్లాహ్! ఇతణ్ణి కనికరించు" అని అంటూ ఉంటారు. మస్జిద్లో ప్రవేశిం చిన తర్వాత సామూహిక నమాజ్ కోసం అతను ఎంతసేపు నిరీక్షిస్తాడో అంత సేపూ అతను నమాజ్లో ఉన్నట్లుగానే పరిగణించబడతాడు. (అంటే అతనికి అంత పుణ్యం లభిస్తుందన్నమాట).(బుఖారీ-ముస్లిం)

2. హజ్రత్ ఇబ్నె మస్వూద్ (రజి) కథనం: రేపు (ప్రళయ దినాన) తానొక ముస్లింగా అల్లాహ్ ను కలవాలనుకునే వ్యక్తి ఈ నమాజుల కొరకు అజాన్ (ప్రకటన) ఇవ్వబడినప్పడల్లా వాటిని పరిరక్షించుకోవాలి, (అంటే వాటిని తప్పకుండా - నెరవేర్చాలి.) ఎందుకంటే అల్లాహ్ మీ ప్రవక్త కొరకు మార్గదర్శక పద్ధతుల్ని నిర్ణయించాడు. నమాజులు కూడా ఆ మార్గదర్శక పద్ధతుల్లోనివే. ఒకవేళ మీరు కూడా ఈ వెనక ఉండేవాని మాదిరిగా ఇంట్లో నమాజ్ చేసుకుంటే మీరు మీ ప్రవక్త విధానాన్ని వదలి పెట్టినవారవుతారు. మీరు గనక మీ ప్రవక్త విధానాన్ని విడిచి పెట్టినట్లయితే తప్పకుండా భ్రష్టత్వానికి లోనవుతారు. ఎవరైతే ఉన్నతమైన రీతిలో వుజూ చేసి మస్జిదు వైపు బయలుదేరుతారో వారి ఒక అడుగు బదులుగా ఒక సత్కార్యం వారి పేరున రాయబడుతుంది, మరియు వారి ఒక్క స్థానం ఉన్నత చేయబడుతుంది, మరియు ఒక పాపం మన్నించడం జరుగుతుంది.

మా కాలంలో నేను గమనించేవాణ్ణి పేరెన్నికగన్న కపటులు మాత్రమే (సామూహిక నమాజ్లో పాల్గొనకుండా) వెనక ఉండిపోయేవారు. (వ్యాధి మొదలగు కారణాల చేత) నడవలేక పోతున్నవారిని ఇద్దరు మనుషుల సాయంతో తీసుకొని వచ్చి పంక్తిలో నిలబెట్టడం జరిగేది. (ముస్లిం)

3. ఓ అల్లాహ్ దాసులారా! ఎవరైతే మస్జిదులో జమాతుతో ఐదు పూటల నమాజ్ ఆచరిస్తూ ఉంటారో అలాంటి వారి కొరకు అల్లాహ్ ప్రళయ దినం రోజున తన సింహాసనం నీడలో చోటు కల్పిస్తాడు, ఆ సమయంలో సూర్యుడు ఒక మీల్ దూరంలో ఉంటాడు.

అబూ హురైరా (రజి) కథనం ప్రకారం ప్రవక్త (సల్లం) ఇలా తెలియజేశారు: ఏడు రకాల (గుణము గల) వారికి అల్లాహ్ ఆ నాడు తననీడలో స్థానమిస్తాడు. ఆ నాడు తన నీడ తప్ప మరే నీడ ఉండదు. 1.న్యాయశీలుడైన పాలకునికి. 2. యవ్వనాన్ని అల్లాహ్ ఆరాధనలో మరియుఆయన విధేయతలో గడిపిన యువకునికి. 3. మస్జిదు లోనే తన మనుస్సు లగ్నం చేసుకున్న వ్యక్తికి. 4. కేవలం అల్లాహ్ అభిష్టాన్ని పొందుటకుప్రేమాభిమానాలు గల ఇద్దరు వ్యక్తులు వారు అల్లాహ్ కొరకే కలుసుకుంటారు. అల్లాహ్ కొరకే వేరు అవుతారు. 5. ఉన్నత వంశీయురాలైన, అందమైన స్త్రీ దుష్ట క్రియకు ఆహ్వానిస్తే కేవలం అల్లాహ్ భయముతోతిరస్కరించిన వ్యక్తికి. 6. కుడి చెయ్యి దానం చేసినదేమిటో ఎడమచెయ్యికి తెలియనంత రహస్యంగా దానా దర్మాలు చేసే వ్యక్తికి. 7. ఏకాంతములో అల్లాహ్ ధ్యానం చేస్తుండగా అతని కళ్ళ నుండి కన్నీరుకారినటువంటి వ్యక్తికి"(బుఖారి , మస్లిం).

4. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రబోధించారని హజ్రత్ అబూహురైరా (రజి) తెలియజేశారు: ఉదయం, సాయంత్రం మస్జిద్కు వెళ్ళే వ్యక్తి కోసం, అతను ఉదయం పూట గాని, సాయంత్రం వేళగాని ఎప్పుడు మస్జిద్కు వెళ్ళినా దేవుడు స్వర్గంలో అతని ఆతిథ్యానికి ఏర్పాట్లు చేస్తాడు. అతను ఉదయం లేక సాయంత్రం ఎప్పుడు మజీద్ కు వెళ్ళినా సరే.(బుఖారీ-ముస్లిం)

5. మస్జిద్లో జమాత్ తో పాటు నమాజ్ చదవాలి దీని ఆధారం ఏమిటంటే యుద్ధ సమయంలో కూడా అల్లాహ్ విశ్వాసులకు జమాత్తో నమాజ్ స్థాపించడం తప్పనిసరి చేశాడు ఇది చాలా క్లిష్టమైన పరిస్థితి అయినప్పటికీ అల్లాహ్ యొక్క ఆజ్ఞ ఇలా ఉంది:

﴿ وَإِذَا كُنتَ فِيهِمْ فَأَقَمْتَ لَهُمُ ٱلصَّلَوٰةَ فَلْتَقُمْ طَآئِفَةٌ مِّنْهُم مَّعَكَ ﴾

((ఓ ప్రవక్తా!) నీవు వారి మధ్య ఉన్నప్పుడు, వారి కోసం నమాజును మొదలుపెట్టినప్పుడు, వారిలోని ఒక సమూహం తమ ఆయుధాలను తీసుకొని నీ వెంట నిలబడాలి.) (అల్ నిసా:102)

6. అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ وَأَقِيمُواْ ٱلصَّلَوٰةَ وَءَاتُواْ ٱلزَّكَوٰةَ وَٱرْكَعُواْ مَعَ ٱلرَّٰكِعِينَ ﴿٤٣﴾ ﴾

(ఇస్రాయీలు సంతతి వారలారా!) మీరు నమాజులను నెలకొల్పండి, జకాతును ఇవ్వండి, (నా సన్నిధిలో) రుకూ చేసే వారితోపాటు మీరూ రుకూ చేయండి.) (అల్ బఖర:43)

7. ఓ విశ్వాసుల్లారా! మస్జిద్లో సామూహికంగా నమాజ్ చదవడంలో ఏమరపాటుకు లోనవ్వడం నుండి హెచ్చరించడం జరిగింది.

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరి చేతిలో నయితే నా ప్రాణముందో ఆ ప్రభువు సాక్షి! కట్టెలు సమీకరించమని, నమాజు కోసం అజాన్ ఇవ్వమని ఆజ్ఞాపించి, ప్రజలకు నమాజ్ చేయించటం కోసం (నా స్థానంలో) మరెవరినైనా నిలబెట్టి (సామూహిక నమాజులో పాల్గొనని) వారి దగ్గరకు నేను స్వయంగా వెళ్ళి వారిని వారి ఇండ్ల సమేతంగా తగల బెడదామని నేను ఎన్నోసార్లు అను కున్నాను. (బుఖారీ-ముస్లిం)

8. అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (రజి) ఉల్లేఖనం ప్రకారం మహా ప్రవక్త సల్లం ఇలా తెలియజేశారు: ఎవరైతే అజాన్ విన్న తర్వాత కూడా మస్జిదుకు రారో వారి నమాజ్ పరిపూర్ణం కాదు ఏదైనా బలమైన కారణం ఉంటే తప్ప. అంటే వారికి పూర్తి పుణ్యఫలం లభించదు (ఇబ్నే మాజ)

9. హజ్రత్ అబూహురైరా (రజి)గారే చేసిన కథనం: ఒక అంధుడు దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వచ్చి, "దైవప్రవక్తా! నన్ను మస్జిదా దాకా తీసుకొని వచ్చేవారె వరూ లేరు" అని విన్నవించుకుంటూ తనకు ఇంట్లో నమాజ్ చేసుకునేందుకు రాయితీ కల్పించమని కోరాడు. దైవ ప్రవక్త (సల్లం) అతనికి ఆ మేరకు రాయితీనిచ్చారు. ఆ తర్వాత అతను తిరిగి వెళ్ళిపోతుండగా అతన్ని మళ్ళీ పిలిచి, 'నీకు నమాజ్ కోసం చేయబడే ప్రకటన (అజాన్) వినపడుతుందా?' అని అడిగారు. అతను 'వినపడుతుంద'న్నాడు. అప్పడాయన 'అయితే దానికి హాజరు పలుకు (అంటే మస్జిద్కు వచ్చి నమాజ్ చెయ్యి)" అని ఆదేశించారు. (ముస్లిం)

10. జాబిర్ (రజి) ఉల్లేఖనం ప్రకారం ఆయన ఇలా తెలియజేశారు ఒకసారి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు జుమ్అహ్ రోజు ప్రసంగిస్తున్నారు ఆ సందర్భంలో మదీనా యొక్క వర్తక బీడారం వచ్చింది అది తెలిసిన సహచరులు ప్రసంగాన్ని వినకుండా అక్కడికి వెళ్ళిపోయారు కేవలం 12 మంది మాత్రమే మిగిలారు అందులో అబూబకర్ మరియు ఉమర్ (రజి) ఉన్నారు ఆ సందర్భంలో ఈ వాక్యం అవతరించింది.

﴿ وَإِذَا رَأَوْا۟ تِجَٰرَةً أَوْ لَهْوًا ٱنفَضُّوٓا۟ إِلَيْهَا ﴾

(జనుల పరిస్థితి ఎలా ఉందంటే) ఎప్పుడు ఏ వ్యాపార వస్తువు అమ్మబడుతున్నట్లు చూసినా, ఏ వినోద వస్తువు కానవచ్చినా వారు దాని వైపుకు పరుగెడుతున్నారు.) (అల్ జుముఅహ్:11)

ఓ అల్లాహ్ దాసులారా! ఈ వాక్యంలో అల్లాహ్ వైపు నుంచి ప్రపంచం వైపు మొగ్గు చూపడం నుండి సహాబాలను వరించడం జరిగింది వారు ఆరాధనను వదిలి ప్రాపంచిక లావాదేవీలలో మునిగిపోయారు ఆ తర్వాత అల్లాహ్ వారికి పరలోక వర్తకం గురించి ప్రోత్సహించాడు నిశ్చ యంగా అల్లాహ్ తప్ప మరో ఉపాధి ప్రదాత అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు.

﴿ وَتَرَكُوكَ قَآئِمًاۚ قُلۡ مَا عِندَ ٱللَّهِ خَيۡرٞ مِّنَ ٱللَّهۡوِ وَمِنَ ٱلتِّجَٰرَةِۚ وَٱللَّهُ خَيۡرُ ٱلرَّٰزِقِينَ ١١ ﴾

(నిన్ను నిలబడి ఉన్న స్థితిలోనే విడిచిపోతున్నారు. వారికి చెప్ప : "అల్లాహ్ దగ్గర ఏదైతే ఉందో అది వినోదం కన్నా, వర్తకం కన్నా ఎంతో మేలైనది. అల్లాహ్ ఉపాధి ప్రదాతలలోకెల్లా ఉత్తముడు.") (అల్ జుముఅహ్:11)

అనగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం వారితో నమాజ్ చదవడం ఆరాధన చేయడం ద్వారా లభించేటువంటి పుణ్యఫలం వ్యాపార లావాదేవీల కన్నా ఆటపాటల కన్నా ఎంతో ఉన్నతమైనది. కావున ఆయన సహచరులందరూ కూడా ఈ ఆజ్ఞను స్వీకరించి పట్టుదలతో వారు వ్యాపార లావాదేవీలలో నిమగ్నమైనప్పటికీ అల్లాహ్ యొక్క ఏదైనా ఆజ్ఞ వారి చెవిన పడితే వారు వెంటనే అల్లాహ్ వైపు మరలేవారు మరియు సమయపాలన చేస్తూ నమాజ్ చదివేవారు మరియు తమ ప్రవక్తకి విధేయత చూపేవారు తమ ఇష్టాలను ప్రవక్త ఇష్టంగా మార్చుకునే మార్చుకున్నారు అందుకే అల్లాహ్ వారిలో ఉన్నటువంటి ఈ సుగుణాలను మెచ్చుకొని ఇలా అంటున్నాడు:

﴿ رِجَالٞ لَّا تُلۡهِيهِمۡ تِجَٰرَةٞ وَلَا بَيۡعٌ عَن ذِكۡرِ ٱللَّهِ وَإِقَامِ ٱلصَّلَوٰةِ وَإِيتَآءِ ٱلزَّكَوٰةِ ﴾

((కొందరు) పురుషులు. వర్తకంగానీ, క్రయవిక్రయాలుగానీ అల్లాహ్ నామస్మరణ, నమాజు స్థాపన, జకాత్ చెల్లింపు విషయంలో వారిని పరధ్యానానికి లోను చేయలేవు.) (అల్ నూర్:37)

ఓ ముస్లింలారా! మస్జిదులో జమాతుతో పాటు నమాజ్ ఆచరించడం గురించి ఇవి పది ఆధారాలు తెలియపరచడం జరిగింది. అల్లాహ్ మనందరికీ ఈ విధంగా నమాజ్ స్థాపించేటువంటి బుద్ధిని భాగ్యాన్ని ప్రసాదించుగాక. ఆమీన

అల్లాహ్ ఖురాన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్షింప చేయుగాక ,ఆయన వివేకం తో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే భాగ్యం ప్రసాదించుగాక ,అల్లాహ్ మానందరిని క్షమించుగాక,మీరు కూడా అల్లాహ్ ను క్షమాపణ వేడుకోండి నిశ్చయంగా ఆయన (తౌబా) పశ్చాత్తాపం చెందే వారిని తప్పక మన్నిస్తాడు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత

మీరు తెలుసుకోండి! అల్లాహ్ మీపై కరుణించు గాక మస్జిదులో సామూహికంగా నమాజు చదవడం ఇమాన్ లోని భాగము కావున వ్యాపారస్తులు ఇతర పనుల్లో నిమగ్నమై ఉండే వారందరూ కూడా నమాజు వేల కాగానే మస్జిదు వెళ్లడానికి త్వరపడాలి, అదేవిధంగా ఎవరైతే ఏదైనా సమావేశంలో ఉంటారో లేక ఏదైనా ప్రోగ్రామ్లో ఉంటారో' వారిపై కూడా ఇది తప్పనిసరి అవుతుంది. అజాన్ వినపడగానే తమ పనులను ముగించుకుని ముందుగా నమాజు చదవాలి. నమాజు పూర్తి అయిన తరువాత మళ్లీ తమ పనులను ప్రారంభించుకోవాలి. మరియు నమాజు చదవడం అనేది మనిషి యొక్క మొదటి ఎంపికై ఉండాలి, ఎందుకంటే ఇది అల్లాహ్ యొక్క ఆజ్ఞ మరియు అనవసరమైన కారణాల ద్వారా జమాతును విడిచిపెట్టడానికి అనుమతి లేదు. (ఏ కారణాల వల్ల జమాతును విడిచి పెట్టవచ్చు అవి ఇక్కడ తెలియపరచ బడింది.) ప్రయాణ సందర్భంలో, అనారోగ్య స్థితిలో, లేక ఏదైనా ఆపదలో చిక్కుకున్నప్పుడు, భయం వలన కాని, వర్షం వలన కానీ, లేక ఏదైనా భయంకర తుఫాను వలన కానీ.

ఓ అల్లాహ్ దాసులారా! జమాత్ అంటే (మొదటి జమాత్) అని అర్థం దేనికోసమైతే అజాన్ మరియు ఇఖామత్ ఇవ్వబడుతుందో అది. చాలామంది (అల్లాహ్ వారికి హిదాయత్ ప్రసాదించుగాక) మొదటి జమాత్ నుంచి దూరంగా ఉంటారు ఆ తర్వాత మసీదులోకి వచ్చి రెండో జమాతులోనూ లేక మూడో జమాత్ లోనో కలుస్తారు దీని వలన ఒక జమాత్ కాకుండా అనేక జమాతులతో ప్రజలు నమాజు ఆచారిస్తున్నారు.

ఓ ముస్లింలారా! ఏ ముస్లిం అయితే విశ్వాసపరంగా దృఢంగా ఉంటాడో అతనిపై నమాజు యొక్క ప్రాధాన్యత దృష్ట్యా ఇది తప్పనిసరి చేయబడుతుంది అతను నమాజు యొక్క విలువను తెలుసుకోవాలి మరియు గ్రహించవలసినటువంటి విషయం ఏమిటంటే అల్లాహ్ అతన్ని సిరిసంపదల ద్వారా వ్యాపార లావాదేవీల ద్వారా పరీక్షిస్తాడు. అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ لَا تُلۡهِكُمۡ أَمۡوَٰلُكُمۡ وَلَآ أَوۡلَٰدُكُمۡ عَن ذِكۡرِ ٱللَّهِۚ وَمَن يَفۡعَلۡ ذَٰلِكَ فَأُوْلَٰٓئِكَ هُمُ ٱلۡخَٰسِرُونَ ٩ ﴾

(ఓ విశ్వాసులారా! మీ సిరిసంపదలు, మీ సంతానం మిమ్మల్ని అల్లాహ్ ధ్యానం నుండి మరల్చరాదు. ఎవరైతే అలా చేస్తారో వారే నష్టపోయేవారు.) (అల్ మునాఫిఖూన్:9)

మరోచోట ఇలా తెలియజేశాడు:

﴿ فِي بُيُوتٍ أَذِنَ ٱللَّهُ أَن تُرۡفَعَ وَيُذۡكَرَ فِيهَا ٱسۡمُهُۥ يُسَبِّحُ لَهُۥ فِيهَا بِٱلۡغُدُوِّ وَٱلۡأٓصَالِ ٣٦ رِجَالٞ لَّا تُلۡهِيهِمۡ تِجَٰرَةٞ وَلَا بَيۡعٌ عَن ذِكۡرِ ٱللَّهِ وَإِقَامِ ٱلصَّلَوٰةِ وَإِيتَآءِ ٱلزَّكَوٰةِ يَخَافُونَ يَوۡمٗا تَتَقَلَّبُ فِيهِ ٱلۡقُلُوبُ وَٱلۡأَبۡصَٰرُ ٣٧ لِيَجۡزِيَهُمُ ٱللَّهُ أَحۡسَنَ مَا عَمِلُواْ وَيَزِيدَهُم مِّن فَضۡلِهِۦۗ وَٱللَّهُ يَرۡزُقُ مَن يَشَآءُ بِغَيۡرِ حِسَابٖ ٣٨ ﴾

(ఏ గృహాల గౌరవ ప్రతిపత్తిని పెంచాలని, మరి వేటిలో తన నామస్మరణ చేయాలని అల్లాహ్ ఆజ్ఞాపించాడో వాటిలో ఉదయం సాయంత్రం అల్లాహ్ పవిత్రతను కొనియాడుతుంటారు, (కొందరు) పురుషులు. వర్తకంగానీ, క్రయవిక్రయాలుగానీ అల్లాహ్ నామస్మరణ, నమాజు స్థాపన, జకాత్ చెల్లింపు విషయంలో వారిని పరధ్యానానికి లోను చేయలేవు. ఏ రోజున హృదయాలు తలక్రిందులై, కనుగుడ్లు తేలిపోతాయో దానికి వారు భయపడుతూ ఉంటారు. తమ సత్కార్యాలకు అల్లాహ్ ఉత్తమ ప్రతిఫలం ఇవ్వటానికి, అల్లాహ్ తన కృపతో మరింత అధికంగా ఔసగటానికి (వారు ఈ విధంగా మసలుకుంటారు). అల్లాహ్ తాను తలచిన వారికి లెక్క లేనంత ఉపాధిని ప్రసాదిస్తాడు.) (అల్ నూర్:36-38)

ఈ వాక్యాలలో అల్లాహ్ తఆల వ్యాపార లావాదేవీల వలన నమాజు విషయంలో ఏమరపాటుకు లోనవ్వడం నుండి హెచ్చరించడం జరిగింది. మరియు అదేవిధంగా ఉపాధి ప్రధాత కేవలం అల్లాహ్ మాత్రమే అని కూడా తెలియజేయబడింది ఆయన కోరుకున్న వారికి లెక్క లేనంత ప్రసాదిస్తాడు, కావున గ్రహించవలసిన మరో విషయం ఏమిటంటే నమాజు ఉపాధికి అడ్డంకి కాదు, లేక నమాజు వలన మనిషి యొక్క ఉపాధి ఆగిపోదు, 'అల్లాహ్ నమాజు ద్వారా ఉపాధి మార్గాలను తెరుస్తాడు' అందులో శుభాలు ప్రసాదిస్తాడు మరియు ఎవరైతే దీనికి వ్యతిరేకంగా ఆలోచిస్తారో వారు అల్లాహ్ విషయంలో అనుమానానికి లోనై ఉన్నారు.

ఓ విశ్వాసులార మనం అబ్దుల్ అజీజ్ బిన్ బాజ్ (ర) వారి ఫత్వా ద్వారా ఈ ప్రసంగాన్ని ముగించుకుందాం! ఆయన ఇలా తెలియజేస్తున్నారు; ఎక్కడైతే అజాన్ పిలుపునివ్వడం జరుగుతుందో అక్కడ పురుషులపై జమాతుతో నమాజు చదవడం తప్పనిసరి అవుతుంది. మరియు వ్యాపారులకు మరియు దుకాణదారులకు నమాజుల నుంచి వెనుక ఉండే అనుమతి కలుగజేయడం ప్రభుత్వానికి లేక పండితులకు ఎంత మాత్రమూ తగదు! దైవధర్మం అనేది ఇలానే ఉంటుంది. కావున అల్లాహ్ విశ్వాసుల కొరకు జమాతుతో నమాజు చదవడాన్ని తప్పనిసరి చేశాడు,

కనుక ఈ విషయంలో వారు ఒకరికొకరు సహాయపడాలి అల్లాహ్ ఇక్కడ విశ్వాస యొక్క ఒక గుణాన్ని తెలియజేస్తూ ఇలా అంటున్నాడు:

﴿ وَٱلْمُؤْمِنُونَ وَٱلْمُؤْمِنَٰتُ بَعْضُهُمْ أَوْلِيَآءُ بَعْضٍ ۘ يَأْمُرُونَ بِٱلْمَعْرُوفِ وَيَنْهَوْنَ عَنِ ٱلْمُنكَرِ ﴾

(విశ్వాసులైన పురుషులూ, విశ్వాసులైన స్త్రీలూ – వారంతా ఒండొకరికి మిత్రులుగా (సహాయకులుగా, చేదోడు వాదోడుగా) ఉంటారు. వారు మంచిని గురించి ఆజ్ఞాపిస్తారు. చెడుల నుంచి వారిస్తారు.) (అల్ తౌబా:71)(మజ్మూ అల్ ఫతావా)

ఓ అల్లాహ్! నీ దాసుడు మరియు నీప్రవక్త అయిన ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ పై నీకారున్యాన్ని అవతరింపచేయి ఆయన ఖలీఫాలు,తాబయీనులను పూర్తి చిత్తశుద్ధి తో అనుసరించే వారిని ఇష్టపడు ప్రేమించు.ఓ అల్లాహ్ ఇస్లాం ముస్లింలకు గౌరవ మర్యాదలు ప్రసాదించు షిర్క్ ,ముష్రిక్ లను అవమాన బరుచు నీవు నీ ధర్మం అయిన ఇస్లాం కు శత్రువులు ఎవరైతే ఉన్నారో వారిని సర్వ నాశనం చేయి మరియు ఏకేశ్వరోపశకులకు నీ సహాయాన్ని అందించు.

سُبْحَٰنَ رَبِّكَ رَبِّ ٱلْعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلْمُرْسَلِينَ وَٱلْحَمْدُ لِلَّهِ رَبِّ ٱلْعَٰلَمِينَ

అంశము: జుమా నమాజ్ యొక్క ప్రత్యేకతలు, ఘనతలు

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

ఓ ముస్లిం లారా! అల్లాహ్ యొక్క దైవభీతిని కలిగి ఉండండి, ఎల్లవేళలా ఆయన భయాన్ని కలిగి ఉండండి మరియు తెలుసుకోండి! అల్లాహ్ యే ఈసృష్టి ప్రదాత. ఆయన ఎవరినీ కోరుతాడో ఉన్నత స్థానాలను ప్రసాదిస్తాడు, వారు మనుషులైనా లేక ప్రదేశమైన, లేక ఏదైనా సందర్భం అయినా, లేక ఏదైనా ఆరాధన అయిన అది ఆయన వివేకంపై ఆధారపడి ఉంది. అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ وَرَبُّكَ يَخۡلُقُ مَا يَشَآءُ وَيَخۡتَارُۗ ﴾

(నీ ప్రభువు తాను కోరిన దాన్ని సృష్టిస్తాడు, తాను కోరిన వారిని ఎంపిక చేసుకుంటాడు.) (అల్ ఖసస్:68)

మరియు నిశ్చయంగా అల్లాహ్ నమాజులలో జుమా నమాజును ఎంచుకున్నాడు మరియు దానికి కొన్ని ప్రత్యేకతలను ప్రసాదించాడు మరియు కొన్ని సున్నతులను మరికొన్ని ఆచరణలను (ముస్తహబ్) అభిలషణీయంగా నిర్వచించాడు.

1. జుమా ప్రార్థన ఇస్లాం యొక్క అతి ముఖ్యమైన విధులలో ఒకటి మరియు ముస్లింల గొప్ప సమావేశాలలో ఒకటి.

2. జుమా నమాజ్ యొక్క సున్నతులు; (గుసుల్ చేయడం) అనగా తప్పనిసరిగా తలస్నానం చేయడం, సువాసనలు పూయడం, మరియు మిస్వాక్ చేయడం, మంచి పరిశుభ్రమైన దుస్తులు ధరించడం, సున్నత్ ఆచరణ లోనివి. అబూ దర్దా (రజి) గారి హదీసు ప్రకారం ప్రవక్త సల్లల్లాహు వసల్లం తెలియజేశారు; ఎవరైతే జుమ్అహ్ రోజు తలస్నానం చేసి, మంచి అందమైన దుస్తులు ధరించి మరియు పరిమళాలు పూసి ప్రశాంతంగా జుమా నమాజ్ కొరకు బయలుదేరుతాడో దారి మధ్యలో ఎవరిని ఇబ్బంది పెట్టకుండా ఎవరిని వేధించకుండా ఉండి, మస్జిద్ చేరుకుని తన అదృష్టం కొద్ది నఫిల్ నెరవేర్చి ఇమామ్ కొరకు వేచి చూస్తూ ఉంటాడో' అతని రెండు జుమాల మధ్య పాపాలు క్షమించబడతాయి. (అహ్మద్)

సల్మాన్ ఫార్సీ (రజి) ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేశారు; మనిషి శుక్రవారం నాడు తలంటు పోసుకొని, వీలైనంతవరకు పరిశుద్ధతను పాటించి, నూనె రాసుకొని లేక తన ఇంట్లో ఉన్న పరిమళాన్ని పూసుకుని, ఆ తర్వాత మస్జిద్ కి వెళ్లి అక్కడ ఏ ఇద్దరి మధ్య నుంచి కూడా తోసుకొని వెళ్ళకుండా (ఎక్కడో ఒక చోట) తన అదృష్టంలో వ్రాసివున్న నమాజు చేసుకొని ఆ తర్వాత ఇమామ్ ఖుత్బా (ఉపన్యాసం) ఇచ్చినప్పుడు నిశ్శబ్దంగా కూర్చుంటే ఆ శుక్రవారం నుండి మరొక శుక్రవారం వరకు అతని వల్ల జరిగే పాపాలు మన్నించబడతాయి. (బుఖారి)

హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: జుమ్అహ్ నాడు గుసుల్ (తలంటు స్నానం) చేయటం ప్రతి వయోజనుడికి తప్పనిసరి (వాజిబ్) మరియు వారు మిస్వాక్ చేయాలి మరియు ఒకవేళ పరిమళం ఉంటే పూయాలి. (బుఖారీ-ముస్లిం)

3. జుమ్అహ్ యొక్క మరొక సున్నత్ ఏమిటంటే నమాజు కొరకు ప్రత్యేకమైన దుస్తులు ఏర్పాటు చేసుకోవాలి ఆధారం: ఆయిషా (రజి) గారి ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త వారు శుక్రవారం రోజున ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు, అయితే ప్రజలు

రోజు వినియోగించే దుస్తువులను ధరించి ఉన్నారు అప్పుడు అలాంటి వారిని ఉద్దేశించి ఇలా అన్నారు "ఈ రోజు మీరు (ప్రజలు) గనక అవకాశం ఉండి ఉంటే రోజు ధరించే దుస్తులు కాకుండా జుమా నమాజు కొరకు ప్రత్యేకమైన దుస్తులు ఏర్పాటు చేసుకోండి" అని అన్నారు.(అబూ దావుద్)

ఈ హదీసు ద్వారా అర్థమయ్యే విషయం ఏమిటంటే జుమా నమాజ్ కొరకు అన్నిటికంటే అందమైన దుస్తులను ఏర్పాటు చేసుకోవాలి అనే విషయం తెలుస్తుంది.

4. జుమా నమాజ్ యొక్క (ముస్తహబ్) అభిలాషనియమైన కార్యాలలో ఒకటి మస్జిదును పరిమళింప చేయాలి. ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) గారు ఇలా ఆజ్ఞాపించారు మీరు మధ్యాహ్నం వేళ జుమా రోజున మస్జిదె నబవిని సువాసనలతో పరిమళింప చేయండి. (ముస్నద్)

5. జుమా నమాజ్ యొక్క సున్నతులలో ఒకటి జుమానమాజ్ కొరకు త్వరపడటం, మరియు కాలినడకన మస్జిదుకు వెళ్లడం ఇది ఉత్తమమైన ఆచరణ.

ఔస్ బిన్ ఔస్ (రజి) కథనం: ప్రవక్త ప్రవచనం, "జుమారోజు స్నానం చేయించి, తాను కూడా స్నానం చేసి, ఉదయాన్నే ప్రారంభ సమయంలో మస్జిద్ కు వాహనంపై రాకుండా నడచి వచ్చి, ఇమాముకు దగ్గరగా కూర్చొని శ్రద్ధగా ఖుత్బా విని ఎటువంటి చెడుపని చేయకుండా ఉంటే, అతని ప్రతి అడుగుకు బదులు సంవత్సరమంతా ఉపవాసాలు మరియు రాత్రంతా ఆరాధనలు చేసినంత పుణ్యం లభిస్తుంది." (తిర్మిజి', అబూ దావూద్, నసాయి)

దైవప్రవక్త ప్రవచనంలో గుసుల్ చేయించమని ఉంది, అనగా తన భార్యతో సంభోగించడం దీని వివరణ అహ్మద్ గారు ఇలా తెలియజేశారు; మరియు ఇందులో ఉన్నటువంటి వివేకాత్మకమైన విషయాన్ని కూడా తెలియపరిచారు, సంభోగం వలన మనిషి మనసుకు ప్రశాంతత లభిస్తుంది దాని వలన ఒక నమాజికి నమాజులో ఉపశమనం లభిస్తుంది.

మరొక వివరణ ఏమిటంటే తలను శుభ్రంగా కడగడం, తలంటి స్నానం చేయడం ఎందుకంటే మామూలుగా మనం తలకు నూనె రాస్తాము అందువలన గుసూల్ స్నానం చేసే ముందు తలను శుభ్రంగా కడగమని ఆజ్ఞాపించబడింది.

జుమా నమాజ్ కొరకు త్వరగా మస్జిద్ చేరుకోవడానికి గొప్ప ప్రాధాన్యత ఉంది. అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త ఈ విధంగా ప్రవచించారు: ఎవరయితే శుక్రవారం రోజు లైంగిక అశుద్ధావస్థ - నుండి పరిశుద్ధత పొందటానికి చేస్తున్నంత చక్కగా 'గుస్ల్' (స్నానం) చేసి జుమానమాజ్ చేయటానికి త్వరగా వెళతాడో అతను ఒక ఒంటెను బలి ఇచ్చినట్లుగా పరిగణించబడతాడు. అతని తర్వాత రెండవ వేళలో (ఆ విధంగా స్నానం చేసి) వెళ్ళే వ్యక్తి ఒక ఆవును బలి ఇచ్చినట్లుగా భావింపబడతాడు. ఆ తర్వాత మూడో వేళలో వెళ్ళే వాడికి కొమ్ములు తిరిగిన పొట్టేలును బలి ఇచ్చినంత పుణ్యం లభిస్తుంది. ఇక నాల్గవ వేళలో వెళ్ళేవాడు ఒక కోడిని బలిచ్చినట్లుగా, ఐదవ వేళలో వెళ్ళేవాడు ఒక గ్రుడ్డును దానం చేసినట్లుగా పరిగణించబడతాడు. ఆ తర్వాత ఇమామ్ (ఖుత్బా ఇవ్వడానికి) బయలుదేరి రాగానే దైవదూతలు (హాజరు వేయటం ఆపి) ఖుత్బా వినటానికి మస్జిద్లోకి వచ్చేస్తారు(బుఖారీ-ముస్లిం)

6. జుమానమాజ్ యొక్క ప్రత్యేకతలలో మరొకటి ఏమిటంటే; నమాజ్ కొరకు మస్జిద్ వైపు రావాలి మరియు ఇమామ్ మెంబరుపై ఎక్కక మునుపే నఫిల్ నమాజులు ఆచరించాలి అది సూర్యుడు నడి నెత్తిపై నుండి వాలే సమయంలోనైనా సరే అనివార్యం (మక్రూహ్) కాదు దీని ఆధారం ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి హదీసు ద్వారా మనకు అర్థమవుతుంది, ఇప్పడే మనం దాన్ని చదివి ఉన్నాము "అతని అదృష్టంలో ఎంత నమాజ్ అయితే ఉందో దాన్ని ఆచరించాలి" ఇది ఇమామ్ షాఫయి (ర) గారి మాట మరియు ఇమామ్ ఇబ్నే తైమియా (ర)గారు కూడా ఇలానే అన్నారు.

8. జుమా నమాజ్ యొక్క సున్నతులలో ఒకటేమిటంటే ఖుత్బా సమయంలో మౌనంగా ఉండాలి ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు తెలియజేశారు; శుక్రవారం రోజు ఇమామ్ జుమా ప్రసంగం చేస్తున్నప్పుడు, మీరు గనక మీ (ప్రక్కన కూర్చున్న) సహచరునితో 'నిశ్శబ్దంగా' ఉండు అని అంటే మీరొక పనికిమాలిన పనికి పాల్పడినవారవుతారు.'(బుఖారి- ముస్లిం)

9. జుమా నమాజు యొక్క మరో ప్రత్యేకత ఏమిటంటే; ఆ రెండు రకాతులలో సూరె జుమా మరియు సూరె మునాఫిఖూన్ లేక సురె ఆలా మరియు సూరె గాషియా పటించాలి ఎందుకంటే ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు ఈ సూరాలను జుమా నమాజులో చదివేవారు ఇమామ్ ఇబ్నే ఖయ్యిం (ర) గారు జుమా రోజున ఈ రెండు సూరాలు పటించడం వెనుక ఉన్న వివేకాన్ని తెలియపరుస్తూ ఇలా అన్నారు; ఈ సూర జుమా నమాజ్ కొరకు త్వరపడడానికి మరియు దాని కొరకు వచ్చే అడ్డంకులు తొలగించుకోవడానికి మరియు అతి ఎక్కువగా అల్లాహ్ ను స్మరించడం యొక్క ఆదేశాన్ని కలిగి ఉంది, దీని వలన ప్రజలకు ఇహపరాల సాఫల్యం లభిస్తుంది మరియు అల్లాహ్ స్మరణను మరవడం ద్వారా ఇహపరాల జీవితం వినాశనానికి లోనవుతుంది, రెండవ రకాతులో మునాఫిఖూన్ పటించబడుతుంది దీనికి గల కారణం ఏమిటంటే ఉమ్మతును దీని వలన కలిగే వినాశనం నుంచి హెచ్చరించడానికి మరియు ప్రజల యొక్క సిరిసంపదలు వారిని జుమా ఆరాధన నుంచి ఏమరపాటుకు లోను కాకుండా చేయడానికి ఒకవేళ ప్రజలు అలా చేస్తే వారు తప్పకుండా నష్టానికి లోనవుతారు. మరియు అదే విధంగా ఈ సురా పఠించడానికి గల కారణం ప్రజలను దానధర్మాలు చేయడం కొరకు ప్రేరేపించడం, మరియు అకస్మాత్తుగా వచ్చేటువంటి ఆ మరణం గురించి అవగాహన కలుగచేయడం, ఆమరణ సమయంలో ప్రజలు కొంత సమయం కావాలని కోరుకుంటారు కానీ వారి ఆ కోరిక అస్సలు నెరవేరదు.

10. జుమానమాజ్ యొక్క ప్రత్యేకతలలో ఒకటి ఏమిటంటే ఎవరైతే దీనిని విడిచిపెడతారో వారి కొరకు హెచ్చరిక ఉంది. అబూ జాద్ జమ్రి (రజి) కథనం ప్రకారం

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు తెలియజేశారు; ఏ వ్యక్తి అయితే ఏ కారణం లేకుండా మామూలుగా భావించి మూడు జుమా నమాజులను విడిచిపెడతాడో అల్లాహ్ అతని హృదయంపై (మొహర్) సీలు వేస్తాడు.(అహ్మద్)

11. జుమానమాజ్ యొక్క మరో ప్రత్యేకత ఏమిటంటే; ఎవరైతే ప్రజల మెడలపై నుండి గెంతుతారో మరియు అనవసరమైన కార్యాలకు పాల్పడతారో వారు ఘోరంగా నష్టానికి లోనవుతారు అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) కథనం ప్రకారం ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా తెలియజేశారు; ఎవరైతే వ్యర్థమైన పనికి పాల్పడ్డారో లేక ప్రజల మెడలపై నుంచి గెంతారో అలాంటి వారికి జుమాపుణ్యఫలం లభించదు వారికి జోహర్ నమాజ్ పుణ్యం మాత్రమే లభిస్తుంది.(అబూ దావుద్)

కావున ఎవరైతే జుమా నమాజుకి వస్తారో వారు దాని గొప్పదనాన్ని తప్పక తెలుసుకోవాలి, ఎందుకంటే ఇది అల్లాహ్ యొక్క గొప్ప సూచనల లోనిది, ఇమామ్ ప్రసంగించేటప్పుడు మనిషి తన అవయవాల పట్ల జాగ్రత్త వహించాలి, అనవసరంగా కుదపరాదు అనగా రాళ్లతో పుల్లలతో ఆడుకోవడం లేక నేలపై గీతలు గీయడం లేక మిస్వాక్ చేయడం ఇలాంటి పనులకు దూరంగా ఉండాలి. ఇది జుమా యొక్క మర్యాదలలో ఒకటి మరియు అదే విధంగా మౌనం వహించడం కూడా జుమాయొక్క మర్యాదలలోనిదే ఇలా చేయకుంటే జుమాయొక్క పుణ్య ఫలం లో కొరత ఏర్పడుతుంది లేక పూర్తి పుణ్యఫలాన్ని కోల్పోయిన వారమవుతాం మరియు జుమాజోహర్ గా మారుతుంది ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా తెలియజేశారు; "మీరు ప్రసంగ సమయంలో మీ తోటి వ్యక్తితో నిశ్శబ్దంగా ఉండండి అని చెప్పడం కూడా వ్యర్థ మైన పనికి పాల్పడినట్లే".

12. జుమా నమాజ్ యొక్క మరొక ప్రత్యేకత ఏమిటంటే జుమా నమాజు తర్వాత నాలుగు రకాతులు నమాజ్ చదవడం (ముస్తహబ్) అనగా అభిలషణీయం. అబూ హురైరా (రజి) కథనం ప్రకారం ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు

తెలియజేశారు; ఏ వ్యక్తి అయితే జుమానమాజు చదువుతాడో అతను దాని తర్వాత నాలుగు రకాతుల నఫిల్ నమాజ్ చదవాలి.(ముస్లిం)

13. జుమానమాజు యొక్క మరొక ప్రత్యేకత ఏమిటంటే ఇమామ్ ఇబ్నే ఖయ్యిం (ర) తెలియచేశారు; జుమా నమాజుకు ఇతర నమాజుల కంటే గొప్ప ప్రత్యేకత ఉంది, అదేమిటంటే ఇందులో ప్రజలు ప్రత్యేకంగా పెద్ద సంఖ్యలో సమావేశం అవుతారు, ఒక ప్రశాంత వాతావరణం నెలకొంటుంది, ఆ సమయంలో ఖురాన్ పారాయణం బిగ్గరగా చేయరాదు, ఇలాంటి ఎన్నో షరతులు ఇందులో ఉన్నాయి. (జాదుల్ మఆద్)

ఓ అల్లాహ్ దాసులారా! ఇవి జుమా నమాజుకి సంబంధించి కొన్ని ప్రత్యేకతలు వీటి ద్వారానే ఇతర నమాజుల కంటే ఈ జుమా నమాజ్ కు ప్రాముఖ్యత లభించింది, మరియు అల్లాహ్ దగ్గర ఇది గొప్ప ప్రాధాన్యత కలది, కనుక మనం తప్పకుండా వీటిపై ఆచరించాలి, మరియు ఈ ఆచరణకై అల్లాహ్ యొక్క సహాయాన్ని కోరుతూ ఉండాలి, మరియు అల్లాహ్ తో ఈ ఆచరణల పుణ్యఫలాన్ని ఆశించాలి.

అల్లాహ్ ఖురాన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్షింప చేయుగాక ,ఆయన వివేకం తో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే భాగ్యం ప్రసాదించుగాక ,అల్లాహ్ మానందరిని క్షమించుగాక,మీరు కూడా అల్లాహ్ ను క్షమాపణ వేడుకోండి నిశ్చయంగా ఆయన (తౌబా) పశ్చాత్తాపం చెందే వారిని తప్పక మన్నిస్తాడు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత

ఈ విషయాన్ని కూడా తెలుసుకోండి! అల్లాహ్ మీపై కారుణించుగాక అల్లాహ్ మీకు ఒక పెద్ద ఆచరణ కై అజ్ఞాపించి ఉన్నాడాని మీరు గుర్తుపెట్టుకోండి మరియు దైవదూతలకు కూడా ఇదే ఆజ్ఞాపించాడు అల్లాహ్ ఇలా అన్నాడు:

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

(నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.) (అల్ అహ్ జాబ్:56)

ఓ అల్లాహ్! నీ దాసుడు మరియు నీప్రవక్త అయిన ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) పై నీకారున్యాన్ని అవతరింపచేయి ఆయన ఖలీఫాలు,తాబయీనులను పూర్తి చిత్తశుద్ధి తో అనుసరించే వారిని ఇష్టపడు ప్రేమించు.ఓ అల్లాహ్ ఇస్లాం ముస్లింలకు గౌరవ మర్యాదలు ప్రసాదించు షిర్క్ ,ముష్రిక్ లను అవమాన బరుచు నీవు నీ ధర్మం అయిన ఇస్లాం కు శత్రువులు ఎవరైతే ఉన్నారో వారిని సర్వ నాశనం చేయి మరియు ఏకేశ్వరోపశకులకు నీ సహాయాన్ని అందించు.

سُبۡحَٰنَ رَبِّكَ رَبِّ ٱلۡعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلۡمُرۡسَلِينَ وَٱلۡحَمۡدُ لِلَّهِ رَبِّ ٱلۡعَٰلَمِينَ

అంశము: మొహర్రం నెల మరియు ఆషూరా ఉపవాసం గొప్పతనం

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

ఓ ముస్లిం లారా! అల్లాహ్ దైవభీతి కలిగి ఉండండి మరియు ఆయనకు విధేయత చూపండి అవిధేయత నుండి జాగ్రత్త వహించండి మరియు తెలుసుకోండి' అల్లాహ్ కొన్నింటిపై కొన్నింటికి ప్రాధాన్యతను ప్రసాదించాడు. ఉదాహరణకు ఆయన కొన్ని సమయాలను ఎంచుకున్నాడు. వాటికి ఇతర సమయాల పై ప్రాధాన్యతను ఆధిక్యతను ప్రసాదించాడు, ఈ సమయాలలో మొహర్రం నెల కూడా ఉంది. ఇది ఎంతో ఉన్నతమైన నెల మరియు ఇది హిజ్రీ సంవత్సరం యొక్క మొదటి నెల అలాగే గౌరవప్రదమైన నెలలలో ఇది కూడా ఒకటి అల్లాహ్ దీని గురించి ఇలా సెలవిస్తున్నాడు:

﴿ إِنَّ عِدَّةَ ٱلشُّهُورِ عِندَ ٱللَّهِ ٱثۡنَا عَشَرَ شَهۡرٗا فِي كِتَٰبِ ٱللَّهِ يَوۡمَ خَلَقَ ٱلسَّمَٰوَٰتِ وَٱلۡأَرۡضَ مِنۡهَآ أَرۡبَعَةٌ حُرُمٞۚ ذَٰلِكَ ٱلدِّينُ ٱلۡقَيِّمُۚ فَلَا تَظۡلِمُواْ فِيهِنَّ أَنفُسَكُمۡۚ ﴾

(నిశ్చయంగా నెలల సంఖ్య అల్లాహ్ దగ్గర – అల్లాహ్ గ్రంథంలో పన్నెండు మాత్రమే. ఆయన ఆకాశాలను, భూమిని సృష్టించిన రోజునుంచీ (ఈ లెక్క ఇలాగే సాగుతున్నది). వాటిలో నాలుగు మాసాలు నిషిద్ధమైనవి (గౌరవప్రదమైనవి.) ఇదే

సరైన ధర్మం. కాబట్టి ఈ మాసాలలో మీకు మీరు అన్యాయం చేసుకోకండి.) (అల్ తౌబా:36)

(మీరు ఈ మాసాలలో మీపై అన్యాయం చేసుకోకండి) అనగా ఈ గౌరవప్రదమైన నెలలలో అని అర్థం ఎందుకంటే వీటిలో చెడు మరియు అవిధేయతల పాపం పెరుగుతుంది.

(మీరు ఈ మాసాలలో మీపై అన్యాయం చేసుకోకండి) ఈ వాక్యం యొక్క వివరణలో ఇబ్నే అబ్బాస్ (రజి) ఈ విధంగా తెలియజేశారు; అల్లాహ్ దౌర్జన్యాన్ని, అన్యాయాన్ని సంవత్సరపు పన్నెండు మాసాల్లోనూ నిషేధించాడు, మరియు ముఖ్యంగా అందులో నాలుగు మాసాలను వాటిలో ప్రత్యేకంగా ఖరారు చేశాడు. ఎందుకంటే ఇందులో చేసేటువంటి పాపకార్యాలు మరియు అవిధేయత యొక్క పాపం పెరుగుతుంది మరియు అదేవిధంగా సత్కార్యాలు, సదాచరణల పుణ్యం కూడా ఎన్నో రెట్లు పెరుగుతుంది.

అదేవిధంగా (మీరు ఈ మాసాలలో మీపై అన్యాయం చేసుకోకండి) ఈ వాక్యం యొక్క వివరణలో ఖతాదా (ర) ఇలా తెలియజేశారు; ఈ పవిత్రమైన మాసాలలో చేసేటువంటి దౌర్జన్యపు పాపం యొక్క తీవ్రత ఇతర నెలల్లో చేసేటువంటి పాపం యొక్క తీవ్రత కంటే అతి ఎక్కువగా ఉంటుంది. ఇంకా ఇలా అన్నారు అల్లాహ్ తన సృష్టిలో నుండి కొందరిని ఎన్నుకున్నాడు దైవదూతలలో కొందరిని దైవ సందేశారులుగా, మరియు మానవులలో నుండి కొందరిని ప్రవక్తలుగా ఎన్నుకున్నాడు. అదేవిధంగా ఈ భూమండలంపై ఉన్న మస్జీద్ లలో నుండి కొన్నింటిని ఎన్నుకున్నాడు, మాసాలలోనుండి రమజాన్ మాసంతో పాటు నాలుగు గౌరవప్రదమైన నెలలను కూడా ఎన్నుకున్నాడు, రోజులలో నుండి శుక్రవారంను, రాత్రులలో లైలతుల్ ఖద్ర్ రాత్రిని ఎన్నుకున్నాడు. కాబట్టి అల్లాహ్ వేటినైతే గొప్పదిగా భావించాడో మనం కూడా తప్పక వాటిని గొప్పదిగా భావించాలి.

అబూబకర్ (రజి) కథనం ప్రకారం ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు ఇలా తెలియచేశారు: సంవత్సరం 12 నెలలు కలిగి ఉంది. వీటిలో నాలుగు నిషిద్ధ మాసాలు ఉన్నాయి వాటిలో నుండి మూడు ఒకదాని తరువాత మరొకటి వస్తాయి. అవి జిల్ ఖాయిదా, జిల్ హిజ్జా మరియు మొహర్రం కాగా నాలుగవది జమాదిస్సానీ మరియు షాబాన్ మాసాల మధ్య వచ్చే రజబ్ నెల"(బుఖారి, ముస్లిం)

ముహర్రం మాసానికి ఈ పేరు ఎందుకంటే; ఇది పవిత్రమైన మాసం, దాని పవిత్రత మరియు గొప్పతనాన్ని నొక్కి చెబుతుంది.

రజబ్ ముజిర్ నెల అని పిలవడానికి గల కారణం ఏమిటంటే; ముజిర్ సంతతి వారు ఈ నెలను తన స్థానం నుంచి తరలించేవారు కాదు కానీ కొందరు అరబ్బు తెగలవారు ఈ నిషిద్ధ మాసాలను వాటి సమయాల్లో కాకుండా వారికి అనుకూలంగా మార్చుకునే వారు "ఈ ప్రక్రియను అల్ నసీ అని పిలుస్తారు."

అల్లాహ్ తఆల ఈ మాసాలకు ఎంతో ఔన్నత్యాన్ని, గొప్పదనాన్ని ప్రసాదించాడు. కనుక మనం వీటిని గుర్తించి ఈ మాసాలలో వారించబడిన విషయాలకు దూరంగా ఉండాలి. ఉదాహరణకు ఈ మాసాలలో యుద్ధాలు చేయడం నిషేధించబడింది మరియు పాపకార్యాలకు దూరంగా ఉండమని వారించబడింది.

ఓ ముస్లిం లారా! మొహర్రం నెలలో అత్యధికంగా నఫీల్ ఉపవాసాలు పాటించడం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. అబూ హురైరా (రజి) కథనం ప్రకారం ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా బోధించారు రంజాన్ ఉపవాసాల తర్వాత అన్నింటికన్నా శ్రేష్టమైన ఉపవాసాలు అల్లాహ్ మాసము అయిన మొహర్రం నెల ఉపవాసాలు.(ముస్లిం)

ఓ విశ్వాసులారా! ఈ సృష్టిలో అల్లాహ్ యొక్క రుబూబియత్ యొక్క రుజువు ఏమిటంటే ఆయన కొన్ని దినాలను ఎన్నుకున్నాడు, ఇందులో చేయబడేటువంటి ఆరాధనలకు ఇతర దినాలలో చేసే ఆరాధనలపై ప్రాధాన్యతను ప్రసాదించాడు

అందులోనుండి ఆషూరా దినము (మొహర్రం నెల 10వ తారీకు) కూడా ఉంది. ఇస్లామియా క్యాలెండర్ ప్రకారం హిజ్రీ సంవత్సరం యొక్క 10వ రోజు, ఈరోజుకు గల గొప్పదనానికి ఒక ఆసక్తి కరమైన నేపథ్యం కూడా ఉంది, అదేమిటంటే అల్లాహ్ తన ప్రవక్త అయినటువంటి మూసా అలైహిస్సలాం మరియు ఆయన సమాజానికి ముక్తి కలిగించి ఫిర్‌ఔన్ మరియు అతని జాతిని సముద్రంలో ముంచి వేశాడు. ఈ కారణంగా మూసా అలైహిస్సలాం వారు అల్లాహ్ కు కృతజ్ఞతతో మొహర్రం నెల పదవ తారీకున ఉపవాసాన్ని పాటించేవారు ఆతరువాత గ్రంథవహులు అనగా (యూదులు మరియు నస్రానీలు) కూడా ఈ ఉపవాసం పాటించేవారు అలాగే అజ్ఞాన కాలపు అరబ్ జాతుల వారు కూడా ఉపవాసం పాటించేవారు వీరు గ్రంథవహులు కాదు విగ్రహారాధకులు. కాబట్టి ఖురేష్ జాతి వారు కూడా ఈ ఉపవాసాన్ని పాటించేవారు ఎప్పుడైతే మహా ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు హిజ్రత్ చేసి మదీనా వచ్చారో అక్కడి యూదులను ఉపవాసం పాటించడం చూసి మీరెందుకు ఈదినం నాడు ఉపవాసం పాటిస్తారు? అని ప్రశ్నించారు. వారు ఆయనతో ఈరోజు ఎంతో విశిష్టమైనది ఈ రోజే అల్లాహ్ మూసా ప్రవక్తకు మరియు ఆయన సహచరులకు ఫిరోన్ నుండి ముక్తిని ప్రసాదించాడు. అందుకే' మూసా అలైహిస్సలాం అల్లాహ్ కు కృతజ్ఞతలు తెలిపేందుకు ఈరోజు ఉపవాసం ఉండేవారు. అందుకే మేము కూడా ఈరోజు ఉపవాసం పాటిస్తున్నాము అని అన్నారు. ఇది విని దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా సెలవిచ్చారు: మూసా అలైహిస్సలాం కు మీకన్నా మేము దగ్గర వాళ్ళము." ఆ తర్వాత దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు స్వయంగా తాను కూడా ఈరోజు ఉపవాసం ఉండేవారు మరియు తన సహచరులకు కూడా దీని గురించి ఆదేశించేవారు.(బుఖారి, ముస్లిం)

అంతేకాదు యూదులు ఆ రోజున తమ స్త్రీలకు ఆభరణాలు మరియు అందమైన దుస్తులు ధరింపజేసి వారిని అలంకరించేవారు. (ముస్లిం)

అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (రజి) ఇలా తెలియజేశారు: యూదులు మరియు నస్రానీలు ఆషూరా దినాన్ని గౌరవించేవారు.(ముస్లిం)

ఆయిషా (రజి) ఇలా తెలియజేశారు: అజ్ఞాన కాలంలో ఖురైషులు ఆషూరా దినం నాడు ఉపవాసం వుండేవారు. దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) కూడా ఆ రోజు ఉపవాసం వుండేవారు. ఆ తరువాత ఆయన మదీనా కు విచ్చేసిన తర్వాత కూడా ఆ రోజు ఉపవాసం పాటించేవారు మరియు తన సహచరులకు కూడా దీని గురించి ఆదేశించేవారు. ఆ తర్వాత రమజాన్ మాసపు ఉపవాసాలు ఫర్జ్ అయ్యాయి. దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) (ఆషూరా దినపు ఉపవాసం) నిర్ణయాన్ని ప్రజలపై వదిలేస్తూ ఇలా సెలవిచ్చారు: మీలో ఇష్టమైవారు ఆ రోజు ఉపవాసం వుండవచ్చు ఇష్టంలేని వారు త్యజించ వచ్చు."(బుఖారి, ముస్లిం)

ఆయిషా (రజి) ఇలా తెలియజేశారు: ఇదే రోజున ఖురైషులు కాబా గృహం మీద (ఘిలాఫ్) నల్లటి వస్త్రాన్ని ధరింప చేసేవారు. (బుఖారి)

ఎప్పుడైతే అల్లాహ్ తఆల రంజాన్ ఉపవాసాలను విధిగావించాడో అప్పుడు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు ఇలా అన్నారు: మీలో ఇష్టమైనవారు ఆ రోజు ఉపవాసం ఉండవచ్చు ఇష్టం లేనివారు త్యగించవచ్చు. అనగా ఈ ఆషూరా ఉపవాసం రంజాన్ ఉపవాసాల మాదిరిగా విధి కాదు కేవలం ఇది అభిలాష నియమైనది. కాబట్టి ఉపవాసం పాటించిన వారు తప్పకుండా గొప్ప పుణ్యఫలాన్ని పొందుతారు.

ఒక వ్యక్తి ప్రవక్త వారిని ఈ విధంగా ప్రశ్నించాడు. మీరు ఏ విధంగా ఉపవాసాలు పాటిస్తారు? అప్పుడు ప్రవక్త వారు ఇలా అన్నారు "ప్రతి నెలలో మూడు రోజులు మరియు రంజాన్ నెల ఉపవాసాలు ఇవి ఎల్లప్పుడూ ఉపవాసం ఉండటంతో సమానం, అరఫా ఉపవాసం గురించి నాకు అల్లాహ్ పై నమ్మకం ఉంది. దీని ద్వారా గతించిన ఒక సంవత్సరం మరియు రాబోయే ఒక సంవత్సరం యొక్క పాప

క్షమాపణ కలుగుతుంది. మరియు ఈ విషయంలో కూడా అల్లాహ్ పై నాకు నమ్మకం ఉంది. ఆషూరా ఉపవాసం వలన గతించిన ఒక సంవత్సరం యొక్క పాప క్షమాపణ కలుగుతుంది.(ముస్లిం)

అయితే గతించిన ఒక సంవత్సరంలో మనిషి ద్వారా జరిగినటువంటి చిన్న చిన్న పాపాలను ఆ రోజు ఉపవాసం పాటించడం ద్వారా అల్లాహ్ క్షమిస్తాడు. ఇది అల్లాహ్ యొక్క అపారమైన కారుణ్యము, ఆయన ఒకరోజు ఉపవాసం ద్వారా ఒక సంవత్సరం యొక్క పాపాలను క్షమిస్తున్నాడు. ఇక పెద్ద పాపాల విషయానికొస్తే ఇది కేవలం స్వచ్ఛమైన పశ్చాత్తాపం ద్వారా మాత్రమే క్షమించబడతాయి, అల్లాహ్ ఎంతో గొప్పవాడు మరియు కరుణామయుడు.

ఓ ముస్లిం లారా! ఆషూరా ఉపవాసం యొక్క ఔన్నత్యం ఏమిటంటే; మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు ఈ ఉపవాసం గురించి చాలా జాగ్రత్త వహించేవారు. అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (రజి) గారు ఇలా తెలియజేశారు నేను మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారిని, ఆషూరా ఉపవాసము మరియు రంజాన్ మాసం యొక్క ఉపవాసాలు పాటించినంతగా ఇతర ఉపవాసాలు పాటించడాన్ని నేను చూడలేదు. (బుఖారి)

సలఫె స్వాలిహీన్ యొక్క ఒక సమూహం దీని ఘనతను కోల్పోకుండా ఉండటానికి ప్రయాణంలో కూడా అషురాలో ఉపవాసం ఉండేవారు,

ఇబ్న్ రజబ్ (ర) ఇలా అన్నారు: ఇబ్నే అబ్బాస్, అబూ ఇస్ హాఖ్, జోహ్రీ, లాంటి సలఫ్ యొక్క ఒక జమాత్ ప్రయాణంలో కూడా ఆషూరా ఉపవాసాన్ని పాటించేవారు.

జోహ్రీ (ర) ఇలా అనే వారు: రంజాన్ లో విడిచిపెట్టబడిన ఉపవాసాలు ఇతర దినాలలో (ఖజా) ద్వారా తిరిగి పాటించవచ్చు కానీ ఆషూరా పుణ్యఫలాన్ని విడిచిపెడితే మాత్రం దానిని (ఖజా) చేయడం కుదరదు. (బైహఖీ)

ఇమామ్ అహ్మద్ బిన్ హంబల్ (ర) గారు ప్రయాణంలో కూడా ఆషూరా ఉపవాసం పాటించవచ్చు అనే విషయాన్ని స్పష్టపరిచారు.

సహాబాలు తమ పిల్లలకు ఉపవాసాన్ని అలవాటు చేయడానికి గాను ఈ ఆషూరా ఉపవాసాన్ని పెట్టించేవారు. రబీ బిన్తె ముఅవ్విజ్ (రజి) కథనం: ధైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) మదీనా చుట్టుప్రక్కల నివసించే బస్తీలలో "ఆషూరా దినం నాడు ఉపవాసం వుండండి" అన్న సందేశాన్ని పంపించారు. ఈ మేరకు, స్వయంగా మేము కూడా ఆ రోజు ఉపవాసం వుండేవాళ్ళం మరియు మా చిన్న పిల్లల చేత కూడా ఉపవాసం పాటింపజేసేవాళ్ళం. ఒకవేళ పిల్లలు భోజనం కోసం అల్లరి చేస్తే మేము వారికి ఇఫ్తార్ సమయం వరకు కాలం వెళ్ళబుచ్చటానికి ఆటబొమ్మలను ఇచ్చి శాంతింపజేసేవాళ్ళం.(బుఖారి ముస్లిం)

అల్లాహ్ దాసులారా! ఆషూరా ఉపవాసం యొక్క సున్నత్ విధానం ఏమిటంటే దానితోపాటు నెల 9వ తేదీన ఉపవాసం కూడా ఉండాలి. దీని ఆధారం హదీసులో ఇలా ఉంది మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు ఇలా అన్నారు: ఒకవేళ నేను వచ్చే సంవత్సరం కూడా జీవించి ఉంటే' నేను 10 వ తేదీతో పాటు 9వ తేదిన కూడా ఉపవాసం ఉంటాను, కానీ తదుపరి సంవత్సరం ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు లేరు.(ముస్లిం)

ఓ ప్రజలారా! 10వ తేదీతో పాటు 9వ తేదీ ఉపవాసం ఉండడానికి గల కారణం ఏమిటంటే ముస్లింలు యూదులకు వ్యతిరేకంగా వ్యవహరించమని ఆదేశించబడింది. యూదులు పదవ తేదీన ఉపవాసం పాటిస్తారు కావున ప్రవక్త వారు దీనిని ఇష్టపడలేదు కాబట్టి ఈ సారూప్యతను తొలగించడానికి మహాప్రవక్త (సల్లలాహు అలైహి వసల్లం) వారు 10వ తేదీతో పాటు తొమ్మిదవ తేదీన ఉపవాసం ఉండమని మార్గ నిర్దేశం చేశారు. ఇది ఇస్లాం యొక్క ప్రత్యేకత లలో ఒకటి

ఒకవేళ ఎవరైనా కేవలం పదవ తేదీన ఉపవాసం పాటించాలా? అని ప్రశ్నిస్తే దానికి సమాధానం, "అవును" కానీ ఉత్తమం ఏమిటంటే 10వ తేదీతో పాటు దాని కంటే ఒకరోజు ముందు కూడా ఉపవాసం ఉండాలి. ఇది ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి ద్వారా వెలువడినటువంటి సాంప్రదాయము.

అల్లాహ్ ఖుర్ఆన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్షింప చేయుగాక ,ఆయన వివేకం తో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే భాగ్యం ప్రసాదించుగాక ,అల్లాహ్ మనందరిని క్షమించుగాక, మీరు కూడా అల్లాహ్ ను క్షమాపణ వేడుకోండి నిశ్చయంగా ఆయన (తౌబా) పశ్చాత్తాపం చెందే వారిని తప్పక మన్నిస్తాడు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత

ఓ ముస్లిం లారా! అల్లాహ్ తఆల తన గొప్ప వివేకంతో ఈ రాత్రి పగటిని తయారు చేశాడు. అదేమిటంటే సదాచరణ చేసేవారు ఎవరు? అని పరీక్షించడానికి.

అల్లాహ్ ఈ విధంగా సెలవిస్తున్నాడు:

﴿ وَهُوَ ٱلَّذِى جَعَلَ ٱلَّيۡلَ وَٱلنَّهَارَ خِلۡفَةً لِّمَنۡ أَرَادَ أَن يَذَّكَّرَ أَوۡ أَرَادَ شُكُورًا ﴿٦٢﴾ ﴾

(ఆయనే రేయింబవళ్ళను ఒకదాని వెనుక ఒకటి వచ్చేలా చేశాడు. ఇదంతా గుణపాఠం నేర్చుకునే వాని కోసం, లేదా కృతజ్ఞతాపూర్వకంగా మసలుకోదలచిన వాని కోసం చేయబడింది.) (అల్ ఫుర్ఖాన్:62)

మరొకచోట ఇలా అంటున్నాడు:

﴿ ٱلَّذِى خَلَقَ ٱلۡمَوۡتَ وَٱلۡحَيَوٰةَ لِيَبۡلُوَكُمۡ أَيُّكُمۡ أَحۡسَنُ عَمَلًا ﴾

(మీలో మంచి పనులు చేసేవారెవరో పరీక్షించే నిమిత్తం ఆయన చావుబతుకులను సృజించాడు.) (అల్ ముల్క్:2)

అబూ బరజ అస్లమీ (రజి) కథనం ప్రకారం మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు ఇలా తెలియజేశారు: తీర్పుదినం రోజున ఐదు విషయాల గురించి విచారించనంత వరకు మానవుని పాదాలు కదల లేవు. అతని వయస్సు ఎక్కడ ఖర్చు చేశాడు, జ్ఞానం గురించి విద్య నేర్చుకుని ఆచరించాడా లేదా, అతని ధనం గురించి దానిని ఎక్కడి నుంచి సంపాదించాడు మరియు ఎక్కడ ఖర్చు చేశాడు, మరియు అతని యవ్వనం గురించి దాన్ని ఎక్కడ ఖర్చు చేశాడు. (తిర్మీజి)

ఓ విశ్వాసులారా! ఈ రోజుల్లో మనం గత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతున్నాము కాబట్టి ఎవరైనా గత సంవత్సరం (తమ లెక్కల పత్రంలో) మనం ఏ సత్కార్యాన్ని నమోదు చేసామో ఎవరైనా నాకు చెప్పగలరా? మరియు కొత్త సంవత్సరంలో మేము ఏ చర్యలను స్వాగతించబోతున్నాం? సంవత్సరాలు చాలా వేగంగా గడిచిపోతున్నాయి, ఈ సంవత్సరం చూడండి, ఇలా గడిచిపోయింది. ఒక రోజు ఒక గంట గడిచిపోయినట్లుగా గడిచింది, కాబట్టి మన గురించి మనం పరిగణనలోకి తీసుకోవాలి, ఈ సంవత్సరంలో స్వర్గం పొందడం కొరకు మరియు నరకం నుండి ముక్తి పొందడానికి ఎం చేసుకున్నాము? దేవునికి విధేయత చూపడంలో మనం ఎంత చురుకుదనం చూపించాం? గడిచిన పూర్తి సంవత్సరంలో ఎన్ని నఫీల్ నమాజులు చదివాము? ఎన్ని నఫీల్ ఉపవాసాలు పాటించాము? ఎన్ని దానధర్మాలు చేశాము? ఎంత సమయాన్ని అల్లాహ్ మార్గంలో గడిపాము? ఎన్నిసార్లు మొదటి సమయంలో మస్జిద్ కి వెళ్ళాము? ఎన్నిసార్లు మనల్ని మనం పాపాల నుండి కాపాడు కొన్నాము? అల్లాహ్ నిషేధించబడిన విషయాలను చూడటం నుండి మన కంటిని ఎంతవరకు రక్షించుకున్నాం? మన నాలుకను ఎంతవరకు అదుపులో ఉంచుకున్నాము? మనం మన హృదయాలను కుళ్ళు కుతంత్రాల నుండి

ఈర్ష్యద్వేషాల నుండి పరిశుభ్రపరచుకున్నామా? మనం మన బంధుమిత్రులతో, ఇరుగుపొరుగుతో మన బంధుత్వాన్ని మెరుగుపరుచుకున్నామా? ఇంట్లో ఉన్నటువంటి స్త్రీలకు ఎన్నిసార్లు పరదా గురించి బోధించాము? ఒకసారి ఆలోచించండి!

ఓ ప్రజలారా! ఒక సంవత్సరం గడిచిపోయి మరొక సంవత్సరం ప్రారంభంలో మూడు విషయాలు తప్పనిసరిగా తెలుసుకోవాలి:

మొదటిది: తనకు జీవితంలో మరో అవకాశం ఇచ్చినందుకు అల్లాహ్ కు ధన్యవాదాలు.

రెండవది: మునుపటి నెల మరియు సంవత్సరం వెలుగులో స్వీయ పరిశీలన.

మూడవది: మిగిలిన రోజులలో మనల్ని మనం ఎలా సంస్కరించుకోవాలి.

ఉమర్ (రజి) గారు ఇలా అన్నారు: మీ లెక్క తీసుకోబడక ముందే మీ లెక్క చూసుకోండి, మీకు మీరే మీ కర్మలను తూకం వేసుకోండి, దీని ద్వారా మీ లెక్క సులభతరం అవుతుంది, మరియు తీసుకోబోయేటువంటి ఆ పెద్ద లెక్క కొరకు మిమ్మల్ని మీరు సిద్ధం చేసుకోండి. ఓ ముస్లింలారా! మృత్యువు జీవితాన్ని ఢీకొట్టకముందే మీ పగలు మరియు రాత్రిని మంచి పనులతో నింపుకోండి.

మరియు ఇది కూడా తెలుసుకోండి అల్లాహ్ ఆయనపై తన కారుణ్యాన్ని కురిపించు గాక అల్లాహ్ మీకు ఒక గొప్ప విషయం గురించి తెలియచేశాడు అల్లాహ్ ఈ విధంగా ఆజ్ఞాపించాడు.

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

(నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.) (అల్ అహ్ జాబ్:56)

ఓ అల్లాహ్! నీ దాసుడు మరియు నీప్రవక్త అయిన ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) పై నీకారున్యాన్ని అవతరింపచేయి ఆయన ఖలీఫాలు,తాబయీనులను పూర్తి చిత్తశుద్ది తో అనుసరించే వారిని ఇష్టపడు ప్రేమించు.

ఓ అల్లాహ్! ఇస్లాం ముస్లింలకు గౌరవ మర్యాదలు ప్రసాదించు షిర్క్ ,ముష్రిక్ లను అవమాన బరుచు నీవు నీ ధర్మం అయిన ఇస్లాం కు శత్రువులు ఎవరైతే ఉన్నారో వారిని సర్వ నాశనం చేయి మరియు ఏకేశ్వరోపశకులకు నీ సహాయాన్ని అందించు.

سُبْحَٰنَ رَبِّكَ رَبِّ ٱلْعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلْمُرْسَلِينَ وَٱلْحَمْدُ لِلَّهِ رَبِّ ٱلْعَٰلَمِين

అంశము: జుమా రోజు ప్రత్యేకతలు మరియు గొప్పతనం

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

ఓ ముస్లింలారా! అల్లాహ్ యొక్క దైవభీతిని కలిగి ఉండండి ఎల్లవేళలా ఆయన భయాన్ని కలిగి ఉండండి మరియు తెలుసుకోండి అల్లాహ్ ఈ సృష్టి ప్రదాత ఆయన ఎవరికి కోరుతాడో ఉన్నత స్థానాలను ప్రసాదిస్తాడు వారు మనుషులైనా లేక ప్రదేశమైన లేక ఏదైనా సందర్భం అయినా లేక ఏదైనా ఆరాధన అయిన అది ఆయన వివేకంపై ఆధారపడి ఉంది. అల్లాహ్ ఈ విధంగా అంటున్నారు:

﴿ وَرَبُّكَ يَخۡلُقُ مَا يَشَآءُ وَيَخۡتَارُۗ ﴾

(నీ ప్రభువు తాను కోరిన దాన్ని సృష్టిస్తాడు, తాను కోరిన వారిని ఎంపిక చేసుకుంటాడు.) (అల్ ఖసస్:68)

అల్లాహ్ ప్రజలలో నుండి ప్రవక్తలను ఎన్నుకున్నాడు మరియు ఆ ప్రవక్తలలో ఐదుగురు ఉన్నతమైనటువంటి వారు ఇబ్రహీం, నూహ్, మూసా, ఈసా, ముహమ్మద్ (సల్లం) మరియు ఈ ఐదుగురిలో కూడా ఇద్దరినీ తన స్నేహితులుగా చేసుకున్నాడు వారు ఇబ్రహీం మరియు ముహమ్మద్ మరియు ఆ ఇద్దరిలో నుండి కూడా అల్లాహ్ మహా ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారిని ఎన్నుకున్నాడు కనుక ఈయన ప్రవక్తల అందరిలో గొప్పవాడు.

అదేవిధంగా ప్రదేశాలలో ఘనత కలిగినటువంటిది మక్కా అల్లాహ్ సమస్త భూమండలం నుండి మక్కాను పవిత్ర స్థలంగా ఎన్నుకున్నాడు దాని తర్వాత మదీనా ఈ రెండు మసీదులలో చదువుబడే నమాజుకు ఎన్నో రేట్ల పుణ్యఫలం లభిస్తుంది.

అదేవిధంగా సమయాలలో అల్లాహ్ జుమా రోజుని ఎన్నుకున్నాడు ఈ జుమా రోజులన్నింటికీ సర్దార్, అల్లాహ్ ఈ జుమాకు ఎన్నో ప్రాధాన్యతలను ప్రసాదించాడు కొన్ని కారణాల రీత్యా ఇతర దినాల కంటే జుమాకు ఎక్కువ ప్రాధాన్యత వొసగబడింది, వాటిలో కొన్ని మీకు తెలియజేయడం జరుగుతుంది.

1. ఆ రోజున పెద్ద పెద్ద సంఘటనలు సంభవించాయి. ఔస్ బిన్ ఔస్ రజి కథనం ప్రకారం ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా ప్రవచించారు; మీ రోజులలో అతి ఉన్నతమైనటువంటి రోజు జుమా రోజు, ఆరోజున ఆదం అలైహి స్సలాం పుట్టించబడ్డారు మరియు అదే రోజున ఆయన మరణించారు మరియు అదే రోజున శంఖం పూరించడం జరుగుతుంది. మరియు అదే రోజున మైకం సంభవిస్తుంది.(అబూ దావూద్)

అబూ హురైరా (రజి) కథనం ప్రకారం ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)వారు ఇలా ప్రవచించారు; సూర్యుడు ఉదయించే దినాల్లో అన్నిటికంటే శ్రేష్టమైనది జుమా రోజు, ఆ రోజున ఆదం అలైహి స్సలాం పుట్టించబడ్డారు మరియు అదే రోజున స్వర్గంలోనికి ప్రవేశించబడ్డారు మరియు అదే రోజున అక్కడి నుండి తొలగించబడ్డారు మరియు ప్రళయం కూడా జుమా రోజునే సంభవిస్తుంది.(ముస్లిం)

2. జుమా యొక్క ప్రత్యేకత ఏమిటంటే; ఇది ప్రజలందరిని సమావేశపరిచే రోజు అల్లాహ్ తఆల ప్రతి ఉమ్మత్ కొరకు వారంలో ఒక రోజుని ఆరాధన కొరకు నియమించాడు, ప్రజలు ఆరోజున ఆరాధన కొరకు తమను సిద్ధం చేసుకునేవారు మరియు సృష్టి ప్రారంభం మరియు ముగింపు శిక్ష లేక ప్రతిఫలం గురించి తెలుసుకునేందుకు సమావేశం ఏర్పాటు చేసుకునేవారు. అయితే ఇలా అతిపెద్ద

సమావేశం అల్లాహ్ ముందు హాజరు అవుతుంది, కాబట్టి వారి యొక్క లక్ష్యాలను, ఉద్దేశాలను పూర్తి చేసుకోవడానికి అత్యంత అనుకూలమైన రోజు శుక్రవారం.

కావున అల్లాహ్ ఈ ఉమ్మత్ యొక్క గొప్పదనం దృష్ట్యా ఆరాధన మరియు విధేయత కొరకు మరియు మానవ జీవిత లక్ష్యాన్ని తెలుసుకోవడం కొరకు ఈ ప్రపంచక జీవితం యొక్క వాస్తవికతను తెలుసుకొనుట కొరకు మరియు ఈ ఆకాశం మరియు భూమి ఒక రోజు అంతమైపోతుందన్నటువంటి విషయాన్ని గ్రహించడం కొరకు మరియు ప్రతి వస్తువు తిరిగి ఆ సృష్టికర్త వైపు మరలి వెళ్ళవలసింది అన్న విషయాన్ని తెలుసుకోవడం కొరకు అల్లాహ్ జుమా రోజును చట్టబద్ధం చేశాడు.

మరియు అదే విధంగా మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు కూడా ఈ జుమా రోజున ఫజర్ నమాజులో (అలీఫ్ లామ్ మీమ్ సజ్దహ్) మరియు (సురే ఇన్సాన్) పారాయణం చేసేవారు ఎందుకంటే ఈ రెండు సూరాలలో సృష్టి ప్రారంభం మరియు అంతం గురించి ప్రళయ దినం రోజున సమావేశం అవడం గురించి, సమాధుల నుండి లేవడం గురించి స్వర్గ నరకాల గురించి ప్రస్తావించబడింది.

3. జుమా యొక్క ప్రత్యేకత ఏమిటంటే; ఈ జుమా వారంలో ఒకసారి వచ్చేటువంటి పండుగ హదీసులో ఈ విధంగా ఉంది ఇబ్నే అబ్బాస్ (రజి) కథనం ప్రకారం ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు ఇలా తెలియచేశారు; నిశ్చయంగా ఇది ఒక పండుగ అల్లాహ్ విశ్వాసుల కొరకు శుక్రవారం పండుగ దినంగా చేశాడు, కావున ఎవరైతే ఈ జుమాకు రావాలనుకుంటారో వారు తప్పక గుసుల్ చేసి మరియు సుగంధ పరిమళాలను పూసుకొని రావాలి మరియు ఇలా అన్నారు మీరు మిస్వాక్ ను తప్పని సరి చేసుకోండి. (ఇబ్నె మాజా)

4. జుమా యొక్క మరొక ప్రత్యేకత ఏమిటంటే; అల్లాహ్ అందరికంటే ఉత్తమ సమాజానికి ఈ జుమా యొక్క ఘనతను ప్రసాదించాడు ఇది మహా ప్రవక్త

(సల్లల్లాహు అలైహి వసల్లం) గారి ఉమ్మత్ వేరే ఇతర ఉమ్మతులకు దీనిని ప్రసాదించలేదు. అబూ హురైరా మరియు హుజైఫా వారి ఉల్లేఖనాల ప్రకారం ప్రవక్త వారు ఇలా తెలియచేశారు; మనకంటే ముందు గతించిన వారిని అల్లాహ్ ఈ శుక్రవారం నాడు నుంచి తప్పించాడు, యూదుల కొరకు శనివారాన్ని మరియు క్రైస్తవుల కొరకు ఆదివారాన్ని ఇచ్చాడు మరియు అల్లాహ్ మన కొరకు ఈ ఘనత కలిగిన శుక్రవారాన్ని ప్రసాదించాడు. (ముస్లిం)

5. జుమా యొక్క మరో ప్రత్యేకత ఏమిటంటే; ఆ రోజున ఫజర్ నమాజ్ జమాతుతో ఆచరించడం అన్ని నమాజుల కంటే ఉత్తమమైనది. ఇబ్నే ఉమర్ (రజి) ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త గారు ఇలా ప్రవచించారు: అల్లాహ్ వద్ద నమాజులన్నింటిలో కెల్లా ఘనత కలిగినటువంటిది జుమా రోజున ఫజర్ నమాజ్ జమాతుతో ఆచరించడం. (సహీహుల్ జామె)

6. జుమా యొక్క మరో ప్రత్యేకత; జుమా రోజున ఫజర్ నమాజులో మొదటి రకాతులు (సూర సజ్దా) మరియు రెండవ రకాతులు (సూర ఇన్సాన్) పారాయణం చేయడం. అబూ హురైరా కథనం ప్రకారం ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు జుమా రోజున ఫజర్ నమాజులో మొదటి రకాతులో "అలీఫ్ లామ్ మీమ్ తన్జీల్" మరియు రెండవ రకాతులు సుర ఇన్సాన్ పారాయణం చేసేవారు (బుఖారి, ముస్లిం)

షేఖుల్ ఇస్లాం ఇమామ్ ఇబ్నె తైమియా (రహి) ఈ విధంగా తెలియజేశారు; ప్రవక్త మహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు జుమా యొక్క ఫజర్ నమాజులో ఈ రెండు సూరాల పారాయణం ఎందుకు చేసేవారు అంటే ఆ రోజున ఏదైతే జరిగిందో మరియు జరగబోతుందో దాని సమాచారం అందులో ఉంది వాటిలో ఆదం అలైహిస్సలాం పుట్టుక పుట్టుక గురించి అంతిమ దినం గురించి మరణాంతర దినం గురించి ఇవన్నీ శుక్రవారం రోజునే సంభవించాయి మరియు సంభవిస్తాయి. కాబట్టి ఈ రెండు సూరాల ద్వారా ఉమ్మత్ వీటిని గుర్తు చేయడం జరుగుతుంది.

7. జుమా యొక్క మరో ప్రత్యేకత ఏమిటంటే ఆ రోజున ప్రత్యేకంగా సూరె కహఫ్ పారాయణం జరుగుతుంది. అబూ సయీద్ ఖుద్రి (రజి) ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త మహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా తెలియచేసారు: ఏ వ్యక్తి అయితే జుమా రోజున సుర కహఫ్ పారాయణం చేస్తాడు అతని కొరకు రెండు జుమాల మధ్య (నూర్) ప్రసాదించబడుతుంది (హాకిం)

8. జుమా యొక్క మరొక ప్రత్యేకత ఏమిటంటే; జుమా రోజున ఒక ప్రత్యేకమైన ఘడియ ఉంది, అందులో ఎవరైనా అల్లాహ్ తో దువా వేడుకుంటే అల్లాహ్ దాన్ని తప్పక స్వీకరిస్తాడు. హజ్రత్ అబూహురైరా (రజి) గారు చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఒకసారి జుమా గురించి చెబుతూ ఇలా అన్నారు: "ఆ రోజులో ఒక ఘడియ ఉంది. ఏ ముస్లిం దాసుడయినా ఆ ఘడియను పొంది, ఆ సమయంలో అతను నిలబడి నమాజు చేస్తూ అల్లాహ్ ను ఏదయినా అడిగితే అల్లాహ్ తప్పకుండా ఇస్తాడు." ఆ సమయం చాలా తక్కువగా ఉంటుందని ఆయన తన చేత్తో సంజ్ఞ చేసి చూపించారు.(బుఖారి ముస్లిం)

9. జుమా యొక్క మరో ప్రత్యేకత ఏమిటంటే; ఎవరైనా జుమా రోజున రాత్రి లేక పగలు మరణిస్తారో అల్లాహ్ తఆల వారిని సమాధి విపత్తు నుండి రక్షిస్తాడు. అబ్దుల్లా బిన్ ఉమర్ (రజి) కథనం ప్రకారం ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు ఇలా తెలియజేశారు: ముస్లింలలో నుండి ఎవరైనా జుమా రోజు రాత్రి లేక పగలు మరణిస్తే అల్లాహ్ వారిని సమాధి విపత్తు నుంచి రక్షిస్తాడు. (తిర్మిజి)

10. జుమా యొక్క మరొక ప్రత్యేకత ఏమిటంటే అందులో జుమా నమాజు జరుగుతుంది అది అత్యంత ఘనత కలిగినటువంటి నమాజు అల్లాహ్ తల ఖురాన్ లో ప్రత్యేకంగా ఈ నమాజ్ కు పిలవడం గురించి ప్రస్తావన చేశాడు అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓاْ إِذَا نُودِيَ لِلصَّلَوٰةِ مِن يَوۡمِ ٱلۡجُمُعَةِ فَٱسۡعَوۡاْ إِلَىٰ ذِكۡرِ ٱللَّهِ وَذَرُواْ ٱلۡبَيۡعَۚ ذَٰلِكُمۡ خَيۡرٞ لَّكُمۡ إِن كُنتُمۡ تَعۡلَمُونَ ٩ ﴾

(ఓ విశ్వాసులారా! శుక్రవారం నాడు నమాజు కొరకు అజాన్ (పిలుపు) ఇవ్వబడినప్పుడు, మీరు అల్లాహ్ ధ్యానం వైపు పరుగెత్తండి. క్రయవిక్రయాలను వదలి పెట్టండి. మీరు గనక తెలుసుకోగలిగితే ఇది మీ కొరకు ఎంతో మేలైనది.) (అల్ జుమా:9)

11. జుమా యొక్క మరొక ప్రత్యేకత ఏమిటంటే; ఆ రోజున చేయబడేటువంటి దానధర్మాల యొక్క పుణ్యఫలం రెట్టింపు చేయబడుతుంది అబ్దుల్ రజాక్ తమ పుస్తకం ముసన్నఫ్ లో కఆబ్ (రజి) గారి ద్వారా ఉల్లేఖించారు ఆయన ఇలా అంటున్నారు, జుమా రోజున చేసేటువంటి దానధర్మాలు వేరే దినాలలో చేసేటువంటి దానధర్మాల కంటే ఉత్తమం

ఇబ్నె ఖయ్యిం (ర) తెలియపరుస్తున్నారు; జుమా రోజున చేసేటువంటి దానధర్మాలు వేరే ఇతర దినాలలో చేసేటువంటి దానధర్మాల కంటే ఎంతో ఉన్నతమైనవి, ఎందుకంటే వారంలోని దినాలన్నింటిలో కెల్లా జుమా రోజు దానం చేయడం యొక్క ఉపమానం వేరే ఇతర నెలల్లో దానధర్మాలు చేయడం కన్నా రంజాన్ మాసంలో దానధర్మాలు చేయడం లాంటిది.

నేను షేఖుల్ ఇస్లాం ఇమామ్ ఇబ్నె తైమియా (ర) గమనించాను, ఆయన జుమా రోజున నమాజ్ కొరకు ఇంటి వద్ద నుండి బయలుదేరేటప్పుడు ఇంట్లో ఉన్నటువంటి రొట్టెలను తీసుకొని వెళ్లేవారు మరియు దారి మధ్యలో వాటిని గుప్త దానం చేసేవారు.

12. జుమా రోజు యొక్క మరొక ప్రత్యేకత ఏమిటంటే; ఆ రోజున ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారిపై అతి ఎక్కువగా దరూద్ పంపడం అభిలాషనీయం.

ఎందుకంటే ఆ రోజున పంపబడేటువంటి దరూద్ అల్లాహ్ యొక్క ఘనత మరే ఇతర ఆచరణ లేదు. అది ఎందుకంటే ఈ ఉమ్మత్ సమాజానికి ఇహపరలోకాలలో ఏవైతే మేళ్ళు మరియు లాభాలు చేకూరాయో, అవి ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి ద్వారానే లభించాయి, కనుక ఆయనకు కృతజ్ఞత తెలుపుతూ ఆయన హక్కును నెరవేర్చాలి మరియు జుమా యొక్క రాత్రిలో మరియు పగటిపూట అతిగా దరూద్ పటిస్తూ ఉండాలి, మరియు అందులో ఉన్నటువంటి అర్థాన్ని భావాన్ని తెలుసుకోవాలి.

ఇవి జుమా కు సంభందించినటువంటి కొన్ని ప్రత్యేకతలు. వీటి ద్వారానే జుమా కు అల్లాహ్ వద్ద మరియు విశ్వాసుల వద్ద గొప్ప ప్రాధాన్యతను సంతరించుకుంది.

అల్లాహ్ ఖురాన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్షింప చేయుగాక ,ఆయన వివేకం తో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే భాగ్యం ప్రసాదించుగాక ,అల్లాహ్ మానందరిని క్షమించుగాక,మీరు కూడా అల్లాహ్ ను క్షమాపణ వేడుకోండి నిశ్చయంగా ఆయన (తౌబా) పశ్చాత్తాపం చెందే వారిని తప్పక మన్నిస్తాడు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత

ఈ విషయాన్ని కూడా తెలుసుకోండి అల్లాహ్ మీపై కారునించుగాక! అల్లాహ్ మీకు ఒక పెద్ద ఆచరణ కై అజ్ఞాపించి ఉన్నాడాని మీరు గుర్తుపెట్టుకోండి మరియు దైవదూతలకు కూడా ఇదే ఆజ్ఞాపించాడు అల్లాహ్ ఇలా అన్నాడు:

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

(నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.) (అల్ అహ్ జాబ్:56)

ఓ అల్లాహ్ నీ దాసుడు మరియు నీప్రవక్త అయిన ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ పై నీకారున్యాన్ని అవతరింపచేయి ఆయన ఖలీఫాలు,తాబయీనులను పూర్తి చిత్తశుద్ది తో అనుసరించే వారిని ఇష్టపడు ప్రేమించు.ఓ అల్లాహ్ ఇస్లాం ముస్లింలకు గౌరవ మర్యాదలు ప్రసాదించు షిర్క్ ,ముష్రిక్ లను అవమాన బరుచు నీవు నీ ధర్మం అయిన ఇస్లాం కు శత్రువులు ఎవరైతే ఉన్నారో వారిని సర్వ నాశనం చేయి మరియు ఏకేశ్వరోపశకులకు నీ సహాయాన్ని అందించు.

سُبْحَٰنَ رَبِّكَ رَبِّ ٱلْعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلْمُرْسَلِينَ وَٱلْحَمْدُ لِلَّهِ رَبِّ ٱلْعَٰلَمِين

అంశము:రంజాన్ నెలకు గల ముఖ్య పది ఉద్దేశాలు

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

ఓ ముస్లింలారా! నేను మీకు మరియు స్వయాన నాకు అల్లాహ్ యొక్క దైవ భీతి కలిగి ఉండాలని ఉపదేశిస్తున్నాను. అల్లాహ్ తఆలా మన ముందు తరాల వారి కొరకు మరియు మన తర్వాత తరాల వారి కొరకు కూడా ఇదే ఉపదేశం చేయడం జరిగింది అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

﴿ وَلَقَدْ وَصَّيْنَا ٱلَّذِينَ أُوتُواْ ٱلْكِتَٰبَ مِن قَبْلِكُمْ وَإِيَّاكُمْ أَنِ ٱتَّقُواْ ٱللَّهَۚ ﴾

(వాస్తవానికి మేము అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండమని, పూర్వం గ్రంథం ఇచ్చిన వారికీ మరియు మీకూ ఆజ్ఞాపించాము.) (అల్ నిసా:131)

కనుక అల్లాతో భయపడండి, ఆయనకు విధేయత చూపండి అవిధేయత నుండి దూరంగా ఉండండి, మరియు ఆయన తన దాసుల పట్ల ఎంతటి కరుణామయుడో తెలుసుకోండి. అల్లాహ్ తన దాసుల పరలోక సాఫల్యం కొరకు ఎన్నో అవకాశాలను వారి ముందుకు తీసుకు వస్తున్నాడు అందులో సత్కార్యాలపై ఎన్నో రేట్ల పుణ్యఫలం మరియు పాప క్షమాపణ మరియు స్వర్గంలో ఉన్నతమైనటువంటి స్థానాలు పొందే అవకాశం లభిస్తుంది.

ఓ అల్లాహ్ దాసులారా! అల్లాహ్ తన గొప్ప వివేచన శైలితో తన దాసుల శ్రేయస్సు కోరి ఈ రంజాన్ మాసాన్ని తీసుకువచ్చాడు. ఈ మాసంలో అల్లాహ్ దాసులు సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు ఆకలి దప్పికలను మరియు లైంగిక కోరికలనుండి దూరంగా ఉండాలి. అయితే ఇక్కడ రంజాన్ నెల రాకకు గల కొన్ని ముఖ్య ఉద్దేశాలు మీకు తెలియచేయడం జరుగుతుంది.

1. మొదటి ఉద్దేశం : అల్లాహ్ తన వివేచనా శైలితో రంజాన్ నెలను తన దాసుల కొరకు ప్రసాదించాడు, ఇలా చేయడానికి గల ముఖ్య ఉద్దేశం దాసులలో (తఖ్వా) దైవభీతి జనించాలని. అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

﴿ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ كُتِبَ عَلَيۡكُمُ ٱلصِّيَامُ كَمَا كُتِبَ عَلَى ٱلَّذِينَ مِن قَبۡلِكُمۡ لَعَلَّكُمۡ تَتَّقُونَ ١٨٣ ﴾

(ఓ విశ్వాసులారా! ఉపవాసం మీకు విధిగా నిర్ణయించబడింది, ఏ విదంగానైతే మీ పూర్వీకులకు విధిగా నిర్ణయించబ ఉండెనో బహుశా మీరు దైవభీతిపరులై ఉంటారని!) (ఇస్లాం ప్రశ్న జవాబులు అనే వెబ్ సైట్ నుండి తీసులో బడింది) (అల్ బఖర:183)

ఈ వాక్యం ద్వారా మనకు తెలిసేది ఏమిటంటే దాసుడు ఎల్లవేళలా అల్లాహ్ యొక్క దైవభీతిని కలిగిఉండాలి "అసలు “తఖ్వా” అంటే దాసుడు తనకి మరియు అల్లాహ్ శిక్షలకు మధ్య ఒక రక్షణ గోడను నిర్మించుకోవడం, అల్లాహ్ ఆజ్ఞలను శిరసావహిస్తూ, వారించిన పనులకి దూరంగా ఉండడం". దీని వలన మనిషి అల్లాహ్ ను ఎప్పటికీ మర్చిపోడు మరియు అదేవిధంగా ఒక ఉపవాసి కూడా అల్లాహ్ తనను చూస్తున్నాడు అనే భావనతో అవకాశం ఉన్నప్పటకీ తన కోరికలను అపి ఉంచుతాడు.

2. రెండవ ఉద్దేశం : ఉపవాసం వలన దాసుడు అల్లాహ్ అనుగ్రహాల పట్ల కృతజ్ఞత చూపుతాడు, ఎందుకంటే అన్నీ అనుగ్రహాలు మన ముందు ఉన్నప్పటికీ మనిషి ఆకలి దప్పికలకు, లైంగిక కోరికలకు దూరంగా ఉండటమే అసలు ఉపవాసం. ఈ ఉపవాసం వలన మనిషికి వాటి యొక్క విలువ తెలిసి వస్తుంది. కనుక ఉపవాస స్థితిలో వాటి నుంచి దూరంగా ఉండటం మూలంగా అల్లాహ్ కు కృతజ్ఞత చూపేటువంటి బుద్ధి దాసునికి ఏర్పడుతుంది.

3. మూడవ ఉద్దేశం : ఉపవాసం వలన అల్లాహ్ నిషేధించిన వాటికి దాసుడు దూరంగా ఉంటాడు. ఉపవాసం మనిషిని మనోవాంచల నుండి కోరికల నుండి. గర్వ,అహంకారాల నుండి మనసుకు కవచంగా ఉంటుంది, దాని వలన మనిషిలో సత్యాన్ని స్వీకరించే స్వభావం ఏర్పడుతుంది మరియు ప్రజల పట్ల మృదువైఖరి అవలంబించే గొప్ప గుణం జనిస్తుంది. దీనికి వ్యతిరేకంగా మనిషి ఉపవాసాలకు దూరంగా ఉండటం వలన మనిషి అనేక రకాల పాపాలకు బానిస అవుతాడు మరియు నిషిద్ధ కార్యాలకు పాల్పడతాడు.

4. నాల్గోవ ఉద్దేశం : ఉపవాసం వలన మనిషి మనసుకి మోహకోరికలపై నియంత్రణ పొందే

శక్తి లభిస్తుంది. ఎందుకంటే మనసులో అనేక రకాల కోరికలు జనిస్తూఉంటాయి, ఆ కోరికల నుండి ఉపవాసం మనిషికి రక్షణ కలిగిస్తుంది. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా తెలియజేశారు (యువకుల్లారా మీలో ఎవరైనా వివాహం చేసుకునే సామర్థ్యం కలిగి ఉంటే వెంటనే వివాహం చేసుకోండి ఎందుకంటే ఇది చెడు చూపునుండి రక్షిస్తుంది మరియు అనైతిక నుండి కాపాడుతుంది మరియు వివాహం చేసుకునే సామర్థ్యం లేనివారు ఉపవాసం ఉండండి ఎందుకంటే ఉపవాసం మనిషి యొక్క కోరికలను దహించి వేస్తుంది.)(బుఖారి -5065)

5. ఐదవ ఉద్దేశం : ఉపవాసం నిరుపేదల కొరకు ఒక గొప్ప కారుణ్యం, ఎందుకంటే ఒక వ్యక్తి ఎప్పుడైతే ఉపవాసం ఉంటాడో అప్పుడు అతనికి ఆకలి దప్పికలవిలువ తెలిసివస్తుంది, దాని వలన కలిగేటువంటి ఆలోచన ఏమిటంటే అతని ఆకలి నిరుపేదల ఆకలిని గుర్తుచేస్తుంది, దాని కారణంగా అతనిలో పేదల పట్ల ప్రేమ, వాత్సల్యం ఏర్పడుతుంది. మరియు అతను వారి పట్ల ఎంతో ఉన్నతంగా వ్యవహరిస్తాడు, అతనిలో ధాత్రుత్వం జనిస్తుంది, కనుక నిరుపేదల పట్ల కారుణ్యం ఏర్పడుడుతుంది మరియు సమాజంలో అందరూ కూడా ప్రేమను రాగంగా ఉంటారు.

6. ఆరవ ఉద్దేశం : ఉపవాసాల వలన షైతాన్ బలహీనపడి పోతాడు, మరియు షైతాన్ యొక్క ప్రేరేపణ కూడా బలహీన పడిపోతుంది, దాని ద్వారా పాపం తక్కువ అవుతుంది. ఎందుకంటే షైతాన్ ఆదాము కుమారుడి నారాలలో రక్తంలా ప్రవహిస్తాడు మన ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా తెలియజేశారు: “ఉపవాస కారణంగా షైతాన్ మార్గము ఇరుకైపోతుంది దాని కారణంగా వాడు బలహీన పడిపోతాడు అతని కుయుక్తులు ఏ విధంగా పనికి రాకుండా పోతాయి అప్పుడు మనిషిలో మనసును మంచి పనుల వైపు లగ్నం చేసే బుద్ధి మరియు మనిషి పాపాలకు దూరంగా ఉండే గుణం జనిస్తుంది”. (బుఖారి -2039 , ముస్లిం -2175)

7. ఏడవ ఉద్దేశం : ఉపవాస కారణంగా మనిషి అతి ఎక్కువగా దైవ విధేయతలో జీవితాన్ని గడుపుతాడు, విధేయత కనబరిచేటువంటి కార్యాలు ఎక్కువగా చేస్తాడు. ఉదాహరణకి అల్లాహ్ నామస్మరణ, ఖురాన్ పారాయణం, నమాజ్, ఈ విధమైనటువంటి ఆచరణల మూలంగా ఉపవాసిలో రంజాన్ లోనే కాకుండా వేరే దినాలలో కూడా విధేయతకు చూపేటటువంటి బుద్ధి ఏర్పడుతుంది.

8. ఎనిమిదొవ ఉద్దేశం: ఉపవాసం వలన దాసునికి ఈ రంగుల ప్రపంచంపై మరియు ప్రపంచ వ్యామోహంపై విముఖత ఏర్పడుతుంది. మరియు అల్లాహ్ దగ్గర లభించే పుణ్యఫలంపై ఆశ పెరుగుతుంది.

9. తిమ్మిదోవ ఉద్దేశం: ఈ ఉపవాస వ్రతం వలన ప్రపంచం మొత్తంలో అల్లాహ్ యొక్క ఆరాధన నెలకొంటుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లింలు ఈ నెలలో సామూహికంగా ఉపవాసం ఉంటారు, ఎంతవరకు అంటే ఉపవాసం లేని పాపాత్ములు కూడా బహిరంగంగా తినడానికి త్రాగడానికి ధైర్యం చేయరు, మరియు అవిశ్వాసులు కూడా ముస్లింల పట్ల గౌరవంతో వారి ముందు తినరు త్రాగరు. ఈ విధంగా ఒకగొప్ప ఆరాధనను ప్రపంచం మొత్తం చూసేలా, నెలకొల్పడం జరుగుతుంది.

10. పదోవ ఉద్దేశం: ఉపవాసం ద్వారా మనిషికి శారీరకపరంగా ఎన్నో వైద్య ప్రయోజనాలు కలుగుతాయి ఎందుకంటే ఉపవాసం మనిషి యొక్క (హార్ట్ బీట్) హృదయ స్పందనను నియంత్రిస్తుంది మరియు రక్తంలో ఉన్న(కొలెస్ట్రాల్)ను హానికరమైన కొవ్వునుండి పరిశుభ్ర పరుస్తుంది, మరియు జీర్ణాశయానికి ఉపసమానాన్ని కలుగ చేస్తుంది, మరియు మనిషిని ఉబకాయం నుంచి కాపాడుతుంది, మరియు శరీరంలో పేరుకు పోయిన టాక్సిన్ ను తొలగిస్తుంది, రక్త పోటును మరియు షుగర్ ను సమతుల్యం చేస్తుంది.

ఇవి రంజాన్ మాసం రాకకు గల పది ఉద్దేశాలు

ఈ రంజాన్ ఉపవాసాలను ఆయనకు నచ్చిన విధంగా ఆచరించే భాగ్యాన్ని ప్రసాదించు గాక మరియు ఆయన ఆరాధనలో మనకు సహాయాన్ని చేకూర్చుగాక.

అల్లాహ్ ఖురాన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్షింప చేయుగాక, ఆయన వివేకం తో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే భాగ్యం ప్రసాదించుగాక, అల్లాహ్ మానందరిని క్షమించుగాక,మీరు కూడా అల్లాహ్ ను క్షమాపణ వేడుకోండి నిశ్చయంగా ఆయన (తౌబా) పశ్చాత్తాపం చెందే వారిని తప్పక మన్నిస్తాడు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత

మీరు తెలుసుకోండి ! అల్లాహ్ ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం వారి పై కరుణించుగాక ఆయన విధానం ఏమిటంటే నెలవంకను చూడ గానే ఇలా పటించే వారు :

(اللّهمَّ أهِلَّهُ علينا بالأمْن والإيمان، وَالسَّلامَةِ وَالإسلامِ، ربّي وربُّكَ الله)

(ఓ అల్లాహ్ ఈ చంద్రోదయాన్ని మా కొరకు శుభప్రదమైనదిగా, విశ్వాసముతో కూడుకున్నదిగా, ప్రశాంతమైనదిగా, ఇస్లాంతో కూడుకున్నదిగా చేయుము) (అహ్మద్ 1/162)

ప్రవక్త మహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు ఎప్పుడు నెలవంకను చూసినా ఈ దువా ను పలించేవారు అది రంజాన్ నెల అయినా, లేక ఇతర నెల అయిన సరే, కనుక మనం కూడా ఆయనకు విధేయత చూపాలి. ఎందుకంటే ప్రత్యేకంగా ఈ దువాలో సదాచరణ కొరకు అల్లాహ్ యొక్క సహాయాన్ని అర్థించడం జరిగింది

ఓ అల్లాహ్ దాసులారా! అల్లాహ్ యొక్క అనుగ్రహాభరితమైన ఈ రంజాన్ మాసం ఎవరిపై అయితే వస్తుందో వారు ఈ విషయాన్ని తప్పక తెలుసుకోవాలి, అల్లాహ్ ఊరికే వారికి ఈ అవకాశాన్ని ఇవ్వలేదు ఈ రంజాన్ లో పూర్తిగా ఆరాధన చేస్తారా లేదా నమాజ్, రోజా, మరియు ధర్మం పై స్థిరంగా ఉంటారా లేదా అని పరీక్ష చేయడానికి ప్రసాదించడం జరిగినది. కాబట్టి ఆరాధనలో లగ్నం అవ్వాలి, పుణ్యాల కోసం కస్టపడాలి, ఎందుకంటే రంజాన్ మాసం కేవలం కొన్ని రోజుల వరకు మాత్రమే వస్తుంది, తర్వాత వెళ్ళిపోతుంది మరియు మానవ దృష్టుల నుండి పాపుల నుండి జాగ్రత్త వారు అల్లాహ్ దాసులను ఆరాధన నుండి ఆపుతారు ఆరాధనను వదిలేసి అనైతిక కార్యక్రమాలు చేస్తారు.

మన పూర్వ పండితులు (సలఫ్) యొక్క విధానమేమిటంటే వారు హదీసు గ్రంధాలను సైతం పక్కనపెట్టి మరియు రంజాన్ ఆరాధనలో నమాజ్, రోజా, జిక్ర్, మరియు ఖురాన్ పారాయణం లాంటి ఆరాధనలో లీనమయ్యేవారు.

ఈ విషయాన్ని కూడా తెలుసుకోండి అల్లాహ్ మీపై కారునించుగాక అల్లాహ్ మీకు ఒక పెద్ద ఆచరణ కై అజ్ఞాపించి ఉన్నాడాని మీరు గుర్తుపెట్టుకోండి అల్లాహ్ ఇలా అన్నాడు:

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

(నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.) (అల్ అహ్ జాబ్:56)

ఓ అల్లాహ్ నీ దాసుడు మరియు నీప్రవక్త అయిన ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివ సల్లం) పై నీకారున్యాన్ని అవతరింప చేయి, ఆయన ఖలీఫాలు, తాబయీనులను పూర్తి చిత్తశుద్ధితో అనుసరించే వారిని ఇష్టపడు ప్రేమించు. ఓ అల్లాహ్ ఇస్లాం ముస్లిం లకు గౌరవ మర్యాదలు ప్రసాదించు షిర్క్, ముష్రిక్ లను అవమానబరుచు నీవు నీధర్మం అయిన ఇస్లాంకు శత్రువులు ఎవరైతే ఉన్నారో వారిని సర్వనాశనం చేయి, మరియు ఏకేశ్వరోపశకులకు నీ సహాయాన్ని అందించు.

سُبۡحَٰنَ رَبِّكَ رَبِّ ٱلۡعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلۡمُرۡسَلِينَ وَٱلۡحَمۡدُ لِلَّهِ رَبِّ ٱلۡعَٰلَمِينَ

అంశము: రంజాన్ నెలకు గల ముప్పై ప్రత్యేకతలు 2/1

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

ఓ ముస్లింలారా! నేను మీకు మరియు స్వయాన నాకు అల్లాహ్ యొక్క దైవ భీతి కలిగి ఉండాలని ఉపదేశిస్తున్నాను. అల్లాహ్ తఆలా మన ముందు తరాల వారి కొరకు మరియు మన తర్వాత తరాల వారి కొరకు కూడా ఇదే ఉపదేశం చేయడం జరిగింది అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

﴿ وَلَقَدْ وَصَّيْنَا ٱلَّذِينَ أُوتُواْ ٱلْكِتَٰبَ مِن قَبْلِكُمْ وَإِيَّاكُمْ أَنِ ٱتَّقُواْ ٱللَّهَۚ ﴾

(వాస్తవానికి మేము అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండమని, పూర్వం గ్రంథం ఇచ్చిన వారికీ మరియు మీకూ ఆజ్ఞాపించాము.) (అల్ నిసా:131)

కనుక అల్లాహ్ తో భయపడండి, ఆయనకు విధేయత చూపండి, అవిధేయత నుండి దూరంగాఉండండి. మరియు తెలుసుకోండి! అల్లాహ్ తాను కోరిందే తాను ఎంచుకుందే సృష్టిస్తాడు, ఆయన సర్వ శక్తి మంతుడు మరియు మహా జ్ఞాని అదేవిధంగా ఆయన సృష్టిలో కొన్నిటికి కొన్నిటి పై ప్రాధాన్యతను ప్రసాదించాడు దైవదూతలలో కొందరికి కొందరిపై, దైవ ప్రవక్తలలో కొందరికి కొందరిపై, గ్రంధాలలో కొన్నింటికి కొన్నిపై, ప్రదేశాలలో కొన్నింటికి కొన్నిపై, సమయాలలో కొన్నింటికి కొన్నిటిపై ప్రధాన్యతను ప్రసాదించాడు అదేవిధంగా నెలల్లో కూడా రంజాన్ నెలకు ప్రాధాన్యతను ప్రసాదించాడు ఇలా తన దాసుల కొరకు అనేక రకాల

శుభాలు మేళ్ళతో నిండిన అవకాశాలను ప్రసాదించాడు ఇది దైవ దాసులపై అల్లాహ్ యొక్క కారుణ్యం . కనుక వీటిలో సత్కార్యాలపై ఎన్నో రేట్ల పుణ్యఫలం మరియు పాప క్షమాపణ మరియు స్వర్గంలో ఉన్నతమైనటువంటి స్థానాలు పొందే అవకాశం లభిస్తుంది.

ఓ అల్లాహ్ దాసులారా! నిశ్చయంగా రంజాన్ మసానికి ముప్పై ప్రత్యే కతలు ఉన్నాయి 1. ఇది ఇస్లాం యొక్క మూలస్తంభాలలో నాల్గవది. అబ్దుల్లాహ్ బిన్ ఉమర్(రజి) తెలియచేస్తున్నారు నేను ప్రవక్త మొహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లమ్ తెలియ చేస్తుండగా విన్నాను "ఇస్లాం ఐదు మూలస్తంభాల పై ఆధారపడిఉంది: నిజ ఆరాధ్యనీయుడు అల్లాహ్ తప్ప మరెవ్వడూ లేడు మరియు ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) అల్లాహ్ యొక్క ప్రవక్తఅని సాక్ష్యమిచ్చుట, నమాజు స్థాపించుట. జకాత్(విధిదానం) చెల్లించుట, హజ్ చేయుట, రమజాన్ఉపవాసాలు పాటించుట. (బుఖారి 8, ముస్లిం 16)

2. రోజా యొక్క ప్రత్యేకత ఏమిటంటే; ఇది మనకంటే ముందుతరాల వారికి కూడా ప్రసాదించబడింది ఇది రోజా యొక్క గొప్పదనం అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

﴿ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ كُتِبَ عَلَيۡكُمُ ٱلصِّيَامُ كَمَا كُتِبَ عَلَى ٱلَّذِينَ مِن قَبۡلِكُمۡ لَعَلَّكُمۡ تَتَّقُونَ ١٨٣ ﴾

(ఓ విశ్వాసులారా! ఉపవాసం మీకు విధిగా నిర్ణయించబడింది, ఏ విదంగానైతే మీ పూర్వీకులకు విధిగా నిర్ణయించబ ఉండెనో బహుశా మీరు దైవభీతిపరులై ఉంటారని!) (అల్ బఖర:183)

3. రోజాయొక్క మరొక ప్రత్యేకత ఏమనగా; అల్లాహ్ దీనిని తనకొరకు అని ప్రకటించాడు మరియు ఈరోజా అల్లాహ్ యొక్క ఏకత్వాన్ని ఆయన గొప్పతనాన్ని చాటి చెపుతుంది అబూహురైరా (రజి)గారు ఉల్లేఖిస్తున్నారు ప్రవక్త ముహమ్మద్

(సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా తెలియచేశారు; అల్లాహ్ ఇలా అన్నాడు "ఆదమ్ సంతానం యొక్క ఆచరణఅంతా తనకోసం రోజా తప్ప , రోజా నాది మరియు నేనే దాని ప్రతి ఫలాన్ని ప్రసాదిస్తాను".

ఓ అల్లాహ్ దాసులారా! అల్లాహ్ తఆలా ఆరాధనలలో కెల్లా ఉపవాసాన్ని తనది అని చెప్పడం ద్వారా అల్లాహ్ కు ఇది ఎంత ప్రియమైనదో మరియు దానియొక్క గొప్పదనం ఏమిటో మనకు అర్థమవుతుంది, దీనియొక్క ఉద్దేశం ఏమిటంటే దాసునీలో చిత్తశుద్ధి తీసుకురావడం. ఈ ఉపవాసం దాసునికి మరియు దైవానికి మధ్య ఉండే ఒక రహస్యం, అది కేవలం అల్లాహ్ కు మాత్రమే తెలుస్తుంది ఒక ఉపవాసి రోజా స్థితిలో తాను ఏకాంతంలో ఉన్నప్పుడు అల్లాహ్ నిషేదించిన వాటిని వినియోగించ వచ్చు, కానీ అతను వాటినుండి దూరంగా ఉంటాడు కారణం తనని పుట్టించిన వాడు తననిచూస్తున్నాడు అనే భయం. కనుక అల్లాహ్ శిక్షలకు భయపడి నిషేదితాలకు దూరంగా దాసుడు అల్లాహ్ తో పుణ్య ఫలాన్ని ఆశిస్తాడు అందుకే అల్లాహ్ రోజా ఉపవాసాన్ని తన కొరకు అని ప్రత్యేకించు కున్నాడు.

4. మరొక ప్రత్యేకత ఏమిటంటే; అల్లాహ్ తఆలా (ఉపవాస ప్రతిఫలాన్ని స్వయంగా నేను ఇస్తాను అంటున్నాడు) మరియు ఇతర ఆచరణల పుణ్యఫలాన్ని నిర్ణయించినట్లుగా ఉపవాస పుణ్యాన్ని నిర్ణయించలేదు ఉదాహరణకి అల్లాహ్ రోజా ప్రతిఫలాన్ని పది రెట్లు ఎక్కువ ఇస్తాను అని తెలియచేయలేదు ఇస్తాను అన్నాడు అదిఎంత అనేది ఆయన అభిఇష్టం ఆయన కోరినంత తనకారుణ్యంతో దాసులకు ప్రసాదిస్తాడు, మరియు ఇచ్చే ప్రతిఫలం కూడా ఆయన ఘనతను బట్టే ఉంటుంది.

5. మరొక ప్రత్యేకత ఏమిటంటే; ఇందులో సహనానికి సంభందించిన మూడురకాలు మనకు కనిపిస్తాయి 1,అల్లాహ్ కు విధేయత చూపడంలో సహనం 2, అల్లాహ్ నిషేదించిన వాటికి దూరంగా ఉండటంలో సహనం 3, వీధి వ్రాతలో వచ్చేకష్టాలపై సహనం ఉదా: ఆకలి,దప్పిక శరీరం బలహీన పడిపోవడం. ఈవిధంగా దాసుడు

ఉపవాసం ద్వారా సహనం వహించే వారి జాబితాలో చేరుతాడు అల్లాహ్ వారి గురించి దివ్య ఖురాన్ లో ఇలా తెలియచేశాడు:

﴿ إِنَّمَا يُوَفَّى ٱلصَّٰبِرُونَ أَجۡرَهُم بِغَيۡرِ حِسَابٖ ١٠ ﴾

(నిశ్చయంగా సహనం వహించే వారికి లెక్క లేనంత ప్రతిఫలం ఇవ్వబడుతుంది) (అల్ జుమర్:10)

6. మరొక ప్రత్యేకత ఏమిటంటే; అల్లాహ్ ఉపవాసుల కొరకు స్వర్గప్రవేశానికి ఒకప్రత్యేక ద్వారాన్ని ఏర్పాటు చేసిఉంచాడు, అందులో నుండి కేవలం వారు మాత్రమే ప్రవేశిస్తారు. సహల్ బిన్ సాద్(రజి) ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా తెలియచేశారు: (స్వర్గంలో ఒకద్వారం ఉంది దానిపేరు "రయాన్" ప్రళయదినం రోజు అందులోనుండి కేవలం ఉపవాసులు మాత్రమే ప్రవేశిస్తారు వారుతప్ప మరెవరూ అందులో నుండి ప్రవేశించలేరు. ఆరోజున ప్రకటించబడుతుంది ఉపవాసులు ఎక్కడ ? వారు అందరూ నిలబడతారు మరియు వారుతప్ప మరెవరూ ప్రవేశించలేరు ఆ తరువాత ఆ ద్వారం మూసివేయ బడుతుంది.)(బుఖారి -1896, ముస్లిం- 1152)

7. మరొక ప్రత్యేకత ఏమిటంటే; ఉపవాసం నరకం నుండి రక్షణకు ఢాలు వంటిది ఉస్మాన్ బిన్ అబిల్ ఆస్(రజి) ఉల్లేఖనం ప్రకారం వారు ఇలా అన్నారు, నేను ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు తెలియచేస్తుండగా విన్నాను "ఉపవాసం నరక రక్షణ కొరకు ఢాలు వంటిది' ఎలా అయితే మీరు యుద్ధ మైదానంలో ఢాలు ద్వారా రక్షణ పొందుతారో. (ముస్నద్ అహ్మద్ 4/22)

8. రంజాన్ మాసం యొక్క మరోప్రత్యేకత ఏమిటంటే; ఏవ్యక్తి అయితే విశ్వాసంతో పాటు పుణ్యసంకల్పంతో రంజాన్ మాసంలో ఉపవాసం ఉంటాడో' అతని గతించిన పాపాలు క్షమించబడతాయి. హజ్రత్ అబూహురైరా(రజి) కథనం ప్రకారం దైవప్రవక్త

(సల్లల్లాహు అలైహి వసల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరయితే రంజాన్ మాసంలో విశ్వాసంతో, పుణ్యాన్ని సంపాదించే ఉద్దేశ్యంతో ఉపవాసాలు పాటిస్తారో అతని వెనకటి పాపాలన్నీ మన్నించ బడతాయి. (బుఖారీ-57 ముస్లిం - 760)

అదేవిధంగా హజ్రత్ అబూహురైరా(రజి) కథనం ప్రకారం దైవ దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వేధిక (మింబర్)పై ఎక్కేసమయంలో ఆమీన్,ఆమీన్,ఆమీన్ అని పలికారు, తరువాత సహాబాలు ఇలా ప్రశ్నించారు ఓ మహా ప్రవక్త! మీరు వేధిక (మింబర్)పై ఎక్కే సమయంలో ఆమీన్,ఆమీన్,ఆమీన్ అని ఎందుకు పలికారు? అప్పుడు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా అన్నారు: "నా వద్దకు జీబ్రయిల్ దూత వచ్చాడు ఇలా అన్నాడు, ఏ వ్యక్తి అయితే రంజాన్ మాసాన్ని పొంది కూడా పాపాల ప్రక్షాళన చేయించుకో లేక పోయిన వాడు నరకంలోకి పోతాడు అన్నాడు, దానికి నేను ఆమీన్ అన్నాను. (అహ్మద్)

మరో హదీసులో ఇలా ఉంది, హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవ దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలాతెలియచేశారు; ఐదు పూటల నమాజ్ , జుమా నుండి జుమా వరకు మరియు రంజాన్ నుండి రంజాన్ వరకు మధ్య పాపాలు క్షమించ బడతాయి ఘోరమైన పాపం తప్ప (ముస్లిం- 233)

9. రంజాన్ మాసం ఉపవాసాల యొక్క మరొక ప్రత్యేకత ఏమిటంటే; ఇవి దాసులపై సులభతరం చేయబడ్డాయి, మనం గ్రహించినట్లయితే మనతోటివారు అందరూ ఉపవాసం ఉన్నారు అనే ఆలోచన మనలో ఒక ఉత్తేజాన్ని నింపుతుంది, మరియు ఇది ఆరాధన కొరకు ఎంతో సహాయ పడుతుంది.

10. మరొక ప్రత్యేకత ఏమిటంటే అల్లాహ్ తఆల ఉపవాస స్థితిలో చేయబడిన దుఆను తప్పక స్వీకరిస్తాడు. ఆధారం: ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లమ్ ఇలా అన్నారు ముగ్గురి వ్యక్తుల దుఆ తప్పక స్వీకరించ బడుతుంది 1. తండ్రి దుఆ 2. ఉపవాసి దుఆ 3. ప్రయాణికుడి దుఆ (బైహఖీ 3/345)

మరో చోట ప్రవక్త (సల్లల్లాహు అలైహివ సల్లం) ఇలా తెలియచేశారు: ముగ్గురి వ్యక్తుల దుఆ రద్దు చేయబడదు 1. న్యాయ పాలకుడి దుఆ 2. ఉపవాసి దుఆ 3.దౌర్జన్యానికి గురైన వ్యక్తి దుఆ (అహ్మద్-9743)

అల్లాహ్ తో దుఆ ఏమనగా ఈ రంజాన్ ఉపవాసాలను ఆయనకు నచ్చిన విధంగా ఆచరించే భాగ్యాన్ని ప్రసాదించు గాక మరియు ఆయన ఆరాధనలో మనకు సహాయాన్ని చేకూర్చుగాక.

అల్లాహ్ ఖురాన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్షింప చేయుగాక,ఆయన వివేకం తో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే భాగ్యం ప్రసాదించుగాక,అల్లాహ్ మానందరిని క్షమించుగాక,మీరు కూడా అల్లాహ్ ను క్షమాపణ వేడుకోండి నిశ్చయంగా ఆయన (తౌబా) పశ్చాత్తాపం చెందే వారిని తప్పక మన్నిస్తాడు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత

11. అల్లాహ్ దాసులారా! అల్లాహ్ తో భయపడండి మరియు తెలుసుకోండి రంజాన్ యొక్క ప్రత్యేకతలలో మరొకటి ఏమిటంటే; ఏవ్యక్తి అయితే విశ్వాసంతో పాటు పుణ్య సంకల్పంతో రంజాన్ మాసంలో(ఖియామ్) నఫిల్ నమాజ్ చదువుతాడో అతని గతించిన పాపాలు క్షమించబడతాయి. హజ్రత్ అబూహురైరా(రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరయితే రమజాన్ మాసంలో విశ్వాసంతో, పుణ్యాన్ని సంపాదించే ఉద్దేశ్యంతో (ఖియామ్) నఫిల్ నమాజ్ చదువుతాడో అతని వెనకటి పాపాలన్నీ మన్నించ బడతాయి. (బుఖారీ-57 ముస్లిం -760)

12. మరొక ప్రత్యేకత ఏమిటంటే; రంజాన్ మాసంలో (ఖియామ్) నఫిల్ చదివే వారి కొరకు గొప్ప పుణ్య ఫలం ఉంది. దైవప్రవక్త(సల్లల్లాహు అలైహి వసల్లం) ఈ విధంగా తెలియ చేశారు: ఏ వ్యక్తిఅయితే ఇమాముతో పాటు (ఖియామ్) నఫిల్ నమాజులో నిలబడతారో (అయిపోయేంత వరకు) వారి కొరకు రాత్రి మొత్తం (ఖియామ్) నఫిల్ నమాజ్ చదివిన పుణ్యం లభిస్తుంది . (ముస్నద్ అహ్మద్ 5/159)

13. మరొక ప్రత్యేకత ఏమిటంటే; రంజాన్ మాసంలో సదఖా చేయటం ఉత్తమ మైన ఆచరణ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు ధాన ధర్మాలు చేయడంలో ఎప్పుడూ ముందుండే వారు మరియు రంజాన్ మాసంలో అత్యంత ఎక్కువుగా ధాన ధర్మాలు చేసేవారు (బుఖారీ-6 ముస్లిం - 2308)

14. మరొక ప్రత్యేకత ఏమిటంటే; రంజాన్ మాసంలో ఉమ్రా యొక్క పుణ్య ఫలం మరింత పెంచడం జరుగుతుంది ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు అన్సార్ స్త్రీతో ఇలా అన్నారు రంజాన్ మాసాన్ని పొందగానే అందులో ఉమ్రా చేసుకొ ఎందుకంటే రంజాన్ మాసంలో ఒక ఉమ్రా ఒక హజ్ కు సమానం. (బుఖారీ-1782 ముస్లిం -1256)

15. మరొక ప్రత్యేకత ఏమిటంటే; రంజాన్ మాసంలో ప్రతిరోజు రాత్రి అల్లాహ్ తన దాసులలో కొందరిని నరకాగ్ని నుంచి రక్షిస్తాడు. హజ్రత్ అబూహురైరా(రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎప్పుడైతే రంజాన్ మాసం మొదటి రాత్రి ప్రారంభమవుతుందో షైతానులు బంధించబడతాయి, స్వర్గ ద్వారాలు తెరవబడి ఉంటాయి అందులో ఏఒక్కటి కూడా మూసిఉండదు, మరియు నరక ద్వారాలు మూసివేయ బడతాయి అందులో ఏ ఒక్కటి కూడా తెరిసి ఉండదు, అప్పుడు ప్రకటన చేసేవాడు ఇలా ప్రకటిస్తాడు, ఓ పుణ్యాత్ములారా ముందుకు పదండి, మరియు ఓ పాపాత్ములారా ఆగిపోండి. మరియు ఆరోజున అల్లాహ్ నరకం నుంచి కొందరైన తన దాసులకు విముక్తి

కలిగిస్తాడు (బహుశా నువ్వు కూడా అందులోని వాడవు కావచ్చు) మరియు రంజాన్ మాసంలో ప్రతిరోజు ఈ విధంగా జరుగుతుంది (తిర్మీజీ -682)

అల్లాహ్ దాసులారా ! రంజాన్ మాసం యొక్క పదిహేను ప్రత్యే కతలు ఇవి. ఒక ముస్లిం తప్పక ఈ విషయాలను తెలుసుకోవాలి, మరియు గుర్తుంచుకోవాలి, ఉపవాస సమయంలో దృడమైన నమ్మకాన్ని కలిగి ఉండాలి, వచ్చే ఖూత్బాలో మరో పదిహేను ప్రత్యేకతల గురించి తెలుసుకుందాము. ఇన్ షా అల్లాహ్

ఈ విషయాన్ని కూడా తెలుసుకోండి! అల్లాహ్ మీపై కారునించుగాక అల్లాహ్ మీకు ఒక పెద్ద ఆచరణ కై అజ్ఞాపించి ఉన్నాడాని మీరు గుర్తుపెట్టుకోండి అల్లాహ్ ఇలా అన్నాడు:

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

(నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.) (అల్ అహ్ జాబ్:56)

ఓ అల్లాహ్ నీ దాసుడు మరియు నీప్రవక్త అయిన ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) పై నీ కారున్యాన్ని అవతరింప చేయి ఆయన ఖలీఫాలు,తాబయీనులను పూర్తి చిత్తశుద్ది తో అనుసరించే వారిని ఇష్టపడు ప్రేమించు.

سُبۡحَٰنَ رَبِّكَ رَبِّ ٱلۡعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلۡمُرۡسَلِينَ وَٱلۡحَمۡدُ لِلَّهِ رَبِّ ٱلۡعَٰلَمِينَ

అంశము: రంజాన్ నెలకు గల ముప్పై ప్రత్యేకతలు 2/2

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

ఓ ముస్లింలారా! నేను మీకు మరియు స్వయాన నాకు అల్లాహ్ యొక్క దైవభీతి కలిగి ఉండాలని ఉపదేశిస్తున్నాను. అల్లాహ్ తఆలా మనముందు తరాల వారి కొరకు మరియు మనతర్వాత తరాల వారి కొరకు కూడా ఇదే ఉపదేశం చేయడం జరిగింది అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

﴿ وَلَقَدْ وَصَّيْنَا ٱلَّذِينَ أُوتُواْ ٱلْكِتَٰبَ مِن قَبْلِكُمْ وَإِيَّاكُمْ أَنِ ٱتَّقُواْ ٱللَّهَ ﴾

(వాస్తవానికి మేము అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండమని, పూర్వం గ్రంథం ఇచ్చిన వారికీ మరియు మీకూ ఆజ్ఞాపించాము.) (అల్ నిసా:131)

కనుక అల్లాహ్ తో భయపడండి, ఆయనకు విధేయత చూపండి, ఆవిధేయత నుండి దూరంగా ఉండండి, మరియు తెలుసుకోండి! అల్లాహ్ తాను కోరిందే, తాను ఎంచుకుందే సృష్టిస్తాడు ఆయన సర్వ శక్తి మంతుడు మరియు మహాజ్ఞాని. అదేవిధంగా ఆయన సృష్టిలో కొన్నిటికి కొన్నిటిపై ప్రాధాన్యతను ప్రసాదించాడు, దైవదూతలలో కొందరికి కొందరిపై, దైవ ప్రవక్తలలో కొందరికి కొందరిపై, గ్రంధాలలో కొన్నింటికి కొన్నిపై , ప్రదేశాలలో కొన్నింటికి కొన్నిపై, సమయాలలో కొన్నింటికి కొన్నిటిపై ప్రధాన్యతను ప్రసాదించాడు అదేవిధంగా నెలల్లో కూడా రంజాన్ నెలకు ప్రాధాన్యతను ప్రసాదించాడు, ఇలా తన దాసుల కొరకు అనేక రకాల

శుభాలు మేళ్ళతో నిండిన అవకాశాలను ప్రసాదించాడు, ఇది దైవ దాసులపై అల్లాహ్ యొక్క కారుణ్యం. కనుక వీటిలో సత్కార్యాలపై ఎన్నో రేట్ల పుణ్యఫలం మరియు పాప క్షమాపణ మరియు స్వర్గంలో ఉన్నతమైనటువంటి స్థానాలు పొందే అవకాశం లభిస్తుంది.

అల్లాహ్ దాసులారా! మునుపటి ప్రసంగంలో రమజాన్ మాసం యొక్క ముప్పై ప్రత్యేకతలలో నుండి కొన్నింటిని మీ ముందు ఉంచడం జరిగింది ,మిగిలిన పదిహేను ఈ నాటి ఈ ప్రసంగం లో మీముందు ప్రసంగించడం జరుగుతుంది.

ఆ ప్రత్యేకతలలో నుండి మరో రెండు ప్రత్యేకతలు ఎమిటంటే; రమజాన్ మాసంలో స్వర్గ ద్వారాలు తెరువబడుతాయి మరియు నరకద్వారాలు మూసివేయబడతాయి. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా తెలియచేశారు; "రంజాన్ మాసం ప్రారంభంతో స్వర్గద్వారాలు తెరవడం జరుగుతుంది మరియు నరకద్వారాలు మూసివేయడం జరుగుతుంది మరియు షైతాన్ బందించడం జరుగుతుంది". (బుఖారి-1899, ముస్లిం 1079)

18. మరొక ప్రత్యేకత ఏమిటంటే; ఈ రమజాన్ మాసంలో షైతాన్ బందించబడతాడు దీని ఆధారం మునుపటి హదీసులో తెలియచేయడం జరిగినది. షైతాన్ ను గోలుసులతో బందించడం జరుగుతుంది, దాని వలన మనిషిపై షైతాన్ ప్రేరేపణ ఈ నెలలో తగ్గుతుంది.

19. మరొక ప్రత్యేకత ఏమిటంటే; ఈ రంజాన్ మాసం ఖురాన్ మాసం ఈ నెలలో ఖురాన్ పరాయనత చాలా ఉత్తమమైన ఆచరణ మన (సలఫ్) పూర్వీకుల మార్గ దర్శకాలలో ఒకటి మరియు ప్రవక్త గారి సున్నత్ కూడ, దైవదూత జీబ్రాయిల్ అలైహిస్సలాం ప్రతి సంవత్సరం రంజాన్ మాసంలో ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారిచేత ఖురాన్ వినే వారు.

20. మరొక ప్రత్యేకత ఏమిటంటే: ఉపవాసం ప్రళయదినం రోజున ఉపవాసి పాప క్షమాపణ మరియు అతని స్థానాలు ఉన్నతం చేయడం కొరకు సిఫారసు చేస్తుంది అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ (రజి) ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా తెలియచేశారు: రోజా మరియు ఖురాన్ ప్రళయ దినం రోజున దాసుని కొరకు సిఫారసు చేస్తాయి రోజా ఇలా అంటుంది ఓ నా ప్రభువా నేను అతన్ని పగటి పూట ఆకలి దప్పికల నుండి తన మోహ కోరికల నుండి ఆపి ఉంచాను కనుక అతని కొరకు నా సిఫారసును స్వీకరించు, ఖురాన్ అంటుంది ఓ నా ప్రభువ నేను ఆయన్ని రాత్రివేళ నిద్ర నుండి ఆపిఉంచాను అతని కొరకు నా సిఫారసును స్వీకరించు. (ముస్నద్ అహ్మద్ 2/174)

21. మరొక ప్రత్యేకత ఏమిటంటే: ఉపవాసి నోటి నుండి వచ్చే వాసన అల్లాహ్ దగ్గర కస్తూరి కంటే ఉన్నతమైనది. అబూ హురైరా (రజి) కథనం ప్రకారం ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) ఇలా తెలియచేశారు.(ఉపవాసి నోటి నుండి వచ్చే వాసన అల్లాహ్ దగ్గర కస్తూరి కంటే ఉన్నత మైనది.)(బుఖారి -1904, ముస్లిం -1151)

22. మరొక ప్రత్యేకత ఏమిటంటే; ఉపవాసి రెండు సందర్భాలలో సంతోషిస్తాడు ఒకటి ఇఫ్తార్ సమయంలో రెండు అల్లాహ్ ను కలిసే సందర్భంలో అబూ హురైరా (రజి) కథనం ప్రకారం ప్రకారం ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా తెలియచేశారు; (ఉపవాసి కొరకు రెండు సంతోష సందర్భాలు ఉన్నాయి, ఒకటి ఉపవాసం విరమించే సమయంలో రెండు తన ప్రభువును కలిసే సందర్భంలో తన ఉపవాసం పట్ల ఎంతో సంతోషిస్తాడు.) (బుఖారి -1904, ముస్లిం -1151)

23. మరొక ప్రత్యేకత ఏమిటంటే; రమజాన్ మాసంలో ఖురాన్ అవతరణ జరిగినది అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

﴿ شَهۡرُ رَمَضَانَ ٱلَّذِيٓ أُنزِلَ فِيهِ ٱلۡقُرۡءَانُ ﴾

(రమజాన్ నెల అందులో దివ్య ఖురాన్ మానవులకు మార్గ దర్శకత్వంగా అవతరిపచేయబడింది) (అల్ బఖర:185)

మరియు లైలతుల్ ఖద్ర్ రాత్రి అవతరింపచేయబడింది అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ إِنَّآ أَنزَلۡنَٰهُ فِي لَيۡلَةِ ٱلۡقَدۡرِ ١ ﴾

(నిశ్చయంగా మేము ఈ ఖురాన్ ను ఘనత గల ఆ రాత్రి అవతరింప చేశాము) (అల్ ఖద్ర్:1)

ఇందులో ఒక గొప్ప రాత్రి ఉంది దానిని షబె ఖద్ర్ అంటారు, అందులోనే అల్లాహ్ దివ్య ఖురాన్ ను (లౌహే మహఫూజ్) సురక్షిత ఫలకం నుండి (బైతె ఇజ్జా)భూ మండలానికి సమీపంలో ఉన్న ఆకాశం పై దింపాడు ఆ తరువాత అది ప్రవక్త వారి పై అంచెలు వారీగా అవతరించింది.

ఈ రాత్రిని (ఖద్ర్) ఘనత గల రాత్రి అనడానికి గల కారణం ఈ రాత్రి ఎంతో విలువైనది ఉదా; (ఫలానా వ్యక్తి గొప్పవాడు అని అంటాము) అలానే ఈ రాత్రి కూడా ఎంతో ఘనత గలది ఆ రాత్రి గొప్పతనాన్ని తెలియ చేయడం జరుగుతుంది

ఘనత గల రాత్రి అనడానికి గల మరో కారణం ఏమిటంటే ఈ రాత్రిపూట ఒక ఏడాది కాలానికి సంబంధించిన వ్యవహారాలన్నీ సమీక్షించి, నిర్ణయించబడతాయి. అందువల్ల దీనిని మహత్వ్పూర్వకమైన రేయిగా, నిర్ణయాత్మక రాత్రిగా, ఉత్తర్వులను జారీచేసే రాత్రిగా కూడా వ్యవహరిస్తారు అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ فِيهَا يُفۡرَقُ كُلُّ أَمۡرٍ حَكِيمٍ ٤ ﴾

(దానిలో (ఆ రాత్రిలో), ప్రతి విషయం వివేకంతో విశదీకరించ బడుతుంది) (అల్ దుఖ్ఖాన్:4)

ఇదే సహీహ్ అని ఇబ్నె ఖయ్యిం (రహి) అంటున్నారు.

మరియు అల్లాహ్ ఈ రాత్రిని శుభాలతో కూడుకుందిగా పేర్కొన్నాడు. అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ إِنَّآ أَنزَلۡنَٰهُ فِي لَيۡلَةٖ مُّبَٰرَكَةٍۚ ﴾

(నిశ్చయంగా మేము ఈ ఖురాన్ ను శుభ ప్రదమైన రాత్రి అవతరింపచేశాము) (అల్ దుఖ్ఖాన్:3)

24. రమజాన్ మాసం యొక్క మరో ప్రత్యేకత ఏమిటంటే; ఎవరతే లైలతుల్ ఖద్ర్ రాత్రి విశ్వాసంతో పుణ్య సంకల్పంతో ఖియామ్ అనగా నమాజులో నిల్చుంటారో వారి గతించిన పాపాలన్నీ క్షమించ బడతాయి, అల్లాహ్ తఆలా నమాజ్ నెలకొల్పే వారి కొరకు ఏ పుణ్యాన్ని అయితే నిర్ధారించాడో దానిపై విశ్వాసం తెచ్చి మరియు పుణ్యం ప్రాప్తిస్తుంది అని నమ్మకం కలిగి ఉంటారో, వారి గతించిన పాపాలు మన్నించబడతాయి. అబూ హురైరా(రజి) కథనం ప్రకారం ప్రకారం ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా తెలియచేశారు' (ఎవరయితే లైలతుల్ ఖద్ర్ రాత్రి నమాజ్ లో నిలచ్చుంటారో విశ్వాసంతో, పుణ్యాన్ని సంపాదించే ఉద్దేశ్యంతో పాటిస్తారో అతని వెనకటి పాపాలన్నీ మన్నించ బడతాయి) (బుఖారీ-1901 ముస్లిం -759)

25. మరోక ప్రత్యేకత ఏమిటంటే; ఆ లైలతుల్ ఖద్ర్ రాత్రి ఆరాధన చేయడం వెయ్యి నెలల ఆరాధన కంటే గొప్పది' అంటే 83 సంవత్సరాల కంటే కూడా ఎక్కువ అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ لَيۡلَةُ ٱلۡقَدۡرِ خَيۡرٞ مِّنۡ أَلۡفِ شَهۡرٖ ٣ ﴾

(ఘనమైన రాత్రి వెయ్యి నేలేల్ కంటే మేలైనది) (అల్ ఖద్ర్:3)

ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా తెలియచేశారు (రమజాన్ మాసం మొదలు కాగానే ఆకాశద్వారాలు తెరువబడతాయి. నరకద్వారాలు మూయబడతాయి. షైతానులను బంధించటం జరుగుతుంది. ఈనెలలో ఒక రేయి ఉంది. అది (ఘనతావిశిష్ఠతల రీత్యా) వెయ్యి నెలల కంటే శ్రేష్ఠమైనది. దాని (భాగ్యాని)కి నోచుకోనివాడు అన్ని రకాల మేళ్ళనూ కోల్పోయినట్లే.) (నసాయి - 2106)

ఇబ్నె సాది (రహి) ఇలా అన్నారు ఇది ఎంతో మనస్సును అబ్బురపరిచేటు వంటి విషయం ఆశ్చర్యానికి లోనూ చేసేది ఈ ఉమ్మత్ పై ఇది అల్లాహ్ యొక్క కారుణ్యం ఈ రాత్రి చేసే ప్రతి ఆచరణ వెయ్యి నెలల కంటే మేలైనది.

26. మరొక ప్రత్యేకత ఏమిటంటేక రమజాన్ మాసం చివరి పది రోజులలో ఎతేకాఫ్ పాటించడం సాంప్రదాయం ఏతేకాఫ్ యొక్క అర్థం ఏమిటంటే అల్లాహ్ విధేయతలో ఆరాధన కొరకు మస్జిద్ లోనే ఉండటం ఆయిషా(రజి) కథనం ప్రకారం ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం రమజాన్ నెలలోని చివరి దశకంలో ఎతేకాఫ్ పాటిస్తూ ఉండేవారు ఆఖరికి ఆయన మరణాంతరం ఆయన భార్యాలు ఎతేకాఫ్ పాటించారు. (బుఖారీ-2026 ముస్లిం -1172)

ఎతేకాఫ్ పాటించడానికి గల కారణం షబె ఖద్ర్ ను అన్వేషించడం అబూ సయీద్ ఖుద్రి (రజి) ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియ చేశారు నేను ఈ ఘనతగల రేయిని అన్వేషించ డానికి మొదటిదశకం ఎతేకాఫ్ పాటించాను మళ్ళీ ఆతరువాత రెండవదశకం ఎతేకాఫ్ పాటించాను అప్పుడు నా వద్దకు జీబ్రాయిల్ దూత వచ్చి అది చివరిదశకంలో ఉంది అని తెలియచేశాడు కాబట్టి మీలో ఎవరైనా ఎతేకాఫ్ పాటించదలిస్తే పాటించవచ్చు.

అల్లాహ్ తో దుఆ ఏమనగా మనందరికీ ఆయన కోరుకున్న విధంగా రమజాన్ ఉపవాసాలు పాటించే బాగ్యాన్ని ప్రసాదించుగాక ఆయన ఆరాధనలో ఆయన కృతజ్ఞత చూపడంలో మనకు సహాయాన్ని చేకూర్చుగాక.!

అల్లాహ్ ఖురాన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్షింప చేయుగాక ,ఆయన వివేకం తో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే భాగ్యం ప్రసాదించుగాక ,అల్లాహ్ మానందరిని క్షమించుగాక,మీరు కూడా అల్లాహ్ ను క్షమాపణ వేడుకోండి నిశ్చయంగా ఆయన (తౌబా) పశ్చాత్తాపం చెందే వారిని తప్పక మన్నిస్తాడు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత

27. ఓ అల్లాహ్ దాసులారా! అల్లాహ్ తో భయపడండి మరియు తెలుసుకోండి, రమజాన్ మాస ప్రత్యేకతలలో మరోకటి అల్లాహ్ ఈ నెల చివరిలో (జకాతుల్ ఫిత్ర్) ఫిత్రా దానం చెల్లించడాన్ని విధి చేశాడు ఫిత్రా దానం వలన ఉపవాస స్థితిలో జరిగిన పాపాల ప్రక్షాళన జరుగుతుంది. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం: దైవప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపవాసిని అతని వల్ల జరిగిన వ్యర్థమైన అశ్లీలమైన మాటల వల్ల జరిగే పాప ప్రక్షాళన చేయటం కోసం, నిరుపేదల భోజన ఏర్పాటు కోసం ఫిత్రా దానాన్ని విధిగా చేశారు.(అబూ దావూద్ - 1609)

28. తెలుసుకోండి రమజాన్ మాస ప్రత్యేకతలలో మరోకటి అల్లాహ్ ఈ ఉపవాసాల తరువాత పండుగ పెట్టాడు అల్లాహ్ విశ్వాసుల కొరకు రెండు పండుగలను ప్రసాదించాడు, ఒకటి రమజాన్ ఉపవాసాల పండుగ, రెండు హజ్జ్ బైతుల్లాహ్ బక్రీద్ పండుగ, ఈ రమజాన్ పండుగ ఉపవాసాలు ముగిసిన తరువాత జరుపుకుంటారు, ఈ ఉపవాసాల ద్వారా ఎందరో ముస్లింలు నరకం నుండి విముక్తి పొందుతారు, ఆ నాడు ఫిత్రా దానం చెల్లించి అల్లాహ్ కు కృతజ్ఞత తెలుపుతూ పండుగ నమాజ్

ఆచరిస్తారు, ఆ రోజున జుమా కంటే అధిక సంఖ్య లో ప్రజలు సమావేశమవుతారు అందులో వారి కీర్తి ప్రతిష్టలు కనబడుతాయి ఆ సందర్భంలో పిల్లలు పెద్దలు మహిళలు బహిష్టు మహిళలు సైతం అందరూ హాజరవుతారు, అది చూసిన వారికి ఒక కనుల పండుగలా ఉంటుంది విశ్వాసులు ఎంతో సంతోషిస్తారు, ఇది అంతా అల్లాహ్ యొక్క గొప్పతనమే

అదే విధంగా అల్లాహ్ విశ్వాసుల కొరకు ఈదుల్ అజ్హాను కూడా ప్రసాదించాడు హజ్జ్ సందర్భంలో అరఫాలో ప్రార్ధన గొప్పది అది నరకం నుండి విముక్తి లభింపబడే రోజు సంవత్సరం లో అతి ఎక్కువగా పాపాత్ములకు నరకం నుండి మోక్షం లభించబడే గొప్ప రోజు అందుకే ఇది కూడా గొప్ప పండుగ.

29. రమజాన్ మాస ప్రత్యేకతలలో మరోకటి రమజాన్ మాస ముగింపులో అల్లాహ్ యొక్క గొప్పతనాన్ని కొనియాడటం తక్బీర్ పలకడం ఇది చివరి ఉపవాసం సూర్యాస్తమయం నుండి పండుగ రోజు పూర్తయ్యే వరకు చేయాలి అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿وَلِتُكۡمِلُواْ ٱلۡعِدَّةَ وَلِتُكَبِّرُواْ ٱللَّهَ عَلَىٰ مَا هَدَىٰكُمۡ وَلَعَلَّكُمۡ تَشۡكُرُونَ ١٨٥﴾

(ఇది మీరు ఉపవాస దినాల సంఖ్యను పూర్తి చేయగలగ టానికి మరియు మీకు సన్మార్గం చూపినందుకు, మీరు అల్లాహ్ మహనీయతను (ఘనతను) కొనియాడటానికి మరియు మీరు కృతజ్ఞతలు తెలుపుకోవటానికి!) (అల్ బఖర:185)

కనుక ఎవరైతే ఈ ముప్పై రోజుల ఉపవాసాలను పరిపూర్ణం గావిస్తారో వారు తప్పక అల్లాహ్ యొక్క గొప్పదనాన్ని కొనియాడాలి మరియు ఉపవాసాలు పూర్తి చేయడానికి ఎంతో శక్తిని,సౌలభ్యాలను ప్రసాదించినందుకుగాను అల్లాహ్ కు కృతజ్ఞత తెలపాలి మరియు ఈ విధంగా స్తోత్రం తెలియజేయాలి (అల్లాహుఅక్బర్

అల్లాహుఅక్బర్ లా ఇలాహ ఇల్లల్లాహు వల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్ వలిల్లాహిల్ హమ్ద్)

ఈ విధంగా స్త్రీలు పురుషులు తక్బీర్ పలకాలి స్త్రీలు నోటిలోనే మరియు పురుషులు బహిరంగ గట్టిగా తక్బీర్ పలకాలి. హజ్రత్ ఉమ్మె అతియ్యా (రజి) కథనం: రెండు పండుగల్లోనూ బహిష్టు స్త్రీలను, పరదా పాటించే మహిళల్ని ఈద్గాహ్ కు తీసుకెళ్ళాలనీ, మాకు అజ్ఞాపించబడింది అయితే వారు పురుషుల వెనుక ఉండేవారు వారి తక్బీర్ తో పాటు తక్బీర్ పలికేవారు వారి దుఆ లలో పాల్గొనేవారు . (బుఖారీ-971 ముస్లిం - 890)

30. మరొక పత్యేకత షవ్వాల్ నెల ఉపవాసాలు పాటించడం రమజాన్ ఉపవాసాలతో పాటు షవ్వాల్ మాసంలో ఆరు రోజులు ఉపవాసం పాటిస్తే పూర్తి సంవత్సరం 360 రోజులు ఉపవాసం ఉన్నంత పుణ్యం లభిస్తుంది హజ్రత్ అబూ అయ్యూబ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు : "ఎవరయితే (ప్రతి సంవత్సరం) రమదాన్ ఉపవాసాలతో పాటు షవ్వాల్ మాసంలో ఆరు రోజులు ఉపవాసాలుంటారో వారికి జీవితాంతం ఉపవాసమున్నంత పుణ్యం లభిస్తుంది."(ముస్లిం -1164)

అల్లాహ్ దాసులరా ఇవి రమజాన్ మసానికి సంభందించిన ముప్పై ప్రత్యేకతలు వీటి గురించి ప్రతి ముస్లిం తప్పక తెలుసు కోవాలి మరియు ఉపవాస స్థితి లో పూర్తి విశ్వాసం పుణ్య సంకల్పం కొరకు ఇవి ఎంతో తోడ్పడతాయి .

ఈ విషయాన్ని కూడా తెలుసుకోండి అల్లాహ్ మీపై కారునించుగాక అల్లాహ్ మీకు ఒక పెద్ద ఆచరణ కై అజ్ఞాపించి ఉన్నాడాని మీరు గుర్తుపెట్టుకోండి అల్లాహ్ ఇలా అన్నాడు:

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

(నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.)

ఓ అల్లాహ్ నీ దాసుడు మరియు నీప్రవక్త అయిన ముహమ్మద్ సల్లల్లాహు అలైహివ సల్లమ్ పై నీ కారున్యాన్ని అవతరింప చేయి ఆయన ఖలీఫాలు,తాబయీనులను పూర్తి చిత్తశుద్ది తో అనుసరించే వారిని ఇష్టపడు ప్రేమించు.

ఓ అల్లాహ్ ఇస్లాం ముస్లిం లకు గౌరవ మర్యాదలు ప్రసాదించు షిర్క్ ,ముష్రిక్ లను అవమాన బరుచు నీవు నీ ధర్మం అయిన ఇస్లాం కు శత్రువులు ఎవరైతే ఉన్నారో వారిని సర్వ నాశనం చేయి మరియు ఏకేశ్వరోపశకులకు నీ సహాయాన్ని అందించు.

ఓ అల్లాహ్ మా దేశాలలో భద్రత ను ప్రసాదించు మా నేతల వ్యవహారాన్ని సరిదిద్దు ,సన్మార్గం చూపే మరియు సన్మార్గము పై నడిచే వారీగా చేయి .

ఓ అల్లాహ్ మాకు రంజాన్ ప్రసాదించు, అందులో మాకు ఉపవాసం ఉండటానికీ మరియు తరావీ చదువుటకు నీ సహాయాన్ని చేకూర్చు మరియు మాకు ఈ ప్రపంచంలో పుణ్యాన్ని పరలోకంలో సాఫల్యాన్ని ప్రసాదించు , నరక శిక్షల నుండి మమ్ములను కాపాడు . ఆమీన్

سُبْحَٰنَ رَبِّكَ رَبِّ ٱلْعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلْمُرْسَلِينَ وَٱلْحَمْدُ لِلَّهِ رَبِّ ٱلْعَٰلَمِينَ

అంశము: ప్రజలకు రమజాన్ మాసంలో ఖుర్ఆన్ పఠన గురించి ప్రోత్సహించడం

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

అన్నిటికంటే ఉత్తమమైనమాట అల్లాహ్ మాట, మరియు అందరికంటే ఉత్తతమైనపద్దతి ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి పద్దతి. అన్నిటికంటే నీచమైనది ఇస్లాంలో క్రొత్తగా సృష్టించబడివి. మరియు ఇస్లాంలో క్రొత్తగా సృష్టించబడిన ప్రతికార్యము బిద్అత్ క్రిందికే వస్తుంది మరియు ప్రతిబిద్అత్ మార్గభ్రష్టత్వము మరియు ప్రతి మార్గభ్రష్టత్వము నరకములోకి తీసుకువెళ్ళేదే.

ఓ ముస్లింలారా! నేను మీకు మరియు స్వయాన నాకు అల్లాహ్ యొక్క దైవభీతి కలిగి ఉండాలని ఉపదేశిస్తున్నాను. ఈ దైవభీతి పరలోక ప్రయాణీకుల కొరకు ఉత్తమ సామాగ్రి అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ وَتَزَوَّدُواْ فَإِنَّ خَيۡرَ ٱلزَّادِ ٱلتَّقۡوَىٰۚ ﴾

(నిశ్చయంగా దైవభీతియే ఉత్తమ మైన సామాగ్రి) (అల్ బఖర:197)

మరియు మనముందు తరాల వారి కొరకు మనతర్వాత తరాల వారి కొరకు కూడా ఈ దైవ భీతి గురించే ఉపదేశం చేయడం జరిగింది అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

﴿ وَلَقَدۡ وَصَّيۡنَا ٱلَّذِينَ أُوتُواْ ٱلۡكِتَٰبَ مِن قَبۡلِكُمۡ وَإِيَّاكُمۡ أَنِ ٱتَّقُواْ ٱللَّهَۚ ﴾

(వాస్తవానికి మేము అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండమని, పూర్వం గ్రంథం ఇచ్చిన వారికీ మరియు మీకూ ఆజ్ఞాపించాము.) (అల్ నిసా:131)

మరియు ఎవరైతే దైవభీతి కలిగి ఉంటారో అల్లాహ్ వారి కొరకు స్వర్గాన్ని తయారు చేసి ఉంచాడు అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ وَلَنِعۡمَ دَارُ ٱلۡمُتَّقِينَ ۝٣٠ ﴾

(మరియు దైవ భీతి కల వారి గృహం పరమానందకరమైనది) (అల్ నహ్ల్:30)

ఓ అల్లాహ్ దాసులారా! రమజాన్ మాసం ఖుర్ఆన్ మాసం, అల్లాహ్ ఈమాసంలో దివ్య ఖుర్ఆన్ ను (బైతె ఇజ్జా) నుండి భూమండలానికి సమీపంలో ఉన్న ఆకాశంపై అవతరింపచేశాడు, ఆతరువాత ప్రవక్త వారిపై అంచెలు వారీగా అవతరింపచేయడం జరిగినది. అంతేకాదు ఇంతకు మునుపు గ్రంధాలను కూడా అల్లాహ్ తఆలా ఈ రమజాన్ మాసంలోనే అవతరింపచేశాడు. వాసిలహ్ బిన్ అస్ఖఅ (రజి) గారు ఉల్లేఖిస్తున్నారు దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహివ సల్లం) ఇలాతెలియచేశారు; ఇబ్రాహీం అలైహిస్సలాం గారి సహీఫాలు రమజాన్ మొదటిరాత్రిలో, తౌరాత్ రమజాన్ మాసం ఆరవ తారీఖు, ఇంజీల్ రమాజాన్ మాసం పద్నాలుగున, మరియు ఖుర్ఆన్ రమాజాన్ నెల 24రోజులు గడిచినతర్వాత 25వరోజున అవతరించింది.(ముస్నద్అహ్మద్ 4/107)

ఓ విశ్వాసులరా! ఖుర్ఆన్ పారాయణం రమజాన్ మాసంలో చేసే ఆరాధనలలో గొప్ప ఆరాధన రమజాన్ మాసంలో ఖుర్ఆన్ పారాయణం చేయడం మన పూర్వీకుల సాంప్రదాయం. మన (సలఫ్) పూర్వీకులు పదే పదే ఖుర్ఆన్ పఠన పూర్తిగావించే వారు కొందరు మూడురాత్రులలో పూర్తిచేస్తే, మరికొందరు నాలుగు రాత్రులలో పూర్తి చేసేవారు, మరికొందరు నాలుగు కంటే పెచ్చుదినాలలో పూర్తి గావించేవారు.

ఓ అల్లాహ్ దాసులారా ! ఖుర్ఆన్ పఠన ఉత్తమమైన ఆరాధన అల్లాహ్ ప్రసన్నత పొందెందుకుగల గొప్పఅవకాశం కూడా మనం కోరినట్లు తహజ్జుద్ నమాజు లోనైనా లేక తరావీ నమాజు లోనైనా లేక మామూలు సమయాల్లో కూడా పారాయణం చేయవచ్చు. అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

﴿ إِنَّ ٱلَّذِينَ يَتۡلُونَ كِتَٰبَ ٱللَّهِ وَأَقَامُواْ ٱلصَّلَوٰةَ وَأَنفَقُواْ مِمَّا رَزَقۡنَٰهُمۡ سِرّٗا وَعَلَانِيَةٗ يَرۡجُونَ تِجَٰرَةٗ لَّن تَبُورَ ٢٩ ﴾

(నిశ్చయంగా అల్లాహ్ గ్రంధాన్ని (ఖుర్ఆన్ ను) పారాయణం చేసేవారు మరియు నమజ్ ను స్థాపించేవారు మరియు తమకు ప్రసాదించబడిన జీవనోపాది నుండి రహస్యంగా ఖర్చు (దానం) చేవసేవారు వారు అందరూ నష్టం లేని వ్యాపారాన్ని ఆపేక్షించేవారే)

అబ్దుల్లాహ్ బిన్ మసూద్(రజి) ఉల్లేఖనంప్రకారం ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలాతెలియచేశారు; ఏవ్యక్తి అయితే అల్లాహ్ యొక్క దైవగ్రంధం ఖుర్ఆన్ నుండి ఒక అక్షరం పటిస్తాడో' దాని బదులు ఒకపుణ్యం లభిస్తుంది ఆపుణ్యం పదిరెట్లు చేయబడుతుంది, మరియు(అలీఫ్ లామ్ మీమ్)ఒకఅక్షరం అనినేను అనను "అలీఫ్" ఒకఅక్షరం "లామ్" ఒకఅక్షరం మరియు "మీమ్ ఒకఅక్షరం (తిర్మీజీ -2910)

అబూమూసా అష్ఆరీ (రజి)ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలాతెలియచేశారు; ఖుర్ఆన్ పఠనచేసే (మోమిన్) విశ్వాసి ఉపమానం కమలాపండు లాంటిది, దానిసువాసన బాగుంటుంది మరియు రుచి కూడా బాగుంటుంది మరియు ఎవరైతే ఖుర్ఆన్ పఠనం చేయడో ఆ(మోమిన్) విశ్వాసి ఉపమానం ఖర్జూరం పండు లాంటిది, అందులో సువాసన ఉండదు కానీ తియ్యని రుచి ఉంటుంది. మరియు ఖుర్ఆన్ పఠించే మునాఫిఖ్ (కపటి) ఉపమానం తులసి పువ్వు వంటిది సువాసన ఉంటుంది కానీ దాని రుచి చేదుగాఉంటుంది

మరియు ఖుర్ఆన్ పఠించని మునాఫిఖ్(కపటి) ఉపమానం (సిట్రుల్లస్) ఏటిపుచ్చ లాంటిది, అది ఎటువంటి సువాసన ఉండదు మరియు రుచి కూడా చేదుగా ఉంటుంది.(బుఖారి-5427, ముస్లిం-797)

అబూ హురైరా (రజి)కథనం ప్రకారం ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలాతెలియచేశారు: "ఇద్దరు వ్యక్తులపై అసూయ చెందవచ్చు మొదటి వ్యక్తి ఖుర్ఆన్ జ్ఞానం తెలిసిన వాడు రాత్రి పగలు ఖుర్ఆన్ పఠన చేస్తూ ఉంటే అతన్ని చూసిన పొరుగు అయ్యో నాకు కూడా ఖుర్ఆన్ జ్ఞానం ఉండీ ఉంటే ఎంతబాగుండు నేను కూడా అతనిలా ఆచరణ చేసేవాడిని కదా! రెండోవవ్యక్తి అల్లాహ్ ఎవరికైతే ధనాన్ని ప్రసాదించాడో' అతను తన ధనాన్ని దైవ మార్గం లో ఖర్చు పెట్టడాన్ని చూసి మరో వ్యక్తి అంటాడు అయ్యో నాదగ్గర కూడా ధనం ఉంటే ఎంతబాగుండు నేనుకూడా ఇలానే ఖర్చు చేసేవాడిని". (బుఖారి-5026)

ఆయిషా (రజి)కథనం ప్రకారం ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలాతెలియచేశారు; ఖుర్ఆన్ పారాయణం చేసేవ్యక్తి ఉపమానం అతను ఖుర్ఆన్ హాఫిజ్ అయ్యి ఉంటే గౌరవనీయులైన (లిఖించేవారైనటువంటి) దైవదూతలవంటిది మరియు ఎవరైతే కష్టమైనప్పటికి మాటి మాటికి దాన్ని పఠిస్తూ ఉంటారో వారికి రెండు రెట్లు పుణ్య ఫలం లభిస్తుంది. (బుఖారి-4937 , ముస్లిం-798)

అబూ హురైరా (రజి)కథనం ప్రకారం ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా అన్నారు! ఏమిటి మీలోని వ్యక్తి ఎవరైనా ప్రయాణంనుండి తిరిగి తన ఇంటికి వెళ్లినప్పుడు' తన ఇంటి దగ్గర మూడు బలమైన సూడి ఒంటెలు కట్టి వేయబడి ఉండడాన్ని చూసి ఇష్టపడతారా! మేము ఇలా అన్నాము ఎందుకు కాదు తప్పకుండా ఇష్టపడతాము. అప్పుడు మహాప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలాఅన్నారు, ఎవరైతే నమాజులో మూడు ఆయతులు పటిస్తారో అది వారి కొరకు ఈ మూడు బలమైన సూడి ఒంటెల కంటే కూడా ఎంతో ఉత్తమమైనది. (ముస్లిం-802)

ఉఖ్బా బిన్ ఆమెర్ (రజి) కథనం ప్రకారం మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు ఇంటి నుండిబయటకు వచ్చారు మేము సఫా అరుగు మీద కూర్చుని ఉన్నాము, ప్రవక్త గారు ఇలా సెలవిచ్చారు మీలో ఎవరైనా ప్రతిరోజు ఉదయం బుత్వాన్ లేక అమీఖ్ లోయలోకి వెళ్లి అక్కడ ఎటువంటి తప్పు చేయకుండా రెండు పెద్ద పెద్ద మోపురాలు గల ఒంటెలు తేవాలని కోరుకుంటున్నారా? మేము ఇలా అన్నాము ఓ ప్రవక్త మేమందరం కూడా కోరుకుంటున్నాం! అప్పుడు ప్రవక్త ఇలాఅన్నారు, మరిమీరు మస్జిదుకి ఎందుకు రారు మీరు మస్జిదుకి వెళ్లి అల్లాహ్ యొక్క గ్రంథం నుంచి రెండు వాక్యాలు పారాయణం చేస్తే అది ఆ రెండు ఒంటెల కంటే ఎంతో మేలైనది, లేక మూడు ఆయతుల పారాయణ చేస్తే మూడు ఒంటెల కంటే మేలైనది, ఒకవేళ నాలుగు వాక్యాల పారాయణం చేస్తే నాలుగు ఒంటెల కంటే మేలైనది అనగా ఆయతుల సంఖ్య ఎంత పెరిగితే అన్నీ ఒంటెల సంఖ్య కంటే కూడా ఎంతో మేలైనది. (ముస్లిం-804)

అబూ ఉమామ బాహీలి(రజి) కథనం: నేను రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు తెలియచేస్తుండగా విన్నాను. ఖురాన్ చదువుతూ ఉండండి, ఎందుకంటే అది ప్రళయదినం రోజున ఖురాన్ పారాయణుల(ఖుర్ఆన్ కంఠస్తం చేస్తూ దానిపై ఆచరించే వారు) కొరకు సిఫారసు చేస్తుంది. (ముస్లిం-804)

ఈ హదీసులలో రమజాన్ మాసం లేక ఇతర మాసాలలో ఖుర్ఆన్ పారాయణం యొక్క ప్రాధాన్యత గురించి తెలుస్తుంది.

అల్లాహ్ ఖురాన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్ణింపచేయుగాక ,ఆయన వివేకంతో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే భాగ్యం ప్రసాదించుగాక ,అల్లాహ్ మనందరిని క్షమించుగాక,మీరు కూడా అల్లాహ్ ను క్షమాపణ వేడుకోండి నిశ్చయంగా ఆయన (తౌబా) పశ్చాత్తాపం చెందే వారిని తప్పక మన్నిస్తాడు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత

మీరు తెలుసుకోండి! అల్లాహ్ మీపై కరుణించుగాక ఒక విశ్వసి ఉపవాసంతో పాటు ఖుర్ఆన్ పారాయణం కూడా చేస్తే రేపు ప్రళయదినం రోజున అతని స్థానాలు పెంపొందించబడతాయి మరియు పాపాలు క్షమించబడతాయి మరియు సిఫారసు యొక్క అతిఎక్కువ హక్కుదారుడు అవుతాడు. అబ్దుల్లాహ్ బిన్ ఆమ్ర్ (రజి) ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త ముహమ్మద్ ((సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా తెలియచేశారు.(రోజా మరియు ఖురాన్ ప్రళయ దినం రోజున దాసుని కొరకు సిఫారసు చేస్తాయి రోజా ఇలా అంటుంది ఓ నా ప్రభువా నేను అతన్ని పగటి పూట ఆకలి దప్పికల నుండి తన మోహ కోరికల నుండి ఆపి ఉంచాను కనుక అతని కొరకు నా సిఫారసును స్వీకరించు, ఖురాన్ అంటుంది ఓ నా ప్రభువ నేను ఆయన్ని రాత్రివేళ నిద్ర నుండి ఆపిఉంచాను అతని కొరకు నా సిఫారసును స్వీకరించు.)(ముస్నద్ అహ్మద్ 2/174)

ఓఅల్లాహ్ దాసులారా! అల్లాహ్ కొరకు అతిఎక్కువగా సత్కార్యాలు చేయండి . సగం నెల పూర్తి అయిపోయింది విశ్వాసిపై అల్లాహ్ యొక్క అనుగ్రహం ఏమిటంటే రంజాన్ మాసంలో ఒకేసారి రెండు జీహాద్ పోరాటాలు ఒకటి పగటిపూట ఉపవాసం ఉండి జీహాద్ చేయడం రెండు రాత్రివేళ నమాజులో నిల్చొని జీహాద్ చేయడం మరియు మధ్యలో ఏర్పడే ఇబ్బందులపై సహనం వహిస్తే' అల్లాహ్ అలాంటి వారి గొప్ప ప్రతి ఫలం గురించి అంటున్నాడు:

﴿ إِنَّمَا يُوَفَّى ٱلصَّٰبِرُونَ أَجۡرَهُم بِغَيۡرِ حِسَابٖ ١٠ ﴾

(నిశ్చయంగా సహనం వహించే వారికి లెక్క లేననాట పుణ్య ఫలం ఉంది) (అల్ జుమర్:10)

ఈ విషయాన్ని కూడా తెలుసుకోండి అల్లాహ్ మీపై కరునించుగాక అల్లాహ్ మీకు ఒక పెద్ద ఆచరణకై అజ్ఞాపించి ఉన్నాడాని మీరు గుర్తుపెట్టుకోండి అల్లాహ్ ఇలా అన్నాడు:

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

(నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.) (అల్ అహ్ జాబ్:56)

ఓ అల్లాహ్ మాకు రమజాన్ లో సదాచరణ చేసే బాగ్యాన్ని ప్రదించు ఓ అల్లాహ్, నేను నీ శరణులోకి వస్తున్నాను, ఏఅనుగ్రహాలు నాపై ఉన్నాయో నీ ఆ అనుగ్రహాలు నా నుండి దూరం కాకుండా ఉండటానికి, నీవు నన్ను ఏసుఖంలో సౌఖ్యంలో ఉంచావో అది కూడా మారిపోకూడదు అని, నీవైపు నుండి నేను ఏ అకస్మాత్తు ప్రమాదంలో పడకుండా ఉండటానికి, మరియు నీ అన్నిరకాల కోపానికి, ఆగ్రహానికి గురికాకుండా ఉండటానికి , ఓ మాప్రభువా మాకు ఈ ఇహలోకంలో మంచిని ప్రసాదించు మరియు పరలోకం లోనూ మంచిని ప్రసాదించు మా అందరినీ నరకం నుండి కాపాడు.

سُبۡحَٰنَ رَبِّكَ رَبِّ ٱلۡعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلۡمُرۡسَلِينَ وَٱلۡحَمۡدُ لِلَّهِ رَبِّ ٱلۡعَٰلَمِين

అంశము: లైలతుల్ ఖద్ర్ యొక్క పది ప్రత్యేకతలు

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

అన్నిటికంటే ఉత్తమమైనమాట అల్లాహ్ మాట, మరియు అందరికంటే ఉత్తతమైనపద్ధతి ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి పద్ధతి. అన్నిటికంటే నీచమైనది ఇస్లాంలో క్రొత్తగా సృష్టించబడివి. మరియు ఇస్లాంలో క్రొత్తగా సృష్టించబడిన ప్రతికార్యము బిద్అత్ క్రిందికే వస్తుంది మరియు ప్రతిబిద్అత్ మార్గభ్రష్టత్వము మరియు ప్రతి మార్గభ్రష్టత్వము నరకములోకి తీసుకువెళ్ళేదే.

ఓ ముస్లింలారా! నేను మీకు మరియు స్వయాన నాకు అల్లాహ్ యొక్క దైవభీతి కలిగి ఉండాలని ఉపదేశిస్తున్నాను మరియు మనముందు తరాల వారి కొరకు మనతర్వాత తరాల వారి కొరకు కూడా ఈ దైవ భీతి గురించే ఉపదేశం చేయడం జరిగింది అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

﴿ وَلَقَدْ وَصَّيْنَا ٱلَّذِينَ أُوتُواْ ٱلْكِتَٰبَ مِن قَبْلِكُمْ وَإِيَّاكُمْ أَنِ ٱتَّقُواْ ٱللَّهَ ﴾

(వాస్తవానికి మేము అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండమని, పూర్వం గ్రంథం ఇచ్చిన వారికీ మరియు మీకూ ఆజ్ఞాపించాము.) (అల్ నిసా:131)

కనుక అల్లాహ్ తో భయపడండి, జాగ్రత్త వహించండి, విధేయత చూపండి అవిధేయటకు దూరంగా ఉండండి. మరియు తెలుసుకోండి అల్లాహ్ తఆలా తన

వివేకంతో కొన్ని సమయాలకు కొన్ని సమయాలపై ప్రాధాన్యతను ప్రసాదించాడు. ఉదాహరణకి జిల్ హిజ్జ మాసం యొక్క మొదటి పది దినాలు సంవత్సరంలోని దినాలలో కెల్లా శ్రేష్టమైనవి, మరియు అరఫా రోజు మిగిలిన రోజుల కంటే శ్రేష్టమైనది, అదేవిధంగా రమజాన్ మాసం ఇతర మాసాలన్నిటి కంటే శ్రేష్టమైనది, మరియు షబ్బేఖద్ర్ రాత్రి రంజాన్ రాత్రులలో కెల్లా శ్రేష్టమైనది. ముఖ్యంగా ఇప్పుడు మనం ఈ లైలతుల్ ఖద్ర్ రాత్రికి గల పది ప్రత్యేకతల గురించి తెలుసుకుందాం.

మొదటి ప్రత్యేకత: ఈ రాత్రిలో అల్లాహ్ తఆలా ఖురాన్ అవతరణ చేశాడు అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ إِنَّآ أَنزَلۡنَٰهُ فِي لَيۡلَةِ ٱلۡقَدۡرِ ۝١ ﴾

(నిశ్చయంగా మేము ఈ ఖురాన్ ను ఘనత గల ఆ రాత్రి అవతరింప చేశాము) (అల్ ఖద్ర్:1)

ఈ రాత్రిలో ఖుర్ఆన్ ను లిఖితపూర్వకమైనఫలకం (లౌహే మహ్ఫూజ్) నుండి మొదటి ఆకాశంలో ఉన్నటువంటి బైతేఇజ్జా పై అవతరింపజేశాడు, మరియు అక్కడినుండి అనేక సందర్భానుసారం ప్రవక్త గారిపై అవతరింప చేయడం జరిగింది.

ఆ రాత్రికి ఆపేరు రావడానికి గలకారణం ఏమిటంటే ఆ రాత్రికి గొప్ప ఘనత ఉంది, ఎలా అయితే ఉదాహరణకి మనం చెప్పుకుంటాం (ఫలానా వ్యక్తి ఘనత గలవాడు)అలాగే ఈ రాత్రికి కూడా గొప్ప ఘనత ఉంది కనుక దేనికైనా గొప్ప గుణం ఉంటే ఆగుణం తోనే దాన్ని మనం పిలుస్తాము.

మరొక విషయం ఏమిటంటే ఆరాత్రిలో ఆసంవత్సరంలో జరిగే అనేక విషయాల గురించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది అనగా విధివ్రాత నిర్ణయించడం జరుగుతుంది అల్లాహ్ ఇలా తెలియజేశాడు:

﴿ فِيهَا يُفۡرَقُ كُلُّ أَمۡرٍ حَكِيمٍ ۝٤ ﴾

దానిలో ఆరాత్రి లో ప్రతి విషయం వివేకం తో విశదీకరించ బడుతుంది (ఇబ్నెఖయ్యిం (రహి) గారు అంటున్నారు ఇదే సరైన వాక్యము.) (షిఫా ఉల్ అలీల్ 110/1)

అందువల్ల రాత్రిలో రాబోయే సంవత్సరం ఏమి జరుగుతుందో దానిపై నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది, అల్లాహ్ తఆలా దైవదూతలకు పూర్తి సంవత్సరంలో జరిగే విషయాల పురోగతిని గురించి తెలియజేస్తాడు మరియు తదుపరి సంవత్సరం వరకు ఏమి జరుగుతుందో వారికి వివరాలు మరియు వివరణలను అందజేస్తాడు, మరియు అన్నీ వ్యవహారాల భాద్యతలను వారికి ఆదేశిస్తాడు, మరియు వారి ముందు మరణం, ఉపాధి, పేదరికం, ధనరికం, సస్యశ్యామలం, కరువు కాటకాలు, ఆరోగ్యం అనారోగ్యం, యుద్ధాలు, భూకంపాలు ఆసంవత్సరంలో జరగబోయేటువంటి అన్నీ విషయాల గురించి స్పష్టంజేయడం జరుగుతుంది.

ఇబ్నెఅబ్బాస్(రజి) ఇలాఅంటున్నారు ఆరాత్రిలో లిఖితపూర్వికమైన (లౌహే మహ్ఫూజ్) ఫలకంనుండి రాబోయేటువంటి సంవత్సరంలో జరిగే జనన మరణాలు, ఉపాధి, వర్షం, గురించి నమోదు చేయడం జరుగుతుంది, ఎంతవరకంటే చివరికి హాజీలు అనగా ఎవరెవరు హజ్ చేస్తారు అన్నటువంటి విషయం కూడా రాయడం జరుగుతుంది.

రెండవ ప్రత్యేకత: ఈ రాత్రిలో దైవదూతలు భూమిపై అవతరిస్తారు అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

﴿ تَنَزَّلُ ٱلْمَلَٰٓئِكَةُ وَٱلرُّوحُ فِيهَا ﴾

(ఆ రాత్రి దేవ దూతలు మరియు రూహ్ దిగివస్తారు)

రూహ్ అనగా దేవదూత జిబ్రాయిల్(అ) గారు ఇబ్నె కసీర్ (ర) ఈవాక్యం యొక్క వివరణలో ఈవిధంగా తెలియజేశారు, అనగా ఈ రాత్రి శుభాలతో కూడుకున్నటువంటిది అందువలన అతిఎక్కువగా దైవదూతలు అవతరణ జరుగుతుంది ఏవిధంగానైతే ఖురాన్ పారాయణ సమయంలో దైవదూతలు

అవతరిస్తారో మరియు జ్ఞానం నేర్చుకునే సభలలో దైవదూతలు హాజరావుతారో మరియు జ్ఞానం నేర్చుకునేందుకు బయలుదేరినటువంటి విద్యార్థుల యొక్క మార్గంలో వారి రెక్కలు పరుస్తారో అదేవిధంగా శుభాలు మేళ్ళూ తీసుకొని దైవదూతల అవతరిస్తారు.

మూడవ ప్రత్యేకత: అల్లాహ్ తఆలా ఈ రాత్రిని శుభప్రదమైనదిగా చేశాడు అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

﴿ إِنَّآ أَنزَلۡنَٰهُ فِي لَيۡلَةٖ مُّبَٰرَكَةٍۚ ﴾

(నిశ్చయంగా మేము దీనిని (ఈఖుర్ఆన్ ను) శుభప్రదమైన రాత్రిలో అవతరింప చేశాము.) (అల్ దుఖ్ఖాన్:3)

నాల్గవ ప్రత్యేకత: అల్లాహ్ ఈరాత్రిని సూర్యోదయం వరకు కూడా శాంతియుతమైనదిగా పేర్కొన్నాడు ప్రతి విధమైనటువంటి చెడు నుండి కల్లోలం నుండి ఆ రాత్రి శాంతియుతంగా ఉంటుంది ఎందుకంటే ఆరాత్రి సర్వమేళ్లు శుభాలు కలిగి ఉంటుంది, ఉదయం వరకు కూడా అలాగే ఉంటుంది.

ఐదవ ప్రత్యేకత: ఎవరైతే ఆరాత్రిలో నిల్చుని ఆరాధన చేస్తారో' అనగా నమాజులు చదువుతారో(పూర్తి విశ్వాసంతో) అలాంటి వారి కొరకు అల్లాహ్ ఎంతో గొప్ప పుణ్యఫలాన్ని తయారు చేసిఉంచాడు, మరియు ఆయనపై పూర్తి విశ్వాసం కలిగి ఉండి పుణ్యసంకల్పంతో నిల్చుంటే (ఖియామ్)చేస్తే అలాంటి వారి వెనుకటి పాపాలు క్షమించబడతాయి. అబూ హురైరా(రజి) కథనం ప్రకారం ప్రకారం ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా తెలియచేశారు (ఎవరయితే లైలతుల్ ఖద్ర్ రాత్రి నమాజ్ లో నిలచ్చుంటారో విశ్వాసంతో, పుణ్యాన్ని సంపాదించే ఉద్దేశ్యంతో పాటిస్తారో అతని వెనకటి పాపాలన్నీ మన్నించ బడతాయి) **(బుఖారీ-1901 ముస్లిం -759)**

ఆరవ ప్రత్యేకత: ఆ రాత్రిలో నమాజ్ నెలకొల్పడం వెయ్యి నెలల ఆరాధన కంటే ఎంతో మేలైనటువంటిది. అనగా 83 సంవత్సరాల ఆరాధన కంటే ఎక్కువ అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు.

﴿ لَيۡلَةُ ٱلۡقَدۡرِ خَيۡرٞ مِّنۡ أَلۡفِ شَهۡرٖ ٣ ﴾

(ఘనమైన రాత్రి వెయ్యి నెలల కంటే మేలైనది) (అల్ ఖద్ర్:3)

అబూ హురైరా(రజి) కథనం ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా తెలియచేశారు (రమజాన్ మాసం మొదలు కాగానే ఆకాశద్వారాలు తెరువబడతాయి. నరకద్వారాలు మూయబడతాయి. షైతానులను బంధించటం జరుగుతుంది. ఈనెలలో ఒక రేయి ఉంది. అది (ఘనతావిశిష్ఠతల రీత్యా) వెయ్యి నెలల కంటే శ్రేష్ఠమైనది. దాని (భాగ్యాని)కి నోచుకోనివాడు అన్నిరకాల మేళ్ళనూ కోల్పోయినట్లే.) (నసాయి -2106) ఇబ్నె సాది (ర) ఇలా అన్నారు ఇది ఎంతో మనస్సును అబ్బురపరిచేటువంటిది మరియు ఆశ్చర్యానికి లోనూ చేసేటువంటిది ఈ ఉమ్మత్ పై ఇది అల్లాహ్ యొక్క అనుగ్రహం, ఈ రాత్రి చేసే ప్రతి ఆచరణ వెయ్యి నెలల కంటే మేలైనది అనగా ఎనభై సంవత్సరాల కంటే ఎక్కువ జీవిత కాలాన్ని పొందిన వ్యక్తితో సామాన మైనది.

ఏడవ ప్రత్యేకత: మహాప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు ఆ లైలతుల్ ఖద్ర్ రాత్రిని వెతకడానికి చేసేకృషి ఇతర దినాలలో చేసేవారుకాదు, ఆయిషా (రజి) తెలియ జేస్తున్నారు మహాప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు చివరి పదిదినాలలో ఆరాధన కోసం ఎంతకృషిచేసేవారు అంటే అంతకృషి వేరేదినాలలో చేసేవారుకాదు(ముస్లిం1175)

మరో హదీసులో ఇలా ఉంది. ఆయిషా (రజి) కథనం ప్రకారం మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి అలవాటు ఏమిటంటే ఎప్పుడైతే రంజాన్ యొక్క చివరిదశ ప్రారంభం అవుతుందో అప్పుడు ఆయన రాత్రి మొత్తం మేల్కొని జాగారం

చేసేవారు మరియు తమ ఇంట్లో వారిని కూడా మేల్కొలిపేవారు ఆరాధన కొరకు నడుంబిగించేవారు. (బుఖారి 2024-ముస్లిం 1173)

నడుంబిగించడం అంటే: ఆరాధన కొరకు తమనితాము తయారుచేసుకోవడం, ఉత్సాహంతో మనసును లగ్నంచేసి ఆరాధనలో నిమగ్నం అయ్యేవారు, అలవాటును మించి ఆరాధన చేసేవారు భార్యల నుంచి దూరంగా ఉండేవారు, సంభోగం నుంచి కూడా దూరంగా ఉండేవారు.

ఎనిమిదవ ప్రత్యేకత: మహాప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు లైలతుల్ ఖద్ర్ రాత్రి వెతకడానికి రంజాన్ చివరిదశలో ఏతేకాఫ్ పాటించేవారు ఆయిషా(రజి) తెలియ జేస్తున్నారు. మహాప్రవక్త (సల్లల్లాహు అలైహివ సల్లం) వారు మరణం వరకు కూడా రంజాన్ యొక్క చివరిదశలో ఏతేకాఫ్ పాలించేవారు ఆయన తర్వాత ఆయన భార్యలు కూడా ఏతేకాఫ్ పాలించారు. (బుఖారి 2026 -ముస్లిం 1172)

అబూ సయీద్ ఖుద్రి(రజి) కథనం ప్రకారం మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా తెలియజేశారు; నేను లైలతుల్ ఖద్ర్ పొందడానికి మొదటిదశలో ఏతేకాఫ్ పాలించాను మళ్లీ దానితర్వాత రెండవదశలో కూడా ఏతేకాఫ్ పాలించాను అయితే ఆ తర్వాత నాదగ్గరకు జిబ్రాయిల్ దూత వచ్చాడు నాతో ఇలా అన్నాడు అది చివరిదశ రాత్రులలో ఉంది కనుక మీలో ఎవరైన ఇప్పుడు ఏతేకాఫ్ చేయాలనుకుంటే చేయండి. (ముస్లిం-1167)

తొమ్మిదోవ ప్రత్యేకత: ఆరాత్రిలో ప్రత్యేకంగా అల్లాహ్ తో క్షమాపణ వేడుకోవాలి, ఆయిషా(రజి) గారి కథనం ఆమె మహాప్రవక్త (సల్లలాహు అలైహి వసల్లం) గారితో ఇలా అన్నారు, ఓ ప్రవక్త గారు ఒకవేళ నేను లైలతుల్ ఖద్ర్ ను పొందితే ఆరోజు రాత్రి ఏమని వేడుకోవాలి అప్పుడు ప్రవక్త గారు అన్నారు ఈ విధంగా వేడుకో (ఓ అల్లాహ్ నువ్వు క్షమించేవాడవు క్షమించడాన్ని ఇష్టపడే వాడవు కనుక నువ్వు నన్ను క్షమించు) (అహ్మద్ 171/6)

పదోవ ప్రత్యేకత: అల్లాహ్ తఆలా ప్రత్యేకంగా ఈరాత్రి ఘనతలో ఒక సూరాను అవతరింపచేశాడు. ఇది ప్రళయం వరకు కూడా పఠించబడుతుంది దీని ద్వారా ఈ రాత్రి ఘనత మనకు తెలుస్తుంది, ఘనతకుగల కారణం ఆ రాత్రికిలో ఖుర్ఆన్ అవతరణ జరిగింది ప్రత్యేకంగా అల్లాహ్ యొక్క నామస్మరణ జరుగుతుంది, దేవదూతలు అవతరణ జరుగుతుంది ,మరియు ఎవరైతే ఆ రోజున నమాజ్ ఆరాధనను నెలకొల్పుతారో వారికి గొప్ప ప్రతిఫలం ఉంటుంది.

సమస్త ప్రశంసలు అల్లాహ్ కు మాత్రమే శోభిస్తాయి ఎవరైతే తన కారుణ్యంతో తన దాసుల కొరకు వరాల వసంతం రంజాన్ మాసాన్ని ప్రసాదించాడో.

అల్లాహ్ తో దుఆ ఏమనగా! అల్లాహ్ మనందరికీ ఆయన కోరుకున్న విధంగా రంజాన్ ఉపవాసాలు పాటించే భాగ్యాన్ని ప్రసాదించుగాక, మరియు ఆయన నామస్మరణలో ఆయనకు కృతజ్ఞత చూపడంలో ఆయన ఆరాధనలో చేయడంలో మనకు సహాయాన్ని చేకూర్చుగాక, ఇలా మనఅందరి జీవితాలలో ఖురాన్ శుభాలను అవతరింపజేయుగాక, నాకు మరియు మీకు ఆయన వాక్యాల నుండి ఉపదేశాన్ని పొందే భాగ్యాన్ని ప్రసాదించుగాక, నేను అల్లాతో పాపాల క్షమాపణ కొరకు వేడుకుంటున్నాను మీరు కూడా అల్లాహ్ తో పశ్చాతాపం చెందండి నిశ్చయంగా ఆయన క్షమించేవాడు మరియు కరుణించేవాడు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత

మీరు తెలుసుకోండి! అల్లాహ్ మీపై కరుణించుగాక అల్లాహ్ తఆలా తన వివేకంతో లైలతుల్ ఖద్ర్ నిదాచి ఉంచాడు. దీనికి గల కారణం ఒక విశ్వాసి దానిని పొందడానికి రమజాన్ చివరి పది రోజులు మొత్తం ఆరాధనలో గడపాలని మరియు అతి ఎక్కువగా పుణ్యం సంపాదించుకోవాలి అనే ఉద్దేశం. అలాకాకుండా ఒకవేళ

ఫలానా తేదీ అని తెలిసి ఉంటే కేవలం దాసుడు ఆ రాత్రిలో మాత్రమే ఆరాధన చేసేవాడు.

ఒకవేళ ఆ రాత్రి గురించి మహాప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారికీ తెలిసి ఉంటే దానిని వెతకడానికి పది రోజుల ఏతేకాఫ్ ఎందుకు పాటించేవారు కేవలం ఆఒక్క రోజు మాత్రమే పాటించేవారు కదా! మరియు తన ఉమ్మత్ కు చివరి పది రోజులు ఏతేకాఫ్ పాటించమనీ ఎందుకు ఆదేశించేవారు, కనుక దీని ద్వారా తెలిసిన విషయం ఏమిటంటే ఆ లైలతుల్ ఖద్ర్ రాత్రినీ పూర్తి పదిరోజుల్లో కూడా వెతకాలి, ఎందుకంటే దాని సమయం కచ్చితంగా తెలియదు మరియు ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు ఆ రాత్రిని బేసి సంఖ్య రాత్రులలో వెతకమని ఆదేశించారు, ఎందుకంటే ఆ రాత్రుల్లో ఉండే అవకాశం ఎక్కువగా ఉంటుంది మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా అంటున్నారు మీరు షబ్బే ఖద్ర్ రాత్రిని రంజాన్ మాసం యొక్క చివరి దశలో బేసి సంఖ్య రాత్రుల్లో వెతకండి.(బుఖారి - 2017)

ఆధారాల ద్వారా కూడా మనకు అర్థమయ్యేటువంటి విషయం ఏమిటంటే లైలతుల్ ఖద్ర్ ప్రతి సంవత్సరం కూడా వేరు వేరు రాత్రులలో వస్తుంది కానీ చివరి ఆ పది రాత్రుల్లో ఉంటుంది.

కనుక దైవ దాసుడు తప్పకుండా ఈ చివరి పదిదినాలు ఆరాధనలో నిమగ్నం అవ్వాలి ప్రజల్లో చాలామంది సోషల్ మీడియాలో ఒకే రాత్రి గురించి ప్రచారం చేస్తూ ఉంటారు అలాంటి విషయాలతో అప్రమత్తంగా ఉండాలి ఒకవేళ ఇందులో జాగ్రత్త వహించకపోతే ఆ రేయిని పొందే గొప్ప అవకాశాన్ని మనం పోగొట్టుకున్న వాళ్ళం అవుతాము.

ఓ అల్లాహ్ దాసులారా తప్పకుండా ఈ చివరి దశ రంజాన్ లో ఇతర రోజులు కంటే అతి ఎక్కువగా ఆరాధన చేస్తూ కష్టపడాలి. దీనికి రెండు కారణాలు ఉన్నాయి ఒకటి లైలతుల్ ఖద్ర్ రేయిని పొందడానికి రెండు ఈ మాసం ముగుస్తుంది కాబట్టి వచ్చే

సంవత్సరం వరకు బ్రతికుంటామో లేదో తెలియదు కాబట్టి ప్రతి ఒక్కరూ ఎక్కువగా ఆరాధన చేయాలి.

ఈ విషయాన్ని కూడా తెలుసుకోండి అల్లాహ్ మీపై కారునించుగాక అల్లాహ్ మీకు ఒక పెద్ద ఆచరణ కై అజ్ఞాపించి ఉన్నాడాని మీరు గుర్తుపెట్టుకోండి అల్లాహ్ ఇలా అన్నాడు:

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

(నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.) (అల్ అహ్ జాబ్:56)

ఓ అల్లాహ్! నీ దాసుడు మరియు నీప్రవక్త అయిన ముహమ్మద్ సల్లల్లాహు అలైహివ సల్లమ్ పై నీ కారున్యాన్ని అవతరింప చేయి ఆయన ఖలీఫాలు,తాబయీనులను పూర్తి చిత్తశుద్ది తో అనుసరించే వారిని ఇష్టపడు ప్రేమించు.

ఓ అల్లాహ్! ఇస్లాం ముస్లిం లకు గౌరవ మర్యాదలు ప్రసాదించు షిర్క్ ,ముష్రిక్ లను అవమాన బరుచు నీవు నీ ధర్మం అయిన ఇస్లాం కు శత్రువులు ఎవరైతే ఉన్నారో వారిని సర్వ నాశనం చేయి మరియు ఏకేశ్వరోపశకులకు నీ సహాయాన్ని అందించు.

سُبۡحَٰنَ رَبِّكَ رَبِّ ٱلۡعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلۡمُرۡسَلِينَ وَٱلۡحَمۡدُ لِلَّهِ رَبِّ ٱلۡعَٰلَمِينَ

అంశము: రమజాన్ పండుగ గురించి పది ముఖ్యమైన విషయాలు

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

అన్నిటికంటే ఉత్తమమైనమాట అల్లాహ్ మాట, మరియు అందరికంటే ఉత్తతమైనపద్దతి ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లమ్ వారిపద్దతి. అన్నిటికంటే నీచమైనది ఇస్లాంలో క్రొత్తగా సృష్టించబడివి. బిద్అత్ కార్యకలాపాలు మరియు ఇస్లాం లో క్రొత్తగా సృష్టించబడిన ప్రతి కార్యము బిద్అత్ క్రిందికే వస్తుంది మరియు ప్రతి బిద్అత్ మార్గభ్రష్టత్వము మరియు ప్రతి మార్గభ్రష్టత్వము నరకములోకి తీసుకువెళ్ళేదే.

1. ఓ అల్లాహ్ దాసులరా! అల్లాహ్ తో భయపడవలసిన విధంగా భయపడండి మరియు ఎల్ల వేళలా దైవభీతి కలిగి ఉండండి, మరియు ఇస్లాం పై స్థిరంగా ఉండండి మరియు ఆయన మనందరినీ ఈ రమజాన్ చివరి వరకు చేర్చినందుకు అల్లాహ్ కు స్తోత్రాలు మరియు కృతజ్ఞతలు తెలుపుతూ ఉండండి అల్లాహ్ సాక్షిగా ఇది ఆయన యొక్క గొప్పవరం అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

﴿ وَلِتُكۡمِلُواْ ٱلۡعِدَّةَ وَلِتُكَبِّرُواْ ٱللَّهَ عَلَىٰ مَا هَدَىٰكُمۡ وَلَعَلَّكُمۡ تَشۡكُرُونَ ١٨٥ ﴾

(మీరు ఉపవాసాల నిర్ణీత సంఖ్యను పూర్తి చేసుకోవాలన్నది తాను అనుగ్రహించిన సన్మార్గ భాగ్యానికి ప్రతిగా ఆయన గొప్పతనాన్ని కీర్తించి తగురీతిలో మీరు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకోవాలన్నది ఆయన అభిలాష!) (అల్ బఖర:185)

కనుక మనందరము ఈమాసాన్ని పూర్తి చేసుకున్నందుకు గాను అల్లాహ్ ను కీర్తించాలి మరియు కృతజ్ఞతతో ఆయన ఆరాధన చేస్తూఉండాలి.

2. ఓ ముస్లింలారా! నిశ్చయంగా అల్లాహ్ వాక్కు సత్యమైనది (రమజాన్ కేవలం లెక్కించ బడిన దినాలే) ఆ పగలు రాత్రి ఎంత వేగంగా గడిచి పోయాయో అసలు ఎలా గడిచిపోయాయో మీకు తెలుస్తుందా?

3. ఓ విశ్వాసులారా! పూర్తి రమజాన్ ను పొందినందుకు, మరియు అందులో ఉపవాసాలు పాటించినందుకు, మీకు అభినందనలు మరియు ఈ రమజాన్ రాత్రులలో మేల్కొని ఆరాధనలు చేసినందుకు మీకు అభినందనలు ఎందుకంటే ఎంతో మంది ఈ రమజాన్ మాసం రాక మునుపే వెళ్లిపోయారు. ఈ రమజాన్ చివరి దశను కూడా పొందలేక పోయారు, ఆయన తన వారాల జల్లును తన అనుగ్రహాలను మనపై కరిపించినందుకు వేయి నూళ్ళ కోటాను కోట్ల స్తుతులూ స్తోత్రాలు తెలియ చేస్తున్నాను.

4. ఓ ముస్లింలారా! మీ అందరికీ ఈరంజాన్ పండుగ శుభాకాంక్షలు. మరియు ఇస్లాం మూలస్తంభాలలో ఒకటైన ఈ ఉపవాసాలు పూర్తి చేసుకున్నందుకు గాను నేను అభినందనలు తెలియజేస్తున్నాను, మీరు అల్లాహ్ యొక్క గొప్పదనాన్ని కొనియాడుతూ ఉండండి , ఆయన ఏకత్వాన్ని గురించి చాటి చెప్పండి మరియు అల్లాహ్ పట్ల దృఢమైన నమ్మకాన్ని కలిగి ఉండండి, ఈ రమజాన్ లో మీసత్కార్యాలను రెట్టింపు అయ్యి ఉండవచ్చు, పాపాలు క్షమించబడవచ్చు మరియు మీఅంతస్తులు కూడా పెంపొందించవచ్చు.

5. అల్లాహ్ దాసులారా! సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క వివేకం ఏమిటంటే ఆయన రెండు గొప్ప సందర్భాల తర్వాత మన కొరకు రెండు పండుగలను ప్రసాదించాడు. ఒకటి: ఉపవాసాలు ముగించుకున్న తర్వాత రంజాన్ పండుగ. రెండు: హజ్జ్ పూర్తి చేసుకున్న తర్వాత బక్రీద్ పండుగ జరుపరకుంటాము. మరియు మన ఈ పండుగలలో ఎన్నో గొప్ప ఆరాధనలుఉన్నాయి నమాజ్, రోజా, జిక్ర్, ఖుర్బానీ, ఫిత్రాదానం మొదలైనవి. అంతేకాదు ఈ శుభసందర్భంలో బంధుత్వ సంబంధాలు పెరుగుతాయి, బంధుమిత్రుల కలయిక జరుగుతుంది, ఒకరినొకరు ప్రేమానురాగాలతో కలుసుకుంటారు, ఒకరి పట్ల మరొకరు మన్నింపులవైఖరి అవలంభిస్తారు, మరియు కుల్లుకుతంత్రాలు, ఈర్ష్యద్వేషాలు అన్నింటిని మరిచిపోయి అందరూ కలిసిమెలిసిపోతారు. ఒకవేళ మనలో ఎవరైనా ఈ విధంగా సంబంధాలు తెంపుకొని ఉంటే వారు తప్పకుండా ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సరికొత్త రీతిలో సంబంధాలను బలపరచుకొని సంతోషాలను పంచాలి.

6. ఓ విశ్వాసులారా! బహుదైవారాలకులు మరియు అన్యమతస్తుల దేశాలలో కనిపించని మన ఈ స్వచ్ఛమైన పండుగ శుభాకాంక్షలు మీకు తెలియజేస్తున్నాను వారి పండుగలలో పాపము మరియు అల్లాహ్ అవిధేయత తప్ప మరి ఏమీ కానరావు ఈ విధమైన దురాచరణల ద్వారా వారు అల్లాహ్ తో దూరం పెంచుకుంటున్నారు.

అల్లాహ్ దాసులారా! అల్లాహ్ యొక్క ఈ కారుణ్యం పట్ల సంతోషంగా ఉండండి ఎందుకంటే అల్లాహ్ ఇలాఅంటున్నాడు:

﴿ قُلْ بِفَضْلِ ٱللَّهِ وَبِرَحْمَتِهِۦ فَبِذَٰلِكَ فَلْيَفْرَحُوا۟ هُوَ خَيْرٌ مِّمَّا يَجْمَعُونَ ﴿٥٨﴾ ﴾

(ఇలా అను ఇది అల్లాహ్ అనుగ్రహం వల్ల మరియు ఆయన కారుణ్యం వల్ల, కావున దీనితో వారిని ఆనందించమను, ఇది వారు కూడబెట్టే దాని కంటే ఎంతో మేలైనది.) (యూనుస్:58)

7. ఓ ముస్లింలారా! పండుగపూట అందంగా తయారవ్వండి మరియు సుగంధం పరిమళాలను పూసుకోండి మరియు ఇతరులకు కూడా పూయండి. ఇమామ్ మాలిక్ (ర) గారు ఇలాతెలియజేస్తున్నారు: నేను అహ్లె ఇల్మ్ ద్వారా విన్నాను వారు తప్పనిసరిగా ప్రతి పండుగ రోజున అందంగా తయారై సుగంధ పరిమళాలను పూసుకునేవారు. (షరహ్ బుఖారి లిఇబ్నె రజబ్ 68/6)

8. ఓ విశ్వాసులారా! ఈ పండుగ రోజున మన ఇళ్ల ద్వారాలతో పాటు మన హృదయాల ద్వారాలను కూడా తెరిచి ఉంచండి, ఒకరి కొరకు మరొకరు తప్పక దుఆ చేయండి అల్లాహ్ తఆల అందరి సత్కర్మలను స్వీకరించుగాక! మరియు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకోండి, మన సహాబాలు కూడా ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకునేవారు, మరియు ఇలా అనేవారు అల్లాహ్ మీసత్కార్యాలను మరియు మాసత్కార్యాలను స్వీకరించుగాక.

9. ఓ ముస్లింలారా! గతించిన పొరపాట్లను మన్నించడం విధేయత యొక్క గొప్ప చర్యలలో ఒకటి మరియు అల్లాహ్ వద్ద దీనికొరకు గొప్ప ప్రతిఫలం ఉంది అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ فَمَنْ عَفَا وَأَصْلَحَ فَأَجْرُهُۥ عَلَى ٱللَّهِ ۚ ﴾

(కానీ ఎవరైనా క్షమించి సంధి చేసుకుంటే అతని ప్రతిఫలం అల్లాహ్ దగ్గర ఉంది) (అల్ షూరా:40)

అల్లాహ్ వద్ద ప్రతిఫలం ఉందంటే వాస్తవంగా ఈ పని ఎంతోగొప్పది అన్న విషయం మనకు ఇక్కడ అర్థమవుతుంది.

ఓ విశ్వాసులారా! హృదయాలను పరిశుభ్రపరచుకోండి ఇది కూడా ఒక గొప్ప ఆచరణ దీని కొరకు కూడా మంచి సాఫల్యం ఉంది అల్లాహ్ ఇలా అంటున్నాడు.

﴿ قَدۡ أَفۡلَحَ مَن زَكَّىٰهَا ۝٩ وَقَدۡ خَابَ مَن دَسَّىٰهَا ۝١٠ ﴾

(వాస్తవానికి తన ఆత్మను శుద్ధపరచుకున్నవాడే సఫలుడౌతాడు మరియు వాస్తవానికి దానిని అణగ ద్రొక్కిన వాడే విఫలుడౌతాడు) (అల్ షమ్స్:9-10)

అల్లాహ్ దాసులారా! సంతోషాన్ని కలుగజేసేటువంటి పనులలో ఒకటి సంబంధాలను కలుపుకోవడం, సంవంత్సరం మొత్తంలో మనిషి మనసులో ఉండేటువంటి ఈర్ష ద్వేషాల నుండి మనిషి తన హృదయాన్ని పరిశుభ్రపరచుకోవాలి. ఆవ్యక్తి కొరకు శుభవార్త ఉంది ఎవరైతే ఈ పండుగ రోజున సద్వినియోగం చేసుకుని తెగిపోయినటువంటి బంధాలను కలుపుకుంటాడో మరియు విరిగిన హృదయాలను కలుపుతాడో. తద్వారా కుటుంబంలో ఏర్పడిన కలహాలు దూరమైపోతాయి కుటుంబమంతా సంతోషంగా ఉంటుంది.

ఓ అల్లాహ్ సమస్త ప్రశంసలు సకల ఆరాధనలు అన్నీ కూడా నీకే శోభిస్తాయి, నీ కారుణ్యంతో మమ్మల్ని అందరినీ ఈ రమజాన్ మాసం చివరి వరకు చేర్చి పండుగను మాకు ప్రసాదించావు, ఓ అల్లాహ్ నీకు విధేయత చూపడంలో మాకు సహాయం చేయి, ఓ అల్లాహ్ మాకు నీ ప్రేమని ప్రసాదించు మరియు నీకు దగ్గర చేసేటువంటి ప్రతి పనిపై మాకు ప్రేమను ప్రసాదించు, ఓ అల్లాహ్ మేము మాపాప క్షమాపణ గురించి నిన్ను వేడుకుంటున్నాము నిశ్చయంగా నువ్వు ఎంతో క్షమాగుణం కలవాడవు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత

10. ఓ అల్లాహ్ దాసులారా! అల్లాహ్ మిమ్మల్ని కరుణించుగాక! మీరు తెలుసుకోండి అన్నిటికంటే గొప్ప ఆనందం అల్లాహ్ ను కలిసి ఆయన దగ్గరనుండి మనం చేసినటువంటి సత్కార్యాల ప్రతిఫలం పొందేటప్పుడు లభించేది. అల్లాహ్ తఆల

స్వర్గవాసులతో ఇలా అంటాడు; ఓ స్వర్గ వాసులారా? అప్పుడు స్వర్గవాసుల సమాధానం ఇస్తారు, ఓ అల్లాహ్! మేము నీసన్నిధిలో హాజరయ్యాము అప్పుడు అల్లాహ్ ఇలా అంటాడు, మీరు సంతోషంగా ఉన్నారా! అప్పుడు వారు అంటారు ఎందుకు కాదు! అల్లాహ్ మీరు ఈ సృష్టిలో ఎవరికీ ప్రసాదించనివి మాకు ప్రసాదించారు. అప్పుడు అల్లాహ్ ఇలా అంటాడు, ఏమిటి దాని కంటే ఉత్తమమైనటువంటి దానిని మీకు ప్రసాదించనా! స్వర్గ వాసులు ఇలా ఉంటారు, ఓమా ప్రభువా! దీనికంటే మేలైనది ఇంకేం ఉంటుంది. అప్పుడు అల్లాహ్ ఇలా అంటాడు ఇప్పటి నుండి నేను శాశ్వతంగా మీ పట్ల ఇష్టడనయ్యాను ఇక ఎప్పటికీ మీపై ఆగ్రహించను.(బుఖారి 6549 - ముస్లిం 2829)

11. ఓ విశ్వాసులారా! ఈ రమజాన్ మాసము సంస్కరణ కోసం అల్లాహ్ తో సంభందాన్ని దృడపరచుకోవడానికి అతి గొప్ప అవకాశం కనుక మీరందరూ కూడా ఆరాధనలో నిమగ్నమై ఉండండి ఎందుకంటే ఆరాధన రమజాన్ తో ముగిసిపోదు, మనిషి మరణం వరకు కూడా సదా చరణ చేస్తూఉండాలి అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ وَٱعۡبُدۡ رَبَّكَ حَتَّىٰ يَأۡتِيَكَ ٱلۡيَقِينُ ٩٩ ﴾

(మరియు తప్పక రాబోయే ఆ అంతిమ ఘడియ (మరణం) వచ్చే వరకు, నీ ప్రభువును ఆరాదిస్తూఉండు) (అల్ హిజ్ర్:99)

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా తెలియజేశారు: అల్లాహ్ వద్ద అన్నిటికంటే ఇష్టమైనటువంటి ఆచరణ ఎల్లకాలం చేస్తూ ఉండేటువంటిది అది ఎంతచిన్న ఆచరనైనా సరే. (బుఖారి 5861)

ఓ ముస్లింలారా! రమజాన్ తర్వాత సదాచరణపై స్థిరంగా ఉండటం ఇది అల్లాహ్ వద్ద ఆచరణ స్వీకారయోగ్యం పొందడానికి సూచన దీనికి వ్యతిరేకంగా కేవలం

రమజాన్ లో మాత్రమే చేసి మిగతా రోజుల్లో మానుకోవడం ఇది అజ్ఞానము, అల్లాహ్ యొక్క భాగ్యం నుంచి దూరం అవడానికి ఒక సూచన. ఎందుకంటే రమజాన్ ప్రసాదించిన ప్రభువే మిగతా నెలలు కూడా మనకు ప్రసాదించాడు, ఒక వ్యక్తి గురించి సలఫ్ పండితులను ఈ విధంగా అడగడం జరిగింది. ఎవరైతే కేవలం రమజాన్ లో మాత్రమే ప్రార్థన చేస్తాడో మరియు ఇతర దినాలలో ఆరాధనను వదిలిపెడతాడు ఆ వ్యక్తి గురించి చెప్పండి? ఆయన ఇలా సమాధానం ఇచ్చారు ఆ వ్యక్తి లేక ఆ జాతి చెడ్డది ఎవరైతే కేవలం అల్లాహ్ ని రమజాన్ లోనే గుర్తు చేసుకుంటారో.

ఓ విశ్వాసులారా! ముస్లింల యొక్క ఒక ఉత్తమ గుణం ఏమిటంటే వారు విధేయతా పరులై ఉంటారు విధేయత అంటే ఆరాధనపై స్థిరంగా ఉండటమే అల్లాహ్ విధేయత చూపేవారు గురించి ఈ విధంగా తెలియజేస్తున్నాడు:

﴿ إِنَّ ٱلْمُسْلِمِينَ وَٱلْمُسْلِمَٰتِ وَٱلْمُؤْمِنِينَ وَٱلْمُؤْمِنَٰتِ وَٱلْقَٰنِتِينَ وَٱلْقَٰنِتَٰتِ وَٱلصَّٰدِقِينَ وَٱلصَّٰدِقَٰتِ وَٱلصَّٰبِرِينَ وَٱلصَّٰبِرَٰتِ وَٱلْخَٰشِعِينَ وَٱلْخَٰشِعَٰتِ وَٱلْمُتَصَدِّقِينَ وَٱلْمُتَصَدِّقَٰتِ وَٱلصَّٰٓئِمِينَ وَٱلصَّٰٓئِمَٰتِ وَٱلْحَٰفِظِينَ فُرُوجَهُمْ وَٱلْحَٰفِظَٰتِ وَٱلذَّٰكِرِينَ ٱللَّهَ كَثِيرًا وَٱلذَّٰكِرَٰتِ أَعَدَّ ٱللَّهُ لَهُم مَّغْفِرَةً وَأَجْرًا عَظِيمًا ﴿٣٥﴾ ﴾

(నిశ్చయంగా ముస్లిం పురుషులు – ముస్లిం స్త్రీలు, విశ్వాసులైన పురుషులు – విశ్వాసులైన స్త్రీలు, విధేయులైన పురుషులు- విధేయులైన స్త్రీలు, సత్యసంధులైన పురుషులు – సత్యసంధులైన స్త్రీలు, సహనశీలురైన పురుషులు – సహనవతులైన స్త్రీలు, అణకువ గల పురుషులు – అణకువ గల స్త్రీలు, దానధర్మాలు చేసే పురుషులు – దానధర్మాలు చేసే స్త్రీలు, ఉపవాసం ఉండే పురుషులు – ఉపవాసం ఉండే స్త్రీలు, తమ మర్మాంగాలను కాపాడుకునే పురుషులు – కాపాడుకునే స్త్రీలు, అల్లాహ్‌ను అత్యధికంగా స్మరించే పురుషులు – స్మరించే స్త్రీలు – వీరందరి కోసం అల్లాహ్ (విస్తృతమైన) మన్నింపును, గొప్ప పుణ్యఫలాన్ని సిద్ధం చేసి ఉంచాడు.) (అల్ అహ్ జాబ్:35)

12. ఓ అల్లాహ్ దాసులారా! రమజాన్ తర్వాత షవ్వాల్ నెల యొక్క ఆరు ఉపవాసాలు ఉండటం ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి సాంప్రదాయం మరియు అల్లాహ్ దీని కొరకు గొప్ప ప్రతిఫలం ఉందని వాగ్దానం చేశాడు. అబూ అయ్యూబ్ (రజి) కథనం ప్రకారం ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు ఇలా తెలియజేశారు: ఎవరైతే రమజాన్ యొక్క ఉపవాసాలు ఉంటారో మరియు ఆతర్వాత షవ్వాల నెల యొక్క ఆరు ఉపవాసాలు ఉంటారో వారు పూర్తి సంవత్సరం యొక్క ఉపవాసాలు ఉన్నట్లే (ముస్లిం-1164)

ఈ ఆరు ఉపవాశాలు ప్రసాదించడానికి గల కారణం ఏమిటంటే రంజాన్ యొక్క విధి చేయబడినటువంటి ఉపవాసాలలో ఏదైనా లోపం ఉండి ఉంటే ఈ నఫీల్ ఉపవాసాల ద్వారా అవి చెరిగిపోతాయి, ఎందుకంటే ఉపవాసి ఉపవాస స్థితిలో ఉన్నప్పుడు అతనితో ఏదైనా పొరపాటు జరిగిఉంటుంది కనుక ఈ ఉపవాసాలు ఆ సమయంలో ఏర్పడినటువంటి ఆ యొక్క కొరతని పూర్తి చేస్తాయి.

పండుగ గురించి ఇంకా ఎన్నో విషయాలు ఉన్నాయి కనుక ఒక విశ్వాసి రంజాన్ పండుగ సందర్భంగా వీటిని గుర్తు పెట్టుకోవాలి, మరియు వాటిపై ఆచరించాలి మరియు కేవలం వాటిని ఒక రివాజుగా భావించి వదిలి పెట్ట కూడదు.

ఓ అల్లాహ్ మా పాపాలను మరియు మా ఆచరణలో ఏర్పడిన కొరతను క్షమించు, ఓ అల్లాహ్ మమ్ములను ఆ నరకాగ్ని నుంచి రక్షించు,మాకు మోక్షాన్ని ప్రసాదించు,ఓ అల్లాహ్ మాకు స్వర్గాన్ని ప్రసాదించు మరియు ఫిర్దౌస్ యొక్క వారసులుగా చేయు మరియు ఎటువంటి లెక్కాపత్రం లేకుండా మరియు శిక్ష లేకుండా మమ్మల్ని స్వర్గంలోకి ప్రవేశింప చేయి.

سُبْحَٰنَ رَبِّكَ رَبِّ ٱلْعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلْمُرْسَلِينَ وَٱلْحَمْدُ لِلَّهِ رَبِّ ٱلْعَٰلَمِينَ

అంశము:జిల్ హిజ్జా నెల పది రోజుల ప్రత్యేకతలు మరియు ఘనత

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

అన్నిటికంటే ఉత్తమమైనమాట అల్లాహ్ మాట, మరియు అందరికంటే ఉత్తమమైన పద్ధతి ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి పద్ధతి. అన్నిటికంటే నీచమైనది ఇస్లాంలో క్రొత్తగా సృష్టించబడివి, మరియు ఇస్లాంలో క్రొత్తగా సృష్టించబడిన ప్రతికార్యము బిద్అత్ క్రిందికే వస్తుంది మరియు ప్రతి బిద్అత్ మార్గభ్రష్టత్వము మరియు ప్రతి మార్గభ్రష్టత్వము నరకములోకి తీసుకువెళ్ళేదే.

ఓ ముస్లింలారా! అల్లాహ్ దైవభీతిని కలిగి ఉండండి ఎల్లవేళలా మనసులో ఆయన భయాన్ని సజీవంగా ఉంచండి మరియు ఆయనకు విధేయత చూపండి అవిధేయత నుండి జాగ్రత్త వహించండి మరియు తెలుసుకోండి అల్లాహ్ తన సృష్టి రాశులలో కొన్నింటికి కొన్నింటిపై ప్రాధాన్యతను ఇచ్చాడు అవి మనుషులైనా, ప్రదేశమైనా, సమయమైనా లేదా ఏదైనా ఆరాధనైనా మరియు దీని వెనుక వివేకాత్మకమైనటువంటి నిర్ణయం ఉంటుంది ఇది కేవలం అల్లాహ్ కి మాత్రమే తెలుసు! అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ وَرَبُّكَ يَخۡلُقُ مَا يَشَآءُ وَيَخۡتَارُۗ مَا كَانَ لَهُمُ ٱلۡخِيَرَةُۚ ﴾

(నీ ప్రభువు తాను కోరిన దాన్ని సృష్టిస్తాడు, తాను కోరిన వారిని ఎంపిక చేసుకుంటాడు. వారిలో ఎవరికీ ఎటువంటి అధికారం లేదు.) (అల్ ఖసస్:68)

మనం ఈఉపన్యాసంలో జిల్ హిజ్జా మాసం యొక్క మొదటి పది దినాలకు ఉన్నటువంటి గొప్పదనం మరియు ప్రత్యేకతలను గురించి తెలుసుకుందాం!

మొదటి ప్రత్యేకత ఏమిటంటే; అల్లాహ్ తఆలా ఈ దినముల గురించి ప్రత్యేకంగా ఖురాన్ లో తెలియజేశాడు. అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿لِّيَشۡهَدُواْ مَنَٰفِعَ لَهُمۡ وَيَذۡكُرُواْ ٱسۡمَ ٱللَّهِ فِيٓ أَيَّامٖ مَّعۡلُومَٰتٍ عَلَىٰ مَا رَزَقَهُم مِّنۢ بَهِيمَةِ ٱلۡأَنۡعَٰمِ﴾

(వారు తమ ప్రయోజనాలు పొందటానికి రావాలి. అల్లాహ్ తమకు ప్రసాదించిన తమ పెంపుడు పశువుల మీద ఆ నిర్ణీత దినాలలో అల్లాహ్ నామాన్ని స్మరించాలి (ఉచ్చరించాలి)). (అల్ హజ్జ్:28)

ఈ వాక్యంలో ఉన్న "నిర్ణీత దినాలు" అనగా జిల్ హిజ్జా మాసం యొక్క పది దినాలు. ఇబ్నే అబ్బాస్ (రజి) ఇలా తెలియజేశారు నిర్ణిత దినాలు అనగా జిల్ హిజ్జా మాసం యొక్క మొదటి పది దినాలు

జిల్ హిజ్జా మాసం యొక్క మొదటి ప్రతి దినాలు ఘనత కలిగినటువంటివి అనడానికి మరొక ఆధారం ఏమిటంటే అల్లాహ్ తఆలా వాటి రాత్రుల యొక్క ప్రస్తావన చేస్తూ ఇలా అంటున్నాడు:

﴿وَٱلۡفَجۡرِ ۝١ وَلَيَالٍ عَشۡرٖ﴾

(ఉషోదయం సాక్షిగా! పది రాత్రుల సాక్షిగా!) (అల్ ఫజ్ర్:1-2)

ఇబ్నే కసీర్ (ర) ఈ వాక్యం యొక్క వివరణలో పది రాత్రుల యొక్క ప్రస్తావన చేసి ఇవి జిల్ హిజ్జా మాసపు మొదటి పది రోజులే అని తెలియజేశారు. ఇబ్నే అబ్బాస్, ఇబ్నే జుబైర్, ముజాహిద్ మరియు ఇతర పండితుల యొక్క అభిప్రాయం కూడా ఇదే.

జిల్ హిజ్జా మాసం యొక్క పది రోజుల శ్రేష్ఠతకు గల మరో కారణం ఏమిటంటే ఆ దినాలలో చేసేటువంటి ఆచరణ పుణ్యఫలం రీత్యా సంవత్సరంలోని ఇతర రోజులు కంటే ఎక్కువగా ఉంటుంది. హజ్రత్ ఇబ్న్ అబ్బాస్ (రజి) కథనం ప్రకారం, దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: జిల్ హిజ్జా మాసపు తొలి పదిరోజుల్లో చేయబడిన సత్కార్యాల కన్నా ఇతర దినాల్లో చేసిన సత్కార్యాలేవీ దేవుని దృష్టిలో అత్యంత ప్రియమైనవి కావు.

అది విని సహచరులు సందేహ పడుతూ, "దైవప్రవక్తా! అల్లాహ్ మార్గంలో చేయబడే పోరాటం కూడా (దాని కన్నా ప్రియమైనది) కాదా?" అని అడిగారు. దానికి సమాధానమిస్తూ, "అల్లాహ్ మార్గంలో చేయబడిన పోరాటం కూడా (ప్రియమైనది) కాదు. ఒకవేళ ఎవరయినా ధన ప్రాణాలు సమేతంగా బయలుదేరి వాటిలో ఏదీ తిరిగిరాకపోతే (అంటే దైవమార్గంలో వీరమరణం పొందితే మాత్రం నిశ్చయంగా అతను శ్రేష్ఠుడే)" అని చెప్పారు. (బుఖారీ)

ఇబ్నే రజబ్ (ర) ఈ హదీస్ యొక్క సారాంశాన్ని తెలియజేస్తూ ఇలా అంటున్నారు: నిశ్చయంగా ఇది ఒక గొప్ప హదీస్ ఎందుకంటే ఏదైనా చిన్న ఆచరణ ఘనత కలిగినటువంటి సమయంలో చేయడం మూలంగా ఆ సమయానికి ఉన్నటువంటి ప్రాధాన్యత రీత్యా ఆచరణ యొక్క ఘనత కూడా పెరుగుతుంది, మరియు అదే విధంగా జిల్ హిజ్జా యొక్క మొదటి పది రోజులలో చేసేటువంటి ఆచరణలు ఇతర దినాలలో చేసేటువంటి ఆచరణలు కంటే గొప్పవిగా పేర్కొనడం జరిగింది. అయితే అందులో కేవలం జిహాద్ కు మాత్రమే మినహాయింపు ఇవ్వబడింది అది కూడా ధన మన ప్రాణాలతో బయలుదేరి మళ్లీ తిరిగి రాకపోవడం. అనగా ఈ హదీస్ ద్వారా వెలువడేటువంటి మరొక విషయం ఏమిటంటే జిల్ హిజ్జా యొక్క మొదటి దినాలలో చదివే నఫిల్ రంజాన్ యొక్క చివరి భాగంలో చదివే నఫీల్ కంటే ఉత్తమమైనవి. అదేవిధంగా జిల్ హిజ్జా యొక్క పది రోజులలో చేయబడే ఫరజులు ఇతర దినాలలో చేయబడే ఫరజ్ ల కంటే గొప్పవి.

జిల్ హిజ్జా యొక్క పది దినాల యొక్క శ్రేష్టతకు గల మరొక కారణం: ఈ పది దినాలలో అరఫా దినము కూడా ఉంది అల్లాహ్ తఆలా తన ధర్మాన్ని పరిపూర్ణంగావించిన రోజు మరియు ఈ వాక్యం అవతరణ కూడా జరిగింది:

﴿ ٱلۡيَوۡمَ أَكۡمَلۡتُ لَكُمۡ دِينَكُمۡ وَأَتۡمَمۡتُ عَلَيۡكُمۡ نِعۡمَتِي وَرَضِيتُ لَكُمُ ٱلۡإِسۡلَٰمَ دِينٗاۚ ﴾

(ఈ రోజు మీ కొరకు మీ ధర్మాన్ని పరిపూర్ణం గావించాను. మీపై నా అనుగ్రహాన్ని పూర్తిచేశాను.) (అల్ మాయిదా:3)

జిల్ హిజ్జా యొక్క పది దినాల యొక్క శ్రేష్టతకు గల మరొక కారణం: ఈ పది దినాలలో ఖుర్బాని దినం కూడా ఉంది. ఈ దినమునే "పెద్ద హజ్" అని కూడా అంటారు, ఈ రోజున ఎన్నో ఆరాధనలు ఏకమవుతాయి ఖుర్బానీ, తవాఫ్ కాబా (ప్రదక్షణ), సఫా, మర్వా కొండల మధ్య పరిగెత్తడం (సయీ చేయడం), శిరోముండనం, జమరాత్ (షైతాన్) కు రాళ్ళు విసరడం మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు హదీసులో ఇలా తెలియజేశారు: అల్లాహ్ తఆలా దగ్గర అత్యంత గొప్ప దినము ఖుర్బాని దినము అనగా (జిల్ హిజ్జా మాసం పదోవదినం) ఆ తరువాత ఖుర్రా దినము, అనగా జిల్ హిజ్జా మాసం పదకొండవ దినము.(అబూ దావూద్)

ఇక్కడ ఖుర్బానీ దినాన్ని ఖుర్రా దినముగా పేర్కొనడం జరిగింది దీనికి గల కారణం ఏమిటంటే ఆ రోజున హాజీలు మినా ప్రదేశంలో ఆగి ఉంటారు.

ఓ ముస్లిం లారా ఈ పది దినాలలో చేసేటువంటి ఆరు గొప్ప ఆచరణలు ఉన్నాయి అవి ;

1. అతి ఎక్కువగా అల్లాందులిల్లాహ్, లా ఇలాహ ఇల్లల్లాహ్, అల్లాహు అక్బర్ అని స్మరిస్తూ ఉండాలి అబ్దుల్లా బిన్ ఉమర్ (రజి) కథనం ప్రకారం ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు ఇలా తెలియచేశారు అల్లాహ్ వద్ద ఈ

పదిరోజుల్లో చేయబడిన సత్కార్యాల కన్నా ఇతర దినాల్లో చేసిన సత్కార్యాలేవీ అత్యంత ప్రియమైనవి కావు, కనుక ఈ పది రోజుల్లో లా ఇలాహ ఇల్లల్లాహ్ అల్లాహు అక్బర్ అల్హందులిల్లాహ్ ను ఎక్కువగా స్మరిస్తూ ఉండండి (అహ్మద్)

బుఖారి (ర) వారు ఇలా అన్నారు ఇబ్నే ఉమర్ మరియు అబూ హురైరా వారు ఈ పది దినాలలో బజారులోకి వెళ్లి అతి బిగ్గరగా తక్బీర్ పలికేవారు, అది చూసి అక్కడ ఉన్న వారందరూ కూడా వారితో పాటు తక్బీర్ పలికే వారు (బుఖారి)

తక్బీర్ ఇలా పలకాలి; (అల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్ "లా ఇలాహ ఇల్లల్లాహ్ అల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్ వలిల్లాహిల్ హమ్ద్)

కాబట్టి ఈ పది దినములలో అతి ఎక్కువగా అల్లాహ్ ని స్మరించడం ఉన్నతమైన ఆచరణగా తెలుపబడింది ఇళ్లల్లో, బజారుల్లో అల్లాహ్ స్మరణకు అనుమతించబడిన ప్రతి చోట ఈ విధంగా అల్లాహ్ ను స్మరించడం ఉత్తమం. దీని ద్వారా అల్లాహ్ యొక్క మహిమ ఆయన ఎంత గొప్పవాడో ప్రదర్శించబడుతుంది. మరియు వీటిని పలించేటప్పుడు పురుషులు ఒకేసారి బిగ్గరగా పటించాలి. స్త్రీ ఎవరైనా ఉంటే ఆమె నెమ్మదిగా తక్బీర్ పట్టించాలి.

నేటి కాలంలో తక్బీర్ విధానాన్ని పూర్తిగా విడిచిపెట్టారు. చాలా కొద్ది మంది మాత్రమే దీనిపై ఆచరిస్తున్నారు, కాబట్టి ఈ సున్నత్‌ను పునరుద్ధరించడానికి మరియు అజాగ్రత్తగా ఉన్నవారిని అప్రమత్తం చేయడానికి, తక్బీర్‌ను ఇతరులకు కనిపించేలా బిగ్గరగా చదవాలి, ప్రతి వ్యక్తి వ్యక్తిగతంగా తక్బీర్ చదవాలి, సమిష్టిగా తక్బీర్ పలించడానికి ధర్మంలో అనుమతి లేదు ఇది ధర్మానికి విరుద్ధమైన చర్య.

2. జిల్ హిజ్జా మొదటి పది దినాలలో చేయవలసిన మరొక పని: ఉపవాసాలు పాటించడం కాబట్టి ఈనెలలో తొమ్మిది రోజులు ఉపవాసాలు పాటించడం అభిలాషనీయంగా పరిగణించబడింది. ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు కూడా జిల్ హిజ్జా యొక్క తొమ్మిది దినాలు ఉపవాసం పాటించేవారు.

హునైదా బిన్ ఖాలిద్ తన భార్య తో ఉల్లేఖిస్తున్నారు, మరియు ఆమె ప్రవక్త గారి కొందరి సతీమణులతో ఉల్లేఖించారు మహా ప్రవక్త (సల్లలాహు అలైహి వసల్లం) వారు జిల్ హిజ్జా మాసం యొక్క తొమ్మిది ఉపవాసాలు, ఆషురా ఉపవాసం, మరియు ప్రతి నెల మూడు ఉపవాసాలు, సోమ మరియు గురువారం ఉపవాసాలను పాటించేవారు. (అబూ దావూద్)

అబూ ఉమామ అల్ బాహిలి (రజి) గారు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారిని ఈ విధంగా ప్రశ్నించారు ఓ మహా ప్రవక్త! అల్లాహ్ నాకు లాభం చేకూర్చడానికి ఏదైనా ఆచరణ గురించి తెలియజేయండి? అప్పుడు ప్రవక్త వారు ఇలా సమాధానం ఇచ్చారు; నువ్వు ఉపవాసం పాటించు ఎందుకంటే దానికి తగిన ఆచరణ మరొకటి లేదు. (నసాయి)

3. ఈ పది దినములలో చేసేటువంటి ఆచరణలలో మరొకటి: అరఫా ఉపవాసం పాటించాలి దీని ఆధారం ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) గారిని అరఫా నాటి ఉపవాసం గురించి విచారించడం జరిగింది అందుకాయన సమాధానమిస్తూ అది క్రితం యేడు మరియు వచ్చే యేటి పాపాలన్నింటినీ తుడిచి పెట్టేస్తుంది అని వివరించారు. (ముస్లిం)

4. ఈ పది రోజులలో చేసే మరో ఆచరణ (ఈద్ నమాజ్) ప్రార్థన కూడా ఇది ప్రసిద్ధి చెందినది.

5. ఈ పది రోజులలో చేసేటువంటి మరో ఆచరణ: ఖుర్బానీ ఇవ్వడం ఇది స్తోమత కలిగినటువంటి వారిపై తప్పనిసరి అవుతుంది. పండుగ రోజున ఖుర్బానీ ఇవ్వడం "తష్ రీఖ్" దినాలలో ఖుర్బానీ ఇవ్వడం కంటే ఉత్తమం, ఎందుకంటే పండుగ రోజు పది రోజులలో చివరి రోజు, మరియు ఈ పది రోజులు అన్నింటికంటే ఉత్తమమైన రోజు మరియు “తష్ రీఖ్" దినాలు ఈ పది రోజులలో చేర్చబడలేదు కనుక పండుగ రోజు ఖుర్బానీ ఇవ్వడం సదాచరణలో త్వరపడడాన్ని సూచిస్తుంది. (తస్వీలుల్ ఫిఖ్)

6. జిల్ హిజ్జా మాసం యొక్క మొదటి పది రోజులలో చేయవలసిన మరొక ఆచరణ: హజ్ మరియు ఉమ్రా చేయడం, ఇవి ఈ పది రోజులలో చేసేటువంటి అత్యుత్తమ కార్యాలు మరియు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు చూపించినటువంటి విధానం ప్రకారం హజ్ నెరవేర్చాలి మరియు అందులో వారించబడినటువంటి విషయాలకు దూరంగా ఉండాలి అనగా అపసవ్యమైన చేష్టలకు, వ్యర్థ విషయాలకు, పోట్లాటలకు దూరంగా ఉంటే ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు చేసినటువంటి వాగ్దానం ప్రకారం పుణ్యఫలం ప్రాప్తం అవుతుంది అనగా ఆమోదముద్ర పడిన హజ్ ప్రతిఫలం స్వర్గము.(బుఖారి,ముస్లిం)

ఓ అల్లాహ్ దాసులారా! ఇవి ఆరు ఆచరణలు జిల్ హిజ్జా మాసం మొదటి పది దినములలో చేయవలసిన పది ఆచరణలు ఈ ఆరాధనలు సంవత్సరం మొత్తంలో కంటే ఈ పది రోజులకు మాత్రమే ప్రత్యేకించబడ్డాయి అందుకే ఈ పది రోజులు ఔన్నత్యం రీత్యా ప్రాధాన్యతను కలిగి ఉన్నాయి. మరియు మూల ఆరాధనలు అన్నీ కూడా ఇందులో మమేకమయ్యాయి ఉదాహరణకు నమాజ్, రోజా, సదఖా మరియు హజ్.

ఆశ్చర్యకరమైనటువంటి విషయం ఏమిటంటే ప్రజలు రంజాన్ యొక్క చివరి భాగంలో అతి ఎక్కువగా కార్యాచరణను మరియు ఆరాధన లో పాల్గొంటారు, కానీ వాస్తవంగా జిల్ హిజ్జా మాసం యొక్క మొదటి పది దినాలు వాటికంటే ఎంతో ప్రాధాన్యత గలవి కనుక అంతకంటే ఎక్కువ ఉత్సాహంతో ఈ దినాలలో ఆరాధన చేయాలి.

తాబయీలలో గొప్ప వ్యక్తి అయిన సయీద్ బిన్ జుబైర్ (ర) జిల్ హిజ్జా యొక్క పది రోజులు వచ్చినప్పుడు, వారు తమ ప్రాణాలను పణంగా పెట్టేంత తీవ్ర ప్రయత్నంతో మరియు అంకితభావంతో ఆరాధన చేసేవారు. (ఫత్ హుల్ బారి)

మరియు ఆయన ఈ విధంగా వాక్యానించారు; జిల్ హిజ్జా యొక్క రాత్రులలో దీపాన్ని సైతం ఆర్పకండి అనగా అతి ఎక్కువగా ఆ రాత్రిల్లో ఖురాన్ పారాయణం మరియు తహజ్జుద్ చదువుతూ ఉండండి.

కాబట్టి! మనం ఈ రోజుల్లో అల్లాహ్ యొక్క సహాయం కోరుతూ ఉండాలి మరియు అనేక మంచి పనులు చేస్తూ ఉండాలి, ఆచరించడంలో ఒకరినొకరు అధిగమించడానికి ప్రయత్నించాలి మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ నుండి ఈ ఆచరణల ప్రతిఫలం ఆశించాలి, ఎందుకంటే ఈ రోజు ఆచరించే అవకాశం ఉంది రేపు లెక్క తీసుకోబడే రోజు(తీర్పు దినం) అక్కడ మనకు ఆచరించడానికి అవకాశం లభించదు.

అల్లాహ్ ఖుర్ఆన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్షింప చేయుగాక ,ఆయన వివేకం తో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే భాగ్యం ప్రసాదించుగాక ,అల్లాహ్ మనందరిని క్షమించుగాక, మీరు కూడా అల్లాహ్ ను క్షమాపణ వేడుకోండి నిశ్చయంగా ఆయన (తౌబా) పశ్చాత్తాపం చెందే వారిని తప్పక మన్నిస్తాడు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత

ఓ విశ్వాసులారా! జిల్ హిజ్జా యొక్క పది రోజులు రంజాన్ చివరి పది రోజుల కంటే గొప్పవని తెలుసుకోవాలి, మరియు ఈ రోజుల్లో ఎంతో శ్రమతో మరియు అంకితభావంతో ఆరాధన చేయాలి.

ఇబ్నే కసీర్ (ర) ఈ విధంగా వ్రాశారు; ఈ పది రోజులు అన్ని రోజుల్లో కెల్లా గొప్పవి. హదీసుల్లో వీటి ఘనత గురించి తెలుపబడింది మరియు చాలామంది ధార్మిక పండితులు కూడా ఈ రోజులను రంజాన్ యొక్క చివరి భాగంపై ప్రాధాన్యతను ఇచ్చారు, ఎందుకంటే రమజాన్ చివరి భాగంలో ఉన్న ఆరాధనలే ఈ దినాల్లో కూడా ఆచరించబడతాయి నమాజ్, రోజా, సదఖా మొదలైనవి కానీ జిల్ హిజ్జా పది దినాలకు గల ప్రత్యేకత ఏమిటంటే అందులో హజ్ ఆరాధన ఉంది.

మరొక వాక్యంలో ఇలా ఉంది: రమజాన్ యొక్క చివరి పది రోజులు ఘనత కలిగినటువంటివి, ఎందుకంటే అందులో లైలతుల్ ఖాదర్ రాత్రి ఉంది అది 1000 నెలల కంటే ఉన్నతమైనది.

మరొక వర్గం వారు మధ్యస్థంగా ఇలా తెలియజేశారు; జిల్ హిజ్జా యొక్క మొదటి పది దినములు మరియు రంజాన్ యొక్క చివరి పది రాత్రులు ఎంతో ఘనత కలిగినటువంటివి. (అల్లాహ్ కు బాగా తెలుసు)

మరియు మీరు తెలుసుకోండి! అల్లాహ్ మిమ్మల్ని కరుణించు గాక! ఖుర్బానీ ఇచ్చేటువంటి వ్యక్తి వెంట్రుకలను గోళ్లను తీయడం నుండి వారించబడింది. ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు ఈ విధంగా తెలియజేశారు: మీరు జిల్ హిజ్జా మాసం నెలవంకను చూడగానే ఖుర్బానీ సంకల్పం గనుక ఉంటే మీరు మీ వెంట్రుకలను మరియు గోళ్ళ ను తీయకండి. (ముస్లిం)

మరొక హదీసులో ఇలా ఉంది. ఎవరైతే ఖుర్బానీ యొక్క సంకల్పం చేశారో వారు జిల్ హిజ్జ మాసం ప్రారంభం అవగానే వెంట్రుకలను మరియు చర్మాన్ని కత్తిరించరాదు. (ముస్లిం)

ఓ ముస్లిం లారా! ఇస్లాం యొక్క ధర్మశాస్త్రం యొక్క ప్రత్యేకత ఏమిటంటే ప్రజలకు ఇబ్బంది కలిగించే వాటిని దూరం చేస్తుంది కనుక ఏ వ్యక్తి అయినా వెంట్రుకలు గోళ్లు మరియు చర్మాన్ని తీసేటువంటి అవసరం వస్తే తీసేయవచ్చు

ఇబ్నే ఉసైమీన్ (ర) ఇలా అన్నారు ఎవరికైనా వెంట్రుకలు గోళ్ళు మరియు చర్మం కత్తిరించేటువంటి అవసరం వస్తే వాళ్లు వాటిని తీయొచ్చు. ఉదాహరణకు; ఏదైనా గాయం కారణంగా వెంట్రుకలు తీయాల్సి వచ్చింది లేక గోరు ఊడిపోయింది లేక చర్మం తెగి వేలాడుతూ ఉంది ఆ సందర్భంలో కత్తిరించవచ్చు, అయితే ఇందులో వారిపై ఎటువంటి తప్పు ఉండదు.

ఓ ముస్లిం లారా! అదేవిధంగా ఒక హాజీ ఖుర్బానీ చేసే సంకల్పం చేయగానే అతను కూడా ఇదే ఆజ్ఞ పరిధిలోకి వస్తాడు ఉమ్రా పూర్తి చేసే వరకు వెంట్రుకలు చర్మం కత్తిరించరాదు ఒకవేళ ఉమ్రా పూర్తి చేస్తే అతను తన వెంట్రుకలు తప్పక తీయాలి (అతను ఖుర్బానీ ఇచ్చే సంకల్పం చేసుకున్నప్పటికీ) ఎందుకంటే ఉమ్రా తర్వాత వెంట్రుకలు తీయడం ఆరాధనలో భాగం ఇది ఇబ్నే బాజ్ మరియు ఇబ్నే ఉసైమీన్ వారి మాట.

మరియు ఇది కూడా తెలుసుకోండి అల్లాహ్ ఆయనపై తన కారుణ్యాన్ని కురిపించు గాక అల్లాహ్ మీకు ఒక గొప్ప విషయం గురించి తెలియచేశాడు, అల్లాహ్ ఈ విధంగా ఆజ్ఞాపించాడు.

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

(నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.) (అల్ అహ్ జాబ్:56)

ఓ అల్లాహ్! నీ దాసుడు మరియు నీప్రవక్త అయిన ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) పై నీకారున్యాన్ని అవతరింపచేయి ఆయన ఖలీఫాలు,తాబయీనులను పూర్తి చిత్తశుద్ది తో అనుసరించే వారిని ఇష్టపడు ప్రేమించు.

سُبۡحَٰنَ رَبِّكَ رَبِّ ٱلۡعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلۡمُرۡسَلِينَ وَٱلۡحَمۡدُ لِلَّهِ رَبِّ ٱلۡعَٰلَمِينَ

అంశము: అరఫా దినం యొక్క ప్రత్యేకతలు

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

అన్నిటికంటే ఉత్తమమైనమాట అల్లాహ్ మాట, మరియు అందరికంటే ఉత్తతమైనపద్దతి ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లమ్ వారి పద్దతి. అన్నిటికంటే నీచమైనది ఇస్లాంలో క్రొత్తగా సృష్టించబడివి. బిద్అత్ కార్యకలాపాలు మరియు ఇస్లాంలో క్రొత్తగా సృష్టించబడిన ప్రతికార్యము బిద్అత్ క్రిందికే వస్తుంది మరియు ప్రతిబిద్అత్ మార్గభ్రష్టత్వము మరియు ప్రతి మార్గభ్రష్టత్వము నరకములోకి తీసుకువెళ్ళేదే.

ఓ ముస్లిం లారా! అల్లాహ్ యొక్క దైవభీతిని కలిగి ఉండండి ఎల్లవేళలా ఆయన భయాన్ని కలిగి ఉండండి మరియు తెలుసుకోండి అల్లాహ్ ఈ సృష్టి ప్రదాత ఆయన ఎవరినీ కోరుతాడో ఉన్నత స్థానాలను ప్రసాదిస్తాడు వారు మనుషులైనా లేక ప్రదేశమైన లేక ఏదైనా సందర్భం అయినా లేక ఏదైనా ఆరాధన అయిన అది ఆయన వివేకంపై ఆధారపడి ఉంది అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ وَرَبُّكَ يَخْلُقُ مَا يَشَآءُ وَيَخْتَارُ ﴾

(నీ ప్రభువు తాను కోరిన దాన్ని సృష్టిస్తాడు, తాను కోరిన వారిని ఎంపిక చేసుకుంటాడు.) (అల్ ఖసస్:68)

ఇన్ షా అల్లాహ్ మనం ఈ ఖుత్బాలో అరఫా దినానికి ఉన్న గొప్పదనం గురించి మరియు పది ప్రత్యేకతల గురించి తెలుసుకుందాం

1. అరఫా దినం యొక్క ప్రత్యేకత లో మొదటిది; అరఫా రోజు ధర్మం పూర్తి గావించబడిన రోజు అల్లాహ్ యొక్క అనుగ్రహం పరిపూర్ణమైనటువంటి రోజు.

తారిఖ్ బిన్ షిహాబ్ ఉల్లేఖనం ప్రకారం ఒక యూదుడు ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) వారి వద్దకు వచ్చాడు, మరియు ఇలా అన్నాడు; ఓ విశ్వాసుల చక్రవర్తి మీ గ్రంథమైనటువంటి ఖురాన్ లో ఒక వాక్యం ఉంది దాన్ని మీరు పటిస్తూ ఉంటారు ఒకవేళ ఆ వాక్యం మా యూదులపై గనక అవతరించి ఉండి ఉంటే మేము ఆ రోజుని పండుగ దినంగా చేసుకునే వారము అప్పుడు ఉమర్ వారు ఇలా అన్నారు, ఆ వాక్యం ఏది? యూదుడు ఇలా అన్నాడు ఈ ఆయత్;

﴿ ٱلۡيَوۡمَ أَكۡمَلۡتُ لَكُمۡ دِينَكُمۡ وَأَتۡمَمۡتُ عَلَيۡكُمۡ نِعۡمَتِي وَرَضِيتُ لَكُمُ ٱلۡإِسۡلَٰمَ دِينٗاۚ ﴾

(ఈ రోజు మీ కొరకు మీ ధర్మాన్ని పరిపూర్ణం గావించాను. మీపై నా అనుగ్రహాన్ని పూర్తిచేశాను. ఇంకా, ఇస్లాంను మీ ధర్మంగా సమ్మతించి ఆమోదించాను.) (అల్ మాయిదా:3)

అప్పుడు ఉమర్ వారు ఇలా అన్నారు మేము ఈ వాక్యం ఎక్కడ మరియు ఎప్పుడు అవతరించిందో మాకు తెలుసు ఈ వాక్యం ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారిపై జుమా రోజున అరఫా మైదానంలో నిల్చోని ఉండగా అవతరించింది.(బుఖారి-ముస్లిం)

2. అరఫా దినం యొక్క రెండో ప్రత్యేకత ఏమిటంటే; అల్లాహ్ ఖురానులో రెండు చోట్ల దీనిపై ప్రమాణం చేశాడు.

నిశ్చయంగా అల్లాహ్ గొప్ప విషయాలపైనే ప్రమాణం చేస్తాడు. అల్లాహ్ యొక్క ఈ ఆజ్ఞ:

ئي ٿ ٿ ٿ ئى

యొక్క అర్థం ఈ అరఫా రోజే, అబూ హురైరా (రజి) కథనం ప్రకారం ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా తెలియజేశారు "షాహిద్" అంటే జుమా రోజు

"మష్ హూద్" అంటే అరఫా రోజు మరియు "మౌఊద్" అంటే ప్రళయదినం రోజు.(అహ్మద్)

అల్లాహ్ దాసులారా! అల్లాహ్ యొక్క మరొక ఆజ్ఞ:

﴿ وَٱلشَّفۡعِ وَٱلۡوَتۡرِ ۝٣ ﴾

ఇందులో వత్ర్ అనగా అరఫా దినము జాబిర్ కథనం ప్రకారం ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా తెలియ చేశారు; ఈ వాక్యంలో అషర్ అనగా జిల్ హిజ్జా మాసం యొక్క పది రోజులు మరియు "వత్ర్" అంటే అరఫా దినము మరియు "షఫఅ" అనగా ఖుర్బాని రోజు అని అర్థం.(అహ్మద్)

3. అరఫా దినం యొక్క మరొక ప్రత్యేకత ఏమిటంటే ఆ రోజున పాటించే ఉపవాసం వలన ఒక సంవత్సరం యొక్క పాపాలు మన్నింపబడతాయి.

అబూ ఖతాదహ్ (రజి) కథనం ప్రకారం ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు తెలియజేశారు; "అరఫా దినం యొక్క ఉపవాసం నాకు నమ్మకం ఉంది అది గత సంవత్సరం మరియు రాబోయే సంవత్సరం పాపాలను పోగొడుతుంది".(ముస్లిం)

4. అరఫా దినం యొక్క మరొక ప్రత్యేకత ఏమిటంటే; అది గౌరవప్రదమైనటువంటి నెలలో వస్తుంది మరియు దానికంటే ముందు వచ్చేనెల మరియు తర్వాత వచ్చేనెల రెండు కూడా గౌరవప్రదమైనవి.

5. అరఫా దినం యొక్క మరో ప్రత్యేకత ఏమిటంటే; అది నరకం నుండి విముక్తి పొందే రోజు. ఆ రోజున అల్లాహ్ తన దాసులకు దగ్గర అవుతాడు మరియు అల్లాహ్ దైవదూతల ముందు అరఫా మైదానంలో నిల్చుని ఉన్నటువంటి హాజీలను చూసి గర్వపడతాడు, ఈ మూడు ప్రత్యేకతల గురించి ఒకే హదీసులో తెలియజేయబడింది ఆయిషా (రజి) కథనం ప్రకారం ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు ఇలా తెలియజేశారు; అల్లాహ్ తన దాసులకు అరఫా రోజు నరకాగ్ని నుండి విముక్తి ప్రసాదించినంతగా మరే రోజులోనూ ప్రసాదించడు మరియు అల్లాహ్ తన

దాసులకు దగ్గరవుతాడు మరియు వారందరిని చూసి దైవదూతల ముందు గర్వపడతాడు, మరియు ఇలా అంటాడు వీరు ఏం కోరుకుంటున్నారు? (ముస్లిం)

అబ్దుల్లా బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) కథనం ప్రకారం ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా తెలియచేశారు; అల్లాహ్ రోజు సాయంత్రం వేళ అరఫా మైదానంలో నిల్చోని ఉన్నటువంటి తన దాసులను చూసి దైవదూతల ముందు గర్వపడతాడు మరియు ఇలా అంటాడు నా దాసులను చూడండి చెరిగిన జుట్టు దుమ్ము ధూళితో నిండిన దుస్తులు ధరించి ప్రయాణ అలసటతో నా దర్బారులో హాజరయ్యారు.(అహ్మద్)

ఇబ్నే రజబ్ (ర) ఇలా అన్నారు; అరఫా రోజు నరకాగ్ని నుండి విముక్తి ప్రసాదించబడేటువంటి రోజు, ఆ రోజున హజ్ చేసే వారిని మరియు తన ఇతర దాసులకు అల్లాహ్ నరకం నుంచి విముక్తి ప్రసాదిస్తాడు, అరఫా మైదానంలో ఉన్న లేకున్నా. ఎందుకంటే వారు పాప క్షమాపణకై అల్లాహ్ ను వేడుకుంటారు. అందుకే ఆ తరువాత వచ్చేటువంటి రోజును పండుగ దినంగా నిర్దేశించడం జరిగింది.

6. అరఫా దినం యొక్క మరొక ప్రత్యేకత ఏమిటంటే; ఆరోజు చేసేటువంటి దుఆ ప్రార్థనకు స్వీకారయోగ్యం పొందే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

అబ్దుల్లా బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) కథనం ప్రకారం ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు ఇలా తెలియజేశారు; "అన్నిటికంటే ఉత్తమమైన దుఆ అరఫా రోజున చేసే దుఆ" మరియు నేను ఇప్పుడు మీ ముందు పటించింది లేక నాకంటే ముందు వచ్చిన ప్రవక్తలు అందరూ పటించిన దుఆ లలో ఉత్తమమైన దుఆ ఇది.

"لا إله إلا الله وحده لا شريك له له الملك وله الحمد وهو على كل شيء قدير"

7. అరఫా దినం యొక్క ప్రత్యేకతలలో మరొకటి ఏమిటంటే ఇది జిల్ హిజ్జ మాసం మధ్యలో వస్తుంది మరియు ఇది రోజులలో కెల్లా అతి శ్రేష్టమైన రోజు.

ఇబ్నే అబ్బాస్ (రజి) గారి ఉల్లేఖనం ప్రకారం ఇలా తెలియచేశారు; జిల్ హిజ్జా మాసపు మొదటి పది రోజుల్లో చేయబడిన సత్కార్యాలకన్న ఇతర దినాల్లో చేసిన

సత్కార్యాలేవి అల్లాహ్ దృష్టిలో అత్యంత ప్రియమైనవి కావు. అది విని సహచరులు సందేహపడుతూ ప్రవక్త వారిని ఇలా ప్రశ్నించారు ఓ ప్రవక్త అల్లాహ్ మార్గంలో చేయబడే పోరాటం దాని కన్నా ప్రియమైనది కాదా? అని అడిగారు దానికి సమాధానం ఇస్తూ అల్లాహ్ మార్గంలో చేయబడిన పోరాటం కూడా ప్రియమైనది కాదు ఒకవేళ ఎవరైనా ధన ప్రాణాల సమేతంగా బయలుదేరి వాటిలో ఏది తిరిగి రాకపోతే, వీరమరణం పొందితే తప్ప. (బుఖారి)

8. అరఫాదినం యొక్క మరొక ప్రత్యేకత ఏమిటంటే; ఆ రోజున హజ్ యొక్క అతి గొప్ప భాగం నిర్వహించబడుతుంది, ఇది వుఖూఫ్-ఎ-అరఫా, ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) యొక్క హదీసులో ఇలా ఉంది "హజ్ అంటే" అరఫాలో నిల్చోవడం.(నసాయి)

9. అరఫా దినం యొక్క మరొక ప్రత్యేకత ఏమిటంటే; ఆ రోజున ముస్లింలందరూ వివిధ ప్రదేశాలనుంచి వచ్చి ఒకే చోట సమావేశమవుతారు మరియు ఒకే విధిని నిర్వహిస్తారు, ఇలాంటిది మరే ఇతర రోజుల్లో, ఇతర ప్రదేశంలో, ఇతర ఆరాధనలో ఈ విధంగా నిర్వహించబడదు, ఇది ఇస్లాం యొక్క గొప్ప గుర్తింపు మరియు ఔన్నత్వము మరియు ఇది షైతాన్ యొక్క తిరోగమనానికి కూడా కారణం. ఎందుకంటే వాడు చూస్తాడు అల్లాహ్ యొక్క దయ మరియు కారుణ్యం తన దాసులపై కురుస్తూ ఉంటుంది వారి యొక్క పాప క్షమాపణ జరుగుతూ ఉంటుంది దాని వలన వాడికి బాధ కలుగుతుంది.

ఓ అల్లా దాసులారా! ఇవి అరఫా దినముకు సంబంధించిన 10 ప్రత్యేకతలు తెలియజేయడం జరిగింది వీటి గొప్పతనం మరియు ఔన్నత్యం రీత్యా మనం వీటిపై ఆచరించడానికి ప్రయత్నించాలి మరియు దీని కొరకు అల్లాహ్ యొక్క సహాయాన్ని వేడుకోవాలి మరియు ఇలాంటి సత్కార్యాలలో ఒకరిని మించి ఒకరు పోటీపడాలి మరియు అల్లాహ్ తో వీటి ప్రతిఫలాన్ని ఆశించాలి ఎందుకంటే ఇది ఆచరించేటువంటి సమయం ఇక్కడ లెక్క పత్రం ఉండదు కానీ రేపు మన లెక్క తీసుకోబడేటువంటి రోజు అక్కడ ఆచరణ చేసే అవకాశం లభించలదు.

ﯾﻲ ﮓ ﮓ ﮓ

హాజీలు తమ నమాజ్ ని పూర్తి చేసుకున్న తరువాత మూడుసార్లు ఇస్తిగ్ఫార్ చేయాలి. మరియు ఈ దువా పటించాలి

(اللهم أنت السلام ومنك السلام، تبارك يا ذا الجلال والإكرام)

ఆ తర్వాత మళ్లీ తక్బీర్ చెప్పాలి.

(الله أكبر، الله أكبر، لا إله إلا الله ، الله أكبر، الله أكبر ولله الحمد)۔

ఓ విశ్వాసులారా! ఇది మన ప్రియమైన, మహోన్నతమైన ప్రభువు నుండి సంవత్సరానికి ఒకసారి మాత్రమే వచ్చే ఒక గొప్ప అవకాశం కనుక ఈ సందర్భంలో మనిషి అల్లాహ్ ముందు మేలైన రీతిలో మసులుకోవాలి ఆరాధన జిక్ర్ మరియు ప్రార్థన వేడుకోలు నిర్వహించాలి ఎందుకంటే అల్లాహ్ అంటున్నాడు దాసుడు నావైపు జానెడు దగ్గరైతే నేను అతనికి మూరెడు దగ్గరవుతాను మరియు అతను మూరెడు దూరం దగ్గరైతే నేను బారెడు దగ్గర అవుతాను అతను నా వైపుకు నడుచుకుంటూ వస్తే నేను అతని వైపు పరిగెత్తుకుంటూ వెళ్తాను. ఈ హదీస్ వల్ల యొక్క గొప్పదనాన్ని తెలియపరుస్తుంది మరియు దాసుడు మంచి పనులు చేస్తూ అల్లాహ్ కు ఎంత అయితే దగ్గర కావాలనుకుంటాడో అల్లాహ్ కూడా అతనికి అంత కంటే ఎక్కువగా దగ్గరవుతాడు.

ఓ అల్లాహ్! నీ దాసుడు మరియు నీ ప్రవక్త అయిన ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) పై నీకారున్యాన్ని అవతరింపచేయి ఆయన ఖలీఫాలు,తాబయీనులను పూర్తి చిత్తశుద్ధితో అనుసరించే వారిని ఇష్టపడు ప్రేమించు.

سُبْحَٰنَ رَبِّكَ رَبِّ ٱلْعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلْمُرْسَلِينَ وَٱلْحَمْدُ لِلَّهِ رَبِّ ٱلْعَٰلَمِينَ

అంశము: ఈదుల్ అద్హా(బక్రీద్)పండుగ- తెలుసుకోవలసిన విషయాలు

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

ఓ ముస్లిం లారా! ఒక గొప్ప దినము మనపై రాబోతున్నది, నిశ్చయంగా అది శుభకరమైనటువంటి ఖుర్బాని దినము, ఇది ఇస్లాం యొక్క గొప్ప విధి నెరవేర్చిన అనంతరం వస్తుంది. అనగా హజ్ తర్వాత వచ్చే పండుగ మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు ఈ విధంగా తెలియజేశారు అల్లాహ్ తఆలా దగ్గర అత్యంత ఘనత కలిగినటువంటి దినము, ఖుర్బానీ (నహ్ర్) దినము అనగా; జిల్ హిజ్జా మాసం యొక్క పదవరోజు ఆ తరువాత "ఖుర్ర్"దినము అనగా; జిల్ హిజ్జ మాసం యొక్క పదకొండవ రోజు ఈ రోజున హజ్ చేసే వారందరూ మినా ప్రదేశంలో ఆగుతారు

ఈ ఖుర్బానీ పండుగ రోజుకు ఇతర దినాలపై ప్రాధాన్యతను ఇవ్వడానికి గల కారణం ఏమిటంటే; హజ్ కు సంబంధించినటువంటి ఎక్కువ ఆచరణలు ఇదే రోజున పాటించబడతాయి, ఉదాహరణకు; జమ్రా ఉఖ్బా(పెద్దదాని)పై రాళ్లు కొట్టాలి, ఖుర్బానీ ఇవ్వాలి, శిరోముండన చేయాలి, తవాఫె ఇఫాదా చేయాలి, సయీ చేయాలి మరియు హజ్ చేయనటువంటి వారు ఆ రోజున ఖుర్బానీ జంతువు బలి ఇస్తారు, ఈ ఆచరణలన్ని అదే రోజు చేయబడతాయి, ఈ విధముగా ఆచరణలు అన్నీ ఏకం అయ్యే మరొక రోజు లేదు అందుకే ఆ రోజుకి ఇంత ప్రాధాన్యత లభించింది.

2. ఇస్లామియా పండుగలకు వేరే ఇతర పండుగలపై ఇంత ప్రాధాన్యత లభించడానికి గల కారణం ఏమిటంటే; ఈ పండుగలు ఎంతో వివేకాన్ని మరియు గొప్ప లక్ష్యాలను

తీసుకుని వస్తాయి, అందులో నుండి ముఖ్యంగా అల్లాహ్ యొక్క ఆచారాలను గౌరవించడం, మరియు విశ్వాసులకు సంతోషాన్ని కలుగ చేయడం, ఇస్లాం యొక్క అనుయాయులు ఈ ధర్మంలో ఉన్నటువంటి గొప్ప విధి విధానాలు, సౌలభ్యాలు గురించి ప్రజలకు తెలియపరచాలి.

అరఫా దినము (తొమ్మిదవ జిల్ హిజ్జా) ఖుర్బానీ దినం (పదవ జిల్ హిజ్జా) ఆ తరువాత "తష్ రీఖ్" దినాలు ఇస్లామియా పండుగ దినములు తిని త్రాగేటువంటి దినాలు (అబూ దావూద్)

3. ఓ విశ్వాసులారా! నేడు, ఒక విశ్వాసి అల్లాహ్ యొక్క సామీప్యం పొందాలంటే దాని కొరకు అల్లాహ్ మార్గంలో ఖుర్బానీ ఇవ్వాలి, ఇది అల్లాహ్ యొక్క "ఖలీల్" స్నేహితులైనటువంటి ఇబ్రహీం మరియు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి సున్నత్ విధానము.

4. ఖుర్బానీ చేయడానికి కొన్ని మర్యాదలు మరికొన్ని పద్ధతులు ఉన్నాయి ఉదాహరణకు; జంతువుని ఖిబ్లా వైపు తిప్పి జుబహ్ చేయాలి, మరియు దానిపై అల్లాహ్ నామాన్ని పలించాలి. ఈ విధంగా అనాలి:

(اللهم هذا منك ولك، اللهم هذا عني وعن أهل بيتي، اللهم تقبل مني)

ఓ అల్లాహ్! ఖుర్బానీ చేయు భాగ్యం నీవే ప్రసాదించావు, ఇది నీ కొరకే ఖుర్బానీ చేయుచున్నాము, ఓ అల్లాహ్! నా వైపు నుండి దీనిని స్వీకరించు)

5. ఖుర్బానీ ఇచ్చే వారు స్తోమత ఉంటే స్వయంగా జంతువుని జుబహ్ చేయాలి, దాని విధానం నిర్ణీత స్థలం అంటే గొంతును కోయాలి; రక్తం వేగంగా ప్రవహించే రెండు రక్త నరాలు కోయాలి, ఇంకా శ్వాస నాళం మరియు ఆహారనాళం కోయాలి.

6. ఎవరైనా తన ఖుర్బానీ జంతువును వధించే బాధ్యతను మరొక వ్యక్తికి అప్పగిస్తే, దానిని వధించే వ్యక్తి అతని తరపున ఈ దువాను పలించాలి:

اللهم هذا منك ولك، اللهم هذا عن فلان ، اللهم تقبل منه

ఓ అల్లాహ్! ఖుర్బానీ చేయు భాగ్యం నీవే ప్రసాదించావు, ఇది నీ కొరకే ఖుర్బానీ చేయుచున్నాము, ఓ అల్లాహ్! ఇది ఫలానా (పేరు పలకాలి) వ్యక్తి తరుపు నుండి దీనిని స్వీకరించు).

7. కత్తిని లేక చాకుని ఖుర్బానీ జంతువు నుండి దాచి ఉంచాలి, దాని ముందు పదును పెట్టరాదు, మరియు ఇతర జంతువుల ముందు దానిని జుబాహ్ చేయరాదు, ఇందులో మనం ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి సూక్తిని అనుసరించాలి అల్లాహ్ తఆలా ప్రతిదానిపట్ల ఉన్నతంగా వ్యవహరించాలని ఆజ్ఞాపించాడు కాబట్టి మీరు దేనినైనా వధ చేయవలసి వచ్చినప్పుడు దానిని ఉన్నతంగా వధించండి మరియు తమ ఆయుధానికి బాగా పాద్దున పెట్టండి ఎందుకంటే వధించబడే జంతువును బాధించరాదు. (ముస్లిం)

8. ఖుర్బానీ ఇచ్చేటువంటి సమయం నాలుగు రోజుల వరకు ఉంటుంది పండుగ రోజు ఆ తర్వాత మూడు "తష్ రీఖ్" దినాలు, ఇందులో మొదటి రోజు ఖుర్బానీ ఇవ్వడం ఉత్తమం, ఎందుకంటే ఇది జిల్ హిజ్జా మాసం యొక్క మొదటి పది రోజులలో ఉంది.

9. మహా ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు కొమ్ములు తిరిగిన తెల్లని రెండు పొట్టేళ్లను ఖుర్బానీగా ఇచ్చారు మరియు ఎలాంటి జంతువుని ఖుర్బాని చేయకూడదో అది కూడా తెలియజేశారు. ఒకటే కన్ను కలిగిన దానిని ,రోగం ఉన్నట్లు స్పష్టంగా ఉన్న దానిని, కుంటిది, ఎముకల్లో సత్తువ లేని ముసలిది.(అహ్మద్)

10. మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు పండగ రోజున ఖుర్బానీ మాంసం తోనే భోజనాన్ని ప్రారంభించే వారు.

11. ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి కాలంలో ప్రజలు ఖుర్బానీ ఇవ్వడంలో ప్రత్యేక శ్రద్ధ చూపించేవారు, మరియు ఉన్నవాటిలో అన్నింటికంటే మంచి జీవాలను కొనుగోలు చేసేవారు, ఎందుకంటే ఎంత దృఢంగా ఆరోగ్యంగా ఉంటే అది అల్లాహ్ వద్ద అంతే ప్రియమైనదిగా పరిగణించబడుతుంది, మరియు దాని ద్వారా ఖుర్బానీ చేసే వ్యక్తికి కూడా అంతే ప్రతిఫలం లభిస్తుంది, ఇమామ్ ఇబ్నే తైమియా (ర) ఇలా

తెలియజేశారు; సాదారణంగా కుర్బానీ యొక్క పుణ్యఫలం దాని ఖరీదును బట్టి ఉంటుంది. (అల్ ఫతావా)

12. అల్లాహ్ దాసులారా! ఖుర్బాని జీవం పై ఖర్చు పెట్టడంలో ఎలాంటి పరిమితి లేదు, దాని మాంసం తినవచ్చు, ప్రయాణంలో తీసుకు వెళ్లొచ్చు ,మరియు పేదలలో పంచి పెట్టవచ్చు. అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿فَكُلُواْ مِنۡهَا وَأَطۡعِمُواْ ٱلۡقَانِعَ وَٱلۡمُعۡتَرَّۚ ﴾

(వాటిని (మీరూ) తినండి, అడగని అభాగ్యులకు, అడిగే అగత్యపరులకు కూడా తినిపించండి.) (అల్ హజ్జ్:36)

హదీసులో ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు ఇలా తెలియచేశారు (తినండి తినిపించండి మరియు దాచుకోండి) (ముస్లిం)

13. జంతువును జూబహ్ చేసిన తర్వాత, దానిలోని ఏ భాగాన్ని కానీ, మాంసాన్ని గానీ, చర్మాన్ని గానీ, మరేదైనా అమ్మడానికి అనుమతి లేదు.

14. అవిశ్వాసుల హృదయాలు ఇస్లాం వైపు సంకలనం చెందుటకు వారికి ఖుర్బానీ మాంసాన్ని ఇవ్వచ్చు.

15. ఖుర్బానీ మాంసాన్ని కసాయి వానికి కూలీగా ఇవ్వరాదు ఎందుకంటే ధర్మం దీనికి అంగీకరించలేదు కనుక అతనికి కూలీగా డబ్బులు మాత్రమె ఇవ్వాలి.

16. ఓ అల్లాహ్ దాసులారా! ఈ గొప్ప పండుగ తర్వాత ఘనత కలిగినటువంటి దినాలు కూడా వస్తాయి వాటిని "తష్రీఖ్" దినాలు అంటారు ఆ దినములలో అతి ఎక్కువగా" జిక్ర్ "స్మరణ చేయమని అల్లాహ్ ఆజ్ఞాపిస్తున్నాడు:

﴿ وَٱذۡكُرُواْ ٱللَّهَ فِيٓ أَيَّامٖ مَّعۡدُودَٰتٖۚ﴾

(గణించదగిన ఆ దినాలలో (తష్రీఖ్ దినాలలో) అల్లాహ్‌ను స్మరించండి.) (అల్ బఖర:203)

ఈద్ రోజులలో చేయవలసిన ముఖ్యమైన ఆచరణ ఇక్కడ తెలపడం జరుగుతుంది: "తష్రీఖ్" యొక్క మూడు రోజులలో అన్ని సమయాలలో సంపూర్ణ తక్బీర్ పటించాలి,

మరియు మూడవరోజు మగ్రిబ్ నమాజ్ వరకు తక్బీర్ చదువుతూ ఉండాలి అలాగే "తష్రీఖ్" యొక్క మూడవ రోజున అసర్ వరకు రోజువారీ ప్రార్థనలలో ఐదు పూటల ఈ విధంగా తక్బీర్ పటించాలి, ఇందులో అల్లాహు అక్బర్ రెండుసార్లు లేదా మూడుసార్లు పటించవచ్చు, (అల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్ లా ఇలాహ ఇల్లాల్లాహ్, వల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్ వాలిల్లాహిల్ హమ్)

17. తష్రీఖ్" దినాలు వాస్తవానికి తిని త్రాగే మరియు అల్లాహ్ స్మరించుకునే రోజులు, ఈ రోజులలో ఉపవాసం ఉండడం అనుమతించబడలేదు, ఎందుకంటే అవి పండుగ రోజులు మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు ఇలా తెలియజేశారు "తష్రీఖ్" దినాలు తిని త్రాగేటువంటి రోజులు మరో హదీసులో ఉంది అల్లాహ్ ను స్మరించే రోజులు

18. ఈద్ గొప్ప ప్రయోజనాల్లో ఒకటి: ముస్లింల మధ్య సంబంధాన్ని నెలకొల్పడం, ఒకరినొకరు కలిసే సద్భావం కలిగి ఉండటం, హృదయాలలో సాన్నిహిత్యాన్ని ఏర్పరచుకోవడం, భయం మరియు పేదరికాన్ని తొలగించడం, మరియు ద్వేషం మరియు అసూయలను నివారించడం, మరియు హృదయాలలో రగులుతున్న అసూయ అనే అగ్నిని ఆర్పడం, ఈద్ ప్రార్థనను నిర్వహించడానికి ముస్లింలను ఒకే చోట సమీకరించగల ఇస్లాం యొక్క సామర్థ్యం మనకు కనిపిస్తుంది అంతేకాదు భక్తి ప్రాతిపదికన వారిని సత్యం పై స్థిరంగా వారి హృదయాలను మార్గనిర్దేశం చేస్తుందనడానికి సంకేతం.

నౌమాన్ బిన్ బషీర్ (రజి) కథనం ప్రకారం మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు ఇలా తెలియజేశారు: విశ్వాసుల ఉదాహరణ కరుణపరంగా ఐక్యత పరంగా ప్రేమ పరంగా ఒక శరీరం లాంటిది, కనుక శరీరంలో ఏదైనా భాగంలో నొప్పి కలిగితే దాని ద్వారా జ్వరం వస్తుంది అప్పుడు శరీరంలో ఉన్న అవయవాలన్ని ఒకదానికి ఒకటి సహకరించుకుంటాయి. (ముస్లిం)

పండగ రోజున చేసేటువంటి మరొక అభిలాష నియమైన పని ఏమిటంటే; ఆ రోజున బంధుత్వాలను కలుపుకోవాలి, ఎందుకంటే అల్లాహ్ తన దాసుడిపై దీనిని

విధిగా చేశాడు. ముఖ్యంగా శుభ సందర్భాలలో కాబట్టి ఎవరైతే బంధుత్వాలను కలుపుకుంటారో అల్లాహ్ తఆల అతనికి దగ్గరవుతాడు, మరి ఎవరైతే బంధుత్వాన్ని తెంచుకుంటారో అలాంటి వారిని అల్లాహ్ తన కారుణ్యం నుండి దూరం చేస్తాడు, అబ్దుర్రహమాన్ బిన్ ఔఫ్ (రజి) కథనం ప్రకారం మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు ఎలా తెలియజే శారు అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు నేను కరుణామయుడును నేనే బంధుత్వాన్ని పుట్టించాను మరియు దాని పేరును నా పేరుతో జోడించాను కాబట్టి ఎవరైతే నీతో సంబంధం పెట్టుకుంటాడో అతనితో నేను సంబంధం పెట్టు కుంటాను, మరియు ఎవరైతే త్రేగదెంపులు చేసుకుంటాడో అతనితో నేను త్రేగదెంపులు చేసుకుంటాను. (ముస్లిం)

ఓ అల్లాహ్ దాసులారా! కనుక ఎవరైతే తమ బంధువులతో స్నేహితులతో పోట్లాట కారణంగా విడిపోయారు వారు మన్నింపుల వైఖరిని అవలంబించండి ఎందుకంటే అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿فَمَنۡ عَفَا وَأَصۡلَحَ فَأَجۡرُهُۥ عَلَى ٱللَّهِۚ﴾

(కాని ఎవరయినా (ప్రత్యర్థిని) క్షమించి, సయోధ్యకు వస్తే అతనికి పుణ్య ఫలం ఇచ్చే బాధ్యత అల్లాహ్‌ది.) (అల్ షూరా:40)

మరొకచోట ఇలా అంటున్నాడు:

﴿إِنَّمَا ٱلۡمُؤۡمِنُونَ إِخۡوَةٞ فَأَصۡلِحُواْ بَيۡنَ أَخَوَيۡكُمۡۚ﴾

(విశ్వాసులు (ముస్లింలు) అన్నదమ్ములు (అన్న సంగతిని మరువకండి). కనుక మీ అన్నదమ్ముల మధ్య సర్దుబాటుకు ప్రయత్నించండి) (అల్ హుజురాత్:10)

19. ఓ అల్లాహ్ దాసులారా పండుగ శుభాకాంక్షలు తెలుపడం ఒక మంచి పని ఇబ్నె తైమియా (ర) ఇలా తెలియ చేస్తున్నారు పండుగ నమాజ్ తరువాత ఒకరికి ఒకరు పండుగ శుభాకాంక్షలు (تقبل الله منا ومنكم، وأحاله الله عليك) తెలుపుకునే విధానం కొందరి సహాబాల ద్వారా మనకు తెలుస్తుంది మరియు కొంత మంది ధర్మ పండితులు కూడా దీనిని సమ్మతించారు. (అల్ ఫతావా)

20. అల్లాహ్ దాసులారా! అల్లాహ్ యొక్క అనుగ్రహాలకు వ్యతిరేకంగా చట్ట విరుద్ధమైన నిషేధించబడిన విషయాలకు పాల్పడితే దానికి బదులుగా అల్లాహ్ యొక్క శిక్ష వచ్చి పడుతుంది అని భయ పడండి.

చివరిగా నేను, నా కోసం మరియు మీ కోసం పాప క్షమాపణ కోసం అల్లాహ్‌ను ప్రార్థిస్తున్నాను, ఖచ్చితంగా అతన క్షమించేవాడు మరియు దయగలవాడు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత

ఓ విశ్వాసి స్త్రీలారా! అల్లాహ్ విశ్వాస మాతృమూర్తుల లకు ఆజ్ఞాపిస్తూ ఖురాన్ ఈ విధంగా అంటున్నాడు:

﴿وَقَرۡنَ فِي بُيُوتِكُنَّ وَلَا تَبَرَّجۡنَ تَبَرُّجَ ٱلۡجَٰهِلِيَّةِ ٱلۡأُولَىٰۖ وَأَقِمۡنَ ٱلصَّلَوٰةَ وَءَاتِينَ ٱلزَّكَوٰةَ وَأَطِعۡنَ ٱللَّهَ وَرَسُولَهُۥٓۚ﴾

(మీరు మీ ఇండ్లల్లోనే ఆగి ఉండండి. పూర్వపు అజ్ఞాన కాలంలో మాదిరిగా మీ సింగారాన్ని చూపిస్తూ తిరగకండి. నమాజు చేస్తూ ఉండండి. జకాతు ఇస్తూ ఉండండి. అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకు విధేయత చూపుతూ ఉండండి.) (అల్ అహ్ జాబ్:33)

అల్లాహ్‌ను తమ ప్రభువుగా, ఇస్లాంను తమ మతంగా మరియు ముహమ్మద్‌ను ప్రవక్తగా అంగీకరించే ఓ ఇస్లాం స్త్రీలా, తీర్పు దినం వరకు వారి అడుగుజాడల్లో నడిచే విశ్వాసుల తల్లులకు మరియు విశ్వాసులైన మహిళలకు ఈ దైవిక ఉపదేశం సాధారణంగా అందరికీ వర్తిస్తుంది కాబట్టి అల్లాహ్ కు మరియు ప్రవక్త విధేయతకు కట్టుబడి ఉండాలి.

మానవులు మరియు జిన్నాతులు యొక్క చెడు విధానాల పట్ల తస్మాత్ జాగ్రత్త వహించాలి నగ్నత్వం మరియు అశ్లీల ఉపద్రవం యొక్క ప్రలోభాలలో పడకండి. అల్లాహ్ ఇలా అంటున్నాడు;

﴿ وَلَا تَبَرَّجۡنَ تَبَرُّجَ ٱلۡجَٰهِلِيَّةِ ٱلۡأُولَىٰۖ ﴾

(పూర్వపు అజ్ఞాన కాలంలో మాదిరిగా మీ సింగారాన్ని చూపిస్తూ తిరగకండి.) (అల్ అహ్ జాబ్:33)

భద్రతను, క్షేమాన్ని కోరుకునే స్త్రీ తనను తాను ఉపయోగకరమైన కార్యకలాపాలలో అనుసరించకూడదు, ఎందుకంటే వారిని అనుసరించడం వలన ఇది హృదయం పై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది అప్పుడు మనలో కూడా ఆ అవలక్షణాలు చోటు చేసుకుంటాయి అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ وَٱللَّهُ يُرِيدُ أَن يَتُوبَ عَلَيۡكُمۡ وَيُرِيدُ ٱلَّذِينَ يَتَّبِعُونَ ٱلشَّهَوَٰتِ أَن تَمِيلُواْ مَيۡلًا عَظِيمًا ٢٧ ﴾

(అల్లాహ్ మీ పశ్చాత్తాపాన్ని అంగీకరించాలని కోరుతున్నాడు. కాని, తమ మనోవాంఛలను అనుసరిస్తున్నవారు మాత్రం మీరు (దైవమార్గం నుంచి) పెడదారి తీసి చాలా దూరం వెళ్ళిపోవాలని కోరుకుంటున్నారు.) (అల్ నిసా:27)

మీ అందరికీ పండుగ శుభాకాంక్షలు! అల్లాహ్ మీ అందరినీ ఎల్ల వేళల సుఖ సౌఖ్యాలతో ఉంచుగాక , అందరి పై తన శుభాల వర్షాన్ని కురిపించు గాక, అందరి ఆరాధనలు స్వీకరించుగాక , పాపాలను మన్నించుగాక, అల్లాహ్ అందరి ధర్మ సమ్మతమైన కోరికలు తీర్చుగాక, సదా చరణ పై స్థిరంగా ఉండే భాగ్యాన్ని ప్రసాదించు గాక!

చివరగా! ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారిపై దరూద్ పంపుతూ ఉండండి, ఎవరైతే ఒకసారి దరూద్ పంపుతారో అల్లాహ్ అతనిపై పది కారుణ్యాలు కురిపిస్తాడు.

اللهم صلِّ وسلِّم وبارك على عبدك ورسولك نبينا مُحَمَّد، وعلى آله وصحبه أجمعين

అంశము:బైతుల్ మఖ్దిస్ మరియు మస్జిదె అఖ్సా యొక్క పది ప్రత్యేకతలు

إِنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

మొదటి ఖుత్బా :-

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

ఓ ముస్లిం లారా! అల్లాహ్ దైవభీతి కలిగి ఉండండి మరియు ఆయనకు విధేయత చూపండి అవిధేయత నుండి జాగ్రత్త వహించండి మరియు తెలుసుకోండి' అల్లాహ్ కొన్నింటిపై కొన్నింటికి ప్రాధాన్యతను ప్రసాదించాడు. దైవదూతలలో కొందరికి కొందరిపై మరియు దైవప్రవక్తలలో కొందరికి కొందరిపై ప్రాధాన్యతను ఇచ్చాడు మరియు సమయాలలో, ప్రదేశాలలో కొన్నింటికి కొన్నింటిపై ప్రాధాన్యత ప్రసాదించాడు అందులో నుండి ఒకటి బైతుల్ మఖ్దిస్ దీనిని (అల్-ఖుద్స్) అని పిలుస్తారు. దీనికి ఇతర ప్రదేశాల పై ఆధిక్యత ఇవ్వబడింది. ఇది అల్లాహ్ యొక్క వివేకము మరియు ఆయన యొక్క గొప్ప ఎంపిక కూడా అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ وَرَبُّكَ يَخْلُقُ مَا يَشَآءُ وَيَخْتَارُ ﴾

(నీ ప్రభువు తాను కోరిన దాన్ని సృష్టిస్తాడు, తాను కోరిన వారిని ఎంపిక చేసుకుంటాడు.) (అల్ ఖసస్:68)

బైతుల్ మఖ్దిస్ అనగా: షిర్క్ లాంటి దురాచారాల నుండి పవిత్రమైన ఇల్లు.

ఓ అల్లాహ్ దాసులారా! బైతుల్ మఖ్దిస్ కు పది ప్రత్యేకతలు ఉన్నాయి.

1. మొదటి ప్రత్యేకత: సర్వోన్నతుడైన అల్లాహ్ దివ్య ఖురాన్'లో దీనిని శుభవంతమైనదిగా పేర్కొన్నాడు.

అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ سُبۡحَٰنَ ٱلَّذِيٓ أَسۡرَىٰ بِعَبۡدِهِۦ لَيۡلٗا مِّنَ ٱلۡمَسۡجِدِ ٱلۡحَرَامِ إِلَى ٱلۡمَسۡجِدِ ٱلۡأَقۡصَا ٱلَّذِي بَٰرَكۡنَا حَوۡلَهُۥ ﴾

(తన దాసుణ్ణి రాత్రికి రాత్రే మస్జిదె హరామ్ నుండి మస్జిదె అక్సా వరకు తీసుకుపోయిన అల్లాహ్ పరిశుద్ధుడు. దాని పరిసరాలను మేము శుభవంతం చేశాము.) (అల్ ఇస్రా:1)

2. రెండవ ప్రత్యేకత ఏమిటంటే; అల్లాహ్ దీనిని మూసా అలైహిస్సలాం వారి నోట పవిత్రమైనది అని వర్ణించాడు:

﴿ يَٰقَوۡمِ ٱدۡخُلُواْ ٱلۡأَرۡضَ ٱلۡمُقَدَّسَةَ ٱلَّتِي كَتَبَ ٱللَّهُ لَكُمۡ ﴾

("నా జాతివారలారా! అల్లాహ్ మీకు రాసిపెట్టిన ఈ పవిత్ర ప్రదేశంలో ప్రవేశించండి) (అల్ మయిదా:21)

3. బైతుల్ మఖ్దిస్ యొక్క మరో ప్రత్యేక ఏమిటంటే; సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తన ప్రవక్త మూసాకు అక్కడి నివాసులతో పోరాడమని ఆజ్ఞాపించాడు. వీరు పాడవాటి, కఠినమైన స్వభావం గల, క్రూరమైన వ్యక్తులు. మరియు వారి ఆధీనం నుండి పవిత్ర భూభాగాన్ని తీసి, ఏకేశ్వరోపాసనను అక్కడ సాధారణం చేయమని, బహుదేవతారాధనను అక్కడి నుండి తొలగించమని ప్రవక్తకు ఆదేశించాడు. అప్పుడు మూసా తన ప్రజలను ఉద్దేశించి ఇలా అన్నాడు:

﴿ يَٰقَوۡمِ ٱدۡخُلُواْ ٱلۡأَرۡضَ ٱلۡمُقَدَّسَةَ ٱلَّتِي كَتَبَ ٱللَّهُ لَكُمۡ وَلَا تَرۡتَدُّواْ عَلَىٰٓ أَدۡبَٰرِكُمۡ فَتَنقَلِبُواْ خَٰسِرِينَ ٢١ ﴾

("నా జాతివారలారా! అల్లాహ్ మీకు రాసిపెట్టిన ఈ పవిత్ర ప్రదేశంలో ప్రవేశించండి. వెన్నుచూపి మరలిపోకండి. వెన్నుచూపి మరలిపోయారంటే మీరే నష్టపోతారు.") (అల్ మయిదా:21)

4. బైతుల్ మఖ్దిస్ మరొక ప్రత్యేక ఏమిటంటే; మూసా అల్లాహ్‌తో ఈ విధంగా ప్రార్థించినట్లు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) మనకు తెలియజేసారు. మూసా తన మరణ సమయం వచ్చినప్పుడు, బైతుల్ మఖ్దిస్ నుండి ఒక రాయి విసిరివేయబడే దూరంలో ఉంచాలని అల్లాహ్ ను ప్రార్థించారు. ఎందుకంటే అక్కడే మరణించాలన్నది ఆయన కోరిక! దీనికి ఏకైక కారణం ఆయన బైతుల్ మఖ్దిస్ ను అంతగా ప్రేమించడం.

అప్పుడు ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)ఇలా అన్నారు: నేను అక్కడ ఉంటే, నేను మీకు ఆయన సమాధిని చూపించేవాడిని, అది ఎర్ర దిబ్బకు దారి దగ్గరలో ఉన్నది. (బుఖారి)

5. బైతుల్ మఖ్దిస్ యొక్క మరొక ప్రత్యేకత ఏమిటంటే; యూషా బిన్ నూన్ బైతుల్ మఖ్దిస్ యొక్క క్రూరమైన ప్రజలకు వ్యతిరేకంగా పోరాడినప్పుడు, అల్లాహ్ వారి కోసం సూర్యుడిని నిలిపివేశాడు (అనగా దానిని కదలకుండా ఆపాడు) ఎందుకంటే రాత్రి సమీపిస్తుంది, తన వెంట సైన్యం ఉంది, కాబట్టి ఆయన సూర్యుడిని (అస్తమించకుండా) ఆపమని అల్లాహ్‌ను ప్రార్థించాడు, తద్వారా అతను చీకటి పడకముందే పట్టణంలోకి ప్రవేశించి వారితో పోరాడవచ్చు, కాబట్టి అల్లాహ్ వారి విన్నపాన్ని అంగీకరించాడు మరియు వారు బైతుల్ మఖ్దిస్ ను జయించారు.

అబూ హురైరా (రజి) కథనం ప్రకారం ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు ఇలా తెలియచేశారు: నిశ్చయంగా, సూర్యుడు ఏ మానవుని కోసం ఎన్నడూ నిలిపివేయబడలేదు. నూన్ కుమారుడైన యూషా కొరకు తప్ప, ఇది వారు జెరూసలేంకు వెళ్ళే రోజుల్లో జరిగిన విషయం. (అహ్మద్)

6. బైతుల్ మఖ్దిస్ యొక్క మరొక ప్రత్యేకత ఏమిటంటే; బైతుల్ మఖ్దిస్ ను జయించడం పునరుత్థాన దినం యొక్క చిహ్నాలలో ఒకటి, ఇది ఔఫ్ బిన్ మాలిక్ (రజి) గారు ఇలా తెలియచేశారు, నేను తబూక్ యుద్ధ సందర్భంగా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి సేవలో హాజరయ్యాను అప్పుడు ఆయన ఒక తోలు గుడారంలో ఉన్నారు మరియు ఇలా తెలియజేశారు; ప్రళయానికి సంబంధించి ఆరు

సూచనలు ఉన్నాయి అందులో ఒకటి నా మరణం మరియు బైతుల్ మఖ్దిస్ ను జయించడం. (బుఖారి)

7. బైతుల్ మఖ్దిస్ యొక్క మరొక ప్రత్యేకత ఏమిటంటే: దజ్జాల్ ఇందులోకి ప్రవేశించలేడు మరియు అతను దీని సమీపంలోనే చంపబడతాడు మర్యమ్ కుమారుడు అయిన మసీహ్ అలైహిస్సలాం వారు అతన్ని "బాబే లుద్ధ" దగ్గర చూడగానే హత మార్చుతారు. "బాబే లుద్ధ" ఇది బైతుల్ మఖ్దిస్ కు సమీపంలో ఉన్న ఒక ప్రదేశం.

8. బైతుల్ మఖ్దిస్ యొక్క మరొక ప్రత్యేకత ఏమిటంటే; అవిశ్వాసుల నాయకులు మరియు వారి ప్రముఖులు పాలస్తీనాలోనే చంపబడతారు, కాబట్టి వాస్తవానికి అక్కడ జరిగే యుద్ధంలో దజ్జాల్ కూడా చంపబడతాడు, దీనిలో దజ్జాల్ యూదుల నాయకుడిగా ఉంటాడు, అప్పుడు ఈసా అలైహిస్సలాం తన సైన్యంతో దజ్జాల్‌ను మరియు అతని సైన్యాన్ని చంపుతారు, అంతేకాదు ఆయనపై నిజంగా విశ్వాసాన్ని తీసుకురాని క్రైస్తవులందరినీ కూడా చంపుతారు, (అనగా ఆయన (ప్రవక్త)గా పంపబడిన మానవుడని విశ్వసించని వారు), అదేవిధంగా క్రైస్తవుల పందులను కూడా చంపుతారు మరియు వారు పూజించే వారి శిలువను విరిచేస్తారు. ఈ సంఘటనలన్నీ పాలస్తీనాలో జరుగుతాయి.(ముస్లిం)

9. బైతుల్ మఖ్దిస్ యొక్క మరొక ప్రత్యేకత ఏమిటంటే; మర్యమ్ కుమారుడైన ఈసా నాయకత్వంలో, ముస్లింలు మరియు యూదుల మధ్య యుద్ధం జరిగినప్పుడు, చెట్లు మరియు రాళ్ళు యూదులను అవమానపరుస్తాయి. అబూ హురైరా (రజి) కథనం ప్రకారం మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా తెలియజేశారు: “ముస్లింలు యూదులకు వ్యతిరేకంగా యుద్ధం చేయనంతవరకు ప్రళయ దినం సంభవించదు” అందులో ముస్లింలు యూదులను హతమార్చుతారు చివరికి వారు ఏదైనా రాయి లేదా చెట్టు వెనక దాగి ఉంటే ఆ చెట్టు మరియు రాయి ఇలా అంటాయి' ఓ ముస్లిం! ఓ అల్లాహ్ దాసుడా! ఇదిగో నా వెనుక ఒక యూదుడు దాగి ఉన్నాడు ముందుకు

సాగి అతన్ని హతమార్చు' ఒక గర్ఖద్ వృక్షం తప్ప, ఎందుకంటే అది ఒక యూద వృక్షం.(బుఖారి, ముస్లిం)

10. బైతుల్ మఖ్దిస్ యొక్క మరొక ప్రత్యేకత ఏమిటంటే; దాని లోపల అల్ అఖ్సా మస్జిద్ ఉంది, ఇది మూడు గొప్ప మస్జిద్ లలో ఒకటి. దీని ఔన్నత్యం ఖురాన్ మరియు హదీసుల ద్వారా నిరూపించబడినది.

అల్ అఖ్సా మస్జిద్ ఔన్నత్యానికి గల కారణాలు:

మొదటి కారణం: మహాప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు ఒకే రాత్రిలో మస్జిదె హరమ్ నుండి మస్జిదె అఖ్సా వరకు తీసుకెళ్లబడ్డారు. ఆ తర్వాత ప్రవక్త వారికి మేరాజ్ గగనయాత్ర చేయించడం జరిగింది. అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ سُبۡحَٰنَ ٱلَّذِيٓ أَسۡرَىٰ بِعَبۡدِهِۦ لَيۡلٗا مِّنَ ٱلۡمَسۡجِدِ ٱلۡحَرَامِ إِلَى ٱلۡمَسۡجِدِ ٱلۡأَقۡصَا ٱلَّذِي بَٰرَكۡنَا حَوۡلَهُۥ ﴾

(తన దాసుణ్ణి రాత్రికి రాత్రే మస్జిదె హరామ్ నుండి మస్జిదె అక్సా వరకు తీసుకుపోయిన అల్లాహ్ పరిశుద్ధుడు.) (అల్ ఇస్రా:1)

రెండవ కారణం: మహా ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు మేరాజ్ గగనయాత్ర సందర్భంగా మస్జిదె అఖ్సా లోపల ప్రవక్తలందరికి ఇమామత్ చేయించారు, ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా అన్నారు: అప్పుడు నమాజ్ సమయం కాగానే నేను వారికి ఇమామత్ చేసాను.(ముస్లిం)

మూడవ కారణం: మహా ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) గారికి అల్లాహ్ తఆల మస్జిదె అఖ్సాను మక్కా లో ఉండగానే ప్రత్యక్షంగా చూపించాడు. మక్కా అవిశ్వాసులు మస్జిదె అఖ్సా పర్యాటన గురించి తెలిపినప్పుడు, వారందరూ తిరస్కరించారు. మరియు ప్రవక్తను మాట్లాడకుండా ఉండనిచ్చేందుకుగాను' ఆ మస్జిద్ యొక్క లక్షణాలను గురించి ప్రశ్నించారు, అప్పుడు అల్లాహ్ మస్జిదె అఖ్సాను ప్రవక్త గారి కొరకు ఉన్నతం చేసి ప్రత్యక్షంగా చూపించాడు. మరియు ప్రవక్త వారు ఆ

అవిశ్వాసుల ఎదుట ఆ భవనం యొక్క ఒక్కొక్క లక్షణాన్ని తెలియజేశారు. జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ (రజి) కథనం ప్రకారం మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు ఇలా తెలియజేశారు: మేరాజ్ సంఘటన గురించి ఖురైష్ నన్ను తిరస్కరించినప్పుడు, నేను (కాబా) రాయి వద్ద నిలబడ్డాను. అప్పుడు అల్లాహ్ మొత్తం బైతుల్ మఖ్దిస్ ను నా ముందు ఉంచాడు. నేను దానిని చూసాను మరియు దాని లక్షణాలను ఒక్కొక్కటిగా వివరించడం ప్రారంభించాను.(బుఖారి, ముస్లిం)

4. **నాల్గోవ కారణం:** ఇది ముస్లింల యొక్క మొదటి ఖిబ్లా బరా బిన్ ఆజిబ్ (రజి) కథనం ఆయన ఇలా అన్నారు మేము ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారితో పదహారు లేక పదిహేడు నెలల వరకు బైతుల్ మఖ్దిస్ వైపు తిరిగి నమాజ్ చదివాము ఆ తరువాత మాకు కాబా వైపు తిరగమని ఆదేశించ బడింది. (బుఖారి, ముస్లిం)

5. **ఐదవ కారణం:** ఇది పుణ్య సంకల్పంతో సందర్శించడానికి అనుమతి ఇవ్వబడిన మస్జిదులలో ఒకటి. దీని ఆధారం ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు హదీసులో ఇలా తెలియజేశారు: పుణ్యఫలాన్ని ఆశించి కేవలం మూడు మస్జిదుల వైపు ప్రయాణం చేయవచ్చు అవి మస్జిదుల్ హరామ్, మస్జిదె అఖ్సా, మరియు నా మస్జిద్ (మస్జీదె నబవీ).(బుఖారి, ముస్లిం)

6. **ఆరవ కారణం:** ఇందులో చదవబడేటువంటి నమాజ్ ఇతర మస్జిదులలో చదవబడే 250నమాజుల కంటే రెట్లు ఉన్నతమైనది అబూ జర్ (రజి) గారు ఇలా తెలియజేశారు మేము మహా ప్రవక్త మహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి వద్ద కూర్చుని ఉండగా మా మధ్య ఒక సంభాషణ చెలరేగింది అదేమిటంటే గొప్ప మస్జిద్ ఏది? మస్జిదె నబవీ లేక బైతుల్ మాఖ్దిస్! అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం వారు ఇలా తెలియజేశారు నా మస్జిద్ అనగా (మస్జీదె నబవీ) లో చదవబడే ఒక నమాజ్ మస్జిదె అఖ్సాలో చదవబడే నాలుగు నమాజులతో సమానము. (తబ్రానీ)

ఓ అల్లా దాసులారా! ప్రవక్త మసీదులో చేసే నమాజ్ వెయ్యి నమాజుల కంటే గొప్పది, మస్జిదె అఖ్సాలో చేసే నమాజ్ 250 నమాజుల కంటే గొప్పది, ఎందుకంటే ఇది ప్రవక్త మసీదులో చేసే ప్రార్థనలో నాలుగింట ఒక వంతుకు సమానం.

7. ఏడవ కారణం: ఇది ఈ భూమండలంపై నిర్మించబడినటువంటి రెండవ మస్జిదు. అబూజర్ (రజి) కథనం ప్రకారం ఆయన, దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)ను ఈ భూమిపై నిర్మించబడిన మొట్టమొదటి మస్జిద్ ఏది? అని అడిగారు. ఆయన (సల్లల్లాహు అలైహి వసల్లం) 'మస్జిదుల్ హరామ్' అని జవాబిచ్చారు. ఆయన తర్వాత? అని అడిగారు. ఆయన (సల్లల్లాహు అలైహి వసల్లం) 'మస్జిదె అఖ్సా' అని అన్నారు. ఆయన ఈ రెండు మస్జిద్ ల మధ్య ఎంత వ్యవధి ఉంది? అని అడిగారు. ఆయన (సల్లల్లాహు అలైహి వసల్లం) 40 సంత్సరాలు అని అన్నారు. (బుఖారీ, ముస్లిం)

8. ఎనిమిదవ కారణం: దీనిని సులైమాన్ బిన్ దావూద్ అలైహిస్సలాం పునర్నిర్మించారు మరియు అందులో ప్రార్థించే వారి పాపాలను క్షమించమని అల్లాహ్‌ను ప్రార్థించాడు, కాబట్టి సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆయన ప్రార్థనను స్వీకరించాడు. అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) కథనం' ప్రకారం ఆయన ఇలా అన్నారు. సులైమాన్ బిన్ దావూద్ అలైహిస్సలాం బైతుల్ మఖ్దిస్ నిర్మించినప్పుడు, అల్లాహ్‌ను మూడు విషయాల గురించి ప్రార్థించాడు. మొదటిది ఓ అల్లాహ్' ప్రజల సమస్యల పట్ల నేను తీసుకునే నిర్ణయాలు నీ నిర్ణయానికి అనుగుణంగా ఉండే విధంగా చేయి. ఇది వారికి ప్రసాదించబడింది, ఆ తర్వాత అల్లాహ్' ను ఎవ్వరికీ ప్రసాదించ బడని రాజ్యాన్ని నాకు ప్రసాదించు, అని ప్రార్థించారు. ఇది కూడా వారికి ప్రసాదించబడింది, మసీదు నిర్మాణం పూర్తి చేసిన తర్వాత మళ్లీ అల్లాహ్ ఈ విధంగా ప్రార్థించారు ఏ వ్యక్తి అయితే కేవలం అందులో నమాజ్ చదివేటువంటి సంకల్పంతో వస్తాడో' అతని పాపాలను క్షమించు ఏ విధంగానైతే తల్లి గర్భము నుండి అప్పుడే వచ్చిన శిశువు పాపరహితుడుగా ఉంటాడో అదేవిధంగా అతన్ని క్షమించు. (అహ్మద్)

9. తొమ్మిదోవ కారణం: సులైమాన్ అలైహిస్సలాం కంటే ముందు వచ్చిన ప్రవక్తలు కూడా మస్జిదే అఖ్సాను పునర్నిర్మించారు ఉదాహరణకు ఇబ్రహీం మరియు యాకూబ్ అలైహిముస్సలాం.

10. పదవ కారణం: మస్జిదే అఖ్సాను జయించిన వ్యక్తి రెండవ ఖలీఫా ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) గారు ఆయన పరిపాలనలో ముస్లింల సైన్యం అబూ ఉబైదా బిన్ జర్ర గారి న్యాయకత్వంలో క్రీస్తు శకం 636 సంవత్సరములో ఆ నగరాన్ని ముట్టడించారు. ముట్టడించిన ఆరు నెలల వ్యవధి తరువాత నస్రానీయుల నాయకుడు అన్నాడు ఉమర్ బిన్ ఖత్తాబ్ గనుక ఇక్కడికి వస్తే మేము లొంగిపోతాము.

కావున హిజ్రీ 16వ సంవత్సరం ఖలీఫా ఉమర్(రజి) వారు ఆ నగరాన్ని ఇస్లామీయ నగరంగా ప్రకటించేందుకుగాను బైతుల్ మఖ్దిస్'కు వెళ్లారు. కావున ఆయన అదే ద్వారం గుండా మస్జిదె అఖ్సా లోకి ప్రవేశించారు ఏ ద్వారం గుండా నైతే మేరాజ్ రాత్రి ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు ప్రవేశించారో.

ఆ తరువాత మెహ్రాబె దావూద్ ప్రదేశంలో రెండు రకాతులు (తహియ్యతుల్ మస్జిద్) చదివారు, రెండవ రోజు ఫజర్ నమాజులో ప్రజలకు ఇమామత్ చేయించారు మొదటి రకాతులో సూరె స్వాద్ మరియు రెండవ రకాతులు సూరె బనీ ఇస్రాయిల్ పటించారు. ఆ తరువాత ఉమర్ వారు ఒక ఒప్పందాన్ని వ్రాశారు, అందులో సిరియా క్రైస్తవులకు సంబంధించిన నిబంధనలు నమోదు చేయబడ్డాయి మరియు ముస్లింలు నస్రానీలకు ఇవ్వబడేటువంటి హక్కులు కూడా నమోదు చేయబడ్డాయి మరియు ఇస్లామియా చట్టం కింద ఫలస్తినాలో నివసించే వారు నెరవేర్చ వలసిన మొదటి హక్కు ఏమిటంటే' ఇస్లామియా రాజ్యంలో ముస్లింల మధ్య శాంతి భద్రత మరియు గౌరవంతో జీవిస్తున్నందుకుగాను బదులుగా వారికి (జిజ్యా) పన్ను చెల్లించాలి. (అల్ బిదాయ వన్ నిహాయ)

ఓ అల్లాహ్ దాసులారా! ఇవి బైతుల్ మఖ్దిస్ యొక్క ఔన్నత్యానికి సంబంధించిన 10 ప్రత్యేకతలు. కాబట్టి ప్రతి ముస్లిం వీటి గురించి తెలుసుకోవాలి. మరియు తమ సంతానానికి నేర్పించాలి, ఎందుకంటే పాలస్తీనా సమస్య భౌతిక సమస్య కాదు, ఇది మన విశ్వాసానికి సంబంధించిన సమస్య. ఈ విషయంలో నిర్లక్ష్యం మరియు ఏమరపాటు వల్ల మన ధర్మానికి నష్టం వాటిల్లుతుంది, ఈ భూమండలంపై

వచ్చినటువంటి ఎంతో గొప్ప రాజులు సైతం పాలస్తీనా నుండి యూదులను అంతం చేయుటకు ఎన్నో ప్రయత్నాలు చేశారు కానీ ఇందులో కొందరు ద్రోహానికి పాల్పడటం ముఖ్యంగా ఈ ఉమ్మత్ లో ఉన్నటువంటి ఇరాన్ రాఫిజీలు వీరు ముఖ్యంగా షిర్క్ ని వ్యాపింప చేయుటకు ప్రయత్నిస్తుంటారు. ఈ కారణంగా అంతం చేయలేకపోయారు. కానీ ఈ పాలస్తీనాను ఉమర్ ఆ తర్వాత సలహుద్దీన్ ఇద్దరూ చేయించారు.

అల్లాహ్ ఖుర్ఆన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్షింప చేయుగాక ,ఆయన వివేకం తో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే భాగ్యం ప్రసాదించుగాక ,అల్లాహ్ మనందరిని క్షమించుగాక, మీరు కూడా అల్లాహ్ ను క్షమాపణ వేడుకోండి నిశ్చయంగా ఆయన (తౌబా) పశ్చాత్తాపం చెందే వారిని తప్పక మన్నిస్తాడు.

రెండవ ఖుత్బా

స్తోత్రం మరియు దరూద్ తరువాత

ఓ విశ్వాసులారా! ఓ అల్లాహ్ దాసులారా! యూదులు అనే విషయం ఏమిటంటే ప్రవక్త సులైమాన్ అలైహిస్సలాం మస్జిదే అఖ్సాను నిర్మించారు మరియు మేము ఆయన వారసులం, కాబట్టి వారు మస్జిదే అఖ్సాకు అత్యంత అర్హులని యూదులు పేర్కొన్నారు.

అయితే ఈ విషయం ఈ క్రింది ఏడు కారణాల వల్ల పూర్తిగా తప్పు:

మొదటి కారణం: సులైమాన్ అలైహిస్సలాం మస్జిదే అఖ్సాను నిర్మించలేదు, దానిని పునర్నిర్మించారు, దీని నిర్మాణం సులేమాన్ అలైహిస్సలాం కంటే ఎంతో ముందు జరిగింది. ఒక వాక్యం ప్రకారం ఆదం అలైహిస్సలాం వారు దానిని నిర్మించారు. దీని గురించి పండితుల అనేక వాక్యాలు ఉన్నాయి.

రెండవ కారణం: మస్జిదే అఖ్సా యొక్క పునర్నిర్మాణం సులైమాన్ అలైహిస్సలాం గారి కంటే ముందు వచ్చిన ప్రవక్తలు కూడా దీనిని పునర్నిర్మించారు. ఉదాహరణకు; ఇబ్రహీం, యాఖూబ్ వాళ్లు దీనిని తిరిగి నిర్మించడానికి గల కారణం ఏమిటంటే,

ఏకేశ్వరోపాసకులు అల్లాహ్ ను ఆరాధించుట కొరకు మాత్రమే' అంతేకానీ, యూదుల కొరకు నిర్మించబడ లేదు.

మూడవ కారణం: సులైమాన్ అలైహిస్సలాం వారు ఏకేశ్వరోపాసకులు. కానీ' యూదులు తమ ప్రవక్తల మార్గాన్ని అనుసరించలేకపోయారు, అంతేకాదు వారితో శత్రుత్వం వహించారు, తౌరాత్ మరియు ఇంజీల్ గ్రంథాలను వక్రీకరించారు, మరియు అవిశ్వాసానికి పాల్పడ్డారు. బనీ ఇస్రాయీల్ కాలంలోనే యూదులు వారి అవిశ్వాసం వలన ఇస్రాయీలుల నుండి వేరు చేయబడ్డారు. నూహ్ తన కుమారుడు నుండి వేరు చేయబడ్డాడు, ఇబ్రహీం తన తండ్రి హాజరు నుండి వేరు చేయబడ్డాడు, మహమ్మద్ తన బాబాయి అబూ లహబ్ నుండి వేరు చేయబడ్డాడు. అనగా అవిశ్వాసం ముస్లింలు మరియు అవిశ్వాసుల మధ్య స్నేహం మరియు సంబంధాన్ని నాశనం చేస్తుంది, అందుకే ఇస్రాయీలులకు లభించిన ఘనత యూదులకు లభించలేదు, కారణం వారి అవిశ్వాసము.

నాల్గవ కారణం: దీనిని సులైమాన్ నిర్మించినట్లయితే, అతను దానిని తన జాతి మరియు తెగ కోసం నిర్మించి అతను దాని యజమాని అయ్యాడు అని అర్థం కాదు. అది పునర్నిర్మించడానికి గల కారణం, తద్వారా ప్రజలు నమాజ్ చేయవచ్చు. అంతేకానీ అది కేవలం ఒక జాతి కొరకు లేక ఒక తెగ కొరకు ప్రత్యేకము కాదు, ప్రవక్తల సందేశం అందరి కొరకు కానీ' ఈ యూదులు మాత్రం తమ ధర్మాన్ని వక్రీకరించారు.

ఐదవ కారణం: ఉమర్ (రజి) వారు బైతుల్ ముఖ్దిస్ ను జయించినప్పుడు, అతను శాంతి ఒప్పందాన్ని సిద్ధం చేశాడు, ఆ సమయం నుండి ఇప్పటివరకు, అది స్థాపించబడింది మరియు ముస్లింలు దానిపై స్థిరంగా ఉన్నారు మరియు ఉంటారు కూడా, ఆ ఒప్పందం ఏమిటంటే పాలస్తీనా ముస్లింలకు చెందినది, ముస్లింల స్వాధీనంలోనే ఉంటుంది మరియు వారికి స్వంత ప్రభుత్వం మరియు అధికారం కూడా ఉంటుంది. యూదులకు అక్కడ నివసించడానికి అనుమతి ఇవ్వబడుతుంది, ఇది కాకుండా పాలస్తీనా పై వారికి ఏ హక్కు ఉండదు. వాళ్లు ముస్లింల

న్యాయకత్వంలో ఉన్నారు కాబట్టి అక్కడ ఉన్నటువంటి శాంతి భద్రతలను వినియోగించుకుంటున్నారు అందువలన దానికి బదులుగా వారు పన్ను చెల్లించాలి.

ఆరవ కారణం: అల్లాహ్ తన దివ్య గ్రంథంలో ఈ సమస్త భూమండలం ఆయనదే అని తెలియజేశాడు. మరియు పుణ్యాత్ములైన దాసులను దీనికి వారసులుగా చేస్తాడు.

కాబట్టి ఇస్లాం మతాన్ని అనుసరించే వాడే పుణ్యాత్ముడు, మరియు యూదులు ప్రవక్తల శత్రువులు మరియు వారి హంతకులు. ఇబ్నె ఉసైమీన్ (ర) వారి వాక్యం యొక్క వివరణ ఏమిటంటే! పవిత్ర భూమి అయిన (అల్ ఖుదుస్) యొక్క అసలు హక్కుదారులు ఇస్రాయీలులే, కానీ! అది వారు విశ్వాసులుగా ఉన్నప్పుడు. అంతేకానీ' వారు ఇస్రాయీలుల సంతతి చెందిన వారని కాదు, వాస్తవం ఏమిటంటే మూసా అలైహిస్సలాం గారి కాలంలో ఈ భూమండలంపై అత్యంత ఉత్తములు బనీ ఇస్రాయీలే, అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ وَلَقَدۡ كَتَبۡنَا فِي ٱلزَّبُورِ مِنۢ بَعۡدِ ٱلذِّكۡرِ أَنَّ ٱلۡأَرۡضَ يَرِثُهَا عِبَادِيَ ٱلصَّٰلِحُونَ ١٠٥ ﴾

(సజ్జనులైన నా దాసులే భూమికి వారసులవుతారని మేము జబూర్ (గ్రంథం)లో హితబోధ అనంతరం వ్రాసిపెట్టాము.) (అల్ అంబియా:105)

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ బనీ ఇస్రాయీలును ఫిరోన్ రాజ్యానికి మరియు దేశానికి వారసులుగా చేశాడు, అదేవిధంగా ముస్లింలను మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పై విశ్వాసం తీసుకువచ్చే వారిని బనీ ఇస్రాయిల్ యొక్క వారసులుగా చేశాడు.

ఏడవ కారణం: సాధారణంగా, అన్ని మస్జిలు మరియు ముఖ్యంగా మూడు మస్జిల పై విశ్వాసులకు హక్కు ఉంది. అవిశ్వాసులకు ఏ హక్కు లేదు. అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ مَا كَانَ لِلۡمُشۡرِكِينَ أَن يَعۡمُرُواْ مَسَٰجِدَ ٱللَّهِ شَٰهِدِينَ عَلَىٰٓ أَنفُسِهِم بِٱلۡكُفۡرِۚ أُوْلَٰٓئِكَ حَبِطَتۡ أَعۡمَٰلُهُمۡ وَفِي ٱلنَّارِ هُمۡ خَٰلِدُونَ ١٧ إِنَّمَا يَعۡمُرُ مَسَٰجِدَ ٱللَّهِ مَنۡ ءَامَنَ بِٱللَّهِ وَٱلۡيَوۡمِ ٱلۡأٓخِرِ وَأَقَامَ ٱلصَّلَوٰةَ وَءَاتَى ٱلزَّكَوٰةَ وَلَمۡ يَخۡشَ إِلَّا ٱللَّهَۖ ﴾

(ముష్రిక్కులు తాము స్వయంగా తమ అవిశ్వాసాన్ని గురించి సాక్ష్యమిస్తున్నప్పుడు వారు అల్లాహ్ మస్జిదుల నిర్వహణకు ఎంతమాత్రం తగరు. వారి కర్మలన్నీ వృథా అయిపోయాయి. శాశ్వతంగా వారు నరకాగ్నిలో ఉంటారు. అల్లాహ్‌ను, అంతిమ దినాన్నీ విశ్వసిస్తూ, నమాజులను నెలకొల్పుతూ, జకాత్‌ను విధిగా చెల్లిస్తూ, అల్లాహ్‌కు తప్ప వేరొకరికి భయపడనివారు మాత్రమే అల్లాహ్ మస్జిదుల నిర్వహణకు తగినవారు.) (అల్ తౌబా:17-18)

ఓ అల్లా దాసులారా! సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పరిశుద్ధుడు ఆయన సాష్టాంగ పడేటువంటి నుదుటిని, ఏకేశ్వరోపాసన చేసే హృదయాల ద్వారా విజయం గురించి వాగ్దానం చేశాడు. అల్లాహ్ తన వాగ్దానంలో సత్యవంతుడు, ఆయన వాగ్దానం తప్ప కాదు. అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿ وَعَدَ ٱللَّهُ ٱلَّذِينَ ءَامَنُواْ مِنكُمۡ وَعَمِلُواْ ٱلصَّٰلِحَٰتِ لَيَسۡتَخۡلِفَنَّهُمۡ فِي ٱلۡأَرۡضِ كَمَا ٱسۡتَخۡلَفَ ٱلَّذِينَ مِن قَبۡلِهِمۡ وَلَيُمَكِّنَنَّ لَهُمۡ دِينَهُمُ ٱلَّذِي ٱرۡتَضَىٰ لَهُمۡ وَلَيُبَدِّلَنَّهُم مِّنۢ بَعۡدِ خَوۡفِهِمۡ أَمۡنٗاۚ يَعۡبُدُونَنِي لَا يُشۡرِكُونَ بِي شَيۡـٔٗاۚ وَمَن كَفَرَ بَعۡدَ ذَٰلِكَ فَأُوْلَٰٓئِكَ هُمُ ٱلۡفَٰسِقُونَ ٥٥ ﴾

(మీలో ఎవరు విశ్వసించి, మంచి పనులు చేశారో వారికి అల్లాహ్, వారి పూర్వీకులను భూమికి ప్రతినిధులుగా చేసినట్లుగానే వారికి కూడా తప్పకుండా ప్రాతినిధ్యం వొసగుతానని, తాను వారి కోసం సమ్మతించి ఆమోదించిన ధర్మాన్ని వారి కొరకు పటిష్టం చేసి, దానికి స్థిరత్వాన్ని కల్పిస్తానని, వారికున్న భయాందోళనల స్థానే శాంతిభద్రతల స్థితిని కల్పిస్తానని వాగ్దానం చేసి ఉన్నాడు. వారు నన్నే ఆరాధిస్తారు. నాకు సహవర్తులుగా ఎవరినీ కల్పించరు. ఇంత జరిగిన తరువాత కూడా ఎవరైనా విశ్వాస ఘాతుకానికి పాల్పడితే ముమ్మాటికీ వారు అవిధేయు లవుతారు.) (అల్ నూర్:55)

మరియు ఇది కూడా తెలుసుకోండి అల్లాహ్ ఆయనపై తన కారుణ్యాన్ని కురిపించు గాక అల్లాహ్ మీకు ఒక గొప్ప విషయం గురించి తెలియచేశాడు అల్లాహ్ ఈ విధంగా ఆజ్ఞాపించాడు:

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

(నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.) (అల్ అహ్ జాబ్:51)

ఓ అల్లాహ్! నీ దాసుడు మరియు నీప్రవక్త అయిన ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) పై నీకారున్యాన్ని అవతరింపచేయి ఆయన ఖలీఫాలు,తాబయీనులను పూర్తి చిత్తశుద్ధి తో అనుసరించే వారిని ఇష్టపడు ప్రేమించు.

ఓ అల్లాహ్! ఇస్లాం ముస్లింలకు గౌరవ మర్యాదలు ప్రసాదించు షిర్క్ ,ముష్రిక్ లను అవమాన బరుచు నీవు నీ ధర్మం అయిన ఇస్లాం కు శత్రువులు ఎవరైతే ఉన్నారో వారిని సర్వ నాశనం చేయి మరియు ఏకేశ్వరోపశకులకు నీ సహాయాన్ని అందించు.

ఓ అల్లాహ్! మా దేశాలలో భద్రత ను ప్రసాదించు మా నేతల వ్యవహారాన్ని సరిదిద్దు ,సన్మార్గం చూపే మరియు సన్మార్గము పై నడిచే వారీగా చేయి.

ఓ అల్లాహ్! నిశ్చయంగా యూదులు తిరుగుబాటు చేస్తున్నారు, వారు ఈ భూమండలంపై కల్లోలాన్ని వ్యాపింప చేస్తున్నారు. ఓ అల్లాహ్ వారు ప్రవక్తలను కూడా హతమార్చారు, పుణ్యాత్ముల రక్తాన్ని చిందించారు, దేశాలను ఆక్రమించుకున్నారు, సిరిసంపదలను దోచుకున్నారు, ఓ అల్లాహ్! వారిపై నీ శిక్ష అవతరింప చేయి, వారి హృదయాలను భయాందోళనలకు గురి చేయి. ఓ అల్లాహ్ మస్జిదె అఖ్సా కు పునర్వైభవాన్ని ప్రసాదించు దానిని ఉన్నతం చేయు, యూదుల భారీ నుండి దానిని కాపాడు.

سُبۡحَٰنَ رَبِّكَ رَبِّ ٱلۡعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلۡمُرۡسَلِينَ وَٱلۡحَمۡدُ لِلَّهِ رَبِّ ٱلۡعَٰلَمِينَ

అంశము : భూమి పై అనైతికతను,అరాచకాన్ని నిర్మూలించడం.

إِنَّ الْحَمْدَ لِلَّهِ، نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللَّهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وسَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللَّهُ فَلَا مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلَا هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لَا إله إِلَّا اللَّهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ.

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

అల్లాహ్ దాసులారా ! అల్లాహ్ భీతి కలిగిఉండండి, ఎల్లప్పుడూ మనసులో ఆయన భయం కలిగిఉండండి, ఆయన మాటకు విధేయత చూపండి, అవిధేయతకు పాల్పడ మాకండి. ఇక తెలుసుకోవాల్సిన విషయం ఏమిటంటే: అల్లాహ్ సమాజ సంస్కరణ మరియు చెడును నిర్మూలించే ఆజ్ఞ ఇచ్చారు. ఖుర్ఆన్ గ్రంథంలో ప్రవక్త షుఅయిబ్ అలై హిస్సలాం తమ జాతి వారిని ఉద్దేశించి ఇలా అన్నారు:

﴿ إِنۡ أُرِيدُ إِلَّا ٱلۡإِصۡلَٰحَ مَا ٱسۡتَطَعۡتُۚ وَمَا تَوۡفِيقِيٓ إِلَّا بِٱللَّهِۚ عَلَيۡهِ تَوَكَّلۡتُ وَإِلَيۡهِ أُنِيبُ ٨٨ ﴾

నా ఉద్దేశం. నా ఈ సద్వర్తన అంతా దైవసహాయంపైనే ఆధారపడి ఉంది. నేను ఆయన్నే నమ్ముకున్నాను. ఆయన వైపుకే మరలుతున్నాను.(హూద్ : 88)

ఇదేవిధంగా ఏ జాతి వాళ్లయితే అల్లాహ్ ఆజ్ఞ మేరకు సమాజ సంస్కరణ చేస్తూ ఉంటారో ఆ బస్తీ వాళ్లకు అల్లాహ్ సర్వనాశనం చేయడు అని వాగ్దానం చేశాడు, అల్లాహ్ ఆదేశం:

﴿ وَمَا كَانَ رَبُّكَ لِيُهۡلِكَ ٱلۡقُرَىٰ بِظُلۡمٖ وَأَهۡلُهَا مُصۡلِحُونَ ١١٧ ﴾

పురములలో నివసించే వారు మంచి పనులు చేస్తున్నప్పుడు నీ ప్రభువు అలాంటి పురములను అన్యాయంగా తుదముట్టించడు.(హూద్ : 117)

ఓ ముస్లింలారా ! ఇస్లాహ్ (సంస్కరణ) అనే పదానికి విరుద్ధము ఫసాద్ (అరాచకం, కల్లోల్లం) అల్లాహ్ అరాచకాన్ని మరియు అరాచకాన్ని సృష్టించే వాళ్ళనూ ఎంత మాత్రం ఇష్టపడడు , అసహ్యించుకుంటాడు . అల్లాహ్ ఇలా తెలియజేశారు:

﴿ وَٱللَّهُ لَا يُحِبُّ ٱلۡمُفۡسِدِينَ ٦٤ ﴾

అరాచకం సృష్టించగోరే వారిని అల్లాహ్ ఎంతమాత్రం ఇష్టపడడు."(అల్ మాయిదా: 64)

మరియు అరాచకానికి పాల్పడమాకండి అనీ ఆజ్ఞాపించారు:

﴿ وَلَا تَعۡثَوۡاْ فِي ٱلۡأَرۡضِ مُفۡسِدِينَ ٦٠ ﴾

భువిలో అలజడిని రేపుతూ తిరగకండి."(అల్ బఖర : 60)

ఇంకా అరాచకాలను సృష్టించే వాళ్లను ఖండించారు, తాకీదు చేశారు:

﴿ فَٱنظُرۡ كَيۡفَ كَانَ عَٰقِبَةُ ٱلۡمُفۡسِدِينَ ١٠٣ ﴾

ఆ కల్లోల జనకులకు ఏ గతి పట్టిందో!(అల్ ఆరాఫ్: 103)

ఇంకా అరాచకాలను సృష్టించే అనేక జాతులను సర్వనాశనం చేశాడు, ఫిరోన్ గురించి ఈ విధంగా తెలియజేశాడు:

﴿ إِنَّ فِرۡعَوۡنَ عَلَا فِي ٱلۡأَرۡضِ وَجَعَلَ أَهۡلَهَا شِيَعٗا يَسۡتَضۡعِفُ طَآئِفَةٗ مِّنۡهُمۡ يُذَبِّحُ أَبۡنَآءَهُمۡ وَيَسۡتَحۡيِۦ نِسَآءَهُمۡۚ إِنَّهُۥ كَانَ مِنَ ٱلۡمُفۡسِدِينَ ٤ ﴾

నిజంగానే ఫిరౌను భువిలో (ఈజిప్టు రాజ్యంలో) చెలరేగి పోయాడు. అక్కడి ప్రజలను విభిన్న వర్గాలుగా విభజిం చాడు. వారిలో ఒక వర్గం వారిని మరీ బలహీనుల్ని చేసేశాడు. వారి మగ పిల్లలను చంపేసి, వారి ఆడపిల్లల్ని మాత్రం బ్రతక నిచ్చేవాడు. నిశ్చయంగా వాడు కల్లోలాన్ని రేకెత్తించినవారి కోవకు చెందినవాడు.(అల్ ఖసస్:4)

ఇదే విధంగా అరాచకాన్ని, కల్లోల్లాని సృష్టించడం కపటుల గుణం అంటూ , వాళ్ళు కల్లోలాన్ని సంస్కరణ అని పేరు పెట్టారన్న విషయాన్ని అల్లాహ్ స్పష్టం చెసారు , అల్లాహ్ ఇలా తెలియజేశారు:

﴿ وَإِذَا قِيلَ لَهُمْ لَا تُفْسِدُوا۟ فِى ٱلْأَرْضِ قَالُوٓا۟ إِنَّمَا نَحْنُ مُصْلِحُونَ ﴿١١﴾ ﴾

భూమిలో కల్లోలాన్ని రేకెత్తించకండి" అని వారితో అన్నప్పు డల్లా, "మేము దిద్దుబాటుకు ప్రయత్నించేవారం మాత్రమే" అని వారు సమాధానమిస్తారు.(అల్ బఖర: 11)

ఇంకా అల్లాహ్ ఇస్లాహ్ (సంస్కరణ) చేసేవాళ్లు మరియు ఫసాద్ (కల్లోల్లాని సృష్టించే వాళ్ళ మధ్య వ్యత్యాసాన్ని స్పష్టం చేశారు, అల్లాహ్ ఇలా తెలియజేశాడు:

﴿ أَمْ نَجْعَلُ ٱلَّذِينَ ءَامَنُوا۟ وَعَمِلُوا۟ ٱلصَّٰلِحَٰتِ كَٱلْمُفْسِدِينَ فِى ٱلْأَرْضِ أَمْ نَجْعَلُ ٱلْمُتَّقِينَ كَٱلْفُجَّارِ ﴿٢٨﴾ ﴾

ఏమిటి? మేము విశ్వసించి, సత్కార్యాలు చేసిన వారిని భూమిలో (నిత్యం) కల్లోలం రేకెత్తించే వారితో సమానులుగా చేసే స్తామా? లేక భయభక్తులు గలవారిని పాపాత్ములతో సమానంగా చేస్తామా?(సాద్ : 28)

విశ్వాసులారా ఫసాద్ (అరాచకం) అనే ఈ పదము అఖీదహ్ కి (విశ్వాసాలలో) ఇబాదత్ కి (ఆరాధనలో)నైతికతకి, వ్యవహారాలకి , అన్నిటికీ వర్తిస్తుంది, అఖిదహ్ లో ఫసాద్ కు ఒక రకం: అల్లాహ్ ను కాకుండా ఇతరులతో సంబంధం, అల్లాహ్ పేరు కాకుండా ఇతరుల పేర్ల తో ప్రమాణం చేయటము, అల్లాహ్ షరియత్ కాకుండా ఇతరులను హకీమ్ గా భావించటం.

ఆరాధానలో ఫసాద్ కు ఒక రకం : ఫజర్ నమాజ్ ఉద్దేశపూరవకంగా ఆలస్యంగ చేసి సూర్యోదయం తరువాత చదవడం , మరయు బిద్అత్ (కొత్త పోకడలు) ద్వారా అల్లాహ్ సామిప్యం పొందాలనుకోవటం, ఉదాహరణకు : మీలాద్ పండగ .

నైతికతలో ఫసాద్ కు ఒక రకం : స్త్రీల అలంకరణ మరయు పని చేసేచోట పురుషులతో కలిసి ఉండటం, మరియు నాలుక ద్వారా జనించే ఉపద్రవాలకి

పాల్పడటం, మ్యూజిక్ మరయు పాటలు వినటం , దైవ ప్రవక్త సల్లేల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేశారు : నా జాతిలో కొందరు వ్యభిచారాన్ని ,పట్టు వస్త్రాలను , మందును (మత్తు వస్తువులను) మరయు మ్యూజిక్ మరయు పాటలును హలాల్ చేసుకుంటారు (ధర్మసమతం చేసుకుంటారు) (సహీహ్ బుఖారి 5590)

ఇంకా వ్యవహారాలలో ఫసాద్ కి గల రకాలలో : వడ్డీ వ్యవహారాలు , దీనికి సంబంధించి అల్లాహ్ అదేశం ఇలా వుంది :

﴿ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ لَا تَأۡكُلُواْ ٱلرِّبَوٰٓاْ أَضۡعَٰفٗا مُّضَٰعَفَةٗۖ وَٱتَّقُواْ ٱللَّهَ لَعَلَّكُمۡ تُفۡلِحُونَ ١٣٠ ﴾

ఓ విశ్వసించిన వారలారా! ద్విగుణీకృతం, బహుగుణీకృతం చేసి వడ్డీని తినకండి. మీరు సాఫల్యం పొందటానికి గాను అల్లాహ్‌కు భయపడండి.(ఆలె ఇమ్రాన్ : 130)

మరయు ప్రవక్త సల్లేల్లాహు అలైహి వసల్లం వారు వడ్డీ తిన్న వాడికి , తినిపించే వాడికి , రాసినవ వాడికి , సాక్ష్యం ఇచ్చిన వాడికి , అందరికీ శపించారు , వీళ్లందరు ఈ శ్యాపంలో భాగ్యులే అన్నారు,

ఎందుకు అంటే వీళ్లందరు వడ్డీ నీ సహకరిస్తున్నారు , తినిపించే వాడు వడ్డీ ఇస్తున్నాడు కాబట్టి .

వ్యవహారాలలో అధికంగా వ్యాపించిన ఫసాద్ లో లంచం ఒకటి . దాని పద్ధతి ఎలా ఉంది అంటే: ఒక వెక్తి లంచం ద్వారా ఇంకో వెక్తి ధనాన్ని తీసుకోవటం , లేదా అతని హక్కు ను కాజేయటం . అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ వారి ఉల్లేఖనం, దైవ ప్రవక్త సల్లేల్లాహు అలైహి వసల్లం వారు లంచం ఇచ్చే వాడిని , లంచం తీసుకునే వాడిని శపించారు .(ముస్నద్ అహ్మద్ 3532)

ఈ హదీస్ కి అర్థం ఏమిటంటే: ఏ వ్యక్తికి అయితే ఒక పని అప్పగించి ఆ పనికి నిమిత్తం వేతనను నిర్ధారించిన తరువాత కూడా అతను అధికంగా ఏ ఒక్కటి (రూపాయి అయినా, వస్తువు అయినా) తీసుకోవటము అతనికి సమంజసం హలాల్

కాదు. ఒకవేళ తీసుకుంటే అది ద్రోహం కింద పరిగణించడం జరుగుతుంది. మోసంతో , ద్రోహంతో ముస్లింల బైతుల్ మాల్ నుంచి ధనాన్ని కాజేసినట్టే.

ఈ హదీసు లో ఇంకో ఆధారం ఏమిటంటే : తన ప్రభుత్వ లేదా ప్రైవేట్ డిపార్ట్‌మెంట్ నుండి జీతం పొందే ఉద్యోగి తన ఉద్యోగం కారణంగా ఎవరి నుండి అయినా డబ్బు లేదా బహుమతిని స్వీకరించడం అనుమతించబడదని స్పష్టం అవుతుంది, ఒకవేళ తీసుకుంటే అతను ద్రోహం చేసినట్టే .

ఇక్కడ ఇంకో విషయాన్ని తెలియజేయడం అవసరము అదేమిటంటే: లంచం పేరుని మార్చినంత మాత్రాన వాస్తవం మారదు, ఎవరైతే లంచం తీసుకుంటూ దాన్ని ఒక హదియా , బహుమతి అన్నా , లేదా దాన్ని గౌరవేతన అన్నపటికి అది వాస్తవానికి లంచమే , ఎందుకంటే పరిణామము వాస్తవాన్ని బట్టి ఉంటుంది పేర్లను కాదు.

అల్లాహ్ మనందరికీ ఖురాన్ యొక్క శుభాలతో, ఆశీర్వాదాలతో దీవించును గాక , అల్లాహ్ మనందరినీ వివేకంతో, హితోపదేశంతో కూడిన వాక్యాల ప్రకారం ఆచరించే భాగ్యాన్ని ప్రసాదించు గాక, నేను నా కొరకు మీ కొరకు అల్లాహ్ నుంచి క్షమాపణ వేడుకుంటున్నాను, మరియు మీరు కూడా ఆయన నుంచి క్షమాపణ కోరండి, సందేహంగా ఆయన క్షమించేవాడు దయగలవాడు. ఇంతటితో నా ప్రసంగాన్ని ముగిస్తున్నాను.

రెండవ ఖుత్బా :

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత ...

దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు బని సులైమ్ తెగకు చెందిన ఒక వ్యక్తి ఇబును లూత్బియహ్ ను జకాత్ ధనాన్ని వసూలు చేయడానికి నియమించారు, అతను జకాత్ వసూలు చేసిన తర్వాత ప్రవక్త వద్దకు వచ్చి ఇలా అన్నాడు "ప్రవక్త ఇది మీ కొరకు మరియు ఇది నాకు ఇవ్వబడిన బహుమతులు అన్నాడు " దానికి దైవ

ప్రవక్త వారు నువ్వు మీ అమ్మ నాన్న ఇంట్లో కూర్చొని ఉంటే ఈ బహుమతులు నీకు వచ్చేవా అని ప్రశ్నించారు, మరియు ప్రవక్త వారు సాయంత్రం నమాజ్ తర్వాత నిలబడి ప్రసంగించారు, అల్లాహ్ ను తగిన విధంగా పొగడుతూ అన్నారు మేము నియమిస్తున్న జకాత్ వసూలు చేసే వాళ్ళకు ఏమైంది? వాళ్లు మా వద్దకు వచ్చి ఇది మీ వాటా మరియు ఇది మాకు బహుమతిగా ఇవ్వబడినది అన్నట్టు చెప్తున్నారు. మీరు మీ తల్లిదండ్రుల ఇంట్లో కూర్చొని ఉంటే మీకు ఈ బహుమతులు వచ్చేవా? మీరు చూసే వాళ్లా ? ఎవరి ఆధీనంలో అయితే నా ప్రాణాలు ఉన్నాయో అతని సాక్షిగా! మీలో ఏ వ్యక్తి అయినా ఏ వస్తువైనా ద్రోహం తో దొంగలించిన అతను తీర్పు మైదానము దాన్ని తమ భుజాలపై మోసుకుంటూ వస్తాడు, ఆ మోసం చేసి కాజేసిన వస్తువు ఒకవేళ ఒంటె అయి ఉంటే ఆ ఉంటే తమ భుజాలపై మొసుకుంటూ వస్తాడు , ఆ ఓంటే కేకలేస్తూ ఉంటుంది , ఒకవేళ మోసం చేసి దొంగలించిన వస్తువు ఆవు అయి ఉంటే ఆ ఆవు కేకలేసుకుంటూ ఉంటుంది, ఒకవేళ ఆ మోసం చేసిన వస్తువు మేక అయితే ఆ మేక అరుస్తూ ఉండే పరిస్థితిలో మోసుకుంటూ వస్తాడు , నేను మీ వద్దకు ఈ సందేశం చేరవేశాను (అబూ హుమెద రహిమహుల్లాహ్ వారు అంటున్నారు) అని చెప్పి ప్రకవక్త వారు తమ చేతులు ఆకాశం వైపుకు ఎత్తారు ఎంత వరుకు అంటే మేము ప్రవక్త వారి సంకలోనీ తెలుపును చూసాము,

మానవులలో ఉత్తమమైన, పవిత్రమైన ముహమ్మద్ బిన్ అబ్దుల్లాహ్ వారి పై దరూద్ పంపమని అల్లాహ్ ఆజ్ఞాపించాడు :

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

(నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.) (అల్ అహ్ జాబ్:56)

ఓ అల్లాహ్! నీ దాసుడు మరియు నీప్రవక్త అయిన ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) పై నీకారున్యాన్ని అవతరింపచేయి ఆయన ఖలీఫాలు,తాబయీనులను పూర్తి చిత్తశుద్ది తో అనుసరించే వారిని ఇష్టపడు ప్రేమించు.

ఓ అల్లాహ్! ఇస్లాం ముస్లింలకు గౌరవ మర్యాదలు ప్రసాదించు షిర్క్ ,ముష్రిక్ లను అవమాన బరుచు నీవు నీ ధర్మం అయిన ఇస్లాం కు శత్రువులు ఎవరైతే ఉన్నారో వారిని సర్వ నాశనం చేయి మరియు ఏకేశ్వరోపశకులకు నీ సహాయాన్ని అందించు.

ఓ అల్లాహ్! మా దేశాలలో భద్రత ను ప్రసాదించు మా నేతల వ్యవహారాన్ని సరిదిద్దు ,సన్మార్గం చూపే మరియు సన్మార్గము పై నడిచే వారీగా చేయి.

اللهم صل وسلم على عبدك ورسولك مُحَمَّد، وارض عن أصحابه الخلفاء، الأئمة الحنفاء، وارض عن التابعين ومن تبعهم بإحسان إلى يوم الدين.

అంశము : వ్యాధి మరియు వైద్యము.

إِنَّ الْحَمْدَ لِلَّهِ، نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللَّهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وسَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللَّهُ فَلَا مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلَا هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لَا إله إِلَّا اللَّهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ.

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

ముస్లింలారా! అల్లాహ్ కు భయపడుతూ ఉండండి ఆయన భీతి కలిగి ఉండండి, ఇంకా తెలుసుకోండి అల్లాహ్ దాసుల విషయములో మంచి, చెడు, సంతోషమైన, దుఃఖమైన లాంటి తలరాత విధించడం లో ఆయన వివేకవంతుడు , విధేయతకు సంబంధించిన విషయాలను ఆచరించడం మరియు చెడునుంచి ఆగిఉండటంలో దాసులు పాటించే సహనం పరీక్ష కూడా ఆయన వివేకంలో భాగమే,మరయు ధన , మన ,ప్రాణాల, పండ్ల, ఫలాల నష్టాల వాటిల్లినప్పుడు సహనం కూడా పరీక్ష కింద వర్తిస్తుంది . అల్లాహ్ ఇలా తెలియజేశారు:

﴿ وَنَبۡلُوكُم بِٱلشَّرِّ وَٱلۡخَيۡرِ فِتۡنَةٗۖ وَإِلَيۡنَا تُرۡجَعُونَ ٣٥ ﴾

మేము మిమ్మల్ని పరీక్షించే నిమిత్తం కష్టసుఖాలకు (కలిమి లేములకు) గురిచేస్తూ ఉంటాము. ఎట్టకేలకు మీరు మా వద్దకే మరలించ బడతారు.(21 : 35).

అంటే ఈ వాక్యం ద్వారా అర్థం అవుతున్న విషయం ఏంటంటే అల్లాహ్ అంటున్నారు మేము మిమ్మల్ని పరీక్షిస్తాము ధనముతో పేదరికంతో గౌరవంతో ఆ గౌరవంతో జీవమరణాలతో ఆరోగ్యము వ్యాధితో మరియు మహమ్మారులతో, స్వస్థతతో , గౌరవం ,అగౌరవం ద్వారా మేము మీలో అతి ఉత్తమమైన ఆచరణ చేసే వారు ఎవరో తెలుసుకుంటాము, పశ్చాతాపపడి క్షమాపణ చెందే వాళ్ళు ఎవరు? మరియు పాపం

పై నిలకడగా ఉండేవారు ఎవరో, అల్లాహ్ ఆజ్ఞను విస్మరించిన వారెవరో తెలుసుకుంటాము, ఇది కూడా తలరాతలో భాగమే.

విశ్వాసులారా: ఖచ్చితంగా నేటి కాలంలో అల్లాహ్ విధించిన అతిపెద్ద ఆపదా కరోనా మహమ్మారి , ఇదీ ప్రతి ఒక్కరూ ఎరిగిన విషయమే, దీని ద్వారా ప్రజలు అనేక లాభాలను పోగొట్టుకున్నారు , మరియు అనేక మరణాలు సంభవించాయి మరియు ఆర్థికంగా నష్టపోయారు కుడా ,ఇలాంటి పరిస్థితుల్లో జ్ఞానవంతుడైన ప్రతి ముస్లిం దీని ద్వారా హితోపదేశం తీసుకోవాలి , గుణపాఠం నేర్చుకోవాలి , ఈ మహమ్మారి అనేది అర్థరహితమైనది ఏమీ కాదు , (అల్లాహ్ శరణ అల్లాహ్)దీనిని అల్లాహ్ మహోన్నతమైన వివేకంతో విధించాడు, దానికి సంబంధించి ఖురాన్ లో అనేకసార్లు ప్రస్తావన కుడా చేశాడు అదేమిటంటే : ఎప్పుడెప్పుడైతే ప్రజలు తిరస్కార వైఖరికి పాల్పడతారో, పాపాలలో నిమగ్నం అయిపోతారో, అలాంటి సందర్భంలో అల్లాహ్ ప్రపంచంలోనే వాళ్ళు చేసిన దానికి శిక్షను విధిస్తాడు, దాని ద్వారా వాళ్ళు గుణపాఠం నేర్చుకొని పాపాలను వదిలేసి సంస్కరణ చేసుకుంటారేమో అని, మరియు సదాచరణ పై నిలకడగా ఉంటారని. అల్లాహ్ ఈ విధంగా తెలియజేశారు:

﴿ ظَهَرَ ٱلۡفَسَادُ فِي ٱلۡبَرِّ وَٱلۡبَحۡرِ بِمَا كَسَبَتۡ أَيۡدِي ٱلنَّاسِ لِيُذِيقَهُم بَعۡضَ ٱلَّذِي عَمِلُواْ لَعَلَّهُمۡ يَرۡجِعُونَ ٤١ ﴾

ప్రజలు చేజేతులా చేసుకున్న (పాప) కార్యాల మూలంగానే భూమిలోనూ, సముద్రంలోనూ కల్లోలం వ్యాపించింది. వారు చేసుకున్న కొన్ని చేష్టల ప్రతిఫలం అల్లాహ్ వారికి చవి చూపించ టానికి (ఇలా జరిగింది). బహుశా వారు (దీనివల్ల) దారికి తిరిగి రావచ్చేమోనని (కూడా ఈ విధంగా జరిగింది).(30 : 41)

ఇంకో చోట ఈ విధంగా తెలియజేశారు :

﴿ وَمَآ أَصَٰبَكُم مِّن مُّصِيبَةٖ فَبِمَا كَسَبَتۡ أَيۡدِيكُمۡ وَيَعۡفُواْ عَن كَثِيرٖ ٣٠ ﴾

మీపై ఏ ఆపదలొచ్చిపడినా, అవి మీ చేజేతులా చేసుకున్న చేష్టల (పాపాల) ఫలమే. ఆయనైతే (వాటిలో) చాలా విషయా లను మన్నిస్తూ ఉంటాడు.(42 : 30)

ఈ మహమ్మారి కరోనా కి గల కారణము ప్రజలు పాపాలు మరియు అవిధేయతకు పాల్పడటం, మరియు ఇది అందరితో దాగిన విషయం ఏమీ కాదు, పాపాలన్నీ కూడా బహిరంగ వ్యాపించి ఉన్నాయి, మరియు ప్రజలు పాపంతోకూడిన నినాదాలు తీస్తున్నారు, సంతోషపడుతున్నారు, మరియు ధర్మాన్ని హేళన చేస్తున్నారు, రంజాన్ మాసంలో కూడా ధర్మం పట్ల అపహస్యం చేస్తున్నారు, మరియు వడ్డీ అనేది సాధారణమైన విషయం అయిపోయింది, ఎవరు కూడా దానిని పాపంలో భావించట్లేదు, మరియు స్త్రీలు ఆకర్షణీయమైన వస్త్రాలు ధరించి పురుషులతోపాటు కలిసి మీలిసి పనిచేయటం, మరియు అతి బిగుతైన వస్త్రాలు ధరించి పురుషులను తమ వైపు ఆకర్షించడం మరియు ప్రజలు నమాజు వదిలేసి నిద్రపోవటము, మసీదుల నుంచి దూరమయ్యి , వ్యాపారంలో నిమగ్నమైపోయారు , ఈ విధంగా ఆ విధేయతకు పాల్పడితే అల్లాహ్ తరపున శిక్ష పడదా?

అల్లాహ్ దాసులారా! రోగాలు మరియు అంటువ్యాధులను నిర్ణయించడంలో అల్లాహ్ హిక్మత్ (వివేకం) ఏమిటంటే, దాసుడు తన హృదయాన్ని అల్లాహ్ తో జతచేయడం, తనకు ఉన్న అనుగ్రహాలు మరియు ఐశ్వర్యం కేవలం దైవం నుండి ప్రాప్తించ బడినవి మాత్రమే , దేవుడు ఏ క్షణంలోనైనా తీసుకోవచ్చు, కాబట్టి దాసుడు అల్లాహ్ ఆజ్ఞకు కట్టుబడి ఉండాలి, అతనికి అవిధేయత చూపకుండా జాగ్రత్తగా ఉండాలి , తద్వారా ఈ అనుగ్రహాలు అదృశ్యమవకూడా ఉంటాయి , ఎందుకంటే కృతజ్ఞత తోనే అనుగ్రహాలు స్థిరపడతాయి మరియు తిరస్కారంతో తొలగించబడతాయి.

వ్యాధులు మరియు అంటువ్యాధులను నిర్ణయించడంలో అతని సర్వశక్తిమంతుడి జ్ఞానం ఏమిటంటే, నిర్లక్ష్యంగా మరియు అవిధేయతతో ఉన్నవారికి ఇది ఒక హితోపదేశం, తద్వారా వారు తమ ప్రభువు వద్దకు తిరిగి వచ్చి, సృష్టికర్త వైపు మరలి పశ్చాత్తాపపడతారు మరియు వారు చేసే పాపాలను చూసే వాడు పైన ఉన్నాడు చేసిన దానికి శిక్షిస్తాడు అని తెలిసికోవాలి . అల్లాహ్ ఈ విధంగా తెలియ జేశాడు :

﴿ وَبَلَوۡنَٰهُم بِٱلۡحَسَنَٰتِ وَٱلسَّيِّـَٔاتِ لَعَلَّهُمۡ يَرۡجِعُونَ ١٦٨ ﴾

బహుశా వారు మరలి వస్తారేమోనని మేము వారిని మంచి స్థితిలోనూ, దుస్థితిలోనూ పరీక్షించాము.(అల్ ఆరాఫ్: 168)

మరో చోట ఈ విధంగా తెలియజేశాడు :

﴿ فَلَوۡلَآ إِذۡ جَآءَهُم بَأۡسُنَا تَضَرَّعُواْ ﴾

మా తరపున వారిపైకి శిక్ష వచ్చినప్పటికీ వారు అణకువను ఎందుకు ప్రదర్శించలేదు? (6-43)

అల్లాహ్ యుక్క హిక్మత్ లో మహమ్మారి సంభవించెందుకు గల కారణం : కొంతమంది అవిధేయతకు పాల్పడి, నిరంతరం పాపాలు చేస్తూఉండటం వలన వాళ్ళ హృదయాలు కాఠినయమై పోయీ, మరియు షైతాన్ వారి చేష్టలను వారికి అందంగా చేసి చూపిస్తున్నాడు, దానికి వారు చేసేది మంచిదని భావిస్తున్నారు, మరియు వాటి వల్ల ప్రపంచం లో విస్తరిస్తున్న విపత్తులు, ఆపదలు వస్తున్నాయో వారికి ఎటువంటి సెన్స్ లేదు, వారు పాపాలలో,అజాగ్రత్తలలో ఉన్నంత వరకు అల్లాహ్ వాళ్ళకి స్వేచ్ఛతను, అనుగ్రహాలను ప్రరసాదిస్తాడు చివరికి వాళ్ళను పట్టు కుంటాడు, వాళ్ళు ఆశ్చర్యం లోనే ఉంటారు. అల్లాహ్ ఇలా తెలియజేశారు:

﴿ سَنَسۡتَدۡرِجُهُم مِّنۡ حَيۡثُ لَا يَعۡلَمُونَ ١٨٢ وَأُمۡلِي لَهُمۡۚ إِنَّ كَيۡدِي مَتِينٌ ١٨٣ ﴾

మేము వారిని, వారికి ఏమాత్రం తట్టని రీతిలో క్రమ క్రమంగా (పతనం వైపు) లాగుతూ పోతున్నాము. నేను వారికి కొంత గడువు ఇస్తాను. నిశ్చయంగా నా వ్యూహం చాలా గట్టిది(అల్ ఖలమ్:45)

మరో చోట ఇలా సెలవిచ్చారు :

﴿ فَلَمَّا نَسُواْ مَا ذُكِّرُواْ بِهِۦ فَتَحۡنَا عَلَيۡهِمۡ أَبۡوَٰبَ كُلِّ شَيۡءٍ حَتَّىٰٓ إِذَا فَرِحُواْ بِمَآ أُوتُوٓاْ أَخَذۡنَٰهُم بَغۡتَةً فَإِذَا هُم مُّبۡلِسُونَ ٤٤ ﴾

తరువాత వారికి బోధించిన విషయాలను వారు విస్మరించి నప్పుడు, మేము వారి కోసం అన్ని వస్తువుల ద్వారాలూ తెరి చాము. తమకు ప్రాప్తించిన వస్తువులపై వారు మిడిసిపడు తుండగా, అకస్మాత్తుగా మేము వారిని పట్టుకున్నాము. అప్పుడు, వారు పూర్తిగా నిరాశ చెందారు.(అల్ అన్ ఆమ్:44)

మరో చోట ఇలా సెలవిచ్చారు :

﴿ وَلَقَدۡ أَخَذۡنَٰهُم بِٱلۡعَذَابِ فَمَا ٱسۡتَكَانُواْ لِرَبِّهِمۡ وَمَا يَتَضَرَّعُونَ ٧٦ حَتَّىٰٓ إِذَا فَتَحۡنَا عَلَيۡهِم بَابٗا ذَا عَذَابٖ شَدِيدٍ إِذَا هُمۡ فِيهِ مُبۡلِسُونَ ٧٧ ﴾

మేము వారిని శిక్షలో (భాగంగా) కూడా పట్టుకున్నాము. కాని వారు తమ ప్రభువు సమక్షంలో లొంగనూ లేదు, వినమ్రతను వ్యక్తపరచనూ లేదు. ఆఖరికి మేము వారిపై కఠినమైన శిక్షా ద్వారాన్ని తెరచివేసి నప్పుడు, వారు వెంటనే నిరాశానిస్పృహలకు లోనయ్యారు. (అల్ మూమినూన్:76-77)

మరియు వ్యాధులు మరియు అంటువ్యాధులను నిర్ణయించడంలో అల్లాహ్ వివేకం ఏమిటంటే: సహనంతో ప్రతిఫలాన్ని కోరుకునే వ్యక్తికి లభించే ప్రతిఫలం, మరియు అల్లాహ్ ప్రసన్నత పొందటం , దైవ ప్రవక్త సల్లేల్లాహు అలైహివసల్లం ఇలా అన్నారు , ఒక విశ్వసి మోమిన్ వ్యవహారం చాల ఆశ్చర్యకరంగా ఉంటాయి . నిశ్చయంగా

అతని వ్యవహారం అంతా మంచిదే, అది విశ్వాసికి తప్ప మరెవరికీ చెందదు, అతనికి మంచి జరిగినా అతను కృతజ్ఞతతో ఉంటాడు, అతనికి హాని కలిగిన, బాధ కలిగిన అతను సహనం వహిస్తాడు, అది అతనికి మేలు చేస్తుంది.(ముస్లిం 2999)

దైవ ప్రవక్త సల్లేల్లాహు అలైహివసల్లం ఇలా అన్నారు: విశ్వాసి, స్త్రీ మరియు పురుషులకు నిరంతరం బాధ అతని ప్రాణాలకు, అతని పిల్లలలో, మరియు అతని సంపదలో కొనసాగుతుంది, చివరకు అతను అల్లాహ్ ను కలిసే వరకు ఉండుంది, తద్వారా అతని పాపాలన్నీ తుడిచిపోతాయి . (తిర్మజి 2399)

ఈ మహమ్మారికి నిర్ణయించడంలో అల్లాహ్ వివేకం: ఈ చిన్న మహమ్మారిని ఎదుర్కోవడంలో మానవ బలహీనత మరియు అసమర్థత వ్యక్తమవుతుంది, పెద్ద పెద్ద దేశాలు, పురోగతి, నాగరికత, సాంకేతికత, మరియు ఆవిష్కరణలలో అయోమయంగా, ఆశ్చర్యపడి నిస్సహాయంగా నిలిచాయి. మరియు "మన కంటే ఎవరు బలవంతుడు?" అని ఎన్నో దేశాలు చెప్పాయి మరియు ఇదిగో, అంటువ్యాధి ఆమె శక్తిని పిచ్చిన్నం చేసింది మరియు ఆమె ఇతరుల గురించి చింతన వదిలి తమ గురించి ఆందోళన చెందటం మొదలెట్టారు. అల్లాహ్ చెప్పిన మాట సత్యమే :

﴿ جَمِيعًا ۖ وَلَا يَزَالُ ٱلَّذِينَ كَفَرُوا۟ تُصِيبُهُم بِمَا صَنَعُوا۟ قَارِعَةٌ أَوْ تَحُلُّ قَرِيبًا مِّن دَارِهِمْ حَتَّىٰ يَأْتِىَ وَعْدُ ٱللَّهِ ۚ إِنَّ ٱللَّهَ لَا يُخْلِفُ ٱلْمِيعَادَ ﴿٣١﴾ ﴾

అవిశ్వాసులకు వారి అవిశ్వాస పోకడల ఫలితంగా ఎల్లప్పుడూ ఏదో ఒక ఆపద వస్తూనే ఉంటుంది లేదా వారి ఇళ్లకు సమీపంలోనే అది వచ్చిపడుతూ ఉంటుంది. అల్లాహ్ వాగ్దానం నెరవేరే వరకూ ఈ స్థితి నెలకొనే ఉంటుంది. నిశ్చయంగా అల్లాహ్ వాగ్దానానికి వ్యతిరేకంగా చేయడు.(అల్ రఅద్ : 31)

మరో చోట ఇలా సెలవిచ్చారు :

﴿ فَكُلًّا أَخَذْنَا بِذَنۢبِهِۦ ۖ فَمِنْهُم مَّنْ أَرْسَلْنَا عَلَيْهِ حَاصِبًا وَمِنْهُم مَّنْ أَخَذَتْهُ ٱلصَّيْحَةُ وَمِنْهُم مَّنْ خَسَفْنَا بِهِ ٱلْأَرْضَ وَمِنْهُم مَّنْ أَغْرَقْنَا ۚ وَمَا كَانَ ٱللَّهُ لِيَظْلِمَهُمْ وَلَٰكِن كَانُوٓا۟ أَنفُسَهُمْ يَظْلِمُونَ ﴿٤٠﴾ ﴾

మరి వారిలో ప్రతి ఒక్కడినీ మేము అతని పాపాలకుగాను పట్టుకున్నాము. వారిలో కొందరిపై మేము రాళ్ళ వాన కురి పించాము. వారిలో మరి కొందరిని భయంకరమైన శబ్దం ద్వారా మట్టు పెట్టాము. వారిలో ఇంకా కొందరిని మేము భూమిలో కూర్చివేశాము. వారిలో కొందరిని మేము ముంపుకు గురిచేశాము. (అకారణంగా) అల్లాహ్ వారికి అన్యాయం చేసేవాడు కాడు. (నిజానికి) వాళ్ళే తమకు తాము అన్యాయం చేసుకున్నారు. (అల్ అన్కబూత్: 40)

ఇంకా ఈ విధంగా అన్నారు :

﴿ وَكَمْ أَهْلَكْنَا مِن قَرْيَةٍۭ بَطِرَتْ مَعِيشَتَهَا ۖ ﴾

ఇంకా మేము, భోగభాగ్యాల మూలంగా మిడిసిపడే ఎన్నో జనవాసాలను తుదముట్టించాము.(అల్ ఖసస్ : 58)

ఓ ముస్లిములారా, ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే : కొంతమంది ప్రజలు భౌతిక కారణాల వల్లే దేశానికి అంటువ్యాధి పట్టింది అని ఆపాదిస్తున్నారు , యాంటిబయాటిక్స్‌తో మిమ్మల్ని మీరు రక్షించుకోవడంలో వైఫల్యం లేదా అంటువ్యాధిని దాని మూలం వద్ద ముట్టడించడంలో వైఫల్యం వంటి పూర్తిగా ప్రాపంచిక విషయాలను కారణం అంటున్నారు . ఇది విధిని విశ్వసించని వారి మాటలు, ఖచ్చితంగా ఈ వ్యదీని భౌతిక విషయాలతో జోడించడం అనేది ధార్మిక జ్ఞానం మరియు విశ్వాసం లేకపోవటానికి నిదర్శనం . వ్యాధులను

నియమిచడంలో మరియు తొలిగించడం లో ను పూర్తి అధికారం అల్లాహ్ చేతిలో వుంది , అల్లాహ్ ఇలా తెలియజేశారు :

﴿ أَفَأَمِنَ أَهۡلُ ٱلۡقُرَىٰٓ أَن يَأۡتِيَهُم بَأۡسُنَا بَيَٰتٗا وَهُمۡ نَآئِمُونَ ٩٧ أَوَأَمِنَ أَهۡلُ ٱلۡقُرَىٰٓ أَن يَأۡتِيَهُم بَأۡسُنَا ضُحٗى وَهُمۡ يَلۡعَبُونَ ٩٨ أَفَأَمِنُواْ مَكۡرَ ٱللَّهِۚ فَلَا يَأۡمَنُ مَكۡرَ ٱللَّهِ إِلَّا ٱلۡقَوۡمُ ٱلۡخَٰسِرُونَ ٩٩ ﴾

అయినప్పటికీ ఈ బస్తీల వాళ్లు రాత్రివేళ నిద్రపోతున్నప్పుడు తమపై మా శిక్ష వచ్చిపడదని నిశ్చింతగా ఉన్నారా? ఏమిటీ, పొద్దెక్కుతుండగా తాము ఆటపాటల్లో నిమగ్నులై ఉన్నప్పుడు (హఠాత్తుగా) మా ఆపద విరుచుకుపడుతుందన్న భయం ఈ బస్తీల వాళ్లకు బొత్తిగా లేదా? ఏమిటీ, వాళ్ళు దేవుని ఈ వ్యూహం గురించి నిశ్చింతగా ఉన్నారా? నష్టపోయే వారు తప్ప మరొకరెవరూ దేవుని వ్యూహం గురించి నిర్లక్ష్యంగా ఉండరు.(అల్ ఆరాఫ్: 97-99)

ఇంకా ఈ విధంగా అన్నారు :

﴿ قُلۡ هُوَ ٱلۡقَادِرُ عَلَىٰٓ أَن يَبۡعَثَ عَلَيۡكُمۡ عَذَابٗا مِّن فَوۡقِكُمۡ أَوۡ مِن تَحۡتِ أَرۡجُلِكُمۡ أَوۡ يَلۡبِسَكُمۡ شِيَعٗا وَيُذِيقَ بَعۡضَكُم بَأۡسَ بَعۡضٍۗ ٱنظُرۡ كَيۡفَ نُصَرِّفُ ٱلۡأٓيَٰتِ لَعَلَّهُمۡ يَفۡقَهُونَ ٦٥ ﴾

(ఓ ప్రవక్తా!) వారికి చెప్ప: "మీ పై నుండి గానీ, మీ పాదాల క్రింది నుంచి గానీ మీపైకి శిక్షను తెచ్చే, లేదా మిమ్మల్ని వర్గాలుగా విడగొట్టి ఒకరి తడాఖాను ఇంకొకరికి చూపించే శక్తి కూడా ఆయనే కలిగి ఉన్నాడు." వారు వాస్తవాన్ని గ్రహించ గలందులకు ఏ విధంగా మేము సూచనలను పలు రీతులుగా వివరిస్తున్నామో చూడు!(అల్ అన్ ఆమ్: 65)

ఈ మహమ్మారికి గురికాని వాళ్ళ విషయంలో అల్లాహ్ యొక్క హిక్మత్ : ముస్లిం పాలకులకు విధేయత, కలిమా ఐక్యత, శ్రేణుల ఐక్యత మరియు ప్రజల మరియు నాయకుల మధ్య ఐక్యత ,మరియు ఈ మహమ్మారి నుండి అల్లాహ్ రక్షించిన వారిలో భద్రతపై గొప్ప ఆసక్తి చూపిన వారు , ఇంటికి పరిమితం అయిన వారు , కర్ఫ్యూలు, ముందుజాగ్రత్త చర్యలు పాటించి, నివారణ చర్యలు మరియు ఆరోగ్య ఆదేశాలను పాటించిన వారు ఉన్నారు.

దేవుని దాసులరా! అల్లాహ్ భీతి కలిగి ఉండండి, గోప్యంగా మరియు బహిరంగంగా ఆయనను స్మరించండి, ఆయన ధ్యానంలో నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్త వహించండీ , మరియు అయనకి అవిధేయత చూపకుండ పట్టుదలతో ఆగి ఉండండి, అల్లాహ్ ఆజ్ఞ :

﴿ وَٱعۡلَمُوٓاْ أَنَّ ٱللَّهَ يَعۡلَمُ مَا فِيٓ أَنفُسِكُمۡ فَٱحۡذَرُوهُۚ ﴾

మీ ఆంతర్యాల్లో దాగి వున్న విషయాలను సయితం అల్లాహ్ తెలుసుకుంటాడని మరువ కండి. కనుక ఆయన పట్ల అప్రమత్తంగా ఉండండి. (అల్ బఖర : 235)

మన చుట్టూ మహమ్మారిని వ్యాపింప చేసినవాడు మనకి కూడా వ్యాధికి గురి చేసే అధికారం కలిగి ఉన్నాడు, కనుక మీరు చిత్తశుద్ధితో పశ్చాతాపంపడండి, ఆయన వైపు మరలండి, ప్రతి పాపం మరియు అవిధేయత ను విడనాడండి అదే ఈ మహమ్మారి నుండీ ముక్తి మార్గం, ఎలాగైతే ఉమర్ బిన్ ఖత్తాబ్ వారు చేశారో, ఆయన కాలం లో ప్రజలు కరువుకి గురైయ్యారు ,అప్పుడు ప్రజాలందర్నీ ఇస్తిస్ఖా నమాజ్ (వర్షం కొరకు చదివే నమాజ్) కొరకు తీసుకు బైలుదేరారు ,మరయు ఇలా ప్రాధేయపడ్డారు : ఓ అల్లాహ్ ఆపదలన్నీ పాపాలవల్లే సంభవిస్తాయి , మరియు పశ్చాతాపమే నుండే మేము బయట పడుతాం , ఇవి పాపాలు చేసిన చెతులు మరయు ఇవి పశ్చాతాపపడే నుదుటిలు (కనుక మమ్ము క్షమించు) .

అల్లాహ్ మనందరికీ ఖురాన్ యొక్క శుభాలతో, ఆశీర్వాదాలతో దీవించును గాక, అల్లాహ్ మనందరినీ వివేకంతో, హితోపదేశంతో కూడిన వాక్యాల ప్రకారం ఆచరించే భాగ్యాన్ని ప్రసాదించు గాక, నేను నా కొరకు మీ కొరకు అల్లాహ్ నుంచి క్షమాపణ వేడుకుంటున్నాను, మరియు మీరు కూడా ఆయన నుంచి క్షమాపణ కోరండి, సందేహంగా ఆయన క్షమించేవాడు దయగలవాడు. ఇంతటితో నా ప్రసంగాన్ని ముగిస్తున్నాను.

రెండవ ఖుత్బా :

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత ...

ఓ ముస్లింలారా! కరోనా మహమ్మారి లేదా ఇతర చెడులు మరియు పాపాలను నివారించడానికి అత్యంత ముఖ్యమైన కారణాలలో ఏడు విషయాలు ఉన్నాయి:

తవాక్కుల్ (అల్లాహ్ పై విశ్వాసముంచండి): హృదయపూర్వకంగా అల్లాహ్ మీద ఆధారపడటం (నమ్మకం ఉంచటం) వలన ప్రాపంచిక చెడులను నివారించవచ్చు, అల్లాహ్ ఇలా తెలియజేశారు :

﴿ وَمَن يَتَوَكَّلْ عَلَى ٱللَّهِ فَهُوَ حَسۡبُهُۥٓ ﴾

అల్లాహ్‌పై భారం మోపిన వానికి అల్లాహ్‌యే చాలు (అల్ తలాఖ్: 3)

సర్వశక్తిమంతుడైన దేవుడు చెప్పాడు (మరియు ఎవరైతే దేవుణ్ణి విశ్వసిస్తారో, అతను అతనికి సరిపోతాడు. మరియు "అరబీ పదం “హస్ బుహు”(తగినంత) యొక్క అర్థం "సరిపోయేది"

రెండవది, ఈమహమ్మారి వ్యాధి లేకా మరేదైనా విపత్తు ఉనికిలో ఉన్నా మరియు అది సాకీనా లేదా దాని నుండి సురక్షితంగా ఉండటం అనేది తఖ్దీర్ (తలరాత) లో భాగమే, ఒక వెక్తి సర్వ సాధనాల ద్వారా అన్నీ జాగ్రతలు తీసుకున్నపటీకి , అతని తల

రాతలో వ్యాధి రాసి ఉంటే ఖచ్చితంగా అతనికి వ్యాధి సోకుతుంది. అల్లాహ్ ఇలా తెలియజేశారు:

﴿ وَإِن يَمۡسَسۡكَ ٱللَّهُ بِضُرّٖ فَلَا كَاشِفَ لَهُۥٓ إِلَّا هُوَۖ وَإِن يَمۡسَسۡكَ بِخَيۡرٖ فَهُوَ عَلَىٰ كُلِّ شَيۡءٖ قَدِيرٞ ١٧ ﴾

ఒకవేళ అల్లాహ్ నిన్ను ఏదన్నా బాధకు గురిచేస్తే, ఆయన తప్ప మరెవరూ దాన్ని దూరం చేయలేరు. ఒకవేళ ఆయన నీకు ఏదన్నా మేలు చేస్తే, ఆయన అన్నింటిపై అధికారం కలవాడు. (అల్ అన్ ఆమ్: 17)

మోడవడి, అధిక ఆరాధన: అల్లాహ్ ఆజ్ఞ :

﴿ أَلَيۡسَ ٱللَّهُ بِكَافٍ عَبۡدَهُۥۖ ﴾

ఏమిటి, తన దాసునికి అల్లాహ్ సరిపోడా? (అల్ జుమర్:30)

ఈ వాక్యంలో అల్లాహ్ ను ఆరాధించే దాసుడికి, అతని ఆరాధన గుణముతో సర్వ చెడుల నుండి అల్లాహ్ యే సరిపోతాడు (రక్షిస్తాడు) అన్న విషయం తెలియజేస్తున్నారు. ఎవరైతే ఆరాధనలో అధికంగా ఉంటారో, చెడుల నుంచి ఆపదల నివారణ కొరకు అల్లాహ్ సహాయం అతనికి అధికంగా ఉంటుంది.

నాల్గవది : దాసుడు కి అల్లాహ్ యే చెడు నుంచి నివారించి అతని కి సరిపోవటానికి గల ఒక కారణం అల్లాహ్ పై చిత్త శుద్ధి తో విశ్వాసం, నమ్మకం కలిగి ఉండటం, అది ఏమిటంటే చెడు నుండీ , పాపాలనుండి దూరంగా ఉండటం కొరకు ప్రాపంచిక సాధనాలు ఉనప్పటికి హృదయపూర్వకంగా దైవం పై నమ్మకం కలిగి ఉండటం. అల్లాహ్ ఇలా తెలియజేశారు:

﴿ وَمَن يَتَوَكَّلۡ عَلَى ٱللَّهِ فَهُوَ حَسۡبُهُۥٓ ﴾

అల్లాహ్‌పై భారం మోపిన వానికి అల్లాహ్‌యే చాలు.(అల్ తలాఖ్:3)

ఐదవది: అల్లాహ్ తన దాసుడికి చెడు నుండి రక్షించడానికి గల కారణాలలో ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)పై పుష్కలంగా దరూద్ మరియు సలాం పంపించడం, దానికి హజ్రత్ కాబ్ రాజియల్లాహు వారు ప్రవక్త వద్దకు వచ్చి అన్నారు: ఆయన దుఆలో అత్యధికంగా దరూద్ పటించాలనుకుంటున్నారు, చివరికి పూర్తి దుఆ లో దరూద్ చదవాలనుకున్నారు, అప్పుడు ప్రవక్త వారు : నీ బాధలకు ఈ దరూద్ సరిపోతుంది మరియు మీ పాపాలను క్షమించడం జరుగుతుంది , అన్నారు . (తిర్మీజీ 2407 , అల్బాని వారు హాసన్ ఖరారు చెసారు)

ఆరవది : అల్లాహ్ తన దాసుడికి చెడు నుండి రక్షించడానికి గల కారణాలలో "ఉదయం నాలుగు రకాత్లు నమాజ్ చదవడం "రెండు రెండు చేసి చదవాలి, దీనికి గల ఆధారం హదీసే ఖుద్సిలో అల్లాహ్ అన్నారు: ఓ ఆదం కుమారా! నీవు పగటి పూట మొదటి భాగంలో నాలుగు రకాత్లు చదువు , అవి నీకు (ఆ దినం యుక్క) చివరి వరకు సరిపోతాయి . (తిర్మీజీ 457, అల్బాని వారు ప్రమాణికంగా ఖరారు చేసారు) ఈ హదీస్ లోని పదాలు "చివరి వరకు సరిపోతాయి" అంటే దానికి అర్థం ఆ రోజంతా ఎటువాని హాని, చెడు సంఘటన చోటు చేసుకోవటం, ఉపద్రవానికి గురికావడం అనే ది జరగదు.

ఎడవది : అల్లాహ్ తన దాసుడికి చెడు నుండి రక్షించడానికి గల కారణాలలో అతి ముఖ్యమైనది " ఉదయం సాయింత్రం చదివే దుఆలను (ప్రార్థలను) క్రమం తప్పకుండా చదవాలి " అందులో :

సూరతుల్ ఇఖ్లాస్, ము అవ్వజతైన్(సూరే నాస్, సూరే ఫలక్) ఉదయం, సాయింత్రం మూడు , మూడు సార్లు చదవాలి, దీనికి గల ఆధారం ప్రవక్త వారు అబ్దుల్లాహ్ బిన్ ఖుబైబ్ వారిని" ఉదయం, సాయింత్రం సూరతుల్ ఇఖ్లాస్, ము అవ్వజతైన్(సూరే

నాస్ , సూరే ఫలక్) మూడు , మూడు సార్లు చదువు, అవి నీకు ప్రతీ హాని నుండీ సరిపోతాయి అన్నారు (ప్రతి కీడు నుండి రక్షింపబడతాయి)(అబూ దావూద్ 5082)

ఇంకా అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ వారి హదీస్ లో ఇలా ఉంది , ప్రవక్త వారు ఎల్లప్పుడూ ఉదయం సాయింత్రం ఈ దుఆలు చదివేవారు "ఓ అల్లాహ్ నేను నీ నుండీ ఇహపరలోకాలలో క్షేమాన్నీ ఆర్థిస్తున్నాను ,ధార్మికంగాను, ప్రాపాన్చికంగాను , ధన పరంగా, సంతానపరంగా క్షేమాన్నీ ఆర్థిస్తున్నాను, ఓ అల్లాహ్ నా లోపాలను దాచు పెట్టు ,మరియు నా గౌరవాన్ని కాపాడు , ఓ అల్లాహ్ నాకు కుడి వైపు నుంచి , ఎడమ వైపు నుంచి , నా వెనకాల నుంచి , ముందు నుంచి, నా పై నుంచి , క్రింది నుంచి ప్రతీవైపు నుంచి నన్ను రక్షించు, నీ ఆశీర్వాదులు నాకు దక్కకుండా ఉండేందుకు నేను నీ గొప్పతనాన్ని ఆశ్రయిస్తున్నాను. (అబూ దావూద్ 5974 , ఇబ్ను మాజా 3871, అల్బాని వారు ప్రామాణికంగా ఖరారు చెసారు).

ఇంకా సాయింత్రం పూట చదివే దుఆ లలో సూరే అల్ బఖ్రాలోని చివరి రెండు ఆయతులు దైవ ప్రవక్త సల్లేల్లాహు అలైహివసల్లం ఇలా అన్నారు : ఎవరైతే రాత్రి పూట సూరే బఖ్రహ్ లోని చివరి రెండు ఆయతులు చదువుతారో ఆ రాత్రి కి ఆ రెండు ఆయతులు అతనికి సరి పోతాయి (రక్షించబడుతాడు). (అబూ దావూద్ 595. హసన్)

ఇంకా ఎ ఎ ప్రార్ధనాల ద్వారా ఒక ముస్లిం రక్షించబడుతాడో అందులో " ఇంటి నుంచి బైలుదేరేటప్పుడు చదివే దుఆ " బిస్మిల్లాహి తవక్కాల్తు అలల్లాహి లా హౌలా వలా ఖువ్వత ఇల్లా బిల్లాహ్ " ఈ దుఆ చదివిన వెక్తి కి ఇలా చెప్పడం జరుగుతుంది " నీవు రక్షించబడ్డావు , నీకు ఋజుమార్గం చూపించడం జరిగింది , ఇంకా అల్లాహ్ నీకు చాలు "అతను షైతాన్ నుండీ రక్షించ బడుతాడు , అప్పుడు ఆ షైతాన్ వేరే షైతాన్ తో అంటాడు " ఇతనికి అల్లాహ్ అండగా వున్నాడు ,మనం ఎలా అపమార్గం వైపు లాగాలి ?, ఎలా హాని కలిగించాలి ? (అబూ దావూద్ 595).

మరియు ఈ దుఅలలో " ఎల్లపుడూ అల్లాహ్ తో ఆరోగ్యం మరియు క్షేమాన్ని అడగటం కూడా భాగమే, అబూ బకర్ సిద్దీక్ వారి ఉల్లేఖనం , దైవ ప్రవక్త సల్లేల్లాహు అలైహివసల్లం ఇలా అన్నారు " క్షమాపణ మరియు శ్రేయస్సు కోసం అల్లాహ్ నీ అడగండి, ఎందుకంటే ధృడమైన నమ్మకం తో ప్రశ్నించిన తరువాత ప్రతీ ఒక్కరికీ క్షేమమే లభిస్తుంది". (అబూ దావూద్ 3849)

ఇంకా ప్రవక్త వారు విత్ర నమాజ్ లో ఖునూత దుఆ చదివేటప్పుడు" వ ఆఫీని ఫి మన్ ఆఫైత్" ఓ అల్లాహ్ స్వస్థత మరయు శ్రేయస్సు ను ప్రసాదించి వాళ్ళలో, నాకు చేర్చు" (1/119 అహ్మద్

ఇంకా ప్రవక్త వారు చేసే దుఆలలో " అల్లాహుమ్మా ఇన్ని అఊజుబిక మిన్ జవాలి నెమతిక , వ తహవ్వులి ఆఫీయతిక్ , వ ఫుజాఅతి నఖమతిక్ , వ జామీఅ సఖతిక. " ఓ అల్లాహ్ నీ అనుగ్రహాలు దూరమవ్వకుండా నిన్ను ఆశ్రయిస్తున్నాను , శ్రేయస్సు , క్షేమం మారకుండా మరియు అకస్మాత్తుగా నీ శాపం పడకుండా ఇంకా నీ కోపానికి గురి కాకుండా నిన్ను ఆశ్రయిస్తున్నాను . (సహీహ్ ముస్లిం: 2736, అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ ఉల్లేకఖనం).

వ్యాధులు మరియు అనారోగ్యాల నుండి ఆశ్రయం పొందే విషయంలో పేర్కొన్న ప్రార్థనలలో అనస్ రజియల్లాహ్ వారి హదీస్" **అల్లాహుమ్మా ఇన్ని అఊజుబిక మినల్ బరసి , వల్ జునూనీ వల్ జుజాం , వ మిన్ సైయ్యిల్ అస్కామ్"** ఓ అల్లాహ్ కుష్టు, పిచ్చి, కుష్ఠువ్యాధి నుండి నేను నిన్ను శరణు వేడుకుంటున్నాను. మరియు చెడు వ్యాధుల నుండి.

కుష్టు వ్యాధి అనేది ఒక వ్యక్తిని అతని అవయవాలలో ప్రభావితం చేసే వ్యాధి, ఇది శరీరాన్ని మొత్తం నాశనం చేస్తుంది.

చెడు నుండి సమృద్ధి, శ్రేయస్సు పొందే అధ్యాయంలో పేర్కొన్న హదీసులు మరియు దుఆ చాలా ఉన్నాయి మరియు అవి పుస్తకాలలో నమోదు చేయబడ్డాయి, ఇబ్న్

తైమియా రచించిన "అల్ కలిముత్ తైయిబ్" , ఇమామ్ నవవవీచే అల్ అజ్కార్ మరియు "హిస్నుల్ ముస్లిం " వంటి జ్ఞాపకాలు మొదలైనవి.

కీర్తిలన్నీ కరోనాను సృష్టించిన ఆయనకే దానిని పంపి, దాసుల ఎంత బలహీనంగా ఉన్నారో చూపించాడు. అది చాలా చిన్నది కాబట్టి కంటికి కనిపించలేదు కానీ భూవాసులపై అత్యంత కల్లోల్లాని చూపించింది. పెరిగిన ఆర్థిక వ్యవస్థ, తర్వాత ఎంత పతనమైంది, అభూమిపై ఎంత కదలిక వచ్చింది. ఇది ప్రజలను కష్టపడకుండా మరియు ప్రయాణించకుండా నిరోధిస్తుంది. ఇది ప్రజలను పని చేయకుండా మరియు ప్రయాణించకుండా నిరోధిస్తుంది, మరియు ఇళ్లను తాకట్టు పెట్టి, నష్టం పోవడం వంటిది."ముట్టుకోవద్దు" అనేది ఆందోళనతో ప్రజల నినాదం, అతనిని తాకిన వారు నష్టం కలిగించే విషయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉంటారు. ఎన్ని దేశాలు ఆనందంలో తమ విలాసనియమైన జీవితం గురించి గొప్పగా చెప్పకుంటు ఉండేవి, వారి జీవితాలు దయనీయంగా మారాయి.ఇద్దరు ప్రేమికుల నుండీ శాంతికి దూరం అయింది, ఎలాగైతే ఓ లావు వెక్తి భుజాలు చేతులు మాదిరిగా.కరోనా యొక్క సృష్టికర్త మరియు పంపినవారికి కీర్తి, అతని సృష్టి అతని దురదృష్టానికి భయపడింది మరియు బాధపడుతోంది.బహుశా వారు నిర్లక్ష్యం తర్వాత మేల్కొంటారు, తద్వారా అహంకారాన్ని, దౌర్జన్యాన్ని, స్వార్థాన్ని మానుకుంటారు. బహుశా వారు తిరస్కరించన అనుగ్రహాలు గ్రహిస్తారు , బహుశా మనామ ఆయన దయను గ్రహించి, ఆయన తలుచుకున్నట్లయితే, మనల్నీ క్షణాల్లో నాశనం చేస్తాడు. ఓ ప్రభూ, ఉపవాస మాసం వచ్చేసింది కాబట్టి కష్టమైన తర్వాత తొందరగా ఉపశమనాన్ని ప్రసాదించు.

అల్లాహ్ దాసులారా! ఈ మహమ్మారి ప్రాణాలకు ప్రమాదకరం, దాని వ్యాప్తి వేగంగా ఉంది, మరియు ఒక విశ్వాసి దీనినుండీ భద్రత కోసం దేవునికి చాలా ప్రార్థనలు చేయాలి , జీవితం ఒక అనుగ్రహం, మరియు అల్లాహ్ దాసులకు వారి ఆత్మల పై

కొన్ని హక్కులను అప్పగించాడు. ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం చెప్పినట్లుగా, "నీ ఆత్మకు నీపై హక్కు ఉంది.(ముస్నద్ అహ్మద్ , ఆయేషా వారి ఉల్లేఖనం).

అల్లాహ్ మనకు మానవులలో ఉత్తమమైన, పవిత్రమైన ముహమ్మద్ బిన్ అబ్దుల్లాహ్ వారి పై దరూద్ పంపమని అల్లాహ్ ఆజ్ఞాపించాడు :

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ٥٦ ﴾

(నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.) (అల్ అహ్ జాబ్:56)

ప్రవక్త వారు అన్నారు : రోజులలో ఉత్తమైంది జుమా రోజు , అందులోనే ఆదం పుట్టించబడ్డారు, మరయు అందులోనే మరణించారు, సూర్ ఊదబడేది కూడా ఆ రోజే , ప్రజలు తిరిగి లేపబడేది కూడా ఆ రోజే , ఆ రోజే ఖయామత్ సంభవిస్తుంది, కనుక మీరు అత్యధికంగా నాపై దరూద్ పంపండి , మీరు పంపే దరూద్ నా వద్దకు చేరుతాయి,

(اللهم صل وسلم على عبدك ورسولك مُحَمَّد، وارض عن أصحابه الخلفاء، الأئمة الحنفاء، وارض عن التابعين ومن تبعهم بإحسان إلى يوم الدين)